శ్రీ

# ఆంధ్రవాచస్పత్యము.

## నాలుగవ సంపుటము.

'య' మొదలు 'హ' గద్య
వఱకు

ఇది

కొట్ట్రశ్యామల కామశాస్త్రిచే

వ్రాయఁబడి
ప్రకటింపఁబడినది.
కరప, కాకినాడ.

---

శ్రీ లక్ష్మీ ముద్రాక్షరశాల
కాకినాడ
1940

నాలుగవ సంపుటము
వెల రు 10 0-0

All Rights Resverved.
మొత్తము వెల రు 25-0-0 లు

# ఆశీస్సు.

శ్రీ సత్యనోలు రాధామాధవరాయకవి—సంగీత సాహిత్య విద్వాన్.
కొత్తపల్లి—పిఠాపురము.

గీ॥ శ్రీమహిత, కోటి శ్యామల—కామశాస్త్రి
యాంధ్ర గీర్వాణభాషా స—ధాబ్ధిఁ దరచి
కూర్చె సాంధ్రవాచస్పత్యా—గురు నిఘంటు
వమృతఘటముగ విబుధులా—హ్లాదమొంద
నదియు నాచంద్ర తారార్క—మలరు గాత॥

---

శ్రీ నోముల అప్పారావుగారు, పండిత-సాహిత్య శిరోమణి
పార్వతీపురము.

క. అత్యధిక పదచయముతో
నత్యుత్తమమగుచు విద్వ దమర-ద్రుమమై
యత్యంత "మాంధ్ర వాచ
స్పత్యమా" విలసిల్లు నహహా! శాస్త్రివరేణ్యా.

శ్రీరస్తు—శుభమస్తు.

# శ్రీ ఆంధ్ర వాచస్పత్యము.

# కృతిసమర్పణము.

. శ్రీపుణ్యగోదావ ♦ రీమండలంబున కరపపురంబు దాఁ ♦ బరఁగు నందు
వేదవేదాంగాది ♦ విద్యావిహారమై సుగుణపుంజంబుచే ♦ శోభఁ గాంచు
కౌశికగోత్రాన ♦ ఘన కొట్రివంశాబ్ధి చంద్రుఁడై వెంకటే ♦ శ్వరబుధుండు
జనియించె; నతనికి ♦ జన్మించె వెంకటేశ్వరుఁడు వేదాభ్యాస ♦ సాధుశీలుఁ
. డామహాత్ముఁడు తెలికిచె ♦ ర్లాన్వయాబ్ధి చంద్రుఁడౌ బుధవెంకటా ♦ చలవరేణ్యు
బిడ్డయౌ నర్సమాంబను ♦ బెండ్లియాడి విమలయజ్ఞాదులెన్నేని ♦ వెలయఁజేసె.

. కాంచి రాపుణ్యదంపతుల్ ♦ ఘనగుణాఢ్యులైనసుతులను శ్రీవెంక ♦ టాచల, జగ
న్నాథ, వెంకటరత్నా ♦ మాధికులను; వారిలో శ్రీజగన్నాథ ♦ వర్యుఁ డెలమి,

. శ్రీవేదవేదాంగ ♦ శిక్షాసమర్థ శ్రీవత్ససగోత్ర రాం ♦ పల్లివంశ
వర్ధనుండై యజ్ఞ ♦ పరతంత్రకీర్తి బ్రహ్మీభూత సుధగవా ♦ నీశ్వరునకు
సుతుఁడగు కామేశ ♦ సూనుఁడచ్చన్న దీక్షితునకు శాంభవ ♦ సుతయునైన
సుగుణాలవాలయౌ సుబ్బమాంబను బెండ్లియాడి సత్కీర్తిఁ దా ♦ నందగ్గె

. అట్టిభర్తకు ననుకూల ♦ యై చరించి సీత, సావిత్రి, యనసూయ ♦ శీలములను
నేర్పి యారీతి వర్తించు ♦ నేర్పెనట్టి మాతృదేవత యగు సుబ్బ ♦ మాంబ కె-మి.

తల్లికి, సద్గుణగరిమా, తల్లజ జనవంద్యమాన ♦ తైర్థిక సేవా
సల్లలిత మానినీగణ, హృల్లాసవిలాసహాస ♦ రేఖాముఖికిన్.

. అమ్మకు సాధ్వీలీలా, సమ్మోదవదాన్యమాన్య ♦ సంపత్కీలా
సమ్ముఖసుగుణాశ్రిత సు, బ్బమ్మకుఁ బతిపాదసేవఁ ♦ బరఁగెడుసతికిన్.

1. అంకితము సేయుచున్నాఁడ ♦ "నాంధ్రవాచస్పత్యకోశంబు" మాతృదేవ ♦ తకు నేఁడు
విబుధకవివరగణముతో ♦ వెలయుచున్న హైందవస్త్రీసమాజ స ♦ న్మందిరమున.

ఇట్లు,

కరప, కాకినాడ,
విక్రమ నాగులచవితి.
3—11—40

ఆంధ్రసారస్వతోపాసకుఁడు,
ఆంధ్రవిద్యావాచస్పతి,
కొట్రి శ్యామలకామశాస్త్రి,
ఆంధ్రవాచస్పత్యకర్త.

N. B:- శ్రీ సుజనరంజనీ ముద్రాశాలాధికారులగు మ. పోతాప్రగడ కనకరాజుపం
రికిని, శ్రీ లక్ష్మీముద్రాశాలకు మొదట అధికారిగనున్న జోగా అప్పలస్వామిగారికిని,
నా పెన్పు అధికారమును స్వీకరించిన మ. దొల్తాబాదా గోపాలకృష్ణారావు పంతులుగా
శ్రీ ఆంధ్రవాచస్పత్యమును అచ్చుపూర్తిచేయు భాగ్యము లభించినది. కావున వీరియెడల
యు కృతజ్ఞుఁడను వీరిని పరమేశ్వరుఁడు సదా రక్షించుఁగాక !!!

# శ్రీ ఆంధ్ర వాచస్పత్యము.

## అకారాది హకారాంతము వఱకు పదముల పట్టిక.

| అక్షరము గ్రంథములు పేరు | శబ్దరత్నాకరము 33 572 | | ఆంధ్రవాచస్పత్యము 62, 980 | | | | | | | | లక్ష్మీనారాయణీయము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | సం | తె | సం | తె | అంశములు | పారభాషిక | జాతీయములు | ఆంగ్లపదములు | వాడుక | లోకోక్తులు | అచ్చతెలుఁగుపదములు 25, 714 |
| అకారాది హకారాంతము వఱకు | 10705 | 14659 | 10737 | 23491 | 2729 | 2170 | 300 | 295 | 512 | 102 | 23,798 |
| య | 203 | 4 | 249 | — | 45 | 2 | 1 | — | 10 | 1 | య — 7 |
| ర | 293 | 326 | 468 | 497 | 130 | 11 | 1 | 10 | 108 | 6 | ర — 485 |
| ఱ | — | 174 | — | 98 | — | — | 1 | — | 11 | — | ఱ — 91 |
| ల | 198 | 278 | 156 | 195 | 18 | 2 | 2 | — | 46 | 1 | ల — 359 |
| వ | 1339 | 2312 | 2078 | 1303 | 450 | 6 | 15 | 10 | 165 | 15 | వ — 741 |
| శ | 643 | 1 | 1041 | — | 238 | 9 | 4 | — | 4 | 4 | శ — 0 |
| ష | 36 | — | 38 | — | 45 | — | — | — | 25 | — | ష — 0 |
| స | 1328 | 778 | 1708 | 1178 | 572 | 10 | 10 | 10 | 338 | 10 | స — 1100 |
| హ | 224 | 83 | 368 | 157 | 102 | | 3 | — | 55 | 1 | హ — 188 |
| మొత్తము | 14957 | 18515 | 26834 | 27525 | 4835 | 2410 | 337 | 325 | 1274 | 140 | 25,714 |

శ్రీ

# ఆంధ్ర వాచస్పత్యము.

## మహారాజ పోషకులు.



సంఘ సంస్కరణాభిలాషులును, సరసకవితా సంపన్నులును,

సాధుగుణ విభూషితులును నగు,

**మహారాజరాజశ్రీ డాక్టరు. కోటంరాజు కోటీశ్వరరావుపంతులుగారు,**


తెలుగు పండితులు, బి హైచ్ యి యస్. గూడవల్లి,

రేపల్లెతాలూకా, (గుంటూరుజిల్లా.)

శ్రీ

# ఆంధ్రవాచస్పత్యము.

మహారాజపోషకులు.



మహారాజరాజశ్రీ శ్రీరాజా వాడ్రేవు విశ్వసుందరరావు బహద్దరు
జమీందారువారు, వేగాయమ్మపేట యస్టేటువగైరా. వేగాయమ్మపేట,
తూర్పు గోదావరిజిల్లా.

శ్రీ

# ఆంధ్ర వాచస్పత్యము.

## పండితాభిప్రాయము.

ఉభయభాషాప్రవీణ,
బ్ర. కొట్ర రామచంద్రమూర్తిగారు,
కరప, కాకినాడ.

కరప బోర్డు హాయ్యర్ ఎలిమెంటరీ
పాఠశాలోపాధ్యాయుఁడు,
(తెలుఁగు పండితుఁడు)
విక్రమ శ్రీరామనవమి.

ఇంతకుమున్ను శబ్దరత్నాకరాది నిఘంటువు లనేకములున్నను నయ్యవి యసమగ్రంబులగుటచే సమగ్రకోశము నపేక్షించుచున్న యీయాంధ్రలోకంబునకుఁ బూర్వము గీర్వాణభాషకు 'తర్కవాచస్పతి' యను మహాపండితుఁడు 'వాచస్పత్యము' అను మహాకోశమును రచించి చరితార్థుఁడై యమర్త్యకీర్తి నందునట్లుగా నాంధ్ర వాచస్పతీత్యాది బిరుదాంకితులును, మాబాబయ్యగారును నగు శ్రీ కొట్ర శ్యామలకామశాస్త్రిగారు 'ఆంధ్రవాచస్పత్యము' అను నీయసమాన బృహత్కోశమును రచించియున్నారు.

వీరు బాల్యమున తండ్రిగారగు లక్ష్మీనారాయణశాస్త్రిగారితోఁ గూడి వారికిఁ జేదోడు వాఁదోడుగానుండి రచించిన 'శుద్ధాంధ్ర ప్రతిపదార్థ పర్యాయపదనిఘంటు' వనన్య సామాన్యకీర్తిని గడించుచున్నను, నయ్యది కేవలమచ్చ తెలుంగగుటచే నీయాంధ్రభాషాంతర్గతమగు నొకభాగమును మాత్రమే తెలియఁజేయుచున్నదనియు, నంతమాత్రమున నాంధ్రభాషామతల్లి ఋణంబు నీఁగసమర్థంబుఁ గాదనియు నుభయభాషలతోఁగూడి యుండునట్లుగా రచించుట యావశ్యకమనియు మొదలగు విషయములను 'లక్ష్మీనారాయణీయ' రచనాకాలమునుండియు నూహించుచు నీవాఙ్మయమునెల్ల విస్పష్టముగా నట్లు రచించు విధంబెట్టులా? యని తదేక దృష్టితో రాత్రింబవళ్లుఁ దదీయాలోచనా నిమగ్నమానస వృత్తులై యత్యుగ్ర యమానుషముగాఁ దలంచి యందులకు భాషామతల్లినే వరదాత్రినిగా నిశ్చయించుకొని '<u>ఉభయభాషామతల్లి</u>' యను నష్టాక్షరీజపించిజపించి "యథాహ్యేకేన చక్రేణ న రథస్యగతిర్భవేత్। ... పురుషకారేణ వినాదైవం న సిద్ధ్యతి" "ఉద్యోగినం పురుషసింహముపైతి లక్ష్మీః" అను మొదలగు శాస్త్రోక్తులచొప్పున యత్నించియత్నించి తత్ఫలంబుఁగా నాయుత్కృష్ట కార్యంబునకుం దగుఁ జిక్కని పంథనెఱింగి తిక్కన-సోమయాజియై భారతరచనకుం గడంగినవిధంబున మున్ముందుగా 'నాంధ్రవిద్యా వాచస్పతీ' త్యాది బిరుదాళిచేఁ దగు నర్హత సంపాదించి నిఘంటు ముద్రణాదులకైన యార్థిక పరిస్థితింగూర్చి యాలోచించి వెనుకంజవిడక "నాతోని వాఁడు నీరోయకుండఁడను" లోకోక్తిం దలంచి తమకీమార్గముం జూపిన వరప్రాదినియగు భాషామతల్లియే తోడ్పాటు నొసంగింపఁ గలదనియుఁ, "కాళిదాసువంటి కవి యున్నచో భోజరాజువంటి విద్వత్పరిశ్రమజ్ఞుం డుండక పోఁడ" న్నరీతినింబట్టి భాషాభిమానులు లేకుండరనియు వారల చేయూఁత త్వరలో నందఁగలమనియు దృఢమగు ధైర్యముతో నీమహానిఘంటు రచనకుం బూనుకొని, తత్ఫలంబు సద్యఃఫలంబుఁగా నెల్లరకాస్వాదయోగ్యంబుఁ జేయ నీనిఘంటువు నప్పటికప్పటి మాసపత్రికవలె నచ్చొత్తింపించుచు వెంటనే భాషాభిమానుల కందఁజేసి రల ప్రోత్సాహంబులచే ద్విగుణీకృతోత్సాహముతో 'లక్ష్మీనారాయణీయ' రచనాకాల

మైన నాంధ్రలోకమునఁ బాదుకొల్పిన స్వీయకీర్తివల్లికకు నేతద్గ్రంథరచనచే నవనవోన్మేషదక్షతాంకురాగమంబును బ్రసూనగుచ్ఛంబులను నావహింపఁజేయుమఁ బునోభివృద్ధి సూచకంబగు బ్రశస్తాలిఖితమునలె శ్రీ బ్రహ్మయ్యశాస్త్రి పీఠికాముల్ జక్కఁగా లిఖింపఁజేయుమఁ బండిత భాషాభిమానులు యాశీర్వాదాభినందనామృత వృష్టిచే నమ్లానామరత్వంబుల నందఁజేయుచు, “అతిరిచ్యతే సుజన్మా కశ్చిల్లోకే స్వతేజసా జనకాత్” త్రన్న సూక్తి నన్వర్థంబుఁ గావింపుచు జనకునికంటె నెన్నియేని మణుంగుల మిన్నయై యొప్పుచున్న యిట్టి భాషాసేవకుం గన్న యాంధ్రదేశము ధన్యముగదా! ఇట్టి సుపుత్రునింబడసిన జననీజనకులు ధన్యతములుగదా!! స్వార్థరహితముగా భాషాసేవకై పాటుపడు మహనీయుని జీవితము మహాధన్యతముగదా!!!

ఇఁక నీనిఘంటువన్ననో, అమరకోశాదులవలెఁ దత్తదర్థపదజాలలింగాది పరిదర్శినీ మాత్రమే గాక, నానార్థరత్నమాలాదులవలె నానార్థబోధిని మాత్రమే గాక, యాంధ్రవిజ్ఞాన సర్వస్వంబువలె నతిదీర్ఘతమంబును గాక, యాంధ్రభాషయందు వ్యాపించియున్న పదజాలంబునకెల్ల భాషాభాగ విభజనము, తత్సమములకు సద్భవ నిరూపణము, అర్థాంతర రూపాంతర వివరణము, గూఢపద ప్రయోగప్రదర్శనము, ప్రధానపదముకడ నానార్థములు, ప్రత్యర్థమునకు నుభయభాషలలోని పర్యాయపదములు, సందర్భానుసారముగా వ్యాకరణవిషయ ప్రదర్శనము, చిత్రపట ప్రదర్శనము మొదలగు విషయము లెన్నియేనిఁ గల్గి వాఙ్మయమునంగు వ్యాపించియున్న వేదవేదాంగ సైద్ధాంతిక మీమాంసా వైద్యవాస్తు ధర్మశాస్త్రపారిభాషిక సాంఘిక తార్కిక రాజకీయాది పదజాలంబునెల్లఁ దత్తద్గ్రంథ విషయాది విమర్శన పూర్వకంబుగా గాలించి నిర్దుష్టముగను, నిష్కళంకముగను రచింపఁబడుచున్నదయ్యు దుర్వహభార గ్రంథంబు గాఁగాక సూక్ష్మపద్ధతిని విశేషప్రదర్శినియగు మాకృ సర్వంబున కకారాది క్రమంబుఁగల్గి యక్షరాస్యుఁడగు ప్రతియాంధ్రునకును సులభముగా బోధపడునట్లుండి తనకుఁదాన సాటియై నవనవోన్మేషంబున నొప్పుచు మఱల నీవాఙ్మయమునకు నిఘంటునిర్మాణావసరము లేకుండఁ జేయుచు బండితులకుం బరమానందమై, విద్యార్థులకు వియుక్సంగభిన్నై పాఠశాలలకుం బారిజాతంబై, కళాశాలలకుం గల్పతరువై, పుస్తకభాండాగారములకు నిస్తులనిధానంబై, కవీశ్వరులకుం జింతామణియై, నిఘంటువులకెల్ల నిరుపమాన శిరోమణియై, యాంధ్రహస్తంబుల కమూల్యాభరణంబై, భాషాయోషకు హారహీరాయమానంబై యొప్పుచుండునన్న నతిశయోక్తి గాకుండునని నాయభిప్రాయము.

ఏవం విధోత్కృష్ట కోశమతి నిర్దుష్టముగా రచింపఁబడుచున్నదైనను నవ్యసహాయములంతఁగా నుండమింజేసి యేవేని యచ్చుపొరపాటులుగాని, ‘ప్రమాదో ధీమతామపి’ అని ప్రమాదపతితములుగాని యుండినను నుండవచ్చును. “ఏగతిరచియించిరేని సమకాలపువారలు మెచ్చరేగదా!” అని చేమకూర వేంకటకవి చెప్పినట్లు కాళిదాసువంటి వారికింగూడ దిఙ్నాగాచార్యులవారివంటి ప్రతిపక్షులుండక పోలేదు. అట్టివారు రంధ్రాన్వేషకులై గోరంతలు కొండంతలుగా నెంచి వెల్లడింపకను మానరు. అంతమాత్రమున గ్రంథోత్కృష్టతకుఁ గొఱంతవాటిల్ల నేరదుగదా! మఱియు నట్టి పొరబాటుల గ్రంథావసానంబునఁ దప్పొప్పులపట్టిక సరిచేయును. కావున కాలప్రవాహవేగమును బాటించి యచిరకాలముననే పరిపూర్ణ గ్రంథములచే నాంధ్రుల హస్తంబుల నలంకరింపఁజేసి సంపూర్ణమనోరథులై యాంధ్రమాత గర్భంబు ఫలవంతంబుఁ గావింతురుగాత! యని శ్రీ యాంధ్రవిద్యావాచస్పతిగారిం బ్రార్థించుచు, స్వీయబిరుదావళిచే నీనిఘంటురాజమునకును నీనిఘంటురాజముచే స్వీయబిరుదావళికిని నన్యోన్యశోభ నాపాదింపుచున్న శ్రీ శ్రీ శ్రీ కొట్ర శ్యామలకామశాస్త్రి గారికిఁ జిరాయురారోగ్యైశ్వర్యాదు లొసంగి కాపాడుచు నితోధికోత్కృష్ట గ్రంథకర్తలుగాఁ జేయుఁగాత! యని యాపరమేశ్వరుని మిక్కిలి ప్రార్థించుచున్నవాఁడను. ఓంతత్సత్. శ్రీ. శ్రీ. శ్రీ.

# య

య. ఒకయక్షరము. అం. 1: చూ, తాలవ్యములు; 2: చూ, అంతస్థములు, యణ్ణులు; 3. యకారము కడపటఁగల ధాతువుల కృదంత రూపంబులందలి తవర్ణకంబునకు ముందరనున్న యయుండును. (చూ, అగనున్న) ఉదా.—అఁయు-అలఁత, కూయు-కూఁత, కోయు-కోఁత, గీయు-గీఁత మొ.

యంత. సం. వి. ఋ. పుం. 1: చూ, సారథి; 2: చూ, హస్త్యారోహుఁడు.

యంత్రణము. సం. వి. అ. న, ఆ. స్త్రీ. 1:చూ, బంధనము. 1; 2. రక్షణము: చూ, సంరక్షణము; 3. నియమనము: చూ, సత్యము. 1.

యంత్రపాతితము. సం.వి.అ.న.=జంతిక.యంత్రిక:చూ, హోళిగ (భక్ష్యము. 1—౭౬.)

యంత్రము. సం. వి. అ. న. 1.=జంతరము. కీలుపనిముట్టు. సులభముగ చేయఁదగినసాధనము (మిషన్), (తె).—బిస, జంతరము-జంత్రము; 2. బీజాక్షరచక్రము; 3 జంతికలు చేయు గొట్టము; 4: ఘరట్టము, చక్రికాయంత్రము.(తె).-తిరగలి-తిరుగలి-తిఱుగల్లు, జెక్కి; 5.=ఏతము—ఏతాము: (చూ. తలము (2)); పుం. 6. ఎండ్రి, పీత: చూ, హరిలాంఛనము; వా. 7. మంత్ర తంత్ర యంత్రములు మూఁడింటిలోనొకటి. (యంత్రము=యుక్తి, తంత్రము=పని, మంత్రము=మంతిరము, మంతు); 8. కంటికి చూపకయే చేయుదగా; 9.కంటికిచూపుచుచేయుదగా;10.జంతరము-జంత్రము.తిరుగుడుచీలలోనగుపనిముట్లగుంపు:చూ, హిండనము.2.

యంత్రించు. సం స. క్రి. యంత్రణముచేయు.

యంత్రిక. సం. వి. ఆ. స్త్రీ.=జంతిక: చూ, యంత్రపాతితము.

యంత్రికి. సం. వి. ఈ. స్త్రీ.=జెడ్డిగము. పిడతను మూఁడుగొట్టములుపెట్టియున్నది:(తె). జెడ్డిగము, జెత్తిగె. [సితము. 4.

యంత్రితము. సం. విణ. కట్టఁబడినది: చూ,

యకృత్తు. సం. వి. త్. న: కాలఖంజనము,కాలఖంజము, కాలేయము. (తె).—కారిజము-కార్జము, మక్క.

యక్షకర్దమము. సం. వి. అ. పుం. కర్పూరము అగరు చందనము కస్తూరి తక్కోలము కుంకుమపువ్వు వీనితో చేయఁబడినకలపము.

యక్షధూపము. సం. వి. అ. పుం: చూ, సర్జరసము.

యక్షరాట్టు. సం. వి. జ్. పుం.=జెక్కులఱేఁడు: చూ, శ్రీదుఁడు.

యక్షసత్వ. అం: చూ, ద్వాదశసత్వలు.

యక్షాక్షి. సం. వి. ఈ. స్త్రీ. గచ్చే*: చూ, సోమరాజి.

యక్షిణి. సం.వి.ఈ. స్త్రీ.=జెక్కిని. 1. మాయము, గతించిన వృత్తాంతములను దెలిపెడి యొకవిద్య: చూ, వేడబము. 5; 2. కుబేరునిభార్య: చూ, సహధర్మిణి (భార్య.1-౧౦): 3. యక్షునిభార్య: చూ, సహధర్మిణి (భార్య. 1.); వా. 4. తమాషా; 5. యుక్తి.

యక్షుఁడు. సం. వి. అ. పుం. (బ. యక్షులు.) 1. పుణ్యజనుఁడు: చూ, దేవతాభేదము; 2. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు.

యక్ష్మము. సం. వి. అ. న్. పుం. క్షయము, శోషము, క్షయరోగము: చూ, రోగము.1. (దగ్గు).

యగణము. అం. ఒకలఘువు + రెండుగురువులు. "మురారి": చూ, అష్టగణలక్షణము.

యజనము. సం. వి. అ. న. 1. రూ-యజము. యజించుట; అం. 2: చూ, కర్మములు.

యజమానుఁడు. సం. వి. అ. పుం. 1. గృహపతి, గృహమేధి, గృహయాప్యుఁడు, గృహ

స్థు, గృహస్థుఁడు, గృహాధిపుఁడు, గృహాయనికుఁడు, గృహి, గేహి, ఋజుౖఁడు. (తె).— ఇంటి కాఁపు, ఇంటివాఁడు, ఇలుదొర, ఇలుఱేఁడు, కాఁపు, గేస్తు-గేస్తుఁడు-గ్రిస్తు, మనికిఱేఁడు. (మిగతవానికి "చూ, స్వామి.1."); 2: చూ, యజ్ఞకర్త; వా. విణ. 3: మేస్టరు, మేస్త్రి; 4. అధికారి: చూ, స్వామి. 3.

యజించే. సం. అ. క్రి. రూ-యజియించే. 1. యజ్ఞముచేయు; స. క్రి. 2. అర్చించే, పూజించే: చూ, సమర్పించే.

యజియించే. సం. అ. క్రి.—పై.—(అర్పించెటకు. కాశీ. 3, ఆ. 81.)

యజుర్వేదము. అం. (చూ, వేదము, బ్రాహ్మణములు, ఉపవిద్యలు, తైత్తిరీయ బ్రాహ్మణము, తైత్తిరీయసంహిత.) యజుర్వేదమునకు మొట్టమొదట 27 శాఖలు ఏర్పడినవి. అందు 12 కృష్ణయజుశ్శాఖలు, 15 శుక్లయజుశ్శాఖలు. కృష్ణయజుశ్శాఖలుపశాఖలతోఁగలిసి క్రమముగా ౮6 అయినవి. అందుచే యజుశ్శాఖల మొత్తము ౧౦౧ అగుచున్నవి. కృష్ణయజుశ్శాఖాప్రవర్తకులు చరకులు. వారివలన నేర్పడిన శాఖాభేదములు 12.—చరక, ఆహ్వరక, కఠ, ప్రాచ్యకఠ, కపిష్ఠలకఠ, చారాయణీయ, వారాయణీయ, వార్తాంతవీయ, శ్వేతాశ్వతర, ఔపమన్యవ, పాతాండనీయ, మైత్రాయణీయ అనునవి. శుక్లయజుశ్శాఖాప్రవర్తకులు వాజసనేయులు. ప్రాచ్యోదీచ్య నైరృత్యులయిన వారివల్ల నేర్పడిన శాఖాభేదములు 15.—వాజసనేయ, జాబాల, బౌధాయన, కాణ్వ, మాధ్యందిన, శాఫేయ, తాపనీయ, కపోల, పౌండరవత్స, ఆవటిక, పరమావటిక, పారాశర, వైణేయ, అద్ధ, బౌధేయ అనునవి. మొత్తమీ 27 ను యజుర్వేదమునకు సంబంధించినప్రధానశాఖలు. ఇత్యాది: యజుస్సు-యాజ్య. [ర్వేదము.

యజుస్సు. అం. రూ-యాజ్య: చూ, యజు-

యజ్ఞకర్త. అం: ఆదేష్ట-ఆదేష్ట్రుఁడు, ఋత్కురుఁడు, ఋత్విజుఁడు, యజమానుఁడు, యష్ట, యాజకుఁడు, వ్రతి. (తె).—జన్నఁపుటొజ్జ. ("చూ, వ్రతి. 2.")

యజ్ఞపురుషుఁడు. సం. వి. అ. పుం: చూ, విష్ణువు. 1.

యజ్ఞము. సం. వి. అ. పుం.=జన్నము: అగతరము, అక్షరము, అధ్వరము, అభిషవము, ఆహవనము, ఆహవము, ఇజ్య, ఇష్టము, ఇష్టి, ఉదుంబరావతి, కుండపాయ్యము, క్రతువు, గోవు, జ్యోతి, తీర్థము, ధర్మము, ధృతి, ప్రయాగము, మఖము-మఘము, మన్యువు, మేధము, యాగము, వితానము, సప్తతంతువు, సవము, స్వరువు, హవము, హోమము. (తె).—జన్నము, వేలిమి-వేల్మి-వ్రేల్మి. తద్విశేషములు.—౧. అగ్నిష్టోమము, ఉక్థ్యము, సోమయాగము; ౨: అతిరాత్రము; 3. అశ్వమేధము, అశ్వాతరము; ౪. ఏకరాత్రము; ౫: క్రతురాజము, క్రతూత్తమము; ౬: క్షామవతి-క్షామవతీష్ఠి; ౭: గోమేధము, గోసరము; ౮: చాతుర్మాస్యము; ౯: (చూ, తర్పణము); ౧౦: దర్శము; ౧౧: పానము, బ్రహ్మయజ్ఞము. (తె): చేదువు; ౧౨: పుత్రకామేష్టి; ౧3: ప్రవర్గ్యము; ౧౪: ప్రాజాపత్యము; ౧౫: చూ, రాజసూయము; ౧౬: (చూ, మహాయజ్ఞములు.); ౧౭: (చూ, క్రతుచతుష్టయము. ("చూ, హోమము. 3.")

యజ్ఞములు. అం: (చూ, మహాయజ్ఞములు.) వాదుకయందు.—వేదపఠనము, వైశ్వదేవము, అతిథిపూజ, పితృతర్పణము, భూతబలి (5.)

యజ్ఞసూత్రము. సం. వి. అ. న: ఉత్తరీయము, ఉపవీతము, పవిత్రము, బ్రహ్మసూత్రము, యజ్ఞోపవీతము. (తె).—జందియము-జందెము-జన్నిదము, పోఁచే; తద్వి.—౧. మెడ-

నుదంషవలెవ్రేలెడు జంధియమునకు.—కంఠ లంబితము, నివీతము, సంవీతము; 2. కుడిబుజము మీఁదుగా యెడమపార్శ్వమున వ్రేలెడు జంధెమునకు.—ప్రాచీనావీతము; 3. ఎడమబుజము మీఁదుగా కుడిపార్శ్వమున వ్రేలెడు జంధెమునకు.—ఉపవీతము; 4. పెండ్లిజంధెమునకు.—రెండిజంధెము. (ఉత్తరజంధెము అని వాడుక.) ("చూ, సూత్రము. 1.")

యజ్ఞవహ్ని. సం. వి. ఇ. పుం. ఉద్భవము, యాగాగ్ని: చూ, వహ్ని. 1.

యజ్ఞాగ్ని. సం. వి. ఇ. పుం.—పై.—

యజ్ఞాంగము. సం. వి. అ. పుం: చూ, మేడి*.

యజ్ఞియము. సం. వి. అ. పుం. 1.=జెన్నియజెన్నె. ముంజదర్భ*: చూ, హరిక (తృణము. 1.); 2. ద్వాపరయుగము: చూ, యుగములు; 3: చూ, గంగి. 3; 4.=జెన్నియజెన్నె. యజ్ఞమునకు హితమైనది, దేవతార్పితము.

యజ్ఞోపవీతము. సం. వి. అ. న.=జంధియము—జంధెము—జెన్నిదము. 1: చూ, యజ్ఞసూత్రము; అం. 2: చూ, ఉపచారములు. 1.

యజ్వ. సం. వి. న్. పుం. విధ్యుక్తముగా యజ్ఞము చేసినవాఁడు. ("ఆంధ్రవాచస్పత్య కర్తయొక్క పితామహుని కగ్రజుఁడు కొండు యజ్వ=కొండుసోమయాజులు."): చూ, సోమయాజి.

యణాదేశము. వ్యా. సవర్ణముగాని యచ్చుపరమగుచుండ నిక్కులకు యణాదేశంబగు ఉదా.—ప్రతి+అర్థి=ప్రత్యర్థి ఇత్యాది.

యణ్ణులు. అం: య ర ల వ (అంతస్థములు)

యత. సం. అవ్య. (యతః) 1: చూ, ఇంక. 2; 2. పాలనము: చూ, రక్షణము; 3 ఏర్పాటు: చూ, సత్యము; 4. పిమ్మట: చూ, వెనుక. 1; 5: చూ. యతి. (యత్=హేతువునం దుపర్తించేను.)

యతనము. సం. వి. అ. న: చూ, రూ-యత్నము.

యతి. సం. వి. ఇ. స్త్రీ. 1. పద్యవిశ్రమస్థానము. (యతి ప్రతిపద్యమందలి ప్రతిపాదము లోని మొదటియక్షరము. 'వళిరాద్య' మని నన్నయసూత్రము యతికి విరతి, విశ్రాంతి, విరామము, విరమణము, వళి, వడి యని నామాంతరములు. దీనికి విరిగినచోట సరియైన వర్ణము మైత్రినొందును. విరుగుట పద్యమును బట్టి 5 మొదలు 16 అక్షరములవఱకుండును. యతికి స్వరము ప్రధానము, సమాన వర్ణమయ్యును మిత్రములైన యచ్చులతోఁగూడనియెడల యతి వేయరాదు. కాన గీ యతి వేయవచ్చునాయన్న కకార గకారములు మిత్రములైనను వానిపైనున్న అ ఈ లు మిత్రములుకావు. గావున వేయరాదు. ఇత్యాది (చూ, యతిమైత్రి)); పుం. 2. నియతి: చూ, సత్యము. 1; 3 తాళప్రాణకళావిశేషము: చూ, యతిప్రాణములు; ఇ. న్. పుం. 4: చూ, సన్యాసి. (వైష్ణవయతికి బ్రహ్మసూత్రము, త్రిదండము, చర్మవస్త్రము, శిక్యము, బ్రిసి, కౌపీనము, కటివేష్టనమును ఉండును.); అం. 5: చూ, జన్యతాళములు.

యతిప్రాణములు. అం. (యతి): సమము, స్రోతోవహము, గోపుచ్ఛము, యవమధ్యము, వేదిమధ్యము, విషమము (6), మఱియు పిపీలికాయతి తో (7): చూ, తాళప్రాణములు. (వీని వివరములకు 'సభారంజని' యను శాస్త్రముఁజూడనగు.)

యతిమైత్రి. అం: "అ ఆ ఐ ఔ, హ, య; ఇ ఈ ఋ ౠ ఎ ఏ; ఉ ఊ ఒ ఓ; క ఖ గ ఘ; చ ఛ జ ఝ శ ష స; ట ఠ డ ఢ, త థ ద ధ; ప ఫ బ భ వ; ల ళ; ఋ ౠ రి రీ రె రే ర. ఏ హల్లయినను వాని వత్తులతో మైత్రినొందును. వర్గాంత్యమందలి యనునాసికములకుఁ బూఁ(పునాల

**యమస్వస.** సం. వి. బు. స్త్రీ: చూ, పార్వతి.

**యమళచ్ఛదము.** సం. వి. అ. న. ఏఱుజాణ*: చూ, సుభిక్షు.

**యమళము.** సం. వి. అ. న. 1.=జమిలి, జంట: రూ-యామళము: చూ, యుగళము; పుం. 2=యామము. చాలించేట. హింసాదుల వలన నడుగుట; అం. 3: చూ, యోగాంగములు. (శరీరమునే సాధనముగా గలిగినది.)

**యమళములు.** అం. 1: చూ, శుభావర్తములు; 2: చూ, ఆగంతుకములు.

**యమళశిశువులు.** వా. సం. వి. అ. పుం. బ: చూ, యుగళశిశువులు. [తంత్రములు.

**యమళాష్టక భైరవతంత్రము.** అం: చూ,

**యమళిక.** సం. వి. ఆ. స్త్రీ=జమళిక-జమలిక. చర్మవాద్యవిశేషము: చూ, వీణె.

**యమి.** సం. వి. న్. పుం. 1. ముని: చూ, సన్యాసి; 2. అంచే: చూ, హంస. 1.

**యమించే.** సం. స. క్రి. 1. అణఁచే: చూ, సమ్మర్దించే. (పిసుకు. 3); 2. పీడించే చూ, సమ్మర్దించే.

**యముఁడు.** సం. వి. అ. పుం. 1.=జముఁడు. రూ-యాముఁడు-యమరాట్టు: (యమునికిని తద్విశేషాదులకునుగల పర్యాయపదములకు "చూ, హరి. 5."); 2. శని: చూ, రాహువు. 2 (చూ, గ్రహములు.)

**యమున.** సం. వి. ఆ. స్త్రీ. 1.=జమున. యమునానది. (యమునితోఁగూడఁ బుట్టినది) చూ, నది; 2: చూ, పార్వతి.

**యమునాభ్రాత.** సం. వి. బు. పుం. జమునసైఁదోడు: చూ, హరి. 5.

**యమువు.** సం. వి. ఉ. పుం. 1. అశ్వమేధయాగదీక్షితునిచే విడువఁబడిన గుఱ్ఱము: చూ, హయము; 2. గుఱ్ఱము: చూ, హయము.

**యావకము.** సం. వి. అ. పుం. రూ-యావకము. 1. బ. అలసందెలు: చూ, ధాన్యము; 2. కాఱుమినుము: చూ, మినుము.

**యవక్యము.** సం. విణ. యవలుపండునది (పొలము) యవ్యము, షష్టిక్యము: చూ, హరిప్రియ. 2 (భూమి. 1) [తానములు.)

**యవక్రాంతము.** అం: చూ, తానములు (నహీన

**యవక్షారము.** సం. వి. అ. పుం. 1. రూ-యవాక్షారము, యవాగ్రజము, పాక్యము, యవలవలనఁ గలిగినఉప్పు: చూ, లవణము. 1; అం. 2: చూ, క్షారములు (శుద్ధి—కలితో మర్దించి యొండించినశుద్ధి.)

**యవనము.** సం. వి. అ. పుం. పరానులదేశము: చూ, సీమ. (1) (దేశములు.)

**యవనిక.** సం. వి. ఆ. స్త్రీ. 1. అడ్డపాటు: చూ, స్థగనము (ఇదివిచార్యము);2=జవనిక, సీను, తెరచీర: చూ, వస్త్రము; 3. తెర, మఱుఁగుచీర: చూ, వస్త్రము.

**యవనుఁడు.** సం. వి. అ. పుం. 1. యవనదేశీయుఁడు; 2: తురుష్కుఁడు, మ్లేచ్ఛుఁడు, మహమ్మదీయుఁడు. (తె).— తురక, ములక, మెంచే.

**యవఫలము.** సం. వి. అ. పుం. 1. కొడిసె*: చూ, వత్సకము; 2: చూ, వెదురు*.

**యవమధ్యము.** అం: చూ, యతిప్రాణము.

**యవలు.** సం. వి. అ. పుం. బ=జవలు: చూ, ధాన్యము. 32.

**యవవరాహన్యాయము.** అం. అడవిపంది చేను మేయఁగానూరఁబంది చెవులుఁగోసెననినరీతి.

**యవసము.** సం. వి. అ. పుం. రూ-యావసము. ఘాసము, బాలతృణము: చూ, తృణము.1 (గడ్డివాము అనికొందఱు.)

**యవాగువు.** సం. వి. ఉ. స్త్రీ.=జావ, నూకలగంజి (అని కొందఱు): చూ, సాదము. (1)

**యవాగూగర్త ప్లవనన్యాయము.** అం. గంజిగుంట దాఁటెననినరీతి.

యవాగ్రజము. సం. వి. అ. పుం: చూ, యవ క్షారము. [ద్వివిధము.

యవాద్వయము.అం. నల్లావాలు, తెల్లావాలు అని

యవాని. సం. వి. ఈ. స్త్రీ. 1:రూ-యవానిక, అజమోద, ఉగ్రగంధ, గంధదళ, బ్రహ్మదర్భ. (తె).—కురాసాని యోమము. తద్విశేషము.—ఓమమునకు.—కారవి, ఖరాశ్వ. ఖరాహ్వము, గంధదళ, గంధపత్రి-గంధపత్రిక, తీక్ష్ణగంధ, తీవ్రగంధ, దీపకము_దీప్యకము_దీప్యము, భూతికము-భూతీకము, మయూరము, యవాని_యవానిక. (తె) ఓమము-వాము. ("చూ, వాము.2.") (జీర్ణరసోత్పత్తిని వృద్ధిచేసి ప్రోత్సాహపదార్థముగాను, ఆఁకలి పుట్టించేనదిగాను, క్రిమిని చంపునదిగాను ఉపయోగపడును); విణ. 2. వడిగలది: చూ, వేగము. 3.

యవానిక. సం.వి.అ.స్త్రీ.: చూ,రూ-యవాని.1. (మఱియు తద్విశేషమునకున్ను: చూ, రూ_ యవాని. 1.)

యవాసము. సం. వి. అ. పుం. 1.తీఁటకసింద*: చూ, సముద్రాంత; 2. చిన్న రేగటిదూల*. చూ, స్వల్పదురాలభ.

యవీయసి. సం. వి. ఈ. స్త్రీ. 1.చెల్లెలు:చూ, సహోదరి; 2. కొమ్మపొట్ల, కన్యాకుబ్జము*: చూ, సిధ్రకి (పొట్ల.)

యవీయసుఁడు. సం. వి. స్. పుం.1.తమ్ముఁడు: చూ, సహోదరుఁడు; విణ. 2.చిన్నవాఁడు: చూ,శిశువు(చిన్నవయసువాఁడనికొండఱు); 3. ప్రియపువాఁడు. చూ, యావనుఁడు.

యవ్యము. సం. విణ: చూ, యవక్యము.

యశఃపటము. సం. వి. అ. పుం. ఢక్కా: చూ, వీణె. [సము, కీర్తి: చూ,సమాఖ్య. 1.

యశము. సం. వి. స్. న. రూ_యశస్సు=అ

యశస్కరము. సం.విణ.కీర్తిని కలుగఁజేయునది.

యశస్వి. సం. విణ. (న్. ఈ. న్) కీర్తిగల వాఁడు: చూ, గురువు 14. [యశము.

యశస్సు. సం. వి. స్. న.=అసము: చూ,రూ-

యష్టృ. సం. వి. ఋ. పుం: చూ, యజ్ఞకర్త.

యష్టి. సం. వి. ఇ. పుం, స్త్రీ.1. హారము పేట, పేట: చూ, భూషణము. 2-౫౫; 2: చూ, యష్టిమధుకము*; పుం. 3. చేతికఱ్ఱ: చూ, వేత్రము. 1; 4. పెక్కు పు కామ; అం. 5:చూ, ముప్పది రెండాయుధములు.

యష్టిక. సం. వి. అ. స్త్రీ. నూఱు పేటల హారము: చూ, హావణిక. 2 (భూషణము. 2).

యష్టికము. అం: చూ, అసంయుతహస్తములు.

యష్టిధరుఁడు. సం. వి. అ. పుం: ఐష్టికుఁడు.

యష్టిమధుకము. సం. వి. అ. న. రూ_యష్టి, యష్టిమధువు, మధుకము_మధుయష్టి, అతిమధురము, కంఠశోధని_కంఠశోభిని, క్లీతకము_క్లీతకము.

Institute Library Acc. No. 1741 ...erabad

యాగము. సం. వి. అ. పుం: చూ, యజ్ఞము; అం. 2: చూ, దినాంగములు.

యాగాగ్ని. సం. వి. ఇ. పుం: చూ, యజ్ఞ

యాచకుఁడు సం. వి. అ. పుం: అంచకుఁడు, అర్థి, కుశీలవుఁడు, ప్రార్థకుఁడు, భిక్షుకుఁడు, మస్కరి, మార్గణుఁడు, యాచనకుఁడు, వనీపకుఁడు. (తె).—వేఁడువాఁడు.("చూ, వేఁడువాఁడు"). తద్వి.—౧. ఊరజోగికి.—కర్పటధారి, కర్పటికుఁడు.(తె). ఊరజోగి, జోగి, తలక్రిందుజోగి, తిరిపగాఁడు, తిరిపెగాఁడు, తిరిపరి-తిరిపె, పిచ్చెగుంటివాఁడు, బిచ్చెగాఁడు, బిచ్చెపుజోగి; ౨ కమ్మవారి యాచకునకు.— (తె).పిచ్చెగుంటివాఁడు; ౩. విడువనిబిచ్చెగానికి.— (తె). తిరిపగొట్టు_తిత్తిపగొట్టు, తితిగొట్టు-తిత్తగొట్టు, తిత్తి-తిత్త, బికారి, బికాసి,

తెలుగు విశ్వవిద్యాలయము గ్రంథాలయము 11439

బికిరాలమారి, లొల్లెగాఁడు. తద్వి.—యో
గాభ్యాసము చేయు పురుషునకు.—(సం).-
యుక్తుఁడు,యోగి. ("చూ,వేఁడువాఁడు").
యాచన. సం. వి. ఆ. స్త్రీ: రూ-యాచ్న,
అభిశస్తి. అర్దన-అర్థన, నిష్ప, ప్రార్థన-
ప్రార్థనము, భిక్ష-భిక్షము, మార్గ
ణ-మార్గణము-మృగణ, యాయావరము,
లాలస. (అవ్య).—అయి, ఊమ్. (తె).—
అడుగుకోలు, అడుగుట, అటువారము,అయ
వారము-అయివారము, జోగ్గు-జోగు, తిరి
పము--తిరిపెము-తితిపము-తితిపెము, బికి
రము, బిచ్చే-బిచ్చేము, ముష్టి, వేఁడికోలు-
వేఁడుకోలు; తద్వి.—౧. ప్రార్థనకు.—
ప్రార్థన-ప్రార్థనము. (అవ్య).—అ,
(తె)—అడుగుకోలు ("చూ, స్తోత్ర
ము"); ౨. దైన్యముతో యాచించేటకు.-
(తె).—మండాటము; ౩. వేఁడఁదగినది
అనుటకు.—విశ. అర్థనీయము, అర్థ్యము,
ప్రార్థనీయము. (మిగతవానికి "చూ, స్తో
త్రము")
యాచనకుఁడు. సం. విశ: చూ, యాచకుఁడు.
యాచించే. సం. సం క్రి.అడుగు: చూ, వేఁడు. 2.
యాచితకము. సం. వి. అ. న. 1. అడిగి
తెచ్చుకొనిన వస్తువు (లేక) ఎరవు వస్తు
వును, ఎరవు, బాకీ: చూ, శేషము. 1;
2: చూ, మొక్కుబడి. 2.
యాచితము. సం. వి. అ. న. మరణమునకు సమ
మైన దుఃఖముగలది గనుక యాచ్ఞావృత్తి
మృతము: చూ, మృతము. 2.
యాచ్న. సం. వి. ఆ స్త్రీ: చూ, రూ-యాచన.
యాజకుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, యాజ్ఞి
కుఁడు; 2. ఋత్విక్కు (వసంతాది ఋతు
వులయందు యాగము చేయించెడు అగ్ని
ధ్రుఁడు మొదలగు పదియాఱుగురు ఋత్వి
జులు యాజకులనంబడుదురు.): చూ, ఋత్వి
జుఁడు. 1. [టి; అం. 2: చూ, కర్మములు.
యాజనము. సం. వి. అ. న. 1. యజింపఁజేయు
యాజుషము. సం.విశ.యజుర్వేదసంబంధమైనది.
యాజ్ఞవల్క్యస్మృతి. అం: చూ, స్మృతులు
(మూలస్మృతులు.) [కులు.
యాజ్ఞవల్క్యుఁడు. అం: చూ, శాస్త్రప్రవర్త
యాజ్ఞికవాలురను బ్రాహ్మణులు. అం: చూ,
ఘూర్జర బ్రాహ్మణులు. 2118 పొరట. (ఋ
గ్వేదులును యజుర్వేదులును కలరు. సూర
తులో నీ తెగలవారధికముగ నున్నారు.):
చూ, బ్రాహ్మణులు.
యాజ్ఞికుఁడు. సం. వి. అ. పుం. 1. యజ్ఞము
నడపువాఁడు: చూ, స్థేయుఁడు; 2. పురో
హితుఁడు: చూ, స్థేయుఁడు.
యాజ్య. అం: చూ, యజుస్సు.
యాజ్యము. సం. విశ. యజింపఁదగినది.
యాత. సం. వి. ఋ. స్త్రీ. తోడికోడలు: చూ,
సవతి; విశ. 2. గంత, పోవువాఁడు: చూ,
వాటచారి.
యాతన. సం. వి. ఆ. స్త్రీ. కారణ,తీవ్రవేదన,
కాటియ, తినుకు, తీపు: చూ, వేదన. 1.
యాతము. సం. విశ. 1. పోయినది: చూ, హీ
తము. 3; అం 2. చూ, దృష్టిక్రియలు.
యాతయామము. సం. విశ. 1. జీర్ణించినది:
జరగము-జర్ఝగము; 2. విడువఁబడినది: చూ,
హీనము. 3; 3. అనుభవించి విడువఁబడినది:
చూ,హీనము 3.
యాతుధానుఁడు. సం. వి. అ. పుం. 1. నిరృతి:
చూ, సోఁకులఱేఁడు; 2. రక్కసుఁడు:
చూ, రాక్షసుఁడు. 1.
యాతువు సం. వి. ఉ. పుం. 1: చూ, యాతు
ధానుఁడు. 2; 2. బాటసారి: చూ,
సమీరణుఁడు. 2; 3: చూ, యముఁడు;

యాదృచ్ఛికము. సం. విణ. యదృచ్ఛముగాఁ గలిగినది. [ఎటువంటిది.

యాదృశ. సం. విణ. రూ-యాదృశము.

యాదృశము. సం. విణ.—పై.—

యాదోనాథుఁడు. సం. వి. అ. పుం: చూ, యాదఃపతి. 1—2. [సల్లకి.

యాదోమాత్రి. సం. వి. ఆ. స్త్రీ. చిల్ల*: చూ,

యానపంచకము. అం: చూ, యానము. 2.

యానపాత్రము. సం. వి. అ న. జనులెక్కి పోయెడి యోడ, దోఁగు: చూ, ప్రోదము.

యానము. సం. వి. అ. న. 1. పోవుట: చూ, సంచారము; అం. 2: చూ, షడ్గుణములు(తనకు వృద్ధి గలిగినప్పుడైనను, పరునికి క్షయము కలిగినప్పుడైనను దండెత్తిపోవుట.) [(షడ్గుణములలో నొకటి. ఇది పంచవిధము. ఇదె యానపంచకము.—౧. సంధాయయానము (పరునిఁ దనకు వశపఱచుకొని దుర్గాదులను గ్రహింపవలయునని కదలిపోవుట); ౨. ప్రసంగయానము (ఒక దిక్కునకుఁగదలిపోయి పొసఁగుడు పడినచో మఱియొక దిక్కునకుఁ గదలిపోవుట; ౩. విగృహ్యయానము (శత్రువును సంహరింపవలయుననియేకదలిపోవుట); ౪. సంభూయయానము (శత్రువును గెలువ శక్యముగానిచో సరిరాజులను గూర్చుకొని కదలిపోవుట); ౫. ఉపేక్ష్యయానము (నేనే శత్రువులను సంహరింపఁగలనను తలంపుతో దేశకాలాదులను పరికింపక కదలిపోవుట) అని]: చూ, యానములు.(చూ, ఆసనము. 4.); 3. గజాది వాహనము: చూ, వాహనము.

యానములు. అం: సంధాయకము, ప్రసంగయానము, విగృహ్యయానము, సంభూయయానము,ఉపేక్ష్యయానము(5): చూ, యానము.2.

యానశిధి. అం: చూ, ప్రకరణములు.

యాపనము. సం. వి. అ. న. 1. కాలక్షేపము, కాలయాపనము: చూ, విలంబము; 2. తిరస్కారము: చూ, వహేలనము; 3: చూ, వర్తనము. 1.

యాపిల్‌పండు. వా. వి. అమృతాహ్వము: చూ, సీమరేఁగుపండు.(రక్తమునుపూరించును)

యాప్యము. సం. విణ. 1 యాపనము చేయఁదగినది; 2. నికృష్టమైనది: చూ, హీనము. 1.

యాప్యయానము. సం. వి. అ. న. పల్లకి: చూ, సవారి. [చూ, హీనుఁడు.

యాప్యుఁడు. సం. వి. అ. పుం. అధముఁడు:

యామము. సం. వి. అ. పుం. 1.=జాము. 3 గంటలకాలము, జాలు. (సం).—ప్రహరము: చూ, సందెజాము; 2. శరీరముచే సాధనముగాఁగలిగిన యొక యోగాంగము: చూ, రూ-యమము; 3: చూ, సంయమము. 1.

యామవతి. సం. వి. ఈ. స్త్రీ. యామిని: చూ, రాత్రి. [శము.

యామశము. సం. వి. అ. న: చూ, రూ-యమ

యామి. సం. వి. ఇ. స్త్రీ. 1. కులస్త్రీ: చూ, స్త్రీ; 2. తోడఁబుట్టినది: చూ, సహోదరి.

యామికుఁడు. సం. వి. అ. పుం. తలారి: చూ, సంరక్షకుఁడు.

యామిని. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, యామవతి; 2. పసుపు: చూ, వర్ణము. 6.

యామునము. సం. వి. అ. న. (యమునయందుఁ బుట్టినది) నీలాంజనము: చూ, సౌవీరము.2.

యామ్య. సం. వి. ఆ. స్త్రీ. 1. దక్షిణపుదిక్కు: చూ, హరిత్తు. 1; 2. భరణీనక్షత్రము: చూ, రిక్క; 3 చూ, యామవతి; పుం. 4. చందనవృక్షము: చూ, సుగంధము; విణ. 5. యమసంబంధమయినది. [చూ, సన్యాసి.

యామ్యుఁడు. సం. వి. అ. పుం. అగస్త్యుఁడు:

యాయజూకుఁడు. సం. వి. అ. పుం.పలుమాఱు యజ్ఞము చేయు స్వభావము గలవాఁడు: ఇజ్యాశీలుఁడు.

యాయావరము. సం. వి. అ. పుం. 1.=ఆయ
వారము-అయివారిము: చూ, వేఁడికోలు;
2. అశ్వమేధపు గుఱ్ఱము: చూ, హయము;
వా. 3.=ఆయవారము-అయివారము: చూ,
యాచన. [డు: చూ, వాటచారి.
యాయి. సం. విణ. (న్. ఈ. న్) పోవువాఁ
యావ. వా. అవ్య. 1. ధ్యానము. "నీమీఁదయావ
పోతేనది."; 2. దృష్టి. (ఏవఅనుశబ్దమునుఇట్లు
వాడుచున్నారు.) (ఇది ప్రయోగానర్హము.)
యావకము. సం. వి. అ.పుం: చూ, రూ-యవ
కము.1—2.
యావత్. సం. అవ్య. 1. తావత్, అంతయు;
'యావత్కార్యంతావత్కారు'; 2. మేర.
'యావత్సవస్యంక్షేత్రంతావత్కాంటకిన్నా
శైఃపరివృతమ్'; 3. పరిమాణము.'యావద్దత్తం
తావద్భుక్తమ్.';4.పరిమాణనిశ్చయము.'యా
వదమత్రంతావద్బ్రాహ్మణానామంత్రయస్వ'
'భవిషదర్థం సాంతత్యం యాదవపరితియుగ్వ
దే.' దితిశేషః'తావచ్ఛబ్దాసహచరితః కేవ
లోయావచ్ఛబ్దః భవిష్యదర్థం సాంతత్యం
చాభిదధాతి.'
యావనము. సం. వి. అ. పుం. 1. చిల్లమడ్డి*:
చూ, సల్లకి; విణ. 2. యవనసంబంధమైనది.
యావనాళము. సం. వి. అ. పుం. జొన్న*:
చూ, సస్యము. 1.
యావము. సం. వి. అ. పుం. 1: చూ, లత్తుక;
2: చూ, లక్క. [యవసము.
యావసము. సం. వి.అ.పుం.గడ్డివామి:చూ,రూ-
యాశోదేయుఁడు. సం. వి. అ. పుం. యశోద
కొడుకు, కృష్ణుఁడు: చూ, విష్ణువు. 1.
యాష్టీకుఁడు. సం. వి. అ. పుం. దుడ్డుగఱ్ఱ
ఆయుధముగాఁగలవాఁడు; తద్వి.—గండ్ర
గొడ్డలి యాయుధముగాఁగలవాఁడు.—పార
శ్వధికుఁడు—పారిశ్వధుఁడు. [యవాసము.
యాసము. సం. వి. అ. పుం: చూ, రూ-
యాసఃత. సం. వి. ఆ. స్త్రీ.—పై.—

## యి

యియక్షువు. సం.విణ. (ఉ). యజింప నిచ్ఛ
గలవాఁడు.
యియాసువు.సం.విణ (ఉ).పోవనిచ్ఛగలవాఁడు.

## యు

యు. దే. అవ. ఉకారేతర శబ్దములమీఁద సము
చ్చయాద్యర్థములయందు వచ్చెడు నువర్ణము
నకు ముందువచ్చేనది. ('చూ, ను.'); 2. ను
వర్ణపరకమై భావార్థమువిూద వచ్చేనపుడు
ఆనంతర్యమును దెలుపునది. "వ. అనుటయు
మహేంద్రుఁడిట్లనియె".
యుక్తమగు. మి. అ.క్రి.కూడు: చూ,సరిపడు.2.
యుక్తము. సం. వి. అ. న. 1. బార: చూ,
వ్యామము. 1; విణ 2.=యుతము. కూడు
కొన్నది, ప్రాప్త: చూ, సహితము.1;3.న్యా
య్యముతోఁ గూడుకొన్నది. (యుక్తము,
ఔపయికము, లభ్యము, భజమానము, అభి
నీతము, న్యాయము. యీ ఆరు త్రిలింగ
ములు): చూ, యోగ్యము. 2; 4. లెక్క
కలియకూడినది, యుతము: చూ, సంకలనము;
5.=ఓగితము.తగినది: చూ, సమీచీనము. 4.
యుక్తరస. సం. వి. ఆ. స్త్రీ: చూ, సన్న
రాస్నము. *.
యుక్తాయుక్తతలు. సం. వి. అ. న. బ: న్యా
యాన్యాయములు. (తె).—ఒవుగాములు—
ఔగాములు.
యుక్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. కూడిక: చూ,
సంయోగము; 2. న్యాయము: చూ, సత్య
ము. 1; 3.=ఉత్తి-ఎత్తు-జిత్తు, ఉపాయము:
చూ, వెరవు; అం. 4: చూ,అలంకారము.3.
(క్రియచే మర్మగోపన మొనర్పుట. "ఉదా.—
చెలియనీరూపు వ్రాయుచే నెవ్వరో రాగ
హస్తమున విల్లువ్రాసె.")

శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి

యుక్తుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, యోగి; విశే. 2.=ఉత్తుఁడు. తగినవాఁడు: చూ, సమర్థుఁడు.

యుగంధరము. సం. వి. అ. పుం: కుబరము-కూబరము. (తె).—నొగ, పోలుకట్టె-పోలుగట్టె. తద్వి.— రథకూబరమునకు. —పరము.

యుగకీలకము. సం. వి. అ. పుం, న. కాఁడియందలి-చీల: చూ, శమ్య.

యుగచతుష్టయము. అం: చూ, యుగము. 1.

యుగపత్. సం. అవ్య.=ఉన్నెత్తు: యుగపదర్థకము, ఏక కాలమున. (తె).—ఉమ్మడి, ఉఱక, ఉన్నెత్తు, ఒకపెట్టు-ఒకపెట్టున-ఒక్క-పెట్టు, ఒకమొగి-ఒక్కమొగి, ఒక్కంతగా, ఒకయూక-ఒక్కయూక, ఒక్కుమ్మడి, ఒక్కూక, ఒక్కత్తు, ఒక్కొట, ఒక్కొలనము, ఒక్కొలు, ధురీన-ధురీలున (ఇవి అన్నియు గుర్తింతావ్యయములు.)

యుగపత్రికము. సం. వి. అ. పుం: చమరిక-చమరికము, దేవకాంచనము. (తె).—ఎఱ్ఱకాంచేనము*; తద్విశేషములు.-కాంచనమునకు.- ఆస్ఫోతము, కనకము, కనకారకము, కర్బుదారము, కాంచనకము, కాంచనము, కాంచనారము, కాంచనాలము, కాంతపుష్పము, కుండలి, కుద్దాలము — కూద్దాలము, కులి, కోవిదారము, గండారి. (తె).—కాంచేనము, పయిఁడియమ్మెత్త-పైఁడియమ్మెత్త*: ("చూ, వృక్షము")

యుగపదము. అం : చూ, స్థితకరణబంధములు.

యుగపరిమాణము. అం. కృత 17,28,000 + త్రేత 12,96,000 + ద్వాపర 8,64,000 + కలి 4,32,000 = మొత్తము 43,20,000, 43,20,000 సం=1 మహాయుగము లేక దేవయుగము, 71 మహాయుగము=1 మన్వంతరము, 14 మన్వంతరములు=1 బ్రహ్మ పగలు లేక 1 మనుష్యకల్పము. మఱియు 1 మనుష్యమాసము=పితృదేవతలకు ఒక అహోరాత్రము, (అందు శుక్లపక్షము పగలు, కృష్ణపక్షము రాత్రి), 1 మనుష్యవత్సరము=దేవతలకు ఒక అహోరాత్రము (అందు ఉత్తరాయణము పగలు, దక్షిణాయనము రాత్రి), 320 అహోరాత్రములు=ఒక దేవవత్సరము, 12,000 దేవవత్సరములు=ఒక దేవయుగము లేక మనుష్యమహాయుగము, 2,000 దేవయుగములు=బ్రహ్మకు ఒక అహోరాత్రము, 1 బ్రహ్మ అహోరాత్రము=2 మనుష్య కల్పములు. (అందు పగలు ఉదయకల్పము, రాత్రి క్షయకల్పము). (చూ, యుగము. 1 )

యుగపార్శ్వకము. సం. వి. అ. పుం. మగపుటకు కాఁడిమోసెడి యెద్దు: చూ, వృషభము. 1.

యుగము. సం. వి. అ. న. 1.=ఉగము. ఒక పరిమాణకాలము, కృతాది.—కృతము (సత్యము), త్రేత, ద్వాపరము (యజ్ఞియము), కలి (కర్మజము, కర్మయుగము, ఘుర్ఘరకము, ఘుర్ఘగము, కలియుగము, తిష్యము, పుష్యము, : చూ, యుగపరిమాణము; 2. జత: చూ, యుగ్మము; 3. బార: చూ, యుక్తము. 1; 4. ఋద్ధియను గ్రంధద్రవ్యము: చూ, రాజార్హము; పుం. 5. బండిలోనగువానికాఁడి: (తె). కాఁడి. తద్వి.— కాఁడికి ముందటికాఁడికి.—ప్రాసంగము. (తె). తలకాఁడి.

యుగములు. అం: చూ, యుగము. 1; చూ, యుగపరిమాణము.

యుగళము. సం. వి. అ న. జంట: చూ, సంగడి. 5.

యుగళశిశువులు. సం. వి. అ. పుం. బ: యమళిశిశువులు, జకుటము, నారంగము, (తె).—అమడలు, కవలవారు, కవలు, జంటలు; తద్వి.—౧. శ్రీరాముని కొమాళ్ళు.—(తె) కవలు; ౨. నకులసహదేవులు.—(తె). కవలు; 3. అంటిపెట్టుకొని పుట్టినబిడ్డలు.—(తె). అమడబిడ్డలు, జంటలు.

**యుగళి.** సం.వి.ఈ.స్త్రీ: చూ, రూ-యుగళము.

**యుగాంతము.** సం. వి. అ. పుం. 1. మహాప్రళయము: చూ, సంవర్తము. 1; 2. ప్రళయము: చూ, సంవర్తము. 1. [త్సరము.

**యుగాంతకము.** సం. వి. అ. పుం: చూ, సంవ

**యుగ్మఫలి.** సం.వి.ఈ.స్త్రీ. జొట్టుపు* చూ, విషాణి

**యుగ్మము.** సం. వి. అ. న: చూ, యుగళము.

**యుగ్యము.** సం.వి.అ.న. 1. గజాదివాహనము: చూ, వాహనము; 2: చూ, యుగపార్శ్వకము.

**యుతకము.** సం. వి. అ. న. 1. రూ-యౌతకము. అరణపుసొమ్ము: చూ, హరణము. 2; 2. జత: చూ, సంగడి. 5; 3. కూడిక: చూ, సంయోగము; 4. అంచుదానికొక చెఱంగు: చూ, మైజోలు; 5. వేల్లడపుచివర; 6: చూ, సంశయము.

**యుతము.** సం. వి. అ. న. 1. బార: చూ, వ్యామము. 1; విణ. 2. కూడుకొన్నది: చూ, సహితము. 1; 3: చూ, యుక్తము. 4.

**యుధిష్ఠిరశకము.** అం: చూ, శకములు.

**యుధిష్ఠిరుఁడు.** సం. వి. అ. పుం: అజమీఢుఁడు, అజాతశత్రువు, కర్ణానుజుఁడు, ధర్మపుత్రుఁడు, ధర్మరాజు. తద్వి.—అజ్ఞాతవాసమందలిపేరు. కంకుభట్టు-కంకుభట్టుఁడు.

**యుద్ధఘట్టతాళము.** అం. (ఈశానముఖమునఁబుట్టినది): చూ, ముఖ్యకళాప్రాణములు.

**యుద్ధకాల మెదురుమాచేట.** అం: చూ, గుణములు.

**యుద్ధము.** సం. వి. అ. న. (పోరుట).(యుద్ధము త్రివిధము.—ప్రకాశయుద్ధము, కూటయుద్ధము, పార్ష్ణియుద్ధము): అ, అమ్, అంకము, అంబరీషము, అనీకము, అభిమరము—అభీమరము, అభిమర్దము, అభిసంపాతము, అభ్యాగమము, అభ్యామర్దము, అరివీర్యము, అవగీతము, అహవము-ఆహవము-ఆహోవము, ఆక్రందనము, ఆక్రందము, ఆజి, ఆవర్తము, ఆయోధనము, ఆస్కందనము, ఉత్థానము, ఉదరము, ఋతి, కంవళము, కదనము, కలహము, కలి, కారుజము, కాలీనము, గర్జాఫలము, ఘుషము, జు, డ, జన్యము, ఝుకటము, తీక్ష్ణము, న, పణము, ప్రతిదారణము, ప్రధనము, ప్రవిదారణము, ప్రహరము, భిండనము, మృథము-మృధము, రణము, విగ్రహము, విదారణము, వివాదము, వ్యవహారము, సంఖ్యము, సంగరము, సంగ్రామము, సంపరాయికము-సాంపరాయికము-సంపరాయము- సాంపరాయము, సంప్రహారము, సంయత్తు, సంవిత్తు, సంయుగము, సంస్ఫోటము, సమరము, సమాఘాతము, సమితి-సమిత్తు, సమీకము, సముదయము-సముదాయము, సమ్మర్దము, స్కంగము, స్పృశము, హారము. (తె.వ).—అని, అరివేరము-ఆరివేరము- అర్వేరము, ఆలము, ఆనము, ఏడ్తెఱ, కంగారు, కచ్చియ-కచ్చె, కజ్జా-ఖజ్జా, కయ్యము, కలఁకు, కలన-కలను, కొట్టులాట-కొట్లాట, క్రిందుకయ్యము, గొడవ, గోడవాదము, చిదగొద, చివ్వ, జగడము, జిద్దు, తంట-తంటా, తంపి-త్రింపి, తగవు-తగువు, తవాయి, దండడి, దురము, దొమ్మి, పడవ, పెనఁకువ-పెనుఁకువ, పోటు, పోట్లాట, పోరాట, పోరితము, పోరు, బకేడా, బలువిడి-బల్విడి, బవరము, మండి-మండీ, మల్లట-మల్లాట, మారాటము-మాటాట-మాటాటము, మేడము, రచ్చ, లడాయి; తద్విశేషములు.—౧: అంకము, కరేకరము, దోర్మధ్యము, ముష్టాముష్టి. (తె) గుద్దు-గుద్దు, గుద్దులాట-గుద్దులాట, గమ్మ, పెనఁకువ-పెనుఁకువ, పెనఁగులాట-పెనుఁగులాట- పెనఁగులాటము-పెనుఁగులాటము, మల్లడి; ౨: అక్షు

ద్యూతికము; ౩: అక్షము. (తె). గొడవ; ౪; అధ్యాఖ్యానము, అభ్యాఖ్యానము, మిథ్యాభియోగము. (తె). కల్ల జేగడము; ౫: అధ్వము, అభియోగము, అభిహారము, దండయాత్ర, ధాటి. (తె). దాఁటు; పగకెదురు, బలువిడి; ౬. జయమునకు ఎదురుకొనిపోవుటకు.— అభిగమనము–అభిగమము, అభియానము, అభిషేణనము, అభ్యమిత్రీణము, అభ్యమిత్రీయము, క్రమము, ప్రతిరోధము. (తె). అటుముట, ఎదిరి, ఎదిరించుట, ఎదిరికొనుట–ఎదుర్కొనుట, ఎదిరికోలు–ఎదురుకోలు–ఎదుర్కోలు. ఎదురేగుట, ఎదురుపాటు–ఎదుర్పాటు, ఎదురుబడి, ఎదురుమోహల, డీకోలు–దీకోలు, తలపాటు, లూటి–లూటీ; ౭. ఎదురుకొనిపోయియాక్రమించుటకు.— అభియోగము, అధ్యవస్కందనము, అభ్యాసదనము–అభ్యాసాదనము, అభ్యాసాధనము, క్షోభము. (తె). కొల్ల, కోలు, చోఱి, చోఱకోలు, చెనకు, దొద్ద, దోఁపిడి–దోఁపు–దోఁపుడు, పగకెదురు, ముట్టడము–ముట్టడము–ముట్టడి, ముట్టుకోలు, వీటి; ౮: అవస్కంధము; ౯: (తె). ఆణిపోటు, కుమ్ము–కుమ్ముడు, పొడుపు, పోటు; ౧౦: (తె). ఎక్కటిబవరము, ఒంటిపోట్లాట; ౧౧: కంఠారము; ౧౨: (తె). కన్నెకయ్యము; ౧౩: కేశాకేశి; ౧౪: కాలీనము; ౧౫: కేల; ౧౬: (తె). కోలుతల–కోల్తల; ౧౭: (తె). కోలుతల–కోల్తల; ౧౮: గ్రామమద్గురిక; ౧౯: తుములము, సంకులరణము. (తె). ఆరుపోరు, ఎసలు, క్రిందుకయ్యము; ౨౦: (తె); తాఁకుదల; ౨౧: (తె). దండ; ౨౨: ద్వంద్వము. (తె). ఎక్కటికయ్యము, దంటపోరు–బండపోరు; ౨౩: నియుద్ధము; ౨౪: (తె). పితూరి; ౨౫: (తె). మల్లి; ౨౬: (తె). ముష్టిపోటు. (మిగతవానికి "చూ, హారము. 2.") (చూ, మల్లబంధములు).

యుద్ధమునకుఁబోవుట. అం: చూ, గుణములు.

యుద్ధసన్నాహవిధి. అం: చూ, ప్రకరణములు.

యుధ్యత్కుక్కుటన్యాయము. అం. ఒకానొక న్యాయము.

యువ. సం. వి. న్. పుం. 1: చూ, సంవత్సరములు; విణ. 2: చూ, వయసువాఁడు; 3. సహజమైన బలముగలవాఁడు: చూ, శక్తుఁడు; 4: చూ, శ్రేష్ఠుఁడు. 2.

యువగండము. సం. వి. అ. పుం. మొటిమ: చూ, స్థూలోచ్ఛ్రయము. 2.

యువతి. సం. వి. ఇ. ఈ. స్త్రీ. 1.=జవరాలు. రూ–యువని. ప్రాయముగల ఆఁడుది, వయస్థ: చూ, స్త్రీ; 2.=ఉవిద. రూ–యువని. ఆఁడుది: చూ, స్త్రీ; 3. మునగ*: చూ, శిగ్రువు.

యువని. సం. వి. ఈ. స్త్రీ: చూ, యువతి. 1_2.

యువరాజు. సం. వి. అ. పుం. 1. చిన్నరాజు: చూ, రాజు. 1; 2. భర్తృదారకుఁడు: చూ, రాజు. 1; 3. కర్ణుఁడు: చూ, నూతపుత్రకుఁడు.

# యూ

యూకము. సం. వి. అ. పుం, ఆ. స్త్రీ: అండమసి, ఇంద్రలుప్తము, ఓకణము, ఓకణి, కిటిభము, కేశకీటము, పాళి. (తె).— పేను; తద్విశేషములు.— ౧: అంగవస్త్రోద్భవము, కంబవము, ధేనుకము, శ్వేతయూకము. (తె) చీరపిట్ట, చీరపేను, చీరపోతు; ౨: లిక్ష. (తె). అంటుపేను, అంటులు–అంట్లు, ఈపి, ఈరు, పేనుగుడ్డు, పేనుపిల్ల. ("చూ, శ్వేతయూకము.")

యూకలిప్టసఆయిలు. వా. వి. గర్భగోళమును బాగుచేయు మందు.

యూథనాథము. సం. వి. అ. పుం. ఏనుఁగు మూఁకలో ముఖ్యమైనయేనుఁగు. యూథపము, సరికాఁడు: చూ, హస్తి.

యూథపము. సం. వి. అ. పుం.—పై.—

యూథము. సం. వి. అ. న. 1. సజాతీయపశు సమూహము: చూ, సమూహము; 2. పశు పక్షి సమూహము: చూ, సమూహము.

యూథిక. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆడవిమొల్ల*: చూ, హారిణి. 5; 2. పెద్దగోరఁట*: చూ, సహ. 2.

యూపపశున్యాయము. అం. యూపస్తంభమునకుఁ గట్టిన పశువునకుఁ జావుసిద్ధమనినరీతి.

యూపము. సం. వి. అ. పుం. 1 యజ్ఞమునందు పశుబంధనార్థము నాటిన పైపట్టలేనికొయ్య, పాలకొయ్య, పాలగుంజె: చూ, స్తంభము 1; 2. గంగరావి*: చూ, శ్యామలము. 2.

యూషము. సం. వి. అ. పుం: (తె).—కట్టు, కట్టుచారు, చారు, చేరు, పడిదెము, పప్పుకట్టు. ("చూ, సూపము.")

## యొ

యొక్క. దే. అవ. శేషషష్ఠియందు వచ్చెడు ప్రత్యయము. "రాజుయొక్క, వనముయొక్క" మొ. (సంబంధంబున షష్ఠిని యొక్కశబ్దంబగు. "ఉ. మాయొక్క యిష్టదైవము రాములు. మాకు నిష్టదైవము రాములు; బాలురయొక్క చేమవు; ఇట్టిచోట్ల 'కు' వర్ణకంబురాదు. ఈ యొక్క' కు లోపంబు నైకల్పికంబు. మాయిలువేల్పు వెంకటేశ్వరులు."): చూ, విభక్తులు.

## యో

యోక్త. సం. విణ. (ఋ. ఈ. ఋ)యోగకర్త.

యోక్త్రము. సం. వి. అ. న. పశువుల మెడపలుపు, యోత్రము: చూ, సూత్రము. 1.

యోగచతుష్టయము. అం: మంత్ర, లయ, హఠ, రాజయోగములు. (4.)

యోగచరుఁడు. సం. వి. అ. పుం. ఆంజనేయుఁడు: చూ, వానరము.

యోగపట్టము. సం. వి. అ. పుం.=యోగపట్టె. జోగపట్టియ: చూ, సూత్రము. 1.

యోగపట్టె. వై. వి.=యోగపట్టము. స్వా. 1, ఆ. 60: ఒడ్డాణము, జోగపట్టియ-జోగపట్టె-జోగిపట్టియ – జోగిపట్టె. (సం).— పరికరము, పర్యంకము, పర్యస్తిక, పల్యంకము, యోగపట్టము ("చూ, సూత్రము.1.")

యోగము. సం. వి. అ. పుం. 1.=జోగము. ప్రాణాయామాదికము; 2. నుదిటివ్రాఁత. "నీ యోగమిట్లున్నది"; 3. ఉపాయము: చూ, వెరవు; 4. కూడిక: చూ, సంయోగము; 5. కూర్పు: చూ, సంధానము.1; 6. కవచము: చూ, వారవాణము; 7. ప్రయత్నము: చూ, సన్నాహము. 2; 8. ద్రవ్యము: చూ, హిరణ్యము. 3; 9. వ్యాకరణాదిసూత్రము; 10. ఔషధము: చూ, మందు; 11. మూలికలచేత చేసెడి యుచ్చాటనాదిక్రియ; అం. 12: చూ, ఆగమములు; 13: చూ, యోగచతుష్టయము; 14: చూ, పంచాంగము. 1; 15: చూ, యోగములు; 16. ధ్యానము: చూ, యోగాంగములు; 17. యోగవిశేషము: చూ, సాంఖ్యము.

యోగములు. అం: విష్కంభాది.-విష్కంభము, ప్రీతి, ఆయుష్మత్తు, (ఆయుష్మాన్, ఆయుష్మంతము), సౌభాగ్యము, శోభనము, అతిగండము, సుకర్మము, ధృతి, శూలము, గండము, వృద్ధి, ధ్రువము, వ్యాఘాతము, హర్షణము, వజ్రము, సిద్ధి, వ్యతీపాతము, వరీయస్సు, పరిఘము, శివము, సిద్ధము, సాధ్యము, శుభము, శుభ్రము, బ్రహ్మము, ఐంద్రము, వైధృతి (27).

యోగయమాంగములు. అం: సత్యము, దయ, క్షమ, ధృతి, మితాహారము, ఆర్జవము, బ్రహ్మచర్యము, అస్తేయము, అహింస, శౌచము (10) (అంగము. 9.)

యోగవాగములు. వై. వి. బ. రూ—యోగవాగలు. అంతరిక్షమార్గమున పోయెడు యోగసిద్ధులు మెట్టెడు పావకోళ్ళు: చూ, సమ్మాళిగలు.

యోగవాగలు. వై. వి. బ.—పై.—

యోగశాస్త్రము. అం. ఇందు నాలుగు యోగములు కలవు. ౧. సచ్చిదానందంబులు మూఁడు ఇవిమంత్రయోగసాధనములు; ౨.యమనియమాసన ప్రాణాయామ ప్రత్యాహారధ్యానధారణసమాధు లెనిమిది హఠ యోగసాధనంబులు; 3.సాంఖ్యతారకామనస్కంబులుమూఁడును రాజయోగసాధనంబులు; ౪. నాదబిందుకళలుమూఁడును లయయోగసాధనములు.

యోగాంగములు. అం: (అంగయోగములు) యమము, నియమము, ఆసనము, ప్రాణాయామము, ప్రత్యాహారము, ధ్యానము (యోగము), ధారణ, సమాధి (8) (చూ, అంగము.9.)

యోగాభ్యాసము. పా. జీవాత్మ పరమాత్మ సంయోగమును పొందుటకుఁజేయుఅభ్యాసము.

యోగి. సం. వి. న్. పుం.=జోగి, యోగాభ్యాసము చేయు పురుషుఁడు, యుక్తుఁడు: చూ, యాచకుఁడు.

యోగితము. సం. వి. అ. పుం. అలర్కము, పిచ్చికుక్క, వెఱ్ఱికుక్క: చూ, శునకము.

యోగిని. సం. వి. ఈ. స్త్రీ.=జోగిణి. 1. దైవజ్ఞ: చూ, సోదెకత్తె; 2. యోగాభ్యాసము చేయు ఆఁడుది: చూ, స్త్రీ.

యోగినీజాలశంబరము. అం: చూ, తంత్రములు.

యోగినీభైరవతంత్రము. అం: చూ, తంత్రములు.

యోగేష్టము. సం. వి. అ. న. సీసము: చూ, లోహము. 1.

యోగ్య. సం. వి. ఆ. స్త్రీ. ఎత్తుగలిజేరు: చూ, వర్షకేతువు. [మర్యము. 2.

యోగ్యత. సం. వి. అ. న. అర్హత: చూ, సా

యోగ్యము సం. వి. అ. న. 1. బుద్ధియనెడు గంధద్రవ్యము: చూ, రాజార్హము; విశ. 2.తగినది: అనుగుణము-అనుగుణ్యము, అనురూపము, అభినీతము, అర్హము, ఉచితము, ఉత్తమము, ఔచితి, ఔచిత్యము, ఔపపత్తికము, ఔపయికము, క్షమము, న్యాయ్యము, భజమానము, భాజనము, భూతము, యుక్తము, లభ్యము, సదృశము, సమీచీనము. (అవ్య).— సాంప్రతము. (తె.ప).— అనువు, ఇమ్ము, ఉరవు-ఉఅవు, ఒడికము, ఒఱపు, ఓగితము, చేందు, జోక, తగవు, తిన్న, దొసరు, నెరవు-నెఱవు, మంచి, మేవడి, లెస్స, వలను, నెరవు-నెరువు, సరి. ("చూ, సమీచీనము. 4."); ("చూ, శ్రైష్ఠ్యము."); 3. ఉపాయముగలది (మాట). కల్యము, హితవచనము: చూ, శబ్దము. 2; 4. నేర్పుగలది: ఉష్ణము, చోక్షము: చూ, సమర్థము.3; 5. శక్తిగలది: చూ, స్థౌల్యము. తద్వి.—మిక్కిలి బలముకలది అనుటకు.—("చూ, స్థౌల్యము.")

యోగ్యుఁడు. సం. విశ. మంచివాఁడు, పాత్రుఁడు: చూ, సజ్జనుఁడు.

యోచన. సం. వి. ఆ. స్త్రీ: అపోహము, ఆలోచన, ఊహ - ఊహము, బు, గాథ, ధ్రువము, భావన, విచారము, శంక, సంకల్పము. (అవ్య).—ఆ, అజ్, అహో, ఓ, కిమ్, కింస్విత్తు, ను. (తె. ప).—అఱ, అఱమఱ-అఱమఱిక, ఉఁ, ఏకతము, తలఁపు, తలపోఁత, మంతనము, వగ, సలహా. తద్వి.—౧. పెద్దఆలోచనకు.—(తె). గడెత్తు; ౨. చెడుఆలోచనకు.—(మి). దుస్సలహా; 3. చేక్కగాఆలోచించుటకు.—పర్యా

లోచనము; ౪. ఊహాయందువర్తింపఁజేయుటకు.—హలం. ౫. రహస్యాలోచనము.—రహస్యము, మంత్రిణ- మంత్రిణము. (తె).—మంతనము; ౬. చేలునెడి తలంపువను.—పరిత్రాణము. ("చూ, హలం. 1.")

యోచించు. సం. స. క్రి. ఆలోచించు, ఊహించు, ఎంచు, తలఁచు: చూ, సంకల్పించు.

యోజన. సం. వి. ఆ. స్త్రీ. రూ-యోజనము. కూర్పు: చూ, సంధానము. 1.

యోజనగంధిక. సం. వి. ఆ. స్త్రీ. శంతనుని భార్య: చూ, భార్య. 1—౫౮.

యోజనము. సం. వి. అ. న. 1: చూ, రూ-యోజన; 2: చూ, అమడ; పుం. 3. నూది గొంటువక్క: చూ, వక్క.

యోజనవల్లి. సం. వి. ఈ. స్త్రీ. మంజిష్ఠ*: చూ, సమంగ. 1.

యోజించు. సం. స. క్రి. యోజనముచేయు, కూర్చు: చూ, సంధించు. 2.

యోజితము. సం. వి. అ. న. లెక్కకలియఁగూడుట, అన్వితము: చూ, సంకలనము.

యోత్రము. సం. వి. అ. న: చూ, యోక్త్రము.

యోధ. సం. వి. అ. పుం.=జోదు. రూ-యోద్ధ. యుద్ధముచేయువాఁడు: చూ, హంవీరుఁడు. 2.

యోధవరుఁడు. సం. వి. అ. పుం.—పై.—

యోధుఁడు. సం. వి. అ. పుం.—పై.—

యోద్ధ. సం. వి. ఋ. పుం —పై.—

యోని. సం. వి. ఇ. పుం, స్త్రీ. 1. ఆఁడుగుఱి: చూ, భగము. 12; 2. కారణము: చూ, హేతువు. 1; 3. గని: చూ, వారపిప్రియ (భూమి. 1—౧౨.); అం. 4: చూ, తాడితాంగములు.

యోనిమూలము. పా: ఉపభృత్తు, ఉపస్థమూలము.

యోన్యర్శము. సం. వి. స్. న. కందసంజ్ఞము (చూ, రోగము. 1.)

యోష. సం. వి. ఆ. స్త్రీ.=జోటి. ఆఁడుది: చూ, స్త్రీ.

యోషిత. సం. వి. ఆ. స్త్రీ.=జోటిక.—పై.—

యోషిత్తు. సం. వి. త్. స్త్రీ.=—పై.—

## యౌ

యౌకము. సం. వి. అ. పుం: చూ, ఊషిరికట్టు.

యౌగంధరము. అం: చూ, శస్త్రములు.

యౌగపద్యము. సం. వి. అ. న. యుగపద్భావము.

యౌగికము. సం. విణ. యోగమువలనఁగలిగినది.

యౌతకము. సం. వి. అ. న. అరణము: చూ, హరణము. 2.

యౌతనము. సం. వి. అ. న. త్రాసు మూరతూములోనగుమానము: చూ, మానము. 1.

యౌతవము. సం. వి. అ. న.—పై.—

యౌధికము. అం: చూ, పరిచారములు.

యౌవతము. సం. వి. అ. న. యువతీజనసమూహము: చూ, సమూహము.

యౌవనభేదములు. అం: ౧. 7వ సం. మొదలు 8వ సం. వఱకు మొలకజవ్వనము (కన్యక); ౨. 9వ సం. లేఁతజవ్వనము (గౌరి); 3. 12వ సం. నెఱజవ్వనము (బాల); ౪. 20వ సం. నిండుజవ్వనము (ముగ్ధ); ౫. 30వ సం. మించుజవ్వనము (విదగ్ధ); ౬. 40వ సం. బలజవ్వనము (ప్రగల్భ); ౭. 50వ సం. వీడుజవ్వనము. (ఇచ్ఛామతి); మతాంతరమున.— ౧. 16వ సం. వఱకు (బాల); ౨. 30వ సం. వఱకు (యౌవని); 3. 50వ సం. వఱకు (ప్రౌఢ); ౪. 100వ సం. వఱకు (లోల.)

యౌవనమదము. సం. వి. అ. పుం: చూ, మదములు. 1—౮-౮.

యౌవనము. సం. వి. అ. న. 1.=జవ్వనము. ప్రాయము (16వ సం. మొదలు 50వ సం. వఱకు): చూ, వయస్సు; అం. 2: చూ, అవస్థలు.

యౌవని. అం: చూ, యౌవనభేదములు.

యౌవనుఁడు. సం. విణ: చూ, యువ. 2.

యౌవరాజ్యము. సం. వి. అ. న. యువరాజు యొక్క-దొరతనము.

# ర

ర. ఒక యక్షర ము. దే. అప. (రూ-రా.) 1. నీచమిత్రోద్దేశములయందు ఉద్దేశ్యవాచకమునకు ఏకత్వంబున అంతాగమంబగును; అవ్య. 2. ప్రశంసార్థక శబ్దములకు అనుప్రయుక్తమగును. "ఔర, బళిర" మొ; అం. 3: చూ, మూర్ధన్యములు. 4: చూ, అంతస్థములు.

రంకు. వై. వి: చూ, రూ-అంకు.

రంకుటాలు. ద్వ. వి. (రంకు + ఆలు): చూ, రూ-అంకుటాలు.

రంకులరాట్నము. వా. వై. వి: చూ, రూ-అంకుల [రాట్నము.

రంకులాఁడి. ద్వ. వి: చూ, రూ-అంకులాఁడి.

రంకువు. సం. వి. ఉ. పుం. తెల్లనిచెందురికలును, మెత్తనితోలునుగలయిఱ్ఱి: చూ, హరిణము. 1.

రంకె. దే. వి: చూ, రూ-అంకె.

రంకెత. ద్వ. విణ: చూ, రూ-అంకెత.

రంగ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఉసిరిక*: చూ, శ్రీఫలి. 1. [శ్రీరంగఁడు.

రంగఁడు. వై. వి.=రంగ. నంబెరుమాళ్లు: చూ,

రంగతాళము. అం: చూ, జన్యతాళములు.

రంగదము. సం. వి. అ. న. కవిరియుండ: చూ, పోఁక.

రంగద్యోతము. అం: చూ, జన్యతాళములు.

రంగప్రదీపకము. అం.—పై.—

రంగప్రవేశ లక్షణనిర్దేశము. అం: చూ, ప్రమేయములు.

రంగము. సం. వి. అ. పుం, న. 1. రూ-వంగము. తగరము: చూ, లోహము. 1; పుం. 2. యుద్ధభూమి: చూ, హరిప్రియ(భూమి. 1.); 3. నాట్యస్థానము: నేపథ్యము-నైపథ్యము. (అంకములోనికథ రంగములుగ భాగింపఁబడును. రంగస్థలము శూన్యమయి యుండరాదు. రంగము మాఱునపుడు మధ్యకాల వ్యవధిలో విదూషకుఁడుగాని విష్కంభకుఁడు గాని వచ్చి వినోదములచేతనో ప్రస్తావనములచేతనో సభ్యుల చిత్తము రంజింపఁజేయవలయును. విష్కంభకుఁడంకములో నాది మధ్యాంతముల నెప్పుడేని రావచ్చును. ప్రవేశకుఁడు మాత్రము ప్రథమాంకమునందు రాఁగూడదు అంకాంతమందుఁబాత్రలన్నియు తెరలోనికిఁ బోవును. అంకమునఁ గథానాయకునితోఁగూడ విదూషకనటాది పాత్రలు ముగ్గురో నల్గురో ఉండకతప్పదు: చూ, నాటకము. 1); 4.=రంగు: చూ, వర్ణము. 6; 5: చూ, శ్రీరంగము; వా. వి. 6. రంగూన్ అనెడియొకానొక పట్టణము; దే. వి. (1) ఎలుక: చూ, సోఁగ.

రంగరంగవైభవములు. జా. శ్రీరంగములోని రంగనాయకస్వామి వైభవములు. (చూ, అంగరంగవైభవము)

రంగరి. ద్వ. వి. (రంగు + అరి) రూ-రంగారి. రంగువేయువాఁడు: రంగ్రీజ్. (సం). రంజకుఁడు.

రంగరించు. దే. స. క్రి. ఔషధచూర్ణములో తేనె లోనగునది చేర్చికలుపు: రూ-రంగలించు.

రంగలక్ష్మీవిలాసము. అం: చూ, భరతశాస్త్ర గ్రంథములు.

రంగలించు. వా. స. క్రి: చూ, రూ-రంగరించు.

రంగవల్లి. సం. వి. ఈ. స్త్రీ. 1. రచించినముగ్గు: రూ-రంగవల్లిక, కృత్యా, వర్ణకారిక. (తె).— ఉరుంగులు, పరిక, ముగ్గు-ముగ్గు. తద్వ.— ఇల్లుఅలికి పెట్టిన ముగ్గునకు —(తె). పరిక; వా 2. నాగవల్లి పట్టు: రూ-రంగవల్లిక.

రంగవల్లిక. సం. వి. ఆ. స్త్రీ —పై.—

రంగాజీవుఁడు. సం. వి. అ. పుం. 1: చూ,

ముచ్చి. 1; ("చూ, శిల్పులు".); 2. నట్టువుఁడు: చూ, శైలూషుఁడు.

రంగాభరణము. అం: చూ, జన్యతాళములు.

రంగాయించు. దే. స. క్రి. రంగువేయు.

రంగారి. ద్వ. వి: చూ, రూ-రంగరి.

రంగిరేజ్. వా. వి: చూ, రంగరి.

రంగు. వై.వి.=రంగ. 1. చాయ:చూ,వర్ణము.6; 2. కాంతి: చూ, వెలుఁగురు. 1; 3 రంజించుట: (సం). రహి,రాణ. తద్వి.-రంజనము.

రంగులు. వై. వి. బ: చూ, వర్ణము. 6. (ఇందుకుసంబంధించిన శాస్త్ర పరిభాషాపదములు.——ముదురుచాయరంగులు, ద్రావకపు రంగులు, సోపాధికమగురంగులు, వాయువర్ణ చిత్రపు అద్దకములు, క్షారపురంగులు, దోహదపురంగులు, పక్కా-రంగులు, కచ్చా రంగులు, ఖనిజపురంగులు, కసటురంగులు, నిరుపాధికమగు రంగులు, ఉద్భిజ్జపు రంగులు ఇత్యాది.) [గోఁటుగా.

రంగుగా. వై. క్రి. విశ. సొంపుగా. నీటుగా,

రంగుపంటలు. వా. వి. బ. నీలి-జాబరా-చిఱువేరు మొ. [ఉనుచు.

రంగువేయు. దే. స. క్రి: అద్దించు, అద్దు,

రంజకము. సం. వి. అ. న. ఇంగిలీకము: చూ, హింగుళము.

రంజకుఁడు. సం. వి. అ. పుం. 1. రంజించువాఁడు; 2: చూ, రంగరి.

రంజనము. సం. వి. అ. న. 1: చూ, రంజకము; 2. ఎఱ్ఱచందనము: చూ, వాసన. 1; పుం. 3: చూ, రంగు. 3; అం. 4: చూ,శ్రుతులు.

రంజని. సం. వి. ఈ స్త్రీ. 1. నీలి, రజని*: చూ, శ్రీఫలి. 2; తద్వి.—చండాలిక. (తె). పిన్నసీలి;అం.2:చూ, భాషాంగములు.

రంజి. వా. వి. రంజింపఁజేసెడి స్త్రీ:చూ, వేశ్య. (అం. పదా. సర. 63.)

రంజించు. సం. ప్రే. రంజిల్లఁజేయు.

రంజితము. అం: చూ, సంచారివర్ణ గతాలంకారములు (అలంకారము. 3.)

రంజిల్లు. సం. అ. క్రి: రాగించు, రాగిల్లు. (తె): ఇగిరించు-ఇవిరించు, ఎఱ్ఱవాఱు, కావిగొను, చిగురుచు-చిగుర్చు, జాజువాఱు, జేగుఱించు-జేవుఱించు, జొత్తిలు-జొత్తిల్లు, తొగరుకొను, దొరగ్గిలు-దొరగిల్లు, నెత్తురువాఱు, పల్లటిలు-పల్లటిల్లు.

రంజేకము. దే. వి. తుపాకి చెవినికాల్చుటకు పెట్టెడుమందు.

రంజేణ. దే. వి. రూ-రంజేణి. గాదెవంటికాఁగు: చూ, హరివాణము (పాత్రము.6—౧.)

రంజేణి. దే. వి.—పై.—

రండ. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, విధవ; 2. ఎలుకజీడి*: చూ, సుతశ్రేణి.

రండావివాహన్యాయము. అం. ఒకానొకన్యాయము. [వాఁడు.

రంత. సం. విశ. (ఋ. ఈ. ఋ) క్రీడించు

రంతిదేవుఁడు. సం. వి. అ. పుం:చూ,విష్ణువు.1.

రంతు. వై. వి. 1: చూ, రవ. 6; 2. ధ్వని: చూ, స్వరము. 2; 3. క్రీడ: చూ, విలాసము. 1; 4.=రతి: చూ, సంయోగము.

రంతుకాఁడు. ద్వ. విశ. క్రీడాపరుఁడు,ద్యూతక్రీడాపరుఁడు (అని కొందఱు.)

రంధి. వా. సం. వి. పేచీ. "రంధిపెరిఁగినది."

రంధ్రబభ్రువు. సం. వి. ఉ. పుం. ఎలుక:చూ, మూషకము.

రంధ్రము. సం. వి. అ. న. 1.=క్రంత. (వాయువుచేత మోఁపియునది.): అంతరము, అవధి, ఇరివిలి, ఋ, కందరము, కర్ణము, కుహరము, కూపము, ఖమ్, గుప్తి, ఛిద్రము, నిమ్నము, నిర్వ్యధనము, ప్రాంతరము, బిలము, భూకము, గోకము, పప, వివరము,

శ్వభ్రము, సంధి, సుషి, సుషిరము, స్రోం
తము. (అవ్య).—అంతరము. (తె).—ఒడ
పి, ఓడు, కనుమ, కన్నము, కలుఁగు,
క్రంత-గంత-గ్రంత, గండి-గండిక, గని,
చిందఱ, చిల్లి, చీఁదఱ, డొంగు, తూఁటు,
తూపరము, తూము, తొండి, తొలి-తొలి
క-తొల్లి, దుంకము, దువాణము, దొండి,
బడిలి, బేజ్జము, బెలము, బొంద, బొక్క,
బొత్త, బొగి, బొరియ-బొఱియ-బొఱ్ఱియ-
బొఱ్ఱె, రుంకము, లాఁగ, లొటారము,
లొత్త, విలము, సందు, సరియ-సరె, సురం
గ-సురంగము, సొరంగ-సొరంగము. తద్వి
శేషములు.— ౧: అగాధము, అవఘట్టము,
అవటము, అవటువు, కంబిలము, కస్తూరి,
కుహరము, కూలము, క్షితివ్యదానము, ఖల్లి,
గర్తము, గవి, గహ్వరము, గుహ, దరము.
(తె). ఒఱకము, కలుఁగు, కుంట, కుక్కి,
గుంట, గుండము, గుంత, గొయ్యి-గోయి,
నవుకు, పఱె-పఱ్ఱె, పల్లము, పల్లు-పల్లు
దు, సొక్కిలి, బావి, బొంద, బొక్క,
బొరియ-బొఱియ-బొఱ్ఱియ-బొఱ్ఱె, లాఁ
గ, లొట్ట, లొత్త, వరఁత-వ్రంత, సందు;
౨: అనూపము, ఈ, కందర-కందరము,
కుహరము, గహనము, గహ్వరము,
గుహ, డ, దరి, బిలము. (తె).—కలుఁగు,
గొబ, పడఁకు-పణఁకు. బొరియ-బొఱియ,
బొఱ్ఱియ-బొఱ్ఱె; 3: ఆవర్తన, కులాలము,
కుహరము, కోటరము, ఖగఖాసము, నిష్కు
టము-నిష్కూటము, నిష్కుషము, నిష్కు
హము-నిష్కూహము. (తె). డొంగు-దొం
గు, తొట్ట-తొట్రి-తొట్రు, తొఱ-తొఱ
ట-తొఱ్ఱ-దొఱట-దొఱ్ఱట, తొలి; ౪: ఉప
శయము. (తె). అనుపు, మాటు; ౫: (తె)
కన్ను; ౬: కుకుందరము, గర్తము; (తె). గుంత;
౭: కిష్కింధి-కిష్కింధ్య; ౮: (తె) కొలి;
౯: కోట్టారము; ౧౦: (తె) కోడు; ౧౧: (తె).
గండి-గండిక; ౧౨: ఖల్లము, గంభీరము-
గభీరము, గుప్తి, నిమ్నము. (తె) ఆవ, గొల్లము.
(చూ, భూమి. 1-౫౦); ౧౩: గజపుటము; ౧౪:
గమకము; ౧౫: (తె). గాఁడి; ౧౬: శ్రీవ
త్సము; ౧౭: గోష్పదము; ౧౮: (తె) జీవుఱు
గండ్లు; ౧౯: తండసము. (తె) కొలిమి;
౨౦: (తె). తంపి, త్రింపి, దాలిగుంట; ౨౧: తుం
బిక, పిండిక. (తె). తూము, తొలి; ౨౨:
సూదిచెవికి.—(తె). తూము; ౨౩: నగల
మోపునందలి రంధ్రమునకు.—(తె). తూము;
౨౪. ద్రోణి; (తె). దొన-దోని; ౨౫: (తె).
నొక్కు-నొక్కుడు; ౨౬: (తె). పరంజో
గూఁడు; ౨౭: (తె). బంద; ౨౮: ప్రవణ
ము, ప్లవము; ౨౯: (తె) ముద్దకొలిమి. (మిగ
తవానికి "చూ, సారంగము."): 2 అత్యల్పమా
ర్గము: చూ, సంధు. 5; 3. మాఱు: చూ,
సెగ్గింపు.

రంధ్రములు. అం: చూ, ఇంద్రియములు.

రంధ్రాన్వేషణము. జా. తప్పులు వెదకుట.

రంపకాఁడు. దే. వి: చూ, రూ-అంపకాఁడు.

రంపము. దే. వి: చూ, రూ-అంపము.

రంపి. దే. వి. రూ-రంపు. అతి దారుణముగు
చేష్టుడు: చూ, స్వరము. 2.

రంపియ. దే. వి. (రూ-రంపె-అంపియ-అం
పె.) 1. మాదిగవాఁడు తోలుకోసెడు సాధ
నము; 2 తాటాకులు మట్టగించి కోసెడు
సాధనము.

రంపు. దే. వి. చూ, రూ-రంపి.

రంపె. దే. వి: చూ, రూ-రంపియ.

రంపెటాఁడి. దే. విశ. రాక్షసకృత్యముగల ఆఁ
డుది. పంచ. వేం. 3, ఆ. 183: చూ, స్త్రీ.

రంభారావుక్కు. వా. వి. బ: మారామల్లు, చి
క్కులు, పుస్తాకులు.

**రంబు.** దే. వి. యంజే: చూ, పీకె.

**రంభ.** సం. వి. అ. స్త్రీ. 1. ఒకానొక అప్స రస్త్రీ: చూ, స్త్రీ; 2. అరఁటి*. (దీనియందు రమింతురు.): అంశుమత్ఫల, అవిషాణి, ఊరుస్తంభ, కందరుహ, కఁదళి, కదళకము-కదళకము-కదళి, కర్ణి, కాదలి-కావళి, కాష్ఠీల, గుచ్ఛదంతిక, గుచ్ఛఫల, చర్మణ్వతి, జయ, తృణసార, దీర్ఘపత్రిక, నిస్సార, పిచ్ఛ, ప్రిసువు, మృత్యుఫల, మోచ, మోచకము, మోద, వారణబుస-వారణవృష, వృత్తపుష్ప, సుకుమార. (తె).—అంటి — అనంటి-అనఁటి-అరఁటి-అఱఁటి. ("చూ, సువర్ణకదళి."); తద్విశేషములు.-౧: అమృతపాణి (చూ, అనుబంధములో.); ౨: కనకరంభ, కాంచనకదళి, చంపకరంభ, చంపకము, మహారంభ, సువర్ణకదళి. (తె) పచ్చయరఁటి, బంగారుఅరఁటి; ౩: కాష్ఠకదళి, కోలనాసిక, రసదాళిక. (తె). కొమ్మనఁటి_కొమ్మరఁటి; ౪: రసదాళిక. (తె). రసదాడి-రసదాళి; ౫: కీశ. (తె). కీసబత్తీస, చేక్కారకేళీ; ౬: కుస్తిష్కాము; ౭: గజవల్లభ, గిరికదళి; ౮: గుచ్ఛకుసుమము, ఛత్రిపర్ణము, సప్తపర్ణము. (తె). ఏడాకులనఁటి—ఏడాకులరఁటి; ౯: ఘనసారతరువు. (తె) కప్పురపుటనఁటి—కప్పురపుటనఁటి; ౧౦: చోచము; ౧౧: (తె). తేనెయరఁటి; ౧౨:(తె). నల్లయరఁటి; ౧౩: (తె). బత్తీస; ౧౪: మహేంద్రి. (తె). బొంతరఁటి_ ("చూ, సువర్ణకదళి.")

**రంభము.** సం. వి. అ. పుం. బ్రహ్మచారిధరించెడు వెదురుకోల: (తె).—వెదురుకోల.

**రంహస్సు.** సం. వి. స్. న. (రూ-రంహము) 1. వడి: చూ, వేగము. 3; విణ. 2. వడిగలది: చూ, వేగము. 3.

**రకము.** దే. వి. 1: చూ, రంగు. 3; 2. వస్తువు: చూ, సరకు. 2; వా. 3. రీతి: చూ, విధము. 1; 4. జాతి; విణ. 5: చూ, శ్రేష్ఠము; 6: చూ, సౌందర్యము.

**రక్కసి.** వై. వి. 1.=రాక్షసి. రూ-రక్కస-రాకాసి: చూ, రాక్షసి. 1; 2.=రాక్షస. రూ-రాకాసి : చూ, రాక్షసుఁడు. 1; 3. నిర్‌ృతి. చూ, సోఁకులఱేఁడు.

**రక్కసీఁడు.** ద్వ.వి. (రక్కసి + ఈఁడు): చూ, రాక్షసుఁడు. 1. (వై-అనికొంటబు).

**రక్కసుఁడు.** వై. వి.=రాక్షస. 1. దనుజుఁడు: చూ, రాక్షసుఁడు. 1; 2. నిర్‌ృతి. నీలా. 2, ఆ. 119: చూ, సోఁకులఱేఁడు.

**రక్కసులగొంగ.** ద్వ. వి. దైత్యారి: చూ, విష్ణువు. 1.

**రక్కెస.** వై. వి. 1 =రాక్షసి: చూ, రూ-రక్కసి. 1; విణ. 2. అయుక్తము; దే. వి. 3. రక్కెసచెట్టు. (దీనిపాలు కండ్లజబ్బులు తగ్గించేను.): చూ, స్వర్ణక్షీరి. 2.

**రక్కొను.** దే. అ. క్రి. రూ-రెక్కొను.1: చూ, వర్ధిల్లు; 2. స్వస్థపడు. విజ. 3, ఆ. 54: చూ, సేదదేరు; 3. కలుగు: చూ, సంభవించు.

**రక్తకము.** సం. వి. అ. పుం. 1. పెద్దగోరఁట*: చూ, సహ.2; 2. తోఁపుచీర: చూ, వస్త్రము; 3: అర్ఘ్యమను, జప, నీపము, బంధుకము, బంధుజీవకము, బంధురము, బంధువు, బంధూకము.(తె).-మంకెన.* ("చూ, వృక్షము"); 4. అశోకము*: చూ, హేమపుష్పము.

**రక్తకాంచనము.** సం. వి. అ. పుం: కామాసువు*: చూ, యుగపత్రికము.

**రక్తకాంతి.** సం.వి.ఇ.స్త్రీ: అరుణాభము (తె).—ఎఱ్ఱనికాంతి, ఎఱ్ఱనిజిగి: చూ, వెలుతురు. 1.

**రక్తకార్పాసము.** సం. వి. అ. పుం, న. ఎఱ్ఱప్రత్తి;*: చూ, సముద్రాంత. 3.

**రక్తకుఁడు.** సం. వి. అ. పుం. అనురాగముగలవాఁడు.

**రక్తగాంధారి.** అం: చూ, అంశములు.

**రక్తఘూర్ణము.** సం. వి. అ. పుం. ఉద్దాలకము, జొన్నలలో భేదము: చూ, ధాన్యము.

**రక్తచందనము.** సం. వి. అ. పుం. 1. ఎఱ్ఱచేందనము: చూ, వాసన. 1; 2. పత్రాంగము, భూర్జము (అనికొందఱు): చూ, లేఖనము. 3. (ఆకులు అవయవములందుగలది.)

**రక్తనాళము.** సం. వి. అ. పుం. తోఁటకూర*: చూ, మారిషము.

**రక్తప.** సం. వి. ఆ. స్త్రీ. 1. జెలగ: చూ, వేణివేధిని (బుడ్డపిడుఁదు.); 2. డాకిని: చూ, సోఁకుడు. 1.

**రక్తపాటలము.** అం: చూ, అనువర్ణములు.

లేఖుఁడు. సం. వి. అ. పుం: చూ, వేలుపు.

లేఖ్యపత్రికము. సం. వి. అ. పుం. తాటిచెట్టు: చూ, శ్రీతాళము.

లేఖ్యము. సం. వి. అ. న. 1. వ్యవహారవిషయమైన వ్రాఁత: చూ, వ్రాఁత; విశే. 2: లిఖితవ్యము, లేఖనీయము.

లేచినవాఁడు. దే. విశే: (సం.)—ఊర్ధ్వజ్ఞుఁడు.

లేచు. దే. అ. క్రి. 1. ఉత్థితమగు: చూ, రేఁగు 1; 2. నిద్రతెలియు: తెలియు, మేలుకాంచు, మేలుకను- మేలుకొను—మేల్కను—మేల్కొను; 3: ఉబ్బు, పొటమరించు, పొటమరిలు—పొటమరిల్లు.

లేచేట. వా. వి: బింకము—బింకము, లేవడము. (సం.వి.)—అక్రాంతకము. తద్వి:-ఉత్థానము.

లేట. దే. వి. కొమ్మ. అచ్చ. బాల, కాం. 136: చూ, శాఖ. 1. [1. నిర్వ. 4, ఆ. 48.

లేటమొగమువడు. ద్వి. అ. క్రి: చూ, మడవు.

లేటి. దే. వి. రూ. లేడి. 1. జింక. య 1, ఆ 110: చూ, హరిణము. 1; 2. ఆఁడుజింక, మృగి. య. 2, ఆ. 17: చూ హరిణము. 1; 3. మగజింక: చూ, హరిణము. 1.

లేటిమెకగల మేటి. దే. వి. చేందమామ. వేం, ఆం. 11: చూ, హిమాంశువు. [గలించిన.

లేటు. వా. విశే. 1. ఆలస్యము.; 2. వెనుకటి.

లేడి. దే. వి: చూ, రూ—లేటి.

లేడికంటి. దే వి. లేడి కన్నులవంటి కన్నులుఁ గలఆఁడుది, మృగాక్షి: చూ, స్త్రీ.

లేదు. దే. వి. 1: చూ, వెలుఁగుబంటి. భో. 4, ఆ. 242. (ఇది అపూర్వపదము); అవ్య. 2. నఞర్థకము: చూ, శూన్యము.1.

లేదుబంతి. ద్వి. వి: రూ—లేదుబంతీ. బొంకు: పా. 3, ఆ. 219: చూ, వితథము.

లేదుబంతీ. ద్వి. వి —పై—

లేనగవు. దే. వి. స్మితము: చూ, హాస్యము. 1.

లేనిమాట. దే. వి. 1. కల్ల జెగడము: చూ, హరము. 2 (యుద్ధము. ర.); 2. పట్టిమాట: చూ, నింద. 1. [చూ, నూనరి. 3.

లేపకుఁడు. సం. వి. అ. పుం. ఉప్పరవాఁడు:

లేపనము. సం. వి. అ. న. 1. అలుకుట, మెత్తు. (సం.)-ఉపలేపనము, గోముఖము, లిపము. (చూ, సమాలంభము. 1 ); 2.=లేపు. పూఁత: చూ, సమాలంభము. 1; 3: చూ, సాపాటు; ఆం. 4: చూ, తారాక్రియలు.

లేపనముచేయు. మి. స క్రి: (తె).—అలఁకు, అలుకు—అల్కు, కలుకు, గునియు, గుని సాదు, చేమురు, పంకించు, పట్టించు, పఱపు, పూయు, పాము, మెత్తు, మేఁగు-మేఁగు-మేవు.తద్వి.—౧. అ. క్రి: ఓరుతీయు; ౨. స. క్రి: అప్పళించు, పూయు.

లేపము. సం. వి. అ. పుం. 1. పూఁత: చూ, సమాలంభము. 1; 2. రూ-లేహము: చూ, సాపాటు; 3. సున్నములోనగునది: చూ, సోద.

లేపు. దే. వి. 1: చూ, రేబ; 2 జాలు: చూ, వెండ్రుక. 1; ప్రే. 3 లేవఁజేయు; వై. వి. 4.=లేపన. పూఁత: చూ, సమాలంభము. 1.

లేప్యము. సం. వి. అ. న. 1 ప్రాంత: చూ, సమాలంభము. 1.విణ. 2.=లప్పము-లెప్పము. ప్రాయఁదగినది.

లేబరము. దే. విణ. 1: చూ, శూన్యము. 1. కాశీ.1, అ. 137;2. వమ్ము: చూ, వ్యర్థము.

లేబరు. వా. వి. 1.శరీరకష్టము.2. వ్యర్థము.

లేమ. నై. స్త్రీ. 1. ఆఁడుది: చూ, స్త్రీ; విణ. 2: చూ, లేఁత. 3.

లేమరి. దే. వి. ఉన్మాదుఁడు. ఆం,భా.తృ. 7: చూ, వెఱ్ఱివాఁడు.

లేమావి.లాయపుతేజిరౌతు. ద్వ. వి: చూ, మన్మథుఁడు. వేం, ఆం. 8.

లేమి. దే. వి. రూ_లేమిడి-లేవడి. 1. కలుగమి. రాహిత్యము: చూ, శూన్యము. 1; 2. ఉండమి; 3. దారిద్ర్యము. విక్రి. 2, ఆ. 138: చూ, సీదరము. 1.

లేమిడి. దే వి.(లేమి+ఇడి): చూ,రూ-లేమి. 3.

లేలిహానము సం. వి. అ. పుం. 1. రూ_ లేలీహానము: చూ, సర్పము; విణ. 2. మాటిమాటికి లేహనము చేయునది.

లేలీహానము. సం. వి అ. పుం.—పై.—

లేలేదు. దే. అవ్య. నఞర్థకము, కాకాదు: చూ, శూన్యము. 1.

లేవ. దే. వి. 1. గుఱ్ఱపుకల్లాటము: చూ, భూషణము. 2; 2. ఏనుఁగు మీఁదఁబఱచెడి యెఱ్ఱనికంబళి: చూ, సాశూకము (రల్లకము..వి.); వా.3.బలిమి,చేవ.“నీలేవనే నెఱుఁగుదును.”: చూ, శక్తి. 1. [వికలాంగుఁడు.

లేవజోలనివాఁడు. దే. వి. ఖంజోఁడు: చూ,

లేవడము. దే. వి. 1: చూ, లేమేట; వా. వి. 2. నిద్రనుండి లేమేట:

లేవడి. దే.వి: చూ, రూ-లేమి 1—2—3;విణ. 4. దరిద్రము. నై. 2, ఆ. 11; పాండు. 4, ఆ. 77: చూ, సీదగము. 1. [లియు 2.

లేవలేకపడు. వా. అ. క్రి. పోత్తుపడు: చూ, వ

లేవిడి. వా. వి. రూ-లేవుడి. 1. అవమానపఱచుట. “వాఁడు నన్నుచూచి లేవిడీలు కొట్టుచున్నాఁడు”; చూ, హేళనము; 2. సంకెళ్లువైచి దొంగను వీధివీధికి త్రిప్పుట.

లేవుడి. వా. వి.—పై.—

లేశము. సం. వి. అ. పుం.=లేసు. 1. కొంచెపుఁదనము: చూ, స్వల్పము; విణ. 2. కొంచెము: చూ, స్వల్పము; అం. 3: చూ, అలంకారము. 3. (దోషగుణములు గుణదోషములుగాఁ జెప్పుట. “ఉదా.—చిలుక నీకుఁబంజరబంధము నీమధురవాక్కుల ఫలమొకదా !”)

లేష్ట (ష్టు) వు. సం. వి. ఉ. పుం: చూ, లోష్టము.

లేసు. వై. విణ.=లేశ. 1. చులుకన: చూ, లాఘవము.1;2: చూ, సులభము;వా. 3. ఒకరకము అల్లికపని.

లేహనము. సం. వి. అ. న. అవలేహనము. (తె).—నాకుట.

లేహము. సం. వి. అ. పుం. 1: చూ, సాపాటు; వా. 2: చూ, లేహ్యము. 1.

లేహ్యము. సం. వి. అ. న. 1. నాకిభుజింపఁదగినమందు: రూ-లేహము; 2. నాకిభుజింపఁదగిన వ్యంజనవిశేషము: చూ, వ్యంజనము. 1; 3. అమృతము: చూ, సుధ. 1; విణ. 4. నాకఁబడినది; అం. 5: చూ, భక్ష్యములు; బ. 6: చూ, లేహ్యములు.

లేహ్యములు. అం: కుండల్యాది, కుసుమార్ద్రాది, క్షుదభయాది, ఖండార్జిత, చతుష్షష్టిమరీచ్యాది, పిరంగ్యాది, పిప్పల్యాది, బింబార్ద్రిక, బిల్వాది. భల్లాతకి, మదనకామేశ్వర లేహ్య ప్రభృతులు.

## లై

లైంగము. అం. (ఇది ౧౧౦౦౦ శ్లోకములు. నందికేశ్వరప్రణీతము): చూ, పురాణములు.

లైటు. వా. వి. చిమ్నీనిఁబెట్టి వెలిఁగించెడి దీపపుగూఁడు (చూ, లాంతరు.)
లైను. వా. వి. వరుస, క్రమము, మార్గము.
లైసెను. వా. వి. సెలవుచీటి. (లైసెన్సు.)

# లొ

లొంక. దే. వి. కోన, అడవి: చూ, విపినము.
లొంగు. దే. అ. క్రి. రూ—లోఁగు—లోవు. 1. లోఁకువగు: చూ, లోఁబడు; 2. వినుదీయు: చూ, సుక్కు. 7.
లొండు. దే. వి. లోఁట, నీరుబెంకి: చూ, సరస్సు. 1. [చూ, సదనము 1.
లొంప. దే. వి. చిన్న ఇల్లు, టొంప, కొంప:
లొంపు. దే వి. ఒకతెగ: చూ, సమూహము.
లొక్కు. వా. వి. లోఁకువ. "భర్తకు భార్య లొక్కు." :చూ, వశము. 1.
లొగ్గడి. దే. వి. 1. క్షోభము: చూ, సంతాపము; వా. 2. కలగలపుపని. [క్షోభించే
లొగ్గడిల్లు. దే. అ. క్రి. క్షోభించే: చూ, సం
లొచ్చే. దే. వి. రూ—లొజ్జే. 1. తక్కువ: చూ, సొడ్డు. 1; విశే. 2. నీచము: చూ, హీనము. 1.
లొజ్జే. దే. వి. విశే.—పై.— (తక్కువకు.- అచ్చ. బాల, కాం. 177.)
లొట. దే. విశే: చూ, రూ-లొట్ట. 5.
లొటకజిట్ట. దే. వి: చూ, లొట్టకన్నుజిట్ట.
లొటలొట. దే. వి. కాఱుట, పోవుట, అంగిటఁ జేర్చి పుట్టించెడు ధ్వనిలోనగు వానియందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.
లొటలొటమను. దే. అ. క్రి. లొటలొటయని ధ్వనించే: చూ, శబ్దించే.
లొటారము. దే. వి. 1. బొక్క: చూ, రంధ్రము. 1; 2. బెజ్జము: చూ, రంధ్రము. 1; 3. లొట్ట, లొత్త, సుషిరము: చూ, రంధ్రము. 1; 4. రిక్తత: చూ, శూన్యము. 1.

లొటిపిట. ద్వ. వి: చూ, రూ—లొట్టిపిట్ట.
లొటిపిట శూలరోఁకండ్లఁగానిపోదు. లో.-"ఉదా.—కఠినతరవాక్యములచేతఁగాని చక్కగాదు లొటిపిటశూలకోఁకండ్లఁగాని." (నిరంకుశో పాఖ్యానము.)
లొటిపిట్ట. ద్వ. వి: చూ, రూ-లొట్టిపిట్ట.
లొట్ట. దే. వి. మగగుతి: చూ, శిశ్నము; 2. రుచిగల పదార్థములఁ దినునపుడు నాలుకను అంగిటఁజేర్చి పుట్టించెడు చప్పుడు. "లొట్టలు వేయుచు తినుచున్నాఁడు."; 3. రూ-లొత్త-లొటారము, పల్లము: చూ, రంధ్రము. 1. (ఆముదపులొట్ట=ఎండిన యాముదపుకాయ); 4: చూ, లొటారము. 3; విశే. 5. అణఁగినది. "లొట్టకన్ను.": రూ-లొట.
లొట్టకంటివాఁడు. దే. వి. క్లిన్నాక్షుఁడు, దించుకొనిపోయిన కన్నులు గలవాఁడు.
లొట్టకన్ను. దే. వి. దించుకొనిపోయినకన్ను: చూ, లోచనము. [పక్షి: చూ, పక్షి.
లొట్టకన్నుజిట్ట. దే. వి. లొటకజిట్ట, ఒకానొక
లొట్టకాయ. దే. వి: చూ, లొట్ట. 1.
లొట్టపోవు. దే. అ. క్రి. అణఁగు: చూ, లోపించే.
లొట్టవేయు. దే. అ. క్రి. నాలుకను అంగిటఁ జేర్చి ధ్వనిపుట్టించే: చూ, శబ్దించే.
లొట్టాభట్టీయము. జా: చూ, రూ-లట్టాభట్టీయము. [ము. 3–౧౬.
లొట్టి. దే. వి. కల్లుదీసెడిముంత: చూ, భాండ
లొట్టిపిట. ద్వ. వి: చూ, రూ—లొట్టిపిట్ట.
లొట్టిపిట్ట. ద్వ. వి. (లొట్టియ+పిట్ట): రూ-లొటిపిట—లొటిపిట్ట-లొట్టిపిట, లొట్టియ-లొట్టె, లొట్టెనుఁగు, ఒంటియ - ఒంటె. (సం. వ).—అధ్వగ, ఉరఃకిణము, ఉష్ట్రము, కంటకేచ్ఛువు, కంఠకాళనము, కులనాళము, కువాహులము, కేలికీర్ణము, క్రమేలకము-క్రమేలము, గ్రంథిపాత్తు, ధూమ్ర

శూకము, బహుకరము, ఘోలి, మయము, మరుద్విపము, మహాంగము, లంబౌష్ఠము, వక్రగ్రీవము, వగణము, వాసంతము, శృంఖలకము. తద్విశేషములు.—౧ఒంటెపిల్లకు —ఒంటెపిల్ల, కడంతి-కడఁతి-కణఁతి, కటకరము.(సం).-కరభము; ౨. కాళ్లకు బొండకొయ్య వేసిన ఒంటెపిల్లకు.—(సం).—శృంఖలకము; 3: ఆఁడుఒంటె: (సం).—ఉష్ట్రి, ఉష్ట్రిక, కరభి; ౪. మహోష్ట్రమునకు.-(తె).-లొట్టెనుఁగు. ("చూ, శృంఖలకము.")

లొట్టిముచ్చు. దే. విణ. త్రాగుఁబోతు: చూ, శౌండుఁడు.

లొట్టియ. వై. వి.=ఉష్ట్రి. రూ-లొట్టె (దే. అని శ. ర.): చూ, లొట్టిపిట్ట.

లొట్టె. వై. వి =—పై.—

లొట్టెనుఁగు. దే. వి. 1.—పై.—; 2. మహోష్ట్రము: చూ, లొట్టిపిట్ట.(ఆం, భా. ద్వి.265).

లొడపెట్టు. దే. స. క్రి. ద్రవద్రవ్యమును చేత కలపెట్టు.

లొడలొడ. దే. వి 1. కాఱుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ; విణ. 3. బిగుతుకానిది: వదులు. [డు. 2.

లొడారివాఁడు. వా. విణ. అంబేద: చూ, వ్యాధుఁ

లొడిత. దే. వి: చూ, రూ-లొడితిలి.

లొడితిలి. దే. వి. రూ-లొడిత. ప్రదేశము, ప్రాదేశము: చూ, హస్తము. 1.

లొడుగు. దే. వి. ఆవుమెడగంట: చూ, వీణ.

లొడ్డ. దే. విణ: చూ, రూ-ఒడ్డ.

లొడ్డు. దే. విణ: చూ, రూ-ఒడ్డు.

లొడ్డులొసుగు. జా. యావదాస్తి. మూటముల్లె.

లొత్త. దే. వి: చూ, లొట్ట. 3—4.

లొద్ద. దే. వి: చూ, రాశి. 1.

లొద్ది. దే. వి: చూ, లోయ. 1—2.

లొద్దిగ. వై. వి.=లోధ్ర*: చూ, రూ-లొద్దుగు.

లొద్దుగ. వై. వి.=: చూ, రూ-లొద్దుగు.

లొద్దుగు. వై. వి.=లోధ్ర*: రూ-లొద్దిగ-లొద్దుగ-లొద్దువు. (సం. వ).—అక్షివి, అమరమంజరి, ఉచ్చాధనము, ఉత్తాలకము, ఉత్సాదనము, కాండకీలకము, కాండనీలము, కాలహీనము, కేందుకము, క్షారదళి, ఘనత్వక్కు, ఘనము, చిల్లి, చోరాపధము, తికీటకము, తిరీటము, పట్టికాహ్వయము, మార్జనము, లోధ్రకము-లోధ్రము, వల్కలము, శళము, హేమపుష్పకము. తద్విశేషములు—౧ ఎఱ్ఱలొద్దుగు. (సం).-కషాయకృత్తు, క్రముకము, తిల్వకము-తిల్వము-తిల్వము, పట్టి, పట్టికాఖ్యము, పట్టికాలోధ్రము, రక్తలోధ్రము, లాక్షాప్రసాదనము; ౨: తెల్లలొద్దుగ. (సం) -అక్షిభేషజము, గాలవము, జీర్ణవృంతము, శాబరము-సాబరము, శ్వేతము: ("చూ, హేమపుష్పకము. 2".)

లొబ్బెస. దే. వి. లంబెస. లలంతికా విశేషము: చూ, భూషణము. 2-౫౬.

లొల్ల. దే. వి. దున్నిననేల సరుదునట్టిబల్ల.

లొల్లాపొత్తు. వా. వి. మిక్కిలి మైత్రి: చూ, స్నేహము. 1.

లొల్లి. దే. విణ. తఱచు: చూ, హేరాళము.

లొల్లెగాఁడు. వా. విణ: చూ, బీదవాఁడు. (సం).— ముష్టింపచుఁడు.

లొసుకు. వా. వి. వెలితి: చూ, సొడ్డు. 1.

## లో

లో. దే. అవ. 1. నిర్ధారణ షష్ఠియందు వచ్చెడు లోపలవర్ణమునకు మాఱుగా వచ్చునది. "దేవతలలో నింద్రుఁడుముఖ్యుఁడు"; వి. 2. లోనుశబ్దముయొక్క సప్తమీవిభక్తియందు నాక్షరములోపింపఁగా మిగిలిన రూపము. "నాలో నేమియుఁ గపటములేదు." (ఇది చోటుశబ్దమువంటిది.); 3. వృత్తి

యందు లోను లోపలశబ్దములకు మీఁదివర్ణములు లోపింపఁగా మిగిలిన రూపము. "లోఁబడు-లోచూపు" మొ; 4. దే. ద్రి: లో-లోను-లోపల.

లోఁకువ. దే. విణ. 1. లొక్కు, అధీనము: చూ, వశము. 1; 2 తక్కువ. చూ, సొడ్డు. 1.

లోఁగడ. దే వి. (లోను+కడ) 1. అంతరాళము: చూ, వఱదగుడి; 2. గతకాలము, ఇదివఱకు.

లోఁగలి. ద్వ. వి. రూ-లోఁగిలి. (లోను + కలను) 1. గృహాంతర్భాగము; 2. ఇల్లు. చూ, సదనము. 1. (సంధిని వర్ణలోప వర్ణ వికారములు.)

లోఁగా. వా. అవ్య. ఈలోపల, క్రిందట.

లోఁగిలి. ద్వ. వి: చూ, రూ-లోఁగలి. 1-2; 3. వాస్తువు, ఇల్లుమొదలైనవి యేర్పఱుపఁదగినభూమి: చూ, హరిప్రియ 2 (భూమి. 1)

లోఁగు. దే. అ. క్రి. 1: చూ, రూ-లొంగు. 1; 2: చూ, రూ-లొంగు. 2; 3. అడఁగారు. రూ-లోవు: చూ, స్రుక్కు. 4; 4. చొచ్చు. పంచ. నా. 1, ఆ. 331: చూ, సోఁకు. 4.

లోఁగొను. దే. స. క్రి. (లోను + కొను) లోపల నడఁచుకొను.

లోఁచు. దే. ప్రే. లోఁగఁజేయు. [కొల్లగించు.

లోఁడు. దే. స. క్రి. వ్రేలులోనగువానితో

లోఁతిడి. దే. విణ. లోఁతులేనిది: (సం).—ఉత్తానము.

లోఁతు. దే. వి. 1. మిక్కిలిపల్లము: చూ, రంధ్రము. 1; విణ. 2. మిక్కిలిపల్లమైనది: కుక్కి. (సం).—గంభీరము-గభీరము.

లోఁదప్పు. వా. వి: చూ, వ్యభిచారము.

లోఁబడు. ద్వ. అ. క్రి. అధీనమగు: అగపడు-అబ్బు, అలవడు, చిక్కు, చేపడు, డొకారమునచ్చు, తగులు-తవులు-తొలు, తగులఁబడు-తగులుపడు-తవులుపడు-తొలుపడు, పట్టుపడు, పాలుపడు-పాల్పడు, లొంగు-లోఁగు-లోవు, లోనగు. (మి).—అధీనమగు, స్వవశమగు. ("చూ, స్వవశమగు.") (చూ, సంయుక్తమగు.)

లోకజనని. సం. వి. ఈ. స్త్రీ. 1. జగముతల్లి: చూ, లక్ష్మి. 1; 2. గంగ: చూ, నది. [బుద్ధుఁడు. 1.

లోకజిత్తు. సం. వి. త్. పుం. జినుఁడు: చూ,

లోకనము. సం. వి. అ. న. అవలోకనము: చూ, వీక్షణము. [చూ, బుద్ధుఁడు.

లోకనాథుఁడు. సం. వి. అ. పుం. ఒకబుద్ధుఁడు:

లోకపావనము. సం. వి. అ. న. సుదర్శనచక్రము, విష్ణుచక్రము: చూ, హేతి. 4 (బాణము. 1) [చుట్టము: చూ, సూర్యుఁడు.

లోకబాంధవుఁడు. సం. వి. అ. పుం. జగము

లోకమాత. సం. వి. ఋ. స్త్రీ 1. జగముతల్లి: చూ, లక్ష్మి. 1; 2. గంగ: చూ, నది; బు. పుం. 2: చూ, వరుణుఁడు.

లోకము. సం. వి. అ. పుం. 1: చరాచరము, జగత్తు-జగతి-జగము, భువనము, విష్టపము. (తె. ప.)—జేగము, జాగా; 2. జనము, ప్రజ: చూ, సంతతి. 1; 3. కుటుంబము: చూ, సంసారము. 1; అం. బ. 4: చూ, లోకములు.

లోకములు. అం: స్వర్గ, మర్త్య, పాతాళములు; తద్వి —౧. ఊర్ధ్వలోకములు.— భూలోక, భువర్లోక, సువర్లోక, మహర్లోక, జనలోక (జన-జనర్లోక), తపోలోక (తపస్సు-తమము), సత్యలోకములు; ౨. అధోలోకములు.- అతల, వితల, సుతల, రసాతల (రస-కుండిక), మహాతల, తలాతల, పాతాళములు; 3: ఇహలోక పరలోకములు అని రెండు; ౪: (చూ, నరకములు); ౫. అగ్నిలోకమునకు.—జ్వాలామాలము; ౬. అనుకీయమను లోకమునకు —అనుకీయము; ౭. పాతాళలోకమునకు.—తలము, పాతాళము. (తె.

ము).—నేలయడుగు. లద్వి. (౧) అంధకారము, అంధకము, (౨) అధోభువనము, (3) ఉత్పలము, (౪) చైత్యాలయము, (౫) జలలోకము, (౬) నాగలోకము, నాగవాసము, (౭) పాతాళము, (౮) బలిసద్మము, (౯) భోగవతి, (౧౦) రసాతలము; ౮. భూలోకమునకు.—ప్రసంచము, భూలోకము, మధ్యలోకము; ౯. వాయులోకమునకు.—కుండహితము, కుముదాధారము; ౧౦. సూర్యలోకమునకు — ఛాయాపతి, ౧౧. పితృదేవతల లోకమునకు.— వరూథిని, ౧౨. (చూ, దేశములు). మొ. ("చూ, స్వర్గము.")

**లోకసమ్మతము.** సం. వి. అ. న. చంద్రుని గొడుగు: చూ, వారిత. [విశేషాంశములు.

**లోకాభిరామాయణము.** వా. వి. లోకములోని

**లోకాయతనము.** సం. వి. అ. న. స్వభావమునకుఁ గర్తృత్వము చెప్పునట్టి మతము (చార్వాకమత శాస్త్రము.)

**లోకాయతికుఁడు.** సం. వి. అ. పుం. లోకాయతమతస్థుఁడు (చార్వాక శాస్త్రమును జదివినవాఁడు.)

**లోకాలోకము.** సం. వి. అ. పుం. చక్రవాళము, భూమిని చుట్టుకొనియుండు కొండ: చూ, పర్వతము. [మెడ. 1—౧.

**లోకుత్తుక.** వా. వి. అంతర్గళము, అంగిలి: చూ,

**లోకేశుఁడు.** సం. వి. అ. పుం. 1. నలువ: చూ. బ్రహ్మ. 1; 2. ఒక బుద్ధుఁడు: చూ, బుద్ధుఁడు:

**లోకేశ్వరాత్మజ.** సం. వి. ఆ. స్త్రీ. బౌద్ధదేవి: చూ, భార్య. 1—౪౧. [లోకేశుఁడు. 2.

**లోకేశ్వరుఁడు.** సం. వి. అ. పుం: చూ,

**లోకోక్తి.** సం. వి. ఈ. స్త్రీ. 1. వాడుకమాట, పుకారు: చూ, శబ్దము. 2; అం. 2: చూ, లోకోక్త్యలంకారము.

**లోకోక్త్యలంకారము.** అం: చూ, అలంకారము. 3. (వాడుకమాట లెట్లో యట్లె చెప్పుట. "ఉదా.— చెలియకొన్నాళ్లు కన్నులు మూసికొనియుండు.") [సదనము. 1.

**లోగది.** వా. వి. కాఁపురముండుగది: చూ,

**లోచకము.** సం. వి. అ. న. 1. దీపపుకొనుగుడు; 2: చూ, లోచనము; 3. మాంసపిండము. 4. బొట్టు: చూ, విశేషకము. 1; (బొట్టు. 1.); 5. అరఁటి*: చూ, సువర్ణకదళి (రంభ. 2.); 6. ఎఱ్ఱగుడ్డ: చూ, వస్త్రము; 7. వింటియల్లెత్రాడు: చూ, స్థావరము. 1; 8. చెవిదగ: చూ, హవణిక. 2 (భూషణము. 2.)

**లోచకుఁడు.** సం. వి. అ. పుం. 1. క్షీరాహారప్రియుఁడు: చూ, ప్రీతి. 2; అం. 2: చూ, ప్రీతిభేదములు. [రాత్మజ.

**లోచన.** సం. వి. ఆ. స్త్రీ: చూ, లోకేశ్వ

**లోచనము.** సం. వి. అ. న. (దీనిచేత చూడఁబడును): అంజకము-అంజికము, అంబకము, అక్షి, ఈక్షణము, ఉ, దృ, కోశకారము, గోవు, చక్షువు, జ్యోతి,ణ, తారకము, దర్శనము, దృక్కు-, దృష్టి, నయనము, నేత్రము, ప్రేక్షణము, లోచకము, వస్నము.(తె.ప).—కను-కన్ను-కల్లు, గ్రుడ్డు. తద్విశేషములు.— ౧. కడకన్నునకు.— అపాంగము, కటాక్షము, కర్కరాటువు, కాక్షము, కేకరము. (తె.ప):—కంటితుద, కడకన్ను, కడగన్ను; కొఁగన్ను, గిల్లకన్ను, మెల్లకన్ను; (ఇది మెల్లకన్ను అని కొందఱు); ౨.(తె).—కాయకన్ను; ౩. (తె).—అరఁగన్ను; ౪. శివుని ఫాలనేత్రమునకు.— మిక్కిలికసు-మిక్కిలికన్ను. (సం).—కికి; ౫. అగ్ని పుట్టిన శివుని ఫాలనేత్రమునకు.— (తె).— పొగకన్ను; ౬: (తె). ప్రాఁగన్ను; ౭: (తె). లొట్టకన్ను; ౮. తడికన్నునకు.— చిల్లము, చుల్లము, పిల్లము; ౯. ముక్కువైపు కంటిమూలకు —గోనర్దము; ౧౦. కంటిగ్రుడ్డుచుట్టునుండెడి తెల్లని భాగమునకు.—

లోలంబము. సం. వి. అ. పుం. తుమ్మెద: చూ, షట్పదము.

లోలము. సం. వి. అ. న. 1. కదలుట: రూ-అలోలము, ఉత్సారణము, ఉన్మంథనము, ఉల్లలము, కంపనము, కాపీనము, చలనము, చలము, తరళము, ధట, భ్రిళము, భ్రేషము, రేకము, స్ఫారము. (అవ్య).—అప. (తె.ప):—అదరు-అదురు, ఇసిటింతలు, ఉలివు, కదలిక, కదలు, గెంటు, తడఁబాటు, తలఁకు-తొలఁకు, తల్లడపాటు, తల్లడము, తల్లడింపు, తుంపెసలు, నుక్కుట, పటికిరింత, పదరు, పల్లట, బెడఁకు-బెణఁకు-బెళఁకు-బెళుకు, వెగడు, సలనము. ఈద్వి.-౧. కంపమునకు.-భీతి. (తె.ప).— కులుకు, జెలదరము, దడ, నడుఁకు, నణఁకు, వలి, వలిపిరి, రాలుపాటు-రాల్పాటు, వడఁకు-వణఁకు: చూ, వేపథువు; ౨. మిక్కిలి చలనమునకు.-నిస్పందము; (తె.ప). వడవడఁకు; 3. విశ. చలించేసది అనుటకు.—(చూ, చలితము.3.) ("చూ, స్ఫారము. 1."); అం. 2: చూ, చిబుకక్రియలు.

లోలాయపడు. దే. అ. క్రి: చూ, శ్రమపడు.

లోలితము. సం. విశ. 1. ఊఁచఁబడినది; అం. 2: చూ, శిరఃక్రియలు; 3: చూ, కరణములు.

లోలుపుఁడు. సం. విశ. రూ-లోలుభుఁడు, మిక్కిలి నాశగలవాఁడు: చూ, వాంఛితుఁడు.

లోలుభుఁడు. సం. విశ. —పై.—

లోలొంక. దే. వి: చూ, విస్నాణములు.

లోవ. దే. వి. 1: చూ, లోయ. 1; 2: చూ, లోయ.2; 3. ఇంటిమోరు: చూ, సదనము.1; 4. రథపీఠముమీఁది చేట్టపు అంచు. వసు. 1, అ. 144; 5. కొణిగయందలి గువ్వగూఁడు: వలబిటాకు. (సం):-విటంకము.

లోవయినము. ద్వ. విశ. 1. కడచినది: రూ-లోవైనము, లోతబిసీలు; 2: రూ-లోవైనము, తబిసీలు-తబ్సీలు, లోతబిసీలు, వివరము.-

లోవరి. దే. వి. (లోవ+అరి) తొట్టికట్టు: చూ, ముంగిలి. 2 (చూ, సదనము. 1.)

లోవాకిలి. ద్వ. వి. అంతర్ద్వారము: చూ, వాకిలి.

లోవాడికాఁడు. ద్వ. వి. చోరుఁడు: చూ, పొగరుఁడు. 1.

లోవి. దే. వి. 1. వంటకుండ, స్థాలి. భాగ. 1, స్క-౦. 364: చూ, భాండము. 3-3; 2. పచనపాత్రము, వెసల: చూ, పాత్రము. 6—౨౧; 3. నీళ్లు తెచ్చేకొనెడుపాత్రము, లోహండి: చూ, హరివాణము (పాత్రము. 6.)

లోవిడి. వా. వి. పూర్వము: చూ, లోను. 2.

లోనెలినఱుకు. అం: చూ, నఱుకులు.

లోవు. దే. అ. క్రి. లొంగు: చూ, రూ-లోఁగు.

లోవైనము. ద్వ. విశ: చూ, రూ-లోవయినము.-

లోష్టము. సం. వి. అ. న. (రూ-లోట్టువు-లోష్టువు-లేష్టువు-లోష్ఠము.) మంటిగడ్డ: చూ, భూమి. 1.

లోష్టువు. సం. వి. ఉ. పుం.—పై.—

లోసబురు. వా. వి. ఒడ్డునకుదూరమున సముద్రయానము చేయుట (వెలిసబురు కానిది.)

లోహండి. దే. వి: చూ, లోవి. 1-2-3.

లోహకటాహము సం. వి. అ. న. అండీ: చూ, పాత్రము. 6. [యము.

లోహకపాలన్యాయము. అం. ఒకానొక న్యా

లోహకారకుఁడు. సం. వి. అ. పుం. కమ్మరి: చూ, స్వర్ణకారుఁడు. [దాతితెడ్డుఅను రీతి.

లోహఘటన్యాయము. అం. ఇనుప కుండకు

లోహజిత్తు. సం. వి. త్. పుం. వజ్రము: చూ, స్థూలోచ్చయము (రత్నములు 1. 3.)

లోహనాళము. సం. వి.అ. పుం. ఇనుపఊఁచలబాణము: చూ, బాణము. 1.

లోహపాత్రము. సం. వి. అ. న. లోహిక: చూ, పాత్రము. 6-౨౧.

లోహపృష్ఠము. సం. వి. అ. పుం: అరిష్టము, కంకము, కమనచ్ఛదము, కమలచ్ఛదము, కర్కటము, కాలపృష్ఠము, కింశారువు, క్రూరము, కోలపుచ్ఛము, ఘంటారవము, ఘనరవము, జలాటనము. (తె. ప).—మల్లెజేగురు, రాపులుఁగు, రాబందు. (చూ, పక్షి).

లోహభస్మము. అం: చూ, భస్మములు.

లోహమారకము. స్థం. వి. అ. పుం. పొన్నగంటి *: చూ, శీతసారము.

లోహము. సం. వి. అ. పుం, వ. 1. బంగారులోనగునది: గిరిజము, గిరిసారము, రుక్మము. తద్విశేషములు.- ౧. ఇనుమునకు.— అయస్సారము, అయస్సు, అశ్మసారము, ఆయసము, కాంతము, కాలకాహము, కాలాయసము, కృష్ణము, కృష్ణలోహము, కృష్ణామిషము, కృష్ణాయసము, గిరిజము, గిరిసారము, తీక్ష్ణము, పిండము, బాష్పము, మలీమసము, రుక్మము, లోహము, శస్త్రకము, శస్త్రము, శిలోద్భవము. (తె. ప).—ఇనుము-ఇనుప, ఉక్కు, ఉలి. తద్వి.-మట్టమైన యినుమునకు.-(తె) బీడు; ౨. ఇత్తడికి:- ఆరకూటము, కపిలోహము, ద్రవ్యము, పిత్తలము, రీతి. (తె) - ఇత్తడి-ఇత్తళి-పిత్తడి-పిత్తళి. తద్వి.— కపిల, కాకతుండి. (తె).-హొన్నిత్తడి; ౩. కంచునకు.— అసురాహ్వయము, కంసము, కంసాస్థి, కాంసీయము, కాంస్యము, తామ్రార్ధము. (తె).-కంచు; ౪. వెండికి.- ఇందుకాంతము, కలధౌతము, ఖనిజ, ఖర్జూరము, చంద్రబీజము, చంద్రహాసకము, తప్తరూపకము, తప్తరూపము, తారము, త్రిపుభి, దుర్వర్ణము, నిష్కము, మణీచకము, రజతము, రుధిరము, రుధిరాహ్వయము, రూప్యకము,-రూప్యము.- రౌప్యము, శుక్లము, శ్వేతము. (తె).— మడికాసు, వెండి. తద్వి.- (౧). రెండు ధరణముల యెత్తు వెండినాణెమునకు.-గద్యాణము, టంకము, నిష్కము; (౨): (తె).- ఊఁదువెండి, చౌదీవెండి; (౩). రసవాదపు వెండికి.— కృత్రిమ; (౪). మూఁడుయవల యెత్తువెండికి.— కృష్ణలము, గుడపము, సేతిక; (౫). వెండిబంగారముల ముద్దకు:—కలధూతము, కోశము, హరుప్ర. (తె).— నాడెము - నాణెము; (౬). గనియందుఁబుట్టిన వెండికి.- ఖనిజ; (౭). ఫలపరిమితమైన వెండికి.-శతమానము; (౮). వెండిబంగారముల కమ్ములకు.— (తె).-మచ్చెలు; (౯). వెండినాణెములకు.- (తె) రూపాయము; (౧౦). వెండిబంగారముల మచ్చెనుకక్కు.— మచ్చె, మచ్చెనుక్కు; (౧౧). చిన్నమెత్తు వెండిబంగారముల నాణెమునకు... (తె). రూక; (౧౨). నాణెమునకు.-ఆహతము, నాణకము. (తె).— నాఁడెము-నాణేయము-నాణెము; ౫. బంగారమునకు.—అగ్నిబీజము, అభ్రము, అర్జునము, అవష్టంభము, అష్టాపదము, బుక్కము, బూ, ఔజసము, కందళము, కతము, కనకము, కర్చూరము, కర్బురము-కర్బూరము-కార్బురము, కలధౌతము, కశేరువు, కాంచనము, కాచిఘము, కార్తస్వరము, కుసుంభము, ఖ, ఖనిజము, గంధశాకము, గరుత్తు, గారుడము, గైరికము, చంద్రము, చామీకరము, చారుపుష్పము, జాంబవము, జాంబూనదము, జాతరూపము, తపనీయకము, తామగసము, ద్రవిణము, నిష్కము, పింజరము, ప్రగ్రహము, భద్రము, భర్మకర్బురము, భర్మము, భూరి, భృంగారము, మనోహరము, మహాధనము, మహారజతము, మహారజనము, రుక్మము, వర్ణము, వసువు, శాతకుంభము, సర్పయూతము, సురభి, సువర్ణము, స్వర్ణము, హాటకము, హిరణ్యము,

హేమము. (తె. ప).—చిన్నిదము, చీనము, పయిఁడి-పైఁడి, పసిఁడి, పుత్తడి, పొన్ను, బంగరము - బంగారము-బంగారు-బంగరు-బంగరువు, సంచేము, సొన్న-సొన్నా-సొన్నము, హొన్ను. తద్విశేషములు.- (౧). మేలిమి బంగారునకు.— అపాక్రికృతము, కుమాగము, తప్తకాంచనము. (తె).— అచ్చబంగారు, అపరంజి, ఊదిరి, కడాని, కుందనము, చొక్కపు బంగారు, జాలువా-జాళువ-జాళువా-జాళ్వా, పుత్తడి-పుత్తళి-పుత్తళిక, మేలిమి; (౨). పైఁడినాణెమునకు:- గద్యాణము, దీనారము, వరాహము (తె). ఎఁబెట్టు-ఎడఁబెట్టు, ఎరుసు, గద్దియ-గద్దె, దినారి, నాఁడెము-నాణియము-నాణెము, శారిముద్రి, వరహా — వరా; (౩). పలమెత్తు బంగారునకు.— కురుబిస్తము- కురువిస్తము; (౪). బంగారు నందలి దోషమునకు.— కాలిక-కాళిక; (౫). కోరాబంగారు, మట్టుపు బంగారు; (౬). వరహాల బంగారునాణెమునకు. (తె).— రామమాడ; (౭). ముప్పది రెండుగురిగింజెలయెత్తుబంగారు నాణెమునకు: చక్రాటము; (౮). చిన్న నాణెమునకు:చక్రము; (౯). నాలుగు గురిగింజెలయెత్తు బంగారు నాణెమునకు.(తె).—చిన్నము; (౧౦). కొంచెపాటి నాణెమునకు. (తె) — చిల్లర, చిలుఁగు; (౧౧). బంగారుమయమునకు.- హిరణ్మయము; (౧౨). పదియారు డబ్బుల యెత్తు బంగారునాణెము.- టంకము, దీనారము; (౧౩). బంగారు పట్టుకు.-(తె) హొంబట్టు; (౧౪). చిన్నబంగారునాణెమునకు.- (తె). మినుకు; (౧౫). ఒకరకము బంగారు నాణెమునకు.—(తె).—టంకవాటు, టంకసాలవాటు; (౧౬). బంగారులోని గుధాతు విశేషమునకు.- తైజసము; (౧౭). కర్షమెత్తు బంగారునకు.- బిస్తము-విస్తము, సువర్ణము:- (తె).-మాడ; (౧౮). పుట్ట బంగారు- మొలకబంగారు; (౧౯). లోహవికారమైనది అనుటకు.—లౌహము; ౬. సీసమునకు.— కువంగము, కుష్ఠకము, చీరము, చీరపట్టము, త్రిపులము, త్రిపువు, నాగము, పిచ్చటము, పిష్టము, బీజము, మహాబలము, యోగేష్టము, వంగము, వప్రిము, శ్వేతము, సీసకము, సీసపత్రికము, సీసము. (తె).—సత్తు; ౭. తగరమునకు.-ఉదధీరము, కాలానుశారిబ, కురూప్యము, గురుపత్రిము, చక్రిసంజ్ఞము, తగరపాదికము, తమరకము- తమరము. తీరము, త్రిపులము, త్రిపువు, నాగము, పిచ్చటము, ప్రలంబము, రంగము, రౌప్యకము, వంగము. (తె).- తగరము- తవరము. తద్వి.—౧. తెల్లతగరమునకు.— ఖురకము; ౨. గ్రంధితగరమునకు-కుంచితము; ౮. రాగికి.-అర్కము, ఉదుంబరము- ఔదుంబరము-ఔదుంబగము, కనీయసము, కసులము, తామరసము, తామ్రికము, తామ్రిము, ద్వ్యష్టము, పవిత్రిము, పింజరము, మ్లేచ్ఛముఖము, మ్లేచ్ఛాళ్వము, రక్తము, వరిష్టము, శుల్పము-శుల్బము. (తె).— రాగి. తద్వి.-కర్షమెత్తు రాగిటంకమునకు.- పణము; ౯. తుత్తమునకు.—తైజసము. (తె).— తుతినాగము- తుత్తనాగము, తుత్తము; ౧౦. వెండి బంగారుఁదక్క-తక్కిన లోహమునకు. (తె).-కుప్పము; ౧౧. తేగడకు.- (తె). తేగడ; ౧౨. ఖడ్గలోహమునకు.- ఖడ్గము; ౧౩. లోహదళమునకు.-(తె) దడము; ౧౪. తప్తలోహమునకు—. (తె) - జేడి; ౧౫. లోహమలమునకు.-కలంకము, కళంకము, కిట్టాలము, కృష్ణచూర్ణకము, కృష్ణలోహామయము, గిరిజము, మండూరము, శింఘాణము,

సింహాణము. (తె).-చిట్టము-చిట్టియము-చిట్టెము,చిలుము,తుప్పు-తుప్పు,రీతి.తద్వి.-ఇనుప చిట్టెముతోఁజేసిన సిందూరమునకు.-మండూరము; ౧౬. వర్తకమనులోహమునకు.-వర్తకము, (మిగతదానికి "చూ,హొన్ను"); 2. అగలు: చూ, రాజాగ్రము.

లోహరసాయనము. అం: చూ, రసాయనములు.

లోహలుఁడు. సం. విణ: అస్ఫుటవాచ్యుఁడు, ఆక్షేపకుఁడు. (తె).—నత్తివాఁడు.

లోహశంకువు. అం: చూ, నరకములు.

లోహశర్మటి. సం. వి. ఇ. పుం: చూ,సమ్మెట. 1.

లోహాభిసారము. సం. వి. అ. పుం. రూ-లోహాభీసారము. యుద్ధసన్నద్ధుఁడైన ప్రభునకిచ్చే హారతి: చూ, హారతి.

లోహాభీసారము. సం. వి. అ. పుం.—పై.—

లోహిక. సం. వి. ఆ. స్త్రీ. లోహపాత్రము: చూ, పాత్రము. 6—౫౧.

లోహితకము. సం. వి అ. పుం. రూ-రోహితకము. కెంపు: చూ, స్థూలోచ్చయము (రత్నములు.) [చూ, వహ్నిశిఖము. 1.

లోహితచందనము. సం. వి. అ. న.కుంకుమపువ్వు:

లోహితము. సం. వి. అ. న. 1. రక్తచందనము: చూ, వాసన. 1; 2. పరిమళచందనము. చూ, వాసన. 1; 3. చెందిరము: చూ, సిందూరము. 1; 4.నెత్తురు: చూ, రక్తము. 1;పుం. 5. కుంకుమపువ్వు: చూ, వహ్నిశిఖము. 1; పుం. 6. ఎఱుపు: చూ, వర్ణము. 6; 7. నదవిశేషము: చూ,లౌహిత్యము 2;విణ.8.ఎఱ్ఱనిది: చూ, వర్ణము. 6.

లోహితసగోత్రము. అం: చూ, గోత్రము. 13.

లోహితాంగుఁడు. అం. అంగారకుఁడు: చూ, రాహువు. 2.

లోహితుఁడు. అం. —పై.—

లోహితాశ్వుఁడు. సం. వి. అ. పుం: చూ, రోహితాశ్వుఁడు (లోహితాశ్వుఁడు-రోహితాశ్వుఁడు అనికొందఱు)

లోహితోదము. అం: చూ, నరకములు.

## లౌ

లౌకికము.సం. విణ.1.లోకవ్యవహారసిద్ధమైనది: లౌక్యము; వా. వి. 2: చూ, వంచన.

లౌకికుఁడు. సం. విణ. 1. లోకవ్యవహారములయందనుభవము గలవాఁడు; 2 లోకవ్యవహారముల యందనుభవము గలిగిన యుద్యోగి.

లౌక్యము. వా. సం. విణ, వి: చూ, లౌకికము.

లౌడి. వై. వి.=లగుడ. రూ-లవుడి, దుడ్డుకఱ్ఱ. వై. 6, ఆ. 173: చూ, వేత్రము. 2.

లౌణి. వై. వి.=-పై.-(రూ-లవుణి.)

లౌనను. వా. వి: రూ-లవనను. (లౌనను.)

లౌల్యము. సం. వి. అ. న. లోలత్వము.

లౌహము. సం. విణ. లోహవికారమైనది: చూ, లోహము. 1—(౧౯.)

లౌహితము. సం. వి. అ. పుం. శివుని ముమ్మొనవాలు: చూ, హేతి. 4 (బాణము.1-౩౮.)

లౌహిత్యము. సం. వి. అ. న. 1. ఎఱ్ఱన: చూ, వర్ణము. 6; పుం. 2: చూ, లోహితము. 7.

## వ

వ. ఒకయక్షరము. సం. వి. అ. పుం. 1: చూ, సాత్వికుఁడు; 2. గాలి: చూ, వాయువు; 3.చాలించుట: చూ, సమాప్తి; 4: చూ,వరుణుఁడు. 1; 5: చూ, స్వాదుధన్వుఁడు(మన్మథుఁడు); 6 భయనిస్సారుఁడు; 7.పూజింపఁదగినవాఁడు; 8. ఇచ్ఛ: చూ, వాంఛ; విణ. 9 దాఁటించువాఁడు; అవ్య. 10. చింతించుట; 11. పచ్చని ద్రవ్యము మొదలగువాని నెఱుఁగుట; న్. అవ్య. 12: చూ, వివాదము; అం. 13: చూ, అంతస్థములు; 14. దంతోష్ఠములఁ బుట్టినది.

**వంక.** వై. వి. 1.=వక్రి. వంకర. నీలా. 3, ఆ. 21: చూ, వేల్లితము. 3; 2.=వక్రి. వంపు: చూ, వేల్లితము. 3; 3. రూ-వాఁక. వాఁగు: చూ, నది; 4: చూ, నేరము; దే. వి. 5. దిక్కు. హరి, పు. 8, ఆ. 44: చూ, హరిత్తు; 6. పక్షము: చూ, పక్క. 2.

**వంకదారి.** వై. వి.=వక్రిద్వార. కోటవాకిటి ముందటి వంకరదారి. రా, వి. 5, ఆ. 17; రామా. 8, ఆ. 63: చూ, మార్గము. 1.

**వంకము.** సం. వి. అ. పుం. 1. ఏటిరెండుదరుల నడుము: చూ, పాత్రము. 1; 2. గుఱ్ఱమునకు పల్లముపెట్టుచోటు (గుఱ్ఱము ముందటివైపు అని కొందఱు); 3. వంకర: చూ, వేల్లితము 3; వై. వి. (1).=వక్రి, వంక్య. నులుచేసనపుడు కసవును క్రిందుమీఁదుగాత్రిప్పివేసెడు వంకరకొయ్య. రూ-వంకాను, బొబ్బము-బొబ్బాము; (2)=వంక్య: చూ, వంక్యము.

**వంకర.** వై. వి. 1.=వక్రి. వక్రిత్వము: చూ, వేల్లితము. 3; విణ. 2. వక్రిము: చూ, వేల్లితము. 3.

**వంకరచేతులవాఁడు.** వా. వి. ఈచ చేతులవాఁడు, ఈఁచే చేతుల వాఁడు. (సం).-కుకరుఁడు, కుణి-కూణి-కోణి. [చూ, వేల్లితము. 3.

**వంకరటింకర.** ద్వ. విణ. నానావిధవక్రిము:

**వంకరతొండంబువాఁడు.** ద్వ. వి: చూ, వినాయకుఁడు. 1. [చూ, వల. 1.

**వంకరబోను.** ద్వ. వి. మృగాదులఁబట్టు వల:

**వంకర వోవు.** ద్వ. అ. క్రి: ఈచేపడు, ఈచఁబోవు, కొంకరలు వోవు, కొంకు వోవు, కోర వోవు, గోడివడు, చొక్కుళ్లువోవు, మలఁగు, సోటువోవు. (మి).—వక్రిమగు. తద్వి.-వంకరచేయుఅనుటకు.— కేరడించే.

**వంకసన్నములు.** అం. శాలిధాన్యము: చూ, ధాన్యము

**వంకాము.** వై. వి.=వార్తాక (వంగ + కాయ): చూ, వంగకాయ.

**వంకి.** వై. వి.=వక్ర. రూ-వంకిణి, బాఁకు. ఉ. రా. 7, ఆ. 335; య. 5, ఆ. 74: చూ, బాణము. 1. [రామా. 6, ఆ. 149.

**వంకిణి.** వై. వి.=—పై.—శశాం. 2, ఆ. 17;

**వంకియ.** దే. వి: రూ-వంకె: చూ, సస్యము. 1.

**వంకిలము.** సం. వి. అ. పుం. ముల్లు: చూ, సితాగ్రము. 1. [చూ, భూషణము. 2.

**వంకీ.** వై. వి. స్త్రీలు సందిట ధరించేనగ:

**వంకె.** దే. వి: చూ, రూ-వంకియ.

**వంక్యము.** సం. వి. అ. న.=వంకము: (తె).—ఒంకియ-ఒంకె, కొంకికఱ్ఱ, చిలుకకొయ్య, పడియ-పడె, వంకము.

**వంక్షణము.** సం. వి. అ. పుం. పొత్తికడుపునకును తొడకును మధ్యపందు: (తె).-గజ్జ.

**వంగ.** వై. వి. 1.=వంగన్ చూ, వార్తాకము* (కుండ పనస శబ్దములవలె స్త్రీ సమరూప మాత్రము చేతనే వైకృతత్వసిద్ధి.); 2. రూ-వంగము, బంగాళా దేశము: చూ, దేశములు.

**వంగఁదీయు.** దే. స. క్రి: చూ, వంచు. 2.

**వంగకాయ.** ద్వ. వి: చూ, రూ-వంకాయ.

**వంగడము.** వై. వి.=వంశ. 1. రూ-వంగసము. జై. 5, ఆ. 171: చూ, సంతతి. 1; 2. బ్రాహ్మణ వర్ణము: (సం).— కపిలము.

**వంగపండు.** ద్వ. వి. 1. ఒకరకము పక్షి. య. 2, ఆ. 24: చూ, పక్షి; వా. 2. ముదిరిపచ్చఁబడినవంగకాయ.

**వంగభస్మము.** అం: చూ, భస్మములు.

**వంగము.** సం. వి. అ. న. 1. తగరము: చూ, లోహము. 1; 2=వంగ*: చూ, వార్తాకము; 3. సత్తు: చూ, లోహము. 1; 4. నూలు-చీర: చూ, వస్త్రము; 5. కోయిల: చూ, సాఁకుడు పులుఁగు; పుం. 6. వాకుఁడు: చూ, స్పృశి; అం. పుం. 7: చూ, రూ-వంగ. 2; అం. 8: చూ, వంగభస్మము.

**వంగవరుగు.** వా. వి. ఎండినవంగపండుముక్కలు.

**వంగసము.** వై. వి.=వంశ: చూ, రూ-వంగడము.

వంగసేనకము. సం. వి. అ. పుం. తెల్లయగసి*: చూ, శుకనాసము. 1.

వంగస్త్రీ. అం. వంగదేశస్త్రీ: చూ, స్త్రీ.

వంగాకుబుడమలు. అం. చూ, ధాన్యము.

వంగించు. వై. స. క్రి: చూ, వంచు. 2.

వంగు. వై. అ. క్రి.=వక్. ముందటికి వాలు: వాలు. తద్వి—గ: అడఁగు-అణఁగు, మడఁగు-ముడుఁగు-ముడువు-ముడ్గు-మణఁగు-మణుఁగు-మణువు, మెత్తఁబడు. (ని).—నమ్రముగు: చూ, సురుక్కు. (4). (9); 2. మొగ్గవాలు; 3: చూ, మోఁకరించు.

వంగుట. వా. వి. నమ్రత: చూ, మేవడి.

వంగుడు. దే. వి. బీఁట, బీటిక: చూ, స్ఫోటము.

వంగుళ్లు. దే. వి. బ. (వంగుడు+లు): అట్టొట్లు-నట్టొట్లు, బొట్టులు.

వంచకము. సం. వి. అ. పుం. 1. నక్క: చూ, సృగాలము; 2. ఊరముంగిస: చూ, ముంగిస; విణ. 3. మోసముచేయునది.

వంచకుఁడు. సం. విణ. 1: ఏడమూకుఁడు, కితవుఁడు, కుహకుఁడు, కైరవుఁడు, ఖారుఁడు, చక్రాటుఁడు, జగలుఁడు, జాలికుఁడు, ద్రావకము, ద్రావకుఁడు, ధూర్తకుఁడు, ధూర్తు-ధూర్తుఁడు, నికృతుఁడు, ప్రతారకుఁడు, మాయావి, మాయి-మాయికుఁడు. (తె.ప): —అటుమిటుకాఁడు-అటమటీఁడు, కఱటి, కల్లరి-కల్లరీఁడు, జెజ్జరకాఁడు-జాజెరకాఁడు, జిత్తులమారి, జిత్తులవాఁడు, జూటా, జూటాకోరు, టక్కరి, టక్కరికాఁడు, టాటోటుకాఁడు, తక్కుఁడు, తపలికాఁడు, తక్కరి, తక్కిడికాఁడు, తాటోటు, తెక్కలికాఁడు, డబ్బఱ-దబ్బఱ-దబ్బఱీ, దబ్బఱకాఁడు, దగాకోరు, పుండాకోరు, బూటకీఁడు-బూటకుఁడు, బెల్లి, బేలరి, మాయకాఁడు, మాయదారి, మాయపోతు, మాయలమారి, మాయలాఁడు, మొఱఁగు, మోసగాఁడు, లయకారి, వెడ్డరి. ("చూ, వెడ్డరి"); 2. చెడ్డవాఁడు: చూ, వ్యాధుఁడు. 2;3. బొంకరి: చూ, ముఖరుఁడు.

వంచన. సం. వి. ఆ. స్త్రీ, అ. న.=వంచేన: రూ—వంచనము, అభిసంధానము, కుహకము, కూర్చము, ఛద్మము, తస్కరము, దండకము, నికారము, నికృతి, ప్రతారణము, ప్రలంభము, మాయ, లౌకికము—లౌక్యము, వ్యళీకము. (అవ్య).— అతి, అక్. (తె. ప).— అటుమటు, అటమటింపు, అఱ, ఉక్కిదము, ఉక్కివము, ఎకసకియము—ఎకసకెము— ఎకసక్కియము—ఎకసక్కెము— ఎకసెకియము—ఎకసెకెము-ఎకసెక్కియము-ఎకసెక్కెము—ఎక్కసకియము—ఎక్కసకెము- ఎక్కసక్కియము- ఎక్కసక్కెము- ఎక్కసెకియము—ఎక్కసెకెము—ఎక్కసెక్కియము- ఎక్కసెక్కెము, కఱమ, కల్ల, కల్లతనము, కపుడుకాడు, కిసురింత—కిసురింపు, కిసురు—కిస్కరించు-కిస్కరు-కిలుసు, కుట్ర, కుదుకనగోలు, కుదుప, క్రిక్కు—పక్కి, గారడము, గినుము, జెజ్జర-జాజెర, జోడుఁగు, జోణుఁగు—జోణుఁగుడు, జాజెము, జాటు, జాటుదనము, టక్కు, టాటోటు, డబ్బఱ-దబ్బఱ, టోపి, తంట-తంటా, తక్కిడి, తక్కు, తటమట—తటవట, తసుఁకు, తాఁట, తాటోటు, తెక్కలి, త్రిక్కు, దగా, దొంగ, నాలి, పిక్కు, బూటకము, బూమియ—బూమె, బెల్లి, బెల్లింపు, మాయము, మిల్లి, మిల్లింతలు, మొఱఁగు-మొఱఁగుడు, మోస—మోసము, లయ, లూలామాలము, వంచేన, వాలకము, వెడ్డు, వేడబము. ("చూ, వేడబము.")

వంచనాతంత్రము. అం: చూ, పంచతంత్రములు.

వంచి. దే. స: ఎక్కటి, ఎక్కము, ఒండు, ఒకటి—ఒక్కటి-ఒకొటి-ఒక్కొటి, ఒకఁడు—ఒకొఁడు, ఒక్కము, పగడ-పగడము, వంచే-వంచేము. (సం).—ఏకము, కేవలము. ("చూ, సంఖ్య.")

**వంచించే.** సం. స. క్రి: పరిహరించే.(తె.వ).— అటమటించే, అడకించే, అలిగొను, ఊటించే, కనుఁబ్రామ్ము, కనుమాయు, కనుమొఱఁగు-కన్నుమొఱఁగు, కన్మొఱఁగు, కిఱరించే, కిక్కురించే, కికురువెట్టు—కిక్కురువెట్టు, కికురువొడుచే—కిక్కురువొడుచే, గినుమాడు, చేవుకసేయు—చౌకసేయు, చిక్కుఁజేయు, చొక్కుడు, చొక్కుపెట్టు, జోటాడు, తక్కు, తటమటించే, తటవటచేయు, దాఁగురించే, పండించే, పిక్కు, బెల్లించే, బేలువెట్టు, బొంకించే, మొఱఁగు, మోసపుచ్చే, మ్రిచ్చిలు, వెడ్డుపెట్టు. తద్వి.— దొంగటక్కరిచేయు అనుటకు.—(తె). పిసాళించే. ("చూ, వెడ్డుపెట్టు.")

**వంచింపఁబడు.** మి. అ. క్రి. అలుగు—అల్గు—అలువు: చూ, మోసపోవు. 2.

**వంచితుఁడు.** సం. విణ. వంచింపఁబడినవాఁడు: చూ, విప్రలబ్ధుఁడు.

**వంచియ.** దే, వై. వి: చూ, రూ—వంచె.

**వంచె.** దే. వి.1. కసవులోనగునవి కోయువారు వానినుంచుకొనుటకై వెనుక పిఱుఁదుల మీఁద జోఱఁగట్టుకొనెడి యొడి: చూ, సంచి; 2. తూ మెడగింజెలుపట్టెడుగోనె: చూ, సంచి; వై. వి.3=వర్ణన. రూ—వన్నియ-వన్నె. కాంతి: చూ, వెలుతురు. 1.

**వంచే.** దే. విణ. రూ—వంచేము. 1. ముఖ్యము: చూ, శ్రేష్ఠము; స. 2. ఒకటి. రూ—వంచేము: చూ, వంచి; వి. 3. చీట్లలోని అసు. రూ—వంచేము. [వంచన.

**వంచేన.** వై. వి.=వంచన. పా. 4, ఆ. 16: చూ,

**వంచేము.** దే. స, వి, విణ: చూ, రూ-వంచే.

**వంచేసివియ.** ద్వ. వి. ఒకగడ్డి: చూ, తృణము.1.

**వంచోడించే.** దే. అ. క్రి. రూ— వంచోళించే. బెదరు. సా. 3, ఆ. 206: చూ, గ్రుక్కు.6.

**వంచోళించే.** దే. అ. క్రి. —పై.—

**వంచే.** వై. స. క్రి. 1. నమ్రముగాఁజేయు: గోడివెట్టు, వంగించే, వంగదీయు; ప్రే. 2. వంగఁజేయు: వంగఁదీయు, వాంచే.

**వంజులము.** సం. వి. అ. పుం. 1. అశోకము*: చూ, హేమపుష్పము; 2. తినిశము*: చూ, స్యందనము; 3. ప్రబ్బ*: చూ, సహస్రవేధి.2.

**వంజెఱఁగు.** దే.వి. (వంక+చెఱఁగు) స్త్రీపార్శ్వచేలాంచలము: చూ, వస్త్రము.

**వంజే.** వై. వి. 1.=వంధ్యా. గొడ్రాలు: చూ, స్త్రీ; 2=వంధ్యా. గొడ్డుటావు: చూ, ధేనువు; దే. వి. 3. గొడుగులోపలి శలాకల కాసరాగానేర్పఱచినకమ్ములు: చూ, వారిత్ర.

**వంజేరము.** దే.వి. ఒకచేఁప: చూ, మత్స్యము. 1.

**వంజో.** దే. వి. —పై.—

**వంట.** దే. వి. 1. పాకము: చూ, సూపకారము; వా. వి. బ. 2: చూ, పిడక. [వంటచెఱకు.

**వంటకట్టియ.** ద్వ. వి. రూ—వంటకట్టె: చూ,

**వంటకట్టె.** ద్వ. వి. —పై.— [వంటకత్తె.)

**వంటకత్తియ.** ద్వ. వి: చూ, వంటలక్క. (రూ—

**వంటకత్తె.** ద్వ. వి. —పై.—

**వంటకము.** సం. వి. అ. పుం. 1. ఏకాంశము, ఒకయంశము: చూ, భాగము. 1; దే. వి. (1) అన్నము: చూ, పాదము. (1).

**వంటకొట్టము.** ద్వ. వి: చూ, వంటయిల్లు.

**వంటచెఱకు.** దే. వి. 1: కట్టియ—కట్టె, కఱ్ఱ, కొయ్య, కోల, పుల్ల, మడకఱ్ఱ, ముటాలు, వంటకట్టియ—వంటకట్టె, సరుగుడుకఱ్ఱ.(సం. ప)—అట్టము, అలాజ్యము, ఇంధనము, ఇధ్మము, ఏధము—ఏధస్సు, కాష్ఠము, దారువు, సమిధ. ("చూ, సమిధ. 2.") (తద్వి.— చిదుగునకు: చూ, సమిధ. 2.); 2. ఇంధనసమూహము: చూ, వంటసరకు; 3. గుడపాక యోగ్యమైన యిక్షువు: చూ, సుకుమారము. 1.

 RAJAHMUNDRY 

**వంటచేమురు.** దే. వి. పిండివంటలు తేర్చి మిగిలిన నూనె: చూ, స్నేహము. 2.

**వంటపుట్టి.** దే. వి. వంటచేసి పెట్టి జీవించేనది: చూ, వంటలక్క.

**వంటపూఁటివాఁడు.** దే. వి. 1: చూ, సూపకారుఁడు. ఆం. భా. ద్వి. కాం. 285; వా. 2: చూ, పూఁటకూళ్లవాఁడు.

**వంటపూఁటియిల్లు.** వా. వి. పూఁటకూళ్ల యిల్లు: చూ, సదనము. 1. (పూటి అని కొందఱు)

**వంట యింటి కుందేలు.** జా. స్వాధీనమైనది. "వంటయింటి కుందేలిది యెందుఁ బోఁగల దు" (విజయవిలాసము.)

**వంటయిల్లు.** దే. వి. రూ-వంటిల్లు: చూ, సదనము. 1.

**వంటయుప్పు.** దే. వి. వండినయుప్పు, విడంగము: చూ, లవణము. 1.

**వంటరాయి.** దే. వి. మన్నువండి చేసిన మణివిశేషము: చూ, స్థూలోచ్చయము (రత్నములు)

**వంటరి.** దే. వి. (వంట+అరి) 1. వంటవాఁడు: చూ, సూపకారుఁడు; 2. పాచకురాలు: చూ, వంటలక్క; వా. బ. 3: చూ, వంటరులు.

**వంటరులు.** వా. వి: చూ, రూ-ఒంటరులు. 2.

**వంటలక్క.** ద్వ. వి. (వంటలు + అక్క) 1. అన్నము వండెడుఆఁడుది: అక-అక్క, అడబాల, బోనకత్తియ-బోనకత్తె-బోనము కత్తె, వంటకత్తియ-వంటకత్తె, వంటపుట్టి, వంటరి. (సం). —పాచకి; వా. 2. గృహస్థు యిండ్లలో జీతముతీసికొని వేళవేళకు అన్నము వండిపెట్టెడు ఆఁడుది: చూ, స్త్రీ; 3. పూఁటకూళ్లమ్మ: చూ, స్త్రీ.

**వంటలవాఁడు.** దే. వి: చూ, వంటరి. 1.

**వంటవాఁడు.** దే. వి. —పై.—

**వంటసరకు.** దే. వి: ఇంధనసమూహము: చూ, సమిధ. 2. [5, ఆ. 46

**వంటసాల.** ద్వ. వి: చూ, వంటయిల్లు. వర.

**వంటి.** దే. విశ. 1: చూ, బోటి. 1. స్వా. 1, ఆ. 65; 2: బోటు, బోటి, సాటి: చూ, సమానము. 2; అవ్య. 3: చూ, పోని. 2. ఆం. భా. తృ. 72.

**వంటియము.** దే. వి. రూ-వంటెము-వణితము, తాలూకా, పరగణా. ఒకని క్రిందిరాజ్యము నందు కొంతభాగము: చూ, సీమ. (1) (దేశములు).

**వంటిల్లు.** దే. వి: చూ, రూ-వంటయిల్లు.

**వంటివాఁడు.** వా. విశ: చూ, వంటి. 2.

**వంటు.** దే. వి. అనుకూల్యము: చూ, స్నేహము.

**వంటెత్తు** వా. వి. ఏకాకిలక్షణము.

**వంటెద్దు** వా. వి. ఒక్కటేఎద్దు (ఒంటెద్దు.)

**వంటెద్దుబండి.** వా. వి. ఒక్కయెద్దు లాగెడు బండి, ఒంటెద్దుబండి: చూ, బండి.

**వంటెము.** దే. వి: చూ, రూ-వంటియము.

**వంట్రిము.** దే. వి. మందులసంచి: చూ, సంచి.

**వంతుఁడు.** సం. వి. అ. పుం. 1. బ్రహ్మచారి: చూ, వటువు; 2: చూ, సేవకుఁడు; విశ. 3. పొట్టివాఁడు: చూ, వామనుఁడు.

**వండ.** సం. వి. ఆ. స్త్రీ. 1. అంకుటాలు: చూ, స్వైరిణి; విశ. 2. మొండి: చూ, స్తబ్ధుఁడు; దే. వి. (1) ఆపద: చూ, విపత్తు; (2) రూ-వండలి-వండు, చెఱువు లోనగు వానియడుగున నిలిచెడు ఎండుబురద, శుష్కపంకము: చూ, సుబ్బలి.

**వండఁడు.** దే. వి. పంకము: చూ, సుబ్బలి.

**వండఁబాటు.** దే. వి. వండుటకువీలు.

**వండలి.** దే. వి: చూ, రూ-వండ. (2)

**వండు.** దే వి. 1. —పై.—; 2: చూ, వండ. (2). హరి. ఉ. 2, ఆ. 123; స. క్రి. 3. వంటచేయు: చూ, సంస్కరించు. 2.

**వంత.** దే. వి. 1: చూ, సంతాపము; 2. వ్యథ: చూ, శోకము; 3. ఏడ్పు. హరిశ్చ. 5, ఆ. 114: చూ, శోకము; 4. ఏఱు. అచ్చ. బాల.

శాం. 40: చూ, నది; 5. మనోవ్యథ: చూ, శోకము. [66: చూ, శంభలి.
వంతక_త్తియ. దే. వి. కట్టని. ఆం, పదా. నర.
వంతు. దే. వి. 1. వాటా: చూ, భాగము. 1; 2. వరుస, పంక్తి: చూ, శ్రేణి. 1; 3. సామ్యము. పా. 1, ఆ. 94: చూ, సమానము.2; 4. పోటి. ఉ, రా. 3, ఆ. 201: చూ, స్పర్థ. 4; 5: పాలు, వరుస. (సం).—అంశము-అంసము, భాగము, విభాగము.
వంతెన. దే. వి. ఏటిపైకట్టు: అట్టెడ. (సం).-పిండిలము, పరణము, వారధి: చూ, సేతువు.1.
వంద. సం. వి. ఆ. స్త్రీ. 1. బదనిక*: చూ, వదనిక; 2. కొండబెండ*: చూ, షడ్గ్రంథ; దే. వి. (1) తృణ తతి విశేషము: రూ-వందియ-వందె, వన్నియ-వన్నె, రేవంద: చూ, హరిత (తృణము.1.); స. (2) నూఱు, శతము: చూ, సంఖ్య. 1. [హంజిక.
వందకము. సం. వి. అ. పుం. చిఱుతేఁకు*: చూ,
వందకుఁడు. సం. వి. అ. పుం. వందకమతస్థుఁడు.
వందనము. సం. వి. అ. న. 1. నమస్కారము: చూ, హణిగలు; 2: చూ, స్తుతి; అం. 3: చూ, వింశతివిగ్రహములు; 4: చూ, భక్తిలక్షణములు. [శబ్దముతో చేరినప్రయోగ మేకలదు.)
వందఱ. దే. వి: చూ, శకలము. 4. (చిందఱ
వందఱలాడు. దే.స.క్రి. ఖండించు: చూ, సెలగు.
వందారువు. సం. విశ. (ఉ). గోత్రనామములు చెప్పి పాదములుసోఁక మొక్కువాఁడు: అభివాదకుఁడు. (తె).—మ్రొక్కువాఁడు.
వంది. సం. వి. న్. పుం. స్తుతిచేసి జీవించువాఁడు: కేశపాశి, నగ్నుఁడు, పాఠకుఁడు, భట్టుఁడు, వర్ణకుఁడు, వైదేహకుఁడు, సూతుఁడు. (తె).—కిర్కిర్, బట్టు, బట్టువాఁడు, బటాగ్రజో. ("చూ, సూతుఁడు. 2.") తద్వి.-వంశావళి చేదివెడువానికి:— మగధుఁడు—మాగధుఁడు, మధుకుఁడు.
వందించు. సం. స. క్రి: చూ, స్తుతించు.
వందితుఁడు. సం. విశ. 1. నమస్కరింపఁ బడినవాఁడు; 2. స్తుతింపఁబడినవాఁడు.
వందియ. దే. వి: చూ, రూ—వంద (1).
వందిలీకము. వా. వి: చూ, వినయము.
వందు. దే. అ క్రి: చూ, సంతాపించు.
వందురు. దే. వి. 1: చూ, శోకము; అ. క్రి.-2. క్లేశపడు; 3: చూ, శోకించు.
వందె. దే. వి: చూ, రూ-వందియ.
వందొందు. దే. వి ఒకచేఁప: చూ, మత్స్యము. 1.
వంద్యుఁడు. సం విశ. 1. నమస్కరింపఁ దగినవాఁడు; 2. స్తుతింపఁ దగినవాఁడు.
వంధ్య. సం. వి. ఆ. స్త్రీ. 1.=వంజె. గొడ్రాలు: చూ, స్త్రీ; 2. గొడ్డుటావు, వశ: చూ, ధేనువు; విశ 3. ఫలింపనిది (చెట్టు లోనగునది): అఫలము, అవకేశి. (తె).—గొడ్డుమ్రాను.
వంధ్యలు. అం: కదళీ, కాక, అంధ్య, స్త్రీ ప్రజా, స్రవద్గర్భ, రజోవంధ్యలు. (6)
వంధ్యాకర్కోటకి. సం వి. ఈ. స్త్రీ. చేఁతిబీఱ*: చూ, హ్రస్వగవేధుక. [అనురీతి.
వంధ్యాపుత్రన్యాయము. అం. ఏమియులేనిది
వంపు. వై. వి. 1. వంగుట. చూ, వేల్లితము. 3; 2. వక్రము: చూ, వేల్లితము. 3; విశ. 3. వంగినది: చూ, వేల్లితము. 3; 4. వంకరైనది: చూ, వేల్లితము. 3.
వంశకము. సం. వి. అ. న. రూ-వంశిక. అగరుగంధము: చూ, రాజార్హము(అగరుచెక్క అని కొందఱు)
వంశక్షయాంశము. అం: చూ, షష్ట్యంశములు.
వంశజ. సం. వి. ఆ. స్త్రీ. తవాక్షీరి*: చూ, వంశరోచన; 2. వెదురువంటి చెఱకు*: చూ, సుకుమారము. 1.
వంశనర్తి. సం. వి. ఇ. పుం: ఆఖుభుక్కు, కోహటకుఁడు, కోహటికుఁడు. (తె. వ).—

దొమ్మరవాఁడు, దొమ్మరి. తద్వి.— దొమ్మరిది.— (సం. ప.) —త్రుద్రి.

వంశపత్రపతితము. అం: చూ, వృత్తము. 1. ("భ-ర-న-భ-న-వ గణములు. 11 యతి 17 ఛందస్సు.")

వంశము. సం. వి. అ. న. 1. ఒక పురాణలక్షణము: చూ, పురాణము. 6; పుం. 2.=వంగడము, కులము: చూ, సంతతి. 1; 3.=వాసము. వెదురు*: చూ, వేణువు. 1; 4. పిల్లంగ్రోవి, మురళి (ఇది అల్గోజా): చూ, వీణె; 5: చూ, వెన్నెముక; 6. వెన్నుగాఁడి; 7: చూ, సమూహము; 8: చూ, గోత్రము. 13; అం. 9: చూ, వేత్రము; 10: చూ, సుషిరవాద్యములు.

వంశరోచన. సం. వి. ఆ. (స్త్రీ): త్వక్షీర-త్వక్షీరము-త్వక్షీరి-తుకాక్షీరి-తుగాక్షీరి-తవాక్షీరి-తవక్షీరి, వంశజ*.

వంశస్థము. అం: చూ, వృత్తము. 1. ("జ-త-జ-ర. 8 యతి. 12 ఛందస్సు.")

వంశాకువు. సం. వి. ఉ. పుం. పులుఁగు: చూ, శకుంతి (పక్షి.)

వంశానుచరితము. అం: చూ, పురాణము. 6.

వంశాళిము. అం: చూ, అసంయుతహస్తములు.

వంశి. సం. వి. ఈ. (స్త్రీ): చూ, వంశము. 4.

వంశిక. సం వి. ఆ. (స్త్రీ): చూ, వంశికము.

వంశికము. సం. వి. అ. న.—పై.—

వకము. సం. వి. అ. పుం: చూ, రూ-బకము

వకవకలు. దే. వి. బ. 1. రూ-వకావకలు చూ, వికావికలు; 2 బ్రద్దలు: చూ, శకలము. 4.

వకావకలు. దే. వి. బ.—పై.—

వకీలు. నా. వి: ప్లీడరు, న్యాయవాది, అడ్వొకేటు, బారిష్టరు, పరార్థవాది, పక్షవాది.

వకుళము. సం. వి. అ. పుం.=పొగడ*: రూ-వకులము, అమరము, కాలస్కంధము, కేశరము-కేసరము, గూఢపుష్పము, చిరపుష్పము, మకురము-ముకురము. (తె).—పొగడ-పొవడ. (దీనికి దోహదక్రియ ముఖసీధువు)

వక్క. వై. వి.=వల్క: చూ, వీయె. (తద్వి.— పూదిగొంటు వక్కకు:— యోజనము.): చూ, స్రింసి. 1.

వక్కణ. వై. వి.=వ్యాఖ్యానమ్.(రూ-ఒక్కణ-వక్కణము-వక్కన-వక్కాణ-వక్కాణము.) 1. వివరము, వైనము: చూ, వ్యాఖ్యానము; 2. జాబునందు మొదట వ్రాయు గౌరవబిరుదముల పద్ధతి.

వక్కణము. వై. వి =—పై.—

వక్కణించు. వై. స. క్రి. వచించు. రూ-వక్కాణించు. పాండు. 4, ఆ. 92: చూ, శబ్దించు.

వక్కన. వై. వి.=: చూ, రూ-వక్కణ.

వక్కరము. వై. వి. 1 =వక్రమ్. రూ-వంకర-వంక-వాఁక: చూ, వేల్లితము. 3; విణ. 2. వంకరైనది: చూ, వేల్లితము. 3.

వక్కరాలు వై. విణ. (వక్కరము + ఆలు) కుటిల(స్త్రీ). జై. 2, ఆ. 115: చూ, (స్త్రీ).

వక్కరించు. వై. అ. క్రి. రూ-వక్కళించు. విక్రి 8, ఆ 44: చూ, రూ-వక్కళించు.

వక్కళించు. వై. అ. క్రి. (ఉ, హరి. 6, ఆ. 60): వక్కరించు, ఈడాడు, ఎదిరించు, ఎదురు, ఎదురుకొను, ఎదురుచు-ఎదుర్చు-ఎదురించు, ఎదురుపడు-ఎదుర్పడు, ఒడ్డారించు, చెనకు, చెనయు, డీకొను-దీకొను, కలపడు, తాఁకు, తిరుగఁబడు, తొడరు, దాడియాడు, దొరలు, పదురుచు-పదురించు, పెనఁగు, మార్కొను-మాఱుకొను, మార్పెట్టు-మాఱుపెట్టు, మాఱొడ్డు, ముదలకించు-ముదలించు, మెండొడ్డు, మొహరించు-మోహరించు, రాయు. (సం. ప).—ప్రతిఘటించు

చు. తద్వి.—౧. ఎదుర్కొనిపోవు అనుటకు.— (సం. వ).— ప్రత్యుద్గమించు; ౨. వచించుటకు: (చూ, శబ్దించు.)

వక్కలాకులు. ద్వ. వి. బ. పోఁకచెక్కలు లోనగువానితోఁగూడిన తాంబూలము: చూ, విడెము.

వక్కాకు. ద్వ. వి. (వక్క + ఆకు.)—పై.—

వక్కాణ. వై. వి.=: చూ, రూ—వక్కణ 1-2.

వక్కాణము. వై. వి.=వృత్తాంతము. జై. 8, ఆ. 89: చూ, సమాచారము. 2.

వక్కాణించు. వై. స. క్రి. 1. వ్యాఖ్యానము చేయు; 2. వాక్రుచ్చు: చూ, శబ్దించు.

వక్కి. వై. వి. 1.=బక. రూ—వక్కు, వక్కుపులుఁగు, కొంగ: చూ, బకము; దే. విణ. 2. బక్క: చూ, సారపు.

వక్కికట్టియ. ద్వ.విణ. రూ-వక్కికట్టె. బక్కవాఁడు: చూ, శాతుఁడు.

వక్కికట్టె. ద్వ. విణ.—పై —

వక్కు. వై. వి. 1.=బక: చూ, రూ—వక్కి. 1; దే. అ. క్రి. 2. బక్కటిల్లు, కృశించు: చూ, సొటసొటవోవు; 3. అడుగంటు: చూ, శోషించు.

వక్కుపులుఁగు. ద్వ. వి: చూ, వక్కు. 1.

వక్త. సం. విణ. (ఋ. ఈ. ఋ) 1. విశేషముగా మాటలాడువాఁడు: వాచాటుఁడు, వాచాలుఁడు, వావదూకుఁడు. (తె. వ).— గట్టివ, చెప్పువాఁడు, నుడువరి, నోడికాఁడు—నోడికారి, బాతాఖాని, మాటకాఁడు-మాటకారి, మాటలమారి, ప్రేలరి, ప్రేలువాఁడు, రజ్జోలాఁడు, వదరి, వదరుఁబోతు, వాతరట్టు. తద్వి.—౧. అసహ్యముగా మాటలాడువానికి.—(సం).—గదయిత్నువు, గాయనుఁడు, జల్పాకుఁడు, బహుగర్హ్యవాక్కు; ౨. ఇంటిలోనుండి ప్రగల్భోక్తులుపలికెడివానికి:—గేహేనర్ది, గేహేశూరుఁడు; ౩. చేకఁగా మాటలాడువానికి:—ప్రవక్త—వచత్నువు, వదావదుఁడు—వదుఁడు, వాగ్మి: (చూ, సుధి.); ౪ ఆత్మస్తుతిపరునకు.— (తె). రజ్జోలాఁడు; ౫. మనోజ్ఞముగా మాటలాడువానికి.— వదన్యుఁడు—వదాన్యుఁడు; 2. పండితుఁడు: చూ, సుధి.

వక్తవ్యము. సం. వి. అ. న. 1. మాట: చూ, శబ్దము. 2; విణ. 2. మాటలాడఁదగినది, భాష్యము: చూ, సంభాష్యము. తద్వి.— చేకఁగా మాటలాడఁదగినది: ప్రవచనీయము; 3. నిందింపఁదగినది: చూ, హీనము. 1.

వక్తి. సం. వి. ఈ. స్త్రీ. పాఠ*: చూ, విద్ధకర్ణి.

వక్రగ్రీవము. సం. వి. అ. న: చూ, లొట్టిపిట్ట.

వక్రతమములు. అం: "ఐ ఔ" లు.

వక్రద్వారము. సం. వి. అ. న.=వంకదారి-వంకరదారి.

వక్రపుచ్ఛము. సం. వి. అ. పుం. కుక్క: చూ, శునకము.

వక్రమగు. మి. అ. క్రి: చూ, వంకరవోవు.

వక్రము. సం. వి. అ. న. 1.=వంక. ఏటివంకర: చూ, వేల్లితము. 3; 2.=వంకి. కొంకికత్తి: చూ, హేతి. 4 (రిష్టి. ౭.); వా. 3.=వాఁక. చక్రము; విణ. 4.=వక్కరము, వంకరైనది: చూ, వేల్లితము. 3; 5. క్రూరమైనది: చూ, సాధ్వసము; అం. 6: చూ, చిబుకక్రియలు.

వక్రములు. అం: "ఎ ఏ ఒ ఓ" లు. (వంకరగానుండునవి.)

వక్రశృంగి. సం. వి. ఈ. స్త్రీ. వంకర కొమ్ములుగల యావు: చూ, సౌరభేయి (ధేనువు.)

వక్రాంగము. సం. వి. అ. పుం: చూ, శకుంతి (బటువుగువ్వ.)

వక్రాంగి. సం. వి. ఈ. స్త్రీ. 1. కటుకరోహిణి*: చూ, శకులాదని; విణ. 2. వంకరైన దేహముగలది.

వక్రించు. సం. అ. క్రి. మగలు, మరలఁబడు: చూ, వట్రిలు. 1.

వక్రిమ. సం. వి. న్. పుం. 1. రూ-వక్రిమము. వంకర: చూ, „వేల్లితము. 3; విశే. 2. వంగినది: చూ, రూ-వక్రిమము.

వక్రిమము. సం. వి. న్. పుం. 1: చూ, రూ-వక్రిమ. 1; విశే. 2. వంగినది: రూ-వక్రిము, అవనతము-ఆనతము-నతము, ఉన్నతానతము, అవాగ్రము, నమితము, నమ్రము, ప్రహ్వము, బంధురము-బంధూరము, భుగ్నము, వినత. (తె).—ఓరగ, దిగుడు-దిగ్గుడు, దిగువాయి, వాటము. తద్వి.-మిక్కిలి వంగినది: వినమితము, వినమ్రము. (వంగుటకు: చూ, వినయము. 1.)

వక్రుఁడు. సం. వి. అ. పుం. 1. కుజుఁడు: చూ, రాహువు. 2; 2. శని: చూ, రాహువు. 2.

వక్రోక్తి. అం: చూ, అలంకారము. 3. (శ్లేష కాకువులచే నన్యార్థ కల్పన మొనర్చుట. "ఉదా.— నాతివనన్నొనరింపు మానంది గాఁగ-నందిగానొనర నాతర మే.")

వక్త్రము. సం. వి. అ. న. 1. నోరు: చూ, వదనము. 1; 2. మొగము: చూ, వదనము. 2; 3. ఒకబట్ట: చూ, వస్త్రము.

వక్త్రశోధనము. సం. వి. అ. పుం: చూ, నిమ్మ*.

వక్షఃక్రియలు. అం: సమము, ఉద్వాహితము, నిభుగ్నము, అభుగ్నము, ప్రకంపితము.(5).

వక్షము. సం. వి. స్. న: రూ-వక్షస్సు. 1. అంకము, ఉరము, ఉః, కవచము, త్క, భుజాంతరము, వత్సము, హృదయము, హృది. (తె).—అక్కు, ఉరవు, ఎడఁద-ఎడ్డ-ఎద్ద-ఎద, చేనుమఱ, బోర, రొమ్ము-ఱొమ్ము. తద్వి.—౧. ఱొమ్మునడిమిభాగమునకు.—(తె) ఎదురుఱొమ్ము; ౨. మాంసముగల ఱొమ్మునకు.—(తె) నానుబోర; అం. 2: చూ, గురుమతమున వ్యూహాంగములు; 3: చూ, శుక్రమతమున వ్యూహాంగములు; 4. (పురుషుని ఱొమ్ము): చూ, లక్షణాంగములు. (దృఢమై విశాలమైన ధనధాన్య సంపన్నుఁడగు. సమమైన ధనాధిపతియగు. నరములు గనిపించుచో గుంతలైన దుఃఖకరము.); 5.(స్త్రీఱొమ్ము): చూ, స్త్రీలక్షణాంగములు. (రోమములున్న విధవయగు. మచ్చయున్న బుద్ధినాశనమగు. రోమరహితమైన యోగ్యురాలగు); 6: చూ, నాట్యోపయోగాంగములు (అంగము 9); 7: చూ, హస్తక్షేత్రములు. (రూ-వక్షస్సు.)

వక్షశ్శ్రితి. అం: చూ, చిత్రవర్ణములు.

వక్షస్థలము. పా. దీనికి ఉపమానములు:-కవాటము, మన్మథుని పుట్టినిల్లు మొ.

వక్షస్సు: చూ, రూ-వక్షము.

వక్షస్స్వస్తికము. అం: చూ, కరణములు.

వక్షోరుహము. సం. వి. అ. పుం. బ. పాలిండ్లు, గుబ్బలు: చూ, స్తనము.

వగ. దే. వి. 1: చూ, సంతాపము; 2. చింత: చూ, విప్రతీసారము; 3. వ్యధ. ఆని. 2, ఆ. 78: చూ, శోకము; 4. టెక్కు: చూ, విలాసము. 2; 5. రీతి: చూ, విధము. 1; 6. ఏడుపు: చూ, శోకము; 7. ఊహ: రామా. 5, ఆ. 43: చూ, యోచన; 8. గతి, వర్తనము: చూ, సమయము. 2; 9. రూ-వగపు-వనట. తహతహ: చూ, సంభ్రమము. 1.

వగకత్తె. ద్వి. విశే. విలాసవతి: చూ, స్త్రీ.

వగకాఁడు. దే. విశే. విలాసవంతుఁడు: చూ, సౌందర్యవంతుఁడు.

వగచు. దే. అ. క్రి. 1. అడలు: చూ, శోకించు; 2. నొచ్చుకొను: చూ, సుక్కు. 11; 3. ఏడ్చు: చూ, శోకించు; 4. దుఃఖించు: చూ, శోకించు; స. క్రి. 5. విచారించు: చూ, విమర్శించు; 6. ఆలోచించు, యోచించు: చూ, సంకల్పించు; 7. తలఁచు, అనుమానించు: చూ, సంకల్పించు.

వగడించు. దే. ప్రే. వగడగఁజేయు. ఉ, రా. 6, ఆ. 211: చూ, సవరించు. 2

వగడెగు. దే. అ. క్రి. పరిష్కృతమగు: చూ, సవరించు. 2. (వగఁడెగు అని కొందఱు)

వగపు. దే. వి. 1. ఏడ్పు: చూ, శోకము; 2. చింత: చూ, ప్రీతిసారము (సందర్భానుసారముగ వగచు ధాతువునకుఁ గల యితరార్థములు దీనికిఁ జెప్పవచ్చును.)

వగయిరా. హా. వి: చూ, రూ-వగైరా.

వగరము. దే. వి: చూ, రూ-వగరుపు. విక్రి. 2, ఆ. 155.

వగరు. దే. వి: చూ, రూ-వగరుపు.

వగరుచు. దే. అ. క్రి. రూ-వగర్చు, నిట్టూరుచు-నిట్టూర్చు, బుసకొట్టు, రోఁజు.(సం).—నిశ్వసించు-నిశ్శ్వసించు.

వగరుపు. దే. వి. రూ-వగరము-వగరు-వగర్పు, నిట్టూరుపు-నిట్టూర్పు, రొండు-రొడ్డు-రొప్పు, రోఁజు. (సం).—నిశ్వసనము-నిశ్శ్వసనము (చూ, రోగము 1—౧౦.)(చూ, వాయువు.)

వగర్చు. దే. అ. క్రి: చూ, రూ-వగరుచు.

వగర్పు. దే. వి: చూ, రూ-వగరుపు.

వగలాఁడి. దే. విణ. (వగలు + ఆఁడి): చూ, వగకత్తె. శశాం. 3, ఆ. 75.

వగలాఁడు. దే. విణ (వగలు + ఆఁడు): చూ, వగకాఁడు.

వగైరా. హా. వి మొదలగునవి: రూ-వగయిరా. (సం).—ఆదులు; తద్వి.-(సం).—ఇత్యాది.

వగ్గటము. దే. వి: చూ, వక్కి. 1.

వగ్గు. వై. వి. 1: చూ, రూ-పక్కి. 1; దే. అ. క్రి. 2: చూ, వప్పు. 1. "ముసలివగ్గు, వగ్గుతపసి" [వఱపు.

వగ్రహము. సం. వి. అ. పుం. కలువు: చూ,

వచ. సం. వి. ఆ. స్త్రీ. 1.=వస, ఉగ్ర, ఉగ్రగంధ, లోమశ. (తె).—నల్లవస, వజే, వస: చూ, విష; 2. గోరువంక: చూ, శారిక. 1; 3. చిలుక: చూ, శుకము.

వచక్నువు. సం. వి. ఉ. పుం. 1. నిర్భయముగా సభలో మాటలాడువాఁడు: చూ, వక్త; 2. బ్రాహ్మణుఁడు: చూ, స్వస్తిముఖుఁడు. 1.

వచనప్రకారకర్తరి. సం. విణ: చూ, విధేయుఁడు.

వచనము సం. వి. అ. న. రూ-వచస్సు-వాచ-వాక్కు. మాట: చూ, శబ్దము. 2. (వాక్యము అని కొందఱు.)

వచనములు. అం. 1: ఏకవచనము, ద్వివచనము, బహువచనము (3); 2: ఏకవచనము, బహువచనము (2).

వచనేస్థితుఁడు. సం. విణ: చూ, వచనప్రకారకర్తరి.

వచము. సం. వి. అ. పుం. చిలుక: చూ, శుకము. 2.

వచసాంపతి. సం. వి. ఇ. పుం. బృహస్పతి గ్రహము: చూ, రాహువు. 2.

వచస్సు. సం. వి. స్. న: చూ, రూ-వచనము.

వచించు సం స. క్రి. రూ-వాచించు. మాటాడు, భాషించు: చూ, శబ్దించు.

వచ్చ. వై వి. 1 =వాంఛ: చూ, వాంఛ; దే. వి. 2. చెట్టుకుఁబట్టి నాశనముచేయు నొకచీడ: చూ, సస్యసంహారి (పురుగు.)

వచ్చు. దే. అ. క్రి. 1. దూరమునుండి దగ్గఱకు నడచు 2: అరుగుదెంచు-అరుదెంచు, ఏగుదెంచు-ఏతెంచు, చేరుదెంచు, విచ్చేయు, విజయంచేయు-విజయముచేయు, వేంచేయు. (మి)—ఆగతమగు; 3. కూడు: చూ, సరిపడు. 2

వచ్చుబడి. దే. వి: రూ-ఒచ్చుబడి, రస్కి, రాబడి, లాబము, వరుమానము. (సం).—ఆదాయము, ఆయతి, ఆయము, లాభము.

వచ్చేరాములు. దే. వి. బ. (వచ్చేట+రాము.) రాకయు రామియు. పాండు. 4, ఆ.66.

**వజీరు.** వా. వి. (రూ-వజీరుఁడు-వజ్జీరు-వజ్జీరుఁడు-వజీ్రఁడు.) 1. మంత్రి: చూ, సచివుఁడు; 2. జోదు. శూరుఁడు. పా. 1, అ. 62: చూ, హంవీరుఁడు.

వజీరుఁడు. వా. వి. —పై.—

వజ్జిరము. దే. వి. 1. సముద్రపుఁజేఁప: చూ, మత్స్యము. 1; వై. వి. 2.=వజ్రము. రవ: చూ, రత్నములు. 3.

వజ్జీరు. వా. వి: చూ, రూ-వజీరు.

వజ్జీరుఁడు. దే. వి: చూ, రూ_వజీరుఁడు. య. 1,అ 3.

వజ్రంపుఁదళుకులు. అం: చూ, ధాన్యము.

వజ్రకంటక. సం. వి. ఆ. స్త్రీ. 1. గొలిమిడి*: చూ, స్థూలకంటకము (మొగబీర); పుం. 2. బొమ్మజెముడు*: చూ, స్నుహి.

వజ్రకము. సం. వి. అ. న. 1. తామరకాయ: చూ, సహస్రపత్రము.

వజ్రకీటము. సం. వి. అ. పుం. సాలగ్రామములోనుండి తొలిచెడుపురుగు: చూ, సస్యసంహారి (పురుగు.)

వజ్రగార. మి. వి. కాంతికొఱకు వజ్రములు నూఱివేసినగార: చూ, సమాలంభము. 1.

వజ్రతుండుఁడు. సం. వి. అ. పుం. గరుడుఁడు: చూ, హరివాహనుఁడు.

వజ్రదంతుఁడు. సం. వి. అ. పుం: చూ, వినాయకుఁడు. [చూ, సువిరేచని.

వజ్రద్రువు. సం. వి. ఉ. పుం. ఆకుజెముడు*:

వజ్రధరుఁడు. సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు.

వజ్రనిర్ఘోషము. సం. వి. అ. పుం. వజ్రఘట్టనవలనఁ గలిగిన ధ్వని. రూ-వజ్రనిష్పేషము: చూ, స్వరము. 2. [చూ, శ్రీమాన్.

వజ్రపుష్పము. సం. వి. అ. న. నువ్వుపువ్వు:

వజ్రభిదువు. సం. వి. ఉ. పుం. నల్లి: చూ, రక్తాంగము. 1. [చూ, శాదఘ్నము.

వజ్రబీజకము. సం. వి. అ. పుం. తీఁగకానుగు*:

వజ్రము. సం. వి. అ. పుం.న.1.=వజ్జిరము. రవ: చూ, రత్నములు. 3; 2. రాముని విల్లు, కులిశము, ఐరాశని, వజ్రాయుధము: చూ, బాణము. 1; 3. కఱ్ఱలులోనగువాని నతికించేబంక: చూ, సరేసు; అం. 4: చూ, యోగములు; 5: చూ, ముప్పదిరెండాయుధములు (ఇదె వజ్రాయుధము); 6: చూ, పరిధానవ్యూహములు; 7: చూ, తానము (మహీనతానములు.); 8: చూ, దిక్పాలాయుధములు.

వజ్రలేపనన్యాయము. అం. ఒకచోట నొకవస్తువయుంచి దానిపైన గచ్చు చేసినయెడల నెన్నటికి నది కదలదనురీతి.

వజ్రవల్లి. సం. వి. ఈ. స్త్రీ. నల్లేరు*: చూ, హస్తి. [చూ, స్కంధజము.

వజ్రవృక్షము. సం. వి. అ. పుం. నల్లమట్టి*:

వజ్రసూర్యుఁడు.సం.వి.అ.పుం: చూ, బుద్ధుఁడు.

వజ్రహాసము. సం. వి. అ. పుం. శివునికత్తి: చూ, హేతి. 4 (రిష్టి.2; బాణము. 1.౮౩.)

వజ్రహేతువు. సం. వి. ఉ. పుం. కొండచీమ: చూ, పిపీలిక. [చూ, వారవారణము.

వజ్రాంగి. సం. వి న్. పుం. వజ్రమయకవచము:

వజ్రాక్షి. సం. వి. ఈ. స్త్రీ. 1. తుమ్మ*: చూ, ఖదిరము; 2. నల్లేరు*: చూ, హస్తిశుండి.

వజ్రాగ్ని. సం. వి.ఇ. పుం. ఇరమ్మదము, మేఘజ్యోతి: చూ, వహ్ని. 1.

వజ్రాభ్రకము. సం. వి. అ. న. అభ్రకభేదము.

వజ్రాయుధము. అం. రాముని విల్లు: చూ, వజ్రము. 2.

వజ్రాలయము. సం. వి. అ. పుం. వెండికొండ: చూ, హిమాలయము (పర్వతము)

వజ్రాశని. అం: చూ, వజ్రాయుధము.

వజ్రాసనము. అం: చూ, ఆసనములు.

వజ్రాస్త్రము. అం: చూ, అస్త్రములు: (చూ, వజ్రము. 2.)

వజ్రి. సం. వి. న్. పుం. 1. ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు; 2. జినుఁడు: చూ, బుద్ధుఁడు; 3. ఆకుజెముడు*: చూ, సువిరేచని.

వజ్రిక. సం. వి. ఆ. స్త్రీ. 1: అలంబుసము, త్రికంటకము. (తె).— ములు జె ము డు*: (చూ, స్నుహి); అం. 2: చూ, క్షత్రియులు.

వజ్రికంఫలము. సం. వి. అ. న. కర్కోటకి*: చూ, సహస్రపత్రము.

వజీ్రఁడు. దే. వి: చూ, రూ—వజీరు.

వజే. వై. వి.=వచ. రూ-వస*: చూ, వచ. 1.

వజ్జే. దే. వి. ఉపాయము: చూ, నెరసు. 1.

వట. సం. వి. ఆ. స్త్రీ. కొండనాలుక, లంబిక, నూన: చూ, సుధాద్రవము: (చూ, రసన.1; చూ, రోగము. 1-ర.)

వటకము. సం. వి. అ. పుం. 1.=వడియము-వడుకము-వడెము: చూ, వడియము; 2.అంకుశము: చూ, సృణి; 3. నల్లమఱ్ఱి*: చూ, వటము. 3.

వటగ. వై. విశ.=పటు. రూ—వటారి. వతగ-వతారి. నేర్పరి: చూ, సమర్థుఁడు.

వటపత్రిక. సం. వి. ఆ. స్త్రీ. శుక్రపాల*: చూ, విశల్య. [పెద్దచెట్టైనిడియున్న రీతి.

వటబీజన్యాయము. అం.చిన్న మఱ్ఱిగింజెయందు

వటము. సం. వి. అ. పుం, న. 1.=వడము త్రాడు: చూ, సూత్రము. 1; 2. దండ: చూ, హావణిక. 2(భూషణము. 2.); పుం.3. మఱ్ఱి*: చూ, స్కంగజము; 4: వరాటకము, వరాటిక. (తె).—గవ్వ: చూ, సంవు. 1.

వటమూలగుఁడు. సం. వి. అ. పుం. దక్షిణామూర్తి రూపుఁడగు శివుఁడు: చూ, శివుఁడు.

వటవట. వా. వి. వాఁగుట యందగు ధ్వన్యనుకరణము: చూ, హాహా. [సదనము. 1.

వటారము. జే. వి. నగరు. రూ—వటారు: చూ,

వటారి. వై. వి.రూ-వతారి. 1. బిరుదము,బిరుదు. ఉ, హరి. 6, ఆ. 129: చూ, సమర్థము. 3; 2: చూ, సమర్థుఁడు; 3. శూరుఁడు: చూ,

హంవీరుఁడు (దే. అని శ. ర.) [ఆ. 112.

వటారు. దే.వి:చూ, రూ-వటారము. హరిశ్చ.5,

వటి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, వటము. 1. (నల్లమఱ్ఱి అని కొందఱు); 2. వర్తి: చూ, వర్తి. 2.

వటించు. దే. అ. క్రి: ఎడపడు, వస్తుండు, లంకనముండు.(సం)ఉపవసించు(ఇదిద్వివిధము._ రోగమందుపవాసము, వ్రతమందుపవాసము అని.) [వట్టివేరు.

వటివేరు. దే. వి. అవురుగంటవేరు*: చూ, రూ-

వటుకుఁడు. సం. వి. అ. పుం. 1 =వడుగఁడు. బ్రహ్మచారి: చూ, వటువు; 2. భైరవుఁడు: చూ, శివుఁడు; 3. బాలకుఁడు: చూ,శిశువు.

వటులులను బ్రాహ్మణులు. అం: చూ, ఘూర్జర బ్రాహ్మణులు. 2118 పుట.(వీరు ఋగ్వేదులు. క్షత్రియవాడ అంమ్రేలియందుఁగానవగు.)

వటువు. సం. వి. ఉ. పుం. 1=వడుగు (ఎనిమిదేండ్ల బాలుఁడు): ఉపవీతుఁడు, బ్రహ్మచారి, భిక్షువు, వంతుఁడు, వర్ణి, వేదాంతి. (తె స).— ఒంటిజెందెపు వాఁడు, గోఁచి కట్టు, గోఁచికాఁడు, గోఁచి బాఁపఁడు, తడపుదాల్పు, తడుపుదాలుపు, బమ్మచేరి-బమ్మచేరి- బమ్మసారి_బొమ్మచేరి-బొమ్మసారి-బొమ్మసారి-బొమ్మసారె (అని కొందఱు), ముంజికాఁడు, మెణకరి,వడుగఁడు,వడుగు-వడువు తద్వి -గ. పుట్టుక మొదలు బ్రహ్మచారికి. (తె) - పుట్టువడుగు; ౨:(చూ, బ్రహ్మచారులు. గాయత్రీబ్రహ్మచారి=ఉపకుర్వాణుఁడు.); 2.=బటువు. వడుగుంగరము: చూ, హావణిక. 2 (భూషణము. 2.); 3: చూ, విష్ణువు. 1.

వట్ట. దే. వి. 1. చెఱకుగానుగకు వేసెడి అడ్డ మ్రాను; బ. 2: చూ, వృషణము.

వట్టకాయ. వా. వి. బ: చూ, వృషణము.

వట్టము. కే. వి.—నగర (దే. అని శ. ర.) చూ,

మూరకము. 1 (తలుగు 1.); వా. వి. 2.దం డుగ. "చేతివట్టము."

వట్టవాఁపు. వా. వి: ఒటిబీజము– ఒలుబీజము, బుడ్డ, వరిబీజము. (సం).– అండవాయువు, కురండము, బృహత్తు, బృహద్బీజము.

వట్టి. దే. విశ. 1. రిక్తము: చూ, శూన్యము. 1; 2. ఉపయోగములేనిది; 3. అసత్యము: చూ, వితథము. [హాజ్ఞే.

వట్టికాలు. దే. వి. పిక్కబలంపటికాలు: చూ,

వట్టిగడ్డి. వా.వి: ఎందుకసవు, నల.

వట్టిగొడ్డుతాఁకట్టు. జా. వ్యర్థమైనచోకిరి. 'వట్టి గొడ్డుతాఁకట్టితఁడెంతయున్న.కళా.4,ఆ 74.

వట్టిచేఁప. దే. వి. శుష్క మత్స్యము: చూ, మత్స్యము. 1. [సెగ్గింపు.

వట్టిమాట. దే. వి. లేనిమాట, నిరాపనింద: చూ,

వట్టియావు. దే.వి.పాలులేనియావు: చూ, ధేనువు.

వట్టివడియము. ద్వ. వి. మినుములోనగు పిండి వడియము: చూ, వడియము.

వట్టివరి. దే. వి. ఒక సస్యము: చూ, సస్యము.

వట్టివేరు. దే. వి. రూ-వటివేరు. *. రామా. 1, ఆ. 148 (ఇది తెల్ల వట్టివేరు, నీగు వట్టివేరు అని ద్వివిధము): చూ, సేవ్యము. 1-2-3.

వట్టిసరులు. దే. వి. బ: చూ, ధాన్యము.

వట్టు. దే. వి. 1. ఎండవేసిన కాయదినుసు; వత్త, వరుగు; 2. ఎండినసస్యు; 3. దూలము లోనగువానికి బలముకయి వేసెడుకట్టు; వా. 4. ఒట్టు: చూ, శపథము; అ. క్రి 5. ఇంకు: చూ, శోషించు. 1; 6. ఎందు: చూ, శోషించు. 2; 7. కృశించు. మార్క. 8, ఆ. 139: చూ, సొటసొటవోవు.

వట్నము. దే. వి. బస్తా, జెడక: చూ, సంచి. (దీనిని మోసికొనిపోయెడుకట్టవట్నాలకట్టు.)

వటు. వై. విశ.=వృత్త. రూ-వట్రన-వట్రున. గుండ్రము: చూ, వృత్తము. 5.

వట్రన. వై. వి.=వర్తుల: చూ, వట్రు.

వట్రపడు. వై. అ. క్రి. తగ్గు. హరి. ఉ. 10, ఆ. 182: చూ, సుక్కు. 9.

వట్రపెట్టు. ద్వ. స. క్రి. 1. తక్కువపఱచు; తగ్గించు, అతకరించు, తీసివేయు; 2. లక్ష్య పెట్టు.

వట్రము. వై. విశ. 1.=వర్తన. కుఱుచే: చూ, హ్రస్వము; గే. వి. 2. వక్కకుతిత్తి: చూ, హడపము; వా. 3: పనితరము.

వట్రించు. వై. అ. క్రి. 1. పెడమోమువడు, మాఱుమొగమువడు, వట్రిలు–వర్తిల్లు: చూ, వెనుదీయు. 1; 2. గుండ్రముగా చెక్కు; 3. వంపుగా చేయు.

వట్రిలు. వై. అ. క్రి.=వృత్. రూ-వట్రిల్లు: చూ, వట్రించు. 1—2; 3. ప్రవర్తిల్లు. విజ. 2, ఆ. 45: చూ, వర్తించు; 4. కలుగు: చూ, సంభవించు. [6, ఆ. 55.)

వట్రిల్లు. వై. అ. క్రి.—పై.— (హరి. ఉ.

వట్రువ. వై. వి.=వర్తులమ్. 1. గుండ్రము, వర్తులము: చూ, వృత్తము. 5; 2. బుడకార ము, వట్రువసుడి: చూ, సుడి.

వట్రువముస్తె. వై. వి. చక్రల*: చూ, ముస్త కము. [సుడియని వాడుక.)

వట్రువసుడి. ద్వ. వి: చూ, వట్రువ. 2. (వట్రు

వఠర. దే. విశ.=వటారి: చూ, సమర్థుఁడు. (శూరుఁడు అని కొందఱు.)

వఠారి. దే. విశ: చూ, రూ—వటారి. 1_2-3. (ఉ, హరి. 2, ఆ. 194.)

వడ. దే వి. 1. తాపము. హరి. పూ. 6, ఆ. 33: చూ, సంతాపము; 2. వెచ్చన. రామా. 1, ఆ. 151: చూ, వేఁడిమి. 2; 3. గారె. అని. 1, ఆ. 41: చూ, భక్ష్యము. 1. (కార పువడ, పెరుఁగుఁబోవడ లోనగునవికలవు.); 4. అలసట: చూ, శ్రమము. 1.

వడఁకాడు. దే. అ. క్రి. (వడఁకి + ఆడు) వడఁకు: చూ, వణఁకు. 2.

వడఁకు. దే. వి. 1. రూ-వణఁకు. కంపము. పా. 5, ఆ. 46: చూ, లోలము; అ. క్రి. 2. (వై. 6, ఆ. 102): రూ-వడుఁకు-వణఁకు, గడగడలాడు, గిటగిటమను, జేలదరించు-జెలపరించు, దడియఁబడు, దడియు, వడఁకాడు, వడుకొను, వలికొను, రాలుపడు-రాల్పడు. (సం).—ఆకంపించు, ఉత్క్రంపించు, కంపించు. తద్వి.— ఆకస్మికముగా కంపించు.—అదిరిపడు, ఉదరిపడు, ఉలికిపడు; ("చూ, సలించు."); 3. చలించు: చూ, సలించు. [పర్వతము.

వడఁకుగుబ్బలి. ద్వ. వి. హిమాలయము: చూ,

వడఁకుఁగొండ. ద్వ. వి.—పై.—(రామా. 1, ఆ. 26.) [అయనము.2.

వడఁకుత్రోవ. ద్వ. వి. ఉత్తరాయణము: చూ,

వడఁగొట్టు. వా. అ క్రి: చూ, వడగొను.

వడఁబోఁత. వా. వి. వడఁబోయుట. తద్వి.— విణ. వడకట్టఁబడినది. (సం):-పూతము.

వడఁబోయు. దే. స. క్రి. పాత్రయునోటికి గుడ్డకట్టి నీళ్లు లోనగువాని వడియఁగట్టు. రసి. 1, ఆ. 16: వడగట్టు, వడిఁబెట్టు, వడియఁబెట్టు, వడియఁబోయు. తద్వి.- జలాదులంబైకిఁ దేలించు.—వలచు, వానించు.

వడగట్టు. వా. వి.—పై.—

వడగరులు. వా. వి. బ: చూ, బడగులు.

వడగల్లు. దే. వి.(వడఁకు + కల్లు): వానఱాయి. (సం).—ఇరాచరము, కరక-కరకము-కరము, గోఘృతము, ఘనకఫము, ఘనోపలము, ట, తోయడింభము, పరామృతము, బీజోదకము, మేఘాస్థి, వర్షణము, వర్షోపలము.

వడగవ్వ. దే. వి. ఒక చేఁప: చూ, మత్స్యము.1.

వడగాలి. దే. వి. వేసఁగిలోని నిప్పుగాలి. చారవాయువు: చూ, వాయువు. (ఇట్లు వడగాడుపు-వడగాడ్పు.)

వడగొను. దే. అ. క్రి. ఎండచే తపించు: చూ, సంతాపించు.(వడఁగొనుఅనికొందఱు.)

వడచు. దే. స. క్రి. రూ-వడుచు. 1: కారుచు-కార్చు-కాలుచు, ఒలుకు; 2. విడుచు: చూ, విసర్జించు; 3. నూనె లోనగువాని దించు.

వడజిక్కేలిక. ద్వ. వి. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు. [హరిత్తు. 1.

వడదెస. దే. వి. ఉత్తరపుదిక్కు, డాకడ: చూ,

వడదోలు. దే. వి. (వడము + తోలు) 1. వేఁటకాఁడు కప్పుకొనెడు నిడుపుతోలు: చూ, శకలము. 1 (బెరడు. 1.); 2. గవుండ్లవాని మొల నిడుపుతోలు: చూ, శకలము. 1. (బెరడు. 1.)

వడపప్పు. దే. వి. నానఁబెట్టిన పెసరపప్పు: చూ, సూపము. [కాశీ. 4, ఆ. 114.

వడపిందె. దే. వి. బ. ఊరవేసిన మామిడిపిందె.

వడమబ్రాహ్మణులు. అం: చూ, ద్రావిడులు. (బ్రాహ్మణులు.) (కృష్ణయజుర్వేదీయులును కౌండిన్యసూత్రముగలవారు. కౌషీతక సూత్రజ్ఞులను ఋగ్వేద సామవేదములు గలవారును గూడఁ గలరు.)

వడము. వై. వి. 1. దండ: చూ, భూషణము. 2--(3౭);2.=వట. మోకు: చూ, సూత్రము.1.

వడముడి. దే. వి: చూ, వృకోదరుఁడు.

వడలు. దే. అ. క్రి. వాడు: చూ, స్రుక్కు.14.

వడవ. సం. వి. ఆ. స్త్రీ.=బడవా. కుంటెనకత్తె: చూ, శంభళి.

వడవడ. దే. వి. వణఁకుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

వడవడఁకు. దే. వి. అధిక కంపము: చూ, లోలము. 1. [చూ, బొత్తిగా.

వడారము. దే. ద్రి. క్రి. విణ. మొదలంట:

వడి. వై. వి. 1.=వళి. పద్యయతి: చూ, యతి. 1; దే. వి. 2. వేగము: చూ, స్యదము; 3: చూ, శౌర్యము.1; 4. కాలము: చూ, సమయము.2;

-వా. 5. మెలి. "వెంటి వడిత్రిప్పు.": చూ, లంకియ. 3; 6. దారముపిరి: చూ, లంకియ. 3; 7. పురిబిగువు; 8. పురిబిగువునఁబడు చిక్కు.

=వడిఁగట్టు. దే. వి. 1: చూ, శోధనము. 1; స. క్రి. 2: చూ, వడఁబోయు. (సంధినివర్ణలోపము.)

=వడిఁబెట్టు. దే. స. క్రి. 1: చూ, వడఁబోయు. భో. 3, ఆ. 185; 2: చూ, శోధించు. 1. ఆము. 2, ఆ; వా. 3. పిరిత్రిప్పు; 4. వడకయందు వేగముకలిగించు.

వడికాఁడు. దే. విణ. 1: చూ, వేగిరకాఁడు; 2. శూరుఁడు: చూ, పాంపీరుఁడు.

వడిగలతనము. ద్వ. వి. వడితనము. కవిక. 1, ఆ: చూ, శౌర్యము. 1.

వడిగలవాఁడు. దే. విణ: చూ, వడికాఁడు. 1-2.

వడిగొను. దే. అ. క్రి. 1. మెలిపడు. "వడిగొన్న సరులతో" క్షేత్రియ: చూ, వెంటిగొను; 2. వేగముగలుగు. భార. ఆది. 6, ఆ; ప్రే. 3. వడిగొల్పు. శశాం. 2, ఆ. 65.

వడిచేట్టు. వా. వి. 1. అరాత్తుగవచ్చెడి ఆపద: చూ, విపత్తు; అ. క్రి. 2. గొప్పచిక్కు. "వడిచేట్టులోఁబడితి."; 3. వేగనుగాచేట్టుకొను." "అగ్నిజ్వాల సుడిగాలివలన వడిచేట్టెను."; 4. మెలిచేట్టు. "అన్నమయుగక పేగులఁవడిచేట్టెను.'; 5. పిరియెక్కు. "దారము పేనినకొలఁది వడియెక్కెను."; 6. పిరియెక్కునట్లు పేను.

వడితనము. వా. వి: చూ, వడిగలతనము.

వడిపెట్టు. దే. స. క్రి 1. మెలిపెట్టు. విక్రి. 8, ఆ: చూ, వడివేయు; 2. నులుము. హంస. 3, ఆ: చూ, సంహరించు.

వడియ: చూ, వంక్యము. [గట్టు. 2.

వడియఁగట్టు. దే. స. క్రి: చూ, రూ-వడిఁ

వడియఁబోఁత. దే. వి. వడియఁబోయుట.

వడియఁబోయు. దే. స. క్రి. బియ్యము కడిగి నీళ్లు వడియనుంచు: చూ, వడఁబోయు.

వడియము. వై. వి. =వటకః. రూ-వడుకము-వడెము. (సం).--వటకము. తద్వి.-౧. ఉట్ట వడియము; ౨. వట్టినడియము. (గుమ్మడి, బూడిదగుమ్మడి, నల్లేరు, పిండి, పేలాలు లోనగువానితో వడియములు పెట్టెదరు. నల్లేరువడియము ఆరోగ్యము. విరేచనకారి.)

వడియు దే. అ. క్రి. 1. కారు: చూ, స్రవించు; 2. ఇంకు: చూ, శోషించు; 3. బక్కటిల్లు: చూ, సొటసొటపోవు. [2-31.

వడివాఁడు. దే. విణ: చూ, వడికాఁడు. సాం.

వడివేయు. దే. స. క్రి. 1; నులుము, పిరిగొను, పెనపెట్టు- పెనవేయు, మెలిపెట్టు- మెలివెట్టు, మెలివేయు, లంకించు, లంకెవెట్టు, వడిపెట్టు. "మోసములు వడివేయుచున్నాఁడు."; 2: నులుము: చూ, సంహరించు.

వడిసీసము. అం: చూ, వృత్తము. 1. (సీసపద్యభేదము. అంతటను యతియే గాని ప్రాసము లేనిది.) [4-87.

వడుకము. వై. వి: చూ, వడియము. ఆం, పదా.

వడుకు. దే. స. క్రి. 1. కదురులోనగువానిత్రిప్పి దూదిని నూలుగానీడ్చు. "యజ్ఞోపవీతములు వడుకుచున్నాఁడు."; వా. 2. మోసముచేసి సొమ్ము సంగ్రహించు.

వడుకుడు. దే. వి. వడుకుట.

వడుగఁడు. వై. వి. =వటుకః. రూ-వడుగు: చూ, వటువు.

వడుగు. వై. వి. 1.—వై.— విజ్ఞా, ఆచా. కాం; 2: రూ-వడువు. (సం).—ఉపనయనము-ఉపనయము-ఉపనాయము; దే. వి. 3. రూ-వడువు. చంద్రా. 1, ఆ: చూ, విధము. 1. [దానార్హులు.

వడుగుచేయించినవాఁడు. అం: చూ, గయాపిండ

వడుగుచేసినవాఁడు. అం: చూ, పితలు.

వడుచే. దే. క్రి: చూ, రూ-వడచే. 1-2-3.
వడుపు. దే. వి. 1. వడియుంట. పాండు. 3, ఆ; వా. 2. నిగిడించిపోవుట. "పిల్లివడుపు".
వడువు. వై. వి.=వటుక: చూ, రూ-వడుగు. (బ్రహ్మచారికి.-పాండు. 4, ఆ. 174; విధమునకు.-భార. స్త్రీ. 1, ఆ.)
వడుసు. దే. వి. బట్టచేలువచేయుటలో వడుగు పేకలు సందిచ్చి వంకరగా తొలఁగుట.
వడుసుడి. దే. వి. (వడుసు+సుడి.) 1. రాజు ధనవంతుని బలాత్కారముచేసి పుచ్చుకొనెడు ధనము: దండుగ-దండుగు-దండువ-దండువు; 2. అధికారి యపరాధివలన పుచ్చుకొనెడు ధమునము: జీమానా-జోలుమానా-జోల్మానా, దండుగ-దండుగు-దిండువ-దండువు; 3. నష్టము: చూ, సేగి. 4 [కలదియగు.
వడుసుపోవు. దే. అ. క్రి. వస్త్రము వడుసు
వడె. దే. వి. రూ-వడియ: చూ, వంక్యము.
వడెము. వై. వి.=: చూ, రూ-వడియము.
వడ్డన. దే. వి. వడ్డించుట: రూ-వడ్డెన.
వడ్డి. వై. వి.=వృద్ధి: చూ, వృద్ధి. 4.
వడ్డించు. దే.స. క్రి: చూ, మార్చు.1. [స్వామి.
వడ్డికాసులవాఁడు. వా. వి. తిరుపతి వెంకటేశ్వర
వడ్డికివడ్డి. వా. వై. వి.=వృద్ధివృద్ధి. వడ్డికిఁగలిగిన వడ్డి, చక్రవృద్ధి: చూ, వృద్ధి. 4.
వడ్డిబ్రతుకు. ద్వ. వి: చూ, వృద్ధజీవిక.
వడ్డిమేపరి. ద్వ. వి. వడ్డిచే జీవించువాఁడు.
వడ్డీ. వై. వి.=వృద్ధి: చూ, రూ-వడ్డి.
వడ్డెన. దే. వి: చూ, రూ-వడ్డన. [ము.
వడ్రంగము. వై. వి. వడ్రంగికర్మ: చూ, వర్ధ
వడ్రంగి. వై. వి.=వర్ధకి. రూ-వడ్ల-వడ్లంగి, వడ్రవాఁడు-వడ్లవాఁడు, రథకారుఁడు: చూ, స్వర్ణకారుఁడు. [శతపత్రము. 1.
వడ్రంగిపిట్ట. వై. వి. రూ-వడ్లంగిపిట్ట: చూ,
వడ్రము. వై. వి: చూ, రూ-వడ్రంగము.
వడ్రవాఁడు. వై. వి: చూ, రూ-వడ్రంగి.
వడ్ల. వై. వి: చూ, వడ్లంగి. (వడ్లవాఁడు, వడ్లసి.)
వడ్లంగి. వై. వి.=వర్ధకి. 1: చూ, రూ-వడ్రంగి; అం. 2: చూ, శిల్పులు.
వడ్లంగిపిట్ట. వై. వి: చూ, రూ-వడ్రంగిపిట్ట:
వడ్లకంకణము. వై. వి. ఒకకొంగ: చూ, శకుంతి (బకము)
వడ్లచిలుక. వై. వి. చిలుకపిట్ట: చూ, పురుగు.
వడ్లత. ద్వ. వి: చూ, వడ్లది.
వడ్లది. ద్వ. వి.—వై.—
వడ్లబత్తుఁడు. వా. వి: చూ, వడ్రంగి.
వడ్లు. వై. వి. బ. (ఏ. వరి): చూ, ధాన్యము.
వణఁకు. దే. వి, అ. క్రి: చూ, రూ-వడఁకు. (కంపమునకు.- వీర. 4, ఆ.)
వణజి. అం. వణజియను కరణము; చూ, రూ-వణిక్కు. 2.
వణము. సం. వి. అ. న. 1. గవ్వ: చూ. వరాటకము. 1; 2. తోఁట: చూ, వనము. 2; 3. అడవి: చూ, విపినము; 4. బయలు వెడలుట, నిర్గమనము: చూ, వెడలఁబాటు.
వణిక్కు. సం. వి. జ్. స్త్రీ. 1: చూ, వర్తకము. 1; పుం. 2: చూ, కరణము. 14; 3. వర్తకుఁడు. రూ-వణిజుఁడు-వాణిజుఁడు: చూ, సార్థవాహుఁడు; 4.=వాసె. కోమటి: చూ, వైశ్యుఁడు. [వణిక్కు. 3.
వణిజుఁడు. సం. వి. జ్. పుం: చూ, రూ-
వణిజ్య. సం. వి. ఆ. స్త్రీ: చూ, వణిక్కు. 1.
వణితము. దే. వి: చూ, వంటియము.
వతంసము. సం. వి. అ. పుం. 1: చూ, సిగదండ; 2. పూఁగమ్మ: చూ, హవణిక. 2 (భూషణము. 2.) [పరిపాటి, వాలి.
వతను. వా. వి: వాడుక, మామూలు, రివాజో,
వత్త. దే. వి: చూ, వట్టు. 1. స్వా. 2, ఆ. 57; రసి. 4, ఆ. 115; విష్ణు. ఉ. 5, ఆ.
వత్తి. వై. వి. 1: చూ, వత్తె. అం, భా. ద్వి. 153; 2.=వర్తి. దీపముపర్తి: దశ, దీపవల్లి.

వటి, వఱ్ఱి. (తె).—వత్తియ-వత్తె. తద్వి.-౧. కొవ్వొత్తి-క్రొవ్వొత్తి; ౨. తిటి.

వత్తియ. వై. వి. 1: చూ, రూ-వత్తి. 1; 2: చూ, రూ-వత్తె. 1-2.

వత్తె. వై. వి. 1.—పై.—; 2: చూ, రూ-వత్తియ-చేరము, బద్దియ-బద్దె. (సం).—దళ, వఱ్ఱి.

వత్సఁడు. సం. విశే. బాలుఁడు: చూ, శిశువు.

వత్సకము. సం. వి. అ. పుం: అతిసారనుత్తు, కలింగము-కళింగము, కాహి, కుటచము-కుటజము-కూటజము, కైటజము, కోట్టారము, కౌటజము, క్రిముకము, క్షవకము, గిరిజము, గిరిమల్లిక, ప్రావృషేణ్యము, యవఫలము, వనతిక్తకము, శక్రవృక్షము.(తె.వ).-కొండమల్లె, కొడస- -కొడిస-కొడిసె*. తద్వి.— ౧: శ్వేతకుటజము. (తె).—పాలకొడిస*; ౨. కొడిసెకాయకు.— ఇంద్రయవము, కలింగకము-కళింగకము-కలింగము-కళింగము, కలింగి, భద్రయము. (తె. వ).—కొడిసెకాయ, కొడిసెపాల, కొడిసెపాలు; 3. కొడిసెపండుకు.—కొడిసెపండు. ("చూ, శక్రవృక్షము.")

వత్సతరము. సం. వి. అ. పుం. మోయుటకును దున్నుటకును పను పఱుపఁదగిన వయసుగల కోడె, దమ్యము: చూ, వృషభము. 1.

వత్సదంతము. సం. వి. అ. పుం. అమ్ము: చూ, హేతి. 4 (బాణము. 1.)

వత్సదూతము. అం: చూ, బాణాగ్రములు.

వత్సనాభము. సం. వి. అ. పుం. విష భేదము: చూ, విష.

వత్సనాభి. సం. వి. ఈ. స్త్రీ. 1.= వసనాభి. ఒక విషవస్తువు. పాండు. 5, ఆ. 240: చూ, విషము. 1; 2. మృగములకు వత్సనాభి వంటి దగుటచేత కుక్కకిడ్యఁబడిన పేరు. స్వా. 4, ఆ: చూ, సివఁగి.

వత్సము. సం. వి. అ. న. 1. ఱొమ్ము: చూ, వక్షము. 1; పుం. 2. ఏఁడాది: చూ, సంవత్సరము; 3. ఏఁడాదిలోపుదూడ: చూ, ధేనువు. 32. [శిశువు.

వత్సముఁడు. సం. వి. అ. పుం. బాలకుఁడు: చూ,

వత్సరము. సం. వి. అ. పుం. ఏఁడాది: చూ, సంవత్సరము. [రాజు: చూ, రాజు. 1.

వత్సరాజు. సం. వి. న్. పుం. ఉదయముఁడను

వత్సలము. సం. వి. అ. పుం. తృణాగ్ని: చూ, వహ్ని. 1.

వత్సలుఁడు. సం. విశే. వాత్సల్యముఁగలవాఁడు.

వత్సాదని. సం. వి. ఈ. స్త్రీ. 1. తిప్పతీఁగ*: చూ, సోమవల్లి; 2: ఉదబంధని, కూర్చపర్ణిక, గారుడి, చక్రాంగి, పాతాళగరుడ. (తె. వ).—దుస్సగి-దుస్సిర-దూయుతీఁగ-దూసర.*

వత్సుఁడు. సం. వి. అ. పుం: చూ, రూ-వత్సఁడు.

వదంతి. వా. సం. వి. ఇ. న. గాలిమాట, గుమాను, పుకారు, రూమరు: చూ, శబ్దము. 2.

వదడు. దే. వి. ధూళి. అం, వ. 3-51: చూ, రేణువు. 1.

వదనఖుర్జువు. సం. వి. ఉ. న: చూ, మొటిమ. 1.

వదనము. సం. వి. అ. న. 1. నోరు: ఆననము, ఆస్యము, చర్వణము, తుండము, ముఖము, లపనము, వక్త్రము. (తె. వ).— నోరు, మూతి, వా-వాయి. తద్వి.—౧. ముందటి పండ్లులేని నోరునకు.- (తె).— తొఱ్ఱి; ౨. వంకరనోరునకు.- (తె).—పొలునోరు; 3. నోటి పైభాగమునకు. (తె).— మూతి; 2. మొగము: ఆననము, ఆస్యము, కుహరము, తుండము, తుండి, చుక్రము, చ్యుపము, ముఖము, లపనము, వక్త్రము. (తె).—ముగము-మొగ-మొగము-మోము, మూతి, మొకము, వా-వాయి. తద్వి.—౧. కళాహీనపు మొగమునకు.- (తె).-చిప్పమూతి; ౨. గడ్డము మీసము లేని మొగమునకు.—

(తె)—పేడెమూతి; 3. కోపముగల మొగము నకు.— (తె).—ముసురుమూతి; ౪. నింద యందు మనుష్య ముఖమునకు.— (తె).— మొర-మొరను-మోర; ౫. పశ్వాదులదీర్ఘ ముఖమునకు.— (తె)— మొర- మొరను- మోర; ౬. పెడమొగమునకు.— పరాఙ్ముఖ ము-పరాఙ్ముఖత్వము, పరాచీనము, పరి వర్తనము-పరివర్తము- పరీవర్తము, విముఖ త్వము, వైముఖ్యము. (తె. ప).—అరగలి, అలకువ, కొదుకు-కొదుగు, జోడుఁగు-జోణుఁ గు, పెడము - పెడమొగము- పెడమోము, మోరతోపు, మాఱుమొగము; ౭. ముక్కు నకు.— (చూ, ముక్కు. 1.)

వదనిక. నై. వి.=వృక్షాదని. రూ—బదనిక-.బవ నిక*: చూ, వృక్షాదని.

వదన్యుఁడు. సం. విణ: చూ, రూ—వదాన్యుఁడు.

వదర. నై. విణ.=వద. పేలరి. లక్ష్మీ. 4, ఆ. 37; ఉ, హరి. 2, ఆ: చూ, వక్త. 1.

వదరు. దే. వి, 1. చేతిసార*: చూ, సార; 2. ఇందాపిప్పాయము; 3. ఆనపకాయ: చూ, సొరకాయ; 4: చూ, వదర; నై. అ. క్రి. 5. ఊరకమాటాడు: పేలు-పేలు, రజో వాఁగు; దే. అ. క్రి. 6: చూ, వదరు. 5. ఉ, హరి. 5, ఆ. 276. [హరి. 12.

వదరుఁగప్ప. ద్వి. వి. ఒకానొక కప్ప: చూ,

వదరుఁబోతు. ద్వి. విణ: చూ, వదర.

వదలు. దే వి. 1. రూ—వదులు. విసర్జనము: చూ, విమోచనము; అ. క్రి. 2. రూ—వదు లు. వీడు: చూ, సడలు; స. క్రి. 3. విడు చు: చూ, విసర్జించు.

వదలుట. దే. వి: చూ, వదలు. 1.

వదాన్యుఁడు. సం. విణ. రూ— వదన్యుఁడు. 1.మిక్కిలి యిచ్చు వాఁ డు: ఘనాఘనుఁ డు, దానశౌండుఁడు, బహుప్రదుఁడు, స్థూల లక్షుఁడు. తద్వి.—దాతకు.—ఉదాత్తుఁడు, ఉదారుఁడు, త్యాగి, దాత, దాయి, ధన దుఁడు. (తె. ప).—ఇచ్చువాఁడు, ఇడు వాఁడు, ఈగికాఁడు-ఈవికాఁడు, ఈవరి, చేగకాఁడు, చేగి, చేగలవాఁడు, తెగుదారి, విడుపరి. ("చూ, స్థూలలక్షుఁడు."); 2. మ నోజ్ఞముగా మాటలాడువాఁడు: చూ, వక్త. 1-౫. [సుడి. ౪.

వదాలము. సం. వి. అ. పుం. నీటిసుడి: చూ,

వదావదుఁడు. సం. విణ. రూ-వదుఁడు. మాట నేర్పరి: చూ, వక్త. 1.

వదావళి. ద్వ. వి. (వదర+అవళి) 1. ప్రలాప ము: చూ, శోకము; 2. వదరుఁబోతుతనము.

వది. దే. వి. ఏనుఁగు లోనగువానిఁబట్టుటకై త్రవ్వఁబడిముండ్లులోనగువానిచే కప్పఁబడిన పల్లము. రా, వి. 3, ఆ. 46.

వదిన. నై. వి.=వధూనీ. రూ-వదినియ-వదినె- వన్నె. (సం).-వధూని-వధూనిక. 1. అన్న భార్య: చూ, భార్య; 2. భార్యకు అక్క; 3. తనకంటె పెద్దదియగు మేనత్త మేన మామల కూఁతురు; వా. 4. మగని తోఁబు ట్టువు: చూ, అఁడుబిడ్డ. 2.

వదినియ. నై. వి.=—పై.—

వదినె. నై. వి.=—పై.—

వదియ. దే. వి: రూ-వద. బదనిక*: చూ, వృక్షాదని. (తృణతతివిశేషముఅనికొందఱు.)

వదుఁడు. సం. విణ: చూ, రూ-వదావదుఁడు.

వదులు. దే. విణ. 1. బిగుతుకానిది: లొడలొడ; వి. 2: చూ,రూ-వదలు. 1; అ. క్రి. 3.బిగువు తప్పు: చూ, సడలు. భార. ఆది.3, ఆ.

వదులుడి. దే. వి. (వదలు+లూటి) బీటిక: చూ, స్ఫోటము. 1. (సంధినివర్ణ వికారము.)

వదె. దే. వి: చూ, రూ-వదియ. *

వద్ద. దే.వి: చూ, రూ-ఒద్ద. [బస్తాంధ్ర,వర్తిక.*.

వద్ది. వా: వి. రూ-ఒద్ది. (సం.).—అజభృంగి,

వద్దు. వా. అవ్య: చూ, రూ-వలదు.

**వధదండము.** అం: చూ, వధము. 2.

**వధము.** సం. వి. అ. పుం. 1. చేంపుట: చూ, హింస. 1; అం. 2: చూ, దండత్రియము. (దండార్థాని కొట్టుట:చూ,త్రయము.= అర్థహరణము, పరిక్లేశము, వధదండముఅనునవి.)

**వధస్థానము.** సం. వి. అ. పుం. చేంపుడుగట్టు, ఆఘాతకము, ఆఘాతము: చూ, స్థానము 1.

**వధించే.** సం. స.క్రి. చేంపు:చూ, సంహరించే.

**వధుక.** సం. వి. ఆ. స్త్రీ. ఆండుది: చూ,స్త్రీ.

**వధువు.** సం. వి. ఊ. స్త్రీ. 1.—పై.—; 2.పెండ్లాము:చూ,భార్య;3:(తె).పెండ్లికూంతురు—పెళ్ళికూంతురు; 4. కోడలు: చూ, స్నుష; 5. గంట్లకచోరము*: చూ, పద్గ్రంథ; 6. పిక్క*: చూ, స్పృక్క; 7. క్రేంకణము*: చూ, సన్నదుద్రువు; 8.మామెన*. చూ, శారిబ.

**వధూటి.** సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, వనుక; 2: చూ, వధువు. 4; 3. కన్యక, పెండ్లికాని వడుచే: చూ, స్త్రీ. [వదిన. 1.

**వధూని.** సం. వి. ఈ. స్త్రీ.=వదినె: చూ,

**వధూనిక.** సం. వి. ఆ.స్త్రీ.—పై.— [పతులు.)

**వధూవరులు.** అం. పెండ్లిదంపతులు. (చూ, దం

**వధ్యుండు.** సం. విణ. చేంపందగినవాండు.

**వధ్రి.** సం. వి. ఈ. స్త్రీ; చూ, రూ—వర్ధ్రి.

**వనకాగపేల్లము.** సం. వి. అ. పుం. అడవికాంకర*: చూ, సుషవి. 1.

**వనకుక్కుటము.** సం. వి. అ. పుం. అడవికోడి: చూ, పుంజో. ౧. [చూ, రేంగు. 1—౧.

**వనకోలి.** సం. వి. ఈ. స్త్రీ. అడవిరేంగు*:

**వనక్షుద్రశింబి.** సం. వి. ఇ. పుం: అడవిచిక్కుడు*. తద్వి.—(చూ, చిక్కుడు; మొక్కచిక్కుడు. ఇందు తీంగ—మొక్క లోనగు జాతులుకలవు.)(చూ,చిక్కుడుకుటుంబము.)

**వనగుప్తము.** సం. వి. అ. పుం. చోఱ*: చూ, స్రివ. [వెన్నెల యనురీతి.

**వనచంద్రికా న్యాయము.** అం. అడవింగాచిన

**వనచరము.** సం. వి. అ. పుం. రూ—వనేచరము. అడవితిరుగుడు, కోంతి: చూ, వానరము.

**వనచూలిని.** సం. వి. ఈ. స్త్రీ. దాసన*: చూ, హయజీవనమారకము. [చూ, మేషము.1—౭.

**వనచ్ఛాగము.** సం. వి. అ. పుం. అడవిమేంక:

**వనజ.** సం. వి. ఆ. స్త్రీ. పిల్లపెసర*: చూ, స్తంబకరి (పెసర.) [చూ, నిమ్మ.

**వనజంబీరము.** సం. వి. అ. పుం. అడవినిమ్మ*:

**వనజబదరి.** సం. వి. ఈ. స్త్రీ: చూ,వనకోలి*.

**వనజము.** సం. వి. అ. న. 1. తామర: చూ, సహస్రపత్రము; పుం. 2. మృగమనెడి యేనుంగు: చూ, హస్తి; 3. తుంగముస్తె*: చూ, హరిత. (ముస్తకము. 1—2 )

**వనట.** దే. వి. 1: చూ, శోకము. భార. శాం. 3, ఆ; 2. పరిదేవనము. అం, భా. 1, ఆ. 16: చూ, వాచేగడము.

**వనతిక్తక.** సం. వి. ఆ. స్త్రీ: చూ, ఇద్ధకర్ణి*.

**వనతిక్తకము.** సం.వి.అ. పుం: చూ,పత్సకము*.

**వనతుసరి.** సం. వి. ఈ. స్త్రీ. అడవికంద, సర్పనాళము*: చూ, సూరణము.

**వనదీపము.** సం. వి. అ. పుం: చూ, సంపంగి*.

**వనదేవస్త్రీ.** సం. వి. ఈ. స్త్రీ. దేవస్త్రీలలో నొకతె: చూ, స్త్రీ.

**వనధి.** సం. వి. ఇ. పుం. కడలి:చూ,సముద్రము.

**వనపాలుండు.** సం. విణ: కక్షావేక్షకుండు. (తె. ప).—తోంటకాంపు, తోంటవాండు, తోంటీండు, మాలి. [పిప్పలి. 1.

**వనపిప్పలి.** సం. ఈ. స్త్రీ. అడవిపిప్పలి*:చూ,

**వనపు.** దే. వి: చూ, వనట. 2.

**వనప్రియము.** సం. వి. అ. పుం. 1. కోయిల: చూ, సాంకుడుపులుంగు; 2. చోఱ*: చూ, స్రివ. [సరస్సు. 1.

**వనబంధము.** సం. వి. అ. పుం. కోనేరు: చూ,

**వనమంజరి.** అం: చూ, వృత్తము. 1. ("న-జ-

జ-జ-జ-భ-రగణములు. 14 యతి. 21 ఛందస్సు.") [మక్షిక. ౧.

వనమక్షిక. సం. వి. ఆ. స్త్రీ. అడవియీఁగ: చూ, వనమయూరము. అం: చూ, వృత్తము. 1. ("భ-జ-స-న-గగములు. 9 యతి. 14 ఛందస్సు.")

వనమహిషము. సం. వి. అ. పుం. అడవిదున్న: చూ, సైరిభము (మహిషము.)

వనమాల. సం. వి. ఆ. స్త్రీ. ఆకులు పువ్వులు చేర్చి కట్టిన తోమాలె: (తె):-తోఁటమాలియ-తోఁటమాలె- తోమాలియ-తోమాలె: చూ, హవణిక. 2 (భూషణము. 2.)

వనమాలి. సం. వి. న్. పుం.1: చూ, విష్ణువు.1; అం. 2: చూ, జన్యతాళములు.

వనమాలిని.అం. (వారాహి): చూ, మాతృకలు.

వనము. సం. వి. అ. న. రూ-వణము. 1. అడవి: చూ, విపినము; 2. తోఁపు: ఉపవనము, ఆక్రీడము, ఆరామము, ఉద్యానము, ఉపవనము, కచ్ఛము, కాననము, కుటపము, గృహారామము, గోత్రము, తేపనము, నందనవనము, నందనము, నిష్కుటము, ప్రమదవనము-ప్రమదావనము, మలయము, వణము, వనిక, వాటము. (తె).—ఆటతోఁట, ఆరాము-ఆరియము—ఆరెము, ఎలదోఁట, తోఁట, తోఁపు, హాసుతోఁట. తద్వి.—౧. అంతఃపుర స్త్రీలతోఁటకు—ఉద్యానము, ప్రమదవనము-ప్రమదావనము. (తె).—ఆటతోఁట, హాసుతోఁట; ౨. కుబేరుని వనమునకు.— చైత్రరథము; 3. తమలపాకుల తోఁటకు - (తె) ఆకుతోఁట; ౪. దేవోద్యానమునకు.— మిశ్రకము, వైభ్రాజము, సిధ్రకారణము; ౫. పశ్చిమసముద్రపరుహోద్యానమునకు.—అరవిందము; ౬ పూఁదోఁటకు.-కచ్ఛము. (తె).— పూఁదోట-పూలతోఁట;౭. మంత్రులతోఁటకు.-ఉపవాటిక, వృక్షవాటిక; ౮. మనోజ్ఞవనమునకు.- కామారణ్యము;౯. వేశ్యాగృహారామమునకు.- ఉపవాటిక, వృక్షవాటిక; ౧౦. ఇంద్రోద్యానవనమునకు.-కందసారము, నందనవనము, నందనము; ౧౧. కూరలోనగువాని తోఁటకు.— (తె).- వాటము-వాటి;౧౨.అడవికి: (చూ, విపినము);("చూ,హాసుతోఁట.");3 నీరు: చూ, సలిలము;4: చూ, సెలయూట;5 వరదేశమునందలియునికి: చూ, స్థానము. 1;6.ఇల్లు: చూ, సదనము.1;7: చూ,సమూహము. భార. ఆది. 1, ఆ; 8. పువ్వు: చూ, సుమము; 9. ఎలుపు: చూ, వర్ణము. 6; 10. ప్రవాహము: చూ, వెల్లువ; స. 11 ఏడు: చూ, సప్తకము; అం. 12: చూ, సంతానములు; 13: చూ, తంత్రములు; 14: చూ, చేతనరత్నములు. [చూ, పెసర.

వనముద్గము. సం. వి. అ. పుం. అడవిపెసర*:

వనములు. అం: చూ, దివ్యవనములు.

వనమూతము. సం. వి. అ. పుం. మబ్బు: చూ, స్తనయిత్నువు (మేఘము. 1.)

వనయగస్తి. సం. వి. ఇ. పుం. అడవియగిసె*: చూ, శుకనాసము. 1.

వనయూథిక. సం. వి. ఆ స్త్రీ. అడవిమొల్ల*: చూ, హరిణి. 5.

వనరేరండము. సం. వి. అ. పుం. అడవియాముదపుఁజెట్టు: చూ, వ్యాడంబకము.

వనరు. దే. వి. 1: చూ, రూ—వనట. 2; 2. జలాధారము;అ.క్రి. 3: చూ, శోకించు. భాగ. స్త్రీ 1, ఆ; 4. దీనాలాపము. భార. సభా. 2, ఆ; పాండు. 4, ఆ. 159; 5: చూ, విలపించు. వసు. 3, ఆ. 76.

వనవాసము. సం. వి. అ. పుం. 1. అడవికాఁపురము; అం. 2: చూ, దేశములు. [శిగ్రువు.

వనశిగ్రువు. సం. వి. అ. న.అడవిమునగ*:చూ,

వనశృంగాటము. సం. వి. అ. పుం. పల్లేరు* చూ, స్వాదుకంటకము.

వనసూకరము. సం. వి. అ. పుం. అడవిపంది: చూ, సూకరము.

వనస్థ. సం. వి. ఆ. స్త్రీ. 1. కరక*: చూ, హరీతకి; 2. పుల్లబచ్చలి*: చూ, పీలమోచి (బచ్చలి. ౨); 3. రావి*: చూ, శ్యామలము. 2.

వనస్పతి. సం. వి. ఇ. పుం. 1. పూయక కాచెడుచెట్టు. (పూచి కాచెడుచెట్టు వానస్పత్యము.); 2. చెట్టు: చూ, వృక్షము; 3. మఱ్ఱి*: చూ, స్కంధజము; 4. పూయక కాచెడు పనస*: చూ, వేరుపనస (అని కొందఱు.)

వనస్పత్యాదిసర్గము. అం: చూ, సృష్టిసర్గములు.

వనాగ్నిమంథము. సం. వి. అ. పుం. అడవినెల్లి*: చూ, శ్రీపర్ణము. 1.

వనాటము. సం. వి. అ. పుం. వనమునందుతిరుగు జంతువు. భాగ. 8, స్కం.

వనాదానము. అం: చూ, అష్టవర్గము.

వనాయుజము. సం. వి. అ. పుం. రూ.-వానాయుజము. వనాయుదేశపుగుఱ్ఱము: చూ, హయము.

వనార్చకుఁడు. సం వి. అ. పుం. పూలదండలమ్మెడు వాఁడు: చూ, మాలకరి. [ఖండి.

వనాలిక. సం. వి. ఆ. స్త్రీ. నల్లేరు*: చూ, హస్తి

వని. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, వనము. 1; న్. పుం. 2: చూ, వానప్రస్థుఁడు.

వనిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, వనము. 1—2.

వనిత. సం. వి. ఆ. స్త్రీ.=వెలఁది — వెలఁదుక. 1. ఆఁడుది: చూ, స్త్రీ; 2. మిక్కిలియనురాగముగల యాఁడుది: చూ, స్త్రీ; 3. నల్లదింటెన*: చూ, విష్ణుక్రాంత; విఱ. 4. యాచింపఁబడినది; 5. సేవింపఁబడినది: చూ, సేవితము.

వనిష్ఠువు. సం. వి. ఉ. పుం. యజ్ఞపశువు యొక్క పెద్ద ప్రేగు.

వనీపకుఁడు. సం. విఱ. రూ.-వనీయకుఁడు. తనకు లేక యడిగెడువాఁడు: చూ, యాచకుఁడు.

వనీయకుఁడు. సం. విఱ. —పై.—

వనీరము. సం. వి. అ. పుం: చూ, వన పిప్పలి*.

వనుకము. సం. వి. అ. పుం. జిల్లేడు*: చూ, వికీరణము.

వనేచరము. సం. వి. అ. పుం: చూ, వనచరము.

వనోత్సాహము. సం. వి. అ. పుం. ఖడ్గమృగము: చూ, శరభము. 1. [చూ, బచ్చలి. ౧.

వనోపోదక. సం. వి. ఆ. స్త్రీ. అడవి బచ్చలి*:

వనౌకసము. సం. వి. స్. పుం. అడవినట్టు: చూ, వానరము. [చూ, శితసారము.

వనౌషధి. సం. వి. ఇ. స్త్రీ. మండూకపర్ణి*:

వన్నియ. వై. వి. రూ.-వన్నె.=వర్ణక. 1. కాంతి. భాను. 2, ఆ: చూ, వెలుతురు. 1; 2. రంగు: చూ, వర్ణము 6; 3.=వర్ణన. వంచె. కవిక. 1, ఆ: చూ, వన్నియ. 1; 4. తెలుపులోనగు రంగు; య. 1, ఆ: చూ, వన్నియ. 1; 5. బంగారు యొక్క మేలిమి, గీటురాతిమీఁది గీటు; 6. వర్ణపుపూఁత: చూ, సమాలంభము. 1; 7. ప్రత్యయము; 8. కైసేఁత: చూ, భూషణము. 2; 9: చూ, సౌందర్యము. శుక. 2, ఆ; 10. రంగుచీర: చూ, వస్త్రము; 11. ప్రసిద్ధి: చూ, సంభావన. 3; 12 రీతి: చూ, విధము. 1; 13: చూ, అంకవన్నియ; 14. వర్ణపుష్పము*: చూ, మొగలి.*.

వన్నియలపిట్ట. ద్వ. వి: చూ, వెన్నెలపులుఁగు.

వన్నె. వై వి.=వర్ణక: చూ, రూ-వన్నియ. (కైసేఁతకు.-జై. 3, ఆ. 34; బంగారు యొక్క మేలిమికి.-ఉ, హరి. 5, ఆ. 11; రంగుచీరకు.-విజ. 3, ఆ. 13; ప్రసిద్ధికి.-పాండు. 4, ఆ; రీతికి.—నీలా. 1, ఆ. 106; అంకవన్నియకు.-సా. 1, ఆ. 82.)

వన్నెకత్తియ. వై. విఱ. రూ- వన్నెకత్తె. 1. సౌందర్యవతి: చూ, స్త్రీ; 2. విలాసవతి: చూ, స్త్రీ.

వన్నెకత్తె. వై. విఱ.—పై.—

వన్నెకాఁడు. ద్వ. విఱ. 1: చూ, సౌందర్యవం

తుఁడు; 2. విలాసవంతుఁడు. ఉ, రా. 4, ఆ: చూ, విలాసి. 6.

వన్నెచీర. వై. వి: చూ, వన్నియ. 10.

వన్నెపులుఁగు. ద్వ. వి. జీవంజీవము: చూ, వెన్నెలపులుఁగు. [ధాన్యము.

వన్నెపూలు. వై. వి. బ. శాలిధాన్యము: చూ,

వన్నెలాఁడి. ద్వ. విణ: చూ, వన్నెకత్తియ. 1-2.

వన్నెలాఁడు. ద్వ. విణ: చూ, వన్నెకాఁడు. 1–2. (విలాసవంతునకు.—రుక్మి. 5, ఆ. 35).

వన్నెవాదురు. వై. వి: చూ, వృత్తపత్రము *.

వన్య. సం. వి. ఆ. స్త్రీ. 1. వనసమూహము. (వనము=అడవి, నీళ్లు); విణ. 2. అడవియందుఁ బుట్టినది. [దాప*: చూ, సదాప.

వన్యశతప్రసూన. సం. వి ఆ. స్త్రీ. పిన్నస

వన్యశింబి. సం. వి. ఈ. స్త్రీ. బ. అమ్మమల్లికయను వడ్లు: చూ, ధాన్యము.

వప. సం. వి. ఆ. స్త్రీ. 1. కడుపులో బొడ్డు క్రిందనుండెడి యుల్లిపొరవంటి క్రొవ్వు, మెదడు (అని కొందఱు.), వస; 2. జెజ్జెము: చూ, రంధ్రము. 1.

వపనము. సం. వి. అ. న. 1: ఆయుష్కర్మము, ఆవాపము, క్షవరము—క్షౌరము, క్షురకర్మ, పరివాపనము, భద్రాకరణము, ముండనము, వాపము. (తె).-కోఁగట—కోఁగుట—గోఁగుట, గొఱుగుట, మంగలిపని; 2. విత్తుట: చూ, వెద. 2.

వపువు. సం. వి. స్. వ. 1: చూ, శరీరము; 2. చేక్కనిరూపము. వర్ష్మము: చూ, సౌందర్యము; 3.=వంపు. మారణకర్మము: చూ, హింస. 1.

వప్త. సం. వి. ఋ. పుం. 1. తండ్రి: చూ, సవిత. 2; 2. మంగఁడు: చూ, సామి. 2; విణ. 2. విత్తెడువాఁడు: చూ, సేద్యకాఁడు.

వప్రక్రీడ. సం. వి. ఆ. స్త్రీ. ఏనుఁగులోనగు నవి దంతములు లోనగువానితో భూమిని కోరాడెడియాట: చూ, విలాసము. 1.

వప్రము. సం. వి. అ.న 1. సీసము: చూ, లోహము. 1–ఽ; పుం, న. 2: చయము. (తె).— అలంగము— అలఁగము, అలవరి, అడువరి—అడ్డువరి, కోటకొగడు— కోటకొఱడు; 3. కోట: చూ, ప్రాకారము; 4. వరిమడి: చూ, భూమి. 1; 5. తీర్థము: చూ, రోధస్సు; 6. కొండనెత్తము: చూ, హిమాలయము (పర్వతము. ౧3 )

వమథువు. సం వి. ఉ. పుం. 1. ఏనుఁగు తొండపు తుంపురు: చూ, హస్తి (శీకరము. 1.); 2. వమనము: చూ, వాంతి. 1.

వమనము. సం. వి. అ. న. 1: చూ, వాంతి. 1; 2. పీడనము: చూ, సమ్మర్దము. 1.

వమని. సం. వి. ఈ. స్త్రీ. ప్రత్తి*: చూ, సముద్రాంత. 3.

వమి. సం. వి. ఇ ఈ. స్త్రీ. 1: చూ, వాంతి. 1; ఇ. పుం. 2. నిప్పు: చూ, వహ్ని. 1.

వమ్మ. వై. వి. 1. నాశము. భార. ఉద్యో. 2, ఆ; భార. విరా. 3, ఆ: చూ, సంస్థ. 3; విణ. 2.=వ్యర్థము: చూ, వ్యర్థము.

వమ్మవోవు. ద్వ. అ. క్రి. 1: చూ, వ్యర్థమగు; 2. కనఁబడకపోవు: చూ, నురుగు. 1; 3. నష్టముగు. ఉ, హరి. 5, ఆ. 92: చూ, నురుగు. 1; 4. దాఁగుకొను: చూ, లాఁచు. 2.

వమ్రము. సం. వి. అ. పుం. వమ్రి-వమ్రిక. తెల్లపెట్టెడు నల్లచీమ: చూ, పిపీలిక.

వమ్రి. సం. వి. ఈ. స్త్రీ. —పై.—

వమ్రిక. సం. వి. ఆ. స్త్రీ. —పై.—

వయనము. సం. వి. అ. న. నేఁత: చూ, వ్యూతి.

వయసు. సం. వి. స్. న: చూ, రూ—వయస్సు. 1. 2.

వయసువాఁడు. మి. వి. పదియారేండ్లు మొదలు ముప్పది యేండ్లవఱకుఁగల వయసువాఁడు. (ఆం, భా. ద్వి. 118.): తరుణుఁడు-తలునుఁడు

యవీయసుఁడు, యువ, యౌవనుఁడు, వయస్థుఁడు, వరీయుఁడు. (తె).-పడుచువాఁడు.

-వయస్తంభనము. అం: చూ, కళలు.

వయస్థ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఉసిరిక*: చూ, శ్రీఫలి. 1; 2. కరక*: చూ, హరీతకి; 3: చూ, వాయసోలి*; 4. చిట్టేలకి*: చూ, సూక్ష్మైల (పత్రిల); 5. తిప్పతీఁగ*: చూ, సోమవల్లి; 6. బూరుగు*: చూ, శాల్మలి; 7. మత్స్యాక్షి. (తె)-సోమెదకూర*; 8. పొన్నగంటి*: చూ, శీతసారము; విశే. 9 జవరాలు: చూ, స్త్రీ.

వయస్థుఁడు. సం. విశే: చూ, వయసువాఁడు.

వయస్య. సం. వి. ఆ. స్త్రీ. 1. చెలికత్తె: చూ, స్త్రీ; 2. కోలపాల*: చూ, శృంగబేరి.

వయస్యుఁడు. సం. వి. అ. పుం. 1. చెలికాఁడు: చూ, స్నేహితుఁడు; 2. క్రొత్తచెలికాఁడు: చూ, స్నేహితుఁడు.

వయస్సు. సం. వి. స్. న: రూ—వయసు. ఆయువు-ఆయుస్సు, ఆయుష్యము, జీవితకాలము. (తె) -ఉగము, ఉసులు, మనన. తద్వి.— ౧. బాల్యదశకు.-గతి; ౨. పల్లుమొలచుటమొదలు మూఁడేండ్లవఱకు.—కైశోరము; 3. మూఁడు మొదలు ఎనిమిది యేండ్లవఱకు - కౌమారము, టకము; ౪. యౌవనమునకు.- తరుణిమ, తారుణ్యము, ప్రాయము, యౌవనము. (తె).-ఈడు, ఈడుప్రాయము, కొమరుఁడనము, కొమరుఁబ్రాయము, గోవ, జవ్వనము, తలిపి, నీరుప్రాయము, పడుచుతనము, పరువము, పర్వు, ప్రాయము; ౫. పూర్ణయౌవనమునకు.— (తె).నిండుజవ్వనము, నెలజవ్వనము (స్త్రీలకు చూ, యౌవనభేదములు.)

వయాళి. వై. వి.=వాహ్యాళి. రూ-వయ్యాళి. చూ, విహారము. 1. వసు. 3, ఆ. 112.

వయిచు. దే. స. క్రి. రూ-వైచు. 1. గిరాటువేయు: చూ, రూ-వైచు. 1; 2. విక్షేపించు: చూ, రూ-వైచు. 2; 3. పడవేయు: చూ, వైచు. 3. [కోమటిజాతి: చూ, వైశ్యుఁడు.

వయిజాతి. వై. వి. రూ-వైజాతి. ఒకానొక

వయిజాతితొండ. ద్వ. వి రూ-వైజాతితొండ. ఊసరవెల్లి. పంచ. వేం. 1, ఆ: చూ, సరటము.

వయినము. వై. వి. 1.=వ్యాఖ్యాన. రూ-వైనము. వివరణము: చూ, వ్యాఖ్యానము; 2. ఉపాయము: చూ, వెరవు. 1; 3. కారణము: చూ, హేతువు. 1; 4. క్రమము: చూ, విధము. 1.

వయిపు. వై. వి. రూ-వైపు. 1. ప్రక్క: చూ, పార్శ్వము. 2; 2. ఒడుపు: చూ, లక్ష్యము. 1; 3: చూ, వయినము. 2.

వయిపుకాఁడు. దే. విశే. రూ-వైపుకాఁడు. నేర్పరి: చూ, సమర్థుఁడు.

వయిమాలము. దే. విశే. రూ-వైమాలము. అధికము: చూ, హేరాళము.

వయిరవులు. దే. వి. రూ—వైరవులు-వైరాలు—వయిరాలు. కట్టెనిప్పు: చూ, వహ్ని. 1.

వయిరాలు. దే. వి. 1.-పై.—; వా. బ 2: చూ, వైరము, "వయిరాలు పెరుఁగుచున్నవి." [శ్యేనము. 1.

వయిల. దే. వి. రూ-వైల. ఒకజాతి డేగ: చూ,

వయిసిక. వై. వి. రూ-వైసిక. కపటము: చూ, వ్యాజము. 1.

వయిళము. దే. క్రి. విశే. రూ-వైళము-వైడము, వేగగ: చూ, స్వదము.

వయోవస్థ. అం.1: చూ, అవస్థలు; అం.2: చూ, వృద్ధులు, వయోవృద్ధులు.

వయ్యంది. దే. వి. కుంపటి: చూ, హసంతి.

వయ్యము. వై. విశే. నిష్ఫలము. భో. 4, ఆ. 272. (దే. అని శ. ర.): చూ, వ్యర్థము.

వయ్యాళి. వై. వి.=: చూ, రూ-వయాళి. ఉ, రా. 7, ఆ. 332. [3, ఆ: చూ, సస్యము.

వర. దే. వి. 1. ఒకరకముసస్యము. విష్ణు. పూ.

వరండకము. సం. వి. అ. పుం: చూ, వరండము. 1.

వరండము. సం. వి. అ. పుం. 1. నోరుడికెడు తెవ్రులు, (ముఖమునందలి) బొటిమ: చూ, స్థూలోచ్చయము. 2; 2. లోపలితిన్నె: చూ, వేదిక; 3. గడ్డికుప్ప: చూ, వామి (1); 4: చూ, సమూహము; 5. చేఁపలనుబట్టు గాలపుత్రాడు: చూ, సూత్రము. 1; 6. బట్ట: చూ, వస్త్రము; 7. యజ్ఞమున వేదికమధ్యము: చూ, వేదిక; 8. కట్టినవస్తువు.

వరంధకము. సం. వి. అ. పుం. 1. గాలి: చూ, వాయువు; 2. మంచు: చూ, హిమము.

వరంధకుఁడు. సం. వి. అ. పుం. యముఁడు: చూ, హరి. 5. [సుగ్రిక్కు. 3.

వరఁకు. దే. వి. చిక్కు. రా. బాల, కాం: చూ,

వరఁగలించు. దే. అ. క్రి. ప్రకాశించు: చూ, హావణిల్లు. [2. పల్లము: చూ, రంధ్రము. 1.

వరఁత. దే. వి. రూ-వ్రంత. 1. ఏఱు: చూ, నది; 2. పల్లము: చూ, రంధ్రము. 1.

వరకము. సం. వి. అ. పుం. 1.=వరగ-వరిగ. వరగ లను సస్యము: చూ, వరగలు; 2. వరక యను పక్షి: చూ, శకుంతి (పక్షి); 3. తాఁ బేటిచిప్ప, చిప్ప, బొరుసు: చూ, సంకు.1; 4. కంకణపుచీల, తిఱుగాణి; వా. వి. (1) కఠినశిక్ష: చూ, శిక్ష. 2; 2. నీటియందచ్చె టచ్చేట పడెడు గోతులభాగము: చూ, సుడి; 3. బాటలనడుమ అకాత్తుగాగలిగెడి గోతుల భాగము: చూ, సుడి.

వరకు. దే. వి. 1. రూ-వరను. బంగారులోనగు వాని తీఁకు: చూ, సరిగ. 2; అవ్య. 2. పర్యంతార్థము: చూ, రూ-వఱకు.

వరగ. వై. వి.=వరక. పెద్దారుగపైరు. విష్ణు. పు. 8, ఆ: చూ, రూ-వరకము.

వరగలు. వై. వి. బ. పెద్దారుగధాన్యము, రూ-వరిగలు: చూ, ధాన్యము.

వరగోఁగు. వా. వి: పెద్దవరగోఁగు. (సం).— బృహత్పీలువు; తద్విశేషములు.— ౧. చిన్న వరగోఁగునకు.- గోనుగు-గోరుగు-గోలుగు- పిన్నవరగోఁగు, ఫుండికూర, వరగోఁగు. (సం).—ఉష్ట్రాశము, కమేలవల్లభ, కలభవల్లభము, కలము, గుడఫలము, గుల్మవినాశనము, దాసి, పీలువు; ౨. కొండగోఁగునకు.- కొండగొనుగు- కొండగోఁగు- కొండగోను. (సం).- అక్షోటము, ఉమామృతము, కంటరాలము, కణేరము, కణేరువు, కనకపుష్పకము, కరేణువు, కరేష్టము, కర్ణికారము, కర్పరాలము, కాకము, కింకిరాతము, కీరిష్టువు, కుశేశయము, కోకము, కోషఫల, క్షీరి, క్షీరేక్షువు, గణేరువు, గుడాశ్రయము, గుహాశయము, పరివ్యాధము, పార్వతీయము, ఫలాశ్రయము, రాజాదనము. (ఉద్దాలకము=కొండగోఁగు పువ్వు.); 3. గోఁగుపకు.— ఊరగోఁగు, గోఁగు-గోను. (సం).— కందరాలము, కరేష్టము, కర్ణికారము, కర్పరాలము, కింకిరాతము, కోకము, తీక్ష్ణ, పీతఘోష, పీతపుష్పము, పీతభద్రము, మృదుద్రుమము, స్వాదుమజ్జాఫలము; ౪: ఎఱ్ఱగోఁగు. (సం).— రక్తపీలువు. ("చూ, స్వాదుమజ్జాఫలము.")

వరచందనము. సం. వి. అ. పుం. 1. అగరు: చూ, రాజార్హము; 2. మ్రానిపసుపు: చూ, హరిద్రువు; 3. దేవదారి*: చూ, సూక్ష్మదారువు.

వరజొ. వా. వి. చోలు: చూ, సీత. 2.

వరట. సం. వి. అ. స్త్రీ. 1. రూ-వారట. ఆఁడుహంస: చూ, హంస. 1; పుం, స్త్రీ. 2. రూ-వరటము. కడుఁదురిఁగ: చూ, సూ

త్రిక. ౧; దే. వి. (1) పెదరయిండినచెక్క: చూ, పిడక.

వరటము. సం. వి. అ. పుం. 1: చూ, రూ-వరట. 2; 2. హంసము. (శ. ర.)

వరణ. సం. వి. ఆ. స్త్రీ. కాశికి నుత్తరపుటెల్లయైన యొకయేఱు: చూ, నది.

వరణము సం. వి. అ. న. 1. వరించుట: చూ, వృతి.1;3. చుట్టుకొనుట: చూ, వేష్టనము. 1; 3. ఒంటె: చూ, లొట్టిపిట్ట; పుం. 4. ప్రాకారి: చూ, ప్రాకారము; 5. వంతెన: చూ, సేతువు. 1; 6. రూ-వరుణము. ఉలిమిరి*: చూ, శ్వేతపుష్పము; న. 7. కనుగ్రుడ్డు త్రిప్పుట: చూ, రూ-వలనము. 1; 8. సంక్రమము, చేలకట్ట: చూ, సేతువు.1; 9. గిండి: చూ, వారివాణము (పాత్రము. 6-౧౪); అం. 10: చూ, శస్త్రములు.

వరణసాలబ్రాహ్మణులు. అం: చూ, ఆంధ్రులు. 653 పుట (వీరు ఋగ్వేదులు, ఆశ్వలాయన సూత్రమువారు).

వరత్ర. సం. వి. ఆ. స్త్రీ. 1.=వాఱు తోలు చీలిక: కక్ష్య, వధ్రి, వధ్రి-వర్ధ్రి. (తె).- టంగు- తంగు, టంగువాఱు- తంగువాఱు, తట్టము, పొట్టపట్టెడ, వారు-వాఱు. తద్వి.- చెక్కుటకు.—(తె.)— చిప్పు, చెక్కు; 2. ఏనుఁగు నడిమితోలుమోకు: చూ, సూత్రము. 1. (హస్తి.)

వరద. సం. వి. ఆ. స్త్రీ. 1. పెండ్లికానిపడుచు: చూ,స్త్రీ; దే. వి. (1) రూ-వఱత-వఱితి-వఱద-వఱప-వఱ్ఱు: చూ, వెల్లువ.

వరదాభయము. అం: చూ, నృత్తహస్తములు.

వరదారువు. సం. వి. ఉ. పుం:చూ,శాకోటము*.

వరదుఁడు. సం. విణ. 1. కొడుకులకు నిండుభాగము నిచ్చెడువాఁడు: చూ, సమర్థకుఁడు.2; 2. మిగుల దయాళువు: చూ, సురతుఁడు; 3: చూ, సహనుఁడు.

వరను. దే. వి: చూ, రూ-వరఁకు. 1.

వరపట. దే. దశి: చూ, వెలపట.

వరపు. దే. వి. వానలేమి: చూ, రూ-వఱపు.

వరబడి. దే. వి. కఱవు: చూ, వఱపు.

వరము. సం. వి. అ. న. 1. కుంకుమపూవు:చూ, వహ్నిశిఖము. 1; 2. ఇంచుకప్రియమైనది: (అవ్య. అనికొందఱు); పుం. 3. కోరిక: చూ, వాంఛ; 4. వరించుట: చూ, వరణము. 1; 5: చూ, నిధులు; 6. చల్లగడ్డ *: చూ, శతమూలి; విణ. 7.రూ -వర్యము- వరేణ్యము. శ్రేష్ఠమైనది:చూ, శ్రైష్ఠ్యము.

వరయితా. సం. వి. ఋ. పుం. 1. తండ్రి:చూ, సవిత. 2; 2. మగఁడు: చూ, సామి. 2.

వరలు. వా. వి. 1: చూ, ధాన్యము; అ. క్రి. 2. ఒప్పు, ఒప్పిదమగు, రవణించు.

వరద. దే. వి. నీటికాలువ. పా. 2, అ: చూ, వాహసము. 2 (చూ, నది.) [వర్ణిని. 1.

వరవర్ణిని. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ—వర

వరవర్ణి. సం. వి. ఈ. స్త్రీ. కుష్ఠమనెడు గంధ్యము: చూ,సౌగంధ్యము (రాజార్హము.1.)

వరవర్ణిని. సం.వి. ఈ. స్త్రీ.1. ఈలువుటాలు: చూ, స్త్రీ; 2. పసుపు: చూ, వర్ణము. 6; 3. గోరోజనము: చూ, సౌగంధ్యము (రాజార్హము, రోచన. 1-33); 4: చూ, లక్క; 5. ప్రేంకడము*: చూ,సన్నకఁదుపు; 6. ఫలవృక్షము: చూ, వృక్షము.

వరవు. వై. వి. రూ- వరవుఁడు.= భరట. 1.దాసుఁడు:చూ,సేవకుఁడు; 2. దాసి. ద్వి° హారిశ్చ. 2, భా: చూ, బానిస.

వరవుఁడు. వై. వి.=భరట: చూ, వరవు. 1.

వరవుడము. వై. వి.= :చూ, వరవు. 1—2.

వరవృద్ధుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

వరహా. వై. వి.=వరాహము.రూ-వరా. వరహా ముద్రగల బంగారు నాణెము. యు. 1,అ.2.

28: చూ, లోహము. 1- గ-(౨). తద్వి.- పూలవరహాకు.- పూలవరహా- పూలవరా, పూలి. (కఱకువరహా=4 రూ; పూలవరహా= 3½ రూ.)

వరహావతారము. అం: చూ, అవతారములు. (పూర్వము హిరణ్యాక్షుఁడను రాజు గోవులను స్త్రీలను బ్రాహ్మణులను మునులను హింసించుచుండఁగా దేవతలందఱు నాక్రూరుని బాధకోర్వలేక దేవదేవునిఁ బ్రార్థింప శ్రీవిష్ణుమూర్తి పెద్దపందిరూపమును దాల్చి సమయముకనిపెట్టి హిరణ్యాక్షుని చంపెను. ఇదియే వరహావతారము.)

వరా. నై. వి.=వరాహః: చూ, రూ-వరహా.

వరాంగకము. సం. వి. అ న. 1: ఉత్కటము గంధవల్కలము, గుడత్వక్కు-గుడత్వచము, చోచము-చోదము, త్వక్పత్రము, త్వచము, త్వక్కు, పత్రము, భృంగము, రుచకము, వరాంగము, వల్కలము. (తె).-లవంగపుపట్ట *: (చూ, బెరడు); విణ. 2. శ్రేష్ఠమైన అంగములు గలది.

వరాంగన. సం. వి ఆ. స్త్రీ. 1: చూ, శ్రీతాళము*; 2. ఉత్తమస్త్రీ: చూ, స్త్రీ.

వరాంగము. సం.వి. అ.న. 1.తల: చూ శిరము; 2. ఆలుమగలగుఱి: చూ, భగము. 12; 3. గుద్ద: చూ, ముడ్డి; 4. మగగుఱి: చూ, శిశ్నము; 5: చూ, వరాంగకము. 1.*; 6: చూ, హస్తి.

వరాంగి. సం. వి. ఈ. స్త్రీ. పసుపు: చూ, వర్ణము. 6.

వరాకము. సం. వి. అ. న. పెద్దకత్తి: చూ, హేతి. 4 (రిష్టి. 2.)

వరాకుఁడు. సం. విణ. పేరులేనివాఁడు.

వరాటకము. సం. వి. అ. పుం. 1: రూ-వరాటిక-వరాటము, పణము, శ్వేత, కపర్దము. (తె) గవ్వ:(చూ, సంకు. 1.); 2. రూ-వరాటిక. తామరదుద్దు: చూ, సహస్రపత్రము; 3. మోకు: చూ, సూత్రము. 1.

వరాటము. సం. వి. అ. పుం: చూ, వరాటకము. 1; అం. 2: చూ, దేశములు.

వరాటి. సం. వి. ఇ. పుం. 1. ముతకబట్ట: చూ, వస్త్రము; అం. 2: చూ, రాగాంగములు. (ఉపాంగము), (అలగము. 9.), (చూ, స్వరము. 2.) [1-2-3.

వరాటిక. సం. వి. ఆ. పుం: చూ, వరాటకము,

వరాట్యుపాంగములు. అం: చూ, అంగము. 9.

వరాడి. అం: చూ, భిన్నపంచమజభాషలు.

వరాడె బ్రాహ్మణులు. అం: చూ, కపూరిరెయి బ్రాహ్మణులు.

వరాననుఁడు. సం. విణ. శ్రేష్ఠమైన ముఖము గలవాఁడు: చూ, ఉత్తమాంగుఁడు.

వరాపర సం. వి. ఆ. స్త్రీ. తీఁగెచిత్తికూర *: చూ, వృక్షము (భండీరము. 2.)

వరారోహ. సం. వి. ఆ. స్త్రీ. 1.ఉత్తమస్త్రీ. చూ, స్త్రీ; 2. పెద్దపిఱుఁదులుగల ఆఁడుది: చూ, స్త్రీ; 3. ఉపగతియందాసక్తిగల యాఁడుది: చూ, స్త్రీ; 4. ఆఁడుది: చూ, స్త్రీ,

వరారోహి. సం. వి. ఈ. స్త్రీ. కొబ్బరి*: చూ, స్కంధఫలము.

వరారోహుఁడు. సం. వి. అ. పుం. 1. మావటివాఁడు: చూ, హస్త్యారోహుఁడు; 2. గుఱ్ఱపురౌతు: చూ, సాది. 1.

వరాశి. సం. వి. ఇ. పుం.1. రూ-వరాసి: చూ, వరాటి.1; 2. శ్రేష్ఠమైనకత్తి: చూ, హేతి. 4. (రిష్టి. 2.) [ద*: చూ, శ్వేతపాకి.

వరాశ్రియము. సం. వి. అ. పుం. పూలగురివెం

వరాసవ. సం. వి. ఆ. స్త్రీ. గురివెంద*: చూ, శ్వేతపాకి.

వరాసి. సం. వి. ఇ. పుం: చూ, వరాశి. 1-2.

వరాహకర్ణి. అం: చూ, రూ-వారాహకర్ణి.

వరాహఘాతకము. అం: చూ, వ్యాకరణబంధములు. [తోఁక: చూ, వాలము. 1.
వరాహపుచ్ఛము. సం. వి. అ. పుం, న. పంది
వరాహపుటము. అం. అరగజమువెడల్పు లోఁతు పొడవుగల గుంటనుదీసి యౌషధమును మూఁకుడులోఁ బెట్టి విధిప్రకారముపుటమువేయుట: చూ, పుట(త)ములు.
వరాహము. సం. వి. అ. పుం. 1. పంది: చూ, సూకరము; 2 _వరాహో-వరా: చూ, వరహా; 3. ముస్తె*: చూ, హరిత (ముస్తకము 1); 4. కొండ: చూ, పర్వతము; 5. కోఁతి: చూ, వానరము; అం. 6: చూ, వృత్తము. 1. ("మ,న, న, న, న, న, న, స,గగములు.10-16 యతులు. 26 ఛందస్సు."); 7: చూ, వరహావతారము; 8: చూ, ఆసనములు.
వరాహకర్ణి. సం. వి. ఈ. స్త్రీ. పెన్నేరు*: చూ, వారాహకర్ణి.
వరాహి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఆఁడు ఊరఁబిచ్చుక: చూ, శకుంతి (పిచ్చుక. 1.); 2. ఆఁడుపంది: చూ, సూకరము.
వరాహుఁడు. సం. వి.అ. పుం: చూ, విష్ణువు. 1.
వరాశకము. సం.వి. అ. పుం. 1. కలివి*: చూ, సామ్ల పుష్పఫల; న. 2. లవంగపు చెట్టు.*: చూ, శ్రీ సంజ్ఞము (లవంగము.)
వరాలి(శి). సం. వి. ఇ. పుం.1. చెందమామ: చూ, హిమాంశువు; అం. 2: చూ, వరాటి;3: చూ, స్త్రీ రాగములు.
వరి. సం. వి. ఈ. స్త్రీ. 1. పిల్ల పీఁచెర*: చూ, శతావరి; వై. వి. (1).=బలి. వస్ను: చూ, పిస్తు. 1; బ. (2) శాలిధాన్యము: చూ, ధాన్యము; (3) శాలియను సస్యము. రపి.1. ఆ. 48 (నిలువునగల వరి): చూ, సస్యము; వా. (4) వన, వనమీఁదనున్న భాగము; (5) రాసి. వడ్లగింజెలసమూహము; (6) మండె, ఎగురఁబోయని భాగము; (7) పేలుగాసి, ఎగురఁబోసిన వడ్లగింజెల సమూహము: చూ, ధాన్యము. [చూ, వాంఛించు.
వరించు. సం. స. క్రి. కోరు. రూ-వరియించు:
వరక. దే. వి. ఒకపిట్ట: చూ, పక్షి.
వరిగ. వై. వి.=వరక: చూ, రూ-వరగ.
వరిగలు. వై. వి. బ.=వరక: చూ, రూ-వరగలు.
వరిగుండము. వై. వి. నీటిమొక్క. (నీటిపెల్లి అని కొందఱు).
వరిపొట్ట. వా. వి: చూ, పొటకఱ.
వరిబీజము. దే. వి: చూ, వట్టివాఁపు.
వరిమడి. వా. వి: చూ, భూమి. 1_ర౧.
వరిముల్లు వా. వి. శూకము: చూ, సితాగ్రము.
వరియ. వా. వి. ముల్లుకోల. అం, పదా. 5-5: చూ, పిల్లి.
వరియించు. వా. స. క్రి: చూ, రూ-వరించు.
వరివసితుఁడు. సం. విశ. రూ-వరివస్యితుఁడు_వరివస్సితుఁడు: చూ, సేవితుఁడు.
వరివస్య. సం. వి. ఆ. స్త్రీ: చూ, సేవ. 1.
వరివస్యితుఁడు. సం. విశ: చూ, రూ-వరిసితుఁడు.
వరివస్సితుఁడు. సం. విశ. —వై.—
వరిష్ఠము. సం. వి. అ. న. 1. మిరియము: చూ, శ్యామము. 2; 2. రాగి: చూ, లోహము. 1; 3. కురువేరు*: చూ, హ్రీబేరము; పుం.4: చూ, తీతువు; విశ. 5. మిక్కిలి యురువైనది. అర్ఘ్యము: చూ, శ్రైష్ఠ్యము; 6. మిక్కిలి వరమైనది; 7. ఎగయునది.
వరిష్ఠుఁడు. సం. విశ. 1. మిక్కిలి గొప్పవాఁడైన వాఁడు: చూ, హేమాహేమీలు; 2.మిక్కిలి శ్రేష్ఠుఁడు: చూ, శ్రేష్ఠుఁడు. [రము. 1.
వరిష్ణువు. సం. విశ. (ఉ). కదలనిది: చూ, స్థావ
వరీయస్సు. అం: చూ, యోగములు.(వరీయాన్.)
వరీయుఁడు. సం. విశ. (న్. ఈ. న్). 1: చూ, శ్రేష్ఠుఁడు; 2. మిక్కిలిశ్రేష్ఠుఁడు: చూ,

శ్రేష్ఠుఁడు; 3. మిక్కిలి ప్రియపువాఁడు: చూ, వయసువాఁడు.

వరుఁడు. సం. వి. అ. పుం. 1: (తె).- పెండ్లికొడుకు- పెల్లికొడుకు; 2. మగఁడు: చూ, సామి. 2; 3. ఱేఁడు: చూ, స్వామి. 1; విశే. 4: చూ, శ్రేష్ఠుఁడు.

వరుగు. దే. వి. 1. ఎండవేసిన ఉసిరిక వంగ దోస కాసర బుడుము ఉప్పులోనగునవి: వట్టు,వత్త.తద్వి.- పులియఁబెట్టినవరుగునకు.- పులివరుగు; 2. ఒకానొక గ్రద్ద. ఆము. 6, ఆ: చూ, హరివాహనుఁడు.

వరుగుఁజేఁప. దే. వి. కగవాడు: చూ, మత్స్యము.1. ౨౪. (ఉప్పుఁజేఁప అని కొందఱు.)

వరుజో. దే. వి. మడిగనిమ:చూ, సేతువు. 1.

వరుటము. సం. వి. అ. పుం. 1. లోమెడ:చూ, శిరము.1.2.తలుపుగడియ:చూ,విష్కంభము.2.

వరుణపాశకము. సం.వి.అ.పుం. తంగునాగము: చూ, సొరంగి (మత్స్యము. 1-౫.)

వరుణపాశము.అం: చూ, అస్త్రములు.

వరుణము. సం. వి. అ పుం. 1. రూ-వరణము· ఉలిమిరి*: చూ, శ్వేతపుష్పము; 2: చూ, విరజాజి*; 3. నీరు: చూ, సలిలము; 4.దినముయొక్క పదునాలవ భాగము: చూ,వాసరము (దినభాగములు);5.వరుణపర్వతము: చూ, హిమాలయము (పర్వతము.); అం. 6: చూ, మేఘములు

వరుణశిఖ. అం: చూ,శిఖలు.

వరుణసుత. సం. వి. అ. స్త్రీ. యమునిభార్య: చూ, స్వాతి. 1 (భార్య. 1.)

వరుణసూరణ. సం.వి. అ. స్త్రీ పుల్లబచ్చేలి*: చూ, పీలుమోచి (బచ్చేలి.). (వరుణసూరణము అనికొందఱు.)

వరుణాత్మజ. సం.వి.అ.స్త్రీ. కల్లు:చూ,సుర.2.

వరుణాత్మజుఁడు. సం. వి. అ. ఇంద్రునిసారథి: చూ, సారథి.

వరుణుఁడు. సం. వి. అ. పుం. 1: అంబుభూషణుఁడు, అప్పతి, అభిలుఁడు, ఉడుపుఁడు, ఉద్దాముఁడు, కార్దమి. కార్దముఁడు, కాలీషుఁడు, కుండలి, కేశి, కేశుఁడు, జంబుకుఁడు, జలేంద్రుఁడు, జలేశుఁడు, దుందుభి, పాశి, పాశ్చాత్యుఁడు, ప్రచేతసుఁడు- ప్రాచేతసుఁడు- ప్రచేతుఁడు, మేఘనాథుఁడు, యాదఃపతి, యాదసాంపతి,యాదోనాథుఁడు, లోకమాత, వ. (తె).- ఏటిబోటి మగల యెకిమీఁడు, కడలిఱేఁడు, జేడిసామి, తాల్రుదాలుపు, నీటిఱేఁడు- నీళ్లఱేఁడు, పడమటిదొర, పడమటివంకఱేఁడు, మేటినీరుమోలిమొయిదాలుపులసామి, మేనుతాలుపులసామి, మొయిలుఱేఁడు, ముసలిగుఱ్ఱపురౌతు,వల్లెతాలుపు- వల్లెతాల్పు, వల్లెతాల్రుడు గలాఁడు, వాననెచ్చెలి; అం. 2: చూ, దిగధిపతులు; 3: చూ, ఆదిత్యులు; 4: చూ, వసువులు.

వరుమానము. వా. వి: చూ, వచ్చుబడి.

వరుసడి. దే. వి: చూ, విధము. 1. ఆం, భా. ద్వి. 174. [వఱువాత.

వరువాత. వై. ద్రి.=: చూ, రూ-వఱువాత-

వరుస. దే. వి. 1. పఙ్క్తి: చూ, శ్రేణి 1; 2.పరంపర: చూ,వెల్లి.4; 3:చూ, విధము.1. జై. 7, ఆ. 142; 4. పాలు. పంచ. నా. 1, ఆ: చూ, వంతు. 5; 5. బంధుత్వక్రమము. ఉ, రా. 4, ఆ.216; 6. సామ్యము. రాఘ. 1, ఆ: చూ, సమానము. 2; 7. క్రమము. భార. అశ్వ. 1, ఆ: చూ, వరుస.3.

వరుసమొగ్గరము. అం. దండవ్యూహము: చూ, వ్యూహము.

వరూధము. సం. వి. అ. న. 1. కవచము: చూ, వారవారణము; 2. ఇల్లు: చూ, సదనము.1; పుం. 3. చక్రరంధ్రములఁ జొప్పించెడు

2268

నెమ్మలు; 4. రథముమీఁది పులితోలులో నగువాని కప్పు.

వరూధిని. సం. వి. ఈ. స్త్రీ. 1. దండు: చూ, సేన. 1; 2. మనుచరిత్రమునందు దహరించిన వరూధిని యను దేవతాస్త్రీ: చూ, స్త్రీ; 3. పితృదేవతలలోకము: చూ, లోకములు. ౧౧.

వరేణ్యము. సం. విశే. ముఖ్యము: చూ, శ్రేష్ఠము.

వరేణ్యుఁడు. సం. విశే. ముఖ్యుఁడు: చూ, శ్రేష్ఠుఁడు.

వరోత్షమాణి. సం. వి. న్. వ. ముండమోయుటకు గుఱుతు: చూ, లక్షణము. 1.

వరోలము. సం. వి. అ. పుం: చూ, వరట. 2.

వర్గము. సం. వి. అ. పుం. 1. అధ్యాయము: చూ, సర్గము. 1. (సంపుటము. 3.); 2. తెగ, వర్గువు, సజాతీయ సమూహము: చూ, సమూహము; (తద్వి.— అరిషడ్వర్గములకు.— చూ, చూ, అరివర్గములు.)

వర్గములు. అం. 1: చూ, షోడశవర్గు; 2: క్షయము, స్థానము, వృద్ధి (తగ్గు, నిల్కడ, పెరుఁగుట)

వర్గయుక్కులు. అం: "ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ, ధ, ఫ, భ." లు [మార్పు.

వర్గావర్గి. వా. సం. వి. రెండు వస్తువులయొక్క—

వర్గించు. సం. స. క్రి. వర్గుచేయు.

వర్గు. సం. వి. ఉ. పుం. 1. పేరువరుసగా వ్రాసినలెక్క: రూ-వర్గువు; 2. క్షేత్రములపరిమితిలోనగువానికిఁగట్టెడులెక్క: రూ-వర్గువు, వర్గుమూలము; 3. కొన్నిరకముల జంత్రీలు: రూ-వర్గువు.

వర్గువు. సం. వి. ఉ. పుం.—పై.—; 4: చూ, వర్గము. 2. ఆం, భా. ద్వి. 100.

వర్గోత్తమాంశము. అం. రాశిచక్రనవాంశచక్రములయందు నొక్క గృహంబున నేగ్రహంబుండునో నాగ్రహము వర్గోత్తమాంశయనఁబడును.

వర్చటి. సం. వి. ఈ. స్త్రీ. 1. వ్రీహిధాన్యము: చూ, స్తంబకరి (ధాన్యము); 2. వణ్యస్త్రీ: చూ, స్త్రీ. [చూ, విష్ఠ.

వర్చస్కము. సం. వి. అ. పుం, న. మలము:

వర్చస్సు. సం. వి. స్. న. 1. కాంతి: చూ, వెలుతురు. 1; 2. మంట: చూ, వహ్ని. 1; 3. రూపము: చూ, సౌందర్యము; 4: చూ, వర్చస్కము; పుం. 5. చంద్రునికొడుకు: చూ, సూనుఁడు.

వర్జనము. సం. వి. అ. న. 1. విడుపు: చూ, విమోచనము; 2. ఈవి: చూ, స్పర్శము. 3; 3. చంపుట: చూ, హింస. 1.

వర్జనీయము. సం. విశే. వర్జింపఁదగినది: చూ, హీనము. 3. [ర్జించు.

వర్జించు. సం. స. క్రి. (పరివర్జించు): చూ, విస

వర్జితము. సం. విశే. వర్జింపఁబడినది: చూ, హీనము. 3.

వర్జితములు. అం: పరాన్నము, పరశయ్య, పరవస్త్రము, పరదార. (4).

వర్జు. వా. వి: పాయ్యము, యాతనము, యాతపము: చూ, మానము. 1.

వర్జ్యము. సం. వి. అ. న. 1. విడువఁదగిన దోషయుక్తకాలము; విశే. 2. విడువఁదగినది: చూ, హీనము. 3.

వర్ణకము. సం. వి. అ. పుం, న. 1. చందనము: చూ, వాసన. 1; 2. చందనము లోనగువాని పూఁత: చూ, సమాలంభము. 1: పుం. 3. తెలుపులోనగువన్నె: చూ, వర్ణము. 6; 4. (ఆంధ్రవ్యాకరణమునందు) ప్రత్యయము: చూ, వర్ణకములు; పుం. 5. తిల*: చూ, శ్రీమాన్ (నువ్వులు.)

వర్ణకములు. అం. విశేష్యములకు విభక్తులనుఁ గ్రియకుఁ బురుషలనుఁ దెల్పునవి ప్రత్యయములు. వర్ణకములనిఁ బేరు. ఉదా.- "డు, ము, వు, దు, ది, రు" మొ.

వర్ణకారిక. సం. వి. అ. స్త్రీ: చూ, రంగవల్లి.

వర్ణకుఁడు. సం. వి. అ. పుం. బట్టువాఁడు: చూ, వంది.

వర్ణ చతుష్కము. అం: స్థాయీవర్ణము, ఆరోహివర్ణము, అవరోహివర్ణము, సంచారివర్ణము(4)

వర్ణ చతుష్టయము. అం: (చూ, మనుష్యవర్ణములు) బ్రాహ్మ, క్షత్రియ (రాచే), వైశ్య, శూద్రులు (4). (శూద్ర=కృష్ణము.)

వర్ణచిత్రాది. సం. వి. ఇ. పుం. ఏనుఁగుమీఁది చిత్రకంబళి: చూ, సాశూకము (రల్లకము.౨.)

వర్ణతాళము. అం: చూ, జన్యతాళములు.

వర్ణదము. సం. వి. అ. న. మలయ పర్వతమునందుఁబుట్టిన పీత చందనము: చూ, వాసన. 1.

వర్ణనము. సం. వి. అ. పుం: చూ, స్తోత్రము.

వర్ణ పుష్పము. సం. వి. అ. పుం. వన్నె*: చూ, మొగలి.

వర్ణభిన్నము. అం: చూ, జన్యతాళములు.

వర్ణపుష్పి. సం. వి. ఈ. స్త్రీ: చూ వర్ణపుష్పము*.

వర్ణమట్టిక. అం: చూ, జన్యతాళములు.

వర్ణమాల. సం. వి. ఆ. స్త్రీ. అచ్చులు హల్లులు వీసి క్రమము: చూ, మాతృక. 4.

వర్ణమాల నభ్యాసము చేసినవారు. అం: చూ, ఉపదేశకులు.

వర్ణము. సం. వి. అ. పుం, న. 1: అ, అక్షరము. (తె).- అక్కరము, వ్రాయి. తద్వి.- ౧. రవర్ణమునకు.— రేఫము. (తె).— వలపలగిలుక; ౨. (చూ, తలకట్టు. 5.); ౩. ముక్కుతో పలుకఁబడు అక్షరమునకు.- అనునాసికము, జిహ్వోష్ఠి; ౪. ప్రకృతి ప్రత్యయాదులతోఁ జెడెడి యక్షరము.— అనుబంధము; ౫. అకారము, అత్తు; ౬. లఘ్వక్షరము.- అగురువు; ౭. ప్రాణాక్షరము. (తె).— అచ్చులు. (ఇత్యాది.); 2. బంగారు: చూ, లోహము. 1; 3. రూపము: చూ, సౌందర్యము; 4. చందనాదులపూఁత: చూ, సమాలంభము. 1. తద్వి.-వస్త్రమునకువేయు రంగునకు.-(తె) అద్దకము; 5. భేదము; చూ, వేఱుపాటు; పుం. 6.= వన్నియ—వన్నె. (సం). ఛాయ, రంగము, రాగము, రూపము. (తె).- చాయ, జిగి, డాల్—డాలు, బచ్చెన, రంగు, వన్నియ- వన్నె. తద్విశేషములు.— ౧. వర్ణములు.— హరితము (ఆకుపచ్చెన), రక్తము (ఎఱుపు), శుక్లము (తెలుపు), కృష్ణము (నలుపు), పీతము (పసుపు); ౨. అయిగురంగులకు.-(తె) పంచేవన్నియ- పంచవన్నె; 3. ఆకుపచ్చెనకు.— పలాశము— పాలాశము, హరితము-హరిత్తు. (తె).—ఆకుపచ్చె-ఆకుపచ్చెన, పసిమి, మదుపు; (విశే.) (౧). పలాశము- పాలాశము, హారిణి, హరితము—హరిత్తు. (తె).-ఆకుపచ్చె-ఆకుపచ్చెన; ౪. ఎఱుపునకు.-అరుణము, అరుణిమ, కోకనదచ్ఛవి, కౌపీనము, గౌరము, తామ్రము, ధాతువు, రక్తము, రక్తిమ-రక్తిమము, రోహితము- లోహితము, లౌహిత్యము, వనము, శోణము, శోణిమ- శోణిమము. (తె).— ఎఱుపు-ఎఱ్ఱ- ఎఱ్ఱన, కావి, కెంజాయ. కెంపు, గవరన, జాజే, జాదు, జేగుఱు- జేవుఱు, జొత్తు, తొగరు-తొవరు, తోఁపు, బొమ్మంచే; (౧). ఎఱ్ఱనిది.-(విశే.) కషాయము, కోకనదచ్ఛవి, గౌరము, తామ్రము, రక్తము, రాగి, రోహితము- లోహితము, శోణము. (తె).-ఎఱ-ఎఱ్ఱ-ఎఱ్ఱన, కెంపు, జేగుఱు- జేవుఱు, తొగరు- తొవరు, బొమ్మంచే, లాలు, పడి; (౨). (తె).-ఊదా, ఊదారంగు; (3). తెలుపుమించిన యెఱుపునకు.— అరుణము, అవ్యక్తరాగము, ఉపసర్గము, పాటలము. (తె).-ఇంచుకయెఱుపు, పయ్య— పయ్యో, పల్ల, పస్సె, పాల, పాలవన్నె, లేఁత యెఱుపు. (విశే.) పాటలము. (తె).-పయ్య—

-చుర్యో;(౪) నలుపు మించేఁగలసిన ఎఱుపు.- కృష్ణలోహితము, ధూమలము, ధూమ్రము; (విశే.)-కృష్ణలోహితము, ధూమలము, ధూమ్రము; (౫). పసుపుమీఁఱిన యెఱుపునకు.- అరుణము, కడారము, కద్రువు, కపిలము, కపిశము, కబిలము, కవిల, కాంచనీయ, గౌరము, పింగము, పింగళము, పిశంగము, (తె).-గోరచేఁతము-గోరజేనము- గోరజేము- గోరజేము, పల్ల, పల్లకమ్మ, పసిమి, పస్సె, మాదవళము-మాదళము-మాదావళము- మాదావళి;(విశే.)అరుణము, కడారము, కద్రువు, కపిలము, కపిశము, పింగము- పింగళము, పిశంగము; (౬). మిక్కిలి యెఱుపు.- మంజిష్ఠ.(తె).- పెంకి; (౭)(విశే.)-కాషాయము- కాషాయి;(౮)(విశే).-కౌసుంభము-కౌసుంభి. (తె). —చెందిరిక- చెందిరిక; ౯. (తె).—చెంగావి; (౧౦)లత్తుకచే ఎఱ్ఱనైనది.- పల్లవితము. (వి) పల్లవము; (౧౧).-(తె)నీరుకావి-నీర్కావి; (౧౨). (తె).- జోఫరా- జోబరా;(౧౩).(తె).-తోఁపు;(౧౪).(తె).- చేందురకావి- చేందురుకావి- చేంద్రికావి;

౫. తెలుపునకు.-అమలినము, అర్జునము, అవదాతము, ఉజ్జ్వలము, క, గౌరము, ధవళిము-ధవళిమ-ధవళిమము, పాండరము-పాండురము, పాండిమ-పాండిమము-పాండువు, రూపము, వర్ణము, వర్ణిక, వలక్షము-వళక్షము, విశదము, శుక్లము, శుచి, శుద్ధము, శుభ్రము, శ్యేనము, శ్వేతము, సితము, స్వచ్ఛము, హరిణము. (తె.ప).-తెల్లన, తెల్లి- తెలివి, తెలుపు, తెల్లఁదనము, పలుక- పలుకన- పల్కన, వెలరు-వెలి, వెలిక, వెలువెల్ల, వెల్లన, వెల్లి, సఫేదు. (౧) తెల్లనిది. (విశే).— అర్జునము, అచ్ఛము, అవదాతము, కర్కము, ఖరువు, ధవళము, పాండురము, పాండువు, రజతము, వలక్షము-వళక్షము, గౌరము, శుక్లము, శుచి, శుద్ధము, శుభ్రము, హరిణము.(తె).-అచ్చెము తెల— తెల్ల— తెల్లన— తెలి— తెలుపు, బొల్లి, వలిపము-వల్పము-వెలిపము, వెలి-వెల్ల; (౨). నలుపుయొక్క వగాఁగల తెలుపు:— వి. కల్మషము;(విశే).కల్మాషము; (౩)ఎఱుపుయొక్క వగాఁగల తెలుపు.—కషాయము; (౪) పసుపుమించిన తెలుపు.—(తె) (వి.) పుల-పుల్ల; (తె). (విశే) పుల్ల; (౫) తెలుపులోనగువన్నె.—వర్ణకము, వర్ణిక; (౬) పసుపుతోఁగూడిన తెలుపు.-హరిణము;(౭) (వి.) ఈషత్పాండువు, ధూసరము. (తె). బూడిదరంగు, మసర.(విశే). ధూసరము. (తె) — మసర;

౬. నలుపునకు.-అసితము, కల్మషము-కల్మాషము, కార్ష్ణ్యము, కాలము, కాలిక, కృష్ణము, ధ్యామము, నీలము, నీలిమ-నీలిమము, నైల్యము, మేచకము, శ్యామము, శ్యామలము, శ్యామిక. (తె).-కందు, కప్పు, కఱ-కఱియ-కఱ్ఱ, కఱి-కఱ్ఱి, కసీసము, కసుఁగందు, కారియ-కాఱియ-కారు, కావిరి, కుమ్మర, చామ, చామనచాయ, చామనము, నల-నల్ల-నల్లన, నల్లఁదనము, నలుపు, మకిల, మయిల-మైల, మసి, మాఁగుడు, మాయి. (౧)నల్లనిది.— అసితము, కల్మషము- కల్మాషము, కాలము, కృష్ణము, ఘ, నీలి, మలినము, మేచకము, రామ, శితి, శ్యామము, శ్యామలము. (తె).—కఱి-కఱియ, కసీసము, నలుపు, నల్ల; (౨) ఎఱుపుయొక్క వగాఁగల నలుపు.— జోనళము- జొన్నాళము. (విశే).—జోనళము-జొన్నాళము;(౩)మిక్కిలి నల్లనిది.—(తె). నురమాయి; (౪) ఇంచుక నలుపునకు.—(తె). మసక- మసకన;

౭. పసుపునకు.— అవదాతము, ఉమ, క, కంబరము, కటంకటేరి, కల్లము, కాంచనము, కాంచని, కాదరి, కావేరి, కృమిఘ్న, క్షుణన, క్షుప, ఖలజ, గౌరము, గౌరి, ఘర్షణి, తమ

ష్విని, త్రియామ, నిశ, నిశాఖ్య (హ్వ), పింజ, పీత—పీతము, వరాంగి, బాల, రజని, వరవర్ణిని, హారిద్రి, హారిద్రాభము, హారిద్రము, హేమరాగిణి.(తె).—అడఁది-అలఁది-అళఁది-హళది-అలిది-అళిది-హళిది, చిక్కసము, పచ్చ, పచ్చఁదనము, పచ్చన, పస, పసపు-పసుపు, పసపుంజాయ, పసరు, పసరుచాయ, పసిమి-పసిమిడి, పసిరిక. (౧) పసుపువర్ణముఁ గలది.—అవదాతము, గౌరము, పీతము, బభ్రువు, హరి, హారిద్రాభము, హారిద్రము.( తె).–తోక్మ్రము, పసపు-పసుపు, పసిరిక.(ఇందుఁగొన్ని పసుపునకును పసుపురంగునకును గూడఁ జెల్లును.); (౨) కాముకప్రియము, గంధహారిద్రాభము.(తె). కస్తురిపసుపు; (౩) ఎఱుపుమించిన పసుపు వన్నెకు.—పింజరము, మాంజిష్ఠము. (తె).–పసఱు, పసిమి. (౪) ఎఱుపుమించినపసుపు వన్నెకలది.—పింజరము, మాంజిష్ఠము. (తె).—పసను; (౫) కాచిపూచికొను పసుపునకు.—(తె).– ఓలగందము, చిఱుబంతి పసుపు, పసపు-పసుపు, పూఁతపసుపు, బండారు; (౬) (తె).—కూరపసుపు; (౭) తెలుపుమించిన పచ్చనిది.—పాండరము-పాండురము-పాండువు; (౮) బంగారువర్ణము గలది.—వి. వర్ణక.(విణ).హరి; (౯)ఇంమేక పసుపురంగునకు—కులాహము; (౧౦) పీతవర్ణమైనది.—ఆపీతము; (౧౧) పులిరంగునకు.–(తె). చోఱ—చోటిక—చోటిక; (౧౨) గోరోచనపువన్నెకు.—పసిమి; (౧౩) మిక్కిలి పచ్చనకు.—(తె) పచ్చపచ్చన-పచ్చపచ్చన; ౮.చిత్రవర్ణమునకు.—ఏతము, కంబరము, కర్బురము, కల్మాషము, కిమ్మీరము—కిర్మీరము, చిత్రము, పరుషము, విచిత్రము, శబలము. (తె).—కంబరము, కత్తెరి, కప్పగము, బవంతి; (౧) చిత్రవర్ణము కలది.—ఏతము, కర్బురము, కలుషము, కల్మాషము, కిమ్మీరము- కిర్మీరము, చిత్రము, విచిత్రము, శబలము. (౨) వస్త్రమునందలి చిత్రవర్ణము. (తె).-పప్పళి; ౯. చెడ్డవర్ణముకలది.—దుర్వర్ణము, ౧౦. వర్ణలేశమునకు.—(తె)- నిగ్గు; ౧౧. కోఁతివన్నెకు.— శ్యావము; (౧) కోఁతివన్నెకలది.—శ్యావము; ౧౨. వర్ణాధిక్యమునకు.— (తె).– కవురు–కౌరు; ౧౩: (చూ, రంగులు) (మిగతవానికి "చూ, హారితము. 1."); బ. 7: చూ, వర్ణచతుష్టయము; 8: చూ, స్తుతి; 9. యశము: చూ, సమాఖ్య. 1; 10. గుణము: చూ, స్వభావము; 11. ఏనుఁగుమీఁదఁబఱచెడు కంబళము: చూ, రల్లకము; 12. మూఁత: చూ, స్థగనము; 13. కాంతి: చూ, వెలుతురు. 1; 14. సంగీతమందలి రాగము (గీత): చూ, స్వరము. 2; 15. కులము: చూ, సంతతి. 1; అం. 16: చూ, వర్ణములు. 3; 17: చూ, అష్టాదశపదార్థములు; స. 18. నాలుగు: చూ, మూఁడునొకటి.

వర్ణములు. అం. 1: చూ, వర్ణము, 6–౧; 2: చూ, వర్ణచతుష్టయము; 3: వర్ణము, అనువర్ణము, చిత్రవర్ణము (3.); 4: చూ, వర్ణము. 14.

వర్ణయతి. అం: చూ, జన్యతాళములు.

వర్ణలేఖ. సం. వి. ఆ. స్త్రీ: లేఖిని.

వర్ణలోపము. వా. వి. (ఉదా.– భోజనమ్=బోజనము. ఇటజకారమునకులోపము. తామరసమ్=తామర. సకారమునకులోపము. కాళహస్తి=కాళాస్తి. ఉజ్జయిని=ఉజ్జేని. జయ=జే-జే. ఇత్యాది.) [వర్ణము. 6–౭.

వర్ణవతి. సం. వి. ఈ. స్త్రీ. పసుపు: చూ,

వర్ణవాస్తుకము. సం. వి. అ. పుం. కొయ్యతోఁట

కూర*: చూ, శాకిని. 2 (మూరిపము. 3.)
వర్ణవిభాగము. అం: చూ, కవర్గము.
వర్ణవుఁడు. సం. విణ. వంటవాఁడు: చూ, సూప కారుఁడు. [కత్తుః=చేంక ఇత్యాది.)
వర్ణవ్యత్యయము. హ. వి.(ఉదా.-శుచిః=చిచ్చు,
వర్ణాగమము. వా. వి. (ఉదా.-రథః= అరదము, ఇచట 'అ' యాగమము. దేవః-దేవర. ఇట 'ర' యాగమము ఇత్యాది.)
వర్ణాటము. సం. వి. అ. పుం. 1. సంగీతము: చూ, స్వరము. 2; 2. ఆఁడుఁదాని బ్రతుకు: చూ, స్థితి. 5.
వర్ణాటుఁడు. సం. వి. అ. పుం. 1. గాయకుఁడు: చూ, నీకారి; 2. చిత్రకరుఁడు: చూ, శిల్పు లు (ముచ్చి, రంగాజీవుఁడు.); 3 ఆఁడుదా నివలన బ్రదుకువాఁడు.
వర్ణి. సం. వి. న్. పుం. 1. బ్రహ్మచారి: చూ, వటువు; 2: చూ, వర్ణాటుఁడు. 2; 3: చూ, వ్రాఁతకాఁడు; 4. దండకాషాయ కమండల జడలు ధరించి బ్రదికెడు వాఁడు: చూ, సన్న్యాసి; 5. మూర్ఖుఁడు: చూ, స్తబ్ధుఁడు; 6. రమ్యము: చూ, సౌందర్యము; ఈ. స్త్రీ. 7. కరిదులు: చూ, సురాష్ట్రజము, స్తంబకరి (ధాన్యము. ౨౭. ౩౦.)
వర్ణించే. సఅ. స. క్రి. పొగడు: చూ, స్తుతించే.
వర్ణిక. సం. వి. అ. స్త్రీ.= వన్నియ- వన్నె. 1. తెలఁపులోనగువన్నె. రూ-వర్ణకము: చూ, వర్ణము-6-౫-(౫); 2. బంగారువన్నె: చూ, వర్ణము. 6-౭-(ర). [పాలము. 3.
వర్ణికర్ణిక. సం. వి. అ. స్త్రీ. మద్ది*: చూ,
వర్ణితము.సం.విణ.స్తుతింపఁబడినది: చూ,స్తుతము.
వర్ణిలింగి. సం. వి. న్. పుం. తాఁటదమ్ముఁడు: చూ, సన్న్యాసి. [సూనుఁడు. 1.
వర్ణుఁడు. సం. వి. అ. పుం. కొమారుఁడు: చూ,
వర్తకము. సం. వి.అ.పుం. 1. (వి, పు. 7, అ.): కలాయనము, వణిక్కు-వణిజ్య, వాణిజ్యము, వ్యవహారము, వ్యాపారము, సార్థవాహము. (తె).-బెహారము-బేహారము- బేహారము- బేరము-బేవరము. తద్వి.-౧. చిల్లర బేరము నకు.-(తె)-మాఱుబేరము; ౨. (తె).-అడి సాటా, తలుగు బేరము. ("చూ, సార్థవా హము."); 2. మీనవల్లంకి; చూ, వర్తిక. 1; 3. గుఱ్ఱపుగొరిసె: చూ, వింఖము; 4. ఒకా నొకలోహము: చూ, లోహము. 1-౧౬.
వర్తకుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, సార్థ వాహుఁడు. 1; 2. ప్రవర్తకుఁడు. (తె).- నడపువాఁడు.
వర్తనము. సం. వి. అ. న. 1. ప్రవర్తనము, నడ వడి: చూ, సమయము. 2; 2. జీవనము: చూ, వృత్తి. 2; 3.=వట్రము. కుఱుచే: చూ, హ్రస్వము. 1.
వర్తని. సం. వి. ఈ. స్త్రీ. 1. రూ-వర్త్మని- వర్త్మము. త్రోవ: చూ, మార్గము. 1; 2.కాలిజాడ: చూ,సూచన. 1; 3. కదురుబిళ్ల: (చూ, తర్కు-వు);4.కను ఱెప్ప: చూ, ఱెప్ప.
వర్తనుఁడు. సం. విణ. 1. పొట్టివాఁడు: చూ, వామనుఁడు. 2; 2. వర్తించువాఁడు: వర్తి.
వర్తమానకాలము. అం. 1. (నడచేతటి): చూ, కాలత్రియము; 2. కర్తృర్థంబుపై నుండు ధాతువు వర్తమానకాల రూపంబుచేరి వర్త మానకాలంబగు.ఉదా.-వండుచున్నానుమొ.
వర్తమానము. సం. వి. అ. పుం. 1. వృత్తాం తము: చూ, సమాచారము. 2; విణ. 2. జరు గుచున్నది వర్తమానకాలము. (దీనికి ధాతువు చివర(చున్న)యుండును.); వా. 3: చూ,విద్య మానము; అం. 4: చూ, క్రియాకాలములు.
వర్తమానార్థకము. అం. (లట్టు) జరుగుచున్న కాలమును తెలుపునది.
వర్తరూకము. సం. వి. అ. పుం. 1. వర్తనీ నది: చూ, హ్రోదిని (నది); 2. కాకిగూఁడు: చూ, సదనము. 1; 3.నీటియూట పొఱురంధ్రము:

చూ, వాహసము. 2.

వర్తి. సం. వి. ఇ. స్త్రీ. 1.=వత్తి. దీపపు వత్తి: అన్వాసనము, దశ, వర్తిక. (తె).- చేమురు వత్తి, తిరి, వత్తి. తద్వి.-౧. వర్తిధూపము, (తె).-ఊఁదువత్తి, సాంబ్రాణివత్తి; ౨.పెద్దయూఁదువత్తికి. (తె).-వాసన కొడుపు. ౩.మయినపువత్తి-మైనపువత్తి;2.దీపమునకు: చూ, స్నేహాశము; 3: చూ, గాత్రానులేపని; 4. అత్తరుబిళ్ల: చూ, వాసన. 1; (పూసెడు వాగర అని కొందఱు.); 5. కంటికాటుక: చూ, చోఁదు. 3;6. మందుచేయుట; 7. వరుస: చూ, శ్రేణి. 1; 8. బట్ట మొదటిబద్దె: చూ, నత్తె. 2; 9. రణములకువేయు కారపు వత్తి; 10. జోబు: చూ, లేఖ. 3; విశే. (న్. ఈ. న్) 11: చూ, వర్తనుఁడు. 2.

వర్తించు. సం. అ. క్రి: రూ-వర్తిల్లు, నటించు, ప్రవర్తించు-ప్రవర్తిల్లు, ప్రవర్ధిల్లు, ప్రయోగించు. (తె).-ఆడు, ఉండు, కలుగు-కల్గు-కలువు, క్రాలు, చాఁగు, జరగు-జరుగు, తవణిల్లు, నడచు-నడుచు,పచరించు-పచారించు-పసరించు,పరఁగు,పరిఢవిల్లు, పొరలు,ప్రబ్బు, మను, మాడు, వట్రిలు-వట్రిల్లు, వఱలు, సాగు.తద్వి.-౧.స.క్రి -అనుష్ఠించు,ఆచరించు (తె).—నడపు-నడుపు; ౨. కపటముగా ప్రవర్తించుటకు. నటించు.(తె). -అనిపించు, టక్కు_చేయు; 3. జాగరూకతతో వర్తించుటకు.- మెలఁగు, మెలయు.

వర్తిక. సం. వి. ఆ. స్త్రీ. 1: గాంజికాయము, మీనవల్లిక, రూ—వర్తకము_వర్తికము, వలనక్రమము. (తె).—మీనవల్లంకి, మీనుల్లంకి, మీలదొంగ, మీలముచ్చు, వీలవల్లంకి, వెలిచియ—వెలిచె—వెల్చె; 2: చూ, వద్ది*; పుం. 3: చూ, వర్తి. 1. [వర్తిక. 1.

వర్తికము. సం. వి. అ. పుం. 1: చూ, రూ—

వర్తితము. అం: చూ, కరణములు.

వర్తిధూపము. సం. వి. అ. పుం. ఊఁదువత్తి: చూ, వర్తి. 1-౧.

వర్తిల్లు. సం. అ. క్రి: చూ, వర్తించు.

వర్తిష్ణువు.సం. విశే. (ఉ) కాలమెఱిఁగి వర్తించువాఁడు: రూ-వర్తనుఁడు. (తె).—ఉండువాఁడు.

వర్తులము. సం. విశే.= వట్రి_వట్రిన- వట్రువ. గుండ్రిన: చూ, వృత్తము. 5.

వర్తులాభరణము. సం. వి. అ. న: చూ, బవిర. వసు.5,ఆ: చూ, భూషణము. 2—౮—(౨౨.)

వర్త్మము. సం. వి. న్. న. 1. దారి: చూ, మార్గము. 1; 2. కనురెప్ప: చూ, రెప్ప.

వర్త్మ్రఁడు. సం. వి. న్. న. 1. తెరువరి: చూ, వాటచారి. [హంజిక.

వర్ధకము. సం. వి. అ. పుం. చిఱుతేఁకు*: చూ,

వర్ధకి.సం. వి.ఇ.పుం.=వడ్ల_వడ్లంగి: చూ,వడ్రంగి.

వర్ధతే. అం: చూ, భావవికారములు.

వర్ధనము. సం. వి. అ. న. 1: చూ, వృద్ధి. 1; 2. నఱకుడు: విదరము. (తె).- వ్రక్క_లింత, వ్రచ్చుట: చూ, హతి;విశే. 3. పెరుఁగునది: చూ, వర్ధి; అం. 4: చూ, జన్యతాళములు.

వర్ధని. సం. వి. ఇ. న. 1. రూ—వార్ధని. గరిగె పిడత: వారిధాన్య; ఈ. స్త్రీ. 2. చీఁపురు కట్ట: చూ, సమ్మార్జని. [పాత్రము. 6-౮౬.

వర్ధమానకము. సం. వి. అ. పుం. మూఁకుడు: చూ,

వర్ధమానము. సం. వి. అ. పుం. 1. —పై.—; 2. ఆముదపుఁజెట్టు: చూ, వ్యాడంబకము; 3. దక్షిణపువైపుతప్ప మిగతమూఁడువైపుల నడవవాకిళ్లుగలయిల్లు: చూ, సదనము. 1; 4. నగ: చూ, హావణిక. 2(భూషణము. 2.); 5. అభినయసంయుత హస్తవిశేషము: చూ, వ్యంజకము. 1; అం. 6: చూ, సంయుత హస్తములు; 7: చూ, ఏకవింశతిస్థానకములు.

వర్ధమానుఁడు. సం. వి. అ. పుం: చూ, విష్ణువు. 1.

వర్ధి. సం. విణ. వృద్ధిఁబొందునది: రూ-వర్ధి-వార్ధి, వర్ధనము.

వర్ధించు. సం. క్రి. పెంచు-పెనుచు: చూ, సంవర్ధించు. భార. అర. 1, అ: నిదిగ్ధము, పాలితము.

వర్ధితము. సం. విణ. 1. పెంచఁబడినది. (గుణకారము అనికొందఱు): చూ, హెచ్చవేఁత; 2. నఱకఁబడినది: చూ, విచ్ఛిన్నము. 3; 3. కప్పఁబడినది: చూ, స్థగితము; 4. నిండినది: చూ, సంపూర్ణము.

వర్ధిల్లు. సం. అ. క్రి: పూరించు, పరివర్ధిల్లు. (తె).—అడరు, అడరుదెంచు, ఈడుమాఱు, ఈడేఱు, ఎచ్చరిలు- ఎచ్చిర్లు- ఎచ్చుఱు, ఎదుగు, ఏచు, ఏరుపడు-ఏర్పడు, ఒదలు-పొదలు, కెరలువోడుచు, కొనలిడు, కొనలిడు, కొనలొత్తు, కొనసాగు, కోలుకొను-కోల్కొను, తలయెత్తు, తీఁగసాగు, తొంగలించు, నిక్కు, నెగడు-నెవడు, పిక్కటిలు-పిక్కటిల్లు, పురడించు-పురణించు- పురాయించు, పెంపగు, పెనుపడు, పెరుఁగు-పెర్గు, పెరువు-పెర్వు, పొంపిరివోవు, పొటకరించు, పొడుగు, పొదలాడు, పొదలుకొను, ప్రబలు, ప్రబ్బు, మించు, మీఱు, ముదురు, మూరిఁబోవు, రకొక్కను-రెకొక్కను, రహించు, రూపగు, రేకెత్తు, ఱంపిలు-ఱంపిల్లు, వీడు, సరగు, హెచ్చరించు-హెచ్చిరిలు-హెచ్చిరిల్లు-హెచ్చిలు-హెచ్చిల్లు. తద్వి.—మిక్కిలి వర్ధిల్లుటకు.—(తె).— పెచ్చుపెరుగు. ("చూ, హెచ్చిరిలు.")

వర్ధిష్ణుత. అం: చూ, నక్షత్రములు.

వర్ధిష్ణువు. సం. విణ. (ఉ). వృద్ధిఁబొందువాఁడు.

వర్ధ్రి. సం. వి. ఈ. స్త్రీ. 1. రూ-వధ్రి: చూ, వరత్రి; విణ. 2: చూ, వర్ధి.

వర్మము. సం. వి. న్. న. రూ-వర్మ్మవు. కవచము: చూ, వారవాణము.

వర్మితుఁడు. సం. విణ. కవచముతొడిగినవాఁడు: (తె).—కత్తళీఁడు-బొందడీఁడు-బొందలీఁడు.

వర్మ్మవు. సం. వి. ఉ. న: చూ, రూ-వర్మము.

వర్యా. సం. వి. ఆ. స్త్రీ. 1 పతింవర, స్వయంవర: చూ, స్త్రీ; విణ. 2. ముఖ్యురాలు: చూ, స్త్రీ.

వర్యము. సం. విణ. ముఖ్యము: చూ, శ్రేష్ఠము.

వర్యుఁడు. సం. విణ: చూ, వరేణ్యుఁడు.

వర్ష. సం. వి. ఆ. స్త్రీ. బ: చూ, వానతఱి.

వర్షకేతువు. సం. వి. ఉ. పుం. ఎఱ్ఱగలిజేరు, యోగ్య, విటాలిక.*: చూ, శోగఘ్ని.

వర్షణము. సం. వి. అ. పుం. 1: చూ, వడగల్లు: 2: రూ—వర్షము. 2.

వర్షధరుఁడు. సం. విణ. (రూ-వర్షధర్షుఁడు—వర్షవరుఁడు—ధర్షవుఁడు-ధర్షుఁడు) షండుఁడు: చూ, హెగ్గడి. 2.

వర్షధర్షుఁడు. సం. విణ. —పై.—

వర్షపర్వతములు. అం. 1: చూ, పర్వతము. ౨౫; 2: హిమాచలము, హేమకూటము, నిషధము, గంధమాదనము, నీలము, శ్వేతము, శృంగి, మాల్యవంతము. (8).

వర్షపాకి. సం. వి. న్. పుం. 1. నల్లమామిడి*: చూ, సహకారము (మామిడి. ౨); 2. మారేడు*: చూ, శ్రీ ఫలము.

వర్షబిందున్యాయము. అం. ఒకానొక న్యాయము.

వర్షము. సం. వి. అ. న. 1. పేడితనము: చూ, షండత్వము; పుం. న. 2: చూ, వాన. 1; 3: చూ, సంవత్సరము; 4. జంబూద్వీపము (మంచుమల మొదలు సేతు పర్యంత దేశము): చూ, ద్వీపములు. (శ్వేత ద్వీపము. 2; లంక. 1.); 5. మబ్బు: చూ, మేఘము. 1; స. 6: ఖండము, నవకము. (తె).—తొమ్మిది, ముమ్మాఁడు— ముమ్మాడు,

ము త్తి గ; అం. 7: చూ, కా ల ము లు; 8: చూ, ఋతువులు.

వర్షములు. అం. భారతాది.- (చూ, ఇలావృతము) (భారతము, రమ్యకము, కింపురుషము, హరి, భద్రాశ్వము, కురువు, హిరణ్మయము, ఇలావృతము, కేతుమాలము. వీనినే "చూ, నవఖండములు.- భరత, హేమకూట, నైషధ, ఇలావృత, నీల, శ్వేత, కురు, భద్రాశ్వ, కేతుమాల అని చెప్పుచున్నారు.)

వర్షరూపిణి. సం. వి. ఈ. స్త్రీ: చూ, సరస్వతి. 1.

వర్షర్తువు. అం: చూ, వర్షము. 8.

వర్షవరుఁడు. సం. వి. అ. పుం: చూ, రూ_వర్షధరుఁడు.

వర్షాంగము. సం. వి. అ. పుం: చూ, మాసము. 1.

వర్షాంశకము. సం. వి. అ. పుం. —పై.—

వర్షాభువు. సం. వి. ఊ. స్త్రీ. 1. ఆఁడుకప్ప: చూ, హరి. 12; 2. గలిజేరు*: చూ, శోథఘ్ని; పుం. స్త్రీ. 3. కప్ప: చూ, హరి. 12; పుం. 4. ఎఱ్ఱ: చూ, సర్పము. (చూ, మత్స్యము. 1.); 5. పట్టు పురుగు: చూ, సస్యసంహారి (పురుగు. ౫.); 6. తెప్ప: చూ, హోడము; విణ. 7. వర్షాకాలమునందుఁబుట్టినది.

వర్షాభ్వి. సం. వి. ఈ. స్త్రీ: చూ, వర్షాభువు. 1.

వర్షారంభః ప్రారణాప్రితము. సం. వి. అ. పుం: చూ, వానకోయిల. 2.

వర్షాశనము. సం. వి. అ. న. రాజోలులోనగువారు విద్వాంసులులోనగువారికి సంవత్సరమునకొకతూరి యిచ్చెడు సంవత్సరగ్రాసద్రవ్యము: వార్షికము. (తె).- పడితరము.

వర్షించే. సం. అ. క్రి. (ప్రవర్షించే): (తె) — కురియు, గుప్పించే, తొలుకు- తొలకరించు. తద్వ.-(తె).- తొలకరించే.

వర్షిక. సం. వి. అ. స్త్రీ. దర్భకట్ట, బద్ధ బర్హజాలము. [అగరు చెక్క.

వర్షికము. సం. వి. అ. న: అనామయము. (తె).-

వర్షీయుఁడు. సం. విణ. (న్. ఈ. న్) మిక్కిలి యేండ్లు చెల్లినవాఁడు: చూ, స్థవిరుఁడు.

వర్షోపలము. సం. వి. ఉ. పుం: చూ, వడగల్లు.

వర్ష్మము. సం. వి. న్. న. 1: చూ, శరీరము; 2. మిక్కిలి చక్కనిరూపము: చూ, సౌందర్యము; 3. కొలత: చూ, పరిమితి.

వఱ. దే. వి. మేర. (దనుక-దాఁక శబ్దములతోఁ జేరినపుడు "నీ, కీవఱదనుక." శశాం. 5, ఆ. 61.): చూ, సీమ. 1.

వఱకు. దే. అవ్య. రూ_వరకు, దనుక- దాఁక, వఱదాఁక. మట్టు. (సం). (వి.) పర్యంతము.

వఱగొడ్డము. ద్వ. వి (వఱ + గొడ్డగము.) వంకరమాట. భల్లా. 4, ఆ: చూ, శబ్దము. 2.

వఱడు. దే. వి. 1. పెద్దజాతినక్క: చూ, సృగాలము; 2. ముదినక్క: చూ, సృగాలము; 3. నక్క. భార. సభా. 2, ఆ: చూ, సృగాలము.

వఱత. దే. వి. రూ_వఱతి - వఱద - వఱ - వఱ్ఱు, ప్రవాహము: చూ, వెల్లువ; 2. ఏఱు: చూ, నది.

వఱతి. దే. వి. —పై.—

వఱద. దే. వి. —పై.— (ప్రవాహమునకు — జై. 5, ఆ. 28; భార. అర. 7, ఆ); 3. వర్షాధిక్యముచే నియమమును దాఁటిపారెడు ప్రవాహము, ముంపు, ముణుగుడు: చూ, వెల్లువ. 1.

వఱదగుడి. దే. వి. సూర్యాది పరివేషము: గాలిగుడి, గుడి, గుడిచేట్టు, గుడుసు, పరిది. (సం).- ఉపసూర్యకము, చక్రము, పరిధి, పరివేషము-పరివేశము- పరివేష్టము, మండలము. తద్వ.—౧. ఎల్లగక్కులకు నడిమచోటునకు.— అఱ, కుందకము, డొకారము, నడి, నడిమి, నడు, లోఁగడ, లోను. (సం).— అంతరాళము, అభ్యంతరము, చక్రవాళము, మండలము; ౨. నడిమచోటునకు.— (చూ, మండలము. 1.) [10, స్కం. పూ.

వఱదవాఱు. దే. అ. క్రి: చూ, వెల్లిగొను. భాగ.

వఱదాఁక. వా. అవ్య: చూ, వఱకు.
వఱపు. దే. వి. రూ-వరపు. పంచ. నా. 2, ఆ. 144: అడితాగ్రిగుడు, క ఱ వు, కాటకము, నిట్టు, సెవ్వ, వగ్గబడి. (సం).- అనావృష్టి, అవగ్రహము.. అవగ్రాహము, వగ్రహము, క్షామము, దుర్భిక్షము.
వఱల. దే.వి.వృద్ధ తపస్వి (అప్రి: చూ, సన్యాసి.
వఱలు. దే. అ. క్రి. 1. ప్రకాశించే. భార. ద్రో. 4, ఆ: చూ, పావణిల్లు; 2. ఒప్పు: చూ, సమ్మతించే; 3: చూ, వ్యా పి ం చే. పాండు. 3, ఆ. 138.
వఱవాత.వై.వి.=: చూ,రూ-వఱువాత-వరువాత.
వఱువట్లు. దే. వి. బ. (వట్టులు + వట్టులు) మిక్కిలి వట్టులు.
వఱువట్లుగొను. దే. అ. క్రి. మిక్కిలి యెండు. కళా. 6, ఆ. 252: చూ, శుష్కించే.
వఱువాత. వై. ద్రి. రూ- వఱవాత - వరువాత. ప్రాతః కా ల ము న. హరి, పూ. 5, ఆ.
వఱువాయి. వై. వి: చూ, వేఁగుజామ. [స్ఫోటము.
వఱ్ఱియ. దే. వి. రూ- వఱ్ఱె. బీఁటిక: చూ,
వఱ్ఱు. దే.వి.1. అతిశయము: చూ, హెచ్చు. 2; 2: చూ, వెల్లువ. రామా. 8, ఆ. 163.
వఱ్ఱె. దే. వి: చూ,రూ-వఱ్ఱియ. [విరా. 2, ఆ.
వఱ్ఱొడ్డు. దే. అ. క్రి: చూ, వెల్లిగొను. 1. భార.
వల. వై. వి. 1. చేఁపలఁబట్టు జాలము:ఊఁత- ఊఁతు-ఊఁదు, జోల. (సం).-అనుగుణ్యము, ఆనాయము, కు రుం బ ము, కులపాలకము, కోమాసిక, జాలకము, జాలము, జాలిక. తద్భేదములు._౧. చేఁపలఁబట్టువలలు:- అను కువల; ఎడవల; ఎత్తెల; కుండెవల; కొండె వల; గత్తె; గూడ; చేఁప; డొ ం క వల; త్రోపుడువల; దాఁటుడువల; దొడ్డివల;మక రివల; మావు; మింటముక్కిడివల; ములు తారు; మొడవల; వెడల్పు; సంగీతమనుకువల; సన్నపువల-సన్నవల. (సం).— అనునూ్య తము, క్షేపణి; మఱిన్ని తిత్తియనువలకు.— అడ్డకొడము, కొడము, గత్తె, తిత్తి; మఱిన్ని చేఁపలఁబట్టివేయు బుట్టకు.— చేఁపలబుట్ట, కొడిమె-కొడివ, బుట్ట. (సం).—కువేణి, క్షారకము, మత్స్యధాని; మఱియు.—ఉంట గాలము; గాలము-గాలాము,గోరుగాలము. (సం).- బడిశము, మ త్స్య బ ం ధ న ము; ౨. మృగములు పక్షులు మున్నగువానిఁబట్టె డువాగురలు.—(ఎలికవల,ఏఁదువల, కుందే టివల, దొడ్డివల, పందివల, లేటివల, వంకర బోను, సవదండవల మొ: చూ, వాగుర.); 2. కామము. నై.7,ఆ. 120: చూ, వలపు.2. (చూ,కామము6-7-8-9);విణ 3.వృత్తియందు వలను శబ్దమునకు మీఁదివర్ణములోపింపఁగా మిగిలిన రూపము."వలకన్ను,వలకేలు." మొ.
వలఁకు. దే. వి. గూ-వలను, దిక్కు.. హరి. ఉ. 3, ఆ. 149: చూ, హరిత్తు.
వలఁకువు. దే. వి.—పై.—(కొలఁకువువంటిది.)
వలఁతి. దే. వి. 1. ఆఁడుది: చూ, స్త్రీ; విణ. 2: చూ, సమర్థుఁడు. భార. ఉద్యో. 3, ఆ; 3 అధీనము. భీమ. 3, ఆ: చూ, వశము. 1; 4. అనుకూలము. పా. 5, ఆ. 12: చూ, స్నేహము. 1.
వలఁదోఁట. వా. వి: చూ, వనము. 2.
వలకట్టు. దే. స. క్రి. (వలను + కట్టు)అనుకూల పఱచే. కళా.6, ఆ. 153: చూ.సరిపఱుచే.
వలకడ. ద్వ. వి. (వలను + కడ) దక్షిణదిక్కు: చూ, హరిత్తు. [తాపము. 2
వలకాఁక. ద్వ. వి. మన్మథతాపము: చూ. సం
వలకాఁడు. ద్వ.వి: చూ,వలపుకాఁడు. వసు.4,ఆ.
వలకారి. ద్వ. విణ. వలపించువాఁడు, వలపించు నది. పాండు. 3, ఆ. 43.
వలక్ష్య. సం. వి. ఆ. స్త్రీ. పాలకీకూర*: చూ సుమంగళి. [చూ, హిమాంశువు.
వలక్షగుఁడు: సం. వి. అ. పుం. చంద్రుఁడు:

వలక్షము. సం. [వి. అ. న, విణ. రూ—వళక్షము-:చూ, వర్ణము. 6-౫; 6-౫-(౧).

వలగొను. దే. స. క్రి. (వలను + కొను): డాపలించే-దాపలించే, తిరిగివచ్చే, తిగ్నురు, వలచేట్టు,వలపలించే. (సం).-ప్రదక్షిణించే. (చూ, వేష్టించే) [నడుము: చూ, పీఁగు 1.

వలగ్నము. సం. వి. అ. పుం, న: అవలగ్నము,

వలచే. దే. అ. క్రి. 1. వాసనఁగొట్టు. స్వా. 2, ఆ. 55: గుబాళించే, గుబులుకొను, బుగులుకొను; వై. స. క్రి. 2. కోరు. భార. ఆది. 3, ఆ: చూ, వాంఛించే; 3.=వల్. అభిలష్. కామించే: చూ,సంభోగించే; 4. జలాదులం బైకిఁ దేలించే, దానించే:చూ, వడఁబోయు.

వలచేట్టు. దే. వి. (వలను+చేట్టు) 1. వలగొనుట. వసు. 5, ఆ. 26: చూ, వేష్టనము. 1; 2: చూ, వలగొను. వసు. 5, ఆ. 26.

వలజ. సం. వి. అ. స్త్రీ. 1. చేక్కనిచూపుగల అఁడుది: చూ, స్త్రీ; 2. పుడమి: చూ,హరిప్రియ. 2 (భూమి. 1.)

వలజము. సం. వి. అ. న. 1. వరిమడి:చూ, హరిప్రియ. 2 (భూమి. 1-౪౨.);2. పైరు:చూ, సస్యము. 1; 3. ధాన్యపురాశి, మేలురాశి: చూ, సంచయము. 1 (రాశి. 2); 4. పురద్వారము: చూ, వాకిలి; 5. పోట్లాట: చూ, పోరము. 2 (యుద్ధము.); 6. గానుగ: చూ, వరరాజము; 7. సన్ననిచూపు: చూ, వీక్షణము (చిన్నచూపు=దయలేనిచూపు.)

వలతి. దే. వి. చోటు. య. 2, ఆ. 98: చూ, స్థానము. 1; 2. ఇల్లు: చూ, సదనము. 1.

వలదు. దే. వి. 1. అధిక్యము: చూ,హెచ్చే. 2; విణ. 2. అధికము. సా. 1, ఆ. 11: చూ, హేరాళము; వా. అవ్య. 3: రూ- వద్దు. (సం).— (అవ్య): వి. "నీవురావలదు."

వలదొర. ద్వ. వి:చూ,మన్మథుఁడు. అని. 2, ఆ. (ఇట్లువలరాయఁడు మొ.)

వలన. దే. అవ. పంచమీ విభక్తియందు వచ్చెడి యొకానొక ప్రత్యయము. [చూ,వర్తిక. 1.

వలనక్రమము. సం. వి. అ. పుం. వెలిచెపిట్ట:

వలనము. సం. వి.అ.న. 1. కంటిపాప తిరుగుడు:: చూ, వరజము. 7; 2. తిరుగుడు: చూ, సంచారము; పుం. 3. ఇఱ్ఱి: చూ, హరిణము. 1.

వలను. దే. వి. 1: చూ, రూ- వలఁకు. భార. అర. 2, ఆ; 2: చూ, శకునము. 1. య. 2, ఆ. 3; 3: చూ, పార్శ్వము. 2. భార. ఆది. 2, ఆ; 4: చూ, వెరవు. 1. ద్వి. రా. యు. కాం; 5: చూ, సామర్థ్యము. భార. అర. 2, ఆ; 6. ప్రదక్షిణము. రా. బాల, కాం: చూ, సంస్కృతము; 7: చూ, విధము.1.భాగ. 4, స్కం; 8. ఒప్పిదము. భార. ద్రో. 4, ఆ: చూ, సౌందర్యము; 9. శుచిత్వము. మార్క. 3, ఆ. 228; 10. అనుకూల్యము: చూ, స్నేహము. 1; విణ. 11. కుడి, దక్షిణము. భద్రా. 1, ఆ: చూ, హరిత్తు. 1; 12. యుక్తము. రా. కిష్కిం. కాం: చూ, యోగ్యము. 2.

వలపక్షము. వా. మి.వి. న్యాయము ఎఱిఁగియుఁ వ్యతిరేకమగుట: పక్షపాతము.

వలపల. దే. వి. (వలను + వల) దక్షిణభాగము. విజ్ఞా. ఆచా, కాం: చూ, వలను. 1.

వలపలగిలుక. దే. వి. రేఫము: చూ, వర్ణము. 1.

వలపలించు. దే. స. క్రి: చూ, వలగొను.

వలపు. వై. వి. 1. మదము: చూ, పోలిక; 2. యువ యువతి సంభృతప్రేమ: చొక్కు. తగులము, తమకము, తమి, మచ్చిక-మచ్చిక- మచ్చిగ, మరులు, మేలు, విరాళము—విరాళి. (సం).— ఆకల్పకము, మోహము,విమోహము; 3. కోరిక. భార.విరా.2,ఆ: చూ,వాంఛ; దే. వి.4.వసి. రామా.3,ఆ:చూ, వాసన. 1; 5. గంధము.పం,భా. చ్రి.106:

చూ, వాసన. 1; వా. 6. దేవురింపు: చూ, వాచేగడము.

వలపుఁగొను. వా. అ. క్రి. 1. మోహమునొందు: చూ, మేలుపడు- మేల్పడు; తద్వి.—విమోహించు; 2. దేవురించు: చూ, వాచేరు.

వలపుకత్తియ. వై. విణ. రూ-వలపుకత్తె. కాముకి: చూ, స్త్రీ.

వలపుకత్తె. వై. విణ. —పై.—

వలపుకాఁడు. ద్వ. విణ: రూ—వలకాఁడు. ఇచ్ఛగలవాఁడు, తమకి, మత్తికాఁడు, మేలువాఁడు. (సం).— అనుకుఁడు, అభికుఁడు—అభీకుఁడు, ఆలిప్సుఁడు, ఆలోలుఁడు, కటారుఁడు, కమనుఁడు, కమరుఁడు, కమిత-కమితృఁడు-కముఁడు, కరుఁడు, కాంతారుఁడు, కామచారి, కామనుఁడు, కామయిత, కామలుఁడు, కామి, కాముకుఁడు, గర్ధనము (గర్ధనుఁడు), గృధ్నువు, చంచలుఁడు, చపలుఁడు, చుంబకుఁడు, మోహితుఁడు. తద్వి — ౧. కామపీడితునకు (సం).— కామపీడితుఁడు, కామాతురుఁడు-కామార్తుఁడు, కోమలుఁడు, కాలేయకుఁడు, గదయిత్నువు; ౨. దాసినికామించువానికి (సం).— కుండకీటుఁడు; 3. పరస్త్రీ రతునకు. (సం).— క్షేత్రియుఁడు; ౪: విమోహితుఁడు.

వలపుకీలు. వై. వి (నై. 7, ఆ. 175): గనయము, పోఁకముడి. (సం).— ఉచ్ఛ్రయము, కూర్చిక, నీవి, నీవీబంధము, వస్త్రగ్రంథి.

వలపుమోపరి. దే. వి. గంధవహుఁడు. అచ్చ. బాల, కాం. 8: చూ, వాయువు.

వలపురాయుఁడు. వై. వి: చూ, మన్మథుఁడు.

వలపురుగు. దే. వి. తేలు: చూ, వృశ్చికము. 1.

వలపులాడు. వా. అ. క్రి. (బాగుపడుటకై) దేవురించు: చూ, వాచేరు.

వలబిటాసు. దే. వి: చూ, లోవ. 5.

వలభి. సం. వి. ఈ. స్త్రీ. (రూ- వలభి) 1. కొణిగ, ముంజూరు: చూ, సదనము. 1; 2. చంద్రకాల: చూ, సదనము. 1.

వలభిత్తు. అం: చూ, తానములు (గహీనతానములు)

వలమానము. సం. విణ. 1. తిరుగుచున్నది. తద్వి.— తిరుగునది అనుటకు.— ఇంగము, చరము, చరాచరము, చరిష్ణువు, జంగమము, జగత్తు, త్రసము; 2. చరించుచున్నది: చూ, వలితము. 1—౬.

వలము. దే. వి. 1. విస్తారము: చూ, హేరాళము; 2: చూ, స్థౌల్యము; విణ. 3: చూ, స్థూలము. 4. శివ. ఉ. 2, ఆ.

వలమురి. దే. వి. (వలను + మురి) 1. దక్షిణావర్తశంఖము, విష్ణుశంఖము: చూ, సంకు. 1; 2. శంఖము: చూ, సంకు. 1.

వలమురితాలుపు. దే. వి. శంఖపాణి. పాండు. 5, ఆ. 135: చూ, విష్ణువు. 1.

వలయము. సం. వి. అ. పుం, న. 1. కడియము: చూ, భూషణము. 2-3, ౪; పుం. 2. కుండలాకారము: చూ, వృత్తము. 5; 3. కంఠమాల, మెడపట్టెడ: చూ, హవణిక. 2 (భూషణము. 2); వా. 4. గండమాల: చూ, వ్రణము; 5. ఒకానొక రోగము: చూ, శల్యము. 1; విణ 6. గుండ్రనిది: చూ, వృత్తము. 5; అం. 7: చూ, దండవ్యూహములు. [వృతము.

వలయితము. సం. విణ. చుట్టఁబడినది: చూ, సం

వలయు. వై. అ. క్రి. 1. వలయితమగు. పంచ. నా. 2, ఆ. 235; దే. అ. క్రి. 2. ఇష్టమగు. భార. అశ్వ 4, ఆ.: "ఇదివలయునా? వలవదు." చూ, సమ్మతించు; 3. కోరు: చూ, వాంఛించు; 4. ఆవశ్యకమగు. స్వా. 4, ఆ. 20; 5. యుక్తమగు: చూ, సరిపడు. 2; 6. విహితమగు. (ఈయర్థమందిది విద్యాద్యర్థకమయి విధినిషేధములను దెలుపును.); వా 7. ప్రార్థించు. స్వా. 3, ఆ. 140: చూ

స్తుతించు: వా. 8. శాసించు: చూ, సెలవిచ్చు. ("కావలయు, రా వలయు, పోవలయు, మానవలయు, మసలవలయు, వేడుకొనవలయు, తినవలయు, పెట్టవలయు, కొట్టవలయు, తిట్టవలయు" ఇత్యాది.)

వలరాచేపని. ద్వ. వి. గ్రామ్యధర్మము. నీలా. 1, ఆ: చూ, సంయోగము. [రా. 4, ఆ. 220.

వలరాజు. వై. వి: చూ, వలపురాయఁడు. ఉ,

వలరాజుతల్లి. ద్వ. వి: చూ, లక్ష్మి. 1.

వలరాజునూఁడు ద్వ. వి: చూ, శివుఁడు

వలకాఁడు. వై. వి. 1: గాలకాఁడు, జాలకాఁడు, జాలరి, తీవరుఁడు, తూలి, తూలికాఁడు, పట్టపువాఁడు, పెనుమీనువేఁటరి, బోయ, మాలికాఁడు. (సం).- కుపిని, కైవర్తుఁడు, ఛోటి, జాలికుఁడు, తీవరుఁడు, దాసుఁడు, ధీవరుఁడు; 2: చూ, వలరాజు.

వలవంత. ద్వ. వి. మన్మథవ్యథ. ఉ, హరి. 7, ఆ. 193: చూ, సంతాపము.

వలవమి. వా. వి: ఒల్లఁబాటు, ఒల్లమి. (సం).- నిరపేక్షము, నిరాశము, నిస్పృహము, నైరాశ్యము, నైస్పృహ్యము.

వలవల. దే. వి. 1. ఏడ్పుటయందగు ధ్వన్యనుకరణము. అని. 2, ఆ. 86: చూ, హూహూ; 2. వ్రాలుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

వలవలన. దే. విశే. వదలినది: (సం).- విశీర్ణము.

వలవాఁడు. దే. వి. 1: చూ, వాగురికుఁడు; 2: చూ, వేఁటకాఁడు.

వలస. వై. వి.=పరదేశ. 1. రాజోపద్రవాదులచే దేశము విడిచి పరదేశమునకుఁబోవుట; వా. 2. చిన్నఊరు: చూ, సీమ. (1) (దేశములు.)

వలసతీయు. ద్వ. అ. క్రి: వలసపోవు.

వలసపోవు. ద్వ. అ. క్రి. —పై.—

వలసినది. దే. విశే. కోరఁబడినది, ప్రియము: ఆం, భా. కృ. 94: చూ, వాంఛ.

వలాక. సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ_బలాక.

వలాసకము. సం. వి. అ. పుం. 1. కోయిల: చూ, సాఁకుడుపులుఁగు; 2. కప్ప: చూ, హరి. 12; 3. ఇప్ప*: చూ, సుమంగళ; 4. కింజల్కము. తామరపూల దారము: చూ, సహస్రపత్రము.

వలాహకము. సం. వి. అ. పుం. 1: చూ, రూ_బలాహకము. 1; 2: చూ, రూ_బలాహకము. 2; 3. కొండ: చూ, పర్వతము; అం. 4: చూ, రథ్యములు. [చూ, సురారి (రాక్షసుఁడు 1.)

వలాహకుఁడు. సం. వి. అ. పుం. రక్కసుఁడు:

వలి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, రూ_వళి. 1; 2: చూ, రూ-వళి. 2; దే. వి. (1) జేలుబు. అచ్చ. సుం, కాం. 28: చూ, శైత్యము. 1; (2). రూ—వలిమిరి. కంపము: చూ, లోలము. 1-ం; (3). గాలి: చూ, వాయువు; విశే. (4). శీతము. వసు. 3, ఆ: చూ, శైత్యము. 2.

వలికి. దే. వి. 1. బెగ్గురు: చూ, సారసము; 2. రూ— ఒలికి: చూ, శ్మశానము.

వలికిరి. దే. వి. మాట: చూ, శబ్దము. 2.

వలిగొను. దే. అ. క్రి. 1. చలిగొను: చూ, శైత్యించు; 2: చూ, వడఁకు. 2.

వలితండ్రి. దే. వి. ఆకసము: చూ, సురవర్త్మము.

వలితము. సం. వి. అ. న. 1: చూ, రూ-వల్గితము; విశే. 2. చుట్టఁబడినది: చూ, సంవృతము; 3. చలనము నొందినది. (చూ, వి. లోలము. 1.): లులితము—(తె. వ).—బిత్తరము: తద్వ.—౧. కదలునది అనుటకు.—కంపనము—కంప్రము, కలుషము, చంచలము, చటులము, చపలము, చరము, చలనము, చలాచలము, చికురము, తగళము, నిస్తలము, పరిప్లవము—పారిప్లవము, లోల; (చూ, వేపథువు, లోలము. 1.); ౨. కదలినది.—ఉత్క్షిప్తము. (తె).—చిందిలి; 3. కదలింపఁబడినది.— (చూ, వేల్లి

తము. 1.); ౨. కదలిపోయినది.— పరిగణితము; ౩. వణఁకునది._(చూ, వేపథువు.); ౪. చలించుచేమన్నది. (చూ,వలమానము. 2); అం. 4: చూ,ఊరూక్రియలు; 5: చూ,కరణములు; 6: చూ, ఆకాశమండలములు.

వలితసంచరము. అం: చూ, ఆకాశమండలములు.

వలినుఁడు. సం. విణ. రూ_వలిభుఁడు. ముదిమిచే ముడుతలుగల శరీరమువాఁడు.

వలిపని. దే. వి. శైత్యోపచారము. నీలా. 3,ఆ.

వలిపము. దే. వి. రూ-వల్పము. వెలిపము. 1.సన్నని తెలుపుబట్ట. పా. 2, ఆ. 51: చూ,వస్త్రము; 2. మడుఁగుబట్ట. విక్ర. 1, ఆ 136: చూ, వస్త్రము; విణ. 3. పరిశుద్ధమైనది. లక్ష్మీ. 8, ఆ. 68. రూ_వల్పము-వెలిపము: చూ, సమీచీనము. 3; 4. తెల్లనైనది. పా. 2, ఆ. 47. రూ-వల్పము-వెలిపము: చూ, వర్ణము. 6-౫. (౧). (వృత్తియందు అంత్యవర్ణము వికల్పముగలోపము. "వలిప వెన్నెల లోన" పా. 2, ఆ. 48; "వలిప చెంగావి పావడ." శశాం. 3, ఆ.)

వలిపిరి. దే. వి: చూ, వలి. (1)-(2).

వలిపిరిగొట్టు. దే. విణ. 1. వడఁకువాఁడు (చూ, కంపనుఁడు-కంప్రుఁడు); వా. 2: చూ, వాపిరిగొట్టు.

వలిపె. దే. వి: చూ, వలిపము. 1.

వలిభము. సం. వి. అ. పుం. ఆఁడుదాని కోక కుచ్చెళ్లు: చూ, వళి. 2.

వలిభుఁడు. సం. విణ. వలులుగలవాఁడు.

వలిమల. ద్వ. వి. మంచుకొండ. య. 4, ఆ. 43: చూ, పర్వతము.

వలిమలకూఁతురు. ద్వ. వి: చూ, పార్వతి. ఆంధ్ర, పదా. ను. 11.

వలిమల్లుఁడు. ద్వ. వి: చూ, శివుఁడు.

వలిమిడి. దే. వి. పశువులకాలిమడమలరోగము: చూ, పశురోగములు.

వలిమిరి. వా. వి: చూ, రూ-వలి. 2.

వలిమొలక. దే.వి.భీముఁడు: చూ,వృకోదరుఁడు.

వలియు. దే. అ. క్రి. 1: చూ, సన్నగిలు. హరి. పూ. 7, ఆ; 2. బలహీనమగు. హరి. పూ. 6, ఆ. 126; ఎత్తుపడు-ఎత్తువడు, కుంటివాఱు, చీకాకుపడు, జిజోకొను, డయ్యు-దయ్యు, నులియు, బీఱువోవు, బెండుపడు, మట్టఁబడు,లేవలేకపడు:("చూ,సన్నగిలు.")

వలిరుఁడు. సం. విణ. రూ-వలిరుఁడు-వలీరుఁడు, మెల్లకంటివాఁడు: చూ, కేచీఁకు.

వలివెలుఁగు. దే. వి. రూ-వలివెల్గు. చంద్రుఁడు. వసు. 4, ఆ: చూ, హిమాంశువు.

వలివెల్గు. దే. వి. —పై.—

వలీకము. సం. వి. అ. న. ఇంటిచూరు: చూ, సదనము. 1.

వలీనకము సం. వి. అ. పుం. కేతకి*: చూ, సూచీ పుష్పము (మొగలి.)

వలీనము. సం. వి. అ. పుం: చూ, వలపురుగు.

వలీముఖనారికేళన్యాయము. అం.కోఁతి కొబ్బరికాయపైనుండి పడఁద్రోయుటయేగాని తినలేదనురీతి.

వలీముఖము. సం. వి. అ. పుం. తలుల మోర మెకము: చూ,వానరము.

వలీసంగము. సం. వి. అ. పుం.1. కశాగ్రము, కొరడాచివర; 2. కోఁతి సంగమము: చూ, సంయోగము; 3. పుట్టమూల: చూ, వల్మీకము. 1. (వలీసంగమము అనియు.)

వలుద. దే. విణ. లావు: చూ, స్థూలము. 4.

వలుకు. దే. వి. రూ-వళుకు. శుభకార్యాదులయందిచ్చెడు ఫలాదుల బహుమానము:తగవు.

వలువ. దే. వి.(రూ-వలువము-వలువు-వలిపము-వలిపె-వల్పము_వల్వ-వల్వము) 1. సన్న వస్త్రము: చూ, వస్త్రము; 2. బట్ట: చూ, వస్త్రము.

వలువము. దే. వి. —పై.—

వలువు. దే. వి: చూ, వలువ. 1.కళా. 8,ఆ. 228.

వలె. దే. క్రి.1. వలయున్ అనుదానికాదేశము; 2.ఉపమావాచకము: పోలె. రుక్మి.2,ఆ. 83.

వలెవాటు. దే.వి. (రూ—వల్లెవాటు—ఒలెవాటు-ఒల్లెవాటు) 1. వల్లెయొక్క వాటువంటి వాటు;2.వల్లెవాటుగా మెలిబెట్టి వైచేకొనిన యుత్తరీయము. పాండు. 1, ఆ. 198: చూ, వస్త్రము.

వల్కము. సం. వి. అ. న. రూ— వల్కలము, 1.చెట్టుమీఁది పట్ట: చూ, శకలము. 1 (బెరడు. 1.); 2. పట్టనార: చూ, వల్కలము. 1; 3. లవంగపుఁబట్ట: చూ, వరాంగకము; 4. తునియ: చూ, శకలము. 4; 5.=పక్క: చూ, వీయె.

వల్కలము. సం. వి. అ. పుం, న. 1. చెట్టుమీఁదిపట్టనార: రూ-వల్కము, శకలము. (తె).-ఏసె, నారలు, పొత్తి: (చూ, శకలము. 1; బెరడు. 1); పుం. 2: చూ, లొద్దుగు*; 3. నారచీర: చూ, వస్త్రము.

వల్గ సం. వి. ఆ. స్త్రీ.=వాగె: చూ, వాగియ.

వల్గనము. సం. వి. అ. న: చూ, వల్గితము.

వల్గితము. సం. వి. అ. న. రూ.—వలితము. 1: చూ, ధారలు (చూ, హయము); అం. 2: చూ, పరిచారములు; 3: చూ, అశ్వధారలు.

వల్గువు సం. వి. అ. న. 1. ఉప్పుమీఁది వెండుక: చూ, వెండుక. 1; పుం. 2. మేఁకపోతు: చూ, మేషము. 1; 3. మార్దవము, మృదువు, మెత్తన: చూ, సుకుమారము. 2; విణ. 4. చేకనిది: చూ, హృద్యము.

వల్చు. వై. స. క్రి: చూ, రూ-వఁచే. 1-2; దే. అ. క్రి. 3: చూ, రూ—వలచే. 1.

వల్ద. దే. విణ: చూ, రూ—వలుద.

వల్పము. దే. వి, విణ: చూ, రూ—వలుపము.

వల్పు. వై. వి:చూ, రూ- వలపు. 1-2; దే. వి. 3: చూ, రూ-వలపు. 3. [కము. 1.

వల్మికము. సం.వి. అ. పుం,న: చూ, రూ-వల్మీ

వల్మీకపాదుఁడు. సం. విణ: (తె).—పుట్టకాలివాఁడు, బోదకాలివాఁడు. [మక్షిక.

వల్మీకమక్షిక. సం. వి. ఆ. స్త్రీ. ఈఁగ: చూ,

వల్మీకపునస్సంభవుఁడు. సం. వి. అ. పుం. సుర లోకముననుండు వాచ్యాయనముని: చూ, సన్యాసి.

వల్మీకము. సం. వి. అ. పుం, న. 1: రూ- వల్మికము, ఇంద్రమూర్ధము, కారుజము, కులకము, కూటము, కృమిశైలకము, కోలకము-ఖోలకము, క్రిమిశైలము, ఖేలకము, నాకువు, వామలూరము, వామలూరువు. (తె).- చిలువకొంకి, నేలబువి, పాముంబిడారు, పుట్ట, పుడమిచెలి, మదుఁగు—మదువు. తద్వి.—పుట్టమూలవు.— వలీసంగమము; 2. యోనిపుట్ట-లింగపుట్ట మొదలగు వ్యాధి: చూ, హనువు. 4 (రోగము. 1).

వల్మీకశింబి. సం. వి. ఈ. స్త్రీ. పుట్టచెమ్మ, పుట్టతమ్మ*: చూ, శింబి

వల్మీకసంభవుఁడు. సం. వి. అ. పుం. వాల్మీకిఋషి: చూ, సన్యాసి.

వల్ల. దే. అవ. 1: చూ,రూ-వలన. స్వా. 2,ఆ. 10; విణ. 2. అనుకూలము. పా. 1, ఆ. 73: చూ, స్నేహము. 1.

వల్లకము. సం. వి. అ. పుం: చూ, రూ-వల్లకి.

వల్లకాడు. ద్వ. వి. (వల్లడి + కాడు) 1: చూ, శ్మశానము. కాశీ. 7, ఆ. 133; వా. విణ. 2. నానావిధముల పాడుచేయఁబడినది.

వల్లకి. సం. వి. ఈ. స్త్రీ. రూ-వల్లకము. 1. విపంచి: చూ, వీణె; 2. అందుగు*: చూ, సల్లకి.

వల్లడి. దే. వి. 1.అకారణమైన ఆపద: చూ, విపత్తు, 2. కొల్ల: చూ, హరణము. 1.

వల్లడికాఁడు. దే. విశ. 1. అకారణమైన ఆపద చేయువాఁడు: చూ, హింసకుఁడు; 2. కొల్లపెట్టువాఁడు: చూ, హారకుడు. 1.

వల్లన. వా. వి. (వేదములోనగువాని) వల్లించుట: చూ, రువ్వు. 2. [పరి: చూ, సాహిణి.

వల్లభపాలకుఁడు. సం. వి. అ. పుం. గుఱ్ఱపుఁగాఁ

వల్లభము. సం. వి. అ. పుం. 1. మేలుజాతిగుఱ్ఱము: చూ, హయము; విశ. 2. అనురాగము గలది: అనురక్తము, ఇష్టము, తరళము, ప్రియము, ప్రేష్ఠము, మనసు, మనస్సు, రక్తము. (తె).—బాఁతి–బ్రాఁతి; 3. కోరబడినది, అభీప్సితము: చూ, వాంఛ.

వల్లభాయితము. అం: చూ, సంయుతహస్తములు.

వల్లభుఁడు. సం. విశ. 1. ప్రియుఁడు: చూ, సామి. 2; 2. అధిపతి: చూ, స్వామి. 2.

వల్లము. దే. వి. వరహాలజోలె. రూ–వల్లువము. హంస. 1, ఆ: చూ, సంచి (జాలియ).

వల్లరము. సం. వి. అ. న. 1. ఈరము: చూ, వీరుధము. 1; 3: చూ, శాద్వలము. 1.

వల్లరసి. దే. వి. ఒకచెట్టు: చూ, వృక్షము.

వల్లరి. సం. వి. ఈ. స్త్రీ. 1. చిగిరించిన లేతకొమ్మ: చూ, శాఖ. 1; 2. మంజరి: చూ, స్తబకము (పూగుత్తి); 3. తీఁగ: చూ, వృక్షము; 4. చెంచెవాంగ్ర క్షేత్రము; 5. వేఁపుడు పిండి: చూ, సాదము. (1)

వల్లవిభాష. అం: చూ, పంచమషాడవజవిభాష.

వల్లవుఁడు. సం వి. అ. పుం. 1. గొల్లవాఁడు: చూ, వ్రేఁడు; 2. రూ–వన్నవుఁడు: చూ, సూపకారుఁడు; 3: చూ, వృకోదరుఁడు.

వల్లి. సం. వి. ఈ. స్త్రీ. 1. తీఁగ: చూ, వల్లరి. 3; 2. పుల్లబచ్చలి*: చూ, హీలమోచి (బచ్చలి.); 3. కైవర్తిక*: చూ, హరిత (ముస్తకము. 1); 4. ఓమము: చూ, వాము. 2 (యవాని. 1); 5. వల్లీయను పువ్వు; 6.=వల్లె. వల్లిదేవసేనయను పేళ్లుగల సుబ్రహ్మణ్యేశ్వరుని భార్యలిద్దఱిలో నొకతె: చూ, సహధర్మిణి (భార్య);అం. 7: చూ, గమకములు.

వల్లించు. దే. స. క్రి. 1. వల్లెవేయు; అం. ప్రే. 2. వల్లెవేయించు: చదివించు.

వల్లిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, శ్రీవల్లి.*

వల్లికము. సం. వి. అ. న. పగడము. :చూ, స్థూలోచ్చయము (రత్నములు. 8)

వల్లికరజము. సం. వి. అ. పుం. కోఁతివన్నెకాగ్రినుగు*: చూ, శాదఘ్నము.

వల్లిగము. దే వి. బొక్కెనమీఁదియినుపవలయము.

వల్లియ. దే. వి. రూ–వల్లె. వింటినారి: చూ, స్థావరము. 1. [చూ, బచ్చలి.

వల్లిసూరణము. సం. వి. అ. పుం పుల్లబచ్చలి*:

వల్లీజము. సం. వి. అ. న. మిర్యాలచెట్టు*: చూ, శ్యామము. 2.

వల్లువము. దే. వి: చూ, వల్లము. ఆము, 6. ఆ.

వల్లూరము సం. వి. ఆ. స్త్రీ., అ. పుం, న. 1. ఎండిన మాంసము: చూ, శుక్తము. 1; న. 2. పంది మాంసము: చూ, శుక్తము. 2; 3. శివుని హస్తము: చూ, హస్తము. 1; పుం. 4. అడవినేల: చూ, హరిప్రియ. 2(భూమి.1.); 5. అగ్ని: చూ, వహ్ని. 1; 6. మందు: చూ, విషము. 6 (మందు.)

వల్లె. దే. వి. 1. తగులు. హరి.4,ఆ. 308: చూ, సూత్రము. 1;2. వరుణుని పాశము;3. చెప్పినది మరలఁజెప్పుట: చూ, వెండియు; అవ్య. 4. అంగీకారార్థకము: చూ, సమ్మతి. 1; వై. వి. 5.=వల్లి: చూ, వల్లి. 6.

వల్లెకోక. వా.వి. నాగులకోక: చూ, వస్త్రము.

వల్లెతాలుపు. దే. వి. రూ–వల్లెతాల్పు: చూ, వరుణుఁడు.

వల్లెతాల్పు. దే. వి. —పై.—

వల్లెవాటు. దే. వి: చూ, రూ—వలెవాటు—ఒలెవాటు–ఒల్లెవాటు. కళా. 8, ఆ. 156.

వల్వ. దే. వి: చూ, రూ-వలువ. (సన్నబట్టకు-య. 2, ఆ. 98.)

వల్వము. దే. వి. —పై.—

వశ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆఁడేనుఁగు: చూ, హస్తి; 2. గొడ్డుటావు: చూ, ధేనువు; 3. ఆవు: చూ, ధేనువు; 4. కూఁతురు: చూ, సూన. 1; 5. పెండ్లాము: చూ, భార్య; 6. ఆఁడుది: చూ, స్త్రీ; విణ. 7 లోఁకువై నది: చూ, వశము. 5. [లాడువాఁడు.

వశంవదుఁడు. సం. విణ. లోఁకువైనట్లు మాట

వశక్రియ. సం. వి. ఆ. స్త్రీ. వశముచేసికొనెడు మంత్రతంత్రాదికర్మము, వశీకరణయంత్రము.

వశత్వము. అం: చూ, సిద్ధులు.

వశపఱచు. మి. స. క్రి: (మి) అధీనముచేయు, స్వాధీనముచేయు. (తె.).— అప్పగించు, అప్పనసేయు, అలవరించు-అల్వరించు, ఒప్పగించు, ఒప్పనసేయు, ఒప్పించు. ("చూ, స్వాధీనము చేయు.")

వశము. సం. వి. అ. పుం. 1.=వసము. లోఁకువ: చూ, స్వాధీనము. తద్వి.-మారీభత్తు - మారీబత్తు; 5. కోరిక: చూ, వాంఛ; 3. ప్రభుత్వము: చూ, స్వారాజ్యము; 4. శక్యము: చూ, సాధ్యము. 2; విణ. 5. లోఁకువైనది, వశ: చూ, స్వాధీనము.

వశవర్తి. సం. విణ: చూ, విధేయుఁడు.

వశారోహము. సం. వి. అ. న: చూ, పుట్టగొడుగు.

వశి. సం. విణ (స్. ఈ. న్) 1. లోఁకువైనవాఁడు: చూ, స్వాధీనుఁడు; 2. ఇంద్రియ నిగ్రహము గలవాఁడు.

వశికము. సం. విణ: చూ, శూన్యము. 1.

వశిత్వము. అం: చూ, సిద్ధులు.

వశిరము. సం. వి. అ. న. రూ-వసిరము. 1. ఇందుప్పు: చూ, లవణము. 1; 2. గినియ, కిణియ*: చూ, శిరీషపత్ర; 3. నీటిబొట్టు: చూ, బొట్టు. 6; పుం. 4. ఉత్తరేను*: చూ, శైఖరికము; 5. గజపిప్పలి*: చూ, పిప్పలి. 1-౨.

వశిరుఁడు. సం. వి. అ. పుం: చూ, సూర్యుఁడు.

వశిష్ఠసంహిత. అం: చూ, సంహితలు.

వశిష్ఠసగోత్రము. అం: చూ, గోత్రము. 13.

వశిష్ఠస్మృతి. అం: చూ, మూలస్మృతులు.

వశిష్ఠుఁడు. అం: చూ, మహర్షులు.

వశీకము. సం. విణ. ఏనుఁగుఁ దిన్న వెలఁగపండువలె శూన్యవస్తువు: చూ, వస్తువు. 1.

వశీకరణము. సం. వి. అ. న. 1. మందుమాఁకుల చేత లోఁకువగాఁజేసికొనుట; అం. 2: చూ, తానములు (స-రి—హీనతానములు); 3. ఒకానొక మంత్రప్రయోగము: చూ, ఉపవిద్యలు.

వశీకరించు. సం. స. క్రి. మందుమాఁకుల చేత లోఁకువగాఁజేయు. [వైనది; ప్రణీయము.

వశ్యము. సం. విణ. మందుమాఁకులచేత లోఁకు

వశ్యుఁడు. సం.విణ: ఆశ్రితుఁడు, ప్రణేయుఁడు, వచనేస్థితుఁడు, విధేయుఁడు, వినయుఁడు.

వశ్యౌషధము. సం.వి. అ.న: (తె).-పెట్టుమందు.

వషట్కర్త. సం. వి. అ. పుం. 1. ఒకానొక హోత: చూ, హోత; 2: చూ, సంపాదకుఁడు; 3. ఒకానొక వాద్యము: చూ, స్వరము. 2.

వషట్కారము. అం: చూ, తానములు (ని-గ-హీనతానములు.)

వషట్కృతము. సం. విణ. అగ్నియందు వేల్వఁబడిన హవిస్సు: చూ, సాదము. (1)

వస. సం. వి. ఆ. స్త్రీ. 1. కడుపులో బొడ్డుక్రిందనుండెడి యుల్లిపొరవంటి క్రొవ్వు: చూ, వప. 1; వై. వి. (1).=వచా. రూ-వజె. (సం).-మార్వి, లోసుళ: చూ, విష *.

వసంతఋతువు. అం: చూ, వసంతము. 5.

వసంతకడిమి. ద్వ. వి. ధూళికదంబము*: చూ, హలిప్రియము. [(అంగము. 9.)

వసంతకము. అం: చూ, రాగాంగములు.

వసంతకుసుమము. సం. వి. అ. పుం. విరిగి*: చూ, శ్లేష్మాతకము.

వసంతకుసుమాకరము. అం: ఒకానొక దివ్యౌషధము. [సాంకుడుపులుంగు.

వసంతఘోషి. సం. వి. న్. పుం. కోయిల: చూ,

వసంత తిలక. అం: చూ, వృత్తము. 1. ("త-భ-జ-జ గగములు.8 యతి.ఛరఛందస్సు") (దీనినే సింహోన్నతము, ఔద్ధర్షణము, శోభావతి, మధుమాధవి యనికూడనందురు.) ("శ్రీరామ, సూర్యకు, ల-సింధు, సుధాంశు-సామ్య.")

వసంత తిలక భాణము. అం. (ఈ భాణము వరదాచార్యుఁడు వ్రాసెను): చూ, కావ్య నాటకములు.

వసంతదూతము. సం. వి. అ. పుం. 1. సురతము: చూ, సంయోగము; 2. పంచమస్వర ధ్వని: చూ, స్వరము. 2; 3. కోయిల: చూ, సాంకుడు పులుంగు; పుం. 4. చూతము*: చూ, సహకారము (మామిడి.)

వసంతదూతి. సం. వి. ఈ. స్త్రీ. పాదిరి*: చూ, స్థాలి. 2; 2. గచ్చె*: చూ, సోమరాజి; 3: చూ, వసంతమల్లిక*; 4. పాటల*: చూ, స్రివ; 5. పూలగురివెంద: చూ, శ్వేతపాకి.

వసంతద్రుమము. సం. వి. అ. పుం: చూ, వసంతదూతము. 4.

వసంతమల్లిక. సం. వి. ఆ. స్త్రీ. వసంతదూతి, ఒక రకముమల్లె*: చూ, హసంతి. 3.

వసంతము. సం. వి. అ. పుం. 1: చూ, ఋతువులు. (చైత్ర, వైశాఖమాసములు): చూ, మాసద్వయము; 2. ఒకానొక రాగము: చూ, స్వరము. 2. (చూ, అంగము 9=వసంతకము); 3. నల్లపెసర*. చూ, పెసర; అం. 4: చూ, జన్యతాళములు; దే. వి. (1) పసుపు సున్నము కలిపిన యెఱ్ఱని నీళ్లు: చూ, సలిలము.

వసతి. సం. వి. ఇ. స్త్రీ. 1. ఇల్లు: చూ, సదనము. 1; 2. ఉనికి: చూ, స్థానము. 1; 3. రేయి: చూ, రాత్రి; 4. బుద్ధాలయము: చూ, సదనము. 1, 5. పుట్టువు: చూ, సంభవము; దే. వి. (1) సౌఖ్యము: చూ, సంతోషము; విశే. (2) సౌఖ్యకరము.

వసనము. సం. వి. అ. న. 1: చూ, వసతి. 2; 2: చూ, వస్త్రము.

వసనాభి. వా. వై. వి.=వత్సనాభ: చూ, నాభి.

వసపడు. వై. అ. క్రి. (వసము+పడు.): చూ, వసపోవు.

వసపోవు. ద్వ. అ.క్రి. (వసము + పోవు) (పాం. చా. 2, ఆ.) శక్యమగు: చెల్లు, తీరు, పోలు, వసపడు.

వసము. వై. వి.=వశః. 1. స్వాధీనత. భార. విరా. 3, ఆ; హరి. ఉ. 8, ఆ. 127: చూ, స్వాధీనము; విశే. 2. అధీనము. హరి. పూ. 5, ఆ: చూ, వశము. 1; 3. శక్యము. హరి. పూ.3,ఆ: చూ, సాధ్యము. [వేసెడు కొయ్య.

వసల. దే. వి. రూ-వసలా. కొయ్యకు అదుకు

వసలా. దే. వి —వై.— [చూ, సదనము. 1.

వసార. దే. వి. రూ-వసారా. పంచోది, పంచే:

వసారా. దే. వి. --వై —

వసి. సం.వి. ఇ. పుం.1. ఉనికి: చూ, స్థానము.1; వై. వి. (1) కొనచెక్కిన కొయ్య; (2) మీఁదు మొనగా నాటిన మేకు: చూ, శూలము. 4; (3) ముల్లు (ఇదే కొఱ్ఱు). అం, భా. ద్వి. 218: చూ, సితాగ్రము; దే. ఉప. (4) మిక్కిలి. (క్రియకుముందు వసిమాలు వసివాడు వసివాఱు. విశేష్యమునకు ముందు వసితాఁకు మొ)

వసించు. సం. అ. క్రి. వాసముచేయు: రూ-వాసించు, అధివసించు, నివసించు. (తె)— ఇమ్ముకొను, ఉండు, కాఁపురించు, కొలువు, నడగొట్టు, నిలుచు-నిల్చు, వేంచేయు.

వసిగొను. దే.అ.క్రి. పూను: చూ, సమకట్టు. 2.

వసిరము. సం వి. అ. న: చూ, రూ-వశిరము.

వసివాళ్లు. దే. వి. బ. (వసివాడు+లు) మిక్కిలి వాడుటలు: కసుగందులు.
వసిష్ఠసంహిత. అం: చూ, తంత్రములు.
వసిష్ఠసగోత్రము. అం:చూ, గోత్రము. 3.
వసిష్ఠుఁడు. అం. 1: చూ, గోత్రము. 13. 2: చూ, సన్యాసి; 3: చూ, శాస్త్రప్రవర్తకులు; 4: చూ, బ్రహ్మలు.
వసుంధర. సం. వి.ఆ. స్త్రీ. నేల:చూ,భూమి.1.
వసుకము. సం. వి. అ. న. 1. చేవుటుప్పు: చూ, లవణము. 1; పుం. 2. జిల్లేడు. *: చూ, వికీరణము. 2;3. తెల్ల జిల్లేడు*: చూ,వికీరణము.2; 4. బకపుష్పము*: చూ, శ్రీవల్లి; 5. ఒకానొకతీఁగ*: చూ, వృక్షము.
వసుఖేటము. సం. వి. అ. న. ఒకరకము డాలు: చూ, హరిగ. [చూ, శ్వానబర్బర.
వసుగంధిక. సం. వి.ఆ. స్త్రీ. కుక్కవాయింట*:
వసుగర్భ. సం.వి. ఆ. స్త్రీ. పైఁడిమోలాలు: చూ, భూమి. 1. [మహాదేవ, అనుధారిణి.*.
వసుచ్ఛిద్ర. సం. వి. ఆ. స్త్రీ: మహామిద,
వసుద. సం. వి. ఆ. స్త్రీ: చూ,రూ-వసుధ. 1.
వసుదేవుఁడు. సం. వి. అ. పుం. కృష్ణుని తండ్రి: ఆనక దుందుభి.
వసుధ. సం. వి. ఆ. స్త్రీ. 1. రూ-వసుద. నేల: చూ, భూమి. 1; అం. 2: చూ,వృత్తము.1. (ఒక్కొకపాదమునకు రెండు సగణములు. 6వ ఛందస్సు.)
వసుధర్మిక. సం.వి. ఆ. స్త్రీ.లెంట, స్ఫటికము: చూ,స్థూలోచ్చయము.1 (రత్నములు.12-3.)
వసుధానగరము. అం. పశ్చిమ సముద్రమున నుండు వరుణునిపోలు. [చూ,భార్య. ౮౧.
వసుధార. సం. వి. ఆ. స్త్రీ. బుద్ధుని పెండ్లాము:
వసునామకము. సం. వి. అ. పుం.రాచేజిల్లేడు *: చూ, వికీరణము. 2. [చూ, శ్రీవల్లి.
వసుపట్టము. సం. వి. అ. పుం. బకపుష్పము*:
వసుబంధులు. అం: చూ, విశ్వేదేవులు.
వసుభ. సం. వి. ఆ. స్త్రీ. పునర్వసునక్షత్రము: చూ, సత్తు. 1 (రిక్క. ౭.)
వసుమతి. సం. వి. ఈ. స్త్రీ. 1:చూ,వసుధార; అం. 2: చూ, వృత్తము. 1. (ఒక్కొక్క పాదమున ఒకతగణము, ఒకసగణము. 6వ ఛందస్సు.)
వసుల. సం. వి. ఆ. స్త్రీ: చూ, వేశ్య.
వసులపాఁతఱ. దే. వి. ఒకానొక పందెపు కోడి పుంజు. సా. 2, అ. 126: చూ, పుంజు.
వసులు. దే. అ. క్రి. తొలఁగు: చూ,విరియు. 5.
వసువు. సం. వి. ఉ. న. 1. బంగరు: చూ, లోహము. 1; 2. రత్నము: చూ, స్థూలోచ్చయము. 1 (రత్నములు.); 3.ధనము:చూ,హిరణ్యము. 3; 4. బుద్ధి*: చూ, సౌగంధ్యము (రాజార్హము 1-3.); 5. నీరు: చూ, సలిలము; 6. జీవుఁడు: చూ, హంసుఁడు. 2; 7: చూ, వసుపట్టము. *; 8. పలుపు: చూ, సూత్రము. 1; 9. కిరణము: చూ, హాయనము. 2; 10 అగ్ని: చూ,వహ్ని.1; 11. వసువను రాజు: చూ, రాజు. 1; 12. విశ్వేదేవులలో నొకఁడు: చూ, విశ్వేదేవుఁడు; 13.కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు; 14. ఉచ్చింత*: చూ, కుండ. 5; 15. మధురరసము; స్త్రీ. 16. ఆవు: చూ, సౌరభేయి (ధేనువు.)
వసువులు. అం. గణాధి దేవతలు,అష్టవసువులు:- ఆపుఁడు (అప్పము), ధ్రువుఁడు, సోముఁడు, అధ్వరుఁడు, అనిలుఁడు, ప్రత్యూషుఁడు, అనలుఁడు, ప్రభాసుఁడు. (ఇవే మఱియొక విధము:-వరుణుఁడు, పృథుఁడు, నహుషుఁడు, జయుఁడు,అనిలుఁడు, విష్ణువు, ప్రభానుఁడు, ప్రత్యూషుఁడు. (8). [సూతపుత్రకుఁడు.
వసుషేణుఁడు. సం. వి. అ. పుం. కర్ణుఁడు: చూ,
వసూలు. వా. వి. ఆదాయము, జమ, రాఁబడిన ద్రవ్యము.

వస్త. సం. వి. ఋ. పుం. తండ్రి: చూ, సవిత.2.

వస్తము. సం. వి. అ. న: చూ, వస్త్యము.

వస్తాదు. వా. వి. 1. ఉపాధ్యాయుఁడు: చూ, సురాచార్యుఁడు (పంతులు.); 2. కసరతు నేర్పువాఁడు: పయిరుమాను- పైరుమాను, పయిలుమాను- పైలుమాను. (సం).-కణి, లుఠితుఁడు (చూ, సాదనకాఁడు.);3. శాణా కత్తి త్రిప్పుటలోనగు పనులయందు నేర్పరి: చూ, సమర్థుఁడు.

వస్తి. సం. వి. ఇ. పుం, స్త్రీ. 1.=బద్దె. (గుడ్డ పీలిక అని కొందఱు): చూ, వస్త్రము; 2. క్రిఁగడుపు, పొత్తికడుపు: చూ, వ్రేఁకటి.

వస్తువు. సం. వి. ఉ. న. 1. పదార్థము: చూ, సరకు. 2. తద్వి.-శూన్య వస్తువనకు.- పశీకము; అం. 2. నాటకలక్షణమందు.- వస్తువనఁగా కథ. దీనికే ఇతివృత్తమని పేరు. ఇది ఆధారక, ప్రాసంగిక భేదముచే ద్వివిధ మైనది. అధికారముచేఁగాని అధికారిచేఁ గాని నివృత్తమగునది. అధికారికము ఇది అప్రధానము. అధికారిఫలమందువాఁడు. ప్రసంగవశమునవచ్చినది ప్రాసంగికము. పతాక ప్రకరీ భేదముచేఁ ప్రాసంగికము ద్వి విధము, దూరవ్యాపి కథ పతాక. స్వల్ప కాల నివృత్తమవు కథ ప్రకరి, మొత్తము మువీఁద వస్తువు ప్రఖ్యాత, ఉత్పాద్య, మిశ్రమునను ముత్తెఱంగుల నొప్పుచున్నది. పురాణ ప్రసిద్ధము ప్రఖ్యాతము. కవికల్పిత ముత్పాద్యము, ప్రసిద్ధ కథకుఁ గొంత కల్పితము చేర్చుట మిశ్రమము ఇత్యాది.

వస్త్యము. సం. వి. అ.న. ఇల్లు: చూ, సదనము.1.

వస్త్రిగ్రంథి. సం. వి. అ. న, ఈ. స్త్రీ: చూ, వలపుకీలు.

వస్త్రచ్ఛేదకుఁడు. అం: చూ, జాతులు.

వస్త్రధారణ సమయము. అం. (ప్రభుత్వముగలుగును): చూ, గ్రహసమయములు.

వస్త్రనామాని. సం. వి. ఇ. పుం. ప్రవృత్తి*: చూ, సముద్రాంత. 3.

వస్త్రభేదకుఁడు. సం. వి. అ. పుం. బట్టలుకుట్టెడువాఁడు: చూ, సౌచికుఁడు.

వస్త్రము. సం. వి. అ. న. 1.=పాఁత: అంశుకము, కశిపువు- కసిపువు, కోకము, గుహీనము, దూష్యము, నకకము, పోతము- పోత్రము-ప్రోతము, వరండము, వసనము- వస్నము-వాసనము- వాసము. వాసస్సు, సిచయము. (తె).— కోక, గుండ-గుడ్డ, పాఁత, బట్ట, పలువ. తద్వి.-ఖర్పరము, ఖల్లము, ఖల్లి, చీరము; తద్వి.—౧. కోకకు:-అంబరము, అంశుకము, ఆచ్ఛాదనము, కర్పటము, కార్పాసము, కోకము, చీవ, చేల-చేలము, చేలిక, ఫాలము, బావరము, పంగము, వసనము-వస్నము- వాసము— వాసస్సు, సంవ్యానము. (తె. ప).—ఒలె-ఒల్లియ-ఒల్లె, కట్టనము, కప్పడము, కోక, గుడ్డ, గుత్త, చీర-చీఱ, చేల, జీబు, జేబు, తోఁపు, పచ్చడము, పడము, పాఁత-ప్రాఁత, పావడ, పుట్టము, బట్ట, వాసెన, సేల; ౨. కట్టుఁగోకకు:— అంతరీయము, అధోంశుకము, అపినద్ధము. ఆముక్తము, ఉపసంవ్యానము, పరిధానము. (అవ్య).-అంతరము. (తె).—కట్టుఁగోక, కట్టుబట్ట, మొలకట్టు, సమ్మకగలచీర; 3. క్రొత్తచీరకు:-అనాహతము, అహతము- ఆహతము, తంత్రికము, నవాంబరము, నిష్ప్రవాణి. (తె).— కోరికము, కోరా; ౪. మీఁగాలిదనుక నుండు కోకకు.— ఆప్రపదీనము, ప్రావారము. తద్వి.—అంగటట్టము, అరచేట్ట, గాగరా, తాబందు, దట్టము, పరికిణీ, పావడ, లంగ-లంగా, లుంగి-లుంగీ; ౫. పాడవు బట్టకు.—

ఆయామము. (తె).— ఉడుగర, కంగోరు, కంగోరుపావడ, చోఁపు, నిడుపు, నిడుపుకాసె, సోగ. (ఇది పావడవునకును వర్తించును.); ౬. ఎనుబగికిఁ గొన్నబట్టకు.— అసీతికము— అసీత్యము; ౭. పాదములదాఁకనుండు అంగికి.—అంగిక, ఉన్మక్తకము, శిరస్త్రాతము. (తె).-అంగి-అంగీ; ౮. అవికకు.—అంగిక-ఆంగిక, కంచుకము, కంచులిక - కుంచులిక, కింశుకము, కుర్పాసకము-కుర్పాసము — కూర్పాసకము-కూర్పాసము, చోలము. (తె) — కంచెల, కుపసము—కుప్పసము, చేఁగప్పు— చేన్నఁగప్పు, చేనుకట్టు-చేన్కట్టు, చేనుమఱువు, పంజే, రవిక-రైక-అయిక — ఱైక-అవిక; ౯. చొక్కాకు.—అంగరక్షు, అంగిక-ఆంగిక, అర్ధచోలకము, కుర్పాసకము-కుర్పాసము-కూర్పాసకము-కూర్పాసము, చోడము, చోలము, జామ, నిర్మోకము. (తె).—అంగరక-అంగరకా, అంగరేకు—అంగరేఖ, అంగి-అంగీ, అరచేట్ట, కబాయి—కబాయీ, కమీజో, కుపసము—కుప్పసము, కుబుసము, చేట్ట, చొకా— చొకాయ— చొకాయి— చొక్కా- చొక్కాయ- చొక్కాయి— చోగా, చోలా-చోలా, జోబ్బ, దుత్తాయి, నగ, పేరణి—పేరణము— పేరిణి. తద్వి.— (౧): కోట; (౨) దూదిబొంతచొక్కాకు:— కూర్పాసము, చోలకము; (౩.):(తె).-బనియను; (౪.): ఖేలకము- ఖోలకము; (౫): (తె).-చిందియ— చిందె;(౬): (తె) టెక్కీ; (౭.): కోలకము, మూర్ఖత్రాణము; (౮.) (తె).— షర్టు; ౯. బాలురదట్టికి—: అర్ధోరుకము, చండాతకము, చలనము, ధటి, పుముత్తరీయము. (తె).—ఇజారు—హిజారు, ఉడుపు, కచ్చె, కాస-కాసియ-కాసె-కుఱుచే, గుడిగి, చెడ్డీ-చెడ్డి-చెడ్డీ, చేల్లడము - చేల్లాడము, జీనపటాము, దట్టి-దట్టీ, దిండు-దిరిండు, పేటి-పేటీ, మొలదట్టి, లాగు, షరాయి. (ఇజారులోనగునవి చీలమండలవఱకును, లాగు (పంట్లాము) లోనగునవి మోకాలువఱకును ఉండును); ౧౦. నడికట్టుకు.— అధికాంగము, పరికరము, సారసనము. (తె).— కాసెకోక, దట్టి-దట్టీ, నడికట్టు, పేటి-పేటీ; ౧౧. అంగవస్త్రమునకు.—అంగవస్త్రము, అంశుకము, ఉత్తరవాసము, ఉత్తరాసంగము, ఉత్తరీయము, ఉపవీతము, కంబళిము, కత్ఛ్య, కర్పటము, చోడము, దీపము, పరిధానము, పరిచ్ఛాదనము, పరివరణము, ప్రావారము, బృహతి—బృహతిక, వస్త్రము, సంవ్యానము. (తె).— ఉత్తరిగము, ఒలె— ఒల్లియ- ఒల్లె, ఓణి-ఓణీ, కండువ- కండువా- ఖండువా, పంచియ— పంచె, బట్ట, బయిరవాసము— బైరవాసము; తద్వి.— (తె). కొల్లాయ పంచె, గావంచే; ౧౨. మగవానిబట్టకు.— ఉపసంవ్యానము. (తె).-సోవతి, పంచియ-పంచె, పచ్చడము, వేష్టువ; ౧౩. మడిబట్టకు.— (తె).- నారమడి, మడిపంచే, మడిబట్ట, మడుఁగు-మడువు—మడ్గు- మణుఁగు-మణువు, ముకుటము— ముక్కటము; ౧౪. బాలురకట్టుబట్టకు.- ఉరస్కటము, పంచావటము, వాలోపరీతము; ౧౫. ఉన్నిబట్టకు.- ఉన్నిబట్ట. తద్వి.— ప్లానలు, బనాతు; ౧౬. కంబళికి.- అవి: (చూ, రల్లకము); ౧౭. ఉదికినబట్టకు.— (తె).-చేలువ, చేలువబట్ట, పావడ, మడత, మడి, మడుఁగు-మడువు-మడ్గు—మడుపు- మణుఁగు-మణువు, వలిపము—వల్పము- వెలిపము; ౧౮. వెండిసరిగబట్టకు -(తె)-జేరబాజో, తగ్గటి— తగటీ, సేరాజో, మూతాబి, సరిగ - సరిగె, సిరాజి; ౧౯. కొత్తబట్టకు.-(తె).-కోరలి; ౨౦. ఎఱ్ఱగుడ్డకు.—లోచకము;

౨౧. శాలువకు.- మృగరోమజము, రాంకవము, శాలువ. (తె).- జోమారు, పోరువ, సాలు_సాలువ, సెల్లా-సేలు; ౨౨. సన్నబారచేఁపునకు._ (తె).—నేఁత; ౨౩. వెడల్పుబట్టకు.-పరిణాహము. (ఇదిపొడవునకును వర్తించునని కొందఱు); ౨౪. వితంతువుబట్టకు.— జోమారు, సయినుపంచే; ౨౫. కండువా పంచెకలిసినబట్టకు.— (తె).—జోమారు; ౨౬. మశతగుడ్డకు.- (తె.) జెమటపాఁత; ౨౭. తడిసినబట్టకు.- ఆర్ద్రవస్త్రము, జలార్ద్రము. (తె).- తడిబట్ట, తడుపంచే-తడుపంచె, తడుపు, పిడప, పొత్తియ-పొత్తు-పొత్తె, పాడుగు-పాడువు; ౨౮.తడితుడుచుకొనుబట్టకు.- కర్పటము, గాత్రమార్జని, ఝిల్లి-ఝిల్లిక, నక్తకము.(తె).-తడియొత్తు; ౨౯. చిన్నగుడ్డకు.- (చూ, తడిసినబట్ట; వస్త్రము.1-౨౭.);౩౦. చేతిగుడ్డకు.—(తె).-తువాలు_తువ్వాలు, రుమాలు- రుమాలువు; ౩౧. తెరచాఁపకు:—కాండపటము, జవనిక-యవనిక, తిరస్కరణి, ప్రతిసీర, వీరకము. (తె).- చాఁప, డ మా ను, తెరచాఁప; ౩౨. ప్రావరణవస్త్రమునకు.-(తె) పరవా; ౩౩. మధుపర్కమునకు.-ఆనందపటము,నవోఢావస్త్రము, మధుపర్కము; ౩౪. ముతకబట్టకు.-వరాటి,వరాళి—వరాసి; ౩౫. బారచేఁపునకు.-(తె).- బారచేఁపు- బారుచేఁపు, ఎబారకోక, ఔక్కుచేఁపు; ౩౬.అంచుకమ్ములులేనిబట్టకు.- మల్లు, మల్లుతాను,ముడిబట్ట, రేకు--- తేకు, సయిను-సైను; ౩౭. గొప్పవెలగలబట్ట. (సం).-మహాధనము; ౩౮. సన్నపుబట్టకు.-అంశుకము,దుకూలము, పటము, వసనము, వస్నము, సుచేలకము, సూక్ష్మవస్త్రము. (తె).—నేఁత, రవపాళము, రవసెల్లా, వలువ-వలువము-వలువు-వల్వ- వల్వము, సన్నపుబట్ట; ౩౯. గొప్పబట్టకు.-కులసము. (తె).— పెద్దబట్ట; ౪౦. మైనపుబట్టకు.—సిక్థవస్త్రము. (తె).— అత్తు-హత్తు, అత్తెము, మైనపుగుడ్డ, మైనపుజిడ్డు; ౪౧. పైఁటపావడకు.-(తె). నెటిక; ౪౨. సరిగతో నేసిన పట్టెకు.—(తె). పేటు; ౪౩. జంటనేఁతబట్టకు.- (తె).-గింటెము-గెంటెము, రెంటము— రంటెము— రేఁటెము, రెట్టు; ౪౪. గుడారమునకు.—మాష్యము (చూ, సదనము. 1.); ౪౫. టోపీలలోని భేదమునకు.-(చూ, సీసకము. 1.); ౪౬. కిరీటమునకు -(చూ, సీసకము. 1.); ౪౭. ఉదికిన దోవతిజోడుకు.- ఉద్గమనీయము; ౪౮. ఉదికిన పట్టుచీరకు.— పత్త్రోర్ణము. తద్వ.- పట్టుచీర, పట్టుపంచె, బతినీ (చూ, వస్త్రము. 1-౯౨.); ౪౯. వస్త్రపుటికి.- (తె) ఒడి; ౫౦. వస్త్రపుకట్టుకు.— ఒరగట్టు; ౫౧. కుచ్చెయిడినబట్టకు- (తె).-కుంచియ-కుంచె, నెటి-నెటిక; ౫౨: (తె).- అలుకుజోట్ట, పిడచేపాఁత- పిడుచేపాఁత; ౫౩. దోమతెరకు:- చతుష్కి, జాలిక, మశహరి. (తె).-దోమతెర; ౫౪. చేదరపుగుడ్డకు.-(తె)చేవుకము-చౌకము; ౫౫. మోటుగుడ్డకు.-(తె) జిడ్డి;౫౬. తెల్లనినాజూకుగుడ్డకు-(తె) పరకాళాగుడ్డ; ౫౭: (తె).— బరకము; ౫౮: (తె).— శేనుగుడ్డ; ౫౯. వరుసడ్డలపైనుంచెడి యొంటి గుడ్డకు. (తె).-కట్లంక;౬౦. పటకాలగుడ్డకు.- (తె). గోనెపణము; ౬౧. బొంతకు.-కంథ, కందాడిక-కదాడిక, ప్రోతము. (తె).-అంటెలు, గంత, జెడక, పప్పళిపచ్చేడము, బొంత; ౬౨. చింపిగుడ్డకు:-కంథ, కర్పటము, కుచేలము, చైత్రగంధ, నక్తకము, పటచ్చరము, ప్రోధము, సిచయము. (తె).— అంపియ-అంపె, అఱు, కప్పడము, కుచ్చేలి

గంత, కుచ్చెలిబొంత, గుంజ-గుడ్డ, చింపి, చింపిగుడ్డ, చీరిక, పాత-ప్రాత, పీలిక-పేలిక-పేలికె-ప్రేలిక, మెదుగుడు; ౧౩. మాసినబట్టకు.- ఆహతము, కర్పటము, నక్తకము. (తె).- కప్పడము; ౧౪. కవచమునకు.— (చూ, వారవారణము); ౧౫: (తె).- జేబుతువ్వాలు-జేబురుమాలు; ౧౬: (తె).- జేంబుకానా- జేముకాణము; ౧౭. నల్లబట్టకు.— చగలము. (తె) — నీలి, మంజిడి; ౧౮. తలకుఁజోట్టుకొను బట్టకు.- పరివేష్టనము. (తె).- పరివట్టము. (చూ, శీనకము. 1.); ౧౯. (చూ, వస్త్రము. 1-౩౧): తెరకు.-అపటి, కాండపటము, జవనిక-యవనిక, తిరస్కర (రి)ణి, ప్రతిసీర. (తె).- గండపడము, జేవనిక, తెర, పరదా-సీను; ౨౦. వ్రాఁత పని బట్టకు.— (తె).— కలంకారి; ౨౧. నీలకలధౌతవస్త్రమునకు: (తె).—కసీసము; ౨౨. కాషాయ వస్త్రమునకు.—కాషాయము. (తె).—కావి, కావిచీర, చేందుగు, తోఁపు; ౨౩:—కౌశేయము- కౌషేయము, చీనము. (తె).— తాపిత - తాపితా. (చూ, వస్త్రము. 1-౪౭); ౨౪. నారబట్టకు:- క్షౌమము, వల్కలము.— వాల్కము; ౨౫. నారచీరకు.-చత్వరము, చీరము, పుత్రిక, వల్కలము - వాల్కము. (తె).—నారమడి, నారచీర, పొత్తిచీరె, ముంగాముచీర, ముకుటము—ముక్కుటము; ౨౬. నూనెయగిసె నారచీరకు.-క్షౌమము; ౨౭. కుందేటిత్రుప్పటి చీరకు:—క్షౌమము; ౨౮. బిచ్చగాని బట్టకు:—చీవరము; ౨౯. చైత్రకునిబొంతకు.— చైత్రగంధ; ౩౦. సన్యాసులబొంతకు.—కుచేలము. (తె)- కుచ్చెలిగంత, కుచ్చెలిబొంత; ౩౧. పటరచితమకుటమునకు.— (తె).— కుళాయ-కుళాయి-కుల్లా-కుల్లాయ-కుల్లాయి, తాజా, తపాగము-తపారు; ౩౨. వెలిపట్టుచీరకు,— క్షోమము-క్షౌమము, ఖర్మము, దుకూలము- నేత్రము. (1). తద్వి.— (౧.) కేంజాయైనపట్టుచీరకు.- (తె).-తాపిత-తాపితా. (౨.) పచ్చపట్టుచీరకు.- (తె).— మాందాళి. (చూ, వస్త్రము. 1-౪౭.); ౩౩. వెలిబలువకు.-కంచుకము.(తె).-తెల్లని బట్ట, తెల్లనిచీర; ౩౪:—ఉల్లోచనము,వితానము. (తె).— చేందువ, మేలుకట్టు; ౩౫. వస్త్రముకొనకు:-(చూ, వత్తె. 1-2); ౩౬. సాంద్రవస్త్రమునకు.— (తె).— గడితము, సుగ్గడితము; ౩౭. సన్యాసులకాటికి.— కర్పటము, చివరము, చీరము, చీవము, చీవరము, చీరఖండకము, కాటి. (తె).— కప్పడము, కావులు. (చూ, వస్త్రము. 1-౩౦); ౩౮. ముఱుఁగుచీరకు.- యవనిక. (తె) - తెర; ౩౯. శృంగారోత్తరీయమునకు.— (చూ, వస్త్రము. 1-౧౨). (తె).— ఒలెవాటు-ఒల్లెవాటు- వలెవాటు- వల్లెవాటు, పయఁట- పయిఁట-పయ్యఁట- పయ్యెఁట- పైఁట, పయ్యఁద— పయ్యెఁద; ౪౦. పుత్తోత్పత్తి కోకకు -(తె).-ఒలె-ఒల్లియ-ఒల్లె, ఒల్లెచీర, వల్లెకోక. (నాగులచీర, గళ్లచీర అనియు వాడుక.); ౪౧. చిత్రవర్ణపు కోకకు.-(తె).- ఓరవలి, కలికంచెచీర, కస్తురిమల్లెచీర, వన్నెచీర; ౪౨. ఎఱుపుమించిన పసుపువన్నెచీరెకు.— మాంజిష్ఠము; ౪౩. రక్తకము.(తె)-తోఁపు; ౪౪. పాడవన్నెకోకకు.-(తె).-హేరవళి-హేరావళి, హారవలి- హోరవలి; ౪౫.చిత్రవర్ణవస్త్రములు.- (తె).—కుసుమచౌక, ఏనుఁగడుగు, పట్టెమాఱుపు; పప్పళి; బవంతి; బొమ్మంచే; మంజిడి; వన్నియ— వన్నె— వన్నెచీర;

౯౬: (తె).- పొత్తి- పొత్తిక- పొత్తియ, పొత్తు, బొమ్మచీర; ౯౭. కపిలవర్ణముగల చీరకు.- (తె).— మాదవళము- మాదళము- మాదావళము- మాదావళి; ౯౮: (తె).- మయిల-మైల,, మయిలకోక- మైలకోక; ౯౯: (తె).-మేలుకమ్మచీర; ౧౦౦. ముదుగుకోకకు.- వరాశి, స్థూలశాటకము; ౧౦౧. చలువచీరకు.- నిచోళము, ప్రచ్ఛదపటము; ౧౦౨. కప్పుకొనుకోకకు.-నివీతము; ౧౦౩. పఱచెడుబట్టకు.- ప్రచ్ఛదపటము. (తె).- పచ్చడము. (చూ, వస్త్రము.1—౧౦౧.); ౧౦౪. మంచికోకకు.— పటము, సుచేలకము. (చూ, వస్త్రము. 1-3౮.); ౧౦౫. నూలుబట్టకు.- కార్పాసము, ఫాలము, వంగము. తద్వి.- కౌశేయము; ౧౦౬. దుప్పటికి.-కుంబ, చరకము, చోటి-జోటి, ద్విపటము-ద్విపటి, నిచోళము, నిశారము-నీశారము, పరిచ్ఛదనము, శాటి, స్థూలశాటకము. (తె).— తోడుగు- తోడుపు- తోడ్గు, దుప్పటము— దుప్పటి— దుప్పటీ— దువ్వటము, దూవలువ- దూవల్వ, పచ్చడము, వీణము- వీణాము, హసావళి. (చూ, వస్త్రము. 1-౧౦౦). తద్వి.-(౧.)(తె).-రగ్గు, రజాయి; (౨) దుప్పటీలోసగమునకు.- (తె).-రేకు- శేకు; ౧౦౭. వీణెలోనగువానియొఱకు-.నిచోళము, పంజరము, ప్రచ్ఛదపటము. (తె).— గవిసెన (చూ, నిచోళము. 1.). తద్వి.-ఖడ్గాదుల యొఱకు.— పరిత్యాకారము; ౧౦౮. (తె).- జిలిబిలిచీర; ౧౦౯. చిత్తరువు వ్రాయు వస్త్రాదికమునకు.— పటము; ౧౧౦. స్త్రీపార్శ్వచేలాంచలమునకు -(తె).- పంజెఱగు; ("చూ, స్థూలశాటకము."); 2. కోక: చూ, వస్త్రము. 1—౧; అం. 3: చూ, ఉపచారములు; 4: చూ, ఐశ్వర్యములు; 5: చూ, అష్టభోగములు, భోగములు; 6: చూ, అలంకారములు.

వస్నప. సం. వి. ఆ. స్త్రీ. సన్నపువరము: చూ, స్నాయువు.

వస్నము. సం. వి. అ. న. 1: చూ,వస్త్రము.1; 2. ధనము: చూ, హిరణ్యము. 3; 3. కూలి. (జీతము అనియు): చూ, సంబళిక. 2; 4. వెల: చూ, విలువ; 5. కన్న:చూ,లోచనము; 6. బరిణె: చూ, హరివాణము: (చూ, పాత్రము. 6-3.) [వ్యవధానము. 3.

వస్త్రాచ్ఛాదనము. సం.వి.అ. న. ముసుఁగు:చూ,

వస్త్రాదికృతచ్ఛత్రము. సం. వి. అ. న. గుడ్డలో నగువాని గొడుగు: చూ, వారిత్ర.

వస్వౌకసార. అం. 1. కుబేరునిపట్టణము; చూ, సీమ. (1) (దేశములు); 2. అమరావతీ పట్టణము: చూ, సీమ. (1) (దేశములు.)

వహతి. సం. వి. ఇ. పుం. 1. ఎద్దు: చూ, వృషభము. 1; ఈ. స్త్రీ.2.నది: చూ, ప్రోదని.2 (నది.)

వహతువు. సం. వి. ఉ. పుం. 1. ఎద్దు: చూ, వృషభము. 1; 2. పథికుఁడు: చూ,వాటచారి.

వహతేబ్రాహ్మణులు.అం: చూ,వక్తారిబ్రాహ్మణులు.

వహనము. సం. వి. అ. న. 1. వహించుట:చూ, సంస్కృతి. 2; 2. ఓడ: చూ, వోడము.

వహము. సం. వి. అ. పుం. 1. ఎద్దుమూఁపురము: చూ, స్కంధము. 1; 2. రూ-వాహము. గుఱ్ఱము: చూ, హయము, 3. పదియాఱుతూములు; 4. ఆవులయూపిరి: చూ, వాయువు; 5. గాలి: చూ, వాయువు.

వహరువు. సం. వి. ఉ. పుం. నరము: చూ, స్నాయువు.

వహి. సం. విశే. (న్. ఈ. న్) 1. వహించువాఁడు: చూ, స్వీకర్త; 2. పీఠ: చూ, హరిలాంఛనము; దే. వి. (1) లెక్కలపుస్తకము: చూ, సంపుటము. 3; (2) పుస్తకము: చూ,

సంపుటము. 3; (3): చూ, విధము. 1. పాండు. 4, ఆ. 184.

వహించే. సం. స.క్రి. తాల్చు: చూ, స్వీకరించే.3.

వహిత్రము. సం. వి. అ. న. దోనె: చూ, హోడము.

వహేలనము. సం. వి. అ. న. తిరస్కారము: చూ, హేళనము. తద్విశేషములకు:- చూ, హేళనము.

వహేలనుఁడు. సం. విశే. 1. తిరస్కరింపఁబడినవాఁడు: అవగణితుఁడు, అవజ్ఞుఁడు, అవమతుఁడు, అవమానితుఁడు, అవరీణుఁడు, ఏకతరుఁడు, పరాజితుఁడు, పరాభూతుఁడు, పరిభూతుఁడు. (తె).— తెగడికమానిసి; 2. ఓడినవాఁడు:_పరాభూతుఁడు.

వహ్ని. సం. వి. ఇ. పుం. 1. (హవ్యమును దేవతకుఁబొందించేవాఁడు) తద్వి.-౧. అగ్నులు:- గార్హపత్యము, ఆహవనీయము, దక్షిణము, నిర్మంథ్యము, వైద్యుతము, శూరము, సంవర్తము, లౌకికము, జాఠరము, విషకము, క్రవ్యాత్తు, క్షేమవంతము, వైష్ణవము, దస్యుమంతము, బలదము, శాంతము, పుష్టము, విభావసువు, జ్యోతిష్మంతము, భరతము, భద్రము, స్విష్టకత్తు, వసుమంతము, క్రతువు, సోమము, పితృమంతము, అంగిరస్సు (27); ౨. ఆయుర్వేదౌషధములు వండుటకు వలసిన అగ్నులు.-దీపాగ్ని, కమలాగ్ని, మందాగ్ని, గాధాగ్ని; 3. అగ్నిపంచకము.— బుద్ధి, ఉదానము, చక్షువు, రూపము, పాతము(5); ౪. అగ్నిహోత్రుని జిహ్వలు.- కాళి, కరాళి, మనోజవ, ధూమవర్ణ, స్ఫులింగిని, విశ్వపద. (6); (౧_౨_౩_౪ ఇందుల పదములను శీర్షికాపదములుగ చేర్చలేదు); అగ్నికి:- అంకతి, అంగారకము, అంగారము- ఆంగారము, అంచతి, అగ్ని, అగ్నిహోత్రము, అగ్నిహోత్రుఁడు, అనలము, అనలుఁడు, అప్పిత్తము, అభిప్రియము, అయఃపచి, అశ్వత్థుఁడు, అసితార్చి, ఆరము, ఆశము, ఆశరుఁడు, ఆశిరము, ఆశుశుక్షణి, ఆశ్రయాశి (సి), ఆశ్రయాశుఁడు, ఈషిరుఁడు, ఉదర్చి, ఉద్ధ్యము, ఉల్క, ఉషర్బుధుఁడు, ఉష్ణము, ఊర్ధ్వశిలము, ఏధతుఁడు, క, కతమాలము, కపిలుఁడు, కర్కము, కపాకుఁడు, కాయేంధనప్రియము, కీలకము, కీలి, కుతపము, కుధాకువు, కుశాకరము, కుషాకువు, కృత్తిక, కృపీటయోని, కృశానువు- కృషాణువు, కృష్ణవర్త్మ, కృష్ణార్చి, కృష్ణుఁడు, కేతువ్ర, కోసలము, ఘాసి, ఘృతదీధితి, ఘృతదిధ్ధచి, గర్భము, గుల్మి, గోపతి, చతుశ్శృంగము, చిత్యము, చిత్రభానువు, ఛాగరథము, ఛాగవాహనుఁడు, ఛిదిరము, జగత్ను (న్న) వు, జన్యువు, జసురి, జాతవేదుఁడు, జుహూవాణుఁడు, జ్వలనము, జ్వాలాజిహ్వుఁడు, జ్యోతి, త, తనూనపాత్తు, తపువు, తమోఘ్నుఁడు, తమోపహుఁడు, తరము, తుత్థము, తుషాగ్రిహుఁడు, త్రిధాముఁడు, దమునసుఁడు, దహనుఁడు, ధనంజయుఁడు, ధమనుఁడు, ధూమకేతువు, ధూమధ్వజుఁడు, నాచికేతుఁడు, నారాయణుఁడు, పచి, పర్వరీకుఁడు, పవనతనయుఁడు, పాంచజన్యుఁడు, పాచకుఁడు, పావకుఁడు, పింగళుఁడు, పీనువు, పృథువు, ప్రజ్వలనము, ప్రభాకరుఁడు, బభ్రువు, బర్హి, బర్హిశ్శుష్మ, బర్హిస్సు, బహుళుఁడు, బృహద్భానువు, భాస్కరుఁడు, భుజి, మ, మంత్రదీధితి, మలిమ్లుచుఁడు, రోహితాశ్వుఁడు, వమి, వల్లూరము, వసువు, వాయుసఖుఁడు, విభాకరుఁడు, విభావసుఁడు (వు), విరోచనుఁడు, విశ్వప్సుఁడు, వీతిహోత్రుఁడు, వైశ్వానరుఁడు, శమీగర్భము, శిఖావంతుఁడు, శిఖి, శుక్రుఁడు, శుచి, శుష్క, శుష్కము,

శోచిష్కేశుఁడు, శోణము, సధి, సప్తజిహ్వుఁడు, సప్తదీధితి, సప్తహస్తుఁడు, సప్తార్చి, సమంతభుక్కు, సమిధుఁడు, సర్వభక్షకుఁడు, సృదాకువు, స్వర్ణదీధితి, హరి, హవ్యవహుఁడు, హవ్యవాహనుఁడు, హసనీమణి, హిరణ్యరేతసుఁడు, హిరణ్యరేతుఁడు, హుతభుక్కు, హుతవహుఁడు, హుతాశనుఁడు. (తె. వ).- అంటనిజేజె (అంటరానివేల్పు), అగిని, అగ్గి, అన్నితిండికాఁడు, అన్నిఁదినువాఁడు, ఇంగలము- ఇంగిలము, ఎఱుపులు, ఎఱ్ఱనివేలుపు, ఏడికవజీరు, ఐదార, అయిరుపు-ఐరుపు, కణఁకు, కప్పుఁదెరువుజాడ, కప్పుఁదెరువుదారి, కప్పుత్రోవరి, కప్పుఁదెరువరి, కరువలివిందు, కిత్తు, గాడుపుసంగడీఁడు, గాలిచూలి, గాలినెచ్చెలి, చేవుగంటి-చాగంటి, చిచ్చు, జంటమోములవేలుపు, డిగ్గి, తగరుబాబాసామి, తగరుగవుతు-తగరుకౌతు, తిగకాళ్లదేవర, తెమ్మెరచెలి, తెఱ-తెఱ్ఱ, దంటమోములదేవర, దుగమోములవేల్పు, దుగమోములయ్య, దుగమోరపాదుసా, నాల్గుకన్నులవేల్పు, నిప్పు, నిప్పుక, నీటికానుపు, నీటిచూలి, నీటిబిడ్డఁడు, నీరుపాప, నీరుపుట్టువు, పుబ్బుపూనిసువు, వయిరవులు- వయిరాలు-వైరవులు-వైరాలు, వినుమనుమఁడు, వేఁడివేలుపు, వేల్పుల మొగము, సతనాలుకల దునీఁడు, సతనాల్కలజేజే, సతనాల్కలపాదుసా, సెగఱేఁడు. ("చూ, హుతాశనుఁడు."); తద్విశేషములు.— ౧: (చూ, త్రేతాగ్నులు). (తె).— ముచ్చిచ్చు, ముయ్యగ్గి; ౨. యజ్ఞాగ్నికి.— ఉద్ధవము, క్రతుపావకము, యజ్ఞవహ్ని, యజ్ఞాగ్ని, యాగాగ్ని; ఉపచాయ్యము, పరిచాయ్యము, సమూహ్యము; ౩. గార్హపత్యాగ్నిలోనుండి యొత్తిదక్షిణాగ్నియందుంచిన అగ్నికి.- ఆనాయ్యము; ౪. చయనాగ్నికి.— చయనము, చేయము. (తె. వ).— వరువడము; ౫. వేదప్రణిధానాగ్నికి.— జామదగ్ని; ౬. జంతువుయొక్క యాకారముగల తిన్నెలోని అగ్నికి:- చయనము; ౭. యజ్ఞమునందు వేదికకుఁబడమట గుండ్రని గుండమునందు అగ్నికి.— గార్హపత్యము; ౮. శకటముత్రొమ్ముపై మంచెడు అగ్నికి.- (తె). తలకొఱవి; ౯. విచ్ఛిన్నాగ్నిని మరలఁగూర్చుటకు —పునస్సంధానము; ౧౦. అగ్నిసంస్కారమునకు:— సంకృతి; ౧౧. హోమరహితాగ్నికి:- సభ్యము; ౧౨. మంత్రాగ్నికి:— ప్రణీతము; ౧౩. అగ్నిమయమునకు.-అంగారము. (తె). చిగుర్చు, చిచ్చేఱ-చిచ్చేఱ, నిప్పులగుంపు; ౧౪: అగ్నికణము, కుక్కుటము, విస్ఫులింగము, షణ్ముఖి, స్ఫులింగము. (తె).— అదరులు, నిప్పు, నిప్పుకలు, నిప్పులు, మిణుఁగు-మిడుఁగులులు— మిణాఁగురులు—మినుఁగురులు-మిడుఁగులు—మిఱుఁగులు; తద్వి.- (తె) — తుట్ట; ౧౫. మేఘాగ్నికి.—ఇరమ్మదము, నిర్ఘాతాగ్ని, మేఘజ్యోతి, వజ్రాగ్ని; ౧౬: అనలము, జఠరాగ్ని; ౧౭. కాలాగ్ని; ౧౮. పర్యగ్నికరణాది పశు సంస్కారమునకు:— వ్యంజనము; ౧౯. నీరుపోసిననిప్పునకు:—(తె). కుమ్ము; ౨౦. జ్వాలలేని నిప్పునకు:— (తె). కుమ్ము. (సం).—ఉల్క, కంతనీలకము; ౨౧. తృణాగ్నికి:- వత్సలము; ౨౨. ఉల్కాగ్నికి.—(చూ, రిక్క. ౨. 2171పొరట); ౨౩. కార్చిచ్చునకు.— ఖ, దవము—దావము. (తె).-ఎరగలి—ఎరవలి, కారగ్గి, కారుచిచ్చు-కార్చిచ్చు-కాఱుచిచ్చు-కాఱ్చిచ్చు; ౨౪. కొఱవికి.—అలాతము, ఉల్ముకము, జ్వాలదంగారము. (తె).—కడకొఱవి, కొఱకచ్చు, కొఱవి; ౨౫: ఇంగలము, కప్రము, కరీషాగ్ని, ఛగలము, ఛాగణము. (తె).- పిడకనిప్పు; ౨౬. మంటకు.- అగ్నిజారము,

అగ్నిజ్వాల, అగ్నిశిఖజరాయువు, అగ్నినిర్యాసము, అగ్నిశిఖ, అర్చి, ఇ, కాఘృణి, కీలము, కేల, జ్వలనము, జ్వాల, జ్వాలము, జ్యోతి, తిట్టు, పరిజ్వలనము, మయూఖము, వర్చస్సు, వహ్నిజాతము, హేతి. (తె).— ఏర్పు, కనలు, తమట, సెగడి, మంట, సెక-సెగ-సెవ; ౨౭: అంగారశ్య. (తె).- బొగ్గులకుప్ప; ౨౮. బడబాగ్నికి.- ఔర్వము, కాకధ్వజము, కాష్ఠధృక్కు, కోశాతకి, ఘోరధ్వని, తృణధృక్కు, పాతాళము, బడబాగ్ని, బడబానలము, బాడబము, వడవాముఖము, వాణిజము, సలిలేంధనము, స్కంధాగ్ని. (తె) — నీరుచిచ్చు-నీర్చిచ్చు, మున్నీటియగ్గి, వార్వపుటగ్గి; ౨౯. బొగ్గుకు.— (చూ, బొగ్గు.); ౩౦. అగ్నిభేదములు.—అనలము, కుకూలము, ఛగలము, వత్సలము; ౩౧. భస్మమునకు.— (చూ, భస్మము, చూ, సిగరి. 1.); ౩౨. ఊముకనిప్పునకు.— కుకూలము, కులాలము, కుకూలము, తుషానలము, ముర్మురము. (తె).— ఊముకనిప్పు, కుమ్మ, కుమ్ము; ౩౩. హోమకుండమునకు.- కుండము. (తె).—కొండము-గుండము; త్రేతాగ్నులు= ఆహవనీయము, దక్షిణాగ్ని, గార్హపత్యము ఇవి క్రమముగా వేదికిఁబూర్వ దక్షిణ పశ్చిమ దిక్కులయందుండును. పంచాగ్నులు= పైమూఁడును సభ్యము, అపసధ్యము. సభ్యాపసధ్యములు ఈశాన్యదిక్కునందుండును. సామాన్యాగ్నుల భేదములు.=అనలము, కుకూలము, ఛగలము, వత్సలము. అనలము మొదలగువాని కర్థములను ఆయాపదములకడఁజూచి తెలిసికొనవలెను.(చూ, అగ్నులు).అగ్నిచటాత్కారము సంకాగము.); ("చూ, హుతాశనుఁడు."); 2. చిత్రమూలము*: చూ, వహ్నిసంజ్ఞకము; 3. గుజ్జము: చూ, హయము.

వహ్నిగర్భ. సం. వి. అ. స్త్రీ. జమ్మి*: చూ, శమి.

వహ్నిగర్భకము. సం. వి. అ. పుం. రావి*: చూ, శ్యామలము. 2. [వహ్ని. 1-౨౬.

వహ్నిజాతము. సం. వి. అ. పుం. మంట: చూ,

వహ్నిజ్వాలము. అం: చూ, నరకములు.

వహ్నిదేవత. సం. వి. అ. స్త్రీ. ప్రతిపత్తు. (తె). పాడ్యమి: చూ, హరివాసరము.

వహ్నిశిఖము. సం. వి. అ. న. 1: అగ్నిశిఖము, కాంతరజము, కాలేయకము, కాలేయము, కావేరము, కశ్మీరజన్మ- కాశ్మీరజన్మము- కాశ్మీరజము, కాశ్మీరము, కుంకుమము, కుచందనము, కుబేరము, కుసుంభము, కుసుమాత్మకము, కేసరవరము, గణేశభూషణము, గాంధారము, గుడము, గోనసము, ఘుస్రము, ఘ్రుస్రము, ఘుసృణము, చందనము, చంద్రిక, చారువు, జాగుడము, ధీరము, నాగజము, నాగసంభవము, పిశునము, పీతనము, ప్రియంగువు, రక్తము, రక్తాంగము, రక్తసరోరుహము, రుధిరము, రోహితము, లోహితచందనము, లోహితము, వరము, వీరము, సంకోచపిశునము, సంకోచము, సిందూరము, సీమంతమండనము, సూర్యరక్తసంజ్ఞము, సైమంతికము, సౌరభము. (తె. ప).-కుంకుమ పువ్వు—కుంకుమపూవు, కుంకుము, చేందురము, చేంద్రము, చెందిరము- చెంద్రము, చెందిరము-చెంద్రిమము,దీరము, సిందురము-సిందూరము. (చూ, రాజార్హము. 1-౮౩-(౬.); 2: అగ్నిశిఖము, కమలోత్తరము, కరటము, కుసుంభము, పిణ్యాకము, బాహ్లికము-బాహ్లీకము, మహారజనము. (తె. వ).-కుసుంబపువ్వు—కుసుంబా- కుసుమ—కుసుమపూవు, చేందురపూవు, చెందిరిక-చెంద్రిక. తద్వి.- అడవికుసుంబపువ్వునకు.-కౌసుంభము.[రక్త.

వహ్నిసంజ్ఞిక. సం. వి. అ. స్త్రీ. కృత్తిక: చూ,

వహ్నిసంజ్ఞికము. సం. వి. అ. పుం: అగ్ని, అగ్నిజారము, అగ్నిమాత, క్రిమికంటకము, క్రిమికంటకము, చిత్రచరణము, చిత్రము, చిత్రమూలము, చిత్రాంగము, జ్యోతిష్మము, దహనము, ద్వీపినామాపచనము, పాఠి, పావకము, వహ్ని.*తద్వి:-అగ్ని, కాలము,కాలమూలము, చిత్రాంగము, క్రిమికంటకము. (మి. ప.).— ఎఱ్ఱచిత్రమూలము. *.

వళక్షము. సం. వి. అ. పుం, విణ: చూ, రూ-వలక్షము. (రూ—బలక్షము అనికొందఱు.)

వళవు. దే. వి. 1: చూ, విధము. 1; 2: చూ, వెరవు. 1.

వళాంధ్రబ్రాహ్మణులు. అం: చూ, ఘూర్జరబ్రాహ్మణులు. 2118 పొరట.

వళాగ్రము. దే. వి. క్రిముకభేదము: చూ, స్రింసి. 1 (పోఁక).

వళావళి. దే. వి 1. కుతూహలము. ప్రభా. 2, ఆ. 70: చూ, వ్యసనము.8; 2: చూ, విజృంభణము. భాను. 3, ఆ; వసు. 3, ఆ. 132;

వళావళికాఁడు. దే. వి: చూ, వ్యర్థభాషణుఁడు: అం, భా. తృ. 12. [నుండు వాఁడు.

వళావళికాయ. దే. వి. కుతూహలము తో

వళి. సం. వి. ఇ. స్త్రీ. రూ-వలి. 1. కడుపుమీఁది ముడుత: (తె). ఉగ్గులు, తరులు-తెఱలు, నెత్తులు, నొక్కులు, ముక్కులు. ("చూ, ముక్కులు."). తద్వి.— కడుపుమీఁది త్రివళులు: (తె)— ముత్తరంగలు, 2. బట్టనెఱి: ఊర్మి-ఊర్మిక, కక్ష-కక్షము, కచ్ఛము, కుచ్చి. (తె).— ఉగ్గు, కచ్చె, కుచ్చె— కుచ్చెల- కుచ్చిళ్లు— కుచ్చెళ్లు, చింగు—చెంగు, నెఱి- నెఱిక, నొక్కు, పింజె, ముడుత,ఱింగులు. (తద్వి.-౧. వెనుకప్రక్క—జేరలాడు కొంగునకు.—కక్షము; ౨. అంగవస్త్రపు కొంగునకు.— కక్షము; ౩. క్రొత్త బట్ట మడతలోనున్న తక్కువచెంగునకు.-(తె). పిక్కు; ౪. కోక యొక్క కట్టుకొను చెఱఁగునకు.- (తె).— కట్టుఁగొంగు("చూ, మైజాఱు."); ౫. ఆఁడుదానికోక కుచ్చెళ్లకు.-వలిభము; ("చూ, సింజె. 1—2—3—4.")

వళితకోశము. సం. వి. అ. పుం. మొగ్గ వ్రాలిన యుపస్థ: చూ, స్మరాంగారము(భగము.12.)

వళిరుఁడు. సం. విణ: చూ, రూ- వలిరుఁడు— వళీరుఁడు.

వళీరుఁడు. సం. విణ. —పై.—

వళుకు. దే. వి. 1. తగవు: చూ, రూ-వలుకు. రా, వి. 4, ఆ. 90; 2. అపదేశము. ఆం, పదా. నర. 65: చూ, వ్యాజము. 1.

వళులు. పా. 1. దీనికిఉపమానములు.- తరంగములు, నిచ్చెనమెట్లు, మేడమెట్లు, ఇసుకతరంగములు; అం. 2. (పురుషుని కడుపుపై ముడుతలు): చూ, లక్షణాంగములు. (ఒకటి గలిగిన శస్త్రహతుఁడగు. రెండు గలిగిన స్త్రీల గెలుచును. మూఁడుగలవాఁడు యోని సుఖమునొందును. నాలుగుగలిగిన సుపుత్రవంతుఁడై పరాక్రమశాలి యగును. పార్శ్వముల వంకలైయున్న సంతసము గలుగును.); 3. (ఆఁడుదాని కడుపుపైముడుతలు.): చూ, స్త్రీలక్షణాంగములు. (జలతరంగములవలె మూఁడు కనుపించియున్న నుత్తమురాలగు.)

## వా

వా. సం. అవ్య. 1. ఇవార్థము, వలెను; 2. ఇతరవ్యవచ్ఛేదార్థకము: అయ్యావే, 3.అల్లైన నిల్లైనను: చూ, వికల్పార్థకములు; 4. నూతనకల్పము; 5.నిశ్చయార్థకము: చూ, సత్యము. 1; 6. మఱియొకటియు: చూ,సముచ్చయము. 1;

7. తిరుగులాడుట, విహారము: చూ, సంచారము; 8. మంచికల్పము: చూ, సుకల్పము; వై. వి.=వాక్. రూ–వాయి. (1) నోరు: చూ, వదనము. 1; (2): చూ, వాదర. జై 2, ఆ. 79; (3) మొగము: చూ, వదనము. 2.

**వాంకము.** సం. వి. అ. పుం: చూ, సముద్రము.

**వాంచు.** వై. ప్రే. వంగఁజేయు: చూ, రూ–వంచు. 2.

వారు. వై. వి. 1.=వరత్రా. రూ-వాఱు. తోలుచీలిక: చూ, వరత్ర. తద్వి.—చివ్వ. చెక్కు; వై. అ. క్రి. 2. ఉడుగు, అడఁగు. భార. ఆది. 6, ఆ; భార. శాం. 6, ఆ (దీనికవ్యతిరేకక్త్వార్థకమందును వ్యతిరేకార్థకవిశేషణమునందును మాత్రము ప్రయోగముకానఁబడెడి.): చూ, స్రుక్కు. 4; 3: చూ, స్రవించు. "గంజివారెను"; దే.స.క్రి. 4. రెండుచేతులతో తాటాకు ఓరచివ్వు; ప. 5. తత్సమ దుమంతంబులకుఁ గొన్నింటికి ద్వితీయా

బహువచనంబు మీఁదఁ బూజ్యతయందు వారగు. "శ్రీరాములవారు" మొ. అర్థవిశేషంబున నేకవచనములమీఁదను గొన్నియెడలఁ గానగు. "అయ్యవారు, అమ్మవారు, దేవరవారు, (చూ, గారు.)"

వారుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

వారుచు. వై. క్రి. 1.రూ-వార్చు. వారఁజేయు; దే. అ. క్రి. 2. ఆచమించు. రూ-వార్చు; స. క్రి. 3. రూ-వార్చు: చూ, ప్రతీక్షించు.

వారుతము. సం. వి. అ. న. ఖట్టి: చూ, శవయానము.

వారుణము. అం: చూ, ఉపపురాణములు.

వారుణాస్త్రము. అం: చూ, అస్త్రములు.

వారుణి. సం. వి. ఈ. స్త్రీ. 1. పడమటిదిక్కు: చూ,వారిత్తు. 1; 2. సారాయి:చూ,సుర.2; 3. శతభిషము: చూ,రిక్క; 4. ఒకగతిక*: చూ,తృణము. 1; ఇ. పుం. 5. అగస్త్యుఁడు: చూ, సన్యాసి.

వారుపు. వై. వి. రూ-వారుపుడు-వార్పు:చూ, పాదము (1). (మెతుకులుగల గంజికిన్ని.)

వారుపుడు. వై. వి. —వై.—

వారువపుజెన్నము. ద్వా. వి. అశ్వమేధయాగము. అచ్చ. బాల, కాం. 58:చూ, హోమము.3 (యజ్ఞము. 3).

వారువము. దే. వి. (రూ-వార్వము-వావురము) గుఱ్ఱము: చూ, హయము. భీ. 4,అ.

వార్చు. వై. క్రి. 1: చూ,రూ-వార్చు; దే. అ. క్రి. 2:చూ, రూ-వారుచు. 2. ప్వా. 2,అ. 73; స. క్రి. 3: చూ, రూ-వారుచు. 3.

వార్దరు. వా. వి. చెఱసాలఁగావరి.

వార్డు. వా. వి. కొన్ని యిండ్లయొక్కయుఁగొన్ని వీథులయొక్కయు కలిసిన భాగము.

వార్త. సం. వి. ఆ. స్త్రీ. 1. వృత్తాంతము: చూ, సమాచారము. 2; 2. నడవడి: చూ, సమయము. 2; 3. జీవనోపాయము: చూ, స్థితి. 5; 4. అర్థానర్థములతెలుపు శాస్త్రము (ఇదియొకవిద్య): చూ, విద్యలు; 5. వంగ*: చూ, వార్తాకము; అం.6:చూ, రాజవిద్యలు.

వార్తము. సం. వి. అ. పుం. 1. పొల్లు: చూ, స్తంబకరి (ధాన్యము ౧౩);2: అనామయము, ఆరోగ్యము,కల్యత్వము:చూ,సంతోషము ;విణ.3.రోగముతీఱినది;4.జీవనోపాయముగలది

వార్తాకము. సం.వి. అ. పుం. 1.=వంగ:కర్షువు, వంగము, వార్త,వార్తాకువు, శాకబిల్వకము. (తె).— వంగ*.తద్వి.—౧.(సం). వృంతాకము, నల్లవంగ, నీరువంగ, నీరెత్తువంగ; ౨: అమ్లగంధకృత్తు, ఉపదంశము, కాకామ్రము, కోకాగ్రము, గండీరము, సమస్థిల- సమష్ఠీల. (తె).— ఏఱువంగ; ౩: (సం). కర్తారి. (తె).— కత్తెరవంగ, పెద్దవంగ, మెట్టవంగ; ౪: కంటకఫలము. (తె).— ముళ్లవంగ; ౫: కూటవార్తాకి. (తె).— కప్పురపువంగ, కపిములక; ౬:(తె)._సీమవంగ:(టొమేటో)("చూ,సీమవంగ."); 2: చూ, వార్తికము. 2.

వార్తాకి. సం. వి. ఇ. స్త్రీ. ములక*: చూ, సింహి. 2. [వర్తిని*.

వార్తార. సం. వి. ఆ. స్త్రీ: చూ, నూర్యాను.

వార్తావహుఁడు. సం. వి. అ. పుం. 1. కావడిమోసెడివాఁడు: చూ, భారవాహుఁడు; 2. వృత్తాంతములను తెలిసికొనిపోయి చెప్పువాఁడు: చూ, సందేశహరుఁడు.

వార్తికము. సం. వి. అ. న. 1. ఉక్తానుక్తదురుక్తార్థములను వ్యక్తముచేసెడు గ్రంథము. (వ్యాకరణమునందు వరరుచిచేసిన వార్తిక సూత్రములు.): చూ, సంపుటము. 3; పుం. 2. వార్తాకపక్షి: వార్తాకము, వార్దాకము; అం. 3: చూ,తాళమార్గములు(మార్గప్రాణములు.) [వహుఁడు.2.

వార్తికుఁడు. సం. వి. అ. పుం: చూ, వార్తా

వార్తుఁడు. సం. విణ. 1. రోగము తీఱినవాఁడు: ఆరోగి, ఉల్లాఘుఁడు, కల్యుఁడు, నిరామయుఁడు; 2. రోగములేనివాఁడు: అరోగి, కల్యుఁడు. [చూ, సుధచేరికుఁడు.

వార్త్రఘ్నుఁడు. సం. వి. అ. పుం. అర్జునుఁడు:

వార్తాకము. సం. వి.అ. పుం: చూ, వార్తికము.2.

వార్ధకము. సం. వి. అ. న. 1. ముదిమి (50 ఏండ్లకు పైఁబడిన యీడు): చూ, స్థావిరము; 2. ముదుసలులగుంపు: చూ, సమూహము.

వార్ధక్యము. సం. వి. అ. న. 1: చూ, వార్ధకము. 1; అం. 2: చూ, అనస్థలు.

వార్ధని. సం. వి. ఇ. న: చూ, రూ—వర్ధని. 1.

వార్ధి. సం. వి. ఇ. పుం. 1: చూ, రూ—వారిధి: 2: చూ, సముద్రము.

వార్ధుషి. సం. విణ: చూ, రూ—వార్ధుషికుఁడు.

వార్ధుషికుఁడు. సం. విణ. వడ్డికిచ్చి జీవనము చేయువాఁడు: కుసీదుఁడు, వృద్ధ్యాజీవి-వృద్ధ్యాజీవుఁడు.

వార్ధ్రి సం. విణ: చూ, రూ—వర్ధి-వర్ధ్రి.

వార్నిషు. వా. వి: చూ, మెఱుఁగునూనె.

వార్పు. వై. వి: చూ, రూ—వారుపు.

వార్మణము. సం.వి.అ.న. వర్మములసమూహము. (వర్మము=కవచము): చూ, వారవారణము.

వార్యపుటగ్గి. ద్వ. వి. (వార్యము + అగ్గి) బడబాగ్ని. య. 1,ఆ.95: చూ,వహ్ని.1-౨౮.

వార్యము. దే. వి: చూ,రూ-వారుపము. కళా. 3, ఆ. 62. [చూ, హసంతి. 2.

వార్షిక. సం. వి. ఆ. స్త్రీ. వానాకాలపుమల్లె*:

వార్షికము. సం. వి. అ. న. 1: కారుజము, కృతత్రాణ, గిరిజానుజ, త్రాణము, త్రాయంతి, త్రాయమాణ, దేవబల, బలభద్రిక, భయనాశని, మంగళ్యము, వార్షికి. (తె):—కల్గుఁగామగు-కలుఁగ్రానుగు,కలుగ్రాంత.తద్వి.-జర్తిలము.(తె).-కారునూవు-కాఱునువ్వు- కాఱునూవు. (చూ,నువ్వులు.)*; 2. పండితులు లోనగువారికి రేఁకేఁట దాత లొసంగెడి సన్మానము: వర్షాశనము.(తె).-వడితరము; విణ.3. వానకాలమునఁబుట్టినది; 4.సంవత్సరకాలపరిమితి గలది: చూ, వార్షికము. 2.

వార్షికి. సం. వి. ఈ. స్త్రీ: చూ, వార్షికము. 1.

వాఱంటువిల్లు. దే. వి. (వాఱు+అంటువిల్లు.) ఊర్లపనివారి వాఱుగట్టిన వింటికోల.

వాఱు. వై. వి.=పరశ్రా. రూ-వారు. సన్నగాఁ గోసినతోలు: చూ,వరత్ర. (దే. అని శ. ర.)

వాఱెన. దే. వి. (వాఱు+ఎన.) 1. నొగతో కాఁడినిఁజేర్చి కట్టెడు వాఱులోనగునది. ఉ, హరి. 3, ఆ. 99: చూ, సూత్రము. 1; 2. ఏఁడికోలతో కాఁడినిచేర్చి కట్టెడు వాఱులోనగునది. శేష.4, ఆ: చూ,సూత్రము.1; 3. ముంగిసమ్రానుతో గడనుచేర్చి కట్టెడు మ్రానులోనగునది: చూ, సూత్రము. 1.

వాఱెనపీఁట. ద్వ. వి. ఏఁడికోలకును కాఁడికిని నడుమ చేరికగానుండెడు కొయ్య.

వాలకము. సం. వి. అ. పుం, న. 1.ఉంగరము: చూ, హవణిక. 2 (భూషణము. 2-౧౨-(౨); 2. నూడిగము: చూ,హవణిక. 2 (భూషణము. 2-౧౨—(3) (ర).); దే. వి. (1): చూ,వంచన. రామా. 7, ఆ; (2): చూ, వేషము. ప్రభా. 1, ఆ. 51. (నిందయందు వాడుకయని కొందఱు.); వా. (3).రూపు. "వాని వాలకము చూడుము."

వాలకర్కటక న్యాయము. అం. నక్క తన తోఁక పీతకన్నములోఁబెట్టి అదిపట్టుకొనఁగా నీవలకులాగి తినునను రీతి.

వాలధి. సం. వి. ఇ. పుం. ఏనుఁగు గుజ్జములోనగువాని తోఁక: చూ, వాలము. 1.

వాలపాశ్య. సం. వి. ఆ. స్త్రీ. జడబిళ్ల, పాపిటగ్య: చూ, హవణిక. 2 (భూషణము. 2-౧౧-(౧).)

**వాలము.** సం. వి. అ. పుం.1.=వాలు: పిచ్ఛము-పుచ్ఛము, లలామము, లాంగూలము, లూమము. (తె).—తొంక-తోఁక, మట్ట, లవిటి, వాలు. తద్వ.—౧ ఏనుఁగు గుజ్జములోనగు వాని తోఁకకు.-(సం): వాలధి; ౨. కేశయుక్తమైన తోఁకకు.— (సం): వాలహస్తము; ౩. గుజ్జుపుతోఁకకు.-(తె):. లవిటి;౪. పందితోఁకకు.-(సం):ఋషభము, వరాహపుచ్ఛము. (తె): పందిఁదోఁక; ౫. అడవిపంది తోఁకకు.- ఋషము; ౬. పక్షితోఁకకు.-(తె): లపుటి, లావు; ౭. తేలుతోఁకకు.-(తె)కొండియ-కొండె; ౮. యజ్ఞ పశువుతోఁకకు.- జాఘని. 2. తలవెండ్రుకకు: చూ, వెండ్రుక; 3.=వాలు. కత్తి:చూ, ఋష్టి. 2; వై. వి. (1).=వ్యాళ. రూ-వాలాము. బెబ్బులి. సా. 1, ఆ. 102: చూ, వ్యాఘ్రము.

**వాలమృగము.** సం. వి. అ. న.=వాలుమెకము. అడవిపంది: చూ, సూకరము.

**వాలయించే.** దే.అం. ప్రే. రూ-వాలాయించే, నిర్బంధించే. భో. 5, ఆ: చూ, సంధించే.

**వాలఱుగుడు.** ద్వ. వి. (వాలు + అఱుగుడు) చూ, వాలిఁడి.

**వాలవామభాగరేఖ.** అం: చూ, చిత్రవర్ణములు.

**వాలహస్తము.** సం. వి. అ. పుం. 1. వెండ్రుకలుగల తోఁక: చూ, వాలము. 1-౨; 2. వెండ్రుకలగుంపు: చూ, వెండ్రుక. 1.

**వాలాము.** వై. వి.= వ్యాళ: చూ, రూ-వాలము. (1)

**వాలాయము.** దే. వి. రూ-వాలెము. 1. నిర్బంధము. స్వా. 3, ఆ. 94: చూ, హఠము. 2; విశ. రూ-వాలెము. 2. తప్పనిసరి. భాగ. 10,స్కం.పూ;భద్రా.2, ఆ: రూ-వాలెము, పిట్టపిడుగు. (సం).-అనివార్యము; 3. నిరంతరము: పాండు. 5, ఆ. 67: చూ, సతతము. 2; క్రి. విశ. 4. అవశ్యము. రామా.౩, ఆ. 67: నెట్టన-నెట్టనము. (సం): అగత్యము, అవశ్యము, భృశము.

**వాలాయించే.** దే. అ. క్రి. 1. నిర్బంధపడు, చెఱపోవు: చూ, సంధించే; అం. ప్రే. 2: చూ, రూ-వాలయించే. భో. 7,ఆ. 352.

**వాలారు.** ద్వ. విశ. (వాలు + ఆరు) వాలిక, వాడియైనది. పా. 5, ఆ. 46; రామా. 4, ఆ: చూ, శితము. 1.

**వాలార్చు.** ద్వ. స. క్రి. వేయు: చూ, వైచే.3.

**వాలిఁడి.** ద్వ. వి. (వాలు+ఇఁడి) 1. వాలఱుగుడు, తోఁకలేని కోఁతి: చూ, వానరము; విశ. 2. తోఁకలేనిది.

**వాలిక.** సం. వి. ఆ. స్త్రీ. 1. అంగిటిగుంట: చూ, వావిక; దే. విశ.(1). దీర్ఘము.రామా. 1, ఆ:చూ, సోగ. 3; (2): చూ, వాలారు.

**వాలికతూఁపు.** దే. వి. వాఁడిబాణము: చూ, హేతి. 4 (బాణము. 1.)

**వాలిశుఁడు.** సం. వి. అ. పుం: చూ, విష్ణువు.1.

**వాలు.** వై. వి. 1.=వాల. కత్తి: చూ, ఋష్టి. 2; 2: చూ, వాలిక.(1); 3: చూ, వాఁడిమి.1; 4: చూ, వాలము. 1; విశ. 5: చూ, వాలిక (1). రామా. 1,ఆ. 122; 6: చూ, వాఁడి.1. భార. భీష్మ. 2, ఆ; 7. క్రూరము: చూ, సాధ్వసము (రౌరవము. 2.); అ. క్రి. 8.అతిశయించే: చూ, సందడించే; 9. క్రిందికిదిగు; 10. ఒఱగు: చూ, రూ-వ్రాలు. ౪; 11: చూ, వంగు; స. క్రి. 12. అతిక్రమించే. భార. శాం.3, ఆ: మట్టుమిగులు, మట్టుమీఱు, మించే, మిగులు- మివులు (దాఁటు 6-9.)

**వాలుఁగంటి.** దే. వి. రూ-వాలుగకంటి-వాల్గంటి. 1. విశాలాక్షి, దీర్ఘములయిన కన్నులుగల యాఁడుది: చూ, స్త్రీ; 2. ఆఁడుది. హరిశ్చ. 3, ఆ. 164: చూ, స్త్రీ.

వాలుఁడు. సం. వి. అ. పుం: చూ, రూ - బాలుఁడు.
వాలుక. సం. వి. అ. పుం. 1. ఇసుక: చూ, సికత. 4; వా. 2. వాలుకాయంత్రము (కుండయందిసుకఁ బోసి నడుమ మందుంచి వండుట.)
వాలుకము. సం. వి. అ. న. 1. వాలుకమను విషము: చూ, సంగరము. 6; 2. కూఁతురు బుడమ*: చూ, హరివాలుకము; 3: చెంగలి కోష్టు - చెంగల్వకోష్టు, పారిభావ్యము, వాప్యము - వ్యాప్యము, వారిభవ్యము, వ్యాధి.*
వాలుకాన్యాయము. అం. ఓకానోక న్యాయము.
వాలుకొంగ. ద్వ. వి: చూ, బకము.
వాలుగ. దే. వి. రూ - వాలువ - వాలుగు. ఒక చేఁప: చూ, మత్స్యము. 1; (బ. వాలుగలు.)
వాలుగకంటి. దే. వి: చూ, రూ - వాలుఁగంటి.
వాలుగకెంకి. దే. వి: చూ, వాలుగ.
వాలుగడాలు. దే. వి. మీనకేతనుఁడు: చూ, మన్మథుఁడు. [బొజ్జే.
వాలుగడుపు. ద్వ. వి. రూ - వాల్గడుపు: చూ,
వాలుగపాము. దే. వి: చూ, వాలుగ.
వాలుగు. దే. వి: చూ, రూ - వాలుగ.
వాలుచే. దే. క్రి. రూ - వాల్చు. వాలఁజేయు.
వాలుచేకట్టు. ద్వ. వి: చూ, రాహువు. 2.
వాలుచూపు. ద్వ. వి. ఓరచూపు: చూ, వీక్షణము.
వాలుడు. దే. వి: చూ, వాతారి.* పంచ. వేం. 1, ఆ. 688.
వాలుపు. దే. వి. రూ - వాల్పు - వాల్చుట.
వాలుబొద్దు. ద్వ. వి: చూ, లేఁబొద్దు.
వాలుమగఁడు. ద్వ. విణ: చూ, శూరుఁడు. పంచ. వేం. 3, ఆ. 36.
వాలుమెకము. వై. వి.=వాలమృగ. అడవిపంది. అం, భా. ద్వి, కాం. 82: చూ, సూకరము.
వాలుమొగ్గ. వా. వి: పిల్లమిడియము, పిల్లమెఱ ము, పిల్లెరుగరము, మెఱము, మొగ్గ, లాఁగు. (సం). — లంఘనము.
వాలురమ్మ. వై. వి: చూ, రూ - వాఁడి. 1.
వాలువ. దే. వి: చూ, రూ - వాలుగ. పంచ. వేం. 4, ఆ. 133. [రించే. 3.
వాలూరు. దే. అ. క్రి. ఆలస్యమగు: చూ, విక
వాలెము. దే. వి,విణ: చూ, రూ - వాలాయము. (నిరంతరమునకు. - అచ్చ. యు, కాం. 259; అవశ్యమునకు. - అచ్చ. కిష్కిం, కాం. 83.)
వాలోపరితము. సం. వి. అ. పుం. పంచావట ము: చూ, ఉరస్కుటము (చూ, వస్త్రము.)
వాల్కము. సం. విణ. నారచీర: చూ, వస్త్రము.
వాల్గంటి. ద్వ. వి: చూ, రూ - వాలుఁగంటి.
వాల్గడుపు. ద్వ. వి: చూ, రూ - వాలుగడుపు.
వాల్చు. దే. క్రి: చూ, రూ - వాలుచే.
వాల్పు. దే. క్రి: చూ, రూ - వాలుపు.
వాల్మికము. సం. వి. అ. న. ఇంద్రధనుస్సు: చూ, హేతి. 4 (బాణము. 1.)
వాల్మికి. సం. వి. ఇ. పుం: చూ, రూ - వాల్మీకి.
వాల్మికుఁడు. సం. వి. అ. పుం. — పై. —
వాల్మీకి. సం. వి. ఇ. పుం. సంస్కృత రామా యణమును రచించిన మహర్షి: ప్రాచేతసి, వాల్మికి - వాల్మీకి - వాల్మీకుఁడు.
వాల్మీకుఁడు. సం. వి. అ. పుం. — పై. —
వాల్మీకిబ్రాహ్మణులు. అం: చూ, ఘూర్జర బ్రా హ్మణులు 2118 పుట. (ఋగ్వేదులును యజు ర్వేదులును కలరు): చూ, బ్రాహ్మణులు.
వాల్లభ్యము. సం. వి. అ. న. దొరతనము: చూ, స్వారాజ్యము.
వావదూకుఁడు. సం. విణ. పిరికితనము లేక యు క్తియుక్తముగా మాటలాడువాఁడు: చూ, వక్త. 1.
వావాదు. వై. వి: (సం). — ఉపన్యాసము, ఉపోద్ఘాతము, ఊ, వాఙ్ముఖము.
వావి. దే. వి. బంధుత్వము. భాగ. 10, స్కం. పూ: చూ, సంబంధము.

వావింట. దే. వి: చూ, రూ-వాయింట*.

వావిక. దే. వి. కుత్తుక మొదటగలగుంట: అంగిటి గుంట- అంగిలిగుంట, అంగిటిముల్లు, కామగుంట. (సం).—గళగర్తము, వాలిక. (చూ, కొండ.)

వావిరి. దే. వి. 1. క్రమము: చూ, విధము.1; 2. అనుగతి. భో. 5, ఆ. 240: చూ, వెంబడి; 3. ఉత్కర్షము:చూ,హెచ్చు. 2; విశే. 4. అధికము: చూ, హేరాళము; 5. అనుగతము: చూ, వెంబడి; 6. ఉత్కృష్టము. నిర్వ. 4, ఆ. 10: చూ, శ్రేష్ఠము.

వావిలి. దే. వి. (వాతముహరించేను.): (సం).- ఇంద్రసురసము, ఇంద్రాణి- ఇంద్రాణిక, నిర్గుండి, సిందుకము, సిందువారము. తద్వి.- ౧: నల్లవావిలి. (సం).— కపిక, నిర్గుండి, నీలిక, శేఫాలిక, సువహ; ౨: తెల్లవావిలి, ఫుల్లవావిలి.(సం).—భూతవేశి, శ్వేతసురస. ("చూ, సువహ. 4.")

వావురము. దే. వి.(రూ-వాయువము- వార్వము- వారము.)గుఱ్ఱము. రా, వి. 1, ఆ. 71:చూ, హయము. (దీనికి సరియైన ప్రయోగము చిక్కినది గాదు.)

వావృత్తము. సం. విశే. వరింపఁబడినది.

వాశకము.సం.వి.అ.పుం. (రూ-వాసకము-వాసము-వాశము)అడ్డసరము*:చూ,వైద్యమాత.

వాశము. సం. వి. అ. పుం. —పై.—

వాశి. సం. వి. ఈ. స్త్రీ: రూ-వాసి. బాడిసువు, తక్షణి. (తె).— బాడిత-బాడిద- బాడిస- బాడిసె. తద్వి.— (తె).— పెద్దబాడిసె.

వాశిత. సం. వి. ఆ. స్త్రీ. రూ-వాసిత. 1.ఆఁడేనుఁగు: చూ, హస్తి; 2. ఆఁడుది:చూ,స్త్రీ.

వాశితము. సం. వి. అ. న. రూ-వాసితము. 1. మృగపక్షిధ్వని: చూ. స్వరము. 2; విశే. రూ-వాసితము. 2. వాసన కట్టఁబడినది; 3. వాసెనకట్టినది. [పెదురు

వాస. దే.వి.రూ-వాసము. అని. 1,ఆ. 48:చూ,

వాసంతము. సం. వి. అ. పుం. 1: చూ, లొట్టిపిట్ట; 2. కోయిల: చూ, సోఁకుడుపులుఁగు; 3. తెమ్మెర: చూ, వాయువు. 1-౪-(౨); విశే. 4. ఉంచఁబడినది: చూ,వ్యూఢము. 2; 5. వసంత సంబంధమైనది.

వాసంతి. సం. వి. ఈ. స్త్రీ. 1. అడవిమొల్ల*: చూ, వాసంతి. 2; 2. పువ్వులగురివెంద*: చూ, స్యందనము; 3. బట్టకడిమి*: చూ, కాలిప్రియము.

వాసంతికుఁడు. సం. విశే: చూ, హాస్యగాఁడు.

వాసకము. సం. వి. అ. పుం. 1. ఇల్లు: చూ, సదనము. 1; 2: చూ, రూ-వాశకము*; 3: కసవోత్పాటనము*.

వాసకసజ్జిక. అం. (రూ-వాసవసజ్జిక.) ("శ్లో. ప్రియాగమన వేళాయాం మండయంతీము హుర్ముహుః। కేళీ గృహం తథాత్మానం సాస్యాద్వాసక సజ్జికా") పతివచ్చెడివేళకు శయనాదులలంకరించునది:చూ, నాయికలు.

వాసగృహము. సం. వి. అ. న. 1. పడకిల్లు, భోగగృహము: చూ, సదనము. 1; వా. 2.కాఁపురముండెడి యిల్లు:చూ, సదనము.1.

వాసన. సం. వి. ఆ. స్త్రీ. 1: ఆమోదము, గంధము, చందనము, పరిమళము- పరీమళము, బలము, మలయజము, శ్రీఖండము, శ్రీగంధము, సువాసన, సౌగంధ్యము, సౌరభము. (తె).—కడి,కమ్మన, గుమగుమ, తావి, పసి, పొలపము,మలాక,వలపు, సిరిగందము.తద్విశేషములు.-౧.(తె):-కమరు; ౨: కాలసారము, తైలపర్ణి, పీతచందనము,వర్ణకము; 3: కుచందనము,కుశీదము,క్షుద్రచందనము,తిలపర్ణి,పత్త్రాంగము,రంజనము,రక్తచందనము, లోహితము. (తె).—ఎఱ్ఱగందము (చూ, శాకార్హము);

౪: కుణపము- కుణపి, దుర్గంధము, పూతిగంధము. (తె).— కంపు, కలము, గదుర, గబ్బు, గవులు-గౌలు, చెడుకంపు, పుస్తు, బూఁజో, విస్తు, వేదు; ౫: కుష్ఠము, లోహితము; ౬: కృష్ణతామ్రము, గోశీర్షము, హరిచందనము; ౭: కృత్రిమధూపకము, వృకధూపము; ౮: కైరాతము, గంధకాష్ఠము, శంబరచందనము; ౯:(తె):-గత్తు-గొత్తు; ౧౦: (తె):- గాలి; ౧౧. ఘ్రాణతర్పణమను గంధ ద్రవ్యమునకు.- (చూ, రాజార్హము.); ౧౨:పరిమళము; ౧౩. (తె):-పొల; ౧౪: ముఖవాసన; ౧౫: వికటగంధము. (తె):- కనరు, చేఁదు, వెగటు, వేదు; ౧౬: (చూ, వర్తి. 4); ౧౭: (చూ,సుగంధము. 4); (విశ.) ౧౮: ఆఘ్రాతము, ఘ్రాణము, ఘ్రాతము; ౧౯: ఇష్టగంధము, క్షీవణ్యువు, ఘ్రాణతర్పణము, సుగంధి, సురభి; ౨౦: కటువు, కషాయము, గంధిలము ("చూ, సుగంధము. 5.); 2. రూ-వాసనము. మందనుభవించెదానిఁదలఁచుట; 3. ప్రత్యాశ: చూ, వాంఛ. [వర్తి. 1-౨.

వాసనకొందుపు. మి.వి. పెద్దయూఁదువత్తి చూ,

వాసనము. సం. వి. అ. న. 1. వాసనకట్టుట; 2: చూ, వస్త్రము; 3: చూ, వీరాసనము. 1; విశ. 4. వసన సంబంధమైనది.

వాసనమెలక. వా. వి. మరువము. (సం). ఇంద్రమరువకము: చూ, రాజార్హము. 2-30.

వాసనరాజవాలు. అం: చూ, ధాన్యము.

వాసనలు. అం: దేహము,శాస్త్రము, తీర్థనలు(3)

వాసపుమ్చే. వా. అ. క్రి. వాసాలుపటుపు: వాసపోయు. [3, అ. 40.

వాసపోయు. దే. అ. క్రి. —పై.— రా, వి.

వాసము. సం. వి. స్. న. రూ-వసనము- వాసస్సు. 1: చూ, వస్త్రము; 2. కోశ: చూ, వస్త్రము; అ. పుం. 3.=బస. ఇల్లు: చూ, సదనము. 1; 4. అడ్డసరము*: చూ, వైద్యమాత; 5. కాఁపురము: చూ, స్థానము. 1; 6. చోటు: చూ, స్థానము. 1; అం. 7: చూ, సుషిరవాద్యములు; దే. వి. (1): చూ, రూ-వాస. రా, వి. 3, అ. 40.

వాసయోగము. సం. వి. అ. పుం. గందపొడి: చూ, సురము (బుక్కా.)

వాసయోగ్యము.సం.విశ.కాఁపురమునకుఁదగినది.

వాసరము. సం. వి. అ. పుం, న: అహము- అహస్సు, అయత్తి, ఘుస్రము, దినము-దివము- దివసము. (తె).- పగలు, పొద్దు- (చూ, రోజు.). తద్విశేషములు.- ౧. పగలునకు.- దినము. (తె).- నిచ్చ- నిచ్చలు, పగలు-పవలు; ౨. నడిచే పగలునకు.-అద్య; 3. పట్టపగలునకు.- ఉద్దినము, కుతపము, మధ్యాహ్నము. (తె).-పగలు-పవలు, పట్టపగలు, మిడసరలగ్గము, (మి) మట్టమధ్యాహ్నము, మిట్టమధ్యాహ్నము; ౪: అథశేద్యువు. (తె):-నిన్న; ౫: (తె):-మొన్న; ౬: దినదినము, ప్రతిదినము, ప్రత్యహము; ౭. పగలు రాత్రి కలిసినకాలము:-దినము; ౮. ఇంగ్లీషుతారీఖునకు.- దినము (డేటు); ౯. సౌరమాసపు దినమునకు.- తిథి, దినము; ౧౦: తద్దినము, దినము, ప్రత్యాబ్దికము. ("చూ, రోజు."); ౧౧: (చూ, రేపకడ); ౧౨: (చూ, ఎల్లుండి.); ౧౩: (చూ, అవలినాఁడు); ౧౪: (చూ, అటుమొన్న); ౧౫: (చూ, కాలములు); ౧౬: (చూ, వందెజోసు); (౧) దినముయొక్క భాగములు:-

---

౧: రౌద్రము; ౨: శ్వేతము; 3: మైత్రము; ౪: శారభటము; ౫: సావిత్రము; ౬: విజయ-విజయము; ౭: గాంధర్వము; ౮: కుతపము; ౯: రౌహిణేయము; ౧౦: విరించము

౧౧: సోమము; ౧౨: నిర్ఋతి; ౧౩: మాహేంద్రము; ౧౪: వరుణము; ౧౫: భటము; ౧౬: ఉత్తమాహము, సుదినము; ౧౭: పూర్వాహ్ణము. (తె) లేఁబగలు; ౧౮. త్రికాలములు:- ప్రాహ్ణము, అపరాహ్ణము, పూర్వాహ్ణము; ౧౯. దినము మూఁడుభాగములైనపుడు కడపటిభాగము:- అపరాహ్ణము; ౨౦. ఉదయాదిపది గంటలవఱకు.- ప్రాహ్ణము. (తె). లేఁబగలు; ("చూ, హరివాసరము.")

వాసవదత్త. అం. (ఈ గ్రంథము సుబంధుఁడు వ్రాసెను): చూ, కావ్యనాటకములు.

వాసవసజ్జిక. అం: చూ, రూ-వాసకసజ్జిక.

వాసవుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు.

వాసస్థానము. సం. వి. అ. న: చూ, వీడుపట్టు. 3.

వాసి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, రూ-వాశి; దే. వి. (1) తారతమ్యము: చూ, వేఱుపాటు. 1; (2) భేదము. కళా. 5, అ. 54: చూ, వేఱుపాటు. 1; (3) ఆధిక్యము: చూ, హెచ్చు. 2; (4): చూ, లాభము. 1; (5) ప్రసిద్ధి. భాగ. 2, స్కం. 123: చూ, సంభావన. 3; (6) మితి: మాత్ర-మాత్రము: చూ, పరిమితి; విణ. (7): చూ, పొడగరి; (8) దీర్ఘము: చూ, పొడవు. 2; (9) ఉత్కృష్టము: చూ, హేరాళము; (10): చూ, స్వస్థము; (11) క్షేమము: చూ, శుభము. 1; (12) ఆరోగ్యము: చూ, సహ్యము. 1; (13) బాగు: చూ, సౌందర్యము.

వాసించే. సం. అ. క్రి. 1: చూ, రూ-వసించే; స. క్రి. 2. వాసనకట్టు. కళా. 7, అ. 60: పసిగొను, పసిబట్టు.

వాసిక. సం. వి. అ. స్త్రీ: చూ, వాశికము *.

వాసికెక్కినవాఁడు. వా. విణ: చూ, వాసైనవాఁడు.

వాసిగోఁలు. వై. వి.=వంశి. రూ-వాసెగోఁలు. (ద్వ అని శ.ర) మురళి: చూ, వీణ. 1.

వాసిత. సం. వి. అ. స్త్రీ: చూ, రూ-వాశిత.

వాసితము. సం. వి. అ. న, విణ: చూ, రూ-వాశితము. [(రూ-వాసె.)

వాసియ. వై. వి.=వంశి: చూ, హసిగోఁలు.

వాసుకము. సం. వి. అ. న: చూ, వైకుంఠము.

వాసుకి. సం. వి. ఇ. పుం. ఒకసర్పరాజు: చూ, సర్పము.

వాసుదేవాయనమః. అం: చూ, ఓమ్. (వాసుదేవః=సర్వత్రాసౌ వసత్యాత్మ రూపేణ, విశ్వంభరత్వాదితి.)

వాసుదేవుఁడు. సం. వి. అ. పుం. వసుదేవుని కొడుకు, కృష్ణుఁడు: చూ, విష్ణువు. 1.

వాసువు. సం. వి. ఉ. స్త్రీ. 1. నాట్యపరిభాషయందు బాలిక; ఉ. పుం. 2: చూ, వాసుదేవుఁడు.

వాసె. వై. వి. 1.=వంశి: చూ, రూ-వాసియ. య. 4, అ. 12; 2.=వైశ్య. కోమటి: చూ, వైశ్యుఁడు. [వాసిగోఁలు.

వాసెగోఁలు. వై. వి.=వంశి: చూ, రూ-

వాసెత. వై. వి.=వైశ్య. కోమటిది: చూ, వైశ్య. 1 (భార్య.)

వాసెన. వై. వి.=వాసన్. వాసిన. ఆవిరిపోక యొసటి కుండమూతి మూసికట్టినగుడ్డ: చూ, వస్త్రము. [పా. 1, ఆ. 99.

వాసెనకట్టు. ద్వ. వి. వాసెనగుడ్డకట్టువంటికట్టు.

వాసెనకుడుము. ద్వ. వి. 1: చూ, భక్ష్యము; వా. 2. పిట్టు: చూ, సాదము. (1)

వాసెనపోలె. వా. వి.--పై — [వాఁడు.

వాసైనవాఁడు. వా. విణ: చూ, వాసికెక్కినవాఁడు.

వాస్తగాయిబ్రాహ్మణులు. అం: చూ, నేపాళదేశపుబ్రాహ్మణులు.

వాస్తవము. సం. వి. అ. న: చూ, సత్యము. 1.

వాస్తవికము. సం. విణ: చూ, సమంజసము. 2.

వాస్తవ్యము. సం. విణ. 1. వసింపఁదగినది; వా. 2: చూ, వాస్తవికము.

వాస్తవ్యుఁడు. సం. వి. అ. పుం. 1. గృహస్థుఁడు. స్వా. 1, ఆ. 66: చూ, స్వామి. 1. (యజమానుఁడు. 1.); వా. 2. కాఁపురమున్నవాఁడు. "కరపవాస్తవ్యుఁడు"

వాస్తుకము. సం. వి. అ. న. 1: రూ-వాస్తూకము, చక్రవర్త-చక్రవర్తము-చక్రవర్తిని, రామము*; పుం. 2. చేల్లుట: చూ, సంప్రోక్షణము. 1; 3. పొర్లాడుట: చూ, విలుంఠనము (చూ, లుంఠనము. 1)

వాస్తుకుఁడు. సం. వి.అ.పుం. వాస్తుపురుషుఁడు.

వాస్తుపతి. సం. వి. ఇ. పుం. రూ-వాస్తోష్పతి. ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు.

వాస్తువు. సం. వి. ఉ. పుం, న. 1. ఇండ్లు మొదలైనవి యేర్పఱుపఁదగిన నేల: చూ, హరిప్రియ. 1 (భూమి. 1.); 2. ఇల్లు: చూ, సదనము. 1; 3: చూ, వాస్తుశాస్త్రము.

వాస్తుశాస్త్రము. అం. 1: చూ, శాస్త్రములు. (గృహములు, సౌధములు, దేవాలయములు నిర్మించుటకు యుక్తాయుక్తములఁ దెలియఁ జేయునది. అవాంతరము శల్యవాస్తు ఇంటిలో నేదిక్కున నేశల్యములుగలిగినది తెలియఁ జేయునది); 2: చూ, ఏకాదశ వర్గగణితము; 3: చూ, కళలు.

వాస్తైనవాఁడు. మి. వి: చూ, విశ్రుతుఁడు.

వాస్తోష్పతి. సం. వి. ఇ. పుం: చూ, రూ—వాస్తుపతి.

వాస్త్రము. సం. విణ. 1. వస్త్రముచేతఁ గప్పఁబడినది (రథము); 2. వస్త్రసంబంధమైనది.

వాహకుఁడు. సం. వి. అ. పుం: చూ, సాది. 1.

వాహద్విషము. సం. వి. ష., పుం. ఎనుపోతు: చూ, మహిషము.

వాహనపదము. అం: చూ, ఆరూఢము.

వాహనము. సం. వి. అ. న. 1. ఎక్కఁదగినదే యేనుఁగులోనగునది: ధోరణము, పత్రము, యానము, యుగ్యము, వాహ్యము. (తె).— ఎకిరింత-ఎక్కిరింత-ఎక్కుడు; అం. 2 చూ, భావములు; (బ) 3: చూ, ఐశ్వర్యములు, (అష్టైశ్వర్యములు.)

వాహనములు. అం: చూ, ఐశ్వర్యములు.

వాహము. సం. వి. అ. పుం. 1 గుఱ్ఱము: చూ, హయము; 2. ఎద్దు: చూ, వృషభము. 1; 3. భుజము: చూ, స్కంధము. 1; 4: చూ, వాయువు; 5: (తె) ఇరస-ఇరుస; ఇరువది పుట్లు (అని కొందఱు) (చూ, ప్రస్థము.)

వాహసము. సం. వి. అ. పుం. 1. పెనుఁబాము: చూ, సర్పము; 2. తూముకాలువ: ఉచ్ఛ్వాసము, ఉపవాహము, కుల్య, జలనిర్గమము, జలాంచలము, జలోచ్ఛ్వాసము, పరీవాహము, ప్రణాలి- ప్రణాలిక - ప్రనాళము, భ్రమము, వర్తరూకము. (తె).— అలుగ-అలుగు-అల్గు-అలువు, ఒప్పరము, ఓడిక, కలుఁజు, జేలదారి, జోలారి, తూపరాణ-తూపరాణి-తూపురాణి, తూము, తూర, దొన, దొరుగండి, దోని, నీరుగండి, మరిగొమ్మ, వరవ. (చూ, నది., (౧౧) (౧౨); చూ, హ్రదిని.); 3. నీరుచెంచేలి*: చూ, సునిషణ్ణకము. [సంసక్తము.

వాహితము. సం. విణ. వహింపఁబడినది: చూ,

వాహిత్థము. సం. వి. అ. న. ఏనుఁగుయొక్క వాతకుంభము క్రిందిచోటు: చూ, హస్తి.

వాహిని. సం. వి. ఈ. స్త్రీ. 1. ఒకానొకనది: చూ, హ్రదిని. 2 (నది.); 2: చూ, సేన.1; 3. సేనావిశేషము (ఎనుబదియొక్క రథము అన్ని యేనుఁగులు ఇన్నూటనలుబదిమూఁడు గుఱ్ఱములు ఏన్నూట యేవురుకాల్బురును

గలది): చూ, సేన. 1; వై. వి. (1)=వాక్.
వాగ్ధోరణి: చూ, శబ్దము. 2.
వాహినీపతి. సం. వి. ఇ. పుం. 1. సేనానాయకుఁడు: చూ, సైనికుఁడు; 2: చూ, సముద్రుఁడు.
వాహ్యము. సం. వి. అ. న. 1: చూ, వాహనము. 1; విశే. 2. వహింపఁదగినది. [స్వారి.
వాహ్యాళి. సం. వి. ఇ. స్త్రీ.=వయాళి: చూ,
వాళి. దే. వి. 1. పసులుపోవుదారి: చూ, మార్గము. 1-౭; 2. వాడుక. రూ-వాళీ. "ఈ దారినిపోవుట వాళియైనది.": చూ, పతను; వా. 3. క్రమము: చూ, విధము. 1.
వాళీ. వా. వి: చూ, రూ-వాళి. 2.

## వి

వి. ఉప. 1. (౧. వికచము.=ఇచేట 'వి' అనునది ధాత్వర్థమును వికసించే అను నర్థమునకు మార్చినది; ౨. విశాలము, విశంకటము.=ఈరెండుచోటుల 'వి' అనునది శాల, శంకట అను తద్ధిత ప్రత్యయములతోఁగూడినది; 3. వికత్థనము.=ఇచేటనిరర్థకము; ౪. వికారము. ఇచేటధాత్వర్థమును వికృతి అను నర్థమునకు మార్చినది; ౫. వికిరము.=ఇచేట ధాత్వర్థమును గజకుంభాద్యర్థము కలదిగా మార్చినది. ఇత్యాది.); సం. వి. ఇ. పుం. 2. ఒకపక్షి: చూ, విహంగము; 3. కన్ను: చూ, సింగనాదము (లోచనము.); 4: చూ, సురవర్త్మము; 5: చూ, వాయువు; 6: చూ, హంసుఁడు; అవ్య. 7. అతిశయము: చూ, హెచ్చు. 2; 8: వలదు; 9. వేఱుగాసెంచుట; 10: కదలుట: చూ, సలనము; దే. అవ. (1). 'ది' అనుదానికి బహువచనము: చూ, ది.
వింఖము. సం. వి. అ. న: ఖురము, పుటము, రింఖ, వర్తకము, శఫము. (తె).— గిట్ట, గొరిజె, గొరిజియ-గొరిజె-గొరిసె, డెక్క. తద్వి.—౧. అవుడెక్కకు.- గోకంటకము; ౨. గుఱ్ఱపుడెక్కకు.- (తె) గొట్టె.

వింగడము. వై. విశే. 1: చూ, విస్తీర్ణము. 1; 2. సుందరము: చూ, సౌందర్యము; 3.=వ్యంగ్య: చూ, వ్యత్యయము. విజ. 2, ఆ. 7; 4: చూ, వేఱుపాటు.
వింగడించే. వై. స. క్రి: చూ, విభజించే.
వింజామర. వై. వి.=వింధ్య. రూ-వింజామరము. (వెల్ల + చామర) తెల్లనిచామరము, వీచోపు, ప్రకీర్ణము: చూ, సురఁటి (మిశ్రమనిశ.ర.)
వింజామరము. వై. వి.=-పై.-(మిశ్రమనిశ.ర).
వింజిలి. దే. వి: చూ, మత్స్యము. 1.
వింజేము. వై. వి.=వింధ్య. వింధ్యపర్వతము: చూ, హిమాలయము (పర్వతము.)
వింట. దే. వి. వినుట: చూ, శ్రవణము. 2.
వింటాలము. అం: (రూ-వింటీశము): చూ, విన్నాణములు.
వింటికోల. దే. వి. (విల్లు + కోల) తాళ్లపని వానియొక్క ధనురాకారమైన పనిముట్టు.
వింటినడుము. వా. వి: చూ, లస్తకము.
వింటిపట్టు. దే. వి. (విల్లు + పట్టు): అమ్ముపేయు నేల. (సం).— ధన్వంతరము.
వింటిబద్ద. వా. వి. 1. గిలకలబద్ద; 2. పిట్టలఁగొట్టు బద్ద; 3. విల్లు.
వింటిపసి. దే. వి. కామధేనువు: చూ, ధేనువు.
వింటిరాసి. ద్వ. వి. (విల్లు + రాసి) ధనూరాశి: చూ, రాసులు. ౯.
వింటివాఁడు. దే. విశే: చూ, విలుకాఁడు.
వింటీశము. అం: చూ, రూ-వింటాలము.
వింత. దే. వి. 1: అక్కజేము, అచ్చెరియము-అచ్చెరువు-అచ్చెరుపాటు-అచ్చెరువుపాటు, అబ్బురపాటు-అబ్రపాటు-అబ్బురము-అబ్బురము-అబ్రము, అరిది-అరుదు, చిట్ట, చిత్తరువు, చోద్యము, టంకారము, తటకాపాటు-తటుకుపాటు, నివ్వెర-నివ్వెఱ-నివ్వెఱఁగు-నివ్వెఱపాటు; విసుమానము, వెగడు, వెరఁ-

—గు - వెఱ - వెఱఁగు, సోదెము - సోద్దెము. (సం. వ.).—అద్భుతము, ఆశ్చర్యము, ఇంగము, క, కుతూహలము, చిత్రము, టంకారము, విచిత్రము, విస్మయము, వీక్ష్యము, వ్యలీకము, స్మయము. (అవ్య.) - అహో, కీనము, ఆ, ఇ, హీ. (విశ.) ఆశ్చర్యకరమైనది.-అద్భుతము, చిత్రము, విచిత్రము, వీక్ష్యము, కోద్యము, చోద్యము. (తె) - వినుమానము, సోదెము-సోద్దెము. (అవ్య).- ఆశ్చర్యార్థకమునందు.-(తె. వ):—అక్కా, అగుఁగదె_అగుఁగదే_ అవుఁగదె-అవుఁగదే, ఔఁగదె-ఔఁగదే, అగుర-అగురా - అవుర_అవురా-ఔర-ఔరా, అటె-అటే-అటా - అటో - అట్టె - అట్టే, అదిర - అదిరా - అద్దిర - అద్దిరా-అన్నన్న-అన్నా, అప్ప-అప్పా, అమ్మ-అమ్మకచెల్ల-అమ్మచెల్ల, అమ్మక్క, అమ్మరో-అమ్మరో, అయారె- అయారే-అయ్యారె-అయ్యారే- అయ్యారె- అయ్యారే, అహహ-అహహా- అహో- అహోరె- అహోరే- అహాహ- అహాహా-అహోహ- అహోహో- అహో, ఆ,ఓహో-ఓహోహో-హో. (మిగతవానికి "చూ,హో. 2.;); విశ. 2: చూ,క్రొత్త.2; 3. అన్యము: చూ, వేఱు. 2.

వింతరాలు. దే. విశ. (వింత+ఆలు) అన్యురాలు. భాగ. 6, స్కం. 255: చూ, స్త్రీ.

వింతవాఁడు. దే. విశ: చూ, వేఱయినవాఁడు. కాశీ. 2, ఆ. 80.

వింతోక్తి. అం: చూ, అలంకారము. 3.

విందు. దే. వి. 1. మనుష్యయజ్ఞము. 2: ఆమెత, పబ్బము. (సం).— అతిథిక్రియ, అతిథిపూజ, అతిథి సత్కారము, ఆతిథేయము, ఆతిథ్యము. తద్వి.— అల్లియము- అల్లెము, మనుఁగుడుపు; 3. చేట్టములు లోనగువారికి పెట్టెడు భోజనము. జై. 8, ఆ. 197: చూ, సాపాటు; 4 విందునకు పిలువఁబడినవాఁడు: (సం).—అతిథి, ఆతిథ్యుఁడు, ఆవేశికుఁడు, కుతపుఁడు,గృహాగతుఁడు,గోఘ్నుఁడు.తద్వి.- పరదేశమునుండి వచ్చినవానికి.-అరదేసి-అతిదేసి, పరిదేసి. (సం).-ఆగంతుకుఁడు- ఆగంతువు, అభ్యాగతి-అభ్యాగతుఁడు, పరదేశి; వా. 8: మేజోవాణి-మేజోవాని.

విందుపురుగు. ద్వి. వి. ఒకానొక సాలెపురుగు. చూ, సాలెపురుగు.

విందువు. సం. విశ. (పు. ఈ. ఉ.) తెలివిగల వాఁడు: చూ, విద్వాంసుఁడు.

వింధ్య. సం. వి. ఆ. స్త్రీ. 1. లవలి*: చూ, వృక్షము; 2=వింజేము. రూ_ వింధ్యము: చూ, వింజేము.

వింధ్యకూటుఁడు. సం. వి. అ. పుం. అగస్త్యుఁడు: చూ, సన్యాసి.

వింధ్యము. సం. వి. అ. పుం.=వింజేము. 1: చూ, వింజేము; అం. 2: చూ, కులపర్వతములు. (పర్వతము.)

వింధ్యుఁడు. సం. వి. అ. పుం. బోయ: చూ, వ్యాధుఁడు. 1.

వింశతి. సం. స. 1: చూ, ఇరువది; విశ. 2. ఇరువది సంఖ్యగలది.

వింశతి విగ్రహములు. అం. (విగ్రహములు): రాజ్యము, స్త్రీ, స్థానము, దేశము, జ్ఞానము, ధనాపహారము, వందనము, మానము, విషయపీడ, జ్ఞానార్థము, ప్రభుశక్తి, మంత్రశక్తి, ఉత్సాహశక్తి, దైవము,మిత్రుఁడు, అవమానము, బంధువినాశము, భూతానుగ్రహ విచ్ఛేదము, మండల దూషణము, ఏకార్థాభినివేశము (20) (ఈచెప్పిన పదార్థములన్నియు మొదట నొక్క సమూహమునకు సాధారణలక్షణమును, తరువాత విశేషలక్షణమును, అవాంతరభేదములును, పిమ్మట దేనివలన నేదిపుట్టినదో అట్టి కార్యకారణభావములను, వాని వినియోగక్రమములను సాంగముగ బోధించుచున్నవి.)

వింశము. సం. విణ. ఇరువదవది.

వింశాంశ. అం: చూ, షోడశవర్గు. (లగ్నమును ఇరువది సమభాగములు చేయుటకే వింశాంశ యని పేరు. వింశాంశ కనుఁగొనవలసిన గ్రహ మే రాశి యందెన్నవభాగమందున్నదో కనుఁగొనవలెను. అట్టి గ్రహమున్న రాశి చర రాశియైనయెడల మేషాదిగను, స్థిరరాశియైన యెడల ధనురాదిగను, ద్విస్వభావరాశియైన యెడల సింహాదిగను బయినఁజెప్పినవిధమున నాగ్రహ మెన్నవభాగమందున్నదనిఁ గనుఁ గొనఁబడినో యన్నవరాసి వింశాంశ యనఁ బడును. ఆరాశ్యధిపతి వింశాంశాధిపతి యగును.)

వికంకతము. సం. వి. అ. పుం. 1: అగ్నివృక్షము, కంటపత్రము, కంటపాదము, కాకనాసము, కాకపాదము, కింకిణి, కింకిరి, గోపకంటకము, వికంటకము. (తె) కానరేఁగు, ములువెలమ*. (చూ, రేఁగు. 1.) (చూ, స్వాదుఫల. 3.); 2. ఫుల్లవెలఁగ*: చూ, ములువెలఁగ.

వికంటకము. సం. వి. అ. పుం. 1-2. పై.-; 3. తీఁటకసింద*: చూ, సముద్రాంత.

వికచము. సం. వి. అ. పుం. 1. కేతువు: చూ, స్వర్భానువు (రాహువు 2); విణ. 2. వికసించినది: చూ, వ్యాకోచము; 3. వెండ్రుకలు లేనిది.

వికట. సం. వి. అ. స్త్రీ. 1. వజ్రవారాహి యను దేవత; విణ. 2. మిక్కిలి వంకరైనది: చూ, వేల్లితము. 3; 3. విరివియైనది: చూ, విరివి. 3; 4: చూ, సౌందర్యము; 5. వేక్కెమైనది: వికటము.

వికటకవి. సం. వి. ఇ. పుం: హాస్యకరుఁడు.

వికటము. సం. విణ. 1: చూ, వికట. 2; 2: చూ, వికట. 3; 3: చూ, వ్యత్యయము; 4: చూ, వికట. 5. [వికటించెను."

వికటించే. సం. అ. క్రి. ఎదురుతిరుగు. "మందు

వికత్థనము. సం. వి. అ. న: చూ, స్తోత్రము.

వికము. సం. వి. అ. పుం. 1: కాకి: చూ, సకృత్ప్రజము; 2. వికసించేట.

వికర్తనుఁడు. సం. వి. అ. పుం: చూ, సూర్యుఁడు.

వికర్మికుఁడు. సం. వి. అ. పుం: చూ, హట్టాధ్యక్షుఁడు.

వికర్షణము. అం: చూ, హస్తక్రియలు.

వికర్షము. సం. వి. అ. న: చూ, బాణము. 1.

వికలమగు. మి. అ. క్రి: చూ, వైకల్యమగు.

వికలము. సం. విణ: చూ, వైకల్యము.

వికలాంగుఁడు. సం. విణ: అంగహీనుఁడు, అంగవికలుఁడు, అపోగండఁడు-అపోగండఁడు, పోగండఁడు. (తె).- అవిటి, అవిడి, లేవఁజాలనివాఁడు: (చూ, నూరనూతుఁడు.)

వికలావస్థ. అం: చూ, అవస్థలు. 5 (అస్తంగతుఁడైన గ్రహము వికలావస్థనుబొందును.= రోగము, శతృవృద్ధికలుగును.)

వికల్పము. సం వి అ. పుం. 1. భ్రాంతి: చూ, విభ్రమము. 1; 2. మాఱుదల: చూ, వ్యత్యయము; 3 అవాంతరకల్పము: చూ, కల్పము. 6; అం. 4: చూ, అలంకారము. 3. (సమానబలములకు విరోధము గలిగించేట.)

వికల్పార్థకములు. అం: "ఉన్నా, బలె" అనునవి. తద్వి.—వికల్పార్థమునకు.-వా.

వికవిక. దే. వి. రూ-వికావిక. నవ్వుట, కేరుటలోనగువానియందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

వికవికలు. దే. విణ. బ: చూ, రూ-వికావికలు.

వికస. సం. వి. అ. స్త్రీ. మంజిష్ట*: చూ, సమంగ. 1.

వికసనము. సం. వి. అ. న. 1: చూ, వికాసము. 1; వా. 2: (తె) పూచి, పూత. [క్రోదఘ్ని.

వికసము. సం. వి. అ. వ. ఎఱ్ఱగలిజేరు*: చూ,

వికసించు. సం. అ. క్రి: ఉల్లసిల్లు, పుష్పించు, విజృంభించు. (తె).—అలరు, ఎలరుచు-ఎలర్చు, చెలఁగు, తొంగలించు, ననయు, నవ్వు, పూచు, పూయు, పొదుచు, ప్రిదులు, ముదురు, విడుగు, విరియఁబాఱు, విరియు. (చూ, ఫల్లవించు.) [ల్లము.

వికసితము. సం. విణ. వికసించినది: చూ, సంఫుల్లము.

వికసుఁడు. సం. వి.అ. పుం. చంద్రుఁడు: చూ, హిమాంశువు.

వికస్వరము. సం. విణ. 1. వికసించునది: చూ, సంపుల్లము; అం. 2: చూ, అలంకారము. 3. (విశేషసామాన్యముల విశేషము చెప్పుట. "ఉదా.—అతఁడజేయుఁడు, అల్లైకా ధీరులబ్ధి గంభీరులు.")

వికారము. సం. వి. అ. పుం. 1: అభివ్యక్తి, ఆభాసము, ఛాయ, పరిణామము, ప్రతిఫలనము, ప్రతిబింబము. (తె): అచ్చు, చాయ, నీడ, మాఱురూపు, వెడఁగు; తద్వి.-విణ: ప్రతిబింబించినది.- ప్రతిఫలితము, బింబితము, విస్మృతి; 2. తెవులు: చూ, రోగము.1; 3. పరిణామము, ప్రతిబింబము, మాఱురూపు, వెడఁగు: చూ, విస్మృతి; అం. బ. 4: చూ, వికారములు.

వికారములు. అం: ఏకాదశేంద్రియములు, పంచభూతములు, (జ్ఞానేంద్రియములు, కర్మేంద్రియములు, ప్రాణవాయువులు, చిత్తము (16). )

వికారి. సం. వి. న్. పుం. 1: చూ, సంవత్సరములు; విణ. 2. వికారముగలది: వికృతము. (తె).-ఓఱప, వెక్కురు, వెడ.

వికావిక. దే. వి: చూ, గా-వికివిక.

వికావికలు. దే. విణ. బ: రూ-వికవికలు, కకవికలు- కకావికలు, చెల్లచెదరు- చెల్లాచెదరు, పటాపంచలు, పికపికలు, వకవకలు- వకావకలు, విచ్చె విచ్చేలు. (ఏ). విచ్చె మొగ్గ. (సం).- యథాయథలు.

వికాసము. సం. వి. అ. పుం. 1. తెలివి: చూ, వ్ృల్లేఖము.2; 2: చూ, విజృంభణము; 3. పుష్పాదివికాసము: ఉత్కోచము- ఉత్కోశము, ఉద్బోధము, ఉన్మీలనము, ఉన్మేషము. (తె).— ఉవ్వాయి, ఎలమి, ఎలరు, గెలివి, తెలివి, నవ్వు, పిసాళము, పూఁత, రొకు, లలి, విప్పు, విరియుట;, అం. 4: చూ, సంచారీభావమునఁబుట్టిన దృష్టులు.

వికాసవంతుఁడు. సం. విణ: ఉద్బోధకుఁడు. (తె).-ఎలమికాఁడు.

వికాసి. సం. విణ.(న్. ఈ. న్.)వికాసముగలది.

వికిరము. సం. వి. అ. న. 1. గజ కుంభస్థలమధ్యము: చూ, హస్తి; పుం. 2. రూ-విష్కరము: చూ, పక్షి; 3. ఖండము: చూ, శకలము. 4; 4. శ్రాద్ధకాలమందు నిమంత్రితులు భుజించినపిమ్మట విస్తరకు ముందఱవేసెడు అన్నాదికము: చూ, పాదము. (1); 5. నూయి: చూ, సరస్సు. 1.

వికీరణము. సం. వి.అ. న. 1. వెదచల్లుట: చూ, వెద. 2; పుం. 2: అర్కపర్ణము, అర్కము- అర్కాహ్వము, ఆసారము, ఆస్ఫోటము, ఆస్ఫోతము, కండూఘ్నము, కల్యాణగోత్రము, క్రిమచ్ఛదము, క్షవకము, క్షీరకాండకము, క్షీరదళము, క్షీరపర్ణి, క్షీరి, క్షీరిణి, గజాఖ్యము, గణరూపకము- గణరూపము, చక్రిమర్దము, మందారము, వసుకము- వసుకము, శిఖరికము, సదాపుష్పి. (తె).- జిల్లెము- జిల్లేడు. తద్వి.—౧: క్ష్వేడము, రక్తార్కము. (తె).-ఎఱ్ఱజిల్లేడు; ౨: అర్కరాజము, అలకము, అలర్కము, ఏకాష్ఠీల, గణరూపి, ప్రతాపసము, వసుకము, శివమల్లిక. (తె).- తెల్లజిల్లేడు; 3: అత్యర్కము, కాష్ఠి

లము, గణరూపకము, రాజార్కము, వసునామకము. (తె).- రాచజిల్లేడు, వెల్లి జిల్లేడు; ౨. ఎల్లి జిల్లేడుకాయకు.- క్ష్వేడము; ౨: చూ, ఏకవిదారణ పుటక ఫలము. ("చూ, సదాపుష్పి."); 3. ఉచింత*: చూ, కుండ. 5. [దరినది.

వికీర్ణము. సం. విణ. 1. వెదచల్లఁబడినది; 2. చె

వికుంఠేశ్వరము. అం: చూ, తంత్రములు.

వికుర్వాణుఁడు. సం. విణ. సంతోషమునొందిన మనస్సు గలవాఁడు: చూ, హృష్టుఁడు.

వికృతము. సం. విణ. 1. వికారమునొందినది: చూ, వికారి. 2; 2. తెవులునొందినది; 3. రోఁతయయినది (తె).—గోరము, వాజే; అం. 4: చూ, పరిచారములు.

వికృతి. సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, విస్మృతి; అం. 2: చూ, ఛందస్సులు; 3: చూ, సంవత్సరములు; విణ.4. ఆద్యద్వితీయప్రకృతుల వికారరూపమగుటచే నాంధ్రము వికృతి యనబఁడును: చూ, వైకృతము.

వికృతుఁడు. సం. విణ: చూ, వ్యాధితుఁడు.

వికృష్ణము. అం: చూ, నాసికాక్రియలు.

విక్కము. సం. వి. అ. పుం. ఇరువదేండ్ల వయస్సుగల యేనుఁగు: చూ, హస్తి.

విక్కవిరియు. దే. అ. క్రి. (విరియు+విరియు) మిక్కిలివిరియు.

విక్కు. దే. అ. క్రి. 1: చూ, విజృంభించు. అచ్చ. కిష్కిం, కాం. 90; 2. గర్వించు. (చంద్రరేఖావిలాపము. 2, ఆ. 3): చూ, హంకరించు.

విక్రమ. అం: చూ, సంవత్సరములు.

విక్రమము. సం. వి. అ. పుం. 1. విక్రాంతి, అధికబలము: చూ, శక్తి. 1; 2. ఆక్రమణము: చూ, పురి. (4); 3: చూ, శౌర్యము; 4: చరణము.

విక్రమార్కశకము. అం: చూ, శకములు.

విక్రమించు. సం. అ. క్రి. 1. వీర్యముచూపు; 2. శౌర్యముచూపు.

విక్రముఁడు. సం. వి. అ. పుం. 1: చూ, విష్ణువు. 1; 2. విక్రమార్కరాజు, విక్రమార్కుఁడు.

విక్రమోర్వశీత్రోటకము. అం. (కాళిదాసు వ్రాసెను): చూ, కావ్యనాటకములు.

విక్రయము. సం. వి. అ. పుం. 1. విపణము: చూ, వెల. 1. తద్వి.-(తె) రోకము, అం. 2: చూ, సౌమ్యములు. [పదములు.

విక్రయాసంప్రదానము. అం: చూ, వ్యవహార

విక్రయి. సం. వి. న్. పుం: చూ, విక్రయికుఁడు.

విక్రయించు. సం. స. క్రి: (తె).- అమ్ము, జెట్టియిమ్ము, కట్టియిడు, పోకడపెట్టు, విలుచు-విల్చు. [వాఁడు: విక్రయి, విక్రేత.

విక్రయికుఁడు. సం. వి. అ. పుం. అమ్మెడు

విక్రాంతి. సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, విక్రమము. 1; 2. అశ్వగతి: చూ, హయము; అం. 3: చూ, అశ్వోత్పత్తులు.

విక్రాంతుఁడు. సం. విణ. 1. విక్రమించినవాఁడు; 2: చూ, శూరుఁడు. [విస్మృతి.

విక్రియ. సం. వి. ఆ. స్త్రీ. వికారము: చూ,

విక్రీడితము. సం. విణ. మిక్కిలి ఆడఁబడినది.

విక్రీతము. సం. విణ. విక్రయింపఁబడ్డది.

విక్రేత. సం. వి. ఋ. పుం: చూ, విక్రయికుఁడు.

విక్రేయము. సం. విణ. విక్రయింపఁదగినది.

విక్లబుఁడు. సం. విణ. భయశోకాదులచేత చేతులు కాళ్లు విలవిలపోవువాఁడు: చూ, వెఱపరి.

విక్షావము. సం. వి. అ. పుం. 1: చూ, దగ్గు. 1; 2: చూ, తుమ్ము. 1.

విక్షిప్తము. సం. విణ. 1. ఎగురవేయుట. తద్వి.- అసనము, క్షేపము-విక్షేపణము-విక్షేపము. (తె). చిమ్మనము, చిమ్ముడు; 2. విసరివేయుట: విక్షేపణము-విక్షేపము; 3. విక్షేపము

విక్షేపణము, అంగవిక్షేపము: చూ, సలనము (లోలము); 4. చిమ్ముట: చూ,విక్షిప్తము.1; అం. 5: చూ, కరణములు; 6: చూ, దేశీయ క్రియలు. [రజ్జువులు.

విక్షిప్తైకకరము. అం. వాఁగె, వల్గ: చూ, ముఖ

విక్షేపణము. సం. విణ: చూ, విక్షిప్తము. 1-4.

విక్షేపము. సం. విణ: చూ, విక్షిప్తము. 1-2-3-4; అం. 5: చూ,హస్తక్రియలు; 6: చూ, నిశ్శబ్దక్రియలు.

విక్షేపించు. సం. స. క్రి. 1. ఎగురవేయు: చూ, వైచు. 1; 2: విసరివేయు: చూ, వైచు. 2, 3. పడవేయు: చూ, వైచు. 3.

విఖుఁడు. సం. విణ: చూ, రూ—విఖ్యుఁడు.

విఖ్యాతము. సం. విణ. విఖ్యాతిఁ జెందినది.

విఖ్యాతి. సం. వి. ఇ. స్త్రీ. మిక్కిలిప్రసిద్ధి: చూ, సంభావన. 3.

విఖ్యుఁడు. సం. విణ. ముక్కుపోయినవాఁడు: రూ— విఖుఁడు — విఖ్రుఁడు — విగ్రుఁడు. (తె):—ముక్కిఁడి. తద్వి.—గ. ముక్కులేని వానికి.— అనాసికుఁడు; ౨: చిపిటము. (తె).— చేప్పట ముక్కువాఁడు, చిదక ముక్కువాఁడు, సడ్డిముక్కుగలాఁడు- సడ్డి ముక్కువాఁడు. (చూ, నాసిక. 1. 4)

విఖ్రుఁడు. సం. విణ. —పై.—

విగడియ. వై. వి.=విఘటికా. ౬౦ గడియ, 24 సెకనులు, మూఁడుకళల కాలము. తద్వి.—ఘటిక, నాడి, నాడిక. (తె).—గడియ-గడి. (చూ, గడియ. 1.)

విగణనము. సం. వి. అ. న: ఋణమోక్షము, ఋణవిముక్తి. (తె) అప్పువిడుదల.

విగతము. సం. విణ. 1. బొత్తిగాపోయినది, ప్రగతము: చూ, హితము. 3; 2. వెలుఁగు లేనిది: అలోకము, నిష్ప్రభము, విరతము.

విగతాలోకము. సం. విణ. కాంతిలేని దివాచం ద్రాదులు. [సంస్థ. 3; 2: చూ, విభజనము·

విగమము. సం. వి. అ. పుం. 1. నాశము: చూ,

విగళనము. సం. వి. అ. న. మిక్కిలిజాఱుట, విస్ఖలనము: చూ, స్ఖలనము. [తము. 1.

విగళితము. సం. విణ. మిక్కిలిజాఱినది: స్ఖలి

విగాఢము. సం. విణ: చూ, విగాహితము.

విగాహనము. సం. వి. అ. పుం. రూ- విగాహము, మునుఁగుట: చూ, స్నానము. 1.

విగాహము. సం. వి. అ. పుం. —పై.—

విగాహించు. సం. అ. క్రి: చూ, స్నానమాడు.

విగాహితము. సం. విణ. మునిఁగినది, గాహితము, విగాఢము, మగ్నము. (తె).— బ్రుంగుడు: చూ, స్నానము. 1.

విగిరి. దే. వి. స్ఫోటభూమి: విరిగి-విఱిగి, విరివి: చూ, భూమి. 1.

విగుణము. సం. విణ. విభిన్నగుణముగలది.

విగుర్వించు. దే. స. క్రి. (విలుచు + విలుచు) చేక్కఁగా విలుచు. భార. ఆది. 6, ఆ: చూ, విలుచు. [యానము. 2.

విగృహ్యము. అం. (విగృహ్యయానము): చూ,

విగృహ్యాసనము. అం: చూ, ఆసనము. 4.

విగ్రహము. సం.వి.అ. పుం. 1: చూ, శరీరము; 2: చూ, విభాగము.2; 3: చూ,విస్తారము. 1; పుం, న. 4: చూ, యుద్ధము; 5. రూ- విగ్రాహము: చూ,వలపు; 6.బొమ్మ: చూ, హారిణి. 3; 7. మూర్తి: చూ, హారిణి. 3; 8. బింబము: చూ,హారిణి. 3; అం. 9: చూ, షడ్గుణములు (గుణములు.)

విగ్రహములు. అం: చూ, వింశతి విగ్రహములు.

విగ్రహ వికల్పము. అం: చూ, ప్రకరణములు.

విగ్రహించు. సం. అ. క్రి. పోరు: చూ, పాటు లాడు.

విగ్రుఁడు. సం. విణ: చూ, రూ-విఖ్యుఁడు.

విఘటిక. సం. వి. ఆ. స్త్రీ=విగడియ: చూ, విగడియ.

విఘటితము. అం: చూ, చుంబనములు.

విఘసము. సం. వి. అ. పుం. దేవతాతిథుల

భుక్తశేషము, యజ్ఞశేషము (అనికొందఱు): అమృతము.

విఘాతము. సం. వి. అ. పుం, న. 1. అడ్డంకి: చూ, సంరోధము; 2. పెద్దదెబ్బ: చూ, హతి; 3. చెఱుపు: చూ, సవ్యము.

విఘాతించు. సం. స. క్రి. 1: చూ, చెఱచు; 2. చంపు: చూ, సంహరించు.

విఘ్నచ్ఛేదము. అం: చూ, తంత్రము ౫.

విఘ్ననాశకుఁడు సం. వి. అ. పుం: చూ, వినాయకుఁడు. 1. [వినాయకుఁడు. 1.

విఘ్ననాశనుఁడు. సం. వి. అ. పుం: చూ,

విఘ్నపడు. మి. అ. క్రి. (విఘ్నము + పడు) అడ్డిపడు: చూ, వట్టువడు.

విఘ్నము. సం. వి. అ. పుం: అంతరాయము, గండకము, గడము, ప్రత్యూహము, వ్యాఘాతము. (తె).—పనిచెఱుపు, దొసఁగు-దొసవు ("చూ, సంరోధము.")

విఘ్నరాజు. సం. వి. అ. పుం: చూ, వినాయకుఁడు. 1.

విఘ్నవినాయకుఁడు. సం. వి. అ. పుం. -పై.-

విఘ్నశాకము. సం. వి. అ. న. కొయ్యతోఁట కూర*: చూ, శాకిని. 2 (మారిషము.)

విఘ్నహారి. సం. వి.ఇ. పుం: చూ, విఘ్నరాజు.

విఘ్నేశుఁడు. సం. వి. అ. పుం: చూ, వినాయకుఁడు. 1.

విచకము. సం. వి. అ. పుం. 1. ఖర్జూర*: చూ, హింతాలము; 2. పొగడ*: చూ, వకుళము; 3. పుట్టకొననున్న పాము: చూ, సర్పము.

విచకుఁడు. సం. వి. అ. పుం: చూ, లోభి.

విచక్షణుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, విద్వాంసుఁడు; విణ. 2. నేర్పరి: చూ, సమర్థుఁడు. [సమీక్షణము. 2.

విచయనము. సం. వి. అ. న. వెదకుడు: చూ,

విచర్చిక. సం. వి. ఆ. స్త్రీ 1: చూ, విదర్చిక; 2. లక్ష్మీదేవి: చూ, హీర. 2 (లక్ష్మి. 1.)

విచారణ. సం. వి. ఆ. స్త్రీ. 1. ప్రమాణముల చేత విషయమును పరిశీలించుట, చర్చ, విమర్శనము: చూ, సంఖ్య. 8; 2: చూ, సంతాపము.

విచారణీయము. సం. విణ. విచారణ చేయఁదగినది.

విచారపడు. సం. అ. క్రి: చూ, సంతాపించు.

విచారము. సం. వి. అ. పుం. 1: చూ, యోచన; 2: చూ, సంతాపము; అవ్య. 3: ఉతాహో; పుం. 4. వగ: చూ, శోకము; 5. వంత: చూ, శోకము.

విచారించు. సం. అ. క్రి. 1. అరయు: చూ, విమర్శించు; 2. చర్చించు: చూ, విమర్శించు; 3. మనస్సునందు ఆలోచించు: చూ, విమర్శించు; 4: చూ, సంతాపించు. కళా. 5, అ. 83; 5: చూ, వెదకు; 6: చూ, శోకించు.

విచారితము. సం. విణ. విచారింపఁబడినది: విత్తము, విన్నము.

విచార్యము. సం. విణ. విచారింపఁదగినది.

విచికిత్స. సం. వి. ఆ. స్త్రీ: చూ, సంశయము.

విచికిలము. సం. వి. అ. పుం. 1. ఒకానొకమల్లె*: చూ, వాసంతి. 2; 2. మల్లె*: చూ, వాసంతి. 2; 3. దవనము*: చూ, రుచి. 5.

విచికిలిత. అం: చూ, వృత్తము. 1. ("ఏడునగణములు, ఒకగురువు. 13 యతి. 22 ఛందస్సు" ఇది సులక్షణసారమందు తరళవృత్తమని కలదు.)

విచిత్రకము. సం. వి. అ. న. 1. ఆశ్చర్యరసము (చూ, రసములు); విణ. 2. అద్భుతరసము గలది.

విచిత్రము. సం. వి. అ. న. 1. ఆశ్చర్యము: చూ, వింత. 1; పుం. 2. చిత్రవర్ణము: చూ, వర్ణము. 6; విణ. 3. ఆశ్చర్యకరము: చూ, వింత. 1; 4. చిత్రవర్ణము కలది: చూ, వర్ణము. 6; అం: 5: చూ, అలంకారము. 3; 6: చూ, ఆకాశమండలములు.

విచిత్రవీర్యునుపు. సం. వి. ఊ. స్త్రీ. శంతనుని భార్య: చూ, భార్య.

విచిన్వత్క—ము. సం. వి. అ. పుం. 1. పరామర్శ ము: చూ, విమర్శనము; 2. దేవతలగుంపు: చూ, వేలుపు.

విచిన్వత్కుడు. సం. వి.అ. పుం: చూ, శూరుడు.

విచిల్లిక. సం. వి. ఆ. స్త్రీ. పావలి*.

విచేష్టించు. సం. అ. క్రి. మిక్కిలిచేష్టించు.

విచ్చేయు. మి. అ. క్రి. 1. వచ్చు. హరి. ఉ. 5, ఆ. 156; 2. వెళ్లు. భాగ. 1, స్కం. 253: చూ, సాగు. 2; 3. కూర్చుండు. భాగ. 1, స్కం. 372: చూ, విజయంచేయు.

విచ్చు. దే. వి. నాలుగు వేళ్లకు చుట్టితీసిన నూలు చుట్ట: చూ, సూత్రము. 1.

విచ్చలవిడి. దే. వి. 1: చూ, స్వాతంత్ర్యము; విశే. 2: చూ, స్వతంత్రము. 1; క్రి. విశే. 3. యథేచ్ఛము. అచ్చ. బాల, కాం. 189: చూ, స్వేచ్ఛ.

విచ్చవిచ్చలు. దే. అవ్య: చూ, వికావికలు.

విచ్ఛాయ. వై. వి.=విచ్ఛాయ. రత్నదోష విశేషము: చూ, స్థూలోచ్ఛ్రయము. 1. (రత్నములు. ౧౦-(ట.))

విచ్చు. దే. అ. క్రి. 1: చూ, విరియు; 2. చీలు, విదారించు: చూ, స్ఫోటించు; అం. ప్రే. 3. విరియజేయు; ప్రే. 4: విడజేయు, విమోచనముచేయు, విడుచు- విడ్చు- వీడుచు, విప్పు. [రిష్టి. 2.

విచ్చుకత్తి. ద్వ. వి. ఒఱదూసినకత్తి: చూ,

విచ్చుటాకు. దే. వి. (విచ్చు+ఆకు): చూ, చెవియాకు. 1-2.

విచ్చుమొగము. వా. విశే: కంచుమించు, పటాపంచ- పటాపంచేము, మాయము. (సం):- అగోచరము, అతీంద్రియము, అత్యధ్యక్షము, అదృశ్యము, అదృష్టము, అస్తము, దురాలోకము.

విచ్చుమొగ్గ. ద్వ. వి. 1. విరియుమొగ్గ: చూ, మొగ్గ. 1; 2. చెల్లాచెదరగుట: చూ, వికావికలు; విశే. 3. చెల్లాచెదరైనది; 4. చెల్లాచెదరు చేయునది.

విచ్ఛాయము. సం. వి. అ. పుం 1.=విచ్ఛాయ. రత్నదోషవిశేషము: చూ, స్థూలోచ్ఛ్రయము. 1(రత్నములు ౧౦-(ట). ); విశే. 2. చాయపోయినది.

విచ్ఛిత్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. ఎడబాటు: చూ, విరహము; 2. పూత: చూ, సమాలంభము. 1; 3. నఱకుడు: చూ, హతి; వా. 4. బ్రద్దలగుట; అం. 5. వస్త్రభూషణాద్యలంకారము కొలదిగానుండినను మిక్కిలియొప్పిదమును తోచజేసెడు స్త్రీలయొక్క శృంగార చేష్టావిశేషము: చూ, శృంగారచేష్టలు.

విచ్ఛిన్నము. సం. విశే. 1. ఎడబడినది; 2. పూయబడినది: లిప్తకము, లిప్తము, వసితము. ("చూ, సమాలంభము. 1"); 3. నఱకబడినది: ఖండితము, నికృత్తము, ముషితము, వర్ధితము. తద్వి.—౧. చీల్చబడినది:- ఆస్ఫోటితము, దారితము, విదారితము, దీర్ణము, పాటితము, విదీర్ణము; ౨. భేదించబడినది:- ఉద్ఘాటితము, కృత్తము, దళితము, ఛేదితము, భేదితము; 3. చీలినది:- అవదీర్ణము, దుగ్ధితము, భిన్నము. (తె).— సారపు; ౪. చెక్కగా భేదించబడినది:- నిర్దళితము. నిర్దారితము, నిర్భిన్నము; ౫. భేదిల్లినది- (తె):—లవలవ; ౬. కోయబడినది:-(చూ, వృక్ణము. 2); ౭. చినిగినది:- జీర్ణము. (తె):—చింపి. ("చూ, సారపు"); 4. వంకరైనది: చూ, వేల్లితము. ౬.

విచ్ఛేదనము. సం. వి. అ. పుం. 1. ఎడబాటు: చూ, విరహము; 2. నఱకుడు: చూ, హతి.

విజనము. సం. విశే. జనులులేనిది: చూ, రహస్యము.

విజయ. సం. వి. ఆ. స్త్రీ. 1. జయతిథి: చూ, హరివాసరము; 2. గౌరి: చూ, హైమవతి.

(పార్వతి); అం. 3: చూ, సంవత్సరములు; 4. దినముయొక్క ఆఱవభాగము: చూ, వాసరము (విజయము).

విజయంచేయు. మి. అ. క్రి. (రూ-విజయముచేయు- విచ్చేయు- వేంచేయు.) 1: చూ, వచ్చు. 2; 2: చూ, వెళ్లు.3. నిర్వ. 7,ఆ.134.

విజయక్రియ. అం: చూ, క్రియాంగములు.

విజయచ్ఛందము. సం. వి. అ. పుం. ఏనూఱుపేటలుగల హారము: చూ, హారము. (భూషణము. 2.)

విజయదశమి. సం. వి. ఈ. స్త్రీ. ఆయుధములు లోనగువానిఁ బూజించెడు ఆశ్వయుజ శుద్ధమునందలి పదవ తిథి: చూ, వారివాసరము (తిథి.)

విజయభద్రము. అం: చూ, వృత్తము. 1. ("నవవిధరగడలలో నొకటి. ద్విరదగతి రెండు పాదములుకలసి యొక పాదమగును: చూ, రగడ")

విజయమంగళము. అం: చూ, వృత్తము. 1. ("నవవిధరగడలలో నొకటి. తురగవల్గన రగడయొక్క రెండు పాదములుకలిసి యొక పాదమగును: చూ, రగడ.")

విజయము. సం. వి. అ. పుం. 1.=వెచ్చేము. రూ- జయము- జయనము, దండయాత్ర; 2: చూ, విజయ. 4; అం. 3: చూ, దండవ్యూహములు; 4: చూ, ఆగమములు.

విజయముచేయు. మి. అ. క్రి: చూ, రూ-విజయంచేయు. 1-2. (పూజ్యులయొక్క రాకపోకలయందే ప్రయోగింపఁ బడెడి.); 3: చూ, జన్యతాళములు.

విజయానందము. అం: చూ, జన్యతాళములు.

విజయాభినందనశకము. అం: చూ, శకములు.

విజయి. సం. విశే. (న్. ఈ. న్.) మేలుచేయి: చూ, సమర్థుఁడు.

విజయుఁడు. సం. వి. అ. పుం. 1. అర్జునుఁడు: చూ, సుభద్రేశుఁడు; 2. కృష్ణద్వార పాలకులలో నొకఁడు. (చూ, ప్రతిహారుఁడు.) (చూ, జయుఁడు. 3.)

విజాతి. సం. వి. ఇ. స్త్రీ. 1. విభిన్నజాతి; 2. విశేషజాతి. (చూ, వైజాత్యము)

విజాతీయము. సం. విశే. విజాతిసంబంధమైనది.

విజిగీష. సం. వి. ఆ. స్త్రీ. మిక్కిలి జయింపనిచ్ఛ: చూ, వాంఛ. ౨.

విజిగీషువు. సం. విశే. (ఉ). 1. మిక్కిలిజయింప నిచ్ఛగలవాఁడు; అం. 2: చూ, ద్వాదశ రాజమండలము.

విజితుఁడు. సం. విశే. జయింపఁబడినవాఁడు.

విజనము. సం. వి. అ. న: చూ, రహస్యము. 1.

విజలము. సం. విశే. మీఁగడగట్టినది: పిచ్ఛిల.

విజృంభణము. సం. వి. అ. న. మిక్కిలిజృంభణము: ఉద్రేకము, జృంభ, జృంభణము, జృంభము, డంబము, వికాసము. (తె).— ఉంకింపు, ఉప్పెన, ఎగసిపాటు, ఎసకము, ఏడ్తెఱ, ఏపు, ఏస, ఒడి, ఒడికారము, ఒత్తరము, కడంక, కయిపు- కైపు, కేరుపు, కొప్పరము, గుంపెన, గోటాపన- చిందఱ-చిఁదఱ, డంబము, డాక, తుళ్లగింత, తు(త్రు)ళ్లింత, తుళ్లుమింత-త్రుళ్లుమింత, తుళ్లు, మీటు, ముమ్మరము, మెఱవడి, వళావళి, వీఁక.

విజృంభించు. సం. అ. క్రి. 1. మిక్కిలిచెలరేఁగు: ఉద్రేకించు, జృంభించు, పూరించు. (తె).—అదరు, అదరుదెంచు, ఉప్పొంగు, ఉగణించు- ఉరడించు- ఉరవడించు-ఉరవణించు, ఎసఁగు, ఎసరేఁగు-ఏసరేఁగు, ఏచు, ఏపారు, ఒదరు, కదురు, కసిమసఁగు, కొరలియాడు, కొరలు, కొరలువోడుచు, కొలయు, కేరించు, కేరు, కొప్పరించు, కొసరు, గుబ్బతిలు-గుబ్బతిల్లు, గొదకొను, చిందఱగొను,

-చిమ్మిరేఁగు, చిఱుము, చెంగలించు, చెలయు, చెలరేఁగు, జోవ్వరించు, తనరు-తనయు-చు-తనర్చు, నిగుడు-నివుడు, నిట్టగ్రిమ్ము, నిట్టవొడుచు, పురడించు- పురణించు-పురాణించు, పురాయించు, పెలుగు, పేరుచు-పేర్చు, పొంగారు, పొంపిరివోవు, బుగులుకొను, మలయు, మిటారించు, మూరిఁబోవు, మెండుకొను, రెచ్చు, రేఁగు, రేయు-రేయు, అంపిలు- అంపిల్లు, లాఁతసేయు, లాయు, విక్కు, విరియు, సెలయు, సోమించు, హావణిల్లు. ("చూ, హావణిల్లు. 2"); 2: చూ, వికసించు.

విజృంభితము. సం. విశే. 1. వికసించినది: చూ, సంఫుల్లము; 2. ఆవులించినది; అం. 3: చూ, ఉత్తాన కరణబంధములు [సంజ్ఞపనము. 2.

విజ్ఞప్తి. సం. వి. ఇ. స్త్రీ. విజ్ఞాపనము: చూ,

విజ్ఞాతము. సం. విశే. ప్రసిద్ధికెక్కినది: అభిపన్నము: చూ, సంభావన. 3.

విజ్ఞాతుఁడు. సం. విశే. 1. ప్రసిద్ధకులుఁడైన తండ్రివలనఁ బుట్టినవాఁడు: చూ, సజ్జనుఁడు; 2: చూ, విశ్రుతుఁడు.

విజ్ఞానమయము. అం: చూ, కోశములు.

విజ్ఞానము. సం. వి. అ. న.=విన్ననువు. 1. శాస్త్రాదులయందలి జ్ఞానము: చూ, హృల్లేఖము. 2; 2. విశేషజ్ఞానము: చూ, హృల్లేఖము. 2; 3. చాతుర్యము: చూ, సామర్థ్యము. 1; 4. కార్యము: చూ, వ్యాపారము. 1; అం 5: చూ, భౌద్ధశాస్త్రస్కంధములు.

విజ్ఞాపనము. సం. వి. అ. న.=విన్నపము: చూ, విజ్ఞప్తి. [విన్నవించు.

విజ్ఞాపించు. సం. స. క్రి. మండలించు: చూ,

విజ్ఞుఁడు. సం విశే: చూ, సమర్థుఁడు.

విజ్జో. దే. వి. 1. తన్నుకొనుటయందగుధ్వన్యనుకరణము జై. 5, ఆ. 192: చూ, హూహూ; అ. క్రి. 2: చూ, వ్యాపించు. ఉ, హరి. 5, ఆ. 50. (ఆమ్రేడితమందు విజ్జోవిజ్జో. హ్రా. 4, ఆ. 58.)

విజ్జోడు. ద్వ. విశే. (వీడు+జోడు) జోడుకానిది, సరికానిది. వైజ.1, ఆ. 108: రూ_వీడుజోడు. [ఆ. 79: చూ, వేఱుపడు.

విజ్జోడుపడు. ద్వ. అ. క్రి. భేదపడు. కళా. 5,

విటంకము. సం. వి. అ. పుం, న: చూ, కపోతపాలి. 1—2: (చూ, లోవ, వలబిటాకు.)

విటకత్తె. మి. వి., విటుకులాఁడి: చూ, విటి. (వైకృతిఅని పురుషోత్తమ కవీయము.)

విటకాఁడు. మి. వి: చూ, విటుఁడు (వైకృతి అని పురుషోత్తమ కవీయము.)

విటతటము. దే.వి. (రూ-విటతాటము-విటతాటనము- వీటతటము- వీటతాటనము-వీటతాటము), తాఱుమాఱు: చూ, వ్యత్యయము.

విటతాటము. దే. వి.-పై.-భాగ.3, స్కం.605.

విటతాటనము దే. వి. —పై.— [దూతుఁడు.

విటదూత. సం. విశే. బడవ-బడవా: చూ,

విటపము. సం. వి. అ. పుం, న. 1. చిగిరించిన కొమ్మ: చూ, శాఖ. 1; 2. కొమ్మ: చూ, శాఖ. 1; 3. చిగురు: చూ, విటప్రుము; 4. బోదెలేనిచెట్టు: చూ, వృక్షము.

విటపి. సం. వి. న్. పుం. 1. చెట్టు: చూ, వృక్షము; 2. మఱ్ఱి*: చూ, స్కంధజము.

విటపుఁడు. సం. వి. అ. పుం. విటశ్రేష్ఠుఁడు: చూ, విటుఁడు.

విటరాయుఁడు. పై. వి. —పై.—

విటాలిక. సం వి. ఆ. స్త్రీ. చిటిగలిజేరు, దీర్ఘపత్రము.*: చూ, వర్షకేతువు. [స్వైరిణి.

విటి. సం. వి. ఈ. స్త్రీ.=విటుకులాఁడి: చూ,

విటుఁడు. సం. వి. అ. పుం. 1. విటకాఁడు, అలిపకుఁడు, అభీకుఁడు, ఉపపతి,

ఉషితుఁడు, ఉషుఁడు, కంచుకి, కక్షావేక్షకుఁడు, కామకేళి, కాములుఁడు, కామి, కువాణుఁడు, ఖర్పరుఁడు, చంచలుఁడు, చుంబకుఁడు, ఛిత్వరుఁడు, ఛిదురుఁడు, జారుఁడు, టారుఁడు, ణ,తరలుఁడు, నారంగుఁడు, పల్లవుఁడు, పీఠకేళి, పీఠమర్దుఁడు, భవిలుఁడు, భృంగుఁడు, మింతుఁడు, ముదిరుఁడు, లంగుఁడు, విదూషకుఁడు, వ్యళీకుఁడు, శృంగారి, షట్ప్రిజ్ఞుఁడు, షిద్గుఁడు-షిద్గుఁడు. (తె. ప).—అంటుగాఁడు, ఎంగిలివాఁడు, కోడె, కోడెకాఁడు, గోవాల్గు, చెలువుఁడు, జోమ్మకాఁడు- జోమ్మికాఁడు—జోమ్మఁడు, తిరుగుఁబోతు, నవుపుకాఁడు-నవ్పుకాఁడు, పెఱమగఁడు, బోజేఁగు, మిండగాఁడు- మిండగీఁడు- మిండఁడు, మేలువాఁడు, అంకుఁబోతు, అంకుమగఁడు, లంజెకాఁడు, వెచ్చకాఁడు, వేడుకకాఁడు-వేడ్క-కాఁడు, సొగసుకాఁడు, సొబగుఁడు, హావుసుకాఁడు-హౌసుకాఁడు. తద్వి:-చూ, వైశికుఁడు. 1; అం. 2: చూ, నాయకసఖులు; 3: చూ, నాయకులు. [(ద్వ.అనిశర)

విటుకులాఁడి. వై. వి=విటి: చూ, స్వైరిణి.

విట్ఖదిరము. సం. వి. అ. పుం. 1. తుమ్మ*: అజభక్షము, అపామారకము, అరిమేదము, అశ్వదుద్రివు, అహిమారకము, కఫాంతకము, కింకిరాలము, కుష్ఠారి, కేదరము, క్షేమము, గోశృంగము, చతురశ్రి, బర్బురము—బర్బూరము, వజ్రాక్షి. (తె).-తుమ్మ, నల్లతుమ్మ, బొబ్బలి: (చూ, తుమ్మకుటుంబము) ("చూ, సోమవల్క-ము"); 2: చూ, వెలిచేండ్రి; తద్వి.-(తె)వెట్టితుమ్మ.

విట్చరము. సం. వి. అ. పుం. ఊరఁబంది: చూ, సూకరము. [చూ, శారిక. 1.

విటా్చరిక. సం. వి. అ. స్త్రీ. పీతిగోరువంక:

విట్టము. దే. వి. ఏరుపాటు: చూ, సత్యము. 1.

విట్టాలయము. అం: చూ, విస్నాణములు.

విట్టి. వా. వి. 1. తమాషా; 2. యుక్తి.

విట్టు. సం. వి. శ. పుం. 1. కోమటి: చూ, వైశ్యుఁడు;ష. స్త్రీ.2: చూ, విష్ఠ.[వైశ్య.1.

విడంగ. సం. వి. ఆ. స్త్రీ: కోమటిది: చూ,

విడంగము. సం. వి. అ. పుం, న. 1: అమోఘ, కుష్ఠఘ్న, కృమికంటకము-క్రిమికంటకము-క్రిమికంటకము, కృమిఘ్న, క్రమిఘ్నము-క్రిమిఘ్నము, కృమిరిపువు, క్రిమిశత్రువు, క్రిమిజిత్తు, కేరలము, కైరాతతము, కైరాతతండులము, కైరాలము, కైవలము, గర్దభము, చిత్రతండుల- చిత్రతండులము, జంతుహృద్రోగతండులము, తండులము, రసాయనము, వేల్లము. (తె) వాయువిళంగము- వాయువిళంగము*; 2. వంటయుప్పు: చూ, సౌవర్చలము (లవణము. 1.); విశ. 3. నేర్పరి: చూ, సమర్థుఁడు.

విడంబన. సం. వి. ఆ. స్త్రీ. 1. అనుకరించుట; 2.=వేడబము: చూ, వేడబము (వంచన).

విడంబనము. సం. వి. అ. వ.—పై.—

విడంబించు. సం. స. క్రి. 1: అనుకరించు; 2. మోసపుచ్చు: చూ, వంచించు.

విడఁద్రొక్కు. దే. స. క్రి. విడుచు: చూ, విసర్జించు. [వడు. 4.

విడఁబడు. వా. అ. క్రి. బరిదెగు: చూ, కిడి

విడవాడు. దే. స. క్రి: చూ, విడఁద్రొక్కు.

విడవలి. దే. వి. ఇండ్లకుకప్పెడుగడ్డి:పంజో. (విడవలిలోనగువానికట్టు; విడవలిలోనగు వాని గంట.) [వ్రాసికొనిన పత్రము.

విడాకు. వా. వి: భార్యాభర్తలఎడఁబాటునకై

విడి. దే. వి. 1: చూ, విసర్జనము; 2. కృత్రిమపద్మరాగకాంతి:చూ, వెలుతురు. 1; 3.అరుణకాంతి: చూ, వెలుతురు. 1; 4. పరితాపము: చూ, వాఁడిమి; 5. క్రోధము: భాగ-

1, స్కాం. 471: చూ, కోపము; 6. పరాక్రమము: చూ, శౌర్యము; 7. ప్రత్తికాయలోనిజెడ. కళా. 8, ఆ. 12; విణ. 8. అరుణము. పా్వ. 3, ఆ. 110: చూ, వర్ణము.6; 9. ప్రత్యేకమైనది. "విడాకు, విడిఫూస, ఒకరొద్దు విడిగామేయుచున్నది."; 10.విడువఁదగినది. "విడికథ:": చూ, విసర్జనీయము. 2; 11. పనినుండి విడిచినది. "విడికోడె."; క్రి. విణ. 12. ఒంటరి."విడిమట్టు.".

విడిగోలు. దే. వి. 1. మాలుపు: చూ, వినిమయము; విణ. 2. పనిలేనిది.

విడిచివాటుగుదియ. ద్వ. వి. సాఁగు, భిండిపాలము: చూ, ముప్పదిరెండాయుధములు (బాణము. 1.)

విడిదల. ద్వ.వి. (విడిది+తల) (రూ-విడిది-విడిపట్టు- విడిమట్టు- వీడు-వీడుపట్టు) విడియుచోటు (దండువిడియుచోటు స్కంధావాగము,దండునందొకొక్కఁడు విడిసినచోటు శిబిరము): చూ, స్కంధావారము. 1.

విడిది. దే. వి. 1.—పై.—1; 2. పెండ్లికి తరలివచ్చిన పెండ్లివారు విడిసినచోటు: వీడుపట్టు; 3. విడియుట. [ల. రుక్మి.3, ఆ. 145.

విడిపట్టు. దే. వి (విడిది+పట్టు): చూ, విడిద

విడిమట్టు. దే. వి. 1: చూ, వీడుపట్టు. 3. య. 2, ఆ. 36; 2. కాఁపురము: చూ, సంసారము. 1; 3: చూ,విడిదల;వా.4.ప్రత్యేకము: చూ, వేఱు. [50: చూ, హిరణ్యము. 3.

విడిముడి. దే. వి. ధనము. అచ్చ, బాల, కాం.

విడిముడిగలవాఁడు. దే. వి. ఆఢ్యుఁడు: చూ, సంపన్నుఁడు.

విడియ. వై.వి.=వీటికా. (రూ-విడియము-విడెము- విడ్యము- వీడియము- వీడెము- వీడ్యము) తాంబూలపు బీడి: చూ, విడెము.

విడియము. వై. వి.= —పై.—

విడియు. దే. అ.క్రి. 1. బాటసారులు దారిలో నొకచోటదిగు. తద్వి.- పాళెంబుదిగు; 2. వీడు: చూ, సడలు. 6; 3. తోఁలు: చూ, సళ్లు. 2.

విడివడు. ద్వ. అ. క్రి. రూ- విడువడు. 1.జాఱు. పంచ. నా. 3, ఆ. 250: చూ, సుళ్లు. 2; 2. వీడు. శకాం. 4, ఆ. 74: చూ, సడలు. 6; 3. తెగనుండి వేఱు పడు; 4. నిర్బంధమునుండి తొలఁగు: రూ- విడువడు-విడఁబడు, బరిదెగు.

విడివాటుబడియ. దే. వి: చూ, విడిచివాటుగుదియ. కవిక. 4, ఆ.

విడివేఁట. దే. వి. డేగవేఁట. య. 2, ఆ. 23: చూ, వేఁట. 3. (చూ, విడి, వేఁట)

విడివోవు. దే. అ. క్రి. వదలు: చూ, సడలు.6.

విడు. దే. అ. క్రి. 1. —పై.—; అం. ప్రే. 2: విడుచే, విప్పు. పాండు. 2, ఆ. 6.

విడుగడ. దే. వి: చూ,విసర్జనము.నిర్వ.7,ఆ.12.

విడుగర. దే. వి. —పై.—

విడుగు. దే. అ. క్రి: చూ, వికసించే.

విడుచే. దే. ప్రే. 1: రూ- విప్పు, విడు, వీడుచే; స. క్రి.2. విడ్చు: చూ, విసర్జించే; 3: చూ, పెట్టు. 9.

విడుట. దే. వి. అఱుట: చూ, విసర్జనము.

విడుత. దే. వి. తడవ: చూ, వెండియు.

విడుదల. దే. విణ. రూ-విడుమర- విడుగడ: చూ, విడుట.

విడుపరి. దే. విణ. (విడుపు+అరి) 1.పరిత్యాగశీలుఁడు: చూ,వదాన్యుఁడు; 2. దాత: చూ, వదాన్యుఁడు.

విడుపు. దే. వి. రూ-విడ్పు. 1. దానము. య. 1, ఆ. 95: చూ, వితరణము; 2: చూ, విసర్జనము.

విడుమర. దే. వి: చూ, విడుట.

**విడువడు.** ద్వ. అ. క్రి. (విడుపు+పడు): చూ, రూ-విడివడు. 1-2-3-4. భాగ.7,స్కం.253.

**విడువు.** అం: చూ, చిహ్నములు.

**విదూరము.** అం. రూ_విదూరము. వైడూర్య మణిపుట్టెడు దేశము: చూ, సీమ (1) దేశములు.

**విడెము.** వై. వి.=వీటికా. రూ-విడియ-విడియము-విడెము-విడ్యము- వీడియము-వీడెము-వీడ్యము, తములము- తమ్ములము. తమ్మ, వక్కలాకులు, వక్కాకు. (సం) — తాంబూలము, వీటి. (చూ, కారపుకిళ్లి- కారాకిళ్లి, కిళ్లి-కిళ్లీ. మొ.)

**విడ్చు.** దే. క్రి: చూ, రూ-విడుచు. 1-2-3.

**విడ్డూరము.** వై. వి.1: చూ, మూర్ఖ్యము; 2.=విడ్వర. ఉపద్రవము: చూ, విపత్తు; విశే. 3: చూ, మూర్ఖ్యము.

**విడ్పు.** దే. వి: చూ, రూ-విడుపు. 1-2.

**విడ్యము.** వై. వి.=వీటికా: చూ, రూ_విడెము. పాండు. 3, ఆ. 74.

**విడ్వరము.** సం. వి. అ. న.=విడ్డూరము: చూ, విపత్తు.

**విత.** వై. విశే.= వృథా రూ- వితా- వెడ. శశాం. 3, ఆ. 73: చూ, వ్యర్థము.

**వితండ.** సం. వి. ఆ. స్త్రీ. 1. (వితండవాదము) అవునను నది కాదని వాదించెడు వాదము; విశే. 2. వేఱయినది.

**వితండము.** సం. వి. అ. పుం. తలుపునకువేసెడు తాళము (చూ, బీగము.)

**వితంతువు.** సం. వి. ఉ. స్త్రీ: చూ, విధవ.

**వితంసము.** సం. వి. అ. పుం. రూ- వీతంసము. మృగములను పక్షులనుబట్టెడు ఉరితాడు: చూ, సూత్రము. 1.

**వితతము.** సం. విశే. 1. విరివిచేయఁబడినది; అం. 2: చూ, తతవాద్యములు.

**వితతహేషితము.** అం: చూ, శిక్షాకాలములు.

**వితతి.** సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, విరివి. 2; 2: చూ, సమూహము.

**వితథము.** సం. విశే. అసత్యమైనది: అనర్థకము, అనృతము, అబద్ధము, అవాస్తవము, అసత్యము, అలీకము, అహితము, కల్లము, కూటము, టట్టరి, మిథ్య, వ్యలీకము. (అవ్య)— అకాల్, కిల, మృష. (తె).-అటమట-అటమటము, కల్ల, కాఱులు, కొడిమె- కొడిమె, జెల్లి, జాద, జోకు, టక్కు, టవటవ, టవలి-టవలి, తవతవ, దబ్బ, డబ్బఱ- దబ్బఱ, డబ్బు-దబ్బు, తక్కు, తటపట, తవలి, తసుకు, తాటోటు, దుద్దు, నసుకు, సీటిప్రాలు, పలువ, పలువతిట్టు, పిక్కలి(ని), పొల్ల-పొల్లు, బద్దు-బద్దుర, బిత్తిరి, బురడా-బురుడు, బూకు, బూటకము, బూమియ- బూమె, బొంకు, బొల్లు, ముసి, రిత్త, లేదుబంతి- లేదుబంతీ, వట్టి, వెడబము-వేడబము, సట, సబ్బండు, హుళక్కి- హుళికి- హుళిక్కి. ("చూ, హుళక్కి. 2.")

**వితమరి.** ద్వ. విశే. (వితము + అరి): చూ, వ్యవహర్త. 2.

**వితము.** వై. వి.=విధ: చూ, విధము. 1.

**వితరణము.** సం.వి.అ.న. ఈవి: చూ, స్వర్గము.3.

**వితరణి.** సం. వి. ఇ. పుం. దాత. విక్రి. 2, ఆ. 187: చూ, స్థూల లక్షుఁడు.

**వితర్కము.** సం. వి. అ. పుం. 1. ఊహ: చూ, హుం. 1 (యోచన.); 2: చూ, సంశయము; 3. తర్కించుట; అం. 4: చూ, సంచారీభావములు. ("నాకిమ్మడిక్కనుమ్మలికంబుఁ గ్రమ్మకొనఁ బ్రాణసఖులకుఁ దెలుపుదమన్న మనము వెనుదీయును. తెలుపకున్న మరుఁడు కమ్మచ్చుగంబట్టి సాగఁదీయును. ఏమి చేయంగలదాన.")

**వితర్కించు.** సం. అ. క్రి. ఊహించు: చూ, సంకల్పించు; 2: చూ, సంశయించు.

**వితర్కితము.** అం: చూ, సంచారీభావమునఁ బుట్టిన దృష్టులు.

వితర్ది. సం. వి. ఇ. స్త్రీ. అరుఁగు: చూ, వేదిక.
వితర్దిక. సం. వి. ఆ. స్త్రీ. —పై.—
వితర్దితము. అం: చూ, స్థితకరణబంధములు.
వితర్దితకము. అం: చూ, సంభోగబంధభేదము.
వితలము.అం: చూ, లోకములు(అధోలోకములు.)
వితస్తి. సం. వి. ఇ. పుం, స్త్రీ: చూ, జేన. (చూ, హస్తము.) [అవ్య. 2. వృథార్థకము.
వితా. వై. విశ.=వృథా. 1: చూ, రూ-విత;
వితాకు. దే. వి. 1: చూ, వెఱవెఱపాటు; 2. పారవశ్యము. శకాం. 2, ఆ. 78: చూ, విస్మృతి; 3. పరాకు. య. 5, ఆ. 22: చూ, స్ఖాలిత్యము; విశ. 4: రూ-వితాకుఁడు (సం).-నిశ్చేష్టితుఁడు; 5. నిశ్చేష్టితురాలు: చూ, స్త్రీ; 6: పరవశుఁడు. విజ. 1, ఆ. 138
వితాకుఁడు. దే. విశ: చూ, రూ- వితాకు. 4. రామా. 8, ఆ. 121; పంచ. వేం. 3, ఆ.103.
వితాకుపడు. ద్వ. అ. క్రి. నిశ్చేష్టితుఁడగు.
**వృత్తములు.** అం. 1: చూ, వృత్తము.1; 2: చూ,

**వృత్తముస్తకము.** సం. వి అ. న. వట్రువయుస్తే*: చూ, హరిత (చూ, ముస్తకము, తృణము.1.)

**వృత్తసంఖ్య.** అం: చూ, షట్ప్రత్యయములు. ("ఈఛందంబునందిన్ని వృత్తములు పుట్టెననుట. ఎన్నవఛందంబున కడుగుదుమో అన్ని గురువులక్షము గావిడి వానిక్రింద ౧-౨-౪-౮ ఇట్లు రెట్టించుచు వచ్చి తుది సంఖ్యను రెట్టించేఁగా వృత్తసంఖ్య వచ్చును")

**వృత్తాంతము.** సం. వి. అ. పుం. 1. వర్తమానము: చూ, సమాచారము. 2; 2. కథ: చూ, సమాచారము. 2; 3 అంతము: చూ, సర్వము; 4 ఏకాంతము: చూ, సైగ. 2 (రహస్యము); 5. ప్రక్రియ: చూ, వ్యాపారము. 1; 6. ప్రస్తావము: చూ, కంపనము.1; 7: ఉదాహరణము, ఉదాహరము- ఉదాహారము, ఉపన్యాసము, ఉపపత్తి, ఉపోద్ఘాతము, దృష్టాంతము, నిదర్శనము, ప్రామాణ్యము, వాఙ్ముఖము. (అవ్య).- అథ, అథో. (తె).- కరి, గుఱి, చాటువ, తెలివిడి, తేఱుగడ.

**వృత్తి.** సం. వి. ఇ. (స్త్రీ). 1. నడవడిక: చూ, సమయము. 2; 2 జీవనోపాయము: చూ, స్థితి. 5. (ఇతిచతుర్విధము:- కృషి, పాశుపాల్యము, వాణిజ్యము, సేవ); 3. వివరణగ్రంథము.: చూ, కావ్యస్వరూపము; అం. 4. అభిధాది:- అభిధ, లక్షణ, వ్యంజన (చూ, అభిధ.): చూ, వృత్తులు; 5. కైశిక్యాది: చూ, వృత్తులు.

**వృత్తిమంతము.** అం: చూ, శస్త్రములు.

**వృత్తులు.** అం. 1: భారతి, సాత్వతి, కైశికి, ఆరభటి. (౪). వీనివివరము లాయాపదములకడఁ జూడదగును.); 2. మధుర వృత్తులు:- (చూ, వృత్తి. 2.)

వృత్త్యనుప్రాసము. అం: చూ, అలంకారము. 3. ("ఒకటి రెండు మూఁడు మొదలగు వక్షరములు సంఖ్యానియమములేకుండఁ దిరిగి తిరిగి వచ్చుట. అనఁగా కడదాఁకనొకే యక్షరము వచ్చుట. ఉదా.—నందనందన వందనమిందు వదన." "అఖండ భూమండల ప్రచండ రిపు వరికాండ వరకుండల." ధర్మజరాజ సూయము): చూ, శబ్దాలంకారము (హేతువు. 2.)

వృత్రము. సం. వి. అ. పుం. 1. చీఁకటి: చూ, శ్యామిక. 1; 2. కొండ: చూ, హిమాలయము(పర్వతము); [చూ, సహస్రాక్షుఁడు.

వృత్రహుఁడు. సం. వి. న్. పుం. ఇంద్రుఁడు:

వృత్రుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, శత్రువు; 2. అహి: చూ, సురారి (రాక్షసుఁడు. 1.)

వృథ. సం. అవ్య.=వితి-వితా. వృథాశబ్దమునకు తెనుఁగున హ్రస్వముగావచ్చిన రూపము: చూ, వ్యర్థము. [స్వా. 4, ఆ. 87.

వృథా. సం. అవ్య.=వితి-వితా.—పై.—

వృథావృథా. సం. అవ్య. వితావిత. మిక్కిలి వ్యర్థము: చూ, వ్యర్థము.

వృద్ధ. సం. వి. అ. స్త్రీ: పలిక్ని. (తె).—పెరుఁగు-పెద్ద-పెరువు-పెర్వు, ముదియది-ముద్ది, ఎనుబదియేండ్లకు పైఁబడిన ముసలిది: చూ, స్త్రీ. [చూ, వాయసము.

వృద్ధకాకము. సం. వి. అ. పుం. మాలకాకి:

వృద్ధకుమారవరన్యాయము. అం. ఒకన్యాయము.

వృద్ధతరుణీన్యాయము. అం. ఒకన్యాయము.

వృద్ధదారకము. సం. వి. అ. పుం. బొద్ది*: చూ, శ్యామము. 7.

వృద్ధదారుకము. సం. వి. అ. పుం.—పై.—

వృద్ధదారువు. సం. వి. ఉ. పుం.—పై.—

వృద్ధము. సం. వి. అ. న. 1: చూ, తాళువు; విశ. 2. వృద్ధిఁబొందినది: ఏధితము, జరఠము, జరఠము. పరివృద్ధము, ప్రౌఢము, (తె).—పెరుఁగు-పెద్ద-పెరువు, పెర్వు, పుటపుటన, ముదురు, ముది. తక్వి.—ముదిసినది.-(తె)డొక్కు.-("చూ, స్థావిరము.1.")

వృద్ధవారకము. సం. వి. అ. పుం: చూ, రూ-వృద్ధదారకము *.

వృద్ధవేశ్యాన్యాయము. అం. ఒకన్యాయము.

వృద్ధశ్రవుఁడు.సం.వి.న్.పుం:చూ,వృత్రహుఁడు.

వృద్ధి.సం.వి.ఇ.స్త్రీ. 1.అభివృద్ధి:చూ,హెచ్చు.2; 2: చూ, సమృద్ధి; 3. అభ్యుదయము: చూ, శుభోదయము; 4.=వడ్డి. ఉషి, కల-కళ, కలాంతరము, లాభము. (తె). తేమానము, పాయిదా, బోరిది, వడ్డి-వడ్డీ; (ఇది చతుర్విధము. ౧. రోజువారీ వడ్డీకి.-కాయిక; ౨. నెలవడ్డీకి.—కాలిక-కాళిక; 3. అడిగినప్పుడిచ్చెడు వడ్డీకి.-కారిత. (తె). ఒడఁబాటువడ్డి; ౪. వడ్డీకి వడ్డి.-చక్రవృద్ధి); 5.గుణకారము: చూ,హెచ్చవేత; 6.కంఠి: చూ, దద్రువు; 7. శమ్, బుద్ధి*: చూ, రాజార్హము. 1-3; అం. 8: చూ, యోగములు; 9: చూ, ఉదయత్రయము; 10: చూ, వర్గములు. 2. [బడాయించు.

వృద్ధిచేయు. మి. స. క్రి: వృద్ధియగు. (తె).—

వృద్ధిజీవనము. సం. వి. అ. న: అర్థప్రయోగము, కుశీదము, కుషీదము-కుసీదము, వృద్ధిజీవిక. (తె).-వడ్డిబ్రతుకు.

వృద్ధిజీవిక. సం. వి. అ. స్త్రీ. —పై.—

వృద్ధియగు. మి. స. క్రి: చూ, వృద్ధిచేయు.

వృద్ధు. సం. విశ. రూ-వృద్ధుఁడు. 1. ఎనుబది యేండ్లకు పైఁబడిన ముసలివాఁడు:చూ,స్థవిరుఁడు; 2. తెలిసినవాఁడు: చూ, సుధి.

వృద్ధుఁడు. సం. విశ.—పై.— [వృద్ధు. (8)

వృద్ధులు. అం: జ్ఞానవృద్ధు, తపోవృద్ధు, వయో

వృధ్యాజీవి. సం. విశ: చూ, వార్ధుషికుఁడు.

వృధ్యాజీవుఁడు. సం. విణ: చూ, రూ-వృధ్యాజీవి.

వృశ్చికకుట్టితము. అం: చూ, కరణములు.

వృశ్చికచోరన్యాయము. అం. దొంగవానిఁ దేలుఁగుట్టెననురీతి.

వృశ్చికము. సం. వి. అ. పుం. 1: అళి-అలి-ఆళి, కర్కోటకము, కాలిక, కుశీలము, ఖర్జూరము, ద్రుణము-ద్రుణి-దూ్రణము-ద్రోణము, వృధాకువు, వలీనము, వస్కువాటిక, విషపుచ్ఛము. (తె). — తేలు, పొట్టియు, వలపురుగు. (అళివి=ఆఁడుతేలు). తద్వి.— ౧. ఆళి, దూ్రణము-ద్రోణము. (తె). అకుతేలు-ఎఱ్ఱతేలు; ౨. తేళ్లపుట్టకు.— ఝురి; 3. నల్లని పెద్దతేలునకు:-షడ్బిందువు. (తె). పుట్టతేలు, మండగబ్బ-మండ్రగబ్బ; ౪: వృశ్చికము. (తె):-ఇమపతేలు, ఎనుపతేలు, నల్లతేలు; ౫. తేలుకొండిముల్లునకు.- (చూ, అలము. 2.); 2: అలము-ఆలము-ఆళము, అహిదంష్ట్ర, ఉష్ట్రధూమము, కర్కశ, కాకోలి-విశల్య, వృశ్చికాలి, శూకము. (తె). — తేలుకొండి, తేలుమణి, తేలుమొన*; 3. వృశ్చికరాశి: చూ, రాసులు. 4. కందురీఁగ: చూ, సరఘ. (మక్షిక. ౭.); 5. గొంగళిపురుగు: చూ, శూకకీటము, 6. తెల్లగలిజేరు*: చూ, శోథఘ్ని.

వృశ్చికరాశి. అం: చూ, వృశ్చికము. 3.

వృశ్చికరేచితము. అం: చూ, కరణములు.

వృశ్చికవానరన్యాయము. అం. అసలేకోఁతి. అందుపైఁ దేలుకుట్టిన వికారచేష్టలు మఱీ కొన్ని యెక్కువచేయునను రీతి.

వృశ్చికవిమాషకన్యాయము. అం. హాస్యగానికిఁ దేలుఁగుట్టినయెడల నదియును హాస్యమే యనుకొందురను రీతి.

వృశ్చికాలి. సం. వి. ఇ. పుం: చూ, వృశ్చికము. 2.

వృశ్చికాళిక. సం. వి. ఆ. స్త్రీ. — పై. —

వృశ్చీవము. సం. వి. అ. న: పత్రిపరకువు, వృశ్చీవము, ముల్లాకుబాయి: చూ, వృక్షాదనము. 1. (ఇందుల విశేషములకు: చూ, వృక్షాదనము. 1.)

వృష. సం. వి. ఆ. స్త్రీ 1. ఎలుకజీడి*: చూ, స్ఫోటశోఫ; 2. దురదగొండి*: చూ, శూకశింబి; 3. పిన్ననీలి*: చూ, రంజని; అం. 4: చూ, సంవత్సరములు (వృషసంవత్సరము అని కొందఱు.) [చూ, శ్వసనము. 3.

వృషగంధిక. సం. వి. ఆ. స్త్రీ. గాడిదగడపర*:

వృషణము. సం. వి. అ. పుం: అండకము, అండకోశము, అండము, అండసీమ, కోశకము-కోశము-కోషము, ఫలకోశము, బీజము, ముష్కము. (తె): పిచ్చె-పిచ్చె-పిచ్చె, బీరిజీము, వట్ట, వట్టకాయ. (తద్వి..: చూ, వట్టవాఁడు.)

వృషణశ్వము. సం. వి. అ. పుం. ఇంద్రునిగుఱ్ఱము: చూ, హయము.

వృషదంశకము. సం. వి. అ. పుం. రూ-వృషదంశకము: చూ, మార్జాలము.

వృషధ్వజుఁడు. సం. వి. అ. పుం.: చూ, శివుఁడు.

వృషభ. సం. వి. ఆ. స్త్రీ. ఇంద్రాక్షము*: చూ, శృంగి. 7.

వృషభక్రీడితము. అం: చూ, కరణములు.

వృషభగతి. అం: చూ, వృత్తము. 1. ("నవవిధ రగడలలో నొకటి. ఇరువదియెనిమిదిమాత్రలు గలిగి పదునేనవ మాత్రయే యతిగాఁగల వృత్తము: చూ, రగడ.")

వృషభజాతి. అం: చూ, అంతరజాతిత్రయము.

వృషభధ్వజుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

వృషభము. సం. వి. అ. పుం.=బసవన్న. 1: రూ-వృషము-ఋషభము, అక్షధూర్త్రిలము, అనడ్వాహము, అపహాంలిహము-అవహాంలిహము, ఉక్షము, ఉదర్ధి, ఋషభము, కంబళి, కకుద్మంతము, గంధమైథునము, గవరాజము, గోనాథుఁడు, గోవు, గోవృషము, నంది,

పుంగవము, బలీవర్దము, భద్రము, వహతి, వహతువు, వాహము, విషాణి, వృషము, శాంకరము, శాక్కరము, శిఖి, సౌరభము, సౌరభేయము. (తె).- ఆంబోతు, ఆలపోతు, ఆలఁబోఁతు, ఎద్దు, గడిపోతు, గిత్త, గిబ్బ, గోణి, గోద, పోతు, బసవఁడు-బసవన-బసవన్న, ముడిగిబ్బ. తద్విశేషములు.- ౧. అచ్చువెద్దునకు: ఇంద్రుఁడు, ఇట్వరము, ఇద్వరము, ఇత్వరము, గోపతి, ఘోణము, ఢ, ధవళము, మహోక్షము, షండము. (తె).- అచ్చువెద్దు, ఆంబోతు, గడిపోతు, గిబ్బ, బసవఁడు, బసవన-బసవన్న, మలవిలుకాని తేరు, ముక్కంటియావు, అంకెలిడుమెకము; ౨: (తె).-గంగి, గంగిరెద్దు-గంగెద్దు; ౩: ఆర్షభ్యము. (తె).- జెన్నియ-జెన్నె; ౪: దమ్యము, వత్సతరము. (తె).—కోడియ-కోడె, కోడెదూడ, గిత్త, గిబ్బ; ౫: జరద్గవము; ౬: (తె). గుజ్జు; ౭: దండము; ౮: తండువు, నంది. (తె). తెలిగిబ్బ, ౯: (తె).-తణగామొద్దు; ౧౦: గోకులికము; గోగుణికము; ౧౧: తుబరము— తూబరము: ౧౨: జాతోక్షము; ౧౩: (తె).-గోనెబెద్దు; ౧౪: గోవు, ప్రాసంగ్యము, శాకటము; ౧౫: ప్రష్ఠవాహము, యుగపార్శ్వకము, యుగ్యము; ౧౬: సర్వధురీణము.(తె).—మోటబరి; ౧౭. నస్తితము, నస్యోతము; ౧౮: త్రివత్సము; ౧౯: (తె).—సజ్జి; ౨౦. బరువుమోయుఎద్దు.—ధురంధరము- ధురీణము- ధుర్యము-ధూర్వహము; ౨౧. బరువుమోయునది.—ధురంధరము— ధురీణము-ధుర్యము-ధూర్వహము; ౨౨: కూటము; ౨౩: (తె).-టిత్తి; ౨౪: (తె).-దవ్వు; ౨౫: తడంగరీయము; ౨౬: అడవియావునకు:— గవయము, గవాలూకము; ౨౭: (తె.)— ముచ్చకోడె, ముచ్చబసరము: ౨౮: మహోక్షము.(తె).—దొడ్డయెద్దు; ౨౯: హాలికము, (తె).—దుక్కిటెద్దు; ౩౦ ఎడ్లగుంపునకు:- ఔక్షకము. (తె).— ఎడ్లగుంపు, కదుపు. ("చూ, హాలికము"); 2. రూ-ఋషభము, వృషభరాశి: చూ, రాసులు; 3: రూ-ఋషభము పృథివీపతి, వృషము*: చూ, వృక్షము; 4: రూ-ఋషభము, విష్ణుక్షేత్రము, వేంకటాచలము. (తె).—తిరుపతి, తిరుమల: చూ, పర్వతము; విణ. 5. ఉత్తరపదమైనచో శ్రేష్ఠము ("కపివృషభుఁడు"); అం. 6. (శుభావర్తములు): చూ, అగంతుకములు 653 పుటల; 7: చూ, దిక్పాలవాహనములు.

వృషభరాశి. అం: చూ, వృషభము. 2.

వృషభాసనము. అం: చూ, ఏకవింశతిస్థాపకములు.

వృషభి. సం. వి. ఈ. స్త్రీ. రూ-ఋషభి. 1: చూ, విధవ; 2: చూ, స్వైరిణి.

వృషమధ్యము. అం: చూ, హిందోళజభాషలు.

వృషము. సం. వి. అ. పుం. 1: చూ, వృషభము. 1; 2. పుణ్యము: చూ, సుకృతము. 2; 3. ఎలుక: చూ, మూషికము; 4. అడ్డసరము*: చూ, వైద్యమాత; 5. ఒకఓషధి*: చూ, వృషభము. 3; ౬. వాస్తుస్థానవిశేషము.

వృషలి. సం. వి. ఈ. స్త్రీ. 1. శూద్రి: చూ, స్త్రీ; 2. కన్యక: చూ, స్త్రీ; 3. గొడ్రాలు: చూ, స్త్రీ; 4. చచ్చుబిడ్డలు గలది: చూ, స్త్రీ.

వృషలుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, శూద్రుఁడు; 2. చంద్రగుప్తుఁడు; 3. పాపాలముద్ది: చూ, వ్యాధుఁడు. 2.

వృషలులు. అం: ఔపాసనాగ్నికార్యములు చేయనివారు, సంధ్యోపాసనములు సలుపనివారు, వేదాధ్యయనము చేయనివారు. (3)

వృషవాను. సం. వి. ఆ. స్త్రీ: చూ, వృషము. 4. *.

వృషశత్రువు. సం. వి. ఉ. పుం: చూ, విష్ణువు. 1.

వృషస్యంతి. సం. వి. ఈ. స్త్రీ. కాముకి: చూ, స్త్రీ

వృషాంకము. సం. వి. అ. పుం. 1. నల్లజీడి*: చూ, స్ఫోటకోఫ; విణ. 2: చూ, సాధ్యము. 2.

వృషాంకుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, శివుఁడు; 2: చూ, సజ్జనుఁడు; 3: చూ, వినాయకుఁడు. 1.

వృషాంచరుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

వృషాకపాయి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, లక్ష్మి. 1; 2: చూ, పార్వతి; 3. ఇంద్రుని భార్య, శచి: చూ, భార్య. 1-౭; 4. అగ్ని భార్య, స్వాహా: చూ, సహధర్మిణి (భార్య. 1-౨); 5. తిప్పతీఁగె*: చూ, సోమవల్లి; 6. పిల్లపీఁచర*: చూ, శతావరి.

వృషాకపి. సం. వి. ఇ. పుం. 1: చూ, విష్ణువు. 1; 2: చూ, శివుఁడు; 3: చూ, వహ్ని. 1.

వృషాభిఘాతము. అం: చూ, వ్యాకరణబంధములు (చూ, అదూషితములు).

వృషాయణము. సం. వి. అ. పుం: చూ, పిచ్చుక.

వృషాహారము. సం. వి. అ. పుం: చూ, వృషదంశకము.

వృష్ణుఁడు. సం. వి. అ. పుం. 1. వీర్యవృద్ధిగలవాఁడు; స. పుం. 2: చూ, సహస్రాక్షుఁడు; విణ. 3. ఉత్తరపదమైనచో శ్రేష్ఠుఁడు: చూ, శ్రేష్ఠుఁడు. [సోన. (వాన. 1.)

వృష్టి. సం. వి. ఇ. స్త్రీ వర్షము: చూ,

వృష్ణి. సం. వి. ఇ. పుం. 1. పొట్టేలు: చూ, మేషము. 1; 2.=వేఁడు. గొల్లవాఁడు: చూ, వేఁడు; 3 కృష్ణుఁడు: చూ, విష్ణువు. 1; 4: చూ, వహ్ని. 1; 5: చూ, సహస్రాక్షుఁడు; 6. పాపండుఁడు: చూ, సర్వలింగి.

వృష్య. సం. వి. ఆ. స్త్రీ. ఉసిరిక*: చూ, శ్రీఫలి.

## వె

వెంకఁడు. వై. వి.=వేంకటు ఒకానొక పేరు.

వెంగలి. వై. విణ.=వ్యంగ్య-వికల. రూ-వెంగలి. 1. మూఢుఁడు. ఉ, హరి. 5, ఆ. 281: చూ, స్తబ్ధుఁడు; 2. జడుఁడు. కళా. 1, ఆ. 88: చూ, స్తబ్ధుఁడు; 3. ఉన్మాదుఁడు: చూ, వెఱ్ఱివాఁడు. 4. వెఱ్ఱది చూ, వీఱిఁడి 3.

వెంగలిఁదిత్తు. ద్వ. విణ. వెంబరదిత్తు. మూఢాగ్రేసరుఁడు: చూ, స్తబ్ధుఁడు.

వెంగళి. వై. విణ=వ్యంగ్య: చూ, రూ-వెంగలి. (వెంగళప్ప)

వెంగళితనము. వై. వి: చూ, వెఱ్ఱి. 1.

వెంగినాడు బ్రాహ్మణులు. అం: చూ, ఆంధ్రులు, బ్రాహ్మణులు. ("తూర్పుకనుములకు దిగువ కృష్ణా గోదావరీనదులకు మధ్య ప్రదేశమునను౦డు వెంగి పురములోని వారు. వీరిలో కొందఱు ఋగ్వేదులు. కొందఱు కృష్ణయజుర్వేదులును శుక్లయజుర్వేదులును నైయున్నారు. ఆపస్తంబ ఆశ్వలాయన కాత్యాయన సూత్రములవారు.") [సరస్వ. 1.

వెంచె. దే. వి. మడుఁగు, హ్రదము: చూ,

వెంచేము. దే. వి.—పై.—

వెంట. దే. వి. 1. దారి: చూ, మార్గము. 1; 2: చూ, సహాయము; 3: చూ, వేఁట. ఉ, హరి. 2, ఆ. 140; 4: చూ, విధము. 1; 5. తలఁపు. ఉ, హరి. 4, ఆ. 257: చూ, స్మృతి. 1; 6. కార్యము: చూ, వ్యాపారము. 1; దస్త్రి. 7: చూ, వెంబడి. 1; 8: చూ, వెంబడి. 3.

వెంటము. దే. వి. కుతూహలము, తమి: చూ, వ్యసనము. 8.

వెంటి. దే. వి. కసవుపిరి, పిరి, తోంట: చూ, సూత్రము. 1. తద్వి.—గడ్డిమేటికి.— కసవుఁగుప్ప, గడ్డిమేటి, గడ్డివామి, వామి. (సం).— గరిశము, వరండము.

వెంటిగొను. దే. అ. క్రి: అల్లిబిల్లికొను, ఉగ్గులువాఱు, గుంజోలాడు, చిక్కుముళ్లాడు, తిరితీపు

లాడు, దొమ్ములాడు, పిరిగొను, పిరిపీఁకులాడు, పిరుపీఁకుసేయు– పిరుపీఁకులుసేయు, పీఁకులాడు, పెనఁకువలుగొను, పెనఁగఁబడు, పెనఁగాడు, పెనఁగు, పెనఁగులాడు, పెనఁగొను, పోరాడు, పోరితమాడు, మలగొను, మలయు, మల్లడిగొను, మల్లడించే, మల్లాడు, ముడివడు, ముప్పిరిగొను, మెలిగొను, మెలివడు, లాగులాడు, వడిగొను. (చూ, వడివేయు.)

వెంటినలుఁగు. వా. వి: మండెవెంటినలుఁగు.

వెంట్రుక. వా. వి: చూ, రూ- వెండ్రుక. (అప్ర). పాంచ. మా. 15. "నీవు వెంట్రుక ముక్కకైనను కిరావు." [(చూ, ముంగిస.)

వెంట్రువ. దే. వి. ఒకరకము ముంగి: బభ్రువు

వెండి. దే. వి. 1. రజతము: చూ, లోహము.1; అవ్య. 2. మఱి: చూ, వెండియు; 3. పిమ్మట: చూ, వెనుక. 1. (ఇదియు సువర్ణకాంతము వగును: చూ, ను.)

వెండికొండ. ద్వ. వి.=శివాద్రి: చూ, పర్వతము.

వెండిగుండు. ద్వ. వి. 1. —పై.—; 2. వెండిగుండువలె నుండుటచే కుక్కకియ్యఁబడిన పేరు. స్వా. 4, ఆ. 32: చూ, సివఁగి. 2.

వెండికొండదునీఁడు. ద్వ. వి: చూ, శివుఁడు. సా. 1, ఆ. 3.

వెండిజంధెము. ద్వ. వి. పెండ్లిజంధెము: చూ, యజ్ఞసూత్రము. (ఉత్తరజంధెము పైఁడిజంధెముఅని కొందఱు. ఇందు బంగారు వెండి కలసి యుండును.)

వెండిమించుకొండ. ద్వ. వి: చూ, వెండికొండ.

వెండియు. వా. అవ్య. (కళా. 6, ఆ. 19; ఉ, హరి. 1, ఆ. 84.): అప్పటి, ఇఁక-ఎప్పటి, క్రిన్న, క్రిమ్మట, క్రిమ్మఱ, పదంపడి-వదపడి, పారి, బగువడి, మగుడ, మరల-మఱల, మఱియు, మాటికి, వెండి, సారె. (సం).—అపి, పునః. (వి).—తడవ, తరవాయి, తూరి, తేప, తోయము, పారి, మాఱు, రువ్వము-రువ్వు, వల్లె, విడుత, సారి. (సం).—ఆవర్తనము, ఆవృతి, ఆవృత్తి, వారము, విరోధము, శశ్వత్తు. (చూ, శశ్వత్తు 1-3.) (చూ, మరలఁబాటు.)

వెండ్రుక. దే. వి: కురులు, నెఱ-నెఱిక, (బ) బొచ్చె, ఎంట్రుక, వెంట్రుక, వెఱక, వేనలి. (సం).—అంకురము, అంగజము, అంగరుహము, అత్రము, అస్రము-అస్రము, ఆళము, బూ, కంజము, కచము, కుంతలము, కేశము, కోపాతకము, గోవు, చకురము, చికురము, చిహురము, తనురుహము—తనూరుహము, రోమము, వాలము, వేనలి, శిరోజము, శిరోరుహము. తద్విశేషములు.—౧:(సం). అక్షిపక్ష్మము, పక్ష్మము; ౨. పక్షితుప్పొడుకు -(సం). పక్ష్మము; 3. [తుప్పొడుకు.- ఊన్ని, తుప్పొడు, బొచ్చె. (సం).— రోమము; ౪. కేశసమూహమునకు.- జడ, నెఱి. (సం). కైశ్యము, కచపక్షము, కచపాశము, కచహస్తము, కుంతలపక్షము, కేశకలాపము, కేశపక్షము, కేశపాశము, కేశహస్తము, కైశికము - కైశ్యము, వాలహస్తము (చూ, సమూహము); ౫: (సం).—కక్షరోమము; ౬: (సం) - కేశరము-కేసరము. (తె) జూలు, లేపు; ౭: (సం) కేసరము. (తె) జడ, జొటు, జూలు; ౮: కురులు, నెఱికురులు, ముంగురులు. (సం) —అరాళవాలము, అలకము-అళికము, కర్కరాలము, కురలము- కురుళము, ఝంకరము, చూర్ణకుంతలము, భ్రమరకము—భ్రమరము; ౯. బొప్పనడిమి వెండ్రుకకు.—కొరి. (సం).—అర్మము, పల్లవు; ౧౦: (సం).—అవచూలము; ౧౧. పిల్లజోట్టుకు. (చూ, సిక); ౧౨: శిఖకు.— (చూ, సిక); ౧౩: చింపిరి, జొంజోరు, బరికె; ౧౪: పిలక; ౧౫: జొంజొఱు వెండ్రుకలు; ౧౬: (సం) ఝుల్లరి:

౧౭: తల; ౧౮: అతు. (సం) శప్పము; ౧౯: నర. (సం).—పలితము; ౨౦. ముడికి: (చూ, ముడి. 2-3.); ౨౧. స్నానాది సంస్కారము చేత గరగరియైనతలవెంట్రుకకు.-(సం). శిరస్యము, శీర్షణ్యము; ౨౨. మూతిపై వెండ్రుకలకు:-చూ, శ్మశ్రువు. 1; (కేశమునకును రోమమునకును స్వల్ప భేదము కొన్నిచోట్ల చూపఁబడెడి. రోమమునకు.-ఉ, హరి. 2, ఆ. 100.) (చూ, వేనలి.)

వెండ్రుకఁగట్టఁబడుట. జా. నిరసించేట. "కాముతూఁపులు వెండ్రుకఁగట్టఁబడును." (విజయవిలాసము.)

వెంపర. దే. వి. 1: చూ, హింస. 1; 2. పీడనము: చూ, సమ్మర్దము; 3. భేదనము: చూ, స్ఫోటము. 1.

వెంపరలాడు. దే. స. క్రి. 1. పీడించే: చూ, హింసించే. 2; 2. భేదించే: చూ, వేఱుపడు; 3. బారిసమరు. జై. 3, ఆ. 101: చూ, హింసించే. 3.

వెంపలి. దే. వి: (సం).- ఇషుపుంఖము, చారటి, బాణపుంఖి, మణికాచము, శరపుంఖ. తద్వి.— ౧: తెల్ల వెంపలి. (సం).- కాండపుంఖ, శరపుంఖ, శ్వేతపుంఖ; ౨. (తె): ములువెంపలి. (సం).—కంటకపుంఖి, కంటపుంఖ, కంటాలువు, ఖండపుంఖిక.*.

వెంబ. దే. వి. విశాలము. "బిందెమూతి వెంబగానున్నది.": చూ, మర. (3).

వెంబడి. దే. వి. 1: అంత, అనుగలము, ఊఁటట, ఒంటింపు, తోడరిక, తోడు, తోడునీడ, తోడుపాటు- తోడ్పాటు, తోవాసము, పక్క- పక్కము, బాసట, మద్దత్తు, వెంట, వెన్నడి, వెన్నాన, సాయము-సావాసము. (సం).-అనుబంధము, అనురోధము, అనువర్తనము, అనుశయము, అనుసరణము, అనుసారము, సహాయము-సాహాయ్యము. (అవ్య): శశ్వత్తు. తద్వి.- (సం). అనుగతి, అనుగమనము, అనుగమము.; (విశే.).-వాదిరి. ("చూ, సహాయము"); ద్రి. 2. పృష్ఠార్థకము: చూ, వెనుక. 1; 3. పశ్చాదర్థకము:(వెంట.(సం).అనంతరము: చూ, వెనుక 1.("చూ, సాహాయ్యము.")

వెంబడించి పరుగెత్తించే. వా. అ. క్రి: తఱుము, రొప్పు.

వెంబడించే. దే. స. క్రి: రూ- వెంబళించే. ఎగచే-ఎగుచే- ఎవుచే- ఎయిదు- ఎద్దు, తగులు-తవులు- తొలు, తఱుము, తోడరు, పొంచిఁదోలు, పిఱుఁదుకొను, వెనుకొను-వెన్కొను, వెనుచేఱచే, వెసుతవులు-వెన్తవులు, వెనుదన్ను-వెన్నుదన్ను, వెన్నంటు, వెన్నడించే, వెన్నడికొను, వెన్నాడు. (సం).— అనుగమించే, అనుబంధించే, అనువర్తించే, అనుసరించే.

వెంబడించేవాఁడు. దే. విశే: చూ, సైదోడు.

వెంబర. దే. విశే. 1. దుష్టుఁడు. రసి. 5, ఆ. 111: చూ, వ్యాధుఁడు. 2; 2. దుష్టురాలు. రసి. 5. ఆ. 111: చూ, స్త్రీ; 3. మూఢుఁడు. ప్రభు. 13, ఆ: చూ, స్తబ్ధుఁడు.

వెంబరవిత్తు. దే. విశే. 1. దుష్టాగ్రేసరుఁడు; 2: చూ, వెంగలివిత్తు.

వెంబళించే. దే. స.క్రి: చూ, రూ-వెంబడించే.

వెకలి. వై. విశే.=వికల. రూ-వెక్కలి—వెంగలి-వెంగళి, వెడఁగు, వెడద.1: చూ, వెఱ్ఱివాఁడు; 2. మూఢుఁడు. ఉ, రా. 7, ఆ. 328: చూ, స్తబ్ధుఁడు; 3. వెఱ్ఱిది: చూ, వేఱిఁడి. 1; 4.ఆసక్తుఁడు. పాండు.3, ఆ.62: చూ, లుబ్ధుఁడు.

వెకలితనము. ద్వ. వి: చూ, వెఱ్ఱి. 1.

వెకవెకలు. వా. వి. బ. వెఱ్ఱినవ్వులోనగువాని యందగుధ్వన్యనుకరణము: చూ, హాహాహా.

వెకిరింత. వై. వి: చూ, వానరము.

వెక్క. దే. వి. 1. వేఁడిమి: చూ, సంజ్వరము; వై. వి. 2.=హిక్కా. (దేశ్యమని శ. ర) ఎక్కిలి: చూ, హిక్క. 1; దే. వి. 3 జ్వరము: చూ, రోగము 1.

వెక్కలి. వై. విశే.=వికల. 1: చూ, రూ-వెకలి 1-2-3-4; 5.=హిక్కా: చూ, వెక్క. 2.

వెక్కసపడు. ద్వ. అ. క్రి. 1. దుస్సహత్వము నొందు. హరి. పూ. 5,ఆ.14: వెక్కసించు; 2: చూ, వెక్కిరించు 2.

వెక్కసపాటు. ద్వ. వి. వెక్కసపడుట. భార. విరా. 5, ఆ. 112.

వెక్కసము. 1. వై. వి.=వికాశ. (దేశ్యమని శ. ర) వెగటు: చూ, వైరస్యము: దే.విశే 2. అధికము. రామా. 7, ఆ. 16: చూ, హేరాళము; 3: అరిది, కడిది, గగనము, గొట్టు, బంగారము-బంగారు, బాఁతి-బ్రాఁతి, మందు. (సం).—అప్రాప్యము, దుర్లభము, వికాశము. (వి) అప్రాప్తి; 4: అరిది, డెప్పరము-దెప్పరము, మిడిమేలము. (సం). గురువు, దుర్భరము,దుర్వహము,దుస్సహము.

వెక్కసములు. దే. వి. బ. దుస్సహవచనములు

వెక్కసి. వై. విశే.=వికాశ. (వెక్కసము+ఇ) 1: ఉక్కళుఁడు. (సం): ఆక్షేపకుఁడు, దుస్సహుఁడు, వికాశుఁడు;2. దుస్సహురాలు: చూ, (స్త్రీ). (దేశ్యమని శ. ర)

వెక్కసించు. వై. అ. క్రి.=వికాశ (దేశ్యమని శ. ర): చూ, వెక్కసపడు. 1.

వెక్కిరించు. వై. అ. క్రి. 1: వెక్కిరింతలాడు. భో. 5, ఆ. 253; 2. ఒకరియొక్క వేషభాషా చేష్టల ననుకరించిఅపహాస్యముచేయు. అని. 1, ఆ. 12: కొక్కిరించు, గేలికొట్టు, గేలికొను, వెక్కసపడు (చూ, హేళనము చేయు); స. క్రి. 3. పరియాచేకముసేయు: చూ, హసించు.

వెక్కిరింత. వై. వి.=వికార. రూ-వెక్కురు. వెక్కిరించుట, అపహాస్యము: చూ, హాస్యము. 1.

వెక్కిరింతలాడు. ద్వ. స. క్రి: వెక్కిరించు.

వెక్కిలి. వై. వి.=హిక్కా. (రూ-వెక్క-వెక్కిలి-వెక్కు-ఎక్కిలి): చూ,హిక్క.1. (దీనినే విదాహమనికొందఱు.) [ఎక్కిళ్లు).

వెక్కిలి. వై. వి.=—పై.—(బ. వెక్కిళ్లు-

వెక్కు. వై. వి 1 =—పై.—హరి. ఉ, 8,ఆ. 113; అ. క్రి. 2. వెక్కిలివిడుచు: వెగచు; 3. ఏడ్చినపుడు వెక్కిలివలెధ్వనించు. నిర్వ. 2, ఆ. 24: వెగచు.

వెక్కురు. వై.వి.=వికార: చూ,రూ-వెక్కిరింత.

వెక్కుడు. దే. వి. కుండలక్రిమము, కుండలద్రుమము*: అంగుళీబీజము.

వెక్కురు. వై. వి. 1.=వికార: చూ, వెక్కిరింత; విశే. 2.=వికారి. వికారము పట్టినవాఁడు, భాగ. 7, స్కం. 254; 2. వికృతము: చూ, వికారి. 2.

వెగచు. దే. అ. క్రి. 1: చూ,వెక్కు. 2. విక్ర. 6, ఆ. 120; 2: చూ, వెక్కు. 3.

వెగటు. వై. వి.=వికట. 1. వేమ. ప్యా. 2, ఆ. 63: చూ, వైరస్యము; విశే. 2. వెటుకు. పర. 3, ఆ. 37: చూ, విరసము. 2; 3. కనరు, వికటగంధము: చూ, సుగంధము.

వెగడు. దే. వి. 1. ఆశ్చర్యము: చూ, వింత. 1; 2. తల్లడము. లక్ష్మీ. 2, ఆ. 107: చూ, లోలము. 1; 3: చూ,వ్యత్యయము. మార్క. 2, ఆ. 34; నిర్వ. 8, ఆ. 119.

వెగడుపడు. ద్వ. అ. క్రి. తల్లడపడు: చూ,సలించు. భార. ఆది. 2, ఆ. 131.

వెగ్గలము. దే. విశే. అధికము: చూ, హేరాళము.

వెగ్గలీఁడు. దే. విశే. (వెగ్గలము+ఈఁడు) అధికుఁడు. కాశీ. 5, ఆ. 116: చూ, హేమాహేములు.

వీణె. దే. వి, వై. వి=: చూ, రూ-వీణియ.

వీణెకాఁడు. ద్వ. వి: చూ, వీణావాదుఁడు.

వీతంసము. సం. వి.అ. పుం: చూ, రూ-వితంసము.

వీతదంభుఁడు. సం. విణ: చూ, అకల్మషుఁడు.

వీతము. సం. వి. అ. న. 1. అంకుశముపోటు; 2. సత్తువలేనియేనుఁగు: చూ, హస్తి. 1; 3. సత్తువలేని గుఱ్ఱము: చూ, హయము; విణ. 4. పోయినది: చూ, హితము. 3.

వీతరాగి. సం. వి. ఇ. పుం: చూ, విరాగుఁడు.

వీతరాగుఁడు. సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు.

వీతసము. సం. వి. అ. పుం. ప్రిబ్యలి*: చూ, సహాసంవేధి. 2.

వీతసి. సం. వి. ఈ. స్త్రీ.—పై.—

వీతి. సం. వి. ఇ. స్త్రీ. 1. మేలుపడుట; 2. జిగి: చూ, వెలుతురు. 1; 3. తిండి: చూ, సాపాటు; 4. పరుగు: చూ, సంచారము (ప్రధావనము); 5. పోక: చూ, సంచారము; 6. కొర్వు: చూ, హోమిక; 7. గుఱ్ఱము: చూ, హయము. (పుం. అనికొందఱు.)

వీతిహోత్రుఁడు. సం. వి. అ. పుం. 1. అగ్ని: చూ, వహ్ని. 1; 2: చూ, సూర్యుఁడు.

వీతుఁడు. సం. విణ. శాంతుఁడు: చూ, సహనుఁడు.

వీతెంచే. దే: అ. క్రి: చూ, విసరు. 6. (స్వార్థమున తెంచే.)

వీది. వై. వి.=వీథి. ఇండ్లవరుసల రెంటికి నడిమిత్రోవ, చేనుప: చూ, మార్గము. 1;

వీధి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. (వీథి)=వీది. 1: చూ, వీది; 2. ఇండ్లవరుస; 3. వరుస: చూ, శ్రేణి. 1; 4. రాజమార్గము: చూ, మార్గము. 1; 5. అంగళ్లవాడ: చూ, మార్గము. 1; అం. 6: చూ, దశరూపకముల లక్షణములు. (కథ కల్పితము. ధూర్తవిటుఁడు నాయకుఁడు, పూర్ణశృంగారము ప్రధానరసము. కైశికివృత్తి. ఏకాంకము. ముఖనిర్వహణములు సంధులు. గయ, హాస్యము, నిర్వృత్తి యుండును.)

వీధిసారథి. సం. వి. ఇ. పుం: చూ, శివుఁడు.

వీధులయందు నీళ్లను జల్లించుట. అం: చూ, శోభనములు. [తము.

వీధ్రము. సం. విణ. నిగనిగలైనది: చూ, శోభి

వీనిచ్చే. దే. స. క్రి: చూ, విను. 2. [4, ఆ. 3.

వీనియ. వై. వి.=వీణా (రూ-వీనె): చూ, వీణ. య.

వీను. దే. వి. 1. చెవి: చూ, శ్రోత్రము. 1; 2. ప్రసిద్ధి: చూ, సంభావన. 3.

వీనుమిగులు. దే. అ. క్రి. ప్రసిద్ధికెక్కు. పాండు. 3, ఆ. 132: చూ, వెలయు. 4.

వీనులకంటి. దే. వి: చూ, సర్పము. నీలా. 2, ఆ. 37.

వీనులపండువ. జా, చెవుల కింపుగానుండునది. "వీనులకుఁ బండువసేయు" (కవికర్ణ రసాయనము.) [పోవుట.

వీనులు-చిల్లులుపోవుట. జా: చూ, చెవులు చిల్లులు

వీనె. వై. వి.=వీణా: చూ, వీణ. (రూ-వీనియ.)

వీప్స. సం. వి. ఆ. స్త్రీ. లిప్స, ఒకటివెనుకనొకటి వ్యాపింపనిచ్ఛ: చూ, వాంఛ.

వీయము. దే. వి: చూ, రూ-వియ్యము. 1-2.

వీయె. దే వి. రూ-లీయె. పోఁకచెక్క. ఆంధ్ర. పదా. 6-68: చూ, పోఁకి. ౯.

వీర. సం. వి. ఆ. స్త్రీ. 1. మగఁడుఁ గొడుకులునుగల ఆఁడుది: చూ, స్త్రీ; 2. కల్లు: చూ, సుర. 2: 3. కైలాసపర్వతము: చూ, హిమాలయము (పర్వతము. ౯.)

వీరంధరము. సం. వి. అ. పుం. 1. నెమలి: చూ, శిఖి. 2; 2. వీరంధరమను నది: చూ, హ్రాదిని (నది); 3. పులులజేగడము: చూ, హారము. 2 (యుద్ధము); 4. తోలుతోఁ గప్పినది.

వీరకత్తియ. వై. వి. (వీరము+కత్తియ) రూ-వీరకత్తె. నీలా. 3, ఆ. 87: చూ, వియ్యంకురాలు.

వీరకర్త. వై. వి: చూ,రూ-వీరకర్తియ.
వీరకము. సం. వి. అ. పుం. 1: చూ, వస్త్రము; 2: చూ, చోఁప. 1; 3. వీరకమను దేశము: చూ, సీమ. (1) (దేశములు.); 4. గుడ్లగూబగుడ్డు: చూ, సకినం పుఁబులుఁగు; 5. తాఁబేలు: చూ, వృత్తము. 4. [అ. 87.
వీరకాఁడు. ద్వ.వి: చూ,వియ్యంకుఁడు. నీలా.3,
వీరజయంతిక. సం. వి. ఆ. స్త్రీ. యుద్ధమునందలి వీరుల నృత్యము: చూ, వ్యంజకము.1.
వీరడి. దే. వి. తిక్క: చూ, వెఱ్ఱి. 1.
వీరణము. సం. వి. అ. న.1. అవురుగడ్డి*: చూ, తృణము. 1; 2.=వీరాణము: చూ, వీణ; (వీరణము వైకృతమనికొందఱు.)
వీరణి. సం. వి. ఈ. స్త్రీ.కంఠము మొదటిగుంట. (చూ, వావిక.)
వీరతరము. సం. వి. అ. న. 1: చూ, వీరణము. 1.*; పుం. 2: చూ, బాణము. 1.
వీరతరువు. సం. వి. ఉ. పుం. 1. ఏఱుమద్ది*: చూ, సాలము; 2. క్రికరము*: చూ, వెణుతురు. [కట్టుకొనెడు తాయెత్తు.
వీరతాయెత్తు. వా. మి. వి. వీరులుబిరుదుగా
వీరతృణము. సం. వి. అ.న:చూ,వీరతరము.1.*.
వీరధన్వుఁడు.సం.వి.అ.పుం:చూ,మన్మథుఁడు.
వీరపత్ని. సం. వి. ఈ. స్త్రీ. వీరునిభార్య: చూ, సహధర్మిణి (భార్య.)
వీరపాణము. సం. వి. అ. న. రూ-వీరపానము. యుద్ధమునకు మొదటగాని కడపటగాని వీరులుకల్లుత్రాగుట: చూ, సరకము. 2.
వీరపుష్పి. సం. వి. ఈ. స్త్రీ: సింధూరి *.
వీరభద్రపళ్లెరము. వా. మి. వి. మిక్కిలిపెద్ద పళ్లెరము: చూ, హరివాణము (పాత్రము. 6-౨౧-3౧.)
వీరభద్రుఁడు. సం. వి. అ. పుం: భద్రుఁడు, వీరుఁడు, వీరేశ్వరుఁడు. తద్వి. ౧. ఏకాదశ రుద్రులలోనొకఁడు; ౨. వీరభద్రుఁడను బ్రహ్మఘ్నుఁడు.
వీరభద్రము. సం. వి. అ. పుం. 1. అశ్వమేధ యాగపుగుఱ్ఱము: చూ, హయము; 2. అవురుగడ్డి*: చూ, హరిత (తృణము. 1.); 3: చూ, శ్రైష్ఠ్యము; 4.అతిశయము:చూ,హెచ్చు. 2.
వీరమద్దియలు. వై. వి. బ.=వీరముద్రిక-వీరమర్దళ- వీరమధ్య. (రూ-వీరమద్దెలు- వీరముద్దియలు-వీరముద్దెలు.) 1. శత్రువీరుల పేళ్లు నడుమఁజెక్కి కూరలు బిరుదుగా కాలివ్రేలిని ధరించెడు ముద్రికలు: చూ, భూషణము. 3-౧౦-(౧౦); 2. స్త్రీలుకాలి పెద్దవ్రేలిని ధరించెడు ముద్రికావిశేషము. య.4,అ.90:చూ,భూషణము.2-౧౦-(౧౦).
వీరమద్దెలు. వై. వి.=—పై.—
వీరమధ్యములు. సం. వి. అ. న. బ.=వీరమద్దియలు.—పై.— (2వ అర్థమునకు.—ఉ: హరి. 5, ఆ. 19.)
వీరమర్దళము. సం. వి. అ. న.=—పై.—
వీరము. సం. వి. అ. న. 1.కుంకుమపువ్వు: చూ, వహ్నిశిఖము. 1; 2. పులికడుగు: చూ, శుక్తము. 1; విణ. 3: చూ, శ్రైష్ఠ్యము; అం. 4: చూ, రసములు; 5: చూ, రసదృష్టులు; 6: చూ, అగమనులు. (చూ, ఉపవిద్యలు); 7: చూ, తానములు (రి-ధ-హీనతానములు.); వై. వి. (1): చూ, రూ-బీరము.
వీరముద్దియలు. వై. వి. బ.=వీరముద్రిక: చూ, రూ-వీరమద్దియలు. (2వ అర్థమునకు.—హై. 6, ఆ. 44.)
వీరముద్దెలు. వై. వి.బ.=—పై.—[—పై.—
వీరముద్రిక. సం. వి. ఆ. స్త్రీ.=వీరమద్దియ.
వీరముష్టి. సం. వి. ఇ. పుం. 1. కోమట్లను యాచించుకొని జీవించెడు బిచ్చగాఁడు;

వా. 2. వీరభద్రోత్సవమునందు భక్తితో తన సైర్యమును జూపు ఒకతెగవాఁడు.

వీరరేణువు. సం. వి.ఉ. పుం:చూ,వృకోదరుఁడు.

వీరవిక్రమము. అం: చూ, జన్యతాళములు (తాళప్రాణకళాభేదము.)

వీరవృక్షము. సం. వి. అ. పుం. 1. ఏలుమద్ది*: చూ, వీరతరువు. 1; 2. నల్లయిరుగుడు*: చూ, శింశుప; 3. జీడి*: చూ, స్ఫోటకోఘ; 4. మహాశతావరి*: చూ,శతమూలి; 5: చూ, స్వాదురస. 1.*; 6. క్షీరకాకోలి*: చూ, సుమంగళ; 7: గృహకన్య.(తె) _ కలబంద- కలుబంద.* [నొకతెగవాఁడు.

వీరవైష్ణవుఁడు. సం. వి. అ.పుం. విష్ణుభక్తులలో

వీరశైవుఁడు. సం. వి. అ. పుం. శివభక్తులలో నొకతెగవాఁడు.

వీరసువు. సం. వి. ఊ. స్త్రీ. వీరునిఁగన్నతల్లి: చూ, సవిత్రి. 1. (ఇది వీరమాత)

వీరసైన్యము. సం. వి. అ. పుం: చూ, వెల్లుల్లి*.

వీరస్కంధము. సం. వి. అ. పుం. దున్నపోతు: చూ, సైరిభము (మహిషము.)

వీరహుంకారము. సం. వి. అ. పుం. ఊలము: చూ, స్వరము. 2.

వీరహుఁడు. సం. వి.న్. పుం. ఉత్సేకపట్టిసిఁజేసి గార్హపత్యాగ్నిని విడిచినవాఁడు.

వీరాఖ్యము. సం. వి. అ. పుం. తీఁగెకానుగు*: చూ, శాదఘ్నము.

వీరాణము. వై. వి.=వీరణము. డంగురము:చూ, వీణ. 1-టి. [చూ, సంయోగము.

వీరాయితము. సం. వి. అ. న. పురుషాయితము:

వీరాశంసనము. సం. వి. అ. న. రూ-వీరాశసనము. భయంకరమైన యుద్ధభూమి: చూ, హరిప్రియ 2 (భూమి. 1.)

వీరాశసనము. సం. వి. అ. న. —పై.—

వీరాసనము. సం. వి. అ. న. 1, దేనిమీఁదను ఆనుకొనక కూర్చుండుట: చూ, ఆసనములు; 2. రాత్రి పూఁటకత్తి చేతఁబట్టుకొని పహరీకతోఁ గావలియుండుట.

వీరుఁడు. సం. విశే. 1. పోతరి: చూ, శూరుఁడు;2: చూ,శ్రేష్ఠుఁడు;3: చూ,వీరభద్రుఁడు.

వీరుధము. సం. వి. ధ్. స్త్రీ. 1. రూ—వీరుత్తు, వల్లరము. తద్వి.- పొదకు.- అస్కంధము, అస్తంబము, ఉష్ప్రిక, కందళి, కక్షము, గుల్మము, గుచ్ఛకము- గుచ్ఛము, స్తంబము. (తె).-ఈరము- ఈలము- ఈలమి- ఈరాలు, గుండు, చిట్ట-జిట్ట, చెట్టు, జీబు, జొంపము, డొంక, తుప్ప, పుట్ట, పొద, పొదరు. తద్వి.— కానమగ్గము. ("చూ, వృక్షము."); 2. చిగురుఁగొమ్మ: చూ, శాఖ. 1; 3.తీఁగె: చూ, వృక్షము. [(మి).-పంపరపనస*

వీర్యజనక. సం. వి. ఆ. స్త్రీ: పంపరం

వీర్యము. సం. వి. అ. న. 1: పరాక్రమము, రుఖ: చూ, శౌర్యము; 3: చూ, రేతస్సు. 1; 3. తేజము: చూ, వెలుతురు. 1; 4. ప్రభావము:చూ, శక్తి 1; అం. 5: చూ,గుణములు.

వీఱిఁడి. దే. విశే. 1: చూ, రూ- వేతిఁడి. 1; 2.అవివేకి: చూ, స్తబ్ధుఁడు; 3.వెఱ్ఱిడి:వెంగలి- పెంగలి- వెకలి- వెక్కలి- వెడఁగు,వేతిఁడి.

వీలు. దే. వి. 1. అనుకూల్యము: చూ, స్నేహము. 1; వా. 2. (మాటలాడుటలోని చమత్కృతిలోనగు వానియందుంచు) క్రమము; విశే. 2. అనుకూలము; అ. క్రి. 3.ఉపయోగించే.జై .6, అ. 197: చూ, వినియోగించే.

వీలుపడు. ద్వ. అ. క్రి: చూ, సరిపడు.

వీవ. అం: చూ, ఉపవీతములు.

వీవధము. సం. వి. అ. పుం. 1. కావడి: చూ, స్కంధాటిక; 2. త్రోవ: చూ, సృతి. 1 (మార్గము. 1.); 3. బరువు: చూ, రూ—వివధము. 3.

వీవన. వై. వి.=వ్యజన (దే. అని శ. ర.) రూ-వీవెన. :చూ, సురఁటి. కళా. 8, ఆ. 227.
వీవలి. గే. వి. గాలి: చూ, వాయువు.
వీవెన. వై. వి.=: చూ, రూ-వీవన.
వీసబడి. దే. వి. (వీసము + బడి) గ్రామము నందు భాగప్రకారము గలిగిన భూస్వాతంత్ర్యము.
వీసము. దే. వి. రూకలో 1/16 భాగము.
వీసర. ద్వ. వి. (వీసము+అర) రూ-వీసరము. కొఱఁత: చూ, వెలితి.
వీసరపడు. ద్వ. అ. క్రి: చూ, వ్యర్థమగు.
వీసరపోవు. ద్వ. అ. క్రి. —పై.— పర. 4, ఆ. 206.
వీసరవోవు. ద్వ. అ. క్రి.—పై.—
వీసరము. ద్వ. వి: చూ, రూ-వీసర.
వీసియ. వై. వి. రూ-వీసె, ⅛ మణుగు, 120 తులములు, నలుబది పలములు.
వీసె. వై. వి.—పై.—

## వు

వు. దే. అవ. 1. వామపదముల మీఁదను, క్రియాపదములమీఁదను వచ్చెడు ప్రత్యయము. "విష్ణువు" "వచ్చేచేన్నావు" మొ; వా. 2. పదాదినిషిద్ధాక్షరములలో నొకటి: చూ, శ. 5 (రూ-వూ.)
వుచ్ఛే. వా.అ.క్రి:చూ,రూ-పుచ్ఛే. 5.(అప్ర.)

## వూ

వూ. వా. అవ:చూ, రూ-వు. 2.

## వృ

వృంత. అం: చూ, వృత్తము. 1. ("న-న-స-గగ. 9యతి. 11 ఛందస్సు.")
వృంతపరిణామఫలము. పా. జీడిమామిడిపండు: చూ,గుంజో కాయలు. [వసంతకడిమి*.
వృంతపుష్పకము. సం. వి. అ. పుం: చూ,
వృంతము. సం. వి. అ. న. 1: పింగ, ప్రసవ బంధనము, బంధనము. (తె):-కాఁడ,కామ, తొడిమ-తొడిమె, బొండిగ. తద్వి.— (తె): గటికమ్మ-గటిగమ్మ, మదురుకమ్మ; 2. చూచుకము: చూ, స్తనము; 3. ఘటోదకధార; 4.ధార, అంచు. [చూ,వార్తాకము.
వృంతాకము. సం. వి. అ. పుం. నీరువంగ*:
వృకధూపము. సం. వి. అ. పుం.కృత్రిమధూపము: చూ, వాసన. 1-౭.
వృకధూమకము. సం. వి. అ. పుం. కటుపత్రము, పప్పణము-పర్పటము- పర్పణము, ఘృతధూపకము. (తె) పాపట *.
వృకము. సం. వి. అ. పుం. 1: అభరుక్కు, అరణ్యశునకము, ఈహామృగము, కోకము, తస్కరము, సాలావృకము. (తె):—అడవికుక్క, గొఱియలనూఁడు, తోఁడేలు-తోఁడేలు-తోఁడేలువు, మేఁకతిండి. ("చూ, సాలావృకము."); 2. కుక్క: చూ, శునకము; 3: చూ, వృక్క. (ఇదె కడుపులోని జఠరాగ్ని అనికొందఱు); 4. దుందిలము*: చూ, శోణకము *.
వృకి. సం. వి. ఈ. స్త్రీ. పౌఠ*: చూ,విద్ధకర్ణి.
వృకుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, సూర్యుఁడు; 2. పెద్దకడుపువాఁడు: చూ, వ్రేఁకటివాఁడు (లంద); 3. దీనుఁడు: చూ, వెలిపరి.
వృకోదరుఁడు. సం. వి. అ. పుం: కట్ప్రవణుఁడు, కిర్మీరజిత్తు, కిర్మీరభిత్తు, కిర్మీరసూదనుఁడు, కీచకజిత్తు, కీచకభిత్తు, కీచకారాతి, కీచనిసూదనుఁడు, గుణకారుఁడు, గుణుఁడు, జయంతుఁడు, జరాసంధజిత్తు, డ, నాగబలుఁడు, బకజిత్తు, బకవైరి, భీమసేనుఁడు, భీముఁడు, వల్లవుఁడు, వీరకే

ణువు, సామీరి, హిడింబజిత్తు. (తె).-కర వలిపట్టి, గాడుపుఁబట్టి (గాడుపుచూలి, గాలిచూలి), తెమ్మెరకొడుకు, తోఁడేటి కడుపుచేటి, వడముడి, వలిమొలక, వినుమనుమఁడు. ("చూ, హిడింబజిత్తు.")

వృక్క. సం. వి. ఆ. స్త్రీ. 1. (రూ-వృకము-వృక్కము- వృక్యా- వృక్యము- బుక్క-బుక్కము, వృత్తు) శోత్రితాదులయందు ప్రసిద్ధమైన శ్రేష్ఠ మాంసము: అగ్రమాంసము. 2. దంతి*: చూ, విశల్యా. 4; వా. 3. మూత్రపిండము: రూ-వృక్కము- వృక్యా.

వృక్కము. సం. వి. అ. పుం, న. —పై.—

వృక్ణము. సం. విణ. 1. విఱిగినది: భుగ్నము, రుగ్ణము-రుగ్నము; 2. కోయఁబడినది: కృత్తము, ఛాతము, ఛితము, ఛిన్నము, దాతము, దితము, లుప్తము, లూనము. తద్వి.-౧. చినిఁగినది.-(తె) చింపి; ౨. నఱకఁబడినది.—ఆస్ఫోటితము, ఉద్ఘాటితము, ఖండితము, ఛేదితము, నికృత్తము, భేదితము, ముషితము, వర్ధితము, విచ్ఛిన్నము, వృత్తము.

వృక్యా. సం. వి. ఆ స్త్రీ: చూ, వృక్క. 1-3.

వృక్షకము. సం. వి. అ. పుం. 1: చూ, సురపాది*; న. 2. కర్కాటకశృంగిపండు.

వృక్షధూపము. సం. వి. అ. పుం. దేవదారుబంకతోఁజేసిన ధూపద్రవ్యము: శ్రీవాసము, శ్రీవేష్టము. (చూ, రాజార్హము.)

వృక్షప్రధానిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, సురలి*.

వృక్షము. సం. వి. అ. పుం. (ఛేదింపఁబడునది.): అంఘ్రిపము, అగమము, అగము, అద్రి, అనోకహము, కరద్రుమము, కరేరువు, కుజము, కుటము, కుటి, కుఠి, కుథము, కుఠాటంకము, కుఠారము-కుఠారువు, కుబ్జకము, కుబ్జము, కోట్టారము, క్షమ్, క్షితిరుహము, క్ష్మాజము, చంకరము-చంకురము, జర్ణము, తరము, తరువు, ద్రుమము, ద్రువు, నగము, పలాశి, పాదపము, ఫలవంతము, ఫలి, ఫలితము, ఫలినము, ఫలిని, భూజము, భూరుహము, మహీరుహము, వనస్పతి, విటపి, విష్టరము, విష్టి, శాఖి, శిఖరి, శిఖి, శృంగి, సాలము, స్థిరము. (తె. వ):— కొయ్య, చెట్టు, పుడమిపుట్టు, మాఁకు- మ్రాఁకు, మాను-మ్రాను. ("చూ, స్థిరము. 2."). తద్వి.—౧: (చూ, ఏక, ద్విబీజదళవృక్షములు); ౨: (చూ, ఏకబీజదళము); 3: సంజీవకరణి, సంధానకరణి, విశల్యకరణి, సౌవర్ణకరణి; ౪: ఓషధి. (తె).—చెట్టు, మందాకు, మూలిక; తద్వి.-(౧): పుంగవము; (౨): (తె).-పరివట్టము; (3): (తె) పులిచెవులాకు; (౪): (తె) ఫుల్లైన; ౫: పొదకు.- (చూ, వీరుధము. 1.); ౬. కొమ్మలులేని చెట్టునకు.—కీలము, ద్రుమము-ద్రువు, ధ్రువము, శంకువు, స్థాణువు. (తె).-కొఱడు, మొద్దు, మొరడు, మోట, మోటు, మోడు-మ్రోడు; ౭. బోదెలేని చెట్టునకు.-విటపము, విస్తారము; ౮. గొడ్డుచెట్టునకు.-అవకేశి; ౯: అంఘ్రిస్కంధము, (తె). చెట్టు మొదలు; ౧౦. అంకురమునకు.-(చూ, మొక్క. 1.); ౧౧. వృక్షాదుల సంతతికి.- (తె) పిల్ల; ౧౨: అవంధ్య, ఫలేగ్రహి.(తె)పండ్లమ్రాఁకు; ౧3. పూవక కాచెడు చెట్టు:-వనస్పతి; ౧౪: తీఁగెకు.-కర్కాటకి, గరుత్మత్తు, దీపము, ప్రతతి (ప్రతిత-వ్రతతి-వతతి), లత, లతిక, వల్లరి, వల్లి. (తె).-తివ్వ- తీఁగ- తీఁగియ-తీఁగె-తీవ-తీవియ-తీవె; ౧౫: తీఁగజాతులు:— ఇరావతి, ఉదుంబరావతి; కక్షము; కట్వి; కటుతుండి, కదంబి; కాండీరము; కాకాండ; దేవదాలి; మహాజ్యోతిష్మతి; లమ; లవలి; వింధ్య; (తె).— ఇసుకచేలు; నిమ

టాయి; పెంకి; చిక్కుడు కుటుంబము; (౧) ఎక్కుడుఁదీఁగకు.-లత-లతిక; (౨)చెట్టు చేట్టుకొని రుదిగడు తీఁగకు.- లత-లతిక; (౩) పెనఁగొన్న తీఁగకు.- వ్రిసుభు, లతా వ్రితానని; (౪) పానుల ముంగిట మొలచిన తీఁగకు.— కుత్కీలము; (౫). పుష్పించిన తీఁగకు.—కణిచి-కణీచి. (చూ, లత. ); (౬). పూలచెట్టునకు.— సురంగము; ౧౬: శాల. (తె): పేరుటు రము, పేరెద; ౧౭. సంస్కృతములో వాడఁబడు కొన్నిరకముల చెట్లు.—అల సము; ఉన్మత్తము; ఋషభము; కంచేకి; కంటలము; కటువత్రిక; క్రనీయసి; కపిత్థ వర్ణి; కరాళికము; కరణి-కరుణి; కర్కటము; కర్మరంగము; కవాటవక్రము; కవిక; కారి-కార్యః; కాలంకతము, కిలాసఘ్నము, కీచకము; కిరకము; కీలసంస్పర్శము, కుజము; కుబ్జకము; కులాహకము-కులాహలము; కేముకము; క్షితిరుహము; గజారి; గవేళక; గుల్మిని; చర్పటము; చికురము; జీవంజీవము; పృథివీపతి; పేచిక; మహిషి; మేఘనాదము,వరావర (చూ, ఖండీరము.2); వత్నపురుష,వగవర్ణిని; విద్రుమము; వృషధము-వృషము; సదాముస్తె; సిందూరపుష్పి ఇత్యాది; ౧౮. తెనుఁగున వ్యవహరింపఁబడు కొన్ని రకముల చెట్లు:—అంకెన; అగండ్రిపాకు; అబ్బెంద, అయిలారము- ఐలారము; అల్లి; ఆడాలు; ఇబ్బెడ; ఉట్లబొద్ది; ఉల్లంగి; ఉవ్వ; ఊకనబొడ్డు; ఊటబుడ్డిచెక్క; ఊటి; ఊప; ఎంగుస; ఎద్దుముట్టె; ఎనుపమోఁకాలు; ఏద; ఒడిదామర; ఒద్ది; ఒలిదామర; కట్టెపాఁపర; కన్నెకోమలి; కాణి; కుందెన; కుసుమ; కొమ్మనగోర; కొల్లి; గంటెకామ; గబ్బిస; గాత్రకోడి; గుంపెన; గున్న, గుబ్బిరి; గ్రాఁగ్య; చీకిరెను; చెక్కచెట్టు; చెంపుగు; చేక్కకూర, చేక్కలి; చాకుచెట్టు; టిల్ల-టిల్ల; జివ్న-దివ్న; తమ్మి; తొండ్లి; నాగదాళి; నిరుకడము, నీరిజే; నీరుపాది; నూఁక; నెక్కర, వట్టెడ; వరిమికంప; వలుమేరు; పూరుదొన్నె; పూలి; పెక్కలి; పెద్దాకుచెట్టు, పాతేరిను; పాడవత్రి; పోకరి; బందారు; బగిస; బరగడము; బాఁపనబూరి; బాదము-బాదాము; బొప్పాయి-బొబ్బాయి, (మదనాదబ); మంజ్రి; మడకట్టు; మడఁమాద్వు; మిరెపకాండ్రి; ముక్కిడి, ముక్కదాడిమ; ముక్కముంగర; ముగ్గ; మొనకట్టు, మోవి; రోవి; లాతినాగ- లాతిపాఁచి; వల్లరసి; విసపాల; సుంకేసలము మొదలగునవి లెక్కకు మించియున్నవి. ("చూ, స్థిరము. 2.")

వృక్షరుహా. సం. వి. అ. స్త్రీ: చూ,వృక్షాదని*.

వృక్షవాటిక. సం. వి. అ. స్త్రీ. 1: చూ, వనము. 2-౭; 2: చూ, వనము. 2-౯.

వృక్షాదనము. సం. వి. అ. పుం. 1: ఖటము, టంక-టంకము, కాశ్మీరము, కూటము, వృక్షాదనము, శంకుల. (తె).-ఉలి, ఉలిమి, కాసెయులి, జాతియులి. తద్వి.- ౧: (సం) పత్రపరశువు, వృశ్చనము. (తె). చీరణము- చీర్ణము; ౨. (తె): రేకచీరణము; ౩. (తె): గోరుచీరణము; ౪. (తె): పొట్టెంపుచీరణము; ౫: (తె):ఆకురాయి; ౬. టంక-టంకము; ౭: (తె) పొడసుత్తె; ౮. అల్పకంథికః.. తాడఘ. (తె). సుత్తియ-సుత్తె; ౯: (చూ, వృశ్చనము) ("చూ, సుత్తె."); 2. రావి*: చూ, శ్యామలము. 2.

వృక్షాదని. సం. వి. ఈ. స్త్రీ: రూ-వృక్షాదిని. అంధగుఘూచి, కాకరుహా, కామిని, కామవృ

క్షము, కోమలవల్లిక, గంధమాదని, జీవంతి-జీవంతిక, పరాన్నభుక్కు, వంద (వందక-వందాకము-వందాకి, వందారము), వృక్షరుహా. (తె):- బదనిక- బవనిక- వదనిక, వదియ-వదె. తద్వి.- (తె) జాతిబదనిక*.

వృక్షాధిరూఢము. అం. 1: చూ, జారస్మరాలింగనములు; 2: చూ, ఆలింగనములు.

వృక్షామ్లము సం. వి. అ. న. చింతపండు: చూ, శుక్లిక.

వృజినము. సం. వి. అ. న. 1. (శిష్టులచేత వర్జింపఁబడునది.): అంకము, అంహస్సు, అకము, అఘము, అతిసర్జనము, అపుణ్యము, ఆగము, ఏనము - ఏనస్సు, కక్షము, కణ్వము, కదనము, కర్బురము-కార్బురము, కలనము, కల్కము, కలుషము-కల్మషము-కల్మాషము, కాలుష్యము-కుల్మషము-కిల్బిషము, కష్టము, కిణ్వము, కిల్కము, కూటము, కృచ్ఛ్రము, కృష్ణము, ఖలము, తూస్తము, దురితము, దుష్కృతము, దోషము, పంకము, పాతకము, పాపము-పాప్మము, ప్రత్యవాయము, వ్యసనము, శల్యము, హింస. (అవ్య):—కు. (తె. వ):-కలంక-కలంకు-కళంకు, కలఁక-కలగుండు-కలగుడు, కలచే-కలుచే, కసటు, కావలము, కీడు, కొడిమె, కొఱగామి, కొల, గోను, దొసఁగు-దోసఁగు, దోసము, నెరసు, నేరమి, ప్రావ. తద్వి.- ౧: చూ, మహాపాతకములు. (మఱియు).— కన్నము, పాతకము, ప్రదోషము; ౨. పాపముగలది. (విణ).—కష్టము, కావాశము.(“చూ, హింస.4.”);పుం. 2. క్లేశము: చూ, శోకము; విణ. 3. వక్రము: చూ, వేల్లితము. 2.

వృతి. సం. వి. ఇ. స్త్రీ. 1. వరించుట: వరణము, వరము; 2. చుట్టువేసిన వెలుగు: చూ, వెలుగు; 3. చుట్టుట: చూ, వేష్టనము.1.

వృతుఁడు. సం. విణ. వరింపఁబడినవాఁడు.

వృత్త. అం: చూ, వృత్తము. 1. (“న-స-త-గగ. 7 యతి. 11 ఛందస్సు.”)

వృత్తకంటకము. సం.వి.అ.పుం: చూ, విరకోజ*.

వృత్తకర్కటి. సం. వి. ఈ. స్త్రీ. కరుబూజాదోస *: చూ, హరివాలుకము.

వృత్తచటకము. సం. వి. అ. పుం. ఒకఊరఁబిచ్చుక: చూ, శకుంతి (పిచ్చుక.)

వృత్తపత్రము.సం.వి.అ.న:(తె).-వన్నెవెదురు*.

వృత్తపర్ణము. సం. వి. అ. న: (తె).—అకుమడుపు, మడుఁగు, మడుపు.

వృత్తపర్ణి.సం.వి. ఈ. స్త్రీ తెల్లజీనము*: చూ, కణము.

వృత్తపుష్ప. సం.వి.ఆ.స్త్రీ.కదళి*:చూ,రంభ.2.

వృత్తప్రాససీసము. అం: చూ, వృత్తము, 1. (సీసపద్యభేదము:- “ప్రతిపాదమునను రెండవయక్షరము ఒకటిగానుండి వృత్తమునకు ప్రాసమున్నట్లే యుండునది.”)

వృత్తమల్లిక. సం. వి. ఆ. స్త్రీ. బొడ్డుమల్లె*: చూ, హసంతి. 2.

వృత్తము. అం. (విశేషాంశములకు అప్పకవీయములోని ౪,ఆ. 216-217-218-219మున్నగు పొరటలఁజూడుము.) 1. పద్దియము-పద్దె-పద్దెము, పద్యము: చూ, శ్లోకము. (చూ, ఛందస్సులు.) (పద్యపాదమునకు.—చరణము, పదము). తద్విశేషములు.— వృత్తాదులు:-అంబురుహము, అపరాజితము, అలసగతి, అశ్వగతి, అశ్వలలిత, అష్టమూర్తి, అష్టదళపద్మబంధము, అసంబాధ, అపాతలిక, ఆర్యాగీతి, ఇంద్రవంశము, ఇంద్రవజ్రి, ఇల, ఉపేంద్రవజ్రి, ఉపజాతి, ఉత్సుకము, ౧ ఉపస్థితము, ౨ ఉపస్థితము (శిఖండివిరుతము), ఉత్పలమాల, ఉత్సాహ, ఉపచిత్రి, ఉద్ధతము, ఉత్కలిక, ఉద్గీతి, ఉపగీతి, ఉదీచ్యవృత్తి, ఏకరూప, ఏకా

క్షరి, ఏకపాది, ఔపచ్ఛందసము, కంకణ బంధము, కందము, కనకలత, కన్య, కమలన గీతి, కమలవిలసితము, కరిబృంహితము, కర్ణాటచతుష్పద, కలితాంతము, కవి కంఠభూషణము, కవిరాజవిరాజితము, కాంతి, కుండలినాగబంధము, కుమారలలిత(లలిత), కుసుమవిచిత్రము, కుసుమితలతావేల్లిత, కేతుమతి, కౌముది, క్రౌంచపదము, క్షమ, క్ష్మాహారము, ఖచరప్లుతము, ఖడ్గబంధము, గజవిలసితము, గుచ్ఛబంగము, గోమూత్రికా బంధము, చంచరీకావళి, చంద్రకళ, చంద్ర రేఖ, చంద్రవదన, చంద్రవర్త్మ, చంద్రశ్రీ, చంద్రిక, చంపకకేసరి, చంపకమాల, చంప కమాలి, చక్రబంధము, చక్రవాళము, చతు ర్విధకందము, చతుష్పద, చపల, చారుహా సిక, చిత్రపదము, చిత్రబంధము, జఘన చపల, జలదము, జలధరమాల, జలోద్ధతగతి, తనుమధ్య, తన్వి, తరలి, తరళ, తరువోజ, తురగము, తురగవల్గనము, తేటగీతి, తోట కము, తోదకము, త్రిపద, త్రిభంగి, త్ర్య క్షరి, దండకము, దక్షిణాంతిక, దోదకము, ద్రుతవిలంబితము, ద్విపద, ద్విరదగతి, ద్వ్యక్షరి, ధరణి, ధరణిధరగతి, ధవళము, ధృతమధ్య, నంద, నందిని, నదీప్రఘోషము, నర్కుటము, నలిని, నవనందిని, నాగరము, నారాచము, నారి, నారీసుతము, నిరోష్ఠ్యము, నిశ, పంచ చామరము, పంచటళ, పంక్తి, పణవము, పద భ్రమకము, పద్మకము, పద్మనాభము, పద్య భ్రమకము, పథ్యాకందము, పరాంతిక, పరా వతి, పవడగీతి, పాలాశదలము, పృథ్వి, ప్రగుణ, ప్రభాకలిత, ప్రభాతము, ప్రభు వృత్తము, ప్రమాణి, ప్రమితాక్షరము, ప్రముదితవదన, ప్రవర్తక, ప్రహరణకలిత, ప్రహర్షణి, ప్రహేయము, ప్రాచ్యవృత్తి, ప్రియంవద, ప్రియకాంత, ప్రీతి, ఫలసద

నము, బంధురము, భద్రకము, భాస్కర విలసితము, భుజంగప్రయాతము, భుజంగ శిశురుతము, భుజంగవిజృంభిత, భూతిలకము, భూనుతము, భోగివిలసితము (విలసితము), భ్రమరవిలసితము, మంగళమహాశ్రీ, మంజరి, మంజుభాషిణి, మందాక్రాంతము, మణిగణ నికరము, మణిదీపిక, మణిభూషణము, మణి మాల, మణిరంగము, మత్త, మత్తకోకిల, మత్తమ యూరము, మత్తహంసిని, మత్తాక్రీడ, మత్తే భవిక్రీడితము, మదనదర్పణము, మదనవిల సితము, మదనవృత్తము, మద్రకము, మధు మతి, మధుర, మధురగతి, మధురాక్కర, మధ్యాక్కర, మనోజ్ఞ, మనోరమ, మనోహర వృత్తము, మయూరసారి, మలయజము, మహాక్కర, మహాస్రగ్ధర, మానిని, మాలి కాచతుర్విధకందము, మాలికాబంధము, మాలికావృత్తము, మాలిని, ముఖచపల, మృగీ, మేఘవిలసితము, మేఘవిస్ఫూర్జితము, మేదిని, మౌక్తికమాల, రగడ, రతిప్రియము, రథగమనమనోహరము, రథోద్ధతము, రమణ కము, రసాలి, రుగ్మవతి, రుచిరము, లయ గ్రాహి, లయవిభాతి, లయహారి, లాక్షణి, లోల, వంశపత్రపతితము, వంశస్థము, వడి సీసము, వనమంజరి, వనమయూరము, వరా హము, వసంతతిలక, వసుధ, వసుమతి, వాతోర్మి, వారాంగి, విచికిలిత, విచిత్రము, విజయభద్రము, విజయమంగళము, వితాన, వితాళచతుష్పద, విద్యున్మాల, వినయ, విపుల, విభూతి, విమానము, వియోగిని, విలో మము, విశ్వదేవి, విషమగీతులందు సెత్తుగీతి. విషమసీసము, వీణారచనము, వృంత, వృత్త, వృషభగతి, వృత్తప్రాససీసము, వేగవతి, వైతాళీయము, వ్రీడ, శరభక్రీడ, శశివదన, శార్దూలవిక్రీడిత, శాలిని, శిఖరిణి, శుద్ధవరా టి, శ్యేని, శ్రీరమణము, శ్రీవృత్తము,

వెచ్చించు. వై. స. క్రి. వెచ్చముచేయు. శై.7, ఆ. 188: చూ, వెచ్చపెట్టు.

వెచ్చ. దే. వి. 1. వేఁడిమి. భాగ. 4, స్కం. 77: చూ, సంజ్వరము. 2; 2. జ్వరము: చూ, రోగము.1; విణ.3. వేఁడి: చూ, సంజ్వరము. 2.

వెచ్చఁదనము. దే. వి: చూ, వెచ్చ. 1.

వెచ్చకాఁడు. ద్వ. వి. (వెచ్చము + కాఁడు) 1: చూ, విటుఁడు; విణ.2. మిక్కిలి వెచ్చము చేయువాఁడు: చూ, స్థూలలక్షుఁడు. 2.

వెచ్చన. దే. వి. రూ-వెచ్చ- వెట్ట. 1. వేఁడిమి: చూ, సంజ్వరము. 2; విణ. 2. వేఁడి: చూ, సంజ్వరము. 2. (విణ అయినపుడు కడపటి అకారమునకు ఇకారము వచ్చెడి. "వెచ్చని కన్నీరు, వెచ్చనిగాలి." కాం.)

వెచ్చపడు. వై. అ. క్రి. 1: వెచ్చపోవు; ప్రే. 2. వెచ్చపఱచు.

వెచ్చపెట్టు. ద్వ. స. క్రి. 1. వెచ్చించు. విక్రి. 2, ఆ. 163: చూ, వ్యయించు; వా. 2. ఏదో యొకరీతిని కానిచ్చు; 3. కాఁచు.

వెచ్చపోవు. ద్వ. అ. క్రి: వెచ్చపడు. పర. 4, ఆ. 148: చూ, వ్యయించు.

వెచ్చము. వై. వి. 1.=వ్యయమ్. ఖర్చు: చూ, వ్యయము. 1; 2. ఇంటికివాడుకొనుటకు కావలసిన చిల్లరసరకులఅప్పు: దినవెచ్చము, వాడకము; 3.=విజయము. గెలుపు: చూ, విజయము. 1.

వెచ్చు. దే. వి. 1. ఉష్ణము: చూ, సంజ్వరము2; అ. క్రి. 2: చూ, సంతాపించు.

వెజ్జు. వై.వి.=వైద్య. సుందరి: చూ, సంచికట్టు.1.

వెజ్జురాలు. వై. వి.=వైద్య. వైద్యురాలు: చూ, సంచికట్టు. 4. [(రూ-ఎటకారము.)

వెటకారము. పా. వి: చూ, హేళనము. (అప్రి)

వెట్ట. దే. వి. 1. ఉష్ణము: చూ, సంజ్వరము. 2; 2: చూ, వెట్టకారు; విణ. 3. వేఁడి. ఉ, రా. 6, ఆ. 48: చూ, సంజ్వరము. 2.

వెట్టకారు. ద్వ. వి. గ్రీష్మ ఋతువు: చూ, మాసద్వయము.

వెట్టచెవులతపసి. ద్వ. వి. ఉగ్రశ్రవుఁడు.

వెట్టము. దే. వి: చూ, శత్రువు.

వెట్టి. వై. వి.=విష్టి. కూలిలేక చేసెడుపని. ఉ, హరి.5, ఆ. 89: (సం).-అమిజి-అమిజి, విష్టి.

వెట్టికారు. ద్వ. వి: చూ, రూ- వెట్టకారు.

వెట్టిగొను. ద్వ. స. క్రి. వెట్టిచేయించు.

వెట్టివాఁడు. ద్వ. వి: రూ-వెట్టీఁడు, బారికి, అమిఁజికాఁడు. (సం).-కర్మకారుఁడు.

వెట్టీఁడు. ద్వ. విణ. (వెట్టి + ఈఁడు). -పై.-

వెడ. దే. విణ. 1. తూఁడు: చూ, సహస్రపత్రము; 2: చూ, స్వల్పము; 3: చూ, వ్యర్థము. రామా. 6, ఆ. 49; 4: చూ, వికారి. 2. భాగ, 3, స్కం. 982; 5. తొచ్చము. భార. విరా. 2, ఆ. 174: చూ, శబ్దము. 2; క్రి. విణ. 6. ఇంచుక: చూ, స్వల్పము.

వెడఁగు. దే. వి. 1. అవివేకము. అచ్చ. సుం. కాం. 90: చూ, వెఱ్ఱి. 1; 2: చూ, వికారము. 1-3; విణ. 3. అవివేకి. భార. ఆది. 6, ఆ. 279: చూ, స్తబ్ధుఁడు; 4. ఉన్మాదుఁడు: చూ, వెఱ్ఱివాఁడు; 5: చూ, వేఁడి. 2

వెడఁగుతనము. దే. వి: చూ, వెఱ్ఱి. 1.

వెడఁగుపడు. ద్వ. అ. క్రి. 1. అవివేకమునొందు; 2. జడత్వమునొందు. నిర్వ. 10, ఆ.78: వెడఁగురుపడు; 3. వికారమునొందు.

వెడఁగుపాటు. వ్య. వి. వెడఁగుపడుట. (జడత్వమునొందుటకు.- ప్రభా. 1, ఆ. 28.)

వెడఁగురుపడు. ద్వ.అ.క్రి: చూ, వెడఁగుపడు.2.

వెడఁద. దే. విణ. 1: చూ, వెడఁగు. 4; 2. విరివియైనది: చూ, విశాలము. 3.

వెడఁదనోటిమెకము. ద్వ. వి: చూ, సింహము.

వెడఁదమోముమెకము. ద్వ. వి. —పై.—

వెడఁదవాతియమ్మ. ద్వ. వి. (వెడఁగవాయి + అమ్మ) పాఱవాతి యమ్మ: చూ, హేతి. 4 (బాణము. 1-౭౬.) భార.విరా.5,ఆ.149.

వెడజోణతనము. ద్వ. వి: చూ, సంశయము.

వెడబము. వై. వి.=విడంబ. (దేశ్యమనిశర) అనృతము: చూ, వితథము.

వెడల(గ్రు)క్కుట. వా. వి. 1: చూ, వాంతి; 2. అభిప్రాయమును వెల్లడించుట.

వెడలఁబడు.ద్వ.అ.క్రి:చూ,వెడలు.హై.1,ఆ.106.

వెడలఁబాటు. ద్వ. వి: వెడలుట, వెలువడుట- వెల్వడుట. (సం).-అపకర్షణము, ఉద్యాన ము, నిర్గతి, నిర్గమనము, నిర్గమము, నిష్క్రమము, నిష్క్రాంతి, నిస్సరణము, నిస్సరణ ము, వణము. (అవ్య) అప. (విశ):-అపకృష్టము, నిష్కాసితము.

వెడలఁబాఱు. దే. అ. క్రి: చూ, వెడలు. హరి. పూ. 7, ఆ. 16. [చూ, వెళ్లగొట్టు.

వెడలించే. గే. స. క్రి. ఉచ్చాటనముచేయు:

వెడలు. దే. అ. క్రి. బయలువెడలు:చూ,సాగు.

వెడలుచే. దే. పే్రి. (య. 3, ఆ. 46): రూ- వెడల్చు-వెలలుచే-వెలుచే-వెల్చు.

వెడలుట. దే. వి: చూ, వెడలఁబాటు.

వెడలుపు. దే. వి. రూ-వెడల్పు. 1: చూ,వైశాల్యము. 1; వా. 2. వెడలుపుబట్ట, పరిణాహము: చూ, వస్త్రము. 1-౬౩.

వెడల్చు. దే. పే్రి: చూ, రూ-వెడలుచే.

వెడల్పు. దే. వి:చూ,రూ-వెడలుపు. [ఘుఁడు.

వెడవింటి. దే. వి. (వెడ + విల్లు): చూ, మన్మ

వెడవిలుకాఁడు. దే. వి.-పై-రామా. 6,ఆ.147.

వెడవిలుతుఁడు. దే. వి. —పై.—

వెడవిల్కానిబాబా. దే. వి: చూ, శుకము.

వెడవెడ. దే. విశ. 1. అత్యల్పము:చూ, స్వల్ప ము; క్రి. విశ. 2. సూక్ష్మముగ; 3. మంద ముగ; 4.మృదువుగ.భార. ఉద్యో.2,ఆ.111.

వెడ్డరి. దే. విశ: చూ, వంచకుఁడు.

వెడ్డు. దే. వి. 1. కపటము: చూ,సూక్ష్మము.2; 2: చూ, వంచన. పరిభా. 3, ఆ. 10.

వెడ్డువెట్టు. దే. స. క్రి: (సం)- విడంబించే. భో. 5, ఆ. 130: చూ, వంచించే.

వెణవ. దే. విశ: చూ, రూ-వెడఁద.2.

వెణుతురు. వై. వి.= వేల్లంతర.*: రూ- వెలుతురు.(సం).-కదరము, కరీరము, క్రకచము, క్రకరము, గ్రంథికము, గ్రంథిలము, గూఢపత్రము,పీరతరువు,వేల్లంతర (వేల్లంతరము.)

వెత.వై.వి.=వ్యథా:చూ,శోకము.నీలా. 2,ఆ.47.

వెతకు. దే. స. క్రి. (ఉ, రా. 4, ఆ. 6): రూ-వెదకు-వెనకు- వెమకు, అరయు-అరయు, ఒరయు, గాలించే, గుద్దలించే, దేవు, తడవు, పరికించే, పుడుకు, రోయు. (సం).—అన్వేషించే, గవేషించే, చర్చించే, విచారించే,శోధించే. [చూ,వెత.

వెతారము. వై. వి.=వృథా. (దేశ్యమని శ. ర):

వెద. దే. వి. 1. కొప్పు. అచ్చ. సుం, కాం. 34: చూ, వేసలి. 2; 2: విత్తడము, విత్తుట, నాటు, నాట్నము. (సం).—ఉప్తి,బీజము, బీజావాపము, వపనము, వాపము, వికీరణము. (అవ్య)—అజ్; 3. గోమహిష్యాది ప్రథమగర్భము: చోఁడి, చోలు. (సం).—ఉపచరము-ఉపసరము, ప్రజనము; 4.పక్షిగర్భాధానము.నీలా.3,ఆ.10:చూ, సంయోగము. ౧౩; 5. గోమహిష్యాదులు చూలొనట్టి కాలము: చూఁడి-చోఁడు-చోలు. (సం)- ఉపచరము_ఉపసరము, ప్రజనము; 6 పశుబుతువు.

వెదకిపట్టు. దే. స. క్రి: చూ, కనిపట్టు.

వెదకు. దే. స. క్రి: చూ, రూ-వెతకు. భార. ఉద్యో. 1, ఆ. 333.

వెదకుడు. దే. వి: చూ,సమీక్షణము.2. [కొను.

వెదకులాడు.వా.స.క్రి. 1. దేవులాడు; 2. వెదకు

వెదకెడువాఁడు. దే.విశ:(సం) -అనుపది,అన్వేష్ట.

వెదగొట్టు. దే. వి. విత్తులువెదవేసెడుగొట్టు.

వెదచల్లు. దే. స. క్రి. 1: కులుకు, చల్లు: చూ, సంప్రోక్షించు; 2. వ్యాపించఁజేయు. పరిభా. 4, ఆ. 54. [పా. 1, ఆ. 56.

వెదచిందు. దే. అ. క్రి: చూ, వ్యాపించు.

వెదపెట్టు. దే. స. క్రి. విత్తులుచల్లు. మార్క. 4, ఆ. 41: చూ, వెదచల్లు. [ధేనువు. ౨౭.

వెదమొదవు. దే. వి. వెదావు, సంధిని: చూ,

వెదావు. దే. వి. -పై.-(రూ-ఎదావు)

వెదికిలఁబడుఁదొడుకు. దే. వి. కామధేనువు. చూ, ధేనువు.౮.

వెదురు. వై. వి. 1.=వేణువు*: గడ- గెడ: (సం).- కంటకము, కంబి, కర్మారము, కార్ముకము, కిలాటి, ఖులము, తృణకేతువు, తృణధ్వజము, త్వక్సారము- త్వచిసారము. తేజనము, మస్కరము, మృత్యుబీజము, యవఫలము, వంశము, వేణువు, శతపర్వము, సతీలము. తద్వి.__౧: కణాదిబొంగు, దండియ—దండె,పల్లకీబొంగు, బొంగు, బొంగువెదురు: ౨: చేపాటికఱ్ఱ, (సం): భల్లింగము; 3: నల్లవెదురు. (సం): కృష్ణసారకము; ౪: (సం).-కీచకము, ధ్వనిద్వేణువు; ౫.: (సం). శతఘ్ని; ౬: వాస- వాసము.

వెదురుకంపజొట్ట. ద్వ. వి. ఒక పిట్ట: చూ,పక్షి.

వెదురుకోల. వా. వి: చూ, రంధము.

వెదురుపాలు. వై. వి. 1. త్వక్షీరము*: చూ, వంశరోచన; 2: వెదురుప్పు.

వెదురుపిచ్చుక. ద్వ. వి. ఒకపిట్ట: చూ; పక్షి.

వెదురుప్పు. ద్వ. వి: చూ, వెదురుపాలు. 1_2.

వెదురుబియ్యము. వా. వి: (సం).- వైణవము.

వెదురుమిడుత. ద్వ. వి. ఒకానొకమిడుత: చూ, శలభము.

వెదురుమొలక. ద్వ. వి: చోళకి, కమఠము, కరీరము: చూ, మొక్క. 1-౫,

వెదురువిల్లు. ద్వ. వి. వెదురు బద్దలతోఁజేసిన విల్లు: గిలకబద్ద,వింటిబద్ద. (బాణము.1-32) (చూ, విల్లు.)

వెధవ.వా. వి.1:చూ, రూ_విధవ;2.నిష్ప్రయోజకుఁడు: చూ, వ్రాజె; 3. దుష్టుఁడు: చూ, వ్యాసుఁడు. 2.

వెనక. ద్వ. వి, విశ, క్రి: చూ, రూ-వెనుక.1.

వెనకయ్య. వై. వి.= వినాయక: చూ, వినాయకుఁడు.

వెనకయ్యతల్లి. ద్వ. వి: చూ, పార్వతి.

వెనకయ్యవెనకయ్య.ద్వ. వి:చూ, స్కందుఁడు.

వెనకు. దే. స. క్రి: చూ, వెతకు. య.2, ఆ.78.

వెనకుఁడు. దే. వి: చూ, వెనకుడు.

వెను. దే. వి, అవ్య: చూ,రూ-వెన్ను.1-2-3-4.

వెనుఁబడు. ద్వ. అ. క్రి. రూ- వెన్బడు. 1.విషాదించు భార. విరా. 2, ఆ.60: చూ, శోకించు; 2. దుఃఖించు. నిర్వ. 7, ఆ. 157: చూ, శోకించు.

వెనుఁబాటు. ద్వ. వి. రూ-వెన్పాటు. 1. విషాదము. భార. విరా.1, ఆ.103:చూ,శోకము; 2. దుఃఖము. భార. ఉద్యో. 2, ఆ. 295. చూ, శోకము.

వెనుక. ద్వ. వి. రూ-వెనక-వెన్క. 1. పశ్చాద్భాగము: అండ, అవతల, అవల- అవ్వల- ఆవల, ఆడట, పజ్జ, పిదప, పుత్త, మయి- మొయి-మే-మై,వీఁపు,వెంట,వెను-వెన్ను- వెవక—వెన్క. వెనుకమేను, వెనుకల, సంగడి. (సం).—అపరభాగము, పల్యము, పశ్చాద్భాగము, పార్ష్ణి, పృష్ఠము. తద్వి.—౧. (విశ) పశ్చాద్భాగమున నున్నది:- వెనక-వెన్క, వెనుకటిది, పింగలి, పిదప,పెడ.(సం).పశ్చిమము,౨. పృష్ఠతోర్థకమునకు:_(అవ్య)రూ—వెనక-వెన్క. వెను

కల, అంత, అంతట, అవతలి, అదట, ఐద, కలయ-కలయఁగ, క్రిన్న, తరువాత-తరువాయి, తర్వాత, పదంపడి-పదపడి, పిదప, పిమ్మట, మఱి, వెంబడి, వెన్క. (సం). (అవ్య) అనంతరము, అపరము, అథ, అథో, యత; 3. (అవ్య). పశ్చాదర్థకమునకు:—రూ-వెనక-వెన్క, వెంట; ౪. దండు వెనుకకు:-(సం). పార్ష్ణి; ౫. వెనుకప్రక్కకు.—(సం). పుచ్ఛము; ౬: (చూ, వీఁపు.); ౭: (చూ, వెంబడి.). ("చూ, రెలు.") 2. పూర్వకాలము. రామా. 6, ఆ. 198: చూ, లోను. 2; 3. పడమటిదిక్కు. య. 5, ఆ. 30: చూ, వారిత్తు. 1; 4. ఉపేక్ష: భో. 6, ఆ. 370: చూ, సయాట; విశ. 5. ముందటిది. జై. 4, ఆ. 108: చూ, తొలి. 7.

వెనుకంజవేయు. దే. అ. క్రి: చూ, వెనుదీయు. 1.

వెనుకఁబోవువాఁడు. దే. విశ: చూ, సహాయుఁడు. 1.

వెనుకచిక్కు. దే. అ. క్రి. వెనుకనుండు: వెనుకపడు. [వెనుచూపుమెకము.

వెనుకచూపులమెకము. ద్వ. వి: చూ, రూ.

వెనుకటిది. దే. విశ. పశ్చిమము: చూ, వెనుక. 1.

వెనుకటిపని. దే. వి. అపరకర్మము.

వెనుకటివాఁడు. దే. వి. (వెనుక+వాఁడు) 1. తమ్ముఁడు: చూ, సహోదరుఁడు; విశ. 2. వెనుకనున్నవాఁడు: పింగలి. (సం):-పాశ్చాత్యుఁడు. [2: చూ, సంకోచించు.

వెనుకదీయు. దే. అ. క్రి. 1: చూ, వెనుదీయు;

వెనుకద్రొక్కు. దే. అ. క్రి: చూ, వెనుదీయు.

వెనుకపడు. ద్వ. అ. క్రి. 1: వెనుకచిక్కు; 2. ధనము వెచ్చేముకాక కూడఁబడు.

వెనుకపాటు. ద్వ. వి. వెనుకపడుట. స్వా. 3, ఆ. 28.

వెనుకమేను. దే. వి: చూ, వీఁపు. 1.

వెనుకమ్రాను. దే. వి. ఏతపుబానకు నీళ్లెత్తువాఁడు కూర్చుండుటకై నిలువుకాళ్లమీఁద అడ్డముగా నుంచినమ్రాను.

వెనుకల. ద్వ. వి: చూ, వెనుక. 1.

వెనుకవేయు. దే. స. క్రి. ధనము వెచ్చేముచేయక కూడఁబెట్టు: చూ, సేకరించు. 2. [ము. 2.

వెనుకుట. దే. వి. రూ-వెనుకుడు: చూ, పమిత్కు.

వెనుకుడు. దే. వి.—వై.—(రూ-వెన్కుడు)-

వెనుకొను. దే. స. క్రి. రూ-వెన్కొను: చూ, వెంబడించు. మార్క. 2, ఆ. 312.

వెనుచేయు. దే. స. క్రి.—వై.—ఉ, రా. 3, ఆ. 401. [వెన్తవులు).

వెనుతవులు. దే. స. క్రి.—వై.—(రూ—

వెనుచూపుమెకము. దే. వి: చూ, వెలుఁగుబంటి.

వెనుదన్ను. దే. అ. క్రి. 1. వెనుకనిల్చు: రూ—వెన్నుదన్ను; స. క్రి. 2: చూ, వెంబడించు. (రూ-వెన్నుదన్ను.)

వెనుదీయు. దే. అ. క్రి. వెనుకకుమరలు, యుద్ధమువలనఁబాఱు. ఉ, రా. 7, ఆ. 132: చూ, మ్రొక్కు. (7)

వెనుదీయువాఁడు. వా. వి: (సం).-భయభ్రాంతుఁడు, కాందిగ్భూతుఁడు, కాందిశీకుఁడు.

వెనువెంట. దే. దశ్రి. మిక్కిలివెంబడి.

వెన్క. దే. వి, విశ, దశ్రి: చూ, రూ-వెనుక. (పశ్చాద్భాగమునకు.-విజ. 3, ఆ. 206.)

వెన్కుడు. దే. వి: చూ, రూ-వెనుకుడు.

వెన్కొను. దే. స. క్రి: చూ, రూ-వెనుకొను.

వెన్తవులు. దే. స. క్రి. రూ-వెనుతవులు.—వై.—

వెన్న. వై. వి.=విలీన. (వెల్ల+నేయి) పెరుఁగుచిలికియెత్తినది: మిసిమి. (సం). కట్వరము, దధిజ్ఞము, దధిఫలము, దధిసారము, నవనీతము, నవోద్ధృతము, సరజము. ("చూ, స్తన్యము.")

వెన్నంటు. దే. స. క్రి: చూ, వెంబడించు.

వెన్నచెఱకు. వా. వి: వెన్నదేవిశూర. *

వెన్నడాయి. ద్వ. వి. ఒకపిట్ట: చూ, పక్షి.

వెన్నడి. దే. వి: చూ, వెంబడి. 1. హరి. పూ. 3, అ. 210. [ఉ, హరి. 3, అ. 107.

వెన్నడించు. దే. స. క్రి: చూ, వెంబడించు.

వెన్నడికొను. దే. స. క్రి.—పై.—

వెన్నతోడ. జా. చిన్నప్పటినుండియు. "వన విల్తు శాస్త్రంబు మినుకులావర్తించె నని వెన్నతోడఁబెట్టినదిమాకు."(మనుచరిత్రము.)

వెన్నదేవికూర. ద్వ. వి: వెన్నచెఱకు*.

వెన్నదొంగ. ద్వ. వి. నవనీతచోరుఁడు, వెన్నముచ్చు, కృష్ణుఁడు: చూ, విష్ణువు. 1.

వెన్నదొంగయన్న. ద్వ. వి. బలరాముఁడు: చూ, హలాయుధుఁడు. [సై. 6, అ. 120.

వెన్నపడిదము. ద్వ. వి: చూ, భక్ష్యము.

వెన్నపాలకాయ. ద్వ. వి.—పై.—

వెన్నపూస. ద్వ. వి: వెన్నముద్ద.1. [7, అ. 81.

వెన్నప్పము. వై. వి: చూ, భక్ష్యము. కళా.

వెన్నమడుగు. ద్వ. వి. ఒకరకమగుబట్ట: చూ, స్థూలశాటకము (వస్త్రము.)

వెన్నముచ్చు. ద్వ. వి: చూ, వెన్నదొంగ.

వెన్నముద్ద. ద్వ. వి. 1:వెన్నపూస;2. చంద్రుఁడు: చూ, హిమాంశువు.

వెన్నముద్దకోడి. వా. వి. ఒకపిట్ట: చూ, పక్షి.

వెన్నముద్దలు. ద్వ. వి. బ. 1. శాలిధాన్యవిశేషము: చూ, ధాన్యము; 2. (బ): చూ, వెన్నముద్ద. 1.

వెన్నమెఱుఁగు. ద్వ. వి: చూ, భక్ష్యము.

వెన్నయుండ. ద్వ. వి: చూ, భక్ష్యము.

వెన్నవెదురు. వై. వి. 1. తతేగొజ్జి*: చూ, వికల్య. 1; 2. దంతి*: చూ, వికల్య. 4.

వెన్నాడు. దే. స. క్రి: చూ, వెంబడించు.

వెన్నాన. దే. వి. 1: చూ, సహాయము; 2: చూ, వెంబడి.

వెన్నిచ్చు. ద్వ. అ. క్రి: చూ, వెనుదీయు.

వెన్ను. దే. వి. రూ—వెను. 1: కంకి, కండె. (సం).—కణిశము, సస్యమంజరి. తద్వి.— ౧: గడ్డలకాఁడు; ౨: గడ్డలు; ౩: జెట్టు; ౪: (చూ, పాటకలు); 2: చూ, వీఁపు; 3. ఇంటినడికొప్పు: చూ, సదనము. 1; వా. అవ్య. 4. పృష్ఠతోగ్రకము: చూ, వెనుక. 1.

వెన్నుఁడు. వై. వి.=విష్ణు: చూ, విష్ణువు. 1.

వెన్నుకట్టె. ద్వ. వి. పృష్ఠబంధము.

వెన్నుగంటు. ద్వ. వి. కేశబంధవిశేషము: చూ, వేనలి.

వెన్నుగాఁడి. దే. వి: చూ, వెన్నుబద్ద.

వెన్నుచూపుట. జా. ఓడిపోవుట. "మున్నగనె వానికిఁదన వెన్నుఁజూపవిూకై." (ధర్మజ రాజసూయము). [వెనుదన్ను. 1-2.

వెన్నుదన్ను. దే. అ. క్రి, స. క్రి: చూ, రూ—

వెన్నునంటు. ద్వ. వి. అర్జునుఁడు: చూ, సుభద్రేశుఁడు.

వెన్నువడుగుపాప. ద్వ. వి. గంగ: చూ, నది.

వెన్నువరదము. వై. వి. గరుడుఁడు: చూ, హరివాహనుఁడు.

వెన్నునికొడుకురాణి. వై. వి: చూ, సరస్వతి.

వెన్నునిఱెంకి. ద్వ. వి: చూ, సముద్రము.

వెన్నునిమడుంగుపాన్పు. ద్వ. వి. శేషఫణి: చూ, సర్పము.

వెన్నునివలకన్ను. ద్వ. వి: చూ, సూర్యుఁడు.

వెన్నునెడమకన్ను. ద్వ. వి: చూ, హిమాంశువు.

వెన్నునెదకొమ్మ. ద్వ. వి: చూ, లక్ష్మి. 1.

వెన్నుపట్టె. ద్వ. వి. 1: చూ, వెన్నెముక; 2: చూ, వెన్నుబద్ద.

వెన్నుపాన్పు. ద్వ. వి. శేషఫణి: చూ, సర్పము.

వెన్నుపాము. దే. వి. మజ్జారజ్జువు, సుషుమ్నానాడి, కశేరుకనాడి.(చూ, నాడులు.3,).

వెన్నుపూస. దే. వి: చూ, వెన్నెముక.

వెన్నుబద్ద. దే. వి. ఇంటినడికొప్పుమ్రాను: వెన్నుగాఁడి, వెన్నుపట్టె, వెన్నుమ్రాను

వెన్నుమాద్రిను. దే. వి: చూ, వెన్నుబద్ద.

వెన్నుమచ్ఛేదునీఁడు. ద్వ. వి. అర్జునుఁడు: చూ, సుభద్రేశుఁడు.

వెన్నునలచోరు. ద్వ. వి: చూ, సూర్యుఁడు.

వెన్నెముక. దే. వి: కోలెముక-కోలెమ్ము-కోలెమ్ముక- క్రోలెముక, పూసయెముక, వెన్నుపట్టె, వెన్నుపూస. (సం). ఆధారదండము, ఏకవింశన్మహామణి, కశేరుక-కషేరుక-కసేరుక, గాంగేయము, వంశము: (చూ, శల్యము. 1.) (ఇందుసు సంబంధించిన శాస్త్రపరిభాషాపదములు.- కశేరుక పిండము, కశేరుక చక్రము, కశేరుకా సంధి పరివర్తనకము, గ్రైవేయ కశేరుకము, పృష్ఠకశేరుకములు- పృష్ఠమణి- హృదయకుహరమందలి వెన్నుపూసలు, కశేరుక సత్రికము, కటిమణి-కటి కశేరుక- నడ్డిపూసలు, కశేరుకా పృష్ఠకంటకము, కశేరుకాబాహువు. ఇత్యాది.)

వెన్నెల. ద్వ. వి. (వెల్ల + నెల) 1: చేందిరిక, నెలవెలుఁగు, రేయెండ. (సం).- కత్యము, కామవల్లభ, కార్తికోత్సవము, కైరవి, కాముది, చంద్రికాల, చంద్రిక, చాంద్రి, చార్వి, జ్యోత్స్న-జ్యోతిస్న, జ్యోతిస్నిక-జ్యోతిస్నికి, హరిచందనము. తద్వి.- పండువెన్నెల, తలిపి వెన్నెల. (చూ, పున్నమ) ("చూ, హరిచందనము. 2"); 2. నతి: చూ, హణిగలు; 3. నతి విశేషము: చూ, హణిగలు.

వెన్నెలకారు. ద్వ. వి. శరదృతువు: చూ, మాసద్వయము.

వెన్నెలకుప్పలు. ద్వ. వి. బ: చూ, బాలక్రీడ.

వెన్నెలకోలు. ద్వ. వి. నతి: చూ, హణిగలు.

వెన్నెలగుత్తి. ద్వ. వి: చూ, హిమాంశువు.

వెన్నెలచిన్నిపువ్వులు. ద్వ. వి. బ.నతివిశేషము: చూ, హణిగలు.

వెన్నెలనారి. ద్వ. వి. మన్మథుని అయిదవది యగు వింటిమొక్కనారి. (దీనిబాణములు.- మొదలిజొన్న, దిరిసనము, మొగలిపూలు): చూ, స్థావరము. 1.

వెన్నెలపిట్ట. ద్వ. వి: చూ, వెన్నెలపులుఁగు.

వెన్నెలపులుఁగు. ద్వ. వి: చేందమామపులుఁగు, నిప్పుఁదిండి, నిప్పులనుమ్రింగుపులుఁగు, నెలతావడము, నెలపులుఁగు - నెలపుల్గు, మంచుతాగుడుపులుఁగు, వన్నియులపిట్ట, వన్నెపులుఁగు, వెన్నెలపిట్ట, వెన్నెలపులుఁగు. (సం).—ఊతిభము, గుంద్రాలము, చ, చకోరకము, చకోరము, జీవంజీవము-జీవజీవము, జ్యోత్స్నాప్రియము. తద్వి.—చకోరముల గుంపునకు. (సం).—చాకోరము. [కుప్పలు.

వెన్నెలపోవులు. ద్వ. వి బ: చూ, వెన్నెల

వెన్నెలరాయఁడు. ద్వ. వి: చూ, హిమాంశువు.

వెన్నెలతేఁడు. ద్వ. వి. —పై.—

వెన్బడు. ద్వ. అ. క్రి: చూ, రూ-వెనుఁబడు- (విషాదించుటకు.- భార. ఆది. 2, ఆ.9.)

వెన్బాటు. ద్వ. వి: చూ, రూ-వెనుబాఁటు. (విషాదమునకు.- భార. విరా. 2, ఆ. 105.)

వెన్వెంట. దే. క్రి.వి. మిక్కిలిసెంబడి: చూ, వెంబడి.

వెప్పు. దే. వి. ఉష్ణము. స్వా. 4, ఆ. 60: చూ, సంజ్వరము. 2.

వెమ్మ. దే. అ. క్రి. తపించు: చూ, సంతాపించు.

వెయి. దే. స. రూ-వెయ్యి-వే-వేయి: చూ, సహస్రము. (చూ, సంఖ్య)

వెయ్యి. దే. వి. —పై.—

వెరఁగు. దే. వి: చూ, రూ-వెఱఁగు. 1-2-3. (వింతకు.- ప్రభా. 4, ఆ. 47.)

వెరఁజోడు. దే. స. క్రి. జొరుకొను: వెరజో.

వెరఁజో. దే. స. క్రి. —పై.—

వెరవరి. దే. విశే. నేర్పరి: చూ, సమర్థుఁడు (ఇతఁడె ఉపాయశాలి.)

వెరవిఁడి. దే. విశే. ఉపాయహీనుఁడు.

వెరవు. దే. వి. రూ-వెరువు. 1: అనువు, ఇమ్ము, ఉత్తి, ఉపమ, ఎత్తు, ఎత్తుగడ, ఒడికము,

ఒఱపు, కీలు, జేతనము, జిత్తు, తెఱువు, తంతు, పేరుసము, నెప్పు, పొక్కు, మందు, మేవడి, వజ్జె, వయినము-వైనము, వయిపు-వైపు, వలను, వశవు. (సం):- అంగము, ఉపమ, ఉపాయము, క్రియ, గండకము-గండము, గతి, తంత్రము, తీర్థము, ద్వారము, నిస్తరణము, నిస్సరణము, ముఖము, యుక్తి, యోగము, విధానము. తద్వి.— ౧ ఉపాయములు నాలుగు.- సామ, దాన, భేద, దండములు; ౨. ఉపాయములు ఏడు.- సామ, దాన, భేద, దండ, మాయ, ఉపేక్ష, ఇంద్రజాలములు; 3. ఉపాయములు ఆఱు.- సామ, దాన, భేద, నతి, ఉపేక్ష, రసాంతములు; 2. జీవనోపాయము. హరి. పూ. 7, ఆ. 130: చూ, స్థితి. 5; 3: చూ, విధము. 1. య. 2, ఆ. 92; విశే. 4. యుక్తము. ఉ, హరి. 4, ఆ. 168: చూ, యోగ్యము. 2; 5. వశము. నిర్వ. 3, ఆ. 5: చూ, స్వాధీనము.

వెరవేఁకి. ద్వ. వి. విరహతాపము. హరి. ఉ. 7, ఆ. 190: చూ, సంతాపము.

వెరసి. దే. వి. 1. లెక్కమొత్తము: చూ, సంకలనము; విశే. 2. కడపటిది. కళా. 5, ఆ. 78: అంత, కడగొట్టు. (సం) -అంతము, అంతిమము, అంత్యము, ఉత్తమ, చరమము, జఘన్యము, పశ్చిమము, పాశ్చాత్యము, సాంతము, సాకల్యము. (అవ్య).-కించ. ("చూ, సాకల్యము.")

వెరసు. దే. వి. రూ-వెరుసు. అంకెలులోనగువానిసంకలనపువంక్తులు. "పుట్లవెరసు, టంకాలవెరసు" మొ. [ఆ. 61.

వెరవు. దే. వి: చూ, రూ-వెరవు. విక్ర. 7,

వెరుసు. వా. వి: చూ, రూ-వెరసు.

వెఱ. దే. వి. 1. రూ-వెఱఁగు-వెఱపు-వెరఁగు, భయము: చూ, సాధ్వసము; 2: చూ, వింత. 1.

వెఱఁగు. దే. వి. రూ- వెరఁగు. 1. భయము: చూ, సాధ్వసము; 2: చూ, వింత. 1. జై. 1, ఆ. 114; 3: చూ, వెఱవెఱపాటు. ఉ, హరి. 5, ఆ. 83.

వెఱఁగుపడు. ద్వ. అ. క్రి. 1: అక్కజపడు: చూ, వెఱఁగొందు. 1. భార. అర. 7, ఆ. 158; 2: తటకాపడు: చూ, వెఱఁగొందు. 2.

వెఱఁగుపడువాఁడు. ద్వ. విశే. విస్మయాన్వితుఁడు.

వెఱఁగుపాటు. ద్వ. వి: చూ, వెఱఁగు. 1-2-3. (వింతకు.- భార. విరా. 5, ఆ. 126.)

వెఱఁగొందు. దే. అ. క్రి. 1: అక్కజపడు, అచ్చెరుపడు- అచ్చెరువుపడు, అబ్బురపడు- అబ్రపడు, అరుదందు, వెఱఁగుపడు. (మి).—అద్భుతపడు, ఆశ్చర్యపడు; 2: ఉబ్బరపోవు, తటకాపడు, నివ్వెరపడు, ముడుగు, విచ్చేపడు, వెఱఁగుపడు. (మి):- చేష్టలుడుగు. ("చూ, స్రుక్కు (6)")

వెఱక. దే. వి: చూ, వెండ్రుక.

వెఱచేఱచు. దే. అ. క్రి. భయపడు: చూ, స్రుక్కు. (6).

వెఱచే. దే. అ. క్రి.—పై.—ఉ, హరి. 6, ఆ. 134; రామా. 2, ఆ. 13.

వెఱపరి. దే. విశే. 1: అదురుగుండియ—అదురుగుండె, అఱుకరి, కోశె, పంద, పిఱికి, బెడిదుఁడు. (సం).—అధీరుఁడు, అశూరుఁడు, ఆతంకితుఁడు, అపోగండుఁడు, ఉగ్రంపశ్యుఁడు, ఉగ్రుఁడు, కాకరూకుఁడు, కాకలూకుఁడు, కాతరుఁడు, ఘోరుఁడు, చకితుఁడు, త్రిస్నువు, దీనుఁడు, భయంకరుఁడు, భయశీలుఁడు, భీకరుఁడు, భీరుకుఁడు, భీరువు, భీలుకుఁడు, భీముఁడు, భీష్ముఁడు, భేలుఁడు, విక్లబుఁడు, విలక్షుఁడు, వృకుఁడు, శంకితుఁడు. తద్వి.—౧. భయమును పుట్టించేవానికి:-భయంకరుఁడు. భీకరుఁడు, భీముఁడు; ౨. భయపడినవాఁడు:—దరితుఁడు, దీనుఁడు; 2. భయశీలురాలు: చూ, స్త్రీ.

వెఱపించు. వా. స. క్రి: అంకించు, అదలఁగొట్టు, అదలించు, అదరించు-అదలించు, అదలు, అదలుచు-అదల్చు, అడించు, అరచు-అర్చు-అఱచు, కంకు, గదుము, గదుముకొను, గద్దించు, జంకించు, జంకెనయొనర్చు, జళిపించు, బెదరించు, విసరు. (సం).— అధిక్షేపించు, తర్జించు, నిర్భర్త్సించు. (మి) భయపెట్టు. [2. భయములేనిది.

వెఱపిఁడి. దే. విశే. 1. భయములేనివాఁడు;

వెఱపు. దే. వి. భయము: చూ, సాధ్వసము.

వెఱపుఁదీర్చి కాపాడినవాఁడు. అం: చూ, పితలు.

వెఱబొమ్మ. దే. వి. పక్ష్యాదులకు వెఱపు పుట్టుటకై భీకరాకారముగఁ బ్రతిష్ఠించెడు ప్రతిమ. విక్రి. 2, ఆ. 179. (గండారపుబొమ్మ అని కొందఱు): చూ, హారిణి. 3.

వెఱవెఱపాటు. ద్వ. వి: తటకా, నివ్వెర-నివ్వెఱ-నివ్వెఱఁగు, నివ్వెఱపాటు, జిబ్బె, వితాకు, వెరఁగు-వెఱఁగు. (సం).— నిశ్చేష్టత. (చూ, విభ్రమము. 1.)

వెఱ్ఱి. దే.వి.1.(ఉ, హరి. 4, ఆ. 48): ఉమాదము- ఉమ్మాదము, కయివు- కైవు, తిక్క- త్రిక్క, పిచ్చె, పిచ్చి, పిచ్చితనము, రింబ-రిబ్బ-రిమ్మ, వీరడి, వెంగళితనము-వెకలితనము, వెడఁగుతనము, వేఁదుఱు, వేలాకోలము, సీసము. (సం).- ఉన్మాదము-చిత్తవిభ్రమము, పిత్తము, ప్రైషము("చూ, సీసము. 2."); (పిచ్చికిని వెఱ్ఱికిని కొద్ది భేదము కలదనికొందఱు); 2. అవివేకము. రామా. 6, ఆ. 152: చూ, స్వాపము. 3; 3. తిక్క, పిచ్చివాఁడు, లేవురి, వీరఁడి-వీఱఁడి, వెంగలి-వెంగళి, వెకలి-వెక్కలి, వెడఁగు, వెడఁద, వెఱ్ఱివాఁడు, వేఁదుఱు, వేఱిఁడి. (సం).— ఉన్మత్తుఁడు, ఉన్మదితుఁడు, ఉన్మదిష్ణువు, ఉన్మాదకుఁడు, ఉన్మాదవంతుఁడు- ఉన్మాదినతుఁడు, ఉన్మాదుఁడు, కార్యకూటుఁడు. తద్వ్య.— పుట్టువెఱ్ఱి; 4. అవివేకి: చూ, స్తబ్ధుఁడు; 5. వికారము గలవాఁడు: భీభత్సుఁడు; 6. వివేకములేనిది: వెఱ్ఱిబాగులు.

వెఱ్ఱికుక్క. దే. వి. పిచ్చికుక్క: చూ, శునకము.

వెఱ్ఱిచెఱకు. దే. వి. చెఱకువంటి యొకానొక గడ్డి*: చూ, తృణము. 1.

వెఱ్ఱిజిల్లేడు. దే.వి.అలర్కము*: చూ, వికిరణము.

వెఱ్ఱితుమ్మ. దే. వి. ఒకరకముతుమ్మ*: చూ, విట్ఖదిరము.

వెఱ్ఱిదీరఁ రోఁకలి తలఁజోట్టుమన్నట్టు. జా. రోఁకలి తలఁజోట్టుమనుటచే వెఱ్ఱి తీరలేదనుట. "వెఱ్ఱిదీర రోఁకలిఁ దలఁజోట్టుమన్న క్రియగా." (కళాపూర్ణోదయము.)

వెఱ్ఱినిమ్మ. దే వి. ఒకానొకనిమ్మ*: చూ, నిమ్మ.

వెఱ్ఱినీళ్లమేలువాఁడు. దే. వి. బలరాముఁడు: చూ, హలాయుధుఁడు.

వెఱ్ఱినీళ్ళు. ద్వ. వి. బ. మద్యము. అచ్చ. యుద్ధ. కాం. 231: చూ, సుర. 2.

వెఱ్ఱిపుచ్చ. దే. వి. ఒకరకముపుచ్చ*: చూ, హరివాలుకము. [హీలమోచి.

వెఱ్ఱిబచ్చలి. దే. వి. ఒకరకముబచ్చలి*: చూ,

వెఱ్ఱిబాగులు. దే. వి. 1: చూ, వెఱ్ఱి. 4; 2: చూ, వెఱ్ఱి. 6. [గవేధుక.

వెఱ్ఱిబీఱ. దే. వి. చేఁదుబీఱ*: చూ, హ్రస్వ

వెఱ్ఱిమేడి. దే. వి: కాకిమేడి, కుక్కమేడి, బమ్మమేడి- బొమ్మమేడి- బ్రహ్మమేడి. (సం).— అరాజి, ఆద్యోదుంబరి, కాక, కాకోదుంబరము- కాకోదుంబరిక- కాకోదుంబరిక, కుష్ఠఘ్ని, కృష్ణోదుంబరిక, ఘూదోద్రుదుంబరిక, చిత్రాపథము, జఘనేఫల, ఫల్గువ, మలపువు, మలయూపు, వాయసి.* (చూ, మేడి. 1.) (కాకిమేడి=వాయసి; కుక్కమేడి=మలపువు, మలయూపు.)("చూ, హేమదుగ్ధకము.")

వెఱ్ఱిమొగము. వా. వి. తెలివిలేనివాఁడు: చూ, స్తబ్ధుఁడు.

వెఱ్ఱియావలు. దే.వి.బ. తెల్లావలు: చూ, సర్షపము.

వెఱ్ఱివాఁడు. దే. విశే. పిచ్చివాఁడు: చూ, వెఱ్ఱి. 3.

వెఱ్ఱెత్తు. వా. అ. క్రి: తిక్కగొను, పిచ్చెత్తు.

వెల. దే. వి. 1. కొనువస్తువులు లోనగువానికిచ్చెడు విలువ (అమ్మెడువస్తువులులోనగువానికిఁజెప్పెడుధర): అగ్గువ, అమ్మకము, అమ్మడు, కిమ్మతు-కిమ్మత్తు, ఖరీదు, జెట్టి, తెగుబడి, దర, బోగము, మొల్లమి-మొల్లము, కో-కోయి. (సం.).—అపక్రయము, అవక్రియము, అర్ఘము, అర్ఘువు, క్రయము, పణము, భృతి, మూల్యము, రుచకము, రోకము, వస్నము, విక్రయము, విపణము, శూలము. (అవ్య):- ఓ; తద్వి.- ఎండిన మాంసముయొక్క వెలకు.- శౌష్కలము; 2. పందెము. ఉ, హరి. 3, ఆ. 112: చూ, వ్యవహారము. 4.

వెలందుక. వై.వి.=వనితా: చూ, రూ-వెలఁదుక.

వెలఁగ. దే. వి. 1. (సం. వృ).- అతుస్యందము, కపిప్రియము, కపిత్థము-కబిత్థము, కరంజఫలకము, కరభవల్లభము, కాతిన్యఫలము, ఖరపాదాఢ్యము, గంధఫలము, గ్రంథిఫలము, గ్రాహి, చిరపాకి, దంతశఠము, దధిత్థము, దధిఫలము, దధిసారము, పుష్పఫలము, మన్మథము. తద్వి.- ౧. నల్లవెలఁగకు.- (సం).- టంకము; ౨: పుల్లవెలఁగ. (సం): వ్యాఘ్రపాదము; 3: మాలువెలఁగ. (సం).-కంటకపిత్థము, కశేరుకము, గ్రంథిలము, చతురశ్రీకము, వ్యాఘ్రపాదము. (౨-3లకు భేదములేదని కొందఱు) (పైపెంకు కండకాయజాతిలోనిది.); అం.2: చూ, దోహదశాస్త్రము. (తేనె నెయ్యి బెల్లము పాలు దీనికి మంచియెరువులు.)



వెలఁది. వై. వి. 1.=వనితా. (దేశ్యమని శ-ర) ఆఁడుది. విజ. 1, ఆ. 148: చూ, స్త్రీ; 2.=వనితా. (దేశ్యమని శ-ర.) గరగరికలైన ఆఁడుది: చూ, స్త్రీ; దే. వి. 3. ధావళ్యము. విజ. 1, ఆ. 195; విశే. 4. నిర్మలము. భో. 2, ఆ. 98; స్వా. 3, ఆ. 81: చూ, శుద్ధము. 3; 5. ప్రసన్నము: చూ, శుద్ధము. 3

వెలఁదుక. వై. వి.=వనితా. రూ- వెలందుక. (దేశ్యమని శ-ర): చూ, వెలఁది. 1-2. అచ్చ. సుం, కాం. 61.

వెలచే. వై. స.క్రి: చూ, రుద్దు. పర. 4, ఆ. 186.

వెలనాడు. దే. వి. రూ-వెల్నాడు. ఒకానొక దేశము: చూ, సీమ (1) (దేశములు.)

వెలపట. దే. క్రి: చూ, రూ-వెలపల.

వెలపలుండు. వా. అ. క్రి. 1. ఋతుమతియగు: చూ, సమర్తాడు; 2. బయటనుండు.

వెలపల. వా. క్రి. 1: చూ, వెలపట; 2. ఎడమ: చూ, సవ్యము. 2.

వెలపోవు. దే. అ. క్రి: అమ్ముడువోవు.

వెలమ. దే. వి. శూద్రజాతి విశేషము: దొర. (మి) పద్మవెలమ, (సం) పద్మనాయకుఁడు. (వీరు గౌరవముగ పిలిపించుకొనుటయందును తమ నామముతుదను గౌరవచిహ్నముగా 'గారు' లోనగువానిని పెట్టుకొనుట యందును ఇష్టముగలవారు)

వెలమసంది. దే. వి: రూ-వెలుమసంది, వెలుమ, చివికివెలమ, చెలికవెలుఁగు. (సం).—కాక, కాకకల, కాకజంఘ, జీవన-జీవని, లోమశ*.

వెలయాలు. దే. వి. (వెల + ఆలు): చూ, వేశ్య.

వెలయించె. దే. స. క్రి: వెల్లడించె, వెల్లడిచేయు. (సం).—ఆవిష్కరించె, ప్రకటించె.

వెలయు. వై. అ. క్రి. 1. ఒప్పు: చూ, సమ్మతించె; 2.ఒరిలస్. ప్రకాశించె: చూ, పాపజిల్లు; 3. ప్రసన్నతనొందు. హరి. పూ. 6,

ఆ. 95: తిలకించు, తెలియు, తేలు; 4. ప్రసిద్ధికెక్కు. మార్క. 2, ఆ. 340: పొంపిరివోవు, మీసుమిగులు; 5. ప్రకాశితమగు. భార. విరా. 4. ఆ.75: చూ, నుబ్బు.2.

వెలయొలనాగ. దే. వి: చూ, వెలయాలు.

వెలరారు. ద్వ. అ. క్రి. 1 తెల్లనగు: చూ, వేవు; 2: చూ, వెలవెలఁబాఱు.

వెలరు. వై. వి.=ధవళ. తెల్లన: చూ, వర్ణము. 6.

వెలరువాఱు. ద్వ. అ. క్రి.1. తెల్లనగు. లక్ష్మి. 3, ఆ.131: చూ, వేవు; 2: చూ, వెలవెలఁబాఱు.

వెలలఁబన్ను. ద్వ. స. క్రి: చూ, వెళ్లగొట్టు.

వెలలు. దే. అ. క్రి. రూ-వెడలు. భార.ఉద్యో. 1, ఆ. 126: చూ, సాగు.

వెలలుచు దే. ప్రే: చూ, రూ-వెడలుచు.

వెలవ. వై.వి.=విలేపి. కాఁపుడుగంజి, పేయము: చూ, సాదము. (1).

వెలవెలఁది. దే. వి: చూ, వెలయాలు.

వెలవెలఁబాఱు. ద్వ. అ. క్రి. వివర్ణమగు. స్వా. 5, ఆ. 62: రూ- వెలవెలనగు-వెలవెల్లనగు-వెలవెలనవోవు- వెలవెలఁబోవు, వెలరారు-వెలరువాఱు, వెలుకఁబాఱు, వెల్లఁబాఱు, వెల్లనగు, వెల్వెలఁబాఱు, గాజోవాఱు, తెలతెలఁబోవు, తెలతెలవాఱు, డిల్లపడు-డీలుపడు-డిల్లపోవు, నీరువిడుచు, పుల్లసిలు-పుల్లసిల్లు, విన్నఁబడు, విన్నఁబోవు. త్రి.—వెలువెలుకఁబాఱు-వెల్వెలుకఁబాఱు.

వెలవెలఁబోవు. ద్వ. అ. క్రి. —పై.—

వెలవెలన. వై. వి: చూ, వెలవెలపాటు. (విశే యందు.—పంచ. వేం. 1, ఆ. 221.)

వెలవెలనగు. ద్వ. అ. క్రి: చూ, వెలవెలఁబాఱు. పంచ. నా. 5, ఆ. 19. [4, ఆ. 125.

వెలవెలనవోవు. ద్వ. అ. క్రి. —పై.— శశాం.

వెలవెలపాటు. వై. వి: చూ, వైవర్ణ్యము.

వెలవెల్లనగు. ద్వ. అ. క్రి: చూ, వెలవెలఁబాఱు.

వెలారించు. దే. స. క్రి. రూ-వెలారుచు-వెలార్చు. 1: చూ, వెళ్లగొట్టు; 2: చూ, వెలిపుచ్చు.

వెలారుచు. దే. స. క్రి. —పై.— (బయలుపఱుచు అనుటకు.-కళా. 2, ఆ. 117.)

వెలార్చు. దే. స. క్రి. —పై.—

వెలి. దే. వి. 1. బహిఃప్రదేశము: చూ, వెలుపల. 1; 2. వెలివేయుట. (సం). అంత్య, బహిష్కరణము, బహిష్కారము; 3. దేహముయొక్క బహిః ప్రదేశము; 4. బయలుపాటు. పాండు. 3, ఆ. 53; విశే. 5. బాహిరము, బాహ్యము. మార్క. 3, ఆ. 368: చూ, స్పష్టము; వై. వి. 6.=ధవళ. తెలుపు: చూ, వర్ణము. 6; విశే.7. తెల్లనిది: చూ, వర్ణము.6; అవ్య. 8: చూ, వెలుపల. 1.

వెలికత్తె. వా. వి. తోపనంగొఱవి.

వెలికత్తెరనేల. ద్వ. వి. కంకరమన్ను కలిసిన భూమి: చూ, హరిప్రియ. 2 (భూమి. 1.)

వెలికి. దే. వి: చూ, వెలిచే*.

వెలికిలు. దే. అ. క్రి. 1. వీఁపుక్రిందగు, తిరుగఁబడు; 2. వీఁపుక్రిందుగా పరుండు. హరి. పూ. 8, ఆ. 135.

వెలిగడ. ద్వ. వి. మెట్టనేల: చూ, హరిప్రియ.2 (భూమి. 1.) [1-న.

వెలిగారము. వై.వి. గవ్యచౌకము: చూ, లవణము.

వెలిగడ్డి. వై. వి. కామధేనువు: చూ, ధేనువు.

వెలిగుల్ల. వై. వి. కూఁతకైదువు, శంఖము: చూ, సంకు. 1.

వెలిగొండ. ద్వ. వి. కైలాసము: చూ, పర్వతము.

వెలిగౌరు. ద్వ. వి. ఐరావతము: చూ, హస్తి.

వెలిగ్రుక్క. దే.వి. కలికూజితము: చూ, స్వరము.2.

వెలిచే. దే. వి. హిండీతకము*: చూ, శ్వసనము. 3.

వెలిచేండ్రు. ద్వ. వి: ఉండ్రి- ఉండ్రిన- ఉండ్రిన-ఉండ్రిస, ఉలిమాను, కంపుఁదుమ్మ, చంద్ర, తెల్లతుమ్మ, వెలితుమ్మ.(సం). అనుసా—

రము, అవతారము, అహిమారకి, అరిమేదము, అహిమేదము, కంటకి, కంటకీద్రుమము, కదరము, కల్పకము, కాంభోజము, కాంభోజి, కార్ముకము, కుబ్జకంటకము, కుష్ఠఘ్నము, కుష్ఠహృత్తు, కుష్ఠారి, కుహారము, క్రిమిశాత్రవము, క్షితిక్షమము, ఖదిరము, ఖదిరాసారము, గండకారి-గండకాలి, గాయత్రి, గిరిమేదము, గువాకము-గూవాకము, గోధాస్కంధము, తిక్తశాకము, దంతధావనము, ధవము, బాలతనయము, రోహిణి, శిట్ఖదిరము, శ్యామసారము, సారము, సోమవల్కము.* ("చూ, సోమవల్కము.")

వెలిచేవి. దే. వి. ఱంకాట: చూ, వ్యభిచారము. 2.

వెలిచేవుల్ గన్నతొయ్యలి. ద్వ. వి. ఱంకులాఁడి. వేం. అం. 64: చూ, స్వైరిణి.

వెలిబిత్తరి. అం: చూ, కాయమానములు. [క. 1.

వెలిచియ. దే. వి. రూ-వెలిచె-వెల్చె: చూ, వర్తి

వెలిచె. దే. వి.—పై.—

వెలితి. దే. వి. రూ-వెల్తి. 1: జీబు, దట్టము, వలపల_వలపలన-పలుచేవ-పల్చన. (సం).-విరళము; 2. న్యూనము: చూ, సొడ్డు. 1. తద్వి.—లొత్తి, రిప్పు, వీసర-వీసరము: చూ, సొడ్డు. 1; 3. తఱచేఁదనములేమి; విణ. రూ-వెల్తి. 4. తక్కువైనది; 5. తఱచే కానిది.

వెలితిప్పు. వై. వి: చూ, వెలిగొండ.

వెలితిమానిసి. ద్వ. వి. అల్పుఁడు: చూ, హీనుఁడు.

వెలితుమ్మ. ద్వ. వి: చూ, వెలిచేండ్రి *.

వెలిదమ్మి. ద్వ. వి. తెల్లదమ్మి. విజ. 2, ఆ. 194: చూ, సహస్రపత్రము.

వెలిదుక్కి. దే. వి. వానతడిదుక్కి. దుక్కి: చూ, సేద్యము. (చూ, రొంపిదుక్కి.)

వెలినాడు బ్రాహ్మణులు. అం: చూ, ఆంధ్రులు: చూ, బ్రాహ్మణులు. ("కృష్ణయజుర్వేదులు ఆపస్తంబసూత్రమును, ఋగ్వేదులు ఆశ్వలాయన సూత్రమును, శుక్లయజుర్వేదులు కాత్యాయన సూత్రమును, అయి ఆశ్వలాయనులకును ఆపస్తంబులకును సంబంధములు గలిగియున్నవి. ఈ వెలినాడులు నైజాము రాజ్యములోఁ జేరిన యాంధ్రదేశమున నుండువారు. వల్లభమతోద్ధారకుఁడను వల్లభాచార్యులీ వెలినాడులలోనివాఁడు, వీరిలో మూఁడు తెగలుగలవు. (౧) శుద్ధవెలినాడులు, (౨) పేరుంబేడివెలినాడులు, (3) వెలినాడులు. మొదటిరెండును లౌకిక వైదికముల యందు వర్తించువారు. మూఁడవతెగ గ్రామపాచకాది పురోహిత వృత్తిగలవారగుటచే కొంతకాలము వఱకు నింద్యముగఁ జూడఁబడిరి.")

వెలినోటిమెకము. ద్వ. వి: చూ, వెలుఁగుబంటి.

వెలిపము. దే. వి, విణ: చూ, రూ-వలిపము.

వెలిపుచ్చు. దే. స. క్రి: కక్కు, పెట్టు, బయలు పఱచు, బుగులుపుచ్చు, వెలారించు, వెలారుచు-వెలార్చు, వెలిపుచ్చు. (మి) బహిరంగ పఱచు. [స్వా. 2, ఆ. 73.

వెలిపెట్టు. దే. స. క్రి: చూ, వెలివేయు.

వెలిబిత్తరి. అం: చూ, కాయమానములు.

వెలిమాడు. దే. వి. విదేశముల కంపఁబడు ధాన్యాదులు. (చూ, లోమాడు.)

వెలిమావు. ద్వ. వి. ఉచ్చైశ్శ్రవము, ఇంద్రుని గుఱ్ఱము: చూ, హయము.

వెలిమిడి. ద్వ. వి. (వెలి + మిడుగు) రూ-వెల్మిడి. పంచ. నా. 1, ఆ 384: చూ, భస్మము.

వెలిమొట్ట. ద్వ. వి. ఒకచేఁప: చూ, మత్స్యము. 1.

వెలిమొన. అం: చూ, మొనలు.

వెలిమ్రాను. ద్వ. వి: చూ, వేలుపుఁజెట్టు.

వెలియాలపోతుకాతు. ద్వ. వి: చూ, శివుఁడు.

వెలియాలు. దే. వి: చూ, రూ-వెలయాలు. అం, భా. ద్వి. 111.

వెలిరయు. దే. అ. క్రి. 1. వానకురిసి నిలుచు; 2. చోయిరెత్తిపోవు.

వెలియునికి. దే. వి. (వెలి + ఉనికి) పరదేశము నందలి యునికి: చూ, ప్రవాసము. 2.

వెలిరతి. అం: చూ, రతి (సమరతులు).

వెలిపడు. వా. అ. క్రి: చూ, పాయపడు.

వెలివాఁడు. దే. వి. 1. మాల: చూ, సురియాళువు; 2. భ్రష్టుఁడు: చూ, సురియాళువు.

వెలివాడ. ద్వ. వి. మాలపల్లె: చూ, సీమ (1) (దేశములు.)

వెలివాడవాఁడు. ద్వ. వి: చూ, వెలివాఁడు. 1. కాశీ. 7,ఆ.241. [చేట్టుపాతించెడుపోఁగు.

వెలివాలు. దే. వి. వేఁటాడెడుచోట బయట

వెలివిరియు. దే. అ. క్రి: చూ, రూ-వెల్లివిరియు; 2: చూ, ముమ్మరించు; 3: చూ, వ్యాపించు; 4. ప్రకటితమగు; 5: కొదరు, చెదరు.

వెలివిసరు. దే. అ. క్రి. ప్రకాశితమగు. పంచ. వేం. 4, ఆ. 14: చూ, సుబ్బు. 2.

వెలివెల్గు. ద్వ. వి: చూ, హిమాంశువు.

వెలివేయఁబడు. వా. అ. క్రి: బహిష్కృతుఁడు.

వెలివేయు. దే. స. క్రి: బహిష్కరించు, వెలిపెట్టు.

వెలిసె. దే. వి. పటలప్రాంతము: ఇంటిచూరు: చూ, సదపము. 1.

వెలు. దే. వి. వృత్తియందు వెలికివచ్చెడు అవకాశము. "వెలుపల."

వెలుఁగు. దే. వి. 1. కిరణము: చూ, హాయనము. 2; 2. ప్రకాశము: చూ, వెలుతురు. 1; 3. (అచ్చ. అ, కాం. 42): ఎండ. (సం).—ఆతపము, ఆభాసము, ఆలోకనము, ఉష్ణము, ఊష్మము, ఓజస్సు, ఘర్మము, ద్యోతము, ప్రకాశము, రాద్రము: తద్వి.—గ: పాటము; ఆ: ఊరెండ-నీరెండ: 3. పొడ. తొలుండ; అ. క్రి. 4. (ప్రకాశించు:—చూ, పావణిల్లు; 5. (మార్క. 7, ఆ. 57): అడిచిపడు, ఎగసిపడు, ఎరియు, కవలు, కమరు-కమలు, కాలు, చిటచిటమను, చిటచిటలాడు, చిఱచిఱలాడు, చేరమేకపోవు, తసుకు, తిండిగించు, దరికొను, మండిపడు, మండు, మటమటలాడు, మూఁడు, ముసముసమను-ముసముసయను, మెలకు. (సం) జ్వలించు. (వి).—దగ్ధమగు. (స. క్రి).—దహించు. తద్వి.—గ: (వి) ఎఱమంట; ఆ: బగ్గుమను.

వెలుఁగుబంటి. దే. వి: రూ-వెలుఁగుమంటి-ఎలుఁగుబంటి (ఎలుఁగుమంటి), ఎలుఁగు-ఎల్గు-ఎలువ, ఎలుఁగుగొడ్డు, ఎల్లవెలినోటిమెకము, ఇబ్బందిగాఁడు, పుట్టకాఁపు, పుట్టకూటిమెకము, పుట్టకూడు దిండి, పుట్టకూడు మెక్కు-మెకము, బొచ్చెమెకము, బొల్లి మోర మెకము, మొగము తెలుపు మెకము, శేదు, వెనుకచూపుల మెకము, వెనుచూపు మెకము, వెలినోటిమెకము. (సం).—అక్షము, అచ్ఛభల్లము, అచ్ఛము, ఋక్షము, గుహాశయము, భల్లము-భల్లుకము-భల్లూకము-భాలూకము, మృగదంశకము-తద్వి.-ఏదడి. (చూ, భల్లము. 2.)

వెలుఁగుమంటి. దే. వి.—పై.—

వెలుఁగుఱేఁడు. దే. వి. త్విషాంపతి: చూ, సూర్యుఁడు.

వెలుఁగొందు. దే. అ. క్రి: చూ, వెలుఁగు. 4.

వెలుక. ద్వ. వి. (వెలి+ఉక) తెల్లన: చూ, వర్ణము. 6. [బాలు. పాండు. 4, ఆ. 35.

వెలుకఁబాఱు. ద్వ. అ. క్రి: చూ, వెలవెలఁ

వెలుగు. దే. వి: రూ-వెల్గు, అలవ, కంచియ-కంచె, కంచెకోట, కంచెగోడ, కంపకోట, కంపగోడ, కట్టువ, కల్ల-కల్లి, కాట్రగడ, తడుకు, దడి, తెట్టు-తెట్టువు. (సం).—

అవహాలిక, అవేష్టకము, ఓక, ఓద్యోలి, దశాలి, ప్రాచీనము, ప్రాచీరము, వాటము, వేష్టము. తద్వి.—౧: కరగోడ, కోరడి, గోడకాలు; ౨: (సం).—కుంబ; 3: చూ, మఱుఁగుగోడ. ("చూ, సరాతి.")

వెలుచె. దే. వి. రూ—వెల్చ: చూ, సర్పము.

వెలుచు. దే. స. క్రి: రూ- వెలలుచు- వెల్చు. 1: కడపు, తోలు-త్రోలు, నడపు, నూకు, శేఱుపు, ఘూరగించు; పేరి. 2: చూ, వెడలుచు. ఉ, హరి. 5, ఆ. 112; 3. (నూలు) తోఁడు: చేట్టు, తోఁడు.

వెలుతురు. దే. వి. రూ—వెల్తురు. 1: ఒప్పు, కలుకు-కల్కు, గచ్చు, చెన్ను, చెలువము-చెలువు-చెల్వు, చాయ, జిగి, జోతి, జోత-జోతము-జోతాము-జోతి, డంబు, డాల్-డాలు, తిండ్రి, తుఱఁగలి, తులకింపు, తెలివి, తేజా, తొంగలి, తొలఁకు, దవురు-దౌరు, నిగటు, పిసాళము, పొలపము, పోసనము, బాజా, బిత్తరము, మించు, మిన, మిస, మెఱఁగు-మెఱుఁగు, మెఱపు- మెఱుపు, మేని, మొక్కలి, రంగు, రాణి, రువాణము, వంచియ-వంచె, వన్నియ-వన్నె, వెలుఁగు, వేఁడి, సిరి, సెర, సొంపు, సోయగము. (సం. వ): —అంశువు, అభిఖ్య, అభిరుచి, అర్చి, అర్చిస్సు, ఆభ, ఆభాసము, ఇద్ధము, ఈశానము, ఈహ, ఉద్దీపనము, ఉమ, ఉల్లసము-ఉల్లాసము, ఊర్మి, ఓజస్సు, కకుప్పు, కచ, కమ, కలహము, కాంతి, కాశకము, కాశము, కాసువు, కేతువు, గోవు, చార్వి, ఛవి, ఛాయ, జ,జ్యోతి, త్విట్టు, దీప్తి, ద్యుతి, ద్యోతము, ధామము, నీకాశము, ప్రకాశము, ప్రభ, భా, భాతి, మయూఖము, మహస్సు, రశ్మి, రుక్కు-రుచి, రోకము, రోచిస్సు, వర్చస్సు, వర్ణము, విలసనము, వీకాశము, వీతి, వీర్యము, వ్యవాయము, శమ్, శోచిస్సు, శోభ, శ్రీ, సహము. (అవ్య):-అపి, ఇ, ఇదానీమ్, ఏ, చ. తద్వి.—౧. అధిక ప్రకాశమునకు.- జిగ్గు, తలుకు-తళుకు, తళతళ, నిగనిగ, నిగ్గు,వస, బెళఁకు-బెళుకు, మినమిన, మిలమిల, మెఱఁగు-మెఱుఁగు, రవరవ. (సం):-క; ౨. నిప్పునందలి యధికప్రకాశమునకు.- కనకన; 3: చాయ. (సం).-ఛాయ, శోభ; ౪. ఎండజిగికి.- (సం)·—ఝిల్లి-ఝిల్లిక; ౫. వజ్రకాంతికి:-తనుపు-తన్పు; ౬: ఎఱ్ఱనిజిగి,విడి. (సం).- అరుణాభము, రక్తకాంతి; ౭. కృత్రిము పద్మరాగకాంతికి._విడి; ౮. మిసిమి; ౯: (సం).—పరిస్ఫోటనము; ౧౦: చాయ, నీడ. (సం) ఛాయ; ౧౧: పొడనీడ; (విశే) ౧౨. వెలిగినది:-ఘృతము, దీప్తము;౧౩. వెలిగించినది:-ఉద్దీపకము, దీపకము; ౧౪. వెలిగింపఁబడినది:-ఇద్ధము, ఉద్దీపితము, ఉద్యోతితము, ఉద్భాసితము, ఉపశోభితము, ఉల్లసితము, ప్రకాశితము, రాజితము, విలసితము; ౧౫. కాఁచఁబడినది:-తప్తము, శ్రాణ, శృతము; ౧౬. తపింపఁజేయఁబడినది:_ ఇద్ధము, ఉత్తప్తము, శ్రాణ. (తె).— ఉదిరి. (వి). కాంతివిశేషమునకు —రవరవ; వై. వి. 2.=వేల్లంతరా.*: చూ, రూ-వెణుతురు.

వెలుపల. దే. వి. (వెలి+పల). 1. (ఉ, హరి. 6, ఆ. 28): రూ-వెల్పల, బయలు-బయిలు-బైలు. మయిదానము_మైదానము, వెలన, వెలి, వెల్లడి. (అవ్య) వెలపట-వెలపల, వెలి, బయట, పరపట. (సం).—అంతరము. తద్వి:-బంగనబయలు, బటాకబయలు-బటాబయలు_బట్టబయలు; విశే. 2. వెలిదైనది. కళా. 8,ఆ. 152. [వెలుపించు_వెల్పఱచు.

వెలుపలించు. దే. స. క్రి: రూ—వెల్పలించు-

వెలుపలుండుట. దే. వి. బహిష్ఠయగుట: చూ, సమర్త.

వెలుపించు. దే. స. క్రి: చూ, వెలుపరించు.

వెలుపు. దే. వి: చూ, రూ-వెడలుపు.

వెలుపుడు. దే. వి: తోఁడుడు.

వెలుమ. దే. వి: చూ, వెలమసంది.*

వెలుమసంది. దే. వి.—పై.— [సస్యము. 1.

వెలువడము. దే. వి. రూ-వెల్వడము: చూ,

వెలువడములు. దే. వి. బ: చూ, ధాన్యము.

వెలువడు. ద్వ. అ. క్రి. 1. ప్రకాశితమగు: చూ, సుబ్బు. 2; 2. బయలుదేఱు: చూ, సాగు.

వెలువడుట. ద్వ. వి. రూ-వెల్వడుట: చూ, వెడలఁబాటు.

వెలువరించు. ద్వ. ప్రే: రూ-వెల్వరించు, వెలువఱుచు. స్వా. 4, ఆ. 48.

వెలువఱుచు. ద్వ. ప్రే.—పై.—

వెలువెలుకఁబాఱు. ద్వ. అ. క్రి: చూ, రూ-వెల్వెలుకఁబాఱు.

వెలువెల్ల. వా. వి. తెలుపు: చూ, వర్ణము. 6.

వెల్లఁబాఱు. ద్వ. అ. క్రి: చూ, రూ-వెలుకఁబాఱు.

వెల్గు. దే. వి: చూ, రూ- వెలుగు.

వెల్చ. దే. వి: చూ, రూ. వెలుచే.

వెల్చు. దే. స. క్రి. ప్రే: చూ, రూ-వెలుచు.

వెల్చె. దే. వి: చూ, రూ-వెలిచె.

వెల్తి. దే. వి, విశ: చూ, రూ-వెలితి.

వెల్తురు. దే. వి, వై. వి: చూ, రూ-వెలుతురు.

వెల్నాడు. దే. వి: చూ, రూ-వెలనాడు.

వెల్పల. దే. వి: చూ, రూ-వెలుపల.

వెల్పలించు. దే. స. క్రి: చూ, రూ-వెలుపలించు.

వెల్మ. దే. వి: చూ, రూ-వెలమ.

వెల్మిడి. ద్వ. వి: చూ, రూ-వెలిమిడి.

వెల్ల. వై. విశ, 1.=వశేషు. తెల్లనిది: చూ, వర్ణము. 6; 2. కర్షణము.

వెల్లఁకి. దే. వి: చూ, లోష్టము. నిర్వ. 10, ఆ. 122; "పడకి తేరపోయి వేరు వెల్లంకి."

(క్షేత్రియపదములు).

వెల్లఁగొమ్ములమెకము. ద్వ. వి: చూ, హస్తి.

వెల్లఁబాటు. వై. వి: చూ, వైవర్ణ్యము.

వెల్లఁబాఱు. ద్వ. అ. క్రి. 1: చూ, వేవు; 2. వైవర్ణ్యమునొందు: చూ, వెలవెలఁబాఱు.

వెల్లచేఱుపు. ద్వ. వి. సున్నపుపూఁత: చూ, సమాలంభము. 1.

వెల్లజేక్కు సామిచెంకి. ద్వ. వి: చూ, స్వర్గము.

వెల్లజోల్గలవీఁడు. ద్వ. వి.-పై.-[చూ, స్పష్టము.

వెల్లడి. వై. వి. 1: చూ, వెలుపల; 2. ప్రసిద్ధి:

వెల్లడించు. వా. స. క్రి: పచేరించు, పగటు, వెల్లడిచేయు. (సం) ప్రకటించు.

వెల్లడిచేయు. వా. స. క్రి.—పై.—

వెల్లదమ్మి. ద్వ. వి: చూ, రూ-వెలిదమ్మి.

వెల్లన. వై. వి.=వశేషు. తెల్లన: చూ, వర్ణము. 6.

వెల్లనగు. ద్వ. అ. క్రి: చూ, వెల్లఁబాఱు. 1-2. భార. అర. 6, ఆ. 245.

వెల్లనిడాల్గలయింతి. ద్వ. వి: చూ, సరస్వతి.

వెల్లపోలిక. ద్వ. వి. క్షుద్రజలచరము: చూ, మత్స్యము. 1.

వెల్లముత్తైదువ. ద్వ. వి: చూ, సరస్వతి.

వెల్లయెలుక. ద్వ. వి. రూ-ఎల్లెలుక: చూ, మూషికము. [చూ, స్వైరిణి; 2: చూ, వేశ్య.

వెల్లాటకత్తియ. ద్వ. వి. రూ-వెల్లాటకత్తె:

వెల్లాటకత్తె. ద్వ. వి.—పై.—

వెల్లాటకము. ద్వ. వి. ప్రసిద్ధి: చూ, స్పష్టము.

వెల్లి. వై. వి. 1=వశేషు. తెలుపు: చూ, వర్ణము. 6; దే. వి. 2: చూ, వెల్లువ. 1; 3. అధిక ప్రవాహము: చూ, వెల్లువ. 1; 4. కాలువ-కాల్వ, తెర, తెరతెర-తెరలు, దొంతర, పరంపర, వరుస. (సం).—ఊర్మి, ఓఘము, ధార, పరంపర, ప్రవాహము (క్రమపద్ధతి యని కొందఱు.)

వెల్లిక. దే. వి: చూ, వెల్లువ. వసు. 4, ఆ. 52.

వెల్లిగొను. దే. అ. క్రి. 1: ఓడిగిల్లు, జాలుకొను, జాలువాఱు, తొట్టు, తొరఁగు- తొరుఁగు, పరఁగు, పార్తెంచు, పారు-పాఱు, పాఱు తెంచు, పరదవాఱు, పఱ్ఱొడ్డు, వెలివిరియు- వెల్లివిరియు, వెల్లివొడుచు, వెల్లువగట్టు. (సం).— ప్రవహించు; 2. పరంపరగా వెడలు. పా. 5, ఆ. 16; ప్రే. 3. వెల్లిగొలుపు.

వెల్లివాఁక. ద్వ. వి. గంగ: చూ, నది.

వెల్లివిరి. దే. వి. ప్రకటితము.

వెల్లివిరియు. దే. అ. క్రి. రూ- వెలివిరియు, 1: చూ, వెల్లిగొను. తద్వి.— నీటిబొట్టులో నగునవి ఎగిరిపడు.- చెదరఁబడు, చెదరు, బెగ్గలు-బెగ్గల్లు; 2. ఉలుకు. భార. విరా. 2, ఆ. 146: చూ, సుప్రక్క. 6; 3: చూ, వ్యాపించు; 4. ప్రకటితమగు. అచ్చ. యు, కాం. 501; 5: కొదరు, చెదరు; 6: చూ, ముమ్మరించు.

వెల్లివొడుచు. దే. అ. క్రి: చూ, వెల్లిగొను.

వెల్లుల్లి. ద్వ. వి. (వెల్ల + ఉల్లి) తెల్లఉల్లి*: చూ, సుకందము. 1.

వెల్లువ. దే. వి: అంపాచౌరము, ఓడిక, జేక్కర, నిట్ట, నీళ్లపాఱుడు, పఱల- పఱలి-పఱద- పఱవ, పాఱుడు, పరద-పఱద, పఱ్ఱు, వెల్లి, వెల్లిక, వేగము. (సం).— అంబుసరణము, అంభాళ్చారము, అట్టము, ఊర్మి, ఓఘము, పూరము, ప్రవాహము, ప్రవృత్తి, వనము, విస్రుతి. (అవ్య).-అరము. తద్వి.—౧ అధిక ప్రవాహమునకు.- పెనువెల్లి, ముంపు, ముఱుగుడు, వరద, వెల్లి - వెల్లువ. (సం). రయము, ప్రవాహము; ౨. అల్పప్రవాహమునకు.— జాలు-జాలువు; 2. అధికప్రవాహము: చూ, వెల్లువ. 1-౧; 3: చూ, సేన.1. యు. 3, ఆ. 36; 4. ఇటికగోడల యింటిచూరు: చూ, సదనము. 1. [2. మడుఁగుకట్టు.

వెల్లువగట్టు. దే. అ. క్రి. 1: చూ, వెల్లిగొను 1;

వెల్లెలుక. ద్వ. వి: చూ, రూ- వెల్లయెలుక.

వెల్వడము. దే. వి: చూ, రూ- వెలువడము. గసి. 1, ఆ. 48. [భార. ఆది. 6, ఆ. 174.

వెల్వడు. ద్వ. అ. క్రి: చూ, రూ- వెలువడు.

వెల్వరించు. ద్వ. ప్రే: చూ, రూ- వెలువరించు.

వెల్వెలఁబాఱు. ద్వ. అ. క్రి: చూ, రూ- వెలవెలఁబాఱు.

వెల్వెలుకఁబాఱు. ద్వ. అ. క్రి. మిక్కిలి వెలుకఁబాఱు: రూ- వెలువెలుకఁబాఱు: చూ, వెలవెలఁబాఱు.

వెల్వెల్ల. వై. విశ. (వెల్ల + వెల్ల) మిక్కిలి వైవర్ణ్యము: చూ, వైవర్ణ్యము.

వెస. వై. వి. 1.=వాజ. వేగము: చూ, స్యదము; ద్రి. క్రి. విశ. 2. శీఘ్రముగ: చూ, స్యదము. [శోకము; 2: చూ, విపత్తు.

వెసనము. వై. వి.=వ్యసన. 1. జిజ్ఞాస: చూ,

వెసల. దే. వి. వంటకుండ. విజ. 2, ఆ. 150: చూ, హరివాణము (భాండము. 3-3);

వెళకు. వై. వి.=విలాస. రూ- వెళుకు: చూ, విలాసము. 2.

వెళుకు. వై. వి.=— వై.—

వెళ్లగొట్టు. వా. స. క్రి. ఉచ్చాటనముచేయు. సాంబ. మా. 27: పీచు, వెడలించు, వెలలఁబన్ను, వెలారించు-వెలారుచు-వెలార్చు.

వెళ్లు. దే. అ. క్రి. రూ- వెడలు. 1. ధావనమొనర్చు: ఉఱుకు, ఊడనిఁబాడు, ఊడు, ఓడిగిల్లు, ఓడు, కదలు, డుయ్యు-దూయు- దూయు, పరుగిడు, పరుగుగొను, పరుగువాఱు, పరుగుపెట్టు, పరుగెత్తు, పరువిడు, పరువుగొను, పరువువాఱు, పరువెట్టు, పరువెత్తు, పారు, పాఱాడు, పేరెమువాఱు, సురుఁగు. (సం):-ఉపధావించు, ప్రధావించు. (మి) ధావనమొనర్చు. తద్వి.- గునుకు.

("చూ, మరుగు. 2."); 2. విగ్గమించే: పోవు: చూ, సాగు. 2; 3. గమనించే: చూ, సాగు. 2.

## వే

వే. దే. స. 1 రూ-వేయి: చూ, సహస్రము; విశే. 2. అనేకము. "వేమాలులు." : చూ, పేరాళము; వై. క్రి. విశే. 3: చూ, స్వదము.

వేంకటాచలము. సం. వి. అ. పుం. 1. తిరుమల: చూ, ఋషభము. 3; అం. 2: చూ, క్షేత్రములు. (అనుబంధములో చూ, 1332 పొరట.)

వేంకటేశ్వరస్వామి. సం. వి. న్. పుం. తిమ్మప్పఁడు: చూ, వేలుపు.

వేంచేయు. వా. అ. క్రి. 1: చూ, వచ్చే. 2; 2. గమనించే, పోవు. భాగ. 4, స్కం. 211: చూ, వెళ్లు. 3; 3: చూ, కూర్చుండు; 4. నివసించే: చూ, వసించే.

వేండ్రము. దే. వి. తాపము. భాగ. 7, స్కం. 315: చూ, సంతాపము.

వేంబరించే. వై. వి.=వ్యాకున: చూ, వ్యాపించే.

వేఁకటి. దే. వి. రూ-వెక్కటి: చూ, భ్రూణము.

వేఁకరము. దే. వి. ఉపద్రవము: చూ, విపత్తు.

వేఁకరి. దే. వి. (వేఁకము + అరి) కిరాతభేదము: చూ, వ్యాధుఁడు. 1.

వేఁకి. దే. వి. జ్వరము. ఉ, హరి. 6, అ. 77: [చూ, రోగము. 1.

వేఁగి. వై. వి. 1: చూ, వేగుజాము; దే. 2: చూ, సర్జకము. 2*; అం. 3: చూ, సీమ(1)(దేశములు.)

వేఁగిస. దే. వి: చూ, సర్జకము. 2.*

వేఁగు. దే. అ. క్రి: చూ, సంతాపించే. విజ. 3, ఆ. 25.

వేఁచే. దే. ప్రే. వేఁగఁజేయు: వేఁగించే, గోలించే, ప్రేలుచే. (సం).—భర్జించే.

వేఁచేట. వా. వి: (సం).— భర్జనము, భృష్టి.

వేఁట. దే. వి. 1. మేఁకపోతు: చూ, మేషము. 1; 2. పొట్టేలు: చూ, మేషము. 1; 3: వెంట, షికారు. (సం).-ఆఖేటము, ఆచ్ఛోదనము-ఆచ్ఛోదనము, ఖేటము, గోకర్ణము, మృగయ, మృగవ్యము. (ఇది ద్వివిధము.- మృగములవేఁట, పక్షులవేఁట. అందు మృగములవేఁట:-ఏదువేఁట, గంటవేఁట, తెరవేఁట అని త్రివిధము. పక్షులవేఁట:- పాది- పాది వేఁట-పారివేఁట, విడివేఁట అని ద్వివిధము) (ఏదువేఁట ఆఖేలనము. విడివేఁట దేగవేఁట); అం. 4: చూ, కామజంబులు; 5. (వేఁటాడుట) : చూ, వ్యసనములు.

వేఁటకాఁడు. దే. వి. 1: బోయ, వలకాఁడు; వేఁటగిరి, వేఁటరి, షికారీ. (సం).—ఆఖేటకుఁడు, ఘట్టికుఁడు, జాలికుఁడు, జీవాంతకుఁడు, మృగయుఁడు, వాగురికుఁడు, శాకునికుఁడు. తద్వి.—తెరవేఁటకాఁడు; విశే. 2: చూ, సంహారకుఁడు. అచ్చ. అ, కాం. 42.

వేఁటకుక్క. ద్వ. వి. 1. విశ్వకద్రువు: చూ, శునకము; 2: చూ, సివఁగి. 2.

వేఁటగిరి. దే. వి: చూ, వేఁటకాఁడు.

వేఁటతెర. ద్వ. వి; తట్టి, తెర.

వేఁటపల్లియ. ద్వ.వి. బోయపల్లె: చూ, దేశములు.

వేఁటపల్లె. ద్వ. వి: —వై.— కాశీ. 4, ఆ. 60.

వేఁటపిట్ట. ద్వ. వి. దీమపుపిట్ట: జెలగండె, దీమము-దీము.

వేఁటరి. దే. వి: చూ, వేఁటగిరి.

వేఁటలాడు. దే. స. క్రి. 1. అడవియందు మృగములను పక్షులనువధించే: చూ, సంహరించే; 2. వధించే. భార. ఉద్యో. 4, ఆ. 144: చూ, సంహరించే.

వేఁటాడు. దే. స. క్రి. —వై.—

వేఁడఁబడినవాఁడు. వా. విశే: (సం).—అభ్యర్థితుఁడు, ప్రార్థితుఁడు.

వేఁడి. దే. వి. 1. తాపము. లక్ష్మీ. 2, ఆ. 118: చూ, సంతాపము; 2. వేఁడిమ. వై. 1.

ఆ. 70: చూ, సంజ్వరము. 2; 3. మేలుకు. భార. అర. 4, ఆ. 245: చూ, స్వదము; 4. పరితాపము. మార్క. 7, ఆ. 84: చూ, వాఁడిమి; 5. పరితాపము:చూ,వెలుతురు.1; విశే. 6. ఉష్ణము. సా. 3, ఆ. 79: చూ, సంజ్వరము.2;7.ఎక్కుడనువాఁడు. భో.1, ఆ. 74: ఏఁడి–ఏఁడీ–(బ) ఏరి–ఏరీ. (దీనికి నీరుశబ్దము పరమగునపుడు డివర్ణలోపము చేసి పట్టెడు. మార్క. 3, ఆ. 254.)

వేఁడికంటి. దే. వి. (వేఁడి + కన్ను)ఉగ్రుఁడు. య. 1, ఆ. 16:చూ, శివుఁడు.

వేఁడికొను. దే. స. క్రి: రూ–వేఁడుకొను, వేఁడు, అడిగికొను–అడుగుకొను, అడుగు–అడ్గు, కొసరు, బతిమాలు–బ్రతిమాలు–బతిమాలుకొను, సాఁగఁదీయు. (సం).—అభ్యర్థించు, అర్థించు, ప్రార్థించు, యాచించు. తద్వి.–(చూ,వేఁడు.4.)("చూ,స్తుతించు.").

వేఁడికోలు. దే. వి. రూ–వేఁడుకోలు: చూ, యాచన.

వేఁడిమి. దే. వి. వేఁడి–వేండ్రము. 1. కాఁక, తాపము. భార. ఉద్యో. 3, ఆ. 197: చూ, సంతాపము; 2. వెచ్చన:చూ,సంజ్వరము.2. తద్వి.–(విశే). వేడిమిగలది యనుటకు.–(చూ, సంజ్వరము. 2 ); 3. పరితాపము: చూ, వాఁడిమి.

వేఁడిమిలేనివాఁడు. దే.విశే: (సం).–అనుష్ణుఁడు.

వేఁడివెలుఁగు. దే. వి: చూ, సూర్యుఁడు. భో. 4, ఆ. 351.

వేఁడివేలుపు. దే. వి. రూ–వేడివేల్పు. 1. –పై.– రామా. 7, ఆ. 180; 2: చూ, వహ్ని. 1. వసు. 4, ఆ. 12.

వేఁడివేల్పు. దే. వి. —పై.—

వేఁడు. దే. స. 1. ఏభూజ్యుఁడు: రూ–ఎతఁడు–ఏతఁడు, ఎవఁడు–ఎవ్వఁడు– ఎవ్వాఁడు–ఏవాఁడు–ఏఁడు. (రామా.7, ఆ. 182); తద్వి.—ఏ పురుషుఁడు: రూ–ఎతఁడు–ఏతఁడు–ఎవఁడు– ఎవ్వఁడు– ఎవ్వాఁడు– ఏవాఁడు–ఏఁడు; బ.ఎవ్వఁ డు ను: రూ– ఎ తఁడు–ఏతఁడు–ఎవఁడు–ఎవ్వఁడు–ఎవ్వాఁడు–ఏవాఁడు–ఏఁడు, ఎల్లవాఁడు; స. క్రి. 2.ప్రార్థించు:చూ, వేఁడికొను; 3: చూ, వాంఛించు. భార. విరా. 4, ఆ. 200; 4: అడిగికొను, అడుగుకొను, అడుగు–అడ్గు, తిరిపమెత్తికొను. (సం):—భిక్షించు, యాచించు. (చూ, వేఁడికొను.)

వేఁడుకొను. గే. స. క్రి: చూ, రూ–వేఁడికొను.

వేఁడుకోలు. దే. వి: చూ, రూ–వేఁడికోలు.

వేఁడువాఁడు. దే. విశే. 1: చూ, యాచకుఁడు; 2: (సం).—ప్రార్థకుఁడు.

వేఁత. దే. వి: చూ, రూ–వ్రేఁత.

వేఁదులు. దే. వి. 1. ఉన్మాదము. లక్ష్మి. 5, ఆ. 12: చూ, వెఱ్ఱి; విశే. 2. మూఢుఁడు: చూ, స్తబ్ధుఁడు; 3: చూ, వెఱ్ఱివాఁడు.

వేఁపి. దే. వి. రూ–ఏపి. కుక్క. (బేపి అని కొందఱు): చూ,శునకము.(ఇది వేఁగుధాతుకృదంతము.)

వేఁపు. దే. వి. రూ–వేఁపుడు–వ్రేఁపు–వ్రేఁపుడు. (సం).—భర్జనము, భృష్టి.

వేఁపుడు. దే. వి. 1.—పై.—; 2. వేఁచెడు చేట్టి: చూ, పాత్రము. 6_రం; విశే. 3. వేఁచినది.

వేఁపుడుచేట్టి. దే. వి: చూ, వేఁపుడు. 2.

వేఁపుడుపిండి. దే. వి. జ్యోతిర్గంధ, వల్లరి: చూ, సాదము (1).

వేఁబోక. దే. వి: చూ, రూ–వేగుఁబోక.

వేకువ. దే. వి: చూ, వేగుజాము.

వేకువతానము. ద్వ. వి. ప్రాతస్స్నానము, అవగాహము: చూ, స్నానము.

**వేగ.** దే. వి. 1. వడి: చూ, స్యదము; 2. త్వర. భార. ఉద్యో. 3, ఆ. 25: చూ, సంభ్రమము; క్రి. విణ. 3. త్వరితము: చూ, స్యదము; ద్రి. 4. ఝుడితిత్వర్థకము: చూ, స్యదము.

**వేగంటి.** దే. ద్రి. (వే + కన్ను) ఇంద్రుఁడు. రామా. 6, ఆ. 104: చూ, సహస్రాక్షుఁడు.

**వేగంటికచ్చేరి.** దే. వి: చూ, స్వర్గము. సాంబ. దే.18.

**వేగంటికొమరుఁడు.** ద్వ. వి. అర్జునుఁడు. సాంబ. దే.16: చూ, సుధదేశుఁడు. [డు.1.

**వేగంటిగొంగ.** దే.వి.రక్కసుఁడు: చూ, రాక్షసుఁ

**వేగంటియెక్కుడు.** దే.వి.ఐరావతము: చూ, హస్తి.

**వేగంటిరాతు గావించినదఃశి.** వా. వి: చూ, సముద్రము.

**వేగంటిసైదోఁడు.** దే. వి: చూ, విష్ణువు. 1. సాం బ.దే.4.

**వేగన్నులసామి.** ద్వ. వి: చూ, వేగంటి.

**వేగపడు.** మి. అ. క్రి. త్వరపడు: చూ, సంభ్రమించు.

**వేగపాటు.** మి. వి: చూ, సంభ్రమము.

**వేగమధ్యము.** అం: చూ, సౌవీరజభాషలు. (చూ, ఉపవిద్యలు. 419 పుట.)

**వేగము.** సం. వి. అ. పుం. 1. సత్తువ: చూ, శక్తి. 1; 2. ప్రవాహము: చూ, వెల్లువ; 3.=వేగ-వే-వేగిరము. వడి: చూ, స్యదము; 4. విషవృక్షఫలము; 5. మలమూత్రాది ప్రవృత్తి; విణ. 6. త్వరితము. హరి. ఉ. 1, ఆ. 75: చూ, స్యదము.

**వేగరంజి.** అం: చూ, టక్కజభాషలు.

**వేగరి.** దే. వి. రూ-వేగురి: చూ, వేగువాఁడు.

**వేగవతి.** సం. వి. ఈ. స్త్రీ. 1: అశ్వంతరి; అం. 2: చూ, వృత్తము. 1. ("బేసిపాదము లందు మూఁడుసగణములున్న ఒకగురువును, సరి పాదంబుల భ-భ-భ-గగములున్న— 7 యతి.")

**వేగి.** సం. వి. న్. పుం. 1: చూ, హయము; విణ. 2. వడిగలది: చూ, సత్వరము; వై. వి.(1)=వ్యాఘ్రి. పులి: చూ, శార్దూలము.

**వేగించు.** దే. అ. క్రి. జాగరము చేయు. పర. 3, ఆ. 219.

**వేగినాటిబ్రాహ్మణులు.** అం: చూ, ఆంధ్రులు. (వీరు ఋగ్వేదులు. ఆశ్వలాయన సూత్రము వారు.)

**వేగిరకత్తియ.** వై. విణ. త్వరగలది (ఆఁడుది) రూ-వేగిరకత్తె: చూ, స్త్రీ.

**వేగిరకత్తె.** వై. విణ.—పై.—విజ.3,ఆ.206.

**వేగిరకాఁడు.** ద్వ. విణ. (విజ. 3, ఆ. 206): అత్రిగాఁడు, తమకి, తుజోగు, వరవాది, వడికాఁడు. (సం).—అరుఁడు, చపలుఁడు, జవనుఁడు, జవ్వుఁడు, తరస్వి, ప్రజవి, వ్యగ్రుఁడు.

**వేగిరపడు.** వై. అ. క్రి: చూ, సంభ్రమించు.

**వేగిరపాటు.** వై. వి: చూ, సంభ్రమము. భార. విరా. 2, ఆ. 48-61. [విరా. 5, ఆ. 267.

**వేగిరపెట్టు.** ద్వ. స. క్రి. త్వరపఱచు. భార.

**వేగిరము.** వై. వి. 1.=వేగ. వేగము. శీఘ్రము. ఉ, హరి. 6, ఆ. 22: చూ, స్యదము; 2. త్వర. నై. 4, ఆ. 82: చూ, సంభ్రమము. [క్రి. విణ. 8. త్వరితము. పాండు. 4, ఆ. 153: చూ, స్యదము. [కళా. 3, ఆ. 115.

**వేగిరించు.** వై. అ. క్రి: చూ, సంభ్రమించు.

**వేగు.** దే. వి. 1: చూ, వేగుజోము; 2. రాజ్యసమాచారము. రామా. 7, ఆ. 49: కొట్టి, కోటి; 3: చూ, వేగువాఁడు; అ. క్రి. 4. ఉదయమగు: చూ, వేవు. తద్వి.— తెల్లగా తెల్లవాఱుటకు.- తెలతెలవాఱు- తెలతెల్ల

వాఱు; 5. శుభోదయమగు: గూ- వేగ్రు. హరి. పూ. 9, ఆ. 87.

వేగుఁజుక్క. ద్వ. వి. శుక్రుఁడు. రామా. 2, ఆ. 102: చూ, రాహువు. 2-౯

వేగుఁజుక్కవారము. ద్వ. వి. శుక్రవారము: చూ, వారములు. [139: చూ, వేగుజాము.

వేగుఁబోక. దే. వి. రూ-వేఁబోక. నై. 7, ఆ.

వేగుజాము. ద్వ. వి. (కళా. 4, ఆ. 112);రూ- వేవుజాము, చీఁకటి, తెల్లవాఱగ, తెల్లవాఱి, తెల్లవాఱుగడ, పొద్దు- ప్రొద్దు, పేగ్రు, పఱువాయి, వేకువ, వేఁగి, వేగు- వేవు, వేఁబోక-వేగుఁబోక, వేవిన. (సం).-అహ ర్ముఖము, ఉషఃకాలము, ఉషస్సు, ఉషము, ఔషసి, కల్యము-కాల్యము, తుషాత్యయము, గోపీతము, గోసంగము, గోసర్గము, గోసము, నిశాంతము,ప్రత్యుషము-ప్రత్యూషము,ప్రభా తము, వ్యుష్టము, సాయోత్సవము. (అవ్య).- ఉపాంసమ్. ("చూ, సూర్యోదయము.")

వేగురిక్క. ద్వ. వి: చూ, వేగుఁజుక్క.

వేగురు. దే. స. బ. వేయిమంది. రూ-వేవురు (వేయికి మహన్మహత్యర్థక బహువచనా దేశము.)

వేగురుఁజుక్క. ద్వ. వి. (వేగు + చుక్క): చూ,రూ-వేగుఁజుక్క. పా. 2, ఆ. 53.

వేగురులు. దే. వి. బ:చూ, వేగరి. (ఇట్లు వేగుల వారు-వేగులు-వేగువారు.)

వేగువాఁడు. దే. వి. చారుఁడు. రా. యు, కాం. 172: చూ, సందేశహరుఁడు.

వేచు. దే. అ. క్రి. 1. గర్వించు: చూ, హంక రించు; స. క్రి. 2: చూ, ప్రతీక్షించు.

వేచెంగలపాగ. దే. వి. సహస్రఫణుఁడు: చూ, సర్పము.

వేటు. దే. వి. రూ-వ్రేటు- వేఁత- వ్రేఁత. 1. వేయుట; 2. దెబ్బ: చూ, హతి.

వేట్క. దే. వి: చూ, సంతోషము.

వేడబము. వై. వి. 1. బొంకు: చూ, వితథము; 2. కుతూహలము: చూ, వ్యసనము. 8; 3.=విడంబనమ్. దగా: చూ, వంచన; 4.= విడంబనమ్: చూ, వేషము. కాశీ. 5, ఆ.75. 5.=విడంబనమ్. మాయ. ఉ, రా. 5, ఆ. 228: విడంబన-విడంబనము: చూ, మాయ ము. 1. తద్వి.—(సం) యక్షిణి.

వేడము. వై. వి.=వేలా. మండలాగ్రము: రూ- వేలము. [కళా. 6, ఆ. 222.

వేడించు. వై. స. క్రి =వేష్టన: చూ, వేష్టించు.

వేడు. దే. అ. క్రి: చూ, వాంఛించు.

వేడుక. దే. వి. రూ-వేడ్క. 1: చూ, సంతో షము; 2: చూ, వాంఛ. భో. 4, ఆ. 235; 3. కుతూహలము: చూ, వ్యసనము. 8; 4:రూ-వేడ్క. (సం):-వినోదము; 5.వినోద కార్యము:చూ,గొబ్బి. 2-3; విణ. 6. వినోద కరము. "అది విన విన వేడుక."

వేడుకకత్తియ. ద్వ. వి. రూ- వేడుకకత్తె- వేడ్కకత్తె. 1. జారిణి: చూ, స్వైరిణి; 2: చూ, వేశ్య. [3, ఆ. 31.)

వేడుకకత్తె. ద్వ. వి. -పై.-(వేశ్యను.- రాజ-

వేడుకకాఁడు. దే. వి. రూ-వేడ్కకాఁడు. 1.జారుఁడు. శశాం. 4, ఆ. 44; ఉ, రా. 4, ఆ. 204: చూ, విటుఁడు; వా. 2. ఆనందుఁ డు: చూ, హృష్టుఁడు;విణ. రూ-వేడ్కకాఁ డు. 3. కుతూహలపరుఁడు; 4. అపేక్ష కుఁడు; 5. క్రీడాసక్తుఁడు. కాశీ. 6, ఆ. 50; 6. వినోదకరుఁడు.

వేడుకచెలి. దే.వి:చూ,వేశ్య. పాండు. 2,ఆ.13.

వేడుకప్రోదము. ద్వ. వి. కరిఖలము: చూ, వ్యవ హారము. 4.

వేడుకపడు. ద్వ. అ. క్రి. రూ-వేడ్కపడు. 1.కుతూహలపడు; స. క్రి.2:చూ,వాంఛించు.

వేడుకసేయు. ద్వ. అ. క్రి. -పై.- రూ-వేడ్క సేయు. [పరివేష్టించఁజేయు.

వేడెపెట్టు. ద్వ. స. క్రి. (వేడెము + పెట్టు)

వేడెము. వై. వి.=వేష్టన. 1. రేచితము: చూ, హయము; 2. మండలగతి.

వేడ్క. దే. వి, విణ: చూ, రూ-వేడుక.

వేడ్కకత్తె. ద్వ. వి: చూ, రూ-వేడుకకత్తియ.

వేడ్కకాఁడు. దే. వి, విణ: చూ, రూ-వేడుకకాఁడు.

వేడ్కకోము. దే. వి: చూ, వేశ్య.

వేడ్కపడు. ద్వ. అ. క్రి, స. క్రి: చూ, రూ-వేడుకపడు.

వేడ్కసేయు. —పై.—

వేణి. సం. వి. ఇ. స్త్రీ. 1. అనేక ప్రవాహములయొక్క కూడిక: చూ, సంభేదము. 1; ఇ, ఈ. స్త్రీ. 2.=వేనలి. సర్పాకారముగ అల్లినజడ: రూ-ప్రవేణి, వేణిక. తద్వ.-(తె).—పింపిణీ: చూ, వేనలి; ఈ. స్త్రీ. 3. కాలువ: చూ, ప్రోదిని. 2 (నది.); 4. డావరడంగి*: చూ, విషనాశని.

వేణిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, వేణి. 2.

వేణివేధిని. సం. వి. ఈ. స్త్రీ. జెలగ: రక్తప, శుక్తి: చూ, బుడ్డపిడుఁదు.

వేణీసంహారము. అం. (ఈగ్రంథమును భట్టనారాయణుఁడువ్రాసెను): చూ, కావ్యనాటకములు.

వేణుకము. సం. వి. అ. న. రూ-వైణుకము. 1. ఏనుఁగును బొడిచెడి బరికోల: చూ, హేతి. 4 (బాణము. 1-౨౧-౪౮): 2. పసులను దోలెడుమునికోల: చూ, సిల్లు.

వేణుకాఖ్యము.అం:చూ,తిర్యక్కరణబంధములు.

వేణుగోత్రము. అం: చూ, గోత్రము. 13.

వేణుధ్మ్ముఁడు. సం. వి. అ. పుం. పిల్లంగ్రోవి యూఁదువాఁడు: చూ, వైణవికుఁడు.

వేణునాదానములు.అం:చూ, వ్యవహారపదములు.

వేణులావకుఁడు. సం. వి. అ. పుం: కటకారుఁడు, కులకుఁడు-కులికుఁడు-కులుఁడు, కులశ్రేష్ఠుఁడు-కులశ్రేష్ఠి, బురుడుఁడు. (తె).-ఏతుల, చేఁపలల్లువాఁడు, దబ్బవాఁడు, మేదరవాఁడు-మేదరి. [ములు.

వేణువిదారితము. అం: చూ, ఉత్తానకరణబంధ

వేణువు. సం. వి. ఉ. పుం.=వెదురు. 1: చూ, వెదురు; 2. పిల్లంగ్రోవి: చూ, వీణ. 1-౫౬; 3. ఒకరాజు: చూ, హంసుఁడు. 5 (రాజు); అం. 4: చూ, అవరోహివర్ణగతాలంకారములు; 5: చూ, ఆరోహివర్ణగతాలంకారములు; 6: చూ, సంచారివర్ణగతాలంకారములు; 7: చూ, ప్రణవనాదములు, 8: చూ, ముప్పదిరెండాయుధములు (బాణము. 1)

వేతనము.సం.వి.అ.న.జీతము:చూ, సంబళిక. 2.

వేతసన్యాయము. అం. ప్రబ్బలిచెట్టు ఏటియొడ్డుననుండి నీరువచ్చినపుడు వంగి నీరుపోయినపుడు మరలనిలఁబడునను రీతి.

వేతసము. సం. వి. అ. పుం. ప్రబ్బలి*: చూ, సహస్రవేధి. 2.

వేతస్వంతము. సం. విణ. (త్. ఈ.త్) మిక్కుటమైన ప్రబ్బలుగలది (దేశము.)

వేత్త. సం. విణ. (ఋ. ఈ. ఋ) తెలిసినవాఁడు: చూ, సమర్థుఁడు. [హస్తుఁడు.

వేత్రధరుఁడు. సం. వి. అ. పుం: చూ, వేత్ర

వేత్రము. సం. వి. అ. న. 1: ఛడి, యష్టి, వంశము, శబ్దవతి. (తె):—చివర-చివ్వ, చేతికఱ్ఱ, చేవక-చేవ్వ-జేవ్వ, జేఁక, పేపజేవ్వ, పేపబెత్తము, పేము-ప్రేము, బరికె, బెత్తము-బెత్తు, బ్రిద్ద, రువ్వ, లాతము-లాతాము, సజ్జనకోల. తద్వ.— ౧. రోఁగి వేత్రమునకు.-ఔశీరము, దండము, వేత్రము-(తె).—ఉండక్రోవి, లాతము-లాతాము;

౨: (తె).—గోణుకుకఱ్ఱ; 3: కఠము, దండము, లఘుడము. (తె).— దుడ్డు-దుడ్డు, దుడ్డుఁగఱ్ఱ, దుడ్డుఁగోల, లగుడము- లవుడి, లాఠీ, లోడి; ౪: (తె).— బడియ- బడె; ౫: కాష్ఠము, దారువు, విసారము. (తె).- కఱ్ఱ, కొయ్య; ౬:- (చూ, వెదురు.) ("చూ, సమిధ."); పుం. 2. బెత్తపుచెట్టు: ఉండకోరి, పేము-ప్రేము, బెత్తము-బెత్తు, బద్ద, సజ్జనకోల. (సం).— అర్కమచ్ఛంది, అర్పము. తద్వి.-(తె).-వేపపాద.

వేత్రవతి. సం. వి. ఈ. స్త్రీ. ఒకానొకనది: చూ, నది. 1563 పొరట.

వేత్రహస్తుఁడు. సం. వి. అ.పుం: వేత్రధరుఁడు, ప్రతిహారి-ప్రతీహారి- ప్రతిహారుఁడు-ప్రతీహారుఁడు. (తె).—కటిక, కట్టిక, కటికవాఁడు- కటికివాఁడు- చోపుదారుఁడు, నకీబు, పడిహారి-పణిహారి- పడిహారుఁడు- పణిహారుఁడు, (బ) బద్దలవారు, రిక్కలు.

వేదండము. సం.వి.అ.పుం.ఏనుఁగు: చూ, హస్తి.

వేదకబ్రాహ్మణులు. అం: చూ, ఆచార్యఅనుబ్రాహ్మణులు.

వేదకాలము. పా. ("వేదకాలముక్రీస్తు పూర్వము 1200 సంవత్సరములకు దాఁటదని మోక్షమూలరును, 1500 సంవత్సరములని మేగ్డోనలును, 2000 సం॥రములని విట్నీ పండితుఁడును, 2800 సం॥రములని బ్రిన్‌హోవరును, 4000 సం॥రముల పైమాటయని జాకోబీపండితుఁడును వక్కాణించెను. ప్రాచీనార్యవర్త దేశమునకు నాలుగు సరిహద్దులుగా నాలుగుసముద్రములును మున్నొకకాలమున నుండినట్లును యీసముద్రము లంతరింపకపూర్వము ఋగ్వేదము పుట్టెనని దాసుగారనిరి. దీనినిబట్టి లక్షయేండ్లనవచ్చేను. కావున వేదకాల నిర్ణయమున నిర్వివాదమైన సిద్ధాంతము లేదు.") [బ్రహ్మ. 1.

వేదగర్భుఁడు. సం. వి. అ. పుం. నలువ: చూ,

వేదన. సం. వి. అ. స్త్రీ. 1: యా-సంవేదము. (తె. వ).—పెమ్మ, నొవ్వి-నొప్పి-నోవి-నోవు. తద్వి.—౧: (తె).— పెమ్మపేట్లు; ౨: అమానస్యము- అమనస్యము. (తె).—బిడ్డకుట్టు; 3: కారణ, కారిక, యాతన, విపణి. (తె).—కాఁతియ, తినుకు, తీపు; 2. తెలివి: చూ, హృల్లేఖము. 2; అం. 3: చూ, బౌద్ధశాస్త్ర స్కంధములు.

వేదనాస్కంధము. అం: చూ, వేదన. 3.

వేదభాష్యములు. అం: ఋగ్భాష్యము (సాయణాచార్యకృతము.), సామవేద ఋగ్భాష్యము (భారతస్వామి కృతము.), కృష్ణయజుర్వేద భాష్యములు (భట్టభాస్కర మిశ్రుఁడు వ్రాసెను.), శుక్లయజుర్వేద భాష్యములు (మహీధరాచార్య విరచితము), ఉపనిషద్భాష్యములు శంకరులు, ఆనందతీర్థులు, జయతీర్థభిక్షువు, విశ్వేశ్వరతీర్థులు, నరసింహాయతి, కృష్ణాచార్యాదులును, కఠాది భాష్యములు కొన్నిఁటికి వ్యాసతీర్థ, వేదేశ భిక్షుక, శ్రీనివాసాచార్యాదులు టీకావివరణాగులును, ఛాందోగ్య మాండూక్యాదులు కొన్నింటికానందతీర్థుల భాష్యముగాక రాఘవేంద్రయతికృతయర్థ సంగ్రహములుఁగూడ గలవు. విద్యాధిరాజాది మునీంద్రులు ఛాందోగ్యాదులకుభాష్యములు వ్రాసిరి.ఇత్యాది.)

వేదము. సం. వి. అ. పుం. (దీనిచేత ధర్మాధర్మముల నెఱుఁగుదురు): ఆమ్నాయము, ఆసారము, ఋషి, ఛందస్సు, నిగమము, ప్రవచనము, బ్రహ్మ-బ్రహ్మము, శాఖ, శివము, శ్రుతి. (తె).- ఉడివోనిపలుకులు, వేదువు, తొలిచేదువులు- తొలువేదువులు- తొల్పదువులు, తొలుఁబలుకులు, తొలుమి

మకులు, పెనుమినుకులు, పాఁగబ్బములు, పాఁగెనుపులు, పాఁతఁబలుకులు, పాఁపలుకులు- పాఁబల్కులు, పాతమినుకులు- పాతమిన్కులు, మినుకులు- మిన్కులు, మొదటిపలుకులు; తద్వి.- ౧: చూ, వాఙ్మయము; ౨: చూ, బ్రాహ్మణములు; ౩: చూ, తైత్తిరీయ బ్రాహ్మణము, తైత్తిరీయ సంహిత; ౪: చూ, ఉపనిషత్తులు 7-9-11-13; 8-10-12-14; ౫: చూ, ఋగ్వేదము; ౬: చూ, యజుర్వేదము; ౭. (మంత్రము): చూ, అథర్వణవేదము; ౮. (ఉద్గీథము, గాంధర్వి): చూ, సామవేదము; ౯: చూ, మహావిద్యలు; ౧౦. వ్యాసప్రోక్తమైన యైదవవేదము: భారతము; ౧౧. వేదోపాంగములు.- మీమాంస, న్యాయశాస్త్రము, పురాణము, ధర్మశాస్త్రము (స్మృతి): (చూ, ఉపవిద్యలు 15-16-17-18); ౧౨:- చూ, వేదాంగములు; ౧౩: చూ, ఉపనిషత్తులు; ౧౪. వేదస్వరములు:- ఉదాత్తము, అనుదాత్తము, స్వరితము: (చూ, స్వరము. 2); ౧౫. అష్టకములకు ప్రశ్నలును ప్రశ్నకు అనువాకములును అనువాకములలోనుండి కండికలు లేక పంచాశత్తులుగాను విభజింపఁబడినవి. (౧): అష్టకము. (తె). అట్టము- అట్ఠము; (౨): ప్రశ్న-ప్రశ్నము. (తె).- పన్నము; (౩): అధ్యాయము, అనువాకము. (తె).—అఙ్గము; (౪): పంచాశత్తు లేక కండిక. (తె) పనస (ఏఁబదిపదముల సమూహము); ౧౬. కొన్ని యనువాకములు గల వేదభాగమునకు.— ప్రపాఠకము; ౧౭: అగ్నిహోత్రుని ఆరాధించు వేదభాగమునకు:—అగ్నిముఖము; ౧౮: చూ, అంతర్యామి బ్రాహ్మణము; ౧౯. ద్రవిడవేదము లోనిభాగమునకు:—పాశురము; ౨౦. ప్రకరణములసమూహమునకు:—ఆహ్నికము; ౨౧. యజుర్వేదమునందలి పరాయితము లో మూఁడవ అష్టకమునందు ఒకపన్నమునకు.— అష్టకము, ఋక్..ఋక్కు. (తె).—అఙ్గము, అట్టము—అట్ఠము; ౨౨. వేదభాగమునకు:_తంత్రము, శాఖ: ౨౩:ఆసౌత్రామణి; ౨౪. వేదవాక్యమునకు.—(తె). మిడియు; ౨౫. వేదపాఠమునకు.—బ్రహ్మయజ్ఞము; ౨౬. సామవేదప్రకరణమునకు._ఉద్గీథము; ౨౭. సామవేదభాగమునకు.— ఉద్గీథము; ౨౮. బ్రహ్మయొక్క మొదటిజ్ఞాత రూపమైనవేదమునకు.—కోపజ్ఞము; ౨౯. సామవేదవేత్తకు - గిష్ణుఁడు (పు); ౩౦ వేదాంతమునకు.—ఉపనిషత్తు, ధర్మము, నైగమము, వేదాంతము; ౩౧: చూ, కల్పము. 15; ౩౨: చూ, కల్పసూత్రములు; ౩౩: చూ, ఓమ్; ౩౪: చూ, గాయత్రి; ౩౫: చూ, మంత్రము; ౩౬. వేదమునందు కొంతిభాగమునకు సంహిత. ఇత్యాది; జా. 2. ప్రమాణము. "వారివచోగుంభము వేదమే కవులవాంఛపందరంబే." (శ్రీనివాసవిలాసము.)

వేదముఖ్య. సం. వి. ఆ. స్త్రీ. శివ్వాజిపిల్లి: చూ, మార్జాలము. 1-3 (పునుఁగుఁబిల్లి అని కొందఱు.) [చూ, షడ్గ్రంథ.

వేదముఖ్యము. సం. వి. అ. పుం. కచోరము*:

వేదవతి. అం: చూ, మాళవ పంజమిజభాషలు.

వేదశాఖలు. పా. ఋగ్వేదమునకు 21 శా, సామ 1000 శా, యజు 101 శా (కొందఱిమతము 109), అథర్వ 9 శా (కొందఱిమతమున 15 శా. గలవు.) (వీనికన్నిటికి నొక్కొక్క యుపనిషత్తు కలదని చెప్పుచే ముక్తికోపనిషత్తు 108 ఉపనిషత్తులను చూపినది. ఇవి సజీవములు.): చూ, ఉపనిషత్తులు.

వేదశాస్త్రాభ్యాసము. అం: చూ, వియమములు.

వేదస్వరములు. అం: చూ., వేదము. 1-౧౪.

వేదాంగములు. అం: చూ., ఉపవిద్యలు. (1. శిక్ష.- వర్ణస్వరస్థాన ప్రయత్నాదులను శిక్షించునది; 2. వ్యాకరణము.— ప్రకృతిప్రత్యయ పదస్వరూప తదర్థాదులు వివరించునది; 3. ఛందస్సు.- మంత్రముల వృత్తలక్షణములను నిరూపించునది; 4. నిరుక్తము - శబ్దముల యర్థములను నిరపేక్షముగా నిర్వర్తించునది; 5. జ్యోతిషము.— యాగాదుల యాచరణమునకును, తదర్థసిద్ధికిని దగిన గ్రహనక్షత్రాదుల యుదయాస్తమయాదులను దెలుపునది; 6. కల్పము.— యాగప్రయోగమును సమర్థించునది.) [1-30.

వేదాంతము. సం. వి. అ. పుం: చూ, వేదము.

వేదాంతి. సం. వి. న్. పుం. 1. వేదాంతము తెలిసినవాఁడు: గిష్ణుఁడు(వు), బ్రహ్మవాది. తద్వి.—౧: చూ, వేదము. 1-౨౯; ౨. వేదము తెలిసినవానికి.- త్రైవిద్యుఁడు; 2. బ్రహ్మచారి: చూ, వటువు. [ఉపదేశకులు.

వేదాధ్యయనము చేయించినవాఁడు. అం: చూ,

వేది. సం. వి. ఇ, ఈ. స్త్రీ. 1. యజ్ఞాదులకై చేదరముగా నేర్పఱచినతిన్నె: చూ, వేదిక; 2. తిన్నె: చూ, వేదిక; 3. ముద్దుటుంగరము: చూ, హావణిక. 2 (భూషణము.2-౧౨-(౨); ఇ. న్. పుం. 4. విద్వాంసుఁడు: చూ, సుధి; న్. 5. నలువ: చూ, బ్రహ్మ. 1; విణ. 6. తెలిసినవాఁడు: చూ, సమర్థుఁడు.

వేదిక. సం. వి. ఆ. స్త్రీ: అంకపాలి-అంకపాలిక, జాంగలము, వితర్ది, వేది, వేదిక. (తె).- అరఁగు-అరుఁగు-అఱుఁగు, జగతి, జగిలె-జగ్గిలె-జవిలె, తిన్నియ-తిన్నె-తీనియ-తీనె. తద్వి.—౧:- చూ, వేది. 1; ౨. రత్నఖచితవేదిక.— ఏ; 3: హస్తినఖము; ౪: (తె).—పుట్టకోట; ౫. లోపలితిన్నకు.-వరండము; ౬. యజ్ఞమున వేదికమధ్యమునకు.—వరండము.

వేదిమధ్యము. అం: చూ, యతిప్రాణము.

వేదీశుఁడు. సం. వి. అ. పుం: చూ, వేది. 5.

వేదు. దే. వి. 1. గంధము: చూ, వాసన; 2. వికటగంధము: చూ, వాసన; 3: చూ, వైరస్యము; బ. 4. వెగటుమాటలు.

వేదోదయుఁడు. సం. వి. అ. పుం: చూ, సూర్యుఁడు.

వేద్యము. సం. విణ. తెలియఁదగినది: జ్ఞేయము, జ్ఞాతవ్యము.

వేధ. సం. వి. స్. పుం. 1. నలువ: చూ, బ్రహ్మ. 1; 2. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1: 3. విద్వాంసుఁడు: చూ, సుధి. [సిరము.

వేధకము. సం. వి. అ. పుం. కర్పూరము: చూ,

వేధము. సం. వి. అ. పుం. తొలిపుచ్చుట.

వేధముఖ్యకము. సం. వి. అ. పుం. రూ- వేదముఖ్యకము: చూ, పస్త్రింధ*.

వేధించు. సం. స. క్రి. 1: తూఁటాడు; 2. బాధించు: చూ, హింసించు. 2.

వేధితము. సం. విణ. 1. తొలిపుచ్చఁబడినది; 2. బాధింపఁబడినది: చూ, హింసితము.

వేధ్యము. సం. వి. అ. న. 1. గురి: చూ, సూటి. 1 (లక్ష్యము. 1.); విణ. 2. తొలిపుచ్చఁదగినది.

వేనలి. వై. వి. కేశము: చూ, వెండ్రుక. 1; తద్వి.—౧.౽వేణి: కొప్పు, కొప్పెర, తుఱుము, జెద. (సం).—కబరి-కవరి, కరవి, కూటకము, కేశవేశము, కేశగర్భకము, ధమ్మల్లము-ధమ్మిల్లము, మౌళి; ౨: తుఱుము. (సం).—కుసుమగర్భకము, కేశబంధము, కురుంభము; 3: గంటు, దుయ్యమూడి-దూమూడి- దూయుముడి, ముడి. (సం).—కేశకలాపము, గ్రంథి; ౪: కీలుగంటు-కీల్గంటు (కీలుజెడ-కీల్జడ, కీలుముడి—

కిల్మిడి); ౫: అల్లికజడ, జిగ, ఱిరి, వేవలి. (సం). కపర్ద్వ, కుథము, కోటీరము, జట, త్రివేణి, వేణి, వేణిక; ౬: పింపిణీ. (చూ, వెండ్రుక.) [సంఖ్య. 1.

వేనవేలు. దే, విశే. బ. పెక్కువేలు: చూ,

వేను. దే. వి. చాటుమాట: చూ, శబ్దము. 2.

వేపథువు. సం. వి. ఉ. పుం. 1. (చూ, లోలము. 1-౧): కంపము. (తె) వడుకు, వడంకు; 2. స్వరకంపము. [ము. 1 (లోలము. 1.)

వేపనము. సం. వి. అ. న. కంపనము: చూ, స్ఫార

వేపితము. సం. విశే. కంపితము: చూ, స్ఫారము. 1 (వలితము.) [సరి. 2 (మగ్గము.)

వేమము. సం. వి. న్. పుం. నేఁతపలక: చూ,

వేమరు. దే. త్రి. క్రి. విశే. మాటిమాటికి. రూ- వేమారు-వేమఱు- వేమాఱు: చూ, శశ్వత్తు. 1.

వేమఱు. దే. త్రి. క్రి. విశే.—పై.—

వేమారు. దే. త్రి. క్రి. విశే.—పై.—

వేమాఱు. దే. త్రి. క్రి. విశే.—పై.—

వేము. దే. వి: వేఁప*. (సం).—అరిష్టము, అర్కపాదపము, అపటము, కషాయి, కాకేష్టము, కైటర్యము, ఛర్దనము, చీర్ణపర్ణము, నింబము, పారిభద్రము, పిచుమందము-పిచుమర్దము, మాలకము, సర్వతోభద్రము, సాలము, హింగునిర్యాసము. తద్వి.—౧: పెద్దవేము. (సం).—కాకాండము, కాకాంధము, కార్ముకము, కేశముష్టి, కైటర్యము, మహారిష్టము, హిమద్రుమము; ౨: తురకవేము*. ("చూ, హింగునిర్యాసము.")

వేయంచులవాలు. ద్వ. వి. శతారము, విష్ణుచక్రము: చూ, బాణము. 1-౭౨-౭౫. (ఇది వజ్రాయుధము.)

వేయి. దే. స: చూ, రూ-వే. 1.

వేయిచేతులరొకిమీఁడు. ద్వ. వి. కార్తవీర్యార్జునుఁడు: చూ, సహస్రబాహువు.

వేయిమేంగలపాగగలదిట్ట. ద్వ. వి: చూ, శివుఁడు.

వేయిచేతులదిట్ట. ద్వ. వి. సహస్రకరుఁడు: చూ, సూర్యుఁడు.

వేయు. దే. స. క్రి. రూ-వ్రేయు: చూ, వైచు. 1-2-3; 4. దిగవిడచు: చూ, విసర్జించు; 5. పెట్టు: చూ, స్థాపించు; 6. (దెబ్బ) కొట్టు: చూ, రూ-వ్రేయు. 1; 7. వణకు: చూ, రూ-వ్రేయు. 2; 8: పొడుచుకొను: చూ, రూ-వ్రేయు. 3.

వేరమి. వై. వి.=వైరమ్. (రూ-వేరము): చూ, వైరము. భార. ఉద్యో. 3, ఆ. 74.

వేరము. వై. వి. 1.—పై.—; 2. వేగము: చూ, స్యదము.

వేరు. దే. వి. 1. చెట్టుయొక్కమూలము: గడ్డ-గెడ్డ, దుంప, మోను. (సం).—అంఘ్రి, చరణము, నేత్రము, పదము-పాదము, బుధ్నము-బ్రధ్నము, మూలము, శిఫము. తద్వి.—౧. ద్విబీజదళవృక్షములవేరు.-కుంకటివేరు, కూఁకటివేరు (తల్లి వేరు); ౨. ఏకబీజదళ వృక్షముల వేళ్లు.—(గుబురువేళ్లు,) జల్లివేళ్లు, నారవేళ్లు; 3. దుంపగడ్డకు.—కొమ్ము; ౪: అల్లమువకు.-(చూ, శృంగబేరము); ౫: శలాటువు; ౬: (చూ, సన్నరాష్ట్రము); ౭: (చూ, వృక్షము); స. ఏ. 2. అన్యము. భార. ఉద్యో. 2, ఆ. 116: చూ, వేఱు. 3.

వేరుపడు. దే. అ. క్రి: చూ, రూ-వేఱుపడు.

వేరుపనస. ద్వ. వి. వేరునందు పండు పండెడు పనస*: (సం).—అంఘ్రిపనస, బహిర్గంధి, కణము. తద్వి.—౧: పనస. (సం) —కంటకఫలము-కంటకిఫలము-కంటఫలము-కంటాఫలము-కంటకాలము, చంపకోల్వము, పనస, మురజఫలము; ౨: కొమ్మపనస. (సం).—కాష్ఠ .3: (చూ, పంపరపనస); ౪:

(చూ, పుల్లపంపరపనస); 3. పూయక కాచెడు పనసచెట్టునకు.—(సం).—వనస్పతి.

వేరుపరుపు. దే. వి. కడుగు: చూ, శోధనము.

వేరువిత్తు. దే. విశే. 1. నాళకము:చూ, సంస్థ.3; 2: చెఱుచేవాఁడు, తుట్టు, విసపాలవిత్తు. (సం).—నాళకుఁడు.

వేర్పడు. ద్వ. అ.క్రి: చూ, రూ—వేరుపడు.

వేర్పాటు. ద్వ. వి. 1:చూ,రూ—వేఱుపాటు. 1; 2: చూ, వైరము.

వేఱడము. దే. వి: చూ, వేఱుపాటు. 1.

వేఱయినవాఁడు. దే. విశే: రూ—వేఱైనవాఁడు, అంది పొందనివాఁడు, ఉన్నవాఁడు, ఎడకడవాఁడు, ఎడవాఁడు, ఎదురు, ఒండొకఁడు, ఒకరుఁడు—ఒకరువుఁడు, ఒకొఁడు—ఒకొరుఁడు—ఒకొరువుఁడు, ఒకఁడు-ఒక్కఁడు, ఒక్కరుఁడు—ఒక్కరువుఁడు, ఒక్కొఁడు—ఒక్కొరుఁడు—ఒక్కొరువుఁడు, ఒడ్డు, కడవాఁడు, తేగకాఁడు, పరాయివాఁడు, మఱియొకఁడు,రిత్తకాఁడు, వింతవాఁడు. (సం. వ).— అన్యతరుఁడు, అన్యుఁడు, ఇతరుఁడు, పరుఁడు.

వేఱిడి. దే. విశే. 1. వెఱ్ఱివాఁడు: చూ, వెఱ్ఱి 3; 2: వెఱ్ఱిది: చూ, వీఱిఁడి. 3; 3. అవివేకి. భార. ఉద్యో. 3, ఆ. 107:చూ, స్తబ్ధుఁడు.

వేఱిఁడించు. దే. స. క్రి. అవివేకమొందఁజేయు.

వేఱిమి. దే. వి: చూ, వేఱుపాటు. 1.

వేఱు. దే. వి 1: చూ, వేఱుపాటు 1; 2. (భేదము) చతురుపాయములలో నొకటి: చూ, ఉపాయములు; స. ఏ. 3. (భార. విరా. 1, ఆ. 78.) :రూ—వేరు, అన్యము, ఎడకడ, ఎరవు, ఒండు, ఒండువలను, ఒకటి, కడమ, తక్కు, పరాయి, పఱ, పెర—పెఱ, మఱియొకటి, మాఱు, లాఁతి, వింత.

వేఱుపడు. ద్వ. అ. క్రి: రూ—వేరుపడు—వేర్పడు—ఏరుపడు-ఏర్పడు, ఎడఁబాయు—పెడఁబాయు, ఎడగు, కత్తిరిల్లు, కడయు, కెడించు, గాతికలఁగు, గివురు, చెంగు, తెగుపడు, తొట్రిలు—తొట్రిల్లు, పాయు, పురివిచ్చు, పేటాడు, మార్పడు—మాఱుపడు, విజ్జోడుపడు, విరిపోటుసేయు, వీడు, వీడుపడు-వీడుపడు.. వీడ్వడు, సంచరలాడు, వేఱుపోవు. (సం).—భేదిల్లు. తద్వి.—అతలకుతలపడు, ఉత్తలపడు, ఎదురెక్కు, తఱఁబడు, తారుమారగు—తాఱుమాఱుపడు, పల్లటిలు-పల్లటిల్లు. (మి).— వ్యత్యస్తమగు. ("చూ, స్ఫోటించు.")

వేఱుపఱచు. వా. స. క్రి: చూ, విభజించు.

వేఱుపాటు. ద్వ. వి. రూ—వేర్పాటు. 1. భేదము: చూ, వ్యత్యయము. తద్వి.—పృథగ్భావమునకు.— (సం).— పార్థక్యము; 2: చూ, వైరము. [(ప్రే). వేఱుపుచ్చు.)

వేఱుపోవు. దే. అ. క్రి: చూ, వేఱుపడు.

వేఱుబంధము. ద్వ. వి. వేఱుపాటు: చూ, వ్యత్యయము.

వేఱువేఱగు. వా. అ. క్రి:(సం):—ప్రత్యేకించు.

వేఱువేఱు. వా. వి: విడిముట్టు. (సం).— ప్రత్యేకము.

వేఱుసేయు. దే. స. క్రి. విభాగముచేయు.

వేఱైనవాఁడు. దే.వి:చూ,రూ—వేఱయినవాఁడు.

వేల. సం. వి. ఆ. స్త్రీ. 1. చెలియలికట్ట: చూ, రోధస్సు; 2. పొలిమేర: చూ, సీమ. 1; 3. ఉప్పెన: చూ, సముద్రము; 4. రాజభోజనము: చూ, సాపాటు; 5. అనాయాసమరణము: చూ, సావు; 6. వ్యాధి: చూ, జానువు. 4 (రోగము. 1.); 7. బుధునిభార్య: చూ, సహధర్మిణి (భార్య. 1—రం.).

వేలము. వై. వి. 1.=వేలా: చూ, రూ—వేడము; 2: శిబిరము: చూ, స్కంధావారము. 1;

3. వేగము: చూ, స్యదము; 4: రూ-ఏలము-ఏలాము, పాట, నేలు. "వేలము పాడు చేన్నారు." [2: చూ, రూ-వేళంకోళము.

**వేలాకోలము.** దే. వి. 1: చూ, వెక్కి. 1; వా.

**వేలిమి.** దే. వి. రూ-వ్రేల్మి. 1: చూ, హోమము; 2: చూ, యజ్ఞము. [వేలిమికట్టె.)

**వేలిమికట్టియ.** ద్వ. వి: చూ, సమిధ. 1. (ఇట్లు

**వేలిమిబొట్టు.** ద్వ. వి. క్షు: చూ, సిగరి.1(భస్మము).

**వేలు.** దే. వి. రూ-వ్రేలు. 1. అంగులి: చూ, హస్తము; 2. అంగుళము: చూ, హస్తము; స. బ. 3. వేయికి బహువచనరూపము. "పదివేలు, అయిదువేలు."; అ. క్రి. 4: చూ, వ్రేలాడు; 5. మునుక వేయు: చూ, స్నానమాడు.

**వేలుచు.** దే. స. క్రి. హోమాగ్నియందు నేయి మొదలగువాని సమర్పించు: రూ-వేల్చు.

**వేలుపు.** దే. వి: రూ-వేల్పు. అంకుఁడు, ఈసరుఁడు, చేదలుకాఁపు, చావనివారు, జేన్నఁబ్రదిండి, జియ్యా, జేజె-జేజే, ఠక్కురుఁడు-ఠాకురు, తెలుఁగంటి, తొలివేల్పు పగతురు, దయ్యము, దేవర-దేవుఁడు, పల్కుటల్గుమేటులు, బాసవాలు, బాసవాలు దిట్టరులు, బుదుఁడు, మింటితెరువరి, ముదియనివారు, ముప్పొకలాఁడు, విసుదిబ్రమ్మరి, సుకులు (ఇందుకొన్ని బహువచనపదములు చూపఁబడియె.)(సం).-అగ్నిముఖుఁడు, అదితినందనుఁడు, అనిమిషుఁడు, అనిమేషుఁడు, అప్రమేయుఁడు, అమరుఁడు, అమర్త్యుఁడు, అమృతాంధసుఁడు, అమృతుఁడు, అస్వప్నుఁడు, ఆదితేయుఁడు, ఆదిత్యుఁడు, ఊ, ఋ, ఋభువు, ఋషి, ఞా, క్రతుభుజుఁడు, ఖగుఁడు, ఖచరుఁడు (ఖేచరుఁడు), గీర్వాణుఁడు, ఠక్కురుఁడు, త్రిదశుఁడు, త్రిదివేశుఁడు, దానవారి, దివిజుఁడు, దివిషదుఁడు, దివౌకసుఁడు, దేవుఁడు, దైత్యారి, దైవతము, దైవము, నిర్జరుఁడు, నిర్వాణుఁడు, నిలింపుఁడు, ప్రాజితుఁడు, బుధుఁడు, బృందారకుఁడు, మరుత్తు, లేఖుఁడు, విబుధుఁడు, వివస్వంతుఁడు, సుపర్వుఁడు, సుమనస్సు, (బ)సురలు. శద్వి.-౧'(సం).-వియచ్చరుఁడు, ౨: (సం).—కృత్తి, కృత్య, దేవత; 3: తిమ్మరప్ప, తిమ్మప్పఁడు. (సం).—వేంకటేశ్వరస్వామి; ౪: దేవగణ విశేషము:—కార్తికి, కుబేరుఁడు(చూ, దేవతాభేదము.); ౫: దేవతలగుంపునకు.—(సం) విబిన్వత్కము; ౬: చూ, దేవతలు.(చూ అనుబంధములో); 2. దేవతాస్త్రీ: చూ, స్త్రీ; 3: చూ; జ్యోస్యము.

**వేలుపుఁజెట్టు.** దే. వి: ఈఁగిమ్రాను (ఈవిమ్రాను), ఈవులమ్రాను, కడలికానుపు, జోల్మొలక, తెలుఁగంటిమ్రాఁకు, తెల్లమ్రాను, పుడుకుమ్రాను, పెట్టుఁజెట్టు, మింటిఁజెట్టు, మేచ్చేలచెట్టు, వాడనిపువ్వులమ్రాను, వినుమ్రాను, పెలిమ్రాను, వేలుపుమ్రాను-వేల్పుమ్రాను. (సం. ప).—అబ్జము, అబ్ధిజము, కల్పకము, కల్పపాదపము, కల్పము, కల్పవృక్షము, దేవతరువు, పారిజాతకము-పారిజాతము, మందారము, సంతానము, హరిచందనము. (ఇవి 5—మందారము, పారిజాతము, సంతానము, కల్పవృక్షము, హరిచందనము.)

**వేలుపుఁదెరువు.** దే. వి. రూ-వేల్పుఁదెరువు: చూ, సురవర్త్మము. [బ్రహ్మ. 1.

**వేలుపుఁబెద్ద.** ద్వ. వి. సురజ్యేష్ఠుఁడు: చూ,

**వేలుపుగమికాఁడు.** దే. వి. 1.—పై—; 2: చూ, స్కందుఁడు.(రూ-వేల్పుగమికాఁడు.)

**వేలుపుగాణ.** ద్వ. వి. రూ-వేల్పుగాణ. గంధర్వుఁడు. (చూ, దేవతాభేదము).

వేలుపుగిడ్డి. ద్వ. వి. కామధేనువు. కాశీ. 6, ఆ. 61: చూ, ధేనువు. [డు: చూ, సన్న్యాసి.

వేలుపుజడదారి. ద్వ. వి. సురమౌని. నారదుఁ

వేలుపుటావు. దే. వి. రూ-వేల్పుటావు: చూ, వేలుపుగిడ్డి.

వేలుపుటెంకి. దే. వి: చూ, రూ-వేల్పుటెంకి.

వేలుపుటేఱు. దే. వి. రూ-వేల్పుటేఱు. సురనిమ్నగ, గంగ: చూ, నది.

వేలుపుటేలిక. దే. వి: చూ, వేలుపుఱేఁడు.

వేలుపుటొజ్జ. ద్వ. వి. బృహస్పతి: చూ, సురాచార్యుఁడు. [ద్విషుఁడు: చూ, రాక్షసుఁడు. 1.

వేలుపుదాయ. ద్వ. వి. రూ-వేల్పుదాయ. సుర

వేలుపుబానిస. ద్వ. వి. రూ-వేల్పుబానిస: చూ, వేశ్య. [స్కృతము. 1.

వేలుపుబాస. ద్వ. వి. దేవభాష: చూ, సం

వేలుపుబోనము. ద్వ. వి. రూ-వేలుపులబోనము-వేల్పుబోనము-అమృతము: చూ, సుధ. 1.

వేలుపుమల. ద్వ. వి. రూ-వేల్పుమల. సురాలయము, మేరుపర్వతము: చూ, పర్వతము.

వేలుపుమానికము. ద్వ. వి. చింతామణి, ఈవుల రతనము: చూ, రత్నములు. ౧౦.

వేలుపుమావు. దే. వి: చూ, రూ-వేల్పుమావు.

వేలుపుమ్రాను. దే. వి: చూ, రూ-వేల్పుమ్రాను.

వేలుపురాయఁడు. దే. వి. ఇంద్రుఁడు, సురపతి: చూ, సహస్రాక్షుఁడు.

వేలుపుఱేఁడు. దే.వి.-పై.-(రూ-వేల్పుఱేఁడు.)

వేలుపుసాని. ద్వ. వి. రూ-వేల్పుసాని: చూ, సోదికత్తియ. [హస్తి.

వేలుపులగౌరు. ద్వ. వి. ఐరావతము: చూ,

వేలుపులబోనము. ద్వ. వి. 1: చూ, హిమాంశువు; 2: చూ, రూ-వేలుపుబోనము.

వేలుపులమూఁకపేరిఁటి వెలఁదిమగఁడు. ద్వ. వి. :చూ, వేలుపుగమికాఁడు. 2. [పర్వతము.

వేలుపులయిల్లు. దే. వి. మేరుపర్వతము: చూ,

వేల్చు. దే. స. క్రి: చూ, రూ-వేలుచే.

వేల్పు. దే. వి: చూ, రూ-వేలుపు. (దేవతాస్త్రీకి.-భార. ఆది. 3, ఆ. 79; భార. అర. 2, ఆ. 102.)

వేల్పుఁదెరువు. దే. వి: చూ, రూ-వేలుపుఁదెరువు.

వెల్పుఁబెద్ద. ద్వ. వి: చూ, రూ-వెలుపుఁబెద్ద.

వేల్పుగమికాఁడు. దే. వి: చూ, రూ-వేలుపుగమికాఁడు.

వేల్పుగాణ. ద్వ. వి: చూ, రూ-వేలుపుగాణ.

వేల్పుగిడ్డి. ద్వ. వి: చూ, రూ-వేలుపుగిడ్డి.

వేల్పుటావు. దే. వి: చూ, రూ-వేలుపుటావు.

వేల్పుచెలులు. ద్వ. వి. అచ్చెరలు.

వేల్పుటెంకి. దే. వి. 1: చూ, స్వర్గము; 2. గుడి, దేవళము: చూ, సదనము. 1.

వేల్పుటేటిమగఁడు. ద్వ. వి: చూ, శివుఁడు.

వేల్పుటేటిసవతి. ద్వ. వి: చూ, పార్వతి.

వేల్పుటేటిసవతికొడుకు. ద్వ. వి. కుమారస్వామి: చూ, స్కందుఁడు.

వేల్పుటేఱు. దే. వి: చూ, రూ-వేలుపుటేఱు.

వేల్పుడు. దే. వి. పూజ: చూ, సపర్య. [మగఁడు.

వేల్పుదణిఁగన్నతఁడు. ద్వ. వి: చూ, వేల్పుటేటి

వేల్పుదాయ. ద్వ. వి: చూ, రూ-వేలుపుదాయ.

వేల్పుదొరతేజి. ద్వ. వి. ఉచ్చైశ్శ్రవము: చూ, హయము.

వేల్పుబానిస. ద్వ. వి: చూ, వేశ్య. [బోనము. 1-2.

వేల్పుబోనము. ద్వ. వి: చూ, రూ-వేలుపుల

వేల్పుమల. ద్వ. వి: చూ, రూ-వేలుపుమల.

వేల్పుమావు. దే. వి: చూ, వేల్పుదొరతేజి.

వేల్పుమ్రాను. దే. వి: చూ, వేలుపుఁజెట్టు.

వేల్పురాచుక్క. ద్వ. వి. జ్యేష్ఠ, తాటిరిక్క: చూ, రిక్క.

వేల్పుఱేఁడు. దే. వి: చూ, రూ-వేలుపుఱేఁడు.

వేల్పులకూడు. దే. వి. అమృతము: చూ, సుధ. 1

**వేల్పులబోనము.** ద్వ. వి: చూ, రూ-వేలుపుల బోనము. 1-2.

**వేల్పులమిత్తి.** దే.వి.అడవిపంది: చూ, సూకరము.

**వేల్పులమొగము.** ద్వ. వి: చూ, వహ్ని. 1.

**వేల్పులసాని.** ద్వ. వి:చూ, రూ- వేలుపుసాని.

**వేల్పువెజ్జు.** ద్వ. వి. 1. మందరి: చూ, వైద్యుఁడు; వా. 2. దేవవైద్యుఁడు: చూ, వైద్యుఁడు.

**వేల్పునువారంపువిడిది.** ద్వ. వి:చూ, సముద్రము.

**వేల్మి.** దే. వి: చూ, రూ-వేలిమి. [వెలుతురు.

**వేల్లంతిర.** సం. వి. అ. స్త్రీ.=వెలుతురు*: చూ,

**వేల్లజము.** సం. వి. అ. న: అయోనామము, ఉషణము-ఊషణము, కఫవిరోధి, కృష్ణము, కేవలద్రవ్యము, కోలకము, ధార్తపత్తనము, మరీచము, మూషణము.(తె).— మిరియము-మిరెము-మిర్యము* (మిరియాలచెట్టునకును, మిరియమను గింజెకునుగూడఁ జెల్లును)తద్వి.-వేశ్యాకన్య. (తె).-పిల్లమిరియము.

**వేల్లనము.** సం. వి. అ. న. 1: చూ, వేష్టనము; 2: చూ, సలనము (లోలము).

**వేల్లము.** సం. వి. అ.న: చూ, వాయువిడంగము*.

**వేల్లితము.** సం. వి. అ. న. 1. ప్లుతము: చూ, హాయము; విణ. 2. కదలింపఁబడినది: అకంపితము, చలితము, ధుతము-ధూతము, ప్రేంఖితము, విధుతము-విధూతము, విస్ఫారితము. (తద్వి.-వంకరైనది, వంకరలోనగువానికి.-చూ, వేల్లితము.3);3. వంకరయైనది: (విణ) అరాళము, అప్లవక్రము, ఆవిద్ధము, ఊర్మి, ఊర్మిమత్తు (ఊర్మిమంతము), కరాళము, కుంచితము, కుటితము, కుటిల-కుటిలము, క్ష్వేడము, గ్రంథి, జిహ్మము, నతము, భంగురము, భుగ్నము, మంథరము, వక్రము, వికటము, విచ్ఛిన్నము, వినత, విరూపము, వృజినము. (తె) ఈలతాలలు, ఒరగు-ఒఱగు, ఒఱవ, ఒత్తియ-ఒత్తె, ఓర, గోడి, చొక్కలి, చొట్ట-సొట్ట, నెఱి, మెలఁక, వంకర, వంపు, వక్కరము, వాఁక; తద్వి.-౧. వంగినది అనుటకు.—(తె).—వంపు: చూ, వక్రిమము. 2, ౨: అత్యరాళము. (తె).—వంకరటింకర; 3. (విణ) మిక్కిలి వంకరయైనది (మాట): (తె).—ఎకసకియము-ఎకసకెము- ఎకసక్కియము- ఎకసక్కెము-ఎకసెకియము-ఎకసెకెము- ఎకసెక్కియము-ఎకసెక్కెము- ఎక్కసకియము-ఎక్కసకెము- ఎక్కసక్కియము- ఎక్కసక్కెము-ఎక్కసెకియము-ఎక్కసెకెము-ఎక్కసెక్కియము-ఎక్కసెక్కెము. (సం. ప).—వికట-వికటము; ౪. ఏటివంకరకు.-వక్రము; ౫. (వి) వంకరకు.—వంకము, వక్రిమ-వక్రిమము. (తె).—ఈచె, ఏచె-ఏస, ఏటవాలు, ఒరగు-ఒఱగు, కొంకర, చొట్ట-సొట్ట, టొంప-టొంపు, డొంకు, నెరి-నెఱి, రోటు, వంక, వంకర, వంపు, వక్కరము. [చూ, పర్వతము.

**వేవన్నెలపసిండిగట్టు.** ద్వ. వి. మేరుపర్వతము:

**వేవిన.** దే. వి: చూ, వేగుజాము.

**వేవిలి** దే. వి. 1. పొలము. పర. 2, ఆ. 163: చూ, భూమి. 1-౪౨, ౪౯; 2. దున్నని పొలము: చూ, హారిప్రియ (భూమి. 1)

**వేవిలిపొలము.** దే. వి. నిరుడుదున్నిన పొలము: చూ, హారిప్రియ (భూమి. 1.)

**వేవిళ్లు.** దే. వి. బ. భక్షణవస్తు వాంఛాతిశయరూపగర్భలక్షణ విశేషము. య. 4, ఆ. 9; పర. 2, ఆ. 169: గంట్లము, బయికలు-బయ్యంకలు-బైకలు. (సం).—దోహదము, దౌహృదము.

**వేవు.** దే. అ. క్రి): రూ-వేగు, తెలవాఱు-తెల్లవాఱు, తెలతెలవాఱు-తెలతెల్లవాఱు, తెలుపాఱు-తెలుపువాఱు, పల్లటిలు-పల్లటిల్లు, ప

లంకఁబోటు, పొలు, పొడతెంచే, పొడుచే, వలంకఁబోటు-వెల్కఁబోటు, వెలరారు-వెలరువాటు, వెల్లఁబోటు, వెల్లవగు. [ఆ.349.

†వేవురు. దే. స. బ: చూ, రూ-వేగురు. భార. అర.2,

వేవుజాము. ద్వ. వి: చూ, రూ-వేగుజాము.

వేవెలుఁగు. దే. వి. రూ-వేవెల్గు. సహస్రాంశువు: చూ, సూర్యుఁడు.

వేవెల్గు. దే. వి.—పై.—

వేశంతము. సం. వి. అ. పుం. నీళ్లుగలచిన్నపల్లము, పడియ: చూ, సరస్సు.

వేశము. సం. వి. అ. పుం. 1. వేశ్యలవాడ: వేశ్యము. (విటులవాడకు పింత): చూ, సదనము. 1; 2. ఇల్లు: చూ, సదనము. 1; 3: చూ, వేషము. 1-2.

వేశవారము. సం. వి. అ. పుం. రూ-వేషవారము-వేసవారము, ఉపస్కరము, సంభారము. (తె. ప).—మసాలా, సంబారము-సంబారు-సంబారువు.

వేశ్మజాలము. సం. వి. అ. న. ఇండ్లవరుస: చూ, సదనము. 1.

వేశ్మము. సం. వి. న్. న. ఇల్లు: చూ, సదనము. 1.

వేశ్య. సం. వి. ఆ. స్త్రీ. (అలంకారము చేత ప్రకాశించునది): అన్యబంధుర, అసుర, ఋుచ్ఛర, కణేర-కణేరువు-గణేరువు, కామరేఖ, కావేరి, కాకూల, కుంభ, కైరాళి, క్షుద్రి, గణిక, గ్రామీణ, నటి, పణ్యాంగన, బంధుర, భుజిష్య, భోగిని, మసుర-మసూర, రూపాజీవ, వసుల, వాటివధూని, వారకాంత, వారవాణి, వారస్త్రీ, వారాంగన, విలాసిని, శూల. (తె. ప):- ఆటవెలఁది, గడనకత్తె, గడనపడఁతి, గడించేపడఁతి, తొత్తు, పడపుఁగొమ్మ (పడపుఁజేడియ-పడపుచేడియ), పడుపుకత్తియ, పెల్లాటకత్తె, పొత్తుటాలు, బోగపుచేడియ, బోగముది, బోగముతేమ, మానికదారి, ముండ, మేల్దావరి, రండ-లంజియ- లంజె-లంజెత, లేచెల్వ, లోవెలఁది, లయ్య, వాడపడతి, వెలయాలు-వెలిదయాలు, వెలయేఁవాగ, వెలవెలఁది, వెల్లాటకత్తియ-వెల్లాటకత్తె, వేడుకకత్తియ-వేడుకకత్తె, వేడుకచెలి, వేడ్కకోమ, వేలుపుజానిస-వేల్పుజానిస, సాని. తద్విశేషములు.— ౧. కన్నెతికమైన వేశ్యకు.-కాదరి.(తె)సాని; ౨.కన్నెతికము కాని వేశ్యకు.-వేశ్యాకన్య.(తె).పడుచే; ౩. స్వర్గమందుండునొక వేశ్యకు.-అనంగలతిక.;౪.ఆటమేళమునకు.-నాగవాసము. (తె).— మేజువాణి-మేజోవాని; ౫. వేశ్యాసమూహమునకు.-గాణిక్యము, నాగవాసము. (తె)ముండలు; ముండ్లగుంపు; ౬: పింగళ.

వేశ్యము. సం. వి. అ. న: చూ, వేశము. 1.

వేశ్యాకన్య. సం. వి. ఆ. స్త్రీ: పిల్లమిరియము: చూ, శ్యామము.2; వా. 2. బోగముపిల్ల: చూ, వేశ్య.

వేశ్యాకాంతన్యాయము. అం. బోగముదానికి మగఁడు ఒకఁడు ఏర్పాటులేదను రీతి.

వేశ్యాపుత్రజనకన్యాయము. అం. బోగముదాని కొడుకునకుఁదండ్రియెవఁడో తెలియదనురీతి.

వేషణము. సం. వి. అ. పుం: కర్కశము, కాశమర్దము-కాసమర్దకము- కాసమర్దము, కాసఘ్న, కాసారి, గాంగేరుకము. (తె).—కసింద-కసివెంద, కారకసివింద, బలుసు.* తద్వి.—(తె). కొండకసింద. *.

వేషము. సం. వి. అ. పుం. రూ-వేశము. 1=వేసము. వస్త్రభూషణాద్యలంకారము, కైసేఁత. (మజ్జనాను లేపనమాల్య వస్త్రాభరణముల చేత నిది పంచవిధము) : చూ, భూషణము. 2; 2=వేసము. స్త్రీలులోనగు వారివలె వేయు వేషము. : చూ, భూషణము. 2; తద్వి.—

మాఱువేషమునకు.-భూమిక. (తె).— బూమియు-బూమె: చూ, వేసము.

వేష్టనము. సం. వి. అ. న. 1. చుట్టుకొనుట: చూ, సంవృతము; 2. పాగ: చూ, సీసకము.1; 3. చెవివెలుపలిభాగము.

వేష్టము. సం. వి. అ. పుం. 1. చుట్టువెలుగు: చూ, వెలుగు; 2. చెట్టుబంక (చూ, బందన.)

వేష్టించు. సం. స. క్రి: ఆవరించు, పరివేష్టించు, (మి.) ఆవరించుకొను. (తె.): అలకట్టు, ఉమ్మలించు, ఒమ్ము, ఒలయు, కమ్ము, క్రమ్ము, క్రమ్ముకొను, గిఱికొను, గుండుకొను, గువ్వకరికొను, గువ్వకోలుకొను-గువ్వకోల్కొను, చుట్టివచ్చు, చుట్టు, చుట్టుకొను, చుట్టువాఱు, తట్టుముట్టాడు, తిరిగివచ్చు, తిరుగు-తిరువు-తిర్గు, తిరుగువాఱు, దాపలించు, పరవంజో, పరిగొను, పిరిగొను, పొదిగొను, పొఁగువాఱు, ప్రమ్ము, బలయు, మేఁగు- మ్రేఁగు- మేవు- మ్రేవు, వేడించు. తద్వి.—౧(తె). అల్లాడు; ౨.(తె). క్రాలు; 3.(పాము) చుట్టుకొనుటకు:-(తె):—పెట్టెపెట్టు, పెనఁగు, బ్రిమరిదిరుగు, బ్రిమరివాఱు, సుడియు, సుడివడు, సుళ్ళు. ("చూ, సుళ్ళు. 15.") (చూ, వ్యాపించు)

వేష్టితము. సం. వి. అ. న. 1: చూ, హల్లీసకము; విణ; 2. చుట్టుకొనఁబడినది: చూ, సంవృతము; అం. 3: చూ, ఉత్తానకరణబంధములు.

వేష్టువ. వా. వై. వి.=వేష్టన. దోవతి: చూ, వస్త్రము.

వేసఁగి. వై. వి.=వైశాఖ. రూ-వేసవి, విసరి. గ్రీష్మర్తువు: చూ, మాసద్వయము.

వేసఁగిగాలి. వా. వి. చారవాయువు: చూ, వాయువు.

వేసగాఁడు. ద్వ. విణ. (వేసము + కాఁడు) స్త్రీలు మొదలయినవారి వేషములు వేయువాఁడు.

వేసట. దే. వి. అలసట: చూ, శ్రమము. 1.

వేసడ. దే. వి. ఒకానొకడేగ: చూ, శ్యేనము.

వేసడము. దే. వి. 1.—పై.— స్వా. 4, ఆ. 58. (రూ—వేష్ట్రము.); వై. వి. 2=వేసర. కంచరగాడిద; సంకటగార్దభము. జై. 2, ఆ. 113: చూ, రాసభము.

వేసము. వై. వి.=వేష. 1: కోలము, బారిసము, బేసము, బోరిసము, వాలకము, వేడబము. (సం).—వేషము. తద్వి.—చూ, వేషము. 2; 2. అలంకారశోభ: చూ, భూషణము. 2.

వేసరపుదండ. అం: చూ, దండలు.

వేసరము. సం. వి. అ. పుం. 1.=వేసడము: చూ, రాసభము; దే. వి. (1): చూ, శ్రమము. 1; వై. వి. (1).=వ్యాసటికా. కంచేరగాడిద: చూ, వేసగము. 1. [హ్యాపాడవ.

వేసగపాడవజభాషలు. అం: ౧ నాంది, ౨ బా

వేసరపాడవజవిభాషలు. అం: ౧ పార్వతి, ౨ శ్రీకంఠి.

వేసరి. దే. విణ. 1: నచ్చుకాఁడు, ముక్కుకొయ్య. (సం).—బాధకుఁడు; అం. 2: చూ, టక్కజభాషలు; 3: చూ, హిందోళజ భాషలు.

వేసరించు. దే. ప్రే. శ్రమపఱచు. భాగ. 1, స్కం. 468.

వేసరు. దే. అ. క్రి. రూ. వేసారు. 1. దుఃఖించు: చూ, శోకించు; 2: చూ, శ్రమపడు; 3. నిర్వేదించు: చూ, విసుగు. 2; 4: కంటగించు, కంటగిలు-కంటగిల్లు, నొగులు, నొచ్చు, నోయు, మ్రందు.

వేసలు. దే. వి. చిన్నకుండ: చూ, భాండము. 3.

వేసవారము. సం. వి. అ. పుం: చూ, రూ-వేశవారము.

వేసవి. వై. వి.=వైశాఖ: చూ, రూ-వేసఁగి.

వేసారు. దే. అ. క్రి: చూ, రూ—వేసరు 1-2-3-4.

వేష్ట్రము. దే. వి: చూ, రూ—వేసడము.

వేహత్తు. సం. వి. త్. స్త్రీ. చూలుగడినవెనుక ఆంబోతు పైకొనుటచే ఈచుకపోయినఆవు: చూ, సౌరభేయి (ధేనువు.)

వేళ. సం. వి. ఆ. స్త్రీ. తటి: చూ, సమయము.

వేళంకోళము. దే. వి. రూ_వేలాకోలము_వేళాకోలము. పరిహాసము: చూ, హేళి.

వేళము. క్రి. విణ. త్వరితముగ, పాసపాస: చూ, స్యదము.

వేళాకోళము. దే. వి. 1. చిక్కు, చికముక: చూ, సుక్కు. (3); 2: చూ, రూ_వేళం కోళము; విణ. 3. చిక్కుయినది.

వేళావళి. అం: చూ, పంచమషాడవజభాషలు. (చూ, ఉపవిద్యలు. 419 పొరట)

వేళావల్యుపాంగములు. అం: చుంబి, ఛాయ, శాంత, ప్రతాపము (4) (చూ, అంగము. 9)

## వై

వై. సం. అవ్య. 1. పాదపూరణము; 2. ఓయి, ఓసి: చూ, సంబోధనార్థకములు; 3. ఊఱడించుట: చూ, సమాశ్వాసము; 4. వాక్యారంభము; 5. ప్రఖ్యాతుఁడు: చూ, విశ్రుతుఁడు; 6. సొంపగువ్యాపారము: చూ, వ్యాపారము; 7. నిశ్చితమగుపని: చూ, వ్యాపారము.

వైకక్షకము. సం. వి. అ. న. రూ—వైకక్ష్యకము. జంధెమువలె వేసికొనెడు పూదండ: చూ, పావణిక. 2 (భూషణము. 2.)

వైకక్ష్యకము. సం. వి. అ. న.—పై— [నది.

వైకల్పికము.సం. విణ. (అ). వికల్పముచేతకలిగి

వైకల్యమగు. మి. అ. క్రి: వికలమగు (తె).—ఆరుమూడగు-ఆలుమూడగు, ఎడలు, గచ్చే విచ్చేగు, నొగులు, బెడియు, బెనుకు.

వైకల్యము. సం. వి. అ. న: ఊకము, వికలము, విధురము. (తె).—ఆరుమూడు_ఆలుమూడు, గచ్చేవిచ్చే.

వైకుంఠము. సం. వి. అ. పుం. నాకము, అక్షయలోకము, విష్ణుస్థానము: చూ, స్వర్గము.

వైకుంఠుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, విష్ణుఁవు. 1; 2: చూ, సహస్రాక్షుఁడు.

వైకృతము. సం. విణ.వికృతినొందినది (వికృతి=వికారము) తద్భవరూపము. (ప్రాకృతసమమును సంస్కృతప్రాకృతభవమునైనపదము)

వైఖరి.సం.వి.ఈ.స్త్రీ. వాక్యరూపమైనవాక్కు.

వైఖానసబ్రాహ్మణులు. అం: చూ, శ్రీవైఖానస బ్రాహ్మణులు.

వైఖానసము. అం: చూ, కల్పసూత్రము.

వైఖానసుఁడు. సం. వి. అ. పుం. 1. వానప్రస్థుఁడు: చూ, సన్యాసి; 2. విష్ణ్వర్చకులలో నొకఁడు.

వైగుణ్యము. సం. వి. అ. న. విగుణత్వము.

వైఘ. సం. వి. ఆ. స్త్రీ. మధురమండలముల లోని యొకానొకనది: చూ, హ్రిదిని (నది.)

వైచక్షణ్యము. సం. వి. అ. న. విచక్షణత. విచక్షణత్వము.

వైచిత్రి. సం. వి.ఈ. స్త్రీ: చూ, వైచిత్ర్యము.

వైచిత్ర్యము. సం. వి. అ. న. విచిత్రత. విచిత్రత్వము: వైచిత్రి.

వైచు. దే. స. క్రి. రూ_వయిచు. 1: గిరాటువేయు, ఉప్పు-ఉవ్వు-ఊవు, విసరియాడు, విసరివేయు. తద్వి.—కులుకు, చిమ్ము, తిమ్ము, వాలార్చు, వెదచల్లు; 2. ఎగురవేయు: వేయు. (సం). విక్షేపించు; 3. పడవేయు. పంచ. నా. 4, ఆ. 13: వేయు.

వైజననము. సం. వి. అ. పుం. ప్రసవమగునెల-

ఉల్బము, పొద్దుసెల-పొద్దులసెల: చూ, మాసము. [నగరు: చూ, సదనము. 1.

వైజయూతము. సం. వి. అ. పుం. ఇంద్రుని

వైజయంతి. సం. వి. ఈ. స్త్రీ. 1. టెక్కెము: చూ, సిడము. 1; 2. విష్ణుమాలిక: చూ, వావణిక. 2 (భూషణము. 2.); 3. విష్ణు ప్రాకారము; 4: రూ-వైజయంతిక, అగ్నిమంథని, అపరాజిత, ఏలాపత్రము, కర్కోలకము, కటుకము, కటురోహిణి, కర్కోలకము-కర్కోలికము, కర్ణిక, కాండరుహా-కాండేరుహ, కృష్ణఫలము, కేతువు, కోరకము-కోలకము, కోపఫలము, గంధవ్యాకులము, జయ, జయంతి, తక్కోలకము, తర్కారి, నాడేయి. (తె. వ).—తక్కలి-తక్కిలి-తక్కిడి- తక్కె-తక్కెడ-తక్కెడ-తక్కెల-తక్కెల.*. తద్వి.—తక్కోలఫలమునకు—కక్కోలకము, కులము, కృతఫలము, కోశఫల-కోశఫలము, గంధవ్యాకులము. *

వైజయంతిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, వైజయంతి. 4*. [వాఁడు: పతాకి.

వైజయంతికుఁడు. సం. విశే. టెక్కెముపట్టు

వైజాత్యము. సం. వి.అ న.విజాతిత్వము:విజాతి.

వైజ్ఞానికుఁడు. సం. విశే.=విజ్ఞాని. నేర్పరి: చూ, సమర్థుఁడు.

వైజోతి. వై. వి: చూ, రూ-వయిజోతి.

వైజోతితొండ. ద్వ. వి: చూ, రూ-వయిజోతి తొండ. పంచ. వేం. 1, ఆ. 763.

వైడము. దే. క్రి. విశే. రూ-వైళము-వయిళము. శీఘ్రముగ: చూ, స్వదము.

వైడూర్యము. సం. వి. అ.న.రూ-వైదూర్యము. పిల్లికన్నితనము: చూ, రత్నములు.

వైణవము. సం. వి. అ.న:(తె) వెదురుబియ్యము.

వైణవికుఁడు. సం. వి. అ. పుం: వేణుధ్మఁడు.

వైణికుఁడు. సం. వి. అ. పుం:=వీణెకాఁడు, బయకాఁడు. (సం).—వీణావాదుఁడు.

వైణుకము. సం. వి. అ. న: చూ, రూ-వేణుకము. 1—2. [చూ, సంహారకుఁడు.

వైతంసికుఁడు. సం. వి. అ. పుం. కటికవాఁడు:

వైతనికుఁడు. సం. వి. అ. పుం. కూలివాఁడు: చూ, సంబళకాఁడు.

వైతరణి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. 1. నరకమునందుండెడి నిప్పులయేఱు: చూ, పాదిని (నది); 2. రాక్షసులతల్లి: చూ, సవిత్రి. 1; అం. 8: చూ, నరకములు.

వైతాళీయవృత్తము. 1. ("బేసిపాదంబులనాఱు లఘువులును ర-వ గణములును, సరిపాదంబుల యెనిమిదిలఘువులును ర-వ గణములును యుండవలెను. ఒకప్పుడు రెండు లఘువులకు బదులు గురువును బెట్టవచ్చును. ఈ నియమము వైతాళీయ వృత్తములకన్నిటికిని జెల్లును. యతులు బేసిపాదంబుల యేడింటను, సరిపాదంబుల తొమ్మిదింటను నుండవలెను. ఈజాతివృత్తములు తొమ్మిది.—దక్షిణాంతిక, ఔపచ్ఛందసము, ప్రవర్తక (వర్తక), ఆపాతలిక, పరాంతిక, వైతాళీయము, చారుహాసిక, ప్రాచ్యవృత్తి, ఉదీచ్యవృత్తి (9).)

వైతాళికుఁడు. సం. వి. అ. పుం. 1. వేఁకువను రాజులకు మేలుకొలుపులు పాడువాఁడు: ఘంటాశబ్దుఁడు, ఘాంటికుఁడు, చాక్రికుఁడు, బోధకరుఁడు; విశే. 2: ఉద్బోధకుఁడు. (తె).—మేలుకొలుపువాఁడు.

వైదగ్ధి. సం. వి. ఈ. స్త్రీ. 1. వైదగ్ధ్యము. నేర్పు: చూ, సామర్థ్యము. 1; అం- 8: చూ, వృత్తులు.

వైదగ్ధ్యము.—వై.—(చూ, నాయకగుణములు.)

వైదర్భి. సం. వి. ఈ. స్త్రీ. 1. నలునిభార్య, దమయంతి; చూ, సహధర్మిణి(భార్య.1—౨౯); 2. శ్రీకృష్ణునిభార్య రుక్మిణి: చూ, సహధర్మిణి (భార్య. 1_౨౦); అం. 3: చూ, రీతులు; 4: చూ, కావ్యరీతులు.

వైదికబ్రహ్మచారి. అం: చూ, వటువు: చూ, బ్రహ్మచారులు.

వైదికము. సం. విణ. 1. వేదమునందుఁ జెప్పఁబడినది; వా వి. 2. తద్దినము, ఆబ్దికము. (తె).— ఏఁడుడి: చూ, సాంవత్సరికము; 3. బ్రాహ్మణకృత్యము; 4. బ్రాహ్మణవృత్తి (వేదమునకు సంబంధించినది).

వైదికవాఙ్మయము. వా. వి: చూ, వాఙ్మయము.

వైదికుఁడు. సం. వి. అ. పుం. 1. వేదము తెలిసిన బ్రాహ్మణుఁడు: చూ, స్వస్తిముఖుఁడు; వా. 2. పండితుఁడు: చూ, సుధి.

వైదుషి. సం. వి. ఈ. స్త్రీ: రూ- వైదుష్యము, పాండితి, పాండిత్యము, వైశారద్యము.

వైదుష్యము. సం. వి. అ. న. -వై.-[దూర్యము.

వైదూర్యము. సం. వి. అ. న: చూ, రూ- వై

వైదేహకుఁడు. సం. వి. అ. పుం. 1. బట్టువాఁడు: చూ, వంది; 2: చూ, వర్తకుఁడు.

వైదేహి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, సీత; 2. వర్తకురాలు: చూ, స్త్రీ; 3. గోరోజనము: చూ, సౌగంధ్యము (రాజార్హము. 1-33); 4: చూ, పిప్పలి*.

వైద్యబ్రాహ్మణులు. అం: చూ, అనుగోత్రబ్రాహ్మణులు. 656 పొరట.

వైద్యమాత. సం. వి. బు. స్త్రీ. అడ్డసరము*: చూ, సింహాస్యము.

వైద్యము. సం. వి. అ. న. రోగచికిత్సా శాస్త్రము. (చూ, ఉపవిద్యలు 415 పొరట): ఆయుర్వేదము, క్రియ, చికిత్స, చికిత్సితము. (చూ, శాస్త్రములు.); తద్వి.— (చూ, మందు.)

వైద్యశాల. సం. వి. అ. స్త్రీ. అనుపత్రి— ఆస్పత్రి: చూ, సదనము.1.

వైద్యశాస్త్రము. అం: చూ, శాస్త్రములు.

వైద్యశాస్త్రస్కంధములు. అం: ఆదానము, నిదానము, చికిత్స. (3)

వైద్యుఁడు. సం. వి. అ. పుం.=వెజ్జు: అగదంకారుఁడు, అజ్ఞుఁడు, అభిజ్ఞుఁడు, అమృతహస్తుఁడు, అమృతుఁడు, కుల్యుఁడు, చికిత్సకుఁడు, జీవదుఁడు, జైవాతృకుఁడు, దోషజ్ఞుఁడు, ధన్వంతరి, భిషక్కు, రోగహారి. (తె).— మందరి, మందులవాఁడు, వెజ్జు, వేల్పువెజ్జు, సంచికట్టు. తద్వి.— దేవవైద్యునకు —(తె).— వేల్పువెజ్జు.

వైద్యులతూనికలు. పా. (Apothecaries' weights)

| | | ప. | తు. |
|---|---|---|---|
| 20 గ్రెయినులు=1 స్క్రూపులు. | | 0— | $0\frac{1}{9}$ |
| 3 స్క్రూ= | 1 డ్రాము | 0— | 03 |
| 8 డ్రా= | 1 ఔన్సు | 0— | $2\frac{2}{3}$ |
| 12 ఔన్సులు= | 1 పౌను (lb) | 10— | 2 |

పరా:—(ఈపౌను, ఔన్సు, గ్రెయినుట్రాయితూనికలె)

వైద్యులద్రవమానపుకొలతలు. పా. (Apothecaries Liquidmeasures.)

| | |
|---|---|
| 50 మినిములు (చుక్కలు)= | 1 ద్రవడ్రాము |
| 8 ద్రవడ్రాములు= | 1 ద్రవఔన్సు |
| 20 ద్రవఔన్సులు= | 1 పైంటు |
| 1 టీస్పూను (చంచా)= | 1 ద్రవడ్రాము |
| 1 డెస్టరుస్పూను= | 2½ ద్రవడ్రాములు |
| 1 టేబిలు స్పూను= | 4 ద్రవడ్రాములు |

పరా:—(ఒక ద్రవఔన్సు వర్షపునీరు ఒక ఔన్సు అవార్డుపాయిజ్ తూనిక.)

వైధనిక. సం. వి. అ. స్త్రీ. రత్నముఁదొలిపుచ్చెడిసూది: ఆస్ఫోటని, లాస్ఫోటని, ఆవిధము-ఆవిద్ధము, కూర్చి. (తె. ప).—

ఇరివిలి, ఒడిస-ఒడిసియ-ఒడిసె, తొరపణము, పిడిసాన, పోగర, బరమా-బురమా-బురుమా. ("చూ, సూది.") [శృంగము.

వైధవ్యము. సం. వి. అ. న. ముండమోపితనము: భర్తృ

వైధాత్రుఁడు. సం. వి. అ. పుం. వైద్యశాస్త్రకర్తయగు సనత్కుమారుఁడను దేవర్షి, సనత్కుమారుఁడు: చూ, సన్యాసి. [స్తబ్ధుఁడు.

వైధేయుఁడు. సం. విణ. మూర్ఖుఁడు: చూ,

వైధృతి. అం: చూ, యోగములు.

వైనతేయుఁడు. సం. వి. అ. పుం. 1. గరుడుఁడు: చూ, హరివాహనుఁడు; 2. అనూరుఁడు: చూ, సూరసూతుఁడు; అం. 3: చూ, ప-రి-హీనతానములు (తానములు.)

వైనము. వై. వి.=: చూ, రూ-వయినము.

వైనాయికుఁడు. సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు.

వైనీతకము. సం. వి. అ. పుం. 1. రథశిబికాది పరంపరా వాహనము; 2. తేరుమోకు: చూ, సూత్రము. 1; 3. అనేకులు మోయునట్టి యందలములోనగునది: చూ, సవారి.

వైన్యుఁడు. సం. వి. అ. పుం. పృథుచక్రవర్తి, ఆదిరాజు: చూ, రాజో. 1. [వ్యత్యయము.

వైపరీత్యము. సం. వి. అ. న. విపరీతత్వము: చూ,

వైపు. దే. వి: చూ, రూ-వయిపు.

వైపుకాఁడు. దే. విణ: చూ, రూ-వయిపుకాఁడు.

వైపుల్యము. సం. వి. అ. న. విపులత్వము: చూ, నుర (3).

వైభవము. సం. వి. అ. పుం. విభవము: చూ, సంపత్తి. 1; పా. 2. ఉపమానములు.- ఇంద్రుఁడు. [చూ, వనము. 1.

వైభ్రాజము. సం. వి. అ. న. దేవోద్యానము:

వైమనస్యము. సం. వి. అ. న. విమనోభావము, దుఃఖమునొందిన మనసుగలవానితనము.

వైమాత్రేయుఁడు. సం. వి. అ. పుం. సవతితల్లి కొడుకు: చూ, సూనుఁడు.

వైమానికుఁడు. సం. విణ. విమానమెక్కి సంచరించువాఁడు.

వైమాలము. దే. విణ: చూ, రూ-వయిమాలము.

వైముఖ్యము. సం. వి. అ. న. విముఖత్వము, పరాఙ్ముఖత్వము: చూ, వదనము. 2-ఒ.

వైయర్థ్యము. సం. వి. అ. న. వ్యర్థత, వ్యర్థత్వము.

వైయాకరణుఁడు. సం. వి. అ. పుం. 1: వ్యాకరణజ్ఞుఁడు; విణ. 2. వ్యాకరణసంబంధముగలవాఁడు.

వైయాఘ్రము. సం. విణ. పులితోలు కప్పఁబడినది (రథము.) [దిట్టతనము: చూ, స్థిరము.

వైయాత్యము. సం. వి. అ. న. వియాతత్వము.

వైరంజి. అం: చూ, టక్కజభాషలు.

వైరనిర్యాతనము. సం. వి. అ. న: చూ, వైరశుద్ధి.

వైరము. సం. వి. అ. న.=వేరమి: అనుశయము, అభ్యాగమము, అరివీర్యము, ఋతి, క్షు, ద్వేషము, పక్షము, ప్రతియోగము, విద్వేషణము, విద్వేషము, విరోధము. (అవ్య).—అజ్, జో, నజ్. (తె. వ).—అంకపాంకములు-అంకపాంకాలు, అంకాపాంకములు-అంకాపాంకాలు, అరివేరము-ఆరివేరము-అర్వైరము, ఈరస-ఈరసము, ఈసు, ఒంటమి, ఒంటరము, ఒడ్డారము, ఒమ్మమి, ఒల్లమి, కంటు, కరకరి, కిట్టమి-గిట్టమి, గొదగొద, చేఁతరికము, దేసము, పగ, మచ్చరము, మచ్చరికము, విరిపోటు, వేరమి-వేరము, వేర్పాటు-వేఱుపాటు, సూడు. (వా):—కావేషము, హక్కన్న (అక్కన్న.). తద్వి.—౧. పర్యవస్థ, విరోధనము; ౨. (విణ).—అపకటము, విరుద్ధము, విరూపము. (తె).-అవగడము; 3: చూ, వైరశుద్ధి.

వైరవులు. దే. వి: చూ, రూ-వయిరవులు.

వైరశుద్ధి. సం. వి. ఇ. స్త్రీ. అపచితి, ప్రతీకారము, ప్రతియత్నము, వైరనిర్యాతనము.

(తె).—పగయీఁగుట, నూడు.

వైరస్యము. సం. వి. అ. న. విరసత్వము: (తె).—వెగటు, జేదు, వెక్కసము.

వైరాగి. సం.వి. న్. పుం. బైరాగి: చూ, సన్యాసి.

వైరాగ్యన్యాయము. అం. ఒకానొక న్యాయము.

వైరాగ్యము. సం. వి. అ. న. 1. విరాగత్వము, విషయేచ్ఛారహితత్వము: కైవల్య, భగము. (అవ్య).—అ; అం. 2: చూ, ఐశ్వర్యములు; పా. 3. దీనికి ఉపమానము.—మహర్షులు.

వైరారోహము. సం. వి. అ. పుం. అంతకంతకు చలమెచ్చెడి గొప్పయుద్ధము: చూ, హోరము. 2 (యుద్ధము. ౧౮.)

వైరాలు. దే. వి: చూ, రూ-వయిరాలు.

వైరి. సం. వి. న్. పుం: చూ, శత్రువు.1.

వైరించు. సం.అ.క్రి. పగగొను: చూ, నూడుకొను.

వైరూప్యము. సం. వి. అ. న. విరూపత, విరూపత్వము.

వైల. దే.వి: చూ, రూ-వయిల. [విలక్షణత్వము.

వైలక్షణ్యము. సం. వి. అ. న. విలక్షణత,

వైలక్ష్యము. సం. వి. అ. న. విలక్షత్వము, విస్మయాన్వితత్వము.

వైవధికుఁడు. సం. వి. అ. పుం. కావడిమోసెడువాఁడు (చూ, భారవాహుఁడు.)

వైవర్ణ్యము. సం. వి. అ. న. 1: కాలిక, వివర్ణత. (తె).—కాలిక, వెలవెలన, వెలవెలపాటు, వెల్లఁబాటు, విన్నన, విన్నఁబాటు. తద్వి.—వెల్వెల్ల; అం. 2: చూ, సాత్త్విక భావములు.

వైవశ్యము. సం. వి.అ. న. వివశత, వివశత్వము.

వైవస్వతుఁడు. సం. వి. అ. పుం.1: చూ, యముఁడు; 2. శని: చూ, రాహువు. 2; అం. 3: చూ, మనువులు.

వైవాహికఘటంబులు. సం. వి. అ. పుం. బ. అయిరేని: చూ, వారివాణము (భాండము.8.౨.)

వైవాహికము. సం.విణ.వివాహసంబంధమైనది: ఔద్వాహికము, వైవాహేయనము.

వైశసము. సం. వి. అ. న. కీడు: చూ, హాని. 2.

వైశాఖము. సం. వి. అ. పుం. 1 =వేసఁగి.ఎండకారు. వైశాఖమాసము: చూ, మాసములు; 2: కరఘర్షణము, కరధర్షణము, కరఘర్షి, క్షుబ్ధము, ఖజ, ఖజకము, తక్రాటము, దండము, దధిచారము, మంథరము, మంథము, మంథనము, మంథానము. (తె).—కవ్వము, తరిగోల. తద్వి.—కవ్వపు గుత్తికి.- ౧. కుటరి. (తె).—గుత్తికవ్వము; ౨: (తె).—ముద్దకవ్వము; అం. 3: చూ, పుంస్థానకములు; 4: చూ, విలుకానిస్థానము. (వైశాఘము అని కొందఱు.)

వైశాఖరేచితము. అం: చూ, కరణములు.

వైశాఖి. సం. వి. ఈ. స్త్రీ. విశాఖానక్షత్రముతోఁ గూడినపున్నమ: చూ, హరివాసరము (పున్నమ.) [2 నేర్పు: చూ, సామర్థ్యము.1.

వైశారద్యము. సం. వి. అ. న. 1: చూ, వైదుషి;

వైశాల్యము. సం. వి అ. న: ఉరరి-ఉరి-ఊరరి-ఊరి-ఊరురి, పరిణాహము. (తె).—పట్టు, పరపు-పరుపు, విప్పు, విరివి, విరివిడి, వితివి, వెడలుపు-వెడల్పు-వెలుపు; 2. పొడుగును వెడల్పుచేతగుణించఁగా వచ్చినసంఖ్య (ఏరియా): విస్తీర్ణము, చతురము, చతురస్రము. (తె).—చేదరము, చేవుకము-చౌకము. తద్వి.—నాలుగుమూలలుగలభాగము:-విస్తీర్ణము, చేతురము, చతురస్రము. (తె).—చేదరము, చేవుకము-చౌకము.

వైశికము. సం. వి. అ. న. 1. కపటము: చూ, వ్యాజము. 1; 2. భోగముతనము; విణ. 3. భోగముదానిది; 4. దూష్యము; అం. 5. చూ, సప్తాధికరణములు (చూ, కామము 816 పుట.)

వైశికుఁడు. సం. వి. అ. పుం. 1. బహువేశ్యోప భోగరసికుఁడు: కుంభుఁడు. (తె). —ముండరి. (చూ,విటుఁడు); అం. 2: చూ, నాయకులు.

వైశేషికము. సం. వి. అ. పుం. సప్తపదార్థములను చెప్పునట్టి తర్కశాస్త్రము.

వైశేషికాంశ. అం. ఏగ్రహంబునకైనను షోడశవర్గు చేయగా పదుమూఁడువర్గములు స్వవర్గంబులు వచ్చెనేని వైశేషికాంశయగును.

వైశేషికుఁడు. సం. వి. అ. పుం. సప్తపదార్థములనుచెప్పునట్టితర్కశాస్త్రముసెఱిఁగినవాఁడు.

వైశ్య. సం. వి. అ. స్త్రీ. 1. కోమటిది: అర్య, అర్యి, వాసెత, విడంగ: (చూ, భార్య.1-౮౧); 2. కోమటికులము: చూ, సంతతి. 1; 3. బాధదేవి: చూ, స్వాహా. 2. [పతము. (3)

వైశ్యవృత్తి. అం: కృషి, వాణిజ్యము, పాశు

వైశ్యుఁడు. సం. వి.అ. పుం.=వాసె: అర్యుఁడు, ఊరవ్యుఁడు, ఊరుజుఁడు, ఊరూథ్యుఁడు, కాయుఁడు, కార్పటికుఁడు, కుబేరుఁడు, ద్విజన్ముఁడు, ద్విజుఁడు, భూమిస్పృశుఁడు, వణిక్కు, విట్టు, విశుఁడు. (తె).—కోమటి, తోడపుట్టువు, తోడబిడ్డ, నల్లనయ్య, నాణెకాఁడు, బచ్చు, బేరి, బేహారి- బేహారి, మూఁడవకొలము మనిసి, సంసారి. తద్వ.- ౧. (తె) వాసె; ౨. (తె) వయిజోతి-వైజోతి; 3. కోమటిపేరున కనుబంధము. (సం) శ్రేష్ఠి. (తె). సెట్టి. (చూ, 960 పొరట.); ౮: చూ, గుప్త: (చూ, శర్మ.)

వైశ్యులు. అం: చూ, మనుష్య వర్ణములు.

వైశ్రవణుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు. [బ్రాహ్మణము.

వైశ్వదేవకాండములు. అం: చూ, తైత్తిరీయ

వైశ్వదేవము. సం. వి. అ.న. 1. విశ్వదేవతలను గూర్చిచేసెడు హోమాది: చూ, కర్మములు; విశ. 2. విశ్వదేవ సంబంధమైనది.

వైశ్వదేవసమయము. అం. (అశుభము): చూ, గ్రహసమయములు.

వైశ్వానరుఁడు. సం. వి. అ. పుం: చూ, వహ్ని.1.

వైషమ్యము. సం. వి. అ. న. విషమత్వము:(తె) ఒడుదొడుకు, వేఱిమి: చూ, వ్యత్యయము.

వైషయికము. సం. విశ.1. విషయసంబంధమైనది; అం.2: చూ, ప్రేమపంచకము. [నములు.

వైష్ణవము. సం. వి. అ. న. 1. విష్ణువే దేవుఁడు అను ఒక మతము: చూ, మతములు; విశ. 2. విష్ణు సంబంధమైనది; అం. 3. విష్ణుప్రతిపాద్యము. (౬ అంశములు ౮౦౦౦ శ్లోకములు): చూ, పురాణములు; 4: చూ, పుంస్థానకములు.

వైష్ణవబ్రాహ్మణులు. అం: చూ, ఆంధ్రులు 653 పొరట. (వీరు కృష్ణయజుర్వేదులు. ఆపస్తంబసూత్రప్రవర్తకులు. శ్రీపాంచరాత్రోక్త పంచసంస్కారపరులై వైష్ణవేష్ట్యాదికము లొనర్చి వైష్ణవత్వమునొంది విశిష్టాద్వైత మతప్రవర్తకులైనవారు)[వచ్చెనేని వైష్ణవాంశ.

వైష్ణవాంశ. అం. పదివర్గంబులు స్వవర్గంబులు

వైష్ణవి. అం: చూ, మాతృకలు.

వైష్ణవీభైరవతంత్రము. అం: చూ, తంత్రములు.

వైష్ణవుఁడు. సం. వి. అ. పుం. విష్ణుభక్తుఁడు, తిరుముడి: చూ, స్వస్తిముఖుఁడు. 1.

వైసారిణము. సం. వి. అ. పుం. చేఁప: చూ, మత్స్యము. 1.

వైసిక. వై. వి: చూ, రూ-వయిసిక.

వైస్వర్యము. సం. వి. అ. న. 1. విస్వరత్వము, ఎలుఁగురొయిక్క శాలుపాటు; అం. 2: చూ, సాత్త్వికభావములు.

వైహాయనము. సం. విశ: చూ, వైవాహికము.

వైహాయసి. అం: చూ, ముఖరజ్జువులు.

వైహాళి. దే. వి. పెద్దసభ: చూ, సభ. 2.

వైళము. దే. క్రి. విశ: చూ, రూ-వయిళము

## వొ

**వొ.** వా. అప. పదాది నిషిద్ధాక్షరములలో నొకటి: సూ, ౮. 5. (వాడుకయందువొంక, వొంగు,వొంద,వొడి,వొడ్డు,వొడ్డు,వొమ్మంగి యను గ్రామము, వొట్టి, వొల్లమ్మ ఇత్యాది పదములు కలవు. ఇవి నిషిద్ధములు.)రూ-వో.

## వో

**వో.** వా. అప: చూ, రూ-వొ.

**వోఢ.** సం. వి. ఋ. పుం. 1: చూ, సారథి; 2. మోపుమోయువాఁడు: (తె).—మోపరి. (చూ, భారవాహుఁడు)

**వోదము.** సం. విశ. తడిసినది: చూ, స్తిమితము.2. (తడియుటకు.-చూ, స్తేమము)

**వోదూరు.** వా. వి. (ఓదూరు, ఓంకారపురము) దాక్షారామమునకు చెంతనున్న గ్రామము. ('వో' నిషిద్ధము)

## వ్య

**వ్యంగకము.** సం. వి. అ. పుం. కొండ: చూ, పర్వతము.

**వ్యంగము.** సం. వి.అ. పుం.1. కప్ప: చూ,హరి.12.

**వ్యంగుఁడు.** సం.విశ.కొనటి: చూ,సూరసూతుఁడు

**వ్యంగ్యము.** సం. వి. అ. పుం. 1=వెంగలి. వ్యంజనచేతఁ దెలియఁదగిన యర్థము; విశ. 2.= వింగడము: చూ, వ్యత్యయము.

**వ్యంజకము.** సం. వి. అ. పుం: అభినయము, ఆకృతి, చేష్ట, చేష్టితము, భావబోధకము, సంజ్ఞ.(తె).-చేసన్న. (అర్థము సువ్యక్తము గాఁజేయునది అభినయము=దీనిచేత నభిముఖముగా నర్థము పొందింపఁబడును. హస్తవిన్యాసాదులచేత భావార్థమును దెలుపుట.)(చూ, నాటకము.)(చూ, ఉద్ధతము.2.) 1. తద్విశేషములు:-(౧) నాట్యము ఆఱువిధములు.- ౧ తాండవము, ౨ నటనము, 3 నాట్యము, ౪ లాసము- లాస్యము, ౫ నృత్తము, ౬ నర్తనము; (౨) అభినయములు:-౧ఆంగికము, ౨ వాచికము, 3 ఆహార్యము,౪ సాత్త్వికము;(3)(చూ,అసంయుతహస్తములు); (౪):- (చూ, సంయుతహస్తములు);(౫):-(చూ,నాట్యోపయోగములైన యంగములు); (౬) (చూ, అభినయములు); (౭):-(చూ, నృత్యములు): (౮): (చూ, నృత్తహస్తములు); (౯):(చూ,అనుభావము); ౧౦. భాండోపరి నృత్తమునకు.— పేరింఖు, పేరింఖణము. (తె) పెరవణి_పేరణి-పేరిణి- పేరణము- పెక్కణము, పెక్కణము-బెక్కణ; ౧౧: (చూ, భావములు); ౧౨: (చూ, ఉపవిద్యలు 417 పొరటలో 14 గాంధర్వ వేదము); ౧3. వాక్యార్థమునభినయించుటకు.-అంగవిక్షేపము, అక్షుజము, అధిష్ఠానము, నర్తనము, నాటకము, నాట్యము, నృత్తము, నృత్యము, విష్కంభము. (తె. ప).-ఆట, ఎడాటము, కేళిక, కోపు, గొండిలి-గొండ్లి- గొంళ్ళి, చిందు, నట్టువ-నట్టువము- నట్టువు, నాటకము, పాతరలు, మలఁపు; ౧౪ కుండలాకారనృత్యమునకు.-కుండళి. (తె).- గొండిలి-గొండ్లి-గొంళ్ళి; ౧౫ కోలాటమును నృత్యమునకు.— వేష్టితము, హల్లీసకము. (తె). కొట్టము, కోలాట- కోలాటము; ౧౬. మాంతగనాట్యమునకు.- (తె): చిందు, చిందువాలు; ౧౭. అభినయాది భేదములు.- సంస్కృతమున వాడఁబడునవి:- అంజలి; అరాళము; అర్ధచంద్రము; అర్ధపతా

శము; అలపద్మము; అవహిత్థము; ఉత్తానవం
చితము; ఉత్సంగము; ఊర్ణనాభము; కటకా
ముఖము; కపిత్థము; కర్కటము; కర్తరీ
ముఖము, కర్తరీస్వస్తికము; కలశము, చతు
రము; గజదంతము; డోలము; తామ్రచూడ
ము; త్రిశకుత్తు; భావబోధకము, భ్రమరము;
మకరము; ముకుళము; ముష్టి; మృగశీర్షకము;
రింఖ; లాంగూలము; వర్ధమానము; వివర్తన
ము; విష్కంభము; శిఖరము; శుకతుండము,
సందంశము; సర్పశిరము. (తెనుగున
వాడఁబడునవి.) కరణములు;
కుఱుచేలు; గుజేరాతి; చౌనరి, జక్కిణి; పద
చౌళి; బోగమాట; ౧౫. వీరులనృత్యమునకు.-
వీరజయంతిక; ౧౯. మల్లరంగమునకు.-(తె):
పెక్కణము; ౨౦. నృత్తగీతవాద్యమునకు.—
తౌర్యత్రికము, లాస్యము; ౨౧. కపటనాట
కమునకు.—నటనము (మిగతవానికి "చూ,
హల్లీసకము."); 2. వ్యంగ్యార్థమును దెలి
పెడి శబ్దము: చూ, శబ్దము. 2.

వ్యంజన. సం. వి. ఆ. స్త్రీ. ఒకశబ్దవృత్తి:
చూ, వృత్తి. 4. (చూ, అభిధ) (చూ,
వ్యంజనములు.

వ్యంజనము. సం. వి. అ. న. 1. కూర: చూ,
శాకము. 1; తద్వి.—౧. (తె) దప్పళము,
కొళంబు, తొందళము; ౨: (తె). పులుసుఁ
గూర - పుల్లఁగూర; 3: చూ, లేహ్యము;
౪: చూ, సంబారము; 2. ఆలుమగలగుఱి:
చూ, భగము. 12; 3. గుఱుతు: చూ,
లక్షణము. 1; 4. మీసము: చూ, శ్మశ్రు
వు; బ. 5. హల్లులు, పొల్లులు. హల్లుల నిజ
రూపములకు వ్యంజనములు (పొల్లులు) అని
పేర్లు. ఉదా.—క్, ఖ్, గ్, చ్, ట్,
న్, మ్, య్, ర్ మొ; 6. పర్యగ్నికరణాది
పశుసంస్కారము: చూ, వహ్ని. 1.

వ్యంజనములు. అం: శబ్దశక్తిమూలము, అర్థశక్తి
మూలము, ఉభయశక్తిమూలము (3).

వ్యంజనయతులు. అం: చూ, యతులు.

వ్యంజితము. సం. విణ. బయలుపఱుపఁబడినది:
ఆవిష్కృతము, ప్రకటితము, ప్రకాశము,
బహిరంగము; తద్వి.—బయలుపడినది.—
ప్రకాశము, బహిరంగము. (చూ, శోభితము.)

వ్యంసకుఁడు. సం. వి. అ. పుం: చూ, వంచకుఁడు.

వ్యంసికుఁడు. సం. వి. అ. పుం. మాయాకారుఁ
డు, గారడివాఁడు: చూ, వ్యాళగ్రాహి.

వ్యంసితము. అం: చూ, కరణములు.

వ్యక్తము. సం. విణ. 1. తెల్లమైనది: చూ,
స్పష్టము; 2. తెలియఁబడినది: చూ, స్పష్ట
ము; అం. ౮: చూ, లక్ష్యములు.

వ్యక్తి. సం. వి. ఇ. స్త్రీ. జాతికివేఱై జాతికి
ఆశ్రయమైన రూపము. [2: చూ, సమర్థుఁడు.

వ్యక్తుఁడు. సం. విణ. 1: చూ, విశారదుఁడు. 3;

వ్యగ్రుఁడు. సం. విణ. 1. వేగిరపడువాఁడు:
చూ, వేగిరకాఁడు; 2. ఒకటతగిలిన మనసు
గలవాఁడు. [చూ, సురఁటి.

వ్యజనము. సం. వి. అ. న.=వీవన. విసనకఱ్ఱ:

వ్యడంబకము. సం. వి. అ. పుం. ఆముదము*:
అమండము-ఆమండము, ఉచకము, ఉత్తాన
పత్రకము, ఏరండము, కలభి, గంధర్వ
హస్తకము-గంధర్వహస్తము, చంచువు,
చిత్ర, చిత్రకము, త్రిపుటీఫలము, డింబము,
పంచాంగులము, మండము, రుచకము,
రుబుకము, వర్ధమానము, వాతఘ్నము,
వ్యాఘ్రపుచ్ఛము. (తె).—ఆముదపుఁజెట్టు.
తద్వి.—౧: ఉత్తానపత్రకము, రక్తైరండము,
వ్యాఘ్రము, వ్యాఘ్రతలోపము, హస్తి
కర్ణి. (తె).—పేరాముదపుఁజెట్టు; ౨: వన
యేరండము. (తె) అడవియాముదము; 3:
అతిబల, ఉరుబుకము- ఉరుబూకము.
బుష్యప్రోక్త:-బుశ్యప్రోక్త, (తె)

చిట్టాముదపుఁజెట్టు. తద్వి.—ముత్తవపుల గమునకు:-(చూ, సహదేవ.)

వ్యతికరము. సం. వి. అ. పుం. 1. క్షోభము: చూ, సంతాపము; 2. ఆపద, వ్యసనము: చూ, విపత్తు; 3. పరస్పరమేళనము.

వ్యతిక్రమము. సం. వి. అ. పుం. క్రమవిపర్యయము, అక్రమము.

వ్యతిరిక్తము. సం. విణ. 1. వేఱుపడినది: చూ, విభాజితము; 2. మాఱుపడినది.

వ్యతిరేకము. సం. వి. అ. పుం. 1. వేఱు: చూ, వ్యత్యయము; అం. 2. వ్యతిరేకాలంకారము: చూ, అలంకారము. 3. ("ఉపమానోపమేయములందొకదానికి విశేషము విరుద్ధముగఁజెప్పుట. ఉదా.—నగములవలె ధీరులున్నతులెగాని ప్రకృతికోమలులు.")

వ్యతిరేకుఁడు. సం. వి. అ.పుం: చూ, శత్రువు. 1.

వ్యతీపాతము. సం. వి. అ. పుం. 1. యుద్ధమున వెనుదీయుట; 2. అత్యుత్పాతము; అం. 3. (వ్యతీపాత్తు): చూ, యోగములు.

వ్యత్యయము. సం. వి. అ. పుం: అతిక్రమము, అతిపాతము, అత్యయము, అత్యాదానము, అవాచీనము, ఆలస్యము, ఉపాత్యయము, ఉల్లంఘనము, చపలత, పర్యయము, ప్రపంచము, వికటము, విపర్యయము, విపర్యాసము, వైపరీత్యము, వ్యంగ్యము, వ్యత్యాసము, వ్యాఘూర్ణనము. (తె).— అకటవికటము-అకటావికటము, అదవద, అల్లకల్లోలము-హల్లకల్లోలము, ఈరతార, ఉత్తలము, ఎడమడుగు-ఎడమడువు, ఒఱవ, కక్కిరిబిక్కిరి, గచ్చెవిచ్చె, చిదగోద, తడఁబాటు, తబ్బిబ్బు, తారుమాఱు-తాఱుమాఱు, తిబిరి, తిరుగుడు, తుటారము, తెఱవుమఱవు, పల్లట-పల్లటము, పెడ, మాఱుదల, మాఱుపాటు, మించేదల, మీఱుట, వింగడము, విటతటము-విటతాటనము- విటతాటము- వీటతటము- వీటతాటనము-వీటతాటము, వీడుపాటు, వీడ్పాటు, వెగటు. తద్వి.-౧. వైషమ్యము. (తె).- ఒడుదొడుకు, వేటిమి; ౨: అంతరము, అర్థభేదము, అవచ్ఛేదము, ఆపీతము, ఉపజాపము, గండకము, ఛిన్నము, ప్రకారము, భిద, భేదము, వర్ణము, విశేషము, వ్యతిరేకము, వ్యత్యయము, వ్యవచ్ఛేదము. (అవ్య).- అంతరము, ఎ; (తె).—అరమర-అఱమర-అరమరము, అరమరిక-అఱమరిక, అఱ, ఎడమడుగు-ఎడమడువు, ఎరవు, కేవీసు, చిరమర, పెనపు, పొరపు, బిద్దము, బెరుకు, మెరమెర, రెండు, వాసి, వింగడము, విరిపోటు, వేర్పాటు, వేఱడము, వేటిమి, వేఱు, వేఱుపాటు, వేఱుబండము; ౩:-(చూ, వ్యస్తము. 1.). ("చూ, హల్లకల్లోలము") (చూ, యద్వ; చూ, అహో. (తె) మారుదల-మాఱుదల; (సం).—అథ-అథో.)

వ్యధికరణతత్పురుషము. అం. భేదమయినయాధారముగలది: చూ, సమాసము.

వ్యత్యస్తమగు. మి. అ. క్రి: చూ, వేఱుపడు.

వ్యత్యస్తము. సం. విణ. వ్యత్యాసపడినది, తడఁబడినది: విపరీతము, విపర్యము.

వ్యత్యాసము. సం. వి.అ. పుం: చూ, వ్యత్యయము.

వ్యథ. సం. వి. ఆ. స్త్రీ.=వెత- వెతారము. బాధ: చూ, శోకము.

వ్యథము. సం. వి. అ. పుం. తొలిపుచ్చుట.

వ్యధికరణము. అం: చూ, పూర్వావాదములు.

వ్యథితము. సం. విణ. 1. బాధింపఁబడినది: చూ, వేధితము, బాధితము; 2. తొలిపుచ్చఁబడినది.

వ్యధ్వము. సం. వి. అ. పుం. చెడ్డత్రోవ: చూ, సృతి. 1 (మార్గము 1-౯.)

వ్యపదేశము. సం. వి. అ. పుం. మిక్కిలి కపట

ము: చూ, వ్యాజము. 1.

వ్యపదేశిన్యాయము. అం. ఒకనికి నొక్కఁడె కొడుకున్నయెడల వానినే జ్యేష్ఠుఁడనియు వానినే కనిష్ఠుఁడనియు వ్యవహరించిన రీతి.

వ్యపేతము. సం. విణ. మిక్కిలితొలఁగినది: చూ, విమోచనము.

వ్యభిచరించు. సం. అ క్రి. 1. తప్పిచరించు; 2: బజాఱించు, ఱంకాడు, ఱంకుపోవు.

వ్యభిచారగుణములు. అం: పరస్త్రీలఁదలఁచుట, వారితో నేకాంతమాడుట, వారిదోషముల నెన్నుట, వారితోఁబరిహాసమాడుట, వారి సైగసేయుట, వారినిఁ బొందఁగోరుట, వారి పొందునకైఁ బ్రయత్నించుట, అందుకుఁ దగినచేష్టలను గనఁబఱచుట. (8)

వ్యభిచారము. సం. వి. అ. పుం. 1. తప్పిచేరించుట; 2: (తె).— చీఁకటితప్పు, పంపు, పడుచేఁజేఁత, పడుపు, పయాట, బజాఱము- బాజాఱము, మిండరికము, రంకు- ఱంకాట- ఱంకు,రిజాలా,లోఁదప్పు, వెలిచేవి.

వ్యభిచారీభావములు. అం: చూ, సంచారీభావములు. [చూ, స్వైరిణి.

వ్యభిచారిణి. సం. వి. ఈ. స్త్రీ. ఱంకుటాలు:

వ్యయ. అం: చూ, సంవత్సరములు.

వ్యయము. సం. వి. అ. పుం. 1.=వెచ్చము: అపచితి. (తె).—ఖర్చు, తగులుడు, తగులుదల, తగులుబడి, పెట్టుబడి, వాడకము, వెచ్చము; అం. 2. వ్యయస్థానము. లగ్నమునకుపండ్రెండవ యిల్లు: చూ, భావములు.

వ్యయించు. సం. స. క్రి: కొట్టుపడు, చిందు, వెచ్చించు, వెచ్చపెట్టు. తద్వి.—(అ. క్రి).- వెచ్చపడు, వెచ్చపోవు.

వ్యయితము. సం. విణ. వెచ్చింపఁబడినది.

వ్యర్థభాషణుఁడు. సం.విణ. (తె)ఎళావళికాఁడు.

వ్యర్థమగు. మి. అ. క్రి: (తె).— ఆఱడిపడు, ఆఱడిపెట్టు, ఆఱడిపోవు- ఆఱడివోవు- ఈటువోవు, ఉడివోవు, గొడ్డువోవు, చెన్నఁటివోవు, పొనుఁగుపడు, పొనుపడు-పొన్పడు, పొలివోవు, పొలువడు- పొల్లవడు-పొల్లువడు, పొల్లవోవు, బీఱువడు, బీఱువాఱు, బీఱువోవు, ముండమోయు, మేల్కనఁబోవు, రిత్తవోవు, వమ్మువోవు, వీటఁబోవు, వీసరపడు, వీసరపోవు-వీసరవోవు, నుసిపోవు.

వ్యర్థము. సం. విణ. 1.=వమ్ము-వాయము: అప్రయోజకము, అప్రయోజనము, నిరుపయోగము, నిరర్థకము, నిష్ప్రయోజకము, ముధ. (అవ్య).—వృథ-వృథా. (తె.ప).— ఆటమట- ఆటమటము, ఆటమర, అడి, ఆఱడి, ఈటు, ఉడి, కాసు, చెనఁటి-చెన్నఁటి, పొల్ల-పొల్లు, పోరచి, ప్రోదికోలు, బీఱు, మొక్క, లేబరము, వమ్ము, వయ్యము-వాయము, వెడ.(అవ్య).—విత-వితా. తద్వి.—వృథావృథా, వ్యాహతము. (తె) —తెకతేర, వితావిత; అం. 2: చూ, అర్థదోషములు. [వ్యసనములు.

వ్యర్థముగసొమ్ము వినియోగించుట. అం: చూ,

వ్యర్థుఁడు. సం. విణ: చూ, వ్రాజె.

వ్యవక. సం. వి. ఆ. స్త్రీ. నాఁచు*: చూ, శైవాలము. [రద్దు. (మైనస్ "—")

వ్యవకలనము. సం. వి. అ. న. తీసివేఁత,

వ్యవకలితము. సం, విణ. తీసివేయఁబడినది.

వ్యవచ్ఛిన్నము. సం.విణ.వ్యవచ్ఛేదమునొందినది.

వ్యవచ్ఛేదము. సం. వి. అ. పుం. 1. ఖండించుట; 2. భాగించుట; 3: చూ, భాగహారము; 4. తారతమ్యము: చూ, వ్యత్యయము; 5. బాణగమనము.

వ్యవధ. సం. వి. ఆ. స్త్రీ. 1. కప్పు: చూ, స్థగనము:3. మఱుఁగు: చూ, స్థగనము.

వ్యవధానము. సం. వి. అ. న: అవకాశము. (తె) తెఱప- తెఱపి: చూ, సందు. 6; 2. కప్పు: చూ, స్థగనము; 3. మఱుఁగు: చూ, స్థగనము.

వ్యవధి. సం. వి. ఇ. పుం. 1. మేర: చూ, సీమ. 1; 2: చూ, వ్యవధానము. 1.

వ్యవసాయము. సం. వి. అ. పుం. 1. ప్రయత్నము: చూ, సన్నాహము. 2; 2. కృషి: చూ, సేద్యము.

వ్యవసాయి. సం. విశే. (న్. ఈ. న్): చూ, సేద్యకాఁడు. తద్వి.- (తె): —పాలికాఁపు, పాలిమేట్టము, పాలివాఁడు, పాలేరు, పాలేరువాఁడు.

వ్యవసితము. సం. వి. అ. న. 1. నిశ్చయము: చూ, సత్యము. 1; 2: చూ, వ్యవసాయము. 2; విశే. 3. అనుష్ఠింపఁబడినది; 4. నిశ్చయింపఁబడినది: చూ, స్థితము. 3; 5. మోసపుచ్చేఁబడినది: నికృతము.

వ్యవస్థ. సం. వి. ఆ. స్త్రీ. శాస్త్రనిరూపిత.

వ్యవస్థానుఁడు. సం. వి. అ. పుం: చూ, విష్ణువు 1.

వ్యవస్థితము. సం. విశే. వ్యవస్థచేయఁబడినది.

వ్యవహరించే. సం. అ. క్రి. 1. వివాదము చేయు; స. క్రి. 2. వాడుక చేయు.

వ్యవహర్త. సం. వి. ఋ. పుం. 1. న్యాయాధిపతి: చూ, స్వామి. 3; 2. వ్యవహరించేవాఁడు: కార్యకర్త, కార్యదక్షి, కార్పరి, ఘటుఁడు, వ్యావహారికుఁడు. (తె) పనివాఁడు, వితమరి, హరువుకాఁడు-హర్వుకాఁడు. తద్వి.- మహాశూద్రుఁడు.

వ్యవహారపదములు. అం: ఇవి పదునెనిమిది:- ౧. ఋణాదానము, ౨ నిక్షేపము, 3 సీమావివాదము, ౪ స్వామిపాల వివాదము, ౫ అస్వామి క్రయము, ౬ దత్తాప్రదానికము, ౭ క్రీతానుశయము, ౮ సమయానపకర్మము, ౯ వేతనాదానము, ౧౦ ద్యూతసమాహ్వయము, ౧౧ వాక్పారుష్యము, ౧౨ దండపారుష్యము, ౧౩ సాహసము, ౧౪ విక్రయాసంప్రదానము, ౧౫ సంభూయ సముత్థానము, ౧౬ స్తేయము, ౧౭ స్త్రీసంగ్రహణము, ౧౮ స్త్రీ పుంసయోగము (అన్యాయవాదిని శిక్షించి న్యాయవాదిని రక్షించుటకై నిర్ణయములను తెల్చి ఆ ప్రకారము జేయువఁగలందులకుపయోగించెడివై యున్నవి. ఇవె వ్యాజ్యములనఁబడుచున్నవి. ఇందుకు బంగాళా పండితులు హూణప్రభుపోషితులై సకలవిధ సందేహ పరిహారకములుగా జగన్నాథ తర్క పంచాననీయము, జీమూతవాహనీయము అను ప్రబలగ్రంథములఁజేసిరి. ఇత్యాది: చూ, ధర్మములు; (జాతిధర్మములు.)

వ్యవహారము. సం. వి. అ. పుం. 1. తగవు: చూ, యుద్ధము; 2. న్యాయము: చూ, సత్యము. 1; 3. వాడుక, పాడి, మందలింపు; 4. జూదము: అక్షవతి, అపహారము, ఆకర్షము, కైతవము, గ్లహము, చుంచురి, తింతిడి, దాయము, దురోదరము, దేవనము, ద్యూతము, నృత్తము, పణము, పూయము, సభ. (తె).- ఒడ్డనము, ఒడ్డు, జూజము-జూదము-నెత్తకమ్మ, నెత్తము, పందియము- పందెము- పన్నిదము, పాళి, ముడియ, రో-రోయి, వెల. తద్వి.—౧: కరిఖలము, క్రీడాద్యూతము. (తె).— వేడుకజూదము; ౨: పాటకము; 3: (తె) నెత్తము, సొగటము-సొగటాలు; ౪: (తె) పులిజూదము; ౫: దాయము; ౬: అక్షము, ఆకర్షము, అక్షి, దేవకము, దేవనము, చేలని, పాశకము, శారము, శారి. (తె). — అడ్డసాగులు-అడ్డసాళ్లు, కవలు, కాయ, నట్టు, నామములు, పాచిక-పాసిక, సారె, సొగటము-సొగటాలు; ౭: ప్రాణిద్యూతము, సమాహ్వయము; ౮: (తె) పగడసాలు;

౯. జూదమాడెడి పలకకు:-చూ, శారిఫలము; ౧౦. పాఠెలపోఁతకు.-(తె): పాళి; ౧౧. జూదమాడెడి కంబళికి:-పర్యాణము: ౧౨. పాచికలు గవ్వలులోనగువాని పొర్లికకు.- (తె).-పన్నిదము; ౧౩. పందెములోని ధనాదికముసకు.-పణము. (తె).— పందియము-పందెము-పన్నిదము; ౧౪. పాచికల మీఁది ఒంటిచుక్కకు.— (తె): పగడ; వ్రాయి; ౧౫. జూదములోని జెగడముకు.-పణము; ౧౬. జూదముల భేదములు:- కిరికము; చరము; నయము; ౧౭. తెనుఁగునవాడఁబడుపందెము:-సోళాందొప్పి-సోళాఁదొప్పి-సోళాదొప్పి; ౧౮: చుంచులికి; ౧౯. పగడపాలకాయకు.-(తె): సారె; 5.=బేరము-బేహారము- బేవరము, వ్యాపారము: చూ, వర్తకము. 1.

వ్యవహారి. సం. వి. ఇ. పుం.=బేహారి-బేరి. వర్తకుఁడు: చూ, సార్థవాహుఁడు.

వ్యవహితము. సం. విణ. వ్యవధానముగలది.

వ్యవాయము. సం.వి. అ.న. 1. తేజము: చూ, వెలుతురు. 1; పుం. 2. మఱుఁగు, కప్పు: చూ, స్థగనము; 3. గ్రామ్యధర్మము: చూ, సంయోగము.

వ్యష్టి. సం. వి. ఇ. స్త్రీ. సమిష్టిలేమి: ఒంటరిపాటు. “వ్యష్టిసోదరులు ”

వ్యసనము. సం. వి. అ. న. 1.=వెసనము. ఆపద: చూ, విపత్తు; 2. ఆసక్తి: చూ, వాంఛ; 3. పాపము: చూ, వృజినము: 4.=వెసనము. దుఃఖము: చూ, శోకము; 5. అపాయము: చూ, హాని. 2; 6. నిష్ఫలమైన ప్రయత్నము: చూ, సన్నాహము. 2; 7. దైవము వలనియనిష్టఫలము; 8: కుతూహలము. (తె) తమి, వళావళి, వెంటము, వేడబము, వేడుక-వేడ్క (చూ, వలపు. 2.)

వ్యసనములు. ౯: (కామక్రోధముల వలనఁ బుట్టిన దోషములు) [ఇవి యేడు.—౧ పానము (కల్లుద్రాగుట), ౨ స్త్రీలఁగూడుట, 3 మృగయ (వేఁటాడుట), ౪ ద్యూతము (జూదమాట) (ఇవి కామమువలనఁబుట్టినవి.), ౫ వాక్పారుష్యము (కఠినముగఁబలుకుట), ౬ దండపారుష్యము (కఠినదండనము), ౭ అర్థదూషణము (ధన మూఱక ఖర్చుచేయుట) (ఇవి కోపమువలనఁ బుట్టినవి.)]: సప్తవ్యసనములు.

వ్యసనార్తుఁడు. సం. విణ: ఉపధూపితుఁడు, ఉపప్లుతుఁడు, ఉపరక్తుఁడు. [బ్బ అనునవి.

వ్యసనాశ్చర్యము. వా. ౯. అబ్బ- అబ్బా-అబ్బ

వ్యస్తము. సం. విణ. 1. వేఱుపడినది: భిన్నము. తద్వి.—ప్రభిన్నము; 2. వ్యాకులతఁబొందినది; 3. వ్యాపించినది: చూ, హిండితము.

వ్యళీకము. సం. వి. అ. న. 1.ఇష్టములేనిది(పని): అప్రియము, అళీకము, వ్యళీకము; 2: అకార్యము, కటువు, కాకృత్యము, కాపీనము, దుర్గుణము, దౌరాత్మ్యము, దౌర్జన్యము, దౌష్ట్యము, ద్రోహము, సాహసకృత్యము. (తె).— అఱగొండెతనము-అఱగొండెము-అఱగొట్టెము, అఱగొడ్డెము-అఱగొడ్డెము, కానిపని, కొఱగామి, గొట్టు, చెడ్డపని, జోలిమి, దుండగము, గుండతికము, దుడుకు, మొఱకడము; 3. అచ్చెరుపాటు: చూ, వింత. 1; 4. అసత్యము: చూ, వితథము; 5. బాధ: చూ, శోకము; 6: చూ, సిగ్గు; 7. మోసపుచ్చుట: చూ, వంచన; ౮. మన్మథావేశముచేఁ జేయఁబడిన కామినీ జనాపరాధము, కాముని యపరాధము; 9. పండినపంట: చూ, సస్యము. 1; పుం. 10: చూ, సముద్రము. [చూ, విటుఁడు.

వ్యళీకుఁడు. సం. వి. అ. పుం. లంజెకాఁడు:

# వ్యా

వ్యాకరణజ్ఞానము. అం: చూ, సుగుణములు.

వ్యాకరణజ్ఞుఁడు. సం. విణ: చూ, వైయాకరుణుఁడు. వయ్యాకరుణుఁడు (అనికొందఱు.)

వ్యాకరణము. సం. వి. అ. న. 1: శబ్దశాస్త్రము: ఈ, తంత్రము, లక్షణము, వ్యాకృతి. (తె).-లక్కనము-లచ్చెనము: చూ, శాస్త్రములు; అం. 2: చూ, శాస్త్రములు; 3: చూ, ఉపవిద్యలు. 2; 4: (చూ, వేదాంగములు) ఇది ఋగ్వేద-సామవేద-కృష్ణ యజుర్వేద-శుక్లయజుర్వేద అథర్వ ప్రాతిశాఖ్యములు అని 5 విధములు.

వ్యాకరణములు. అం: 1. శాక్త-శంభు-కుమార-ఇంద్ర- సూర్య- చంద్ర- స్మర- వాత్స్యాయన-అగస్త్య వ్యాకరణములు (9). తద్వ.-ఁ:చూ, చూర్ణి. 1; 2:సంస్కృతము, ప్రాకృతము, శౌరసేని, మాగధి, పైశాచి, చూళిక, అపభ్రంశము, ఆంధ్రము. (8).

వ్యాకీర్ణము. సం. విణ. 1. చెదరినది:చూ, హింసితము; అం. 2: చూ, వాక్యగతదోషములు.

వ్యాకులము. సం. విణ. 1. కలఁతనొందినది: వ్యాకులితము, పింజము, పింజరము. (తె).-కలంక, తటమట, తల్లడపాటు, తల్లడింపు; అం. 2: చూ, గాయకదోషములు.

వ్యాకులితము. సం. విణ: చూ, వ్యాకులము. 1.

వ్యాకృతి. సం. వి. ఇ. స్త్రీ. 1. వేఱుపఱచుట; 2. విశదపఱచుట; 3. భాషాంతరపఱచుట; 4: చూ, వ్యాకరణము.1.

వ్యాకోచము. సం. విణ. విరి, వికసించినది: చూ, సుర. (3). (రూ- వ్యాకోశము-వ్యాకోషము.)

వ్యాకోచి. సం. వి. ఈ. స్త్రీ: చూ, సంఫుల్లము.

వ్యాకోశము. సం. విణ: చూ, రూ-వ్యాకోచము.

వ్యాకోషము. సం. విణ.—పై.—

వ్యాజ్య. సం. వి. ఆ. స్త్రీ. అర్థవివరణము.

వ్యాఖ్యాత. సం. విణ. (ఋ. ఈ. ఋ): చూ, ఆఖ్యాయకుఁడు.

వ్యాఖ్యాతము. సం. విణ. 1. వ్యాఖ్యానము చేయఁబడినది; 2. చెప్పఁబడినది: చూ, సంభావ్యము. తద్వ.-వంకరమాటకు.-(చూ, శబ్దము. 2.)

వ్యాఖ్యానము. సం. వి. అ. న.=వక్కాణ: వివరణము.(తె).-ఒక్కాణ-వక్కాణ-వక్కాణము-వక్కన- వక్కాణ- వక్కాణము, ఏరుపాటు-ఏర్పాటు,కడముట్టు, వయినము-వైనము, వివరము.

వ్యాగూఢము. అం: చూ, ముఖరజ్జువులు.

వ్యాఘాతము. సం. వి. అ. పుం. 1: చూ, విఘ్నము; 2. దెబ్బ: చూ, హతి; అం. 3: చూ, యోగములు; 4: చూ, అలంకారము. 3. ("మంచిచేతనే చెడ్డచేసినట్లు చెప్పుట. ఉదా:-ఏవి లోకప్రియములో వానిచేతనే మదనుఁడు హింసించుచున్నాఁడు.")

వ్యాఘూర్ణనము. సం.వి. అ. న. తిరుగుడు:చూ, వ్యత్యయము.

వ్యాఘూర్ణితము. సం. విణ. తిరుగుడుపడినది: ఆఘూర్ణితము. ఆవృత్తము, ఉద్భ్రాంతము, పరిఘూర్ణము. [వ్యాఘ్రము. 2. *.

వ్యాఘ్రితలోపమ. సం. వి. ఆ. స్త్రీ: చూ,

వ్యాఘ్రనఖము. సం. వి. అ. న: కరంజము-కరజము-కరజాఖ్యము, ఘృతపూర్ణకము, చక్రకారకము. (తె).— పులిగోరు*; 2. పులిగోరుఅనునగ: చూ, భూషణము. 2; 3. ఒకానొక గంధద్రవ్యము: చూ, రాజార్హము. 1-౨ర; 4. ఒకానొకనఖక్షతము: చూ, స్ఫుటత (నఖక్షతము.)

వ్యాఘ్రపాదము. సం. వి. ద్. పుం. 1. ములు

వెలఁగ*: చూ, వెలఁగ. 1; 2. పుల్లవెలఁగ*: చూ, వెలఁగ. 1.

వ్యాఘ్రపుచ్ఛము, సం. వి. అ. పుం. ఆముదము*: చూ, వ్యడంబకము.

వ్యాఘ్రము. సం. వి. అ. పుం. 1. వేగి. పులి, వాలము-వాలాము: చూ, శార్దూలము. తద్వి.- పులిపిల్లను.-(సం) అగ్రము; 2. పెద్దాముదపుఁజెట్టు*: చూ, వ్యడంబకము; 3. వాఁకుడు*: చూ, స్పృశి; 4. ఉత్తరపదమైనచో శ్రేష్ఠము: చూ, శ్రేష్ఠ్యము: అం. 5: చూ, గతులు; 6: చూ, ఆసనములు. [న్యాయము.

వ్యాఘ్రముఖ న్యాయము. అం. ఒకానొక

వ్యాఘ్రాటము. సం. వి. అ. పుం: కర్కరాక్షము, కలాటీనము, కాలకంఠము, క్షిప్రశ్యేనము, ఖంజనము, ఖంజలేఖము, ఖేగమనము, చాటకైరము, భరద్వారము-భారద్వాజము. (తె).—ఏటిరింత-ఏట్రింత, కూకఁటిగువ్వ, చోకలిపిట్ట, నల్లచ్చిగాఁడు, పసులపోలిగాఁడు, పులుఁగులగదుమరి, పోలఁడు, పోలిగాఁడు, మంగలపిట్ట: (చూ, శకున; పక్షి.)

వ్యాఘ్రి. సం. వి. ఈ. స్త్రీ. వాఁకుడు*: చూ, స్పృశి. [న్యాయము.

వ్యాఘ్రోపవాసన్యాయము. అం. ఒకానొక

వ్యాజనింద. అం: చూ, అలంకారము. 3 ("నిందవలెనున్న స్తుతి. ఉదా - బ్రహ్మననఁబని లేదు. వానియొక శిరమె నలియఁజేసిన శివునపలయుఁగాని.")

వ్యాజము. సం. వి. అ. పుం. 1: అపదేశము, అయోగము- ఆయోగము, ఆటోపము, ఉపధి- ఉపాధి, కపటము- కాపట్యము, కల్కము, కాకరూకము – కాకలూకము, కుక్కుటము, కుచోద్యము, కుసృతి, కూటము, కూర్చ, కూర్చము, కైతవము, ఖేటము, గజనిమీలనము, గహ్వరము, గుహ్యము, చంద్రికాంతము, ఛద్మము, ఛలము, జంభమ్యా- జాలకము, జాలము, దంభము, నికృతి, నిభము, నిహ్నవము, నేమము, పదము, పారిహార్యము, భూమిక, మిష, లక్షము, వైశికము, శాఠ్యము, సత్రము, సూక్ష్మము, హారితము. (తె).-అడిగొంటుతనము, ఉక్కివము, ఓల, కన్ను, కవుదు-కాదు, కిటుకు, కీలు, కువాడము–కువాళము-కువ్వాడము, కయిపు-కైపు, గజెను, గబ్బ-గబ్బి, గవురు–గౌరు, గుబుసు, గుట్టు, చిటకము- చిట్టకము-చీటకము, జిత్తు, టవళిక, టాటోటు, తవళి, డంబము, డంబు, డబ్బు, తచ్చేన, దుత్తూరము, నయగారము, నెపము– నెవము, పిక్కు, పొచ్చెము, పొర, బవంతము, బూమియ-బూమె, మడత, మతకము, మెలఁత, వయిసిక-వైసిక, వెడ్డు, సట, సాకము, సాకు, సెగ్గింపు. తద్వి.—కుసృతి, సికృతి. ("చూ, హారీతము. 2."); 2. చెడ్డతనము; అం. 3: చూ, అలంకారము. 3. ("తనగుట్టు బైటఁబడకుండఁ దచ్ఛిహ్నములకు హేత్వంతరకల్పన మొనర్చుట. ఉదా.- చెలిచూచితివా! మార్గాయాసము చేతసుమీ చెమ్మటపట్టినది.")

వ్యాజస్తుతి. అం: చూ, అలంకారము. 3. ("నిందచేస్తుతి, స్తుతిచే నిందతోఁపఁ జెప్పుట. ఉదా.—గంగ! నీకు వివేకమెక్కడిది? పాపులనె స్వర్గమొందింతువు.")

వ్యాజోక్తి. అం: చూ, వ్యాజము. 3.

వ్యాజ్యగాఁడు. దే వి. వివాదపడినవాఁడు.

వ్యాజ్యము. దే. వి. (వ్యాజ్యము) తగవు- తగువు, దావా, పెనఁకువ - పెనుఁకువ, వాదు. (చూ, యుద్ధము).

వ్యాడము. సం. వి. అ. పుం.=వాలము: చూ, రూ—వ్యాళము. 1-2-3-4.

**వ్యాడాయుధము.** సం. వి. అ. న. 1: చూ, వ్యాఘ్రనఖము 1; 2: చూ, వ్యాఘ్రనఖము. 3.

**వ్యాత్యుక్షి.** సం. వి. ఈ. స్త్రీ. జలక్రీడ: చూ, విలాసము. 1.

**వ్యాదీర్ణము.** అం: చూ, చిబుక క్రియలు.

**వ్యాధి.** సం. వి. ఇ. పుం. 1. తెవులు: చూ, రోగము. 1; 2. చెంగల్వకోష్టు*: చూ, వాలుకము.

**వ్యాధిఘాతము.** సం. వి.అ. పుం: చూ, రేల*.

**వ్యాధితుఁడు.** సం. విశే. 1: అపటువు, అభ్యమితుఁడు, అభ్యాంతుఁడు, ఆతురుఁడు, ఆమయావి, ఉష్ణకుఁడు, గది, గ్లానుఁడు, గ్లాస్నువు, పాశి, మందుఁడు, రోగి, వికృతుఁడు, వ్యాధిస్థుఁడు. (తె).- తెగులుగొంటు- తెవులుగొంటు- తెవ్లుగొంటు, నొప్పిగుంటి, నోవరి. తద్వి.- ౧: జ్వరితుఁడు; ౨: అతిసారకి; ౩: శోధరోగి, శోఫరోగి. (తె) —ఉలుపఁడు—ఉల్పఁడు-ఉలుపి, వాపి; ౪. మందుభాయి; ౫: కచ్ఛురుఁడు, పామనుఁడు.

**వ్యాధిస్థుఁడు.** సం. విశే.—పై.—

**వ్యాధుఁడు.** సం. వి. అ. పుం. 1. కోయవాఁడు: అల్పతనువు, ఆక్షేపకుఁడు, కంకుఁడు, కిరాతుఁడు, గుహుఁడు, గైరికుఁడు, చంచుఁడు (చంచువు), నిలింపుఁడు, పులిందుఁడు, భిల్లుఁడు, మృగయుఁడు, మృగవధాజీవుఁడు, మృగాజీవుఁడు, మృగాదనుఁడు, లుబ్ధకుఁడు-లుబ్ధుఁడు, వింధ్యుఁడు, శబరుఁడు, శైలికుఁడు. (తె) —ఆకరి, ఆనాది, ఎనకరి, ఎఱ్క, ఎఱుకవాఁడు, ఏఁకరి, ఏనాది, కొరపంజి, కోయ, కోయవాఁడు, చెంచు, చెంచువాఁడు, చోటిగాఁడు, పటరి, పట్టువాఁడు, పరికి, బోయ-బోయఁడు- బోయి, వేఁకరి, సింగఁడు. తద్వి.—౧: కొండవాఁడు; ౨: నిషాదుఁడు; పుల్కసుఁడు-పుల్కసుఁడు-పుక్కసుఁడు; ౩: (తె). మందులవాఁడు; 2: ౧. జాత్యాచారాదులచేత నిందితుఁడు:-దుష్టుఁడు, దురాచారుఁడు. (తె) అడిబండ, ౨. కుత్సితుఁడు (కుటిలహృదయము గలవాఁడు. ఇందులఁ బర్యాయపదములు ప్రయోగానుసరణినిబట్టిఁ గొన్నిచోట్ల ౧వ అర్థముయొక్క భావమును జూపట్టును.): అణకుఁడు-అణుకుఁడు, అధముఁడు, అధిక్షిప్తుఁడు, అన్యజుఁడు, అనేడమూకుఁడు, అనేడుఁడు, అపరాధి, అభీకుఁడు, అర్వంతుఁడు, అర్వుఁడు, అలక్ష్మణుఁడు, అవద్యుఁడు, అవముఁడు, ఆతతాయి, ఉగ్రుఁడు, ఏడమూకుఁడు, కంకరుఁడు, కంకుఁడు, కంసుఁడు, కఠినుఁడు, కఠోరుఁడు, కఠోలుఁడు, కపాలుఁడు, కపురుషుఁడు, కర్కటకుఁడు, కలాదుఁడు, కాహళి, కిష్కువు, కీటకుఁడు, కీనాశుఁడు, కుజముఁడు, కుటిలుఁడు, కుతాకువు, కుత్తు, కుత్సితుఁడు, కుప్రాయుఁడు, కుశాలి, కుశుఁడు, కృతాంతుఁడు, కృపణుఁడు, కృష్ణకర్ముఁడు, కృష్ణవర్త్మ, కౌటిలుకుఁడు, క్రూరుఁడు, క్షారితుఁడు, క్షేపుఁడు, ఖంఖటుఁడు, ఖర్పరుఁడు, ఖర్వుఁడు, ఖలుఁడు, ఖేటుఁడు, గంధవహుఁడు-గంధవాహుఁడు, ఘనాఘనుఁడు, చపలుఁడు, చలుఁడు, చుంబకుఁడు, ఝూణి, ఢుండుకుఁడు, తామసుఁడు, తుచ్ఛుఁడు, దహనుఁడు, దురాత్ముఁడు, దుర్జనుఁడు, దుర్మతి, దుర్మద్యుఁడు, దుర్మార్గుఁడు, దుర్విధుఁడు, దుర్హృదుఁడు, దుశ్శీలుఁడు, దుష్టుఁడు, దోషకారి, దోషి, ద్రోహి, నారంగుఁడు, నికృష్టుఁడు, నిష్ఠురుఁడు, పరాకుఁడు, పాండుపృష్టుఁడు, పాంసనుఁడు, పాపి, పాపిష్ఠుఁడు, పాపుఁడు, పిశునుఁడు, ప్రతికృష్టుఁడు, ప్రతిక్షిప్తుఁడు, భీభత్సుఁ

డు, ఛండుఁడు, భ్రష్టుఁడు, మ్లేచ్ఛుఁడు, రేపుఁడు-రేఫుఁడు, వికృకద్రుపు, వృషలుఁడు, వెధవ, శఠుఁడు, శిశ్విదానుఁడు, శుంఠ-శుంఠుఁడు. (అవ్య).-అస. (తె. వ.).- అడిగొంటు- అడిగొట్టు, అరజోతి- అఱజోతి, అఱవ, అలఁతి, అవదగాకి, ఆకతాయ, ఆట్లఁడు, ఆలరి, ఉక్కివుఁడు, ఉలిపి, ఉలిపికట్టె, ఉలిపిగొట్టు, ఎల్లిదుఁడు, ఏతరి, ఒఱటు, ఒఱపిఁడి, కటికి, కట్టఁడి, కట్టెఁడి, కఱతలాఁడు, కఱటి, కఱకర, కల్లరి-కల్లరీఁడు, కావరి, కావరుఁడు, కిగ్గాడి-కిగ్గాడీ-కీగాడి, కుచ్చితుఁడు, కూళ-కూళుఁడు, కుట్టుతేలు, కేడ, కొంటె, కొద్దికాఁడు, కొయ్యద్రిప్పు, కొఱతనుఱుకు, గట్టిచ-గట్టివా, గడుసరి, గడుసు, గరాసు, గుంపగొఱ్ఱ, గొంటరి, గొంటు, గొంటుకాఁడు, గొడ్డ, గోపు, చిలిపి, చిలుమువాలు, చెట్ట, చెడగరము-చెణగరము, చెడుగఁడు, చెడుగు, చెడుజాతి, చెనఁటి-చెన్నఁటి, చెరపంజోట-చెరపవచేట, చెరికి, చేట్లకొఱవి, చేండి, టంకు, టక్కరి, టవలి, టవలికాఁడు, టాటోటు, టాటోటుకాఁడు, దవలికాఁడు, తక్కులాఁడు, తజ్జ-తజ్జు, తిప్పకాయ, తుంట-తుంటరి, తులువ, తూఁట-తూఁటరి-తూఁడరి, దుండగీఁడు, దుండెకాఁడు, దుడుకఁడు, దుడ్డె, దోసకారి, దోసి, నరకఁడు, నాలిబూతము, నాలిముచ్చు, నీచే, పడిసేటు, పరుస, పలుగాకి-పల్గాకి, పలుగు-పలువ, పాట్లని, పాడెగట్టు, పాలసుఁడు, పావి, పింజారి, పిసాళి, పెంకి (పెంకియ)-పెంకె, పెఱగాయ, పొడువ, పొడుసఁడు, పోకిరి, పోకులాఁడు, పోఁచేవాఁడు, పోతెవాఁడు, ప్రల్లదకాఁడు-ప్రల్లదీఁడు-ప్రల్లదుఁడు, ప్రామిడి, బండ, బండగుఁడు, బంటఁడు, బరికాయ, బాకిల్లమారి, బిగాది, బిఱుసైనవాఁడు, బెట్టిదుఁడు, బెడిదుఁడు, బేరజము, బోటు, మల్లకుఁడు, మాడికాఁడు, ముప్పె, ములుచే, మొండికట్టె, మొక్కటీఁడు, మొక్కలి, మొక్కలికాఁడు, మొక్కలీఁడు, మోటవాఁడు, రాలుగాయ, ఱాగ, లండి- లండీ-లంజు, లండుఁబోతు, లాకలూకాయ, లొడారివాఁడు, వాజెమ్మ, వెంబర, సుడియ, సుద్దులమారి, సారదోఁకి. తద్వి.-౧: అఘాయువు, అఘుఁడు, అభిపన్నుఁడు, కల్కుఁడు, కుశుఁడు, క్రూరుఁడు, ఘాతకుఁడు, దోషి, పాపాత్ముఁడు, పాపి, పాపిష్ఠుఁడు, పాపుఁడు, పృథగ్జనుఁడు. (తె).-దోసకారి, పాపాలముద్ద; ౨: పాపిష్ఠుఁడు; 3: (తె).-తిలకొట్లమారి, ప్రల్లటీఁడు- ప్రల్లదీఁడు-ప్రల్లదుఁడు; ౪: ఉపదూషితుఁడు; ౫: కద్వదుఁడు, గర్హ్యవాది; ౬: గర్హ్యుఁడు, నింద్యుఁడు.

వ్యానకరణబంధములు. అం: ఇవి ౨౧:- (అందు అదూషితములు ౧౦, భావదూషితములు ౧౧. అదూషితములకు.- చూ, అదూషితములు; భావదూషితములకు.- చూ, భావదూషితములు.)

వ్యానతము. అం.-పై.-(చూ, అదూషితములు.)

వ్యానము. సం. వి. అ. పుం. 1. (వ్యానవాయువు) శరీరమంతటను వ్యాపించినవాయువు: చూ, వాయువు; అం. 2: చూ, ప్రాణములు.

వ్యాపకము. సం. విణ. పరిచారము, నెరవు: చూ, వ్యాపనము.

వ్యాపకుఁడు. సం. విణ: అవఘళుఁడు.

వ్యాపనము. సం. వి. అ. న. వ్యాపించుట: చూ, సంవృతము.

వ్యాపనీయము. సం. విణ. వ్యాపింపఁదగినది, వ్యాప్యము: చూ, సంవృతము.

KALABHIVARDHANI PA... RAJAHMUNDRY.



వ్యాపాదనము. సం. వి. అ. న. 1. చంపుట: చూ, హింస. 1; 2. ద్రోహముతలఁచుట. : చూ, స్మృతి. 1 [పు: చూ, స్మృతి. 1.

వ్యాపాదము. సం. వి. అ. పుం. ద్రోహముతలఁ

వ్యాపాదితము. సం. విణ. 1. చంపఁబడినది: చూ, సూదితము; 2. ద్రోహముతలఁపఁబడినది

వ్యాపారము. సం. వి. అ. పుం. 1. పని: అర్థము, ఆయోగము, ఆస్పదము, ఉజ్జృంభితము, కర్మము-కర్మువు, కార్యము, క్రియా, చేష్ట, ప్రక్రియ, ప్రయోజనము, లీల, విజ్ఞానము, విధము, విష్టి, వృత్తాంతము, వ్యాపృతి. (అవ్య).-అధి. (తె).— అక్కఱ, అగవు, కర్జము, కఱత, కారియము, కెలసము, చేఁత, చైదము-చైది, చేక్కటి, తీఱమి, పని, పోరామి, వెంట. తద్వి.—౧. ప్రయోజనమునకు.-అర్థము, ఉద్యానము, ఉపకృతము, కరణము, కార్యము, క్రియ, ప్రయోజనము, ఫలము, వ్యుష్టి. (తె).— ఆక్కఱ, కొఱ, జోలి, పని, బెరుకు; ౨. చేయుటకు.— కారిక, కృత్యా, కృతి; ౩: కర్మ, కృతి, కృత్యా, క్రియా, విధానము, విధి; ౪: దుష్కార్యము. (తె).—క్రొవ్విదము; ౫: కాలీనము; ౬:(విశే) కారకము; ౭: ఆహితము, ఉద్ధృతము, కృతము, ప్రణీతము. (తె).— చెయిదము-చెయిది-చెయ్దము-చెయ్ది-చెయువు-చెయ్వు; ౮: కరణీయము; ౯: అపదానము, నై; ౧౦: సొంపగుపనికి.— నై; ౧౧: (తె).— కొఱ; ౧౨. మంచి పనికి: సుకర్మము; 2. ఉద్యోగము: చూ, సన్నాహము. 2; వా. 3: చూ, వర్తకము. 1.

వ్యాపారి. సం. వి. న్. పుం. 1. మాధ్వబ్రాహ్మణుఁడు (మాధ్వబ్రాహ్మణులు.); విణ. 2. (న్. ఈ. న్) వ్యాపారముగలవాఁడు: చూ, సార్థవాహుఁడు.

వ్యాపి. సం. విణ. (న్. ఈ న్) వ్యాపించువాఁడు.

వ్యాపించు. సం. అ క్రి: (చూ, వేష్టించు). అభివ్యాపించు, ప్రసరించు, ప్రసరిల్లు, (వి)ఘనమగు. (తె. ప): అడరు, అడరుదెంచు, అత్తమిల్లు, అలుక్రమ్మ, అలము, అలముకొను, అలయించు, అవఘళించు, ఆముకవియు, ఆముకొను, ఉనికొను, ఎసకొను, ఒత్తు, ఒదువు-పొదువు, ఒలయు, కడలుకొను-కడల్కొను, కడలొత్తు, కప్పు, కప్పుదెంచు, కమియు, కలకొను, కవించు- కవియించు, కవిచేయు, కవియు, కవియుదెంచు, క్రమ్ము, గుడికొను, గుదిగొను, చిందు, చిట్టాడు, చిలుకు, చెరలాడు, జీరువాఱు, డీకొను-దీకొను, తఱుము, తారసించు, తారసిలు-తారసిల్లు, తిపురుకట్టు- తిపురులుకట్టు, తీఁగలువాఱు, తొట్టు, తొట్టుకొను, త్రోచు, దట్టమగు, నిగిడారు, నిగుడు-నివుడు, నివ్వటిలు-నివ్వటిల్లు, నూలుకొను-నూల్కొను, నెరయు-నెఱయు, పంచోఁరించు, పచేరించు-పచోరించు-పసరించు, పటవశించు, పయికొను-పైకొను, పయిపడు-పైపడు, పరఁగు-పరువు-పర్వు-పఱఁగు, పఱచు, పారు- పాఱాడు, పిక్కటిలు- పిక్కటిల్లు, పిసాళించు, పురికొను, పేరు, పొంపిరివోవు, పొక్కు, పొలయు, ప్రబ్బు, బలకరించు, బుగులుకొను, బెరయు-బెలయు, మట్టాడు, మలయు, ముసురు, ముసురుకవియు, ముసురుకొను, మూఁగఁబాఱు, మూఁగు, మొగియు, ఱంపిలు-ఱంపిల్లు, లాఁచు, వఱలు, విజ్జు, విరియఁబాఱు, వెదచిందు, వెలివిరియు-వెల్లివిరియు, సందుకొను, సోమించు. తద్వి.—౧ (తె): క్రిక్కిఱించు, క్రిక్కిఱియు; ౨:(తె) చూ, మొగరించు; ౩: (తె) సోడుముట్టు.

వ్యాపృతి. సం. వి. ఇ. స్త్రీ: చూ, వ్యాపారము.1.
వ్యాపృతుఁడు. సం. విణ. 1. వ్యాపారమునొంది నవాఁడు.
వ్యాప్తము. సం. విణ. 1. వ్యాపించినది: చూ, సంవృతము; 2. ప్రసిద్ధికెక్కినది: చూ, సంభావన. 3; 3. పొందఁబడినది: చూ, సంసక్తము; 4: చూ, సంపూర్ణము.
వ్యాప్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. అభివ్యాప్తి: చూ, సంవృతము; 2. ప్రసిద్ధికెక్కుట: చూ, సంభావన. 3; 3. పొందుట: చూ, సంసక్తము.
వ్యాప్యము. సం. వి. అ. న. 1: చూ, వ్యాధి.2.*; విణ. 2: చూ, వ్యాపనీయము.
వ్యాభుగ్నము. అం: చూ, ముఖక్రియలు.
వ్యాయుము. సం. వి. అ. పుం. 1: దండము, న్యగ్రోధము, యుక్తము, యుగము, యుతము, వ్యాయామము. (తె) బార; 2. పాగ: చూ, సీసకము. (1). [హము: (చూ, వలపు. 2.)
వ్యామోహము. సం. వి. అ. పుం. అత్యంతమో
వ్యాయతము. సం. విణ. 1. దృఢమైనది: చూ, వృత్తము. 10; 2. దీర్ఘమైనది, లంబము: చూ, సోగ. 3; 3. అధికమైనది: చూ, హేరాళము; 4. వ్యాపారముగలది.
వ్యాయామము. సం. వి. అ. పుం. 1: చూ, శ్రమము. 1; 2: చూ, సాము. 3; 3. బార: చూ, వ్యామము. 1; 4: నిలుచేట: (తె).— నిలక, నిలుగు, నిలుపు-నిల్పు, నిలువు.
వ్యాయోగము. అం: చూ, రూపకములు. ('కథ ఒకనాటిది ప్రసిద్ధము. ధీరోద్ధతుఁడు నాయకుఁడు. వీరముఁరసము. సాత్వతివృత్తి. గర్భావమర్శ సంధులులేవు. సేనాసంబంధమైనది గనుక స్త్రీలె యుండరాదు. ఉండిరా శృంగార హాస్యములులేని ఒకరిద్దఱుమాత్రమే.) (చూ, దశరూపకముల లక్షణములు). [హస్తి.
వ్యాలకము. సం.వి. అ.న. మదపుటేనుఁగు: చూ,
వ్యాలోలము. సం. విణ. పరిఘూర్ణము, మిక్కిలి చలించునది: చూ, స్ఫారము. 1 (లోలము. 1; వలితము. 3.)
వ్యావర్తకము. అం: చూ, హస్తప్రాణములు.
వ్యావర్తనము. సం. వి. అ. న. 1. వెనుకకుమరలుట; 2. చుట్టుట: చూ, సంవృతము.
వ్యావర్తము. అం: చూ, దృష్టిక్రియలు.
వ్యావర్తితము. అం: చూ, హస్తకరణములు.
వ్యావహారికుఁడు. సం. వి. అ. పుం. 1. మంత్రి: చూ, సచివుఁడు; విణ. 2. వ్యవహారము తెలిసినవాఁడు: చూ, వ్యవహర్త; 3.=బేహారి. వర్తకుఁడు: చూ, సార్థవాహుఁడు; అం. 4: చూ, జాతులు.
వ్యావృతము. సం. విణ. 1. రూ—వ్యావృత్తము. వెనుకకుమరలినది; 2. చుట్టఁబడినది: చూ, సంవృతము. (ఇందుకు సంబంధించిన వానికొఱకు "చూ, సంవృతము.") [సోఁకుడు. 1.
వ్యావృతి. సం.వి. ఇ. స్త్రీ. కొఱవిదయ్యము: చూ,
వ్యావృత్తము. సం. విణ: చూ, రూ—వ్యావృతము, 1—2; అం. 3: చూ, సంచారివర్ణగతాలంకారములు.
వ్యాసంగము. సం.వి.అ. పుం మిక్కిలిఆసంగము.
వ్యాసక్తుఁడు. సం. విణ. మిక్కిలి ఆసక్తిఁ గొన్నవాఁడు.
వ్యాసపీఠము. సం. వి. అ. పుం. రామాయణాదులనుంచి చదువుకొనుట కనువగు రెండు చెక్కలకూడికగల పీఠము.
వ్యాసము. సం. వి. అ. పుం. 1. విరివి: చూ, హేరాళము; 2. ఏదేని యొకచరిత్రాంశము.
వ్యాసమాత. సం. వి. ఋ. స్త్రీ: శంతనునిభార్య: చూ, భార్య. 1-౫౫.
వ్యాససంహిత. అం: చూ, సంహితలు.
వ్యాసస్మృతి. అం: చూ, మూలస్మృతులు.

వ్యాసుఁడు. సం. వి. అ. పుం. 1. పరాశరుని కొడుకు: ద్వైపాయనుఁడు, మాఠరుఁడు: చూ, సూనుఁడు. 1; 2. చిరజీవి: చూ, సన్యాసి.

వ్యాహతము. సం. విణ. 1. మిక్కిలికొట్టఁబడినది (చూ, ప్రహతము. 1); 2 తెక తేఁ: చూ, వ్యర్థము. [శబ్దము. 2.

వ్యాహారము. సం. వి. అ. పుం. పలుకు: చూ,

వ్యాహృతము. సం. విణ. పచింపఁబడినది: చూ. సంభావ్యము.

వ్యాహృతి. సం. వి ఇ. స్త్రీ 1: చూ, వ్యాహారము; 2. ఒకానొకమంత్రము: చూ. వ్యాద్యము 5

వ్యాళగ్రాహి. సం. వి. న్. పుం. పాములవాఁడు: అహితుండికుఁడు, కాళికుఁడు, గారుడికుఁడు, చక్రిటుఁడు, జాంగలికుఁడు-జాంగులికుఁడు, జీవకుఁడు, తాంత్రికుఁడు, నరేంద్రుఁడు, వర్తకుఁడు, విషవైద్యుఁడు, వ్యాళగ్రాహుఁడు. (తె).— కుడిమిగాఁడు_ కుడిమివాఁడు, పాములవాఁడు. తద్వి.— గారడివానికి:- అన్పజుఁడు, అన్యజుఁడు, ఇంద్రజాలికుఁడు- ఐంద్రజాలికుఁడు, కథాప్రసంగుఁడు, కాపటికుఁడు, కుహకజీవి, కుహారి, కౌసృతికుఁడు, జాంగలికుఁడు-జాంగులికుఁడు, డాంబికుఁడు, ప్రతిహారకుఁడు- ప్రతిహారికుఁడు--ప్రాతిహారకుఁడు, మంత్రికాఁడు, మాయాకారుఁడు, మాయావి, మాయి, మాయికుఁడు, వ్యంసికుఁడు, శౌభికుఁడు. (తె).— కయిలాటకాఁడు. కైలాటకాఁడు, గారడి-గారడివాఁడు-గారడీఁడు, జెగజెంత, టంకు, టకటంకు-టకటొంకు, టక్కరి, టక్కులాఁడు, టెక్కులాఁడు, తవలికాఁడు, డాంబికుఁడు, తక్కరి, తక్కులాఁడు, బూటకీఁడు— బూటకుఁడు, మటుమాయకాఁడు, మటుమాయలాఁడు, మతకరి, మాయకాఁడు, మాయదారి, మాయపోఁడు, మాయలమారి, మాయలాఁడు.

వ్యాళగ్రాహుఁడు. సం. వి. అ. పుం.—పై.—

వ్యాళము. సం. వి. అ. పుం. రూ- వ్యాడము. 1. పాము: చూ, సర్పము; 2 =వాలావు. పులి: చూ, శార్దూలము; 3. తులువయేనుఁగు: చూ, హస్తి; విణ. 4 క్రూరమైనది: కరాళి, పక్రము: చూ, సాధ్వసము. (చూ, రౌరవము. 2) [వ్యాడాయుధము

వ్యాళాయుధము. సం. వి. అ. న: చూ, రూ-

వ్యాళీముఖము. అం: చూ, తతవాద్యములు.

## వ్యు

వ్యుత్క్రమము. సం. వి. అ. పుం. క్రమవిపర్యయము, వ్యతిక్రమము.

వ్యుత్థానము. సం. వి. అ. న. 1 అడ్డపాటు: చూ, సంరోధము; 2. సమాధినుండిమరలుట; 3. ప్రతికూలప్రవర్తనము; 4: చూ, స్వాతంత్ర్యము.

వ్యుత్పత్తి సం. వి. ఇ. స్త్రీ. 1. శాస్త్రాదిజన్య పరిజ్ఞానము: చూ, వ్యుల్లేఖము. 2; 2. శబ్ద సంభవ ప్రకారము.

వ్యుత్పన్నుఁడు. సం. విణ శాస్త్రాదిజన్యపరిజ్ఞానముకలవాఁడు: ప్రహితుఁడు.

వ్యుత్పాదకము. సం. విణ. వ్యుత్పత్తిని కలిగించేనది.

వ్యుషితము. సం. వి. అ. న. చేరిది-చేర్డి_చేద్ది: చూ, సాదము. (1).

వ్యుష్టము. సం. వి. అ. న. 1. వేసవ: చూ, వేగుజాము; విణ. 2. వేగినది.

వ్యుష్టి. సం. వి. ఇ. స్త్రీ. 1. ప్రయోజనము: చూ, వ్యాపారము. 1; 2: చూ, సమృద్ధి.

## వ్యూ

**వ్యూఢము.** సం. విణ. 1. వ్యూహముగా ఉంచఁబడినది (సేన); 2. ఉంచఁబడినది: అధిక్షిప్తము, ఆయస్తము, ఆవిద్ధము, ఆహితము, ఉచితము, ఉపహితము, నిహితము, న్యస్తము, పర్యుషితము, ప్రణిహితము, వాసంతము, విన్యస్తము; 3. దట్టమైనది: చూ, సాంద్రము. 2; 4. విశాలమైనది: చూ, నుర. (3).

**వ్యూతి.** సం. వి. ఇ. స్త్రీ.=నేఁత. నేయుట: వాణి, వాపము. (తె).—అనికి, అల్లకము, అల్లి-అల్లిక, అల్లుడు, నేఁగ. [హభేదములు.

**వ్యూహపార్ష్ణి.** అం. ప్రత్యాసారము: చూ, వ్యూ

**వ్యూహభాగము.** అం: చూ, ప్రకరణములు

**వ్యూహము.** సం. వి అ పుం. 1. మిక్కిలిఊహ: చూ, యోచన. 3; 2: (తె).— ఒడ్డణము-ఒడ్డన-ఒడ్డనము-ఒడ్డము-ఒడ్డు, మొగరము - మొగ్గరము, మొన, మోహరము. తద్వి.—౧. వలయాకారముగఁదీర్చిన వ్యూహమునకు.-మండలము: ౨: బండిమొగ్గరము; ౩. దండవ్యూహమునకు.—(తె) వరుసమొగ్గరము. (చూ, వ్యూహములు); ౪: చూ, సమూహము; 3: చూ, విన్యాసము. 2.

**వ్యూహములు.** అం. ఇందు ప్రధానవ్యూహములు.-శ్యేనము, సూచి, వజ్రము, శకటము, మకరము, ధ్వజము, పద్మవ్యూహము, క్రౌంచవ్యూహము మొ॥

**వ్యూహాంగములు.** అం: (చూ, గురుమతమునవ్యూహాంగములు; చూ, శుక్రమతమున వ్యూహాంగములు.) (పృష్ఠము 9_10.)

**వ్యూహభేదములు.** అం.(వ్యూహశాస్త్రము): దండ, భోగ, మండల, అసంహత వ్యూహములును చక్రగోమూత్రికాదులు వీనియవాంతరభేదములు. మఱియొకవిధమున:-ప్రకృతి, అసంహత, భోగ, మండలప్రధానవ్యూహములను గురుమతమునవ్యూహాంగములు శుక్రమతమున వ్యూహాంగములు (అనికొందఱు). తద్వి.—౧. పద్మము; ౨: బలవిన్యాసము; 3: వ్యూహపార్ష్ణి, ప్రత్యాసారము ఇత్యాది. [స్త్రములు)

**వ్యూహశాస్త్రము.** అం. —పై.— (చూ, శా

## వ్యో

**వ్యోకారుఁడు.** సం. వి. అ. పుం. 1. ఇనుముచేయువాఁడు: చూ, స్వర్ణకారుఁడు; 2. కమ్మరి: చూ, స్వర్ణకారుఁడు.

**వ్యోమకేశుఁడు.** సం. వి. అ. పుం. వినుసిగదేవర: చూ, శివుఁడు.

**వ్యోమచారి.** సం. వి. న్. న: చూ, పక్షి.

**వ్యోమధూమము.** సం. వి. అ. పుం: చూ, మేఘము. 1. [భారతి.

**వ్యోమనాసిక.** సం వి. ఆ. స్త్రీ: గరుద్యోధి,

**వ్యోమపదము.** అం: చూ, ఉత్తానకరణబంధములు.

**వ్యోమము.** సం. వి. న్. న. 1. ఆకసము: చూ, సురవర్త్మము; 2. నీరు: చూ, సలిలము.

**వ్యోమయానము.** సం. వి. అ. న. ఆకాశమందు తిరిగెడు విమానము: చూ, విమానము 1.

**వ్యోమాభుఁడు.** సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు.

**వ్యోషము.** సం. వి. అ. న: చూ, త్రికటుకము.

## వ్ర

**వ్రంత.** దే. వి. రూ-వరఁత. 1. పల్లము: చూ, రంధ్రము. 1; 2. ఏఱు: చూ, నది; 3. కొండకాలువ, ఝురము: చూ, నది.

వ్రిక్క. వై. వి. ముక్క: చూ, శకలము. 4.

వ్రిక్కలించు. వై. స. క్రి. తునుమాడు: చూ, సెలగు.

వ్రిక్కలింత. వై. వి: చూ, వ్రిచ్చుట.

వ్రిక్కవాయు. ద్వ. అ. క్రి: చూ, వ్రిక్కవాఱు.

వ్రిక్కవాఱు. ద్వ. అ. క్రి: కోఁతపడు, చీలు, తునియు, తునుఁగు, తూఁటకట్టు, తుంగు, తెగు, తెగియు, తెగిపోవు, నఱుకుడుపడు, పెరుగు, మురియు, మోదుపడు - మోద్పడు, విఱుగు, వ్రిక్కవాయు, వ్రయ్యఁబడు, వ్రయ్యవాఱు, వ్రయ్యు, ("చూ, స్ఫోటించు.") [చూ, సెలగు.

వ్రిచ్చు. వై. స. క్రి.=వ్రిచ్చు చీల్చు, భేదించు:

వ్రిచ్చుట. వా. వి. చీల్చుట, విదరము: చూ, స్ఫోటము. 1.

వ్రజము. సం. వి. అ. పుం. 1. పసులమంద: చూ, సౌరభేయి (ధేనువు); 2. పసులకొట్టము: చూ, సదనము. 1; 3: చూ, సమూహము; 4. త్రోవ: చూ, మార్గము. 1.

వ్రజ్య. సం. వి. ఆ. స్త్రీ. 1. అటాట్య: చూ, సంచారము; 2 ప్రయాణము: చూ, సంచారము; 3. ఒకతెగ: చూ, సమూహము.

వ్రణము సం. వి. అ. పుం, న: అరుస్సు, ఈమ, ఈర్మము, ఉపనాహము, కందము, గండము, త్వక్స్ఫోటము, పిటకము - (పీటకము). (తె).— కురుపు - కుఱుపు, గడ్డ - గెడ్డ, పుండు. తద్వి.—౧: (తె) ఎఱ్ఱగడ్డ, నెత్తురుగడ్డ; ౨: గతి, నాడి, నాడీవ్రణము. (తె): నాడి, నారికుఱుపు, సెలపుండు; ౩:కఱ్ఱారువు; ౪: చూ, విదర్భిక; ౫: (తె) చెల్లజొండు; ౬: (తె). జంతికపుండు, లూటి-లూటీ; ౭: భగంధరము; ౮: (తె) మండలూటి - మండిలూటి; [illegible]: (తె) మొండ; ౧౦: గులి, విస్ఫోటము. (తె).— గంజిగుల్ల, గుల్ల, చెమటకాయ, చెమరకాయ, పొక్కు, బొబ్బ; ౧౧: (తె) కప్పకుఱుపు; ౧౨:(తె). గోరుచుట్టు, పుప్పి - ప్రిప్పి; ౧౩: కంఠమాల, గండమాల,గలగండము - గళగండము. (తె). వలయము, ౧౪: మసూరి - మసూరిక; ౧౫: పూరము, వ్రతిసరము; ౧౬: కేమము, పాటనము. (తె) పుంగుము, పులిపిరి, పులిపులి, పులిపిరికాయ - పులిపురికాయ; ౧౭: కచము; ౧౮: (తె). సూద; ౧౯: పిచ్చు; ౨౦: కుసుమ; ౨౧. (పుం): కిణము; ౨౨.రణము. (తె). లాడి; ౨౩. (తె):అవాసపుండు; ౨౪: ముక్కల్లము. (తె) ముక్కు, ముక్కవగాయు; ౨౫: (తె) రాచకుఱుపు, రాచపుండు; ౨౬ (మి)జౌడవ్రణము:-(తె).లూటి-లూటీ. ౨౭:నఱుకు, గాయము: చూ,హతి. (ఇందుకు సంబంధించిన శాస్త్రపరిభాషాపదములు-.ఖురవ్రణము; విలంబిత్రణము-జీర్ణవ్రణము; పామావ్రణము; సమ్మూర్ధవ్రణము; అంకురితవ్రణము; వాతరక్తవ్రణము; విశోషమాణవ్రణము - మానుడువ్రణము; రక్తాదిదోషవ్రణము - నిజవ్రణము; దాహివ్రణము; శోథోత్పాదక (వాపు) వ్రణము; క్షుబ్ధవ్రణము—క్షోభితవ్రణము; సారూజవ్రణము; వేధకవ్రణము; వ్రిసర్పివ్రణము; ధ్వంసకవ్రణము; రక్తపైత్తికవ్రణము; శుద్ధవ్రణము— సామాన్యవ్రణము, శోథోత్పాదకవ్రణము; ఫిరంగోపదంశజవ్రణము; క్షయజవ్రణము; సిరాజవ్రణము- సిరావృద్ధిజవ్రణము; పూతివ్రణము, నిశ్శక్తవ్రణము; వ్యాపకవ్రణము ఇత్యాది )

వ్రతతి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. 1. యా-వ్రతతి.

తీఁగ *: చూ, వృక్షము; 2. విరిడి: చూ, హీరాళము.

వ్రతమాచరించే. సం. స. క్రి. నోఁచే, నోము.

వ్రతము. సం. వి. అ. పుం. 1: నియమము, పుణ్యకము, సంయమనము. (తె):-జేన్నియ-జేన్నె, నేమము, నోము, బతము, బాస. (వ్రతములు.—365 వ్రతములుకలవు.౧ లక్ష వర్తివ్రతము; ౨. పండ్రెండు దినములలో ముగింపఁదగినవ్రతము.— ప్రాజాపత్యము ఇత్యాది); అం. 2: చూ, పాళములు.

వ్రతముచెడ్డ సుఖముదక్కదు. లో. "వ్రతము చెడ్డ సుఖముదక్కదటన్న వచోనిరూఢి." (వైజయంతీవిలాసము).

వ్రతసూత్రము. సం. వి. అ. న: కంకణము, కౌతుకము, ప్రతిసరము. (తె).—తోరము. ("చూ, సూత్రము. 1.")

వ్రతి. సం. వి. న్. పుం. 1: చూ, యజ్ఞకర్త; 2: చూ, అనువ్రతుఁడు.

వ్రతిభేదములు. అం: ఋషి, స్నాతకుఁడు, యతి, స్థాండిలుఁడు, ద్వయాతిగుఁడు, మూలికుఁడు, లోచకుఁడు, ఔర్వుఁడు, ఖపుటుఁడు (9). [లము. 4.

వ్రశ్చ. వై. వి.=వ్రశ్చ్చ. చీలిక: చూ, శక

వ్రియ్య. వై. వి.—పై.—

వ్రియఁబడు. వై. అ. క్రి: చూ, వ్రక్కవాఱు.

వ్రియ్యబము. వై. వి: చూ, వ్రియ్య.

వ్రియ్యవాఱు. ద్వ. అ.క్రి: చూ, వ్రక్కవాఱు.

వ్రియ్యు. వై. అ. క్రి.—పై.—

వ్రశ్చనము. సం. వి. అ. న. 1. ఛేదనము; చూ, స్ఫోటము; 2. వత్రిపరశువు, వృశ్చినము. (తె).-అకుటాయి (చూ, వృష్టాదనము. 1.)

## వ్రా

వ్రాఁకుడు. వై. వి.=వ్యాఘ్రి. రూ-వాఁకుడు*: చూ, స్పృశి.

వ్రాఁత. దే. వి. 1: దస్తూరి, వ్రాయసము, వ్రాయి. (సం).-అక్షరసంస్థానము, ఆలేఖనము-ఆలేఖ్యము, ఉత్పాదనము, లిఖితము, లిపి-లిబి, లేఖ, లేఖనము. (అన్య).-ఆజ్. తద్వి.—౧: చిత్తరువు. (సం).-ఆలేఖనము- ఆలేఖ్యము; ౨: చిలుగు, తీఁగ మోడి- మోడి; (సం) — చీరము; 3: చూ, సంతకము; ౪: చూ, వ్రాలు; ౫: (సం). లేఖ్యము; ౬: ముసాయిదా; ౭: సాపు; వా. 2: చూ, వ్రాలు. 2.

వ్రాఁతకాఁడు. దే. విణ: లేకరి, వ్రాయసకాఁడు, మునిసి-మునిషి, రాయసకాఁడు. (సం).-అక్షరచణుఁడు, అక్షరచుంచువు, కిరకుఁడు-కిరికుఁడు, లిపింకరుఁడు-లిపికరుఁడు_లిపికారుఁడు, లిపీకరుఁడు, లేఖకుఁడు, వర్ణి. తద్వి.—చూ, సంవ్రతి.

వ్రాఁతచావిడి. దే. వి. వ్రాసెడుచోటు: చూ, గ్రంథకుటి. (చూ, సదనము. ౬౮).

వ్రాఁతపని. దే. వి. 1. రంగువేయువాఁడు వస్త్రములయంచేలయందు రంగుతో వ్రాసెడు చిత్రము; 2. అక్షరములులోనగువానిని వ్రాసెడుచిత్రము.

వ్రాఁతబల్ల. దే. వి. వ్రాసికొనెడుపలక.

వ్రాఁతసాకిరి. ద్వ. వి. లిఖితుఁడు: చూ, సాక్షి.

వ్రాజె. వా. వి: అంబేద, ఈబరి, ఈబరిగొట్టు, ఎంగిలికాయ, ఎంబన్న, ఎపగొట్టు, ఏబరాసి, కలుమ్రిమ్మే, కానివాఁడు, కిర్గాడి, కొఱగానివాఁడు, కొంపచెఱుపు, గలపడింపు, గొడ్డుఁబోతు, చేవట, చూపుగుట్టము,

డాకూళ్లమారి, దూబ, నడపీనుఁగు, నేరఁబోతు, పీతమ్మ, పెంటగాడిద, పెడకొక్కులగొడ్డు, పెయ్యమ్మ, బచ్చెప్ప, బికారి, బికాసి, మూసనమురికి, మోటవాఁడు, లేకి, లేకివాఁడు, వాజెమ్మ. (సం).—అంతగ్గడుఁడు, అకౌశలుఁడు, అక్షముఁడు, అధృష్టుఁడు, అప్రయోజకుఁడు, అమిత్రుఁడు, కింజాఁడు, కింపాకుఁడు, క్షణుఁడు, క్షుద్రుఁడు, త్వాష్ట్రుఁడు, దివాభీతుఁడు, నిష్ప్రయోజకుఁడు, ప్రబుద్ధుఁడు, మందుఁడు, విధవ, వ్యర్థుఁడు, శాలీనుఁడు.

వ్రాతము. సం. వి. అ. పుం. గుమి: చూ, సమూహము. [న్యాయము.

వ్రాత్యసంస్కారన్యాయము. అం: ఒకానొక

వ్రాత్యుఁడు. సం. వి. అ. పుం. ఉపనయనాదిసంస్కారములేని బ్రాహ్మణుఁడులోనగువాఁడు: చూ, స్వస్తిముఖుఁడు.

వ్రాయసకాఁడు. దే. వి: చూ, వ్రాఁతకాఁడు.

వ్రాయసము. దే. వి. 1: చూ, వ్రాఁత; 2. జాబు: చూ, లేఖ.3.

వ్రాయి. దే. వి. 1: చూ, వ్రాఁత; 2. అక్కరము: చూ, వర్ణము. 1; 3. పాచికమీఁది బొట్టు: చూ, వ్యవహారము; 4. గీటు: చూ, రేఖ. 3.

వ్రాయు. దే. స. క్రి: రూ-రాయు, గీచు, గీయు. (సం).—లిఖించు- లిఖియించు. తద్వ.—సవరుచు, పూజసేయు. (సం).—చిత్రించు.

వ్రాయుట. అం: చూ, అవధానములు.

వ్రాలు. దే. వి. 1: చూ, సంతకము. తద్వ.—౧: గొలుసుమోడి; ౨. ఇతరులవ్రాలునకు.-దస్తూరి; 3. చేవ్రాఁతకు.-దస్తూరి;2. బ్రహ్మ నుదుటఁ వ్రాసిన వ్రాఁత: వ్రాఁత; అ. క్రి. 3: రూ—వాలు, అత్తమిల్లు, ఇగ్గు-ఈఁగు, ఒడ్డగిలు-ఒడ్డగిల్లు, ఒరగఁబడు, ఒరగు-ఒఱగు-ఒఱవు, ఒరగువోవు-ఒఱగువోవు, ఒఱగఁబడు-ఒఱవఁబడు, ఓరగిల్లు-ఓరవోవు, కయిజోలు-కైజోలు, కయివ్రాలు-కైవ్రాలు, కొంగోడువడు, కొంగోడువోవు, చేరు, చొగిలు_చొగిల్లు, చోఁగు-సాఁగు, తట్టువిఱుగఁబడు, తొంగు, తొప్పరిలఁబడు, తొప్పఁజిలు-తొప్పఁజిల్లు- తొప్పలు, తొరఁగు- తొరుఁగు, దొరగిలు_దొరగిల్లు, దొరు, సొల్యడు. (మి):-అవనతమగు. తద్వ.—దండాకారముగావ్రాలు:- చోఁగు- సాఁగు; 4 మీఱు: చూ, సందడించు; 5. పక్షులుక్రిందికిదిగు, కొమ్మపైవ్రాలు, నేలపైవ్రాలు, ప్రక్కపైపరుండు: చూ, వ్రాలు. 3; 6. తగ్గు, ఒత్తగిల్లు, ఓరగిల్లు: చూ, సుక్కు. 9.

వ్రాలుచు. దే. ప్రే. వ్రాలఁజేయు. రూ-వ్రాల్చు.

వ్రాల్చు. దే. ప్రే.—పై.—

## వ్రీ

వ్రీడ. సం. వి. ఆ. స్త్రీ. 1.=బిడియము: చూ, సిగ్గు; అం. 2: చూ, వృత్తము. 1. ("ఒక్కొక్కపాదమునను ఒకయగణము, ఒక గురువునుగలదై] ●నాల్గవఛందస్సునందుఁబుట్టినవృత్తము").

వ్రీలు. దే. అ. క్రి. 1. చీలు: చూ, స్ఫోటించు; 2. చ్యుతమగు. సాం. మాన. 40: చూ, వీడుకొను.

వ్రీలుపడు. ద్వ. అ. క్రి. దౌర్బల్యముఁబొందు.

వ్రీహి. సం. వి. ఇ. పుం. 1. వడ్లు:చూ, ధాన్య

ము; 2. ఎఱ్ఱవడ్లు: చూ, ధాన్యము. ౪౧; అం. ౪: చూ, దర్భలు.

వ్రీహ్యాగారము. సం. వి. అ. న: చూ, వంటసాల.

# వ్రే

వ్రే. దే. వి. గొల్లకులము. (వ్రేఁడు-వ్రేత.)

వ్రేఁక. వా. వి. 1. అతిశయము: చూ, హెచ్చు. 2; 2. బరువు: చూ, భారము. 1.

వ్రేఁకటి. దే. వి. (వ్రేఁగు + కట్టు) రూ-వేఁకటి: చూ, భ్రూణము.1. తద్వి.-వాఁగడుపు.

వ్రేఁకటివాఁడు. వా. వి. వృకుఁడు: చూ, లంద.

వ్రేఁకన. దే. వి. బరువు: చూ, భారము 1.

వ్రేఁకము. దే. వి. 1. — పై. —; 2. అతిశయము: చూ, హెచ్చు. 2.

వ్రేఁగు. 1. బరువు: చూ, భారము. 1; అ. క్రి. 2: రూ-వేఁగు, తపించు: చూ, సంతాపించు; 3. శుభోదయమగు: చూ, రూ-వేఁగు. 5

వ్రేఁగుపడు. ద్వ. అ. క్రి. భారమునొందు, భారపడు. [ప్రేలుచు-ప్రేల్చు.

వ్రేఁచు. దే. ప్రే. రూ-వేఁచు. వ్రేఁగఁజేయు:

వ్రేఁడు. వై. వి.=వృష్ణి. (దేశ్యముని శ. ర.): అలఁగాపరి-అలకాఁపరి-అలకాఁపు, కాటిపాపఁడు, కిలారి-కీలారి, గొల్లకిలారి-గొల్లకీలారి, గొల్ల-గొల్లఁడు, గొల్లవాఁడు, పసిగాఁపు, పసిమనుపరి, పసులకాఁపరి, పసులవాఁడు. (సం).-అనుగవీనుఁడు, ఆభీరుఁడు, ఔరభ్రికుఁడు, కోమలుఁడు, గోత్రుఁడు, గోదుహుఁడు, గోపాలుఁడు, గోపుఁడు, గోసంఖ్యుఁడు, ఘోషుఁడు, టంకుఁడు-టకుఁడు, దోగ్ధ, వల్లవుఁడు, వృష్ణి. తద్వ.— ౧: ఎఱ్ఱగొల్ల. (సం) మహాశూద్రుఁడు; ౨: పూనిగొల్ల; ౩: (సం) శూద్రుఁడు.

వ్రేఁత. దే. వి. రూ-వేఁత-వేటు-వ్రేటు 1. వ్రేయుట: 2. దెబ్బ. నిర్వ. 4, ఆ. 56: చూ, హతి.

వ్రేఁపు దే. వి: చూ, రూ- వేఁపు-వ్రేఁపుడు-

వ్రేఁపుడు. దే. వి.— పై.—

వ్రేటు. దే. వి: చూ, రూ-వ్రేఁత. [వ్రేయు. 1.

వ్రేటుగొను. దే. స. క్రి. కొట్టు: చూ.

వ్రేత. దే. వి. గొల్లత-గొల్లెత-గొల్లది, మందపోరియాలు. (సం).—ఆభీరి, గోపి, గోపిక, గోపాలి, పార్వతి, మహాశూద్రి, రాధ. తద్వి.—ఒకానొకగోపికకు.— (సం). పార్వతి.

వ్రేతలమేలువాఁడు. దే. వి: చూ, కృష్ణుఁడు 1.

వ్రేపల్లియ. ద్వ. వి గొల్లపల్లె: చూ, దేశము. 1516 పారటఁగో. ౬.

వ్రేపల్లె ద్వ. వి.—పై—

వ్రేయు. దే. స. క్రి: రూ-వ్రేయు. 1: అంచు, అడుచు, కొట్టు, కొను, చేదుపు, చేఱుచు, చోఁగఱగొను, జేవురు-జౌరు, తాటించు, తాపించు, నుఱుపు, పులుము, పెట్టు, బాఁదు, బాఁదుకొను, మొత్తు, మోఁదు, రాకించు, రుత్తు, లగాయించు, వ్రేటుగొను. (సం): తాడించు, ప్రహరించు, వాయించు; 2. పఱుపు: చూ, పెలగు. భార. ఆది. 4, ఆ. 13; 3: కొను, పొడుచు; 4: చూ, రూ-వైచు. 1; 5: చూ, రూ-వైచు. 2; 6: చూ, రూ-వైచు. 3; 7. దిగవిడుచు: చూ, విసర్జించు; 8. పెట్టు: చూ, పావణించు.

వ్రేలఁబడు. ద్వ. అ. క్రి: చూ, రూ-వ్రేలాడు.

వ్రేలాడు. ద్వ. అ. క్రి: రూ- వ్రేలఁబడు-వ్రేలియాడు. ఈఁదులాడు, ఉరియాడు, ఊఁగాడు- ఊగాడు, ఊఁగు-ఊపు, ఊఁగులాడు, ఊటాడు, తుంపెపలాడు, తూఁగాడు-తూఁగియాడు-తూఁగు,

దింపులుపోవు, విస్తరించు, వేలు, వ్రేలు, వ్రేలుకాడు. (సం).-ఆందోళించు.

వ్రేలినగ. వా. వి. అంగుళీయకము: చూ, భూషణము. 12-(౨).

వ్రేలియాడు. ద్వ. అ. క్రి: చూ, రూ-వ్రేలాడు.

వ్రేలు. దే. వి, అ. క్రి: చూ, రూ-వేలు.

వ్రేలుకాడు. దే.అ. క్రి: చూ, రూ-వ్రేలాడు.

వ్రేలుచు. దే. ప్రే. రూ-వ్రేల్చు. 1. వ్రేలఁజేయు; 2. కడుగు-కడువు- కడ్గు-కణఁగు, తోఁడయు. (సం) ప్రక్షాళించు.

వ్రేలుట. వా. వి. ఆలస్యము: చూ, విలంబము.1.

వ్రేలుడు. దే. విశే. వ్రేలాడినది: లంబితము. తద్వి. ౧: (వి).-(సం).—లంబనము-లంబము. (తె): డింపు-దింపు; ౨. (వి) మిక్కిలివ్రేలుడుకు.—(సం): ప్రలంబము; 3. (విశే) వ్రేలాడునది:-అవలగ్నము, లంబమానము-లంబము.

వ్రేలుబొట్టన. వా. వి: చూ, బాలక్రీడ.

వ్రేలుముడఁచుట. జా. లెక్కపెట్టుట. "వ్రేలుముడఁచి యొక్కని నెఱఁగింపుము." (నీతిచంద్రిక-విగ్రహము.)

వ్రేలుమిడి. దే. వి: రూ-వ్రేల్మిడి-వ్రేల్నుడి, చిటిక-చిటికె, చిటికెరింత. (సం).— ఆజి, క్షణము, క్షణికము, క్షితి, ఛోటిక, త్రుటము-త్రుటి: చూ, స్వరము. 2; 2 భూతి: చూ, భస్మము.

వ్రేల్చు. దే. ప్రే: చూ, రూ-వ్రేలుచు.

వ్రేల్నుడి. వా. వి: చూ, రూ-వ్రేలుమిడి. తద్వి.— అంగుళిమోటనము-అంగుళిస్ఫోటనము, పుచ్ఛటి.

వ్రేల్మి. వా. వి: చూ, రూ-వేలిమి. 1-2.

వ్రేల్మిడి. దే. వి. రూ-వెలిమిడి-వల్మిడి: చూ, రూ-వ్రేలుమిడి. 2.

వ్రేళ్లు. పా. దీనికి ఉపమానములు.-పద్మపురేకులు, చిగుళ్లు, పెసరకాయలు, పగడపుతీఁగలు.

## వ్రై

వ్రైహేయము. సం. విశే. వ్రీహిపంట పెట్టఁదగినది (నేల): చూ, భూమి. 1-౯౧.

## శ

శ. ఒకయక్షరము. అం. 1: చూ, ఋ. 21; 2: చూ, తాలవ్యములు.1;3: చూ, ఊష్మములు.

శమ్. సం. వి. అ. పుం. 1: చూ, శివుఁడు; 2: చూ, శిష్యుఁడు; 3. రాజు: చూ, హంసుఁడు. 5; 4. తాఁబేలు: చూ, వృత్తము. 4. (తాఁబేలు);5. చిన్నసఱచుట; స్త్రీ. 6. దేవపూజ: చూ, సపర్య; 7: చూ, శక్తి. 1; 8: చూ, వెలుతురు; 9. రమ: చూ, హీర. 2. (లక్ష్మి. 1); 10: చూ, శైత్యము; 11: చూ, శాస్త్రము; 12: చూ, శుభము. 1; 13. కీర్తి: చూ, సమాఖ్య; 14: చూ, బాణము. 1-౧౬; 15: చూ, స్వర్గము; న. 16. కోరినవస్తువు; 17. బుద్ధి*: చూ, వృద్ధి. 7; విశే. 18. సుందరము: చూ, హృద్యము; 19. ఎదుటలేనిది; పుం. 20: చూ, శకునము; 21: చూ, శాంతము; 22: చూ, సంతోషము; అవ్య. 23: చూ, సంతోషము; 24: చూ, శుభము. 1; 25: సుందరము: చూ, హృద్యము.

శంక. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, సంశయము; 2.=జంకు: చూ, వెఱపు; 3: చూ, రోచన; అం. 4. చూ, సంచారిభావములు. ("తనచెలికత్తెలుపలుకుచుండఁ జిలుకలుపలుకుచున్నవోయనియునిగ్గుటద్దముం గాంచి కలు

వశ్వేఁడోయనియుఁనచ్చెలితలఁకుచుండె.")
శంకరనారాయణము. అం: చూ, క్షేత్రములు
శంకరాభరణము. సం. వి. అ. న. ఒకరాగము: చూ, స్వరము. 2.
శంకరుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, శివుఁడు; విణ. 2: చూ, శుభంకరుఁడు.
శంకానివృత్తి. వా. సం. వి. ఇ. స్త్రీ. 1. అనుమానరాహిత్యము; 2. మలవిసర్జనము చేయుట.
శంకించు. సం. అ. క్రి. రూ-శంకిల్లు 1: చూ, సందేహించు; 2: చూ, భయపడు.
శంకిల్లు. సం. అ. క్రి —పై.— [2: చూ, వెఱపరి.
శంకితుఁడు. సం. వి॰. 1: చూ, సంశయాళువు;
శంకిని. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-శంఖిని
శంకుల. సం. వి. ఆ. స్త్రీ. 1. అడకత్తు, అడకత్తెర, అడకొత్తు, పోఁకొత్తు. (సం): పూగదళని; 2. ఉలి: చూ, వృక్షాదనము. 1.
శంకువు. సం. వి. ఉ. పుం. 1. మోడు: చూ, వృక్షము: 2. మేకు: చూ, శూలము. 8; 3. నీరుపంది: చూ, సూకరము; 4. ఒకానొకసంఖ్య: చూ, సంఖ్య. 1; అం. 5: చూ, ముప్పదిరెండాయుధములు (ఆయుధములు, బాణము. 1.) [భూషణము. 2
శంఖచరి. సం. వి. ఈ. స్త్రీ. చేర్చుక్క: చూ,
శంఖచూడము. అం: చూ, శ్రీ—ధ—హీనతానములు (తానములు.)
శంఖద్రావకము. అం: చూ, ద్రావకములు.
శంఖధారి. సం. వి. ఇ. పుం: చూ, శంఖపాణి.
శంఖనఖము. సం. వి. అ. పుం. నత్తగుల్ల: చూ, సంకు. 1. [చూ, విష్ణువు. 1.
శంఖపాణి. సం. వి. ఇ. పుం. వలమురిశాలువు:
శంఖపుంఖాదితైలము. అం: చూ, తైలములు.
శంఖపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. శంఖపుష్పిక*: చూ, శుక్లకంద.

శంఖపుష్పిక. సం. వి. అ. స్త్రీ: చూ, శంఖపుష్పి.*
శంఖభస్మము. అం: చూ, భస్మములు.
శంఖముద్గళము. అం: చూ, తంత్రములు.
శంఖము. సం. వి. అ. పుం, న.=సంకు. 1: చూ, సంకు. 1; పుం. 2 నొసటిరెముక: చూ, శల్యము. 1; 3. గజదంత మధ్యభాగము, కటము: చూ, హస్తి; 4. ఒకానొక నిధి (దుఃఖమును శమింపఁజేయునది): చూ, లిబ్బి. 2; 5. ఒకపాము: చూ, సర్పము; 6. నఖమనెడి గంధద్రవ్యము: (శంఖసామ్యము గలది): చూ, రాజాగ్రము. తద్వి:— కంబువు, జలజము, దీర్ఘనిస్వనము, శంఖము, వారిభవము.*; అం. 7: చూ, సంయుక్త హస్తములు; 8: చూ, సుషిరవాద్యములు; 9: చూ, పంచమహావాద్యములు; 10: చూ, విష్ణ్వాయుధములు; 11: చూ, నిధులు; 12: చూ, ప్రణవవాదములు; 13: చూ, సంఖ్యాభేదములు (శంకువు).
శంఖస్మృతి. అం: చూ, మూలస్మృతులు.
శంఖావర్తి. అం: చూ, అనుభావర్తములు.
శంఖిఁశి. అం: చూ, స్త్రీజాతులు.
శంఖిని. సం. వి. ఈ. స్త్రీ. 1: రూ-శంకిని, కేశిని, చోరపుష్పి. (తె).-ఎఱచిపిడుక, కట్ల-కట్లే-కల్లె, కడిల-కడిలము, పద్మపుఁదీఁగ; 2. గయ్యాళి: చూ, స్త్రీ. (ఇదెరా. క్షసజాతి అఁడుది): 3. బౌద్ధదేవి: చూ, స్వాహా. 3. (చూ, భార్య. 1-౮౦); అం. 4: చూ, స్త్రీజాతులు ("దృఢమైన కుటిల కేశములును, దీర్ఘస్తనములును, దీర్ఘదంతములును, క్షీరగంధమును, రూక్షస్వరమును, పాదసౌభాగ్యమును, కలహప్రియమును గలిగియుండునది.")
శంఖినీనాడి. అం: చూ, నాడులు.
శండము. సం. వి. అ. పుం, న: చూ, షండము. 1.

శండుఁడు. సం. వి. అ. పుం.=పన్నగండు: చూ, షండుఁడు.

శంప. సం. వి. ఆ. స్త్రీ. 1. రూ-సంప: చూ, విద్యుత్తు; 2. శంఖధ్వని: చూ, స్వగము. 2.

శంపాకము. సం. వి. అ. పుం. ఱేలు*: చూ, సువర్ణకము (రూ-సంపాకము-శమ్యాకము.)

శంబము. సం. వి. అ. పుం. 1. వజ్రాయుధము: చూ, బాణము. 1; 2. రేఁకలిపొన్ను: చూ, శంబరము. 4; విశ. 3. సుఖముకలది: చూ, సుఖము. [మా్ౕరిను*: చూ, శాకోటము.

శంబరదారువు. సం. వి. ఉ. పుం. పెద్దరేఁకు

శంబరము. సం. వి. అ. న. రూ- సంవరము. 1. నీరు: చూ, సలిలము; పుం. 2. చేఁప: చూ, మత్స్యము. 1, 3. ఎఱ్ఱనిచిన్నజింక: చూ, హరిణము. 1; 4. రేఁకలిపొన్ను: శంబము. (తె) పొన్ను, బొందియ. తద్వ.—ఏనుఁగుకొమ్మునకు వేసెడు పొన్నునకు.—కటకము; ౨. బండికల్లులోనగువాని మొనను వేసెడు లోహవలయమునకు:- (తె): తొడప.

శంబరారి. సం. వి. ఇ. పుం: చూ, మన్మథుఁడు.

శంబరి. సం. వి. ఈ. స్త్రీ. ఎలుకజీడి*: చూ, స్ఫోటశోఫ. [చూ, రాక్షసుఁడు. 1.

శంబరుఁడు. సం. వి. అ. పుం. ఒకరక్కసుఁడు:

శంబలము. సం. వి. అ. పుం, న. 1.=సంబడము: చూ, రూ-సంబళము; 2: చూ, మాత్సర్యము; 3. తీరము: చూ, రోధస్సు.

శంబాకృతము. సం. విశ. రెండుచాల్లుదున్నినది (నేల), నిడివియొకచాలును అడ్డమొకచాలును దున్నినది (అనికొందఱు.) రూ-సంబాకృతము: చూ, భూమి. 1.

శంబుఁడు. సం. వి. అ. పుం. 1. రామునిచేతఁ జచ్చిన శూద్రతపస్వి: చూ, సన్యాసి; 2: చూ, శంబరుఁడు.

శంబుకము. సం. వి. అ. పుం, ఆ. స్త్రీ. రూ-శంబూకము-శాంబుకము-శంబువు. 1. కవ్వచిప్ప: చూ, సంకు. 1; అ. పుం. 2: రూ-శంబూకము, కణిక. (తె).-నూక. తద్వ.-౧: (తె) పూనూక; ౨: (తె) గండ్రినూక, ముదురునూక; ౩: (తె) చీరు, నెమ్మి; ౪: (తె) రవ-రవ్వ-అవ-అవ్వ; ౫: (తె) చిట్టు; ౬: (తె) దూగర-దూవగ; ౭: కంజాకము, కంబూకము. (తె).— తవుడు-తౌడు; ౮: (తె) ముక్కలు (ముక్క-ల్లు.); 3. ఏనుఁగు కుంభస్థలముకడచోటు: చూ, హస్తి.

శంబూకము. —పై.— [డు. 1-2.

శంబూకుఁడు. సం. వి. అ. పుం: చూ, శంబుఁ

శంభలి. సం. వి. ఈ. స్త్రీ.=సంబలి. వేశ్యాదిటసంధానకర్త్రి: అభ్యండి, అజ్ఞని-అజ్ఞని, అర్థతి, ఆగ్వది, ఇజ్య, కర్ణిక, కార, కిరాతి, కుంభదాసి, కుట్టని, గణేరుక, ఘటదాసి, ఘటోడ్డిక, చుందరి, దూతి-దూతిక, బకబ-వడవ, మాధవి, వాణిని, విభావరి, సంచారిక. (తె).—ఎడకత్తియ-ఎడకత్తె, కుంటికత్తె-కుంటెనకత్తియ-కుంటెనకత్తె-కుంటెనకత్తియ-కుంటెనకత్తె, కొమ్మతారపుగుల్ల, తాపికత్తియ- తాపికత్తె, తారపుకత్తియ-తారపుకత్తె, తార్పుకత్తియ-తార్పుకత్తె, తారపుది, దొంతకత్తియ-దొంతకత్తె, బడవ, బొంతకత్తియ, బోటి, బోటికత్తియ, వంతకత్తియ, సంబరి.

శంభువు. సం వి. ఉ. పుం. 1: చూ, శివుఁడు; 2: చూ, విష్ణువు. 1; 3: చూ, బ్రహ్మ. 1; 4: చూ, బుద్ధుఁడు. 1.

శంభువ్యాకరణము. అం: చూ, వ్యాకరణములు.

శంస. సం. వి. ఆ. స్త్రీ. 1. మాట: చూ, శబ్దము. 2; 2: చూ, స్తోత్రము; 3: చూ, వాంఛ.

**శంసనము.** సం. వి. అ. న. 1. చెప్పుట: ఆఖ్యానము, ఆముఖము, ఆరంభము, కీర్తనము, నిదేశము, నిర్దేశము, పర్వము, ప్రసంగము, ప్రసక్తి, ప్రస్తావము, వృత్తాంతము, శుశ్రూష. (తె)— అంట-అనుట, చెప్పుట. తద్వి.—౧. స్పష్టముగాఁ బలుకుటకు.—(తె) నిగదము-నిగాదము; ౨. చెప్పినది మరలఁజెప్పుటకు.—(తె).— తోడుపు. (చూ, శబ్దము. 2.); 2. స్తుతించుట: చూ, స్తోత్రము; 3. ఇచ్ఛించుట: చూ, వాంఛ.

**శకటము.** సం. వి. అ. పుం. న.=చెకడా. బండి: అనస్సు, కణిచి-కణీచి, కుటీరము, కుబ్రము, కూబరి- కూవరి, చంకరము- చంకురము, చక్రపాదము, చక్రి, నేత్రము, రథము, స్యందనము. (తె):— అరదము, తేరు, బండి. తద్వి.—౧: (తె) కట్టుబండి; ౨. ఇంద్రరథమునకు.— అపరాజితము, కౌతుకము; ౩: బ్రహ్మరథము; ౪. విష్ణురథమునకు.—శతానందము; ౫. దేవతలరథమునకు.—చూ, విమానము; ౬: పుష్పరథము, పుష్యరథము: ౭. యుద్ధరథమునకు.-శతాంగము, స్యందనము; ౮. తేలికగాఁబోవురథమునకు:-త్వాష్ట్రి, రథి, లఘ్వి; ౯.కప్పఁబడిన రథమునకు:— కాంబలము, కాంబళము, కూవరి; ౧౦. దేవతాదుల కుథయుక్తముగుబండికి:—(తె) బండి; ౧౧: ధూమశకటము. (తె):-కమ్మిబండి, కమ్మీలపైబండి, కేకలబండి, పొగబండి, రైలు; (ట్రాము మొ.); ౧౨: (తె)పారటు; ౧౩: (తె) గిలకబండి; ౧౪: (తె) గూఁడుబండి; ౧౫: (తె) పెట్టెబండి; ౧౬: (తె) కళ్ళేడము, చెకడా; ౧౭: అమతము, గంత్రీరథము. (తె): పెంటబండి; ౧౮: కంతీరథము, కర్ణీరథము, డయనము, ప్రవహణము; ౧౯: కంబళివాహ్యకము- కంబలి వాహ్యకము, కణి, గంత్రి-గాంత్రి, గంత్రీరథము. (తె): కంచేరము, కొలారుబండి-కొల్లారుబండి-కొల్లాబండి, గాడి-గాడీ, గొల్లెనబండి, పాటబండి, హాయలుబండి; ౨౦: నేమి, ప్రధి. (తె): నెమ్మి-నెమ్ము, కమ్మి, దాకల్లు; ౨౧. బండికన్నునకు:-(చూ, బండికన్ను); ౨౨: రథకట్యా-రథకడ్యా, రథ్యా; ౨౩. టాకుబండికి: (తె) మసిలె; ౨౪:- టాంగా: (చూ, బండి.); వా. 2. శకటు. (తె) సగటు; పుం. 3. రెండువేలపలముల పరిమాణము: చూ, పరిమితి; 4. తినాసము *: చూ, స్యందనము. 2; అం.5: చూ, భోగవ్యూహములు.

**శకటవ్యూహము.** సం. వి. అ. పుం: చూ, బండిమొగ్గరము.

**శకటాస్యము.** అం. 1: చూ, భూచారులు; 2: చూ, భౌమమండలములు; 3: చూ, కరణములు.

**శకటి.** అం: చూ, కకుజభాషలు.

**శకటు.** వా. వి. చేదరంగములోనిజంతువు: చూ, శకటము. 2. (ఇది ఐమూలగానడచును.)

**శకము.** సం. వి. అ పుం. 1. ఒకని పరిపాలనతోఁజేరిన వత్సరము: చూ, సంవత్సరములు; 2. ఒకదేశము: చూ, దేశములు; 3.ఒకజాతి.

**శకములు.** అం: యుధిష్ఠిర, విక్రమార్క, శాలివాహన, విజయాభినందన, నాగార్జున, కలిభుజశకములు (6).

**శకలము.** సం. వి. అ. న. 1. చెట్టుమీఁదిపట్ట: చూ, వల్కము-వల్కలము. తద్వి.— ౧: చూ, వడదోలు. 1; ౨: చూ, వడదోలు.2. ("చూ, బెరడు".); 2. సార, బెరడు:

చూ, వల్కలము. 2; 3. గవ్యము: చూ, రాగద్రవ్యము; పుం. న, 4: రూ—శకలము, అర్ధము, ఆస్ఫోటనము, ఖండము, తోదనము, త్వష్ట, భాగము, భిత్తము, వల్కము, వికిరము, శల్కము. (తె).— అరవరలు-అఱవఱలు, అరవుదు-అరువుదు, ఇండె, ఇదుపు, ఈరిక, కనియ-గనియ-గనె, గండరులు-గండ్రికలు, చిందఱ, చిందఱవందఱ, చిదుగ, చిప్ప, చీరిక-చీలిక, చెక్క, తుంట, తుండము-తుండు-తుండె-తుండెము, తునక-తునుక, తునియ-తునె, త్రుంపు - త్రుంపుడు, నుగ్గు, నెఱియ-నెఱె-నెఱ్ఱియ-నెఱ్ఱె, నేమము, పచ్చెడి, పరియ-పఱియ-పఱె- పఱ్ఱియ-పఱ్ఱె, పలక, పలుకు-పల్కు, పాయ, ప్రివ్వ-వ్రివ్వ, బద్ద - బద్దర- బ్రద్ద-బ్రద్దర. బిల్ల, ముక్క, మురియ, ముఱు, మొటిక-మొట్టిక, మోసు, రవ-రవ్వ, వందఱ, వకవకలు-వకావకలు, వ్రక్క, వ్రయ్య, వ్రయ్యబము. తద్వి.— ౧: (తె) బద్ద; ౨: (తె) చెక్క; 3: లవము: (తె).- రవ-రవ్వ; ౪: సూక్ష్మఖండములు. (తె) —అరవరలు-అఱవఱలు, కడికండలు, తుందునుకలు— తుత్తునియలు, తుమురు; ౫: (తె) పాయ; ౬: పీలుపు; ౭. బంగారు లోనగువాని చీలికకు: స్ఫారము.

శకలి. సం. వి. న్. పుం: చూ, రూ-శకిలి.

శకాబ్యావళి. అం: చూ, పంచమసాడవజాంతరభాషలు.

శకిలి. సం. వి. న్. పుం. చేప: చూ, మత్స్యము. 1.

శకుంతము. సం. వి. అ. పుం. 1. పులుఁగు: చూ, పక్షి; 2. చేమురుకాకి: చూ, వాయసము. 1; 3. ఒకపురుగు: చూ, పురుగు.

శకుంతి. సం. వి. ఇ. పుం. పక్షి: శకుంతము, వంకాకువు. తద్వి.—౧: బంగాళము; ౨: (తె) వడ్లకంకణము; 3. వక్రాంగము; ౪: వరకము; ౫: విష్కిరము; ౬: వృత్తచటకము; ౭: సూచీసుఖము; ౮: బిలబిలాశులు; ౯: (తె) బేరుండము; ౧౦: (తె) ముక్కుపూరెడు; ౧౧: బలిభుక్కు; ౧౨: రథాంగము, రథాంగాహ్వయము; ౧౩: రామదాసు: ౧౪: లావిల; ౧౫: మంజులాయు; ౧౬: భద్రము; ౧౭: (తె) పాదిగువ్వ: ౧౮. పెద్ద పెంటికొక్కరకు.—బిసకంఠిక; ౧౯. పెంటికొక్కరకు—బిసకంఠిక; ౨౦. పెద్దకొక్కరకు.—బలాకము; ౨౧. కొక్కరకు.—బలాకము; ౨౨. పక్షిలోనగువానిపిల్లకు.—పిల్లాకము, పోతము, పీలుకము, శాబకము. (తె) కందు, పిలక-పిలుక-పిల్క, బోద-(బోదలా- బోదు-బోదులా- బోదె.) (చూ, శిశువు); ౨౩. (తె) పెంట; ౨౪. గుడ్డునకు: చూ, పేశికోశము; ౨౫: (తె) నీర్పుచ్చుగాఁడు; ౨౬. నల్లపిచ్చుకకు.—శ్యామ; ౨౭. పిట్టకు— సుపర్ణము. (చూ, పక్షి)

శకుఁడు. సం. వి. అ. పుం. 1. (నాయికామాత్రవిదితవిప్రియకారి): చూ, నాయకులు. 2; 2. ఒకరాజు: చూ, రాజు. 3-22.

శకుటము. సం. వి. అ. పుం.(తె) అడవిచేమ*. తద్వి.-౧. చేమకు:—ఆలుకము, ఆలువు-ఆలూవు. (తె) చేమ; ౨: (తె) నల్లచేమ.

శకునము. సం. వి. అ. న. 1. శుభసూచకమునిమిత్తము. (తె) వలను, సకినము; పుం. 2 (రూ-శకుంతి-శకుంతము-శకుని) పిట్ట: చూ, పక్షి; 3 =సకినంపుఁబక్కి: చూ, సకినాలఁబులుఁగు.

**శకునగహితములు.** అం: దేవునిదర్శనము, స్వస్త్రీసంగమము, నిత్యకర్మానుష్ఠానము, తీర్థయాత్ర, పుణ్యక్షేత్రయాత్ర, భోజనము, శయనము, గురుసేవ, భిక్షుకసేవ, అర్థకర్మము. (10)

**శకునశాస్త్రము.** అం. 1: చూ, మహావిద్యలు. (చూ, ఉపవిద్యలు 4–(3, చూ, వేదము, శాస్త్రములు.)

**శకుని.** సం. వి. ఈ. స్త్రీ. 1. నల్లపిచ్చుక: చూ, పిచ్చుక, ఇ. పుం. 2. పులుఁగు: చూ, పక్షి: 3. దుర్యోధనుని మేనమామ. అం. 4: చూ, కరణము. 14; 5: చూ, దుష్టులు.

**శకునుఁడు.** అం: చూ, దుష్టులు.

**శకుల.** సం. వి. ఆ. స్త్రీ: అరణ్యవాసిని, అతిపత్రిక, కపిత్థపత్రి, కువకాలుక, క్షుద్ర, ఖరపత్రిక, గౌరి, ఘోలి–ఘోళి, చిత్ర, జాతి, ఝురసి, శల్బపత్రిక. (తె): గుచ్చెలి, చేఁతరాసి – చేఁతలాసి*. తద్వి.– మహాఝురసి. (తె) పెద్దచేఁతరాసి. *.

**శకులము.** సం. వి. అ. పుం. (రూ–శకలము–శకలి–శల్కి) బేడిసచేఁప: చూ, మత్స్యము. 1.

**శకులాక్షకము.** సం. వి. అ. పుం. తేఁగగటిక*, తెల్లగటిక (అనికొందఱు): చూ, తృణము. 1.

**శకులాదని.** సం. వి. ఈ. స్త్రీ. 1: అంజని, అశోక, అశోకరోహిణి, కటంభర–కటుంభర, కటుక–కటుకము, కటుకరోహిణి–కటురోహిణి, కటువు, కట్వి, కాష్ఠవల్లిక, కృష్ణ, కృష్ణభేద–కృష్ణభేది, కేదారకటుక, కైతవము, చక్రగుచ్ఛము, చక్రాంగి, తపస్విని, తిక్త, తీవ్ర, మత్స్యపిత్త, రోహిణి, వజ్రాంగి. (తె): అసోగము *; 2: అనంత, నీరుపిప్పలి*: చూ, కొండి. 1 (పిప్పలి. 1—3.)

**శకులార్భకము.** సం. వ. అ. పుం. గడకము, కుచ్చెమీను, పిల్లవంటిమీను, జెల్ల (అనికొందఱు): చూ, మత్స్యము. 1.

**శకులి.** సం. వి. న్. పుం. రూ–శకలి–శకిలి, చేఁప: చూ, మత్స్యము. 1.

**శకృత్కరి.** సం. వి. ఇ. పుం. ఏఁడాదిలోపు దూడ, వత్సము: చూ, ధేనువు.

**శకృత్తు.** సం. వి. త్. న. పురీషము: చూ, [శమలము.

**శక్కరి.** సం. వి. ఇ. పుం. ఎద్దు: చూ, వృషభము. 1.

**శక్తావస్థ.** అం: చూ, అవస్థలు (వక్రించియుండు గ్రహము శక్తావస్థను బొందును. శుభగ్రహములకు వక్రము గలిగినపుడు ధైర్యము, సుఖము, శుభము గలుగును.)

**శక్తి.** సం. వి. ఇ. స్త్రీ. 1.=సత్తి: అనుభావము, అవధి, అ, ఉపక్రమము, ఊర్క్, ఊర్జము, ఓజస్సు, క్రమము, ఖర్మము, గోత్రము, ఘనము, తరము–తరస్సు, తేజము–తేజస్సు, దార్ఢ్యము, దృప్తము, ద్యుమ్నము, ద్రవిణము, ధిష్ణ్యము, నిర్వాహము, పక్షము, పరాక్రమము, పరాక్రాంతి, పర్యాప్తము, పాటవము, పింజము, పిండము, పుష్టి, పౌరుషము, ప్రభవము–ప్రభావము, ప్రాణము, బలము, బీజము, భగము, భవము–భావము, లలామము, విక్రమము, వీర్యము, వేగము, శమ్, శాకము, శుష్మము, శౌర్యము, సత్వము, సహము, సారము, స్థామము, స్థేయము, స్థౌల్యము. (తె): అలవు, అవఘళము, అవాలు, ఆనిక, అనువు, ఉతిది, ఊట, ఊనిక, ఒమ్ము, ఓపిక, ఓపు, కొమ్ము, క్రొవ్వు, ఖద్ది, గండు, గడి, చిక్కువ, చేగ-చేవ, జెవ, జోరు-జోఱు, డంక, త్రాణ, దిట-దిట్ట – దిట్టము, దిటవు, దిమాకు, నిగరము, పించె-పీఁచము, పూఁపు, బలిమి–బల్మి, బలుపు-బల్పు, బలువు, లా

వు, లేవ, సత్త - సత్తి-సత్తు- సత్తువ, పహాముష్మ. తద్వి.—గ: అతిశక్తిత, విక్రమము, విక్రాంతి; ౨: పౌరుషము. (తె).— గండు, గెండ, గెండతనము, పంతము, పా్రయి, మగఁటమి-మగఁటిమి, మగతనము. 3. మజనుపటిమకు.—సాధుశక్తి; ర. బలము గలది:— చూ, స్థౌల్యము; 2.=సత్తి. గౌరి: చూ, పార్వతి. 1; 3. చిల్లకోల: చూ, సర్వల (బాణము. 1.); అం. 4 ప్రభుత్వాదిశక్తులు. ఇచ్ఛాది.—ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి. ఇచ్ఛాశక్తికి ద్రవ్యశక్తియనియు పేరు: చూ, త్రియము; 5. ఉత్సాహాది.— ఉత్సాహము, ప్రభుత్వము, మంత్రము: చూ, త్రియము; 6. సత్త్వాది.—సత్త్వము, రజస్సు, తమస్సు: చూ, త్రియము; 7: చూ, ముప్పదిరెండాయుధములు (ఆయుధములు); 8: చూ, గుణములు; 9: చూ, దిక్పాలాయుధములు; పుం. 10. వశిష్ఠపుత్రుఁడు: చూ, సూనుఁడు. 1; 11.=సత్తి. పిశాచము: చూ, పోఁకుడు. 1.

శక్తిత్రయము. అం: చూ, శక్తి. 4.

శక్తిధరుఁడు. సం. వి. అ. పుం: చూ, స్కందుఁడు.

శక్తిభైరవతంత్రము. అం: చూ, తంత్రములు.

శక్తిహేతికుఁడు. సం. వి. అ. పుం: శాక్తికుఁడు- శాక్తీకుఁడు.

శక్తుఁడు. సం. విణ: అండీరుఁడు, అంసలుఁడు, అతిబలుఁడు, ఉదారుఁడు, ఉపోఢుఁడు, ఊర్జస్వలుఁడు, ఊర్జస్వి, ఓజస్యుఁడు, ఔజసికుఁడు, కుండీరుఁడు, క్షముఁడు, తరస్వి, బలవంతుఁడు, మహాబలుఁడు, బలుఁడు, మాంసలుఁడు, యువ. (తె).- కలవాఁడు, బంటోతు, బరితుఁడు, బలిమికాఁడు, బలియుఁడు, బలిసినవాఁడు, బలుపుఁడు, బల్లిదుఁడు, బళాయి, బొనుక, బోరంపోతు, మొక్కఁడు, మొద్దుఁడు, మొద్దు, మోటవాఁడు, లావరి. [చూ, తూర్పుకలం.

శక్తులు. అం: చూ, శక్తి 3-4-5-6; తద్వి:-

శక్యము. సం. విణ: అఘాటము, వశము, సాధ్యము. (తె). అయితి-ఐతి, అలవి, కొలఁది-కొల్ది, తరము-తలము, వల్ల, వసము.

శక్రధనువు. సం. వి. స్. న. ఇంద్రాయుధము: (చూ, బాణము. 1.)

శక్రపాదపము. సం. వి. అ. పుం. దేవదారువు*: చూ, సూక్ష్మదారువు.

శక్రపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. వెన్నవెదురుకూర*: చూ, హాలిని.

శక్రభవనము. సం. వి. అ. న: చూ, స్వర్గము.

శక్రవల్లిక. సం. వి ఆ. స్త్రీ: (తె) బుడ్డకాకర* ("చూ, సుషవి. 1.")

శక్రవృక్షము. సం. వి. అ. పుం: చూ, వత్సకము*. [సహస్రాక్షుఁడు.

శక్రుఁడు. సం. వి. ఇ. పుం. ఇంద్రుఁడు: చూ,

శక్వరి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఏఱు: చూ, నది; 2. వడ్డాణము: చూ, భూషణము. 2; అం. 3: చూ, ఛందస్సులు.

శచి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఇంద్రుని భార్య; వృషాకపాయి: చూ, భార్య; 2. పిల్లపీఁచేర*: చూ, శతమూలి.

శచీదేవి. అం: చూ, దిక్పాలభార్యలు.

శచీపతి. సం. వి. ఇ. పుం: చూ, శక్రుఁడు.

శటి. సం. వి. ఈ. స్త్రీ. శఠి*: చూ, షడ్గ్రంథ.

శటితము. సం. వి. అ. పుం: చూ, రోషము.

శఠత్వము. అం: చూ, అజ్ఞానదాయకములు.

శఠి. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-శటి*.

శరుఁడు. అం. 1: చూ, నాయకులు. 2; పుం. 2. మధ్యస్థపురుషుఁడు; విణ. 3.=చిల్లకట్టె: చూ, స్తబ్ధుఁడు; 4. కుత్సితుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

శణపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. బ్రాహ్మి: చూ, సోమిదకూర. [చూ, శణము. 1.

శణపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. పచ్చజేనము*:

శణపుష్పిక. సం. వి. ఆ. స్త్రీ: కింకిణి, ఘంటారవ. (తె): కారుజేనము, గిలక-గిలగిచ్చ, గిలిగిచ్చ- గిలుగిచ్చ- గిలగింత- గిలగిల- గిలిగిట్ట. *.

శణము. సం. వి. అ. న. 1.=జేనము-జేనుము. (సం)కటుతిక్తకము.తద్వి.—౧:చూ, వృత్తపర్ణి; ౨: చూ, శణపుష్పిక; 2: చూ, బాణము. 1; 3. తెల్లు*: చూ, తృణము. 1; 4. వేరుపనస*: చూ, పనస. 2.

శణసూత్రము. సం. వి. అ. న. రూ-సణసూత్రము. జేనపనారతో నల్లిన వలత్రాడు, పవిత్రకము: చూ, సూత్రము. 2.

శతకము. సం. వి. అ. న. 1. నూఱుపద్యముల గ్రంథము: చూ, సంపుటము. 3; విణ. 2 నూఱుసంఖ్యగలది: చూ, సంఖ్య. 1.

శతకోటి. సం. వి. ఇ. పుం.1. వజ్రాయుధము: చూ, బాణము. 1; అం. 2: చూ, సంఖ్యాభేదములు.

శతఘ్ని. సం. వి. ఈ. స్త్రీ. 1. నాలుగుమూరల నిడివిగల యినుపముండ్లకట్ట: చూ, వెదురు. 1—౫; 2. కానుగు*:చూ, కాదఘ్నము.

శతద్రువు.సం.వి.ఉ.స్త్రీ:ఒకనది.రూ-శతద్రువు. (పుత్రశోకదుఃఖితుఁడై కంఠంబున త్రాయిఁ గట్టుకొని తనయందు దుమికిన వశిష్ఠునిఁజూచి నూఱుపాయలుగాఁ బ్రవహించినది): చూ, నది. [1; 2: చూ, శత్రుఁడు.

శతధృతి. సం. వి. ఇ. పుం. 1: చూ, బ్రహ్మ.

శతపత్రము. సం. వి. అ. న. 1. తామర: చూ, సహస్రపత్రము; పుం. 2. నెమలి: చూ, శిఖి. 2; 3. బెగ్గురు: చూ, సారసము; 4: దార్వ్యాఘాటము. (తె): బెబ్బులుఁగు, మానిపుక్కిటి పులుఁగు, మానుపోటుపు, మానిపోటుపులుఁగు- మ్రానిపోటుపులుఁగు, మ్రానుగోయిల, మ్రాను తొలుచుపిట్ట, వడ్రంగిపిట్ట-వడ్లంగిపిట్ట; 5. రాచిలుక: చూ, శుకము.

శతపత్రిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, సేమంతి*.

శతపది. సం. వి. ఆ. స్త్రీ. 1. కట్లజెట్టి, నల్లజెట్టి: చూ, సర్పము; 2. చెవిచొరపాము: చూ, సర్పము; 3. గోఁకటిబండ: చూ, సర్పము; 4: చూ, ఆవర్తములు, 5: చూ, ఆగంతుకములు. [చూ, భార్య.

శతపర్వ. సం. వి. ఆ. స్త్రీ. శుక్రునిభార్య:

శతపర్వము. సం. వి. న్. పుం. 1: చూ, వెదురు*,2.ఒకరకము చెఱకు*: చూ, రసాలము. 3.

శతపర్విక. సం. వి. ఆ. స్త్రీ. 1. గఱిక*:చూ, తృణము. 1; 2. వస*: చూ, విష.

శతపర్వేశుఁడు. అం. శుక్రగ్రహము: చూ, రాహువు. 2. [బ్రాహ్మణులు,

శతపస్త్రీ బ్రాహ్మణులు. అం: చూ, శాలీన

శతపుష్ప. సం. వి. ఆ. స్త్రీ.=సదాప*: చూ, సదాప. [చూ, హయమారకము.

శతప్రాసము. సం. వి. అ. పుం. గన్నేరు*:

శతబిందువు. సం. వి. ఉ. పుం:చూ,విష్ణువు. 1.

శతభిషము. సం. వి. క్. స్త్రీ. (రూ-శతభిష—శతభిషక్కు-): చూ, రిక్క-.

శతమన్యువు. సం. వి. ఉ. పుం:చూ, శక్రుఁడు.

శతమానము. సం. వి. అ. న. 1: చూ, పలము. 2; 2. కర్షద్వయము; 3. నూటికొలఁది; వా. పుం; న. 4. పుస్తె: చూ, మంగళసూత్రము (సూత్రము. 1); పుం. వ. 5. ఫలవతి

మితమైనవెండి. తూమెడుధాన్యము పెండలైనవి (అనికొందఱు): చూ, లోహము. 1.

శతము. సం.వి. అ. న. నూఱు: చూ, సంఖ్య.1.

శతమూలి. సం. వి. ఈ. స్త్రీ: అభీరుపత్రి, అభీరువు, అహేతువు, అహేతువు, అహిజిహ్విక, ఇందీవరి, ఊర్ధ్వకంటక, ఋష్యప్రోక్త- ఋష్యప్రోక్త, కాంచనకారిణి, కార్ష్ణి, కేశిక, తుంగిని, ద్వీపిశత్రువు, ద్వీపిన, నారాయణి, బహుసుతి, భిత్తిక, భీరువు, వరము, వరి, వృషకపాయి, శచి, శతావరి, సూక్ష్మపత్రి. (తె): చెల్లగడ్డ, పిల్లపిచ్చెర- పిల్లపీచెర- (పిల్లిపీచెర.). తద్వి.-మహాశతావరి, పీవరి. వీరవృక్షము. (తె): పెద్దపీచెర.

శతర్చులు. అం: మధుచ్ఛందుడు, మేధాతిథి, శునశ్శేపుడు, హిరణ్యస్తూపుడు, కణ్వుడు, ప్రస్కణ్వుడు, సవ్యుడు, నోధసుడు, పరాశరుడు, గోతముడు, కుత్సుడు, కశ్యపుడు, కక్షీవంతుడు, పరుచ్ఛేపుడు, దీర్ఘతముడు, అగస్త్యుడు. (16): (చూ, సూక్తద్రష్టలు) .

శతవక్త్రము. అం: చూ, శస్త్రములు.

శతవీర్య. సం. వి. ఆ. స్త్రీ. తెల్లగఱిక*: చూ, తృణము. 1. [సహస్రవేధి.

శతవేధి. సం. వి. న్. పుం.పుల్లప్రబ్బలి*: చూ,

శతహ్రద. సం. వి. ఆ. స్త్రీ. 1. మెఱపు: చూ, విద్యుత్తు; 2. వజ్రాయుధము: చూ, బాణము. 1. [చూ, శకటము. 1.

శతాంగము. సం. వి. అ. పుం. స్యందనము:

శతానందము. సం. వి. అ. పుం. విష్ణురథము: చూ, శకటము. 1. (రథము. 1.)

శతానందుడు. సం. వి. అ. పుం. 1: చూ, బ్రహ్మ. 1; 2: చూ, విష్ణువు. 1.

శతారము. సం. వి. అ. న: చూ, శతహ్రద. 2.

శతావధానము. సం. వి. అ. పుం. భిన్నాభిప్రాయముల నూఱింటి నొక్కసారి వెలిబుచ్చుశక్తి: చూ, అవధానములు.

శతావధాని. సం. వి. ఇ. పుం: భిన్నాభిప్రాయముల నూఱింటి నొక్కసారి వెలిబుచ్చుశక్తిగల మేధావి): చూ, అవధాని.

శతావరి. సం. వి. ఈ. స్త్రీ. 1. పిల్లపీచర*: చూ, శతమూలి; 2: చూ, శచి. 1.

శతావర్తి. సం. వి. న్. పుం: చూ, విష్ణువు. 1.

శతాహ్వయ. సం. వి. ఆ. స్త్రీ. పెద్దసదాప *: చూ, సదాప.

శతేదంచాశన్యాయము. అం. ఒకన్యాయము.

శతోదరము. అం: చూ, శస్త్రములు.

శత్రువు. సం. వి. ఉ. పుం. 1: (శత్రుడు). అభిఘాతి, అభిమాతి, అభియాతి, అమిత్రుడు, అమృష్యుడు, అరాతి, అరి, అరుడు, అసహనుడు, అసహ్యుడు, అసుహృత్తు, అహి, అహితుడు, ఋ, కల్లోలుడు, కైరవుడు, ఛిత్వరుడు, జిఘాంసువు, జీవదుడు, దస్యుడు, దుర్హృదుడు, ద్విషత్తు- ద్విషుడు, ద్వేషణుడు-ద్వేషి.-ద్వేష్యుడు, పరిపంథి, పరుడు, ప్రతిపక్షుడు, ప్రతియోగి, ప్రతిరోధి, ప్రతీపుడు, ప్రత్యనీకుడు, ప్రత్యర్థి, రిపువు, విద్విషుడు, విద్వేషి, విపక్షుడు, విమతుడు, విరోధి, వృత్రుడు, వైరి, వ్యతిరేకుడు, శాత్రవుడు, సపత్నుడు. (తె. వ).—ఎదిరి_ఎదురు, ఒంటనివాడు, కంటు, గొంగ, గొట్టు, తొలగుబావ, దాయ, పగ, పగతుడు- పవతుడు, (బ) పగఱు, పగవాడు, బరి, మచ్చరి, మాఱు, మాఱుతుడు-మాఱుకుడు_మార్తుడు, పెట్టము, సూడు, సూడుకాడు. తద్వి.—౧: అల్పశత్రువు, కంట

కుఁడు, క్షుద్రశత్రువు; ౨: అహింద్రుఁడు; 3: ద్వేష్ట; ౪: ద్వేష్యుఁడు. (తె): పగదారి; ౫: అక్షిగతుఁడు, అభియోక్త, అభిరాగి, అభ్యమిత్రీణుఁడు- అభ్యమిత్రీయుఁడు-అభ్యమిత్ర్యుఁడు, ప్రతిపక్షుఁడు, ప్రతిరోధి, ప్రతివాది, ప్రత్యర్థి, ప్రత్యుద్గతుఁడు.(తె): పగదారి; 2. దండెత్తిపోవువాని దేశమునకుఆవలిదేశపురాజు. (శత్ర్వాదిరాజమండలము.—శత్రుమిత్రులు, తన్మిత్రులు, తన్మిత్రమిత్రులు, పార్ష్ణిగ్రాహుఁడు, ఆక్రందనుఁడు, ఆసారులిరువురు, మధ్యముఁడు, ఉదాసీనుఁడు వీరుపన్నిద్దఱు); అం. 3: చూ, భావములు.

శత్రువుతోడి సంధులు. అం: కోశప్రధానహేతుకము, దండప్రధానహేతుకము, భూమిప్రధానహేతుకము అనునవి.

శని. అం.=సని-సెని: చూ, రాహువు. 2.

శనివారము. అం: చూ, వారములు.

శనైశ్చరుఁడు అం: చూ, శని.

శపథము. సం. వి. అ. పుం: అభియోగము, కటము, ప్రత్యయము, ప్రమాణము, భాష, శపనము, శాపము, సత్యము. (తె): ఒట్టు-వట్టు, పాటి, పూనిక- పూనికి- పూన్కి, బాస. (చూ, శాపము. 1.)

శపనము. సం. వి. అ. న. —పై.—

శపించు. సం. స. క్రి: రూ—శాపించు, ఆక్రోశించు, శాసించు. (తె): కంచు, కంచులువెట్టు, దోకు, తిట్టాడు, తిట్టు, సాపించు-సెపియించు.

శఫము. సం. వి. అ. పుం. 1. గుఱ్ఱముగోవగు వానిగోరిసె: ఖురము; 2. చెట్టువేరు: చూ, వేరు. 1. [డు చేఁప: చూ, మత్స్యము. 1.

శఫరము. సం. వి. అ. పుం. ప్రోష్ఠి: ఎగపిచడె

శఫరి. సం. వి. ఈ. స్త్రీ.—పై.—(ప్పశింగ మనికొందఱు).[చేఁప: చూ, మత్స్యము. 1.

శఫరాధిపము. సం. వి. అ. పుం. ఇల్లీశము

శబరము. అం: చూ, దేశములు.

శబరాలయము. సం. వి. అ. పుం. బోయపల్లె, పక్కణము: చూ, దేశములు.

శబరి. సం. వి. ఈ. స్త్రీ. శబరస్త్రీ. చూ, స్త్రీ.

శబరుఁడు. సం. వి. అ. పుం. 1. ఆకులుకట్టుకొని యడవియందు తిరిగెడువాఁడు: చూ, వ్యాధుఁడు. 1, 2: చూ, శివుఁడు.

శబలము. సం. వి. అ. పుం. 1. చిత్రవర్ణము: చూ, వర్ణము. 6; విణ. 2. చిత్రవర్ణముగలది: చూ, వర్ణము. 6; అం. 3: చూ, నరకములు. [పన్నెయావు: చూ, ధేనువు.

శబలి. సం. వి. ఈ. స్త్రీ. రూ-శబలి. మైల

శబళి. సం. వి ఈ. స్త్రీ —పై.—

శబ్దగుణము. సం. వి. అ. పుం. ఆకాశము: చూ, సురవర్త్మము. [శ్రోత్రము.

శబ్దగ్రహము. సం. వి. అ. పుం. చెవి: చూ,

శబ్దదోషములు. అం: చూ, పదదోషములు-(దోషములు.) [2: చూ, రవణుఁడు. 2.

శబ్దనుఁడు. సం. విణ. 1: చూ, రవణుఁడు. 1;

శబ్దము. సం. వి. అ. పుం. 1.=సద్దు. ధ్వని. చూ, స్వరము. 2; తద్వ.—గ. (తె). వాగొనుట-వాక్రుచ్చుట, ౨: ప్రపంచము, ("చూ, స్వరము. 2"); 2. వ్యాకరణశిక్షితమైనమాట (శబ్దముఅనఁగా ఆక్రోశింపఁబడునది. ఆస్వాదింపఁబడునది. స్పృశింపఁబడునది. ఇంద్రియములను బంధించునది. అర్థము సెలంగించునది): ఇడ, ఉక్తి, కల్య, కానువు, గిర, గోవు, జ, పదము, ఫణితము-ఫణితి, భాష, భాషణము, భాషితము, ముఖము, లపనము, లపితము, వచనము- వచస్సు, వాకు-వాక్కు, వాచకము, వాదము,

వాణి, వ్యాహారము, వ్యాహృతి, శంస, శ్రుతి, సంభాషణము, సంవిత్తు. (అవ్య): అక్, ఇ, ఋ, ౠ, గీ. (తె): కరుదు-కఱద, దబ్బ, నుడి-నుడు-నొడి, నుడికారము-నొడికారము, నుడుగు-నుడువు-నొడుగు-నొడువు, పలుకు-పల్కు, బాస, మాట, మాట్కు, వాకు, సాకు, సుద్ది. తద్విశేషములు:— ౧: అత్యర్థమధురము, అమృతవాక్కు: చూ, సాంత్వము; ౨: అనక్షరము, పరిఘోషము; ౩: అబద్ధము. (తె) బద్దు-బద్దుర. (చూ, వితథము.); ౪: అపభ్రంశము, అపశబ్దము, అశ్లీలము, కలాపము, గ్రామ్యము, దురాలాపము. (తె): చెడ్డమాట, చెనుపరి, తొచ్చియము-తొచ్చెము, వెడ; ౫: అపలాపము, అపహ్నవము, అవేలము, జనాంతికము, నిహ్నవము. (తె): అటమట, నానుడి-నానుడు, మఱుఁగుమాట, వేను, సామెత; ౬: అరుంతుదము, మర్మస్పృక్కు; ౭: అవిస్పష్టము, మ్లిష్టము; ౮: అనులాపము, ముహుర్భాష; ౯: అతివాదము, ఉక్తి, కంటకము, కఠినము, కఠినోక్తి, కర్కశవాక్యము, కోపోక్తి, గజనిమీలిక, నిష్ఠురము, పరుషము, పరుషోక్తి, పారుష్యము, ప్రలాపము, రుషోక్తి, విప్రలంభము, విప్రలాపము, విరసోక్తి, విసంవాదము. (విశే): శుక్తము. (అవ్య): ఊమ్. (తె): ఈటెతాఁటులు, కంకర, కంటకము, కంటసము, కచ్చె, కట్టెవిరుపుమాట, కరను-కరుసు, కఱకు-కఱుకు, కల్ల, కాఱులు, కాఱోడ్డెము, క్రొవ్విదము, గండ్రలు, గెంటసము, గొడ్డి, చిడిపి, టుటారము, దురుసు, పగటు, పదరు, పరుసదనము, పరుసనము, పరుసు, పలుసము, పిఱుము, పెటుకుమాట, పెడకట్టెమాట, ప్రల్లదము, బెట్టిదము, బెడిదము, బేరజేము, మొఱకు-మొఱ్ఱి. (చూ, పరుషము); ౧౦: ఆదేశము, ఆమ్నాయము, ఉపదేశము, ఓఘము, చటుచాటుని, చటువు, పరిభాష, సంగతము, సంప్రదాయము, సామము, సుప్రలాపము, సాంత్వనము, హితవచనము, హృదయంగమము. (తె): బెల్లంపుమాట, మంచి, మంచిమాట; ౧౧: అభాషణము, ఆలాపనము, ఆలాపము, ప్రవచనము, పరిభాషణము, సంభాషణము, సంలాపము. (తె): విందుమాట; ౧౨. ఉచ్చరణము, ఉచ్చారణము, ఉల్లేఖము. (తె): పలుకుబడి-పల్కుబడి; ౧౩: ఉచ్చైర్ఘుష్టము, ఘోషణ. (తె): బెట్టుసరి-బెట్టుసరి; ౧౪: ఉత్ప్రాసము, ఉపాలంభము, ఉల్లుంఠనము, పరిభాషణము. (తె): ఉల్లకుట్టు, ఉల్లసము, పాడుమాట; ౧౫: ఉత్పాదనము; ౧౬: కింవదంతి, కోవాళము, జనశ్రుతి, ప్రవాదము, లోకోక్తి, వదంతి. (తె): ఉత్తమాట, గాలిమాట, నానుడి-నానుడు-నానోడి-నానోడు, పుకారు, పొక్కి-పోవడి, పొక్కు, బజేలు, బాస, సామిత-సామెత, సుబ్బు; ౧౭: (తె) కేరడము; ౧౮: క్లిష్టము; ౧౯: (తె) కోఱడము; ౨౦: కానువు; ౨౧: కుతస్త్యము; ౨౨: కురుకుంచిత; ౨౩: గ; ౨౪: గద్గదము; ౨౫. (విశే) ఆఖ్యేయము, గద్యము, వాచ్యము; ౨౬: గుహ్యభాషితము; ౨౭: (తె) గుటగుట; ౨౮: (తె) గంటెసము; ౨౯: (తె) గయాళము-గయ్యాళము; ౩౦: (తె) గద్దపొంకము; ౩౧. గర్వోక్తి: (తె) కొచ్చెమాట, కొతుకు-కొదుకు, గబ్బె-గ్రబ్బె, తొందఱమాట, పదరు; ౩౨: (తె) చేదురు; ౩౩: (తె): చిచ్చి-చిచ్చీ; ౩౪: (తె) చీవాట్లు; ౩౫: (తె) చెవ్వాకు; ౩౬: (తె) చివర

మాట; ౩౭. వక్రోక్తి:- జల్పము. (తె): ఒడ్డారము, ఒరగొడ్డియము- ఒరగొడ్డెము- ఒఱగొడ్డియము- ఒఱగొడ్డెము - వఱగొడ్డము, కేరడము,వంకరమాట,(బ)సడుగు; ౩౮:జ్యోక్స్ ; ౩౯:(తె)జిడికిరింత; ౪౦:ట; ౪౧:తవ్; ౪౨: తవి; ౪౩: (తె) తియ్యము-తీయము; ౪౪: (తె) తొకతొక; ౪౫: (తె) తొక్కు; ౪౬: (తె) తోడు (చూ, శపథము. 1.); ౪౭: తుంబకము. (తె): నంగి, నంగిమాట; ౪౮: దాయము; ౪౯: నిష్కృతి, నిగ్రహము; ౫౦: నిదేశము. (తె): చెప్పుడుమాట; ౫౧: నిజము (తె): నిజేము; ౫౨: నిరూహము; ౫౩: (తె) పదరు; ౫౪: (తె) పల్లెమాట; ౫౫: (తె) పేలావన; ౫౬: ప్రిజ్ఞ. (తె): పగ్గియ-పగ్గె, బింకము; ౫౭: ప్రశంస; ౫౮: ప్రలాపము, స్వప్నభాషణము. (తె): పదరు, పయిజో, పలవరము-పలువరము, పలవరింత-పలువరింత-పలవరింపు-పలువరింపు, పలుకు, పలువ, పల్లవులు, పల్లదము-ప్రల్లదము, ప్రేలడము (ప్రేలుడు), రజ్జో,రొంజోడు-రొండుడు-రొడ్డుసు-రొల్లు, రోఁజోడు, పదావళి; ౫౯: (తె) పలుకరింత- పల్కరింత-పలుకరింపు; ౬౦: భర్త్సనము; ౬౧: మధ్యమ; ౬౨: మన్మనము; ౬౩: (తె) ములికి-ముల్కి; ౬౪: (తె) మొక్కలము; ౬౫: (తె) మాట (ప్రతిజ్ఞావచనము); ౬౬: (తె) లాచోరిమాట; ౬౭: సంకులము; ౬౮: (చూ, వ్యంజకము. 1.); ౬౯: (తె) వాహిని; ౭౦: (చూ, శంసనము. 1.); ౭౧:(విణ)చెప్పఁబడినది:అభిహితము, అపగీతము, ఆఖ్యాతము, ఇర, ఇల-ఇళ, ఉక్తము, ఉచ్చరితము, ఉదితము, ఉద్గాహితము- ఉద్గ్రాహితము, ఉల్బణము, ఉల్లాపము, ఉళితి- ఉవతి-ఉర్వ- ఉళితి, కథితము, కల్యము, గానువు, జటాజ్వాలము, జల్పితము, నిరస్తము, నిరుక్తము, ఫణితము, ప్రస్తుతము, భాషితము, యోగ్యము, లపితము, వ్యాఖ్యాతము, వ్యాహృతము,సంభావ్యము.తద్వి.—(౧). చెప్పఁదగినది: చూ, శబ్దము. 2-౨౭; (౨): జల్పితము;(౩):వివక్షితము;(౪):శబ్దితము;(౫):ధ్వనితము: చూ, రవణము. 1; ౭౨: చూ, నూన్నృతము. ("చూ, సంభావణము.") (చూ, స్వరము. 2.); అం. 3: చూ, ఇంద్రియార్థము-ఇంద్రియవిషయములు; 4: చూ, ప్రత్యక్షప్రమాణములు; 5: చూ, రసవదలంకారములు; 6: చూ, ప్రకృతులు.

శబ్దపతి. సం. వి. ఇ.న. చేతికఱ్ఱ:చూ, వేత్రము.1.

శబ్దశక్తిమూలము. అం: చూ, వ్యంజనములు.

శబ్దశక్తిమూలానురణనరూపవ్యంగ్యము. ౪. అం: చూ, సంలక్ష్యక్రమవ్యంగ్యము. [ణము. 1.

శబ్దశాస్త్రము. సం. వి. అ. న: చూ, వ్యాకర

శబ్దహీనము. అం: చూ, వాక్యదోషములు.

శబ్దాతిదేశము. పా. (ఉదా.—వాక్యము. ఒక చిట్టెలుక విచ్చలవిడిగా సంచరించుచో సింగమునకు నదరిపాటున నెదురుపడెను.")

శబ్దాధిష్ఠానము. సం. వి. అ. న. చెవి: చూ, శ్రోత్రము.

శబ్దాలంకారములు. అం: (చూ, అలంకారము 3 లో 1-2; 1-2-3-4-5-6. వీనివివరము లాయాపదములకడఁ జూచుకొనవలయును: చూ, యమకము. 3.): ఛేకానుప్రాసము, వృత్త్యనుప్రాసము, లాటానుప్రాసము, పునరుక్తవదాభాసము, యమకము (ఇందు పదయమకము,పాదయమకము, ముక్తపదగ్రస్తము, సింహావలోకనము),అంత్యనియమము, పునరు

శ్రవదాభాసము ఇత్యాది.(మణియు):—చక్రబంధము, చాపబంధము, గోమూత్రికాబంధము, నాగబంధము, అష్టదళపద్మబంధము, షోడశదళపద్మబంధము, మురజబంధము, కంకణబంధము, సర్వతోభద్రము-సర్వతోభద్రబంధము,ఖడ్గబంధము,క్షురికాబంధము,హలబంధము,ఛత్రబంధము, గుచ్ఛబంధము,త్ర్యక్షరి, మత్స్యబంధము, పుష్పమాలికాబంధము, రథబంధము, గోపురబంధము, ఏకాచక్రము, సర్వలఘువు, నిరోష్ఠ్యము, నిస్తాలవ్యము, నిష్కంఠ్యము, నిర్దంత్యము, నిర్మూర్ధన్యము, నిరంతస్థము, నిగూఢమ్మకము, ఏకాక్షరము, ద్వ్యక్షరము, సర్వశ్లోకయమకము, అంతర్లాపిక, అచలజింహ్వ, అనులోమము, విలోమము (మిగతవానికి "చూ, హేతువు. 2.")

శబ్దావధానము. అం: చూ, కళలు.

శబ్దించు. సం. అ. క్రి: ఆఘోషించు, గర్జించు, ఘోషించు, ధ్వనించు, నాదించు, హుంకరించు. (తె. ప): అఱచు-అరచు-అఱుచు-అర్చు, ఉగ్గడించు, ఉలియు, ఎలుఁగించు, ఒఱలు, కరాళించు, కిచకిచకొట్టు, కిచకొట్టు, కిలకొట్టు, కిలారించు, కిలారుచు-కిలార్చు, కుట్టు, కూపెట్టు, కూయు, కెరలు, క్రిందిలు-క్రిందిల్లు-క్రిందు, కేరుఁటు, క్రోలుచు-క్రోల్చు, గఱగఱలాడు, గీపెట్టు, గుండ్రలుకొలుపు, గోడగించు, చిటుకను-చిటుక్కను- చిటుకురను, చెలఁగు, చేప్పడించు, చేఱుకగు, జేడియు, తివురు, పెళపెళయను, బిబ్బిరంచు-బిబ్బరిల్లు, బెక్కొట్టు, బొబ్బరించు, బోరుకలఁగు, బోరుకొను, మొలుగు- మూలుగు- మూల్గు, మొగకట్టు, మొఱుఁగు- మొఱవు, మ్రోఁగు-మ్రోయు-మ్రోవు, రవళించు-రవాళించు, రొదాళించు, రొప్పు, ఱంపిలు-ఱంపిల్లు, లొటలొటమను, వాఁగు,వాకొను, వాపోవు. తద్వి.— ౧ యోధులు బొబ్బరించు: అఱచు- అఱుచు- అర్చు, శబ్దించు: ౨: (తె) కిలకిలఁబలుకు, కిలకిలలాడు, కిలారించు, కిలారుచు- కిలార్చు, కెగకొట్టు; ౩:(తె)కేకరించు(1); ౪: (తె)కేకరించు(2); ౫: (తె) కేరుఁటు, కేరుఁటుకొను; ౬: (తె) గుండ్రలుకొలుపు, గూండ్రించు; ౭. పులికూయు: (తె) గాండ్రించు, గాండ్రిలు-గాండ్రిల్లు;౮.ఎలుఁగుకూయు: (తె)గాండ్రించు, గాండ్రిలు- గాండ్రిల్లు, రొప్పు. ౯: (తె) గీపెట్టు; ౧౦: ఘుర్ఘురించు; ౧౧: ప్రతిధ్వనించు (తె): ఎదురుమ్రోయు, మాఱుచెలఁగు, మాఱుమ్రోయు; ౧౨: (తె) బావురుమను; ౧౩: (తె) బెకబెకలాడు; ౧౪: (తె) ముసముసమను-ముసముసయను; ౧౫: (చూ, రొల్లు. 2.); ౧౬: (తె) ఱంతిలు-ఱంతిల్లు; ౧౭: (తె) లొట్టవేయు; ౧౮: చెప్పు, వచించు: ఉచ్చరించు, భాషించు. వచించు-వాచించు, శబ్దించు, సంభాషించు. (తె) అను, ఆడు, ఉగ్గడించు, ఎత్తు, గోడగించు, చిటుకుపొటుకుమను, చెలఁగు, చెప్పు, డాఁగురించు, తిడవు, తలపెట్టు, దుబ్బు, నుడుగు-నుడువు-నొడుగు-నొడువు, పలుకరించు-పల్కరించు, పలుకు-పల్కు, పేరుకొను-పేర్కొను, పేరుగ్రుచ్చు. బాసాడు, మందలించు, మాటాడు, మునుకు, వక్కణించు- వక్కాణించు-వాకొను, వాకుగ్రుచ్చు, వాపుచ్చు. తద్వి.— (౧) ఏదేని యొకవిషయమును విస్తరించి చెప్పు: పరిసంగించు; (౨) నిద్దుర లేపి మాటాడు.— (౩)(తె) పలుకరించు-పల్కరించు; (౩) పిలిచి

మాటాడు.—(తె) పలుకరించు-పల్కరించు; (౪) ప్రస్తావనకు తెచ్చు.—ప్రసంగించు, ప్రస్తావించు; (౫) మాటాడించు.—(తె) పలుకరించు-పల్కరించు, మాటాడించు; (౬) వ్యతిరేకముగా సంభాషించు:-(తె) ఎదురాడు, మాఱాడు, మాఱుపలుకు; (౭) స్పష్టముగా చెప్పు.—నిగదించు. ("చూ, హుంకరించు.")

శబ్దితము. సం. విణ. శబ్దము చేయఁబడినది: చూ, శబ్దము. 2. తద్వి.— మ్రోయునది: చూ, రవణము. 1. (చూ, శబ్దము. 2.)

శమంతకము. సం. వి. అ. పుం. విష్ణుహస్తమునందలి మణి: చూ, రత్నములు.

శమథము. సం. వి. అ. పుం. శాంతి: చూ, శాంతము. 1.

శమథుఁడు. సం. వి. అ. పుం: చూ, మంత్రి. 1.

శమనము. సం. వి. అ. న. 1: చూ, శమథము; 2. రూ-శసనము: చూ, వధము.

శమనస్వస. సం. వి. ఋ. స్త్రీ. యమునానది (యమునిచెల్లెలు అని కొందఱు): చూ, నది.

శమనుఁడు. సం. వి. అ. పుం: చూ, యముఁడు.

శమము. సం. వి. అ. పుం. రూ-శాంతి. 1: చూ, శమథము; అం. 2: చూ, రసస్థాయీభావములు; 3: చూ, మానసికపూజాకుసుమములు.

శమలము. సం. వి. అ. న: అమేధ్యము, అవస్కరము, ఉచ్చారము, కల్కము, కిట్టము, గూథవర్చస్కము, గూథము, ఝల్లిక, పురీషము, మలము, వర్చస్కము, వర్చస్సు, విట్టు, విష్ఠ, విష్ఠి, శకృత్తు, శమలము, శోదనము. (తె): పీరుగడము, పీరుగు, చెంబట్టిక- చెంబట్టికి, నింకిరి, నింపిరి, పియ్యి, పీయి, పిసరు, మసటు-మస్టు, పలగము. తద్వి.— ౧ పురాతన మలమునకు.—చిరిక; ౨: కర్ణగూథము, కర్ణజమలము, కర్ణమలము, కర్ణవిట్టు, కర్ణ్యము, కల్కము, తోక్మము, పింజూషము, (తె):- గులిలి-గులిబి-గులిమి—గుల్మి; ౩: (తె) పుల్లు; ౪: కంకష్ణము, కాచనికము, దంతమలము, పుప్పిక. (తె): పండ్లపాఁచి, పాఁకుడు-పాఁకుడు, పాఁచి-పాఁచి, బంక; ౫. లింగమలమునకు.— పుష్పిక; ౬: (చూ, రసనామలము); ౭. గంతమలమునకు:-పిప్పిక; ౮: దూషి-దూషిక, దూషము, అశ్రువు. (తె): పుసి-పుసె; ౯. మలసామాన్యము:- అత్యుషిత, కల్కము, కిట్టము. (చూ, మలములు.); ౧౦: (తె) ఒంటినున్న: ౧౧: (విణ) గూనము; ౧౨: (తె) గొజ్జెనుచ్చె, నుచ్చె, పెంటిక- పెంటిరిక- పెంటురిక, రొచ్చు; ౧౩: (తె) లద్ది; ౧౪: (తె) రెట్ట; ౧౫. గ్రహణికి.—(చూ, రోగము. 1-౧౩; (౧) (౨)); ౧౬. పందిలోనగువాని మలమునకు.—(తె) గొద్ది- గొద్దియు-గొద్దె; ౧౭. గోమయమునకు.—(చూ, పిడక. ౪, ౬.)

శమాంతకుఁడు. సం. వి. అ. పుం: చూ, మన్మథుఁడు.

శమాదిషట్కము. అం: చూ, సాధనచతుష్టయము.

శమాదులు. అం: శమము, దమము, ఉపరతి, తితిక్ష, సమాధానము, శ్రద్ధ (6) (చూ, శమాదిషట్కము.)

శమి. సం వి. ఈ. స్త్రీ. 1.= జెంబ-జెంబు-జమ్మి*: శచరిపుఫల, కట్వామ్లిక, కర్కరాహ్వ, కానవారి, కేశమథని, కేశహంత్రి, కేశహంత్రఫల, గోపఘోంట, చీన, జీవంతి, తపనతనయ, న్యగ్రోధము, మంగళ్య, వహ్నిగర్భ, శివ, శీతశివము, సక్తుఫల. (తె): జెంబ, జెంబు, జమ్మి; *. తద్వి.—శమీరము. (తె): నేల జమ్మి*; 2. పెసలులోనగువానిపైపొట్టు: చూ, శింబ; విణ. 3. (న్. ఈ. న్.) శమము

గలవాఁడు: చూ, సహనుఁడు. [క్కు. 4.
శమించు.సం.అ.క్రి.=సమయు.అడఁగు: చూ, (ను
శమితము. సం.విణ.శమించినది: చూ, శాంతము.1.
శమీరోహుఁడు. సం. వి. అ పుం: చూ, శివుఁడు.
శమీధాన్యము. అం. మినుములు పెసలులోనగు కాయధాన్యములు: చూ, ధాన్యము.
శమీరము. సం. వి. అ. పుం. నేలజెమ్మి*: చూ, శమి. 1.
శమ్య. సం. వి. ఆ. స్త్రీ. 1: యుగకీలకము. (తె): తమికె; 2. యజ్ఞపాత్రవిశేషము: చూ, పాత్రము. 6; 3.=సెమ్మె. దీపస్తంభము: చూ, స్తంభము.
శమ్యము. అం: చూ, సశబ్దక్రియలు.
శమ్యాకము. సం. వి. అ. పుం. రేల*: చూ, సువర్ణకము (రూ-శంపాకము-సంపాకము.)
శయదీపము. సం. వి. అ. న.=చేదివియ. కరదీపము: చూ, దివిటి.
శయనము.సం. వి.అ.న.1. పడక: చూ, శయ్య.1; 2. నిద్ర: చూ, స్వప్నము. 2; 3. సురతము: చూ, సంయోగము; అం. 4: చూ, శకున రహితములు. [చూ, గ్రహసమయములు.
శయనసమయము. అం. (సౌభాగ్యవిహీనము):
శయనించు. సం అ. క్రి: రూ-శయించు. (తె): అత్తమిల్లు, తెండు, తెనమణు, తెన్నుండు, తేఁడు, తొంగు, తొన్నుండు, పండు, పండుకొను, పడు, పన్నుండు, పరుండు, పవడించు-పవళించు- పవ్వడించు-పవ్వళించు.
శయనీయము. సం. వి. అ. న. 1. పడక: చూ, శయ్య. 1; విణ. 2. శయనింపఁదగినది: చూ, శయ్య. 1. [సందుకా.
శయపేటి. సం. వి. ఈ. స్త్రీ. చేపెట్టె: చూ,
శయము. సం. వి. అ. పుం. 1.=చె-చెయ్యి-చేయి. పంచశాఖము, పాణి: చూ, హస్తము; 2. పడక: చూ, శయ్య. 1, 3: చూ, సర్పము.
శయాలువు. సం. వి. అ. పుం. రూ-శయాళువు. 1. కుక్క: చూ, శునకము; 2. నక్క: చూ, సృగాలము; 3. కొండచిలువ: చూ, సర్పము, విణ. 4. నిదురపోతు: చూ, శయితుఁడు.
శయాళువు. సం. వి. అ. పుం. —పై.—
శయించు. సం. అ. క్రి: చూ, రూ—శయనించు.
శయితుఁడు. సం. విణ: శయాలువు-శయాళువు-నిద్రాణుఁడు (నిద్రాళువు), సుప్తుఁడు, స్వప్నకుఁడు-స్వప్నక్కు. (తె) నిదురపోతు-నిద్దురపోతు. తద్వి.- చూ, సుప్త్యస్మఖుఁడు.
శయువు. సం. వి. ఉ. పుం: చూ, శయాలువు.3.
శయ్య. సం. వి. ఆ. స్త్రీ. 1.=సెజ్జ: ఆస్తరణము, ఆస్తరము, ఔశీరము, కశిపువు-కసిపువు, తల్పము, పిచండము, మందుర, శయవము, శయనీయము, శయము, స్వాపము. (తె), ఒత్తు, తలిమము-తలిపము, దడిబము-దడిపము-దడివము(దలివము), పడక-పడుక, పక్క, పరపు-పరుపు-పఱపు-పఱుపు, పరియంకము, పలంగు, పవళింత-పవళింపు-పవ్వళింపు, పానుపు-పాన్పు, మెత్త, సెజ్జ. తద్వి.- ౧. శయ్యపైపఱుపునకు: (తె) రేబ, రేపు; ౨. చిగుళ్లులోనగువాని సెజ్జకు: ప్రస్తరము, సంస్తరము. (తె): సెజ్జ; 3: హంసతూలికాతల్పము. (తె): అంచెగరులపాన్పు; ౪: (విణ) శయనింపఁదగినది: శయనీయము; ౫. మంచమునకు.—అవసక్థిక, ఆసంది-ఆసంధి, కర్ణవంశము, ఖట్వ, ఖట్వక, ఖట్వ, నిషద్య, పరికరము, మంచము. (తె): కంకటి-కంగటి, పానుపు-పాన్పు, మంచము. తద్వి.—(౧): రవమంచము. (తె): సకినలమంచము-సకినెల మంచము; (౨): పట్టికామంచము. (తె): పట్టెమంచము- పట్టెమంచము- పట్టెడమం

చేము; (ర):(తె)చేప్పరమంచేము; (ఌ).లఘు ఖట్వికకు: పర్యంకము-పల్యంకము. (తె).- పరియంకము, పలంగు, పలకము, కుక్కి, (ఇది చిన్నమంచేము); (ౡ): చతుష్పథము; (ఎ) మంచేపుపట్టెకు: (తె) పట్టియ-పట్టె; (ఏ) మంచేపుచేటప్రమునకు: పట్టిక; 2:చూ,విధము. 1; 3. పదగుంఫనము (వచ్చిన యర్థమె రాకుండశబ్దములుమరలమరలఁబ్రయోగించి చెప్పుట.); 4:చూ, కావ్యస్వరూపము.

శరండము. సం. వి. అ. న. 1.=సరడు. మెడనగ: చూ, పావఃశిక. 2 (భూషణము. 2-ఌ-(ౠ)); 2. తొండ: చూ, సరటము.

శరండుఁడు. సం. వి. అ. పుం. జూదరి: చూ, పందెకాఁడు.

శరగమనగుణదోషవిభాగము. అం: చూ, ప్రమే[యములు.

శరగ్రహణహస్తప్రతిపాదనము. అం: చూ, ప్రమేయములు.

శరజన్ముఁడు. సం. వి. న్. పుం. తెల్లుచోలి: [చూ, స్కందుఁడు.

శరణము. సం. వి. అ. న. 1. రూ-శరణు. దిక్కు, చేరుగడ: చూ, సంరక్షణము; 2. రూ-శరణు. రక్షణము: చూ, సంరక్షణము; 3. ఇల్లు: చూ, సదనము; 4. చేంపుట, వధము: చూ, హింస. 1; 5. నతి: చూ, హణిగలు.

శరణీయుఁడు. సం. విశే: అభిపన్నుఁడు, శరణ్యుఁడు. (తె) ఎరఁగుడుకాఁడు.

శరణు. సం. వి. ఉ. న. 1: చూ, రూ-శరణము. 1; 2: చూ, రూ-శరణము. 2; 3. శరణాగతి; 4: చూ, శరణము. 5.

శరణ్యుఁడు. సం. వి. అ. పుం. 1. గాలి: చూ, వాయువు; విశే. 2: చూ, శరణీయుఁడు.

శరత్తు. సం. వి. ద్. స్త్రీ. రూ-శరద. 1: చూ, ఋతువులు. (ఆశ్వయుజకార్తీకమాసములు): చూ, మాసద్వయము; 2. ఏఁడాది: చూ, సంవత్సరము.

శరద. సం. వి. ఆ. స్త్రీ: చూ, శరత్తు.

శరధారి.సం.వి.ఇ.పుం.=సరదారు-సర్దారు: కూరుఁడు: చూ, హంవీరుఁడు.

శరధి. సం. వి. ఇ. పుం. 1: చూ, సముద్రము; 2. అమ్ములపొది: చూ, బాణము. 1.

శరనిధి. సం. వి. ఇ. పుం. —పై.—

శరపుంఖ. సం. వి. ఆ. స్త్రీ. గా-శరపుంఖము. 1. వెంపలి*: చూ, వెంపలి; 2. తెల్లవెంపలి*: చూ, వెంపలి.

శరప్రయోగ సమయాసమయ నిరూపణము. అం: చూ, ప్రమేయములు.

శరభక్రీడ. అం: చూ, వృత్తము. 1. ("చంద్రశ్రీచ్ఛాయను ప్రథమచరణమును, విశాలవృత్తఛాయను కడమమూఁడుచరణములున్నడచేను.)

శరభము. సం. వి. అ. పుం. 1.=సెరబము. (ఎనిమిదికాళ్లుగలిగి సింహమును జంపెడు మృగము): చూ, సెరబము; 2. ఒంటెపిల్ల, కరభము: చూ, శృంఖలకము (లొట్టిపిట్ట.)

శరభలీలము. అం: చూ, జన్యతాళములు.

శరభుఁడు. సం. వి. అ. పుం. శరభుఁడనుకోఁతి: చూ, వానరము.

శరము. సం. వి. అ. న. 1.=పరుదు-సరము: చూ, బాణము. 1; 2. తెల్లు*: చూ, తృణము. 1; 3. నీరు: చూ, సలిలము; 4. మీఁది పెరుఁగు (అడుగు పెరుఁగు దధ్యము, నడిమి పెరుఁగు ఘనము, మీఁది పెరుఁగు శరము): చూ, స్తవ్యము: 5: అతిఖరము, ఇక్షుగంధ, ఇక్షురంక, క్షురము, గంధోత్కట, పోటగళము, భద్రముంజము, ముంజేక్షువు. (తె): కాకివెదురు, కుందుతెల్లు*. (చూ, తృణము. 1).

శరమోచనప్రకారము. అం: చూ, ప్రమేయములు.

శరవ్యము. సం. వి. అ. న. గుఱి: చూ, లక్ష్యము. 1.

శరవ్యాపారయోగ్యతిథివారాదివివరణము. అం: చూ, ప్రమేయములు.

**శరాఫల.** సం. వి. ఆ. స్త్రీ: చూ, శ్రీతాళము*.

**శరాభ్యాసము.** సం. వి. అ. పుం. విలువిద్య నేర్చుట: ఉపాసనము. [పరిమేయములు.

**శరాభ్యాసోచితమాసోపన్యాసము.** అం: చూ,

**శరారి.** సం. వి. ఇ. స్త్రీ: ఆటి-ఆడి-ఆతి, పిప్పలము. (తె): ఆడెలు-ఆడేలు, శగాతు-బాతువు. తద్వి.—౧: (తె): అడవిబాతు, శాకిబాతు; ౨: (తె): గూడబాతు.

**శరారువు.** సం. విశే. 1. చంపునది: చూ, హింస్రి. 2; 2. చంపుస్వభావముగలవాడు: చూ, హింసకుడు. [చూ, నది.

**శరావతి.** సం. వి. ఈ. స్త్రీ. ఒకానొకనది:

**శరావము.** సం. వి. అ. పుం, న.=సావ. మూకుడు: చూ, పాత్రము. 6.

**శరాశరాసనగ్రహణ పౌర్వాపర్యసూచనము.** అం: చూ, పరిమేయములు.

**శరాసనము.** సం. వి.అ. న.రూ-శరావాసము-శరాసము, విల్లు, ధనుస్సు: చూ, బాణము.1.

**శరీరము.** సం. వి. అ. న. (నశించేనది) 1: అంగము, అజిరము, అపఘనము, అవతారము, ఆకారము, ఆకృతి, ఆత్మ, ఉత్సేధము, ఇ్రా, కరణము, కర్మ, కలాపము, కళేబరము, కాయము, ఘటి, కుడి, కులము, కులాయము, కోశము, క్షేత్రము, క్షిపణ్యువు, క్షేత్రము, ఖగము, గాత్రము, చుకము, తనువు, దేహము, ధాతువు, పంజరము, పురము, భూతాత్మము, మూర్తి, రథము, వపువు, వర్ష్మము, విగ్రహము, సంహననము, స్కంధము. (తె): ఒడలు-ఒళ్లు, ఓలము, నెమ్మయి-నెమ్మేను, పై, బొంది, మయి-మెయి-మే-మేను-మై. తద్వి.—౧. కోమలశరీరమునకు.—అంగము; ౨. దిగంబరదేహమునకు: (తె): బరిమేను; ౩: చూ, ఇ. 11; ౪: బేతాళము; ౫: (చూ, పిండము. 7.); ౬: (చూ, అంగి. 2); ౭: (చూ, శల్యము. 1.); ౮: (చూ, ఎముకలగూడు); ౯: (చూ, కండరములు.); ౧౦: చూ, సంధి 7, 14; అం. 2: చూ, దేహము. 3; 3: చూ, దేహము. 4.

**శరీరశాస్త్రము.** అం: చూ, శాస్త్రములు.

**శరీరమాద్యంఖలు ధర్మసాధనమ్.** లో. దేహము ధర్మములను సాధించేవానిలో మొదటిది. *ఉదా. "శరీరమాద్యంఖలు ధర్మసాధన" మ్మని ప్రాజ్ఞులు వక్కాణింతురు" (నీతిచంద్రిక.)

**శరీరములు.** అం: స్థూలము, సూక్ష్మము. (2).

**శరీరి.** సం. వి. న్. పుం. 1. జంతువు: చూ, సత్వము. 10; విశే. 2. శరీరముకలవాడు: దేహి, జంతువు, జగత్ను (న్ను) వు, జన్మి. (తె): మయితాలుపు-మెయితాలుపు-మేతాలుపు-మేనుతాలుపు-మైతాలుపు. తద్వి.—౧: అల్పతనువు, కిరాతుడు, పృశ్ని. (తె): అలిపిరి-అల్పిరి; ౨: పరివారము-పరీవారము; 3: (చూ, ప్రాణి. 1.), ౪: చూ, హంసుడు. 2.

**శరీరిశరీరసంబంధము.** అం: చూ, సంబంధములు.

**శరులు.** అం: "శ, ష, స." లు.

**శర్కర.** సం. వి. ఆ. స్త్రీ. 1.=చెక్కర. (రూ-శర్కరము-శర్కరిలము- శర్కరావంతము-శార్కరము-శార్కరిలము.): ఖండము, ఖేటము, గుడశర్కర, గుడోద్భవ, పంచసారము, మత్స్యండి - మత్స్యంది, మాధవి, రసాల, సితఖండము. (తె): ఇసుకపులకండము, కండ, కండచెక్కర, కలకండ-కల్కండ, చెక్కెరపంచదార, చెక్కర, నవాతు, పంచదార, పటికబెల్లము, పులకండము-పులుకండము, పులోజీ, బాతు, తద్వి.—౧: కఠిన, ఖండజము, గండోలము, గుడము, గులము, గూడము,

స్వాదువు. (తె) అచ్చే, చెఱకడము, బెల్లము; ౨: (తె) మంచిబెల్లము; 3: పణిదము, పాకము. (తె) పాకు; ౪: (తె) తాటిబెల్లము; ౫: (తె) పెద్దాపురి; ౬: మహాశ్వేత, మధుజ. ౭: (తె) కరుగు_కరువు, పోఁతఅచ్చే; ౮: (తె) సీనా; 2. మురళ సేల: చూ, భూవి. 1-౯-౨; 3: (తె) పెంకు, పెంచి- పెంచిక-పెంచే, ఓడుబిల్ల. తద్వి.—బంగాళా పెంకు; 4. వ్రియ్య: చూ, శకలము. 4; 5. తెవులువగ: చూ, రోగము. 1.

శర్కరాంకము. సం. వి. అ. పుం: (తె) కమ్మనిమ్మ, తియ్యనిమ్మ. *. తద్వి.—౧: ఐరావతము, పారేవతము, రుద్రాక్షము, రైవతకము. (తె): ఈడ, ఎఱ్ఱకిత్తలి; ౨: చక్రవాకముఖప్రియము, నారంగము, సుగంధము. (తె): కంచెయీడ; ౩: ఖారీభము, మహాపారేవతము, సువర్ణపారేవతము. (తె): పెద్దయీడ; ౪: (తె) చిట్టీడ; ౫: కమల, కమలాఫలము, నాదేయి. (తె): కమలాపండు, కిత్తలి; ౬: కిమ్మీరము, నాదేయి. (తె): నారదబ్బ; ౭: (తె) కోలదబ్బ; ౮: (తె) దూదిదబ్బ; ౯: (చూ, దబ్బ ౪.); ౧౦: (తె) బత్తాయి,బత్తాయినారింజే; ౧౧: అధివాసము, ఐరావణము-ఐరావతము, కంటకి, కర్మి, కిమీరము-కిర్మీరము. కిర్మీరత్వక్కు, గంధపత్రము, గంధాఢ్యము, గోధూమము, గోరక్ష-చక్రాధివాసి, చోళకి, తిలభావి, దంతశఠము, నాదేయి, నాగరంగము_నారంగము, నారదము, భూమిజంబుక. (తె): నారింజే; ౧౨. నిమ్మకు:_వక్త్రశోధనము. తద్వి.—వెఱ్ఱినిమ్మ. (చూ, నిమ్మ).

శర్కరాసవము. అం: చూ, ఆసవములు.

శర్కరిలము. సం. విశే. మొరడునేల: చూ, శర్కర. 2. [దుమట: చూ, వాయువు.

శర్ధనము. సం. వి. అ. న. అపానవాయువు వి

శర్ధించే సం. అ. క్రి. 1.అపానవాయువు విడుచే; వా. 2: చూ, విష్ఠించే.

శర్మ. సం. వి. న్. పుం. రూ-శర్మము. బ్రాహ్మణుల పట్టపుఁబేరు "విష్ణుశర్మ." (వర్మ=క్షత్రియుల పట్టపుఁబేరు; గుప్త=వైశ్యుల పట్టపుఁబేరు, దాస=శూద్రులపట్టపుఁబేరు.)

శర్మము. సం. వి. న్. న: చూ, సంతోషము; పుం. 2: చూ, శర్మ; విశే. 3. సంతోషము కలది: చూ, సంతోషము.

శర్వరి. సం. వి. ఈ. స్త్రీ. 1. రూ-శార్వరి. శ్యామ,సంధ్యారాత్రి: చూ, రాత్రి 1;2.వసువు: చూ, వర్ణము. 6;3.ఆఁడుది:చూ, స్త్రీ.

శర్వాణి. సం. వి. ఈ. స్త్రీ: చూ,పార్వతి. 1.

శర్వుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

శలకము. సం. వి. అ. పుం.=చెలగము: చూ, సాలెపురుగు.

శలభము. సం. వి. అ. పుం: చీరకము, పతంగము. (తె): మిడత-మిడుత. తద్వి.—౧. (తె) ఆకుపురుగు, ఆకుమిడుత; ౨: త్రిశంకువు. (తె) దివ్వార్పుపులుఁగు_దివ్వెఆర్పుఁబుర్వు- దివ్వెయార్పు (దీనినే మిడతఅనికొందఱు); 3: (తె) పెదురుమిడుత.

శలము. సం. వి. అ. పుం, న.=సెల. 1. ఏదుపందిముల్లు:చూ, సితాగ్రము; పుం. 2. ఏదుపంది: చూ, సూకరము.

శలలము. సం. వి. అ. న. 1: చూ, శలము. 1; పుం. 2: చూ, శలము. 2.

శలవి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, శలము. 1; న్. పుం. 2: చూ, శలము. 2.

శలాక. సం. వి. అ. స్త్రీ. 1=సలాక. 1.గొడుగులోనగువాని కమ్మి: చూ, పంజాంకము;

2. వీణలోనగువాని వాయించెడు కోడుపు:- నఖము, పరివాదము- పరీవాదము, శారిక, (తె): కోడుపు, గోరు, నుడిగోరు. (చూ, నఖము); 3.=సలాక. పీసణి, శల్యము.(తె): కడ్డి-కడ్డీ, కోపు, గసిక, పాళము- పాళా; వాగలి, సలాక. తద్వి.—౧ (తె): క్ష్వేడ; ౨: (తె) గజెము; 4: చూ, బాణము. 1; 5. ఎముక: చూ, శల్యము. 1; 6.=సలుగు. ఏదుపంది: చూ, సూకరము; 7. మంగ*. చూ, శ్వపనము.

శలాటువు. సం. వి. ఉ. పుం. 1. ఒకానొక వేరు: చూ, వేరు. 1; విణ. 2. పండనిది (కాయ) - (తె): అలము, కాయ, పచ్చికాయ. తద్వి.—౧: (తె) లేగకాయ; ౨: (తె) పసరుగాయ; ౩: (తె) పసుగాయ; ౪: క్షారకము, జాలకము, బాలశలాటువు. (తె) అలము, కసుగాయ, కసురు, పింద-పిందియ-పిందె, పచ్చికాయ, పూఁబిందియ-పూఁబిందె, పూప, లేఁతకాయ; ౫: (తె) కుక్కమూతిపిందె; ౬: (చూ, ఫలము. 1); ౭: (చూ, ఫలములు.)

శలుఁడు. సం. వి. అ. పుం: అస్థివిగ్రహుఁడు, తుండి, వంది, నందీశ్వరుఁడు, నాడీదేహుఁడు, భృంగి, భృంగిరిటుఁడు, భృంగీశ్వరుఁడు.

శల్కము. సం. వి. అ. న. 1.=చేప్కు. తునక: చూ, శకలము. 4; 2: చూ, నార. 1-2-3-4. (చూ, బెరడు; చూ, వల్కలము; చూ, శకలము. 1-2.); 3. చేఁపపొలుసు: చూ, శుక్తము. 2.

శల్మలి. సం. వి. ఇ. పుం, స్త్రీ. రూ-శాల్మలి. 1: చూ, నరకములు; 2. బూరుగు*: చూ, రూ-శాల్మలి. 1; 3. రూ-శాల్మలి. ఒకద్వీపము: చూ, లంక. 1.

శల్యకము. సం. వి. అ. పుం. ఆసువ: చూ, సూకరము.

శల్యకాష్ఠము. సం. వి. అ. న.=సెలకట్టె, బాణము: చూ, హేంతి. 4 (బాణము. 1.)

శల్యపంజరము. సం వి. అ. పుం: చూ, ఎముకలగూఁడు.

శల్యపర్వము. అం: చూ, పర్వములు. 2.

శల్యము. సం. వి. అ. న. 1: అస్థి, ఇరా, కీకసము, కుల్యము, భవ్యము, శలాక. (తె): ఎమికె-ఎముక-ఎమ్ముక-ఎమ్ము, ఎఱక, దుమ్ము, నెమ్ము, బొమిక, బోఁకె, ముక్క-ముక్కు, ముడుసు. తద్వి.—౧: అలి, శంఖము. (తె): నొసటియెముక; ౨: కంచళము, కపాలము, కరంకము, కరోటము-కరోటి-(కరోటీ), కర్పరము- ఖర్పరము, కోలము, శుక్తి. (తె): కట్టెర, కప్పెర, చిప్ప, తలపాలు, పుఁచె, పుచ్చి-పుచ్చియ-పుచ్చె, పుసుక-పుఱ్ఱ, పుఱ్ఱియ-పుఱ్ఱెయ-పుఱ్ఱె, పెంకు, పెంచి-పెంచిక-పెంచె, పెగక, బుఱ్ఱ, బొంకి, బొచ్చె, బోఁకి, బోకె; ౩: కపికందుకము, మస్తికాస్థి, శిరోస్థి; ౪: (తె) కొంకి, మెడకొంకి; ౫: (తె) (చూ, కొంకి. 4); ౬: (చూ, ఎముకలగూఁడు); ౭: కోరకము, సంధి: (తె): అతుకు, ఇండె, ఎముకకీలు, కీలు, టంకపుగాడి, పూస, మాటు; (వస్తువుల యొక్కరంధ్రములఅతుకునందునువర్తించును): ౮: (తె) చిప్ప, మోఁకాలిచిప్ప; ౯: జత్రువు; ౧౦: (చూ, వెన్నెముక.); ౧౧: చూ, పర్శుక; ౧౨: (చూ, మహాశంఖము); ౧౩: (చూ, ముడుసు); ౧౪: త్రికము.(తె) టెకము-తికము, ముచ్చె, ముడుసు, ముడ్డిపూస; ౧౫: (తె) ముకుదూలము-ముక్కుదూలము, ముక్కుకంబము; ౧౬: చూ, పలలము. ఇత్యాది; 2: చూ, శల్యకాష్ఠము; 3.=సలా

క, చూ, శలాక. 3; 4: చూ, విసము. 1; పుం, న. 5 =సెల్లు(డు-చిల్ల-చీల-సీల-సెల, బాణ ప్రములికి (లేక) మేకు, వసి: చూ, శూల ము; 6. చిల్లకోల: చూ, సర్వల (చూ, బా ణము. 1.); పుం. 7. ఏదుపంది, ముండ్లపం ది-ములుపంది: చూ, సూకరము; 8.మంగ*: చూ, వ్యసనము; 9. దోసము: చూ, వృజిన ము; అం. 10. చూ, తంత్రులు.

**శల్యములు.** అం: చూ, ధాతువులు. [రాజు. 1.

**శల్యు(డు.** సం. వి. అ. పుం. ఒకరాజు: చూ,

**శల్లకి.** సం. వి. ఈ. స్త్రీ. 1. ఏదుపంది: చూ, సూకరము; 2. అందుగు*: చూ, రూ-సల్లకి.

**శవము.** సం. వి. అ. న. 1. నీరు: చూ, సలిల ము; పుం, న. 2 =సబము; కటము, కుణప ము, కుణపి, కుముదము, క్షితివర్ధనము, పూ యము, స్థాగము. (తె): పీను(గు-పీన్గు, బ డుగు, సపము-సబము-సబరము. తద్వి.— ౧: మృతజీవు(డు; ౨: జీవన్మృతు(డు; 3: జీవచ్ఛవము; ౪: ఆకారు(డు, పరాసువు, పరేతు(డు, ప్రమీతు(డు, ప్రాప్తపంచ త్వు(డు, ప్రేతు(డు, మృతు(డు, సంస్థితు( డు. (తె):—చేనిపోయినవా(డు.

**శవయానము.** సం. వి. అ. పుం: అంకశయ్య, ఆసంది, ఖట్టి-ఖట్టిక, ఖటువు, కాష్ఠమల్లము, ఖాచి, ఖాటము, ఖాటి, వారుఠము, శవవా హనము. (తె): కంచరము, కటుగు-కటువు, పాడె, బడియ-బడె. తద్వి.—మృతినొందిన సత్త్వములను తీసికొనిపోయెడి వాహనమున కు:—బ్రహ్మరథము. (చూ, మృతశయ్య.)

**శవవాహనము.** సం. వి. అ. పుం.—పై.—

**శశకపింజలన్యాయము.** అం. ఒకన్యాయము.

**శశకము.** సం. వి. అ. పుం: చూ, రూ-శశము. 1.

**శశజాతి.** అం: చూ, అంతరజాతిత్రయము.

**శశధరు(డు.** సం. వి. అ. పుం. శశి: చూ, హిమాంశువు.

**శశము.** సం. వి. అ. పుం. 1: రూ-శశకము. (తె): కుందెలు-కుందేలు, చెవులపిల్లి, చెవు లపోతు; 2. బోళము: చూ, పౌరభము. 3; 3: చూ, లొద్దుగు *. [లేదనురీతి.

**శశవిషాణన్యాయము.** అం. చెవులపిల్లికి కొమ్ము

**శశవిషాణము.** జా. లేనిది. "దేశాంతరమందున్న నా(టి నాకుశలమో శశవిషాణము" (నీతి చంద్రిక—విగ్రహము) "శశవిషాణంబు దీర్ఘ మై" (కవికర్ణరసాయనము)

**శశశృంగము.** సం. వి. అ న: (తె). కుందేనకొ మ్ము, కుందేటికొమ్ము.

**శశాంకు(డు.** సం. వి. అ పుం: చూ, శశధరు(డు.

**శశాదనము.** సం. వి. అ. పుం. (కుందేటినిభక్షిం చునది) డేగ: చూ, శ్యేనము.

**శశి.** సం. వి. న్. పుం: చూ, శశధరు(డు.

**శశికళ.** వా. సం. వి. ఆ. స్త్రీ: చంద్రకళ. (తె): నెలతునియ, నెలపాలు, నెలవీసము. (చూ, చంద్రకళలు, చూ, హిమాంశువు.)

**శశిబిందువు.** అం: చూ, మహారాజులు.

**శశివదన.** అం: చూ, వృత్తము. 1 (ఒకనగణము ఒకయగణము. 6వ ఛందస్సు).

**శశోర్ణము.** సం. వి. అ. న. కుందేటి త్రుప్పుకం బళి: చూ, రల్లకము (కుందేటి వెండ్రుక అనికొందఱు.)

**శశ్వత్తు.** సం. అవ్య: అభీక్ష్ణము-అభీక్ష్ణము, అస కృత్తు, అజ్, పునఃపునః, ముహుః. (తె):— అరముడి, అటిముట, చీటికిమాటికి, పలుమ రు-పలుమఱు-పలుమారు-పలుమాఱు-పల్మ రు-పల్మఱు-పల్మారు-పల్మాఱు, మాటికి, మాటిమాటికి, మాఱు, వేమరు-వేమఱు-వే మారు-వేమాఱు-సారె-సారెకు, సారెసారెకు. (ఇవి ముహురర్థకమందును, అసకృదర్థక, మం

దును కూడఁ జెల్లును.) (చూ, జెండియు); 2. ఎల్లప్పుడు, సదా: చూ, సతతము. 2; 3. మఱియు: చూ, వెండియు; 4: చూ, వెంబడి. 1.

**శష్కులి.** సం. వి. ఈ. స్త్రీ. 1.=చేకిఁ్కలను: చూ, భక్ష్యము; 2. బయటిచెవి: చూ, శ్రోత్రము.

**శష్పము.** సం. వి. అ. న. 1. లేఁతకసవు*: చూ, తృణము. 1; 2. శాంభవి, నల్లగఱిక*: చూ, తృణము. 1; పుం. 3. అప్పటప్పటికి వికసించెడు బుద్ధియొక్క హాని, ప్రతిభాహాని: చూ, హాని. 2; వా. వి. అ. న. 4. స్త్రీపురుషుల గుఱుల చేట్లునంటియుండు వెండ్రుకలు: చూ, వెండ్రుక. 1.

**శసనము.** సం. వి. అ. న. యజ్ఞమునందలి పశువధము. రూ- శమనము, పరంపరాకము, ప్రోక్షణము.

**శస్తము.** సం. వి. అ. న. 1. మేలు: చూ, శుభము. 1; విణ. 2. శుభకరమైనది: చూ, శుభము. 1; 3=సిస్తు. స్తుతింపఁబడినది: చూ, స్తోత్రము; 4. శ్రేష్ఠమైనది: చూ, శ్రేష్ఠ్యము

**శస్త్రకారుఁడు.** సం. విణ: చూ, కుఠారువు. 2.

**శస్త్రమార్జకుఁడు.** సం. వి. అ పుం. (రూ-శస్త్రమార్జుఁడు): ఆయుధములు కడుగువాఁడు: చూ, సానలవాఁడు.

**శస్త్రమార్జుఁడు.** సం. వి. అ. పుం. —పై.—

**శస్త్రము.** సం. వి. అ. న. 1. అస్త్రము: చూ, బాణము. 1; 2. ఇనుము: చూ, లోహము. 1.

**శస్త్రములు.** అం. ఇవి 47:-సత్యవంతము, సత్యకీర్తి, ధృష్టి, రభసము, ప్రతిహారతరము, పరాఙ్ముఖము, అవాఙ్ముఖము, ఇక్ష్వాకువిషమము, దృఢనాభము, సునాభము, దశాక్షము, శతవక్త్రము, దశశీర్షము, శతోదరము, పద్మనాభము, మహానాభము, సునాభకము, దుందునాభము, జ్యోతిషము, కృశనము, నైరాశ్యము, విమలము, యోగంధరము, హరిద్రము, దైత్యము, ప్రశమనము, శుచిర్బాహువు, మహాబాహువు, నిష్కులి, విరుచి, సార్చిర్మాలి, ధృతిర్మాలి, వృత్తిమంతము, పిత్ర్యసౌమనసము, విధూతము, మకరము, కరవీరకరము, ధనధాన్యము, కామరూపము, కామరుచి, మోహనము, మారణము, జృంభకము, సర్వనాభము, సంతానము, వరణము, రుచిరము. (ఈ శస్త్రములును అస్త్రములును కామరూపములనియు కృశాశ్వుని పుత్రులనియు శ్రీమద్రామాయణము బాలకాండములో విశ్వామిత్రుని శ్రీరామచంద్రునకు ఉపదేశించినట్లు చెప్పియున్నది.) (చూ, బాణము. 1; చూ, అస్త్రములు; చూ, ముప్పదిరెండాయుధములు; చూ, ఉపవిద్యలు) [నములు)

**శస్త్రశ్లోకము.** అం: చూ, నిహీనతానములు (తా

**శస్త్రజీవుఁడు.** సం. విణ. ఆయుధములచేత బ్రదుకువాఁడు: ఆయుధికుఁడు, ఆయుధీయుఁడు, కాండస్పృష్ఠుఁడు, కాండస్పృష్ఠుఁడు, స్పృష్ఠకాండుఁడు ఇద్వి —శస్త్రి.

**శస్త్రి.** సం. వి. ఈ. స్త్రీ. 1. చేరకత్తి: చూ, రిష్టి. 2(బాణము. 1.); 2 సూదిగకత్తి: చూ, రిష్టి. 2; విణ. 3. శస్త్రమునుధరించువాఁడు: చూ, శస్త్రజీవుఁడు.

## శా

**శాంకరము.** సం. వి. అ. పుం. ఎద్దు: చూ, వృషభము. 1.

**శాంఖికుఁడు.** సం. వి అ పుం. 1.=సంకులవాఁడు. (సం): శాంబవికుఁడు. జంగముఁడు అని కొందఱు); 2 శంఖమునూఁదువాఁడు.

**శాండిల్య.** అం: చూ, గోత్రము. 13.

**శాండిల్యము.** సం. వి. అ. పుం. 1. మారేడు*: చూ, శ్రీఫలము, అం. 2: చూ, కల్పసూత్రము.

**శాండిల్యుఁడు.** సం. వి. అ. పుం. 1. శాండిల్యముని: చూ, సన్యాసి; అం. 2: చూ, శాస్త్ర

ప్రవర్తకులు. [దృష్టులు.

**శాంత.** అం: చూ, సంచారీభావమునఁ బుట్టిన

**శాంతనవుఁడు.** సం. వి. అ. పుం: శాంతనదంతుఁడు, గంగాజుఁడు, గంగాపుత్రుఁడు, గంగాసుతుఁడు, గాంగేయుఁడు, గాంగుఁడు, గాంగాయని, గాందినీసుతుఁడు, దేవవ్రతుఁడు, పురావసువు, భీష్ముఁడు, స్వేచ్ఛామృత్యువు.

**శాంతము.** సం. వి. అ. పుం. 1. శాంతరసము: చూ, రసములు; 2: ఉపశమము, ఉపశాంతి, క్షు, క్షమ, క్షా, క్షాంతి, ప్రశాంతి, మర్షము, విస్రబ్ధము, శమ్,శమథము, శమనము, శమము, శాంతి, శామనము, సహనము, సహము. (తె): అడకర, ఓపిక, ఓపు, ఓరిమి, ఓరుపు-ఓర్పు, డిందుపాటు, తాలిమి-తాల్మి-(తాళిమి), తాలిక, తెఱప, నిమ్మళము, నిమ్మళి, నెమ్మది, పటిమ, మెత్తన, సయిఁపు-సైఁపు, సయిఁపుడు-సైఁపుడు, సయిగణ-సైగణ; విణ. 3. శమించినది:-శమితము, శాంతము; తద్వి.—క్షమము. (తె): తాలిక; అం. 4: చూ, రసదృష్టులు; 5: చూ, వేళావళ్యుపాంగములు. పా 6. దీనిఉపమానము:_ధర్మరాజు.

**శాంతములేఁచేదువు.** అం: చూ, నిరర్థకములు.

**శాంతారము.** సం. వి. అ. పుం. ఒకరకముచెఱకు*: చూ, సుకుమారము. 1.

**శాంతావస్థ.** అం: చూ, అవస్థలు. 5. (శుభవర్గములయందున్నగ్రహములు శాంతావస్థనుబొందును.=శాంతము, వినయము, విద్య, సంపత్తి గలుగును.)

**శాంతి.** సం. వి. ఇ. స్త్రీ. 1. కామక్రోధాదిరాహిత్యము: చూ, శాంతము. 2; అం. 2: చూ, వ-రి-హీనతానములు (చూ, తానములు, సర్వతానములు.); పా. 3. దీనిఉపమానము:-భూమి; వా. బ. 4. శాంతులు:-గ్రహశాంతి, నక్షత్రశాంతి, గృధ్రశాంతి మొదలగునవి; విణ. 5. ముగిసినది: చూ, సమాప్తము.

**శాంతించే.** సం. అ. క్రి: సహించే. (తె): ఓఁటు, తాళికయగు, తాళు, తాళుకొను, సంచే-సయిఁచే-సైఁచే.

**శాంతిపర్వము.** అం: చూ, పర్వములు. 2.

**శాంతుఁడు.** సం. విణ: చూ, సహనుఁడు.

**శాంబరి.** సం. వి. ఈ. స్త్రీ. 1. మాయ. (ఇంద్రజాలాదులు): చూ, మాయము. 1; 2. రతీదేవి, మన్మథునిభార్య: చూ, సహధర్మిణి (భార్య. 1-౪౭.)

**శాంభవి.** సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, పార్వతి. 1; 2. శష్పము, నల్లగఱిక*: చూ, తృణము. 1; అం. 3: చూ, ముద్రలు.

**శాంభవీయము.** అం: చూ, కల్పసూత్రము.

**శాకకారుఁడు.** సం. వి అ. పుం. కూరలువండువాఁడు: కటంపకుఁడు-కటంబకుఁడు.

**శాకటము.** సం. వి. అ. పుం. 1. బండిగొద్దు: చూ, వృషభము. 1; విణ. 2. బండిది. (బండిచేమోయఁదగినది) బరువు: ఆచితము.(తె): బండిబరువు.

**శాకటికన్యాయము.** అం. ఒకన్యాయము.

**శాకద్వీపము.** అం: చూ, ద్వీపములు. [వార్తాకము.

**శాకబిల్వకము.** సం. వి. అ. పుం. వంగ*: చూ,

**శాకము.** సం. వి. అ. న. 1. కూర. (చూ, వ్యంజనము. 1.): తద్వి.—(౧: కడంబము-కదంబము. కలంబము; ౨: కట్వరము; 3: వ్యంజనము; ౪: శిగ్రువు; ౫: కుకురము; ౬: సితావరము; ౭: హారితకము); (తె) కూర, కూరకాడ, కూరనార; తద్వి.—౧: (తె) కలగూర; ౨: (తె) కలగలపు-కలగల్పు, కలుముఁగూర; 3: (తె) తియ్యగూర; ౪: అనుపానము;

౫: కుకుభ, రాగిణి (చూ,మారిషము); ౬: జామాత; ౭: (తె) అలము, కూర; ౮: పృక్క; ౯: నాడి. (తె) కూరకాడ; ౧౦. ఈనెకు: శిర-సిర (చూ, శారక. 2.); పుం. 2.=టేకు. పెద్దటేఁకుమ్రాను*: చూ, శాకోటము; 3. చిఱుటేఁకు*: చూ, హంజిక; 4.=టేకు. టేఁకుదీవి: చూ, లంక. 1; వా. 5: (తె) తాలింపు; 6: చూ, శక్తి. 1.

**శాకిని.** సం. వి. ఈ. స్త్రీ. 1. ఒకానొకపిశాచస్త్రీ: చూ, సోఁకుడు. 1; 2. పెరుఁగుతోఁటకూర*. చూ, మారిషము. తద్వి.—౧. కొయ్యతోఁటకూరకు.- విఘ్నశాఖము; ౨. ఎఱ్ఱతోఁటకూరకు - గుంజరి-గుజ్జరి-గుర్జరి, గుడకరి, రాగిణి.*.

**శాకునము.** సం. వి. అ. పుం. 1.శకునశాస్త్రము. చూ, శాస్త్రములు; విణ 2. శకునసంబంధమైనది. [చూ, వేఁటకాఁడు.

**శాకునికుఁడు.** సం. వి. అ. పుం. జీవాంతకుఁడు:

**శాకోటము.** సం. వి. అ. పుం: రూ-శాఖోటము, ఆపంచనఖము, కుష్ఠఘ్నము, కైశిక్యము,క్షీరనాశకము-క్షీరనాశము, ఖరచ్ఛదము, గంధమూలఘ్నము, గవాక్షి, గృహద్రుమము,ఘూకావాసము, పాలితము, వరదారువు. (తె): పెద్దటేఁకుమ్రాను, సిందురము. ("చూ, హంజిక"); తద్వి.—౧. టేఁకునకు: (చూ, సర్వతోభద్ర); ౨. పాలతేఁకునకు: (చూ, సర్వతోభద్ర)); 3. చిఱుతేఁకునకు: (చూ, హంజిక); ౪:గుమ్మడుకు: (చూ,సర్వతోభద్ర.)*.

**శాక్కరము.**సం.వి.అ.పుం.ఎద్దు:చూ,వృషభము.1

**శాక్తము.** అం: చూ, మతములు.

**శాక్తవ్యాకరణము.** అం: చూ, వ్యాకరణములు.

**శాక్తికుఁడు.** సం. వి. అ. పుం: రూ-శక్త్యాయుధమును ధరించినవాఁడు: రూ-శాక్తీకుఁడు.

**శాక్తీకుఁడు.**సం.వి.అ.పుం: చూ,రూ-శాక్తికుఁడు.

**శాక్తుఁడు.** సం.వి అ.పుం. శక్తిమతప్రవర్తకుఁడు.

**శాక్తేయబ్రాహ్మణులు.** అం: చూ, బ్రాహ్మణులు. (శైవబ్రాహ్మణులలోనొకతెగ. ఋగ్యజుస్సామశాఖా ప్రవర్తకులై ఆశ్వలాయన కాత్యాయనాపస్తంబాది సూత్రిఃులకుఁ జెందినవారు. తంత్రోపాసకులు. "సర్వంశక్తిమయంజగత్." అను శక్తియందు సర్వసృష్టత్వాది కర్తృత్వమును స్థాపించి అర్ధనారీశ్వరుఁడగు శివునియందలి శక్త్యంశమును విశేషము విశ్వసించి వామాచారసంప్రదాయము నవలంబించియున్నవారు): చూ, శైవబ్రాహ్మణులు.) [చూ, బుద్ధుఁడు. 1.

**శాక్యముని.** సం. వి.ఇ. పుం. శాక్యబుద్ధదేవుఁడు:

**శాక్యసింహుఁడు.** సం. వి. అ. పుం. —పై.—

**శాఖ.** సం. వి. ఆ. స్త్రీ. 1:కీర్మి, ప్రకాండము, ప్రలంబము,లత,విటపము,శిఖ.(తె):కొమ-కొమ్మ-కొమ్మ, మండ, లేట. తద్వి.—౧.శాఖ, స్కంధశాఖ. (తె): కవట, పెద్దకొమ్మ, పెనుఁగొమ్మ; ౨: ఉపశాఖ. (తె): కళ, గోల, చివక, చివర, చివ్వ, చేవక, చేవ్వ, జేబర-జెబర, జొంపము, బలుగు, మండ, మల్లె, మెణత, మెల్లె, రివట, రివ్వ, రెంబ-రెబ్బ-రెమ్మ, రొట్ట, లేట, సురిగ-సురిగె, సెల, సెలగ, సెలగొమ్మ, సోగ; 3: చమరి, వీరుధము; ౪: పల్లవము, మంజరి, వల్లరి, విటపము; ౫. వితతశాఖకు:- (తె) మండ; ౬. రెండుకొమ్మలమొదలునకు:-(తె) వలవకొమ్మ, వంగ, వలవ, పాయగొమ్మ, ప్రగ్గ; ౭: (తె) మట్ట; ౮. మ్రానునకు:- చూ, స్కంధము. 2; 2. వేదభాగమునకు:- చూ,వేదము. ౨౨; 3. చేయి: చూ,హస్తము; వా. బ. 4: చూ, శాఖలు.

**శాఖలు.** అం: (చూ, నాడులు. 1; చూ, గోత్రములు 13; చూ, వాఙ్మయము: చూ, వేదము.)

**శాఖాచంక్రమణన్యాయము.** అం. ఒకకొమ్మమీఁదనుండియింకొకకొమ్మ యెక్కునరీతి.

**శాఖాచంద్రన్యాయము.** అం. ఆకాశమందున్న చంద్రుఁడు చెట్టుకొమ్మ దగ్గఱగానుండెనని చూపించినరీతి.

**శాఖాదండుఁడు.** సం. వి. అ. పుం. అన్యశాఖాపాఠకుఁడు: చూ, సంతచెప్పువాఁడు.

**శాఖానగరము.** సం. వి. అ. పుం. ఉపనగరము, పేఁట: చూ, పెంట. 4–5. [వానరము.

**శాఖామృగము.** సం. వి. అ. పుం. కోఁతి: చూ,

**శాఖి.** సం. వి. న్. పుం. 1. చెట్టు (కొమ్మలు గలది): చూ, వృక్షము; 2. వేదము: చూ, వేదము. 1; 3. తురక: చూ, మ్లేచ్ఛుఁడు; విణ. 4. అంతర్భాగములుగలది.

**శాఖోట.** సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ_శాఘోట*.

**శాఖోపశాఖలు.** జా. 1. ఒకకొమ్మకు బయలుదేరిన మఱికొన్ని చిన్నకొమ్మలు; 2. ఒకమాటవెంబడి దానితోఁగలసిన మఱియొకమాట. "శాఖోపశాఖవారి, నైఋతిఁదెలుపంగ." (శంతనూపాఖ్యానము.)

**శాఘోట.** సం. వి. ఆ. స్త్రీ: (రూ-శాఖోట_శాఘోటము_శ్యాఘాటము_శ్యాఘోట-స్యాఘాటము), అధోపుష్పి, అధోముఖి, కరచ్ఛద-కరచ్ఛదము, కర్కటచ్ఛద, కాశికోజ్వము, క్షురక, క్షిరపత్రి, గోజిహ్వా, చరచ్ఛద. జలవర్ధనము, ఝూబుకము, పిచులము, భూతవాసము, సిందూరపుష్పి. (తె): పక్కియ-పక్కి-ప్రిక్కి- ప్రిక్కి-ప్రిక్కి, బరివెంక.* (చూ, శాకోటము)

**శాఘోటము.** సం. వి. అ. పుం. 1.—పై.—; 2: చూ, రూ-శాకోటము.

**శాటి.** సం. వి. ఈ. స్త్రీ.=జేడక. రూ_శాటిక. 1. యతిలోనగువారిబట్ట: చూ, వస్త్రము. 1-౮౭; 2. దుప్పటి: చూ, వస్త్రము. 1–౧౦౬.

**శాటిక.** సం. వి. ఆ. స్త్రీ.—పై.—

**శాఠ్యము.** సం. వి. అ. న. శఠత్వము, కపటము: చూ, సూక్ష్మము. 2.

**శాడ్వలము.** సం. విణ: చూ, రూ_శాద్వలము.

**శాణతనము.** వా. మి. వి: చూ, సమర్థనము (జాణతనము అని కొందఱు).

**శాణము.** సం. వి. అ. పుం. 1. రూ-శాణి, శానము.=సాన. ఒఱగల్లు: చూ, సాన. 1-2-3.

**శాణి.** సం. వి.ఇ. పుం.=సాన: చూ, రూ-శాణము. 1. (చూ, రత్నములు.)

**శాణికుఁడు.** సం. వి. అ.పుం: చూ, సానలవాఁడు.

**శాణితము.** సం. విణ. సానపెట్టఁబడినది: చూ, శాతము. 2

**శాతకుంభము.** సం. వి. అ. న. 1. బంగారు: చూ, లోహము. 1; 2. ఉమ్మెత్త.*: చూ, హాలాపుష్పము. [(అంగము. 9)

**శాతనీవరాటి.** అం: చూ, వరాట్యుపాంగములు

**శాతము.** సం. వి. అ. న. 1. రూ-సాతము సుఖము: చూ, సంతోషము; విణ. 2. వాఁడిచేయఁబడినది: ఉత్తేజితము, క్ష్ణుతము, క్ష్ణుతము, తేజితము, నిశితము, నిశాతము, శాణితము. (తె): వాఁడి; 3. కృశించినది: చూ, విశీర్ణము. 2. [వృక్షము.

**శాతల.** సం.వి ఆ. స్త్రీ.అంతిక అనుఓషధి.*: చూ,

**శాతలము.** సం. వి. అ. పుం.—పై.—

**శాతాతపస్మృతి.** అం: చూ, మూలస్మృతులు.

**శాతుఁడు.** సం. వి. అ. పుం. రూ—ఛ్యాతుఁడు_ఛాతుఁడు, అమాంసుఁడు, అర్భకుఁడు, కృశుఁడు, జైవాతృకుఁడు, దుర్బలుఁడు. (తె):

అతగుఁడు, ఎముకలవట్టు, చిక్కినవాఁడు, వల్లికనరము, పేద, బక్క, బక్కవాఁడు, బడుగు-బడుగు, బెండుమానిసి, వక్కికట్టియ-వక్కికట్టె. (చూ, బీదవాఁడు)

శాతోదరి. సం. వి. ఈ. స్త్రీ. 1. కృశించిన కడుపుగలఆఁడుది. (కడుపు కృశించియుండుట భాగ్యవతీలక్షణము): చూ, స్త్రీ; 2. ఆఁడుది: చూ, స్త్రీ.

శాత్రవము. సం. వి. అ. న 1. శత్రుత్వము; 2. శత్రుసమూహము. [చూ, శత్రువు.

శాత్రవుఁడు. సం. వి. అ. పుం. పగవాఁడు:

శాదఘ్నము. సం. వి. అ. పుం: అంగారవల్లి-అంగారవల్లిక, అవకీర్యకము, అమిషము, ఉదకీర్యము, కరంజకము-కరంజము, కాకభాండి, క్షుద్రరస, ఖలము, గుచ్ఛకరంజము, గుచ్ఛి, చిరిబిల్వము, ఛాయాప్రియము, ఛిత్తి, తమాలము, తిక్తగుంజ, ధృతమాలకము, నక్తమార్ల(ల)ము, మంజరీపుష్పము, మహాకరంజము, మాతృనందనకము- మాతృవందనకము, లాజపుష్పము, విద్ధపర్కటి, సరఘ. (తె): కానుగు-కాగ్రునుగు. తద్వి.— ౧: కంటఫల-కంటఫలము, మర్కటి, లతాకరంజము, వజ్రబీజకము, వీరాఖ్యము. (తె): తీఁగెకానుగు; ౨:షడ్గ్రంథము. (తె):గంట్లకానుగు; ౩: అంగారమంజరి-అంగారమంజి, అంగారవల్లరి, కరతాలిక, కాకఘ్ని, కాకస్త్రీ, కుబేరాక్షి. (తె): నిప్పువన్నెగుత్తులకానుగు. ౪: పల్లికరజము. (తె): కోఁతివన్నెకానుగు.

శాదము. సం. వి. అ. పుం. 1. లేఁతపచ్చిక, శష్పము*: చూ, హరిత (తృణము. 1.); 2: కట్టరము, కర్దమము-కర్దము, కీర్తి, చికిలీలము, జంబాలము, జలకల్కము, జలేంద్రము, దమము, నిషద్వరము, పంకము, పద్ధతి, పలలము, పలితము. (తె): అదును, అవుఁజో-బోఁజో, అసలు, ఉబ్బలి-ఉమ్మలి, ఊబి, ఒండు, కేజో, చేదుకు-చేవుకు-చాకు, జేవుకు-జౌకు, జొతుకు, దమ్మ, పంకి, బంద, బందన, బాడి-బాడియ, బాడె, బురద, బెందడి, రొంపి. రొచ్చు-లొచ్చు, వండు-వండు, సుబ్బలి తద్వి.—౧: గొప్పబురదకు.-ఘనజంబాలము, చులకము; ౨: నీటితోనుండుబురదకు -నిలాఢ్యము, పంకకర్పటము; ౩: (తె) పుట్టు; ౪: వానబురదకు.-(తె) కర్దమము, పంకము. (తె) రొంపి, లతాడు; ౫: తూములనుండిపారెడి మురికి బందకు.— (తె) రొచ్చు-లొచ్చు; ౬:ఎండినబురదకు.(తె)-వండ-వండలి-వండు.

శాద్వలము. సం. విశ. 1.లేఁతపచ్చికకలదేశము: వల్లరము. (తె): కడిమిడి: చూ, దేశములు.

శానము. సం. వి. అ. పుం. స్వర్ణచ్ఛేదనసాధనవిశేషము: చూ, రూ-శాణము.

శానీనబ్రాహ్మణులు. అం: చూ, ఉత్కళబ్రాహ్మణులు. (ఉత్కళులలో నొకతెగవారు. శుక్లయజుర్వేదులై మాధ్యందినశాఖకుఁజెందినవారును, కృష్ణయజుర్వేదులై ఆపస్తంబసూత్రము కలవారునైయున్నారు): చూ, బ్రాహ్మణులు.

శాపము. సం. వి. అ. పుం. 1: అకరణి, అనక్షరము, అభియోగము, అభిషంగము-అభిష్వంగము-అభీషంగము, అవాచ్యము, ఆక్రోశనము-ఆక్రోశము, ఆక్షేపము, ఇంద్రకోశము, క్షారణము, గాలనము, గాలి,చోద్యము, పరిగ్రహము,లంఛనము.(అవ్య): వజ్.(తె):కసరు-కసురు, జోకు, తిట్టాట, తిట్టు, బండాట-బండాటము, బందు ,బడవ-బడవ, బాస, బూతు, బూతుమాట, లంబిడి-లండి-లమిడి-లద్ది, విశంగీలు. తద్వి.—౧:అక్షారణ;

౨: (తె) బండబూతు; 2. ఒట్టు: చూ, శపథము.

శాపించు. సం. స. క్రి.=సాపించు_సెపియించు, తిట్టు: చూ, రూ-శపించు.

శాబకము. సం. వి. అ. పుం. రూ-శాబము. పిల్ల, కూన: చూ, శిశువు.

శాబకుఁడు. సం. వి. అ. పుం: చూ, శిశువు.

శాబము. సం. వి. అ. పుం: చూ, రూ-శాబకము.

శాబరము. సం. వి. అ. పుం. 1. రూ-సాబరము. లొద్దుగ*: చూ, హేమపుష్పకము (లొద్దుగు.); 2. శివకృత తంత్రవిశేషము: చూ, తంత్రములు); విణ. 3. శబరసంబంధమైనది.

శాబాసు. వా. వి: చూ, రూ-సెబాసు.

శాబ్దము. సం. విణ. 1. శబ్దసంబంధమైనది; అం. 2: చూ, తార్కికప్రమాణములు; 3: చూ, ప్రత్యక్షాది ప్రమాణములు. [తెలిసినవాఁడు.

శాబ్దికుఁడు. సం. వి. అ. పుం. శబ్దశాస్త్రము

శాబ్దిలక్ష్యశరాభ్యాసవిలాసము. అం: చూ, ప్రమేయములు.

శామనము. సం. వి. అ. న. 1: చూ, శాంతి. 2; 2. వధము: చూ, హింస. 1. [సస్యము. 1.

శామాకము. సం. వి. అ. పుం.=చామలు: చూ,

శామిత్రము. సం. వి. అ. న. 1. జేవ్నము: చూ, హోమము. 3 (యజ్ఞము); 2. పశుబంధనము; 3 యజ్ఞపాత్రము: చూ, హరివాణము (పాత్రము. 6_౪౭.) [మిడి*: చూ, సవ్రి. 1.

శార. సం. వి. ఆ. స్త్రీ.=చోఱ. రేఖ, జీడిమా

శారంగము. సం. వి. అ. పుం: చూ, వానకోయిల.

శారద. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, సరస్వతి; 2. గౌరి: చూ, హైమవతి (పార్వతి.)

శారదగాఁడు. మి. వి: చూ, హాస్యగాఁడు.

శారదము. సం. వి. అ పుం. 1 పచ్చపెసర*: చూ, స్తంబకరి (పెసర. ౫.); పుం. 2. ఏఁడాది: చూ, సంవత్సరము; 3. ఏడాకులరఁటి: చూ, సువర్ణకదళి (రంభ. 1. ౮); విణ. 4. శరత్కాలమందుఁబుట్టినది; 5. క్రొత్తది: చూ, హాస; 6. ప్రతిభలేనిది: చూ, విష్కి. 2.

శారది. సం. వి. ఈ. స్త్రీ. 1. ఏడాకులరఁటి*: చూ, శారదము. 3; 2. నీరుపిప్పలి*: చూ, శౌండి.

శారభటము. సం. వి. అ. పుం. దినముయొక్క నాలుగవభాగము: చూ, దినభాగములు (చూ, వాసరము.)

శారము. సం. వి. అ. పుం. 1. చిత్రవర్ణము: చూ, హరితము. 1 (వర్ణము. 6-౮.); 2 జూదపుసారె: చూ, వ్యవహారము. 4_౬; 3. గాలి: చూ, వాయువు; విణ. 4. చిత్రవర్ణము కలది: చూ, హరితము. 1. (వర్ణము. 6-౯.)

శారి. సం. వి. ఇ. స్త్రీ. 1.=సారియ. గోరువంక పిట్ట: చూ, శారిక. 1; 2. యుద్ధార్థము ఏనుఁగుమీఁదఁ బఱచిన పల్లము: చూ, హస్తి; 3. వ్యవహారవిశేషము; పుం. 4.=సారె. జూదపుపారె. సొగటాలకాయ: చూ, వ్యవహారము. 4.

శారిక. సం. వి. ఆ. స్త్రీ. 1.=సారియ-సారె: రూ-శారి, ఉత్క్రోశము, కలహప్రియ, కాహలప్రియ, కురరము, గోకిరటి-గోకిరాటి, గోకిరాటిక, గోరంకువు, గోరాండిక, గోరాటక-గోరాటి, గౌరిక-గారిక, చిత్రనేత్ర, చిత్రపాద, చిత్రలోచన, చిత్రాక్షి, వచ. (తె): గొరంకి_గొరక-గొరవంక-గొరవక-గొరువంక-గోర_గోరంక-గోరంకి_గోరఁకి-గోరవంక-గోరింక-గోరువంక-గోర్వంక, బట్టివాఁడు, సారియ-సారె. తద్వి.— ౧: కాదంబరి. (తె): అఁడుగోరింక (చూ, పక్షి); ౨: కుణపి, విట్చారిక. (తె): పీతిగో

రువంశ; 2. నఖక్షతము: చూ, స్ఫుటత; 3. వీణ లోనగువాని వాయించెడుకొడుపు, నఖము, కొడుపు: చూ, శలాక.

శారిఫలము. సం. వి. అ. పుం, న. జూదమాడెడుపీఁట: అష్టాపదము. (తె) చదరంగపుపలక, నెత్తపుపలక_నెత్తపలక, పలక, పాళి, పాళియ-పాళీ-పాళె. (చూ, వ్యవహారము. 4-౯).

శారిబ. సం. వి. ఆ. స్త్రీ: అనంత, ఉత్పల, ఉత్పలశారిబ, కన్యాగోపి, కరాళత్రిపుట, కాలానుసారి, కాష్ఠ, కాష్ఠకోష్ఠ, కృష్ణవల్లి—కృష్ణవల్లిక, గోపవధువు, గోపి, చందన, ప్రతానిక-ప్రతానిక, ఫణిజిహ్వక, బస్తాంద్రి, వధువు, శారద, శ్యామ-శ్యామము. (తె): గూడపాల, దూడపాల, మామెన. తద్వి.—౧: సుగంధ-సుగంధి, గోపవల్లి, మూలభద్ర. (తె): సుగందిపాల; ౨: ఉత్పలశారిబ, కాష్ఠశారిబ, గంధమూల, గోపి, సుగంధిమూల. (తె): తెల్లసుగందిపాల, మావలి; 3: కృష్ణ, కృష్ణమూలి. (తె): నల్లసుగందిపాల; ౪:(తె) అడవిమామెన*.

శారీరము. సం. వి. అ. పుం. 1. కంఠస్వరము: చూ, స్వరము. 2; విణ. 2. శరీరసంబంధమైనది: శారీరికము, కాయికము.

శారీరి. అం: చూ, ప-ర-హీనతానములు (తానములు) (చూ, సర్వతానములు)

శారీరికము. సం. విణ. శరీరసంబంధమైనది: చూ, శారీరము. 2

శార్కరము. సం. వి. అ. పుం. 1. పాలనురుగు: నురగ—నురుగు, ఖడ్గికము: చూ, స్తన్యము; విణ. 2. మొరముగలది (నేల): చూ, హారిప్రియ. 2 (భూమి. 1-౯౨.)

శార్ఙ్గదేవప్రోక్త సంగీతరత్నాకరము. అం: చూ, భరతశాస్త్రగ్రంథములు.

శార్ఙ్గదేవుఁడు. అం: చూ, శాస్త్రప్రవర్తకులు.

శార్ఙ్గము. సం. వి. అ. న.=సింగిణి. 1. విష్ణువుయొక్క విల్లు: చూ, హేతి. 4; విష్ణువంచాయుధములు (బాణము 1-౭౮.); 2. విల్లు: చూ, హేతి. 4 (బాణము. 1-3౭.); విణ. 3. శృంగసంబంధమైనది.

శార్ఙ్గి. సం. వి. న్. పుం. శార్ఙ్గమనుధనుస్సుకలవాఁడు, వెన్నుఁడు: చూ, విష్ణువు. 1.

శార్దూలము. సం. వి. అ. పుం. పులి: కర్బరము, కర్వ్యగము, గుహాశయము, ఘోరదర్శనము, చండకము, తరస్వి, ద్వీపి, పంచనఖము, చండకీకము, పృధాకువు, భయానకము, వ్యాఘ్రము, వ్యాడము-వ్యాళము, శ్వాపదము. (తె): కోల్పులి, చారలమెకము, తెఱవుగాఁపరి, దువ్వి-దువ్వ, పసితిండి, పులి, పెద్దపులి, బల్ చారలమెకము, బెబ్బులి, మువ్వగలనన్నెమెకము, మువ్వన్నెమెకము, మెకములతిండి, నాలము—వాలాము, వేగి. తద్వి.—౧. ఆఁడుపులికి:-కర్బరి; ౨. పులిపిల్లకు-అర్వాము; 3: అల్పశార్దూలము, చిత్రికము, చిత్రకాయము, చులుకము, ద్వీపి, పృధాకువు. (తె): చిఱుత, చిఱుతగండు, చిఱుతపులి—చిఱుపులి, దువ్వి-దువ్వ; ౪: ఆకుచిఱుత; 2. ఏటిగ్రింత: చూ, వ్యాఘ్రాటము; అం. 3. శార్దూలవిక్రీడితము: చూ, వృత్తము. 1. ("మ, స, జ, స, త, త, గ. 13 యతి. 21 ఛందస్సు.")

శార్దూలవాహనుఁడు. సం. వి. అ. పుం. పూర్వజైనవిశేషము: చూ, బుద్ధుఁడు.

శార్దూలవిక్రీడితము. అం: చూ, వృత్తము. 1. (చూ, శార్దూలము. 3.)

శార్దూలుఁడు. సం. వి. అ. పుం. 1. ఒకఅసురుఁడు: చూ, సురారి (రాక్షసుఁడు. 1.);

౨. (ఉత్తరపదమైనచో) శ్రేష్ఠుఁడు: చూ, శ్రేష్ఠుఁడు.

శార్వరము. సం. వి. అ. న. 1. కటికచీఁకటి: చూ, శ్యామిక. 1; విణ. 2. చేంపునది: చూ, హింసి. [న్. పుం. 2: చూ, సంవత్సరములు

శార్వరి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, రాత్రి;

శాల. సం. వి. అ. స్త్రీ.=సాల. 1. ఇల్లు: చూ, సదనము. 1; 2. చావడి: చూ, సదనము. 1; తద్వి.-౧. ఇంటిలోనిభాగము: చూ, సదనము. 1; ౨. పశువులసాల: చూ, సదనము. 1; 3. పెనుఁగొమ్మ: చూ, శాఖ. 1-౧; 4. ఒకచెట్టు: (తె) పేరుటురము, పేరెడ*: చూ, వృక్షము.

శాలంకాయనుఁడు. సం. వి. అ. పుం. నందికేశ్వరుఁడు, తాండవతాలికుఁడు.

శాలపర్ణి. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-సాలపర్ణి *. [చూ, రూ-సాలభంజిక.

శాలభంజిక. సం. వి అ. స్త్రీ. కొయ్యబొమ్మ:

శాలము. సం. వి. అ. పుం. వేగముగాఁబోయెడు చేఁప: చూ, మత్స్యము. 1.

శాలవము. సం. వి. అ. పుం. లొద్దుగ*: చూ, హేమపుష్పకము. (లొద్దుగు.)

శాలామృగము. సం.వి.అ.పుం 1. కుక్క: చూ, శునకము; 2. నక్క: చూ, సృగాలము.

శాలావృకము. సం. వి. అ. పుం: చూ, రూ-సాలావృకము.

శాలి. సం. అప.న్, 1. ఒకప్రత్యయము. "బుద్ధిశాలి, ధీశాలి" మొ; వి. ఇ. పుం. 2. వరి. శాలియనుసస్యము: చూ, సస్యము. 1; 3. గంధమార్జాలము: చూ, సూచకము. 5 (మార్జాలము.); విణ, 4: చూ, హృద్యము

శాలికుఁడు. సం. వి. అ. పుం. 1.=సాలె-సాలీఁడు: చూ, సాలెవాఁడు; 2: చూ, సుంకరి.

శాలిని. అం: చూ, వృత్తము. 1. ("మ, త, త, గగములు. 7 యతి. 11 ఛందస్సు")

శాలివాహనరాజు. సం. వి. న్. పుం. కుమారపాలుఁడు: చూ, రాజో. ౪౦.

శాలివాహనశకము. అం: చూ, శకములు. [ము.

శాలిహోత్రము. సం.వి.అ.పుం.గుఱ్ఱము: చూ, హయ

శాలిహోత్రుఁడు. సం. వి. అ. పుం. ఒకసిద్ధుఁడు: చూ, సిద్ధుఁడు. [చూ, వ్రిజె.

శాలీనుఁడు. సం. విణ. దిట్టతనములేనివాఁడు:

శాలువు. వా. వి: చూ, రూ-సాలువు.

శాలూకము. సం. వి. అ. న. 1. తామరమొదలగువానిదుంప: చూ, సహస్రపత్రము; 2: జాజీఫలము, జాతిఫలము, జాతికోశము. (తె) జాజికాయ.

శాలూరము. సం. వి. అ. పుం. రూ-సాలూరము. కప్ప: చూ, హరి. 11.

శాలేయము. సం. వి. అ. పుం. 1: చూ, సదాప*; 2. అడవిసదాప*: చూ, సదాప; విణ. 3. (రాజనములు పండునది) పొలము: చూ, హరిప్రియ. 2 (భూమి. 1.)

శాల్మలి. సం. వి. ఇ. పుం, స్త్రీ. రూ-శల్మలి. 1: కంటకాసి, కంటకి, కంటద్రుమము, కదళి, కర్కశి, కుకూటి-కుక్కుటి, చిరజీవి, చిరాయువు, తూలఫల, దీర్ఘాయువు, దురారోహ, పిచులము, పిచ్ఛిల, పుష్పరమ్యత్వక్కు, పూరణి, మాతులద్రుమము, మోచ, రక్తపుష్పిక, వయస్థ, శారద. (తె): బూరుగ-బూరుగు-బూరువు *. తద్వి.-౧: కాశాల్మలి, కుశాల్మలి, హంసమోచ. (తె): పిన్నబూరుగు; ౨: (తె) కుక్కబూరుగు; 3: కూటశాల్మలి, రోచనము. (తె): కొండబూరుగు, వారిజేము. *; 2: చూ, ద్వీపములు. (ఇందులనదులకు: చూ, నది (౨) ౨); 3: చూ, హరివాహనుఁడు; 4: చూ, నరకములు.

శాల్మలిశలాటువు. సం. విణ. (ఉ): కర్కటము. (తె): బూరుగుకాయ.

**శాల్మలీవేష్టము.** సం. వి. అ. పుం: అజమోద, నిర్యాసము, పిచ్ఛ, మోచారసము. (తె): బూరుగుబంక. [(శాశితుఁడు అనియు)

**శాశిత.** సం. వి. ఋ. పుం: చూ, శాస్త. 3

**శాశ్వతము.** సం. విణ: అక్షయము, అక్షీణము, అప్రతిహతము, ధ్రువము, నిత్యము. సదాతనము, సనాతనము స్థాణువు, స్థిరము (తె) నిజము, నిలుపు, నిలువరము-నిలువాగము-నిలవరము-నిల్వరము, నెప్పు, పోలుపు, మొక్కలము-మొగ్గలము, సతము. తద్వి.—౧: ప్రతిష్ఠితము; ౨: అనశ్వరము, అవశ్యము, ఆద్యంతరహితము, నిత్యము, శాశ్వతము; ౩: క, కృతము, జమ్, ఛ, దుగత్యయము, నిజము, నియతము, నిరత్యయము, శుచి; ౪. నిలుకడైనది:- చూ, స్థిరము. 4.

**శాశ్వతుఁడు.** సం. వి. అ. పుం: అక్షరుఁడు, సదాతనుఁడు, సనాతనుఁడు, స్థిరుఁడు. (తె): చెడనివాఁడు. (చూ, స్థిరుఁడు")

**శాష్కులుఁడు.** సం. విణ: చూ, గూ-శౌష్కులుఁడు.

**శాష్కులికము.** సం. వి. అ. న చేక్కులముల సమూహము: చూ, సమూహము (భక్ష్యము).

**శాష్కులికుఁడు.** సం. విణ: ఆమిషాశి, మాంసాశనుఁడు, మాంసాహారి. (తె): కాచేమేపరి, పొలసుదిండి. తద్వి.— శాష్కులుఁడు-శౌష్కులుఁడు.

**శాసకుఁడు.** సం. విణ. శాసించేవాఁడు: శాస్త.

**శాసనము.** సం. వి. అ. న. 1. రాజు తానుదానము చేసిన భూమికై వ్రాసియిచ్చిన కవులు, భూదానధర్మశాసనపుపట్టా (అనికొందఱు), రాజశాసనము, శిలాశాసనము (అనిమఱికొందఱు); 2. ఆజ్ఞ: చూ, సెలవు; 3. శిక్షించేట: చూ, శిక్ష. 2; 4. ఆక్టు, చేట్టము, లా; చూ, శాస్త్రములు; వా. 5: ఫర్మానా-ఫర్వానా; వా. 6 ఉల్లు, వియులు, వీలు. "మరణశాసనము"; 7. ఏర్పాటు: చూ, సత్యము. 1.

**శాసించే.** సం. స క్రి. 1. ఆజ్ఞాపించు, విధించే: చూ, సెలవిచ్చే; 2: చూ, శిక్షించే; 3. తిట్టు: చూ, శపించే.

**శాస్త.** సం. వి. ఋ. పుం. 1: చూ, బుద్ధుఁడు. 1; విణ. 2. శాసించేవాఁడు: శాసకుఁడు; 3: శిష్యుఁడు, అవ్యవసాయవంతుఁడు, దేశకుఁడు, శాసిత, శాసితుఁడు, సంసక్తుఁడు.

**శాస్తి.** సం. వి. ఇ. స్త్రీ 1. శాసనము: చూ, శిక్ష. 2; 2: చూ, శాస్త్రము 1. [సన్యాసి.

**శాస్త్రకృత్తు.** సం. వి. త్. పుం. ఋషి: చూ,

**శాస్త్రప్రవర్తకులు.** అం: శివుఁడు, పార్వతి, బ్రహ్మ, విష్ణువు, నందీశ్వరుఁడు, దత్తాత్రేయుఁడు, కోహలుఁడు, యాజ్ఞవల్క్యుఁడు, నారదుఁడు, హనుమంతుఁడు, వినాయకుఁడు, కుమారుఁడు, బృహస్పతి, అర్జునుఁడు, రావణుఁడు, బాణాసురుఁడు, ఉషాకన్య, ఉత్తర, వశిష్ఠుఁడు, భారద్వాజుఁడు, చ్యవనుఁడు, శాండిల్యుఁడు, శుక్రుఁడు, గౌతముఁడు, శార్ఙ్గదేవుఁడు, సోమేశ్వరుఁడు, అభినవగుప్తుఁడు మొదలగువారు.

**శాస్త్రము.** సం. వి. అ. న=చేట్టము. (దీనిచేత శిక్షింపఁబడును.) 1. నియమన గ్రంథము: కల్పము, కార్మికము, కోశము, తీర్థము, దర్శనము, దృష్టాంతము, పురుషము, ప్రస్థానము, మతము, శమ్, శాసనము, శాస్తి, శ్రుతము, సంహిత. తద్వి.— ౧: (చూ, శాసనము. 3.); ౨: (చూ, శాస్త్రములు.); 3: (చూ, శాసనము. 4); 2. ఆజ్ఞ: చూ, సెలవు; విణ. 3. శాస్త్రమువలనఁగలిగినది; అం. 4: చూ, వాసనలు.

**శాస్త్రములు.** అం. 1: (షట్శాస్త్రములు:- శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము. (తర్కము, వ్యాకరణము, ధర్మము, మీమాంస, వైద్యము, జ్యోతిషము

అని మఱియొకక్రమము); 2: చూ, విద్యలు. 3: చూ, ఉపవిద్యలు; 4: చూ, వాఙ్మయము; 5: చూ, వేదము; (౧. శిక్ష=దండనము; ౨. వ్యాకరణము=తంత్రము, లక్షణము, వ్యాకరణము. (తె): లక్కనము-లచ్చనము.) (తద్విశేషములు.-౧ కకుప్పు; ౨ పరిమాణము; ౩ సాముద్రికము; ౪ హోర; ౫ వాస్తు; ౬ మల్ల; ౭ సూతి; ౮: వైద్య; ౯ శకున; ౧౦ స్వర (శారీర); ౧౧ శకునశాస్త్రాదులు ఉపవిద్యలు అను శబ్దమునందుఁ జూడవలయును.); (చూ, శాస్త్రము. 1.)

శాస్త్రలక్షణములు. అం: స్వరము, వర్ణము, పదము, ధాతుకృత్తులు, తద్ధితములు, కృత్ప్రత్యయములు, తద్ధితము, కారకము, సమాసము. (10)

శాస్త్రవిదుఁడు. సం. విణ. (ద్). శాస్త్రము తెలిసినవాఁడు: అంతర్వాణి, ప్రామాణికుఁడు. శాస్త్రి.— తద్వి.—జైనశాస్త్రజ్ఞునను వారికుఁడు. (చూ, సముష్టుఁడు.) [ఉపదేశకులు.

శాస్త్రాభ్యాసము చేయించినవారు. అం: చూ,

శాస్త్రి. సం. వి. న్. పుం: చూ, శాస్త్రవిదుఁడు.

శాస్త్రీయము. సం. విణ. శాస్త్రసంబంధమైనది.

శాస్యము. సం. విణ. శాసింపఁదగినది.

## శి

శింఘాణము. సం. వి. అ. న. (గా-సింహాణము. 1. ఇనుపచిట్టెము: చూ, లోహము. 1–౧౫. తద్వి.—మండూరము; 2. రూ-సింఘాణము-సింహాణము. (తె):-చీమిడి, చీఁదు; 3. కాచపాత్రము, ఆవిలి: చూ, హరివాణము (పాత్రము. 6–౫.)

శింజ. సం. వి. ఆ. స్త్రీ. 1. వింటినారిమ్రోఁత: చూ, స్వరము. 2; 2. అందెలమ్రోఁత: చూ, స్వరము. 2.

శింజానము. సం. విణ. శింజయనుధ్వనిగలది.

శింజితము. సం. వి. అ. న. భూషణములమ్రోఁత: చూ, స్వరము. 2.

శింజిని. సం. వి. ఈ. స్త్రీ. 1. వింటినారి: చూ, స్థావరము. 1; 2. కాలియందె: చూ, భూషణము. 2.

శింబ. సం. వి. ఆ. స్త్రీ. పెసలులోనగువానిపైపొట్టు: రూ-శింబి-సింబ-సింబి, శమి, డాకిని, డుండువు. (తె) కాయ, పొట్టు, బుసి, బూగర. తద్వి.—౧: పెసరపొట్టు; ౨: కందిపొట్టు; 3: సెనగపొట్టు. మొ. (చూ, బకడు. 1.) (చూ, పెసర.) [సమ్మెట.

శింబళి. సం. వి. ఈ. స్త్రీ.=సంబెళ: చూ,

శింబి. సం. వి. ఈ. స్త్రీ. 1.=చెమ్మ. (తె) చెమ్మ, తంబ.. తమ్మ*. తద్వి.—వల్మీకశింబి. (తె): పుట్టచెమ్మ, పుట్టతమ్మ.*; 2: చూ, రూ-శింబ. [పెసర*.

శింబికము. సం. వి. అ. పుం. నల్లపెసలు: చూ,

శింశప. సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ-శింశుప*.

శింశుప. సం. వి. ఆ. స్త్రీ: రూ-శింశప, అగరువు-(అగురువు), కాయుకము, కాలానుసార్యము, కృష్ణశార-కృష్ణశారము- కృష్ణసారకము, కృష్ణసారము, గురునాభము, జోంగకము, తీక్ష్ణసారము, నటము, పిచ్ఛిల, ప్రసారణి, బింబచ్ఛద, భస్మగర్భ, మండలచ్ఛదము, మహాశ్యామము. (తె):-ఇరుగుడు-ఇరువుడు, నల్లదిరిసెనము (అనికొందఱు) *. తద్వి.—౧: కృష్ణశింశుప, నీపము, వీరవృక్షము. (తె): నల్లయిరుగుడు; ౨: కుశింశప-కుశింశుప, కపిల, భస్మగర్భ. (తె): కంపిఱుగుడు-కంపుటిరుగుడు; 3: కపిలశింశుప, కపిలాక్షీ, కుశింశప-కుశింశుప, సారిణి. (తె) పచ్చయిరుగుడు; ౪: శ్వేతపత్రము.

(తె) తెల్లయిరుగుడు.* (ఇరుగుడు-రూ-ఇలుగుడు)

**శింశుమారము.** సం. వి. అ. పుం. రూ-శిశుమారము. 1. మొసలి: చూ, మత్స్యము. 1-3; 2. నీరుకోఁతి: చూ, వానరము; 3. నీరుద్రిమ్మరి: చూ, మత్స్యము. 1-౧౦.

**శిక్కుఁడు.** సం. వి. అ. పుం: అవ్యవసాయవంతుఁడు, శా స్త్ర.

**శిక్యము.** సం. వి. అ. న.=చిక్కము. 1. కావడియుట్టి (తె): ఉట్టి, చిక్కము; 2. కావడిమట్టు: కాచము. (తె): ఉట్టి, కావడిమట్టు. తద్వ.—త్రింగటము; 2.=చిక్కము. ఒకరకము కావడియుట్టి: (తె) ఉట్టి, చిక్కము; 3. ఏనుఁగుచేను మొనలఁబుట్టెడి మదము: చూ, గజమదములు. [కాచితము

**శిక్యితము.** సం. విశే. ఉట్టియందుంచేఁబడినది:

**శిక్ష.** సం. వి. ఆ. స్త్రీ. (చూ, షండగములు, చూ, అంగము. 9: చూ, వేదాంగములు: చూ, ఉపవిద్యలు, చూ, వాఙ్మయము). 1. దోషనివృత్తికిశిక్ష:- పాచనము, ప్రాయశ్చిత్తము.(తె): పాచితము-ప్రాచితము; 2. శిక్షించుట: అపచితి, క్రియ, దండనము, దండము, దమథము, నిష్కృతి, పాచనము, ప్రాయశ్చిత్తము. (తె) దిద్దుగడ, దిద్దుడు. దిద్దుపాటు, దిద్దుబడి, పాచితము-ప్రాచితము. తద్వ.—౧: ఉపగ్రహము, కరమరి, బంది. (చూ, బంది); ౨: (తె) వగకము; 3. విద్యాభ్యాసము; అం. 4: చూ, మహావిద్యలు; బ. 5: చూ, శిక్షలు.

**శిక్షలు.** అం. "అంగోపాంగోపవేదములు పదునాలుగును వేదమునకుపకరించెడిరీతి.— శిక్ష వేదముయొక్క అకారము మొదలుకొని హకారముదనుకనున్న 50 అక్షరములయొక్క పలికెడిరీతిని స్వర, కాల, స్థాన, ప్రయత్న అను ప్రధానముల నైదుప్రకారములచేత నేర్పాటుగా నేర్పడినగ్రంథము. అవి 9ప్రధానశిక్షలు, 9 ఉపశిక్షలు మహర్షులచేఁ జేయఁబడియుండె.శంభు-పాణినీయ-వ్యాస-భారద్వాజ-సర్వసమ్మతశిక్షఅని. ఈలాగున నేపినికి భాష్యములుకలవు. (చూ, వేదాంగములు) (పాణినీయశిక్షయను పేరఁబ్రసిద్ధమైన శిక్షాగ్రంథమే వేదాంతశిక్ష. ఇది సర్వవేదసంబంధమైనది) పాణిని-వ్యాస-భరద్వాజ-వ్యాళి-వ్యాళి-వాల్మీకి-కౌహల-కాలనిర్ణయ-బోధాయన-సర్వసమ్మతి-సిద్ధాంత-ఆరణ్య-హరితనామకములైన 13 శిక్షలు నెల్ల వేదములకు సంబంధించినవి; శమానశిక్ష ఋక్శాఖా సంబంధము; నారద-గౌతమ-లోమశశిక్షలు 3 ను సామశాఖాసంబంధములు; అపిశలి-శంభు-స్వర-ఆత్రేయశిక్షలు 4 ను కృష్ణయజుశ్శాఖకుసంబంధములు; యాజ్ఞవల్క్య-వశిష్ఠ- కాత్యాయన- పరాశర-మాండక్య-అమోఘనందినీ- లఘ్వమోఘనందినీ-అమదేశమాధ్యందినీ-లఘుమాధ్యందినీ-కేశవ-కేశవకారికా-మల్లశర్మ-స్వరభక్తి-స్వరాష్టక-షోడశశ్లోకీ- అవసాననిర్ణయ-క్రమసంధాన-గళదృక్- మనస్స్వార-ప్రాతిశాఖ్య-ప్రదీప-వేదసూత్రపరిభాషా- వేదపరిభాషాకారికా-యజుర్విధాన- క్రమకారికాశిక్ష 25ను మఱిరెండును శుక్లయజుశ్శాఖాసంబంధములు. శిక్షలమొత్తము48కైలక్ష్మీ-కపిల-కాలాది శిక్షలుకలవట." (చూ, ఉపవిద్యలు.)

**శిక్షాకాలములు.** అం: ఉపదేశకాలము, నిద్రా స్ఖలితము, దుష్టచేష్ట, బడబాలోకనాత్సుక్యము, వితతహేషితము, సంత్రాసము, దురుద్ధానము, విమార్గగమనము, భయము, శిక్షాత్యాగము, చిత్తచాంచల్యకాలము (12).

శిక్షాత్యాగము. అం: చూ, శిక్షాకాలములు.

శిక్షించు. సం. స. క్రి: శాసించు. (తె) దండించు, దిద్దు, మందలించు.

శిక్షితాక్షరుఁడు. సం. వి. అ. పుం: అక్షరముఖుఁడు, కాలాక్షరికుఁడు, కావ్యకర్త.

శిక్షితుఁడు. సం. విశే. 1. శిక్షింపఁబడినవాఁడు: ఆమ్నాతుఁడు, కారితుఁడు, దండితుఁడు, ప్రణితుఁడు. తద్వి.—౧. దండించువానికి:- దండుఁడు; ౨. దండింపఁదగినవానికి:— దండుఁడు; 2. నేర్పరి: చూ, సమర్థుఁడు.

శిఖ. సం. వి. ఆ. స్త్రీ. 1 =సిగ. జొట్టుముడి: చూ, సిగ. 3; తద్వి.— జొట్టునకు.— శిఖ (చూ, సిగ. 3); 2. నెమలిసిగ: చూ, సిక. 1; 3. జ్వాల: చూ, హుతాశనుఁడు (పహ్ని. 1-౨౬); 4. కొన: చూ, సుద; 5. ఊడ: చూ, శిఫ. 1; 6. కొమ్మ: చూ, శాఖ. 1; 7. తటిగొట్టు*: చూ, హాలిని; 8. కిరణము: చూ, హాయనము. 2; 9. కాకపక్షము, పిల్లజొట్టు: చూ, సిగ. 3; 10. సిగబంతి: చూ, భూషణము. 2.

శిఖండకము. సం. వి. అ. పుం. 1. పిల్లజొట్టు: చూ, సిగ. 3; 2: చూ, రూ-శిఖండము.

శిఖండము. సం. వి. అ. పుం: రూ-శిఖండకము, శిఖండి, కలాపము, పింఛము, పిచ్ఛము, బర్హము. (తె):— పించియము-పించెము-పీఁచెము, పెంచెము, పురి.

శిఖండి. సం. వి. ఆ. స్త్రీ. 1. అడవిమొల్ల*: చూ, హారిణి. 5; న్. పుం. 2. ధృష్టద్యుమ్నునియన్న; 3. నెమలి: చూ, శిఖి. 2; 4. నెమలిపురి: చూ, శిఖండము; 5. కోడి: చూ, పెలుకాలుది (పుంజో.); 6. అమ్ము: చూ, హేతి. 4 (బాణము. 1.)

శిఖండిని. సం. వి. ఈ. స్త్రీ. తెల్లగురిజె*: చూ, శ్వేతపాకి.

శిఖధరుఁడు. సం. వి. అ. పుం. పూర్వజైనవిశేషము: చూ, బుద్ధుఁడు.

శిఖరము. సం. వి. అ. పుం, న. 1.=సిగరము. కొండకొన: ఐ, ఐక్యము, కంకణము, కూటము, కూలము, జిష్ణువు, శృంగము, శేఖరము. (తె): కొండకొన, కొండకొమ్మ, కొండసిక, కొపురు, కొప్పరము-కొపరిము, కొమ్ము, పేటు, మోరు, సిగరము. తద్వి.— ౧: కపిశృంగము. ౨: ప్రాగ్భారము. (చూ, సుద); 2.=చివర. చెట్టుకొన: చూ, సుద; 3.=చివర. మంచెపుకోడుకొన: చూ, సుద; 4.=చివర. కొన: చూ, సుద; 5. కచ్చ (అని కొందఱు) (చూ, వరి. ౧-౨-3-౮); 6. పండిన దానిమ్మవిత్తువంటి కెంపుతునుక; 7. శిలావిశేషము: చూ, స్థూలోచ్చయము (రత్నములు); 8. అభినయ హస్తవిశేషము: చూ, వ్యంజకము. 1; అం. 9: చూ, అసంయుత హస్తములు. [పార్వతి. 1.

శిఖరవాసిని. సం. వి. ఈ. స్త్రీ. గౌరి: చూ,

శిఖరాస్త్రము. అం: చూ, అస్త్రములు.

శిఖరి. సం. వి. న్. పుం. 1. కొండ: చూ, పర్వతము; 2. చెట్టు: చూ, వృక్షము; 3. ఉత్తరేను*: చూ, శైఖరికము; 4: చూ, మొక్క—ము. *. [వికిరణము. 2.

శిఖరికము. సం. వి. అ. పుం. జిల్లేము*: చూ,

శిఖరిణి. సం. వి. ఈ. స్త్రీ. 1.=సిగరి. చేల్లపులును: చూ, సిగర; 2: చూ, వృత్తము. 1. ("య, మ, న, స, భ, వగణములు. 13 యతి. 17 ఛందస్సు."); 3. ఉత్తమస్త్రీ: చూ, స్త్రీ; 4: రోమరాజి, రోమావలి, కాలిక. (తె): ఆరు-ఆఱు, నూఁగారు-నూఁగాఱు; 5. మల్లె*: చూ, హాసంతి. 2;

శిఖలు. అం: బ్రహ్మశిఖ. ఇంద్రశిఖ, యమశిఖ, వరుణశిఖ, కుబేరశిఖ (5) [చూ, పెమ్మె.

శిఖాతరువు. సం. వి. ఉ. పుం. దీపస్తంభము:

**శిఖాఫలము.** సం. వి. అ. పుం: చూ, సీకాయ.

**శిఖావంతుఁడు.** సం. వి. త్. పుం. అగ్ని: చూ, వహ్ని. 1

**శిఖావళము.** సం.వి.అ.పుం. నెమలి:చూ, శిఖి. 2.

**శిఖి.** సం. వి. న్. పుం. 1. అగ్ని:చూ, వహ్ని. 1; 2. నెమలి: అపస్వన్యము, అర్జునము, అహిద్విషము,అహిభుక్కు, క, కంబు, కలధ్వని, కలాపి, కాంతపక్షి, కాలకంఠము,కేకాలాపుఁడు, కుండలి, కుమారవాహిని, కృకవాకువు, కేకాలము, కేకావలము, కేకి, గంధవహము, గరవ్రతము-గలవ్రతము, చంద్రికి, చిత్రపక్షము, చిత్రపింగలము, చిత్రపింఛకము, చిత్రమేఖలము, నీలకంఠము, బర్హి, బర్హిణము, భుజంగభుక్కు, మధుకము, మయూరము, మేఘనాదానులాసి, లాసకము, విష్కిరము, వీరంధరము, శతపత్రము, శిఖావళము. (తె. ప):— కన్నులుగలపక్కి, కప్పుఁగుత్తుకపుల్గు, చిలువతిండి, జోట్టుఁబులుఁగు, నట్టుపులుఁగు-నట్టువపులుఁగు-నట్టువపిట్ట, నమిలి-నమ్మి-నెమ్మి-నెమలి-నెమిలి-నెమ్మిలి-నెవిలి, పాఁపమేపరి, పాఁపమేపుడు, పురిడిపిట్ట, పురిపులుఁగు, పురివిదర్చు పిట్ట, పురివిప్పియాడెడుపులుఁగు. తద్వి.—౧. ఆఁడునెమలికి.-కేకి; ౨. తిలమయూరమునకు:-గురుంటకము, తిలమయూరము; 3. నెమిళ్లగుంపునకు.—మాయూరము. 3. కోడి: చూ, నెలుకాలుది (పుంజో); 4. చెట్టు: చూ, వృక్షము; 5. కేతువు: చూ, రాహువు. 2; 6. అమ్ము:చూ, బాణము. 1; 7. ఎద్దు: చూ, వృషభము. 1; విశే. 8. సిగగలవాఁడు.

**శిఖికర్పూరన్యాయము**అం:ఒకానొకన్యాయము.

**శిఖిగ్రీవము.** సం. వి. అ. న. మయిలుతుత్తము: చూ, రసాంజనము.

**శిఖిధ్వజము.** సం. వి. అ. న: చూ, పొగ.

**శిఖిధ్వజుఁడు.**సం.విశే.కేతువు: చూ, రాహువు.2.

**శిఖిముఖి.** సం. వి. న్. పుం. చెకుముకిరాయి: చూ, స్థూలోచ్చయము. 1 (రత్నములు. ౧౨-(౧).)

**శిఖివాహనుఁడు.** సం. వి. అ. పుం: చూ, [స్కందుఁడు.

**శిగ్రిజము.** సం. వి. అ. న. మునగవిత్తు.

**శిగ్రుపుష్పాదిరసాయనము.** అం: చూ, రసాయనములు.

**శిగ్రువు.**సం.వి.ఉ.పుం.1 మునగ*:అక్షీబము-అక్షీబము-అక్షీబము, అసారము, అవదంశకము, కటుకందము, కాక్షీవకము, కాక్షీవము, కామిసేకము, కృష్ణగంధ, కృష్ణశిగ్రువు, క్షమాదంశము, గంధకము, ఘుటచ్ఛదము, ఘనపల్లవము, ఘనపుష్పము, చక్షుష్యము, తీక్ష్ణగంధము, బహుళపల్లవము, మోచకము-మోచము, యువతి, శోభాంజనము. (తె): మునగ-మునుగ*. తద్వి.—౧ మునగకాయకు.—జాలకము; ౨. మునగవిత్తునకు.—గరాత్మకము, శ్వేతమరిచము; 3: ఉదది, శమి, గృంజనము, మురంగి, మూలకదళ, వనశిగ్రువు, సునాభము, హరితము. (తె): అడవిమునగ, కారుమునగ- కార్మునగ*; ౪: కృష్ణబీజము, కేసరి, గర్భపాతకము, గుగ్గులువు, గుడశిగ్రువు, మధుశిగ్రువు, రక్తశిగ్రువు, రక్తశోభాంజనము. (తె): ఎఱ్ఱమునగ, తీమునగ-తీయమునగ-తియ్యమునగ.*; 2. కూర: చూ, శాకము. 1.

**శితద్రువు.**సం.వి.ఉ.(స్త్రీ):చూ, రూ-శతద్రువు.

**శితము.** సం. విశే. 1. వాఁడియైనది: కటువు, తీక్ష్ణము, ప్రచండము, రౌద్రము. (తె) చుఱుకు, వాలారు, వాలిక. తద్వి.—వాఁడిచేయఁబడినది అనుటకు (చూ, శాతము. 2.); 2. బక్కరైనది: చూ, విశీర్ణము. 2.

శితశూకము. సం. వి. అ. పుం. యవధాన్యము: చూ, ధాన్యము. 34. [చూ, స్ఫూర్జకము.

శితసారకము. సం. వి. అ. పుం. తుమ్మికి*:

శితాగ్రము. సం. వి. అ. న. చెట్టుముల్లు: చూ, రూ-సితాగ్రము.

శితి. సం. విశే. (ఇ). 1. తెల్లనిది: చూ, హరితము. 1. (వర్ణము. 6-౫-(౧).); 2. నల్లనిది: చూ, వర్ణము. 6-౬-(౧).

శితికంఠుఁడు. సం. వి. అ. పుం. కఱకంఠుఁడు: చూ, శివుఁడు.

శితుఁడు. సం. వి. అ. పుం. శుక్రుఁడు: చూ, రాహువు. 2.

శిథిలము. సం. విశే. 1. సంధులువదలినది: శైథిల్యము, శ్లథము. (తె) అఱుగుల్లు-అఱువుల్లు; అం, 2: చూ, ముఖరజ్జువులు. [పిపీలిక.

శిథిలి. సం. వి. ఈ. స్త్రీ.=చెద-చెదలు: చూ,

శిద్ధాంశ. అం (సిద్ధాం): శ చూ, షోడశవర్గ. ("లగ్నమును ౨౪ సమభాగములు చేయుటకే సిద్ధాంశ యని పేరు. శిద్ధాంశకనుఁగొనవలసిన గ్రహమే రాశియందెన్నవభాగమునందున్నదో తెలిసికొనవలెను. అట్లుగ్రహము ఓజరాశియందున్నయెడల సింహాదిగను. యుగ్మరాశియందున్నయెడల కర్కాటకాదిగను బయిఁజెప్పినరీతిని యాగ్రహమేరాశియందెన్నవ భాగమునందున్నదనిఁగనుఁగొనఁబడునో యన్నవ రాశి శిద్ధాంశయనఁబడును. ఆరాశ్యధిపతియే శిద్ధాంశాధిపతి")

శిపిఃష్టుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, విష్ణువు. 1; 2: చూ, శివుఁడు; 3: చూ, బట్టతలవాఁడు; 4: చూ, కుష్ఠి.

శిప్రి. సం.వి.ఆ.స్త్రీ.గంగ: చూ, హ్రాదిని (నది.)

శిఫ. సం. వి. ఆ. స్త్రీ. 1: రూ-శిఫము, అవరోహము, జట, బుధ్నము, మూలము. (తె) ఊడ, పడుగొమ్మ (చూ, వేరు.); 2. పడుగొమ్మ; 3. తామరదుంప: చూ, సహస్రపత్రము; 4: చూ, మాంసి. 1; 5. ఏఱు: చూ, హ్రాదిని (నది.)

శిఫము. సం. వి. అ. పుం: చూ, రూ-శిఫ. 1.

శిబి. సం. వి. ఇ. పుం. 1. హింసించెడిపశువు; 2. శిబిచక్రవర్తి: చూ, రాజో. 3౨.

శిబిక. సం. వి. ఆ. స్త్రీ. పల్లకి: చూ, సవారి.

శిబిరబ్రాహ్మణులు. అం. సారస్వతులలోని మూఁడవతెగవారు: చూ, ఆమగోత్ర బ్రాహ్మణులు (బ్రాహ్మణులు)

శిబిరము. సం. వి. అ. న. 1. దండువిడిసిన చోటు: చూ, స్కంధావారము. 1; 2. డేరా: చూ, సదనము. 1.

శిర. సం. వి. ఆ. స్త్రీ. 1. నరము: చూ, రూ-సిర. 1; 2. ఈనె: చూ, శాకము. 1-౧౦. (శారక.)

శిరఃకంపనము. అం: చూ, గాయకదోషములు.

శిరఃక్రియలు. అం: ధుతము, విధుతము, ఆధూతము, అంచితము, కంపితము, ఆకంపితము, పరావృత్తము, అవధూతము, అధోముఖము, నికుంచితము, ఉత్క్షిప్తము, లోలితము, పరివాహితము, సమము, ఆలోళితము, ఉద్వాహితము, సౌందర్యము (17) (చూ, శిరోభేదములు)

శిరము. సం. వి. అ. పుం. 1. రూ-శిరసు-శిరస్సు-శీర్షము.=సిరసు: ఉత్తమాంగము, క, కంబు, కరంకము, కరణత్రాణము, ఛ, తురువు, మస్తకము-మస్తము, ముండము, మూర్ధము, వరాంగము, శిరసు-శిరస్సు—శీర్షము. (తె): అవుదల-ఔదల, తల, తలకాయ, తలాటము, నెత్తి, నెత్తికాయ, పోలు, బుఱ్ఱ, బుఱ్ఱకాయ, సిరము-సిరసు. తద్వి.—౧. తలవెనుకటిభాగమునకు.—అవటువు, కృకాటిక, ఘాట-ఘాటము—ఘాటి—

ఘాటిక, సీమ. (తె) పెడతల; ౨: (తె) బోడిగుండు, బోడితల; ౩. (వెండ్రుకలు గొఱుగఁబడిన) తల: (తె) గుండు; ౪. బ్రహ్మరంధ్రమునకు: చూ, సోదు; ౫. లోమెడకు:-వరుటము. (తె) లోమెడ. ౬: శిరోధి (చూ, మెడ. 1.); ౭: (చూ, మెదడు): 2. పిప్పలివేరు: చూ, శొండి; స్. న. 3. రూ-శిరసు-శిరస్సు. తల: చూ, శిరము. 1; 4. శిఖరము: చూ, నుద; 5. సేనాగ్రము: చూ, సేన. 1; 6. బుద్ధి: చూ, హృల్లేఖము. 2; 7: చూ, శ్రైష్ఠ్యము; 8. చెట్టుకొన: చూ, సుద; అం. 9: చూ, తాడితాంగములు; 10: చూ, లక్షణాంగములు. (తల:-"బుడుపులుగలిగినరములుగనఁబడుచు మిక్కిలియెండినట్లున్న దరిద్రుఁడై కష్టము ననుభవించును. విశాలమైనరాజగు. మచ్చయున్న రాజ్యలాభమగు"); 11: చూ, స్త్రీలక్షణాంగములు. ("శిరమునడుమ నుడియున్న విధవయగు. విరివియైన నల్పాయువగు."); 12: చూ, నాట్యోపయోగములైన యంగములు. (చూ, శిరఃక్రియలు-శిరోభేదములు). 13: చూ, శరీరాంగములు.

శిరశ్చాలి. అం: చూ, గతివిశేషములు.

శిరసావహించు. సం. స. క్రి. 1. తలయందు ధరించు: చూ, స్వీకరించు. 3; వా. 2. అంగీకరించు: చూ, సమ్మతించు; 3. తీసికొను.

శిరస్కము. సం. వి. అ. న. 1. కిరీటము: చూ, సీసకము 1; 2. కవచము: చూ, వారవారణము.

శిరస్త్రము. సం. వి. అ. న. —పై.—

శిరస్త్రాణము. సం. వి. అ. న. —పై.—

శిరస్యము. సం. వి. అ. పుం. స్నానాదిసంస్కారముచేత గరగరికయైన తలవెండ్రుక: చూ, వెండ్రుక. ౨౧.

శిరస్స్నాతము. సం. వి. అ. న. ఉష్ణీ కంచుకము, పాదములదాఁక నుండెడి అంగి: చూ, వస్త్రము.

శిరాలుఁడు. సం. విణ. లావునరములుగలవాఁడు.

శిరీషపత్రి. సం. వి. ఆ. స్త్రీ. గిరియ*: చూ, శుకనాసము. 1.

శిరీషము. సం. వి. అ. పుం.=గిరిసెనము*: శుకవాచకము, కపీతనము, కర్ణపూరము, తర్ణకము, భండి-భాండి-భండిగము-భండీరము, భండీలము, వాటిక, శుకము, శ్యామవర్ణ. (తె):—గిరిసెము, దిరిసన- దిరిసనము- దిరిసెనము- దిరిసెము. (తెల్ల దిరిసెనము- నల్లదిరిసెనము అని ద్వివిధము.)

శిరోగృహము. సం. వి. అ. న. చంద్రశాల, సజ్జ: చూ, సదనము. 1.

శిరోగ్రిభము. సం. వి. అ. న. ముచ్చిలిగుంట మీఁది బుడిపి: రూ-శిరోగ్రీవము, కాలకలము, కృకము. (తె) బుడిపి-బుడ్పి.

శిరోగ్రీవము. సం. వి. అ. న. —పై.—

శిరోజము. సం వి. అ. పుం: చూ, శిరోరుహము.

శిరోధి సం. వి. ఇ. స్త్రీ. మెడ: చూ, శిరము. 1—౬ (మెడ. 1.)

శిరోనక్షత్రము. వా. సం. వి. అ. న. ఆకాశమధ్యమందున్న రిక్క. (ఆకాశమునం దుత్తరమునఁ గ్రిందుగ ధ్రువనక్షత్రముండును. ఇది యెప్పుడును గదలనిది. ధ్రువనక్షత్రమున కెదురుగనిలబడి ధ్రువసూత్రముగుండ నాకాశమధ్యభాగమును జూడఁగ తనభ్రూమధ్యమునకు సరిగ నేనక్షత్రముగనిపించునో యది యశిరోనక్షత్రము.): చూ, సత్తు.1.(రిక్క.)

శిరోనామము. సం. వి. న్. న.=చిరునామ-చిఱునామ, మతలబు. (సం): విలాసము.

శిరోభారము. సం. వి. అ. పుం: కంబాధ—కబాధ, కఘాతము. (తె): ఏరు, తలెరు, తలనొప్పి, తలయేరు- తలేరు(ఋ.)

**శిరోభేదములు.** అం. 1: సమము, ఉద్వాహిత ము, అధోముఖము, ఆలోలితము, ధుతము, కంపితము, పరావృత్తము, ఉత్క్షిప్తము, పరి వాహితము (9) (చూ, శిరః క్రియలు, శిరము. 10.)

**శిరోరత్నము.** సం. వి. అ. పుం. తలమానికము: చూ, స్థూలోచ్చయము. 1. (రత్నములు. ౧౦-(౪).)

**శిరోరుహము.** సం. వి. అ. పుం. 1. శిరోజము: చూ, వెండ్రుక; అం. 2: చూ, లక్షణాంగ ములు. (పురుషుని తలవెండ్రుకలు.- "దీర్ఘ ములైన దీర్ఘాయువును నైశ్వర్యమును గలు గును. విరళములై నునుపులై పింగళవర్ణ ములై తుమ్మెదలవలె నీలములై ఇప్ప ఆకు లవలెనున్న సుఖవంతుఁడగును."); 3: చూ, స్త్రీలక్షణాంగములు.(స్త్రీజోట్టు:-"వంకలై నుదుట వ్రాలియున్న భోగియును సుఖియు నునగు.వంకరలైనఁబూజ్యురాలగు,విస్తారము లైనఁబ్రశస్తము. కురుచలైనఁ బతిని సంప న్నునిగాఁజేయును.సన్ననై నలుపుగలిగియు న్నఁబతిప్రియయగు.ఇంద్రనీలసమములై దీర్ఘ ములైనునుపుగలిగిన సుఖవంతురాలును ధన ధాన్యసమృద్ధురాలునునగు, ఊర్ధ్వములైనను రక్తవర్ణములైనను నత్యంత దరిద్రురాలగు. కపిలవర్ణములైకురుచలై నుదుట నంటియున్న నప్రశస్తురాలగు. లంబములైన దరిద్రవతియు దుఃఖవతియునగు")

**శిరోస్థి.** సం.విశ.కపికందుకము:చూ,శల్యము.1.

**శిల.** సం. వి. అ. స్త్రీ. 1. ఱాయి: చూ, రత్నములు. ౧౦; 2. కడప క్రింది త్రొక్కు డుఁగమ్మి: (తె) మండిగము; 3.=సెల. కొండకాలువ: చూ, సెలయేఱు. (చూ,నది.)

**శిలము.** సం. వి. అ. న. కోఁతకోసిన మళ్లయం దు జాఱిపడిన వెన్నులోనగువాని యేఱు కొని బ్రతుకుట: రూ-సిలము.

**శిలాకుట్టకుఁడు.** సం. విశ: చూ, ఱాతిపనివాఁడు.

**శిలాక్షరము.** జా. స్థిరమైనఅక్షరము: చూ, శిలాశాసనము.

**శిలాజతువు.** సం. వి. ఉ. న. 1.=సిలాజిత్తు: చూ, సిలాజిత్తు; అం. 2: చూ, భస్మములు.

**శిలాపాకి.** సం వి. ఈ. స్త్రీ. గురిగింజ*: చూ, శ్వేతపాకి. (గురిజెపూస అని కొందఱు.)

**శిలాపుత్రము.** సం. వి. అ. పుం. పొత్రము: చూ, రత్నములు. ౧౭-(౧౦)

**శిలాఫల.** సం. వి అ. స్త్రీ: చూ, శ్రీతాళము*.

**శిలాలినూత్రములు.** అం: చూ, భరతశాస్త్ర గ్రంథములు.

**శిలాశాసనము.** జా: శిలల మీఁదఁ జెక్కఁ బడిన యక్కరాదులెట్లు శిథిలము గాకయుండునో అట్లు ఎన్నటికిని మార్పుఁ జెందక శాశ్వతముగ నుండునది. స్థిరమైనది. "అన్నమాట యన్నమనమ్మన శిలాశాసనమ్ము గఁ దలంచెదెం డెదరు." (ధర్మజ రాజసూ యము); "ఆనతి యిచ్చెనా యది శిలాశాస నము." (విజయవిలాసము); "పలుకుశిలాక్ష రంబు." (రామాభ్యుదయము.)

**శిలి.** సం. వి. ఈ. స్త్రీ. అఁడుఎట్టి. గండూ పది: చూ, సోరంగి (మత్స్యము. 1-౪౧.)

**శిలీంధము.** సం. వి. అ. న. 1. అరఁటిపువ్వు: చూ, సుమము; పుం. 2. పుట్టగొడుగు.రూ- శిలీంధ్రము: చూ, సర్పాక్షి. 2.

**శిలీంధ్రకము.** సం. వి. అ. పుం: అరోష్ఘ్నీ, ఖలిని,ఛత్రి,తాళమాలిక, ముసలి, వారాహి. (తె): నేలతాడి-నేలతాడు*. [ధము. 2.

**శిలీంధ్రము.** సం. వి. అ. పుం:చూ, రూ-శిలీం

**శిలీముఖము.** సం. వి. అ. పుం. 1. అమ్ము:చూ,

-పేంతి. 4 (బాణము. 1.); 2. తుమ్మెద: చూ, షట్పదము.

శిలేషుమానవాస్త్రము. అం: చూ, అస్త్రములు.

శిలోచ్చయము. సం. వి. అ. పుం. కొండ: చూ, పర్వతము. [లోహము. 1.

శిలోద్భవము. సం. వి. అ. న. ఇనుము: చూ,

శిలౌకసుఁడు. సం. వి. అ. పుం. గరుడుఁడు: చూ, హరివాహనుఁడు.

శిల్పకము. అం: చూ, నాటికలు (1_3-4 అంకములు. రంగము శ్మశానము, నాయకుఁడు ద్విజుఁడు, ప్రతినాయకుఁడు చండాలుఁడు, ఇంద్రజాలము, ఆశ్చర్యము రసము.)

శిల్పకారి. సం. విణ. (ఇ): చూ, స్వర్ణకారుఁడు.

శిల్పకారుఁడు. సం. విణ. —పై.—

శిల్పకుఁడు. అం. 1. యమకాదులం జెప్పువాఁడు: కృతికర్త, శిల్పి; 2: చూ, జాతులు.

శిల్పము. సం. వి. అ. న. 1. చిత్తరువు వ్రాయుటలోనగు శిల్పులపని: కల-కళ, కారుజము, (తె) కొలు, పంచాణము, పని; 2. నృత్యగీతవాద్యాది చతుష్షష్టి బాహ్యక్రియలు; 3. ఆలింగనాది చతుష్షష్ట్యభ్యంతర క్రియలు.

శిల్పి. సం. వి. న్. పుం. 1. వడ్లంగిలోనగువాఁడు (చూ, శిల్పులు); 2: చూ, శిల్పకుఁడు; విణ. 3. శిల్పికారుఁడు: చూ, స్వర్ణకారుఁడు.

శిల్పిని. అం. 1: చూ, దూతీ చతుష్టయము; 2: అభిసారిక.

శిల్పిశాల. సం. వి. ఆ. స్త్రీ. పట్టడ: చూ, సదనము. 1. [ఉపవిద్యలు.)

శిల్పిశాస్త్రము. అం. చూ, కళలు. (చూ,

శిల్పులు. అం: వడ్లంగి, సాలె, మంగలి, చాకలి, ముచ్చి (5). తద్భి:-౧ చిత్రకరుఁడు—చిత్రకారుఁడు, రంగాజీవుఁడు, వర్ణాటుఁడు, వర్ణి. (తె) ముచ్చి; ౨: (చూ, మాదిగ.)

శివ. సం. వి. ఆ. స్త్రీ. 1: చూ, పార్వతి. 1; 2. నక్క: చూ, సృగాలము; 3. ఉసిరిక*: చూ, శ్రీఫలి. 1; 4: అజ్ఝట, అమల, ఉత్తమ, గూఢపత్రి, ఝుట, తమాలము, తామలకి, తాలి, తాలీశివ, తాలీపపత్రము, భూధాత్రి, భూమ్యామలకి, వితున్నకము. (తె) నేలయుసిరిక*. 5. కరక*: చూ, హరీతకి; 6: చూ, శమి. 1*; 7. చిఱుబొద్ది*: చూ, విష్వక్కర్ణి; 8. బౌద్ధదేవి: చూ, స్వాహా. 2. (భార్య 1-౮౧.)

శివంకరుఁడు. సం. విణ: చూ, శుభంకరుఁడు.

శివకము. సం. వి. అ. పుం. 1. పసులఁగట్టుగూటము: చూ, స్తంభము. 1; 2. మేకు: చూ, శూలము.

శివకీర్తనుఁడు. సం. వి. అ. పుం: చూ, విష్ణువు. 1.

శివక్రియ. అం: చూ, క్రియాంగములు (అంగము. 9.)

శివతాతి. సం. విణ. (ఇ): చూ, శివంకరుఁడు.

శివదూతి. సం. వి. ఈ. స్త్రీ: చూ, పార్వతి. 1.

శివదూతీయము. అం: చూ, తంత్రములు.

శివధర్మము. అం: చూ, ఉపపురాణములు.

శివపరిచారికలు. అం: చూ, పరిచారిక.

శివపూజాసమయము. అం: చూ, గ్రహసమయములు (శత్రుజయము.)

శివభద్రము. అం: చూ, కావ్యనాటకములు.

శివమల్లి. సం. వి. ఈ. స్త్రీ. 1. బకపుష్పము*: చూ, శ్రీవల్లి; 2. క్షవకము. (తె) మోదెవ-మోదనము*. [చూ, వికీరణము.

శివమల్లిక. సం. వి. ఆ. స్త్రీ. తెల్లజిల్లేడు*:

శివమాడు. మి. అ. క్రి. (దేవతావేశముచేతఁగాని గ్రహపీడచేతఁగాని) తలవిసరు.

శివము. సం. వి. అ. న. 1. మంగళము: చూ, శుభము. 1; 2. సుఖము: చూ, సంతోషము; 3. నీరు: చూ, సలిలము; పుం. 4: చూ, వేదు

ము; 5: చూ, మోక్షము. 1. 6: చూ, యోగములు; 7. తియ్యమామిడి*: చూ, సహకారము (మామిడి. 2.); 8. మూఁగుదోస*: చూ, హరివాలుకము; 9. గుగ్గిలము*: చూ, మహిషాక్షి; 10. మేకు: చూ, శూలము. +11.=సివము. దేవతావేశము: చూ, సివము; విణ. 12. శుభకరము: చూ, శుభము. 1.

**శివరాత్రి.** సం. వి. ఇ. పుం. మాఘబహుళత్రయోదశి: (తె) బూది. (చూ, హరివాసరము.)

**శివలింగము.** అం: చూ, సంయుతహస్తములు.

**శివవల్లి.** సం. వి. ఈ. స్త్రీ: చూ, లింగిదొండ*.

**శివశక్తి.** సం. వి. ఈ. స్త్రీ. 1. ఒకమహాయోగురాలు; 2. సోమాలమ్మయను గ్రామదేవత: చూ, (మహాలక్ష్మి.)

**శివాంశ.** అం. (పదునొకండు వర్గంబులు స్వవర్గంబులు వచ్చేట.) [పర్వతము.

**శివాద్రి.** సం. వి. ఇ. పుం. వెండికొండ: చూ,

**శివాననములు:** అం. (శివునిపంచముఖములు): ఈశాన, తత్పుర, వామదేవ, సద్యోజాత, అఘోరములు. (5) [చూ, మేషము. 1.

**శివాప్రియము.** సం. వి. అ. న. మేఁకపోతు:

**శివార్చకుఁడు.** సం. వి. అ. పుం: చూ, పూజారి.

**శివాలము.** సం. వి. అ. న: చూ, శైవలము*.

**శివాలయము.** సం. వి. అ. పుం. శివునియిల్లు: చూ, సదనము. 1; అం. 2: చూ, సంతానములు.

**శివుఁడు.** సం. వి. అ. పుం. (బ్రహ్మానందస్వరూపుఁడును నిర్వికారుఁడును గనుక శమించియుండువాఁడు. ఇతనియందు సజ్జనమనస్సులుండును. సాధువుల మనస్సులయందు శయనించి యుండువాఁడు. శివమనఁగా శుభము దానితోఁగూడినవాఁడు. శుభములనిచ్చువాఁడు.): అ, అంధకరిపువు, అంబరాంబరుఁడు, అంబరీషుఁడు, అంబుధీషుధి, అక్షరుఁడు, అగ్నిదృక్కు, అచ్యుతుఁడు, అజితుఁడు, అజుఁడు, అద్భుతశ్వనుఁడు, అద్రిహాసుఁడు, అథర్వణుఁడు, అధ్యాధుఁడు, అనఘుఁడు, అనాదిజటిలుఁడు, అనంఘ్నుఁడు, అపగల్భ్యుఁడు, అపరాజితుఁడు, అబ్జవాహనుఁడు, అబ్జుఁడు, అభతుఁడు, అభవుఁడు, అభీకుఁడు, అరరుఁడు, అరుఁడు, అరుణాభుఁడు, అర్ధనారీశుఁడు, అర్ధనారీశ్వరుఁడు, అర్హుఁడు, అవ్యక్తుఁడు, అవ్యయుఁడు, అష్టమూర్తి, అసమనేత్రుఁడు, అస్థిహారుఁడు, అహిభూషణుఁడు, అహిర్బుధ్న్యుఁడు, ఆ, ఆత్మభువు, ఇ, ఈశానుఁడు, ఈశుఁడు, ఈశ్వరుఁడు, ఉ, ఉగ్రాక్షుఁడు, ఉగ్రుఁడు, ఉమాపతి, ఉమాప్రియుఁడు, ఉమేశుఁడు, ఊ, ఊర్ధ్వరేతసుఁడు, (ఊర్ధ్వరేతుఁడు), ఊర్ధ్వలింగుఁడు, ఋ, ౠ, ఏకపాత్తు, ఐ, ఓంకారేశ్వరుఁడు, కంకటకుఁడు, కంరేకాలుఁడు, కటప్రివుఁడు, కఠమర్దుఁడు, కపర్ది, కపాలభృత్తు, కపాలిక, కపిశాంజనుఁడు, కలానిధి, కల్మాషకంఠుఁడు, కామధ(ధు)క్కు, కామధ్వంసి, కామాంతకుఁడు, కామారి, కాలంజరుఁడు, కాలకంఠుఁడు, కాలకాలుఁడు, కాలకూటాశనుఁడు, కాలాంతకుఁడు, కాళీపతి, కాళీశుఁడు, కాలుఁడు, కాశీనాథుఁడు, కీలుఁడు, కురంగపాణి, కుహనుఁడు, కూటకృత్తు, కృకరుఁడు, కృత్తివాసుఁడు, కృశానురేతసుఁడు, కృపక్రుఁడు, కేదారుఁడు, కేశభువు, కైలాసనికేతనుఁడు, కైలాసమందిరుఁడు, కోకనదుఁడు, కోకిలుఁడు, కౌశికీపతి, క్రతుధ్వంసి, క్రీడాకిరాతుఁడు, క్రోడాయుధము, క్రోధుఁడు, క్షోణీరథుఁడు, ఖండపరశువు-ఖండపర్శువు, ఖండేందుశుభికుఁడు, ఖకుంతలుఁడు, ఖట్వాంగభృత్తు, ఖట్వాంగపాణి, ఖట్వాంగి, ఖరువు, గంగాధరుఁడు, గజాసురారి, గణాధిపతి, గణాధ

ఘుఁడు, గణేశుఁడు, గదయుఁడు, గరళకంఠుఁడు, గిరిధన్వుఁడు, గిరిశుఁడు-గిరీశుఁడు, గుడాకేశుఁడు, గుహాకేశుఁడు, గుహ్యగురువు, గోపతి, గోపాలకుఁడు, ఘ, ఘనవాహనుఁడు, ఘోరుఁడు, జ, చ, చండిలుఁడు, చంద్రమౌళి, చంద్రశేఖరుఁడు, చంద్రసూర్యాగ్నిలోచనుఁడు, చండాప్రీడుఁడు, ఛన్నవీరుఁడు, జ, జగద్యోని, జటాచీరుఁడు, జటాటంకుఁడు, జటాటీరుఁడు, జయంతుఁడు, జిష్ణువు, జీమూతుఁడు, జోటింగుఁడు, టంకటీకుఁడు, త, డ, తమోఘ్నుఁడు, త్రిధాముఁడు, త్రియంబకుఁడు, త్రినేత్రుఁడు, త్రిపురదహనుఁడు, త్రిపురాంతకుఁడు, త్రిలోచనుఁడు, త్య్రంగటుఁడు, త్య్రంబకుఁడు, త్య్రక్షుఁడు, ద, దిగంబరుఁడు, దృగాయుధుఁడు, దేవమణి, ధన్వంతరి, ధరణీశ్వరుఁడు, ధర్మవాహనుఁడు, ధూర్జటి, ధ్రువుఁడు, నందివర్ధనుఁడు, నాగకంకణుఁడు, నారాయణుఁడు, నిరాకారుఁడు, నిశ్రేయసుఁడు, నీలకంఠుఁడు, నీలలోహితుఁడు, పంచముఖుఁడు, పంచాననుఁడు, పంచాస్యుఁడు, పరమేశ్వరుఁడు, *పశుపతి, పశ్వత్పాలుఁడు, పాంశుచందనుఁడు, పింగళుఁడు, పింగాక్షుఁడు, *పినాకి, పునర్వసువు, పురహరుఁడు, పురారి, పురుషోత్తముఁడు, ప్రమథాధిపతి, ప్రహాసుఁడు, ఫాలుఁడు, బభ్రువు, బహురూపుఁడు, బుధ్నుఁడు, బ్రధ్నుఁడు, భగవానుఁడు, భగాలి, భద్రుఁడు, భర్గుఁడు, భవుఁడు, భస్మాంగుఁడు, భీముఁడు, భీష్ముఁడు, *భూతేశుఁడు, భృగువు, భైరవుఁడు, భౌతికుఁడు, మ, మహాకాలుఁడు, మహాదేవుఁడు, *మహానలుఁడు, మహేశ్వరుఁడు, మారదుఁడు, మిహిరాణుఁడు, మృడుఁడు, మృత్యుంజయుఁడు, రుద్రుఁడు, రైవతుఁడు, వటమూలగుఁడు, వటుకుఁడు, వరవృద్ధుఁడు, వామదేవుఁడు, వాముఁడు, విభుఁడు, విరించి-విరించుఁడు, విరూపాక్షుఁడు, విశ్వనాథుఁడు, విషధరుఁడు, విషమాక్షుఁడు, వీధిసారథి, వృషధ్వజుఁడు, వృషాంకుఁడు, వృషాంచరుఁడు, వృషాకపి, వ్యోమకేశుఁడు, శమ్, శంకరుఁడు, శంభువు, శబరుఁడు, శమిరోహుఁడు, శర్వుఁడు, శితికంఠుఁడు, శిపివిష్టుఁడు, శూలపాణి, శూలి, శైలధన్వుఁడు, శ్రీకంఠుఁడు, సంధ్యానాటి, సదాగతి, సదాశినుఁడు, సదాశివుఁడు, సర్వజ్ఞుఁడు, సర్వతోముఖుఁడు, సర్వేశ్వరుఁడు, సాంబుఁడు, సావిత్రుఁడు, సుప్రసాదుఁడు, సోముఁడు, స్థాణువు, స్మరహరుఁడు, స్వభువు, స్వయంభువు, హంసుఁడు, హరుఁడు, హీరకుఁడు. (అవ్య):— అధి. (తె. వ):— అంగమొలవేల్పు, అగ్గికంటి, అయిదుమోములవేల్పు-ఐదుమోములవేల్పు, అఱువదిమోములవేల్పు, ఆఁబోతురవుతు, ఈసరుఁడు, ఎత్తులకెకిమీఁడు, ఏనుఁగురాకాసిగొంగ, కడదసంగా చెడిరా, కడలిబత్తలికడునేదారి, కప్పుపైదుప పెనిమిటి, కఱకంటుఁడు-కఱకంఠుఁడు, కాటిఱేఁడు-కాటేఁడు, కుత్తుగఁగందువాఁడు, కొండయల్లుఁడు, కొండమల్లయ్య, కొండపీటిజెంగయ, కోడెరవుతు, గట్టువిలుకాఁడు-గట్టువిల్కాఁడు-గట్టువిలుతుఁడు-గట్టువిల్తుఁడు, గట్టువిల్దారి, గిత్తతత్తడిఱేఁడు, గిబ్బరౌతు, గుజ్జేకొమరులకుఁదండ్రి, గుజ్జేవేల్పుతండ్రి, గుబ్బలివిలుకాఁడు, చిచ్చఱకంటి, చిలువతాలుపు, చిలువదారి, జేకుఁలఱేని చెలికాఁడు, జేడదారి, జేడముడిజంగమా, జేన్నఁపుఁగొంగ, జేన్నంపువేఁటకాఁడు, జేముడంట, జాబిలితాలుపు-జాబిలితా

ల్పు, జింకతాలుపరి-జింకతాలుపు, తడవుఁగనిన పట్టిఁగన్నయ్య, తిగప్రోలుదాయ, తిగప్రోలువేఁటకాఁడు, తుదిదిక్కుటెంకి, తెలివేల్పు, తెల్లనిదొర, తోడుకుసామి, తోల్జంగమయ్య, తోలుదాలుపు-తోలుదాల్పు, దిసమొలవేల్పు-దిస్సమొలవేల్పు, నల్లనైదువగేస్తు, నింగిసిగ, నెలతాలుపు-నెలతాల్పు, పాఁపతొడవులవేలుపు, పుడమితేరెక్కువాఁడు, పునుకచేట్టులదణి, పునుకతాలుపు, పునుకదారి, పునుకకంచేయువాఁడు, పొడకోకఁగట్టుప్రోడ, పొడలగింటెముదాల్పు, బుడుతనెలతాల్పు, బూచేలఱేఁడు, బూఁతనాదుఁడు, బేసికంటి, బేసికంటివేల్పు, మడికాసులఱేఁడు, మరునిసూఁడు, మిక్కిలికంటివేల్పు, మిత్తిగొంగ, మిత్తిమిత్తి, మిత్తివేఁటకాఁడు, మిత్తిసూఁడు, మినుసికగలాఁడు, మినుసిగవేల్పు, మిన్నువాఁకతాలుపు, మిన్నేటితాలుపు, ముక్కంటి, ముక్కొటికలకంట, ముమ్మొనవాలుదాలుపు, ముమ్మొనవాల్దంట, మేలిమిమెట్టవిల్మేటి, లిబ్బిదొరచెలి, వలిమలల్లుఁడు, వలరాజునూఁడు, వాఁకతాలుపు, విసజోట్టుదేవర, విసువాఁకమోపరి, విసుసిగదేవర, విన్నిగతుపాసి, విసపుమేతరి, వెండికొండదునీఁడు, వెలయాలపోటుకాతు, వేఁడికంటి, వేయంచులపాగగలదిట్ట, వేల్పుఱేటిమగఁడు, వేల్పుదణిగన్నతఁడు, సత్తిరా, సామేనుగరితదాలుపు, సెకకంటి, సెగకంటిజోదు. తద్వ. ౧. నాగపట్టణములోని శివుఁడు:- కాయారోహణేశ్వరుఁడు; ౨. పాతాళమందలి సర్వవనమునందుండు శివుఁడు:-అజమీళుఁడు; 3. పానపట్టముమీఁది శివమూర్తి:-లింగము. ర:(గూ, రుద్రులు, చూ, ఆదిత్యులు.); అం. 2: చూ, శాస్త్రప్రవర్తకులు.

శివునియష్టమూర్తులు. అం: (అష్టమూర్తులు.) పృథివ్యప్తేజో వాయ్వాకాశములు, సూర్యచంద్రులు, సోమయాజి. (8)

శిశిర. అం: చూ, భాషాంగములు.

శిశిరము. సం. వి. అ. పుం, న. 1: చూ, మాసద్వయము, చూ, ఋతువులు (మాఘఫాల్గున మాసములు); పుం. 2. చల్లన: చూ, శైత్యము; విశ. 3. చల్లనిది. (పద్మముల కాంతిఁ జెఱచునది.): చూ, హిమము. 3.

శిశుకము. సం. వి. అ. పుం. 1.=నిసుగు-నిసువు: చూ, శిశువు; 2. ఊలుచేపమీను: చూ, మత్స్యము. 1.

శిశుఘాతని సం.వి.ఈ.(స్త్రీ): చూ, పదుచేలతిండి.

శిశుత్వము సం. వి. అ. న: చూ, శైశవము.

శిశుపాలవధ. అం. (మాఘుఁడురచించెను): చూ, కావ్యనాటకములు. [మారము. 1-2-8.

శిశుమారము. సం. వి. అ. వ: చూ, రూ-శింశు

శిశువు. సం. వి. ఉ. పుం.=సిసువు, నిసుఁగు-నిసువు (మిక్కిలి నిద్రపోవునది): ఆనేడమూకుఁడు, అపత్యము, అపోగండఁడు-అపోగండఁడు, అర్భకుఁడు, అపలక్ష్నుఁడు, ఉత్తానశయుఁడు, కనిష్ఠుఁడు, కనీయుఁడు, కుమారుఁడు, క్షీరకంఠుఁడు, ఖేలకము, గర్భము, డింభము, డింభుఁడు, తోకము, పాకుఁడు, పృథుకము, పృథుకుఁడు, పోతుఁడు, ప్రసవము, యవీయసుఁడు, బాలకుఁడు, శిశుకము, సంతతి, సంతానము, స్తనంధయ-స్తనంధయుఁడు. (తె): అడ్డపట్టుపాప, అడ్డపాప, ఎఱగందు, కందు-కందువు, కసుఁగందు, కున్న, కుఱ్ఱ-కుఱ్ఱఁడు, కూన, చేంటిపాప-చేంటిపాపఁడు, చేంటిపిల్ల, చంటివాఁడు, చిటికాఁడు, చోలి-చోలు, చేతిబిడ్డ, దుడ్డె, నిసుఁగు-నిసువు, నెత్తురుకందు-నెత్రుకందు, పట్టి, పరచేంటివాఁడు, పసిపాప, పసి

/

బిడ్డ, పాప, పాలపాపఁడు, పిల్ల, పూప, బిడ-బిడ్డ-బిడ్డె, బుడుత-బుడుతఁడు, బురక-బురకఁడు, బుడ్డఁడు, సన్నఁడు, సన్నపాపఁడు, సిసువు. తద్విశేషములు.—౧. కడుపులోని పిల్లకు.—గర్భము. (తె): చేవిలివాఁడు-చేవిలె వాఁడు; ౨: (తె) ఎత్తుబిడ్డ; 3. పశుపక్ష్యాదుల పిల్లకు.— కణకము. (తె): కందు, కూన, కొదమ, గున్న, నిసుఁగు-నిసువు, పిల్ల, బోద, బోదలా, బోదు-బోదులా (చూ, పక్షి); ౪. చిన్నవయసు వానికి.—కొమరుఁడు—కొమారుఁడు, కొమిర: కొడెకాఁడు (కోడెఁడు); ౫. బాలునకు.—(పదునాఱేండ్లకు లోఁబడినవాఁడు): అపటువు, అర్భకుఁడు, ఈతి, కిశోరుఁడు, కుతపుఁడు, కుమారుఁడు, క్షీరకంఠుఁడు, డింభుఁడు, దారకుఁడు, పోగండుఁడు, బాలకుఁడు, బాలిశుఁడు, బాలుఁడు, మాణవకుఁడు, మాధుఁడు, పటుకుఁడు, వత్సుఁడు, వాలుఁడు, శాబకము, శాబకుఁడు, శాబము, శిశుకము. (తె): అబ్బాయి, అబ్బి, కందు, కున్నఁడు, కుఱ్ఱ-కుఱ్ఱఁడు, కొండిక-కొండొక, కొండికవాఁడు, చిన్న, చిన్నవాఁడు, చిఱుత-చోఱ-చోర-చోఱ, చోఱవాఁడు, తింగణా, దుడుకఁడు, దుడ్డె, నవ్వ, పడుచఁడు, పడుచే, పయిద-పైద, పసివాఁడు, పాప, పాపఁడు, పిన్న, పిన్నవాఁడు, పిల్లకాయ, పిల్లగాఁడు, పిడుచేఁడు, పోఱఁడు, పోటిగాఁడు, బిడ్డ-బిడ్డఁడు, బుడుత- బుడుతఁడు, బొట్టియ-బొట్టియఁడు, బొట్టె-బొట్టెఁడు, బోడిక, లేఁత; ౬. ఎనిమిదేండ్లలోపు బాలునకు.—కుమారుఁడు, శేశవుఁడు; ౭: గర్భాష్టముఁడు; ౮. విశాఖపట్టణప్రాంతపు బాలునకు:—(తె) గుంట-గుంటఁడు, బొట్టియ-బొట్టె- బొట్టియఁడు- బొట్టెఁడు; ౯. బాలురగుంపునకు.—మాణవ్యము. (ఆఁడుదానికి:—చూ, యౌవనభేదములు; చూ, స్త్రీ.)

శిశ్నము. సం. వి. అ. పుం. (భగముతోఁగూడునది): ఉత్తమాంగము, ఉపస్థ, కందర్పముసలము, కామలత, కామాంకుశము, కోశము, గిరిసారము, చపము, జఘన్యము, ధ్వజము, మేఢ్రము, మేహనము, లాంగలము, లాంగూలము, లింగము, వరాంగము, శేఫము, సాధనము. (తె): కామ, కోల, చుల్లి, పిల్లల గలిగించేకాము, బడ్డు, బుల్ల, బెల్లము, మగగుఱి, లొట్ట, లొట్టకాయ. తద్వి.—మగవానికామచివరను:—మణి.

శిశ్విదానుఁడు. సం. వి. 1: చూ, సదాచారుఁడు; 2. దురాచారుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

శిష్టకరణబ్రాహ్మణులు. అం. సారస్వతులలోని రెండవతెగవారు: చూ, ఆచార్యఅను బ్రాహ్మణులు.

శిష్టకారాణో బ్రాహ్మణులు. అం. ఉత్కళులలో నొకతెగవారు. సామవేదులు, సామవేదశిష్టులనియుఁ జెప్పఁబడుదురు. వీరిది కాత్యాయన సూత్రము. గౌడబ్రాహ్మణులు సాధారణముగా లేని ప్రదేశములందు కొందఱు ద్రావిడపురోహితుల యండా వైదికకర్మలను నడిపించుకొని యజుర్వేదమును ఆపస్తంబమును అనుసరించుచున్నారు. వీరు పట్నాయకో యను పౌరుష నామము ముఖ్యముగగలవారు. (పట్నాయకో అనఁగా విద్యాగురువు) మఱియు మహంతో పాత్రో, పాండితో, మొంత్రి అను పౌరుష నామములుగలవు. వీరి వృత్తి మంత్రిత్వము ఉపాధ్యాయత్వము, గంజాము విశాఖపట్టణము జిల్లాప్రాంతములలో గ్రామకరణీకపు పనులలోనున్నారు. కొందఱు మీసములుంచెదరు: చూ, ఉత్కళబ్రాహ్మణులు (చూ, బ్రాహ్మణులు)

శిష్టి. సం. వి. ఇ. స్త్రీ. ఆజ్ఞ: చూ, సెలవు.

శిష్టుఁడు. సం. విల. 1. సదాచారసంపన్నుఁడు: చూ, సంపన్నుఁడు; 2: చూ, విధేయుఁడు; 3. ఆజ్ఞాపింపఁబడినవాఁడు.

శిష్టుకరణము. అం: చూ, శిష్టకరణ బ్రాహ్మణులు.

శిష్టుకృష్ణమూర్తికవి.పా. ఇతఁడు క్రీ. శ. 1780 సంవత్సరమున కాకినాడ కనతిదూరమునను న్న గొల్లపాలెమునజన్మించెను. వీనిది ఆపస్తంబ సూత్రము. వశిష్ఠసగోత్రము. ఈతఁడు ధునాతన పండితకవులయందగ్రగణ్యుఁడు సంగీతసాహిత్యకళావిశారదుఁడు అభినవ కాళిదాస బిరుదాంకితుఁడు. బహు గ్రంథ రచయిత. గొప్పపురాణవేత్త. బహురాజాస్థానములయందు సమ్మానితుఁడై యనేక కవితాచమత్కారములంజూపిన విద్వత్కవి. (ఈతనిచరిత్ర మాయాంధ్రవాచస్పత్య కర్తచే ఆమూలాగ్రము సమగ్రముగా వ్రాయఁబడినది. అచిరకాలములోనే ప్రకటింపఁబడును.)

శివ్యవరణము. అం: చూ, ప్రమేయములు.

శిష్యుఁడు. సం. వి.అ.పుం.=సినువుఁడు. 1: అంతేవాసి, ఉపసేదివంతుఁడు, కాపటికుఁడు, కార్పాటికుఁడు, ఛాత్రుఁడు, శుశ్రూషకుఁడు. (తె): చేట్టు, బంటు, సినువుఁడు. తద్వి.—క్రొత్తశిష్యునకు- క్రియాకారుఁడు, ప్రాథమకల్పికుఁడు, శక్, శైక్షుఁడు; అం. 2: చూ, పుత్రులు.

శిస్తు. వా. వి: చూ, రూ-సిస్తు. 1.

## శీ

శీకరము. సం. వి. అ. పుం. 1: అంబుకణము, తుంతుర్పము. (తె): తుంపర-తుంపురు-తుపర-తుప్పర- తూర- దూగర- దూవర. తద్వి:—చూ, వమధువు. 1; అం. 2. ఏనుఁగు తొండము చివరయందు పుట్టెడుమదము: చూ, గజమదములు.

శీఘ్రము. సం. వి. అ. న. 1. నీరువట్టివేరు*: చూ, సేవ్యము, 2. బండికంటియాకు: అరము. (తె): అంచే, అను; క్రి. విల. 3. త్వరితముగ: చూ, స్వదము; విల. 4. వడిగలది: చూ, స్వదము. [సీత. 2.

శీత. సం. వి. ఆ. స్త్రీ. నాఁగటిచాలు: చూ,

శీతకము. సం. వి. అ. పుం. చలికాలము, సీతి-సీతు-సీతువు: చూ, సంవత్సరము (మాసద్వయము. ౬.)

శీతకరుఁడు. సం. వి. అ. పుం. చెందమామ: చూ, హిమాంశువు (ఇట్లు శీతభానుఁడు, శీతమయూఖుఁడు, శీతాంశుఁడు).

శీతకుఁడు. సం. వి. అ. పుం: చూ, సోమరి.

శీతనగము. సం. వి. అ. పుం. వలిమల: చూ, పర్వతము.

శీతపిత్తహర. సం.వి.ఆ.స్త్రీ.ఉప్పి*: చూ, లవణి.

శీతభీరువు. సం. వి. ఉ. స్త్రీ. మల్లె*: చూ, వాసంతి. 2.

శీతము. సం. వి. అ. న. 1.=సీతి-సీతు-సీతువు. చల్లన: చూ, శైత్యము; 2.=సీతువు. చలికాలము: చూ, శీతకము, పుం. 3: ప్రబ్బ*: చూ, సహస్రవేధి. 2; 4. చలిగాలి: చూ, వాయువు; 5. విరిగి*: చూ, శ్లేష్మాతకము; విల. 6. చల్లనిది: చూ, హిమము. 3; 7. అలసమైనది: చూ, విలంబము. 1; అం. 8: చూ, కాలములు.

శీతల. సం. వి. ఆ. స్త్రీ. 1. చొక్కాణ*: చూ, సోమిదము; 2: (రూ-శీతళ) చూ, మొగలి పనస*.

శీతలము. సం. వి. అ. న. 1. పర్వతధాతువిశే షము; 2. చందనము: చూ, సౌరభ్యము (వాసన. 1.); పుం. 3: చూ, శీతల.1.*. (ఈయర్థమునందిది ఆ. స్త్రీ.); విశే. 4. చే ల్లనిది: చూ, హిమము. 3. [శీతము.4.

శీతలవాయువు. సం. వి. ఉ. పుం. చలిగాలి: చూ,

శీతలించు. సం. అ. క్రి: చూ, శైత్యించు.

శీతశమనము. సం. వి. అ. న. అగురువు: చూ, రాజార్హము.

శీతశివము. సం. వి. అ. న. 1. ఇందుప్పు: చూ, సౌవర్చలము (లవణము. 1-౨౦.); 2: చూ, సొంపు; పుం. 3. జమ్మి*: చూ, శమి. 1; 4. అడవిసదాప* (ఈ యర్థమునందిది ఆ. స్త్రీ.): చూ, సదాప.

శీతసహ. సం. వి. ఆ. స్త్రీ: చూ, సదాప*.

శీతసారము. సం. వి. అ. పుం: కాండపుష్ప, కాండపుష్పి, క్రియము, పత్తూరప్రియము, బ్రిహ్మి-బ్రాహ్మి, మండూకపర్ణి, మత్స్యాక్షి, లోహమారకము, వనౌషధి, వయస్థ, సోమవల్లరి. (తె): పొన్నగంటి*.

శీతళ. సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ—శీతల. 1.

శీధువు. సం. వి. ఉ. పుం. 1. పక్వమైనచెఱకు రసమునఁజేసిన కల్లు: చూ, సుర. 2; 2. ఏనుఁగుకన్నులయందలిమదము. రూ- సీధువు: చూ, గజమదములు. [లాంగలము.

శీరాంగము. సం. వి. అ. న. నాఁగటిదుంప: చూ,

శీర్ణము. సం. విశే. 1. సడలినది; 2. సన్నగిల్లినది. తద్వి.—సన్నమగునది:-వలిగొట్టు.

శీర్ణరోమము. సం. వి. అ. న. స్థౌణేయము: చూ, రాజార్హము. [సీసకము. 2.

శీర్షకము. సం. వి. అ. న.=సీసకము: చూ,

శీర్షచ్ఛేద్యుఁడు. సం.విశే. తలకొట్టఁదగినవాఁడు.

శీర్షణ్యము. సం. వి. అ. న. 1: చూ, శీర్షకము; పుం. 2: చూ, శిరస్యము.

శీర్షము. సం. వి. అ. న. తల: చూ, శిరము. 1.

శీర్షోదయపృష్ఠోదయరాసులు. అం. మిథున-సింహ-కన్య-తుల-వృశ్చిక-కుంభములు శీర్షోదయరాసులు. మేష-వృషభ-కర్కాటక-ధనుర్మకరములు పృష్ఠోదయరాసులు. మీనముభయోదయము.

శీలనము. సం. వి. అ. న. దప్పపరిబంధము పరీక్ష, పరిశీలనము: చూ, శోధనము. 1.

శీలము. సం. వి. అ. న. 1: చూ, స్వభావము; 2: అనూకము. (తె): అలుసి, మంచినడత.

శీలముచేనియోఁకుది. అం: చూ, నిరర్థకములు.

శీలించు. సం. అ. క్రి. 1. వాడుకపఱచు; 2: చూ, విమర్శించు; 3: చూ, శోధించు.

శీలితము. సం. విశే: చూ, చీర్ణము.

## శు

శుంఠ. సం.విశే.=తుంట. రూ-శుంఠుఁడు. 1: చూ, వ్యాధుఁడు. 2; 2. విద్యలేనివాఁడు.

శుంఠి. సం. వి. ఈ. స్త్రీ. 1.=సొంటి: చూ, సొంటి; అం. 2: చూ, కటుకములు.

శుంఠీద్వయము. అం: సొంటి, అగలుసొంటి (?).

శుంఠుఁడు. సం. విశే.=తుంట: చూ, రూ-శుంఠ.

శుండ. సం. వి. ఆ. స్త్రీ. 1. రూ-శుండము-శుండాలము-తొండము: చూ, హస్తి; 2. కల్లు: చూ, సుర. 2; 3. కల్లుత్రాగెడియిల్లు: చూ, సదనము. 1; 4. నీరేనుఁగు: చూ, హస్తి; 5. అర్క-మందారము, అళము, వికిరణము. (తె): ఉచ్చింత-ఉచిఁత-ఉచ్చిఁత-ఉమ్మెత్త. తద్వి.—గ: అలర్కము, వనుత్త. (తె): ముండ్లయుచ్చిఁత-ముండ్లముస్తె, ముల్లుచిఁత- ముల్లుచిఁత, ముల్లముస్తె*: 6: చూ, [illegible]

శుండాలము. సం. వి. అ. పుం. ఏనుఁగు: చూ, హస్తి.

శుండానూచీన్యాయము. అం: ఒకానొక న్యాయము.

శుంభపురి. అం. ఏకచక్రపురము: చూ, దేశములు.

శుంభము. సం. వి. అ. న. త్రాడు: చూ, సూత్రము. 1.

శుంభుఁడు. సం. వి. అ. పుం. ఒకఅసురుఁడు, శంబరుఁడు, శంబుఁడు, శంబూకుఁడు: చూ, సురారి (రాక్షసుఁడు. 4)

శుకతుండము. అం. 1. అభినయహస్తవిశేషము. (చూపుడు వ్రేలిని కనుబొమ్మవలె వంచి బొట్టనవ్రేలఁగూర్చి యుంగరపువ్రేలు వట్లవంచి నడిమివ్రేలును చిటికెనవ్రేలు నున్నతోన్నతములుగాఁ బట్టినది.): చూ, వ్యంజకము. 1—౧౭; 2: చూ, అసంయుతహస్తములు.

శుకనాసము. సం. వి. అ. పుం. 1: అగస్తి, అగస్త్యకము, అగస్త్యము, ఆతసి, ఉమ, కుటజము, క్షేమి, చోరతుండువు, ముని. (తె): అగసి-అగిసియ-అవిసి-అవిసియ-అవిసె*. తద్వి.—౧: వనయగస్తి. (తె) అడవియవిసె; ౨: లాలని. (తె) ఎఱ్ఱఅగిసె-ఎఱ్ఱగిసె; 3: ముతంగి, వంగసేనకము. (తె) తెల్లగిసె; 4: కటభి, కైడర్య, క్షుమ, మసృణ. (తె) నల్లగిసియ, నూనెయగిసె; ౫: సీమఅగిసె; ౬: క్షుద్రశ్వేత, వశిరము-వసిరము, శిరీషపత్రి. (తె) గినియ; ౭: కిణిహి, శిరీషపత్రి, సునాథము. (తె) తెల్లగినియ; ౮: కిణిహి, క్షుద్రికము. (తె) నల్లగినియ (గినియనే అగిసెఅని నల్లగిసెఅని కొందఱు.); 2. దుండిగగము*: చూ, శోణకము.

శుకము. సం. వి. అ. న. మాచి*: చూ, వాయసి. 1; పుం. 2.—చిలుక: ఋతువు, కీరము, కుమారము, కోకిలము, చిరి, చిరాయువు, మేధావి, లాటము, వచ-వచము, వాగ్విహారి. (తె): వేక్కెకతిండి, వేదువులపులుఁగు, చిలక-చిలుక-చిల్క, తొగరు ముక్కుపులుఁగు, తొగరుమోముపుల్గు, పచ్చయెక్కలపిట్ట, పచ్చవిలుతునితేజి, పండురతీబుదంట, పలుకుఁదత్తడి, పలుకులపులుఁగు, పులుకానిపులుఁగు, బట్టికాఁడు, మరుతేజి, మోదుగుమొగ్గపుల్గు, రామతమ్మ, వెడవిల్కానిబాగా. తద్వి.—౧: (తె) పెంపుడుచిలుక; ౨: శతపత్రము. (తె). రాచిలుక; 3. చిలుకలగుంపునకు.—శౌకము; 3. దిరిసెనము*: చూ, శిరీషము; 4. స్థౌణేయకము: చూ, రాజార్హము.

శుకవర్ణి. అం: చూ, అనువర్ణములు.

శుకవాహుఁడు. సం. వి. అ. పుం. పచ్చవారువపుజోదు: చూ, మన్మథుఁడు.

శుకశారికాప్రలాపము. అం: చూ, ఉపవిద్యలు. 1.

శుకసంహిత. అం: చూ, తంత్రములు.

శుకి. అం: చూ, సుషిరవాద్యములు.

శుకుఁడు. సం. వి. అ. పుం. 1. వ్యాసునికొడుకు: చూ, సూనుఁడు. 1; 2. రావణునిమంత్రి: చూ, సచివుఁడు.

శుక్. సం. వి. చ్. స్త్రీ. వగపు: చూ, శోకము.

శుక్తము. సం. వి. అ. న. 1: అభిషుతము, అవంతిసోమము, ఆరనాళకము-ఆరనాళము, కలి, కాంచికము-కాంజికము, కాంజి, కుంజలము-కుజలము, కుల్మాభిషుతము, కుల్మాషము-కుల్మాసము, గృహామ్లము, గృహారకము, గృహిణి, తండులాంబువు, తండులోదకము, తుషోదకము, ధాన్యామ్లము, వీరము, శుక్తము, శుక్లసారము, సిద్ధజలము, సౌవీరము. (తె): కూటినీళ్లు, పులగలి, పులికడుగు, పుల్లనీళ్లు. తద్వి.—౧: తండురీణము. (తె) కడుగు-కడ్గు, కలి, కాఁడి, కుడితి, పసగడుగు,

౨: (తె) ఒరగడుగు; ౩: (తె) కూరాము, కూటినీళ్లు, తరవాణి (చూ, సాదము. (1).); ౪: శుక్తము; ౫: (విణ) (తె) పులి; ౬:(తె) పులిమెట్టు, మెట్టు, మెడుద, సిరకా. ("చూ, సౌవీరము. 1.") (చూ, సలిలము); 2: అమిషము-ఆమిషము-ఆమీషము, ఉద్ధసము, కర్దమము, కీరము, కుల్యము, క్రవ్యము, గోవసము, జ, జరూధము, జాంగలము, తరసము, పలము, పలలము, పిశితము, మాంసము, శల్కము. (తె): అరుచి, ఈరు-ఈరువు, ఎఱచి, కండ, కలిమము, కవుచే-కౌచే-కౌసు, క్రొవ్వు, చిప్ప, చియ్య, నంజోడు, పెరసు, పొల-పొలసు-పొలు (చూ, సాదము(1).). తద్వి.—౧. శ్రౌతముసందు ప్రసిద్ధమైన మాంసమునకు:-బుక్కము; ౨: చూ, వప. 1; 3. మాంసపుముద్దకు:- అర్బుదము, పేశి. (తె) కండ, దొబ్బ-ద్రొబ్బ, ముక్క; ౪. మాంస రజ్జుకు.— (చూ, కండరము); ౫: (చూ, సిర.1.); ౬. గోమాంసమునకు.- (తె) పెద్దపాల; ౭. కడుపులో నొకప్రక్క నుండెడి ఎఱ్ఱని మాంసమునకు.- కిమలము, క్లోమము, తిలకము; ౮: దుర్మాంసమునకు.- (తె) కుదుప, తస్స; ౯. ఉప్పుచేమిరి యెండఁబెట్టిన మాంసమునకు- (తె) ఉప్పుకండ-ఉప్పుఁగండ; ౧౦. ఎఱవేసిన మాంసమునకు.-తత్సము; ౧౧. దంతముల చేట్టునుండు మాంసమునకు.-(తె) చిగురు; ౧౨. విషము తిన్న పశువుయొక్క మాంసమునకు:-గృంజనము; ౧౩. పొగచిన మాంసపు ముక్కకు.- అభిషవము; ౧౪. ఎండిన మాంసమునకు.- ఉత్తప్తము, వల్లూరము, శుష్కమాంసము; ౧౫. ఇనుప సలాకను గ్రుచ్చి కాల్చినమాంసమునకు:- ఉత్తప్తము, శూల్యము. (తె). కఱకుట్లు-కఱుకుట్లు-కఱ్ఱకుట్లు-కఱ్ఱుకుట్లు; ౧౬. కందినంజోడుకు:-వల్లూరము. ("చూ, సిర.1"); పుం. 3: ఆంబ్లము- ఆమ్లము-ఆమ్లము, చుక్రము, పాచనము. (తె): పులి-పులుసు-పుల్ల-పుల్లన; విణ. 4. పుల్లనిది: (తె) పులి-పుల్ల-పుల్లన; 5. పరుషమైనది: చూ, శబ్దము.2; 6. పవిత్రమైనది: చూ, సమీచీనము. 2.

శుక్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. ముత్తెపుఁజిప్ప, సీపి: చూ, సంకు. 1; 2. శంఖము: చూ, సంకు. 1; 3. నత్తగుల్ల: చూ, సంకు. 1; 4. పెంచిక: చూ, శల్యము. 1; 5. ఏనుఁగు జేలగ: చూ, వేణివేధని; 6. గుఱ్ఱపుసుడి: చూ, సుడి; 7. నేత్రరోగము: చూ, హానువు 4 (రోగము); 8 నఖమనుగంధద్రవ్యము: చూ, రాజాహ్వము; అం. 9: చూ, ఆవర్తరూపములు.

శుక్తిమంతము. సం. వి. త్. పుం. కులాచలము: చూ, కులపర్వతములు (పర్వతము.)

శుక్త్యంబుబిందున్యాయము. అం. ముత్యపుచిప్పలోఁ బడ్డ నీటిబిందువు ముత్యమగునమరీతి.

శుక్రమతమున వ్యూహాంగములు. అం: పక్షము, మధ్యము, పృష్ఠము, ప్రతిగ్రహము, కోటి [చూ, గురుమతమున వ్యూహాంగములు. (అనుబంధములో చూడుము).]

శుక్రము. సం. వి. అ. న. 1. (స్త్రీసందర్శనాదులచేత జాఱునది): చూ, రేతస్సు. 1; 2. కంటిపువ్వు: చూ, హర్షణము. 3; పుం. 3. జ్యేష్ఠమాసము: చూ, మాసములు; అం. 4: చూ, లక్షణాంగములు (పురుషుని రేతస్సు.-స్ఫటికమువలె తెల్లనై సుగంధమైనను, పద్మగంధమైనను, మదిరాగంధమైనను నృపతియగు. తేనెవాసనయైనను, మత్స్యగంధమైనను స్త్రీసంకతి గల్గును. ధనవంతుఁడగును. దుగ్ధగంధమైన గోసమూహముగలవాఁ

డగు. లాక్షాగంధమైనభోగి. మాంసగంధమైన దొంగ. వసగంధమైన వ్యవసాయకుఁడు. కటుగంధమైన దుర్బలుఁడు. దుర్గంధమైనను క్షారగంధమైనను నిత్య దరిద్రుఁడు. శీఘ్రముగశుక్లముపతనమైన దీర్ఘాయువు. చిరకాలపతనమైన వల్పాయువగు.) (శుక్లము=శుక్రము అని కొందఱు.)

శుక్రిలుఁడు. సం. విణ. వీర్యవృద్ధిగలవాఁడు.

శుక్రవారము. అం. భృగువారము: చూ, వారములు.

శుక్రశిష్యుఁడు. సం. వి. అ. పుం. అసురుఁడు: చూ, రాక్షసుఁడు. 1.

శుక్రసంహిత. అం: చూ, సంహితలు. (చూ, వాఙ్మయము; చూ, వేదము.)

శుక్రుఁడు. సం. వి. అ. పుం. 1.=సుక్కురుఁడు-చేక్కు. భార్గవుఁడు: చూ, రాహువు. 2; 2. నిప్పు: చూ, వహ్ని. 1; అం. 3: చూ, శాస్త్రప్రవర్తకులు.

శుక్ల. అం: చూ, సంవత్సరములు.

శుక్లకంద. సం. వి. ఆ. స్త్రీ: కంబుమాలిని, కంబుపుష్పి, మిత్రి, శంఖపుష్పి-శంఖపుష్పిక*.

శుక్లపక్షము. అం. శుద్ధపక్షము: చూ, శుక్లము. 3.

శుక్లపాటల. సం. వి. ఆ. స్త్రీ. తెల్లకలిగొట్టు*: చూ, స్థాలి. 2.

శుక్లబ్రాహ్మణులు. అం. కన్యాకుబ్జులలో నొకతెగవారు. మాధ్యందినశాఖ. శుక్లయజుర్వేదము. గౌతమసూత్రము. ఈ శాఖలుగలవారై భోజనాదులు కలిగికొందఱును, సంబంధములుగలవారొకకొందఱునై ఒకరికంటె మఱియొకరు అధికులమనుకొనుచున్నారు: చూ, కన్యాకుబ్జులు (బ్రాహ్మణులు.)

శుక్లము. సం. వి. అ. న. 1. వెండి: చూ, లోహము. 1; పుం. 2. తెలుపు: చూ, వర్ణము. 6; 3. శుక్ల (శుద్ధ) పక్షము, మాసమునందు పూర్వపక్షము. (చూ, పక్షము. 1.) తద్వి.-బహుళము. (చూ, పక్షము. 1.) విణ. 4. తెల్లనిది: చూ, వర్ణము. 6; అం. 5: చూ, ధాతువులు.

శుక్లవాల గౌడబ్రాహ్మణులు. అం. గౌడులలో నొకతెగవారు. శుక్ల యజుర్వేదులు. కాణ్వ మాధ్యందినశాఖలవారు. వీరిలో 'జోషీలు' 'ఒఝులు' అను రెండుశాఖలుకూడ గలవు: చూ, గౌడులు. [చూ, శుక్తము. 1.

శుక్లసారము. సం. వి. అ. పుం. పులికడుగు:

శుక్లయజుశ్శాఖా ప్రవర్తకులు. అం: వాజసనేయ, జాబాల, బౌధాయన, కాణ్వ, మాధ్యందిన, శాఫేయ, తాపనీయ, కపోల, పౌండరవత్స, అవటిక, పరమావటిక, పారాశర, వైణేయ, అర్ధ, బౌధేయ అనునవి. (అనుబంధములో: చూ, కృష్ణయజుశ్శాఖా ప్రవర్తకుల శాఖలు.)

శుక్లిక. సం. వి. ఆ. స్త్రీ: అమ్లామ్లిక-అమ్లిక-ఆమ్లిక, ఆమ్లకము, ఆమ్లదళము, కృష్ణామ్లము, గురుపత్రి, ఘనచ్ఛాయ, చండము, చారిత్ర, చించ, చుక్రి-చుక్రము, తింతిడ, తింతిడి-తింతిడిక-తింతిడీకము-తింతిలి-తింతిలిక-తింత్రిణి-దంతశఠము, బహుపత్ర, సంధ్య-(తె): చింత*. తద్వి.-ఁ:అమ్లము, మక్రి, చుక్రము, చుక్రామ్లము, చుక్లము, చూడామ్లము, తింత్రిణీకము, వృక్షామ్లము. (తె)-చింతపండు; 2. బరడుతోనుండుచింతపండువను.-ఉట్టె, చింతఉట్టె, చింతగుల్ల.

శుచి. సం. వి. ఇ. పుం. 1.=చిచ్చు,నిప్పు: చూ, వహ్ని. 1; 2. ఉపధాశుద్ధుఁడైన మంత్రి: చూ, సచివుఁడు; 3. శృంగారరసము: చూ, రసములు; 4. గ్రీష్మఋతువు: చూ, మాసద్వయము; 5. జ్యేష్ఠమాసము: చూ, మాసము-

లు; 6. అషాఢమాసము: చూ, మాసములు; 7. తెలుపు: చూ, వర్ణము. 6; 8: చూ, రేత స్సు. 1; విణ. 9. తెల్లనిది: చూ, వర్ణము. 6; 10. అనుపహతమైనది. (వాళముసొంది నది): చూ, సేగి; 11. పరిశుద్ధమైనది: చూ, శుద్ధము. 3; 12: చూ, శాశ్వతము; వి. 13. మడి: చూ, వర్తనము. 1.

శుచిత్వము. పా. (దీనికి ఉపమానము.—అగ్ని.)

శుచిర్భానువు. అం: చూ, శస్త్రములు.

శుద్ధజాతులు. అం: చూ, అంశములు.

శుద్ధతానములు. అం. ఇవి 28:—సహీనతానము లు 7; రిహీనతానములు 7; నహీనతానము లు 7; నిహీనతానములు 7: చూ, తాన ములు. 1376 పొరట.

శుద్ధనాంది. అం. నాందిద్వివిధము:—శుద్ధనాంది, క్రియానాంది. (కేవల పద్యపూర్వక దేవ తాస్తుతి శుద్ధనాంది. ఈస్తుతిపద్యమునం"దా శీ, ర్నమస్క్రియా, వస్తునిర్దేశ" ములలో నొకటియుండును): చూ, నాంది.

శుద్ధపద్ధతి. అం: చూ, ఉద్ధతము.

శుద్ధభిన్న. అం: చూ, భిన్నపంచమజభాషలు.

శుద్ధమధ్య. అం: చూ, మధ్యమగ్రామగతమూ ర్ఛనలు.

శుద్ధమాళవి. అం: చూ, మాళవకైశికజభాషలు.

శుద్ధము. సం. వి. అ. పుం.=సుద్దము. 1. తెలు పు: చూ, వర్ణము. 6; విణ. 2. తెల్లనిది: చూ, వర్ణము. 6; 3. పరిశుద్ధమైనది: చూ, సమీచీనము. 2; 4. దోషములేనిది: చూ, సమీచీనము. 2; 5. కేవలము: చూ, సర్వ ము; అం. 6. సూచ్యములైదింటిలోనిదగు వి ష్కంభము. శుద్ధము కీర్ణమునని ద్వివిధము. అందుశుద్ధమొకటి: చూ, సూచ్యము (చూ, విష్కంభము. 8.); 7: చూ, అళ్వసంచా రమార్గములు; 8: చూ, భిన్నషడ్జకజభాషలు.

శుద్ధమూర్ఛన. అం: చూ, అవాంతరభేదములు.

శుద్ధమాళి. అం: చూ, పంచమషాడవజభాషలు.

శుద్ధవరాటి. అం: చూ, వృత్తము. 1. ("మ-స- జ-గురువులు. 8యతి. 10 ఛందస్సు.")

శుద్ధాంతము. సం. వి. అ. పుం. 1. అంతఃపుర ము: చూ, సదనము. 1; 2. అంతఃపురస్త్రీ: చూ, స్త్రీ; 3. రాజుయొక్క యేకాంత స్థలము: చూ, స్థానము. 1; 4. వెనుకటి తొ ట్టికట్టు: చూ, సదనము. 1.

శుద్ధాచమనము. సం. వి. అ. న: ఆచమనము, ఆచాంతి, ఆపోశనము, ఉపస్పర్శనము-ఉప స్పర్శము. (తె) అపోసానము-అపొసనము— ఆపోసనము_ఆపోసము, వారుపు-వార్పు.

శుద్ధాత్మ. అం: చూ, ఆత్మలు.

శుద్ధి. సం. వి. ఇ. స్త్రీ.=సుద్ది. శుద్ధిచేయుట: చూ, శోధనము. 1; 2. మార్జనము: చూ, రుద్దుడు.

శుద్ధుఁడు. సం. విణ: అగ్ని, అమలుఁడు, అర్యుఁ డు_ఆర్యుఁడు, ఆప్తుఁడు, ఆచార్యుఁడు, ప రిశుద్ధుఁడు, పవిత్రుఁడు, పావకుఁడు, పావ నుఁడు, పూతాత్ముఁడు, పూజనీయుఁడు, పూజ్యుఁడు, పూతుఁడు, ప్రతీత్యుఁడు, ప్ర యతుఁడు, మహనీయుఁడు. (తె): అయ- అయ్య, అయగారు- అయ్యగారు- అయవా రు-అయ్యవారు, నాన్న, నాయన, బాబ య్య, బాబు, సుద్దికాఁడు. ("చూ, సన్మా నితుఁడు.")

శుద్ధులు. అం: మనశ్శుద్ధి, వాక్శుద్ధి, భాండశుద్ధి (3).

శునకము. సం. వి. అ. పుం: కుక్క. (ఇట్టులుఁదిరుగు నది): అరతత్రిపము, అస్థిభక్షము, ఇంద్రి మహాకాముకము, ఉదగ్రిధము, కపిలము, కు కురము-కుర్కురము, కుక్కుటము,

కుక్కురము, కృతజ్ఞము, కౌలేయకము, గ్రామమృగము, గృహమృగము, దీర్ఘసురతము, ప్రఖరము, భషకము, భైరవుఁడు, మండలము, మండలి, మృగదంశకము, రతనాలిట్టు, రతప్రణము, వక్రపుచ్ఛము, వాంతాదము, విలోమము, వృకము, శయాలువు-శయాళువు, శాలామృగము, శుని, శ్వానము, సారమేయము, సాలావృకము-శాలావృకము, సూచకము. (తె): ఏపి-వేఁపి, కుక్క, జోగిలము, మొఱగుసాకు మెకము, తద్వి:—౧. ఆఁడుకుక్కకు.-తుంబురి, శుని, సరమ; ౨: (తె) నీరుకుక్క; 3: అలర్కము, యోగితము. (తె) పిచ్చికుక్క, వెఱ్ఱికుక్క; ౪: సరమ; ౫: విశ్వకద్రువు. (తె): జోగిలము,జోడఁగి-జోణఁగి.-సోనంగి, వేఁటకుక్క; ౬. మొఱిగెడికుక్కకు:-సూచకము. (తె) రేసు-ఱేఁచే; ౭: (తె) ఉడుపకుక్క; ౮: (తె) కంచెడమారము; ౯:(తె) కాట్చిచ్చు; ౧౦: (తె) గడివోతు; ౧౧:(తె) దొంగలమిండగీఁడు; ౧౨: (తె) బురుకఁడు; ౧3: (తె) మొఱసడము; ౧౪: (తె) రణబేయ; ౧౫: చూ, సివఁగి. 2; ౧౬: శునీరము.

శునాసీరుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు.

శుని. సం. వి. ఇ. పుం. 1. కుక్క: చూ, శునకము; ఈ. స్త్రీ. 2. ఆఁడుకుక్క: చూ, శునకము.

శునీరము. సం. వి. అ. పుం. ఆఁడుకుక్కలసమూహము: చూ, శునకము. ౧౬.

శుభంకరుఁడు. సం. విణ: అరిష్టతాతి, ఉపకర్త, ఉపకారి, ఞా, క్షేమకర్త, క్షేమకారుఁడు, క్షేమంకరుఁడు, గోపుఁడు, మద్రంకరుఁడు, శంకరుఁడు, శివంకరుఁడు, శివతాతి. (తె) అక్కఱకాఁడు, మేలుకాఁడు, మేలుచేయువాఁడు. తద్వి.—కృతజ్ఞుఁడు.

శుభంయువు. సం. విణ. (ఉ). శుభముతోఁగూడుకొన్నవాఁడు: శుభాన్వితుఁడు. [శుభము. 4.

శుభకరము. సం. విణ. మంగళ్యము: చూ,

శుభకృత్తు. అం: చూ, సంవత్సరములు.

శుభదంతి. సం. వి. ఈ. స్త్రీ. రూ-శుభ్రదంతి-సుదంతి. వాయువుదిక్కునందలి ఆఁడేనుఁగు: చూ, హస్తి; విణ. 2. చక్కనిపండ్లుగలది.

శుభము. సం. వి. అ. న. 1. సేమము: అరిష్టము, అవ్యయము, ఋతి, కల్యాణము, కుశలము-కుషలము-కుసలము, కౌతుకము, క్షు, క్షేమము, గోజాకరికము, న, పరిణామము, భద్రము, భవము-భవికము-భవుకము-భవితవ్యము, భవిష్యము, భవ్యము, భావుకము, మంగళము, రిష్టము, శస్తము, శివము, షభము, శ్వశ్రేయసము, శ్రేయము, సుకృతము, సూనృతము, స్వస్తి. (అవ్య): అథ-అస్తు, తథా, తు, శమ్. శుభము. (తె):-చేల్లన, నెమ్మి, పంతు, బాగు, బవిసె-బైసి, మేల్-మేలు, లగ్గు, లెస్స, వాసి, సేమము, సోబనము. తద్వి.—౧. పైపైవచ్చినమేలునకు.-కౌతుకము("చూ, స్వస్తి.") (శుభముకానిది=కృతాంతము); ౨: పతాక, సౌభాగ్యము; పుం. అం. 2: చూ, యోగములు; 3. ఏడరత్నులపొడుగును తొమ్మిదియరత్నుల నిడుపును పదియరత్నుల వెడల్పునుగల యేనుఁగు (ఇది క్షేమకరము): చూ, హస్తి; అం. 4: చూ, తారలు; విణ. 4. మంగళకరమైనది: ఉపకార్య, కల్యాణము, ద్రవ్యము, భద్రము, మంగళ్యము, శస్తము, శివము, శుభకరము, శుభము, శ్వశ్రేయసము. (తె): తిరు, మేలు; అవ్య. 5. మేలు: చూ, శుభము. 1; వి. అ. న. 6: చూ, వివాహము. (వా.)

శుభలేఖ. వా. సం. వి. ఆ. స్త్రీ: లగ్నపత్రిక.

శుభాంశము. అం: చూ, షష్ట్యంశములు.
శుభాంశుఁడు. సం. వి. అ. పుం. (రూ-శుభాంశువు-శుభ్రాంశువు- శుభ్రాంశుఁడు-శుభ్రాంశుఁడు): చంద్రుఁడు: చూ, హిమాంశువు.
శుభాగతము. మి. అ. క్రి: (తె) అచ్చివచ్చె-అయివచ్చె-ఐవచ్చె,ఒమ్మికచ్చె,మేలైవచ్చె.
శుభాగతము. సం. వి. అ. న: (తె) అచ్చొదల.
శుభాగమపంచకము. అం: చూ, తంత్రములు
శుభావర్తములు. అం. అశ్వశాస్త్రములోనివి:- ఆవర్తములు శుభములని-యశుభములని ద్వివిధము. శుభావర్తములలో ఒకధ్రువలు ప్రసిద్ధములు: (చూ, ధ్రువస్థానములు: చూ, ఆవర్తరూపములు. ఇవిగాక మిగిలిన శుభావర్తములకు ఆగంతుకములని నామములు: చూ, ఆగంతుకములు. 65శిపారట )
శుభోదయము. సం. వి. అ. పుం:అభ్యుదయము. వివర్ధనము, వృద్ధి. (తె): తెలుపు, మేలుకనుపు- మేల్కనుపు, మేలుకొలుపు- మేల్కొలుపు. తద్వి.—(స. క్రి.) ప్రబోధించు.
శుభ్రదంతి. అం: చూ, దిగ్గజభార్యలు.
శుభ్రము. సం. వి. అ. న. 1: అభ్రకము, అభ్రము, అమలము, ఖమ్, గిరిజము, గిరిజామలము, గైరికము, నిర్మలము, నీరకము, పర్వతోద్భూతము, విమలము. (తె): కాకిబంగారము, బేగడ, ముచ్చెబంగారు; పుం. 2. తెలుపు: చూ,వర్ణము.6;అం. 3: చూ, రోగములు; విశ. 4. తెల్లనిది: చూ, వర్ణము.6; 5. ప్రకాశించేనది: చూ, శోభితము; వా. 6. ఒబ్బిడి; 7 పరిశుభ్రము; 8. నిర్మలము.
శుభ్రాంశువు.సం.వి.ఉ. పుం: చూ,శుభాంశుఁడు.
శుల్కము. సం. వి. అ. పుం, న. 1.=సుంకము: గుణము. (తె) అసువు, దాణము, సుంకము (చూ, సిస్తు. 1.); 2.=సంకు: కన్యాశుల్కము. (తె): ఉంకువు, ఉంకువ-ఉంకువ్రు, ఓలి, పయిఁడి-పైఁడి, ప్రెండి, సంకు-సంకుడు, సుంకము; (శుల్కము కన్యాశుల్కము వరశుల్కముఅని ద్వివిధము.); 3.=సంకు. వేశ్యకిచ్చెడి రోయి: భోగము. (తె): పయిఁడి-పైఁడి, బోగము, రో-రోయి-రోయాలి; అం. 4: చూ, తంత్రములు.
శుల్కహారి. సం. వి. ఇ. పుం.=సుంకరి. పన్నుపనూలు చేయువాఁడు: చూ, సుంకరి.
శుల్బపత్రిక. సం. వి. ఆ. స్త్రీ. జీవపత్రిక*: చూ, శకుల.
శుల్బము. సం. వి. అ. న. 1. రాణి: చూ, లోహము. 1; 2. తాడు: చూ, సూత్రము. 1; 3=చెంబు. చేతిపాత్రము: చూ, హరివాణము (పాత్రము 6—౧౭.)
శుశ్రూష. సం. వి. ఆ. స్త్రీ. 1. విననిచ్ఛ: చూ, వాంఛ; 2: చూ, సేవ. 1; 3. చెప్పుట: చూ, శంసనము. 1.
శుశ్రూషకుఁడు. సం. వి. అ. పుం. శుశ్రూష చేయువాఁడు: చూ, శిష్యుఁడు. [భావము (4)
శుశ్రూషలు. అం: ఆత్మ, అంగము, స్థానము,
శుషిర. సం. వి. ఆ. స్త్రీ. రూ-సుషిర. గుప్తగుత్తిక*: చూ, రాజార్హము.
శుష్కగోమయము. సం. వి. అ. పుం: చూ, పిడక. తద్వి.—౧.ముద్దపిడకకు.— (తె) మటము-మూటము; ౨.అప్పుడు పుట్టినదూడపేఁడకు.—(తె): రేణము. (చూ,శమలము.)
శుష్కతటాకమత్స్యన్యాయము. అం. ఒకన్యాయము. [సొరుగాకు.
శుష్కపత్రము, సం. వి.అ. న. ఎండాకు: చూ,
శుష్కమాంసము. సం. వి. అ. న. వల్లూరము: చూ, శుక్తము. 2.
శుష్కము. సం. వి. అ. న. 1. వంటచెఱుకు: చూ, సమిధ. 2;విశ. 2. ఎండినది: అస్కం

దహనము, శాపాశనము, శుష్మము. (తె): అర వరలు, ఇంకుట-ఇంకుడు, నిట్టు-నిట్రు; 3: కేవలము: చూ, సర్వము; 4. వట్టిది: చూ, శూన్యము. 1.

శుష్కాశని. అం: చూ, అస్త్రములు.

శుష్కించు. సం. అ. క్రి. 1. ఇంకు: చూ, శోషించు. 1; 2. ఎండు: చూ, శోషించు. 2. తద్వి.-మిక్కిలిఎండు:- (తె)రఱువట్లుగొను.

శుష్కీభవించు. సం. అ. క్రి.—పై.—

శుష్మము. సం. వి. న్. న. 1. బలిమి: చూ, శక్తి. 1; 2. తేజస్సు: చూ, వెలుతురు. 1; న్. పుం. 3. నిప్పు: చూ, వహ్ని. 1; విణ. 4. ఎండినది: చూ, శుష్కము. 2; 5. కేవలము: చూ, సర్వము; 6. వట్టిది: చూ, శూన్యము. 1.

## శూ

శూకకీటము. సం. వి. అ. పుం. 1: కండ్వోఘము, కంబళము, వృశ్చికము. (తె): కంబళి పురుగు, గొంగళిపురుగు; 2. కడుఁదురీఁగ: చూ, మక్షిక; 3. నల్లతేలు: చూ, వృశ్చికము.

శూకధాన్యము. అం. యవలులోనగునది: చూ, స్తంబకరి (ధాన్యము. 3 ౫.)

శూకపుట్టము. సం. వి. అ. పుం. రూ-శూకాపుట్టము. నీలము: చూ, రత్నములు.

శూకము. సం. వి. అ. పుం, న. 1. తేలుకొండి: చూ, వృశ్చికము. 2; 2. వరిముల్లు: చూ, శితాగ్రము; 3. కనికరము: చూ, హార్దము. 2.

శూకరము. అం: చూ, నరకములు.

శూకలము. సం. వి. అ. పుం. శిక్షింపఁబడిన దుష్టాశ్వము: చూ, హయము.

శూకశింబ. సం. వి. ఆ. స్త్రీ. రూ-శూకశింబి-శూకశింబిక, అజడా, అవ్యండ, ఆత్మగుప్త, ఋశ్య, ఋశ్యప్రోక్త-ఋష్యప్రోక్తా, ఋషభి, కండుర-కండూర, కండూకరి, కండువు, కచ్ఛామతి, కపికచ్ఛుర, కపికచ్ఛువు-కపీకచ్ఛువు, కపిప్రభ, కపిరోమఫల, కరీర, కులక్షయ, ఖంఖ, గర్భఘాతిని, గాత్రభంగ, గుప్త, జహా, జాంగలి, దూలవిగ్రహ, ప్రావృషాయణి, మర్కటి, లోమశ, వింఖ, వృష. (తె): తీఁటకోవెల, దురదగొండి, దురదగోవెల, దూలకొండి-దూలగొండి, దూలగోవెల*. తద్వి:-౧:పిన్నదూలగోవెల; ౨: మహాత్మగుప్త. (తె) పెద్దదూలగోవెల *.

శూకశింబి. సం. వి. ఈ. స్త్రీ.—పై.—

శూకశింబిక. సం. వి. ఆ. స్త్రీ.—పై.—

శూకాపుట్టము. సం. వి. అ. పుం: చూ, రూ-శూకపుట్టము.

శూద్ర. సం. వి. ఆ. స్త్రీ. 1. శూద్రజాతిఆఁడుది: వృషలి; 2. శూద్రజాతి: చూ, సంతతి. 1.

శూద్రకుఁడు. సం. వి. అ. పుం. అగ్నిమిత్రుఁడు: చూ, రాజు.

శూద్రబ్రాహ్మణులు. అం: "కృషిసేవాధమాచారో ధాన్యసంగ్రహతత్పరః। గోపోషణవిశేషజ్ఞస్సవిప్రశ్శూద్రఉచ్యతే." (కృషిసేవాపరులై అధమము ఆచారపరులై ధాన్యసంగ్రహమందతిలోలులై గోపోషణపరులై కుక్షింభరణ పారీణులగువారే శూద్రబ్రాహ్మణులు: చూ, దశవిధబ్రాహ్మణులు.

శూద్రి. సం. వి. ఈ. స్త్రీ. 1. శూద్రునిభార్య: చూ, భార్య. 1-౫౯; 2. శూద్రస్త్రీ: చూ, స్త్రీ.

శూద్రులు. అం: చూ, మనుష్య వర్ణములు.

శూద్రుఁడు. సం. వి. అ. పుం. 1: అవరవర్ణుఁడు, కర్మవజ్రుఁడు, పద్రియుఁడు, జఘన్యజుఁడు, దాసుఁడు, పద్యుఁడు, వృషలుఁడు-

(తె): అడుగుపుట్టువు-అడుగుఁబుట్టువు, కల పతాల్పు, కాఁపు, కాలిపుట్టువు, చేపువరి-చాదరి, తుదకులము నేర్పరి, నాలవకొలము వాఁడు, మినువాఁకతోఁబుట్టువు. తద్వి.— ౧: (తె) దాసరి; ౨: (తె) తలరుదాసరి; 3: (తె) తెలగా (బ) తెలగలు-తెలగాలు; ౪: (తె) బలిజె-బలిజెవాఁడు-బజ్జెవాఁడు; ౫: (తె) నాయఁడు; ౬: (తె) రెడ్లు; ౭: (తె) కమ్మలు; ౮: సచ్ఛూద్రుఁడు; ౯ గొల్లను-చూ, వేఁడు; మొదలగువారు); అం. 2: చూ, జాతులు; 3: చూ, మనుష్యవర్ణములు; 4: చూ, చేతవరత్నములు.

శూనాగము. సం. వి. అ. పుం. 1. కుక్కయొక్కపాలు చూ, స్తన్యము; బ. 2. పాముగుడ్లు.

శూన్య. సం. వి. ఆ. స్త్రీ. మల్లెకు: చూ, వాసంతి 2.

శూన్యనివేశనము. అం: చూ, అష్టవర్గము.

శూన్యమగు. ని. అ కి: (తె) ఈటుపోవు, ఉత్తదగు, రిత్తపోవు, వట్టిదగు.

శూన్యము. సం. వి. అ. న. 1.=సున్న. ఏమియు లేమి: అపదార్థము, అభావము, ఖ, ఖమ్, ఖంబు, త, వ, రిక్తకము, రిక్తము, రిష్టము, వశికము, వితానము, సుష్ఠము-సుప్తము, సూనము. (అవ్య): అ, అన-అనా, కిమ్, నఞ్. (తె) ఈటు, ఉత్త, ఉళక్కి-ఉళ్లక్కి-హుళక్కి, ఎద్దడి, కాకు, కత, కుందేటికొమ్ము, గొడ్డు, చెనఁటి-చెన్నఁటి, దోయిడి, నిప్పచ్చరము, పచ్చెముపాడు, పాడు, బయలు, బరిగి, బీడు, బెబ్బె, బొప్పటము, బొళ్ల, రిచ్చె, రిచ్చెపాటు, రిత్త, లేదు, లేబరము, లొటారము, వట్టి, సున్న, సోడు. తద్వి.—౧. రాహిత్యము. (తె): లేమి-లేమిడి-లేవడి; ౨: కాకాదు, లేలేదు; విశే. 2: (ని) ఎత్తుభారము. (తె) పాడు; అం. 3: చూ, సంచారిభావముఁబుట్టిన దృష్టులు; 4: చూ, ప్రాణాయామము.

శూరణము. సం. వి. అ. పుం. కంద*: చూ, రూ-సూరణము.

శూరసేనము. అం: చూ, దేశములు.

శూరుఁడు. సం. వి. అ. పుం. 1: చూ, సూర్యుఁడు; 2. ఒకానొకగొల్లవాఁడు: చూ, వేఁడు; విశే. 3.=మేటికరి. యుద్ధమునకు భయపడనివాఁడు: చూ, వంపీరుఁడు. 2: 4. పౌరుఁడు: చూ, సమర్థుఁడు; వా. 5: బిరుదాఢ్యుఁడు. (తె) బిరుదాయత్తు, బిరుదారి-బిరుదులాఁడు.

శూర్పకారాతి. సం. వి ఇ. పుం: చూ, ప్రద్యుమ్నుఁడు (మన్మథుఁడు)

శూర్పణఖ. సం వి. ఆ. స్త్రీ =చేప్పనక-చేప్పనాక-చేప్పనాతి-సుప్పనక-సుప్పనాక, సుప్పనాతి, చేటగోళ్లబోటి, రావణుని సోదరి: చూ, రాక్షసి.

శూర్పము. సం వి. అ. పుం, న. 1. రూ-సూర్పము, ప్రస్ఫోటనము. (తె) చేట. తద్వి.-బాలికలాడుకొనుచిన్నచేటను.-(తె) మొంటె-మొఱఁటె-మొఱంటి-మొంటి; 2. రెండుమూంతలకొలఁది. [కిర్మి: చూ, హరిణి. 3.

శూర్మి. సం. వి. ఈ స్త్రీ. లోహప్రతిమ.

శూల. సం. వి ఆ స్త్రీ 1=సూల. కొఱ్ఱు. చూ, శూలము. 4; 2: చూ, వేశ్య; 3. డొక్కయందలిపోటు: చూ, శూలము. 5; వా. వి. 4. వాగ్దోషము.

శూలదృక్కు. సం. వి. హ. స్త్రీ: చూ, పార్వతి. 1.

శూలపాణి. సం. వి. ఇ. పుం: చూ, శివుఁడు.

శూలము. సం. వి. అ. న. 1. అమ్ముకము: చూ, వెల. 1; పుం, న. 2. ముమ్మొనవాలు: చూ, బాణము. 1; 3. శ్రీలమను బాణము: చూ, బాణము. 1; 4. రూ-శూల, అచలము, కీలము, కేల, శంకువు, శల్యము, శివకము, శివము, స్థాణువు. (తె): కొఱు-కొఱ్ఱు, గసి-

గసిక, గూటము-గూటాము, చీల, జెంజెడ, మేకు, వసి, సీమ. తద్వి.—(తె) తలచీల; (గుండుసూది, తీఁగమేకు, వాసముమేకు, ద బ్బనము, సూది మున్నగునవియీజాతియందు చేరును.); 5. శూల, డొక్కలోనిపోటు: చూ, పోటు. 4 (రోగము. 1.); 6: చావు: చూ, సావు; 7: చూ, సిడము; అం. 8: చూ, ము ప్పదిరెండాయుధములు; 9: చూ, యోగములు.

**శూలాకృతము.** సం. విణ. శలాకుట్లు: చూ, శుక్తము 2.

**శూలి.** సం. వి. న్. పుం. 1: చూ, శూలపాణి; విణ. 2. శూలాయుధముధరించినవాఁడు; 3. శూలరోగి.

**శూలించే.** వా అ. క్రి. డొక్కలోనొప్పియెత్తు.

**శూలిని.** సం. వి. ఈ. స్త్రీ: నాగిని, మత్స్యశ క్తి, లక్ష్మి. (తె) గొల్లజిడ్డు, నాగురు-నావురు*.

**శూలుచితము.** అం: చూ, ఉత్తానకరణబంధములు.

**శూల్యము.** సం. విణ: చూ, శూలాకృతము.

# శృ

**శృంఖల.** సం. వి. అ. స్త్రీ. రూ-శృంఖలము.= సంకెల-సంకలియ. 1. మగవాని మొలనూలు: చూ, సూత్రము. 1; 2. ఏనుఁగుకాలిసంకె ల: అంకుశము, అందువు, కలాపకము, త్రి యి, త్రిపది, నిగడము-నిగళము, పారి, (తె) ఒరిజే-ఒరిజె, గొలుసు, చేరు-చేఱు, బారి-బారీ; 3. కాలియినుపగొలుసు: అందు కము, నిగడము-నిగళము, పారి, రూ-శృం ఖలి-శృంఖలిక-శృంఖలిక. (తె) సంకలియ-సంకెల, అరదండ-(బ) అరదం డాలు, గొలుసు, చేరు-చేఱు, బారి-బారీ, (బ) బేడీలు. తద్వి.—౧. చేతియినుపగొలుసు: (చూ, శృంఖల. 3.); ౨. నడుమునకుఁగట్టెడి గొలుసు: కటిశృంఖల, చిత్రిక.

**శృంఖలకము.** సం. వి. అ. పుం. కాళ్లకు బొం డకొయ్యవేసిన యొంటెపిల్ల: శృంఖలము (చూ, లొట్టిపిట్ట.). తద్వి.— ౧. ఒంటెకు:- అంబొష్టము; (చూ, లొట్టిపిట్ట); ౨. ఆఁడు ఒంటెకు:- (తె) వామి (చూ, లొట్టిపిట్ట); 3. ఒంటెపిల్లకు:— శరభము: (చూ, లొట్టిపిట్ట.)

**శృంఖలము.** సం. వి. అ. పుం, న: చూ, శృంఖల 1-2-3; 4: చూ, శృంఖలకము.

**శృంఖలిక.** సం. వి. అ. స్త్రీ: చూ, శృంఖల. 3.

**శృంఖలితము.** సం. విణ. సంకెలవేయఁబడినది.

**శృంఖలి.** సం. వి. ఈ. స్త్రీ: చూ, శృంఖల 3.

**శృంఖలిక.** సం. వి. అ. స్త్రీ: చూ, రూ-శృంఖలిక.

**శృంగకాద్యప్రయోగము.** అం: చూ, తంత్రములు.

**శృంగనాదము.** సం. వి. అ. న.=సింగినాదము. కొమ్మువాద్యము: చూ, సింగినాదము.

**శృంగబేరము.** సం. వి. అ. న: రూ-శృంగిబేర ము, ఆర్ద్రకము-ఆర్ద్రము, ఓలము-ఓల్లము, కందరము, కటుకందము, కటుభంగము, క టుభద్రము, కటూత్కటకము-కటూత్క ము, గుల్మమూలము, భేషజము. (తె) అల్ల ము. తద్వి.—౧: తృణపుష్పిక. (తె) కొం డల్లము; ౨: (తె) కస్తూరిపసుపు, మామిడి అల్లము (చూ, వేరు. 1.) (చూ, సొంటి.) (దేశవాళీఅల్లము, రంగూను (విదేశపు) అల్ల ము మున్నగునవి కలవు.) [చూ, సుమంగళి.

**శృంగబేరి.** సం. వి. ఈ. స్త్రీ. కోలపాల*:

**శృంగభస్మము.** అం: చూ, భస్మములు.

**శృంగము.** సం. వి. అ. న. 1. కూణిక, లలామ ము, విషాణము: చూ, పోసువు. (చూ, ప ల్లు. 1.). తద్వి.—ఏనుఁగుకొమ్మునకును, మేఁ కకొమ్మునకును, పందికోఱకును, ఎద్దులోన గువానికొమ్మునకును: చూ, పోసువు (పల్లు. 1.); 2. కొండకొమ్ము: చూ, శిఖరము;

3: నాళము. (తె): అండియ-అండె, కొమ్ము, -చిమ్మనగొట్టము, చిమ్మనగోవి, పింజనగ్రోవి, బుఱటకొమ్మ-బుఱ్ఱటకొమ్ము- బుఱ్ఱకొమ్ము; 4. గుఱుతు: చూ, లక్షణము; 5. దొరతనము: చూ, స్వారాజ్యము; 6. ప్రధానత్వము: ప్రాధాన్యము; పుం. 7. జీవకమను గంధద్రవ్యము: చూ, రాజార్హము; అం. 8: చూ, సుషిరవాద్యములు.

శృంగాటకము. సం. వి. అ. న. 1. చేదుకము: చూ, మార్గము. 1-౧౭; పుం. 2. జలకంటకము, త్రిశృంగము. (తె) పందిగడ్డ, పరికి, పరికగడ్డ; అం. 3: చూ, అసంయుతహస్తములు.

శృంగారచేష్టలు. అం: భావము, హావము, హేల, విలాసము, మాధుర్యము, ధైర్యము, విభ్రమము, లీల, కిలకించితము-(కిలికించితము-కీలికించితము), మోట్టాయితము, లలితము, విచ్ఛిత్తి, బిబ్బోకము, విహృతము, చకితము, హసితము, కుట్టమితము-కుట్టిమితము, కుతూహలము (18). తద్వి.—౧: ప్రాగల్భ్యము; ౨: (తె)బయకారము.

శృంగారతిలకము. అం: చూ, రూపకములు.

శృంగారనాయకచతుష్టయము. అం. (శృంగారనాయకులు): అనుకూలుఁడు, దక్షిణుఁడు, ధృష్టుఁడు, శఠుఁడు (4) (చూ, నాయకులు.)

శృంగారభూషణము. అం. (భాణుఁడు(వాసెను): చూ, కావ్యనాటకములు.

శృంగారము. సం. వి. అ. న. 1. గంధపొడి: చూ, సురము; 2. లవంగపువ్వు: చూ, త్రిసంజ్ఞము (లవంగము); 3: చూ, సిందూరము; పుం. అం. 4: చూ, రసములు; న. 5. ఏనుఁగుఅలంకారము: చూ, హస్తి; 6.=చొకాటము, అందము: చూ, సౌందర్యము; 7.=సింగారము, అలంకారము, నేఁత: చూ, హావణిక. 2(భూషణము. 2.); 7. సురతము: చూ, సంయోగము; అం. 8: చూ, జన్యతాళములు.

శృంగారయోని. సం. వి. ఇ. పుం: చూ, మన్మథుఁడు.

శృంగారవనము. సం. వి. అ. న. ఉద్యానవనము, తోఁట: చూ, హశామతోఁట (వనము. 3.)

శృంగారి. సం. వి. న్. పుం. 1: చూ, విటుఁడు. 1; 2. ఏనుఁగు; చూ, హస్తి; 3. పోఁకమ్రాను*: చూ, సొంపి. 1 (పోఁక); విశే. 4. శృంగారముగలవాఁడు: చూ, సౌందర్యవంతుఁడు. [హావణించు.

శృంగారించు. సం. స. క్రి=సింగారించు: చూ,

శృంగి. సం. వి. ఈ. స్త్రీ. 1. రూ-శృంగిక. అతివస*: చూ, విష; 2 పాఁపమీను, కొమ్ముచేఁప: చూ, మత్స్యము 1; 3. శృంగికనకము-శృంగికనకము, కడియము లోనగు భూషణరూపమైన బంగారు: చూ, హొన్ను (లోహము. 1-౫); న్ పుం. 4. ఏనుఁగు: చూ, హస్తి; 5. కొండ: చూ, పర్వతము; 6 మ్రాను: చూ, వృక్షము; 7. వృషభమనెడియోషధి*: ఇంద్రాక్షము, వృషభ; వా. 8.=సింగి. చెంచుది: (తె) సింగి; 9.=సింగి. ఎఱుకుది: (సం) శృంగి; విశే. 10. కొమ్ముగలది; అం. 11: చూ, వర్షపర్వతములు. 1-2.

శృంగిక. సం. వి. అ. స్త్రీ: చూ, శృంగి. 1.*.

శృంగికనకము. సం వి. అ. న: చూ, శృంగి. 3.

శృంగిణి. సం. వి. ఈ. స్త్రీ. 1. ఆవు: చూ, ధేనువు; 2.=సింగాణి-సింగిణి, శృంగధనుస్సు: చూ, హేతి. 4 (బాణము. 1-3౭).

శృంగిబేరము. సం. వి. అ. న: చూ, రూ-శృంగబేరము. * [శృంగికనకము.

శృంగీకనకము. సం. వి. అ. న: చూ, రూ-

శృగాలము. సం. వి. అ. పుం. నక్క: చూ, రూ-సృగాలము. [లోనగునవి.)

శృతము. సం. విశే. కాచఁబడినది (పాలు నెయ్యి

## శే

శేఖరము. సం. వి. అ. పుం. 1. సిగవండ: చూ, భూషణము. 2; 2. బాసికపండ, బాసికము: చూ, పావడిక. 2 (భూషణము. 2-౧౧-(౧౪)); 3.=సిగరము: చూ, శిఖరము. 1.

శేఖరించె. సం. అ. క్రి. గొప్పపడు. పంచ. నా. 1, ఆ. 308: చూ, సమ్మానించె.

శేఫము. సం. వి. అ. పుం, స్. న. (రూ-శేప ము-శేపస్సు-శేభము-శేవము.) మగగుఱి: చూ, శిశ్నము. [వావిలి

శేఫాలిక. సం. వి. ఆ. స్త్రీ. నల్లవావిలి*: చూ,

శేముషి. సం. వి. ఈ. స్త్రీ. బుద్ధి: చూ, హృల్లేఖము. 2. [చూ, శ్వేతపుష్పము.

శేలుద్రుమము. సం. వి. అ. పుం. ఉలిమిడి*:

శేలువు. సం. వి. ఉ. పుం: చూ, శ్లేష్మాతకము*.

శేవధి. సం. వి. ఇ. పుం. రూ-సేవధి, నిధి: చూ, లబ్ధి. 2.

శేవలము. సం. వి. అ. న: చూ, రూ-శైవలము*.

శేవాలము. సం. వి. అ. న.—పై.—

శేష. సం. వి. ఆ. స్త్రీ. 1.=సేసలు. అనుగ్రహించి యిచ్చిన అక్షతలు లోనగునవి: చూ, సేసఁబ్రాలు; 2. అనుగ్రహించి అక్షతలు లోనగువానినిచ్చుట.

శేషము. సం. వి. అ. పుం, న. 1: అవశేషము, అవసాయము, భక్తి. (తె) కడము, తక్కు, నిలవ-నిలువ-నిల్వ, బాకి-బాకీ, మిగత-మిగిలి, మిగులు-మివులు, లోతక్కువ, సచ్చెము-సాచ్చెము. తద్వి.—౧. (విణ) మిగిలినది అనుటను.—అవశిష్టము, ఖిలము, చోక్షము, చోచము, పరిశిష్టము, శేషము, సారాంశము. (తె) నకరము, నిగ్గు, మిగిలినది, సాచ్చెము; ౨: యాచితకము. (తె): ఎరవు-ఎరువు, చేబదులు, బరచి, బాకీ, రో-రోయి; 3. ధాన్యాదులఋణమునకు.—ఋణము. (తె): అరువు-ఎరవు-ఎరువు, బాకి; పుం. 2. వధము: చూ, హింస. 1; విణ. 3. మిగిలినది: చూ, శేషము. 1.

శేషశయనుఁడు. సం. వి. అ. పుం. రూ-శేష సయనుఁడు: చూ, విష్ణువు. 1.

శేషసయనుఁడు. సం. వి. అ. పుం.—పై.—

శేషాచలము. సం. వి. అ. పుం. తిరుమల. (ఇట్లు శేషశైలము, శేషాద్రి మొ.): చూ, తిరుపతి.

శేషి. సం. వి. న్. పుం. అంశి. సర్వస్వతంత్రుఁడైన శ్రీమన్నారాయణుఁడు: చూ, విష్ణువు. 1.

శేషించె. సం. అ. క్రి: అవశేషించె (తె): ఉండు, చిక్కు, నిలుచె-నిల్చు, మిగులు.

శేషిశేషసంబంధము. అం: చూ, సంబంధములు.

శేషుఁడు. సం. వి. అ. పుం. 1. సహస్రఫణములుగల సర్పరాజు: చూ, సర్పము; 2. బలరాముఁడు: చూ, హలాయుధుఁడు. 1.

## శై

శైక్షుఁడు. సం. వి. అ. పుం. క్రొత్తగా వేదువ నారంభించిన శిష్యుఁడు: చూ, శిష్యుఁడు. 1.

శైఖరికము. సం. వి. అ. పుం: అపామార్గము, అగ్నిశయ్య, కటుమంజరిక, కాండీరము-కాండీరి, కిణి, కిణిహి, కిశవల్లి-కీశవల్లి, కీశపర్ణము-కీశపర్ణి-కేశపర్ణి, కుబ్జము, కోశాతకి, ఖరమంజరి, క్షవకము, క్షారమధ్యము, దురభిగ్రహము, ధామార్గవము, ప్రత్యక్పర్ణి, ప్రత్యక్పుష్పి, మయూరము, వశిరము-వసిరము, శిఖరి. (తె) ఉత్తరేణి-ఉత్తరేను. తద్వి.—అపామార్గము, అస్థారక్తము, కపిప్పలి, క్షుద్రాపామార్గకము-క్షుద్రాపాః

గ్గము, రక్తభిది. (తె) ఎఱ్ఱఉత్తరేణి*. (దం తరోగములుహరించును.)

శైత్యము. సం. వి. అ. న. 1. చేలువ: చూ, హిమము. 1; 2: శిశిరము, శీతము. (తె) ఇగము-ఇవము-ఈము, ఇవక, ఇవతాళింపు, చేలవ-చేలువ-చేల్వ, చేలి, చేలిమిరి-చేల్మిరి, చేలువడి, చేల్ల-చేల్లన, జలుబు-జలువు, తనుపు-తన్పు, సజ్జె, చలి, చలిపిరి, సీతి-సీతు-సీతువు.

శైత్యించు. సం. అ. క్రి: శీతలించు. (తె) ఇవతళించు-ఇవతాళించు, చేల్లనగు, చేల్లవడు, తనుపారు, తనువడు, చలిగొను.

శైథిల్యము. సం. వి. అ. న: చూ, శిథిలము.

శైనేయుఁడు. సం. వి. అ. పుం: సాత్యకి.

శైబిసుఁడు. సం. వి. అ. పుం. బోయ: చూ, వ్యాధుఁడు. 1. (బెస్తఅనికొందఱు)

శైలగోశ్రేణి. సం. వి. ఈ. స్త్రీ. నేలతంగేడు*: చూ, హేమపుష్పకము. 3.

శైలదీర్ఘకోణము. సం. వి. అ. న: అవవ, కోన.

శైలధన్వుఁడు. సం. వి. న్. పుం: చూ, శివుఁడు. (శైలిధన్వుఁడు అనికొందఱు)

శైలపూగము. సం. వి. అ. పుం. కారుపోఁక*: చూ, పోఁక. ౧.

శైలము. సం. వి. అ. న. 1: చూ, రసాంజనము; 2: చూ, జాపువ్వు; పుం. 3: చూ, పర్వతము; అం. 4: చూ, ఆసనములు.

శైలశిబిరము.సం.వి.అ.పుం.కడలి:చూ, సముద్రము.

శైలాలి. సం. వి. న్. పుం:చూ, శైలూషుఁడు.

శైలూషము. సం. వి. అ. పుం. మారేడు*:చూ, శ్రీఫలము.

శైలూషి. సం. వి. ఈ. స్త్రీ. నట్టువురాలు: నర్తకి, లాసకి-లాసిక. (తె) ఆటకత్తియ-ఆటకత్తె: (చూ, స్త్రీ:చూ, ఆటవెలఁది.)

శైలూషుఁడు. సం. వి. అ. పుం: కశావేతుకుఁడు, కలాయనుఁడు, కృశాశ్వి, గీష్ణువు-గేష్ణువు, నటుఁడు, నర్తకుఁడు, రంగాజీవుఁడు, లాసకుఁడు. (తె) ఆటకాఁడు, నట్టు-నట్టుగుఁడు-నట్టువుఁడు-నట్టువకాఁడు-నట్టువాఁడు-నట్టువ-నట్టువు. తద్వి ---౧: కుశీలవుఁడు; ౨: (తె) కోణంగి-కోణాంగి, కోణంగివాఁడు; 3:(తె) బిడ్డమువాఁడు; ౪:(విణ) నర్తకుఁడు.

శైలేయము. సం. వి. అ. న. 1. ఇందుప్పు:చూ, సౌవర్చలము (లవణము. 1-౨౦); 2. మురయను గంధద్రవ్యము: చూ, రాజార్హము; 3: అశ్మపుష్పము, కాలానుసార్యము, పలితము, వృద్ధము, శీతశివము. (తె) రాపువ్వు, జాతిపూవు, జాపువ్వు*; పుం. 4. తేఁటి; చూ, షట్పదము; 5: శాలేయము.*: చూ, సదాప; విణ. 6. జాతితోసరియైనది.

శైలేయి. సం. వి. ఈ. స్త్రీ: చూ, పార్వతి.1.

శైవబ్రాహ్మణులు. ఆం. "వీరు శివపూజావృత్తిగలవారు. కృష్ణయజుశ్శాఖీయులు. ఆదిశైవులు. శైవవిశిష్టాద్వైతమతస్థులు. శ్రీకంఠశివాచార్య సంప్రదాయులు. బోధాయన సూత్రము. కొందఱు ఆపస్తంబసూత్ర ప్రవర్తకులునుగలరు. వీరిలో అంతర్వేదితెగవారు కంచితెగవారు తిరువాలంగాడుతెగవారు వాలాజీపేఁటతెగవారని నాలుగుతెగలుగలవు. వీరాంధ్రదేశమున గోదావరీ తీరమందుత్పత్తియై సామాన్యముగా ఆంధ్రదేశమందును విరివిగా దక్షిణదేశమందును వ్యాపించియుండిరి. శివాచార్యులు గురుకులు దీక్షుతులు భట్టర్లు అనుబిరుదులుగలవారు. ఆత్మార్థ పరార్థ పూజలయందు శివుని ప్రధానముగా నర్చించుచు శివాలయ ప్రాకారాభ్యంతరమందుగల గణపతికుమారసౌరశక్త్య

దిమూర్తులను శివునియొక్క అవినాభావసంబంధముతో నర్చించెదరు. శివాలయమునకు వేరుగానున్న అన్యదేవతల నారాధించరు. మతకొంకణులు అవైదికులు ఉత్కళవంగదేశములనుండి వచ్చి నైజాంరాష్ట్రమందును అక్కడక్కడ ఆంధ్రదేశమందును శివార్చనచేయుచుండిరి. వీరికిని శైవబ్రాహ్మణులకును సహభోజనబాంధవ్యములులేవు."(చూ, బ్రాహ్మణులు; చూ, శాక్తేయబ్రాహ్మణులు; చూ, పట్టుగబ్రాహ్మణులు; చూ, ముత్తదుబ్రాహ్మణులు.)

శైవము. సం. వి. అ. న. 1. శివుఁడేదేవుఁడను ఒకమతము: చూ, మతములు; విణ. 2. శివసంబంధమైనది; అం. 3: చూ, పురాణములు (24000 శ్లో. వాయుదేవుఁడుకర్త. శివప్రతిపాద్యము.); 4: చూ, ఏకవింశతిస్థావకములు.

శైవలము. సం. వి. అ. న: గూ-శివాలము-శేవలము- శైవాలము-శైవలి, అత్యూహము, అరకము, ఆకాశమూలి, కాశ్రి, శావారము, కుంభి-కుంభిక-కుంభికము, కుతృణము, కుష్ఠహారి, ఖమూలిక-ఖమూలి, గాంగేయము, గ్పష్టి-ఘృష్టి, జంబాలము, జగ్జరము, జలశేశము, జలనీలి, జలవల్కలము, జలాంచలము, నీలిక, బదర, మంజులము, వారాహి, వారిచత్వరము, వారిపర్ణి, వారిమూలి, వితున్నకము, విష్వక్సేనప్రియ, వ్యవక. (తె): నీటిపాఁచి. తద్వి.—౧: (తె) ఆకుపాఁచి; ౨: (తె) తీఁగపాఁచి, నాఁచు; 3: (తె) తుంటికూర, తూఁటి, తూఁటికూర-(తూఁడికూర, తూఁడుకూర); ౪: ఘృష్టి, విష్వక్సేనప్రియ. (తె) నీరాకు, పాఁచి-ప్రాఁచి, పాఁచితీఁగ, పెద్దపాఁచి, బదర; ౫. నూతిపాఁసుడుకు.-(తె) పాఁకుడు-ప్రాఁకుడు.*; ("చూ, సహస్రపత్రము."); 2: పద్మకాష్ఠము, పత్రాంగము, పద్మకము, పన్నగము*.

శైవలి. సం. వి. ఇ. న: చూ, రూ-శైవలము. 1.*.

శైవలిని. సం. వి. ఈ. స్త్రీ. ఏఱు: చూ, నది.

శైవవైష్ణవమతసాంప్రదాయములను బోధించువారు. అం: చూ, ఉపదేశికులు.

శైవాలము. సం. వి. అ. న. నీటిపాఁచి*: చూ, రూ-శైవలము. 1.*.

[భక్తులు.

శైవుఁడు. సం. వి. అ. పుం. శివభక్తుఁడు: చూ,

శైశవము. సం. వి. అ. న. 1. చిన్నతనము: బాల్యము, శిశుత్వము. (తె):—అలరుప్రాయము, చిన్నకాఱు, చిన్ననాఁడు-చిన్నటనాఁడు, చిన్నతనము, చిన్నరికము-చిన్నఱికము, పడుచుతనము, పిన్నఱికము, పిన్నటనాఁడు-పిన్ననాఁడు; 2. బాల్యదశ: గోద్దాలము. (చూ, దశలు.)

[పాధ్యాయులతనము.

శైష్యోపాధ్యాయిక. సం. వి. అ. స్త్రీ. శిష్యో

## శొ

శొంఠి. వా. వి.రూ—శుంఠి=సొంటి: చూ, సొంటి. (చూ, శృంగబేరము.) (పిండి శొంఠికంటె దేశవాళిశొంఠి ప్రశస్తము).

## శో

శోకము. సం.వి. అ. పుం. 1.=దుఃఖము. (పుత్రమరణాదిదుఃఖములచేత తపించుట): ఆక్రందనము, ఆక్రందము, కందనము, కష్టము, కామాంతకము, క్రందనము, క్రందితము, క్లేశము, ఖేదము, తమము, (మి) దుఃఖపాటు, ప్రలాపము, మన్యువు, రాగము, రుదితము, రోదనము, లాపము, విచారము, వియమము-వియామము, విషాదము, వృజినము, వ్యసన

మూ, వ్యళీకము, శుక్కు, సంకటము, సాదము. (తె): అడలు, అలఁత, ఉమ్మ-ఉమ్మలము-ఉమ్మలిక-ఉమ్మలికము, ఏడుపు-ఏడ్పు, కనికరము, కస్తి, కుందు, కుతి, కుతిలము, గోడు, చేమ్మ, చేూకురు, జాలి, నెట్టు, నెవ్వగ-నెవ్వము, వగ, వగపు, వదావలి, వనట, (మి) సంకటపాటు, సురుక్కు. తద్విశేషములు.—౧. దుఃఖమునకు. (దీనియందు ఇంద్రియములు దుష్టములౌను. దుష్టముగా ఖేదపెట్టునది):-అంకము, అకము-అఘము, అతిథి, అత్యయము, అన్వాసనము, అపమర్దము, అభిష్యందము, అమానశ్యము-అమనస్యము, ఆర్తి-ఆర్తి, అహోబత, అస్రువు, ఆధి, ఆబాధ, ఆవాపము, ఆశ్రివము, ఉద్వేగము, ఊర్మి, కూటము, కృచ్ఛ్రము, కృతి, క్లేశము, క్వాథము, గహనము, గహ్వరము, తాపము, దుఃఖము, పరంపర, పీడ, ప్రసూతిజము, ప్రైషము, బాధ, విచారము, వ్యథ, సంకటము, హింస. (అవ్య): ఆ, ఇ, ఈ. (తె.వ):- అంగడ, అంగలారుపు- అంగలార్పు, అటమట, అటమటింపు, అడజేడి, అడలు, అలందురు-అలఁదురు, అలఁత, అలమట, అలుగుల-అలుగులము, అల్లట, ఆటుపోటు, ఇడుమ, ఉత్తలపడుట, ఉత్తలపాటు, ఉమ్మలము-ఉమ్మలింపు- ఉమ్మలిక-ఉమ్మలికము, ఎడరు, ఎర, ఏఁపు, ఒంజిలి-ఒందిలి, ఒత్తడి, కక్కసము, కన్నఱ, కఱకటి, కసటు-కస్తి, కారియ-కాఱియ, కినమస, కుందు, కుతికలపాటు-కుతిలపాటు-కుతిల, కుసి, కొందలము, కోఱడము, గంటి, గొడవ, గోడు, జేడి, తొందర-తొందఱ, తొక్కట- తొక్కటము-త్రొక్కట, త్రొక్కటము, తొక్కటపాటు-త్రొక్కటపాటు, త్రిక్కు, దావంతము, దునుకు, దురపిల్లు, దూఁకరి, దొనుకు, నచ్చు, నలఁక-నలఁకువ-నలుకువ, నవఁత, నెగులు-నెవులు, నొగులు-నొవులు, నొలి, నొప్పి-నొవ్వి-నొవ్వు-నోవి-నోవు, పిరుసీఁకు-పిర్వీఁకు, పొక్కు, బాద, బాము, బారి, బెడఁద, వంత, వందురు, వగ, వాపోక, వెత, వెతారము, వెమఁబాటు-వెమ్బాటు, వెసనము, (మి) సంకటపాటు, సణుగు, సలువు, సేగి, సురుక్కు; ౨. మనోవ్యథకు.— అంబరము, ఆధి, ఆపద, ఉపరాగము, విపత్తు, వ్యధ, వ్యసనము, సంగరము. (తె):— అంగద, అంగలారుపు-అంగలార్పు, ఆద, అరటము-అరాటము, కుళ్ళగింత, జాలి, తుందుడుకు, నింజిలి-నెంజిలి, పిమ్మట, పొక్కడ, బిమ్మటి, మనికితపాటు, ముచ్చిరితనము, మెరమెర, వంత (చూ, విపత్తు); ౩. శరీరపీడకు:— అశ్రాంతము, ఆభీలము, కష్టము. గహనము, సంకటము, (మి) సంకటపాటు; ౪. సంకటమునకు:-అవిధి, సంకటము. (అవ్య): అయొ, అక్, ఈ, ఏ. (తె. వ):-అనరు, ఇంటరము-ఇంట్రము, ఇక్కట్టు, ఇక్కము, ఇక్కుపాటు, ఇజేకు, ఇమ్మడప్పు, ఇఱుకడము-ఇఱుకటము-ఇఱుకాటము-ఇఱుకటము-ఇఱుకాటము-ఇఱుకు, ఒడుదొడుకు, ఒఱకటము-ఒఱకాటము-ఒఱగడము- ఒఱగడ్డము, ఒఱకము, కక్కసము, చిక్కు, జేడ్డ, తసకలి, తొక్కట-తొక్కటము-త్రొక్కట-త్రొక్కటము, నిక్కచ్చి, పోరామి, ముట్టుపాటు, సంగడము, (మి) సంకటపాటు; ౫. విరహవ్యథకు.-సంకటము, (తె) బెంగ, (మి) సంకటపాటు; ౬. కష్టమునకు.- అంకము, ఆదీనవము, ఆభీలము, అళి, ఉపాసనము, కష్టము, కావాళము, శ్రమము, సంకటము. (తె. వ): —అందెబందెలు, అగబాటు, అల్లట, అవళి, ఇడుమ, ఇడుమాడి,

ఇబ్బంది, ఎవ్వ, కక్కసము, కడగండ్లు, కడిఁది, కాఁతియ, కొడిమె-కొడివ-గొడివ, గండు, చిక్కు, చోదుము, చోద, డెప్పరము, తోఁగ, పల్లటము, పాటు, పాము, పీనుఁగుపెంట, బడప; ౭. రాగద్వేషాదిప్రయుక్తమగుదుఃఖమునకు.—ఆదీనవము; ౮. బలాత్కారముగా నరకమునందు ద్రొబ్బబడవలని బాధకు:-ఆజూవు; ౯. అత్యధిక దుఃఖమునకు.—(తె) పంచేకరపాటులు; ౧౦. బాధించుటకు.—హింస, హింసనము. (తె) హేరామి; ౧౧. ఆపదకు:-(చూ, విపత్తు); ౧౨. (విణ) కష్టముగలది:-కష్టము; ౧౩. (విణ) శోకమునొందినది: ఆయస్తము, ఆర్తము, క్లిశితము, క్లిష్టము, క్లేశితము, ఖిన్నము, దుఃఖితము. (తె). ఒంజిలి_ఒందిలి, చీకాకు. తద్వి.—శోకింపఁదగినది అనుటకు:_చూ, శోచ్యము; ౧౪. దుఃఖార్థకము.—అహహ_అహహో-అహో_అహో, ఖలు, ఏ, హా. (తె): అకటా-అటో-అటో-అక్కటా-అక్టే. ౧౫. వ్యధార్థకము.—హా; ౧౬. పీడార్థకము —హా; ౧౭ విచారార్థకము —ఏ, ౧౮. తాపమునకు— (చూ, సంతాపము.); ౧౯:శోచనము. (చూ, శుక్కు (1) (2).) (ఇవి అన్నియు కొద్దిభేదము కలవి); అం. 2. స్థాయీభావము: చూ, రసస్థాయీ భావములు; 3: చూ, షడూర్మ్యులు. (చూ, ఊర్మ్యులు.)

**శోకించు.** సం. అ. క్రి =శోకించు. (పుత్రమరణాది దుఃఖముచేత తపించు): విచారించు, విషాదించు. (తె).— అడలు, అడలుకొను, అలఁగు, ఉమ్మలికించు-ఉమ్మలించు, కనికరించు, కుందు, చీకురుపడు, దురపిల్లు, ప్రేమాడించు, ముచ్చిరు, వగచు, వనరు, వేసరు-వేసారు. తద్వి.—౧. రోదించుటకు:-ఆక్రందించు, (వి)దుఃఖపడు, రోదించు,శోకించు. (తె) అడలు, అఱచు, ఆవురుమను, ఏడు-ఏడుచు-ఏడ్చు, కనికరించు, కూపెట్టు, కూయు, గీపెట్టు, గుదగుదలాడు, చికిలు, జాలించు, పొక్కియిడు, వగచు, వాపోవు, వాచేలఱచు, వాపోవు; ౨:-(చూ, విలపించు); 3. దుఃఖించుటకు.— దుఃఖించు, శోకించు, (తె): అంగలారుచు-అంగలార్చు, అలఁదురు, ఉమ్మరించు-ఉమ్మలించు- ఉమ్మలికించు, (మి) కష్టపడు, కుందు, కుళ్లు-క్రుళ్లు, క్రొళ్లగించు, గోడాడు, జాలిగొను, జాలిఁబడు, (మి) దుఃఖపడు, దురపిల్లు, పల్లటిల్లు, పొక్కు, బావురుమను, మనికితపడు, ముచ్చిరు, వందురు, వగచు, వెనుఁబడు-వెన్బడు, వేసరు-వేసారు, సలించు, సురుక్కుఁబడు-సురుక్కు. ౪: చింతించుటకు:_చూ, సుక్కు. 11; (ఇవి అన్నియు కొద్దిభేదము కలవి)

**శోచనము.** సం.వి.అ.న.వగచుట:చూ,శోకము.1.

**శోచనీయము.** సం. విణ. శోకింపఁదగినది: శోచ్యము.శోచితవ్యము·(చూ,శోకము.1-౧3.)

**శోచితవ్యము.** సం. విణ.—పై.—

**శోచిష్కేశుఁడు.** సం. వి. అ. పుం. జ్వలనుఁడు: చూ, వహ్ని. 1.

**శోచిస్సు.** సం. వి. స్. న. 1. వెలుఁగు: చూ, వెలుతురు. 1; 2. సూర్యకిరణము: చూ, హాయనము. 2.

**శోచ్యము.** సం. విణ. శోకింపఁదగినది: చూ, శోచనీయము. తద్వి శోకింపఁబడినది అనుటకు.—:(చూ, శోకము. 1—౧3.)

**శోణకము.** సం. వి. అ. పుం: రూ-శోనకము_శోణము_శ్యోనాకము-స్యోనాకము, అరళువు-అరుళువు, బుక్షము, కట్వంగము, కుటంనటము-కుటన్నటము, కేళటము, జంబుకము, డింభిక, దుండుకము, దీర్ఘవృంతము, నటము, పత్రోర్ణము, మండూకపర్ణము, మహానింబము.వృకము, శుకనాసము.

(తె): దుండిగము–దుండిలము– దుందిలము– దుండుకము– దుందుకము, పెద్దమ్రాను, పెనుమ్రాను *.

శోణము. సం. వి. అ. పుం. 1. ఎఱుపు: చూ, వర్ణము. 6; 2. ఎఱ్ఱనిగుఱ్ఱము: చూ, హయము; 3. నదవిశేషము: చూ, సముద్రము; తద్వి.—ఒకానొకనది: చూ, నది: 4. నిప్పు: చూ, వహ్ని. 1; 5. దుండిగము*: చూ, రూ–శోణకము; 6. కేశటమను బాణము. శోషము–శోషణము (అనికొందఱు): చూ, మన్మథబాణములు; విణ. 7. ఎఱ్ఱనిది: చూ, వర్ణము. 6; అం. 8: చూ, వర్ణములు (అశ్వశాస్త్రములోనివి.) [చూ, భూమి. 1.

శోణమృత్తిక. సం. వి. ఆ. స్త్రీ. ఎఱ్ఱమన్ను:

శోణరత్నము సం. వి. అ. న. కెంపు: చూ, స్థూలోచ్చయము (రత్నములు ౨)

శోణితము. సం. వి. అ. న. 1. నెత్తురు: చూ, రక్తము. 1; అం. 2: చూ, లక్షణాంగములు.

* ("లత్తుకవలెనున్న ధనియును భోగియునగు. పగడమువలె మనుపుగలిగిన రాజగు. పద్మపత్రి సమమైన బహుకన్యకలు గలిగి సతత దుఃఖియగు. గోమయువర్ణము, శ్యావ, ఉష్ట్రి, మహిషరక్తసమమైన నిర్ధనుఁడగు.); 3 బాణపురమను దేశము: చూ, దేశములు; 4 చూ, ధాతువులు.

శోణిమ. సం. వి. న్. పుం. రూ–శోణిమము. ఎఱుపు: చూ, వర్ణము. 6.

శోణిమము. సం. వి. అ. పుం. —పై.—

శోథము. సం. వి. అ. పుం: చూ, రూ–శోధము.

శోధకుఁడు. సం. విణ: కారణికుఁడు, పరీక్షకుఁడు, ప్రక్షాళకుఁడు.

శోథఘ్ని. సం వి. ఈ. స్త్రీ: కటిల్లకము–కఠిల్లకము–కఠిల్లము, జీవలోధని, పునర్నవ, పూరణము, పూరము, వర్షాభువు, శోఫఘ్ని. (తె).—గలజేర–గలజేరు–గలిజెర–గలిజెరు–గలిజేరు*. తద్వి.—౧: దీర్ఘపత్రము, వితూలిక, వృశ్చికము. (తె) తెల్లగలిజేరు; ౨: కృష్ణనీలపునర్నవ. (తె) నల్లగలిజేరు; 3: కఠిల్లరోగఘ్న, వర్షకేతువు, వికసము. (తె) ఎఱ్ఱగలిజేరు; ౪: పావనము. (తె) పచ్చగుంటగలిజేరు.*

శోధన. సం. వి. ఆ. స్త్రీ: చూ, శోధనము.

శోధనము. సం. వి. అ. న. 1. సోదన. (రూ–శోధన.) శుద్ధిచేయుట: దావనము, ధావనము, పరిశీలనము, పరిశుద్ధి, పరిశోధనము, పరీక్ష, శీలనము, శుద్ధి, శోధన, సమ్మార్జనము. (తె). కడుగు–కడ్గు, గాలింపు, తెలుపు, మడుఁగు–మడువు–మడ్గు–మణుఁగు–మణువు, సడిఁగట్టు, వేసవరువు, సుద్ది, సోదన. తద్వి.—క్షాళనము, ప్రక్షాళనము. (తె) కడుగుట; 2. పరిష్కరించుట: పరిష్కారము, పరిష్కృతి; 3: చూ, వెదకుట; 4. మలము: చూ, కమలము. 1.

శోధని. సం. వి. ఈ. స్త్రీ. చీఁపురుకట్ట: చూ, సమ్మార్జని.

శోఫము. సం. వి. అ. పుం. వాఁపు: చూ, శోఫ.

శోథరోగి. సం. విణ: చూ, శోఫరోగి.

శోధించు. సం. స. క్రి. 1. (కడుగుటలోనగువానిచే) శుద్ధిచేయు: తద్వి.—ప్రక్షాళించుటకు:-(తె) కడుగు – కడ్గు - కడువు, తోడయు, సుద్దిచేయు, 2. పరిష్కరించు: చూ, సవరించు. 2; 3: చూ, వెతకు; 4. పరిశోధించు, పరిశీలించు: చూ, విమర్శించు. 1; 5: చూ, సోదించు.

శోధితము. సం. విణ. శోధింపఁబడినది: అపవస్కరము, నిర్ణిక్తము, నిశ్శోధ్యము, మృష్టము, సంసృష్టము, సమ్మృష్టము (చూ, శోభితము. ౭.) తద్వి.—క్షాళితము, ప్రక్షాళితము. తద్వి.—౧. కాలినది:-ఉపచితము, జ్వలితము,

దీప్తము, నిర్దగ్ధము, పరిజ్వలితము; ౨. ప్రకాశించినది:-పరిజ్వలితము; 3. కాల్పఁబడినది: చూ, ప్లుష్టము.

శోధ్యము. సం. విణ. 1. శోధింపఁదగినది; వా. 2. ఆశ్చర్యమైనది: చూ, వింత. 1.

శోనకము. సం. వి. అ. పుం: చూ, శ్యో-శోణ[కము*.

శోఫ. సం. వి. ఆ. స్త్రీ. (పుం. అనికొందఱు)= సోఫు-సోబె: రూ-శోఫము, కిలాసము, శోథము- శోధము, శోపము, శ్వయథువు, సిధ్మ-సిధ్మము. (తె) ఉలుపడ-ఉల్పడ, ఊఁద-ఊఁదు, కులుపు, జోబ, బొల్లి, వాఁపు, సిబ్బియము-సిబ్బెము, సోపు-సోబ-సోబు, సోబియ-సోబె, (రోగము. 1)

శోఫము. సం. వి. అ. పుం. —పై.—

శోఫఘ్ని. సం. వి. ఈ. స్త్రీ: చూ, శోథఘ్ని*

శోఫరోగి. సం. విణ. (న్. ఈ. న్) సోబరోగము గలవాఁడు: చూ, వ్యాధితుఁడు.

శోభ. సం. వి. ఆ. స్త్రీ. 1. వస్త్రభూషణాది పరియుక్తమైనకాంతి: చూ, వెలుతురు. 1; 2. కాంతి: చూ, వెలుతురు. 1; 3. ఇచ్ఛ: చూ, వాంఛ; 4. మిక్కిలిశోభ: చూ, సుషమ. 1.

శోభకృత్తు. అం: చూ, సంవత్సరములు.

శోభనము. సం. వి. అ. పుం. 1: చూ, యోగములు; వా. 2.=సోబనము. గర్భాధానము, చూ, సంయోగము; 3.=సోబాన. పెండ్లిపాట; విణ. 4. సుందరము: చూ, హృద్యము.

శోభనములు. అం: ఒక్కొమురెత్తించుట, వీధులయందు నీళ్ళుజల్లించుట, పూవులనిండించుట, గోడలయందుఁ జిత్రములు వ్రాయించుట, మకరతోరణములు గట్టించుట, ఆట, పాట, వాద్యము. (8)

శోభాంజనము. సం. వి. అ పుం: చూ, శిగ్రువు*.

శోభించు. సం. అ. క్రి. రూ-శోభిల్లు. ప్రకాశించు: చూ, పావణిల్లు.

శోభిల్లు. సం. అ. క్రి. —పై.—

శోభితము. సం. విణ. ప్రకాశమొందినది: జ్వలితము, పరిజ్వలితము, భ్రాజితము, విస్ఫారితము. తద్వి.— ౧. మండినది అనుటకు.— జ్వలితము, పరిజ్వలితము; ౨. ప్రకాశించునది అనుటకు.-ఉల్బణము, తరళము, భాసురము, రోచసము, విలసితము, శుభ్రము; (చూ, వెలుతురు. 1); 3. ప్రకటింపఁబడినది అనుటకు.-ఆవిష్కృతము, ప్రకటితము: (చూ, వ్యంజితము.); ౪. ప్రకాశించుచున్నది అనుటకు.-ద్యోతమానము, భాసమానము; ౫. మిక్కిలిప్రకాశమొందినది అనుటకు.-ఉదర్చి, విరాజమానము, విస్ఫూర్జితము, సుషమ; ౬. గరగరికైనదిఅనుటకు.-వీధ్రము: (చూ, శోధితము); ౭. ప్రకాశముగలదిఅనుటకు.-(తె) పిసాళి.

శోషణము. సం. వి. అ. న. 1. శోషిల్లుట: అస్కందనము, శోషము. (తె) ఇంకుట, ఇంకుడు; పుం. 2.ఒకానొక మన్మథబాణము: చూ, శోణము. 6.

శోషము. సం. వి. అ. పుం. 1. శోఫరోగము: చూ, శోఫ; 2. క్షయరోగము: చూ, హానువు. 4 (రోగము. 1-౧౦); 3: చూ, శోషణము. 1; అం. 4: చూ, శోణము.6; 5: చూ, అస్త్రములు.

శోషించు. సం. అ. క్రి. రూ-శోషిల్లు. 1.చిక్కు: చూ, సొటసొటవోవు; 2. ఎండు: చూ, సొటసొటవోవు.

శోషిల్లు. సం. అ. క్రి.—పై.—

## శౌ

శౌంట్యము. సం. వి. అ. న. కుంఠత్వము, మూఢత్వము: (తె) సొద్దు.

శౌండి. సం. వి. ఈ. స్త్రీ: చూ, పిప్పలి. 1.*. తద్వి.—౧. గజపిప్పలికి.-ఛవ్య; ౨. నీరుపిప్పలికి:-అనంత, విశల్య: చూ, పిప్పలి. 1-3; 3. పిప్పలివేరునకు.-శిరము, సిరము. (చూ, పిప్పలి. 1.)

శౌండికుఁడు. సం. వి. అ. పుం. 1. కల్లువాఁడు: చూ, సురాజీవి; 2: చూ, సమర్థుఁడు.

శౌండుఁడు. సం. విశే. సుమాళి, లొట్టిముచ్చు, తాగుఁబోతు, పాయి, కల్లుత్రాగుటలోనగువానిచే మత్తిలినవాఁడు: చూ, సోమరి.

శౌకము సం.వి.అ.న.చిలుకలగుంపు: చూ, శుకము.

శౌక్తికేయము. సం. వి. అ. న. ముత్యము: చూ, శూలోచ్చయము (రత్నములు. ౧.)

శౌక్లికేయము. సం. వి. అ. పుం. విషభేదము: చూ, సంగరము. 6. [2. శుక్లకర్మము.

శౌక్ల్యము. సం. వి. అ. న. 1. శుక్లభావము;

శౌచము. సం. వి. అ. న. 1. నైర్మల్యము: చూ, సమీచీనము. 2; అం. 2: చూ, పాత్రికగుణములు; 3: చూ, యోగయమాంగములు.

శౌచములు. అం: బాహ్యము, అంతరము (2).

శౌద్ధోదని. సం. వి. ఇ.పుం. శాక్యబుద్ధదేవుఁడు: చూ, బుద్ధుఁడు. 1.

శౌనకీయము. అం: చూ, కల్పసూత్రములు.

శౌరసేని. అం: చూ, ప్రాకృతభాషాభేదములు. (చూ, భాషలు)

శౌరి. సం. వి. ఇ.పుం. కృష్ణుఁడు: చూ, విష్ణువు.1.

శౌర్యము. సం. వి. అ. న. 1. శూరత్వము: చండిమ, ఝు, పరాక్రమము, విక్రమము, వీర్యము. (తె): అగ్గలిక-అగ్గలికము, అలుము, ఇఱువడి-ఇల్వడి, ఉక్కు, ఏడ్తెఱ, కడిఁది, కడిమి-కడ్మి, కదుదు, కలుకు, గట్టి, గురుము, గోహరి, మేలుకు, డాక, దండ, దిటి, పూఁపు, సొంపు, పొనుపు, పోటు, బంటుతనము, బింకము-బింకెము, బిగుపు, బీరము, మగఁటిమి, మగతనము, మగపాటి-మగపాడి, మిటి, మొక్కలము-మొగ్గలము, వడి, వడిగలతనము, వడితనము, వాఁడి-వాఁడిమి, వాని, విడి, వీఁక-వీఁకు, సోము-సోముము; 2: నేర్పు, ప్రౌఢిమము: చూ, సామర్థ్యము. 1.

శౌర్యవంతుఁడు. సం. విశే. దండి: చూ, సమర్థుఁడు.

శౌల్కికుఁడు. సం. వి. అ. పుం. శుల్కాధ్యక్షుఁడు: చూ, సుంకరి. [చూ, స్వర్ణకారుఁడు.

శౌల్బికుఁడు. సం. వి. అ. పుం. రాగిపనివాఁడు:

శౌష్కలము. సం. వి. అ. పుం. ఎండినమాంసముయొక్క వెల: చూ, వెల. 1.

శౌష్కలుఁడు. సం. విశే. రూ-శాష్కులుఁడు. ఎండినమాంసము తినువాఁడు: చూ, శాష్కులికుఁడు.

## శ్చ్యో

శ్చ్యోతము. సం. వి. అ. పుం. జలధార, కాలువ (అనికొందఱు): చూ, స్రవము.

## శ్మ

శ్మశాన కుసుమన్యాయము. అం. ఒకానొక న్యాయము.

శ్మశానము. సం.వి. అ.న.=మసనము: అంకశయ్య, అంతశయ్య (అంతశ్శయ్య), కటము, చితి, మల్లి, చైత్యము, పితృవనము, ప్రేతవనము, రుద్రభూమి. (తె) ఒలికి, ఒలికికాఁడు, ఒలుకులమిట్ట, కాడు, మసనము, వలికి, వల్లకాడు. తద్వి.— శాద్వమతి, చిత-చితి-చిత్య-చిత్యము, చైత్యము. (తె) సాద, సార.

శ్మశానవైరాగ్యము. అం ఒకానొక వైరాగ్యము: చూ, వైరాగ్యములు.

శ్మశ్రువు. సం. వి.ఉ. న. 1:=మీసము. మీస-(సం) వ్యంజనము. (మూతిపై వెండ్రుకలు): చూ, వెండ్రుక; తద్వి.-౧. పెరిగినమీసము గడ్డములకు.-కూర్చము; ౨. గడ్డమును మీసమును.-గడ్డము; ౩. గడ్డమువరకు.-(తె)గడ్డము, గడ్డువ: చూ, చుంబుకము; ౪: (తె) బావురు గడ్డము; ౫: (తె) పిల్లగడ్డము; ౬: (తె) మేఁకగడ్డము; అం. 2: చూ, లక్షణాంగములు. (మీసలు.-కొనలుగలిగి మృదువులై నూత్నములై నదుఃఖి. కపిలవర్ణమైనకూరుఁడగు. తుమ్మెదలవలె నీలములై దీర్ఘములై వరాజేగు. ముందు మీసమువచ్చినపిమ్మట గడ్డము వచ్చిన దీర్ఘాయువగు. వ్యత్యయమైన అల్పాయువగు.)

## శ్యా

శ్యామ. సం. వి. అ. స్త్రీ. 1.=చౌన-చౌమ. యౌవనమధ్యస్థురాలు: చూ, స్త్రీ.(చూ, యౌవనభేదములు.); 2. యమున: చూ, వాఁ్రదిని (నది. (3).); 3: నల్లపిచ్చుక: చూ, శకుంతి (పిచ్చుక); 4. రేయి: చూ, శర్వరి. 1 (రాత్రి. 1.); 5. నల్లతెగడ*: చూ, సర్వానుభూతి; 6. నీలి*: చూ, శ్రీఫలి. 2; 7. పేంకణము*: చూ, సన్నకదుర్రు; 8. బావంజి*: చూ, సోమరాజి; 9. మామెన*: చూ, శారిబ. [రూ-శ్యామాకము.

శ్యామకము. సం. వి. అ. పుం.=చౌమలు: చూ,

శ్యామము. సం. వి. అ. న 1. ఇఁదుప్పు: చూ, లవణము. 1; 2. అయోనామము, ఉషణము-ఊషణము, కఫవిరోధి, కృష్ణము, కేవలద్రవ్యము, కోలకము, ధార్మపత్తనము, మరిచ్యము, మూషణము, వరిష్టము. (తె) మిరియము - మిరెము-మిర్యము: చూ, వేల్లజము. తద్వి. ౧: వేశ్యాకన్య. (తె) పిల్లమిరియము; ౨: (తె) చేలువమిరియము, తోఁకమిరియము; 3: శ్వేతమరిచము. (తె) తెల్లమిరియము; ౪. మిర్యాలచెట్టునకు.—ఉపణము-ఊషణము, వల్లీజము:(చూ, వేల్లజము); పుం. 3. ఆకుపసుపు: చూ, హారితము. 1 (వర్ణము 6—2); 4. నలుపు: చూ, వర్ణము. 6; 5. మబ్బు: చూ, మేఘము. 1; 6. కోయిల: చూ, సాఁకుడుపులుఁగు; 7. అజగ, అవేగి, బుత్రిగంధ, కోతరపుష్పి, క్షుతవిధ్వంసి, గుంజకము, ఛగల, ఛగలాండి, ఛాగలాస్త్రీక, జుంగము, వృద్ధదారకము-వృద్ధదారుకము-వృద్ధదారువు-వృద్ధవారకము. (తె) బొద్ది, బొద్దికూర*; 8. ప్రయాగయందలిమఱ్ఱి*: చూ, స్కంధజము; 9. మామెన*: చూ, శారిబ; విణ. 10. ఆకుపచ్చనిది: చూ, హారితము. 1(వర్ణము.6-2); 11. నల్లనిది: చూ, వర్ణము. 6.

శ్యామలత. సం. వి. అ. స్త్రీ. నల్లతెగడ*: చూ, సర్వానుభూతి.

శ్యామలము. సం. వి. అ. పుం. న. 1 =చౌమన. నలుపు: చూ, వర్ణము. 6; 2. అశ్వత్థము, ఆమలము, కపీతనము, కుంజరాశనము, కుంభజము, కృష్ణావాసము, కేశవాలయము, కేశవావాసము, క్షీరద్రుమము, గజభక్షకము, గజాశనము, గుహ్యపుష్పము, చలదళము, చలపత్రము, చైత్యద్రువు, చైత్యము, చైత్యవృక్షము, చైత్రపాదము, దీర్ఘాయువు, నారాయణము, పవిత్రకము, పిప్పలము, ప్లక్షము, బోధి, బోధిద్రుమము, మంగళ్యము, రోహి, వనస్థ, వహ్నిగర్భకము, వృక్షాదనము, శ్రీవృక్షము, (తె) కండ్లరావి, రాగి-రావి*. తద్వి.—౧. కండ్లరావికి.-అశ్వత్థిక-(అశ్వద్ధిక), అశ్వత్థసన్నిభ, కంబూష, నేత్రాశ్వత్థము. (తె

కండ్లరావి; ౨. గంగరావిక.-క్రిముకము, తూదము, తూలము, పూగము, బ్రహ్మచారి, బ్రిహ్మణ్యము, బ్రిహ్మదారువు, యూపము. (తె) గంగరావి*; విశే. 3. నల్లనిది: చూ, వర్ణము. 6.

శ్యామవర్ణ. సం. వి. ఆ. స్త్రీ. దిరిసెన*: చూ, శిరీషము.

శ్యామలాంబ. సం. వి. ఆ. స్త్రీ.=సోమాలమ్మ. శ్యామలాదేవి: చూ, మహాలక్ష్మి. 8.

శ్యామలాదేవి. సం. వి. ఈ. స్త్రీ. సోమాలమ్మ. 1.—పై—; అం. 2: చూ, దిక్పాలభార్యలు

శ్యామసారము. సం వి. అ. పుం: చూ, వెలిచండ్రి.*.

శ్యామాంగుడు. సం. వి. అ. పుం. బుధుడు: చూ, రాహువు. 1.

శ్యామాకము. సం. వి. అ. పుం.=చామలు. రూ-శ్యామకము: చూ, ధాన్యము. ౨౦.

శ్యామిక. సం. వి. ఆ. స్త్రీ. 1: అంధకారము, అంధము, అంధిక, అకల్పకము, కజ్జలము, కాలిక, ఖలుక్కు, తమము, తమి, తమిస్రము-తామిస్రము, తమసము, తామసి, తిమిరము, ధ్వాంతము, పాణింధమము, మేచకము, వృత్రము. (తె): ఇరులు-ఇర్లు, కప్పు, గుయ్యారము, చీఁకటి, చీఁకు-చీకు, చీకువాలు, మబ్బు, మయిల-మైల. తద్వి.—౧: అంధతమసము(అంధాతమసము), గాఢాంధకారము, తమస్రి, శార్వరము, సంతమసము. (తె): కటికచీఁకటి, గబ్బుచీఁకటి, చిమ్మచీఁకటి, పెంజీఁకటి, పాడిచీఁకటి, ముసక-మసకన, మునిచీఁకటి, ముఠచీఁకటి-ముఠిముఠిచీఁకటి; ౨: తగ్గినచీఁకటికి:— అవతమసము. (తె) కప్పిరి, పాడిచీఁకటి, మసమసన; 3: (తె)కనుచీఁకటి; 2. కందు: చూ, వర్ణము. 6.

శ్యాలకుఁడు. సం. వి. అ. పుం. 1. భార్యతోడఁబుట్టినవాఁడు: రూ-శ్యాలుఁడు- స్యాలకుఁడు-స్యాలుఁడు, కుంభిలుఁడు; అం. 2: చూ, గయాపిండ దానార్హులు.

శ్యాలిక. సం. వి.ఆ. స్త్రీ.భార్యతోడఁబుట్టినది: రూ-శ్యాలిక.

శ్యాలుఁడు. సం. వి. అ. పుం: చూ, శ్యాలకుఁడు.

శ్యావము. సం. వి. అ. పుం. 1. కోఁతివన్నె: చూ, వర్ణము. 6; విశే. 2. కోఁతివన్నెగలది: చూ, వర్ణము. 6.

## శ్యే

శ్యేతము. సం. వి. అ. పుం. 1. తెలుపు: చూ, హరితము. 1 (వర్ణము. 6-౫.); విశే. 2. తెల్లనిది: చూ, హరితము. 1 (వర్ణము. 6-౫.)

శ్యేనము. సం. వి. అ. పుం: కపోతారి, కూరము, గ్రాహకము, ఘాతి, పత్రి, మృగేంద్రచటకము, శశాదనము. (తె) డేగ. తద్వి.—౧: క్షితిజము. (తె) వేసడ-వేసడము-వేస్త్రము; ౨: వారణము. (తె) వయిల-వైల; ౩: (తె) సారణము, సాలువము-సాళువ-సాళ్వము; ౪: (తె) అడుజో-అణుజో, కడుజో-కణుజో: ౫: (తె) ఈలగ్రిద్ద; ౬: (తె) ఓరణము; ౭: (తె) కంచు మించు; ౮:(తె) కడసరము-కణసెరము-కనిసెరము; ౯:(తె) కురుజో; ౧౦: (తె) గిడ్డు-గిద్దు; ౧౧: (తె) చెంచెడము- చెంచెడము- చెంచెడము; ౧౨: (తె) చాఁపగద్ద; ౧౩: (తె) జెలకట్టియ-జెలకట్టె, జెలాకంటె-సెలకట్టియ-సెలకట్టె; ౧౪: (తె) జాలి-జాలియ- జాలె; ౧౫: (తె) జావడము; ౧౬: (తె) తలుకు; ౧౭: (తె) తోఁచిగాఁడు, తోనికాఁడు; ౧౮: (తె) నేలాఁపు; ౧౯: (తె) బయిరి-బైరి; ౨౦: (తె) బాఁజో; ౨౧: (తె) బెళఁ

కు-బెళుకు; ౨౨: (తె) లగడు-లగుడు. (చూ, శక్తి); 2. తెలుపు: చూ, వర్ణము.6; అం. 3: చూ, వ్యూహములు; 4: చూ, సంచారివర్ణ గతాలంకారములు.

శ్యేని. అం: చూ, వృత్తము. 1 ("ర-జ-ర-వ గణములు. 7 యతి. 11 ఛందస్సు.")

## శ్యో

శ్యోనాకము. సం వి. అ. పుం-దుండిగము*: చూ, దూ-శోణకము.

## శ్ర

శ్రంధుఁడు. సం. వి. అ. పుం: చూ, విష్ణువు 1.

శ్రథనము. సం. వి. అ. న. 1. కట్టు: చూ, బంధము. 1; 2. కూరుపు: చూ, సంధానము. 1; 3. విడుపు: చూ, విమోచనము.

శ్రద్ధ. సం. వి. ఆ. స్త్రీ. 1.=వేడ్డు: దీక్ష. (తె) అక్కఱ; 2. ఆసక్తి: చూ, కోరి (వాంఛ); 3.=పడ్డ: చూ, నూటి. 1 (లక్ష్యము. 1.); అం. 4: చూ, శమాదులు.

శ్రద్ధధానుఁడుఁ సం. విణ. శ్రద్ధగలవాఁడు: ఆస్తికుఁడు, శ్రద్ధదాళుఁడు-శ్రద్ధదాళువు-శ్రద్ధాళుఁడు-శ్రద్ధాళువు, శ్రద్ధావంతుఁడు. (తె) అక్కఱగండఁడు, ఓపికగలవాఁడు, పాటుమానిసి-పాట్లమారి.

శ్రద్ధదాళుఁడు. సం. విణ.—పై.—

శ్రద్ధదాళువు. సం. విణ.—పై.—

శ్రద్ధావంతుఁడు. సం. విణ.—పై.—

శ్రద్ధాళుఁడు. సం. విణ.—పై.—

శ్రద్ధాళువు. సం. విణ. 1.—పై.—; ఉ. స్త్రీ. 2. వేవిళ్లుగల ఆఁడుది: చూ, స్త్రీ. (భ్రూణ.); విణ. 3. శ్రద్ధగలది.

శ్రద్ధావతి. అం: చూ, దిక్పాలపట్టణము.

శ్రమణుఁడు. సం. వి. అ. పుం. 1. ఒకానొక యతి: చూ, సన్యాసి; విణ. 2. నింద్యజీవనముగలవాఁడు. [శ్రమపెట్టు-

శ్రమపడు. మి. అ. క్రి. ఆయాసపడు: చూ,

శ్రమపఱచు. మి. స. క్రి: చూ, శ్రమపెట్టు.

శ్రమపెట్టు. మి.స.క్రి: ఆయాసపెట్టు, పరియాసపెట్టు, శ్రమపఱచు. (తె): అలఁగఁజేయు, అలఁచు, అలసటపెట్టు, అల్లటపెట్టు. ఏడాటలాడించు, కాఁకించు. తద్వి.—శ్రమపడు అనుటకు.—(చూ, బానపడు.): అలయు, అలసటపడు, అలుగులపడు, ఓలాకుపడు, గాసిలు-గాసిల్లు, చీకాకుపడు, నలఁగు, పడు, పాటుపడు, శ్రీముడించు, బడలు, బడలుపడు, లంపటపడు, లోలాయపడు, వేసరు-వేసారు, సరమగొను, సేదగొను, (మి)ఆతురపడు, ఆయాసపడు, పరియాసపడు, శ్రమపడు.

శ్రమము. సం. వి. అ. పుం. 1: ఆదీనవము, ఆయాసము, ఆస్రవము, కాశి, క్లమము, క్లాంతి, పరియాసము, వ్యాయామము. (తె): అతలకుతలము-అతలాకుతలము, అలఁత, అలకువ, అలజడి-అల్లడి, అలపు-అలవు, అలయిక, అలసట, (మి) ఆయాసపాటు, ఇజోకు, ఇడుమ, ఓలాకు, కాకు, కుసిగుంపులు, గాసి, చిరాకు, చీకాకు, చెక్కు-చెమర్పు, జెంజాటము, తపతప, డప్పి-దప్పి-డప్పిక, తంట-తంటా, తహతహా, నలఁక-నలఁకువ-నలఁగుడు, నిక్కచ్చి, నెగులు-నెవులు, నొగులు-నొవులు, నొప్పి, నొవ్వి-నొవ్వు-నోవి-నోవు, పాటు, బడలిక, బవసము, బాదరబంది, లంపట, లాయిలాపా.

పడ, వేసట, సరమ, సేద, సోమ. తద్వి.- ౧. దుఃఖరూపమైన విచారమునకు.- వెగలు-వెవులు; ౨. మిక్కిలి అలవు: పరిశ్రమము. (తె) అలవు, ఉటారము, హొంత; 3: చూ, వేదన; 2. అలవాటు: చూ, స్వభావము; 3:=సాము, గడసాదన, గరిడి-గరిడీ. (సం) వ్యాయామము; 4.=చెమట: చూ, స్వేదము; 5.=సరమ. కష్టము: చూ, శోకము; 6.=సొమ్మ. మూర్ఛ: చూ, సొమ్మ; అం. 7: చూ, సంచారిభావములు. ("అమ్మగనిం జూచిన యమ్మగువకునొడలెల్ల నాయాసకలితంబై చంద్రుం జూచిన చంద్రకాంతపు బొమ్మవలె స్వేదబిందు సంపూరితంబయ్యె.")

శ్రయణము. సం వి. అ. న: చూ, శ్రాయము.1

శ్రవణము. సం. వి. అ. న. 1.=చెవి: చూ, శ్రోత్రము; 2: ఆకర్ణనము, శ్రుతి. (తె) వింట-వినికి-విన్కి-వినుకలి-విన్కలి- వినికిడి. తద్వి.—౧. అనుశ్రుతి, ఉపశ్రుతి, చిత్రోక్తి, పుష్పశకటి; ౨: శ్రావణము; 3: కొద్దిగావినుట, సవసవ; అం. పుం, అ. స్త్రీ. 3. తూపురిక్క: చూ, రిక్క; 4: చూ, అధమక్షేత్రములు; 5: చూ, భక్తిరసములు.

శ్రవణగంధ్రములు. అం: చూ, రంధ్రములు.

శ్రవణీయము. సం. విణ. వినఁదగినది: శ్రవ్యము-శ్రావ్యము, శ్రోతవ్యము, సంశ్రవణీయము (అనికొండలు). [శ్రోత్రము.

శ్రవము. సం. వి. అ. పుం, స్. న. చెవి: చూ,

శ్రవిష్ఠ. సం. వి. ఆ. స్త్రీ. ధనిష్ఠ: చూ, రిక్క.

శ్రవిష్ఠాజుఁడు. సం. వి. అ. పుం. బుధుఁడు: చూ, రాహువు. 2.

శ్రవ్యము. సం. విణ. 1. వినఁదగినది: చూ, శ్రవణీయము; అం. 2. (ఇది ప్రబంధాదికము): చూ, కావ్యము. 4.

# శ్రా

శ్రాంతి. సం. వి. ఇ. స్త్రీ.=సేద: అపరతి, ఆగతి, ఉపరతి, ఉపరమము-ఉపరామము, పరిశ్రాంతి, విశ్రమము-విశ్రామము. (తె): ఉడుకువ-ఉడుక్కువ, ఊరట-ఊఱట. (చూ, విరామము. 1.)

శ్రాంతుఁడు. సం. వి. అ. పుం. 1. యతి: చూ, సన్యాసి; విణ. 2. శాంతిఁబొందినవాఁడు; 3. అలసినవాఁడు: మిసిమంతుఁడు.

శ్రాణ. సం. వి. ఆ. స్త్రీ. 1. కాఁపుడుగంజి: చూ, సాదము (1); విణ. 2. కాచఁబడినది: ఇద్ధము, ఉత్తప్తము, తప్తము, ప్రతప్తము, కృతము. (తె) ఉదిరి; 3. పక్వమైనది: చూ, సంస్కృతము. 5.

శ్రాద్ధకర్మము. అం: చూ, శకునరహితములు.

శ్రాద్ధదేవుఁడు. సం.వి. అ.పుం: చూ, యముఁడు.

శ్రాద్ధము. సం.వి. అ. న. 1. కాలపాత్రనియమములచేతఁజేసెడు శ్రాద్ధబోధిత పితృకర్మము. (అంత్యకర్మాదులు.) తద్విశేషములు.— ౧. మొదటివత్సరమున చచ్చినవారింగూర్చి ప్రతిమాసమునను జేయు శ్రాద్ధకర్మము: అన్వాహార్యము, మాసికము; ౨. చచ్చినవారింగూర్చి సంవత్సరాంతమునఁ జేయు శ్రాద్ధకర్మము: సంవత్సరీకము-సాంవత్సరికము. (తె) ఏఁడుడి; 3. చచ్చినవారింగూర్చి ప్రతివత్సరమునను జేయు శ్రాద్ధకర్మము: ఆబ్దికము, ఆర్యకము, తద్దినము, తిథి, దివసము, ప్రత్యాబ్దికము, వైదికము, సాంవత్సరికము- సంవత్సరీకము. (తె) ఏఁడుడి; ౪: చూ, సపిండీకరణము; ౫: చూ, షాణ్మాసికము; ౬: చూ, షోడశము. 2. (ఇందుల విశేషములు.—ఆగ్నేయము, సాత్మ్యము, సంప్రేషణము, మాసికము)

(చూ, కర్మములు.) (చూ, సాంవత్సరికము); విశే. 2. శ్రద్ధతోఁగూడినది.

శ్రాద్ధములయందు మాంసపరిగ్రహము. అం: చూ, కలియుగవర్జ్యములు.

శ్రామము. సం. వి. అ. పుం: చూ, మాసము. 1.

శ్రాయము. సం. వి. అ. పుం. 1. శ్రయణము. ఆశ్రయించుట: చూ, సన్నిధానము. 2; విశే. 2. శ్రీసంబంధమైనది.

శ్రావటికుఁడు. సం. వి. అ. పుం. గొడుగుపట్టెడువాఁడు: ఛాయాకరుఁడు.

శ్రావణము. సం. వి. అ. న. 1. వినిపించుట: చూ, శ్రవణము. 1; అం. పుం. 2. శ్రావణమాసము: చూ, మాసములు.

శ్రావణి. సం. వి. ఈ. స్త్రీ. 1. బోడతరము*: చూ, వాపుష; 2. శ్రవణానక్షత్రముతోఁగూడిన శ్రావణపౌర్ణమి.

శ్రావణిక. అం. శ్రావణమాసము: చూ, సంవత్సరము (మాసములు.)

శ్రావ్యము. సం. విశే. 1. వినఁదగినది: చూ, శ్రవణీయము; అం. 2: అనూచ్యము దృశ్యము శ్రావ్యము అని ద్వివిధము. అందు శ్రావ్యమొకటి. ("చూడఁదగినది దృశ్యము; శ్రావ్యము సర్వశ్రావ్యము నియతశ్రావ్యమునయ్యె సర్వశ్రావ్యము (ప్రకాశము) నియతశ్రావ్యము (స్వగతము) కొందఱు గరినున్నవారికి వినఁబడుట యనియు నందురు.")

## శ్రి

శ్రితుఁడు. సం. విశే. 1. ఆశ్రితుఁడు; 2: చూ, సేవితుఁడు.

## శ్రీ

శ్రీ. సం. వి. ఈ. స్త్రీ. 1.=సిరి-సీ-తిరు. శ్రీదేవి: చూ, లక్ష్మి. 1; 2.=సిరి-సీ-తిరు. సంపద: చూ, సంపత్తి. 1; 3.=సిరి. ఐశ్వర్యము: చూ, సంపత్తు. 1; 4: చూ, త్రివర్గము. 1 (ధర్మార్థకామములు); 5. వృద్ధి: చూ, హెచ్చు. 2; 6. శోభ: చూ, చెలువము. 1; 7. అలంకరణము: చూ, భూషణము. 2; 8. కీర్తి: చూ, సమాఖ్య. 1; 9. బుద్ధి: చూ, వ్యాల్లేఖము. 2; 10: చూ, సరస్వతి; 11. విషము: చూ, సంగరము. 6; 12, ఉపకరణము: చూ, సాధనము. 2; 13. మారేడు*: చూ, శ్రీపర్ణము; పుం. 14. శ్రీయను రాగము: చూ, స్వరము. 2; స్త్రీ. 15. బౌద్ధదేవి: చూ, భార్య. 1—౮౧.

శ్రీకంఠి. అం: చూ, కేసరషాడవజనిభాషలు.

శ్రీకంఠిక. అం: చూ, భిన్నషడ్జకజభాషలు.

శ్రీకంఠుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

శ్రీకరుఁడు. సం. విశే. 1. సంపత్కారుఁడు: చూ, సంపన్నుఁడు; 2. శ్రీరాగము పాడువాఁడు; 3: చూ, విష్ణువు. 1.

శ్రీకారరేఖాప్రోద్ధి. అం: చూ, చిత్రవర్ణములు.

శ్రీకార్యము. సం. వి. అ. న. గుడిపాయపత్తెము (చూ, రపము. 1.) [పు. 2.

శ్రీకాళహస్తీశుఁడు. సం. విశే: చూ, కలింగుఁ

శ్రీకీర్తి. అం: చూ, జన్యతాళములు.

శ్రీకృష్ణాయనమః. అం. (కృష్ణః=కర్షతి=ఆత్మసాత్కరోతి, ఆనన్దత్వేన భక్తానాం మనః పరిణమయతి) భక్తులయొక్క మనస్సును ఆనందమయముగాఁ జేయు వస్తువుకొఱకు నమస్కారము: చూ, ఓమ్.

శ్రీఖండము. సం. వి. అ. పుం.=సిరిగందము. శ్రీగంధము: చూ, వాసన. 1.

**శ్రీగంధము.** సం. వి. అ. పుం.=సిరిగందము. 1: చూ, శ్రీఖండము; అం. 2: చూ, గంధములు.

**శ్రీగర్భుఁడు.** సం. వి. అ. పుం: చూ, విష్ణువు. 1.

**శ్రీఘట్టము.** సం. వి. అ. పుం.=సిరిగట్టు: చూ, శ్రీశైలము. [చూ, స్తన్యము

**శ్రీఘనము.** సం. వి. అ. న. మీఁగడపెరుఁగు:

**శ్రీఘనుఁడు.** సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు.

**శ్రీచూర్ణము.** సం. వి. అ. న: చూ, తిరుచూర్ణము.

**శ్రీతాళము.** సం. వి. అ. పుం ఒకరకము తాడి* కుంతాళము-కుంతాళి, గుడపాకి, గూఢపాకి, తృణపుష్పిక, బృహస్కంధము, మహాతాళి, మృదుఫలము, శరాఫల, శిలాఫల, హింతాళి. (తె) కోఁగాడు. తద్వి.— ౧. తాడికి:—అక్షము, కరపత్రవంతము, కాలము, కుశికము, తరురాజము, తాళ-తాళము-తాళి, పత్రిల, లాంగలము, లేఖ్యపత్రికము, వరాంగన. (తె) తాటి, తాడి-తాడు-తాఁడు; ౨. పెద్దతాడికి.— (మి) రామతాడు; 3: (తె): మునుఁగుఁబోండ*; ౪. తాటిపండువకు:—చోచము; ౫. ఈఁదాడికి: చూ, హింతాలము.

**శ్రీదుఁడు.** సం. వి. అ. పుం. (సంపదనిచ్చేవాఁడు.) 1: అర్థపుఁడు, అర్భకుఁడు, అసిధరుఁడు, ఇచ్ఛావసుఁడు, ఏకకుండలుఁడు, ఏకపింగళుఁడు-ఏకపింగుఁడు, ఏలబిలుఁడు-ఐలబిలుఁడు, ఓ. కిన్నరేశుఁడు-కిన్నరేశ్వరుఁడు, కుండలి, కుతనువు, కుబేరుఁడు, కుహువు, కైలాసనాథుఁడు, కైలాసౌకసుఁడు, గుహ్యకేశ్వరుఁడు, చక్రోద్ధుఁడు, జాతిదైత్యుఁడు, త్రిశిరుఁడు, త్ర్యంబకసఖుఁడు, ధనకేలుఁడు, ధనదుఁడు, ధనాధిపుఁడు, నరవాహనుఁడు, నిధినాథుఁడు, నృపతి, పిశాచకి, పుణ్యజనేశ్వరుఁడు, పౌలస్త్యుఁడు, మనురాట్టు, మనుష్యధర్ముఁడు, యక్షరాట్టు, యక్షుఁడు, రత్నగర్భుఁడు, రాజరాజు, వసువు, వైశ్రవణుఁడు, శ్రీకంఠుఁడు, శ్రీష్ఠుఁడు, శ్వేతోదరుఁడు, సత్యసంగరుఁడు, సరస్వంతుఁడు, సోమఁడు, హర్యక్షుఁడు. (తె): కాయకంటి (కాయకన్నైటి), గిబ్బరౌతుసకుఁడు, గుడ్డికన్నాదుసా, గొల్ల, చోగకాఁడు, జేకన్నీఁడు, జేమూలఱేఁడు, తత్తడిసెక్కుదంట, పయిఁడిఱేఁడు-పైఁడిఱేఁడు-పసిఁడిఱేఁడు, బాబారౌతు, మానిసిరౌతు, ముక్కంటిచెలి, రాజేరాజు-రారాజు-రాఱేఁడు, రొక్కపుదొర, రొక్కములఱేఁడు, లిబ్బిదొర, లిబ్బులకేంటి, వడజక్కెలిక, వానీఁడు; 2: చూ, సంపన్నుఁడు; అం. 3: చూ, దిగధిపతులు. [సర్పము.

**శ్రీధరము.** సం. వి. అ. పుం.=సీదరము: చూ,

**శ్రీధరాయనమః** అం. (శ్రీధరః=శ్రియంధరతీతి) కీర్తివహించిన వస్తువుకొఱకు నమస్కారము: చూ, ఓమ్.

**శ్రీధరుఁడు.** సం. వి. అ. పుం. 1: చూ, విష్ణువు. 1: 2 బుద్ధదేవుఁడు: చూ, సన్యాసి (బుద్ధుఁడు. 1)

**శ్రీనందనము.** అం: చూ, జన్యతాళములు.

**శ్రీనివాసుఁడు.** సం వి అ పుం. 1: చూ, విష్ణువు 1; 2: వెంకటేశ్వరుఁడు. (తె) తిమ్మప్ప, తిమ్మప్పఁడు.

**శ్రీపతి.** సం. వి. ఇ. పుం 1: చూ, విష్ణువు. 1; 2: చూ, రాజు. 1. [వాజ్జే.

**శ్రీపదము.** సం వి. అ. పుం. బోదకాలు: చూ,

**శ్రీపర్ణము.** సం. వి. అ. న. 1: అగ్నిమంథము, అరణి, కటుళ్ళంగాలము, కణిక-గణిక, కాంచనపుష్పి, గంధకుసుమ, గంధపత్ర-గంధపత్రిక, గంధపీతి, గంధపుష్పి, గంధశాక

ము, గంధాఢ్య, గణికారిక, గౌరసువర్ణము-గౌరసౌవర్ణము, జయ, పావకము. (తె): కూరనెల్లి, నెల్లి, తక్కడ-తక్కెడ. తద్వి.--౧: అగ్నికము, అరణి, తపనము. (తె): చిఱునెల్లి, చిన్న నెల్లి; ౨: వనాగ్ని మంథము. (తె): అడవినెల్లి.*; 2. తామర*: చూ, సహస్రపత్రము; పుం. 3. మారేడు*: చూ, శ్రీఫలము.

శ్రీపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. 1. గుమ్మడు*: చూ, సర్వతోభద్ర; 2. టేకు*: చూ, సర్వతోభద్ర; 3. పాఁపరబుడమ*: చూ, సర్వతోభద్ర.

శ్రీపర్ణిక. సం. వి. ఆ. స్త్రీ.—పై.—

శ్రీపాంచరాత్రబ్రాహ్మణులు. అం. వీరు ద్రావిడులలో నొకతెగవారు. ఏకాయన యజుశ్శాఖాప్రవర్తకులు. కాత్యాయన సూత్రానుష్ఠాతలు. వైదికులు. భగవచ్ఛాస్త్రోక్తపంచసంస్కారదీక్షాపరులు. ఆత్మార్థపరార్థయజనముల నారాయణునితప్ప యితరదైవముల నారాధింపని ఏకాంతవైష్ణవులు. వీరుదక్షిణదేశమందు విస్తారముగను క్వచిత్క్వచిదాంధ్ర దేశమునను క్వచిత్ కన్నడ దేశమునను గనుపించుచున్నారు: చూ, ద్రావిడులు.

శ్రీపుత్రము. సం. వి. అ. న. గుఱ్ఱము: చూ, హయము.

శ్రీపుత్రుఁడు. సం. వి. అ. పుం. సిరిచూలి: చూ, మన్మథుఁడు.

శ్రీఫలము. సం. వి. అ. పుం: కందకము, కర్కటాహ్వము, కర్కోటకము, గంధపత్రము, గంధఫలము, గోహరితకి, గోహితము, బిల్వము, మంగళ్యము, మాలూరము, వర్షపాకి. శాండిల్యము, శ్రీపర్ణము, శ్రీవృక్షము, శైలూషము. (తె): బిలువము, మారెడు-మారేడు*. తద్వి —౧. గంధగర్భము. (తె) కొండమారేడు*; ౨. మారేడుపండువకు.—బిల్వము. (తె) బిలువము.

శ్రీఫలి. సం. వి. ఈ. స్త్రీ. 1: అవంత, అమలాకికము, అమృత, అమృతఫల, అసన, అమలాకము-అమలకి, కయస్థ-కాయస్థ, కర్షఫల, కాష్ఠధాత్రీఫలము, కూపాండక, కోరంగము, క్షుద్రజాతిఫలము, క్షుద్రామలకము, గుల్మ-గుల్మి, జాతి, తిష్యఫల, దివ్య, ధన్య, ధాత్రి, మండ, రంగ, రాధ, వయస్థ, వృష్య, శివ. (తె) ఉసిరిక, నెల్లి*. తద్వి.-౧: పుల్లయుసిరిక; ౨: రాచయుసిరిక*; 3. ఉసిరికకాయకు.— గంధమాలిక; 2: అస్పృశ, కాల, కాలి, కుత్సల, కృష్ణ, కేశి, క్రీతకిక, క్లీతకిక, గంధపుష్ప, గ్రామీణ, చండాలి, డోల, దుర్గ, ద్రోణి, నీలము, నీలి-నీలిని, బహుళ, మధుపర్ణి, రంజని-గజని, రేవ, శ్యామ. (తె): అవిరి, నీలి*. తద్వి —౧: అజలోమ, ఆలకము, కేశార్హా. (తె) పెద్దనీలి, పెద్దవిరి; ౨: చండాలిక, విషఘ్ని, విషాణిక, వృష. (తె): చిన్ననీలి.* (చూ, రంజని.)

శ్రీభాసి. సం. వి. ఈ. స్త్రీ=తివాసి. చిత్రాసనము: చూ, సాంకూకము (రల్లకము.)

శ్రీమంతము సం. వి. అ. పుం. 1. బొట్టుగు*: చూ, శ్రీమాన్; విశే. 2. సంపదగలది: శ్లీలము; 3. ఒప్పిదముగలది, వలువు: చూ, హృద్యము. 2.

శ్రీమంతుఁడు. సం. వి. త్. పుం. 1: చూ, విష్ణువు. 1; 2: చూ, శ్రీదుఁడు; 3: చూ, సహస్రాక్షుఁడు; విశే. 4.=సిరిమంతుఁడు, లక్ష్మనుఁడు: చూ, సంపన్నుఁడు; 5. ఒప్పిదముగలవాఁడు: చూ, సజ్జనుఁడు. 2.

శ్రీమతి. సం. వి. ఈ. స్త్రీ.=సీమాటి, భాగ్యశాలిని: చూ, సౌభాగ్యవతి.

శ్రీమలిబ్రాహ్మణులు. అం: చూ. ఘూర్జరబ్రాహ్మణులు. ("ఘూర్జర బ్రాహ్మణులలో

నొక తెగ. శుక్లయజుర్వేదులు. విష్ణుమతస్థులు. వీరిలో ననేక తెగలు కలవు. మాఘుఁడను కవి యీతెగలోని వాఁడు.")

శ్రీమాన్. సం. వి. న్. పుం. 1. తిలకము*, మంజరి, శ్రీమంతము: చూ, నువ్వు (నువ్వులు). తద్వి.—౧. పెద్దనువ్వునకు.—మహాతిలము. (తె) పెద్దనువ్వు; ౨. పొట్టినువ్వునకు—(తె) పొట్టినువ్వు; 3. నూఁబొడికి.—పిష్టకము; ౪. నువ్వుపువ్వునకు.—వజ్రపుష్పము; 2. శ్రీమంతుని బిరుదు; 3. విష్ణుభక్తుల యొక్కయు శ్రీవైష్ణవులయొక్కయు బిరుదు.

శ్రీముఖ. అం: చూ, సంవత్సరములు.

శ్రీముఖము. సం. వి. అ. న. (గురువు మున్నగు పెద్దలువ్రాసిపంపెడు) శుభలేఖ.

శ్రీరంగఁడు. సం. వి. అ. పుం.=సిరంగఁడు. శ్రీరంగనాథుఁడు. (తె).—నంబెరుమాళ్లు, రంగఁడు, సిరంగఁడు-సీరంగఁడు.

శ్రీరంగము. సం.వి.అ.పుం.=సిరంగము. ఉభయకావేరిలమధ్యమునసుండు ఒక దివ్యక్షేత్రము. దీనినే వైకుంఠమందురు: రంగము: చూ, క్షేత్రములు.

శ్రీరమణము. అం:చూ, వృత్తము. 1.(ఇదిరుగ్మవతీఛాయను తొలిచరణమున్ను, దోదకవృత్తఛాయను కడమ చరణములున్ను నడచును.)

శ్రీరాగము. అం: చూ, పురుషరాగములు. (స్వరము. 2.)

శ్రీరామావతారము. అం. (శ్రీరాముఁడు): చూ, అవతారములు. (రావణుఁడను రాక్షసరాజు భూలోకమంతయు జయించెను. వానికందఱును భయపడుచుండిరి. శ్రీరాముఁడు తన భార్యయగు సీతతోను, తమ్ముఁడగు లక్ష్మణునితోను, దండకాటవినిఁ దిరుగుచుండెను. అందే పర్ణశాలలో నొంటిగానున్న సీతను రావణుఁడెత్తుకొని పోయెను. రామలక్ష్మణులు సీతకొఱకు వెదకఁగ సీత రావణుని లంకలో నుండినట్లు తెలిసెను. రామలక్ష్మణులు వానరులసహాయమున సముద్రమును దాఁటి రావణుని, వానికొడుకులు మొదలగు వారినిఁ జంపిఁ సీతనుదీసికొని అయోధ్యకు వచ్చిరి. ఇదియే రామావతారము.

శ్రీరాముఁడు. అం. 1.=సీరాముఁడు. ఏకవీరుఁడు, ఐక్ష్వాకుఁడు, కపిప్రభుఁడు, కపిరథుఁడు, కాకుత్స్థుఁడు, కౌశలేయుఁడు, కౌశికప్రియుఁడు, కౌసల్యాజని, క్షీరకిష్ణుఁడు, ఖరధ్వంసి, దశకంఠజిత్తు, దాశరథి, నాథుఁడు, పురందరుఁడు, రఘునాథుఁడు, రఘురాముఁడు, రామచంద్రుఁడు, రామభద్రుఁడు, రాముఁడు, సీతాపతి. (తె) రాఘవుఁడు, సీరాముఁడు; అం. 2: చూ, మహారాజులు.

శ్రీలము. సం. వి. అ. పుం: చూ, శూలము. 3.

శ్రీలుఁడు. సం. విశే. 1: చూ, సంపన్నుఁడు; 2: చూ, సజ్ఞుఁడు. 2.

శ్రీవత్సము. సం. వి. అ. పుం. 1. విష్ణువు ఱొమ్మునందలి మచ్చ, లాంఛనము: చూ, లక్షణము. 1-౨3; 2. సురంగభేదము: చూ, గంధము. 1.

శ్రీవత్సలాంఛనుఁడు. సం. వి. అ. పుం: చూ, విష్ణువు. 1. [6-2

శ్రీవత్ససగోత్రము. అం: చూ, గోత్రము. 13.

శ్రీవరాహుఁడు. సం.వి.అ. పుం: చూ, విష్ణువు.1.

శ్రీవరుఁడు సం.వి.అ.పుం =సిరివరుఁడు. -పై.-

శ్రీవల్లి. సం. వి. ఈ. స్త్రీ. 1: అటికము, ఊర్ధ్వకము, ఏకాష్ఠీలము, కంటవల్లి, కాకనామము, కాకశీర్షము, కునలి, క్రముపూరకము, పాశుపతము, బకపుష్పము, బకము-బుకము, వల్లిక, వసుకము, వసుపట్టము, వసువు*; 2: చూ, లింగదొండ*.

శ్రీవాసము. సం. వి. అ. పుం. 1: చూ, వృక్షధూపము; 2. తామర*: చూ, సహస్రపత్రము.

శ్రీవృక్షకము. సం. వి. అ. పుం. 1. గుఱ్ఱము ఱొమ్మునందుఁగల సుడి: చూ, సుడి; అం. 2: చూ, శుభావర్తములు.

శ్రీవృక్షకి. సం. వి. న్. పుం. శ్రీవృక్షకమను సుడిగల గుఱ్ఱము: చూ, హయము.

శ్రీవృక్షము. సం. వి. అ. పుం. మారేడు*: చూ, శ్రీఫలము; 2. రావి*: చూ, శ్యామలము. 2; అం. 3: చూ, అశ్వోత్పత్తులు.

శ్రీవృత్తము. అం: చూ, వృత్తము. 1. (పాదమునకు ఒక్కొక్క యక్షరము గురువుగాఁగల మొదటి ఛందస్సునందు పుట్టినవృత్తము. ఉదా.—"శ్రీ-గో-పా-లా")

శ్రీవేష్టము. సం. వి. అ. పుం: చూ, శ్రీవాసము. 1.

శ్రీవైఖానస బ్రాహ్మణులు అం. (వైఖానస బ్రాహ్మణులు): చూ, ద్రావిడులు (ద్రావిడులలో నొకతెగ. వీరు ఏకాయనయజుశ్శాఖీయులు. వైఖానససూత్రానుష్ఠాతలు. వైదికులు. భట్టాచార్యులు అను బిరుదముకలవారు. గర్భచక్రాంకన పరులు. ఆత్మార్థయజనమును శ్రీశాస్త్రోక్త పరార్థయజనముల నారాయణునితప్ప యితరదైవముల నారాధించని ఏకాంతవైష్ణవులు. వీరు ద్రావిడ, ఆంధ్ర కన్నడదేశములం దున్నారు.)

శ్రీవైష్ణవబ్రాహ్మణులు. అం: చూ, ద్రావిడులు ("యజుర్వేదులు కొందఱును, ఋగ్వేదులు కొందఱును, సామవేదులు కొందఱును, శుక్లయజుర్వేదులొక కొందఱును కలరు. ఆశ్వలాయన ఆపస్తంబ బోధాయన ద్రాహ్యాయన కాత్యాయనసత్యాషాఢాదిసూత్రప్రవర్తకులై శ్రీపాంచరాత్రోక్త పంచసంస్కారపరులై వైష్ణవేష్ట్యారులచే శ్రీవైష్ణవులని ప్రసిద్ధిఁజెందినవారు. వీరిలో వడగలా తెంగలయను సంప్రదాయభేదములచే ద్రావిడ ప్రబంధ ప్రాధాన్యముగల వారొకకొందఱును వేదమును ప్రబంధములు రెండును ప్రధానమను వారుకొందఱునునై పురశిఖాదిభేదములతో వర్తింపుచు అందఱును విశిష్టాద్వైత ప్రవర్తకులై యున్నారు.")

శ్రీశైలము. సం. వి. అ. పుం. 1. ఒకశ్రేష్ఠపర్వతము: శ్రీఘట్టము, సిరిగట్టు: చూ, హిమాలయము (పర్వతము); అం. 2: చూ, లింగములు.

శ్రీసంజ్ఞము. సం. వి. అ. న. దేవకుసుమము*: వరాళము: చూ, లవంగము. తద్వి.— లవంగపు పువ్వునకు శృంగారము

శ్రీసర్వదండిని. అం: చూ, తంత్రములు.

శ్రీహస్తిని. సం. వి. ఈ. స్త్రీ. గురుగు, భూరుండి*: చూ, హస్తిని.

## శ్రు

శ్రుతమగు. సం. స. క్రి: చూ, విను. 2.

శ్రుతము. సం. వి. అ. న. 1. వినికి: చూ, శ్రవణము. 2; 2. శాస్త్రము: చూ, శాస్త్రము. 1; విణ. 3. వినఁబడినది.

శ్రుతి. సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, వేదము; 2. చెవి: చూ, శ్రోత్రము; 3. వినికి: చూ, శ్రవణము. 2; 4.=సుతి. సంగీతమందలి మేళగింపు: చూ, సుతి. 2; 5.=సుతి. కంఠస్వరాదులకు సహాయమగు తంత్రి లోనగువాని ధ్వని: చూ, సుతి. 3; 6.=సుతి. ఒలిచి సుతిపోయుట చేర్పఱచిన తోలుతిత్తి: ఉపాంగము. (తె) తిత్తి, సుతి (చూ, సంచి): చూ, సుతి. 4; 7.=సుతి. కొలిమితిత్తి (అనికొందఱు): చూ, భస్త్రి; 8.=సుద్ది. వృత్తాం

శమము: చూ, సమాచారము. 2; 9: చూ, శబ్దము. 2; అం. 10: చూ, రసవదలంకారములు; 11: చూ, అష్టాదశపదార్థములు.

శ్రుతికారి. సం. వి. ఇ. పుం.=నుతివాఁడు, తిత్తినూఁదువాఁడు: చూ, నుతికాఁడు.

శ్రుతులు. అం. (శ్రుతిస్థానములు.) (చూ, ఉచ్ఛ్రితనము): తీవ్రము, కుముద్వతి, దయావతి, ఛందోవతి మందము, రంజనము, రక్తిక, రౌద్రి క్రోధను, వజ్రిక, ప్రసారిణి, ప్రీతి, మార్జని, క్షితి, రక్తా, సందీపనము, ఆలాపి, మదంతి, రోహిణి, రమ్యా, ఉగ్రా, క్షోభిణి. (22)

## శ్రే

శ్రేణి. సం. వి. ఇ. పుం, స్త్రీ. 1: అళి-ఆళి-ఆలి-ఆవళి-ఆవలి, ఛట, ఛాయ, ధోరణి, పంక్తి, పాళి, పిచ్ఛ, నారము, వీచి, వీథి, సరణి. (తె): అంచె (బ), ఓలి, చాలు-చాలుపు-చాల్పు, తరబడి, తరము, తోరణ, దొంతి, దోర, పదుగు, పరి, పవుఁజు-పౌఁజు, బంతి, బారు, మునుము-మున్మ, రాజి, రాజిక, రేక, వంతు, వరుస, సంతతి, సారిది, సాలపు, సారి. తద్వి.—౧. చేక్కులచాలుకు.—(తె) చేక్కులచేలు; ౨. ఉత్పంక్తికి.—ఉత్పంక్తి. (తె) అడుసు, దొంతర-దొంతి, దోర, పేరుపు-పేర్పు, వరుస; 3. క్రిక్కిఱిసిన పంక్తికి.—రాజి. (తె) రేక; ౪. ఇండ్లవరుసకు.—వాటము, వాటిక. (తె) వాడ (చూ, మార్గము. 1.); 2. సమానులైన శిల్పులవరుస: చూ, స్వర్ణకారుఁడు; 3. బొక్కెన: చూ, హరివాణము. (పాత్రము. 6-౨౫.); అం. 4. శ్రేణి, మాల, క్రమము, పరంపర. ౧. ఆరోహశ్రేణి, ఉచ్ఛశ్రేణి; ౨. పరిచ్ఛిన్నశ్రేణి; 3. అవరోహణశ్రేణి; ౪. అవస్మృతశ్రేణి; ౫. అనంతశ్రేణి. మొ.

శ్రేణిక. సం. వి. ఆ. స్త్రీ. గుడారము: చూ, సదనము. 1.

శ్రేణుఁడు. సం. వి అ. పుం. మగధదేశీయ [రాజవిశేషము.

శ్రేయము. సం. వి. స్. న. రూ—శ్రేయస్సు. శమ్. 1: చూ, శుభము. 1; 2. ధర్మము: చూ, సుకృతము. 1; 3: చూ, మోక్షము. 1; 4. ముఖ్యము: చూ, శ్రైష్ఠ్యము: విణ. 5. శ్రేష్ఠమైనది: చూ, శ్రైష్ఠ్యము.

శ్రేయసి. సం. వి. ఈ. స్త్రీ. 1. కరక*: చూ, హరీతకి; 2 గజపిప్పలి*: చూ, పిప్పలి. 1-౨; 3. చిఱుబొద్ది*: చూ, విద్ధకర్ణి.

శ్రేయస్సు సం. వి. స్. న, విణ: చూ, రూ-శ్రేయము.

శ్రేష్ఠసుకు. మి. అ. క్రి: (తె) ఉరు-ఊఱు.

శ్రేష్ఠము. సం విణ ముఖ్యము: చూ, శ్రైష్ఠ్యము.

శ్రేష్ఠవాచకములు. అం: మతల్లిక, మచర్చిక, ప్రకాండము, ఉద్ఘము, తల్లజము. (5)

శ్రేష్ఠి. సం. వి. న్. పుం. 1. కులమునందు శ్రేష్ఠుఁడైనశిల్పి: చూ, స్వర్ణకారుఁడు; 2. కులశ్రేష్ఠుఁడైనవాఁడు: చూ, సజ్జనుఁడు; 3.=సెట్టి కోమటిపేరునకు అనుబంధము: చూ, వైశ్యుఁడు.

శ్రేష్ఠుఁడు. సం. వి. అ. పుం. 1. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు; విణ. 2. మేలిమిఁబొందినవాఁడు: అగ్రగణ్యుఁడు, అగ్రజన్ముఁడు, అగ్రతస్సరుఁడు, అగ్రసరుఁడు-అగ్రేసరుఁడు, అగ్రిముఁడు, అగ్రియుఁడు-అగ్రీయుఁడు-అగ్రుఁడు (అగ్ర్యుఁడు). అనవరార్ధ్యుఁడు-అనవరార్థ్యుఁడు, అనుత్తముఁడు, అనుత్తరుఁడు, ఉత్తముఁడు, ఉదీచ్యుఁడు, ఋషభుఁడు, జ్యాయుఁడు, నాయకుఁడు, పరార్థ్యుఁడు, పారమార్థికుఁడు, పుంగవుఁడు,

పున్నాగము, ప్రధానుఁడు, ప్రబర్హుఁడు, ప్రముఖుఁడు, ప్రవరుఁడు, ప్రవేకుఁడు, ప్రాగ్రహరుఁడు-ప్రాగ్ర్యుఁడు, బృందారకుఁడు, మల్లుఁడు, ముఖ్యుఁడు, యువ, వరిష్ఠుఁడు, వరీయుఁడు, వరుఁడు, వరేణ్యుఁడు, వర్యుఁడు, వీరుఁడు, వృషుఁడు, శార్దూలుఁడు, సత్తముఁడు, సార్థవాహుఁడు, స్థపతి. (తె): అనుఁగు, కన్నాకు, గమికాఁడు, గామిడి, గ్రామణి, జెట్టి, తలకట్టు, దొడ్డవాఁడు, వాఁడెకాఁడు-వాణెకాఁడు, పెగడ-ప్రెగడ-ప్రెగ్గడ-ప్రెవడ, మాసటి-మాసటీఁడు-మాస్టీఁడు, మేటరి, మేటి, మేలుబంతి, మొదటివాఁడు, హాసదు. తద్వి.—ఉత్తమోత్తముఁడు, పరాత్పరుఁడు, వరీయుఁడు. ("చూ, హాసదు. 1.")

## శ్రై

**శ్రైష్ఠ్యము.** సం. వి. అ. న. శ్రేష్ఠత్వము: అకరము, ఉత్కర్షము, ఔత్కృష్ట్యము, కల్యము, కుంజరము, తంత్రము, నాగము, ప్రధానము, లక్ష్మము, లలామము, వీరభద్రము, వ్యాఘ్రము, శమ్, శరము, శ్రేయము-శ్రేయస్సు, సింహము. (తె) ఆణిము, ఎక్కువ, ఒసపరి, తరము, తలకట్టు, నేటు, పచేరణ, మంచి, మిహి, మేలుబంతి-మేల్బంతి. తద్వి.—౧ (విణ) శ్రేష్ఠమైనది:-అంగి, అగ్రణి, అగ్రము-అగ్రిమము-అగ్రియము-అగ్రీయము-అగ్ర్యము, అతిశోభనము. అనవద్యము, అనవరార్థ్యము, అనుత్తమము, అనుత్తరము, అనుపమ, అర్ఘ్యము, అవదాతము, ఉత్తమ-ఉత్తమము, ఉత్కృష్టము, ఉరము, ఏకము, కకుత్తు-కకుదము, కుతూహలము, జ్యేష్ఠము, తిలకము, నాగరికము, నికరము, పరమము-పరము, పరార్థ్యము, పుష్కలము, ప్రథమము, ప్రబర్హము, ప్రశస్తము, ప్రముఖము, ప్రాగ్రహరము-ప్రాగ్ర్యము, భద్రము, ముఖ్యము, వరము, వరేణ్యము, వర్యము, వీరము, వృషభము, శస్తము, శ్రేయము-శ్రేయస్సు, శ్రేష్ఠము, సంస్కృతము, సత్తమము, సత్తు, సారము. (అవ్య):-అ, అభిక్ష్ణము-అభీక్ష్ణము, ఉరు. (తె. వి):-ఎక్కుడు, కన్నాకు, కుంకటి-కూఁకటి, తలమానికము, తల్లి, నయము, నిగగము-నిగారము, పెద-పెద్ద, మిక్కిలి, మిన్న, మిహి, మీసరము, మేటి, మేలు, మేలుతరము, మేలుబంతి-మేల్బంతి, మొగము, రకము, లెస్స, వంచే-వంచేము, వావిరి, సిరాజీ; ౨. మిక్కిలి యరుదైనది:-అపూర్వము, వరిష్ఠము.

## శ్రో

**శ్రోణి.** సం. వి. ఇ ఈ. స్త్రీ: అవరోహము, ఆరోహము, కకుద్మతి, కటకము, కటీరకము, కలత్రము-కళత్రము, కాంచీపదము, ఖల్లము, జ, జఘనము, నితంబము, ప్రోథము. తద్వి.—౧. మొలస్థానమునకు. (తె) మొత్త; ౨. పిఱుఁదులయున్నతికి.- కటిప్రోథము, స్ఫిక్కు; ౩. పిఱుఁదిమీఁదిగుంటను.-కుకుందరము, కూపకము, కూపము. (తె): గుంట-గుంత; ౪. కటిప్రదేశమునకు: కకుద్మతి, శ్రోణిఫలకము. (చూ, మొల. 1.) (ఇది పలకలవలెనుండు శ్రోణి.)

**శ్రోణిఫలకము.** సం. వి. అ. న: చూ, శ్రోణి. ౪.

**శ్రోణుఁడు.** సం. విణ. పిచ్చేకుంటు: చూ, సూరసూతుఁడు.

శ్రోత. సం. విణ. (ఋ. ఈ. ఋ): (తె) వినువాఁడు.
శ్రోతవ్యము. సం. విణ. వినఁదగినది: శ్రవణీయము, శ్రావ్యము.
శ్రోత్రము. సం. వి. అ. న: కర్ణము, కుహరము, ధ్వనిగ్రహము, శబ్దగ్రహము, శబ్దాధిష్ఠానము, శ్రవణము, శ్రవము, శ్రుతి. (తె): ఊలివు లాగ, చెవి, జోనుగ-జోనుగు, లాఁగరి, వీను. తద్వి.— ౧. బయటిచెవికి.—శష్కులి; ౨. చెవి వెనుకటిభాగమునకు.—(తె): పెడ అం. 2: చూ, ఇంద్రియములు.
శ్రోత్రశృంగన్యాయము. అం. ఒకన్యాయము.
శ్రోత్రియబ్రాహ్మణులు. అం: చూ, మైధిలులు (మైధిలులలో నొకతెగ. కృష్ణయజుర్వేదులు సామవేదులు ఋగ్వేదులునై ఆపస్తంబ గోబిల ఆశ్వలాయన శాఖాప్రవర్తకులునై యున్నారు.)
శ్రోత్రియము. సం. విణ. 1. కొద్దిపన్ను (క్విటిరెంటు) గల యీనాముభూమి; అం 2: చూ, ఇంద్రియములు.
శ్రోత్రియుఁడు. సం. వి. అ. పుం. వేదముఁజేదివిన బ్రాహ్మణుఁడు, ఛాందసుఁడు: చూ, స్వస్తిముఖుఁడు. 1.

## శ్రౌ

శ్రౌతము. సం. వి. అ. న. 1. గార్హపత్యాహవనీయ దక్షిణాగ్నులు. (చూ, వహ్ని.): చూ, అగ్నులు; విణ. 2. వేదమువందు విధింపఁబడినది. [గముగల శృఙ్గోపమాభేదము.
శ్రౌతి. సం. వి. ఈ. స్త్రీ. ఇవాదిశబ్దప్రయో
శ్రౌషట్. సం. అవ్య. (స్వాహా, శ్రౌషట్, వౌషట్, వషట్, స్వధా అను నీయైదును దేవతలకు హవిస్సునిచ్చేటయందు వర్తించేను. "అగ్నయే స్వాహా, అస్తుశ్రౌషట్, శిఖాయై వౌషట్, వషట్కరోతి, స్వధా పితృభ్యః".)

## శ్ల

శ్లక్ష్ణుఁడు. సం. విణ: చూ, రూ శ్లక్ష్ణుఁడు.
శ్లక్ష్ణత్వక్కు. సం. వి. చ్. స్త్రీ. ఏఱుజోజి:*: చూ, సుభిక్షు. [సూత్రము. 1.
శ్లక్ష్ణము. సం విణ. సన్నపునూలుపోఁగు: చూ,
శ్లక్ష్ణుఁడు. సం. విణ. రూ—శ్లక్ష్ణుఁడు-శ్లక్ష్ణుఁడు. 1. అల్పుఁడు: చూ, హీనుఁడు; 2: ప్రియంవదుఁడు, ప్రియవాది. (తె). ఇచ్చేకాలమారి, ఇచ్చేకుఁడు, ఇచ్చేగొండి.
శ్లథము. సం.విణ: శిథిలమయినది: జర్జరము-జర్జరితము-జర్జరీకము, శిథిలము. (తె) వదుబాటు.

## శ్లా

శ్లాఘ. సం. వి. ఆ. స్త్రీ: 1. ప్రశంస, మిక్కిలిస్తుతి: చూ, స్తోత్రము; 2. పరిచర్య: చూ, సేవ; 3. ఇచ్ఛ: చూ, కోరి (వాంఛ.)
శ్లాఘన. సం. వి. ఆ. స్త్రీ: చూ, శ్లాఘ. 1.
శ్లాఘనీయము. సం. విణ: చూ, శ్లాఘ్యము.
శ్లాఘించే. సం. స. క్రి. ప్రశంసించే: చూ, స్తుతించే. [నీయము. (తె) మెచ్చే.
శ్లాఘ్యము. సం. విణ. శ్లాఘింపఁదగినది: శ్లాఘ

## శ్లి

శ్లిష. సం. వి. ఆ. స్త్రీ. కౌఁగిలింత: చూ, సంశ్లేషము.
శ్లిష్టము. సం. విణ. శ్లేషతోఁగూడినది.

## శ్లీ

శ్లీలము. సం. విణ. సంపదగలది: చూ, సంపన్నము. 1.

## శ్లే

శ్లేష. సం. వి. అ. పుం. 1. కలయిక: చూ, సంయోగము; అం. 2: చూ, రూ-శ్లేషము; 3. రూ-శ్లేషము. కావ్యగుణములలో నొకటి: చూ, గుణములు, కావ్యగుణములు.

శ్లేషము. అం 1(శ్లేష): చూ, అలంకారము. 3("ఒక వాక్యమునకే యర్థాంతర కల్పనము చేయుట. ఇది ప్రకృత అప్రకృత ప్రకృతాప్రకృత భేదము చే(ద్రి)విధము. ఉ. మమ్ము మాధవుఁడేలుత. ఉ. మాదవ, మాధవ.") ("ప్రకృతాప్రకృతములకు శబ్దమాత్రసామ్యము కలిగి రెండుపక్షములయందు రెండర్థముల నిచ్చునది శ్లేషాలంకారము. ఉదా.—ఉచ్చతరులచే నొప్పమీఱుచు మంజులతలచే మించుకొమ్మల కాకరంబగు నప్పురంబారాముంబు కడింది నొప్పమీఱు". ఇచట సమాన ధర్మము లేకున్నను నగరమునకును నారామునకును నుచ్చతరులచే నొప్పమీఱుచు నిత్యాది శబ్దములు రెండుపక్షములయందు సమానముగా నుండుటవలన శ్లేషాలంకారము. ఉచ్చతరులచేతన్=మిక్కిలి యున్నతులైన వారిచే=పురపరము. పొడవగు చెట్లచే=ఆరామపరము. మంజులతలచే=మృదులత్వముచే, మించుచే=ఒప్పుచున్న, కొమ్మలకు=స్త్రీలకు, ఆనిపురపరము. మంజులతలచే=మృదువగు తీఁగలచే, మించుచే=ఒప్పుచున్న. కొమ్మలకు=వృక్షశాఖలకు. అని యారామపరము."); 2: చూ, శ్లేష. 3.

శ్లేష్మణుఁడు. సం. విణ: చూ, శ్లేష్మలుఁడు.

శ్లేష్మనాడి. వా. వి. కఫనాడి: చూ, వాతనాడి.

శ్లేష్మప్రకృతి. అం: చూ, ప్రకృతిత్రయము.

శ్లేష్మము. సం. వి. న్. పుం. అవలాళము, కఫము, కఫామయము, కల్కము, ఖటము-ఖేటము-ఖేటకము. (తె): కళ్ల-కల్లి-కల్లె, తెమడ. (చూ, రోగము. 1). తద్వి.-చూ, శింఘాణము; అం. 2: చూ, దోషములు.

శ్లేష్మలుఁడు. సం. విణ. శ్లేష్మరోగముగలవాఁడు: శ్లేష్మణుఁడు.

శ్లేష్మాంతకము. సం వి. అ. పుం. 1: చూ, రూ-శ్లేష్మాతకము; 2 ఒకమందు.

శ్లేష్మాతకము. సం. వి. అ. పుం: రూ-శ్లేష్మాంతకము-శ్లేష్మాతము, ఉద్దాలము, కందరటము, కర్బుదారకము, కర్బురటము, కోలకము, గంధపుష్పము, బహువారకము-బాహువారకము, వసంతకుసుమము, శేళుకాటము, శీతము, శేలువు.(తె)—: విరిగి-విరిగె-విరివి-విరిరి-విఱిగి-వితవి.*. (వక్కేరు-సీమవక్కేరు అనియు వాడుక.)

శ్లేష్మాతము. సం. వి. అ. పుం —పై.—

## శ్లో

శ్లోకము. సం. వి. అ. పుం. 1. సంస్కృతపద్యము. ఛందోబద్ధమైన వృత్తము (కూర్చఁబడునది): కారిక, గాథ, ఇ, పద్యము, వృత్తము. (తె): పద్దియము-పద్దె-పద్దెము. (చూ, వృత్తము. 1.); 2. కీర్తి: చూ, సమాఖ్య.

## శ్వ

శ్వగడి. సం. విణ. వేఁటకుక్కల గుంపువాఁడు.

శ్వదంష్ట్రి. సం. వి. అ. స్త్రీ. పల్లేరు*: చూ, స్వాదుకంటకము.

శ్వనము. అం: చూ, తానములు.

శ్వనాడికము. సం. వి. అ. న. అటకమామిడి*: చూ, మామిడి. [చూ, నురియాళువు

శ్వపచుఁడు. సం. వి. అ. పుం. చండాలుఁడు:

శ్వపుచ్ఛన్యాయము. అం. కుక్కతోఁక యెంత వంచికట్టినను వంకర తీఁగదను రీతి.

శ్వభోజనము. అం: చూ, నరకములు.

శ్వభ్రము. సం. వి. అ. న. 1. బెజ్జము: చూ, రంధ్రము. 1; 2. ఏనుఁగునుఁబట్టు పల్లము: చూ, వారి 6. [చూ, శోఫ.

శ్వయథువు. సం. వి ఉ. పుం. వాఁపురోగము:

శ్వవృత్తి. సం.వి. ఇ స్త్రీ. కొలువు: చూ, సేవ. 1

శ్వశితము. అం: చూ, రతిస్థానులు.

శ్వశురుఁడు. సం. వి. అ. పుం. 1 ఆలుమగల తండ్రి: గురువు, పూజ్యుఁడు. (తె): — మామ; వా. 2: చూ, పూజ్యుఁడు. 2.

శ్వశురులు. సం. వి. అ. పుం.(బ). అత్తమామలు.

శ్వశుర్యుఁడు. సం. వి. అ. పుం. 1. మగనిఅన్న: (తె) బావ, బావగారు; 2. భార్యఅన్న: బావ, బావగారు. [(తె) అత్త.

శ్వశ్రువు. సం. వి. ఊ. స్త్రీ ఆలుమగలతల్లి:

శ్వశ్రూభిక్షాన్యాయము. అం. కోడలు లేదనిన దానమునకడ్డుతగిలి అత్త స్వతంత్రురాలై తాను లేదనిన రీతి.

శ్వశ్శ్రేయసము. సం. వి.అ.న. 1: చూ, శుభము.1; 2. సుఖము: చూ, సంతోషము; 3. ముక్తి: చూ, స్వర్గము. 2 (మోక్షము. 1.); విశే. 4. శుభకరము: చూ, శుభము. 4.

శ్వసనము. సం. వి. అ. న. 1: చూ, శ్వాసము.1; పుం. 2. గాలి: చూ, వాయువు; 3. మంగ*: అరాళము, కంఠము, కట (ఫ) హాటకము, కరహాటకము, కులకము, గాలవము, గాళము, ఛగలాండి, జగలము, తస్కరము, పిండి, పిండీతకము, బస్తాంద్రి, మదనము, మరువకము, వృషగంధిక, శల్యము. (తె).— గాడిదగడచుర, చేఁగరాడి, చేఁగరాడివెలికి, మంగ-మ్రంగ. తద్విశేషములు.—౧: కృష్ణపిండీతకము, కృష్ణపిండీరము. (తె) నల్లమ్రంగ; ౨: కరహాటము, శూరము, మహాపిండీతకము, మహాపుత్రజీవి, స్థూలఫలము. (తె): పెద్ద మ్రంగ*; 3 వేమునకు:— (చూ, వేము. 1. *) (ఇందుకొన్ని శీర్షికాపదముల కడ గల "శ్వసనము 2" ను "శ్వసనము 3" అని సవరించుకొనవలయును")

శ్వసథన్యాయము అం. ఒకానొక న్యాయము.

శ్వసితము. సం. వి. అ న. 1. చూ, శ్వాసము.1; 2. బాహ్యరతియందు హస్తతాడనము వలనఁ కలిగిన యొకానొకధ్వని: చూ, స్వరము. 2; అం. 3: చూ, చిబుకక్రియలు.

## శ్వా

శ్వాఫూటము. సం. వి. అ. పుం. బరివెంక*: చూ, శ్వాఘోట.

శ్వాఘోట. సం. వి. ఆ. స్త్రీ —పై.—

శ్వానజిహ్వ. సం. వి. ఆ. స్త్రీ. ఆకుజెముడు*: చూ, సువిరేచని. [ట*: చూ, వాయింట.

శ్వానబర్బర. సం. వి. ఆ. స్త్రీ. కుక్కవాయిం

శ్వానమకరన్యాయము. అం. మొసలి నీటిలో నుండియేనుఁగునైనలాగును. కాని పైకివచ్చిన కుక్కచే భంగపడునను రీతి. [శునకము. 1.

శ్వానము. సం. వి. అ. పుం. కుక్క: చూ,

శ్వానమైథునము. సం. వి. అ. న. 1. కుక్కతిరతి: చూ, సంయోగము; వా. 2. లంకెవీడని చిక్కు. "ప్రవేశేసుఖ మాప్నోతి నిర్గమే ప్రాణసంకటమ్."

శ్వాపదము. సం. వి. అ. పుం. 1. వ్యాఘ్రము: చూ, శార్దూలము; 2. హింసించెడి పశువు.

శ్వావత్పృష్ఠి. అం: చూ, దండవ్యూహములు.

శ్వావత్తు. అం.—పై.— [నూకరము.

శ్వావిధము. సం. వి. ధ్. పుం. ఏదుపంది: చూ,

శ్వాసకాసము. సం. వి. అ. పుం. 1. ఉబ్బసము తోడిదగ్గు: చూ, హనువు. 4 (రోగము. 1_౧౦; దగ్గు. 1.); 2. ఉబ్బసమును పుట్టించెడిదగ్గు: చూ, హనువు. 4 (రోగము. 1–౧౦; దగ్గు. 1.)

శ్వాసబంధము. సం. వి. అ. పుం: యోగము. (తె) ఊపిరికట్టు, ఒగరుపు_ఒగర్పు.

శ్వాసము. సం. వి. అ. పుం. 1: అవి, శ్వసనము. (తె) ఊదుపు-ఊద్పు, ఊపిరి, ఊరుపు_ఊర్పు, గుక్క-గ్రుక్క, గ్రుక్కిలి, సరము. తద్వి.—౧. వేడియూపిరికి:—ఆశుశుక్షణి, ఉష్ణనిశ్వాసము; ౨: ఆశ్వాసము, ఉచ్ఛ్వాసము, ఉద్ఘ్రాహము, ఉద్వహనము, ఊర్ధ్వశ్వాసము, ఘుటము, ప్రాణము. (ప్రాణవాయువు). (తె): ఎగఊపిరి, (చూ, వాయువు); 3: పీనశము-పీనసము, ప్రతిశ్యాయము. (తె): పడిసెము, ముక్కుతెవులు, రొంప; ర: ఊపిరికట్టునకు.-(చూ, రోగము. 1: చూ, హనువు. 4); 2. గాలి: చూ, వాయువు; 3. దగ్గు: చూ, హనువు. 4 (రోగము. 1–౧౦); అం. 4: చూ, లక్షణాంగములు. (ఊపిరి పద్మగంధమైన భూపతియగు.)

## శ్వి

శ్విత్రము.సం.వి.అ.న. తెల్లపులుము: చూ, సితము 1.

శ్విత్రి. సం. విశే. (న్. ఈ. న్) శ్విత్రిరోగముగలవాడు: (చూ, కుష్ఠి).

## శ్వే

శ్వేత. సం. వి. ఆ. స్త్రీ. 1. గవ్య:స్త్రీచూ, వరాటకము. 1; 2. కట్లతీగ*: చూ, శంఖిని; 3. తెల్లకలిగొట్టు*: చూ, స్ఫాలి. 2.

శ్వేతకంటకారి. సం. వి. ఈ. స్త్రీ. 1. తెల్లవాకుడు *: చూ, వాకుడు; 2. శ్లాఘ్యా శ్లాఘ్యగుహోత్కృష్టసారము.

శ్వేతకరవీరము.సం. వి. అ.పుం. తెల్లగన్నేరు*: చూ, హయమారకము.

శ్వేతకాంభోజిక. సం. వి. ఆ. స్త్రీ. తెల్లగురిజె*: చూ, శ్వేతపాకి.

శ్వేతకుటజము. సం. వి. అ. పుం.పాలకొడిస*: చూ, వత్సకము. ౧. [చూ, సుగంధికము.

శ్వేతకుబేరకము. సం. వి. అ.పుం. తెల్లగగ్గెర*:

శ్వేతకేతుడు. సం. వి. అ.పుం: చూ, బుద్ధుడు.

శ్వేతగరుత్తు. సం. వి. త్. పుం. తెలిపిట్ట: చూ, హంస. [చూ, సుషవి.

శ్వేతజీరకము. సం. వి. అ. పుం. తెల్లజీలకఱ్ఱ:

శ్వేతఖురి. అం: చూ, చిత్రవర్ణములు.

శ్వేతతులసి. సం. వి. ఈ. స్త్రీ. తెల్లతొళసి*: చూ, హరిప్రియ.

శ్వేతద్వీపము. సం. వి. అ. పుం. 1. ఇంద్రుని యేనుగు: చూ, హస్తి; 2: తెల్లదీవి (చూ, లంక. 1.); తద్వి.—౧. జంబూద్వీపమునకు.-వర్షము; ౨: సింహళము. (తె) సింగళము. (చూ, ద్వీపములు. లంక. 1.)

శ్వేతపత్రము. సం. వి అ. పుం. 1: చూ, హంస; 2. తెల్లయిరుగుడు*: చూ, హస్తి.

శ్వేతపాకి. సం. వి. ఈ. స్త్రీ: ధ్వాంక్షి, మధుశ్రవ, శిఖండిని, శ్వేతకాంభోజిక. (తె): తెల్లగురిగింజ—తెల్లగురిజె*. తద్వి.—౧. గురి

వెందకు.—అంగారవల్లి - అంగారవల్లిక, అజ్ఝటాఫల, ఉత్తుండిక, కణిచి-కణీచి-కనీచి, కాంచి, కాంభోజి, కాకచించ-కాకచించి-కాకచించిక, కాకజంఘ, కాకణంతి-కాకణంతిక, కాకతిక్త, కాకతుండి-కాకతుండిక, కాకదత, కాకనచి, కాకనాసిక, కాకపీలి, కాకపీలువు, కాకధంజి, కాకరక్త, కాకస్వాహా, కాకాదని, కుంచిక, కృష్ణచూడిక, కృష్ణరక్తకము, కృష్ణరక్తిక, కృష్ణల, కృష్ణలకము, కృష్ణశీర్షక, గుంజ, చించి, చూడామణి, తామ్రిక, తిలబీజ, తులాబీజము, మార్కవల్లి, వరాసవ, వాయసి, శార్ఙ్గేష్ట, శితిక, శిలాపాకి, శీర్షాహ్వ, సప్తల. (తె) గురిగింజే-గురుగింజే-గురిజే-గురివెంద; ౨. బండిగురివెందకు.—అంగారవల్లి - అంగారవల్లిక, ఉత్తండకి, కాంభోజి, కాకతిక్త, కాంతుండిక, గార్గేష్ట, మాధవి, వాసంతిక. (తె)బండిగురిగింజే-బండిగురివెంద- బండిగురుగింజే- బండిగురువెంద; 3. పూలగురివెందకు.—అతిముక్తకము-అతిముక్తము, ఉదుంబరము, కపిళ—కపిళి, కాముకకాంత, కాముకము, పుండ్రకము-పుండ్రము, మాధవి, లత, వసంతదూతి, వరాశ్రియము, వాసంతి. (తె): పూలగురిగింజే_పూలగురివెంద*; ౪: అధ్యతము, కాలగుంజ, కృష్ణకాంభోజి, కృష్ణపాకి, కృష్ణల, కృష్ణలకము, శితీశని. (తె): నల్లగురిగింజే*; ౫: కాకిణి. (తె) ఎఱ్ఱగురిజే*. (ఇదె గురివెందఅని కొందఱు) [చూ, వెంపలి.

శ్వేతపుంఖ. సం. వి. ఆ. స్త్రీ. తెల్లవెంపలి*:

శ్వేతపుష్పము. సం. వి. అ. పుం: అవగణము, అశ్మరీఘ్న, కుమారకము-కుమారము, కృష్ణతాలము, తమాలము, తిక్తశాకము, పీతపుష్పము, మారుతాపహ, వరణము-వరుణము, శేలుద్రుమము, సేతువు. (తె): ఇనుకమ్రాను, ఉలిమిడి-ఉలిమిరి, మావెలఁగ, మొగలింగ.*.

శ్వేతబాహువు. అం: చూ, చిత్రవర్ణములు.

శ్వేతబిందుకము. సం. వి. అ. పుం. నిష్పావము అను పైరుధాన్యము (ఇవె అనుములు): చూ, ధాన్యము. [చూ, హింగుళి.

శ్వేతబృహతి. సం. వి. ఈ. స్త్రీ. తెల్లములక*:

శ్వేతమరిచము. సం. వి. అ. న. 1. మునగవిత్తు: చూ, శిగ్రువు; 2. తెల్లమిరియము: చూ, శ్యామము. 2.

శ్వేతము. సం. వి. అ. న. 1. వెండి: చూ, లోహము. 1; 2. తెలుపు: చూ, వర్ణము. 6; 3. ఒకద్వీపము: చూ, లంక. 1; 4. కైలాసపర్వతము: చూ, హిమాలయము (చూ, పర్వతము. ౯.); 5. తెల్లపులుము: చూ, శ్వేత్రము; 6. సీసము: చూ, లోహము.1-౬; 7. శంఖము: చూ, సంకు. 1; 8. తెల్లమబ్బు: చూ, స్తనయిత్నువు (మేఘము. 1); 9: చూ, దివభాగములు (వాసరము); 10: చూ, మృగమదము; విణ. 11. తెల్లనిది: చూ, వర్ణము.6; అం. 12: చూ, వర్షపర్వతములు. 1-2;

శ్వేతముఖుఁడు. సం. విణ: చూ, వరంగి.

శ్వేతమృగాండజము. సం. వి. అ. న: చూ, మృగమదము. తద్వి.— ౧. కస్తూరికి:_లత.

శ్వేతయావకము. సం. వి. అ. పుం. చీరపేను: చూ, యావకము. [విష.

శ్వేతవచ. సం. వి. ఆ. స్త్రీ. తెల్లవస*: చూ,

శ్వేతవాహనుఁడు. సం. వి. అ పుం. 1. అర్జునుఁడు: చూ, శుభదేహుఁడు; 2. చంద్రుఁడు: చూ, హిమాంశువు. [చూ, సర్షపము.

శ్వేతసర్షపము. సం. వి. అ. పుం. తెల్లావలు:

శ్వేతసురస. సం. వి. ఆ. స్త్రీ. తెల్లవావిలి*.

(సం): భూతవేశి. (తె) పుల్లవావిలి: చూ, వావిలి.

శ్వేతహయము. సం. వి. అ. పుం. ఇంద్రుని గుజ్జము: చూ, హయము.

శ్వేతుఁడు. సం. వి. అ. పుం. 1. శుక్రుఁడు: చూ, రాహువు. 2; 2: చూ, సితుఁడు.

శ్వేతేక్షువు. సం. వి. ఉ. పుం. తెల్ల చెఱకు*: చూ, సుకుమారము. 1-౨.

శ్వేతోత్పలము. సం. వి. అ. న. తెల్లకలువ*: చూ, సహస్రపత్రము.

శ్వేతోదరుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు: చూ, శ్రీదుఁడు.

## ష

ష. ఒకయక్షరము. అం. 1: చూ, మూర్ధన్యములు (మూర్ధము=తల) (చూ, ఋ. 17.); 2. చూ, ఋూ. 21; 3: చూ, ఊష్మములు.

షండత్వము. సం. వి. అ. న: క్లీబము, నపుంసకత్వము, వర్షము, షండము. (తె) ఊబ, పేడితనము.

షండము. సం. వి. అ. పుం, న. 1. రూ-శండము. తామరపువ్వులోనగువాని సమూహము. (భ్రమరములకు మకరందము నిచ్చేవది): చూ, సహస్రపత్రము; పుం. 2. ఆఁబోతు: చూ, వృషభము. 1; న. 3: చూ, షండత్వము; పుం. 4. పేడి: చూ, హెగ్గడి. 2.

షండుఁడు. సం. వి. అ. పుం.=సన్నగండు. (రూ-శండుఁడు.సండుఁడు): చూ, హెగ్గడి 2

షటి. సం. వి. ఈ. స్త్రీ. గంట్లకచోరము*: చూ, షడ్గ్రంథ.

షట్కము. సం. వి. అ. న.=చేక్కు: ఋతువు, కర్మము, కారకము. (తె): ఆఱు, ఇత్తిగ-ఇరుతిగ-ఇత్తిగ, ఇరుమూఁడు, ఐదునొకటి, చేక్కు; ఆఱంకములుగలవి.- చక్రవర్తులు, రసములు, శరీరాంగములు, శాస్త్రములు, వాద్యములు, ఋతువులు, మతములు, అరివర్గములు, కర్మములు, ఈతిబాధలు, గుణములు (సంధీత్యాది), శమాదులు, గుణములు (శక్త్యాది), ఐశ్వర్యములు, అభిజ్ఞలు, విద్యలు, కారకములు, కాండలు (కాండములు), వర్గములు, శకములు, చక్రములు, లక్షణములు, తాళాంగములు (అంగప్రాణములు), తాళమార్గములు(మార్గప్రాణములు), వేదాంగములు, స్త్రీగతుకులు, ఆతతాయులు, భావవికారములు, వంధ్యలు, ఉపాయములు, ఊర్ములు, ప్రాకృతభాషాభేదములు, అకృతసాక్షులు, స్త్రీగనములు, షట్కర్మములు, షట్కాలములు, షడ్లింగములు, షట్కాళీలు. జాతకభాగమున:- షష్ఠాష్టమవ్యయములు, షడ్వర్గు, షడ్బలము ఇత్యాది.

షట్కర్ముఁడు. సం. వి. న్. పుం. యజనయాజనాధ్యయనాధ్యాపన దానప్రతిగ్రహము లనెడు షట్కర్మములుగల స్మార్తబ్రాహ్మణుఁడు, కృత్స్నుఁడు: చూ, స్వస్తిముఖుఁడు.

షట్చక్రములు. అం: చూ, చక్రములు. (అజ్ఞాతచక్రము అని మఱియొకటిగలదు.)

షట్తారక. సం.వి.అ స్త్రీ.కృత్తిక: చూ,రిక్క. 1.

షడ్జగ్రామగత మూర్ఛనలు. అం: తారమంద్ర, రజని, ఉత్తరాయత, శుద్ధషడ్జ, మత్సరకృత్తు, అశ్వక్రాంత, అభిరుద్గత (7).

షడ్జగ్రామము. అం: చూ, గ్రామములు.

షడ్జభాష. అం: చూ, భిన్నషడ్జకజభాషలు.

షట్తాళము. అం: చూ, జన్యతాళములు.

షట్పద. అం: చూ, వృత్తము. 1. (ఇంద్రగణములాఱును, ఒక చంద్రగణమును గలిగి మూఁడవ గణాద్యక్షరము ఆఱవగణాద్యక్షరము యతిగలది.)

షట్పదము. సం. వి. అ. పుం: (ఆఱుకాళ్లు గలది.): అళి, అధిపికము, అళివకము, ఇం

దిందిరము, కలానునాది, కలాలాపము, కాలానునాది, కింకిరము, కృష్ణదేహము, గంధమాదనము, గంధవాహము, గాతువు, గుంజకృత్తు, ఘుండము-ఘూండము, చంచరీకము. ద్విరేఫము, పుష్పంధయము, పుష్పకీటకము, పుష్పలిహము, బంభరము, భసలము, భృంగము, భ్రమరము, భ్రమరకము-భ్రమరము, మధుకరము, మధుకేశటము, మధుద్రిము, మధుపము, మధులిహము, మధువ్రతము, మధుసూదనము, మిళిందము, రేణువాసము, రోలంబము-లోలంబము, శిలీముఖము, శైలేయము, సారంగము. (తె. ప):-జుంటముక్కాలి, జమలిముక్కాలి-జమిలిముక్కాలి, తుమ్మెద, తేటి, తేనియతిండి-తేనెతిండి, నెరయొంటరి, పగడవౌవంచేయడుగులుగల పక్కి, బమపుర్వు, బమి, మరునల్లి, ముద్దుగలకాళ్లపురువు, మొగరంబము, విరతేనెత్రావుడు, రేతలి. తద్వి.—కంటక, గండోలి-గంధోలి గృహిణి. (తె):-ఎఱ్ఱతుమ్మెద; ౨: భృంగరాజము. (తె): గండుతుమ్మెద, మానిఁగ.

షట్పదాహము. సం. వి. అ పుం: చూ. సంపెఁగ. *.

షట్పల. అం: చూ, ఘృతములు.

షట్పలి. సం. వి. ఇ. స్త్రీ: (తె) ఆఱుపలము-ఆఱ్పలము. [(షట్పితాపుత్రితాళము).

షట్పితాపుత్రిక. అం: చూ, తాళకళలు.

షట్ప్రజ్ఞుఁడు. సం. వి. అ. పుం: చూ, విటుఁడు.

షట్ప్రత్యయములు. అం: ౧ వృత్తసంఖ్య, ౨ ప్రస్తారము. ౩ నష్టలబ్ధి, ౪ ఉద్దిష్టము, ౫ గురులఘుక్రియ, ౬ అధ్వవిభాగము. (6)

షట్ప్రస్థి. సం. వి. ఇ. స్త్రీ. ఆఱుకుంచములు.

షట్స్వరయుక్తరాగములు. అం (షాడవములు): చూ, రాగములు.

షట్సుతాపుత్రతాళము. అం. (ఇది అఘోరమునఁబుట్టిన షట్సుతాపుత్రతాళము): చూ, ముఖ్యకళాప్రాణము. (చూ, తాళకళలు).

షడభిజ్ఞుఁడు. సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు.

షడాననుఁడు. సం. వి. అ. పుం. షణ్ముఖుఁడు: చూ, స్కందుఁడు.

షడూషణము. అం: పంచకోలము (శుంఠి, చవ్యము, మోడి, పిప్పళ్లు, చిత్రమూలము) తో మిరియము చేర్చిన షడూషణము.

షడ్గుణములు. అం: (చూ, గుణములు): చూ, సంధి.

షడ్గ్రంధ. సం. వి. ఆ స్త్రీ. 1: రూ-షడ్గ్రంథి-షడ్గ్రంధిక, గంధమూలి, వధువు, షటి. (తె): గంట్లకచోరము. తద్వి —౧: కచోరి-కచ్చూరము-కచ్చుర-కచ్చూరకము-కచ్చూరము- కర్చూరకము- కర్చూరము, కర్పూరకము-కర్చూరము-కర్చము, కాల్యకము, గంధమూల- గంధమూలము- గంధమూలి-గంధమూలిక, గంధాహ్వము, గంధాళి, చీరము, చీరి, చోరకము, తస్కరి, ద్రావిడకము-ద్రావిడము, షర్ణి, పలాశి, పలాశము-పాలాశము, వేదముఖకము-వేధముఖ్యకము, శటి-శఠి, సామసంభవము.—(తె): ఒఱ్ఱకసింద, కచోరకము- కచోరము, కప్పురపుసెండ*. తద్వి.—౧. అడవికచోరమునకు — గంధమూలము; ౨. నల్లకచోరమునకు —(చూ, రాజాగ్వము. 1-౧3. (ఇదె చోరమను గ్రంధ్యము అనికొందఱు.); ౩. కొండబెండకు.—క్రోధన, పిశున, చండ, చర్మచోర, గంధమూలము, వంద. (తె): కొండబెండ. *; 2. వస*: చూ, విష.

షడ్గ్రంథము. సం. వి. అ. పుం. గంట్లకారుగు.*. చూ, శాదఘ్నము. [చూ, రూ-షడ్గ్రంథి.*:

షడ్గ్రంథి. సం. వి. ఈ. స్త్రీ. రూ-షడ్గ్రంధిక:

షడ్జకైశిక. అం: చూ, జాతులు. (అంశములు.)

షడ్జమధ్యము. అం.—పై.—

షడ్జము. సం. వి. అ. పుం. 1.ఒకస్వరము: చూ, స్వరము. 2.(షడ్జము:-షట్=నాశిక, కంఠ, వక్షు, తాలు, జిహ్వా, దంతములను నీయాఱు స్థానములందు, జము=పుట్టినది): చూ, సప్తస్వరములు (సంగీతసర్వములు.)

షడ్జోదీచ్యత. అం: చూ, జాతులు (అంశములు)

షడ్ఢకుఁడు. సం వి. అ. పుం =సడ్డకుఁడు. తోడియల్లుఁడు: చూ, సడ్డకుఁడు.

షడ్బలము. అం: (స్థాన, దిక్, చేష్టా, కాల, దృక్, నైసర్గికబలములు) (6).

షడ్బిందువు. సం. వి. ఉ. పుం. 1.మండ్రిగబ్బ: చూ, వృశ్చికము. 1; 2: చూ, విష్ణువు. 1.

షడ్భాగము. సం వి. అ. పుం. 1. కప్పము: చూ, సిస్తు. 1; 2. మిడుఁగుఱు: చూ, వహ్ని. 1-౧౪.

షడ్వర్గపురి. అం: చూ, పురులు.

షడ్వింశతి. సం. స. ఇరువదియాఱు.

షడ్వింశబ్రాహ్మణము. అం. ఇందు 6 ప్రపాఠకములు, 68 ఖండములు, 520 గ్రంథములు గలవు. (చూ, సామవేద బ్రాహ్మణము; బ్రాహ్మణము.)

షణ్ముఖి. అం: చూ, ముద్రలు.

షణ్ముఖుఁడు. సం.వి.అ.పుం: చూ, షడాననుఁడు.

షరతు. వా. వి. 1. యేర్పాటు; 2. కాలపరిమితి; 3. ఒడంబడికె; 4. హద్దు.

షరా. వా. వి. (రిమార్కు.) 1. చిట్టచివర వ్రాయువాక్యములు; 2. అనుబంధము.

షరాఖత్తు. వా. వి. పాలికాఁపుఁతనము.

షరాబు. వా. వి. 1. నాణ్యాదులనుకొని అమ్ము వర్తకుఁడు; 2. కోఠీదారుఁడు; 3. సాహుకారు; 4. చిల్లరమార్చువాఁడు; 5.ధనికుఁడు.

షరాయి. వా. వి. లాగు: చూ, వస్త్రము. 1-౧౦.

షర్టు. వా. వి. లోపలిధరించేచొక్కాయి: చూ, వస్త్రము. 1-౯.

షర్బత్తు. వా. వి. చెలువనిమ్మేతియ్యనిపానకము.

షష్టి. సం. స. 1. అఱువది (60) (రూ-షష్ఠిఅని కొందఱు); ఈ. స్త్రీ. 2: చూ, పార్వతి. (రూ-షష్ఠి అని కొందఱు.)

షష్టిక. సం. వి. అ. స్త్రీ.అ. పుం. అఱువదిదిన ములలో పండెడుధాన్యము: చూ, స్తంబకరి (ధాన్యము.) [ (పొలము.)

షష్టిక్యము. సం. విశ. షష్టికలు పండునది

షష్ట్యంశ. అం: చూ, షోడశవర్గ ("లగ్నమును 60 సమభాగములు చేయవలెను. అట్లు చేసిన షష్ట్యంశములగును. షష్ట్యంశ కనుఁగొనవలసిన గ్రహమేలగ్నమునందున్నదో ఆ భాగము నందుండెనో తెలుసుకొనవలెను. అట్టిగ్రహమున్న రాసి యోజరాసియైయినయెడల మొదటిదగు ఘోరాంశము మొదలుగను యుగ్మరాసియయినయెడల నఱువదియవదగు నిందురేఖాంశము మొదలుగను, గ్రహమున్నదభాగమునందున్నదని కనుఁగొనఁబడెనోయన్నద భాగము షష్ట్యంశ యనఁబడును): (చూ, షష్ట్యం (ష్ట్యం) శములు.

షష్ట్యం(ష్ట్యం)శములు. అం. ఇవి60:-ఘోరాంశము, రాక్షసాంశము, దేవభాగాంశము, కుబేరాంశము, రక్షోగణాంశము, కిన్నరాం, భ్రష్టాం, కులఘ్నాం, గరళాం, అగ్నిసంఘాం, మాయాం, ప్రేతపురీశాం, అపాంపత్యం, దేవగణాం, కాలాం, ఆదిత్యాం, అమృతాం, చంద్రాం, మృద్వం, కోమలాం, పద్మాం, లక్ష్మీశాం, వాగీశాం, దిగంబరాం, దేవాం, ఇంద్రాం, కలినాశాం, క్షితీశ్వరాం, కమలాకరాం, మందాత్మజాం, మృత్యాం, కాలాం, దేవాగ్న్యం, ఘోరాం, అమయాం, కంటకాం, సుధాం, అమృతాం, పరిపూర్ణచంద్రాం, విప్రప్రదష్టాం, కలినాశాం, ముఖ్యాం,

వంశక్షయాం, ఉత్పాతకాం, కాలరూపాం, సౌమ్యాం, మృద్వం, సుశీతలాం, దంష్ట్రికరాళాం, ఇందుముఖాం, ప్రవీణాం, కాలాగ్న్యం, దండాయుధాం, నిర్మలాం, శుభాం, అశుభాం, అతిశీతలాం, సుధాపయోధ్యం, భ్రమణాం, ఇందు రేఖాంశములు (60) (ఈ అంశములలో అంశనామమునుబట్టి వాటికి సమమైన శుభాశుభఫలములను జూచుకొనవలయును.)

షష్ఠము. సం. విణ. ఆఱవది. (షట్కముఅనికొందఱు).

షష్ఠి. సం. వి. ఈ. స్త్రీ. 1. పక్షమునందు ఆఱవతిథి: చూ, హరివాసరము; 2. రూ-షష్టి. గౌరి: చూ, పార్వతి.

షష్ఠీవిభక్తి. అం. "కి-కు-యొక్క- లో- లోపల": చూ, విభక్తులు.

షహరు. వా. వి. పట్టణము.

## షా

షాడబము. సం. వి. అ. పుం. మధురాదిరసము.

షాడవము. సం. వి. అ. పుం. ఆఱుస్వరములు గలరాగము: చూ, స్వరము. 2.

షాడ్గుణ్యము. అం. 1. ఐశ్వర్యవీర్యాది భగవంతుని షడ్గుణములు; 2. సంధివిగ్రహాది రాజషడ్గుణములు: చూ, గుణములు. [ననుఁడు.

షాణ్మాతురుఁడు. సం. వి. అ. పుం: చూ, షడా

షాణ్మాసికము. సం. వి. అ. న. ఆఱవనెలయందుఁజేసెడు మాసికము: చూ, శ్రాద్ధము. 1.

షికారీ. వా. వి: చూ, వేఁటకాఁడు.

షికారు. వా. వి. 1: చూ, వేఁట; 2. దేహపరిశ్రమకును, చల్లగాలికినిఁబోవుట: చూ, సంచారము. (షైరందురు).

షిద్గుఁడు. సం. వి. అ. పుం: చూ, విటుఁడు.

## షు

షుమారు. వా. వి.1.సుమారు;2. ఒడలెఱుంగమి.

షురువు. వా. వి. ఆరంభము.

## షో

షోడశకర్మములు. అం: చూ, కర్మములు.

షోడశదళపద్మబంధము. అం: చూ, శబ్దాలంకారములు.

షోడశమహారాజులు. అం: చూ, మహారాజులు.

షోడశము. సం. వి. న. త్రి. 1. పదునాఱు; వా. 2. మరణించిన వారికి పదునొకండవ రోజునఁజేయు శ్రాద్ధము: చూ, శ్రాద్ధము; విణ. 3. పదునాఱవది. (పదునాఱంకములు గలవి:—మహారాజులు, కర్మములు, ఉపచారములు, మహాదానములు, హేయగుణములు, వికారములు, కళాస్థానములు, దానములు, మానసికపూజాకుసుమములు, ఋత్విజులు, చంద్రకళలు ఇత్యాది)

షోడశవర్గు. అం: ౧ క్షేత్రము, ౨ హోర, 3 ద్రేక్కాణము, ౪ చతుర్థాంశ, ౫ సప్తమాంశ, ౬ నవమాంశ, ౭ దశమాంశ, ౮ ద్వాదశాంశ, ౯ షోడశాంశ, ౧౦ వింశాంశ, ౧౧ సిద్ధాంశ, ౧౨ భాంశ, ౧3 త్రింశాంశ; ౧౪ ఖవేదాంశ, ౧౫ అక్షవేదాంశ, ౧౬ షష్ట్యంశ. (వీని వివరములా యాపదములకడఁ జూచుకొనవలయును.)

షోడశసంధులు. అం: కపాలసంధి, ఉపహారము, సంతానము, సంగతము, ఉపన్యాసము, ప్రతీకారము, సంయోగము, పురుషాంతరము, అదృష్టతరము, అదిష్టము, ఆత్మామిషము, ఉపగ్రహము, పరిక్రియ, ఉచ్ఛిన్నము, ప

రదూషణము, స్కంధోపనీయము. (16)

**షోడశాంశ.** అం: చూ, షోడశవర్గు. ("లగ్నము 16 సమభాగములు చేయుటయే షోడశాంశ, షోడశాంశఁ గనుఁగొనువలసిన గ్రహమే రాసి యందెన్నవ భాగమునందున్నదోఁ గనుఁగొనవలెను. అట్టి గ్రహమున్న రాశి చరరాసియైనయెడల మేషాదిగను, స్థిరరాశియైన యెడల సింహాదిగను, ద్విస్వభావరాశి యైన యెడల ధనురాదిగను బయిఁజెప్పిన ప్రకారము గ్రహమెన్నవ భాగమందున్నదనిఁ గనుఁగొనఁబడెనో యన్నవరాసి షోడశాంశ. ఆరాశ్యధిపతియే షోడశాంశాధిపతియగును ")

**షోడశార్చి.** సం. వి. న్. పుం. శుక్రుఁడు: చూ, రాహువు. 2-౯.

**షోడశి.** అం: చూ, తానములు (సహీనతానములు.)

**షోరీబ్రాహ్మణులు.** అం: చూ, కపూరియె బ్రాహ్మణులు.

## ష్ఠి

**ష్ఠివనము.** సం. వి. అ. న. రూ-ష్ఠీవనము. ఉమియుట, తూపాడుచేట.

## ష్ఠీ

**ష్ఠీవనము.** సం. వి. అ. న: చూ, రూ-ష్ఠివనము.

## స

**స.** ఒకయక్షరము. సం. వి. అ. పుం. 1. గాలి: చూ, వాయువు; అం. 2: చూ, దంత్యములు; 3: చూ, ఊష్మములు.

సం. ఇది సంస్కృతమునందలి సమ్ అను నుపసర్గమునకు హల్లు పరమగుచో మకారమునకు అనుస్వారము వచ్చిన రూపము. ఇది సంస్కృత విశేష్య విశేషణములకు ముందున్నప్పుడు 'చేక్కని' 'మిక్కిలి' అనియుఁ, క్రియలకు ముందున్నప్పుడు 'చక్కఁగా' ననియుఁ అర్థముగలదియగు చేస్నది. (ఉదా — సంకటము=ఇచేట 'సం' అనునది ధాత్వర్థమును ఇఱుకు అను నర్థమునకు మార్చినది; సంకరము=ఇచేట ధాత్వర్థమును గలిసిపోయినది యను నర్థమునకు మార్చినది; సంకలనము=ఇచేటనిరర్థకమైనది; సంకల్పము=ఇచేట ధాత్వర్థమును మనోవ్యాపారముగా మార్చినది; ఇట్లు సంక్షయము, సంక్షోభము, సంక్షోభించు, సంగుప్తము, సంఘాతము, సంగోపనము, సంఘటన, సంఘటిల్లు, సంఘట్టనము, సంచరించు, సంచలనము, సంచలించు, సంఛన్నము, సంతుష్టి, సంతుష్టుఁడు, సందర్శనము, సందర్శించు, సంపూర్ణము, సంపూర్తి, సంప్రాప్తి, సంప్రాశించు, సంప్రీతి, సంప్రేరణము, సంభ్రాంతము, సంయుక్తము, సంయుతము, సంయోగము, సంరక్షకుఁడు, సంరక్షణము, సంరక్షించు, సంరక్ష్యము, సంరోధము, సంరోధించు, సంవర్ధించు, సంవిభాగము, సంవిభాగించు, సంవేది, సంశుద్ధి, సంశోధనము, సంశోధించు, సంశోధ్యము, సంస్తంభనము, సంస్తంభయిత, సంస్తుతము, సంస్తుతి, సంస్తుత్యము, సంస్థాపనము, సంస్థాపించు, సంస్థాపితము, సంస్మరణము, సంస్మృతి మొ.)

**సంకట.** వా. వి. పణద్రవ్యము: చూ, సరకు.2.

**సంకటగార్దభము.** సం. వి. అ. పుం.=శంకర గాడిద: చూ, హయము (రాసభము.)

సంకటపడు. మి. అ. క్రి. ఇంటప్రపడు: చూ, సంతాపించు. [హింసించు. 2.

సంకటపఱచు. మి. ప్రే. ఇంటప్రపఱచు: చూ,

సంకటపాటు. మి. వి. 1. ఇఱుకుపాటు: చూ, శోకము; 2. కష్టము: చూ, శోకము: 3. దుఃఖము: చూ, శోకము, 4. మనోవ్యథ: చూ, శోకము; 5. విరహవ్యథ: చూ, శోకము; 6. ఏడుపు: చూ, శోకము.

సంకటము. సం. వి. అ న.=సంగడము -పై.-; వా. 7. సవాయిరోగము: చూ, రోగము. 1-౬; 8. తెవులు: చూ, రోగము. 1.

సంకటి. దే. వి. చోడిఅంబలి, తోఁప: చూ, సాదము. (1).

సంకరమగు. మి. అ. క్రి: (తె) అత్తుకొను, ఎవియు, కలిసికొను, కత్తెరఁగలయు.

సంకరము. సం. వి. అ. పుం. 1: (తె) కత్తెర, తొత్తటము; 2:అవకరము, కటంగరము, సంక్రమము. (తె): ఇంటిపెంట, కసవు, కసవుఁగుప్ప, గాదముపట్టు, చెత్త, తుక్కు-తుక్కుడు, పెంట (పనికిమాలినది.=తుక్కుడు; ఎరువుకుప్ప=పెంట). తద్వి.—గడ్డిమేటికి:-చూ, వెంటి; 3 పాలును నీరుకలసిన విధమునవైన అర్థాలంకారముయొక్క పరస్పరసంబంధము; విశే. 4.వర్ణసాంకర్యముగలది: (తె) కత్తెరి;అం.5: చూ,రసవదలంకారములు.

సంకర్షణుఁడు. సం. వి. అ. పుం. బలరాముఁడు: చూ, హలాయుధుఁడు.

సంకలనపుగుఱుతు. వా. మి. వి. ప్లస్సు.( + ): (ఇందుకు వ్యతిరేకము "మైనస్సు.-").

సంకలనము. సం. వి.అ. న. సంఖ్యలనుకూర్చుట: అన్వితము, ఐక్యము, యోజితము. (తె): అంతకము, అంతు, కలపడము, టోకు, తల, మొట్టు, మొత్తము, వెరసి. తద్వి.—లెక్కకలియకూడినది:-యుక్తము, యుతము.

సంకలితము. సం. విశే. 1. కూర్పఁబడినది (సంఖ్య); 2. భూమియందు పాతినది.

సంకలితరత్నాకరము. అం: చూ, భరతశాస్త్రగ్రంథములు.

సంకలియ. వై. వి.=శృంఖలికా: చూ, రూ-సంకెల. (అరదండాలకు.-నిఘ. 7, ఆ.65.)

సంకల్పజన్ముఁడు. సం. వి. న్. పుం: చూ, మన్మథుఁడు.

సంకల్పజుఁడు. సం. వి. జ్. పుం.—పై.—

సంకల్పభవుఁడు. సం. వి. అ. పుం.—పై.—

సంకల్పయోని. సం. వి. ఇ. పుం.—పై.—

సంకల్పము. సం. వి. అ. పుం. 1: ఆకలనము కల్పనము, కుశము, గణన, పరిగణనము, సంస్కారము. (అవ్య): కిము. (తె): (చూ, యోచన); ఎత్తికోలు, ఎనిక-ఎనికె-ఎన్నిక, గడ-గడన, గణుతి. (చూ, యోచన): 2: చూ, యోచన; అం. 3: చూ, ద్వాదశావస్థలు; 4: చూ, అవస్థ.

సంకల్పించు. సం. స. క్రి (భగవంతుఁడు) ఎంచు అనుమానించు, ఆలోచించు, ఊహించు, గమనించు, భావించు, మానసించు, యోచించు,వితర్కించు,సంభావించు. (తె): ఉజ్జగొను, ఉజ్జాయించు, ఎంచు, ఏకతమాడు, చిత్తగించు,తడుము, తలఁచు-తల్చు, తలఁపుచేయు, తలపోయు, మందలించు, మదించు, పగచు,

సంకల్పించుట. అం: చూ, మన్మథావస్థలు.

సంకసుకుఁడు.సం విశే చూ,రూ-సంకుసుకుఁడు.

సంకాశము. సం. విశే.1.సమానమైనది: చూ, సమము.2;2.సమీపమైనది: చూ, సమీపము. 2

సంకిలియ.వై.వి.=శృంఖలికా: చూ,రూ-సంకెల.

సంకీర్ణము. సం. విశే. 1. ఒకటితోనొకటి కలసినది: చూ, సంకులము. 2; 2. వ్యాపించినది, సంకులము: చూ, హిండితము; అం. 3: చూ, శుద్ధము. 6. (సంస్కృత ప్రాకృత

మిశ్రము సంకీర్ణము.); 4: చూ, జాతిక్రియలు; 5: చూ, తాళజాతులు.

సంకు. వై. వి.=శంఖ. 1: కూఁతకైదువు, చిందము, చేట్టువాల్జోదు, నీరుపుట్టువ_నీరుపుట్టువు, లచ్చిదొరబూరఁగొమ్ము, వలమురి, వెలిగుల్ల. (సం): అబ్జము, కంబువు, జలకరంకము, జలజము, దరము, వారిజము, శంఖము, శుక్తి, శ్వేతము,సూచికాముఖము. తద్వి.—౧. అర్జునుని శంఖమునకు.—(సం) దేవదత్తము; ౨. ఇంద్రుని శంఖమునకు.—(సం) ఝుంఘుకము, లాటి; 3. కుబేరుని శంఖమునకు.-(సం) జాతివైద్యము;౪. ధర్మరాజుశంఖమునకు.-(సం) అనంతవిజయము; ౫. యముని శంఖమునకు.-(సం) ఇలింగము; ౬. విష్ణుశంఖమునకు.--వలమురి. (సం)పాంచజన్యము; ౭. శివునిశంఖమునకు.-(సం) కుముదము; ౮. సూర్యునిశంఖమునకు.-(సం)గాంగవరితము; ౯. శ్రేష్ఠమైన శంఖమునకు — (సం) కంబూత్తమము, కంబోజము-కంభోజము-కాంభోజము; ౧౦. వలయాకారపు శంఖమునకు-చేట్టుగుల్ల; ౧౧: అలిచిప్ప, కప్పచిప్ప, కాకిచిప్ప, గుల్ల, చిప్ప. (సం): కంబువు, కృమిశుక్తి, క్షుద్రశుక్తి,జలశుక్తి, వారిజము, శంబుకము-శంబూకము; ౧౨: గటిచిప్ప, చిప్ప, సీపి. (సం): ముక్తాస్ఫోటము, శుక్తి; ౧౩: నత్తగుల్ల, గుల్ల. (సం): కంబువు, క్షుద్రకంబువు, క్షుద్రశంఖము, క్షుల్లకము, జలడింభము, దుశ్చరము, వంకముండుకము, శంఖనఖము, శుక్తి; ౧౪: గవ్వ. (సం) పటము, వరాటము, వరాటిక; ౧౫. తాఁబేటిచిప్పకు:-చిప్ప, చారను. (సం) వరకము; 2.=శుల్క.కన్యాశుల్కము: చూ, శుల్కము. 2; 3. వేశ్యకిచ్చెడు రోయి: చూ, శుల్కము. 3.

సంకుచింపు. సం. అ.క్రి: చూ, రూ-సంకోచించు.

సంకుచితము. సం. విశ. సంకోచము నొందినది: కుంచితము, ముద్రితము, ముకుళితము.

సంకుడు. వై. వి.=శుల్క: చూ, రూ-సంకు. 2-3.

సంకుదారి. వై. వి.=శంఖధారి: చూ, విష్ణువు. 1.

సంకుమదము. సం వి. అ. పుం. జేవ్వాజి: చూ, రాజాగ్వము. 2-౧౪;౪3-(౧.)

సంకులము. సం. విశ. 1. పూర్వోత్తర విరుద్ధమైనది (మాట): చూ, శబ్దము. 2; 2. ఒకటితోనొకటి కలసినది: ఆకీర్ణము, సంకీర్ణము. (తె) సందడి; 3. వ్యాపించినది, సంకీర్ణము: చూ, హిండితము.

సంకులరణము. సం. వి. అ. పుం, న. దొమ్మి: [చూ, యుద్ధము.

సంకులవాఁడు. వా. విశ.=శాంఖిక: శాంఖికుఁడు, కాంబవికుఁడు.

సంకులు. వై. వి. బ. శంఖవలయములు.

సంకువు. సం. వి. ఉ. (స్త్రీ).=జేంగు. జేవ్వాజి, జేవ్వాజిపిల్లి. (సం) మదని.

సంకుసుకుఁడు. సం. విశ: రూ-సంకసుకుఁడు, అస్థిరుఁడు.(తె)కంతిరివాఁడు-కంతిరీవాఁడు.

సంకృతి. సం. వి. ఇ. (స్త్రీ). 1: చూ, ఛందస్సులు; 2. అగ్నిసంకారము: చూ, వహ్ని. 1.

సంకెల. వై. వి.=శృంఖలా. రూ—సంకలియ-సంకిలియ 1. కాలికట్టగు ఇనుపగొలుసు: చూ, శృంఖల. 3; 2. ఏనుఁగుకాలిగొలుసు: చూ, శృంఖలము. 2; 3. చేతియినుపగొలుసు: చూ, శృంఖల. 4.

సంకేతము. సం. వి. అ. పుం. 1: అభిఖ్య, అభిధానము, అభిధేయము, అఖ్య, ఆహ్వ, ఆహ్వయము, గోత్రము, నామధేయము, నామము, ప్రవరము, లక్షణము-లక్ష్మణము, లాంఛనము, సంజ్ఞ, సంవిత్తు, సమాహ్వయము. (తె) పేరు; 2. నిలుకడగలది: ధ్రువము, నియమ-

**సంభావన.** సం. వి. అ. స్త్రీ. 1: చూ, సన్మానము; 2. తలపు: చూ, వాకిలి; 3. ప్రసిద్ధి: అపదేశము, అవిష్కరణము, ఆవిష్కృతి, ఆవిష్క్రియ, ఆసువు, ఖ్యాతి, టంకారము, నిరూఢి, ప్రకటనము, ప్రఖ్యాతి, ప్రతిఖ్యాతి, ప్రథ, ప్రథితి, ప్రసిద్ధయము, ప్రశస్తి, ప్రసిద్ధి, రూఢి, విఖ్యాతి, వ్యాప్తి. (అవ్య) అని. (తె) అల-

అల్ల-పొల్ల, టంకారము, పేరు, మంకు, ప న్నియ-పన్నె, వాసి, వీను. సిస్తు. (చూ. స్పష్టము). తద్వి.-౧. అభిపన్నము, ఖ్యాతము, పరాగము, విఖ్యాతి; ౨. (విశ) ప్రసిద్ధి కెక్కినది అనుటకు.-ఘుష్టము, విరూఢము, పరికాశము, ప్రతీతము, పృథ, ప్రథితి, ప్రశ స్తము, పరిసిద్ధము, పరికటము-ప్రాకటము, పౌరిథము, రూఢము, విజ్ఞాతము, విశ్రుతము, విశారిదము, వ్యాప్తము, విశ్రుతము. (తె) పొలపము. (చూ, సమాఖ్య.); 3. (విశ) ప్ర సిద్ధి కెక్కఁదగినది అనుటకు.-ప్రశస్తము; 4: చూ, దక్షిణ. 1; అం. 5. (సంభావనము): చూ, అలంకారము. 3 (ఇతరుని గుణములు వర్ణించుటకుఁ బిన యశక్తిని సూచించుట. ఉదా.— "నీగుణములు శేషుఁడె యెన్నఁ గలఁడు").

సంభావనము. అం: చూ, సంభావన. 5.

సంభావనీయము. సం. విశ. సంభావింపఁదగినది.

సంభావించు. సం. అ. క్రి. 1. చేకొఁగా తలఁచు: చూ, సంకల్పించు; స. క్రి. 2. సంబాళించు: చూ, సన్మానించు.

సంభావితము. సం. విశ. 1. చేకొఁగా తలఁపఁ బడినది; 2. సన్మానింపఁబడినది.

సంభావ్యము. సం. విశ. సంభవింపఁదగినది: (అవ్య) కిల.

సంభాషణము. సం. వి. అ. న. 1. చేకొఁగా మాటాడుట: చూ, శబ్దము. 2; 2. మాట్లా డుట: చూ, శబ్దము. 2; వా. 3. పరస్పర సంభాషణము: చూ, సల్లాపము.

సంభాషించు. సం. అ. క్రి. చేకొఁగామాటా డు: పచించు, వాచించు, భాషించు. (తె) మాటాడు, వాకుర్చు: చూ, శబ్దించు. తద్వి — పరస్పరము సంభాషించు: చూ, సల్లాపించు.

సంభాష్యము. సం. విశ. పరిభాషనీయము, వ్యా హృతము, చేకొఁగామాటాడఁదగినది: చూ, శబ్దము. 2-2౧. తద్వి.—౧: భాష్యము, వక్తవ్యము; ౨: ఆఖ్యేయము, గద్యము, వక్త వ్యము, వ్యాఖ్యాతము. (చూ, శబ్దము. 2.)

సంభూతము. సం. విశ. పుట్టినది: ఆవిర్భూ తము, ఉద్భూతము, ఉత్థితము, ఉత్థము, ఉ త్పతితము ఉత్పన్నము, ఉదితము, ఉద్గతము, ఉద్భవము, ఉపోఢము, జాతము, పరిణూత ము, పరిసూతము, పరిసూనము, ప్రాదుర్భూ తము. తద్వి.—౧. కలిగించునది అనుటకు.- ఆపాదకము, ఆవహము, ఉత్పాదకము, ప్ర తిపాదకము, భూతము; ౨. పుట్టిన మూపము కలది అనుటకు.—జాతరూపము; 3. మొల కయెత్తినది అనుటకు.—అంకురితము-అంకూ రితము, ఉత్థము, కందళితము, పల్లవితము, రూఢము; 4 (వి) మొలకయెత్తుటకు:-రూఢి. (తె) పొడము; 5. అప్పుడు పుట్టినది:-సమూఢము.

సంభూతుఁడు. సం. విశ: అభ్యుదితుఁడు, ఉది తుఁడు, జాతకుఁడు, సముద్భూతుఁడు. (తె): పుట్టినవాఁడు. [పదములు.

సంభూయసముద్గానము. అం: చూ, వ్యవహార

సంభూయాసనము. అం: చూ, ఆసనములు.

సంభూయము. అం: చూ, యానపంచకము.

సంభూయయానము. అం: చూ, యానము. 3.

సంభృతము. సం. విశ. 1. చేకొఁగాధరింపఁ బడినది; 2. చేకొఁగాధరింపఁబడినది.

సంభృతి. సం. వి. ఇ. (స్త్రీ) 1. చేకొఁగాధరిం చుట; 2. చేకొఁగాధరించుట: తద్వి.— ఉంచుటకు -అభిన్యాసము, అభ్యాధానము, ఆధానము, ఉపాధానము, ధర ణము, ధృతి, నిధానము, న్యాసము, సమా నము, విన్యాసము. (తె) ఉంచుట, పెట్టుకోలు, తాలుపు-తాల్పు.

**సంభేదము.** సం. వి. అ. పుం. 1. నదీసంగమము: (తె) కూడిక. తద్వి.—అనేక ప్రవాహములయొక్క కూడికకు.—వేణి; 2. వికసించుట; 3. కూడిక: చూ, సంయోగము.

**సంభోగము.** సం. వి అ. పుం. 1 మంచిసుఖము: చూ, హ్లాదనము; 2. సురతము: చూ, సంయోగము.

**సంభోగించు.** సం. అ. క్రి: కామించు, భోగించు, మోహించు, రమించు-రమియించు, విషయించు. (తె) క్రియ్యఁబడు, క్రియ్యు, గండాడు, తగులుకొను-తవులుకొను-తౌలుకొను, తమకపడు, మచ్చికపడు, మరులుకొను, వలచు. తద్వి.-పశుమిథునముకూడు.-(తె) పొరలు-పొర్లు.

**సంభ్రమము.** సం. వి. అ. పుం.=సంబరము. (చలనము గలుగును. పరసైన్య దర్శనాదుల వలనఁబుట్టిన తారతమ్యవిచారము అని కొందఱు): ఆటోపము, ఆడంబరము, ఆరంభము, ఆవశము, ఆవేశనము, ఆవేశము, ఉపతాపము, ఊర్మి, గ్రహము, త్వర, సంరంభము, సంవేగము, సంవేశము, స్ఖలనము, హళహళి-హళాహళి-హళాహళిక. (అవ్య) అతి, అరొ. (తె):- అక్కుఱ, అక్కుఱపాటు, అత్తరము, అదవదలు, అరిమురితనము, అటిముటి, అలజడి-అల్జడి, అతురత-అత్రము, ఉత్తలపడుట, ఉత్తలపాటు, ఉత్తలము, కనుకని-కన్కని, కప్పరపాటు, కప్పరము, కళవళపాటు, కళవళము, కసమస-కసిమసి, చిందిలిపాటు, చిడిముడి, చిడిముడిపాటు, చిట్టిచిట్టి, జోఁక, తంతీపు, తత్తరపాటు-తత్తఱపాటు, తత్తఱ-తత్తరము-తత్తఱము, తమకము, తమి, తరము, తఱతఱ, తహతహ, తికమక, తిరుగుడు—తిఱుగుడు, తీవరపాటు, తొందర-తొందఱ, తొందరపాటు-తొందఱపాటు, తొట్రుటు, దడదడ, దడబడ-దడబిడ, దులదుల, పదటము-పదటు, పల్లట-పల్లటము, పెలుచ-పెలుచన—పెల్చన, బుడిబుడిపి, వగ, వేగ, వేగపాటు, వేగిరపాటు, వేగిరము, సంబరము-సంబ్రము, సగ్గి సముగ్గిసలు, హోరాట. తద్వి.—గ. తొట్రుపాటుకలది. (విశే) ఉత్తాలము; 1. గగురుపాటునకు.—: చూ, రోమాంచము; 2. భయము: చూ, సాధ్వసము; 3. ఆదరణ: చూ, సన్మానము.

**సంభ్రమించు.** సం. అ. క్రి: అవసరపడు, ఆటోపించు, త్వరపడు, భ్రమించు, సంరంభించు, స్ఖలించు; (తె):—అగడుపడు, అడరు, అడరుచు. అబ్బాలాడు, అటిముటిపడు, ఉద్ఘుకుడుచు (ఉద్గుడుచు), ఉత్తలపడు, ఉగడించు-ఉరణించు, ఉరవడించు-ఉరవణించు, ఉవ్విళులూరు-ఉవ్విళ్ళూరు, ఉవ్విళ్లుగొను, ఊటాడు, ఊలమాలగుడుచు, ఒదరు, కప్పరపడు కళవళపడు, కళవళించు, కెరలు, క్రాలు, క్రేఁటు, క్రేఁటుకొను, గిజగిజగొను, గిజగిజలాడు, గొదకొను, చిందిలిపడు, చిడిముడిపడు, చిట్టిలువోడుచు, జోకించు, తడఁబడు, తడవాడు, తత్తఱపడు, తత్తఱించు, తత్తటిలు-తత్తటిల్లు, తమకపడు, తమకించు, తమికొను, తఱతఱలాడు, తఱలు, తఱుము, తలరు, తహతహపడు, తికమకగొను, తికమకలాడు, తిమురు-తివురు, తీవరపడు, తొందరపడు, తొట్టగిలఁబడు-తొట్రిలఁబడు, తొట్రిలు-తొట్రిల్లు, తొట్రుకొను, తొట్రుపడు, తొదరు, తొడిఁబడు, తొరపడు, నిగుడు-నివుడు, పంటించు, పదరు-పదురు, బమ్మరించు, బమ్మరిలు-బమ్మరిల్లు, బమ్మెరపోవు-బొమ్మరవోవు, బాతళించు, బుడిపడు, బ్రిమయు, లుకలుకలాడు, వీడుపడు-వీడువడు, వేగపడు, వేగిరపడు, వేగిరించు. తద్వి.— (స. క్రి.) తహతహపెట్టు.

సంముఖము. అం. (సమ్ముఖము): చూ, హస్తపరిచారములు. [హస్తపరిచారములు.

సంముఖాగతము. అం. (సమ్ముఖాగతము): చూ,

సంమృష్టము. సం. విశే. వస్త్రాదులచేతశోధింపఁబడినది. [ము. 4.

సంయతము. సం. విశే. కట్టఁబడినది: చూ, సిత

సంయతుఁడు. సం. వి. అ. పుం. చౌర్యాద్యపరాధమున బొండకొయ్య మొదలగు దానిచేతఁ గట్టఁబడినవాఁడు: కీలితుఁడు.

సంయత్తు. సం. వి. త్. పుం, స్త్రీ: చూ, యుద్ధము

సంయమనము. సం. వి. అ. న. 1. బంధనము: చూ, బంధము. 1; 2: చూ, వ్రతము; అం. 3: చూ, ఉత్తాన కరణబంధములు.

సంయమని. అం. 1. యమునిపట్టణము: చూ, దేశములు; 2: చూ, దిక్పాలపట్టణములు.

సంయమము. సం. వి. అ. పుం. రూ-సంయామము. 1. హింసాదులవలనవిరమించుట: యమకము, యామము; 2. వ్రతాదులకంగమై తోలిదినము చేయఁదగిన యాచారము.

సంయమి. సం. వి. న్. పుం. 1. ముని: చూ, సన్యాసి; విశే. 2. సంయమముగలవాఁడు.

సంయామము. సం. వి. అ. పుం: చూ, రూ-సంయమము. [చూ, భక్ష్యము.

సంయావము. సం. వి. అ. పుం. సారసత్తులు:

సంయుక్తమగు. మి. స. క్రి: చూ, సక్తమగు. 1.

సంయుక్తము. సం. విశే. కూడుకొన్నది: చూ, సహితము.

సంయుగము. సం. వి. అ. పుం: చూ, యుద్ధము.

సంయుతము. అం: చూ, అభినయ హస్తములు.

సంయుతహస్తములు. అం. (రెండుచేతులతోఁ బట్టవలసినవి.): ౧ అంజలి, ౨ కపోత, ౩ కర్కట, ౪ స్వస్తిక, ౫ డోల, ౬ పుష్పపుట, ౭ ఉత్సంగ, ౮ శివలింగ, ౯ కటకావర్ధన, ౧౦ కర్తరీస్వస్తిక, ౧౧ శకట, ౧౨ శంఖ, ౧౩ చక్ర, ౧౪ సంపుట, ౧౫ పాశ, ౧౬ కీలక, ౧౭ మత్స్య, ౧౮ కూర్మ, ౧౯ వరాహ, ౨౦ గరుడ, ౨౧ నాగబంధ, ౨౨ ఖట్వా, ౨౩ భేరుండ, ౨౪ అవహిత్థము (చూ, అసంయుత హస్తములు=ఒక చేతితోఁ బట్టవలసినవి) (ఈ అసంయుత సంయుతహస్తములలో బాంధవ్య హస్తములు ౧౧:— ౧ దేవతాహస్తములు ౧౬, ౨ నవగ్రహహస్తములు ౯, ౩ దశావతారహ ౧౦, ౪ చతుర్వర్ణహ ౪, ౫ ప్రసిద్ధరాజహ ౨౯, ౬ సముద్రహ ౭, ౭ పుణ్యనదీహ ౧౪, ౮ వృక్షహ ౨౩, ౯ సింహాదిమృగహ ౨౦, ౧౦ పక్షిహ ౨౦, జలజంతు హస్తములు ౫.): చూ, వ్యంజకము. 1.

సంయోగమగు. సం. స. క్రి: చూ, సంయుక్తమగు.

సంయోగము. సం. వి. అ. పుం. (స్త్రీపురుషుల కలయిక) అనుషంగము, అన్వయము, అభిభావితము, ఆహతి, ఆసక్తి, ఇజ్యా, ఉపపత్తి, ఉపస్పృష్టకము, ఉపస్థానము, ఉపస్థితి, ఊర్ధ్వగము, కామకళ, కామకేళి, కామపత్ని, కుటారము, కురీగము, క్రీడారత్నము, గ్రామ్యధర్మము, త, త్రిభద్రికము, ధర్మితము, నిధువనము, నిషంగము, ప్రత్యాసత్తి, మేళకము, మేళనము, మేళము, మైథునము, యుక్తి, యుతకము, యోగము, రతము, రతి, రహస్సు, లంగము, వసంతదూతము, వ్యవాయము, శయనము, శృంగారము, శ్లేష, సంగతము, సంగతి, సంగమము, సంగము, సంధి, సంధ్య, సంపర్కము, సంప్రయోగము, సంభవము, సంభేదము, సంభోగము (భోగము), సంసక్తి, సంసర్గము, సంస్పృష్టి, సన్నిపాతము, సమాగమము, సమితి, సమ్మేళనము, సాంగత్యము, సాహిత్యము, సురతము, హింసనము. (తె):— మగచెయ్యాలు, మగపనులు, మగ

పోడుములు, అంటు, కలయిక-కలియిక, కలప-కలువ, కవయూట, కూటమి, కూడిక. చేరిక, చేట్టతకము, జేగను, జోటిపని, జోలి, త్రొక్కు-త్రొక్కుడు, దనివు, పెనఁకువ-పెనుఁకువ, పయిసరము-పైసరము, పొందిక, పొత్తు, పొరలిక-పొర్లిక, పొర్లుట, మరుపని, మసకము, మేడము, రంతు-అంతు, లంకియ-లంకె, వలరాచేపని, సంగడము, సంతన, సమేలము-సమేళనము, సయ్యొద్ది-సయ్యోద్ది-సయ్యోద్దె, సొళగింపు తద్వి.— ౧. పునస్సంధానమునకు:- అబ్రిహ్మచర్యకము, ఔపాసవము, కామోత్సవము, గర్భాధానము, నిషేకపరిస్రుతము, నిషేకము, శోభనము. (తె) కలపడము, కలుపుట; ౨: ఉపరతి, పురుషాయితము, వీరాయితము. (తె) పయూట-పైయూట, పయికూటమి-పైకూటమి, మగపాడి, మగలాగు, మగపోల్కి-కూటమి - మొగపోల్కి-కూటమి; ౩. పరస్త్రీ సంగమమునకు.—కలిమము; ౪. ముసల సంభోగమునకు.-ఖంజనతరము; ౫. వేశ్యాసంభోగమునకు.— (తె) లంజెఱికము; ౬. రత్యుత్పత్తికి.— (తె) తిమ్మది(తి)య్యము; ౭ కుక్కలకలియికకు.—కలాదము, శ్వానమైథునము; ౮. గుఱ్ఱముల కూడికకు.—(తె) మావు; ౯. చిలుకలకూడికకు.—అలీకము; ౧౦. నెమిళ్ళకలయికకు.—అభవాదము; ౧౧. పాముఁరతికి.—(తె) మసకము, మసకలుపాఱుట; ౧౨. కోఁతులసంగమమునకు.-వలీసంగమము; ౧౩. పక్షిరతమునకు.—(తె) త్రొక్కు, త్రొక్కుడు, పొర్లుట, మెట్టు, వెడ; ౧౪. తుమ్మెదలమైథునమునకు.—తిక్తవారము; ౧౫. నాయికకు ప్రియ వియోగకాలమందు మన్మథావేశము చేఁగలిగెడు చేష్ట:-తివనము (చూ, రతిబంధములు).("చూ,హిండనము"). (ఇందుఁ గొన్ని పదములు చేరికకును, కొన్ని పదములు స్త్రీ పురుషులకలయికకును,కొన్ని పదములు రెండర్థములయందును వర్తించును;అం. 2: చూ, షోడశసంధులు;3: చూ,భోగములు.

సంయోగమేరువు. అం: చూ, ప్రస్తారప్రత్యయాప్రాణములు.

సంయోజితము. సం. విణ. మఱియొకదానితోఁ గూర్పఁబడినది: ఉపాహితము.

సంరంభము. సం. వి. అ పుం: చూ, సంభ్రమము.

సంరంభి. సం. విణ. (న్. ఈ. న్.) సంరంభముగలవాఁడు.

సంరంభించు. సం. అ. క్రి: చూ,సంభ్రమించు.

సంరక్షకుఁడు. సం. విణ: అవిత, ఆక్రిందనుఁడు, ఆక్రిందుఁడు, ఉదాస్థితుఁడు, ఊ, గురువు, గోపుఁడు, గోప్త, త్రాత, ధాత, పరిపోషకుఁడు, పాత, పోషకుఁడు, పోష్ట, ప్రతిపాలకుఁడు, భర్త, రక్షకుఁడు, రక్షి. (తె):—చేరువకాఁడు, పెనుపరి, ప్రోపరి, మనుపరి. తద్వి.— అరక్షకుఁడు, ఉదాస్థితుఁడు, ఊ, యామికుఁడు (తె):ఆరెకుఁడు,కాచేవాఁడు, కాపరి, కావలివాఁడు,గోలుకాఁడు, గస్తీలు, తలవరి-తలారి, బంటు. తద్వి.—పరిపోషితుఁడు.

సంరక్షణము. సం. వి. అ. న: అవనము, ఊతి, ఆకారము, కుబ్రిము, క్షణము, గుప్తి, గోపనము, గోపీధము, ఛాయ, ణ, త్రాణము, దానము, పరిత్రాణము, పరిపోషణము, పావనము, పాలకము, పాలనము, పూర్తము, పోషణము, ప్రతిపాలనము, భోగము, ముండనము, యంత్రణము, రక్షణము, రక్షము, శరణము-శరణు, సాదము. (అవ్య):—అవ, యత, ఊ, ఋ, కీనము. (తె):—అద్దికము,అలన

ఇల్లడ-ఇల్లడము, ఉక్కణము, ఏకుగడ-ఏడ్గడ, ఏలుబడి-ఏల్బడి, కాపాడుట, కాపు, కాపుగడ, కావలి, కుయి-కుయ్యి-కూయి, కూలు, కొనియాట, కోవరము-కోవురము, గస్తి, గస్తు, తోన, సీడ, పారా, పాలియము-పాళెము, పోసనము, పెనుపు, ప్రోది, బలకరము-బళికరము. తద్వి.— ౧.శత్రువు లెత్తివచ్చుటను తెలిసికొనుటకై యుంచు కావలి:- ఉక్కళము, కోవరము-కోవురము; ౨.భయారక్షకమునకు.-భ; ౩.భయమునుపోఁగొట్టుటకు.-భ; ౪. గోరక్షణమునకు.-(తె) పసిమనుపు; ౫. కుత్సిత ప్రభుత్వమునకు.-కదీశత్వము; ౬. సైన్యరక్షణమునకు.-గుల్మము;౭:శరణము, సాదము, దిక్కు. (తె) చేరగడ.

సంరక్షించు. సం. స. క్రి. చేకొఁగాకాపాడు: అధ్యక్షించు, పరిపాలించు, పాలించు, పరిపోషించు, పోషించు, ప్రతిపాలించు, భరించు, రక్షించు. (తె) అఁగు, ఏదు, ఏలు, ఏలుకొను, ఓము, కాచు, కాపాడు, కొనియాడు, తడవు, పెంచు, పెనుచు, ప్రోచు, ప్రోదిసేయు, బ్రతికించు, మనుచు, మనుపు, సంతరించు, సాఁకు.

సంరక్షింపఁబడు. మి. అ. క్రి: (తె) ప్రోపడు.

సంరబ్ధము. సం. విశే. సంరంభము నొందినది.

సంరావము. సం. వి. అ. పుం. మోఁత: చూ, స్వరము. 2.

సంరూఢము. సం.విశే. పెరిఁగినది.

సంరోధము. సం. వి. అ. న: అంగులితోరణము, అభ్యంతరము, అర్గళము, అవరోధము, ఆక్షేపణ-ఆక్షేపణము, ఆచ్ఛాదనము, ఆతంకము, ఆసేధము, ఉపరోధము, ఉపసర్గము, ఊమము, ఊ, గడము, నిగ్రహము-నిగ్రాహము, నియంత్రణ, నిరోధనము, నిరోధము, నిషేధము, రోధనము, రోధము, వారణము, విఘాతము, విఘ్నము, విరోధము, విష్కంభము, వ్యుత్థానము, హస్తవారణము. (అవ్య):-అలమ్, అఙ్, ను (ఉప) అప. (తె):— అంకిలి, అటకాపు, అడ్డంకి, అడ్డకట్టు, అడ్డగాలు, అడ్డగింత, అడ్డగింపు, అడ్డపాటు, అడ్డపెట్టు, అడ్డము, అడ్డవాట్లు, అడ్డి-అడ్డు, అడుగట్టు-అడ్డుగట్టు, అఁక, అటంకము, అఁపు, ఎడ, ఎడ్డము, ఒడ్డు, గెంటుట, గొడవ, తవతవ, తగులము, తడ, తడకట్ట, త్రోపుడు, నిట్టు, నూకుడు, పుషక, బంటు, మున్న, సుంకము, సుంకు. తద్వి.—చూ, విఘ్నము.

సంరోధించు. సం. స. క్రి: అవరోధించు, ఆక్షేపించు, ఆసేధించు, ఉపరోధించు, నిరోధించు, నివారించు, ప్రతిబంధించు, ప్రతిరోధించు, ప్రతిషేధించు, రోధించు, వారించు. (తె) అంకిలిపెట్టు, అటకాయించు, అడ్డకట్టు, అడ్డగించు, అడ్డపెట్టు, అడ్డు, అరికట్టు, అఁకట్టు, అఁకపెట్టు—అఁకవెట్టు, అఁకయొనరించు, అఁగించు, అఁగు, అఁపుచేయు, ఆను, ఉడిగించు, ఉడుపు, ఒడ్డు, చెఱఁగొను, డెక్కు, తటాయించు, తడకట్టు, నిలుపు—నిల్పు, మల్లుకట్టు. తద్వి:—౧ (చూ, నిషేధించు.); ౨: (తె) మట్టగించు, ముట్టు, ముట్టుకొను, ముట్టుకోలుకొను- ముట్టుకోల్కొను, ముట్టుకోలుపట్టు, ముట్టుకోలువఱచు.

సంలక్ష్యక్రమవ్యంగ్యము. అం: శబ్దశక్తిమూలానురణనరూపవ్యంగ్యము. ౨, అర్థశక్తిమూలానురణనరూపవ్యంగ్యము. 3, ఉభయశక్తిమూలానురణనరూపవ్యంగ్యము. ౧. (ధ్వనిభేదములు ౧౩౨౬ ను సంకరములతోఁ గూడిన ౫౩౦౪ను వీటితోఁగూడిన కావ్యము

గూడ ధ్వనియనిపించుకొనును. ఇదే యుత్తమకావ్యము. ధ్వనిలేని కావ్యము మధ్యమమును గుణీభూతవ్యంగ్యము ననిపించుకొనును. ధ్వని స్ఫుటముగాఁ దోఁచేఁబడనిది యధమకావ్యమును చిత్రము ననిపించుకొనును.)

సంలాపము. సం. వి. అ. పుం. ప్రీతితోడి పరస్పర సంభాషణము: చూ, సంభాషణము.

సంవత్సరము. సం. వి. అ. పుం: అబ్దము, అనర్గము, ఉర్వటము, ఋతువృత్తి, క, కాలగ్రంథి, గడి, ఛ, మాసమానము, యుగాంశకము-యుగాంసకము, వత్సము, వత్సరము, వర్షము, శరత్తు-శరద-శారదము, సంవత్తు, సమ, హాయనము. (తె) ఏఁడాది-ఏఁడు, సాలు. తద్వి.— ౧.-చూ, మాసద్వయము (ఋతువులు); ౨.-చూ, మాసములు; 3.-చూ, సంవత్సరములు.

సంవత్సరములు. అం: ప్రభవ, విభవ, శుక్ల, ప్రమోదూత, ప్రజోత్పత్తి, ఆంగీరస, శ్రీముఖ, భావ, యువ, ధాత, ఈశ్వర, బహుధాన్య, ప్రమాది, విక్రమ, వృష, చిత్రభాను, స్వభాను, తారణ, పార్థివ, వ్యయ, సర్వజిత్తు, సర్వధారి, విరోధి, వికృతి, ఖర, నందన, విజయ, జయ, మన్మథ, దుర్ముఖి, హేవిళంబి, విళంబి, వికారి, శార్వరి, ప్లవ, శుభకృత్తు, శోభకృత్తు, క్రోధి, విశ్వావసు, పరాభవ, ప్లవంగ, కీలక, సౌమ్య, సాధారణ, విరోధికృతు, పరీధావి, ప్రమాదీచ, ఆనంద, రాక్షస, నల, పింగళ, కాళయుక్తి, సిద్ధార్థి, రౌద్రి, దుర్మతి, దుందుభి, రుధిరోద్గారి, రక్తాక్షి, క్రోధన, అక్షయ. (60) ("భగవంతుఁడు నారదుని కోరికపై యొకతటాకంబు నిర్మించె. అందుభగవంతుఁడు స్నానమాచరించె. పిదప నారదుఁడుస్నానమాచరింప నాతఁడు నొకయువతియై వెలువడివచ్చి పూర్వజ్ఞానంబు మఱచి యచ్చోటి కాననంబున విహరించుచుండెను. ఇట్లుండ నాయరణ్యనాయకుం డప్పు డతిం జూచి మోహించి, యామెను వివాహమాడి! యామెతోఁ గొన్నిదినములుఁ గ్రీడింప నాయిరువురకును అఱువదిమందిపుత్రులుద్భవించిరి. నీమహిమవలనఁబుట్టిన అఱువదిమందిపుత్రుల గతి దుర్గతిగాకుండ సద్గతిఁ జెందునటుల ననుగ్రహింపుఁడని శ్రీమన్నా రాయణుని వేడ నవ్విశ్వంభరుండు నోనారదా విచారింపకుము. నీపుత్రులను ప్రభవాదుల నామంబులుగ నొనర్చితిని. గాన లోకంబున నాచంద్రార్కస్థాయిగఁ బ్రతిసంవత్సరంబున నీకొమరులయందొక్కొక్కని పేరఁ బఱంగుచుఁ బ్రతిరోజేన లోకంబున లోకులవలన నాకొనఁబడునట్లు వరమిచ్చి నారదమహామునిని యొప్పటియట్లనుగ్రహించెను. అందువలన సంవత్సరముల కీపేళ్లు కలిగెనని పురాణోక్తమయి యుండెను"); తద్వి.— ౧ అనేక సంవత్సరములకు.- (తె) ఏండ్లు-ఏఁడులు; ౨: (తె) మునియేఁడు-మున్నేఁడు; 3: లీపుసంవత్సరము; ౪: శకము; ౫: (తె) నిరుడు; ౬: (తె) అయిందా; ౭: (తె) హోలుసాలు; ౮: (తె) తిస్సాలా; ౯. వసంతఋతువునకు.- అవతారము, కామలము (చూ, మాసద్వయము); ౧౦. శ్రావణమాసమునకు.— శ్రావణికము; ౧౧. సంవత్సరము ఐయిదు విధములు.— ౧ చాంద్రమానాబ్దము, ౨ నాక్షత్రమానాబ్దము, 3 సౌరమానాబ్దము, ౪ బార్హస్పత్యమానాబ్దము, ౫ సావనమానాబ్దము. ఇత్యాది.

సంవత్సరీకము. వా. సం. వి. అ. న. చచ్చినవారిం గూర్చి సంవత్సరాంతమునం జేయు శ్రాద్ధకర్మము: చూ, సాంవత్సరికము.

సంవననము. సం. వి. అ. న. రూ-సంవదనము: చూ, వశక్రియ. [1-2-3-4.

సంవరము. సం. వి. అ.న: చూ, రూ-శంబరము.

సంవర్తకము. సం. వి. అ. న. బలరాముని నాఁగలి: చూ, హలము. [చూ, హలాయుధుఁడు.

సంవర్తకుఁడు. సం. వి. అ. పుం. బలరాముఁడు:

సంవర్తనము. అం: చూ, అస్త్రములు.

సంవర్తస్మృతి. అం: చూ, మూలస్మృతులు.

సంవర్తము. సం. వి. అ. పుం. 1. కల్పము, కల్పాంతము, క్షయము, ప్రలయము-ప్రళయము, యుగాంతము, విలయము. తద్వి— యుగాంతము, మహాప్రళయము; 2. ఒకానొక మేఘము: చూ, మేఘము. 1; 3: అక్షము, అవహేతము, కరిసంవర్తకము, కర్షఫలము. కలి, కలిందము, కలిద్రుమము, కల్కము, కల్కి, తుషము, భూతావాసము, రోమహర్షణము, విభీతకము, హార్యము. (తె): తాండ్రి-తాఁడి-తాఁడె*; అం. 4; చూ, మేఘములు.

సంవర్తిక. సం. వి. ఆ. స్త్రీ. క్రొత్త తామర పూఱేకు: రూ-సంవృత్తిక, ణ, నవదళము. (తె) కచ్చె, తామరఱేకు, పూరేకు-పూఱేకు, రేక-రేకు-ఱేకు: (చూ, సహస్రపత్రము.) [సన్యాసి.

సంవర్తుఁడు. సం. వి. అ. పుం. ఒకముని: చూ,

సంవర్ధించు. సం. ప్రే: వర్ధించు (తె) పెంచు-పెనుచు

సంవర్ధితము. సం. విణ: ఉపబృంహితము.

సంవసథము. సం. వి. అ. పుం. గ్రామము. (తె) ఊరు: చూ, సీమ (1) (దేశములు.)

సంవహము. అం: చూ, వాయువులు.

సంవాదము. సం. వి. అ. పుం. 1: చూ, సమాచారము 2; వా. 2: వాదము. (తె) మల్లగుల్లము, వాగు, వాదులాట. [డు-అంగమర్ది.

సంవాహకుఁడు. సం. వి. అ. పుం: అంగమర్దుఁ

సంవాహనము. సం. వి. అ. న. 1: అంగమర్దనము, అంగమర్దము, ప్రైషము, మర్దనము. (తె) పట్టుట, పిండిపీఁచు, పిసుకుట. (చూ, సమ్మర్దము.); 2. చేకొఁగా మోసికొని పోవుట.

సంవిత్తి. సం. వి. ఈ. స్త్రీ. 1. తెలివి: చూ, వ్యాళ్లేఖము. 2; 2: చూ, సమాచారము. 2.

సంవిత్తు. సం. వి. ద్. స్త్రీ. 1: చూ, సంవిత్తి. 1; 2. పేరు: చూ, సంకేతము. 1; 3. పంతము: చూ, స్పర్ధ. 4; 4: చూ, సమ్మతి. 1; 5. ఆచారము: చూ, సమయము. 2; 6: చూ, యుద్ధము; 7. సంభాషణము: చూ, శబ్దము. 2.

షందల్లుఁడు. సం. వి. అ. పుం: చూ, రూ-సాందల్లుఁడు.

సంవిభాగించు. సం. స.క్రి: విభాగించు, భాగించు, భజించు-సంభజించు. (తె) పంచు-పనుచు, పాలుగొను-పాల్గొను, పాలుపుచ్చు, పాలువెట్టు, పంగడించు, వేఱుపఱచు.

సంవీక్షించు. సం. స.క్రి: సముద్వీక్షించు: చూ, వీక్షించు.

సంవీక్షణము. సం. విణ: చూ, సమీక్షణము. 2.

సంవీతము. సం. వి. అ. న. 1. హారమువలె వేసికొన్న జందెము: చూ, యజ్ఞసూత్రము; విణ. 2. చుట్టుకొనఁబడినది: చూ, సంవృతము.

సంవృతము. సం. విణ. చుట్టుకొనఁబడినది: అవకుంఠితము, అపావృతము, ఆవృతము, ఉద్వేష్టితము, నివాళితము, పరిగణితము, పరిక్షిప్తము, పరివృతము, పరీతము, మాసరము, రుద్ధము, వలయితము, వలితము, విశ్వతోముఖము, వృత్తము, వేష్టితము, వ్యాప్తము, వ్యావృతము-వ్యావృత్తము, సంపూర్ణ

ము, సంవీతము. తద్వి.— ౧. చుట్టుటకు - అతము, అభివ్యాప్తి, అవకుంఠనము, ఆళ, ఆళము, ఉద్వేష్టనము, పరిచారము, పరిదక్షిణము, పరిసరము-పరిసారము, పరిసర్పణము, ప్రావరణము, వ్యావరకము, వ్యావనము, వ్యాప్తి, వ్యావర్తనము, హిండనము. (తె):— అవఘుళము, చుట్టు, చుట్టుట, చుట్టుదల, సెరవు-సెఱవు, సెరవు-సెఱవు, పంచోరము, పటవణి, పరవు, పసరిపు, పపరు, పయిపాటు-పైపాటు, పెనఁకువ-పెనుఁకువ, పిసాళము, పొలవము, పొలయిక, ములక, ముసుఁగు-ముసుఁగుడు. (చూ, వ్యవధానము. 3.); ౨. చుట్టుకొనుటకు.- పరివేష్టనము, పరివేశము-పరివేషము, ప్రదక్షిణము, వరణము, వివర్తనము, వృతి, వేల్లనము, వేష్టనము. (తె) వరి, వలచుట్టు, వలను; 3. చుట్టుకొనివచ్చుటకు-పరిక్రియ, పరిసర్పము, పరిసర్య, పరివర్తనము-పరివర్తము-పరీవర్తము, పరిసారము-పరీసారము; ౪. చుట్టుకొనియుండుటకు.-పరిక్షేపము; ౫. వ్యాపింపఁదగినదిఅనుటకు.-వ్యాపనీయము, వ్యాప్యము; ౬. ధూళి మొదలగువానిచే కప్పఁబడినది అనుటకు - గుంఠితము, రూషితము; ౭. అంతటవ్యాపించుటకు-పరిసరణము, శిబిరము, సమ్మూర్ఛనము. (తె) పచేరంపు.

సంవృత్తిక. సం.వి.అ. స్త్రీ: చూ, రూ-సంవర్తిక.

సంవృద్ధి. సం. వి. ఇ. పుం చేక్కఁగా పెరుగుట: చూ, ఉపబృంహణము.

సంవేగము. సం. వి. అ. పుం: చూ, సంభ్రమము.

సంవేదము. సం. వి అ. పుం. 1. సుఖదుఃఖాదులను తెలిసికొనుట: చూ, రూ-వేదన; 2. వాదిప్రతివాదుల పరస్పరప్రాగల్భ్యము.

సంవేశము. సం. వి. అ. పుం. 1. పీఠము: చూ, సింహాసనము. 1, 2. నిద్ర: చూ, స్వప్నము; 3: చూ, సంభ్రమము.

సంవేశిని. సం. వి. ఈ. స్త్రీ: చూ, మొగసాల. 1-2-3 (చూ, సదనము. 1.)

సంవ్యానము. సం. వి. అ. న. 1. ఉత్తరీయము: చూ, వస్త్రము; 2. బట్ట: చూ, వస్త్రము.

సంశప్తకుఁడు. సం. వి. అ. పుం. తిరుగనని ఒట్టుపెట్టుకొని యుద్ధము చేయువాఁడు: రూ-సంసప్తకుఁడు.

సంశయము. సం. వి. అ. పుం. 1: అనుమానము, తుత్రిటి, ద్వాపరము, భ్రమ, యుతకము, లింగము, విచికిత్స, వితర్కము, విశయము, శంక, సందేహము (అవ్య) అపిత, అహో, కిమ్ను, కిముత. (తె) అరగలి, అరమర-అఱమఱ-అఱమఱ-అరమరిక-అఱమరిక-అఱమఱిక-అరమరము, ఊగియాట, గుమాను, నొడలదొంతి, పానలు, మలికితము, మెరమెర, వెడజాణతనము, సందియము- (అవ్య). ఓఁ; అం. 2: చూ, అర్థదోషములు.

సంశయాపన్నమానసుఁడు. సం. విణ: చూ, సాంశయికుఁడు.

సంశయార్థకములు. అం: "అకో, ఏమో, ఒకో, ఒకొ్కో, ఓ, కాఁబోలు, నల్లపో." అనునవి.

సంశయాలువు. సం. విణ. (ఉ): చూ, సాంశయికుఁడు.

సంశయించు. సం. అ. క్రి: అనుమానించు, వితర్కించు, శంకించు, సందేహించు. (ము) అనుమానపడు. (తె) అంగోయించు, అరగలిగొను, మెరమెరపడు, సందియపడు.

సంశయిత సం. విణ. (బు. ఈ. బు) సంశయించేవాఁడు. [చూ, సన్నిధానము 2.

సంశ్రయము. సం. వి. అ. పుం. ఆశ్రయము:

సంశ్రయించు. సం. స. క్రి మా, ప్రాపుగొను.

సంశ్రవణీయము. సం. విణ: చూ, శ్రవణీయము.
సంశ్రవము. సం. వి. అ. పుం. అంగీకారము: చూ, సమ్మతి. 1.
సంశ్రితము. సం. విణ. ఆశ్రయింపఁబడినది.
సంశ్రుతము. సం. విణ. అంగీకరింపఁబడినది: చూ, స్వీకృతము. 1. [శ్లేషింపఁబడినది.
సంశ్లిష్టము. సం. విణ. కౌఁగిలింపఁబడినది, సం
సంశ్లేషమగు. సం. స. క్రి: చూ, సంయుక్తమగు.
సంశ్లేషము. సం. వి. అ పుం. 1: అంకపాళి-అంకపాళిక, అంగపాలి-అంగపాళి, ఆలింగనము, ఆశ్లేషము, ఉపగూహనము, కోలము, క్రోడీకరణము, క్రోడీకృతి, డిండీరము, పరిరంభము, పరిష్వంగము, లయము, శ్లిష, -హేలి (లి). (అవ్య) ఆల్. (తె):-కవుఁగిలి-కౌఁగిలి-కవుఁగిలింత - కౌఁగిలింత, కవుఁగిలింపు-కౌఁగిలింపు, లంకియ-లంకె. తద్వి.—౧: కట్యాశ్లిష్టకము, ౨:క్షీరనీరము; 3:కుస్తిపట్టు; ౪:-చూ, ఆలింగనములు; అం. 2. (భిన్నహల్లులసంయోగము): చూ, హస్తక్రియలు. [కౌఁగిలించే
సంశ్లేషించే. సం. స. క్రి: (తె) కవుఁగిలించే-
సంసక్తము. సం. విణ. కదిసినది, పొందఁబడినది: అంచితము, అంజసము, అధిగతము, అనుగతము, అపటాంతరము- అపదాంతరము, అభిగతము, అవగతము, అవాప్తము, అవ్యవహితము, ఆగతము, ఆత్తము, ఆనీతము, ఆపన్నము, ఆపితము, ఆప్తము, ఆసాదితము, ఇతము, ఉదూఢము, ఉపలబ్ధము, ఉపాగతము, ఉపాత్తము, ఉపపన్నము, ఊఢము, కలితము, గృహీతము, నిర్విష్టము, పరిగణితము, పరివృతము, ప్రణిహితము-ప్రణిహితము, ప్రాప్తము, భావితము, భూతము, లబ్ధము, వాహసము, విత్తము, విన్నము, వ్యాప్తము, సక్తము, సనాథము. (వి). అధిగమము, కలన, వ్యాప్తి, సమధిగమము, సమన్వితము. (తె) (వి): అందుబడి, సెరవు, పొందుట, పొందుపాటు, పాలకము. తద్వి.—౧. పొందినది.—సమాగతము; ౨. పొందఁదగినది.-చూ, లభ్యము. 1; 3. పొందింపఁబడినది: చూ, నీతము. 3; ౪. కూడుకొన్నది: చూ, సహితము; ౫. కూడఁబెట్టఁబడినది: వృక్తము, సంచితము.
సంసక్తి. సం. వి. ఇ. స్త్రీ. కదియిక, చేరిక: చూ, సంయోగము.
సంసక్తుఁడు. సం. విణ: చూ, శాశిత.
సంసత్తు. సం. వి. ద్. స్త్రీ. కొలువుకూటము: చూ, సభ. 2. [శ ప్తకుఁడు.
సంసప్తకుఁడు. సం. వి. అ. పుం: చూ, రూ-సం
సంసరణము. సం. వి. అ. న. 1: చూ, సంసారము; 2. బాట: చూ, సృతి. 1 (మార్గము.1.); 3. పట్టణమునుండి వెడలుట; 4. గవను, కసవు: చూ, హరిత. 1 (తృణము. 1.); 5. ఇఱుకు లేక దండునడచుట; 6. యుద్ధప్రారంభము.
సంసరించే. సం.అ.క్రి. పుట్టు: చూ, సంభవించే.
సంసర్గము. సం. వి. అ. పుం. 1: చూ, సంబంధము.1; 2. చేరిక, సంసృష్టి: చూ, సంయోగము.
సంసారగురువు. సం. వి. ఉ. పుం: చూ, మన్మథుఁడు.
సంసారము. సం. వి. అ. పుం. 1. (రూ-సంసరము-సంశరము) ఆలుబిడ్డల తోడియునికి (చూ, సంతతి. 1.): ఆజవంజవము, కష్టకాగము. కుటుంబము, దుఃఖము, పునర్భవము, ప్రపంచము, భవము, లోకము, సంతానము, సంసరణము, సంసృతి. (తె) ఇల్లడ-ఇల్లడము, కాఁపురము, లంబి-లంబీ-లెంబి, విడిపట్టు; 2. పుట్టుక: చూ, సంభవము. 1.
సంసారి. సం. వి. న్. పుం. సంసారముగల గృహస్థు. (చూ, యజమానుఁడు.)

సంసిద్ధి. సం. వి. ఇ. స్త్రీ. 1: చూ, స్వభావము; 2. చేక్కనిసిద్ధి: చూ, సిద్ధి. 1; 3. ముక్తురాలు: చూ, స్త్రీ.

సంసు. వా. వి: చూ, సమయము. 1.

సంసృతి. సం. వి. ఇ. స్త్రీ: చూ, సంసారము. 1.

సంసృష్టము. సం. విణ. 1. సంసర్గమునొందినది, కలిసినది: కదంబకము, కదంబము, కబరము, కరంబము, కరంబితము, కలవము, మిశ్రము, మిశ్రితము, మిళితము; 2. వస్త్రములలోనగు వానిచే శోధింపఁబడినది: చూ, శోధితము.

సంసృష్టి. సం. వి. ఇ. స్త్రీ. 1. తిలతండులములు కలిసినవిధమునైన అర్థాలంకారములయొక్క పరస్పరసంబంధము: సంబంధము; 2. సంసర్గము: చూ, సంయోగము; అం. 3: చూ, రసవదలంకారములు.

సంస్కరించే. సం. స. క్రి. దిద్దు: చూ, సవరించే. 2; 2. పక్వముచేయు: (తె) వండు. తద్వి.—కూరాకు నీళ్లిగురపార్లించి వండుటకు.- (తె) (వి) పోరఁటు; 3. (శవమును) దహనముచేయు; 4. శుద్ధిచేయు.

సంస్కారము. సం. వి. అ. పుం. 1. గంధమాల్యాదులచేత వస్త్రతాంబూలాదులయొక్క సంస్కారము: అధివాసము. (తె) చేక్కఁజేయుట; 2. (శవమును) దహనముచేయుట:_ సంస్క్రియ. తద్వి.-మృతిసంస్కారమునకు.-సాధనము; 3: అనుభూతార్థస్మృతి; 4: చూ, సంకల్పము. 1; 5. పాకము: చూ, సూపకారము; 6: చూ, ప్రతియత్నము: 7: అభిఘారము. (తె) తాలింపు: చూ, సాతాళింపు; అం. 8: చూ, బౌద్ధశాస్త్రస్కంధములు.

సంస్కారములు. 1. (దశవిధ సంస్కారములు): గర్భాధానము, పుంసవనము, సీమంతము, జాతకర్మము, నామకరణము, అన్నప్రాశనము, కర్ణవేధనము, కేశఖండనము, అక్షరస్వీకరణము, ఉపనయనము (10); 2: తాపము, పుండ్రము, నామము, మంత్రము, వైష్ణవేష్టి. (5).

సంస్కృతభవము. పా: చూ, ప్రాకృతము.

సంస్కృతము. సం. వి. అ. న. 1. వేలుపుబాస, దేవభాష: చూ, భాషలు (చూ, ఉపవిద్యలు) తద్వి.—భోటజభాషకు.-మాంగళి; విణ. 2. చేక్కఁగాచేయఁబడినది; 3. చేక్కఁజేయఁబడినది; 4. అలంకరింపఁబడినది; 5. వ్యాకరణశిక్షితమైనది; 6. పక్వముచేయఁబడినది, తావిలోఁబెనచినది: పొనఁటినది-పొరఁటినది, కయిమూలోనగు వానిచేత పొతాళింపఁబడినది; 8: చూ, శైక్ష్యము; అం. 9: చూ, వ్యాకరణములు; 10: చూ, భాషలు.

సంస్కృతసమము. పా: చూ, ప్రాకృతము.

సంస్క్రియ. సం. వి. ఆ. స్త్రీ. చేక్కఁజేయుట; 2. (శవమును) దహనముచేయుట: చూ, సంస్కారము. 2.

సంస్తంభించే. సం. స. క్రి: చూ, స్తంభించే.

సంస్తరము. సం. వి. అ. పుం. 1. చిగుళ్లులోనగు వానిచేత సేర్పఱుపఁబడినపడక: చూ, సెజ్జ. 2. యజ్ఞము: చూ, హోమము. 3 (యజ్ఞము).

సంస్తవము. సం. విణ. 1: పరిచయము, పరిచితి, ప్రణయము, ప్రీతి, విభావము. (తె) ఎఱుక, సెలవు-సెళవు, పాఁతతికము. తద్వి.-(విణ) పరిచితము; 2. చేక్కనిస్తుతి.

సంస్తావము. సం. వి. అ. పుం. 1. యజ్ఞములయందు బ్రాహ్మణులు వేదఋక్కులు చెప్పెడుచోటు: చూ, స్థావము. 1; 2. యజ్ఞములయందు బ్రాహ్మణులు వేదఋక్కులను చెప్పుట.

సంస్త్యాయము. సం. వి. అ. పుం. (రూ-సంస్త్యా-

యము) 1. ఇల్లు: చూ, సదనము. 1:2: చూ, సన్నివేశము. 1.

=సంస్త్యాయము. సం. వి. అ. పుం.—వై.—; 3. విరివి: చూ, హేరాళము; 4: చూ, సమూహము.

=సంస్థ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఉనికి: చూ, స్థానము. 1; 2: మర్యాద, ధారణ, స్థితి: చూ, స్థితి. 3; 3. నాశము: అత్యయము, అపచితి, అవసాదము, ఉపహతి, క్షి, క్షయము, క్షితి, ధ్వంసము, నాశము, నిధనము, నిరోధము, నిర్వాణము, నిష్ఠ, పరాభవము, ప్రధ్వంసము, రుజ, లయము, లవము, విగమము, విధ్వంసము, వినాశము. (అవ్య) అతి. (తె):— ఒబ్బిడి, కాడు, చేఁగఱ, చేటు, తలమాటు, తెగుదల, తొమ్మాడు, తుగ్గింగుడు, నిప్పచ్చే–నిప్పచ్చేరము, పలాములు, పాడు, పెంపు, పొలియిక, పోకడ, రుత్త, వమ్ము, వేరువిత్తు. (చూ, సేగి. 4); 4. చావు: చూ, సావు; 5. పోలిక: చూ, సమానము. 2; అం. 6: చూ, తానములు (నిహీనతానములు.)

=సంస్థాత. సం. విణ. (ఋ. ఈ. ఋ) చక్కఁగా నిలుచుండువాఁడు.

=సంస్థానము. సం. వి. అ. న. 1. ఊరిమేట్టునుండు బయలు: చూ, సన్నివేశము. 1; 2. చతుష్పథము: చూ, స్మృతి. 1 (ఘూర్గము. 1-౧౭.); 3. చావు: చూ, సావు; 4: చూ, స్వరూపము.

=సంస్థితము. సం. విణ. 1. చెచ్చినది: పరేతము, ప్రమీతము, ప్రాప్తపంచత్వము, ప్రేతము, మృతము, వృత్తము, సమాప్తము. (తె) అగువు; 2. చక్కఁగా ఉండినది: భాసంతము.

=సంస్థితి. సం. వి. ఇ. స్త్రీ. 1. చావు: చూ, సావు; 2. చక్కని యునికి: చూ, స్థానము. 1.

=సంస్థితుఁడు. సం. విణ. చనిపోయినవాఁడు: చూ, శవము. 2.

సంస్పర్శ. సం. వి. అ. స్త్రీ: ఆధారి–ఆధారిక, కపికచ్ఛుఫలోపమము, ఖదిరవల్లి, ఖాతకము, గుచ్ఛపత్రము, చక్రవర్తిని, జంతుకృత్తు–జతుకృత్తు, జతుక, జతూక, జనని, జని, జనూక, తరక, దారి, దార్వి, ధాయ్య, ధారి, ధార్య, మాచపత్రి, మార్మరి, రజని. (తె) కోరింద–కోరిందె–కోరెంద, కోరిందపాద*. [చూ, స్పర్శము. 1.

సంస్పర్శము. సం. వి. అ. పుం. చక్కని స్పర్శము:

సంస్పృశించె. సం. సం. క్రి. తాఁకు: చూ, స్పృశించె. [మేషము. 1.

సంస్ఫాలము. సం. వి. అ. పుం. మగగొఱ్ఱె: చూ,

సంస్ఫోటము. సం. వి. అ. పుం: చూ, యుద్ధము.

సంహతము. సం. విణ. 1. చక్కఁగాఁ జేరనది; 2. దృఢసంయోగముగలది: దృఢసంధి; అం. 3: చూ, చిబుకక్రియలు; 4: చూ, ఏకవింశతిస్థానకములు.

సంహతలము. సం. వి. అ. పుం. రూ–సింహతలము. మొగ్గక్కటకు వ్రేళ్లుచాఁచి కూర్చిన చేదోయి: చూ, హస్తము. 1.

సంహతి. సం. వి. ఇ. స్త్రీ: చూ, సమూహము.

సంహననము. సం. వి అ. న. మేను: చూ, శరీరము.

సంహరణము. సం. వి. అ. న. చంపుట: చూ, హింస 1.

సంహరించె. సం. స. క్రి. చంపు: ఆఘాతించె, ఘాతించె, ప్రోక్షించె, వధించె, విఘాతించె, విశసించె, సమాప్తించె, హింసించె. (తె):— కడపు, కసిమసగు, కూలుచే–కూల్చు, కెడపు, గావుపట్టు, చంపు–సంపు, చక్కడుచె, చక్కాడు, చెట్టలుచీరు, చేదుపు, చేదుము, చోగఱగొట్టు, చావఁజేసె, చిలుకుమార్చు, చెండు, తునుము–తున్ము, తునుమాడు–తున్మాడు, తూఁకించె, తెగఁజేసె, తేయుచె–తేర్చు, తుగ్గించె, తుగ్గ

గించు, తెగ్గోఁకొను, తెగ్గోఁకొనుకొను, తోలించు, దునుము, దోరుచు-దోర్చు, నాము మడఁచు, నుగ్గాడు, నుఱుకు, నుఱుఁగు-నుఱుమాడు, నుఱుముచేయు, నులుము, నేలఁ గలుపు, పగదించు, పరిమాఱుచు-పరిమార్చు, పిండిమన్నిగొను, పీఁచమణఁచు, పెంపెరలాడు, పెంపు, పొగరువాన్చు, పొడవడచు, పొరిగొను, పొరిగూరుచు- పొరిమార్చు-పొరిమాఱుచు-పొరిమాలుచు-పొరిమాల్చు, పొరిపుచ్చు-పొరివుచ్చు, బలిపెట్టు, బలివారు, మగియించు, మట్టుపెట్టు, మడియించు, ముడుపు, మదమడచు, మన్నిగొను, మారిమసలు, వడిపెట్టు, వడివేయు, వేఁటలాడు, వేఁటాడు, సదమదమొనర్చు, సదమదము సేయు, సరిగొను, సరిపెట్టు.

సంహర్త. సం. విణ: చూ, సంహారకుఁడు.

సంహారకుఁడు. సం. విణ: ఆఘాతుఁడు, కాటికుఁడు, ఖట్టికుఁడు, మాంసికుఁడు, వైతంసికుఁడు, సంహర్త. (తె):— కటిక-కట్టిక, కటికవాఁడు-కటికివాఁడు, కసాయి, వేఁటకాఁడు, సూనకాఁడు, సూనరి.

సంహారము. సం. వి. అ. పుం. 1: చూ, సంహరణము; 2. ఒకానొక నరకము: చూ, నరకములు తద్వి:— నరకమునకు.- కుజము, దుర్గతి, నరకము, నారకము, నిరయము, వీచి, సంఘాతము. (తె) బిద్ద- బిద్దె, బిస్త, రౌరవము-రోవరము.

సంహిత. సం. వి. ఆ. స్త్రీ. 1. వర్ణసంయోగము; 2. వేదమునందుకొంతభాగము. "తైత్తిరీయసంహిత": చూ, వేదము; 3: చూ, శాస్త్రము; విణ. 4. సంధింపఁబడినది.

సంహితలు. అం: వ్యాస, శుక, వసిష్ఠసంహితలు (3)

సంహూతి. సం. వి. ఇ. స్త్రీ. అనేకులు చేరిపిలిచిన పిలుపు: చూ, హూతి.

సంహృతము. సం. విణ. సంపాదింపఁబడినది.

సంహృతి. సం. వి. ఇ. స్త్రీ: చూ, సంహారణము—

సకర్మకక్రియాప్రయోగము. అం: చూ, ప్రయోగము—

సకలము. సం. విణ. 1: చూ, సర్వము; 2. కలతోఁగూడినది; తద్వి.—కలఁతపెట్టఁబడినది: క్షుబ్ధము, క్షోభితము, అనచ్ఛము, ఉద్వేజితము. (తె) గజిబిజి.

సకలాతు. దే. వి. రూ-సకళాతు. 1. మేలైన కంబళి: చూ, సాకూకము (రల్లకము); వా. 2: చూ, జేరత.

సకలాత్మ. అం: చూ, ఆత్మలు.

సకళాతు. దే. వి. చూ, రూ-సకలాతు. 1-2.

సకి. వై. వి. రూ-సకియ=సఖీ. 1. చెలికత్తె: చూ, సఖి. 1; 2. ఆఁడుది: చూ, స్త్రీ.

సకిన. వై. వి. 1.=శకున. రూ-సగిన. వసు- 6, ఆ. 74: చూ, సకినంపుఁబులుఁగు; 2. కీచుఁకీఁచు మనుధ్వని: చూ, స్వరము. 2; 3. బొమ్మ. (బొమ్మకును బొమ్మలలోనిరకములకును): చూ, శారిణి. 3; 4. కీఁచుబిళ్ల: చూ, మురమాలి (లోడు. 2-౩.)

సకినంపుఁబక్కి. వై. వి.=శకునపక్షి: చూ, సకినంపుఁబులుఁగు.

సకినంపుఁబులుఁగు. ద్వ. వి: గుబిలి-గుమిలి, గుబ్బలికాఁడు-గుబ్బిలికాఁడు, చిఱుతగూబ-చిఱుగూబ, డబ్బు, పగటిచీఁకు, పయిఁడికంటి- పయిఁడికంటె- పైఁడికంటి-పసిఁడికంటి-పసిఁడికంటె, బంగారుకంటి, సకినంపుఁబక్కి, సకిన-సగిన, సకినాలపులుఁగు. (సం):—కనకాక్షి, గృహమాచిక, జతుని, నిశాచరి, నిశాటనము, పింగళ, శకునము. తద్వి.— ౧. గుడ్లగూబకు.-గొరడు, కోటఁడు, గుడ్ల, గుబ్బలి, గుడ్లగూబ-గుడ్డిగూబ, గుబ-గూబ, పగలుగానని పుల్గు, పలుగు-

పిట్ట, పపటిగుడ్డిగూబ, ఘులుఁగు, ఘులుఁగు పిట్ట, పెద్దఘులుఁగు, బుంధ్రము, బుఱేవ్రు (బుఱేవ్రిక). (సం): ఉలూకము, కాకభీరువు, కాకరుకము-కాకరూకము-కాకలూకము, కాకారి, కాకోదరము, కౌశికము, ఖరచ్ఛదము, ఘు, ఘుర్ఘురకము-ఘుర్ఘురము, ఘుర్వరకము, ఘూకము, ఘోరదర్శనము, దివాంధము, దివాభీతము, నక్తంచరము, నక్తకము, పేచకము, హీక్కు; ౨. నల్లగుడ్లగూబకు — కృతమాలకము-కృతమూలకము; 3. గుడ్లగూబగుడ్డునకు.-(సం) వీరకము.

సకినము. వై. వి.=శకున. 1: చూ, శకునము. 1; 2. శుభాశుభసూచకవాక్కు: చూ, శబ్దము. 2.

సకినలమంచేము. ద్వ. వి. రూ-సకినెలమంచేము. రవమంచేము: చూ, శయ్య. 1.

సకినాలపులుఁగు. ద్వ. వి: చూ, సకినంపుఁబులుఁగు.

సకినెలమంచేము. ద్వ. వి: చూ, రూ-సకినలమంచేము. [3, ఆ. 117.

సకియ. వై. వి.=సఖీ: చూ, రూ-సకి. వను.

సకిరింత. దే. వి. గుఱ్ఱపుకూఁత, (రూ-సకిలింత-సకిలింపు-సకిలింత): చూ, హేష (స్వరము 2.)

సకిలించే. దే. అ. క్రి: చూ, హేషించే.

సకిలింత. దే. వి: చూ, రూ-సకిరింత.

సకిలింపు. దే. వి.—పై.—ఆం, భా ద్వి. 197.

సకుఁడు. వై. వి.=సఖు: చూ, స్నేహితుఁడు.

• సకృత్ప్రజము. సం. వి. అ. పుం. కాకి: అసూయువు, అన్యవాహము, అరిష్టము, అస్వపుట్, ఆత్మఘోషము, ఉతోక్రికము, ఉలూకారి, ఏకదృష్టి, ఏకాక్షము, కంటకము, కటఖాదకము, కరటము, కాకము, కాణము, కాణుకము, కులింగము, కృష్ణము, కౌశికారాతి, గూఢమైథునము, గృహబలిభుక్కు, ఘూకారి, చిరజీవి, చిరాయువు, దీర్ఘాయువు, ద్రోణము, ద్వికము, ధ్వాంక్షము, నాలిజంఘము, పరభృత్తు, పికవర్ధనము, పిశునము, బలము, బలిపుష్టము, బలిభుక్కు, బలుఁడు, మౌకలి-మౌద్గలి, వాయసము, వికము, సూచకము. (తె):—కాకి, గమికాఁడు-గుమికాఁడు, మెల్లకంటి. తద్వి.—౧. అకాపి. (తె) అల్లకోస, ముదికాకి; ౨: కురుకము, శకుంతము. (తె) చెమరు-చెమరుఁగాకి-చెముడుకాకి-చెమురుకాకి-చెమర్కాకి; 3: అద్రికాకము, వాద్రోణవాయసము, శైలజకాకము. (తె) కొండకాకి; ౪. పిచులము, ప్లవము, మద్గువు. (తె) నీరుకాకి; ౫: అసురము, ఐంద్రము, కాకాలము-కాకోలము, కృష్ణకాకము, క్రూరరావి, ద్రోణకాకము, ద్రోణము, వృద్ధకాకము. (తె) బొంతకాకి, మాలకాకి; ౬: బుష్షితకము, కాణము, ధూంత్రము. (తె) తెలికాకి, తెల్లకాకి, పాలకాకి; ౭. కాకులగుంపునకు.—కాకము.

సక్తఫల. సం. వి. ఆ. స్త్రీ. జెమ్మి*: చూ, శమి. 1.

సక్తమగు. మి. స. క్రి: అధిగమించే, ఆసాదించే, ఏకీభవించే, గ్రహించే-పరిగ్రహించే, నిర్వహిల్లు, ప్రాపించే-ప్రాప్తించే, లయించే, సంగమించే, సంయుక్తమగు, సాళగించే. (తె):—అంటు, అందు, అగు-అవు, అతుకు-అదుకు, అత్తు-హత్తు, అత్తుకొను, ఊను, ఎనయు, ఎయిదు-ఎద్దు, ఎలయు, ఏలు, ఏలుకొను, ఒంటు, ఒంటుకొను, ఒందు, ఒలయు, కదియు, కను, కలయఁబడు, కలయు-కలియు, కలవడు, కలుగు-కల్గు-కలువు, కాంచే, కూడు, కూరు, కొలలు, క్రిక్కిఱియు, గెబ్బు, చేను-సను, చెందు, చేరు, తారుకొను-తార్కొను, తొడరు, దనియు, దనుకు-దన్కు, దూఁకొను, దొలు

యు, వయించు, వడచు, వడయు, పొటించు, పెనఁగు, పెరయు - బెరయు, పొందించు, పొందు, పొరయు - పొఱయు, వ్రిబ్బు, మెలఁగు, మెలయు, మేకొను, మేళగించు - మేళవించు, సందుకొను. తద్వి.—గ: చూ, సంక్రమించు. 2; ౨. భాగ్యముపొందు.—(తె) కను. [చూ, సంసక్తము.

సక్తము. సం. విణ. ఒకటతగిలినది (మనసు):

సక్తువు. సం. వి. ఉ. పుం.=సత్తు. పేలపిండి: చూ, సాదము. (1).

సక్రమము. సం. వి. అ. పుం. క్రమముతప్పకుండుట. (వ్యతిరేకము అక్రమము.)

సక్థి. సం. వి. ఇ. న: చూ, తొడ. తద్వి.—తొడమీఁదివెలుపలిభాగము. (తె)జబ్బ.

సఖి. సం. వి. ఈ. స్త్రీ. 1.=సకియ. (చూ, స్త్రీ.); న్. పుం. 2: చూ, స్నేహితుఁడు; 3: చూ, సహాయుఁడు; అం. 4: చూ, దూతీచతుష్టయము; 5: చూ, నాయికలు.

సఖుఁడు. సం. వి. అ. పుం. 1=సకుఁడు: చూ, స్నేహితుఁడు; 2: చూ, సహాయుఁడు.

సఖ్యము. సం. వి. అ. న. 1: చూ, స్నేహము; 2. సాప్తపదీనము: చూ, సంధి. 2; అం. 3: చూ, భక్తిలక్షణములు.

సగంధుఁడు. సం. వి. అ. పుం. 1.=సంగడీఁడు: చూ, స్నేహితుఁడు; 2: అంశకుఁడు, కలాదుఁడు, జ్ఞాతి, దాయాదుఁడు, బంధువు, భాగస్థుఁడు, సగోత్రుఁడు, సనాభి, స్వజనుఁడు. (తె) దాయ, పాలికాఁపు, పాలిమేట్టము, పాలివాఁడు. తద్వి.—గ. ఏడుతరములలోపలి జ్ఞాతికి.—సపిండుఁడు; ౨: భాగస్థుఁడు. (తె) పాలికాఁపు; విణ. 2.గంధముతోకూడినవాఁడు.

సగటు. వై. వి. 1.=శకట. వేషరంగమునందుశకటము, శకటు. ద్యూతశకటము: చూ, శకటము. 2; 2: రూ—సగుటు, సరాసరి.

సగటుసుమారు. వా. అవ్య. సరాసరికంటె హెచ్చు

సగటురమారమి. వా. అవ్య. సరాసరికి కొద్దిహెచ్చుతగ్గు. [దా": చూ, అష్టగణలక్షణము.

సగణము. అం. (2 లఘువులు + 1గురువు) "వర

సగతు. దే. వి. గుజ్జుపుపల్లముమీఁద కెంపులచిగుళ్లును, పచ్చలు ఆకులును, రవలుపూవులును గాసంతరించి యేర్పఱచినబంగారుతీఁగమోడివని. (చూ, ఉల్లారు.)

సగము. వై. వి.=సామి. (దీనికి వృత్తియందుహల్లుపరమగుచో వికల్పముగ వంత్యవర్ణలోపము. "సగపాలు."): రూ—సవము - సామ— సాబాలు - సావాలు, అర్ధ-అర్ధము, అర-అఱ. (సం) అర్థము, సమాంశము. తద్వి.—కొంతభాగమునకు.—(సం) ఊనము, ఖండము.

సగర్భ్యుఁడు. సం. వి. అ. పుం. ఒకతల్లికడుపునఁబుట్టిన తోఁబుట్టువు: చూ, సహోదరుఁడు.

సగలము. అం. (స + గల) "వరమూవాస": చూ, ఉపగణములు.

సగిన. వై. వి.=శకున: చూ, రూ - సకిన.

సగిలించు. దే. అ. క్రి: చూ, రూ - సకిలించు.

సగిలింత. దే. వి: చూ, రూ - సకిలింత.

సగుటు. దే. వి: చూ, రూ—సగటు. 2.

సగుణజపము. అం: చూ, నియమములు.

సగోత్రుఁడు. సం. వి. అ. పుం. జ్ఞాతి: చూ, సగంధుఁడు. 2.

సగోత్రులు. అం: చూ, జ్ఞాతులు.

సగ్గారి. వై. వి.=సృగాల. రూ - సగ్గాలము - వక్క: చూ, సృగాలము.

సగ్గాలము. వై. వి.=—పై.—

సగ్గించు. వా. స. క్రి: అక్కలించు.

సగ్గిసముగ్గిసలు. దే. వి. బ. ఉద్ఘుగుడుపు: చూ, సంధ్రిము.

సగ్గు. దే. అ. క్రి. 1. అడఁగు. రూ-స్రగ్గు: చూ, సుృక్కు. (4); 2. తగ్గు. రూ-స్రగ్గు: చూ, సుృక్కు. (9.)

సగ్గుబియ్యము. దే. వి. ఒకానొకకృత్రిమధాన్యము: చూ, సేసఁబ్రాలు.

సగ్గడ. దే. వి. చెంబు: చూ, పాత్రము. 6.

సగ్ధి. సం. వి. ఇ. స్త్రీ. బంతికుడుపు, రూ-సజగ్ధి: చూ, సాపాటు.

సచివుఁడు. సం. వి. అ. పుం. 1. రాజసహాయుఁడు: అమాత్యుఁడు, కుమారుఁడు, కుర్యుఁడు, గృహపతి, తీర్థము, తీర్థుఁడు, దివాను, ధీసచివుఁడు, నియోగి, పాత్రము, ప్రధాని, ప్రధానుఁడు, మంత్రి, మూర్ధాభిషిక్తుఁడు, వ్యావహారికుఁడు, శమథుఁడు. (తె):—నిజోగి-నియోగి-నియ్యోగి, పెగడ-పెగ్గడ-ప్రగ్గడ-పెగ్గడ-ప్రెగ్గడ-ప్రెవడ, మంతిరి, మంతు, వజీరు-వజీరుఁడు-వజ్జీరు-వజ్జీరుఁడు, హేజీబు. తద్వి.—౧. బాణాసురునిమంత్రి.—కుంభాండుఁడు; ౨. బుద్ధిసహాయునకు:—అనుజీవకుఁడు; ౩. విభీషణునిమంత్రి.—అనలుఁడు; ౪. రావణునిమంత్రి.—శుకుఁడు; ౫. ఉపధాశుద్ధుఁడైనమంత్రి.—శుచి; ౬: చూ, సంప్రతి; 2: చూ, స్నేహితుఁడు; 3: చూ, సహాయుఁడు. 1.

సచివులు. అం: చూ, నాయకసఖులు (నాయకులు.)

సచ్చెము. దే. వి. రూ-సాచ్చెము. చిల్లరరొక్కము. పంచ. వేం. 1, ఆ. 763: చూ, శేషము. 1.

సచ్చె. దే. అ. క్రి. రూ-చేచ్చె: చూ, సమయు. 1.

సచ్ఛూద్రుఁడు. సం. వి. అ. పుం. తగిన మంచియాచారముగలశూద్రుఁడు: చూ, శూద్రుఁడు.

సజగ్ధి. సం. వి. ఇ. స్త్రీ: చూ, సగ్ధి.

సజోవు. వా. విణ. తిన్నన.

సజ్జ. సం. వి. అ. స్త్రీ. 1. కవచము: చూ, వారవాణము; 2. అలంకరణము: చూ, హావణిక. 2 (భూషణము. 2.)

సజ్జక. సం. వి. అ. స్త్రీ.=సజ్జె. పడకిల్లు: చూ, సదనము. 1.

సజ్జన. సం. వి. అ. స్త్రీ. ఏనుఁగును ఆయితముచేయునపుడు మెడనుగట్టెడితాడు: చూ, హస్తి.

సజ్జనము. సం. వి. అ. న. 1. బెత్తములవారు సందడిలేక తొలఁగించుట; 2. శిబిరరక్షణము కొఱకుఁ జోట్టఁబెట్టిన వెలుగులోనగునది; 3. రేవు. (చూ, రేవు. 1.)

సజ్జనుఁడు. సం. వి. అ. పుం.=సనువు. మంచికులమునందుఁబుట్టినవాఁడు: అభిజాతుఁడు, అముష్యాయణుఁడు, ఆమ్నాతుఁడు, ఆర్యుఁడు, ఇజ్యుఁడు, ఉచితుఁడు, ఉచితజ్ఞుఁడు, ఉత్తమాంగుఁడు, ఉత్తముఁడు, ఉదంతుఁడు, ఉదారుఁడు, కులజుఁడు, కులసంభవుఁడు, కులికుఁడు, కులీనుఁడు, కులుఁడు, కుల్యుఁడు, కౌలేయకుఁడు-కౌలేయుఁడు, కౌల్యుఁడు, క్షుణ్ణుఁడు, ధనికుఁడు, పాత్రుఁడు, బీజ్యుఁడు, మహాకులుఁడు-యోగ్యుఁడు, విజ్ఞాతుఁడు, వృషాంకుఁడు, వ్యుత్పన్నుఁడు, శ్రేష్ఠి, సభ్యుఁడు, సత్కులప్రసూనుఁడు, సద్వంశోద్భవుఁడు, సాధువు, సుజనుఁడు. (తె) మంచి, మంచివాఁడు, లెస్సవాఁడు, సనువు, సాదు. తద్వి.—౧: శ్రేష్ఠుఁడు, హంసుఁడు: ౨: (తె) టంకు; 3: (చూ, కూత్తముఁడు); ౪: సత్తముఁడు, సర్వోత్తముఁడు, సాధీయానుఁడు.

సజ్జిక. సం. వి. అ. స్త్రీ: చూ, సజ్జాకారము.

సజ్జితము. సం. విణ. 1. కవచముతొడిగినది; 2. అలంకరింపఁబడినది: ఉపస్కృతము, పరిష్కృతము, ప్రసిద్ధము, సంస్కృతము.

సజ్జుఁడు. సం. విణ. 1. కవచము తొడిగినవాఁడు; 2: అలంకృతుఁడు, ఉదాత్తుఁడు, పరి

వ్యాపృతుఁడు, పరిసాధితుఁడు, భూషితుఁడు, మండితుఁడు, శిరిమంతుఁడు, శిరిలుఁడు. (తె) ఒప్పిదుఁడు, కై సేఁతకాఁడు.

సజ్జ. దే. వి. 1. బుట్ట: బుట్టలరకములు.—౧: జల్లిగంప; ౨: గూడ; 3: గంప. (సం) కండోలకము-కండోలము; ౪: ఎండుపుఁడట్ట, దాఁగరి, పల్లిక. బుంగ, సిబ్బి, పల్లిక. (సం) పరిసేవము, బిలకము, స్యూతము-స్యోతము, స్యూనము-స్యోనము; ౫: పూఁబాడ; ౬. వైష్ణవుల తిరుమణికాటాకులబుట్టకు.-గూడ, తిరుపగూడ; ౭. జెంగిడి, తట్ట; వై వి 2 = సజ్జకా. అఱ, వాసగృహము. చూ, సదనము. 1; 3 పురిటిల్లు: చూ, సదనము. 1; 4.=సజ్జకా. మేడ: చూ, సదనము. 1; 5.=సజ్జమ్ యత్నము: చూ, సన్నాహము 2; 6. గంటిచేను*. చూ, సస్యము. 1.

సజ్జకము. దే. విశ. మనోజ్ఞము. వను. 2, ఆ. 12: చూ, హృద్యము.

సజ్జకట్టు. ద్వ. వి: చూ, సన్నాహము. 2.

సజ్జకాయ. వా. వి: చూ, లింగకాయ.

సజ్జనకోల ద్వ. వి. (సజ్జ + కోల) బెత్తము: చూ, వేత్రము.

సజ్జరసము. వై. వి.=సర్జరస (సం)' అరాళము, కనకలోద్భవము, కలకలము, కలలజము, గళిము, తాలము, బహురూపము, యక్షధూపము, సర్జరసము, సర్వరసము.

సజ్జలు. వై వి.బ =సర్జ గంటెలు చూ, ధాన్యము

సజ్జాకారము వై వి.=సర్జక్షార. ఒకచెట్టుసుఁదీయఁబడునుప్పు. (సం): సర్జకాక్షారము, సర్జక్షారము: చూ, లవణము. 1-౭. (చూ, సౌవర్చలము.)

సజ్జారము. వై. వి.=సామజాగారమ్. ఏనుఁగుశాల, ఎకరా: చూ, సదనము. 1.

సట్టి. కా. వి. 1. జట్టి. కొందఱుజెట్టుగూడుట. "అల్లరిసజ్జో"; 2. కొన్నివస్తువుల కూడిక.

సట. సం. వి. అ. స్త్రీ. 1.=జెడ. రూ-జట. సన్యాసులజెడ: చూ, జేవలి; 2. జోలు: చూ, పెండ్రుకి. 1; వై. వి (1) కపటము: చూ, వ్యాజము. 1; వా. (2). జాఱుట: (తె) సడలు; (3).=శ్లథ. వదలుట: (తె) సడలు.

సడ. వై. వి. 1.=శ్రద్ధ. రూ-సడ్డ. చూ, వాంఛ; దే. వి. 2 దట్టమగునాటుపరుస: తసి, సడయి.

సడపు. దే. స. క్రి: (సం) అపహరించే-అపహరించే. (తె)·-అంకించే, అంటుకొనిపోవు, ఆటమటించే, అడగొలుకొను - ఒడగొలకొను, అఁచికొను, ఎత్తికొను, ఎత్తు, ఎగవేయు, ఒలుచే, కవ్వ, కొను, కొల్లకొట్టు, కొల్లగొను, కొల్లపెట్టు, కొల్లలాడు-కొల్లాడు, గిలుగాడు-గిలుబాడు, గిలుబుకొను, గిలుబుసేయు, గెబ్బు, మోఱకొను, మోఱలాడు-మోఱాడు, దాఁపరించే, దొంగిలించే-దొంగిలు, దొడ్డగొను, దోఁచే, నాఁచే, పఱిగొను, ముచ్చిలించే-ముచ్చిలించే, ముచ్చిలు-ముచ్చిల్లు, లాగుకొను; (అ. క్రి ) ఉలిపడు-ఒలిపడు, దోపుఁబోవు.

సడయి. దే. వి· చూ, రూ-సడ. 2.

సడలించే. వై. పేరి చూ, డీలించే.

సడలు. వై. వి. రూ-సళ్లు. 1. ఊడుట; 2. జాఱుట: చూ, సట (2); 3 వదలుట: చూ, సట (3): అ. క్రి 4: రూ-సళ్లు, అగులు-అవులు-జొలు, ఉరలు, ఊడే, ఊడు, ఒలుకు, కాఱు, చిందు, డుల్లు-డొల్లు, పడు, పెకలు, పిఱిదులు, రాలు, విదురు-విదులు, (సం) గళితమగు, స్ఖలించే; 5: రూ-సళ్లు, ఊడు, జిరగు-జిరుగు-జాఱు, జాఱువాఱు, డిగఁబడు-దిగఁబడు, దుపికిలు-దుపికిల్లు, పిఱిదులు, విడియు, విడిపడు-విడువడు, 6. రూ-సళ్లు, ఈడు, ఉరలు, ఉరలుకొను, ఊడు,

[illegible], [illegible], [illegible], [illegible], [illegible], [illegible], పదిపో[illegible], [illegible], విరయుఁబాఱు, [illegible], [illegible], వీడు కొను–వీడ్కొను, వీఁపిలు, సడలువడు. (ని) చ్యుతమగు. (ఇట్లు సడిలు అనికొందఱు.)

సడలుచు. వై. పేరి. రూ–సడల్చు, సడలఁజేయు.

సడల్చు. వై. పేరి. —పై.—

సడలుపడు. వై. అ. క్రి. 1: చూ, రూ–సడలు. క్రి; పేరి. 2. సడలుపడుచు.

సడవ. కే. వి. త్రోవ: చూ, మార్గము. 1. (సడవ అని కొందఱు.)

సడి. దే. వి. 1. అఘోషణము: చూ, స్వరము. 2; 2. నింద: చూ, సెగ్గింపు; 3 అగౌరవము: ఎకసకియము–ఎకసకెము–ఎకసక్కియము–ఎకసక్కెము–ఎకసెకియము–ఎకసెకెము–ఎకసెక్కియము– ఎకసెక్కెము– ఎక్కసకియము–ఎక్కసకెము– ఎక్కసక్కియము–ఎక్కసక్కెము– ఎక్కసెకియము–ఎక్కసెకెము–ఎక్కసెక్కియము–ఎక్కసెక్కెము–ఒచ్చెము, బదనామి, బన్నము, ముడి–నొడి, బాడుదల. (సం) అకీర్తి, అగౌరవము, అపకీర్తి, అపఖ్యాతి, అపప్రథ. అపయశము, అప్రతిష్ఠ, అభియోగము, అభిషంగము, అమర్యాద, అవమతి, అవమర్యాద, అవమానము, దుర్యశము, భంగము, భంగి (సెగ్గింపునకు వర్తించునని కొందఱు); 4 చాడి: చూ, సూచన. 1; 5 సద్దు, చేప్పుడు: చూ, సది. 1.

సడించు. దే. స. క్రి. దండించు.

సడింపులు. దే. వి. బ. 1. ఎపటిపోఁతలుగా [illegible] చిట్టము: చూ, సేసఁబ్రాలు (వి [illegible]); 2. రూ–సడ్డింపులు, [illegible]దింపులు, [illegible].

సడికము. వా. వి. రూ–సడికియ్య–[illegible] క్కు–సుడకాత్రము: చూ, [illegible]. [illegible]

సడికియ్య. దే. వి.—పై.—

సడికుడక. దే. వి: చూ, భక్ష్యము.

సడికె. దే. వి: చూ, రూ–సడికియ.

సడిసన్న. వా. వి. నిర్లక్ష్యము: చూ, హేళనము.

సడుగు. దే. వి. (బ. సడుగులు): చూ, శబ్దము. 2.

సడుగులు. దే. వి 1. —పై —; 2. కటిప్రదేశమునందలి కీళ్ళు; 3. చూ, సడింపులు. 2.

సడ్డ. వై. వి. 1 =శ్రద్ధ. అక్కఱ. రూ–సడ్డ: చూ, వాంఛ; 2 గణుతి: చూ, మాటి. 1.

సడ్డకుఁడు. వై. వి.=షడ్డకః. జేగెలేఁడు–జేగెలేకాఁడు, తోడియల్లుఁడు. (సం) షడ్డకుఁడు.

సడ్డచేయునిది. వా. వి: చూ, చీరికిఁగొననిది.

సడ్డసేయు. వై. స. క్రి: చూ, లెక్కసేయు. 1.

సడ్డింపులు. వా వి. బ. చూ, రూ–సడింపులు.

సణసూత్రము. సం. వి. అ. [illegible], రూ–శణసూత్రము. [illegible] చూ, ససుపు. 2.

సణుగు. దే. వి. 1. బాధ: చూ, శోకము; [illegible]

సత, వై. స =సప్త రూ–సత్త: చూ, సప్తకము. 1.

సతతపసులకొంకి. ద్వ. వి. దేవగంగ. వేం, అం. 17: చూ, నది.

సతతము. సం. క్రి. విశే. అ. వ.=సతతము. 1. ఎల్లప్పుడు. కళా. 5, ఆ.194: చూ, రూ–సంతతము 2; విశే. 2. ఎడతెగనిది: చూ, రూ–సంతతము. 2.

సతతోద్ధితము. అం; చూ, గుణములు. (సత్వము, రజము, తమము ఈ మూఁడుగుణములు సామ్యసమ్మురితము, సతతోద్ధితమును భేదము ల నాలువిధములగును.)

సతతాలుకలదునీదు. ద్వ. వి. సత్తజిహ్వుఁడు, అగ్ని. పాంచ. ద. 12: చూ, వహ్ని. 1.

సతవాల్చుటకీ. ద్వ. వి.—పై.—

సతము. వై. వి.=సతత. నిరంతరము: చూ, శాశ్వతము.

సతమోనుదని. ద్వ్య. వి: చూ, సూర్యుఁడు. అం, పదా. సుర. 21. [హింసించె. 2.

సతాయించె. వా. స. క్రి. బాధించె: చూ,

సతి. సం. వి. ఈ. స్త్రీ. 1. పతివ్రత: చూ, సాధ్వి. 1; 2: చూ, పార్వతి; అం. 3: చూ, భోగములు (అష్టభోగములు.); 4: చూ, వృత్తము. 1. ("ఒకజగణము, రెండుగురువులు. 5వఛందస్సు")

సతీనకము. సం. వి. అ. పుం. రూ-సతీలకము. లంకనేల: చూ, హరిప్రియ. 2 (భూమి.1.)

సతీర్థ్యుఁడు. సం. వి. అ. పుం. కూడచదువువాఁడు: చూ, సహపాఠి.

సతీలకము. సం. వి.అ.పుం:చూ,రూ-సతీనకము.

సతీలము. సం. వి. అ. న: చూ, వెదురు *.

సతృష్ణు. సం.విణ. దప్పిఁగొన్నవాఁడు: తర్షితుఁడు, తృషియుఁడు.

సత్కరించె. సం. స. క్రి: చూ, సన్మానించె.

సత్కారము. సం. వి. అ.పుం:చూ, సన్మానము.

సత్కులప్రసూనుఁడు. సం.విణ:చూ,సజ్జనుఁడు.

సత్కులప్రసూత. అం: చూ, మదములు.

సత్కృతి. సం. వి. ఇ. స్త్రీ: చూ,సత్కారము.

సత్కృతుఁడు. సం. విణ. సత్కరింపఁబడినవాఁడు: చూ, సన్మానితుఁడు.

సత్క్రియ. సం. వి. ఆ. స్త్రీ:చూ,సన్మానము.

సత్త. సం. వి. ఆ. స్త్రీ. 1. ఉనికి: చూ, స్థానము. 1; 2. మంచితనము: చూ, సత్వము. 1; వై. వి. (1)=సత్వ. రూ-సత్తువ. బలము: చూ, శక్తి.1;(2)=సత్త:చూ,సత్తకము.

సత్తకో. అం: చూ, నాటికలు. (అంకములెన్నియైనసరే. భావప్రకృతము.)

సత్తమము. సం. విణ: చూ, శ్రైష్ఠ్యము.

సత్తముఁడు. సం. విణ. 1. అందఱికంటెమంచివాఁడు; సర్వోత్తముఁడు: చూ, సజ్జనుఁడు; 2. అందఱికంటె పూజ్యుఁడు; 3: చూ, శ్రేష్ఠుఁడు.

సత్తరము. వైకృ. వి.=సత్రమ్. అన్నదానగృహము(ధర్మశాలలనికొందఱు); చూ,సదనము.1.

సత్తరువు. వై. వి.=—పై.—

సత్తా. వై. స.=సప్త. ఏడు: చూ, రూ-సత.

సత్తి. వై. వి. 1.=శక్తి. రూ-సత్తువ: చూ, శక్తి. 1; 2.=శక్తి. అమ్మక: చూ, పార్వతి; 3.=శక్తి. చిల్లకోల: చూ, సర్వల (బాణము. 1.); 4.=శక్తి. కాళి: చూ, పార్వతి; 5. వశిష్ఠునికొడుకు: చూ, సూనుఁడు. 1; 6.=శక్తి. పిశాచము: చూ, సోఁకుడు. 1.

సత్తికాలువు. ద్వ్య. వి. శక్తిపరుఁడు, కుమారస్వామి: చూ, స్కందుఁడు.

సత్తిదారవేనలి. ద్వ్య. వి. ఆకాశము: చూ, సురవర్త్మము. [పదా. సుర. 14.

సత్తినెచ్చెలి. ద్వ్య. వి: చూ, లక్ష్మి. 1. అం.

సత్తిరా. వై. వి:చూ,శివుఁడు. అం,పదా.సుర.10.

సత్తిరాపగఱు. ద్వ్య. వి: చూ, మన్మథుఁడు అం, పదా. సుర. 20.

సత్తు. సం. వి. త్. న. 1. నక్షత్రము: చూ, రిక్క; తద్వి.— ౧. ఆర్ద్రకు.-లుబ్ధకము; ౨. పునర్వసునకు.—వసుధ; 3. ఆకాశమధ్యమందున్న మేరుకు.—శిరోనక్షత్రము; విణ. 2. ఉన్నది; 3. చదువరి: చూ, విద్వాంసుఁడు; 4. పూజింపఁదగినది: గంగ, గిరి, పూజ్యము, మహితము. (అవ్య) కన్న. (తె) గంగి. నాగ; 5: చూ, శ్రైష్ఠ్యము; 6. నిజము: చూ, సత్యము; 7. సాధువు, మంచి: చూ, సామర్థ్యము. 2; అం. 8: చూ, భస్మములు; దే. వి. (1) సీసము: చూ, లోహ—

ము. 1; వై. వి. (2)=సత్వమ్. బలము: చూ, శక్తి. 1;(3)=సత్యమ్. నిజము: చూ, సత్యము. 1; (4)=సక్తు. పేలపిండి: చూ, పాదము (1).

సత్తువ. వై. వి=సత్వ. రూ-సత్తు. బలము: చూ, శక్తి. 1. [సస్యము. 1.

సత్తెనంగ. దే. వి. ఒకానొకసస్యము: చూ,

సత్పథము. సం. వి. అ. పుం. 1. మంచిత్రోవ: చూ, మార్గము. 1; 2. వత్సత్రిమార్గము: చూ, స్మృతి. 1 (మార్గము. 1.)

సత్ప్రతిపక్షము. అం: చూ, పంచోత్తరవాదము.

సత్ప్రవర్తనము. సం. వి. అ. న. మంచినడత: చూ, సమయము. 2.

సత్యంకారము. సం. వి. అ. పుం.=సంచేకరువు. క్రయవిక్రయముల గట్టిమాట: అచ్చంకారము, ప్రధానము, సత్యాకృతి, సత్యాపనము-(తె): అచ్చేకారము-అచ్చోకారము-అచ్చోరము, సంచేకరము-సంచకారము-సంచేకరువు, బజానా-బయానా, అడ్వాన్సు.

సత్యకీర్తి. అం: చూ, శస్త్రములు.

సత్యనిత్యత. అం: చూ, సుజ్ఞానదాయకములు.

సత్యము. సం. వి. అ. న. 1.=సత్తు. (సత్పురుషుల యందుఁబుట్టినది.): ఉదాస్థితము, ఔచిత్యము, ఖ, తథ్యము, యథార్థము, వాస్తవము, సమీచీనము, సమ్యక్కు. (అవ్య) యథాతథమ్, యథార్థమ్. (తె) ఉన్నరూపు, ఒప్పు, కలతెఱఁగు, కలరూపు, నికము-నిక్కము-నిక్కువము, నిజము, నిబద్ధి-నిబ్బది-నిబ్బద్ది, నిలవరము-నిలువరము-నిల్వరము, సేటు, సత్తు. తద్వి.—౧. న్యాయమునకు.- అపైశునము, అభేషము, అర్థము, ఉత్సర్గము, కల్పము, తథ్యము, దేవనము, దేశరూపము, నయము, నిగరము, నీతి, న్యాయము, ప్రమాణము, యుక్తి, వ్యవహారము, సమంజసము. (తె) తేకువ, తగవు-తగువు, తల, తీరు-తీరువు-తీర్పు, నాయము-నేయము, నెఱి, పాటి, పాడి, మరియాద, సోటిక; ౨. నిశ్చయమునకు.-అంతము, అనుభావము, అరము, అవధారణము, అవసాయము, ఇతిహాసము, కారము, కూటము, క్లిప్తి, నికాశము, నియతి, నిశ్చయనము, నియమము, నిర్ణయము, నిర్ధారణము, నిర్మాణము, నిశ్చయము, నిష్కర్ష, నికాశము, పరిచ్ఛిత్తి, పరిగ్రహము, యంత్రము, యతి, రూఢి, వినియోగము, వ్యవసితము, శాసనము, సమాధి, సర్గము, సారము, సూత్రము. (అవ్య): అ, అపి, ఆమ్, ఔమ్, ఖలు, చ, త, తథా, తు, ని, ను, యత, వా. (తె) అచ్చుపాటు, ఏరుపాటు-ఏర్పాటు, కట్టుమట్టు, కరారు, గుణి, చిక్కుపట్టు, దిట్టము, నిచ్చయము, నిచ్చలము, నిరుకు, పా-పోఁబామ్మ, బడి, మేర, రూడి, విట్టము.-(అవ్య) ఔఁ; 3. న్యాయముతోఁగూడినది:-అర్థ్యము; ౪. యోగ్యమందువర్తించుటకు-కచ్చిత్; ౫. నిశ్చయార్థకమందు వర్తించేను అనుటకు.-(తె) కాకున్నె, సుమి-సుమ్మీ, సూ: 2. ఒట్టు: చూ, శపథము; 3. (సత్యము) కృతయుగము: చూ, యుగము. 1; పుం. 4. సత్యలోకము: చూ, లోకములు; విణ. 5. నిజమయినది: అప్తము, ఋతము, తథ్యము, భూతము, యథార్థము, రుటము, సత్తు, సత్యము, సత్యవతి, సమీచీనము, సమ్యక్కు. (తె) నికము-నిక్కము. తద్వి.—నిశ్చయింపఁ బడినది అనుటకు.- చూ, స్థితము. 3; పా. 6. దీనికి ఉపమానము:-హరిశ్చంద్రుఁడు; అం. 7: చూ, సాత్త్వికగుణములు; 8: చూ, యోగయమాంగములు.

సత్యలక్ష్మీప్రయోగము. అం: చూ, తంత్రములు.

సత్యలోకము. అం: చూ, ఊర్ధ్వలోకములు.

సత్యవంతుఁడు. సం. విశే. న్యాయస్థుఁడు: కట స్థుఁడు, సత్యవచనుఁడు.

సత్యవతి. సం. వి. ఈ. స్త్రీ. 1. వ్యాసునితల్లి (శంతనునిభార్య): చూ, మాత. 1; 2. శంత నునిభార్య: చూ, భార్య; 3. నారదునిభా ర్య: చూ, భార్య; 4. సోమెదకూర: చూ, సోమెద; విశే. 5 సత్యముగలది: చూ, సత్యము. 5. [చూ, శ్రీదుఁడు.

సత్యసంగరుఁడు. సం. వి. అ. పుం. కుబేరుఁడు:

సత్యాకృతి. సం. వి. ఇ. స్త్రీ = సంచేకరువు: చూ, సత్యంకారము. [సన్యాసి.

సత్యాగ్ని. సం. వి. ఇ పుం. అగస్త్యుఁడు: చూ,

సత్యానృతము. సం. వి.అ. న. వాణిజ్యము: చూ, సార్థవాహము (వర్తకము. 1.)

సత్యాపనము. సం. వి.అ.న: చూ, సత్యంకారము.

సత్యాలబ్రాహ్మణులు. అం: చూ, నేపాళదేశపు బ్రాహ్మణులు.

సత్యాషాఢము. అం: చూ, కల్పసూత్రము.

సత్యాస్త్రము. అం: చూ, అస్త్రములు.

సత్రికాయ. వా. వి. 1 వదలివేయఁబడిన అదన పుకాయ; 2. లెక్కలోచేరనికాయ; 3 తో డుగానుండెడివాఁడు.

సత్రము. సం. వి. అ. న. 1.=సత్తరువు. అన్న ప్రదానగృహము, ధర్మశాల (అనికొందఱు): చూ, సదనము. 1; 2. సత్రయాగము: చూ, యజ్ఞము; 3. ఎడతెగనియీవి: చూ, స్వర్ణ ము. 2; 4. అడవి: చూ, విపినము; 5. కప టము: చూ, వ్యాజము. 1; విశే. 6. మంచి వారిని కాపాడునది.

సత్రయాగము. సం. వి. అ. పుం. (సత్రము) 13 మొదలు 100 దినములవఱకు జరుగునొక యజ్ఞము: చూ, హోమము. 3 (యజ్ఞము.)

సత్రి. సం. వి.న్. పుం. ఎడతెగకదానముచేయు వాఁడు: చూ, స్థూలలక్షుఁడు (వదాన్యుఁడు.)

సత్త్వము. సం. వి. అ. న. 1.=సొత్తు. సత్త- (సం) భూతి; 2 =సత్త. సత్తువ. దేహబలము. చూ, శక్తి. 1; అం. 3. సత్వగుణము: చూ, గుణములు; న. 4: చూ, స్వభావము; 5. మ నస్సు: చూ, హృదయము. 1; 6. వ్యవసాయము: చూ, సన్నాహము. 2; 7. ఉసురు: చూ, ప్రాణము; 8. పృథివ్యాదిద్రవ్యము; 9. పిశాచాది: చూ, సోఁకుడు. 1; పుం. న. 10: జంతువు, జగన్వు (త్ను) వు, జన్మి, జన్యువు, జీవము, ప్రాణి, శరీరి. (తె): — మయితాలుపు- మెయితాలుపు- మేతాలుపు- మేనుతాలుపు- మైతాలుపు.

సత్వరము. సం. క్రి. విశే. అ. న. 1. త్వరితము: చూ, స్యదము; విశే. 2. వడికలది: చూ, స్యదము.

సత్వాలు. అం: చూ, ద్వాదశసత్వాలు.

సత్వవంతము. అం: చూ, శస్త్రములు.

సత్వవచనుఁడు. సం. విశే: చూ, సత్యవంతుఁడు.

సత్సంగమము. అం: చూ, సుజ్ఞానదాయకములు.

సద. వై. వి.=ఛద. ఆకువిూఁదినూఁగు: చూ, సితాగ్రము.

సదంశము. అం: చూ, అసంయుతహస్తములు.

సదనము. సం. వి. అ. న. 1. రూ- సదస్సు. (దీ నియందుండురు.): అగారము, ఆయనము, అవస్థ్యము, ఆవసథము-ఆవసథము, ఆధి, ఆయతనము, ఆలయము, ఆశ్రయము, ఆవా సము, ఉటజము, ఉదవసితము, ఓకము—ఓ కస్సు, కన్యాటము, కాంతము, కాననము, కిర్మి, కుటము—కూటము, కులము, కేతనము, కోశము, క్షణము, క్షయము, క్షితి, క్షేత్ర ము, గృహము, గేహము, ఛద్మము, ధామ ము, ధిష్ణ్యము, నికాయము-నికాయ్యము-నీ కాయ్యము, నికేతనము-నీకేతనము, నిర్వ్య తము, నిలయము, నివసతి, నివసనము—నివా సనము—నివాసము, నివేశము, నిశాంతము,

వస్తము, పురము, ప్రతిశ్రయము, భవంతి, భవనము, మందిరము, వనము, వరూథము, వస్థము-వస్త్యము, వాసకము, వాసము, వాసగృహము, వాస్తువు, వేశము-వేశ్మము, శరణము, శాల, సదము-సదస్సు, సద్మము, సభ, సంస్త్యాయము- సంస్త్యాయము, స్థానము. (తె. ప):-ఆదరువు, ఇక్క-ఇక్కువ, ఇమ్మ, ఇరవు-ఇరువు, ఇరవుపట్టు (ఇరువుపట్టు), ఇలు-ఇల్లు, ఉనికిపట్టు, కొంప, గీము, టెంకి-తెంకి, తాణి-తాణియ-తానె. తావు-తావు, తావలము, తిరుమాళిగ, తొట్టికట్టు, దీమసు-దీము, నట్టు, నెలవు, బవంతి, మట్టు, మనికి-మనిక్క, మనికిపట్టు, మనుకువ, లోగిలి-లోగిలి, వలతి, సాల. తద్విశేషములు.—౧. అంతఃపురమునకు.—అ, అమ్, అంతఃపురము-అంతఃపురి, అవరోధనము- అవరోధము, ఇ, నిష్కుటము, శుద్ధాంతము. (తె): అంతిపురము, అంతిపురి, రాణివాసము; ౨. అంగడికి.-ఆపణము, క్రయారోహము, క్రయ్యము, జన్యము, నిషద్య, పింత, విపణి, హట్టము. (తె):-అంగడి, అంగళ్లవాడ, గంజో, గిడ్డంగి, చిల్లరదుకాణము, దుకాణము, పచారము-పసారము-పసారు, పెంట-పేట, బజారు-బాజారు, మణిగ-మణిగె-మలిగ-మళిగ-మళిగె; తద్వి—(౧) ఉప్పుఅమ్మెడిచోటునకు. (తె) అళము: (౨) కొనుటకు అంగడియందు పఱపఁబడిన (సరకు): క్రయ్యము; (౩) సంతలోని యంగళ్లవరుసకు.—కచంకనము. (తె) సంత; ౩: అచ్చాఫీసునకు.— ముద్రాక్షరశాల- ముద్రాశాల. (తె) అచ్చుకూటము-అచ్చుఁగూటము; ౪: అల్పహర్మ్యము. (తె) అటక-అటుక-అట్టుక-అట్టువ, గడెస, మసెల; ౫. అగ్నిశాలకు.-కగేహము; ౬. అత్తింటికి.-(పురుషునకు భార్యపుట్టినయిల్లు=అత్తిల్లు) (స్త్రీకి భర్తపుట్టినయిల్లు=అత్తిల్లు):-(తె) అత్తిల్లు; తద్వి.—(౧) స్త్రీకి అత్తిల్లు.— (తె) చొచ్చినయిల్లు-చొచ్చినిల్లు, మెట్టినిల్లు; (౨) పుట్టినిల్లు-పుట్టిల్లు; (౩) అభిజనము, ఆకరము, జన్మభూమి; ౭ అట్టడికి.-అట్టము, అట్టాలకము, క్షోమము, క్షౌమము, తల్పము, రణగృహము. (తె): అట్టడి-అట్టెడి, అట్టము, కొత్తడము-కొత్తళము-కొత్తడము-కొత్తళము, బురుజు. తద్వి.—(౧) కోటకొమ్మకు —కపిశీర్షకము, కపిశీర్షము, క్రముశీర్షము, ఖోడకశీర్షకము. (తె) కొమ్మ, కోటకొమ్మ; ౮. అడవిలోనియిల్లు.—కాశికి; ౯: ఆయుధశాల, ఆయుధాగారము. (తె) అంపసాల; ౧౦. ఆసుపత్రికి.— వైద్యశాల. (తె): ఆసుపత్రి-ఆస్పత్రి; ౧౧. ఇంద్రుని నగరునకు.- వైజయంతము; ౧౨. ఇంటియొక్క పైపు కప్పునకు.—(తె) మాఁడు; ౧౩. ఇటికగోడల యింటిచోటునకు.—(తె) వెల్లువ; ౧౪. ఇంటిచోటునకు.- పోతము; ౧౫. ఇంటికొనకు.-కలాచిక, ప్రకోష్ఠము. (తె) ఇంటికొన; ౧౬. ఇండ్లవరుసకు.—వేశ్మజాలము; ౧౭. ఇంటికప్పునకు.—కలటము, కుటలము, కుటంకము, కుటుంగకము, కూటాగారము, ఛది, పటలము. (తె) ఇంటికప్పు, కప్పు, చూరు, టొపారము, నడికొప్పు, పరువు, మొగడు, పెన్ను. తద్వి.—(౧) (తె):-పెడక-పెణక; (౨) చాలము. (తె) చిప్పపెడక-చిప్పపెణక; (౩) అలిందము, గృహైకదేశము. (తె) ఇంటిచోపా, తావారము-తావ్వారము; ౧౮. వాసగృహమునకు.—అంతర్గృహము, అపవరకము, కోట్టము, కోష్ఠము, గర్భాగారము, భోగగృహము, వాసగృహము,

సాన. వై. వి.=శాణ. 1. మణులు మొక్కలు పోరాచెడుఱాయి: ఒరగల్లు_ఒఱగల్లు, కరసాన, టీకము. (సం) శానము-శాణము-శాణి. కషము-కసము, కషిక, కషోపలము, నికషము. :(చూ, రత్నములు); 2. కత్తులు లోనగునవి నూఱెడుఱాయి: (సం) శాణము_శాణి-శానము. (చూ, రత్నములు.); 3. గంధముతీసెడుఱాయి: (సం) నికషము, శాణము-శాణి-శానము (చూ, రత్నములు.)

సానకత్తి. వై. వి. (సాను + కత్తి) సానవచే యుకత్తి: చూ, ఋష్టి. 2.

సానమంతము. సం. వి. న. పుం: చూ, రూ-సానమంతము.

సానము. వా. వి: చూ, నారాచి.

సానలవాఁడు. వా. వి. మణులను బాగుచేయువాఁడు: పూసలవాఁడు. (సం) అసిధావకుఁడు, కషుఁడు, మణికారుఁడు, శస్త్రమార్జకుఁడు-శస్త్రమార్జుఁడు, శాణికుఁడు.

సాని. వై. వి.=స్వామిని. రూ-చౌన-చాని. 1. భోగముది: చూ, వేశ్య. "ఆ. ఆయూరి సాని యొకతె వాని సందుకొనియె." (భల్లాణచరిత్రము. 3, ఆ.); 2. రాహుత్తుఁడు: చూ, సాది. 1; 3. కన్నెఱికమైన వేశ్య: చూ, వేశ్య; 4. (గౌరవార్థమునందు) అధిపురాలు, ప్రభుభార్య. భార. ఆది. 7, ఆ. 222: చూ, స్వామిని; 5. (ఉత్తరపదమగుచో) భార్య. "మేదరసాని, దొరసాని": చూ, భార్య; 6. (నామబిరుదముగా వచ్చేచో) అమ్మ లేక అంబ లేక దేవి. "ముద్దుసానికి......లక్కసానికిన్" (భాగవతము 1, స్కం. 24.); శాసనపద్యము:— "సూరమసానికిన్ బృహస్పతినిభుం డుద్భవించె బుధబంధునిదానుండు గంటడిమ్మహిన్." శాస. గుంటూరుమండలము. నాదెండ్ల-మూలస్థానేశ్వరాలయమునందలి యొకఱాతిపైఁ జెక్కఁబడియున్నది.; 7. వృత్తిగలస్త్రీ. "మంత్రసాని, నాతసాని, నాగవసాని."; 8. దేశవిశేషము. "కురాసాని యోమము."; 9. దేవదాసి. "సానిపెండ్లి యెప్పుడు" భీమేశ్వరపురాణము. 1, ఆ. 113; "భీమేశుండు సాని వాడకరుగున్" భీమేశ్వరపురాణము. 1, ఆ. 112; 10. గృహనామము. "పెమ్మసాని, అల్లసాని." (చూ, పెద్దదాశరేమి. అనుబంధములో.)

సానిక. దే. వి. మట్టికంచెము, మల్ల, పాద, డ డ్డము: చూ, పాత్రము. 6. [చూ, సంప్రతి.

సానికరణము. మి.వి. కరణముల క్రిందికరణము:

సానిప. వా. వి. వాకలితుడిచి కళ్లాపువేయుట. రూ-సానిపి - సానుపు - సాన్పి - సాన్పు (నిజాం రాష్ట్రమున వాడుక.)

సానిపి. వా. వి. —పై.—

సానివాఁడు. వా. వి. వ్యభిచరించిన స్త్రీలవలన జీవించు కులములోనివాఁడు, భోగమువాఁడు (అని కొందఱు.)

సానుపు. వా. వి: చూ, రూ-సానిప.

సానుమంతము. సం. వి. న్. పుం.కొండ: చూ, పర్వతము.

సానువు. సం. వి. ఉ. పుం, న. 1. కొండనెత్తము: చూ, హిమాలయము (పర్వతము); 2. కొన: చూ, సుద. 1; 3: చూ, విపినము; 4. త్రోవ: చూ, మార్గము. 1.

సాన్నాయ్యము. సం. వి. అ. న. రూ-సన్నాయ్యము, హవిస్సు, దధిపయోరూపమైన హవిస్సు (అనికొందఱు): చూ, హవిస్సు. 1.

సాన్నిధ్యము. సం. వి. అ. న. సామీప్యము: చూ, సమీపము.

సాన్పి. వా. వి: చూ, రూ-సానిప.

సాపడు. దే. స. క్రి: రూ-పసాదపడు, ఆను, ఆరగించు, ఆరోగిణమొనర్చు, కుడుచు-కుడుచు, క్రోలు, తిను, దూకొను, దొరలు, నంజు, నమలు-నములు, పడు, బావుకొను, బోసేయు, మెక్కు, మెసఁగు-మెసవు. (సం) అభ్యవహరించు, అనుభవించు, ఆస్వదించు-ఆస్వాదించు, ఆహరించు-ఆహారించు, ప్రాశించు, భక్షించు, భుజించు, భోగించు. తద్వి.—౧: చూ, మ్రింగు; ౨. మ్రింగక ఊరకనములు.—కొదుపు; 3: ఎంగిలితిను:-గుకు-గదుకు.

సాపత్న్యము. సం. వి. అ. న. సపత్నీత్వము.

సాపాటు. దే. వి: ఆరగింత-ఆరగింపు, ఆరోగణము-ఆరోగిణము, ఎర-ఎఱ, కుడి, కుడుపు, గాతి, తింట, తిండి, బాతు, బుత్తి-బూతి, బోనము, మెసవుట. (సం) అభ్యవహారము, అశనము, అష్టి, ఆరోహణము, ఆశీరము, ఆహారము, ఆహ్నికము, ఖాదనము, గర, గేరణము, గిలనము-గిళనము, గిలి, గీర్ణి, ఘసి, జంధము, జగ్ధి, జేమనము, దేహయాత్ర, నిఘసము, న్యాదము, పరిత్యవసాయము, ప్రాశనము, భక్షణము, భుక్తి, భోగము, భోజనము, లేపము, లేహము, వీతి. తద్వి.—౧: కడి, ముద్ద. (సం) కబళము-కవళము, కవకము, గండోలము-గడోలము, గుడేరకము, గుడేరము, గ్రాసము; ౨. వ్రతాదులచే నియమముతోఁ జేయు భోజనము:- పిక్కప్రొద్దు; 3: చూ, గదుకు; ౪. ఉపవాసముండి మఱునాఁడు చేయుభోజనము: (సం) పారణ-పారణము; ౫: (సం) సగ్ధి, సజగ్ధి (తె) పొత్తు, పొత్తుగుడుపు; ౬. వివాహచతుర్థదినబంధుజనసజగ్ధి: చూ, సాదము (1); ౭: చూ, లిథము; ౮: విందు; ౯. రాజభోజనము:-(సం) వేల; ౧౦: చూ, మ్రింగుడు.

సాపాటురాముఁడు. వా. వి. తిండిపోతు.

సాపించు. వై. స. క్రి =శాప. తిట్టు: చూ, శపించు.

సాపు. వా. వి. (రూ-సాఫు.) 1. నిర్మలము: చూ, సమీచీనము. 2; విశే. 2. నునుపుగలది: చూ, స్నిగ్ధము. 2; 3. వంకరలేనిది: (సం) సరళము; 4. తుడిచి చేక్కఁజేసినది: చికిలి; 5. చిత్తుచేసి అందముగావ్రాసినది: చూ, వ్రాఁత.

సాపుచేయువాఁడు వా. వి: చూ, చికిలివాఁడు.

సాప్తపదీనము. సం. వి. అ. న. 1. సఖ్యము, చెలిమి: చూ, స్నేహము. 1; వా. 2: సంధి,

సఖ్యము. (తె) ఎడ, తీరు_తీఱు, తెఱఁగు, పొందు, ముడి.

సాఫల్యము. సం. వి. అ.న. సఫలత, సఫలత్వము.

సాఫు. వా. వి: చూ, రూ-సాపు. (అప.)

సాబాలు. వా. వి. రూ_సావాలు: చూ, సగము.

సామంజస్యము. సం. వి. అ.న. సమంజసత్వము.

సామంతరాగోల. దే. వి. ఒకానొకఆయుధము: చూ, బాణము. 1-౧౫-(౧).

సామంతుఁడు. సం. వి. అ. పుం. ఒక దేశము నెల్లను చేరికనున్న రాజు: చూ, రాజు. 1.

సామకృతి. అం: చూ, గౌడకృతి.

సామగ్రి. సం. వి. ఈ. స్త్రీ. 1. సమగ్రత; 2. రూ-సామగ్ర్యము. (తె) బండవలము, సామాను. (చూ, సగము.2; చూ, సాధనము.2.)

సామజము. సం. వి. అ. పుం. 1 ఏనుఁగు: చూ, హస్తి; విణ. 2. సామవేదమువలనఁ బుట్టినది.

సామజాగారము. సం. వి. అ. న._సజ్జాగము. ఏనుఁగుసాల: చూ, సదనము. 1.

సామపంచకము. అం: పరస్పరోపకార దర్శనము, గుణకీర్తనము, అన్యోన్య బంధుపరివచనము, ఆయతిసంప్రదర్శనము, సాధువాదము(5).

సామము. సం. వి. న్. న. (సామవేదము) (పాపమును నశింపఁజేయునది) సామ్ని, స్వరవర్తనము: చూ, వేదము. (చూ, వాఙ్మయము); 2. మంచిమాట: చూ, శబ్దము. 2; అం 3. అనుకూల ప్రవర్తనరూపమైన యొక యుపాయము, సౌజన్యము: చూ, సామపంచకము (చూ, సాంత్వము); 4: చూ, ఉపాయములు. (నాయకుఁడు నాయికయొక్క కోపమును పోఁగొట్టునపుడు ఉపయోగించెడి ఉపాయము.)

సామములు. అం: చూ, సామపంచకము.

సామరస్యము. సం. వి. అ. న. సమరసత్వము.

సామరి. ద్వ. వి. (సాము + అరి) సాము నేర్చినవాఁడు.

సామర్థ్యము. సం. వి. అ. న. 1. నేర్పు: అరభటి, ఇభనిమీలిక, ఉద్ఘాటితజ్ఞ, ఉద్భ్రమము, ఉద్వేగము, కియద్దేహిక, చమత్కారము, చాతురి, చాతుర్యము, దమరువు, పరాక్రమము, పుంభావము, ప్రజ్ఞ, ప్రతిపత్తి, ప్రావీణ్యము, ప్రౌఢి-ప్రౌఢిమ-ప్రౌఢిమము, భంగి, లాటము, విజ్ఞానము, వైదగ్ధి-వైదగ్ధ్యము, శౌర్యము, హేవాకము, (తె) ఒప్పు, కందువ-కందువము, కలితనము, చేదుకు, చౌలిక, చౌలుబడి, చెతురు, నలువు, నేమి, నేరుపు-నేర్పు, పగ్గియ_పగ్గె, వటిమ, వప, వసిక, పోహణ, బండవలము-బండారాలము, మెఱవడి, లావు, వలను, విన్ననువు, విన్నాణము. తద్వి.— ౧: కౌశలము-కౌశల్యము, చతురిమ; ౨ మిక్కిలి చాతుర్యమునకు.- (తె) జోదుర జోదుగింఱు; 2: అగ్గత-అగ్గత-అగ్గతి, గరిమ-గరిమము, ఉపపత్తి, నిర్వాహము, మహత్తు, మాహాత్మ్యము, యోగ్యత, సత్తు, సమానము, సాధువు.(అన్య) కేనము. (తె) ఉరవు-ఉఱవు, ఒఱపు, గొప్పతనము, దొడ్డతనము, దొనరు, మంచి. తద్వి.— (విణ). మిక్కిలిమంచిది.-సాధిష్ఠము. (తె) సాదు.

సామవిధానబ్రాహ్మణము. అం. మూఁడు ప్రపాఠకముల చిన్నగ్రంధము: చూ, సామవేద బ్రాహ్మణము.

సామవేదబ్రాహ్మణము. అం. ఇది 8 విధములు.- ప్రౌఢము, షడ్వింశము, సామవిధి, ఆర్షేయము, దేవతాధ్యాయము, ఉపనిషత్తు, సంహితోపనిషత్తు, వంశము: చూ, బ్రాహ్మణములు

**సామవేదము.** అం. సామిన్ని: చూ, సామము 1-2-3.

**సామసంభవము.** సం. వి. అ. పుం: చూ, పద్మగ్రంథ*.

**సామసంహిత.** అం. ఇది పూర్వార్చిక ఉత్తరార్చిక అని రెండు ప్రధానభాగములు. (పూర్వార్చిక 5 అధ్యాయములు 59 ఖండములు. అనఁగా మొదటి 4 అధ్యాయములొక్కొకటి పండ్రెండేసి ఖండములు. 5 అధ్యాయములు. 11 ఖండములు; ఉత్తరార్చిక 21 అధ్యాయములు. 120 ఖండములు. ఇందధ్యాయముల ఖండముల లెక్క నియతముగా లేదు: పూర్వార్చిక - ప్రకృతితంత్రములు - ఆగ్నేయము-బహుసామి-ఏకసామి- బృహతి-త్రిష్టుపు-అనుష్టుపు- ఇంద్రపుచ్ఛము-పవమానము-అరుణము- శక్రియము-మహానామ్ని అనునవి. ఇవియే ప్రకృతిసామములు; ఉత్తరార్చిక.-ఊహాతంత్రములు, రహస్యతంత్రములు, దశరాత్రము, సంవత్సరము, ఏకాహము, అహీనము, సత్రము, ప్రాయశ్చిత్తము, క్షుద్రము అనునవి. ఇవిరెండు విషయభేదమును బట్టి యూహాసామములు రహస్యసామములని ద్వివిధము ఇత్యాది.)

**సామాజికుఁడు.** సం. వి. అ. పుం. సభయందుం[డువాఁడు.

**సామాను.** వా. వి: చూ, సామగ్రి. 2.

**సామాన్య.** అం. 1. సర్వసాధారణనాయిక: చూ, నాయికలు, చూ, స్వీయ; 2. సామాన్యవేశ్య.

**సామాన్యనిరుక్తి.** అం: చూ, పంచోత్తరవాదము

**సామాన్యము.** సం. వి. అ. న. 1. పోలిక, సాధారణ: చూ, సామ్యము. 1; విణ. 2: సాధారణము. (తె) ప్రాయికము; అం. 3: చూ, అలంకారము. 3. ("సామ్యముకంటె విశేషము లేకుండుట. ఉదా.—తమ్మికొలంకులఁ దూఁగొన్న చెలుల మోములు తెలియఁబడవు")

**సామాన్యవాక్యము.** అం. (సమాపకక్రియలతోఁ గూడినది): చూ, వాక్యములు.

**సామాన్యుఁడు.** సం. విణ: (తె) కొంచెకాఁడు, చిల్లరకాఁడు, సందడికాఁడు.

**సామి** వై. వి.=స్వామి. 1. కుమారస్వామి: చూ, స్కందుఁడు; 2. భర్త: ఇంటాతఁడు-ఇంటియాతఁడు, ఒడయఁడు-ఒడయుఁడు, చెలువుఁడు, పెనిమిటి-పెన్మిటి, మగఁడు-మొగఁడు-మొగుఁడు, మనువు, రేఁడు. (సం) కాంతుఁడు, గోప్తుఁడు, జామాత, ధవుఁడు, పతి, పరిణేత, ప్రాణనాథుఁడు, ప్రాణేశుఁడు, ప్రియుఁడు, ప్రేయసుఁడు, భర్త, వప్త, వరయితా, వరుఁడు, వల్లభుఁడు. తద్వి — ౧. ఉపపతికి —మాఱుమగఁడు: చూ, విటుఁడు; ౨ మాఱుమనువుమగఁడు.—(సం) అగ్రేదిధిషువు, దిధిషువు; 3. బిడ్డలుగన్నమాఱుమనువుదాని మొదటి బ్రాహ్మణభర్త: అగ్రేదిధిషువు; ర: చూ, మారిషుఁడు. 1; 3.=స్వామి ప్రభువు: చూ, స్వామి. 1; 4: చూ, రాజ్యాంగములు (స్వామి.)

**సామిత.** వై. వి=సమతా. రూ-సామెత. 1. పురాణోక్తి: 2. దర్శనోక్తి; 3. లోకోక్తి: చూ, శబ్దము. 2.

**సామితల్లి** ద్వ. వి: చూ, పార్వతి. ఆం. భా. ప్ర.41.

**సామిప్యము.** సం. వి. అ. న. రూ-సామీప్యము: చూ, సాన్నిధ్యము.

**సామిమల.** వై. వి. కుమారస్వామికొండ: చూ, [హిమాలయము (పర్వతము.)

**సామిసామేనుచే కొన్నచౌన.** ద్వ. వి: చూ, సామితల్లి.

**సామీప్యము.** సం. వి. అ. న. 1: చూ, సాన్నిధ్యము; అం. 2: చూ, ముక్తిచతుష్టయము.

**సామీరి.** సం. వి. ఇ. పుం. 1. ఆంజనేయుఁడు: చూ, వానరము; 2. భీముఁడు: చూ, వృకోదరుఁడు.

సాము. వై. వి. 1.= సమాంశము: చూ, సగము; 2.=శ్రమ. పరిశ్రమము, వ్యాయామము: చూ, శ్రమము. 3. [చూ, రిక్క.

సాముకంటిమేక్క. ద్వ.వి. పూర్వఫల్గుని, పుబ్బ:

సాముద్రము. సం. వి. అ. న. 1. భాగ్యసూచక దేహలక్షణము; విణ. 2. సముద్రమునఁబుట్టినది (ఉప్పు): చూ, లవణము. 1.

సాముద్రికము. సం. విణ. భాగ్యసూచక దేహలక్షణమును తెలుపునది (శాస్త్రము) (చూ, లక్షణాంగములు. చూ, స్త్రీలక్షణాంగములు.) చూ, లక్షణము. 1; 2. సముద్రసంబంధమైనది.

సాముద్రికశాస్త్రము. అం: చూ, శాస్త్రములు.

సామెత. వై. వి.=సమతా: చూ, రూ-సామిత.

సామేనుగలతేదాల్పు. ద్వ. వి: చూ, శివుఁడు.

సామ్న. అం. సామవేదము: చూ, వేదము.

సామ్యము. సం. వి. అ. న. సమత్వము, పోలిక: చూ, సమానము. 2. తద్వి.—(అవ్య) ఇవార్థకము.-తోపాటు, పోలె, వలె, బలె. (సం) ఇవ.

సామ్రాజ్యము. సం. వి. అ.న. సర్వాట్టుతనము

సామ్రాణి. వై. వి. ఉత్తమాశ్వము. రూ—సాంబ్రాణి. వై. 7, అ. 146: చూ, హయము.

సామ్లపుష్పఫల. సం. వి. ఆ. స్త్రీ: అవిగ్నము—అవిగ్నము, కరమర్దకము-కరమర్దము-కరామర్దము-కరమర్ది, కరవంది_కరవింద, కరాంబుకము, కరాంబుజము, కరామ్లకము, కృష్ణపాకఫలము, కృష్ణపాకము, కృష్ణము, క్షీరఫల, క్షీరబల, పాకకృష్ణము, వరాశకము, సుషేణము. (తె) ఓఁక-ఓకలివె, కరివె, కలివి-కలివె, పుల్లకలివె*. తద్వి.— కృష్ణఫలము. (తె) కలివెపండు.

సాయంకాలము. సం. వి. అ. పుం. 1. మునిమాపు: చూ, సంధ్యేజోము. తద్వి.—౧: సాయంసంధ్య. (తె) మలుసంజే_మలుసంజె; అం. 2: చూ, కాలములు.

సాయంకాలసంధ్య. సం. ౯. ఆ. స్త్రీ: చూ, సంధ్యావందనము. [—వై.—

సాయంకాలసంధ్యావందనము. సం. వి. అ. పుం.

సాయంతనము. సం. విణ. సాయంకాలసంబంధమైనది.

సాయంత్రము. అం: చూ, కాలములు.

సాయంసంధ్య. సం. వి. ఆ. స్త్రీ. మలుసంజె. చూ, సాయంకాలము.

సాయకము. సం. వి. అ. పుం. 1. అమ్ము: చూ, బాణము. 1; 2. కత్తి: చూ, రిష్టి. 2.

సాయము. సం. వి. అ. పుం. 1. సాయంకాలము: చూ, సంధ్యేజోము; 2. అమ్ము: చూ, బాణము. 1; వై. వి. (1)=సహాయమ్. తోడు: చూ, వెంబడి. [చూ, సుంకము. 1.

సాయరు. వా.వి.బండ్లులోనగువానిమీఁదిపన్ను:

సాయించే. వా. అ. క్రి. హితవగు.

సాయిబు. వా. వి: చూ, రూ-సాహెబు.

సాయిల. దే. వి: చూ, రూ-సావలి.

సాయిలాపాయిలా. వా. అవ్య. తేలికగా.

సాయుజ్యము. సం. వి. అ. న. 1. సహయోగము, దేవభూయము; అం. 2: చూ, ముక్తిచతుష్టయము. [జోము.

సాయోత్సవము. సం. వి. అ. పుం: చూ, వేగు

సారంగము. సం. వి. అ. పుం. రూ—శారంగము. 1 ఇఱ్ఱి: చూ, హరిణము; 2. ఏనుఁగు: చూ, హస్తి: 3. తుమ్మెద: చూ, షట్పదము. తద్వి.—మానీఁగ: చూ, షట్పదము; 4. వానకోయిల: చూ, స్తోకము. 2; విణ. 5. చిత్రవర్ణముగలది: చూ, హరితము. 1 (వర్ణము. 6-ర-(౧); అం. 6: చూ, స్త్రీరాగములు.

సారంగవర్ణి. అం: చూ, చిత్రవర్ణములు.

సారంగి. దే. వి. 1. వాద్యము: చూ, వీణ; అం. 2: చూ, తతవాద్యములు.

**సారఘము.** సం. వి. అ. న. 1. నేయివంటి వర్ణముగల తేనె: పౌత్తికము. తద్వ.— ౧. తేనెకు.—ఆర్ఘ్యము, కీలాలము, కుసుమాసవము, క్షౌద్రము, ఛాత్రము, పుష్పరసోద్భూతము, మధువు, మాక్షికము, మాధవి. (తె) కురుజు, కురుజుతేనె, జున్ను, తేనియ_తేనె; (కురుజుతేనె. ఇది తద్వ్యశేషమని కొందఱు); ౨. భ్రమరములుఁ గూర్చిన తెల్లని తేనెకు.— భ్రామరము: 3. తైలవర్ణముగల తేనెకు.- తారమాక్షికము; ౪. పుట్టలో పుట్టిన పసుపువచ్చని తేనెకు.— ఔద్దాలము, ఔద్దాలకము-ఔద్దాలికము, ఛాత్రికము. (తె) తొఱ్ఱతేనె, తొఱ్ఱతేనె, పుట్టతేనె; ౫: (తె) కొండతేనె; ౬. చెఱకుతేనెకు —ఐక్షురము, ఖరము; ౭. పూఁదేనెకు:-చూ, సుమనోరజము; ౮. పెరుఁగులో కలిపిన తేనెకు.- మధుపర్కము; ౯. తేనెతెరకు.—చూ, మధుపటలము; 2. పూఁదేనె: చూ, సారఘము. 1–౭; అం. 3: చూ, మధువులు. (మధువు. 5.)

**సారటు.** వా. వి. గుఱ్ఱపుబండి: చూ, శకటము.1.

**సారణ.** సం. వి. ఆ. స్త్రీ: రూ- సారణి_ప్రసారణి, కటంభర-కటుంబరము, చారుపర్ణి, చారుపుష్పి, ప్రతానిక, భద్రజల, భద్రపర్ణి, భద్రబల, రాజబల, సుప్రసార, సుప్రసారణి. (తె)గొంతెమగోరు,లంజెసవరము *

**సారణము.** సం. వి. అ. పుం. 1. అతిసారరోగము: చూ, రోగము. 1; దే. వి. (1) ఒకరకము డేగ: చూ, శ్యేనము.

**సారణుఁడు.** సం. వి. అ. పుం. ఒకరక్కసుఁడు: చూ, రాక్షసుఁడు. 1. తద్వ.— చూ, సోఁకులఱేఁడు.

**సారణి.** సం. వి. ఈ. స్త్రీ. 1. కాలువ: చూ, ప్రదిని (నది); 2: చూ, సారణ*; 3=సారె. షడ్జస్వరముఁబలికెడితంతి: తంత్రి. (తె) తంతి, సారె. తద్వ.-అనుసారణి. (చూ, వీణ; చూ, స్వరము. 2; చూ, సూత్రము.1–3౧.)

**సారథి.** సం. వి. ఇ. పుం: క్షత్త, చోదకుఁడు, దక్షిణస్థుఁడు, నియంత, యంత, ప్రాజిత, వోఢ, సవ్యేష్టుఁడు_(సవ్యేష్ట్రుఁడు-సవ్యేష్ఠ—సవ్యేష్ఠుఁడు), సాది, సూతుఁడు. (తె) తేరుపూన్పరి. తద్వ.—౧. శ్రీకృష్ణుని సారథికి.- దారకుఁడు; ౨ ఇంద్రుని సారథికి.- మాకరి, మాతలి, వరుణాత్మజుఁడు, సుజనుఁడు; 3. పల్లము వేయని గుఱ్ఱముమీఁద నెక్కువాఁడు: (తె) బరిగిరౌతు.

**సారము.** సం. వి. అ. న. 1. నీరు: చూ, సలిలము; 2. ధనము: చూ, హిరణ్యము 3; 3 న్యాయ్యము: చూ, సమీచీనము. 4 (యోగ్యము. 2.); పుం. 4. బలిమి: చూ, శక్తి. 1; 5. మజ్జ. (తె) చేగ-చేవ; 6. ఎముకలయందలి నేయి, మజ్జ, సారము. (తె) మూలగ: చూ, స్నేహము. 2; 7.=చౌరు_చేరు—చేఱు. కాఁచిన చింతపండురసము: చూ, సూపము (యూషము); 8: చూ, వెలిచేండ్రి*; విణ. 9: చూ, శ్రైష్ఠ్యము; అం. 10: చూ, అలంకారము. 3 ("ఉత్తరోత్తరోత్కర్షము. ఉదా.— తేనె యొతీపి. ఆంతకన్నసుధ. అంతకన్న కవివాక్యము.") [శునకము.

**సారమేయము.** సం. వి. అ. పుం. కుక్క: చూ,

**సారవము.** సం. విణ. సరయూనది సంబంధమయినది. [వాపంట."

**సారవా.** వా. వి: చూ, రూ—సారువా. "సార

**సారసనము.** సం. వి. అ. వ. 1. మూఁడు పేటలుగల ఆఁడుదాని మొలనూలు: చూ, భూషణము. 2 (పావణిక. 2); 2. రూ_సారసనము. కవచము దొడిగినవాని వడికట్టు: చూ, వస్త్రము.

సారసము. సం. వి. అ. న. 1. తామర: చూ, సహస్రపత్రము; పుం. 2: కలాంకురము, కురంకరము-కురంకురము, కుశేశయము, కోపచంచువు, గోనర్దము, పుష్కరము-పుష్కరాహ్వము, లక్ష్మణము, శతపత్రము. (తె) ఉయ్యాలచేలుఁబులుఁగు, ఉయ్యాలపులుఁగు (ఉయ్యెలచేలుపిట్ట, ఉయ్యెలపురుగు), పెగ్గురు-బెగ్గురు-బెగ్గురము, వలికి. తద్వి.—ఆఁడుబెగ్గురుకు. — గోనంది

సారస్యము. సం. వి. అ. న. సరసత్వము.

సారస్వతము. సం. విణ. సరస్వతీసంబంధమయినది.

సారస్వతులు. అం: చూ, బ్రాహ్మణులు (౧. వీరిలో మొదటి తెగకు.—చూ, కపూరియె బ్రాహ్మణులు. 729 పొరట; ౨. వీరిలో రెండవ తెగకు —చూ, ఆచార్య అను బ్రాహ్మణులు 654 పొరట; 3. వీరిలో మూఁడవ తెగకు.— చూ, ఆమగోత్రబ్రాహ్మణులు. 656 పొరట.) [సారాయి.

సారా. వై. వి.=సుర. కాఁచినకల్లు: చూ, రూ-

సారాంశము. వా. విణ. 1. నికరమైనది: ఖిలము. (తె) నికరము, నిగ్గు, నసి; 2. ప్రధానాంశము. ["సారాయిసోఁకు."

సారాయి. వై. వి.=సుర: చూ, సుర. 2.

సారాయితిత్తి. వై. వి: తత్తెర.

సారాలంకారము. అం: చూ, సారము. 10.

సారి. దే. వి. 1.తడవ: చూ, వెండియు; వై. వి. 2. యుద్ధయాత్ర: చూ, సంచారము.

సారించు. సం. స. క్రి. 1: తెఱచు; 2: చూ, చోఁపు. 3; 3. విసరు: చూ, సలించు; 4. సరినొత్తు: చూ, సరిదీయు.

సారిక. అం: చూ, దూతీచతుష్టయము.

సారిణి. సం. వి.ఈ స్త్రీ. కపిలశింశుప.* :చూ, శింశుప.

సారియ. వై. వి.=శారికా. గోరవంక: చూ, శారిక. [కము. 1-౬.

సారు. దే. వి. నాట్యగతిభేదము: చూ, నాట

సారువ. దే. వి. 1. ఎక్కుటకును బరువెక్కించుటకును పొడుగుగా కట్టవలె వేయించెడి యిసుకలోనగువానిదబ్బ. వసు. 2, ఆ. 57; ఉ, హరి. 4, ఆ. 229: మేరు-మేరువు; 2.అడ్డకట్ట: చూ, సేతువు 1; 3: చూ, పరంజా; వా. 4. శిఖరమందుండెడి మణి: మేరు-మేరువు; 5. హారమధ్యమందు వ్రేలెడుమణి: మేరు-మేరువు.

సారువా. దే. వి: రూ-సొరవా, మొదటిపంట, తొలుకారు, ముక్కారు, ముక్కారుపంట. తద్వి:-చూ, రెండవపంట.

సారూప్యము. సం. వి. అ. న. 1. సమానరూపత్వము; అం. 2: చూ, ముక్తిచతుష్టయము.

సారె. డే. వి. 1. (బ) వీణెమెట్లు: చూ, సారణి. 3; 2. కూఁతునత్తవారింటికిఁబంపునపుడు పెట్టెడు సామగ్రిలోనగునవి; 3: కుమ్మరసారె; వై. వి. 4 =శారి. పాచిక: చూ, వ్యవహారము. 4; 5.=శారి. సొగటాలకాయ: చూ, వ్యవహారము. 4; 6.=శారిక. రూ-సారియ. గోరువంక. నై. 3, ఆ. 103: చూ, శారిక. 1; 7. తడవ: చూ, వెండియు; ద్రి. 8. చీటికిమాటికి. పా. 3, ఆ. 37: చూ, శశ్వత్తు; 9. అప్పటి. ఆం, భా. తృ. 69: చూ, వెండియు; అం. 10: చూ, సారు.

సారెకు. డే. ద్రి. మాటిమాటికి. పా. 1, ఆ. 51; పా. 1, ఆ. 73: చూ, శశ్వత్తు.

సారెసత్తు. దే. వి. జెంతిక, సంయావము: చూ భక్ష్యము. [డితమందు)

సారెసారెకు. దే. ద్రి: చూ, సారెకు. (ఆమ్రే

సార్గాలము. అం: చూ, భావదూషితములు.

సార్విర్మాలి. అం: చూ, శస్త్రములు.

**సార్జంటు.** వా. వి. భటులమీఁదియుద్యోగి.

**సార్ద్రము.** సం. విణ. తడిసినది. చూ, స్తిమితము.

**సార్థకము.** సం. విణ. 1: సఫలము, అమోఘము; 2: చూ, సిద్ధము. 3.

**సార్థము.** సం. వి. అ. పుం. 1. జంతుసమూహము: చూ, సమూహము; 2 = సాతు. వర్తకజనసమూహము: చూ, సమూహము; 3. = సాతు. తెరువరులగుంపు: చూ, సమూహము; విణ. 4. అర్థముతోఁగూడినది.

**సార్థవాహము.** సం. వి. అ. పుం సత్యానృతము: చూ, వర్తకము.

**సార్థవాహుఁడు.** సం. వి అ. పుం. 1. వర్తకుఁడు: ఆపణికుఁడు, ఉదంతుఁడు, ఊ, క్రయవిక్రయికుఁడు, నిగముఁడు, నైగముఁడు, పణ్యాజీవుఁడు, వణిక్కు-వణిజుఁడు-వాణిజుఁడు, వర్తకుఁడు, విక్రేతుఁడు, విపణి, శ్రేష్ఠి, వైదేహకుఁడు, వ్యవహారి, వ్యాపారి, సార్థవాయి. (తె.) గవర-గౌర, పచారి, బెహారి-బేహరి-బేహారి, జేర, సాహు, సాహుకారి-సాహుకారు, సెట్టి, సౌదాగరు; విణ 2. ముఖ్యుఁడు: చూ, శ్రేష్ఠుఁడు. 2.

**సార్లా.** దే. విణ: చూ, సప్లయి.

**సార్వభౌమము.** సం. వి. అ. పుం. ఉత్తరపుదిక్కునందుండెడి యేనుఁగు: చూ, హస్తి

**సార్వభౌముఁడు.** సం. వి. అ. పుం. 1. చక్రవర్తి, సమస్తభూమిని నేలురాజు, రాజరాజు: చూ, రాజు. 1; అం. 2: చూ, దిగ్గజములు.

**సాల.** వై. వి. = శాల: చూ, శాల. 1-2.

**సాలంకలు.** వా. వి. బ: చూ, ధాన్యము.

**సాలంకృతకన్యాదానము.** అం. (కన్యాదానము) వరునకు కన్యనిచ్చి చేయు వివాహము: చూ, దానములు. 2. (వరశుల్కములేనిది.)

**సాలంకృతలక్ష్మీవ్రతిమ** అం. ఒకానొకదానము: చూ, దానములు. 2.

**సాలంకృతసప్తాచలము.** అం.—పై.—

**సాలంకృతహేమవృషభము.** అం.—పై.—

**సాలగ్రామతీర్థపరిగ్రహము.** అం: చూ, సుజ్ఞానదాయకములు.

**సాలగ్రామపూజ.** అం: చూ, సుజ్ఞానదాయకములు.

**సాలగ్రామము.** సం. వి. అ పుం. విష్ణుమూర్తిచిహ్నిత శిలావిశేషము: చూ, రత్నములు. 26.

**సాలపద్మము.** అం: చూ, అసంయుతహస్తములు.

**సాలపర్ణి.** సం. వి. ఈ. స్త్రీ: రూ-శాలపర్ణి, అంశుమతి, అతిగుహ, కండబహుళ, కామత, కాలపర్ణి, కుముద, గుహ, త్రిగుణ, త్రిపర్ణిక, ధ్రువ (ధ్రువ), పీతని, విదారి, విదారిగంధ, సౌమ్య, స్థిర. (తె) ముయ్యాకుపొన్న, మువ్వంచేకు*.

**సాలభంజిక.** సం. వి. ఆ. స్త్రీ. వస్త్రదంతకాష్ఠాదులచేత చేయఁబడినబొమ్మ: రూ-శాలభంజిక, కురంటె, దారుగర్భ, దారుపుత్రిక: చూ, హరిణి. 3.

**సాలము.** సం. వి. అ. పుం. 1: చూ, వృక్షము; 2: చూ, ప్రాకారము; 3. మద్ది*: ఇంద్రకకుభ, కుశికము, కృష్ణవల్కలము, గంధవృక్షకము, చండశూకము, జఘనచ్ఛదనము, దధి, ధనంజయము, సస్యసంవరము. (తె) మద్ది. తద్వి.—౧. ఏఱుమద్దికి.-ఆంకపాళి, అర్జునము, ఇందుకకుభ, ఇంద్రద్రుమము-ఇంద్రద్రువు, కకుభము, కరవీరకము, కలలజోద్భవము, కాంతేయము, కులాలము, కృష్ణసారథి, గాండీవి, ధన్వి, నదీసర్జము (నదీసర్జకము), ఫాల్గునము, వీరతరువు, వీరవృక్షము. (తె) ఏఱుమద్ది; ౨. నల్లమద్దికి.-అజకర్ణము, అశ్వకర్ణకము-అశ్వకర్ణము, ఈతిశమనము,

కార్శ్యము-కార్శ్యము, కాశికము, రథద్రుమ
ము, సర్జము, సస్యసంవరము. (తె) ఇనుమద్ది,
ఏపె, నల్లమద్ది*.

సాలామిశ్రి. దే. వి. ఒకరకము మందువస్తువు.

సాలావృకము. సం. వి. అ. పుం. రూ-శాలావృ
కము. 1. కుక్క: చూ, శునకము; 2. కోఁ
తి: చూ, వానరము; 3. తోఁడేలు: చూ,
వృకము; 4. నక్క: చూ, సృగాలము.

సాలియ. వై. వి.=శాలిక-జాలిక: రూ-సాలె:
చూ, సాలెవాఁడు.

సాలీఁడు. ద్వ. వి. (సాలె + ఈఁడు) 1-పై.-
పంచ. నా. 1, ఆ. 166 (వైకృతమని పురు
షోత్తమ కవీయము); 2: చూ, సాలెపురుగు.
చంద్రా.3, ఆ. [త్సరపుది.

సాలీయాన. వా. విశ. రూ-సాల్యానా. సంవ

సాలు. వై. వి.=శాలువు (రూ-సాలువ-సాలువు)
(దేశ్యమని శ.ర) 1. సూక్ష్మవస్త్రము: చూ,
వస్త్రము; 2. రాంకవము, సాలువు: చూ,
వస్త్రము; 3.జోమూరు. ఆం, భా. ద్వి. 152:
చూ, వస్త్రము; వా. 4. ఏఁడాది, ఏఁడు.
"పాలుసాలు" : చూ, సంవత్సరము. 1.

సాలువ. వై. వి.=రూ-సాలువు: చూ, రూ-సా
లు. 1-2.3. [చూ, శ్యేనము

సాలువము. వా.వి. (రూ-సాళువము-సాళ్వము):

సాలువు. వై. వి.=:చూ, రూ-సాలువ. (సూక్ష్మ
వస్త్రమునకు.-శకాం. 4, ఆ. 119.)

సాలె. వై. వి. 1. సాలెవానికులము; 2: చూ,
సాలెవాఁడు, అం. 3: చూ, శిల్పులు.

సాలెగూఁడు. వా. వి: సాలెపట్టు, పాపట్టు,
బూజి. (సం) ఆశాబంధము, జాలపటము,
జాలికపటము.

సాలెపట్టు. వై. వి.=జాలపట. —పై —

సాలెపురుగు. వై. వి. బొడ్డునందలి నూలువిడిచి
నేఁతనేసెడి యొకపురుగు: ఈఁగపులి, చెల
గము, చెలఁది, చెలఁదిబల్లి, జోలికాఁడు,
తాండ్రపురుగు, నేఁతపురుగు, పాదాండ్రి,
పాకాట్రపురుగు-పాకొట్టుపురువు సన్నపిల్లి,
సాలీఁడు, సాలెపురుగు, సేవబల్లి, సోవబల్లి.
(సం)అష్టాపదము, ఊర్ణనాభము, ఊర్ణనాభి,
ఊర్ణాయువు, ఊర్ణిపహి, కింతనువు, కీర్ణరము,
క్రిమి, జాలకృత్తు, తంతునాభము, తంతువా
యము, దిగ్బంధము, దూషిక, మర్కటకము-
మర్కటము, లత, లూత, లూషిక, శలకము.

సాలెవాఁడు. ద్వ. వి. రూ-సాలీఁడు, సాలియ-
సాలె-నేఁతకాఁడు, నేఁతరి, మగ్గరి. (సం)
శాలికుఁడు, కువిందుఁడు, కృవి, జాలి
కుఁడు, తంతువాయుఁడు. తద్వి.—౧: జేం
డ్రి, జేండ్రి, జేండ్రివాఁడు, దేండ్రివాఁ
డు, దేవాంగి; ౨: తొఁగట, తొఁగటవాఁడు;
౩: పటుసాలె-పట్టుసాలె- పట్టుసాలియ-ప
ట్టుసాలె, పట్టుసాలెవాఁడు, పట్నూలవాఁ
డు; ౪: కయికోలవాఁడు-కైకోలవాఁడు-కై
కలవాఁడు; ౫: కరిణబత్తుఁడు-కరిణిబత్తుఁ
డు-కరిణెబత్తుఁడు, కరిణవాఁడు- కరిణె
వాఁడు, (బ) కరిణలు-కరిణెలు.

సాలెవానిపనిముట్లు. వా. వి: చూ, మగ్గము.

సాలోక్యము. సం. వి. అ. న.1. సమానలోకత్వ
ము; అం. 2: చూ, ముక్తిచతుష్టయము.

సాలోమ. సం. వి. అ. స్త్రీ. పిన్నముల్లంగి*:
చూ, హస్తికంద.

సాల్వుడు. ద్వ. అ. క్రి. (పాలు + పడు) 1. ని
స్సారమగు. భార. ఆది. 2, ఆ. 83: చూ,
తెట్టగిలఁబడు; 2. సాఁగు. భార, అర. 3,
ఆ. 294: చూ, వ్రాలు. 3; పే్రి. 3. సాల్వ
ఉమే. విక్రి. ౭, ఆ. 80.

సాల్వము. అం. రూ-శాల్వము: చూ, దేశములు. 33.

సావ. వై. వి.=శరావ. మూఁకుడు: చూ, హరి వాణము (పాత్రము. 6-౪౬.)

సావనమాసాబ్దము. అం. ముప్పది సూర్యోదయములుగల కాలము. ఇట్టి పండ్రెండుమాసములుగలది సావనమాసాబ్దము. ఇదియు సర్వత్రవాడఁబడుచున్నది. ఇది 360 దినములు గలది: చూ, సంవత్సరములు. [రాజావ్గమ.

సావనము. సం. వి. అ. న. సిహ్లాకము: చూ,

సావమర్శము. అం: చూ, విమర్శనము.

సావలి. దే. వి: రూ-సాయిల-సావలీఁడు, జోడిలి, డుబుడక్కవాఁడు, బుడుబుడుక్కవాఁడు- బుడుబుడుక్కలవాఁడు.

సావలీఁడు. దే. వి.-పై.-(స్వార్థమున ఈఁడు)

సావాలు. వై. వి.=సమాంశము. రూ-సాబాలు: చూ, సగము. [వెంబడి.

సావాసము. వై. వి.=సహవాస. పొత్తు: చూ,

సావాసి. వై. వి.=సహవాసి. (సావాసము + ఇ) సావిదల్లుఁడు. ఉ, హరి. 3, ఆ. 134: చూ, హెగ్గడి. 2.

సావి. దే. వి. 1. కాలము. కాశీ. 7, ఆ. 40: చూ, సమయము. 1; అవ్య. 2: చూ, రూ-సవి. నై. 4, ఆ. 104; అం. 3: చూ, దృష్టి భేదములు.

సావిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, మంతరసాని.

సావిత్రము. సం. వి. అ. పుం. దినముయొక్క ఐదవభాగము: చూ, వాసరము(దినభాగములు).

సావిత్రి. సం. వి. ఈ. స్త్రీ. 1. పలుకుఁజెలి: చూ, సరస్వతి; 2. గటారిచూలి: చూ, పార్వతి; 3. సత్యవంతునిభార్య: చూ, భార్య; అం. 4: చూ, దానములు; 5: చూ, వృత్తము. 1. ("రెండుమగణములు 6వ ఛందస్సు")

సావిత్రుఁడు. సం. వి. అ. పుం. 1 ఒకవసువు; 2. ముక్కంటి: చూ, శివుఁడు.

సావీరి. అం: చూ, సౌవీరజభాషలు.

సావు. దే. వి: రూ-చావు, ఈల్గుట, కడ, గిట్టింపు, గీటడంగుట, చేక్కడఁగుట, తుది, తెగుట, తుగ్రుంగుట, తెగ్బ్రుట, పెద్దనిదుర-పెద్దనిద్దుర-పెన్నిదుర, పొలియిక, మడియుట, మిత్తి, వీడుకోలు-వీడ్కోలు, సమయుట. (సం) అంకశయ్య, అంతము, అంతశ (శ్య) య్య, అచింతము, అత్యయము, అభావము, అభ్యాగమము, అశ్మంతము-అశ్వంతము-అస్వంతము, కాలధర్మము, కాలము, చైత్రము, త్రుటణము, దిష్టాంతము, దృష్టాంతము, దేహయాత్ర, నాశము, నిధనము, నిమీలనము, నిర్యాణము, నిస్సరణము, నిహతి, పంచత్వము, పరిపరము, ప్రమీలనము, ప్రళయము, ప్రాయము, మరణము, మారకము, మృతము, మృతి, మృత్యువు, శూలము, సంస్థ, సంస్థానము, సంస్థితి, సమాప్తి, హానువు, హారి, హింస. తద్వి.—౧. అనాయాసమరణమునకు:-అపమృత్యువు, వేల. (తె) కాకిచావు; చూ, అనాయాసమరణజాతకుఁడు. 639పుట; ౨: అనుమరణము; 3: ఉపమాషితము; ౪: కామృతి, దుర్మరణము.

సాశూకము. సం. వి. అ. న. కంబళి: చూ, రల్లకము తద్వి —౧ మేలైనకంబళికి:- (తె) సకలాతు-సకళాతు; ౨. ఏనుఁగుమీఁదఁబఱచెడి యొల్లి కంబళికి.-వర్ణచిత్రము (వర్ణచిత్రాది). (తె) లేవ; 3. శివాసీకి: శ్రీభాసి. (చూ, రల్లకము)

సాసువులు. దే. వి. బ. అవాలు: చూ, సర్షపము.

సాస్న. సం. వి. ఆ. స్త్రీ: చూ, గంగడోలు.

సాస్టాంగనమస్కారము. సం. వి. అ. పుం. ఒకానొకనతి: చూ, హాణిగలు.

సాహసకృత్యము. సం. వి. అ. న. చోరవైనపని: చూ, వ్యలీకము. 2.

సాహసము. సం. వి. అ. న. 1: అభినివేశము,

ఆవేశనము-ఆవేశము, 4, నివేశము, ప్రతిపత్తి, ప్రవృత్తి, ప్రవేశము, ప్రేంఖణము, సమావేశము. (తె) కడంక, చేతాకు, చొరవ, తెంపి-తెంపు, తెగువ. తద్వి.—కర్కశము; అం. 2. దండము. దండోపాయము: చూ, ఉపాయములు; 3: చూ, వ్యవహారపదములు.

సాహసాంకము. అం. (పరిమళుఁడు వ్రాసెను): చూ, కావ్యనాటకములు.

సాహసించు. సం. అ. క్రి: (తె) తెగఁబడు, తెగఁబాఱు, తెగించు, తెగు-త్రెగు-త్రెయ్యు.

సాహసికుఁడు. సం. విణ: ఉష్ణకుఁడు, పటువు, విదగ్ధుఁడు. (తె) ఉటంకి-ఉటంకు, చేబుకరి, చొరవకాఁడు, చొఱవరి, తెంపరి, తెగుదారి. తద్వి.—ప్రవిష్ణుఁడు. (దిట్టఁడుశబ్దముకడనున్న పర్యాయపదములు కొన్ని యిచ్చటను వర్తించుననికొందఱు.) (చూ, హంవీరుఁడు. 2)

సాహస్రము. సం. వి. అ. న. సహస్రములసమూహము: చూ, ఆధర్వణము.

సాహస్రుఁడు. సం. వి. అ. పుం. రూ-సాహస్రి. సహస్రిబలమునకధికారి.

సాహాయ్యము. సం. వి. అ. న. సహాయత్వము. తోడ్పాటు: చూ, వెంబడి.

సాహిణము. దే. వి. గుఱ్ఱపుసాల. స్వా. 1, ఆ. 40: చూ, సదనము. 1.

సాహిణి. దే. వి. (సాహిణము + ఇ): గుఱ్ఱపువాఁడు. స్వా. 4, ఆ. 28: గుఱ్ఱాలగోచ, గులపు, గులాము-గుల్లాము, మందడీఁడు. (సం) అశ్వపాలకుఁడు, కుమారుఁడు, మందురకుఁడు, వల్లభపాలకుఁడు. (చూ, సాది. 1.)

సాహితి. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ - సాహిత్యము.

సాహిత్యకావ్యములు. అం: చూ, కావ్యనాటకములు.

సాహిత్యదర్పణము. అం. (విశ్వనాథుఁడు వ్రాసెను): చూ, కావ్యనాటకములు.

సాహిత్యము. సం. వి. అ. న. 1: అ, అర్థజ్ఞానము, సాహితి. (తె) కూడిక; 2. కూడిక: చూ, సంయోగము; 3: చూ, సుగుణములు.

సాహిత్యరత్నాకరము. అం. (వారణాశి బ్రహ్మభట్టువారు వ్రాసెను): చూ, కావ్యనాటకములు.

సాహు వా. వి. సాహుకారి-సాహుకారు, సెట్టి, వర్తకుఁడు. పాండు. 3, ఆ. 18: చూ, సార్థవాహుఁడు. 1.

సాహుకారి. వా. వి:—పై.—

సాహుకారు. వా. వి.—పై—

సాహేబు. వా. వి. (రూ- సాయిబు-సాబు.) ప్రభువు: చూ, స్వామి. 1.

సాహేబు. వా. వి.—పై.—

సాహో. వా. అవ్య. కటికవారుచేసెడు హెచ్చరిక. అని. 4, ఆ. 4.

సాళగము. సం. వి. అ. న. తిలతండులన్యాయము. నసైనరాగమేళనము.

సాళగించు. వా. అ. క్రి. మిళితమగు: చూ, సక్తమగు. (సం. అనికొందఱు.)

సాళగింపు. వా వి. మేళనము: చూ, సంయోగము. (సం. అనియు.)

సాళువము. దే. వి: చూ, రూ—సాళ్వము. 1.

సాళ్వఁడు. దే. వి. సాళ్వమను డేగవలె పాఱి వేఁటాడుటచే కుక్కకియ్యఁబడిన పేరు: చూ, సివఁగి. 2.

సాళ్వము. దే. వి. 1. ఒకరకము డేగ: చూ, శ్యేనము; అం. 2: చూ, దేశములు.

## సి

సింగఁడు. వై. వి. = సింహః. 1: నరసింహము, నృసింహుఁడు, నృహరి. (తె) నరసింగఁడు, నరసింగము, మానిసిసింగము; 2 = సింహ. ఎఱుకువాఁడు: చూ, వ్యాధుఁడు. 1; 3 = సింహః: చూ, సింహము—

సింగనాదము. వా. వి. కంటినల్ల గుడ్డు: చూ, లోచనము. తద్వి.—కన్నుపకు.- (సం):-వి.

సింగన్నదాటులు. వా. వి: చూ, బాలక్రీడ.

సింగపుఁబీఁట. వై. వి.=సింహపీఠ: చూ, సింహాసనము.

సింగపుదండ. అం: చూ, దండలు.

సింగపుగొంగ. వా. వి: చూ, సెరబము. సాంబ. లి.4.

సింగపురాసి. వై. వి.=సింహరాశి: చూ, రాసులు.

సింగము వై. వి.=సింహమ్. భార. విరా. 2, ఆ. 330: చూ, సింహము; 2. పదోత్తరఘటిక శ్రేష్ఠవాచకము. "రాచేసింగము"; అం. 3: చూ, దండలు. [అం, పదా. సుర.౧౧.

సింగమునెక్కుడంట. ద్వ. వి: చూ, పార్వతి.

సింగరవళి. వై. వి.=సింహారావమ్. అం, పదా. నర. 114: చూ, స్వరము. 2.

సింగళము. వై. వి.=సింహళ. సింహళద్వీపము: చూ, శ్వేతద్వీపము. 2 (లంక. 1.)

సింగాణి. వై. వి.=శార్ఙ్గమ్-శృంగిణి. (రూ-సింగిణి-సింగిణీ) 1. శృంగధనువు: చూ, విన్నాణములు; 2. ధనువు: చూ, బాణము. 1-౩౭; 3. ఒకరకము కుక్కపేరు. సా. 1, ఆ 92: చూ, సివఁగి. 2.

సింగారపుఁదోఁట. ద్వ. వి. ఉద్యానవనము: చూ, హశానుతోఁట (వనము. 2.)

సింగారము. వై. వి.=శృంగార. 1. అలంకారము, కైసేత: చూ, హాపణిక. 2 (భూషణము. 2.); 2. అందము: చూ, సౌందర్యము; 3. మంజులము. ఆంధ్ర. సం. మా. 52: చూ, హృద్యము.

సింగారి. వై. వి.=శృంగారి. శృంగారవతియగు ఆఁడుది: చూ, స్త్రీ.

సింగారించు. వై. స. క్రి.=శృంగార: అలవరించు. అల్వరించు, కయిసేయు-కైసేయు, కుస్తరించు, దిద్దు, పారాణించు, సవరించు, హవణించు. (సం) అలంకరించు, శృంగారించు. ("చూ, హవణించు.")

సింగి. వై. వి.=శృంగి. 1. చెంచుది. (సం) శృంగి; 2.=సింహ. ఎఱుకుది. (సం) శృంగి. (చెంచు:-చూ, వ్యాధుఁడు. 1.)

సింగిణి. వై. వి.=శార్ఙ్గమ్: చూ, రూ-సింగాణి.

సింగిణీ. వై. వి.=శృంగిణి. —పై.— రాజ. 2, ఆ. 134.

సింగితమనుకువల. వా. వి. ఒకవల: చూ, వల. 1.

సింగినాదము. వై. వి. 1.=శృంగనాద. కొమ్మువాద్యము. పొడదుప్పికొమ్ముతోఁ జేయఁబడిన యోగులనుషిర వాద్యవిశేషము (అనికొందఱు) కళా. 2, ఆ. 48: చూ, స్వరము. 2. వా. వి. 2. హేళనాగులయందుపయోగించెడిద. "సింగినాదము జీలకఱ్ఱ".

సింగిలీకకము దే. ౕ.(వా. సింగిలీకము) పెద్దనల్లకోఁతి: చూ, హనుమంతుఁడు (వానరము.) (సం. అనికొందఱు.)

సింగులు వా. వి. బ. బొందిలీలనియు, బాలాజీలనియు వాడఁబడెడి యొకజాతివారు.

సింగోట. దే. వి. ఒడ్డగ, దివిదారికొమ్ము, రెండుజ్రకొమ్ములను ఇరుప్రక్కల మొనలుగా జేతఁబట్టిచిమ్ముటఁచినమల్లసాధనము: చూ, రూ-చింగోటి: చూ, బాణము. 1-౧౫-(౧).

సింఘాణము. సం. వి. అ. న=చీమిడి: చూ, రూ-శింఘాణము. 2. [యు బ్రాహ్మణులు.

సింఘుహతేబ్రాహ్మణులు. అం: చూ, కపూరి

సిందుకము. సం. వి. అ. పుం: చూ, వావిలి *.

సిందురము. వై. వి. 1.=సిందూరమ్. చెందిరము, నాగసంభవము. నీలా. 2, ఆ. 22: చూ, వహ్నిశిఖము. 1; 2.=సిందువార: చూ, సువహా (వావిలి). * వసు. 3, ఆ. 149; 3. ఖరచ్ఛదము *: చూ, శాకోటము.

సిందువారకము. సం. వి. అ. పుం. సిందురము: చూ, సిందురము. 2.

సిందువారము. సం. వి. అ. పుం. —పై.—

చూ, వావిలి. *. (దీనికి దోహదక్రియముఖా
నిలము.) [చూ, శాఘోట.
సిందూరపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. బరివెంక *:
సిందూరము. సం. వి. అ. న. 1. (రూ-సింధు
రము_సింధూరము)=చేందురము - చెందిరము-
సిందురము: చూ, వహ్నిశిఖము. 1; పుం.
2: చూ, సిందువారము *; వై. వి. (1)=
సిందూరమ్. చెందిరము: చూ, వహ్ని
శిఖము. 1. [ఏనుఁగు: చూ, హస్తి.
సింధుకము. సం. వి. అ. పుం. (రూ-సింధురము)
సింధురము. సం. వి. అ. పుం.__పై.__
సింధుదేశస్త్రీ. సం.వి.ఈ.స్త్రీ: చూ, దేశస్త్రీలు.
చూ, స్త్రీ. [డు: చూ, హిమాంశువు
సింధునందనుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁ
సింధువారకము. అం: చూ, అనువర్ణములు.
సింధువు. సం. వి. ఉ. స్త్రీ. 1. సింధునది: చూ,
నది; పుం. 2: చూ, సముద్రము; 3. ఏనుఁ
గు: చూ, హస్తి; 4 పడమరగాఁబారెడి
యేఱు: చూ, నది; అం. 5. సింధుదేశము:
చూ, దేశములు. ౫౫.
సింధువృషుఁడు. సం. వి. అ. పుం: చూ, విష్ణువు. 1.
సింధుశయనుఁడు. సం. వి. అ. పుం.__పై.__
సింధుస్త్రీ. సం. వి. ఈ. స్త్రీ. సింధుదేశపు
ఆఁడుది: చూ, స్త్రీ.
సింధూరి. సం. వి. ఈ. స్త్రీ: వీరపుష్పి *.
సింబ. సం. వి. అ. స్త్రీ: చూ, రూ-శింబ.
సింబి. సం. వి. ఈ. స్త్రీ.__పై.__
సింహకేళి. సం. వి. ఇ. పుం. పూర్వకైన విశే
షము: చూ, బుద్ధుఁడు. [నాదము. 1.
సింహగర్జనము. సం. వి. అ. పుం: చూ, సింహ
సింహఘంటాన్యాయము. అం. సింహము మెడ
నున్నగంట యెవ్వరువిప్పలేరనురీతి [తలము.
సింహతలము. సం. వి. అ. పుం: చూ, రూ-సంహ
సింహద్వారము. సం. వి. అ. న. తలవాకిలి, హ
జారము: చూ, సదనము. 1.
సింహనందనము. అం: చూ, జన్యతాళములు.
సింహనాదము. సం. వి. అ. పుం. 1. సింహగర్జ
నము. ఏనుఁగులు మొదలయినవి భయపడు
టకై వీరులుచేసెడు ధ్వని: చూ, స్వరము 2;
అం. 2: చూ, జన్యతాళములు.
సింహపర్ణ. సం. వి. అ. స్త్రీ. అడ్డసరము *:
చూ, సింహాస్యము.
సింహపీఠము. సం. వి. అ.న: చూ, సింహాసనము.
సింహపుచ్ఛి. సం. వి. ఈ. స్త్రీ. 1. నక్కతోఁ
కపొన్న *: చూ, సృగాలవిన్న; 2. క్రో
ష్టుపుచ్ఛిక. *: చూ, సురపొన్న.
సింహము. సం. వి. అ. పుం =సింగము-సింగఁ
డు: అగౌకసము, అతుల్యవిక్రమము, కంఠీ
రవము, కరభీరము, కరిదారకము, కరిమా
చలము, కలంకషము, కేశరి-కేసరి-కేశి,
తుువు, ఖేచరము, గజమాచలము, గజమోట
నము, గజరిపువు, గజారి, గుహాశయము, గో
వర్ధనము, జటిలము, ధవళమృగము, నగౌక
సము, పంచముఖము, పంచాసనము, పంచా
స్యము, పారీంధ్రము, మృగరాజు, మృగరిపు
వు, మృగస్వామి, మృగేంద్రము-మృగేంద్రుఁ
డు, రోహితము, హరి, హరితము, హర్యక్ష
ము. (తె. ప):__ఏనికతిండి, ఏనుఁగుఁగొం
గ, గుబ్బలిపట్టిగుత్తము, జేడలమెకము, తెఱ
నోటిమెకము, తెఱమొగముమెకము, తెఱ
వామెకము, తెలిమెకము, తెల్ల
డాలుమెకము, నెరసరి - నెఱసరి,
పచ్చేకన్నుల మెకము, బాకినోటిమెకము-
బాకినోరుమెకము, బొబ్బమెకము, మెకము
లసామి, మెకములఱేఁడు, రెంటతాగ్రిగుడు
దిండి, వెడఁదనోటిమెకము, వెడఁదమోము
మెకము, సింగఁడు-సింగము. తద్వి.__౧.
తృణసింహమునకు.-కుటారువు; ౨.మృగవిశే

పమునకు.-రాజీవము; 3:-చూ, మృగము.1; 2. సింహరాశి: చూ, రాసులు; 3. (ఉత్తర పదమైనచో) శ్రేష్ఠము: చూ, శ్రేష్ఠము; అం. 4: చూ, ఆసనములు.

సింహాముఖము. అం: చూ, అసంయుతహస్తములు.

సింహముఖి. సం. వి. ఈ. స్త్రీ: చూ, సింహాస్యము*.

సింహరథ. సం. వి. అ. స్త్రీ: చూ, పార్వతి

సింహరేఖ. అం: చూ, వృత్తము. 1. ("ర-జ-గగములు. 8 వ ఛందస్సు.").

సింహలీలము. అం: చూ, జన్యతాళములు.

సింహవిక్రమము. అం: చూ, ఉద్ధితకరణబంధములు.

సింహవిక్రము. అం: చూ, జన్యతాళములు.

సింహవిక్రీడితము. అం. 1.—పై—; 2: చూ, కరణములు. [చూ, హయము

సింహవిక్రాంతము. సం. వి. అ. పుం. గుఱ్ఱము:

సింహసంహననుఁడు. సం. విశ సర్వాంగసుందరుఁడు: చూ, సౌందర్యవంతుఁడు.

సింహళము. అం.=సింగళము. 1. రావణునిపట్టణము, లంక: చూ, దేశములు. ౨౩; 2: చూ, శ్వేతద్వీపము. 2.

సింహాకర్షితము. అం: చూ, కరణములు.

సింహాణము. సం. వి. అ. న: చూ, రూ-సింఘాణము. 1-2-3.

సింహారావము. సం. వి. అ. న.=సింగరవళి. సింహగర్జనము: చూ, స్వరము. 2.

సింహావలోకనన్యాయము. అం. సింహము కొంతదూరముపోయి తిరిగిచూచునట్టిరీతి.

సింహావలోకనము. అం. 1: చూ, శబ్దాలంకారములు; 2: చూ, యమకము. 3-౪.

సింహాసనము. సం. వి. అ. న. సింహముఖ మేర్పఱచిన స్వర్ణమయమైన యున్నతపీఠము: సింహపీఠము. (తె) సింగపుఁబీఁట. తద్వి.—౧: చూ, సింహాసనములు; ౨: చూ, ఆసనములు; ౩. పీఁటకు.—ఆసంది-ఆసంధి, ఆసనము, ఆస్తరణము, ఆస్తరము, ఉపాసనము, ఔశీరము, కూర్చ, ఖట్టిక, పట్టము, పీఠము. (తె) గద్దియ-గద్దె, పీఁట; ౪: (తె) ముక్కాలిపీఁట-ముక్కాలిపీఁట (మొక్కాలిపీఁట-మొక్కాలిపీఁట.); ౫. భోజన పాత్రయుంచుబల్లకు.—(తె) ఎడ్డెన; ౬. కత్తెరకాళ్లమడుపుబల్లకు.—(తె) కట్లబల్ల; ౭: (తె) పలక, బల్ల, మేజా; ౮: కనకాసనము; ౯: (తె) కురిచీ-కుర్చి; ౧౦: (తె) తులునుపీఁట; ౧౧. ఎద్దు వెన్నుపై వేయుపీఁట:—(తె) తారపీఁట-తారాపీఁట; ౧౨: ధర్మాసనము; ౧౩. కాళ్లుంచుకొనెడుపీఁటకు.—పాదపము. (తె) మోగా; ౧౪. ఉత్కృష్టపీఠమునకు.-పీఠిక; ౧౫: (తె) పెండ్లిపీఁట; ౧౬: ఓడ్యాణము; ౧౭: సభాపీఠము. (తె) రచ్చబండ, రచ్చబల్ల.

సింహాసనములు. అం: రాజ్య, భాష్య, మంత్రి సింహాసనములు (3).

సింహాసనాంశ. అం. అయిదువర్గంబులు స్వవర్గంబునచ్చినేని సింహాసనాంశయగు.

సింహాస్యము. సం. వి. అ. పుం: అటరుషము-అటరూషము, కంఠీరవి, భిషజ్మాత, భిషజాత్మ, వాజిగంధిక, వాజిదంతకము, వాశకము-వాసకము-వాశము-వాసము, వాసిక, వృషము, వృషవాస, వైద్యమాత, సింహపర్ణ, సింహముఖి, సింహపర్ణ, సింహి, సింహిక, సితపర్ణి. (కన్నడమున.— అడ్డసరదగిడ). (తె) అడ్డసరము. తద్వి.—అంబష్ఠము. (తె) బరుపడ్డసగము *.

సింహి. సం. వి. ఈ. స్త్రీ. 1.—పై.—*; 2.ములక*: చూ, హింగులి; 3. రాహువుతల్లి: చూ, సవితి. 1.

సింహిక. సం. వి. అ. స్త్రీ: చూ, సింహాస్యము.*

సింహాండము. సం. వి. అ. పుం.=చెముడు*: చూ, స్నుహి; 2. బొమ్మజెముడు * (ఇది బ్రహ్మచెముడు. దీనికి ఇంగ్లీషు వారీనడుమ రోగులమందు నుపయోగించి సమూలముగా నశింపఁజేయుచున్నారు.) (దీనిమట్టలపై ముండ్లు తీసివైచి కుమ్ములోనుడికించి అగుంజోను రాచిన కీళ్లనొప్పులు హరించును. పండ్లలోనిగుంజుపథ్యులకాహారము): చూ, స్నుహి.

సిక. వై. వి.=శిఖా. రూ-సిగ. నెమిలిజుట్టు: కూఁకట, చేంచే, నెమ్మిజుట్టు. (సం) చూడ, మయూరము, శిఖ; తద్వి.—౧. పిల్లజుట్టుకు.—కుంకటి-కూఁకటి, చిప్పకుంకటి-చిప్పకూఁకటి, చేంచే, జుంజురు, జుంజురుసిక, జుట్టు, పిల్లజుట్టు, రూ-సిగ. (సం) అ. అవచూడము, కపరకి,కపరము, కాకపక్షము, కేశపాశి, చూడ, చూలిక, జూటము, పాశము, మౌళి, వంది, శిఖండకము. (చూ, వెండ్రుక); ౨. సిగముడికి.—ముచ్చేట, ముచ్చెటముడి, రూ-సిగ; 3. వెండ్రుకలముడికి.—చూ, వేనలి. 3 (చూ, ముడి 3); ౪. రాజులముడికి.—కొండియ-కొండె; ౫ జుట్టుముడికి.—రూ-సిగ, కొడి. జెడముడి. (సం) జూటము, శిఖ; ౬. జుట్టుకు.—రూ-సిగ. (సం) అ, శిఖ; ౭. కొప్పునకు.—వేనలి. ౧; ౮. కీలుముడికి.—చూ, వేనలి. ౪; ౯. జెడకు.—చూ, వేనలి. ౫; ౧౦:-కేశము లోనగువానికి:—చూ, వెండ్రుక. 1; ౧౧:-చూ, ముడి. 2; ౧౨. కొండెసిగకు.— సేసకొప్పు; ౧3. శివునిజెడముడికి.—(సం) జూటము; ౧౪: (తె) జొనపము, గిరజో-గిఱజో.

సికత. సం. వి. ఆ. స్త్రీ. 1. ఇసుకనేల.(రూ-సికతావతము-సైకము - సైకతిలము): చూ, భూమి. 1-౯౬; 2. శర్కర, శర్కరిలము, మొరపనేల: చూ, హరిప్రియ. 2 (భూమి. 1-౯౨); 3. ఒకరోగము: చూ, రోగము. 1_౧; 4: వాలుక. (తె) ఇసక-ఇసుక, ఇసుము, ఇసులు, ఉసుక, కలుకుదుమ్ము.

సికతిలము. సం. విణ. ఇసుకగలది(నేల): చూ, రూ-సికత. 1.

సికస్తు. వా. విణ. శిథిలమయినది.

సికా. వై. వి.= శిఖర. ముద్ర: అచ్చు, చేప్పు, ముద్దరముద్దు, మొహరు. (సం) ముద్ర. తద్వి.—ఉంగరముమీఁది సంజ్ఞాక్షరములకు.—అచ్చు, చేప్పు, ముద్దు, మొహరు. (సం) ముద్ర.

సికాయుంగరము. ద్వ. వి. మొహరుగలఉంగరము: చూ, భూషణము. 2-౧౨-(౨). [స్వారీ.

సికారు. వా. వి. రూ-షికారు: చూ, రూ-

సిక్తము. సం. విణ. తడిసినది: చూ, స్తిమితము 2.

సిక్థకము. స. వి అ. న. రూ-సిక్థము, మదనము, మధూచ్ఛిష్టము. (తె) మయినము-మైనము.

సిక్థము. సం. వి. అ. న. 1.—పై.—; పుం. 2. మెతుకు: చూ, పాదము(1) [పస్త్రము.

సిక్థపస్త్రము. సం. వి. అ. న. మైనపుగుడ్డ: చూ,

సిక్యము. సం. వి. అ. న. ఏనుఁగుయొక్క స్తనాగ్రసందలిమదము: చూ, హామిక (చూ, హస్తి.)

సిగ. వై. వి.=శిఖా. 1: చూ, సీకాయచెట్టు; 2 నెమ్మిజుట్టు: చూ, సిక. 1; 3. పిల్లజుట్టు: చూ, సిక; (జుట్టునకు సంబంధించిన వానికన్నిటికి: "(చూ,) సిక. 1; చూ, వెండ్రుక. 1; చూ, వేనలి.")

సిగదండ. వా. వి. శేఖరము, వతంసము: చూ, భూషణము. 2-౧౧-(౧)

సిగబంతి. ద్వ. వి.—పై.—

సిగపట్లు. జా. ఒకరిజుట్టునొకరుపట్టుకొని పోరాడుట. "పలుకులు వాదురేపి సిగపట్లకు దగ్గఱ చేసి." (కువలయాశ్వచరిత్ర.)

సిగపువ్వులుజుట్టుట. జా. స్వేచ్ఛగానుండుట.

"అభయం బనువది సిగపూవులు జోక్టె."
(ధర్మజరాజనూయము.)

సిగము. వై. వి.=శిఖ. (దేశ్యమని శ. ర) దేవతాళేశము: చూ, రూ-సివము.

సిగర. వై. వి.=శిఖరిణి. రూ-సిగరి, చేల్లపులు ము. పాండు. 4, ఆ. 184: చూ, స్తవ్యము (మజ్జిగ. ఓ.)

సిగరము. వై. వి.=శిఖరమ్. (రూ-సిగము.) పర్వతశిఖరము: చూ, శిఖరము. 1.

సిగరి. వై. వి. 1: చూ, భస్మము. తద్వి.— ౧.భస్మమునకు.—(సం) రసాల; ౨.ఔపాసనాగ్నిమసికి.—మేధావి; 3. కట్టెనిప్పుమీఁది నిగులునకు.—రొయి- రొయ్యి - రోఁత బూడిద; ౪. రతుకు.—వేలిమిబొట్టు.

సిగరెట్టు. వా. వి. ఒకరకము పొగచుట్ట:తద్వి.- ౧. పొగచుట్ట; ౨. బీడి. (ఇందులరకములు చాలకలవు.)

సిగు. దే. వి: చూ, రూ-సిగ్గు.

సిగ్గరి. దే. విశే. (సిగ్గు + అరి) 1.లజ్జగలవాఁడు: పుచ్ఛేడీక, సిబ్బితికాఁడు. (సం) అపత్రిపిష్ణువు, త్రిపిష్ణుఁడు, లజ్జాళువు, విలక్షుఁడు, హ్రీమంతుఁడు; 2. సిగ్గుగలది (ఆఁడుది): పుచ్ఛేడీక, సిగ్గరికత్తియ-సిగ్గరికత్తె, సిబ్బితికత్తె: చూ, స్త్రీ.

సిగ్గరికత్తియ. ద్వ. వి.—పై.—వసు.4,ఆ. 23.

సిగ్గరికత్తె. ద్వ. వి.—పై.—

సిగ్గఱు. దే. అ. క్రి. (సిగ్గు + అఱు) సిగ్గుచెడు.

సిగ్గిఁడి. దే విశే. (సిగ్గు + ఇఁడి) 1. లజ్జచెడినవాఁడు; 2. లజ్జచెడినది. తద్వి.—క్షపణము, నిర్లజ్జము.

సిగ్గు. దే. వి: రూ-సిగు, ఈల, కసరు- కసురు, సాన, పుచ్ఛేటిక - పుచ్ఛేడిక - పుచ్ఛేడీక, పుచ్ఛేడీకతనము, పుయిలోట, బిడియము-బిడెము, బొసుకు, లజ్జ,సిబ్బితి-సిబ్బెత. (సం) చోదనము, ద, త్రప, మందాక్షము, లజ్జ, వ్రీడ, వ్యళీకము, హ్రిణీయ, హ్రీ. తద్వి.—౧: (సం) అపత్రప; ౨: చూ, సంకోచము. 2; 3: చూ, సిగ్గుపాటు.

సిగ్గుఁజెందు. ద్వ. అ. క్రి: చూ, సిగ్గుపడు.

సిగ్గుపడు. ద్వ. అ. క్రి: సిగ్గుఁజెందు, సిగ్గువోవు, లజ్జించు.

సిగ్గుపాటు. ద్వ. వి. సిగ్గుపడుట: చూ, సిగ్గు.

సిగ్గువిడుమేట. అం. 1: చూ, దశావస్థలు;2: చూ, మన్మథావస్థలు. [2, ఆ. 90.

సిగ్గువోవు. దే. అ. క్రి: చూ, సిగ్గుపడు. లక్ష్మీ.

సిచయము. సం. వి. అ. పుం. 1: చూ, వస్త్రము; 2. చింపి: చూ, వస్త్రము.

సిడము. దే. వి. 1. (రుక్మి. 3, ఆ. 65; ఉ, హరి. 4, ఆ. 212): జెండా, టక్కియము-టక్కెము-టెక్కియము- టెక్కెము-టెక్యము, డాల్-డాలు, పడగ. (సం) కందళి-కదళి, కేతనము, కేతువు, చిహ్నము, చీనము, జయంతి, ధ్వజము, పతాక,లలామము, వైజయంతి, శూలము. తద్వి.—ఇందుని టెక్కెమునకు.—ఝర్ఝరము-జర్ఝరము;2.ధ్వజస్తంభము. 1. నిర్వ. 6, ఆ. 91: చూ, స్తంభము. 1.

సిడి.దే.వి.1.అంకుశము:చూ,హరి.4 (శాఁగము! 1-౨౧.); 2. ఏతపుమాను; 3. సిడులజాతర నాటిన స్తంభముమీఁది యడ్డమాను. పాండు. 3, ఆ. 77. (ఇదిగంపసిడి, గాలపుసిడి అని ద్వివిధము): (బ) చూ, సిల్లు.

సిడిముడి. వా. వి: చూ, కోపము.

సిడులు. దే. వి. బ. తోఁత్రము: చూ,రూ-సిడ్డు.

సిత. సం. వి. అ. స్త్రీ. 1. చక్కెర: చూ, శర్కర; 2. తెల్లగరిక*: చూ, తృణము.1.

సితపాటల. సం. వి. ఆ. స్త్రీ. తెల్లకలిగొట్టు*: చూ, స్థాలి. 2.

సితచ్ఛత్రి. సం. వి. ఆ. స్త్రీ: చూ, సదాప*.

సితపర్ణి. సం.వి ఈ. స్త్రీ: చూ, సింహాస్యము*.

సితము. సం. వి. అ. న. 1. తెల్లపులుము: పుండరీకము, శ్విత్రము. (తె) పాండరము-పాండురము. తద్వి.—౧. కాళ్ళుచేతులు పగిలిన కుష్ఠమునకు.—పాదస్ఫోటము, విపాటిక, విపాదిక, పీటిక, సిహ్మలిక; (తె) పలుపడు; ౨. మండలాకార కుష్ఠమునకు.—(తె) తామర-దామర-దామెర, పడతామర-(పాదతామర) పాడదామర; 3. ఎఱ్ఱపులుమునకు.—శ్విత్రము, శ్వేతము. (తె) ఎఱ్ఱపులుము; ౪. కుష్ఠభేదములు.—కాకణము; కాపాలము; కాశ్మీరజము; కోఠము; పిచువు; వాతికము (ఇవి అష్టాదశ కుష్ఠులలోఁ జేరును); ౫ కుష్ఠమునకు.—అరుణము, అవలక్షణము, ఉదుంబరము-ఔదుంబరము, కపాలము, కుత్సికము, కుష్ఠము, గదాఖ్యము, గదాహ్వయము, మండలము, రామము, స్విత్రము. (తె) ఉలుపు-ఉలుము, కుష్టు, తెన్ను, పులుము, పెద్దరోగము. ఇత్యాది; పుం. 2. తెలుపు: చూ, వర్ణము. 6; విణ. 3 తెల్లనిది: చూ, వర్ణము 6; 4. కట్టఁబడినది: అవష్టబ్ధము, ఆనద్ధము, ఉద్గాహితము, ఉద్దితము, ఉద్గ్రాహితము, కీలితము, నద్ధము, నిబద్ధము, నియమితము, పరిణద్ధము, బద్ధము, మూతము, మూర్ణము, యంత్రితము, సందానితము, సందితము, సంయుతము; 5. ముగిసినది: అవసితము, సమాప్తము. తద్వి...చూ, సమాప్తి. 1.

సితవాలుకము. సం. వి. అ. పుం. గురుగు *: చూ, హస్తిని.

సితవీర్య. సం. వి. అ. స్త్రీ. జీలుగు*: చూ, స్వర్ణపుష్పి.

సితశివము. సం. వి. అ. న. ఇందుప్పు. రూ-శీతశివము: చూ, సౌవర్చలము(లవణము.1_౨౦.)

సితాగురువు. సం. వి. ఉ. న. క్రిధనకము: చూ, రాజార్హము.

సితాగ్రము. సం. వి. అ. న. చెట్టుముల్లు: రూ-శితాగ్రము, కంటకము, ణ, తరునఖము, దళసూచి, ద్రునఖము, ద్రుమరము, పత్రిసూచి, రాంకిలము. (తె) ములు-ముల్లు, వసి. తద్వి —౧. ముండ్లసమూహమునకు —కాంటకము. (తె) ముండ్లగుంపు; ౨: (తె) ముండ్లడొంక; 3. ముండ్లమొబ్బునకు.—(చూ, వెలుగు): కంటకాదిభారము. (తె) ఈడిక, ఊఁచే, ఎఱ్ఱము, కంప-క్రంప, తొడుగఱ-తొడుగఱ్ఱ, తొడుగు-తొడ్గు-తొడువు, ముండ్లమండ, ముండ్లకంచె, ముండ్లదుబ్బు, సుడుము (చూ, ప్రాచీనము. 1 ); ౪. వరిముల్లుకు.—కింశారువు శూకము. (తె) వరిముల్లు; ౫. నీవారాది శూకమునకు.—కంటకము. (తె) ములు-ముల్లు, వసి; ౬. త్రినముల్లుకు.— చుంబకము. (తె) ములు-ముల్లు, వసి; ౭. త్రినముల్లుకు.— చుంబకము. (తె) ములు-ముల్లు, మొల; ౮. ఏదుపంది ముల్లుకు.—శలము, శలలము, శలవి. (తె) సెల, సొన; ౯. మునికోలచివరముల్లునకు.—(తె) సెల; ౧౦: (తె) నూఁగు, నూఁగుడు, సద, సొన; ౧౧: సూది మొన.

సితాభము. సం. వి. అ. పుం. రూ-సితాభ్రము. కర్పూరము: చూ, సిరము. (1).

సితాభ్రము. సం. వి. అ. పుం —పై.—

సితారు. వా. వి. రూ-చితారు: చూ, వీణ.

సితార్జకము. సం. వి. అ. పుం. తెల్లతొళసి *: చూ, హరిప్రియ. ౩-౧.

సితావరము. సం. వి. అ. పుం. ఒకరకముకూర, కుకూరము: చూ, శాకము. 1.

సితాసితవర్ణి. అం: చూ, అనువర్ణములు.

సితుఁడు. సం. వి. అ. పుం. 1. శుక్రుఁడు: చూ, రాహువు. 2; విణ. 2. తెల్లనివాఁడు: చూ, శ్వేతుఁడు. 2. [చూ, సేవ్యము.

సితోసీరము. సం. వి. అ. పుం. వట్టివేరు *:

సిద్దకిన్నెర. వై. వి.=సిద్ధకిన్నర. తంత్రీవాద్యము: చూ, వీణ.

సిద్దాయము. వై. వి.=సిద్ధాయము. 1. నెచ్చెపుసొమ్మునందుకూడఁబెట్టినధనము: చూ, హిరణ్యము. 3; 2. కప్పము: చూ, సిస్తు. 1.

సిద్ది. వా. వి. మంచిబలముగల సీగ్రోజాతివాఁడు: రూ-సిద్దీ. "సిద్దికి బమ్మ్యవేషము."

సిద్దియ. వా. వి. బుంగవలె తోలుతోఁగట్టినది: రూ-సిద్దె. తద్వి.— ౧. పెద్దసిద్దెకు -(సం) కుతుపు, ౨. సగముతోనున్న చేతిసిద్దెకు.— బొణిగ; ౩ సిద్దలజోడుకు.-(సం)సాగరము.

సిద్దీ వా. వి: చూ, రూ-సిద్ది.

సిద్దె. వా. వి: చూ, రూ-సిద్దియ.

సిద్ధకిన్నర. సం. వి. ఆ. స్త్రీ.=సిద్దకిన్నెర: చూ, సిద్దకిన్నెర. [చూ, శుక్తము. 1.

సిద్ధజలము. సం. వి. అ. పుం. బియ్యపుకడుగు:

సిద్ధపఱచు. మి. అ. క్రి. ఆయిత్తముచేయు: చూ, సమకట్టు. 3.

సిద్ధభైరవతంత్రము. అం: చూ, తంత్రములు.

సిద్ధమగు. మి. అ. క్రి. సన్నాహమగు. (సం) సంఘటిల్లు. (తె) అమరు, ఆయితపడు-ఆయిత్తపడు, చేరు, జతనుపడు, దాఁటుకట్టు, నడుముకట్టుకొను, పొదిగొను, ముంపుగొను, ఉచ్చిగొను, సంతనకట్టు.

సిద్ధము. సం. వి. అ. పుం. 1: చూ, యోగములు; విణ. 2. ఆయిత్తమైనది: అలాయము, పరిస్తుతము. (తె) అలవడుట, అలవాటు, ఆయితము-ఆయిత్తము, తయారు; 3. ఈడేరినది: తటస్థము, నిర్వృత్తము, నిష్పన్నము, నిష్పాదితము, సార్థకము. (తె) బాగు. తద్వి:-౧. నిష్పాద్యము: ౨: పరిభావసిద్ధము; 4. ఎడతెగనిది: చూ, సతతము. 2; 5.వండఁబడినది; అం. 6: చూ, ఆసవములు.

సిద్ధములు. అం: చూ, సాధ్యములు. (మాటలతోఁబుట్టిన సున్నలు సిద్ధములు. ఉదా.— కలఁగి, మేఁక, కాఁచు, తేఁటి, తోఁపు సిద్ధఖండములు. అందము, ఇందు, కొండ, మించు, గొంతి మొదలగునవి సిద్ధపూర్ణములు): చూ, బిందువులు.

సిద్ధగంగ. సం. వి. ఆ. స్త్రీ. దేవగంగ: చూ, నది.

సిద్ధాంతభాగము. పా.(దీనివలన గ్రహగమనము, గ్రహభేదములు, గ్రహణములు, గ్రహయోగములు మొదలగునవి కనిపెట్టఁబడును. పంచాంగము దీనివలనఁ జేయఁబడును: చూ, ముహూర్తభాగము చూ, జాతకము.)

సిద్ధాంతము. సం. వి. అ. పుం 1. స్థిరమైనపక్షము: ఉత్తరపక్షము, కృతాంతము, రాద్ధాంతము, సమయము, సమర్థనము, సమాధి; 2: నవవిధజ్యోతిషగ్రంథములు: చూ, తంత్రము.6.

సిద్ధాంతలక్షణము. అం: చూ, పూర్వవాదములు.

సిద్ధాంతి. సం. వి. న. పుం 1. నవవిధజ్యోతిషగ్రంథములను తెలిసినవాఁడు: చూ, సాంవత్సరుఁడు; 2 తత్వశాస్త్రమును తెలిసినవాఁడు.

సిద్ధాంతీకరించు. సం.స. క్రి సిద్ధాంతముచేయు.

సిద్ధాయము. సం. వి. అ. పుం.=సిద్దాయము. కప్పము: చూ, సిస్తు. 1. [సర్షపము.

సిద్ధార్థము. సం. వి. అ. పుం తెల్లావలు: చూ,

సిద్ధార్థి. అం: చూ, సంవత్సరములు.

సిద్ధార్థుఁడు. సం. వి. అ. పుం. శాక్యబుద్ధదేవుఁడు: చూ, సన్యాసి. ౧౮ (బుద్ధుఁడు).

సిద్ధాశ్రమము. అం: చూ, క్షేత్రములు.

**సిద్ధాసనము.** అం: చూ, ఆసనములు.

**సిద్ధి.** సం. వి. ఇ. స్త్రీ. 1: అపవర్గము, ఉత్సవము, నిష్పత్తి, నిష్పాదనము, పరిసాధనము. (తె) ఈడేఱుట, నెఱవేఱుట. తద్వి.—౧ సంసిద్ధి: చూ, స్వభావము; ౨: చూ, సిద్ధము; 2. బుద్ధియను గంధద్రవ్యము: చూ, రాజార్హము; అం. 3: చూ, యోగములు; 4: చూ, అంగపంచకము.

**సిద్ధించు.** సం. అ. క్రి: తటస్థించు, నిష్పాదించు, ఫలించు, లాభించు. (తె):— అమరు, అలవడు, ఇరవొందు, ఈడేఱు, ఉరువడు, ఎక్కు, ఏరుపడు-ఏర్పడు, ఒడఁగూడు, ఒనగూడు, కడముట్టు, కొనసాగు, చెల్లు, చేకుఱు- చేకూరు-చేకూఱు, చేకూడు, చేతవులు, చేపడు, చేరు, జేతపడు, తలకూడు, తలపడు, తీరు-తీఱు, దాపరించు, దాపురముగు, దొరకు, దొరకొను, నివ్వటిలు-నివ్వటిల్లు, నెరయు-నెఱయు, నెఱవేఱు, నెఱిపడు, పట్టు, పన్ను, పొంకపడు, పొందికపడు, పొసఁగు, ప్రాఁబడు, బెరయు, మూరిఁబోవు, సను, సమకుఱు, సమకూఱు, సమకూడు, సమకొను (చూ, సంభవించు.)

**సిద్ధిత్రయము.** అం: ప్రభావసిద్ధి, మంత్రసిద్ధి, ఉత్సాహసిద్ధి. (3).

**సిద్ధినొందించు.** మి. స. క్రి: (తె) ఈడేఱుచు, నెఱవేఱుచు - పూరగించు, సంబాళించు. (సం) పూరణించు, సమర్థించు, సాధించు.

**సిద్ధియాలబ్రాహ్మణులు.** అం: చూ, నేపాళదేశపుబ్రాహ్మణులు.

**సిద్ధుఁడు.** సం. వి. అ. పుం. 1: చూ, సిద్ధులు. 2; 2. వ్యాసాది. తద్వి.—సిద్ధభేదములు:- శాలిహోత్రుఁడు.

**సిద్ధులు.** అం. 1. (అణిమాదిసిద్ధులు, ఐశ్వర్యములగు భేదములు):-౧ అణిమ=సూక్ష్మముగఁజేయునది; ౨ మహిమ=(మహిమము) గొప్పగఁజేయునది; ౩ గరిమ=(గరిమము) గురువుగనొనర్చునది; ౪ లఘిమ=(లఘిమము) చేల్కఁగఁజేయునది; ౫ ప్రాప్తి= ఇష్టసిద్ధిఁజేయునది; ౬ ప్రాకామ్యము=(పరీప్సి) నిర్విఘ్నముగ మనోరథ సంచారముఁగాంచుట; ౭ ఈశత్వము=సర్వాతిశాయిత గల్గుట; ౮ వశిత్వము=ఇంద్రియములు వశమగుట(ఇట్టి యష్టైశ్వర్యసిద్ధులొంది దత్తాత్రేయ కార్తవీర్యులు ప్రసిద్ధినొందిరి); 2: —౧ అదృశ్యము=చూచేచేందఁగాన రాకుండుట; ౨. పరకాయప్రవేశము=ఒక శరీరమునుండి వేఱొక నిర్జీవశరీరమున జీవునిఁబ్రవేశింపఁజేయుట; 3. ఆకాశగమనము=ఆకసమునఁదిరుగుట; మఱియు ౪:-మజ్జనము, అనులేపనము, మాల్యము, వస్త్రము, ఆభరణము (5); 3:- (విశ్వావసుప్రభృతులు): చూ, దేవతాభేదము.

**సిధ్మము.** సం. వి. న్. న. రూ-సిధ్మ. 1.=సిబ్బియము-సిబ్బెము: చూ, శోఫ. తద్వి.—ముఖసిధ్మమునకు - (తె) మంగు-మంగుడు-మూఁగు.

**సిధ్మల.** సం. వి. ఆ. స్త్రీ. 1. ఉప్పఁజేఁప: చూ, మత్స్యము. 1; విశే.2: చూ, సిధ్మము. 2.

**సిధ్మలుఁడు.** సం. విశే. సిబ్బెముగలవాఁడు: కిలాసి.

**సిధ్యము.** సం. వి. అ. న. (రూ-సిద్ధము.) పుష్యమి: చూ, రిక్క. [చూ, వనము. 2.

**సిధ్రకారణము.** సం. వి. అ. న. దేవోద్యానము:

**సిధ్రికి.** సం. వి. ఈ. స్త్రీ. లింగపాట్ల*: చూ, పాట్ల 1-౪. తద్వి.—౧ కొమ్ముపాట్లకు.—యవీయసి; ౨ పాట్లకు.—వారము. *

సినీవాలి. సం. వి. ఈ. స్త్రీ. 1. చంద్రకళ కానవచ్చెడియమావాస్య: చూ, సూర్యేందు సంగమము; 2: చూ, పార్వతి.

సిపాయి. వా. వి. మానిసి, కాలిబంటు, భటుఁడు: చూ, మాంసీరుడు. 2. [గ్యతావచనము.

సిపారసు. వా. వి. 1. యోగ్యతాపత్రిక; 2. యో

సిప్రుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు: చూ, హిమాంశువు.

సిబ్బంది. వా. వి. సైన్యము: చూ, సేన. 1.

సిబ్బి. దే. వి. 1. ఇత్తడిమట్టిలోనగువాని మూఁకుడు: చూ, పాత్రము. 6; 2: చూ, పల్లిక; 3. తక్కెడసిబ్బి: చూ, స్యోనము.

సిబ్బితి. దే. వి. రూ-సిబ్బెత: చూ, సిగ్గు.

సిబ్బితిక త్రె. ద్వ. విణ. సిగ్గుగలఆఁడుది: చూ, స్త్రీ.

సిబ్బితికాఁడు. దే. విణ: చూ, హిరిమంతుఁడు కళా. 4, అ. 66. [గంప: చూ, సజ్జ.

సిబ్బిపల్లిక. వా. వి. మూతివెడల్పుగల చిన్న

సిబ్బిమనిమెకము. వా. వి: చూ, హస్తి.

సిబ్బియము. వై. వి.=సిధ్మ. రూ-సిబ్బెము: చూ, శోఫ.

సిబ్బెము. వై. వి.=—పై.—

సిభాండి. సం. వి. ఆ. స్త్రీ: (ని) అగ్నిమేడి. (తె) అగ్గిమేడి*.

సిర. సం. వి. ఆ. స్త్రీ. 1: రూ-శిర, తంత్రి, త్రిపుటము, ధమని, నాడి. (తె) నరము, నారి. తద్విశేషములు—౧ (ఇవి శీర్షికావదములుగ చేర్చలేదు):- మజ్జాతంతువులు (జ్ఞానతంతువులు, నాడులు):-గతివర్ధకమజ్జాతంతువు, క్షోభక, నియామక, గతివాహక, రసవిమోచక, జ్ఞానవాహకమజ్జాతంతువులు. ఇత్యాది; ౨: (తె) పాలచేర్లు; 3. (తె) బీరనరము-బీఱనరము; ౪. పెడతలనరమునకు.—మన్య. (తె) మన్న-మన్ని; ౫. సన్నపునరమునకు.— స్నస, వస్నస, వహోరువు, స్నాయువు; 2. ఈనె, శిర: చూ, శాకము. 1-౧౦.

సిరంగఁడు. వై. వి.=శ్రీరంగ: చూ, శ్రీరంగఁడు.

సిరంగము. వై. వి.=శ్రీరంగ: చూ, శ్రీరంగము.

సిరకా. వా. వి. పులిమెట్టు: చూ, శుక్తము. 1.

సిరదము. వా. వి: చూ, చీనము.

సిరము. సం. వి. అ. పుం. 1. పిప్పలికట్టె: చూ, శొంఠి (పిప్పలి. 1.); విణ. 2. చెల్లనిది. విక్ర. 4, అ. 162: చూ, హిమము. 3; వై. వి. (1)=శిరస్సు. తల. వసు. 3, అ. 149: చూ, శిరము. 1; (2) కపురము-కప్పురము-కప్రము, గంబుర-గంబురా-గంబురము — గంబురా-గంబూర-గంబూగము, చేరియినుక, నెల. (సం) ఇంగునామము, ఇందువు, ఓషధీశము, కపిశ్వంగము, కల్పకము, కర్పూరము, కారమిహిక, కుముదబాంధవము, గ్లా, ఘనరసము, ఘనసారము, చంద్రభస్మము, చంద్రసంజ్ఞము, చంద్రాహ్వము, నిశాపతి, భూతికము-భూతీకము, రసకర్పూరము, రేణుసారము, విధువు, వేధకము, సితాభము-సితాభ్రము, సోమము, హిమవాలుక, హిమాహ్వయము. తద్వి.—౧: నెలవత్తి, పచ్చకప్పురము; ౨: హారతికప్పురము. [ము. 1.

సిరము. వై. వి.=శిరస్సు. రూ-సిరము: చూ, శిర

సిరస్తాదారు. వా. వి. 1. తలయందు పూచీని పెట్టుకొని మోయువాఁడు; 2. లెక్కలు పరీక్షించెడి యధికారి; 3. పూచీదారు.

సిరా. వా. వి. కలముతో కాగితములోనగువాని పైవ్రాయు ద్రవపదార్థము: తద్వి:— ఉదా సిరా. (పలురంగుల సిరాలుకలవు.)

సిరాజి. దే. వి. 1. కలధౌతవస్త్రము. ఆం, భా. ద్వి. 155: చూ, వస్త్రము; 3. ప్రవాళము:

చూ, రత్నములు; 3. ఒకానొక దేశము. రూ-సిరాజ్: చూ, సీమ (1) (దేశములు); విశే. 4. శ్రేష్ఠమైనది: చూ, శ్రైష్ఠ్యము.

పిరాజీ. దే. వి. 1: చూ, రూ-సిరాజి. 3; విశే. 2: చూ, రూ-సిరాజి. 4; 3. సంపూర్ణముగు నాణెముకంది.

సిరాణము. శా. వి. ఆయుధవిశేషము. ఉ, పారి. 4, ఆ. 212: చూ, బాణము. 1.

సిరి. వై. వి. 1.=శ్రీ: చూ, లక్ష్మి; 2.=శ్రీ: చూ, సంపత్తి 1; 3. శోభ: చూ, వెలుతురు. 1; వా. 4. వీధిబడియుందు ముందువచ్చినవానికి చెప్పెడు గుఱుతు. (రెండవవాని గుఱుతుమేక, మూఁడవవాని గుఱుతు దెబ్బ. మొ.)

సిరికమ్మి. వా. వి: చూ, లచ్చికమ్మి.

సిరిగందము. వై. వి. 1.=శ్రీగంధ. చందనము. కళా. 6, ఆ. 252: చూ, వాసన. 1; 2. శ్రీ చందన వృక్షము*. వసు. 3, ఆ. 149: చూ, సుగంధము.

సిరిగట్టు. వై. వి.=శ్రీఘట్టః చూ, శ్రీశైలము.

సిరిచూలి. ద్వ. వి. శ్రీపుత్రుఁడు: చూ, మన్మథుఁడు.

సిరిపిల్ల ద్వ. వి. —వై.— వేం. ఆం. 8.

సిరిమంతుఁడు. వై. విశే.=శ్రీమాన్. శ్రీమంతుఁడు, భాగ్యవంతుఁడు: చూ, సంపన్నుఁడు.

సిరిరా మోఁకాలొడ్డనేల. లో. సంపదవచ్చునపుడడ్డినను రాకమానదు. "ఉదా.— సిరిరా మోఁకాలొడ్డనేల ? మనపాలింటి పుణ్యస్వరూపంబు సన్నిహితంబయి యట్లేతని ప్రాపు దొరకినది." (నీతిచంద్రిక-విగ్రహము.)

సిరివరుఁడు. వై. వి.=శ్రీవరః చూ, విష్ణువు. 1.

సిరిసింగణాపత్తి. ద్వ. వి. రూ_సిరిసింగణాపత్తి: చూ, బాలక్రీడ. (ఇందులఆటలలోని తొక్కుడుబిళ్ల ఆటనుగుఱించినకథ:--: ఇందుఁగలగళ్లు ౯:—౧. వేద వేదాంగ వేదాంత పురాణేతిహాస చాపష్టి కళాదులైన సకల విధ మహోన్నతోత్తమ విద్యలునొల్లి; ౨. తద్విద్యా సంపూర్ణ పరిశ్రమ ఫలభూత వినయ సౌశీల్యాది గుణగణము మల్లి; ౩. సద్గుణ విశేష సంజనితేష్టా, పూర్త, శాంతి, పౌష్టిక నామస్వపర సర్వమంగళ ప్రధాన సత్కర్మానుష్ఠానము మంగళము; ౪. తదనుష్ఠాన జనిత మహామాహాత్మ్యకారణ, సకల ప్రాణిహృదయోద్గత, సుఖానంద హేతుసత్ప్రతీత సుప్పచ్చి; ౫. తత్పావనపాత్రతాయాచిత, సంప్రాప్త ధన ధాన్యకారణ భార్యాపుత్ర గృహారామ క్షేదార రాజాశ్రయాది రూపక ప్రమోదహేతు సంసారము కిరుకు; ౬. తత్సంసార యాతనానుభవ సంభవా శాశ్వతతుచ్ఛ సుఖత్యాగనామక వైరాగ్యము చిన్నన్న; ౭. తద్వైరక్తిజాత పరబ్రహ్మజ్ఞానము పెద్దన్న; ౮. తత్సుజ్ఞాన కృత భక్తి ధ్యానమిళితాద్వైత భావస్ఫుట నిశ్చల సమాధికొండ, ౯. తదమనస్కసమాధిసంప్రాప్త నిస్సీమపరదేశము సాయుజ్యనామకమైన కోరాభాయి. జీవుఁడు తుచ్ఛనవద్వారములలో సంచరించి మొదటి ప్రకృతిలోనెట్లునటించెనో అట్లే పంచాశ్రముగాపములగు నీ యుత్తమ నవద్వారముల సంచరించి ప్రకృతిమహాదూర ప్రణవస్వరూపుఁడు గావలెనని భావధ్వని. రాకపోకలలో సర్వదా మనస్సు (బిళ్ల) సంఘులలో చిక్కుకొనకూడదు. కల్పాంత పునస్సృష్టి వేళలో ధన సంసారమగు కిరుకు, జన్మపరంపరా హేతుకర్మకాండమైన మంగళము. వీనిరెంటి వా

సవలలోను ఒకఁగూడదు. ఒంటికాలియాట, అతి పరిశ్రమ, నిరుపమాన నిశ్చలత్వ శ్రద్ధాహేతువేగదా? (వైకుంఠపాళీయందంతో విశేషార్థముగలదు ఇత్యాది)

— —

—ః వస్తుల బాలఖేలనము. ః—

౧. పత్వము. ఆటాడెడు పురుషుఁడు. స్థూలదేహధారియగు జీవుఁడు; ౨ గజము. అతని చేతిలోని బిళ్ళ మనస్సు; ౩ తిమ్మను. అతఁడు వెండటనిల్చిన చోటు. మాయామయప్రకృతి నామకస్త్రీయు విశాలప్రపంచము. ఈ మూఁడును ఖేలనసాధక ప్రధానవస్తుత్రయము. సకలప్రధాన గుణత్రయ స్వరూపము.

— —

—♦ స్త్రీపక్షభావవిమర్శ. ♦—

౧. సకలగుణప్రవర్తన బీజమగు తల్లితొలి; ౨. తదభివృద్ధికారకుఁడైన తండ్రిమలి, 3. సర్వమంగళమూలమనుకొనఁబడు పెండ్లి మంగళము: ౪. తత్ప్రతిక్షేమకారణ, సుఖానందప్రద బాల్యప్రిత మహోత్సవాదికము గుప్పచిప్పి; ౫. తదనంతర నిరంతర కష్టసుఖమిళిత సంసారముకిరుకు; ౬–౭. తత్సంసార సుఖసుసాధనాభరణ, పరికర, ప్రసవసహాయప్రమాదానాదప్రద సోదరద్వయము చిన్నన్న పెద్దన్నలు; ౮. తత్సోదర సహాయముచే సంసారభారము తేలికకాఁగా వార్ధకమందు సావకాశముగాఁజేయు, పతిభక్తి, పరిచర్యా, ఘనవ్రతానుష్ఠాన తీర్థయాత్రాది సత్కర్మానుష్ఠానము కొండ; ౯. తత్ప్రతిపత్త్య, పత్యాజ్ఞాచరితయాత్రాది ఫలరూపక స్వర్గలోకము కోరాభాయి. స్త్రీకి పురుష జన్మమెత్తనిదే మోక్షములేదందురు. అట్టి సఁగ్రహిత పుణ్యస్త్రీ పురుషుఁడై పుట్టుటకు క్రిందికి దిగువప్పుడును, "బ్రహ్మచర్యా దేవ ప్రవ్రజేత్" ను బృహదారణ్యవాక్యముచే పూర్వకాలంబున బ్రహ్మచారిణులుగానుండి పోవుస్త్రీలకు నీవిధి చెల్లెడిగ. పశ్చిమదేశమందిప్పుడునుగలదు. క్రిందికి దిగునప్పుడు కష్టతర సంసారమగు కిరుకులోను, బంధకమగు మంగళములోను, సంఘములోను మగవానివలెమనస్సు (బిళ్ల) నను వాసన తగులనీయఁగూడదని ముఖ్యభావధ్వని. (బాలక్రీడ–బాలక్రీడ అనుశబ్దములకు సంబంధించిన యాటలన్నియు నొక్కొక్కకథను అనుసరించి యేర్పడినవైయున్నవి. మచ్చునకు ఈతొక్కుడుబిళ్లనాగుఱించినకథయొక్కటిమాత్రము వివరింపఁబడినది.)

సిరిసింగణాలవత్తి. ద్వి. వి.— వై.—

సిల వా. వి. రూ–సెల. నీరుపట్టుతావు: మా, సెల. 9.

సిలము. సం. వి. అ న: చూ, రూ–శిలము.

సిలాజితు. వై. వి.=శిలాజతువు: రూ–సిలాజిత్తు (సం) అర్ఘ్యము, అశ్మజము, కారుజము, గిరిజము, గైరేయము, శిలాజతువు. (ఇదియొక అంగడిమందుదినుసు).

సిలాజిత్తు. వై. వి = — వై.—

సిలుగు. దే. వి. 1. ఉపద్రవము. హరి. ఉ. 9, ఆ. 47: చూ, విపత్తు; 2. అశుభము. ఆం, భా. ప్ర. 99: చూ, హాని. 2;

సిలువ. దే. వి. క్రీస్తునుబంధించి వధించిన కొఱ్ఱు.

సిహ్లము. సం. వి. అ. పుం =చిల్ల. చిల్లమడ్డి: చూ, రాజార్హము. ౧–౧ (సల్లకి)

సివఁగి. దే. వి. రూ–చివఁగి–సివ్వఁగి–చివ్వంగి–చివ్వఁగి, మెకములతిండి. (సం) తరక్షువు, మృగాజీవము; 2. సివఁగివలె నుండుటచే కుక్కకియ్యఁబడిన పేరు. స్వా. 4, ఆ: (సం) పూత్యండము. (తె) కస్తురి–కస్తూరి; గబ్బి;

చిటికాఁడు; చిటిలింగఁడు; చెంగలువ; జెట్టి; పులియఁడు; పోతురాజు; బూచిగాఁడు; బూతనాదుఁడు; మల్లెలగుది; రాహుత్తి; వంశిగుండు; వేఁటకుక్క; సాళ్వఁడు; సింగాణి-సింగిణి-సింగిణీ; (సం) విశ్వకద్రువు. మొ. (చూ, శునకము.)

సివము. వై. వి.=శివ: రూ-సిగము. (సం) శివము. తద్వ.—చూ, సంబరము.

సివముఎత్తు. వా. అ. క్రి. దేవతావేశమగు, రూ-సివమెత్తు: చూ, పూను. 4.

సివమెత్తు. వా. అ. క్రి —పై.— [వినా.

సివా. వా. అవ్య రూ-సివాయి. తప్ప, కాక (సం)

సివారు. వా. వి మవుంజె-మౌంజె. గ్రామమునకు చేరియుండెడి చిన్నఊరు. (కరపసివారుపేపకాయల పాలెము )

సివిలు. వా. విణ. ఆస్తినిగుతించినది.

సివ్వఁగి. దే. వి: చూ, రూ-సివఁగి.

సిసలు వా. వి. తిరము: చూ, స్థిరము.

సిసువరకము. వై. వి.=శుశ్రూష: చూ, సేవ.1.(1)

సిసువు. వై. వి.=శిశు. బిడ్డ: చూ, శిశువు.

సిసువుఁడు. వై. వి =శిష్య: చూ, శిష్యుఁడు.

సిసృక్షు. సం. వి. ఆ. (స్త్రీ). సృజింపనిచ్ఛ: చూ, వాంఛ. [వాఁడు: చూ, సిసృక్షువు.

సిసృక్షువు. సం. విణ. (ఉ). సృజింపనిచ్ఛగల

సిసృప్స. సం. వి. ఆ. (స్త్రీ). పోవనిచ్ఛ: చూ, వాంఛ.

సిసృప్సువు. సం. విణ. (ఉ). పోవనిచ్ఛ గలవాఁడు: (చూ, వాంఛితుఁడు).

సిస్తు. దే. విణ: అప్పన-అప్పనము, అరి, ఆడికోలు, ఒప్పన-ఒప్పనము, కప్పము, కూలి, కోరు, తీరువ, పంగము, పంజి, పగిడి-పగిది, పడుగు, పన్ను, పఱచేము, బడి, బెగడ, బెడిగ-బేడిగ-బేడిక, వరి, సిద్దాయము, హాసీలు. (సం) అయము-ఆయము, ఆమిషము, కరము, పణము, బలి, భాగధేయము, శిస్తు, షడ్భాగము, సిద్ధాయము తద్వ.—౧. జమీందారు ప్రభుత్వమువారికి కట్టెడుపన్ను. (వా) పేష్కసు; ౨. నేలయొడయుని ధాన్యభాగము.—మేఁడికోరు, మేఁడిపాలు; ౩. సేద్యకాఁపు ధాన్యభాగము.—మేఁడికోరు, మేఁడిపాలు; ౪. రాజుల దర్శనపుకానుక.—చేకానుక, చేదర్సనము, దరిసెనము-దర్సనము. (సం) దర్శనము; ౫. రహస్యముగానిచ్చేలంచము.—(సం) అంతస్థ; ౬. కాలరి-కాలారి, దారిపన్ను; ౭. వైద్యమునకు.—చూ, సమర్పణము; ౮: అనుపు, దాణము, సుంకము. (సం) శుణము, శుల్కము; ౯: విరళము-విరాళము; ౧౦. గ్రామసేవకుల జీతములపైపన్ను.—లవాజమా; ౧౧. శవముపై పన్ను.—బూశిపన్ను; ౧౨. సాయరు; ౧౩. కన్యాశుల్కము: చూ, శుల్కము; ౧౪: వరశుల్కము; ౧౫. వ్యవసాయపు నీటిపన్నులు ౪ విధములు:—(౧) హస్తప్రవర్తిము=చేతిక్రియచే నీరుపాటించేకృషికి 1/5వ వంతుపన్ను; (౨) స్కంధప్రవర్తిము=ఎడ్లసాయముచే నీరుపాటించేకృషికి 1/4వ వంతుపన్ను; (౩) స్రోతయంత్రప్రవర్తిము=వాయుయంత్రాదికముచే నీరు పాటించేకృషికి 1/3వ వంతుపన్ను; (౪) వాతప్రవర్తిము= "శ్లో. వాతప్రవృత్తిమనందిని వంధాయతన, తటాక, కేదారారామ షండవాపానాం, సస్యవణ భాగోత్తరిక మన్యస్యేవా యథోపకారందద్యుః॥ (చాణక్య వర్థశాస్త్రము ౬వ భాగము). నదులు చెఱువులు వీట్లవలని క్రిందిపంటలు 3 లేక ౪వ వంతుపన్ను; ౧౬. వ్యాపారపుపన్నులు:-(౧) శుల్కము=వ్యాపారసుంకము; (౨) వర్తని=మార్గసుంకము; (౩) గుల్మదేయము=సైనికసుంకము; (౪) భాగము=దిగుమతి వస్తుసుంకము. మొదలగునవి; 2. అందము: చూ, సౌందర్యము; వా.

3.=శస్త. ప్రశస్తము: చూ, సంభావన. 3.

**సిహుల్లిక.** సం. వి. అ. స్త్రీ. విపాదిక: చూ, సితము. 1.

**సిహ్లకము.** సం. వి. అ. న: చూ, సిహ్లము.

**సిహ్లకి.** సం. వి. ఈ. స్త్రీ.—పై.—

**సిహ్లభూమిక.** సం. వి. అ. స్త్రీ.—పై.—

**సిహ్లము.** సం. వి. అ. న.—పై.—

**సిళ్లు.** దే. వి. బ. (భార. ఆర. 6, అ. 175): రూ—సిడులు, ఆరెగోల, బరి, బరిగోల, ముద్దీఁటె, మునికోల, ములకాలకఱ్ఱ, ములుకోల-ముల్లుగోల, వరియ, సాటి. (సం) తోత్త్రము, తోదనము, ప్రతోదము, ప్రాజనము తద్వి.—౧: సెలగోల; ౨: కొరడా. (చూ, బాణము. 1–౮౮.)

## సీ

**సీ.** వై. వి.=శ్రీ. సిరి. 1: చూ, సంపత్తి. 2. లచ్చి: చూ, హీర. 2 (లక్ష్మి. 1.)

**సీకాయ.** వై. వి.=శిఖిఫల. (దే అని శర) శిఖాఫలము. [భా. ద్వి 70.

**సీకాయచెట్టు.** వా. వి: చూ, సిగ. 1. అం,

**సీకారి.** వై. వి. (య. 4, అ. 12): గాణ, గాణుఁడు, పాటకాఁడు, పాటరి, బయకాఁడు, లయకాఁడు. (సం) కుశీలవుఁడు, గాత, గైరికుఁడు, గంధర్వులు, గాయనుఁడు, వర్ణాటుఁడు. (చూ, సుగుణములు.)

**సీకు.** వా. వి. సిక్కు, జబ్బు, వ్యాధి, రోగము.

**సీత.** సం. వి అ. స్త్రీ 1. శ్రీరామునిభార్య, శ్రీ మహాలక్ష్మి: మహీసుత, వైదేహి. (తె) మన్నుకానుపు: చూ, భార్య. 1–౬౦; 2: అనంత, భూమిజ, రూ–శీత. (తె) వరజో, చాలు, నాఁగటిచాలు: చూ, భూమి; 3. గంగ: చూ, హ్రాదిని. 2 (నది); అం. 4: చూ, కన్యకలు.

సీతభేది. వే. వి. ఆమవిరేచనము: చూ, రోగము.1.

సీతాకోకచిలుక. దే. వి. చిత్రవర్ణముగలిగి చేటలవలెనుండు పెద్దరెక్కలుగల యొక పురుగు: చూ, సస్యసంహారి (పురుగు.)

సీతాపతి. సం. వి. ఇ. పుం. 1. సీతాదేవిమగఁడు: చూ, శ్రీరాముఁడు; 2: చూ, విష్ణువు.1.

సీతాఫలము. సం. వి. అ. పుం. 1. సీతాఫలపుపండు; 2. సీతాఫలపుచెట్టు.

సీతాభోగములు. సం. వి. అ. పుం. శాలిధాన్యము: చూ, ధాన్యము.

సీతి. వై. వి.=శీతమ్. రూ—సీతు-సీతువు. 1: చూ, శైత్యము; 2. చలికాలము: చూ, శీతకము.

సీతు వై. వి.=శీతమ్.—పై.—

సీతువు. వై. వి.=—పై.—[చూ, సేవ్యము 1.

సీతోసీరము. సం. వి. అ. పుం. వట్టివేరు*:

సీత్కారము. సం. వి. అ. న. చలిచేనగువాని వలని బాధచేఁగలిగెడుధ్వని: చూ, స్వరము.2.

సీత్కృతి. అం: చూ, రతిధ్వనులు.

సీత్యము. సం. విణ. ఒకసారిదున్నినది (నేల), హల్య: చూ, హారిప్రియ 2 (భూమి.1–౯౮.)

సీదరపుఁబెద్ద. వై. వి. శేషఫణి. అం, భా. ద్రు. 147: చూ, సర్పము. (రూ–సీదరింపుఁబెద్ద.)

సీదరము. దే.వి. 1. రూ–సీదరము, ఎద్దడి, నాదారు, నిప్పచ్చే-నిప్పచ్చేగము, నెవ్వ, పంజె, పంజెతనము, పేదరిక్మ-పేదటిమి, పేదటికము, ప్రాయిఁడి, బీదతనము, లిగాడు, లేమి-లేమిడి-లేవడి. (సం) అభాగ్యము, అర్భకము, బూ, దరిద్రము, దుర్గతి; వై. వి. 2. రూ–సీదరము=శ్రీధర, విషధారి: చూ, సర్పము; 3. (వసు. 1, అ. 97): రూ–సీదరము, కుపసము(కుప్పసము)-కుబుసము-కూసము, పొర, పోరువ. (సం) అహిరూపధృతు, కం

చుకము, కింశుకము, నిర్మోకము.

సీదరంపుఁబెడ్డ. వై. వి: చూ, రూ-సీదరపుఁబెడ్డ.

సీదా. వా. విణ: చూ, పూరా. "బాకీసీదాను."

సీదరింపుఁబెడ్డ. వై. వి: చూ, రూ-సీదరపుఁబెడ్డ.

సీదరము. దే. వి: చూ, రూ-సీదరము. 1-2-3.

సీధుపుష్పి. సం. వి. ఈ. స్త్రీ: చూ, ధాతకి*: చూ, సుభిక్ష.

సీధువు. సం. వి. ఉ. పుం. చూ, రూ-సీధువు.2.

సీనా. వా. వి. మెత్తనిపంచేదార: చూ, శర్కర.1.

సీను. వా. వి. నాటకాదులలో ముందు వేయు తెర. (ఇది పలురంగులతో వేయఁబడినబొమ్మలతో నొప్పుచుండును): చూ, వస్త్రము.

సీపి. వా. వి. ముత్యపుఁజిప్ప: చూ, సంకు 1.

సీమ. సం. వి. ఆ. స్త్రీ. 1. ఎల్ల. రూ-సీమము: అణి-ఆణి, అవధి, ఆఘాటము-ఆఘాతము, ఆయత్తి, ఇర, ఋశము, కరి, కాదంబరము, కాష్ఠ, పరిచ్ఛేదము, ప్రమాణము, ప్రాంతరము, మర్యాద, మిర, వేల, వ్యవధి, సంధ్య. (తె) ఎల్ల, కర, కాఁడిగట్టు, గడి, గురుసు, గులుతు, దరి, పొలిమేర-పొలిమెర-పొలిమేర, మందడి, మంచల, మేర, రీతి, వఱ, సరుదు-సరుదు, సరిహద్దు, హద్దు. తద్వి.—౧. దేశసీమ, గ్రామసీమ, క్షేత్రసీమ, గృహసీమ అని సీమచతుర్విధము. అది అయిదు విధములైన చిహ్నములు గలది. (౧) ధ్వజిని (వృక్షములులోనగునవి చిహ్నములు గాగలది); (౨) మత్స్యిని (తటాకాదిజలస్థానము చిహ్నము గాగలది); (౩) నైధాని (తుషారాంగాది విధానము చిహ్నము గాగలది); (౪) భయవర్జిత (అభిజ్ఞానముకొఱకు అర్థిప్రత్యర్థులచే ర్పఱచిన చిహ్నము.); (౫) రాజశాసననీత (రాజుస్వేచ్ఛచే నిర్మించినచిహ్నముగలది); వా. 2 దేశము చూ, సీమ. (1) (చూ, దేశములు); (చూ, సీమ 1 అని మాపఁబడినచోట్ల "దేశములు" అనుదానికి సంబంధించినవానికి "చూ, సీమ (1)"); 3. పెడదల: చూ, శిరము. 1; 4 వరిమడి: చూ, భూమి. 1; దే. వి. (1). దేశము: చూ, దేశములు. తద్వి — ౧. పట్టణమునకు.— (సం) నిగమము, పత్తనము, పుటభేదనము, పురి, స్థానీయము; ౨. ఊరునకు.— పలియ-పాలియము. (సం) నివసథము, నివృత్తు-నీవృత్తు, పల్లి, పరివసథము, ప్రతివసథము, సంవసథము; 3. దేశమునకు.— నేల. (సం) నివృత్తు-నీవృత్తు; ౪. చిన్నపట్టణమునకు.—పాళియము-పాళెము; ౫. పాళెగాని పట్టణమునకు.—(తె) పాళియము-పాళెము - పాళెముపట్టు; ౬. పాటలీపుత్రమునకు.— పట్టణము, ౭. చిన్న ఊరునకు.— పలప, ౮ ఉపగ్రామముల గుంపునకు.-పాయకట్టు. (సం) విషయము; ౯. కుబేరుని పట్టణమునకు.-(సం) వస్వోకసార, ప్రభ; ౧౦. అమరావతీ పట్టణమునకు - (సం) వస్వోకసార; ౧౧. సూర్యుని పట్టణమునకు.- వివస్వతి; ౧౨. కరవాకపట్టణమునకు.-రేవు (రేవాడు); ౧౩. రావణుని పట్టణమునకు.-లంక; ౧౪. ఓకానోక పట్టణమునకు.- మువ్వ-మూవ; ౧౫. దక్షిణకాశియను పుణ్యక్షేత్రమునకు.-రామేశ్వరము. (కోటిఫల యనియు కొందఱు.) (చూ, క్షేత్రములు 1332 పొరట); ౧౬. వైడూర్యమణిపుట్టెడి దేశమునకు.-విదూరము-విదూరము; ౧౭ జమిలోనిభాగమునకు.-పరగణా; ౧౮. శూన్యగ్రామమునకు.-పాడు; ౧౯. పూరీపట్టణమునకు.-పూరి-ప్పూరి; ౨౦. నగరమునకు:-పెంట-పేఁట; ౨౧. కాంచీపట్టణమునకు.—పెరుమాకోయిల; ౨౨. శరావతీ ప్రాంత్యదేశమునకు.-(సం) ప్రాచ్యము; ౨౩. యమపురమునకు.-(సం) ప్రేతపురము; ౨౪.

మక్కా-పట్టణమునకు.-మక్కా; ౨౫. భారతవర్షపు నడిమి దేశమునకు.- (సం) మధ్యదేశము, మధ్యమము; ౨౬. చండాలవాటికకు - మాలపల్లె, వెలివాడ; ౨౭ తురక దేశమునకు.- (సం) మ్లేచ్ఛదేశము; ౨౮. బురదగల దేశమునకు.- (సం) పంకిలము; ౨౯. కొన్ని దేశములు.- (సం) పుళిందము; నిషధము; సహ్యము; ఖురసానము; విదేహము; పీరకము; సురాష్ట్రజము, సుహ్మ. ఇత్యాది (తెనుఁగున వాడఁబడు దేశములు):—(తె) వెలనాడు_వెల్నాడు; (తె) వేఁగి; (తె) సిరాజి-సిరాజీ; (తె) సూతిని; ౩౦. వంగదేశమునకు.- (సం) పుండ్రము; ౩౧. పఠానుల దేశమునకు.—(సం) యవనము; ౩౨. రాజ్యమునందు కొంతభాగమునకు.—పంటియము-పంటెము, పణితము, తాలూకా, పరగణా; ౩౩ రాజునకు లోఁబడిన దేశము.— రాజ్యము; ౩౪. రాజుగలది (దేశము):-(విణ) రాజవంతము; ౩౫. మంచిరాజులుగలది (దేశము):-(విణ) రాజన్వంతము; ౩౬. కాశీపట్టణము: వెనుమసనము; ౩౭. వరుణునిపట్టణము:-సుఖ. (చూ, దేశములు.); (2). పుణ్యదేశము: చూ, స్థానము. 1; (3) ఇంగ్లండు రాజ్యము పంచ, నా. 4, ఆ. 8: చూ, దేశములు

సీమంతమండనము. సం. వి. అ. న: చూ, వహ్నిశిఖము. 1.

సీమంతము. సం. వి. అ. పుం. 1. పాపట: చూ, సేస.3,2 సీమంతోన్నయనము: (తె)పువ్వుల ముడుపు-పూలముడుపు (చూ,కర్మములు.)

సీమంతిని. సం. వి. ఈ.స్త్రీ.ఆఁడుది: చూ,స్త్రీ.

సీమంతోన్నయనము. సం. వి. అ. పుం: చూ, సీమంతము. 2.

సీమఅగిసె. వా. వి. ఒకరకము అగిసె *: చూ, శుకనాపము. 1.(రూ-సీమయగిసె.)

సీమకరక. వా. వి. చిన్నరకముకరక*: చూ, హరీతకి. [యు: చూ, బాణసంచే.

సీమటపాకాయ. వా. వి. చిన్నరకము టపాకా

సీమరేఁగుపండు. వా. వి: చూ, యాపిల్ పండు.

సీమవంగ. వా. వి. టొమేటో*: చూ, వంగ.

సీమాటి. వై. వి.=శ్రీమతి, భాగ్యశాలియైన యాఁడుది, సౌభాగ్యవతి: చూ, స్త్రీ.

సీమానిర్ణయము. అం: చూ, వివాదములు.

సీమావివాదము. అం: చూ, వ్యవహారపదములు.

సీరపాణి. సం. వి. ఇ. పుం. బలరాముఁడు: చూ, హలాయుధుఁడు.

సీరము. సం. వి. అ. పుం. 1. నాఁగలి: చూ, లాంగలము; అం. 2: చూ, ఆసనములు.

సీరాముఁడు. వై. వి.=శ్రీరాము. చూ, శ్రీరాముఁడు.

సీరామునేన. వై. వి.=శ్రీరామసేన. అపరిమితము (రామదండు).: చూ, హేరాళము. (మి. అనికొంపలు).

సీరాసనము. అం: చూ, ఆసనములు.

సీరి. సం. వి. న్. పుం: చూ, సీరపాణి.

సీల. వై. వి. శల్య. (దేశ్యమని శ. ర.) మేకు. రూ-చీల: చూ, శూలము.

సీలమండ. దే. వి. రూ_చీలమండ, గుత్తి, గుది, బొరుసు, మండ. (సం) కూర్పరము, గుడ్ఘము-గుడ్భము, గుల్ఫము-గుల్భము, ఘుంటకము-ఘుటము, ఘుటిక, చరణగ్రంథి. తద్వి.—సీలమండబుడిపికి _(సం) ఘుటి-ఘుటిక. ("చూ, హజ్జే")

సీలితము.వా.వి: చూ,పలితము.ఆం,భా.వ్య. 228.

సీవనము. సం. వి. అ. న. 1; (బట్ట) కుట్టుట: చూ, స్యూతి. 1, వై. వి (1)=సేవన(బట్ట) కుట్టుట: చూ, స్యూతి. 1.

సీవిరి. దే. వి. రూ-సీవురు. 1. ఆలపట్టము: చూ, సూరెపాను; 2. వింజామరము: చూ, సురఁటి; 3. కల్లు. చూ, సుర. 2.

**సీసకము.** సం. వి. అ. న. 1. సీసము, సత్తు: చూ, లోహము. 1; 2. శ్రీలము: చూ, శూలము. 3; వై. వి. (1)=శీర్షక. (దేశ్యమని శ.ర) కిరీటము: గొగ్గి, చేవుతు-చాతు, జోప, టోపి-తోపి-తొప్పి, డెక్క, తలకట్టు, తలపాగ, తుపారము, పాగ-పాగా, బొమికము-బొమ్మికము, బొమిడికము-బొమిడీకము-బొమ్మిడికము-బొమ్మిడీకము. (సం) ఉత్తంసము, ఉపభృత్తు, ఉష్ణీషము, కిరీటము, కోటీరము, గోలకము-గోళకము, చోలండుకము-చోలోండుకము, తిరీటము, బంధురము, మకుటము-ముకుటము, మౌళి, శిరస్కము, శిరస్త్రము, శీర్షకము (చూ, వస్త్రము. 1-౪౫.) తద్విశేషములు.—౧. తలపాగకు.-(సం) ఉష్ణీషము, చోలండుకము- చోలోండుకము, పరివేష్టనము, వేష్టనము, వ్యామము. (తె) తలకట్టు, తలచుట్టు, తలపాగ, పరివట్టము, పాగ-పాగా, ౨. గుండుపాగకు.—సెట్టియము-సెట్టెము; ౩. టోపీకి —చేవుతు-చాతు, జోప, టోపి, డెక్క, తుపారము, తొప్పి-తోపి, తలకట్టు, పాగ-పాగా. (సం) ఉష్ణీషము, చోలండుకము-చోలోండుకము, వేష్టనము; (2) మల్లబంధవిశేషము, (సీసము, సమసము-సమసీసము). ఉ, హరి 3, ఆ 64: చూ, సమసీసము (ఇదె విన్నాణములలోని సమసీసమని కొందఱు.)

**సీసము.** సం. వి. అ. న. 1. సత్తు: చూ, సీసకము. 1; అం. 2: చూ, లోహములు; అం.3: చూ, వృత్తము. 1. ("ఇంద్రగణములు 6, సూర్యగణములు 2. వరుసనే మొత్తము 8 గణములు. 4 గణము లొకదళము. 2 దళములందు యతి. అనఁగా వేర్వేరు-3 ల యొక్క 5-7 ల యొక్క ప్రథమాక్షరములు మైత్రి నందును. తుదను తేటగీతిగాని ఆటవెలఁదిగాని చేర్చవలెను. "శ్రీవిష్ణు, పాదాబ్జ, సేవకులెల్లరు సిద్ధులతోఁగూడి చెలఁగుచుండ్రు."); దే. వి. (1): చూ, సీసకము. (2); (2): చూ, వెజ్జి; (3): చూ, రోషము. (బాలచంద్రోదయము.)

**సీసా.** వా. వి: గాజుబుడ్డి, గాజుకాయ, సీసాకాయ.

**సీసాకాయ.** వా. వి.—పై.—

**సీసామూఁత.** వా. వి. బిరడా.

# సు

**సు** సం. ఉప. 1. మంచి. మిక్కిలి అను నర్థమును తెలుపునది. (౧. సుఖము=ఇచట 'సు' అనునది ఖ శబ్దముతో సమసించి సౌఖ్యార్థము నిచ్చినది; ౨. సుగమము=సుఖముగ అను నర్థముకలది; ౩. సుగుణుఁడు=ఇచట గుణశబ్దముతో సమసించి మేలైన యను నర్థమునిచ్చినది; ౪. సులభము=ఇచటఁ దేలిక యను నర్థముకలది; ౫. సులోచనము=ఇచట మంచియను నర్థముకలది ఇత్యాది.); అవ్య. 2: (చూ, బలవత్.)

**సుంకము.** వై. వి.=శుల్కమ్. అప్పనము. 1. అమ్ముడు సరకులకుగాను దొరతనమువారి కిచ్చెడిపన్ను (వృత్తియందు వికల్పముగ అంత్యవర్ణలోపము. ఉదా.-సుంకసరకు.): చూ, సిస్తు. 1; 2. ప్రతిబంధము, అడ్డగింత: చూ, సంరోధము; 3. కన్యాశుల్కము. అం, పదా. నర 103: చూ, శుల్కము. 2.

**సుంకరి.** వై. వి.=శుల్కహారి (ద్వ. అని శ.ర): అనుపరి, కేవరి, బిల్లుకలక్టరు, సుంకరీఁడు-సుంకీఁడు. (సం) అకరికుఁడు, శాలికుఁడు, శుల్కహారి, శౌల్కికుఁడు. తద్వి.-లంచేగొండి.

సుంకరిమెట్టు. వా. వి. ఘట్టము, పన్నుపుచ్చుకొను చావడి: చూ, సదనము. 1.

సుంకరీఁడు. ద్వ. వి. (సుంకరి + ఈఁడు): చూ, సుంకరి.

సుంకీఁడు. ద్వ. వి. (సుంకము + ఈఁడు)-పై.-

సుంకు. దే. వి. 1. సస్యకుసుమము, జొన్నలో నగువాని కంకిమీఁదిపూఁత: చూ, సస్యము. 1; 2. పెండ్లియందు పళ్లెరమునఁబోసి వధూవరులమీఁద చెరుగు బియ్యము, రామా. 8. అ. 67: చూ, సేసఁబ్రాలు; పై. వి. 3. ప్రతిబంధము: చూ, సుంకము. 2.

సుంకేసలము. దే. వి. ఒక చెట్టు: చూ, వృక్షము.

సుంత. దే. విశే. ఇంచుక-ఇసుమంత: చూ, స్వల్పము.

సుందరకాండము. అం: చూ, కాండములు.

సుందరగాత్రత్వము. అం: చూ, సుగుణములు.

సుందరము. వా. విశే. 1. రూప్యము: చూ, హృద్యము. 2; 2: చూ, సౌందర్యము.

సుందరి. సం. వి. ఈ. స్త్రీ. 1. చక్కనియాఁడుది: చూ, స్త్రీ; 2. ఆఁడుది: చూ, స్త్రీ; అం. 3: చూ, కంఠక్రియలు; 4: చూ, గ్రీవాభేదములు; అం. 5: చూ, వృత్తము. 1. ("భ-భ-ర-స-వ. 9 యతి. 14వ ఛందస్సు")

సుందరుఁడు. సం. విశే. చక్కనివాఁడు: చూ, సౌందర్యవంతుఁడు.

సుకందకము. సం. వి. అ. పుం. 1. నీరుల్లి*: అమృతోద్భూతము, అమృతనిర్గమము, అరుణపలాండువు, అవటము, కృమిఘ్నము, గుడాకేశము, పలండువు-పలాండువు, ముఖదూషణము, మృదుద్భూతము, యవనేష్టము. (తె) ఉల్లి, ఉల్లిగడ్డ, ఎఱ్ఱగడ్డ, ఎఱ్ఱయుల్లి, నీరుల్లి. తద్వి.—౧. (తె) తెల్లనీరుల్లి; ౨. దుద్రుమము-దుర్ద్రుమము, లతార్కము. (తె) పచ్చనీరుల్లి; 3. వెల్లుల్లికి:— అరిష్టము, ఆసిగ్లాడికము, ఉగ్రగంధము, కటుకందము, కఠిగ్లాడువు, క్రిమిఘ్నము, కోలకందము, ఖపురము, గృంజనము, దీర్ఘదళము, మహాకందము, మహౌషధము, మ్లేచ్ఛకందము, రసోనకము, లశునము (లసునము), పీరసైన్యము. (తె) ఉల్లి, తెల్లఉల్లి, తెల్లగడ్డ, వెల్లుల్లి*. ("ఉల్లి చేసిన మేలు తల్లియైనను చేయదు" నీరుల్లి రసము కండ్లవ్యాధులు తగ్గించును. పొరలుకోయును. "ఆంధ్రవాచస్పత్యకర్త" కండ్లకిది మహోపకార మొనరించెను. వెల్లుల్లి వేఁడిమినిచ్చును. శ్లేష్మము హరించును); 2. మట్టుకాఁకర*: చూ, సుపవి.

సుకత. సం. వి. ఆ. స్త్రీ. ఒట్టియ: చూ, ధేనువు.

సుకబోగులు. అం: చూ, ధాన్యము.

సుకము. పై. వి.=సుఖ. రూ-సుగము. సౌఖ్యము: చూ, సంతోషము.

సుకర. సం. వి. ఆ. స్త్రీ. 1. రూ-సూకర. సాధువైనయావు: చూ, ధేనువు; విశే. 2: చూ, సులభము. (వా. సుకరము)

సుకర్మము. సం. వి. న్. న. 1. మంచిపని: చూ, వ్యాపారము. 1; అం. పుం. 2: చూ, యోగములు.

సుకలుఁడు. సం. విశే. దాతయు భోక్తయునైనవాఁడు.

సుకల్పము. సం. అవ్య. మంచికల్పము: వా.

సుకవాసి. పై. విశే.=సుఖవాసీ. కష్టపడక సుఖముగ నుండువాఁడు, భోగి: చూ, సుఖి. 2.

సుకాంతి. అం: చూ, వృత్తము. 1. ("ఒక్కొక్క పాదమునకు ఒకజగణము ఒకగురువును గలదై నాలుగవ ఛందస్సునందుఁ బుట్టిన వృత్తము.")

సుకారి. దే. వి. ఎద్దులమీఁద సరకెత్తించుకొని

యూరూరు తిరిగి వర్తకము చేసెడి యొక నీచ జాతి. [కాష్ఠవల్లిక*.

**సుకాష్ఠ.** సం. వి. ఆ. స్త్రీ: కటుకవల్లి, ఖట్వి,

**సుకిని.** వై. వి. 1.=సుఖిని. సుఖవతి: చూ, స్త్రీ; 2.=సుఖుని. రూ-సుకుని, సుకియ, సున్ని: చూ, భక్ష్యము.

**సుకియ.** వై. వి.=సుఖుని: చూ, సుకిని. 2.

**సుకుని.** వై. వి.=సుఖుని. --పై.--

**సుకుమార.** సం. వి. ఆ. స్త్రీ. సుయామ, అరఁటి*: చూ, రంభ. 2.

**సుకుమారము.** సం. వి. అ. పుం. 1. నలుపుగల సివయొజ్జ చెఱకు*: కోకిలేక్షువు, పుండ్రము, పుండ్రేక్షువు; ఇక్షువిశేషములు.— ౧. పొట్టి కణుపుల చెఱకునకు.-ఖర్వకాండము, ఖర్వగ్రంథీక్షువు; ౨. కోశ్రేష్ఠేక్షువు, తేజనకము, శ్వేతేక్షువు. (తె) తెల్లచెఱకు; 3. అనిక్షువు, ఇక్షువాలిక, కృష్ణేక్షువు, కోకిలేక్షువు. (తె) నల్లచెఱకు; ౪. బంగారుచెఱకునకు.-(తె) బంగారము-బంగారు; ౫. తెలుపుకలసిన పచ్చచెఱకునకు.- కాంతారకము-కాంతారము-కాంతారి. (తె) అడవి చెఱకు; ౬. చెఱకునకు.-అసిపత్త్రము, ఇక్షువు, కర్కటకము-కర్కటము, కర్కరిక, కర్కశము, కాంతారము, కాదంబము, కోపకారము, ఖడపత్త్రము, ఘనమూలము, గుడతృణము, గుడత్రిణము, గుడదారువు, గుణమూలము, పౌండ్రకము, మధుతృణము, రసాలకము, రసాలము, సుపత్త్రకము. (తె. ప).— ఇంచే, ఇంచేమ్రాను, కన్నులమండ, కన్నులమ్రాను, చెఱకు-చెఱుకు, తియ్యమాను-తియ్యమ్రాను, తుంట, ముత్తెపుఁబంట; ౭. మఱికొన్నిరకముల చెఱకులు:-(౧) కేశకారము, కోశకారము-కోపకారము; (౨) కరంకశాలి; (౩) ఖండము; (౪) నేపాళము-నేపాళికః (౫) పయోధరము; (౬) శతపర్వము; (౭) కాంతారము; (౮) గుడపాకయోగ్యమైన యిక్షువునకు.— (తె) వంటచెఱకు; (౯) పెదుకుపంటి చెఱకునకు.-వంశజ; (౧౦) చెఱకుచివరకు:-(తె) వాడెదన; విశే. 2. మెత్తనిది: శ్లక్ష్ణము, మృదువు, మృదులము, మ్రదిమము, సౌకుమార్యము. (తె) కవట, గోము, చిక్కఁదనము, చిక్కన, చిగురు-చివురు, జేవర-జేవరన, తలిమము, నయగారము, నయము, నవకము, నవురు-నారు, నూఁగు, పసి, పిదపిద-పిదపిదన, పూప, పోదు, మవ్వము, మిసిమి, మిహి, మెతక-మెతుక-మెత్త, మెత్తఁబాటు, మెత్తన, మెత్తనిది, మెదువు, మెలపు-మెల్పు, మొలక, లేఁత, సున్నితము. (చూ, సౌందర్యము. 3)

**సుకుమారరసాయనము.** అం: చూ, రసాయనములు.

**సుకురుసినులు.** వై. వి. బ.=శుక్రశిష్యా. రాక్షసులు: చూ, రాక్షసుఁడు. 1.

**సుకులు.** వై. వి. బ: చూ, వేలుపు.

**సుకృతము.** సం. వి. అ. న. 1: ధర్మము, ధర్మువు, పుణ్యము, భగము, భాగ్యము, వృషము, శమ్, శ్రేయము-శ్రేయస్సు. (తె) బాగము, మేలు; 2. మంగళము: చూ, శుభము.1; విశే. 3. చక్కఁగాఁజేయఁబడినది: పరిష్కృతము, సంస్కృతము; తద్వి.—(౧) చక్కఁబెట్టఁబడినది.-పరిష్కృతము; (౨) మేలయినది.-ఉత్తాలము, భాగ్యము. (చూ, హృద్యము).

**సుకృతి.** సం. విశే. (న్. ఈ.న్). 1. నెఱవేర్చిన పనికలవాఁడు: కృతకృత్యుఁడు, ధన్యుఁడు, పుణ్యవంతుఁడు, సభ్యుఁడు. (తె) బంగరుకొండ, మంచివాఁడు; 2. భాగ్యవంతుఁడు: చూ, సంపన్నుఁడు; అం. 3: చూ, ఛందస్సులు.

**సుకేతనము.** అం. కేతువు: చూ, రాహువు. 2.

**సుకేశుఁడు.** సం. వి. అ. పుం. మంచితలవెండ్రుకలవాఁడు: కేశవుఁడు, కేశి, కేశికుఁడు. (తె) పెన్నె(అు)లవాఁడు.

**సుకేసరము.** అం: చూ, వృత్తము. 1. ("న-జ-భ-జ-రగణములు. 11యతి. 15వఛందస్సు.")

**సుకోలి.** దే. వి. సురకోలి, సుబాణము: చూ, బాణము. 1_ర౫.

**సుక్కురాచోరసిసువులు.** వై. వి. బ:=శుక్రశిష్యు. చూ, రూ_సుకురుసిసులు. వేం, ఆం. 22.

**సుక్కురుఁడు.** వై. వి.=శుక్రి. శుక్రుఁడు: చూ, రాహువు. 2.

**సుఖ.** సం. వి. ఆ. స్త్రీ. 1. వరుణునిపట్టణము: చూ, సీమ. (1); అం. 2: చూ, గాంధారగ్రామగత మూర్ఛనలు.

**సుఖదర్శనము.** సం. వి. అ. పుం: లక్ష్మీనారాయణ, విసముంగలము* (దీనిఆకులు వేరు వమనకారి. "ఇపికాక్" అనే ఇంగ్లీషుమందునకు బదులుగా వాడెదరు. దీనిఆకులపొగ దోమలకు విషము")

**సుఖదుఃఖములు.** అం: చూ, మంచిచెడ్డలు.

**సుఖము.** సం. వి. అ. న. 1.=సుకము-సుగము-సోము. సౌఖ్యము (సుఖము=సంతోషము): చూ, సంతోషము; 2. ఖంబు: చూ, స్వర్గము; విణ. 3. సౌఖ్యముగలది: శంబము. (తె) వసతి, ఉసులు, బాగు, బోగి.

**సుఖవర్చకము.** సం. వి. అ. పుం. సర్జాకారము: చూ, లవణము. 1.

**సుఖవాసి.** సం. వి. న్. పుం. 1: తీవ్రగంధము. (తె) కారుబుడము*: చూ, బుడము. 1; విణ. 2.=సుకవాసి, భోగి: చూ, సుఖి. 2.

**సుఖి.** సం. వి. న్. పుం. 1. యతి: చూ, సన్యాసి; విణ. 2. సుఖముగలవాఁడు: భోగి, సుఖవాసి. (తె) బోగి, సుకవాసి.

**సుఖావతీశ్వరుఁడు.** సం. వి. అ. పుం. ఒకానొకబుద్ధుఁడు: చూ, బుద్ధుఁడు.

**సుఖించు.** సం. అ. క్రి. సుఖపడు: భోగించు. (తె) బులియు, సాగియించు. (చూ, సంతోషించు.) [చూ, స్త్రీ.

**సుఖిని.** సం. వి. ఈ. స్త్రీ.=సుకిని. సుఖవతి:

**సుగందిపాల.** వై. వి.=సుగంధిపాల గోపవల్లి*: చూ, శారిబ.

**సుగంధము.** సం. వి. అ. పుం. 1: కంచుకి, కుస్తూరి, గందకము, గంధకము, గంభీరము, గ్రంథికము, చందనము, పటీరము, మలయజము, యామ్య, వాయసము. (తె) అగరుమ్రాను, సిరిగందము*; 2. అశోకము *: చూ, హేమపుష్పము; 3. అంటుప్పు: చూ, లవణము. 1; 4. (చూ, వాసన. 1)గందము: అంగరాగము, ఆమోదము, ఉదయము, ఏకాంగము, కటువు, కషాయము, గందము, గంధ, గంధకము, గంధము, గంధరాజము, గంధసారము, గంధాఢ్యము, చందనము, తనము, పటీరము, పరాగము, పిష్టసౌరభము, బలము, భద్రశ్రీ, మాలయము, వర్ణకము, వాసన, శ్రీఖండము, సురభి. (తె) కంపు, కనరు, గందము, గబ్బు, గవులు-గౌలు, పూఁత, మంచిగందము, వలపు, వేదు; 5. పరిమళము: చూ, వాసన. 1; 6. కంచెయీడ*: చూ, శర్కరాంకము; 7: చూ, మొగలి*; అం. 8: చూ, అర్చన.

**సుగంధి.** సం. వి. ఇ. పుం. 1. నూఁగుదోస*: చూ, వారివాలుకము; వా. 2: చూ, సుగంధికము* (సుగంధి ఆవుసుగంధి-గేదెసుగంధి అని ద్వివిధము. ఆవు సుగంధి శరీరమందలి పురుగును చంపి మేహమును అణచి దేహకాంతిని యిచ్చును.); విణ. 3. ఇంపైన వా

సనఁగలది; అం. 4: చూ, వృత్తము. 1. ("ర-జ-ర-జ-రగణములు. 9 యతి. 15 వ ఛందస్సు")

సుగంధిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, సర్పాక్షి*.

సుగంధికము. సం. వి. అ. పుం. తెల్లగగ్గర*: అర్జకము, క్షుద్రతులసి, క్షుద్రపత్రము, క్షుద్రపర్ణము, గరఘ్నము, మాలకము, శ్వేతకుబేరకము, సుగంధి. (తె) తెల్లగగ్గర; తద్వి.-౧. నల్లగగ్గరకు.—కరాళము, కాలమానము, కాలమాలము, కుబేరకము, కుబేరజము, కృష్ణమల్లిక, కృష్ణమూలిక, కృష్ణార్జకము, గంధపుష్పం, పర్ణాస-పర్ణాసము, సురసము. (తె) నల్లగగ్గర; 3. గగ్గరకు.—అర్జవము, కటచ్ఛదము, కటిల్లకము, కఠింజరము-కరాళము, కుబేరకము, కుబేరజము, గంధబిల్వ, పర్ణాస-పర్ణాసము. (తె). గగ్గర *.

సుగంధిమూల. సం. వి. ఆ. స్త్రీ. మావలి, గోపి, గంధమూల *: చూ, శారిబ.

సుగతుఁడు. సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు.

సుగము. వై. వి.=సుఖమ్: చూ, రూ-సుకము.

సుగుడి. దే. విః (సం) సగస్సుఁడు. స్వా. 4, ఆ. 91; పారం. 2, ఆ. 117.

సుగుణములు. అం: వ్యాకరణ జ్ఞానము, నిఘంటు ప్రావీణ్యము, ఛందోభేదవివేకము, అలంకారకౌశలము, రసభావపరిజ్ఞానము, దేశాటనజచాతుర్యము, సర్వభాషా పరిజ్ఞానము, కళాశాస్త్రజ్ఞానము, తూర్యత్రయకౌశలము, హృద్యశారీరశాలిత్వము, లయతాళకళాజ్ఞానము, అనేకకాకువివేకము, ప్రతిభావిశేషశాలిత్వము, సుందరగాత్రత్వము, దైశికరాగజ్ఞానము, రాజసభాజిష్ణుత్వము, రాగద్వేషరాహిత్యము, సాహిత్యము, ఉచితజ్ఞత, ధాతువిచక్షణత్వము, పరచిత్తపరిజ్ఞానము, ప్రబంధప్రాగల్భ్యము, ఝుడితిగీతనిర్మాతృత్వము, పదకవితారచనా వైదగ్ధ్యము, త్రిస్థానగమకప్రౌఢి, వివిధాలప్తిలాఘవము, అవధానము, వీణాకౌశలము మొదలగునవి. (ఇట్టి సుగుణములు కలిగియున్నవాఁడే గాయకోత్తముఁడు: చూ, సీకారి.)

సుగుణాఢ్యత్వము. అం: చూ, నాయకస్వరూపము

సుగ్గడితము. వై. విశ=సుఘటితము (దేశ్యము అని శ. ర) గడితము. తఱచే నేఁతగలది (వస్త్రము). వసు. 5, ఆ. 81: చూ, వస్త్రము.

సుగృహము. సం. వి. అ. పుం: కరండము-కారండవము, కామికము, గాంత్రిసంప్లవము, చంచిసూచి, ప్లవము, మహావక్షము, సుపార్శ్వము. (తె) కన్నియలేడి-కన్నెలేడి-కన్నులేడు-కల్నెటుఁడు.).

సుగ్రీవము. సం. వి. అ. పుం. 1. కృష్ణుని తేరిగుఱ్ఱములలో నొకటి: చూ, హయము; అం, 2: చూ, గధ్యములు.

సుగ్రీవాజ్ఞ. జా. దృఢమైనశాసనము. అతిక్రమింపఁగూడని సెలవు. "మీయాజ్ఞ సుగ్రీవాజ్ఞ గాఁదోఁచేమేన్నది." (ధర్మజ రాజసూయము.)

సుగ్రీవుఁడు. సం. వి. అ. పుం. 1. ఒకానొక కోతి, వాలితమ్ముఁడు, ప్రాద్భుఁగాడుకు: చూ, వానరము; విశ. 2. మంచి మెడగలవాఁడు.

సుఘటితము. సం. వి. అ. న.=సుగ్గడితము: చూ, సుగ్గడితము. [చూ, శునకము.

సుచకము. సం. వి. అ. పుం. మొతిగొడికుక్క:

సుచరిత్రి. సం. వి. అ. స్త్రీ. పతివ్రత: చూ, స్త్రీ.

సుచేలకము. సం. వి. అ. పుం. 1. సన్నకోక, వలిపము: చూ, వస్త్రము; విశ. 2. మంచి వస్త్రముకలది.

సుజనుఁడు. సం. వి. అ. పుం. 1. ఇంద్రుని సారథి: చూ, సారథి; 2. మంచి మనుష్యుఁడు: చూ, సజ్జనుఁడు.

సుజాత. సం. వి. ఆ. స్త్రీ. మంచికులమునఁ బుట్టినయాఁడుది: చూ, స్త్రీ.

సుజ్ఞానదాయకములు. అం: క్షమ, సత్సంగమము, సదాచారము, సత్యనిత్యత, హరికీర్తనము, ఆర్జవము, అహింస, తులసీసేవనము, సాలగ్రామపూజ, సాలగ్రామతీర్థపరిగ్రహము, స్వధర్మపరత, పురాణశ్రవణ పఠనకథనములు, స్నానసంధ్యాజపహోమ స్వాధ్యాయములు, గురువందనము. (౧౮)

సుడాలము. సం. వి. అ. పుం. అశ్వధారావిశేషము. సా. 2, ఆ. 101: చూ, హయము.

సుడి. దే. వి: తిడి. (సం) ఆరణి, కులహండకము. తద్వి.—౧. ఎద్దులోనగువాని మెడపై తప్పుసుడికి.—పారకసుడి; ౨. గాలిసుడికి.—సుడి-సుడిగాలి, సుర, సురగాలి (సం) ఆసంగిని, వాతమండలి, వాతాలి, వాత్య (చూ, వాయువు); 3. గుజ్జపుసుడికి.—గుజ్జపుసుడి. (సం) ఆవర్తము, కతమము, ధుర్వ, గోచమానము, శుక్తి. (చూ, హయము); తద్వి.—గుఱ్ఱము బొమ్మనందలి సుడికి.—(సం) శ్రీవృక్షకము; ౪. నీటిసుడికి.—నీటిసుడి, సుడి. (సం) అంభసాంభ్రమము, అంభోభ్రము, ఆవధి, ఆవర్తము, కణలాభము, కలంకురము, కులహాండకము, జలగుల్మము, జలరుండము-జలారుండము, టు, ఝల్లరి, చక్రిఝంకారము, పుగోటి, పదాలము, వాయుగుల్మము; ౫. ఋుకారమునకు.—చట్రువ, చట్రువసుడి; ౬. భ్రూమధ్యావర్తమునకు.—సుడి. (సం) ఊర్ణ; ౭. మెడపైసుడికి.—సుడి. (సం) ఊర్ధ్వస్థితి, పురుషికము; ౮. నీటియందచ్చేటచ్చేట పడెడు గోతులవంటిపల్లములకు.—పరకము; ౯. బాటలనడుమఁగన్పడిగోతులభాగమునకు.—పరకము. (వా బ.) ఘాటీలు ఇత్యాది.

సుడిఁబడు. ద్వ. అ. క్రి: చూ, రూ-సుడిపడు. 1-2-3. [చూ, రిష్టి. 2.

సుడికత్తి. వా. వి. చక్రము వేం, ఆం. 18:

సుడిగట్టు. ద్వ. వి. చక్రవాళపర్వతము. య. 1, ఆ. 6: చూ, పర్వతము.

సుడిగాలి. దే. వి. వాత్య: చూ, సుడి.

సుడిగొట్టు. దే వి. గాలి: చూ, వాయువు.

సుడిగొట్టుజోణ. ద్వ. వి.—పై.—వేం, ఆం. 13.

సుడిగొను. దే. స. క్రి. చుట్టుకొను: చూ, వేష్టించు.

సుడిగోరు. ద్వ. వి. తంతిమీటుబంగారులోనగు గోరు, కొడుపు, నఖము: చూ, శలాక.

సుడియ. దే. వి. 1. తమలపాకుల బరువునందు సగము; విణ. 2. తులువ: చూ, వ్యాధుఁడు. 2.

సుడియడిదము. దే. వి. చక్రము. ఆం, భా. ప్ర. 52: చూ, సుడికత్తి.

సుడియు. దే. అ. క్రి. 1. చుట్టిచుట్టివీచు. మార్క. 6, ఆ. 218; 2. చుట్టుకొను. హరి. ఉ, 8, ఆ. 47: చూ, పెట్టెపెట్టు.

సుడివడు. ద్వ. అ. క్రి. రూ-సుడిఁబడు. 1. చుట్టుకొను. స్వా. 3, ఆ. 28: చూ, పెట్టెపెట్టు; 2 కలఁతపడు: చూ, సంక్షోభించు; 3 చలించు రామా. 3, ఆ. 85: చూ, సలించు.

సుడివాలు. ద్వ. వి: చూ, సుడియడిదము. అచ్చ. బాల, కాం. 62.

సుడివోవు. దే. అ. క్రి: చూ, వ్యర్థమగు.

సుడుము. దే వి. 1. నూఱుగొట్టెలగుంపు; 2. కంటకాదిభారము: చూ, ప్రాచీనము. 1. (అనుబంధములో చూడుము) (చూ, సితాగ్రము. 3).

సుత. సం. వి. ఆ. స్త్రీ. 1. కూఁతురు: చూ, సూన. 1; దే. అవ్య. (1) ప్రభృత్యర్థకము, మొదలుకొని. "ఆదిసుత, నాటిసుత"; వా.

వి. (2) చివర. "ఆకుసుత, కొమ్మసుత.": చూ, సుద.

సుతనువు. సం. వి. ఉ. స్త్రీ. 1. కోమలమైన దేహముగల ఆఁడుది: చూ, స్త్రీ; 2. ఆఁడుది: చూ, స్త్రీ.

సుతరాము. వా. అవ్య: బొత్తిగా: రూ-సుతలాము, తమాము. "సుతరాము నామాటవినఁడు."

సుతలము. అం: చూ, అధోలోకములు.

సుతలాము. వా. అవ్య. చూ, రూ-సుతరాము.

సుతశ్రేణి. సం. వి. ఈ. స్త్రీ. ఎలుక చెవి*: చూ, స్ఫోటశోఫ.

సుతి. వై. వి.=శ్రుతి. 1. కొలిమితిత్తి: చూ, భస్త్రి; 2.=శ్రుతి. షడ్జాదిస్వరారంభ కారణమైన హ్రస్వమాత్రిక శబ్దవిశేషము: చూ, శ్రుతి. 4 (చూ, స్వరము. 2.); 3.=శ్రుతి. కంఠస్వరాదులకు సహాయమగు తంత్రి లోనగువాని ధ్వని: చూ, శ్రుతి. (చూ, స్వరము. 2); 4.=శ్రుతి. ఒలిచి సుతిపోయుట కేర్పడినతోలు. (తె) బెరడు. (సం) శ్రుతి (చూ, బెరడు.) [ (సం) శ్రుతికాఁడు.

సుతికాఁడు. ద్వ. వి: ఒత్తుకాఁడు, తిత్తికాఁడు.

సుతుఁడు. సం. వి. అ. పుం. 1. కొడుకు: చూ, సూనుఁడు. 1; 2. రాజో, హంసుఁడు: చూ, (రాజో. ౧.); అం. 3: చూ, అష్టైశ్వర్యములు.

సుత్తియ. దే. వి. రూ- సుత్తె తాడఘు: చూ, వృక్షాదనము. 1. తద్వి.— ౧. బంగారు వఱ కెడియులికి. చీనము- చీనాము- సేనము; ౨: సవాణము- స్రావణము. మొదలగునవి.

సుత్తె. దే. వి.—పై.—రా, వి. 1, అ. 9.

సుత్యా. సం. వి. ఆ. స్త్రీ. 1. సోమలతనుకొట్టి పిడుచేట; 2: చూ, సోమపానము; 3. తానము: చూ, స్నానము. 1.

సుత్రాముఁడు. సం. వి. న్. పుం. రూ-సూత్రాముఁడు: చూ, సహస్రాక్షుఁడు.

సుత్వుఁడు. సం. వి. న్. పుం. యజ్ఞమునందు సోమలతనుకొట్టి పిడుచేవాఁడు.

సుద. దే. వి: అంచు, కడ, కడపట, కడపల, కొన-కోన, కొమ్ము, కొస, చిర్ల, చివర, తల, తుద, తుది, తెగువల, మిత్తిఅడు, మూను, మొగ, మొన, సుత. (సం) అంతము, అగ్రము, అణి, అవధి, అవసాదము, అవసానము, ఇ, కోటి, కోణము, ఘుటము, నిష్ఠ, శిఖ-శిఖరము, శిరము, శిరసు-శిరస్సు, సానువు. (అవ్య) అరము. తద్వి.—౧. చిట్టచివరకు.—కట్టకడ, కొట్టకొన, చిట్టచివర, తుట్టతుద; ౨. గోడపైచివరకు.—(సం) కపిశీర్షకము, కపిశీర్షము; ౩. విస్తరిచివరకు.— విశవ; ౪. వృక్షాగ్రమునకు.-కొన. (సం) గృధ్రశీర్షి, శిరము, శిఖరము; ౫. కొండకొనకు:- చూ, శిఖరము; ౬. మంచెపుకోడుకొనకు.—(సం) శిఖరము.

సుదంతుఁడు. సం. వి. అ. పుం. ఒకానొక బుద్ధశిష్యుఁడు, ఏకచారిణుఁడు: చూ, బుద్ధుఁడు.

సుదతి. సం. వి. ఈ స్త్రీ. 1. చక్కనిపలువరుసఁగల ఆఁడుది: చూ, స్త్రీ; 2. ఆఁడుది: చూ, స్త్రీ.

సుదర్శనము. సం. వి. అ. న. 1. అమరావతీపట్టణము: చూ, దేశములు; పుం. 2. విష్ణుచక్రము, సుదర్శనచక్రము, లోకపావనము: చూ, హేతి. 4 (బాణము. 1.): 3. మేరుపర్వతమునందలి నేరేడు*: చూ, సురభిపత్రి.

సుదర్శనరసాయనము. అం: చూ, రసాయనములు.

సుదామ. సం. వి. అ. న. (ఇంద్రుని ఏనుఁగు: చూ, హస్తి.

సుదామనము. అం: చూ, అస్త్రములు.
సుదాయము. సం. వి. అ. పుం. పెండ్లియందు అల్లునికి ఆఁడుబిడ్డకు నిచ్చెడి అరణము: యౌతకము. [చూ, వాసరము. ౧౬.
సుదినము. సం. వి. అ. పుం. ఉత్తమాహము:
సుదూరము. సం. విణ. మిక్కిలిదూరము, దవీయము, దవిష్ఠము: చూ, విప్రకృష్టము.
సుద్ద. వై. వి.=సుధా. తెల్లమన్ను: చూ, భూమి. 1-౭౭.
సుద్దగించే వై. వి. బంగారు లోనగువానిని సుత్తెతో మిట్టపల్లములులేక సుద్దపఱచే.
సుద్దము. వై. విణ.=శుద్ధ. పరిశుద్ధమైనది: చూ, సమీచీనము. 2.
సుద్ది. వై. వి. 1.=శ్రుతి-సూక్తి. వార్త: చూ, సమాచారము. 2; 2.=శుద్ధి. మడుఁగు-మడువు-మడ్గు-మణుఁగు-మణువు. (సం) పరిశుద్ధి: చూ, శోధనము. 1; 3. మాట: చూ, శబ్దము. 2.
సుద్దిగాఁడు. ద్వ.వి.పరిశుద్ధుఁడు:చూ, శుద్ధుఁడు
సుద్దిచేయు. వై. స. క్రి. శుద్ధపఱచే: చూ, శోధించే.
సుద్దులమారి. వా. వి: చూ, వ్యాధుఁడు. 2.
సుద్దులకోమారుఁడు. వా. వి. గొల్లసుద్దులు మొదలగునవి చెప్పి జీవించేవాఁడు. [పాడుట)
సుద్దులు. వా. వి. బ. గొల్లసుద్దులు (కృష్ణలీలలు
సుధ. సం. వి. ఆ. స్త్రీ. 1: అబ్ధినవనీతము, అమృతము, అహోబత, ఋ, ఐరావణము, ఐరావతము, కంజము, ఘ, పీయూషము-పేయూషము, లేహ్యము. (తె) వేలుపుబోనము-వేల్పుబోనము-వేల్పులబోనము; 2.పాలు: చూ, స్తన్యము; 3: చూ, సున్నము; 4. జెముఁడు*: చూ, స్నుహి; 5. చెంగ*: చూ, స్రవ; 6. ఇటిక: చూ, స్థూలోచ్చయము. 1. (రత్నములు. 2.)
సుధర్మ. సం. వి. ఆ. స్త్రీ. రూ-స్వధర్మ, దేవసభ: చూ, సభ. 2-౯.
సుధాంగుఁడు. సం.వి.అ.పుం:చూ, సుధాంశువు.
సుధాంశము. అం: చూ, పష్ట్యం(ష్ట్యం)శములు.
సుధాంశువు. సం. వి. ఉ. పుం. చంద్రుఁడు: చూ, హిమాంశువు.
సుధాకరుఁడు. సం. వి. అ. పుం.—పై.—
సుధాద్రవము. వా. సం.వి. అ. న. 1. నాలుక: లలన (చూ, రసన. 1.); తద్వి. ౧. కొండనాలుకకు—లంబిక, వట, నూన. (చూ, రసన. 1.); ౨. ఉమ్మికి.—అమరి, ఊర్మి, గల్యము. (తె) ఉమి-ఉమ్మి; 3. శైత్యముతోఁగట్టిపడినయుమ్మి.- (చూ, శ్లేష్మము) (తె) కళ్లె-కల్లి-కళ్లె-గళ్ల, తెమడ;౪. నాలుకమాటికి -కులకము-కులుకము, జిహ్వామలము, రసనామలము. [శములు.
సుధాపరార్ధ్యంశము. అం: చూ,పష్ట్యం (ష్ట్యం)
సుధాగ్రహరిద్రాన్యాయము. అం. సున్నముఁ దడిసిన పసుపు ఎఱ్ఱఁబడునసురీతి.
సుధావర్షి. సం. వి. న్. పుం: చూ, సుఖావతీశ్వరుఁడు. [గ్రంథములు.
సుధాసంగ్రహము. అం: చూ, భరతశాస్త్ర
సుధాహరుఁడు. సం. వి. అ. పుం. గరుడుఁడు: చూ, హరివాహనుఁడు.
సుధి. సం. వి. ఇ. పుం. పండితుఁడు: అక్షరజ్ఞుఁడు, అతివక్త, అభిజాతుఁడు,అభిరూపుఁడు, అర్థజ్ఞుఁడు, అర్థ్యుఁడు, ఆత్మజ్ఞుఁడు, ఉదీచ్యుఁడు, ఋషి, కలానిధి, కవి, కవివేది, కష్టి, కృతి, కృష్టి, కోవిదుఁడు, క్షుణ్ణుఁడు, జ్ఞ, జ్ఞాని, దాసుఁడు, దీర్ఘదర్శి, దోషజ్ఞుఁడు, ధీమంతుఁడు, ధీరుఁడు, పండితుఁడు, ప్రభూత, ప్రవక్త, ప్రాజ్ఞుఁడు, ప్రాప్త

రూపుఁడు, బుధుఁడు, బుద్ధుఁడు, మనీషి, మేధావి, రసజ్ఞుఁడు, లబ్ధవర్ణుఁడు, వక్త, వాగ్మి, వాచోయుక్తిపటుఁడు, విందువు, విచక్షణుఁడు, విదురుఁడు, విద్వాంసుఁడు, విపశ్చితుఁడు, విశారదుఁడు, వృద్ధు-వృద్ధుఁడు, వేద, వేధ, సంఖ్యావంతుఁడు, సత్తు, సుమనస్సు, సుముఖుఁడు, సురూపుఁడు, సూరి. (తె. వ):—ఎఱుకకాఁడు, చేనువరి, చేదువులయ్య, తెలివరి, తెలివికాఁడు_తెల్వికాఁడు, పెద-పెద్ద, బుదుఁడు. తద్వి.—౧. చిత్తతత్త్వమునెఱింగినవానికి.—భావకుఁడు; ౨. నాట్యపరిభాషయందు పండితునకు.—భావుఁడు; 3. చేదువనితన్ను చేనువరిగా నెంచుకొనువానికి.—సమున్నద్ధుఁడు; ౪: చూ, సరస్వంతుఁడు; ౫: చూ, సర్వజ్ఞుఁడు; ౬: చూ, సహృదయుఁడు; ౭: చూ, కోవుఁడు; ౮. చేనువుకొన్నవానికి.—విహస్తుఁడు. [ఋషి: చూ, సన్యాసి.

సుధోద్భవుఁడు. సం. వి. అ. పుం. కాశిరాజను

సునాభకము. అం: చూ, శస్త్రములు.

సునాభము. సం. వి. అ. పుం. 1. తెల్లగినియ, కిణిహి*: చూ, శిరీషపత్రి; 2. అడవిమునగ*: చూ, శిగ్రువు; అం. 3: చూ, శస్త్రములు.

సునామణి. వా. వి. 1. చేదవివినిపించుట; 2. సవరణ, సొనాయింపు, నెఱవేరుట; 3: చూ, సునితి.

సునాముఖపత్రాసవము. అం. చూ, ఆసవములు.

సునాముఖి. వా. వి. ఒకానొక అంగడిమందు. (సునాముఖీ అను విరేచనకారి).

సునాయాసము. సం. విణ. మిక్కిలిసులభము: చూ, సులభము.

సునాసీరుఁడు. సం. వి. అ. పుం. (రూ. సునాశీరుఁడు-శునాసీరుఁడు-శునాశీరుఁడు.) ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు.

సునితి. వా. వి. 1. తురకలఉపనయనము. సునామణి, రూ—సున్నతి-సున్తి; 2. నష్టము, కోయుట, కోఁత. "నీదావా సునితీ అయినది." సున్నతి_సున్తి.

సునిశ్చితుఁడు. సం. వి. అ. పుం: చూ, బుద్ధుఁడు.

సునిషణ్ణకము. సం. వి. అ. న. పులిచింత*: అంబ, అంబష్ఠ, అమ్లలోణిక—ఆమ్లలోణిక, అమ్లిక, ఆమ్లము, కుచాంగేరి, క్షుద్రపత్రి, క్షుద్రామ్ల, గాంగేరి, చాంగము, చాంగేరి, చుక్రిక-చుక్రిక, సుచువు, దంతశఠ, వాహసము, వితున్నము. (తె) నీరుచెంచేలి, పులిచించేలము, పులిచింత, పులిచించేల—పులిచించేలి—పులిచెంచలి. తద్వి.—చెంచేలికూరకు.—అరణ్యవాస్తుకము, కుణంజము-కుణంజరము-కుణంజి-కుఞ్జంజము, వనవాస్తుకము. (తె) చెంచేలి.*.

సున్న. వై. వి. 1. నిండుసున్న: (సం) అనుస్వారము, పూర్ణానుస్వారము, బిందువు. తద్వి.—౧. సున్నచుట్టుటకు.—బుజి. (సం) కుండలీకరణము; ౨. సున్నయొక్క చుట్టుగీఁతకు.—(సం) పరిధి; 3. చెక్కకు.—గుండు, చెక్క, బొట్టు; ౪: చూ, అనుస్వారము; ౫: చూ, పూర్ణానుస్వారము; ౬: (చూ, అరసున్న.); 2. =శూన్యమ్. ఉత్త: చూ, శూన్యము. 1; 3. మణిదోషవిశేషము: చూ, రత్నములు.

సున్నగిలు. వై. అ. క్రి: రూ. సున్నగిల్లు.

సున్నగిల్లు. వై. అ. క్రి. గుండ్రిమగు: రూ—సున్నగిలు.

సున్నచుట్టు. వా. స. క్రి. 1: (సం) కుండలించు; 2 జయములేకపోవు. "వానిపరీక్ష సున్నచుట్టెను" (సున్నఁజుట్టుఅనియు.)

సున్నచుట్టుట. వా. వి. 1. (సం) కుండలీకరణము; 2. జయములేమి.

సున్నితి. వా. వి: చూ, రూ-సునితి.

సున్నపుఁగాయ. ద్వ. వి. సున్నముంచేకొను కరండము.

సున్నము. వై. వి=చూర్ణము. గుల్లలభస్మము: చూర్ణము, ఘుర, సుధ. ("చూ, సోద.") తద్వి.—మెత్తనిగచ్చేసున్నమునకు.-మెఱుఁగుసున్నము.

సున్నసున్నంగలిసె. జా. నశించిపోయెను. "పనులన్నియు సున్నసున్నంగలిసెనని యప్పుడు దేలిచి యొప్పగింతురు" (ధర్మజరాజనూయము.)

సున్ని. వై. వి.=చూర్ణ. 1. నలుఁగుఁబిండి: చూ, సాదము. (1); 2: చూ, సుకిని.

సున్నితి. వా. వి: చూ, రూ-సునితి.

సుపత్రికము. సం. వి. అ. పుం. 1: చూ, మొగలి*; 2. చెఱుకు*: చూ, సుకుమారము. 1-౬.

సుపథము. సం. వి. న్. పుం. మంచిత్రోవ: చూ, మార్గము. 1.

సుపర్ణ. సం. వి. ఆ. స్త్రీ. 1. గరుత్మంతునితల్లి: చూ, సవిత్రి. 1; 2. తామరతీఁగ: చూ, సహస్రపత్రము. ౫. [హరివాహనుఁడు

సుపర్ణుఁడు. సం. వి. అ. పుం. గరుడుఁడు: చూ,

సుపర్ణము. సం. వి. అ. పుం. 1. పాలపిట్ట: చూ, శకుంతి. ౩౬. (పాలపిట్ట.); 2. తేల*: చూ, సువర్ణకము. [వేణువు.

సుపర్వము. సం. వి. న్. పుం. వెదురు*: చూ,

సుపర్ణాఖ్యము. సం. వి. అ. పుం: అహికేసరము, ఇభసంజ్ఞ, ఇభాఖ్యము, కనకము, కనకాహ్వము, కాంచనము, కాంచనాహ్వయము, కారుజము, కేశరము-కేశరి, కేసరము-కేసరి, ఖరఘాతనము, చాంపేయము, నాగకేసరము (నాగకింజల్కము), నాగము, నాగాఖ్యము (నాగాహ్వము), పుష్పరోచనము, హేమము. *.

సుపర్వుఁడు. సం. వి. న్. పుం. దేవత: చూ, వేలుపు.

సుపాణి. వై. వి. రూ-సుప్పాణి సుపానీయ. 1. (ముత్యమునందలి) శుభ్రమైననీరు: చూ, సలిలము ౧౯; 2. (శుభ్రమైన నీరుగల) ముత్యము: చూ, రత్నములు. ౧౯.

సుపానీయము. సం. వి. అ న.=సుపాణి-సుప్పాణి: చూ, సలిలము. ౧౯.

సుపార్శ్వకము. సం. వి. అ. పుం. కలజువ్వి*: రూ-సుపార్శ్వము, కందరాలకము-కందరాలము, కపీతనము, కవచము, గర్దభాండము, గర్ధము, నంది, ప్లక్షము. (తె) కలజువ్వి-కలుజువ్వి, పచ్చజువ్వి. తద్వి.— జువ్విక.-కమండలువు, కమండలుపధము, కలాపి, గర్దభాండము, చారుదర్శనము, జటి, పర్కటి, పలాశి, పిప్పలచ్ఛదము, పీతనము, ప్లక్షము, ప్లవము, శృంగి, (తె) జువ్వి.

సుపార్శ్వము. సం.వి. అ. పుం. 1.—పై.—*; 2: చూ, సుగ్రీవము.

సుపుష్ప.సం.వి.ఆ.స్త్రీ: చూ, రూ-సుపుష్పము.

సుపుష్పము. సం. వి. అ. పుం. 1. రూ-సుపుష్ప, కశేరుకము, కపిత్థము, కోశకారము, మధురము. (తె) కొట్టిగడ్డ, గొట్టి, నమ్మదుంప, నమ్మి*; 2 దానిమ్మ*: చూ, రక్తబీజము; 3. ధాతకి*: చూ, సుభిక్ష.

సుపూరము. సం. వి. అ.పుం. మాతులుంగము*: ఇంద్రవల్లి, కటభి, కారభి, కేశరామ్లము-కేసరామ్లము, కేసరి, గిరిజ, గుంజము, గోవర్ధనము, ఘోలంగము, పూరకము, ఫలపూర్ణము, బీజపూరము, మాదిఫలము-మాదీఫలము, మాధవి, మాతులుంగము, మాలుంగము, రుచకరుచకము, లుంగి, స్వ్పాహ్వము. (తె) ఇలింద-ఇల్లంద-ఇల్లింద, దూదినిమ్మ, బొల్లిపూప, మాదిఫలము- మాదీఫలము.

తద్వి.— ౧. పుల్లమాదీఫలమునకు._ కేసర పూరకము, గుంజ, లుంగము *; ౨. పెద్ద పాఁపరకు.—ఇంద్రవల్లి, ఇంద్రవారుణి, ఇంద్రవారుణిక, ఇంద్రిపాహ్వ, ఐంద్రి, క్షుద్రఫల, క్షుద్రసహ, గజచిర్భట-గజచిర్భట, గణకర్ణిక, గవాదని-గవ్యాదని, గోడుంబ-గోడుంబిక, విశాల, సుపూరము. (తె) పెద్దపాఁపర*.

సుప్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. నిద్ర: చూ, స్వప్నము. 2; 2. నిద్రయందలివధము: చూ, స్వప్నము. 2; 3. తిమ్మిరి: చూ, స్వాపము. 4; అం. 4: చూ, సంచారిభావములు. ("అప్పువ్వులఁబోడి నెవ్వగకానితో నెవ్వియొవ్వియా లీలావిశేషంబులందేలి పూఁబాన్పునకు నిదురకమిని మేనివాత్తించెను.")

సుప్తుఁడు. సం. విణ. నిద్రించినవాఁడు: చూ, శయితుఁడు. [చేమేవాఁడు: ఉత్తానుఁడు.

సుప్త్యున్ముఖుఁడు. సం. విణ. నిద్రించుటకెదురు

సుప్పనక. వై. వి.=శూర్పణఖా: చూ, శూర్పణఖ.

సుప్పనాక. వై. వి.=—పై.—

సుప్పనాతి. వై. వి.=—పై.—

సుప్పాణి. వై. వి. (సుప్ప + పాణి)=సుపాణీయ: చూ, రూ-సుపాణి. 1-2.

సుప్రతిష్ఠ. సం. వి. ఆ. స్త్రీ. 1. కీర్తి: చూ, సమాఖ్య. 1; అం. 2: చూ, ఛందస్సులు.

సుప్రతిష్ఠము. అం: చూ, అసంహతవ్యూహములు.

సుప్రతీకము. సం. వి. అ. పుం. 1. ఈశాన్యపుదిక్కునందలి యేనుఁగు: చూ, హస్తి; విణ. 2. మంచియవయవములుగలది; అం. 3: చూ, దిగ్గజములు.

సుప్రభేదము. అం: చూ, ఆగమములు(ఉపవిద్యలు).

సుప్రలాపము. సం. వి. అ. పుం మంచిమాట: చూ, శబ్దము. 2.

సుప్రసాదుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

సుబా. వా. వి. రాజ్యమునందొకగొప్పభాగము.

సుబాణము. సం. వి. అ. న. పెద్దపిరంగి, సుకాలి, సురకాలి: చూ, బాణము. 1-౮౫. (దే. అనికొందఱు.)

సుబారము. అం: చూ, సుభారము.

సుబేదారు. వా. వి. 1. సుబాకుప్రభువు; 2 సేనలోనొకయధికారి. [మి: చూ, స్కందుఁడు.

సుబ్బఁడు. వై. వి.=సుబ్రహ్మణ్య. కుమారస్వా

సుబ్బలి. వై. వి.=జంబాల. పంకము, అడుసు: చూ, శాదము. 2. (ఇందులవిశేషములకు "చూ, శాదము. 2").

సుబ్బు. వా. వి. గాలిమాట, జనశ్రుతి: చూ, శబ్దము. 2; అ. క్రి. 2: ఏరుపడు-ఏర్పడు, కొఱలు, బయలుపడు-బయల్పడు, బయిలుగు-బైలగు, బయలుమెఱయు, బయలువోవు, బాహిరపోవు, బుగులుపోవు, మెఱయు, విసరు, వెలయు, వెలివిసరు, వెలువడు-వెల్వడు.

సుబ్రహ్మణ్యుఁడు. సం. వి. అ. పుం.=సుబ్బఁడు: చూ, సుబ్బఁడు.

సుభగ. సం. విణ. 1. మనోహరురాలు. సుందరి: చూ, స్త్రీ; 2. భాగ్యవంతురాలు, సీమాటి: చూ, స్త్రీ. [రుఁడు.

సుభగుఁడు. సం. విణ=సొబగుఁడు: చూ, సుంద

సుభద్ర. సం. వి. ఆ. స్త్రీ. 1. అర్జునునిభార్య: చూ, భార్య; 2. గుమ్మడి*: చూ, సర్వతోభద్ర. [విశేషము.

సుభద్రము. సం. వి. అ. పుం. స్వరగ్రామనామ

సుభద్రేశుఁడు. సం. వి. అ. పుం: అర్జునుఁడు, ఏకవీరుఁడు, ఐంద్రుఁడు, కపిధ్వజుఁడు, కర్ణజిత్తు, కర్ణారి, కిరీటి, కృష్ణుఁడు, కౌశికాత్మజుఁడు, గాండీవి, గుడాకేశుఁడు, గోవు, జిష్ణువు, ధనంజయుఁడు, ధన్వి, నరుఁడు,

పార్థివుఁడు, పార్థుఁడు, ఫల్గునుఁడు-ఫాల్గునుఁడు, బీభత్సుఁడు, వార్త్రిఘ్నుఁడు, విజయుఁడు, శ్వేతవాహనుఁడు, సవ్యసాచి. (తె. వ) కత్తి, కవ్వడి, క్రీడి, గెలుపుపేరుగలాఁడు, గెలుపుబాస యొడయఁడు, మచ్చెవెన్నుఁడు, వివ్వచ్చుఁడు, వెన్నునంటు, వెన్నుమచ్చెదునిఁడు, వేగంటికొమరుఁడు. తద్వి.- ౧. జయుఁడు (చూ, యుధిష్ఠిరుఁడు); ౨: (చూ, పాండవులు.)

సుభారము. అం: చూ, విమాణములు.

సుభాషితుఁడు. సం. వి.అ. పుం: చూ, బుద్ధుఁడు.

సుభిక్ష. సం. వి. ఆ. స్త్రీ. ఏలుజోజి*: అగ్నిజ్వాల, అఫల, కుంజర, కుముద, గుంజర, గుచ్ఛపుష్పి, ధాతకి, ధాతుపుష్పిక, పార్వతీయము, మధువాసిని, మధుహేతువు, యమళచ్ఛదము, రక్తపుష్పిక, శ్లక్ష్ణత్వక్కు, సీధుపుష్పి, సుపుష్పము. (తె) ఆడె, ఆరె, ఆరెపువ్వు, ఏలుజోజి *.

సుభిక్షము. సం. విణ. సులభభిక్షముగలది. (దుర్భిక్షము లేనిది యనుట.)

సుమ. వై. అవ్య.=స్మ. (రూ-సుమా-సుమి-సుమీ-సుము- సుమ్మ- సుమ్మా-సుమ్మి-సుమ్మీ-సుమ్ము-సూ-సూవె.) చూడుమి.

సుమంగలి. సం. వి. ఈ. స్త్రీ. 1. ముత్తయిదువ: చూ, సువాసిని; అం. 2: చూ, వృత్తము. 1. ("స-జ-స-న-గురువులు. 8యతి. 13వ ఛందస్సు.)

సుమంగళ. సం. వి. ఆ. స్త్రీ. 1. పాలకూర*: ఉత్తము, కర్పణి, కర్షణి-కర్షిణి, కాంచనక్షీరి, క్షీరకాకోలిక- క్షీరకాకోలి, క్షీరవిషాణిక, క్షీరశుక్ల, క్షీరాణి, క్షీరావి-క్షీరావిక, క్షీరి-క్షీరిణి, గర్భిణి, చతుష్వ్య, జీవ, జీవంతి, జీవకాళిక, జీవని, జీవనీయ, దుగ్ధిక, పయస్య, పార్వతి, మధురస, మధువు, మధువ, మధుస్రవ, వలక్ష్య, విషాణి, శాకశ్రేష్ఠ, శుక్ల. (తె) చిఱుపాల, తీఁగపాల-తీఁగపాల, పాలకూర, పిన్నపాల, మనుపాల*;. తద్విశేషములు.-౧. పాలచెట్టునకు.-కపీజ్యము, కపీష్టము, క్షీరవృక్షము, క్షీరిక, పయస్య, ఫలాధ్యక్షము, రాజాదనము, క్షీరవృక్షము. (తె) పాల; ౨. ఇప్పకు.-వలాసకము: చూ, వానప్రస్థము. 2; 3. నీరిప్పకు.-మధూలకము: చూ, వానప్రస్థము. 1_౧; ౪. కోలపాలకు.-అర్కపుష్పిక, చిత్రపత్రిక, పోటగళ, పయస్య-పయస్య, శృంగబేరి. (తె) కోలపాల*; 2. మంగళకరమైన యాఁడుది: చూ, స్త్రీ.

సుమన. సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ-సుమనస్సు. 2.*.

సుమనము. సం. వి. అ. పుం. గోదుమలు: చూ, స్తంబకరి (ధాన్యము.)

సుమనస్సు. సం. వి. స. స్త్రీ. 1. పువ్వు: చూ, సుమము; 2. జాజి*: కేతకి, గోకంటకము, జాతి, జీరణము, తిలభావిని, ప్రియంవద, మాలతి, స్థపుట*. తద్వి.—౧: (తె) తీఁగజాజి; ౨. జాజివత్తిరికి.-జాతికము, స్థైర్యము. (తె) జాజివత్తిరి-జాజిపత్రి, జాపత్తిరి-జాపత్రి; 3. జాజికాయకు.-కోశము-కోషము, సురభి. (తె) జాజికాయ; పుం. 3. దేవత: చూ, వేలుపు; 4. విద్వాంసుఁడు: చూ, సుధి.

సుమనోరజము. సం. వి. స. న: కింజల్కము, పరాగము, మధువు, మధూళిక. (తె) పుప్పొడి, బుక్కాము. తద్వి.— ఆసవము, కౌసుమము, క్షౌద్రము, పుష్పరసము, మకరందము, మరందము, మధువు, మధూళి, మాధ్వి, రజస్సు. (తె) కమ్మనీరు, పూఁదేనియ-పూఁదేనె-పూవుఁదేనియ. (చూ, సారఘము.)

సుమము. సం. వి. అ. న. పువ్వు: రూ-కుసుమ

ము, ఆర్తవము, కుందము, పీలువు, పుష్పము, ప్రసవము-ప్రసూనము, లతాంతము, వనము, సూనము.(తె) అలరు, నన, పుప్పము, పువు-పువ్వు-పూ-పూవు, విరి. తద్వి.—౧: చూ, పూగుత్తి (చూ, స్తబకము); ౨. తాడి, కొబ్బరి, ఈఁత, వరిలోనగు ఏకబీజదళ వృక్షజాతిపూఁతకు.—(తె) పువ్వార-పువ్వారము; ౩. తాటిపూవును పట్టియుండెడు నూఁగుపూవునకు.—(తె)బొందపువ్వు; ౪.లాంగలీ పుష్పమునకు.—లాంగలము; ౫.అరఁటిపువ్వునకు: శిలీంధము-శిలీంధ్రము, కదళీకుసుమము. (తె) అరఁటిపువ్వు (అంటిపువ్వు); ౬. పుష్పవిశేషములు.—(౧): రామబాణము; (౨): (తె) బాశెలు; (౩): (చూ, ఘోటకఱ); (౪) ఆవజాతిపువ్వునకు.—(చూ, ఆవ. 8); (౫) గులాబీజాతిపువ్వునకు.—(చూ, గులాబీకుటుంబము); (౬). చిక్కుడుజాతి పువ్వునకు.—(చూ, చిక్కుడు కుటుంబము); (౭). తుమ్మజాతి పువ్వునకు.—(చూ, తుమ్మకుటుంబము); (౮): (చూ, సువర్ణము. 4)

సుమా. వై. అవ్య.=స్మ: చూ, రూ-సుమ.

సుమారు. వా. వి. 1. కొంచెము హెచ్చు. తద్వి.—హెచ్చుతగ్గునకు.— ఇంచుమించు, రమరమి-రమారమి; 2. తాగిమత్తెక్కియుండుట. "వాఁడు సుమారు మీఁద నున్నాఁడు."

సుమాళము. దే. వి. 1. సుఖము: చూ, సంతోషము; 2. మూర్ఛ: చూ, సొమ్మ; 3. సంతోషాదులవలనఁ గలిగెడు పారవశ్యము: మసరు. (సం) ఆవేశనము, ఆవేశము.

సుమాళి. దే. విశే. (సుమాళము + ఇ) శౌండుఁడు, సుమాళముగలవాఁడు. ఉ, హరి. 8,ఆ. 113: చూ, సోమరి.

సుమాళించు. దే. అ క్రి. మత్తించు: చూ, వాంకరించు (మబ్బుకొను.)

సుమి. వై. అవ్య.=స్మ: చూ, రూ-సుమ.

సుమిత్ర. సం. వి. ఆ. స్త్రీ. దశరథుని భార్య (లక్ష్మణుని తల్లి): చూ, భార్య.

సుమీ. వై. అవ్య.=1: చూ, రూ-సుమ; 2: నిశ్చయార్థకము. ఆం, భా. తృ. 68. రూ-సుమ్మీ, కాకున్నె, సూ: చూ, సత్యము. 1.

సుమూ. వై. అవ్య.=స్మ: చూ, రూ-సుమ. [డు.

సుముఖసువు. సం. వి. ఉ. పుం: చూ, సుధాహరుఁ

సుముఖి. అం. 1: చూ, గాంధారగ్రామగత మూర్ఛనలు; అం. 2: చూ, వృత్తము. 1. ("న-జ-జ-నగణములు. 7 యతి. 11వ ఛందస్సు.")

సుముఖుఁడు. సం. వి. అ. పుం. 1. గరుత్మంతుని కొడుకు: చూ, సూనుఁడు. 1; 2. ఒక నాగకొమారుఁడు; చూ, సూనుఁడు. 1; 3: చూ, వినాయకుఁడు. 1; 4. పండితుఁడు: చూ, సుధి; విశే. 5. చక్కని ముఖముగలవాఁడు.

సుమేరువు. సం. వి. ఉ. పుం. బంగారుకొండ, రూ-మేరువు: చూ, పర్వతము. ౨౨.

సుమ్మ. వై. అవ్య.=స్మ: చూ, రూ-సుమ.

సుమ్మా. వై. అవ్య.=—పై.—

సుమ్మి. వై. అవ్య.=—పై.—

సుమ్మీ. వై. అవ్య.=—పై.—

సుమ్ము. వై. అవ్య.=—పై.—

సుయామ. సం. వి. ఆ. స్త్రీ. అరఁటి*: చూ, సుకుమార (రంభ. 2.) [విష్ణువు. 1.

సుయామునుఁడు. సం. వి. అ. పుం: చూ,

సుయోధనుఁడు. సం. వి. అ. పుం. గాంధారేయుఁడు, దుర్యోధనుఁడు. (తె) రాజరాజు, రారాజు, రాజేఁడు.

సుర. సం. వి. ఆ. స్త్రీ. 1. రూ-సురి. మద్యపానపాత్రము: చూ, పాత్రము. 6-౪; 2.=

సారా: అరిష్టము, అలి, ఆసవము, ఇర, ఐరేయము, కత్తోయము, కపిశి-కపిశిక, కల్య-కల్యము, కళ్యము, కాదంబరి, కాపిశము, కాపిశాయనము, కాపిశాయిని, కామాలిక, కాలిక, కీకటము, గంధమాదని, గంధవతి, గంధోత్తము, చషకము, చింతాయన, తరళ, దైత్య, పరిసుత, ప్రసన్న, మదిర, మద్యము, మధువు, మధూళి, మాధవకము, మాధవి-మాధ్వి, మార్ద్వీకము-మాధ్వీకము-మార్ద్వీకము, మాధురి, వీర, శీధువు, శుండ, హాలిప్రియ, హాల. (తె) కలు-కల్లు, కోపు, చొక్కు-నీరు, బొట్టు, మదురువు, వెఱ్ఱినీళ్లు, సారా-సారాయి, సీవిరి-సీవురు. తద్విశేషములు.—౧ (తె) బరందు-బ్రాంది; ౨ ఆరెపువ్వులోనగువానితోఁ జేసినకల్లునకు.—మైరేయము; ౩. ఇప్పకల్లునకు.—మాధవకము-మాద్వీకము-మార్ద్వీకము; ౪. ద్రాక్షకల్లునకు-మాధవకము-మాద్వీకము, మార్ద్వీకము; ౫. తాలకి, తాలతి. (తె) తాటికల్లు; ౬. చెఱకుకల్లు: ఆసవము, కాదంబరము, మైరేయము, శీధువు; ౭. ఒకరకపుసారాయికి:-ఆసురి, గౌడి; ౮. మద్యపిష్టమునకు:-జగలము, మేదకము. (తె) పెళ్లెము; ౯. సురాబీజమునకు.-కిణ్వము, నగ్నహువు; ౧౦: (తె) తేనెసారాయి; ౧౧. కడిమిపూలకల్లునకు.-కాదంబరము, ౧౨: (తె) కూటిసారా; ౧౩: (తె) కొబ్బరికల్లు; ౧౪: సురాగ్రము, సురామండము. (తె) కల్లుమీఁగడ; ౧౫. సున్నము కలిసిన కల్లునకు.-(తె) చోరు; ౧౬: కోహళము; ౧౭: చషకము; ౧౮: కడంగము; ౧౯: (తె) బీరు; ౨౦: కురసము; ౨౧. సురామండమునకు.—అభిషవము, ఆసవము, కారోత్తమము, సవము, సురామండము. (తె) కల్లుతేట. (చూ, సుర. 2-౧౪); ౨౨: వైపుల్యము; పుం. 3: చూ, వేలుపు; అం 4: చూ, సముద్రములు; దే. వి. (1) గాలిసుడి: చూ, సుడి. ౨; (2) గాలి: చూ, వాయువు; విణ. 8. పెద్దది:-బృహులము, పృథువు, బృహతి, మహతి-మహితము. (తె) (వి) ఓరు, గొప్ప, (విణ) కంచి, కోర, గంగ, గండు, గండ, గజి, గరప, గఱువ, జేగ-జేగా-జాగా-జేగ-జేగము, తారు, దండ, దొడ్డ-దొడ్డు, నాగ, పఱి, పెడ, పెద-పెద్ద, పేరు, బలు-బలువు, బాన, బీఱ, బుఱ్ఱ, బొంత, బొద్ది, బోరు, మలచేము, హురుమత్తు-హుర్మత్తు. (చూ, సోగ). తద్విశేషములు.— ౧. విరివియైనది:-అపావృతము, ఆతతము, ఉచ్ఛ్రితము, ఉత్తాలము, ఉత్థితము, ఉపచితము, ఉపయుక్తము, ఉరువు, ఊరీకృతము, ఋద్ధము, ఓతప్రోతము, జృంభితము, ౯, తతము, పల్లవితము, పృథువు, ప్రవృద్ధము, మంథరము, రుంద్రము, వికట-వికటము, వితతము, విపులము, విశంకటము, విశాల-విశాలము, విసృతము-విస్తృతము, విస్తీర్ణము, వ్యూఢము. (తె) అచోటము, ఒడ్డు, ఒఱ్ఱు, పరపు, వింగడము, విరళి, విరి, వెంబ, వెడఁబ; ౨. ఎడముగలది:-బహువు, రుంద్రము; ౩. విస్తరింపఁజేయఁబడినది:-చిపిటము; ౪. చిమ్మఁబడినది:-కీర్ణము; ౫. పెద్దదనుట:-ఉరు; ౬. చక్కఁగావిరిసినది:-చూ, సంఫుల్లము; (విణ) వ్యాకోచము-వ్యాకోశము-వ్యాకోషము; (వి) వ్యాకోచి; ౭. విరివికి: చూ, హేరాళము; ౮: చూ, వృద్ధము. 2; ౯: (వి) చూ, సమృద్ధి.

సురంగ. సం. వి. అ. స్త్రీ. 1.=సొరంగము: చూ, రంధ్రము. 1; దే. వి. (1) సొరంగము: చూ, రంధ్రము.1.

సురంగము. సం. వి. అ. పుం. 1=సొరంగము:

చూ, రూ-సురంగ. 1; 2. ఒకరకము త్రవ్వుల మొక్క-*: చూ, వృక్షము.

సురంగాహి. సం.వి. ఇ.పుం: చూ, హారకుఁడు 2.

సురఁటి. దే. వి. (సుర+అంటు) (కళా. 8, ఆ. 150). 1: రూ-సురఁటీ, వట్టియ-వట్టె, విసనకఱ్ఱ, వీవెన. (సం) ఉత్క్షేపణము, తాళవృంతము, వీజనము, వ్యజనము. తద్వి.—౧: కుంచియ-కుంచె, జెమిడవీచోపు, జేల్లి, జేల్లెడ, వింజామర-వింజామరము, వీచోపు, సవరము, సురఁటి-సురఁటీ. (ప్ర భా. 2, ఆ. 15). (సం):— అఘాయాపు, అవచూలకము- అవచూ్ఛలకము-అవచూ్ఛలికము, ఔశీరము, కుంచము, కేశరము, చామర-చామరము-చామరి, ఘూలము, జలోదరి, ప్రకీర్ణకము, రోమగుచ్ఛము; ౨. జెండాను వ్రేలాడుకుచ్చునకు.— అవచూలకము-అవచూ్ఛలకము- అవచూ్ఛలికము; 3. ఏనుఁగుచెవివంటి యొకగకము విసనకఱ్ఱకు:-(సం) గజకర్ణము; ౪. యజ్ఞము నందలి విసనకఱ్ఱకు.—(సం) ధవిత్రము; ౫. చామరదండమునకు —(సం) బలి; ౬. వస్త్రముతోఁ గుండ్రముగాఁజేసిన విసనకఱ్ఱకు.—అలవట్టము, పరివట్టము, సీవిరి-సీవురు, సూరెపాను-సూరెపాన్పు. (సం) ఆలావర్తము, వ్యజనము; 2. పారావతవిశేషము: చూ, రూ-సురఁటీ.1. [సాంబ. వే. 13.

సురఁటివీవనులఁబుట్టు. ద్య. వి: చూ, వాయువు.

సురఁటీ. దే. వి. రూ-సుర్ఁటి. 1. పావురము: ఒడ్డిక, పారవము- పారువము- పారువాయ-పార్వము-పావురము- పావురాయి. (సం) కపోతము, కలకంఠము, కలధ్వని, కలరవము, కామి, కోకదేశము, ఖరప్రియము, గృహకపోతము, గృహనాశనము, చిత్రకంఠము, ఝుల్లకంఠము, పారావతము, మదోత్కటము. తద్వి.—౧. నీటిపావురమునకు.—(సం) కోపి; ౨. అడవిపావురమునకు.—(సం) కామిని; 3. పావురముల గుంపునకు.—(సం) కాపోతము; ౪. పావురాయి భేదములు.— ఒడ్డి-ఒడ్డీడు; కూకీ; చేపల్లటీ; జేట్టి; దూరుబారు; నేలపల్లటీ; పల్లటీ; పేడగువ్వ; పకదారి; బుఱ్ఱపిట్ట; లకోరీ; సుర్ఁటీ. (సం) అర్ధపారావతము; ఘులఘులారవము; (మి): అంతరపల్లటీ; 2. వింజామరము: చూ, సుర్ఁటి. 1; 3: చూ, సుర్ఁటి. 1—౪.

సురకాని. ద్య. వి. కానిలో నాల్గవభాగము. (బ్రిటీషునాణ్యపు కానికి నాలుగు దమ్మిడీలు అని కొన్నిచోట్లను, మూఁడుదమ్మిడీలు (మూఁడుపైసలు) అని కొన్నిచోట్లను హాలీనాణ్యమునకునిజాంరాష్ట్రములో అణాకు ఆఱుపైసలనియు వాడుదురు. (చూ, రువ్వ. 1-2.) (ఇక్కడ సురశబ్దమునకు వ్యతిరేకలక్షణచే చిన్నయని యర్థము.)

సురకోలి. దే. వి. పెద్దపిరంగి (సుకోలి) చూ, బాణము. 1-౪౫.

సురకోవ్రి. వా. వి. అగ్నిప్రసరణాయుధము. ఆం, భా. ద్వి. 218: చూ, బాణము. 1-౧ (దీనినే సురకోలిఅనికొందఱు.) [ణము. 1.

సురక్షారము. సం. వి. అ. న. సురుప్పు: చూ, లవ

సురగవి. సం. వి. ఈ. స్త్రీ. కామధేనువు, వేల్పుటావు: చూ, సౌరభేయి (ధేనువు. ౮.)

సురగాలి. దే. వి. సుడిగాలి (ఇట్లు సురకరువలి) జై. 5, ఆ 88: చూ, సుడి. ౨.

సురగి. వై. వి.=శిఖరిణి. రూ-సురిగి. మల్లె*: చూ, హాసంతి. 2. [చూ, సురాచార్యుఁడు.

సురగురువు. సం, వి. ఉ. పుం. బృహస్పతి:

సురజ్యేష్ఠుఁడు. సం. వి. అ. పుం. వేలుపుఁబెద్ద: చూ, బ్రహ్మ. 1.

సురటి. సం. వి. ఈ. స్త్రీ. ఒకానొక రాగము: చూ, స్వరము. 2. (చూ, సురఁటియనికొంద ఱు.); వా. వి. (1) రూ - సురఁటి-సురటీ: చూ, రూ-సుర్ఁటి; (2) చూ, రూ-సుర్ఁటీ.

సురటీ. వా. వి: చూ, రూ-సుర్ఁటి. (సురఁటీ అనికొందఱు.)

సురతము. సం. వి. అ.న.రతి: చూ, సంయోగము.

సురతాణి. వై. వి. 1. ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు; 2: (సం): ఇంద్రాణి, ఇంద్రపతి.

సురతాణిలగ్గ. వా. వి: చూ, లగ్గ.

సురతుఁడు. సం. విణ. దయగలవాఁడు: అంతుమంతుఁడు, అభిపన్నుఁడు, ఉదాత్తుఁడు, ఉన్నుఁడు, కారుణికుఁడు, కృపాళువు, దక్షిణుఁడు, దాక్షిణ్యుఁడు, దయాపరుఁడు, దయాళువు, బీభత్సుఁడు, వరదుఁడు. (తె) అక్కటి. తద్వి.—కనికరింపఁదగిన వానికి.—తాత. [చూ, నది.

సురదీర్ఘిక. సం. వి. ఆ. స్త్రీ. ఆకాశగంగ:

సురద్రువు. సం. వి. ఉ. పుం. చిల్ల*: చూ, సల్లకి.

సురద్విషుఁడు. సం. వి ష. పుం. (రూ-సురద్విట్టు) వేల్పుదాయ: చూ, రాక్షసుఁడు. 1. (ఇట్లు సురారి.)

సురనిమ్నగ. సం. వి. ఆ స్త్రీ: చూ, సురదీర్ఘిక.

సురపతి. సం. వి. ఇ. పుం: చూ, సురతాణి. 1

సురపాడి. దే. వి: (సం) వృక్షము, సురపాలి, కాకాంగము*. (కాకిదొండ అని కొందఱు)

సురపాలి. సం. వి. ఈ. స్త్రీ —పై.—

సురపున్నాగము. సం. వి.అ. పుం=సురపొన్న*: కాంచనము, కాంభోజము, కుంభీకము, కేశరము-కేసరము, కేశరి-కేసరి, కేశవము, తుంగము, దేవవల్లభము, నమేరువు, నాగము, పున్నాగము, పురుషము, స్థిరచ్ఛాయము. (తె) పొన-పొన్న, సురపొన్న*. తద్వి.—౧. కోలపొన్నకు.— అంఘ్రిపర్ణి—అంఘ్రిపర్ణిక, కదళి-కదళము, కలశి-కలసి, కలశీక్లీతని, క్రోష్టుపుచ్ఛి-క్రోష్టుకపుచ్ఛిక-క్రోష్టుపుచ్ఛిక, క్రోష్టుకమేఖల, ఖగశత్రువు, గుహ, చిత్రపర్ణి, పృథక్పర్ణి, పృశ్నిపర్ణి, సింహపుచ్ఛి (తె) కోలపొన్న, నేలపొన్న, పొర్లుగాడి, గోఁకటిబండ.*; ౨. ఏడాకుల పొన్నకు.-అయుగ్మవర్ణము, గంధివర్ణము, గుచ్ఛపత్రము, గుచ్ఛపుష్పము- గుత్సకపుష్పము, సప్తచ్ఛదము, సప్తవర్ణము, సువర్ణచ్ఛదము. (తె) ఏడాకులపొన్న*.

సురపొన్న. వై. వి =సురపున్నాగ*: చూ, సురపున్నాగము.

సురభి. సం. వి. ఈ. స్త్రీ. 1. కామధేనువు: చూ, సౌరభేయి (ధేనువు); 2. ఆవు: చూ, ధేనువు; 3. అందుగు*: చూ, సల్లకి; (చూ, రాజార్హము. 1-30); న. 4. బంగారు: చూ, లోహము. 1; 5. వాసనగల కలువ*: చూ, సహస్రపత్రము; పుం. 6. వసంతఋతువు: చూ, మాసద్వయము (ఋతువులు); 7. చైత్రము; చూ, మాసము. 1; 8: చూ, సంపెఁగ*; 9. జాజికాయ: చూ, సుమనస్సు.2; స్త్రీ. 10. ఘ్రాణతర్పణము: చూ, వాసన. 1; 11. వాసనమెంతక: చూ, సమీరణము (రాజార్హము. 2_౬౨; చూ, సురభి 3.); విణ. 12. మంచివాసనగలది: కషాయము, తిక్తము, సురభిళము: చూ, వాసన. 1_౧౯. (చూ, సురభి. 10 ); 13 మనోజ్ఞ మయినది: చూ, హృద్యము.

సురభిపత్రి. సం. వి. ఆ. స్త్రీ. రాజజంబువు*. (కన్న-దొడ్డనేరేడు): కోకిలేష్ట, జంబువు,

మహాజంబువు (బృహజ్జంబువు), మహాఫల, రాజజంబువు, సురస. (తె) అల్లొనేరెడు-అల్లొనేరేడు-అల్లోనేరెడు- అల్లోనేరేడు, పెద్దనేరేడు. తద్వి.—౧. నేరేడుకు.—ఋూ, జంబువు, జంబూలము. (తె) అల్లొనేరెడు—అల్లొనేరేడు—అల్లోనేరెడు- అల్లోనేరేడు, నేరెడు—నేరేడు; ౨ నేల నేరేడుకు.—ఐరావతము, కాకజంబుక, కాకజంబువు, కాష్ఠజంబువు, క్షుద్రఫల, జంబూటము, నాదేయి, భూమిజంబుక, భూమిజంబువు, లకుచము, లికుచము. (తె) కాకినేరెడు-కాకినేరేడు, గజనిమ్మ, జేన్న, డహువు, నక్కనేరేడు, నేలనేరేడు, పిన్ననేరేడు; ౩. నీరునేరేడుకు.-జలజంబువు, స్నిగ్ధపల్లవము. (తె) నీరునేరేడు; ౪: (తె) నాగనేరేడు; ౫. నేరేడుపండుకు.—జంబువు; ౬. మేరుపర్వతమునందలి నేరేడుకు.-సుదర్శనము.

సురభిసాయకుఁడు. సం. వి. అ. పుం: చూ, మన్మథుఁడు. [సురభి. 12.

సురభిళము. సం. విశ. మంచివాసనగలది: చూ,

సురభీకరించె. సం. స. క్రి. వాసనగల దానిని గాఁజేయు. [వర్ణము. 6.

సురమాయి. దే. విశ. మిక్కిలి నల్లనిది: చూ,

సురమాలి. దే. విశ. గాలినించినది (దిండు). నీలా. 3, ఆ. 90: చూ, లోడు. తద్వి. కీమే ళిళ్ళకు.—సకిన.

సురయాళువు. ద్వ. వి: చూ, రూ—సురియాళువు·

సురర్షి. సం. వి. ఇ. పుం. నారదాదిదేవర్షి: చూ, సన్యాసి.

సురలత. సం. వి. ఆ. స్త్రీ: చూ, శశివదన.

సురలి. సం. వి. ఈ. స్త్రీ. సురలితీఁగె*: రూ-సురళి, కాకశ్యామ, కుజపుట, కుబ్జపుష్ప, జంతుకారి, జతుక, మహాశ్యామ, స్నిగ్ధపుంత. తద్వి.—౧. కృష్ణమహా, కృష్ణవల్లి-కృష్ణవల్లిక. (తె) కమ్మెరాకుతీఁగె, నల్లతీఁగె; ౨: తాంబూలవల్లి-తాంబూలవల్లిక, తాంబూలి, నాగవల్లి; ౩: (తె). ఆకు, తమలపాకు-తములపాకు. (ఈ ౧-౨-౩ అనువవి ప్రత్యేకమైనవనియు సురలితీఁగెకు సంబంధించినవి కావు అనియు కొందఱు.)

సురలు. సం. వి. అ. పుం. బ. దేవతలు: చూ, సుర. 3.

సురలోకము. సం. వి. అ. పుం. వేల్పుఁబ్రోలు: చూ, స్వర్గము.

సురవర్త్మము. సం. వి. న్. పుం. ఆకాశము: అంగణము, అంతరిక్షము—అంతరీక్షము, అంబరము, అజము, అనంగము, అనంతము, అపవర్జనము, అభ్రము, అళీకము, ఆకాశము, ఆనందము, ఊకేశము, ఊమము, ఊర్ధ్వము, ఋ, ఏ, కంచుకము, (గగనము, తారాపథము, దివము, దివి) కార్బురము, ఖమ్-ఖంబు, గంగాధరము, ఘనాశ్రయము, ఘూమము, జూ, నభము, నాకము, నిరాకారము, నిర్లోత్రకము, నీరంధ్రము, పుష్కరము, బహుళము, ఖంబు, భువనము, మహాబిలము, మేఘద్వారము, తూలము, రోదసి, లేఖగము, వి, వియత్తు, విష్ణుపదము, విహాయము-విహాయసము-విహాయస్సు, వ్యోమము, శబ్దగుణము, సర్వతోముఖము. (తె) అవ్వతాత, ఆకసము, ఉప్పరము, ఉప్పరవీది, గాలితండ్రి, చేవలు, చుక్కలతెరువు, దివము-దివి, నింగి, బయలు-బయిలు-బైలు, మబ్బుత్రోవ, మిను-మిన్ను, మొగులుదారి, వేలుపుఁదెరువు-వేల్పుఁదెరువు, సత్తిదొరవేసలి. తద్వి.—ఆకాశమండలమునకు.-ఖగోళము.

సురస. సం. వి. అ. స్త్రీ. 1: రూ, నాగమాత; 2: చూ, సర్పాక్షి*; 3. రాజజంబువు*: చూ,

సురభిపత్రి; 4. కృష్ణతులసి*: చూ, పారి పిృయ. 3.

సురసము. సం. వి. అ. పుం. 1. వల్లగగ్గర*: చూ, సుగంధికము; విణ. 2. తియ్యనిది: మధురము, స్వాదువు. (తె) కమ్మ, తియ్య, తీయ, తీఁపి-తీఁపు. (వి) మాధుర్యము,రుచి, విపాకము. (తె) తీఁపి. [(సురళితీఁగె.)

సురళి. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-సురలి.*

సురాకరము. సం. వి. అ. పుం. కల్లుకడలి: చూ, సముద్రము. [చూ, సుర. 2-౧౮.

సురాగ్రము. సం. వి. అ. న. కల్లుమీఁగడ:

సురార్ణవము. సం. వి. అ. పుం. చూ, సురాకరము.

సురాచార్యుఁడు. సం. వి. అ. పుం. 1. బృహస్పతి: అంగిరసుఁడు-అంగీరసుఁడు, ఇఱేనుఁడు, ఓ, కలసీసుతుఁడు, గీరథుఁడు, గీర్పతి-గీష్పతి, గురుఁడు--గురువు, చిత్రశిఖండిజుఁడు, జీవుఁడు, దీదివి, ధిషణుఁడు, ధీమంతుఁడు, బృహస్పతి, వచసాంపతి, వాక్పతి, వాగీశుఁడు, వాచస్పతి, వినాయకుఁడు, సురగురువు, సూరి. (తె) సుదుగుఱేఁడు, వేలుపుటొజ్జ. తద్వి—౧. ఉపాధ్యాయునకు.—బోధకుఁడు.(తె)టీచరు(మేస్టరు);౨:వస్తాదు; ౩. గానవిద్యోపాధ్యాయునకు.-(తె) బయకాఁడు. (మిగతవానికి: చూ, పంతులు.1 ); 2. బృహస్పతి గ్రహము: గోరదుఁడు,గోవిందుఁడు, తథ్యానుజుఁడు, ద, బృహస్పతి: చూ, రాహువు. 2.

సురాజీవి. సం. వి. ఇ. పుం: ఆసుతీబలుఁడు_ఆసుతీవలుఁడు, ఇక్షుకుట్టకుఁడు, కల్యపాలుఁడు- కల్యాపాలుఁడు, ధ్వజముఁడు, మండహారకుఁడు, శౌండికుఁడు, సౌరికుఁడు. (తె) ఈడిగ, కబ్బిలి, కబ్బిలివాఁడు, గమళ్ళవాఁడు - గవుండ్లవాఁడు, గౌండవాఁడు-గౌండ్లవాఁడు, గవుఁడు_గౌఁడు, చిటిగాఁడు, మొక్కిలి.

సురాటము. అం: చూ, విస్నాణములు.

సురాపానము. అం. 1: చూ, సప్తవ్యసనములు. 2: చూ, మహాపాతకములు.

సురామండము. సం. వి. అ. పుం. 1. కల్లుతేట: చూ, సుర 2_౨౧; 2. కల్లుమీఁగడ: చూ, సుర 2-౧౮.

సురారి. సం. వి. ఇ. పుం. రావణుఁడు: చూ, రాక్షసుఁడు. 1. తద్వి.—వలాహకుఁడు, వృత్రుఁడు, శార్దూలుఁడు, కుంభుఁడు: (చూ, రాక్షసుఁడు. 1.)

సురాలయము. సం. వి. అ. పుం. మేరువు: చూ, హిమాలయము (పర్వతము. ౨౨.)

సురాష్ట్రజము. సం. వి. అ. పుం. 1. తొగరి: చూ, ధాన్యము. ౨౭. (కందులకు.- (సం) వర్ణి. (తె) కంది.); 2. తొగరిమన్ను:అఢకి, కక్షి, కరవీరభుజ, కాక్షి, కాత్స్న, ఖల్యము, తాళకము, తువరి, మృతాలకము-మృత్తాలకము, మృత్తిక,మృత్తు,మృత్స,మృత్స్న. (తె) తుస్సి-తుస్స, తొగరి-తొవరి. (చూ, భూమి. 1-౮౬); 3. అడవి తొగరితీఁగె*: (చూ,ధాన్యము. ౨౭); తద్వి.—౧ పొట్టికందులకు: కాతువరిక. (తె) పొట్టికందులు; ౨: (తె) కొండకంది; 4 సురాష్ట్రజదేశము, సురాష్ట్రము(అనికొందఱు): చూ, దేశములు.

సురాసవము. అం: చూ, ఆసవములు.

సురాళము. దే. వి. 1. భూతాద్యావేశజనిత శిరోభ్రమణము: తద్వి.—దిగదుడుపు,బలాదూరు, మురాళము; 2. కోపావేశము.

సురాళించే. దే. స. క్రి: దిగఁదుడుచే, దిగఁదీయు, బడిదిగ్రిప్పు, బలియు, మురాళించే.

సురాళింపు. దే. వి. దిగఁదుడుపు, బడిసివాటు.

సురి. వై. వి.=క్షుర-ఛురికా.(రూ-సురియ-సురె-సుర-సురిక త్తి-సూరకత్తి- చేర-చేరి-చే

యు-సురె-చురకత్తి-చూరకత్తి - చూర-చూరి-చూరీ) చిన్నకత్తి: చూ, రూ-సురియ.
సురిగ. దే. వి. రూ-సురగె. చిన్నకొమ్మ: చూ, శాఖ. 1. [చూ, హసంతి. 2
సురిగి వై. వి.=శిఖరిణి. రూ-సురగి. మల్లె:
సురిగె. దే. వి: చూ, గిా- సుిగ.
సురియ. వై. వి.=ఛురికా. చిన్నకత్తి, కతారము' కళా. 3, ఆ. 108; ఉ, హరి. 4, ఆ. 212: చూ, రిష్టి 2.
సురియాళు. ద్వ. వి: చూ, రూ-సురియాళువు.
సురియాళువు. ద్వ. వి. మాలవాఁడు: కడజాతివాఁడు, గోసంగి, తోచే, తోటి, పాణసి, మాల-మాలఁడు, మాలవాఁడు, వెలివాడవాఁడు, వెలివాఁడు, సురయాళువు-సురియాళు-సురెయాళు. (సం) అంతావసాయి-అంతేవసాయి-అంతేవాసి, అంత్యజాతుఁడు, అంత్యుఁడు, కథాప్రసంగుఁడు, చండాలుఁడు-చాండాలుఁడు, జనంగముఁడు, దివాకీర్తి, నిషాదుఁడు, పంచముఁడు, పుక్కసుఁడు-పుల్కసుఁడు-పుల్కసుఁడు, ప్లవుఁడు, శ్వపచుఁడు. తద్విశేషములు.—౧. మాలది. (సం) చండాలి; ౨. అగడుగాఁడు, వెలివాఁడు, వెలివాడవాఁడు, చీవాట్లమారి, రోఁతలమారి. (సం.) అధరిణుఁడు, అపధ్వస్తుఁడు, అవగీతుఁడు, అవరీణుఁడు, చండాలుఁడు, ధిక్కృతుఁడు, నిందితుఁడు, పరిత్యక్తుఁడు, (భ్రష్ట(భ్రిష్టు), భ్రష్టుఁడు; 3: దూఱఁబడువాఁడు. (సం) నిందితుఁడు, బ్రహ్మబంధువు; ౪: ఉభయభ్రష్టుఁడు. (తె) త్రోపువనంగొఱి.
సురుఁగు. దే. అ. క్రి. 1. అదృశ్యమగు, నష్టమగు: కనఁబడకపోవు, కాడుపడు- కాడ్పడు, చెడు, చేతవులు, లోటువోవు, వమ్మవోవు, వీటిఁబోవు. (చూ, లాఁచు. 2.);
2 పాఱు: చూ, నెల్లు. 1; 3. జోడగాఁబోవు; 4. కదలు: చూ, సలించు; 5. స్థానమగు. అం, భా. త్వ. 107: చూ, సుప్రుక్కు. 14.
సురుగు. వా. వి. 1. చేందుకాపెట్టె: చూ, సందుకా; 2: చూ, సారుగు (చూ, సందుకా.)
సురుగుడు. దే. వి. 1. ఒకానొకయెఱ్ఱచాయచెక్క; 2: (సం) అగ్నిలత, జాతఘాతకి*; వా. 3. సురుగుడుకాయ. [(చూ, బొప్పి.)
సురుగుడుకాయ. వా. వి: చూ, సురుగుడు. 3
సురుడు. దే. వి. దివిటీకి మాఱుగా కాల్చెడు జొంజెము: చూ, జొంజెము.
సురువ్వు. వా. వి. సురక్షారము. అం, భా. ద్వి. 256: చూ, లవణము. 1—౨౨. [చౌఁడు. 3)
సురుమా. వా. వి. ఒకరకము కాటుక. (చూ,
సురుము. దే. వి: ఉసి-నుసి, కసువు-కస్కు, గుండ, గులగుల, చూరు, తురుము-తుఱుము, నగ్గు, నలి, నలుసు, నుగ్గు, నుఱుము, నుసి, నూచే-నూచేము, పరుము, పొడి-పొడుము-పొడుము (సం) క్షోదము, క్షోదితము, చూర్ణము. తద్వి.— ౧: నూఱుట, పొడిసేయుట. (సం) అవచూర్ణనము, అవధ్వంసము, క్షోదము, పేషణము; ౨: గందపుఁబొడి-గందపొడి-గందవొడి, బుక్క-బుక్కా-బుక్కాము. (సం) చూర్ణము, పటవాసకము, పిష్టాతకము, వాసయోగము, శృంగారము; 3. పండ్లపొడికి.-పలుగఱ; ౪. అసటాయిపొడికి.-రాపొడి; ౫: చూ, సున్నము; ౬: చూ, రేణువు. 1.
సురుముచేయు. దే. స. క్రి: నలుమాడు-నలుము, నుఱుమాడు-నుఱుము, నుఱుముచేయు, పప్పుచేయు (పిండిచేయు), పొడిసేయు.
సురూపుఁడు. సం. విశ. 1. చేక్కనివాఁడు: చూ, సౌందర్యవంతుఁడు; 2. పండితుఁడు: సుధి.

**సురె.** వై. వి.=ఘురికా: చూ, రూ-సురి.
**సురెయాళు.** ద్వ. వి: చూ, రూ-సురియాళువు.
**సురేకారము.** ద్వ. వి. రూ-సూరేకారము. ఒక రకము తెల్లఉప్పు: చూ, లవణము. 1.
**సురోదము.** సం. వి. అ. పుం. కల్లుకడలి: చూ, సముద్రము.

**సుఱసుఱ.** దే.వి. (సుఁసుర). 1 స్రుక్కుటయం దగుధ్వన్యనుకరణము. నిర్వ. 7, ఆ. 8ఓ: చూ, హూహూ; 2. అంకలివేయుట యందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ; 3. మండుట యందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.
**సులభము.** సం. విశ.=చేలకన-సులువు. సుఖము గా లభించేనది: లాఘవము, సుకర, సౌకర్య ము. (తె) చేలకన, చెచ్చెర, (విశ) (వి) లగువు, లాగి, లేసు, సన్నసన, సలీసు, సులువు-సుళువు. తద్వి.— ౧. మిక్కిలిచేలుకన కు.-సునాయాసము, సౌకర్యము; ౨. పయి పయిగ-పైపైగ; 3: (చూ, లాఘవము. 1 )
**సులువు.** వై. విశ.=సులభ. రూ—సుల్వు. 1.—పై.—; 2. శీఘ్రము: చూ, స్వదము; 3: చూ, లాఘవము. 1; వా 4. ఆరోగ్యము.
**సులోచనము.** సం. వి. అ. న. కంటిజోడు: (తె) ముక్కద్దము. [ల్తాను."
**సుల్తాను.** వా. వి. తురుష్కప్రభువు. "ఢిల్లీసు
**సుల్వు.** వై. విశ: చూ, రూ-సులువు.
**సువర్చల.** సం. వి. ఆ. స్త్రీ. 1. రూ-సవర్చల*: చూ, సూర్యానువర్తిని; 2. సూర్యునిభార్య: చూ, భార్య. 1-౬౮.
**సువర్చలము.** సం. వి. అ. న: చూ, సుఖవర్చకము.
**సువర్ణకదళి.** సం. వి. ఈ. స్త్రీ. బంగారుఅరఁటి*: చూ, రంభ. 2. తద్వి.—౧. అరఁటికి.- లోచకము; ౨. ఏడాకులరఁటికి.- విశాలత్వక్కు, విషమచ్ఛదము, శారదము, శారదీ. (చూ, రంభ. 2.)

సువర్ణకము. సం. వి. అ. పుం. రేలు*: అనీకస్థము, ఆరగ్వధము-ఆగ్గ్వధము, ఆరివేరము, ఆరేవతము, కర్ణాభరణకము, కర్ణి, కర్ణికారము, కుష్ఠసూదనము, కృతమాలము, గోమయోద్భవము, చక్రపరివ్యాధము, చతురంగులము, రాజవృక్షము, రైవతకము, వ్యాధిఘాతము, శంపాకము-సంపాకము-శమ్యాకము. (తె) రేల-రేలు. [న్న*: చూ, సురపున్నాగము.
సువర్ణచ్ఛదము. సం. వి. అ. పుం. ఏడాకులపొ
సువర్ణనాభము. అం: చూ, సప్తాధికరణములు (చూ, కామము 816 పుట)
సువర్ణపారేవతము. సం. వి. అ. పుం. పెద్దయీడు*: చూ, శర్కరాంకము.
సువర్ణభస్మము. అం: చూ, భస్మములు.
సువర్ణము. సం. వి. అ. పుం. 1. రూ-స్వర్ణము. బంగారు: చూ, లోహము. 1. (సువర్ణము= ఇరువది రూకల యెత్తుగల బంగారము. 80 గురిగింజల యెత్తు. ఫలము=ఎనుబది రూకల యెత్తు 320 గురిగింజలయెత్తు.); 2. అరవరా: పిచువు, హిరణ్యము. (తె) మాడ, సొన్నము; సొన్నా; 3. ధనము: చూ, హిరణ్యము. 2; 4 ఒకరకముపువ్వు: చూ, సుమము. ౬-(౮); 5. నల్లఅగలు: చూ, రాజార్హము. 1-౧౫; విశ. 6. మంచివర్ణముగలది; అం. 7: చూ, దానములు.
సువర్ణాళి. సం. వి. ఈ. స్త్రీ: కర్ణ. *.
సువర్లోకము. అం: చూ, ఊర్ధ్వలోకములు.
సువల్లి. సం. వి. ఈ. స్త్రీ. కారుగచ్చె*: చూ, సోమరాజి.

సువహా. సం. వి. ఆ. స్త్రీ. 1. అందుగు*: చూ, సల్లకి; 2. కారేలకి*: చూ, సన్నరాష్ట్రము; 3: ఈక్షితప్రియము, ఉపవక్త్రము, కాంక్షితప్రియము, కాకాండము, గోధాపది, చర్మారము. (తె) చెప్పుటట్ట-చెప్పుతట్ట*; 4; న

ల్లవావిలి*: చూ, వావిలి. ౧. తద్వి.—వావిలికి.–సిందురము, సిందువారకము; 5: చూ, సశ్వాత్క్షి*; 6: చూ, వీణ; విణ. 7.సుఖముగ మోవఁదగినది. [నము. 6.

సువారంపుటిల్లు. వా. వి. అడసాల: చూ, సద

సువారంపువాఁడు. వా. వి. అడబాల: చూ, సూపకారుఁడు.

సువారము. వై. వి.=సూపకార. వంట. రామా. 7, అ. 107: చూ, సూపకారము

సువాల. ద్వ. వి. (రూ-సువ్వలాల-సువ్వాల-సువ్వి.) (సువ్వి + అలతి) సువ్వియను పదముతో ఆలాపముచేసి పెండ్లిండ్లయందు ఆఁడువారు పాడెడిపాట: చూ, స్వరము. 2; అం. 2. ఒకానొకవృత్తము: చూ, వృత్తము.1.

సువాసన. సం. వి. ఆ. స్త్రీ: చూ, వాసన. 1.

సువాసిని. సం. వి. ఈ. స్త్రీ. రూ-స్వవాసిని. 1.ముత్తయిదువ: చూ, స్త్రీ; 2. పుట్టినింట నుండెడి యాఁడుది: చూ, స్త్రీ.

సువిరేచని. సం. వి. ఈ. స్త్రీ. ఆకుజెముడు*: దళస్నుహి, పత్రిస్నుక్కు, పత్రిస్నుహి, వజ్రిద్రువు, వజ్రి, శ్వానజిహ్వా. తద్వి.—చూ, స్నుహి *.

సువ్రత. సం. వి. ఆ. స్త్రీ. 1. సులభముగా పిదుకఁదగినయావు: చూ, సౌరభేయి (ధేనువు); విణ. 2. మంచివ్రతముగలది.

సువ్వలాల. ద్వ. వి. (సువ్వి + అలతి + అలతి): చూ, రూ-సువాల.

సువ్వాల. ద్వ. వి. (సువ్వి + అలతి)—వై.—

సువ్వానుఁడు. వా. వి. అడబాల. ఆం, పదా. వర. 24: చూ, సూపకారుఁడు.

సువ్వి. దే. వి. దంచేటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

సుశబ్దక. అం: చూ, గుణములు.

సుశవి. సం. వి. ఈ. స్త్రీ: చూ, రూ-సుషవి.

సుశిమము. సం. వి. అ. న: చూ, రూ-సుషిమము.

సుశీతలాంశము. అం: చూ, షష్ట్యంశములు.

సుషమ. సం. వి. అ. పుం. 1. మిక్కిలిశోభ: చూ, శోభ. 4 (వెలుతురు. 1.); విణ. 2. సరిసమానమైనది: ఋజువు, తులితము, ప్రతికాశము, ప్రతిగుణము, ప్రతీకాశము, భూతము, సంకాశము, సదృక్షము, సదృశము, సన్నిభము, సమ, సమ్మితము. (తె) చేదరము, బరాబరి, సరి; 3. మనోజ్ఞమైనది: చూ, హృద్యము. 2.

సుషవి. సం. వి. ఈ. స్త్రీ. రూ-సుశవి. 1.కాఁకర*: కందురము, కటిల్లకము-కఠిల్లకము-కఠిల్లము, కాండకటుకము, కారవల్లి, కారవేల్లకము-కారవేల్లము, విశాఖ. (తె) కాఁకర, సొట్ల*; తద్వి.—౧: కర్కోటకి. (తె) గొడ్డుఁగాఁకర; ౨: కర్కోటకి, కర్కోటము, ఫలపూరకము, వాయసి, సుకందకము. (తె) పొట్టికాఁకర, మట్టుకాఁకర; 3. (తె) కొమ్ముకాఁకర; ౪: చిరాయువు, వాతాయువు. (తె) ఊరకాఁకర; ౫: మహాకారవేల్లము. (తె) పెద్దకాఁకర; ౬. అడవికాఁకరకు.-ఉత్పలపూరక, కంకణ్యము, కంకసి, కందఫల, కర్కోటకి, కుడుహుంచి, క్షుద్రకారలిక (క్షుద్రకారవేల్లము-క్షుద్రకారవేల్లి), వనకారవేల్లము, వాయసి. (తె) అడవికాఁకర, ఆఁగాఁకర; ౭: శక్రవల్లిక. (తె) బుడ్డకాఁకర*; 2. జీలకఱ్ఱ: అజాజి, ఉత్తరాపథము, కటుక, కణ, కరము, కృష్ణ, కృష్ణసఖి, జరణము, జీరకము, జీరణ-జీరణము, జీరము. (తె) జిలకఱ-జిలకఱ్ఱ-జీలకఱ-జీలకఱ్ఱ; తద్వి.—౧.నల్లజీలకఱ్ఱకు.-ఉపకుంచి(భి)క, కారవి, కాల, కాలి-కాలీ-కాలిక, కుంచిక-కుంజిక, కృష్ణ, కృష్ణజీరకము, క్షోణి, ఘోష, ఛత్రి, జీరణ-జీరణము-జీర

ము, పృథుపు-పృథ్వి, కాలభస్మ, కాలకుంచిక, కోరకుంచిక, సుశవి-సుషవి. (తె). నల్లజీలకఱ్ఱ-నల్లజీలకఱ్ఱ, సోఁపు; 2. సన్నజీలకఱ్ఱకు.—కణజీరకము, క్షుద్రజీరకము, క్షుద్రజీవము. (తె) సన్నజీలకఱ్ఱ; 3. తెల్లజీలకఱ్ఱకు.—కణజీరకము,కణాదిగౌరజీరకము, జరణము, శ్వేతజీరకము. (తె) తెల్లజీలకఱ్ఱ; 3: క్షుపాలువు, పానీయాలువు.* (ఒకరకము కంద అని కొందఱు.)

**సుషవికాఫల.** సం. వి. ఆ. స్త్రీ: పానీయవల్లి, రాజిరాజి. (తె) ఆరెతీఁగ. *.

**సుషి.** సం. వి. ఇ. స్త్రీ. (రూ-సుషిరము-సుశిరము) బెజ్జము: చూ, రంధ్రము. 1.

**సుషిర.** సం. వి. ఆ. స్త్రీ. రూ-సుశిర. గువ్వగుత్తిక*: చూ, రాజార్హము. 1-ఀ.

**సుషిరము.** సం. వి. అ. న. 1: చూ, రూ-సుషి; పుం. 2. కిక్కిస: చూ, హరిత. (తృణము. 1.); విశే. 3. బెజ్జముగలది; 4.(రూ-శుషిరము) పిల్లంగ్రోవిలోనగువాద్యము: చూ, వాద్యములు. (దీనినే ఆహికమని కొందఱు: చూ, వీణ. చూ, స్వరము. 2.) (చూ, సుషిరవాద్యములు)

**సుషిరవాద్యములు.** అం: పాలిక, కాహళి, వాసము, ముకులి, మధుకరి, వంశము, శంఖము, శుకి, శృంగము, సదుర్లపి. (10.)

**సుషుప్తి.** సం. వి. ఇ. స్త్రీ. 1. ఒళ్లెఱుంగని నిద్ర: చూ, స్వప్నము. 2; అం. 2: చూ, అవస్థలు.

**సుషుమ్న.** అం: చూ, నాడులు.

**సుషుమ్ననాడి.** అం.—వై.—

**సుషేణము.** సం. వి. అ. పుం. కలివి *: చూ, పాములుపప్పఫల. [చూ, సర్వానుభూతి.

**సుషేణిక.** సం. వి. ఆ. స్త్రీ. నల్లతెగడ *:

**సుష్ఠు.** సం. అవ్య. 1. మిక్కిలియనునర్థమందు. వర్తించును: చూ, బలవత్; వా. 2. మంచితనము.

**సుసారము.** సం. వి. అ. పుం. ఇంద్రనీలము: చూ, రత్నములు.

**సుస్తి.** వా. వి. 1. తెవులు: చూ, రోగము. 1; 2. సోమరితనము: చూ, స్త్యానము. (విలంబము. 1.); 3. అశ్రద్ధ.

**సుహృత్సమ్మితము.** అఁ. (పురాణము): చూ, కావ్యము 5 (శాస్త్రములు.)

**సుహృదుఁడు.** సం. వి. ద్. పుం. 1. చెలికాఁడు: చూ, స్నేహితుఁడు; 2: చూ, హృదయాళువు; అం. 3: చూ, సుహృదులు.

**సుహృదులు.** అం: చూ, రాజ్యాంగములు(చూ, సప్తాంగములు. అంగము. 9.)

**సుహోత్రుఁడు.** అం: చూ, మహారాజులు.

**సుహ్మ.** అం. ఒకానొకదేశము: చూ, సీమ. (1) (దేశములు.)

**సుళువు.** వై. విశే.=సులభ: చూ,రూ-సులువు.

**సుళ్లమారి.** దే. విశే. 1. సుడులుగలవాఁడు; 2. చేట్లబెట్టువాఁడు.

## సూ

**సూ.** వై. అవ్య. 1.=స్మ. చేఁసుమి: చూ, రూ-సుమ; 2. నిశ్చయార్థకము, సుమీ. ఆం, భా. తృ. 68: చూ, సత్యము. 1.

**సూకరము.** సం. వి. అ. పుం. పంది: ఆఖనికము, ఆఖువు, ఆరువు, ఆనురి, కమలాసనము, తాకరూటి, కిటి, కిరము, కిరి, కుందారము, కుఖనకము, కుముఖము, కోలము, క్రోడము, గృష్టి-ఘృష్టి, గ్రాహము, ఘోణి, చక్రముఖము, జలప్రియము, దంష్ట్రాయుధము, దంష్ట్రి, పోత్రి, రోమశము, స్తబ్ధరోమము, స్థూలనాసము. (తె) ఊటమెకము, ఏఁదుమెకము, ఒంటరి, ఒంటరికాఁడు, ఒంటికాఁడు, కొమ్మకాటు, కొమ్ముకాఁడు, గుర్గురిం

చేమేకము, గుర్రురింత, గూఁటి, చేర్పరించే మేకము, చేప్పరింత, జోగిలంబులమిత్తి, పంది, పీఁటవెట్టుమేకము, ముట్టెమేకము, ముస్తెలమేదరి. తద్విశేషములు.— ౧: గ్రామసూకరము, విట్చరము. (తె) ఊరపంది; ౨. ఏదుపందికి.-శలలము-శలము, శలలి-శల్లకి, శలాక, శల్యకము-శల్యము, శ్వావిధము. (తె) ఏకు, ఏదుపంది, నెలపంది, ముండ్లపంది-ములుపంది, సలుగు-సలువు; ౩. నీరుపందికి -అలస్యము, కచ్ఛపసంస్థానము, కుటిచరము, ఘోషికము, శంకువు. (తె) నీరుపంది (చూ, జలసూకరము, జలరూపము; చూ, మత్స్యము. 1-3.); ౪. కచ్ఛ, వరాహి-వారాహి. (తె) ఆఁడుపంది; ౫. ఆదివరాహమునకు.-(తె) తొలుపంది-తొల్పంది; ౬: శల్యకము. (తె) ఆఘుగ-ఆఘువ, ఇబ్బంది; ౭. కొంకణదేశపు ఆఘువకు: కందాళువు, కాసకందము, కాసాలువు; ౮. కోడెవయసుగల పందికి.-(తె) చేల్లరము; ౯. అడవిపందికి.-ఏకచరము, ఏకలము, వనసూకరము, వాలమృగము. (తె) అడవిపంది, అడవిరాజా, ఏకలీఁడు, ఏతలము, బంటుమేకము, మెుట్టిమేకము, మోటజోరుమేకము, మోటుమేకము, మోటువామేకము, రోబంటరి-లోబంటరి, వాలుమేకము, వేల్పులమిత్తి; ౧౦: (చూ, వరాహావతారము); ౧౧. పందికోఱచివరకు.-ఫలము; ౧౨. పందికోఱకు:-చూ, పల్లు 1-౨. ౧౩. పందిమూతికి.-పోత్రము.

సూకరీప్రసవన్యాయము. అం. ఒక న్యాయము.

సూక్తదర్శులు. అం: శతర్చులు, మధ్యములు, క్షుద్రసూక్తులు, మహాసూక్తులు. (4).

సూక్తములు. అం: నారాయణసూక్తము, పురుషసూక్తము, శ్రీసూక్తము, భూసూక్తము, నీళాసూక్తము (5).

సూక్తి. సం. వి. ఈ. స్త్రీ.=సుద్ది. వృత్తాంతము: చూ, సమాచారము. 2. [సూక్ష్మేల.

సూక్ష్మ. సం. వి. ఆ. స్త్రీ. పత్రిల*: చూ,

సూక్ష్మఖండములు. సం. వి. అ. న. బ. తుత్తునియలు: చూ, శకలము. 4.

సూక్ష్మతండులములు. సం. వి. అ. న. బ: గసకము. (తె) గసగసలు-గసగసాలు.

సూక్ష్మదశాపరిమాణము. అం: చూ, విదశలకు సూక్ష్మదశలుకట్టుపద్ధతి.

సూక్ష్మదారువు. సం. వి. ఉ. పుం. దేవదారువు*: అమీవత్క్రము, ఉచ్ఛ్రితము, కాష్ఠదారువు, కిలింజము, కిలిమము, కృమిఘ్నము, దారువు, దేవకాష్ఠము, దేవదారువు, ద్రుకిలిమము, ద్రుమము, పారిజాతకము, పారిజాతము, పారిభద్రము, పీతదారువు, పూతికాష్ఠము, పూతిదారువు, భద్రదారువు, వరచందనము, శక్రపాదపము. (తె) దేవదారి. తద్వి.— బాడిదచెట్టుకు. - అంసరంగికము, కపికచ్ఛ్వము, నింబతరువు, పారిభద్రము (అనికొందఱు), రోహిణము, వారిజము. (తె): బాడిద- బాడిదము-బారిజేము-బారిదము-బారిసము- వారిజము-వారిదము. *.

సూక్ష్మపర్ణి. సం. వి. ఈ. స్త్రీ. రామదూతి అను ఒకరకముతొళసి*: చూ, హారిప్రియ.

సూక్ష్మఫల. సం. వి. ఆ. స్త్రీ. గుగుగు *: చూ, హస్తిని.

సూక్ష్మము. సం. వి. అ. న. 1. అధ్యాత్మము, బుద్ధి: చూ, వ్యాలేఖము. 2; 2. కపటము: చూ, వ్యాజము. 1. తద్వి.—కపటప్రపంచనకు.—(తె) మెలక; పుం. 3. అణువు: చూ, స్వల్పము; విణ. 4. సన్నము, అలకవ,

సయికము_సైకము: చూ, స్వల్పము; 5. వ శనాత్మ: చూ, హంసుఁడు; అం. 6: చూ, అలంకారము. 3. ("ఇతరుల భావమెఱింగిన భావగర్భిత చేష్ట: ఉదా.— నేను గనుఁగొను హేండఁదనమాళిమణింగచముచేఁదప్పె"); అం. 7: చూ, శరీరములు; 8: చూ, లక్ష్యములు; 9: చూ, ఆగమములు (ఉపవిద్యలు)

సూక్ష్మేల. సం. వి. ఆ. స్త్రీ. సన్నయేలకి.* వయస్థ*: చూ, చిత్రిల

సూచకము. సం. వి. అ. పుం. 1: చూ, సూది; 2. నక్క: చూ, సృగాలము; 3. కుక్క: చూ, శునకము; 4. కాకి: చూ, సకృత్ప్రజము; 5. పిల్లి: చూ, మార్జాలము. తద్వి.— పూతిమార్జాలమునకు:— లోమశము, శాలి; 6. తెలియఁజేయుట: అభిధాయకము, ఆవేదనము, సూచన. (తె) ఎఱుక, తెలుపుడు-తెల్పుడు; 7. మొఱిగెడి కుక్క: చూ, శునకము.

సూచకుఁడు. సం. విణ. 1. కొండెము చెప్పువాఁడు: కర్ణేజపుఁడు, ద్విజిహ్వుఁడు, పిశునుఁడు. (తె) అంగుడుదుడిపి-అంగుడు దుడుపు, ఇల్లామల్లి, ఒరుదలకాఁడు, కొండగీఁడు, కొండియుఁడు-కొండీఁడు (కొండెకాఁడు)-కొండెగీఁడు, చాడీకోరు, చాడీగొట్టు, తంటలమారి-తంటాలమారి, తనకలి, బందులమారి; 2. బోధచేయువాఁడు: అనుశాసకుఁడు, ఉపదేశకుఁడు, ఉపదేష్ట, బోధకుఁడు. (తె) నేర్పువాఁడు; 3. పేచీకోరు: చూ, లడాయిగాఁడు.

సూచన. సం. వి ఆ. స్త్రీ. 1: ఛాయ. (తె) ఆచోకి-ఆచోకి, ఇక్కువ, ఈగడ, ఎచ్చెరిక-హెచ్చెరిక, కఁదువ, కన్ను, చోయ-మోచోయ, చొప్పు, జాడ, తాపి-తాపీ, పత్తా, పొరువ, పులుగు, పొలకువ, పాఁము, పోబడి-పోవడి, సంచు, సడి, సవ-సవడి_సవ్వడి, సావ. తద్వి.—౧. కాలిజాడకు.— వర్తని; 2. గ్రుచ్చుట; 3. తెలుపుట: చూ, సూచకము. 6; 4 చూపు: చూ, వీక్షణము.

సూచి. సం. వి. ఈ. స్త్రీ. 1. (రూ- సూచిక— సూచిని-సూచ) కూర్చిక: చూ, సూది; అం. 2: చూ, అసంయుత హస్తములు; 3: చూ, చరణక్రియలు; 4: చూ, అసంహతవ్యూహములు; 5: చూ, భిన్నవ్యూహములు; 6: చూ, దండవ్యూహములు; 7: చూ, కరణములు; 8: చూ, ఆకాశచారులు.

సూచించు. సం. స క్రి. 1. జాడగా తెలియఁజేయు: (తె) ఎఱఁబోయు; 2. తెలియఁజేయు.

సూచిక. సం. వి. అ. స్త్రీ. 1.=సూచి: చూ, సూది; విణ. 2. తెలియఁజేయునది.

సూచితము. సం. విణ. 1. జాడగా తెలుపఁబడినది, ఉచితము: చూ, స్పష్టము; 2. తెలుపఁబడినది, ఉచితము: చూ, స్పష్టము.

సూచినుకు. వా. వి. అల్పధారావర్షము. ఆం భా. వ్రి 74: చూ, సోన (వాన. 1.)

సూచియానము. సం. వి. అ. న (రూ_సూచీనము - సూచీవయనము - సూచీవానము): చూ, సూయాణము. 2.

సూచీనము. సం. వి. అ. న.—పై.—

సూచీవయనము. సం. వి. అ. న.—పై—

సూచీవానము. సం. వి అ. న.—పై.—

సూచీకటాహన్యాయము. అం. ఒకపనివానికి గాబొకటియు, సూదొకటియు చేయుమని చెప్పఁ గొంతకాలమునకు సూదియిచ్చి గాబము నిఁ దొందర చేసినపుడు రెంటిలో నొకటి నిచ్చియుండ రెండవదానికి యింత తొందర యేల యనినరీతి.

సూచీపుష్పము. సం. వి. అ. పుం. వలీవకము*: చూ, మొగలి. తద్వి.— మొగలికి:— స్త్రీ భూషణము:— (చూ, స్వర్ణకేతకి).

**సూచీముఖభేద్యము.** జా. దట్టముగానున్నది. సూదితో భేదింపఁదగినది. "పిరిఁగి సూచీముఖాభేద్యంబులగు సంధకార ధారాచ్ఛటలాయకొనన." (పాండురంగమాహాత్మ్యము).

**సూచీముఖము.** సం. వి. అ. పుం. 1. [illegible] చూ, [illegible] 1; 2. ఒకానొక పక్షి: చూ, శకుంతి (పక్షి). అం. 3. అభినయహస్త విశేషము. (తక్కిన వ్రేళ్లు ముడువఁబడి మఱుక్కు మోప నిలువుగా చాఁపఁబడిన చూపుడు వ్రేలుగలది, సూచి): చూ, వ్యంజకము. 1; 4: చూ, బాణాగ్రములు.

**సూచీవానకర్మ.** అం: చూ, ఉపవిద్యలు (సూదులచేతఁ గుట్టు పనివిశేషము.)

**సూచీశతపత్రిన్యాయము.** అం. నూఱుతామర రేకులు ఒకదానిపైనొకటియుంచి సూదితోఁ గసిక్కున గ్రుచ్చఁగా నన్నియునొక్క మాఱు చిల్లుపడినట్లు కాన్పించునట్టుకాని నూఱునునూఱు కాలములయందుఁ జిల్లులుపడినవి అతిసూక్ష్మమగుటచేఁ దెలియదను రీతి.

**సూచ్యము.** అం: విష్కంభము, చూళిక, అంకాస్యము, ప్రవేశకము, అంకావతరణము (5) (వీని యర్థవివరణాదులా యాపదముల కడ జూపఁబడెను.)

**సూటి.** దే. వి. 1. [illegible] రామా 2, ఆ 70: [illegible] చూ, లక్ష్యము. 1, 2: చూ, విధము 1. నిర్వ. 8, ఆ. 74.

**సూటికాఁడు.** దే. విశే. 1. అంపకాఁడు: చూ, విలుకాఁడు (అనుబంధములో చూడుము); 2: అంపకాఁడు, గురికాఁడు. (సం) కృతపుంఖుఁడు, కృతముఖుఁడు, కృతహస్తుఁడు, సుప్రయోగవిశిఖుఁడు; 3: చూ, సౌందర్యవంతుఁడు.

**సూటిపడు.** ద్వ. అ. క్రి. 1. సరిదాఁకు. వసు. 2, ఆ. 97: చూ, సరిపడు. 1; 2. యుక్తముగు: చూ, సరిపడు. 2.

**సూడకములు.** అం. (చూ, తాళము. 2. తాళములు): ధ్రువము, మఠిమము, రూపకము, త్రిపుట, ఝంప, అట, ఏకము (7).

**సూడించు.** దే. అ. [illegible]

**సూడిగము.** దే. వి. 1. వాలికము, అఁడుదాసి చేతిగాజు. కాశీ. 5, ఆ. 145: చూ, భూషణము. 2; 2. చేతికడియము. అచ్చ. సుం. కాం. 184: చూ, భూషణము. 2 (బ. సూడిగములు.)

**సూడిద.** దే. వి. కానుక. జై. 3, ఆ. 73. రూ— సూడిదె: అప్పనము, ఉడుగర, ఉపాయము, ఉలుప-ఉలుపా, కట్టనము-కట్నము, కయికానుక-కైకానుక, కానిక-కానికె-కానుక-కాన్క, చెందా, దాయము, పగిడి-పగిది, పావడము, పోరచి, లంచము, వాతికాను, వీడు. (సం) ఆమిషము, ఉత్కోచము-ఉత్కోచకము, ఉపగ్రాహ్యము, ఉపచారము, ఉపద, ఉపదానము, ఉపప్రదానము, ఉపహారము, ఉపాయనము, కరదము, ఛాయ, దండము, ప్రదేశనము, ప్రాభృతము, బలి, లంచము. (చూ, సిస్తు. 1.)

**సూడిదె.** దే. వి. —పై.—

**సూడు.** దే. వి. 1. ఈర్ష్య: చూ, హంస. 7; 2. ప్రతివైరము. అం, భా. ప్ర. 135: చూ, వైరము; 3. పగవాఁడు: చూ, శత్రువు. 1; 4. పగ: చూ, వైరము.

**సూడుకాఁడు.** దే. వి. పగవాఁడు: చూ, శత్రువు. 1; 2: అసహనుఁడు, అసహిష్ణుఁడు-అసహిష్ణువు, అసూయాపరుఁడు, ఈర్ష్యాళువు-ఈర్ష్యాలువు, కుతాకువు, కుహకుఁడు-కూహకుఁడు-కుహనుఁడు, విరతిశీలుఁడు. (తె) ఈసుకాఁడు, ఉడుకుఁబోతు, ఏవకాఁడు, ఓర్వలేనివాఁడు.

సూదుకొను. దే. అ. క్రి. 1. పగగొను. భో. 3, ఆ. 37: ఈరసించు, ఒడ్డారించు, కంటగించు, పగఁబట్టు, పగగొను, మచ్చరించు-మచ్చరికించు, [illegible] (సం) [illegible] [illegible] (తె) ఈరసించు, కాంతాళపడు; వా. 3. చేలపట్టు, చేలుగొడుచు, చేలముకొను, చేలపోరు, మచ్చరించు-మచ్చరికించు (సం) ఆగ్రహించు; వా. 3. గర్భముధరించు (అని కొందఱు.) [8, ఆ 50: చూ, సూడుకొను.

సూడుపట్టు దే. స. క్రి. విరోధించు. సై

సూతకము. సం. వి. అ. న. 1. జాతాశౌచము. (తె) పురుడు; 2. మైల: చూ, మృతాశౌచము; పుం, న. 3: చూ, సూత్రము.

సూతపుత్రకుఁడు. సం. వి. అ. పుం: అంగరాజు, అంగాధిపుఁడు, అర్క-నందనుఁడు, ఏకవీరుఁడు, కర్ణుఁడు, ఘటోత్క-చాంతకుఁడు, చంపేశుఁడు, యువరాజు, రాధేయుఁడు, వసుషేణుఁడు. (తె) పొద్దుఁగొడుకు, పొద్దుఁబట్టు, పొద్దుకూన, పొద్దుమోలి. (సూత్రపుష్పకుఁడు అని కొందఱు.)

సూతము. సం. వి. అ. పుం. పాదరసము: అమరము, అశోకము, చపలము, ఖేచరము, చతంగము, పారతము, పారదము, బలము, [illegible], రసము, రసధాతువు, [illegible], [illegible] [illegible]

సూతి. సం. వి. ఈ. స్త్రీ 1. పుట్టు: చూ, స్వాతి. 1; 2: ప్రసవము, ప్రసూతి, సూవము. (తె) కానుపు-కాన్పు, పెపవము. తద్వి —. 1. పశ్వాదుల యీనికకు.—ప్రసవము. (తె) ఈనిక; 2. గర్భస్రావమునకు.-(తె) కట్టుక-కట్టుగ; 3. పశుగర్భస్రావమునకు.—(తె) కట్టుక-కట్టుగ; 4. [illegible] ప్రసవమునకు.—గువాకము_గూవాకము-గువాకువు.

సూతిక. సం. వి. ఆ స్త్రీ: జాతపత్య-జాతాపత్య, ప్రజాత, ప్రసూత. (తె) పురుటాలు [illegible], బాలెంత, బాలింతరాలు, బాలెంతరాలు, బిడ్డతల్లి (చూ, స్త్రీ.).

సూతికాగృహము. సం. వి. అ న (రూ-సూతికాగృహము) పురిటియిల్లు: చూ, పదనము. 1.

సూతిని. దే. వి. సూతిని యను దేశము. వీలా. 3, ఆ. 80: చూ, సీమ (1)-[illegible].

సూతుఁడు. సం. వి. అ పుం. 1. తేరుగడపువాఁడు: చూ, సారథి; 2. బట్టువాఁడు: స్తుతిపాఠకుఁడు, స్వస్తిముఖుఁడు: చూ, వంది; 3. వడ్లంగి: చూ, స్వర్ణకారుఁడు.

సూత్థానుఁడు. సం. విశే 1. నేర్పరి: చూ, సమర్థుఁడు; 2. శరీరముదాఁచేనిబంటు: చూ, హంవీరుఁడు. 2. [భేదములు.

సూత్రగ్రాహకుఁడు. అం: చూ, హయపాలక

సూత్రతంతువు సం. వి. అ. పుం. పుస్తె, మంగళసూత్రము: చూ, భూషణము. 2.

సూత్రధారుఁడు. సం వి. అ. పుం.1. ఆటాడించువాఁడు: (తె) కీలుకాఁడు, జంత్రకాఁడు, తారి-దారి-దానిదారి; 2. నడిపించువాఁడు; 3. వడ్లంగి, సూతుఁడు: చూ, స్వర్ణకారుఁడు; 4. ఇంద్రుఁడు: చూ, [illegible]; అం. 5 [illegible] వాఁడు: చూ, నటి.

[illegible] [illegible] పడు: చూ, పరపడు. 2. [సూతపుత్రకుఁడు.

సూత్రపుష్పకుఁడు. సం. వి. అ. పుం: చూ,

సూత్రపుష్పము. సం. వి. అ. పుం. పత్తి*: చూ, సముద్రాంత. 3.

సూత్రము. సం. వి. అ. వ. 1. నూలిపోఁగు: అల్పము, ఊర్ణ, తుల్లకము, తుల్లము, త

తువు, తనువు, దశ్రము, శ్లక్ష్ణము, సూక్ష్మము, స్తోకము. (తె) అలుపము, తంతువు, నూలు, పోఁగు-ప్రోఁగు-ప్రోవు, పోఁచే-ప్రోఁచే. తద్విశేషములు.—౧. బ్రహ్మసూత్రమునకు.—త్రిసూత్రము. (తె) మున్నూలు-మూన్నూలు, ముప్పిరి, ముప్పేట; ౨. పట్టుపురుగు నేసెడు పట్టునూలునకు.—(తె) పొత్తినూలు, పొత్తు; ౩. పట్టునూలునకు.-పట్టము. (తె) పట్టు, దసిలీ, బురుసా, మొగ్గపట్టు; ౪. ఎఱ్ఱపట్టునకు.—(తె) బురుసా; ౫. నూలుతునుకకు.—పత్కృము; ౬. నూలిమొలతాడునకు.-ధటిని; ౭. నూలుపిడికి.—(తె) పొగడ, పిడి; ౮. దూరదూరముగా పోయు నూలిపోఁగునకు.—(తె) పాఱుపోఁగు; ౯. ముప్పదియొనికెల నూలునకు.-(తె) పుంజెము; ౧౦: (తె) కండియ-కండె, నూలుకండె, ఫత్రడ. సరిగ; ౧౧: పంటను తీసి చేట్టిన నూలుకు.-(తె) ఈరె; ౧౨. ఎఱ్ఱనూలుకు.-(తె) తోగరు; ౧౩. పోడుగుపోఁగునకు—(తె) ఓతము; ౧౪. గట్టినూలిపోఁచేలకు.-(తె) చెవికెలు; ౧౫. జందెమునకు.-(చూ, సూత్రము. 1-౧): ఉత్తరీయము. ఉపవీతము, పవిత్రము, బ్రహ్మసూత్రము, యజ్ఞసూత్రము, యజ్ఞోపవీతము, సప్తతంతువు, సూత్రము. (తె) జందియము-జందెము-జన్నిదము, పోఁచే-ప్రోఁచే; ౧౬. మెడను దండవలె వ్రేలెడు జందెమునకు.-కంఠలంబితము, నివీతము; ౧౭: (చూ, వ్రతసూత్రము): భుజిష్యము. (తె) డోరము-దోరము; ౧౮. సందిటఁగట్టుకొనెడు తోరము:-(తె) దండచేరు; ౧౯. యోగులు జందెమువలె వేసికొనెడు పట్టులోనగువాని పట్టెకు.-పరికరము, పర్యంకము-పల్యంకము, పర్యస్తిక, యోగపట్టము. (తె) ఒడ్డాణము, జోగపట్టియ-జోగపట్టె-జోగిపట్టియ-జోగిపట్టె-యోగపట్టె; ౨౦. ఎద్దుమొదలైనవాని మెడను గట్టెడు పట్టెడకు.-(తె) పట్టెడ; ౨౧ ఎద్దు కొమ్ములకుఁగట్టెడు కుచ్చేలతోలు త్రాడుకు.-(తె) తలత్రాడు, పగ్గము-ప్రగ్గము; ౨౨. మంచేపుపట్టెడకు.—(తె) నవారు, పట్టెడ; ౨౩. దూదిమేట్టకు - తూలనాసిక, తూలనాళిక, పంజిక-పింజిక. (తె) దూదిమేట్ట, ఏకు; ౨౪. త్రాడుకు -అభీషువు, కశ, ఛిదిరము, పాశము, రజ్జువు, రశ్మి, వటము, వటి, శుంభము. (తె) కంబరత్రాడు, కొబ్బరిత్రాడు, చేత్రాడు, చేరు-చేఱు, తాడు-త్రాడు, దాలి, పగ్గము-ప్రగ్గము, బొందు, వడము; ౨౫. బట్టలారవేసికొనుటకుఁగట్టిన త్రాడునకు-దండిక. (తె) దండియ-దండియము-దండెము-దణ్ణెము; ౨౬. జెట్టి యుపకరణమునకు:—(తె) జోలత్రాడు; ౨౭. మంచేము అల్లెడు త్రాడుకు: (తె) నులక-నులక్క; ౨౮. కపిలెబొక్కెనతోఁకకు కట్టెడు త్రాడుకు.-తొండపుఁద్రాడు-తొండపుఁద్రాడు; ౨౯. జేనపనారతో నల్లినవల త్రాడుకు.— పవిత్రకము, శణసూత్రము; ౩౦. ఉరిత్రాడుకు.-(తె) దామర; ౩౧. తంతువునకు (వీణెలోనగువానికి వేసెడు ఉక్కుతీఁగెలకును వర్తించేను):—సుబ్రము, తంతువు. (తె) తంతి, తీఁగ-తీఁగియ-తీఁగె, తీవ-తీవియ-తీవె. (చూ, సారణి. ౩.); ౩౨ మెడత్రాడుకు.- గ్రైవము-గ్రైవేయకము-గ్రైవేయము; ౩౩. నెమలియీకల దారముకు: (తె) నెట్టము - నెట్టియము - నెట్టెము; ౩౪. బొంగరపుత్రాడుకు:—(తె) జాలి-జాలియ-జాలె; ౩౫. పెద్దపెద్దదూఁములు మోయుత్రాళ్ళకు.-(తె) (బ): జేడ్డిపుత్రాళ్లు; ౩౬. పెక్కుతిలలుగల నిడివిత్రాడుకు.—దా

మువి. (తె) దామెన; ౩౭. పాలుపితుకునప్పుడు వెనుకటికాళ్లు కలిపికట్టు త్రాడుకు.- (తె) గుదిత్రాడు, బందము; ౩౮. చిలుకకాలిత్రాడుకు.-(తె) చిలకత్రాడు-చిలుకత్రాడు; ౩౯. ఏనుఁగునడుమునఁ గట్టెడు తోలుమోకుకు.-కక్ష, కక్షము, కక్ష్య, దూష, దూష్య, వరత్ర. (తె) నడికట్టుత్రాడు, పటకా; ౪౦. లావుత్రాడుకు.- వరాటకము. (తె) మోకు, వడము; ౪౧. కవ్వమును దిగిలించేటకై తరిగంబమునందుఁ గట్టెడుత్రాళ్లు.- (తె) ఆఁకత్రాళ్లు, చేల్లగుదులు, చేల్లత్రాళ్లు, తఁత్రాడు, త్రిప్పుత్రాడు, పగ్గము-ప్రగ్గము; ౪౨. సిరియెక్కించిన త్రాడుకు.-(తె) జిఱ్ఱుత్రాడు-జిఱ్ఱుత్రాడు; ౪౩. కర్ణాటకపు గుపాకుల చెవియందుంచి నిప్పుముట్టించెడుత్రాడుకు - (తె) జోనకి, ౪౪. పక్షులనుబట్టెడుత్రాడుకు.- (తె) తిరుగుడుత్రాడు; ౪౫. శ్యేనరజ్జువునకు -(తె) తోరెము-దోరెము; ౪౬. ముంజెగడ్డి మొలత్రాడుకు.-మౌంజి-మౌంజీ, మౌంజి, (తె) ముంజి; ౪౭. వేని వేని కట్టియీడ్చెడి త్రాళ్లకు.- వంబుఁద్రాళ్లు; ౪౮. పట్టుత్రాడుకు - రాగసూత్రము; ౪౯. సాలెవాఁడు పడుగు నీడ్చికట్టెడు త్రాడుకు.-(తె) పగ్గము-ప్రగ్గము; ౫౦. రథాదులను లాగెడు త్రాడుకు.- పరంపరావాహనము, వైనీతకము. (తె) పగ్గము-ప్రగ్గము; ౫౧. మెట్టెలీవలరానీని త్రాడుకు —(తె) పేర్మంచే; ౫౨. చెట్టెక్కువాని కాలిత్రాడుకు.— (తె) బందము, గుదిత్రాడు. ౫౩. బొల్లవనివారు దిండుపక్క కొయ్యలకుఁ గట్టెడి బిగిదారమునకు.—(తె) మేఁదారము; ౫౪. గోనెలులో పగుపవికుట్టెడుత్రాడుకు.—(తె) సిరి-పురి; ౫౫. గడ్డిత్రాడుకు.—(తె) తొంట, పిరి-పురి, పెంటి; ౫౬. దుప్పనూర్పునందు ఎడ్లవరుసకుఁ గట్టెడి పలుపునకు.- (తె) బంతికట్టు, బంతికట్టుపలుపు; ౫౭. కాళ్లకట్టుత్రాడుకు..(తె) పుంజెము; ౫౮: ధాన్యముపట్టిన గోనెలుకుట్టెడి త్రాడుకు -(తె) పురి, పురికొస-పురికోస, ౫౯ పిట్టలఁదోలుచేరుకు.- (తె) పిట్లదిమ్మె; ౬౦. వేఁటత్రాడుకు.— (తె) పోఁగు-పోఁగు - ప్రోఁగుఁద్రాడు; ౬౧. త్రాను (లేక) తూనికకోలలత్రాడుకు.— ప్రగ్రహము - ప్రగ్రాహము, రాగసూత్రము; ౬౨. కట్టెలమోపుకట్టెడి త్రాడుకు.- (తె) బిగువాళ్లు; ౬౩: నాథము. (తె) ముకుఁద్రాడు-ముక్కుఁద్రాడు; ౬౪. పురుషుని కటిసూత్రమునకు.- అందుకము, కటిసూత్రము, శృంఖల-శృంఖలము, గోవమొలత్రాడు, మొలత్రాడు, మొలనూలు; ౬౫ పశుకంఠరజ్జువు-ఆబంధము, కుశము, నిదానము, యోక్త్రము, యోత్రము, వనువు, సందానము-సంధానము (తె) కన్నియ-కన్నె, కన్నెత్రాడు, తగులు, తలుగు-తల్గు, పలుపు-పలువు, లంకియ-లంకె, లంకెపలుపు, పల్లె; ౬౬. గుఱ్ఱములోనగువాని కళ్లెములోనగువానియందు తగిల్చియీడ్చువట్టెడు త్రాడుకు.—ప్రగ్రహము— ప్రగ్రాహము. (తె) పగ్గము—ప్రగ్గము; ౬౭. గుఱ్ఱము మెడఁగట్టెడుత్రాడుకు.-(తె) పలుపు; ౬౮. గుఱ్ఱము కాళ్ళఁగట్టుత్రాళ్లకు -(తె) పాలసత్రాళ్లు-పాలాసత్రాళ్లు; ౬౯. త్రాళ్లసమూహమునకు.—గళ్య, గ్రామత, జనత, ధూమ్య, పాశ్య; ౭౦. చేఁపలగాలపు త్రాడుకు.- వరండము; ౭౧. చిలుకడత్రాడుకు.- మేఖల; ౭౨. పడవపెద్దమోకుకు.- (తె) సవాయి; ౭౩: సప్తతంతువు; ౭౪. మాలలుచేయుసన్ననూలుకు.-(తె) మాలనూలు; ౭౫. నాలుగు

(వేళ్లకుమేట్టితీసిన నూలుచుట్టకు.-(తె) విచ్చె; ౭౮. మృగములను పక్షులను బట్టెడు ఉరిత్రా డుకు.-వితంసము- వీతంసము; ౭౭. కుక్క పెడత్రాడుకు.-(తె) సడికియ-సడికియ్య- సడికె; [illegible] [illegible] (తె) సంజోక; ౯౦: చూ, అగ్గిబొట్టు; ౯౧: చూ, వాసెన. 1; ౯౨: చూ, వాసె న. ౨; ౯3: చూ, వాసెన. 3; 2. శాస్త్రాది సూచనాగ్రంథము: చూ, సంపుటము. 3; 3.జన్నిదము: చూ, సూత్రము.1; 4. ఏర్పాటు: చూ, సత్యము.1; అం.బ.5: చూ, సూత్రములు.

సూత్రములు. అం: కల్పసూత్రములు, గృహ్య సూత్రములు, ధర్మసూత్రములు (3): చూ, కల్పసూత్రము.

సూత్రశాటకన్యాయము. అం. నూలుతో బట్టనే సెనఁగా నూలును బట్టగా నేసెనని యర్థము అను రీతి.

సూత్రాభిషేకము. అం: చూ, అభిషేకము.

సూత్రించు. సం. స. క్రి. సూత్రపఱచు.

సూదంటుఱాయి. ద్వ. వి. అయస్కాంతము: చూ, రత్నములు. ౬.

సూదనము. సం. వి. అ. న. 1. చంపుట: చూ, హింస. 1; విణ. 2. చంపునది: చూ, హింస. 2.

[illegible] సం. వి. అ. పుం. [illegible]: చూ [illegible].

[illegible] ౧: కాగితములుకుట్టెడుపిడిగలపెద్దసూదికి.-కం టాణి-కంటాళము, కంఠాణి; ౨. చేఁదులనుఁగు చ్చెనట్టిసూదికి:-కోపు; 3. గోనెలుకుట్టెడుసూ దికి:-దబ్బడము-దబ్బనము; ౪: అనుపసూది, గుండుసూది; ౫. మాదిగచెప్పులుకుట్టుసూది కి.-ఆరె, ఎడారె, చెంకియ-చెంకె, చిలుక యారె. (సం) చర్మభేదిక; ౬. తాటాకులకు బెజ్జమువేసెడి పనిముట్టుకు.- (తె) చెంకి; ౭. మేఁకలకాలిగుట్టలలోని ముల్లుతీసెడు సూదికి.-(తె) మస్నెపల్లు; [illegible] [illegible]

సూదిగొంటు వై. వి. లతాపూగము: చూ, స్రంసి. 1 (సూదిగొంటు వక్క-అని కొందఱు)

సూదితము. సం. విణ. చంపఁబడినది: జ్ఞపితము, నిబర్హితము, నిహతము, వ్యాపాదితము, సం జ్ఞపితము, సంహృతము. తద్వి.—౧. (యజ్ఞ మునందు) వధింపఁబడినది:—అపాకృత ము, ఉపసంపన్నము, ప్రమీతము, ప్రోక్షి తము; ౨. చంపునది:—చూ, హింస్ర. 2.

సూదిమల్లె. వై. వి. సన్నమల్లె*: చూ, హసంతి. 2.

సూదిమొన. వా. వి. సూదియొక్కచివర: చూ, సితాగ్రము.

సూదిరాయి. ద్వ. వి: చూ, సూదంటుఱాయి.

సూదుఁడు. సం. విణ. వంటవాఁడు: చూ, సూపకారుఁడు.

సూన. సం. వి. అ. స్త్రీ. 1. కూఁతురు: అంగ జ, ఆత్మజ, ఆత్మభువు, ఉద్వహా, కన్య, కుమారి, కుమారిక, ఝల-ఝాలి, తనయ, తనుజ, దుహిత, నందన, పుత్రిక, మాలిక, వశ, సుత, సూనువు. (తె. వ): అమ్మాయి, ఆఁడుపడుచు, ఆఁడుబిడ్డ, కన్నియ కన్నె [illegible] [illegible] కొమారితె-కొమార్త - కొమార్తె - కొమిరె, పట్టి, బిడ్డ-బిడ్డె, బుల్లి, బొట్టియ-బొట్టె, మేపుట్టువు. తద్విశేషములు.—౧. ఇతరుని వలన తన భార్యయందుపుట్టిన కన్య.-క్షేత్ర జ; ౨. తల్లితోఁడఁబుట్టినదానికూఁతురు.— మాతృష్వసేయ-మాతృష్వస్రీయ; 3. ఇంద్రు

ని కూఁతురు:_జయంతి; ౪. కశేరరాజపుత్రిక:-కశేరజ; ౫. కుబేరుని కూఁతురు:-కటమాలిని, మదిర; ౬. జనకమహారాజు కూఁతురు:-ఊర్మిళ; ౭. ద్రుపదరాజు కూఁతురు:-కాళిక, ద్రౌపది, పంచమి, పాంచాలి, పార్షతి. (తె) ద్రోవది-ద్రౌపది; ౮. (నాట్యపరిభాషయందు) రాజు కూఁతురు:- భర్తృదారిక; ౯. బాణాసురుని కూఁతురు.-అర్జుని, ఉష, బాణాత్మజ; ౧౦. విరటుని కూఁతురు:-ఉత్తర; ౧౧. విష్ణుచిత్తుని కూఁతురు:-గోద; ౧౨. మనుమరాలికి.-(చూ, మనుమరాలు); ౧౩. మనుమరాలు కూఁతురికి.-ప్రపౌత్రిక. (తె) ఇనుమనుమరాలు, మునిమనుమరాలు-ముమ్మనుమరాలు; ౧౪. భాగ్యవతి కూఁతురికి.-సౌభాగినేయి; 2. కొండనాలుక:లంబిక, పట: చూ, రసన. 1; (చూ, రోగము. 1-౪); 3. వధస్థానము; అం. 4. పంచసూనములు:- కండని (రోలు), పేషణి (సన్నికల్లు), చుల్లి (పొయ్యి), ఉదకుంభి (నీళ్లకడవ), మార్జని(పొరక): చూ, స్థానము. 1.

**సూనగాఁడు.** మి. వా. విణ. చంపువాఁడు:చూ, సూనరి. (కటికవాఁడు అని కొందఱు).

**సూనజీవి.** సం. వి. ఈ. స్త్రీ. (దీనివిత్తులు గర్భోత్పత్తి కలుగఁజేయును. శుక్లవృద్ధి చేయును); అక్షఫలము, అర్థసిద్ధి, కుమారజీవము, కృతబిజ్జము, గర్భండము, గర్భకరము, పుత్రంజీవకము, పుత్రజీవము, పుత్రజీవి*.

**సూనము.** సం. వి. అ. న. 1. ప్రసవము: చూ, సూతి. 2; 2. రూ-ప్రసూనము. పువ్వు: చూ, సుమము; 3. అంకుశము: చూ, హేతి. 4 (బాణము. 1-౨౧); విణ. 4: చూ, శూన్యము. 1.

**సూనరి.** వై. విణ.=సూనాకర. 1. చంపువాఁడు: చూ, హింసకుఁడు; 2. పూలమ్మువాఁడు, మాలకరి-మాకరి. (సం) మాలకరుఁడు-మాలాకారుఁడు, మాలి, [illegible], వనార్చకుఁడు. (చూ, మాలకరి. 1); 3. సున్నము పూయువాఁడు, [illegible]: చూ, సూనరి.

**సూనాకరుఁడు.** సం. విణ.=సూనరి: చూ, సూనరి. 1-2.

**సూనుఁడు.** సం. వి. ఉ. పుం. 1 (సూనువు) కొడుకు: అంగజుఁడు, ఆత్మజుఁడు, ఆత్మనీనుఁడు, ఆత్మభువు, అనుబంధుఁడు (వు), ఉద్వహుఁడు, [illegible], కుమారకుఁడు-కుమారుఁడు, కులధారకుఁడు-కులాధారకుఁడు, జీవనుఁడు, జైవాతృకుఁడు, [illegible], తనయుఁడు, తనుజుఁడు-తనూజుఁడు, తనూభవుఁడు, దాయాదుఁడు, ద్వితీయుఁడు, నందనుఁడు, పుత్రుఁడు, భూతుఁడు, వర్ణుఁడు, సుతుఁడు. (తె. వ) అబ్బాయి, కన్నకొడుకు, కుఱ్ఱ-కుఱ్ఱఁడు, కొడుకఁడు-కొడుకు-కొడుకు, కొమరుఁడు-కొమారుఁడు, పట్టి, పీకఁడు, బిడ్డ-బిడ్డఁడు-బిడ్డె, బురకఁడు, బొట్టియ-బొట్టియఁడు-బొట్టె, మేపుట్టువు. తద్విశేషములు.-౧:-పండ్రెండుగురు పుత్రులకు:- చూ, పుత్రులు. 1; ౨. ఐదుగురు పుత్రులకు:- చూ, పుత్రులు. 2; 3. ధర్మపత్నీపుత్రునకు._ఉరస్యుఁడు-ఔరసుఁడు-ఔరస్యుఁడు; ౪. తండ్రినిఁబోలిన కొడుకునకు.— మనోజవసుఁడు_మనోజవుఁడు; ౫. శూద్రవనితయందు బ్రాహ్మణుని వలనఁ బుట్టిన కొడుకు:_పారశవుఁడు; ౬. శూద్రస్త్రీయందు క్షత్రియునకుఁ బుట్టిన కొడుకు.—క్షత్త; ౭. దేవరాదిన్యాయము ననుసరించి భర్త మున్నగువారిచేత నియమింపఁబడిన భార్యయందు ఇతరుని

వలనఁబుట్టినకొడుకు-క్షేత్రజుఁడు; ౮. విధవకు అంకుమగనియందుఁ బుట్టిన కొడుకు.- గోలకుఁడు-గోళకుఁడు-గోలుఁడు; ౯. పర స్త్రీవలనఁ బుట్టినకొడుకు.— పారస్త్రైణేయుఁడు; ౧౦. భర్త యనుమతిలేక అంకుఁబోయికన్నకొడుకు.—గూఢజుఁడు, గూఢోత్పన్నుఁడు; ౧౧. చెడిపోయిన బ్రాహ్మణస్త్రీకొడుకు.—కుండకీటుఁడు; ౧౨. అవివాహితపుత్త్రికకు — కన్యకాజాతుఁడు, కానీనుఁడు; ౧౩ మగఁడుండఁగా అంకుమగనికిఁ బుట్టినకొడుకు.—కుండుఁడు, గూఢజుఁడు. (తనభార్యయందు కన్యాత్వమున రహస్యముగా నితరునికిఁబుట్టిన కొడుకు అని కొందఱు); ౧౪. తల్లిదండ్రులయొద్ద వెలకు కొన్న కొడుకు.—కాండపృష్ఠుఁడు, క్రైతిముఁడు, క్రీతకుఁడు, క్రీతుఁడు; ౧౫. దత్తపుత్త్రకు.—దత్తకుఁడు, దత్తుఁడు; ౧౬: చూ, అంకులాఁడికొడుకు. బంధులుఁడు, (తె) లంజెకొడుకు, వలువిత్తు; ౧౭. భిక్షమెత్తెడి పతివ్రత కొడుకు.—కౌలటినేయుఁడు- కౌలటేయుఁడు- కౌలటేరుఁడు; ౧౮. ప్రసిద్ధికెక్కిన గోత్రముగలకొడుకు.- ఆముష్యాయణుఁడు; ౧౯. తల్లిదండ్రులులోనగు పెద్దలననుసరించి నడచుకొనుకొడుకు.—అనుబంధుఁడు; ౨౦. మనుమనికొడుకు.—నప్త, నప్త్రి, పరంపరుఁడు, ప్రపౌత్త్రుఁడు. (తె) ఇనుమనుమఁడు, ముమ్మనుమఁడు; ౨౧. నాటకమందుపయోగించే కొడుకు.—కుమారుఁడు; ౨౨. ఒకతల్లికొక్కకొడుకు:—అర్జునుఁడు; ౨౩. (నాట్యపరిభాషయందు) ఇతరరాజుకొడుకు.—గోస్వామి; ౨౪. తోడఁబుట్టినదానికొడుకు:- భగినీపుత్త్రుఁడు, భ్రాతృజుఁడు, భ్రాతృవ్యుఁడు, భ్రాత్రీయుఁడు. (తె) మేనల్లుఁడు; ౨౫. మనుమనికి కొడుకుకొడుకు.— చూ, మనమఁడు. 1; ౨౬. కూఁతురుకొడుకు:—చూ, మనమఁడు. 2; ౨౭ పినతల్లికొడుకు.—మాతృష్వసేయుఁడు- మాతృష్వస్రీయుఁడు; ౨౮. దాసీపుత్త్రునకు:— క్షత్త, దాసేయుఁడు, దాసేరుఁడు. (తె) లంపటా, లంపటావాఁడు; ౨౯. ఇంద్రునికొడుకు.- ఇంద్రపుత్త్రుఁడు, ఐంద్రుఁడు, కాకాసురుఁడు, జయంతుఁడు, జయుఁడు, పాకశాసని; ౩౦. కుబేరునికొడుకు:—నలకూబరుఁడు; ౩౧. కుశునికొడుకు:-అతిథి; ౩౨. కుంభకర్ణునికొడుకు.— నికుంభుఁడు; ౩౩ గరుత్మంతునికొడుకు.— సుముఖుఁడు; ౩౪. నాగకుమారుఁడు:— సుముఖుఁడు; ౩౫. పరాశరునికొడుకు.— వ్యాసుఁడు; ౩౬. భరతమహారాజుకొడుకు.—అంగదుఁడు; ౩౭. యమునికొడుకు.—కుముద్రుఁడు; ౩౮. పార్వతికొడుకు — కాలేయుఁడు; ౩౯. ధృతరాష్ట్రునికొడుకు - ధార్తరాష్ట్రుఁడు; ౪౦. వరుణునికొడుకు.—పుష్కరుఁడు; ౪౧. వశిష్ఠుని కొడుకు. (తె) శక్తి; ౪౨ రుద్రపుత్త్రుఁడు:--భైరవుఁడు; ౪౩. రావణునికొడుకు.—మేఘనాథుఁడు; ౪౪. విరాటునికొడుకు.—ఉత్తరుఁడు; ౪౫. శ్రీకృష్ణునిపుత్త్రుఁడు.—చారుగర్భుఁడు, చారుగుప్తుఁడు, చారుబాహువు, చారువిందువు; ౪౬. సుకేశుఁడను రాక్షసునికొడుకు.- మాలి; ౪౭. సూతుని కొడుకు.— కథకుఁడు; ౪౮. హిరణ్యకశిపుని కొడుకు.—ప్రహ్లాదుఁడు, హ్లాదుఁడు; ౪౯. చంద్రునికొడుకు.— వర్చస్సు; ౫౦: చూ, సహోదరుఁడు; ౫౧. ప్రహ్లాదుని కొడుకు:—విరోచనుఁడు; ౫౨. వస్త్రఘుని కొడుకు: చూ, విశ్వకేతువు;

౨౩. సవతితల్లికొడుకు:— వైమాత్రేయుఁడు; ౨౪. వశిష్ఠునికొడుకు — శక్తి; ౨౫. వ్యాసునికొడుకు — శుకుఁడు; ౨౬. శ్రీరామునికొడుకులు.— ౧. కుశుఁడు, ౨. లవుఁడు; ౨౭. భాగ్యవతి కొడుకు :— సౌభాగినేయుఁడు; 2. తమ్ముఁడు: చూ, సహోదరుఁడు; 3. రవి: చూ, సూర్యుఁడు.

సూనువు. సం. వి. ఊ. (స్త్రీ). కూఁతురు: చూ, సూన. 1.

సూనృతము. సం. వి. అ. న. 1: చూ, శుభము 1; విణ. 2. ప్రియమును సత్యమునైనది(మాట): చూ, శబ్దము. 2-౭౨.

సూన్మదుఁడు. సం. విణ. పిచ్చివాఁడు: చూ, వెఱ్ఱి. 3.

సూన్మాద్యుఁడు. సం. విణ ఉన్మాదరోగవిశిష్టుఁడు.

సూన్యమధ్యము. సం. వి. అ. న. కిక్కిసకసవు, విభీషణము*: చూ, తృణము. 1.

సూపకల్కము. సం వి. అ పుం పలుచేసిపప్పు: చూ, సూపము. 3.

సూపకారము. సం. వి. అ. పుం.=సువారము. వంట: ఆరాధనము, పచ, పచనము, పాకము, విపాకము, సంస్కారము. (తె) ఉడుక, బానసము, వంట, సువారము. తద్వి.— (తె) ఉడుకాటము, ఉడుకుట.

సూపకారుఁడు సం. వి. అ. పుం: ఆగంధనికుఁడు, ఆంధసికుఁడు, ఆరాళికుఁడు, ఓదనికుఁడు, గుణుఁడు, పాచకుఁడు, వర్ణవుఁడు, వల్లవుఁడు, సూదుఁడు, సూపుఁడు. (తె, అడబాల, కుండగోకరి, బానసీఁడు, పూఁటకాఁడు, బానసీఁడు, బోనకాఁడు, వంటపూఁటివాఁడు, వంటరి, వంటలవాఁడు, వంటవాఁడు, సువారంపువాఁడు. తద్వి.— ౧. హీనజాతులకు వంటచేయువాఁడు — (తె) కుసరివాఁడు; ౨. పిండివంటలు చేయువాఁడు.— అపూపికుఁడు, కాందవికుఁడు, కాందుకుఁడు, భక్ష్యంకారుఁడు-భక్ష్యకారుఁడు.

సూపతంత్రము. ఆం: చూ, తంత్రములు.

సూపధూపనము. సం. వి. అ. న. ఇంగువ: చూ, హింగువు.

సూపపదము. సం. వి. అ. న. లేశము: చూ, స్వల్పము.

సూపము. సం. వి. అ. పుం. వండినపప్పు: సూదము, కటాహము, కట్వంగము. (తె) పప్పు, బేడలు, ముద్దపప్పు. తద్వి.— ౧ క్రిసర. (తె) పెసరపప్పు, ౨: పఠ్యాన్నము. (తె) నానఁబప్పు, పడపప్పు; 3. సూపకల్కమునకు. సూపకల్కము. (తె) పలుచేసిపప్పు; ౪. కందులు మొదలగువాని పప్పునకు.— విదళనము; ౫. పప్పుకట్టునకు.— సారము: చూ, యూషము; ౬: (తె) కడుగునీరు, లచ్చింపోరు.

సూపాంగము. సం. వి. అ. న: చూ, సూపధూపనము.

సూపుఁడు. సం. వి. అ. పుం. వంటవాఁడు: చూ, సూపకారుఁడు.

సూయవనము. సం. వి. అ. న.=సూయాణము. శత్రుభీకరదండయాత్ర: చూ, సూయాణము.

సూయానము. సం. వి. అ. న.=—పై.—

సూయాణము వై. వి. వైరిభయంకర దండయాత్ర. భార. విరా. 2, ఆ. 320.(వావిళ్ల యందు.— సూయాణము =సూచీనమ్-(సూచీవానమ్ - సూచియాన - సూచీవయాన,) లేసుఅల్లిక. సూదిలో దారమును గ్రుచ్చి బొజ్జీలుగల అట్టపైఁగాని, ప్రత్యేకముగా అల్లికయందేర్పడునట్లు వాని సాదిరూపములు జరిపించి లేసుపనియొనర్

జోపెను నిపుణత్వపు వస్త్రముగాని, కా
లువ మొదలగువాని యంచులయందును మూ
లలయందును రచించిన లేసువంటి కుట్టుపని
యందలి సొగసురూపములుగాని గలిగియుం
డెడి కుట్టుపని )

సూరకత్తి. వా. వి. చురకత్తి: చూ, దిష్టి. 2.

సూరణము. సం. వి. అ. పుం. కంద*: రూ-
శూరణము, అర్శోఘ్నము, అర్శోఘ్ని,
ఉల్లువు, ఓలము-ఓల్లము, కందసూరము-కం
దూలము, కంద-కందము, కందలత, కంద
వర్ధనము, కందసూరణము, కందార్హము.
కందూరము, చిత్రదండము, పిలుకము.
(తె) ఇంజేటి-ఈఁజేటి, కంద, కందగడ్డ
(కందదుంప).తద్వి.-౧. అడవికందకు.-దార్వి,
మాలాకందము, మూలము, వనతువరి,సర్పనా
శము.(తె)అడవికంద,కారుకంద-కాఱుకంద;
౨: మధురకంద. (తె) తియ్యకంద, చిరగడ
ము-చిరుగడము, చిరువడము; 3: అర్షము,
ఘాఘసము, పిండాలువు. (తె) చోటకంద;
౪:కందాఢ్యము,కందాలువు, ధరణీకందము.
(తె) ఊరఁగంద, పాటికంద; ౫:కరవీరకం
దసంజ్ఞ, తైలకందః; ౬: కనరుకందకు.—
శూరకంద, మహాకందము. (తె) దురద
కంద; ౭: కృష్ణాలువు, నీలాలువు. (తె) నల్ల
కంద; ౮.వారాహీకందకు.—కులినాశనము,
క్రోడకన్య, మహావీర్యము, వారాహీకంద;
౯: (తె) పుల్లకంద; ౧౦: గంధనాకులి. *

సూరసూతుఁడు. సం. వి. అ. పుం. గరుత్మంతు
నియన్న (సూర్యసారథియగు అనూరుఁడు):
సూర్యసూతుఁడు, అరుణుఁడు, అనూరుఁడు,
కాశ్యపి, గరుడాగ్రజుఁడు. తద్వి.—౧.
తొడలులేనివానికి.— అంగవికలుఁడు, అ
నూరుఁడు-అనూరువు, అరుణుఁడు, అశ
క్తుఁడు, కాకుఁడు, కారివుఁడు, కాశ్యపి-
కాశ్యపుఁడు, ఖోడుఁడు-ఖోరుఁడు-ఖో
లుఁడు,గరుడాగ్రజుఁడు,తార్క్ష్యుఁడు, ప్లవ
గుఁడు, రమణుఁడు, వైనతేయుఁడు, శ్రోణ
ఉఁడు, సూరసూతుఁడు. (తె. వ) కుంటు,
పిచ్చికకుంటు-పిచ్చుకకుంటు-పిచ్చికుంటు-
పిచ్చుకుంటు, లేవజాలనివాఁడు, ౨: చూ,
వికలాంగుఁడు.

సూరి. సం. వి. ఇ. పుం.1.రవి: చూ,సూర్యుఁడు;
2 బృహస్పతి: చూ, సురాచార్యుఁడు; ౩.
న్. పుం. ౪. పండితుఁడు: చూ, సుధి.

సూరీగుమ్మడి. వా. వి. పొట్టిగుమ్మడి *: చూ,
సర్వతోభద్ర

సూరుఁడు. సం. వి. అ. పుం. 1. రూ-శూరుఁ
డు: చూ,సూర్యుఁడు; (1) వై. వి.=సూర్య
:చూ, సూర్యుఁడు.

సూరె. వై. వి.=ఛురికా: చూ, రూ-సురియ.

సూరెగిలు. దే. అ. క్రి. వ్రక్కకొదుగు. భో.
7, ఆ. 34: రూ—సూరెగిల్లు.

సూరెగిల్లు. దే.అ.క్రి.—వై.—నిర్వ.6,ఆ.103.

సూరెపాను. దే. వి. ఆలపట్టము. రూ-సూరెపా
న్పు: చూ, సురఁటి.

సూరెపాన్పు. దే. వి.—వై —

సూరెపుటము.వై.వి.=సూర్యపట. మేల్కొగములు

సూరెలు. దే. వి. బ. వైపు: బాజో, ఒట్ట,
ఒక్క, (ఇం) సయిడ్డు-సైడ్డు: చూ, పా
ర్శ్వము. 2. (చూ, ప్రక్క. 2.); 2. ఉభ
యపార్శ్వములు. ఆం, భా. తృ. 25: ఇరు
కెలంకులు-ఇరుకెలఁకులు_ఇరుఁగెలఁకులు—ఇ
రుగడలు, ఇరుచెక్కియలు, ఇరుదెసలు, ఇరు
పక్కియలు, ఇరుప్రక్కలు, ఇరుబగులు, ఇ
రుమయిలు-ఇరుమెయిలు, ఇరుమేరలు, ఇరు
వంకలు. (సం) అభితము.

సూరేకారము. ద్వ. వి: చూ,రూ. సురేకారము.

సూర్పము. సం. వి. అ.న:చూ, రూ-శూర్పము.

సూర్మి. సం. వి. ఇ, ఈ. స్త్రీ. లోహప్రతి
మ. రూ-శూర్మి. తద్వి.-అయఃప్రతిమకు:-
(చూ, పాత్రము. 6-౫౧): చూ, హరిణి.3.

సూర్యకాంతము. సం. వి. అ. పుం. సూర్యరశ్మి తగులుటచే నిప్పుకలిగెడు ఒకరాయి: చూ, స్థాలోచ్చయము (రత్నములు.)

సూర్యక్రాంత. సం. వి. ఆ. స్త్రీ: చూ, సూర్యానువర్తిని *.

సూర్యక్రాంతము. అం: చూ, తానములు.

సూర్యగణములు. అం: చూ, గణము. 4.

సూర్యగుమ్మడి. వా. మి. వి. సూరిగుమ్మడి*: చూ, సర్వతోభద్ర.

సూర్యగ్రహణము. అం: (తె) పొద్దుపట్టు. ఇది త్రివిధము.—పూర్ణగ్రహణము, పక్షగ్రహణము, కంకణగ్రహణము. (చూ, గ్రహణము)

సూర్యతనయ. సం. వి. ఆ. స్త్రీ. కాళింది, యమునానది: చూ, నది. 1583 పుటట.

సూర్యపుటము. సం. వి. అ. పుం.=సూరెపుటము: చూ, సూరెపుటము. [వహ్నిశిఖము. 1.

సూర్యకర్త సంజ్ఞము. సం. వి. అ. న: చూ,

సూర్యవ్యాకరణము. అం: చూ, వ్యాకరణములు.

సూర్యశతకము. అం. (మయూరుఁడు వ్రాసెను): చూ, కావ్యనాటకములు.

సూర్యసావర్ణికమనువు. అం: చూ, మనువులు.

సూర్యస్వరేణువు. సం. వి. ఉ. స్త్రీ. సూర్యుని భార్య: చూ, భార్య. 1-౬౮.

సూర్యానువర్తిని. సం. వి. ఈ. స్త్రీ: ఆదిత్యభక్త, కపార్థము, కపోతపంక, కపోతవము, జాథమాత, పార్వతీయము, బ్రహ్మసువర్చల, రవిభక్త, సవర్చల-సువర్చల, సూర్యక్రాంత. (తె) తీఁగమెఱుఁగు, నింగిమిరి, పొద్దుతిరుగుడు*.

సూర్యుఁడు సం. వి. అ. పుం.= సూరుఁడు. (వ్యాపారములయందుఁ బ్రేరేపించువాఁడు): అంజిష్ఠుఁడు-అంజిష్ణుఁడు- అంజిష్ణువు, అండజుఁడు, అంబరీషుఁడు, అంశుధరుఁడు, అంశుమంతుఁడు, అంశుమాలి, అంశువు, అద్రి, అధ్వగుఁడు, అపరప్రియుఁడు, అబ్జబాంధవుఁడు, అబ్జుఁడు, అబ్ధిజుఁడు, అమిత్రుఁడు, అరిందముఁడు, అరుణుఁడు, అర్కుఁడు, అర్యముఁడు, అవి, అవ్యధిషుఁడు, అశితాంశుఁడు, అశ్వద్ధుఁడు, ౹ అసురుఁడు, అహఃపతి, అహమ్-అహర్పతి, అహస్కరుఁడు-అహస్కరుఁడు, ఆదిత్యుఁడు, ఆశిరుఁడు, ఇంద్రుఁడు, ఇనుఁడు, ఉదధి, ఉదరధి, ఉద్భటుఁడు, ఉష్ణరశ్మి (ఊష్మరశ్మి), ఋతువు, క, కంజనుఁడు-కంజారుఁడు, కపి, కపిలద్యుతి, కమలాప్తుఁడు, కమలాసనుఁడు, కర్మసాక్షి, కలాపుఁడు, కలిందుఁడు, కసాకుఁడు (వు), కాలకృత్తు, కాలి, కాశ్యపేయుఁడు, కిరణమాలి, కిర్మీరుఁడు, కీశుఁడు, కుంజరుఁడు, కుణాఁడు కుతపుఁడు, కుథాకువు, కుముదాంతకుఁడు, కుహాసువు, కృతాంతజనకుఁడు, కోకబంధువు, క్షీదుడ్రుఁడు, ఖ, ఖగుఁడు, ఖచరుఁడు, ఖజ్యోతి, ఖతిలకము (ఖతిలకుఁడు), ఖద్యుతుఁడు-ఖద్యోతుఁడు- ఖద్యోతనుఁడు, ఖమణి, ఖరకరుఁడు, ఖరాంశుఁడు (ఖరాంశువు), ఖల్లుఁడు, ఖేలి, గగనధ్వజుఁడు, గగనాధ్వగుఁడు, గభస్తి, గభస్తిమంతుఁడు, గభస్తిహస్తుఁడు, గరుత్తు-గరుత్మత్తు, గోపతి, గోవు, గ్రహపతి, గ్రహరాజు, చండాంశువు, చక్రబంధువు, చక్రబాంధవుఁడు, చరణుఁడు, చిత్రభానువు, చిత్రరథుఁడు, ఛాయాప్రియుఁడు, జగచ్చక్షువు, జలతస్కరుఁడు, జలదస్యుఁడు, జ్యోతి, తపనుఁడు-తపానుఁడు, తపువు, తపోపహుఁడు-తమోపహుఁడు, తమోనుత్తు-తమోనుదుఁడు, తమోఘ్నుఁడు, తరణి-తర్ణి, తర్దువు, తర్షుఁడు, త్రయీతనువు, త్విషాంపతి, దినకరుఁడు, దినప్రణి, దినమణి, దివాకరుఁడు, ద్వాదశాత్ముఁడు, ద్యుమణి, ధన్వంతరి, ధామనిధి,

నారాయణుఁడు, నిదాఘకరుఁడు, పతంగుఁడు, పద్మపాణి, పద్మబాంధవుఁడు, పద్మినీవల్లభుఁడు, పావకుఁడు, పీతువు, పీథువు, పూషుఁడు, ప్రతిదివుఁడు, ప్రద్యోతనుఁడు, ప్రభాకరుఁడు, బ్రధ్నుఁడు, భగుఁడు, భట్టారకుఁడు, భా, భాకోషుఁడు, భాతువు, భానుమంఘుఁడు, భానువు, భానేయుఁడు, భాముఁడు, భానుఁడు, భాస్కరుఁడు, భాస్వంతుఁడు, భాస్వరుఁడు, మండలి, మంఘుఁడు, మహిరుఁడు-మిహిరుఁడు, మార్తండుఁడు-మార్తాండుఁడు, మిత్రుఁడు, మృతండుఁడు-మృతాండుఁడు, రవి, లోకబాంధవుఁడు, వశిరుఁడు, వికర్తనుఁడు, విభాకరుఁడు, విభావసుఁడు, వియన్మణి, విరోచనుఁడు, వివస్వంతుఁడు, విశ్వకర్మ, వీతిహోత్రుఁడు, వృకుఁడు, వేదోదయుఁడు, శూరుఁడు-సూరుఁడు, సదాగతి, సప్తగుప్తుఁడు, సప్తాశ్వుఁడు, సరోరుహాప్తుఁడు, సవిత-సవితృఁడు, సహస్రపాదుఁడు, సహస్రాంశువు, సూనుఁడు, సూరి, హంస, హంసుఁడు, హరి, హరిదశ్వుఁడు, హిరణ్యకేతుఁడు-హిరణ్యరేతసుఁడు, హేలి-హేళి. (తె. వ). ఇరులుగొంగ, ఇనముమేఁపరి, ఇనముసూఁడు, ఎండదొర, ఎండఱేఁడు, ఎఱ్ఱనివేలుపు. ఏడుగుఱ్ఱముల తేరక్కుజోదు, కలవఁజోవరుల తెన్ను, కలువలదాయ, కాఁకవెలుఁగు, కెంపురా, గాముల ఱేఁడు, చదలుమానికము, చేబిదాయి, చాయపెనిమిటి (చాయమగఁడు), చీఁకటిగుండెదిగులు, చీఁకటిగొంగ-చీఁకటుల గొంగ, చెయువులసాకిరి (చెయ్వులసాకిరి), జక్కవలయింటు, జక్కవలఱేఁడు, జగముకన్ను, జగముచుట్టము, జేజతండ్రి, జేజనయ్య, తమ్మిచెక్కిటిగింత, తమ్మిచుట్టము, తమ్మిదొర, తమ్ములవిందు, తమ్మివాల్గంటిమగఁడు, తామరచెలి, తొగకొమ్మతొలఁగుబావ, తొగసూఁడు, దుగపదిరూపుల దుండగీఁడు, నెలజోడు, పగటిజోతి, పగటివేలుపు-పగటివేల్పు, పగలిఁటిదొర, పగలుసేయువలంతి, పచ్చగుఱ్ఱముగలాఁడు, పచ్చవారువపుజోదు-పచ్చవార్వపుజోదు, పనులసాకిరి, పొద్దు-ప్రొద్దు, ప్రొఁజెనువులపెట్టిఁడు, ప్రొఁబలుకుల టెంకి, ప్రొఁబలుకు సొమ్ముపెట్టె, బారమేనుల ప్రోడ, బాగరూపులవేలుపు, మింటితెఱువరి, మినుకులబరణి, మినుకులయిక్క, ముబ్బాసవాల్గీము, మువ్వన్నెకాఁడు, మువ్వేలుపులయిక్క, మొక్కుసొక్కుసామి, మొదలిగాము, రేకంటు, రేవెల్గుజోదు, వినుకెంపు, వినురతనము, వెన్నునిపెకన్ను, వెన్నునికలచూపు, వెలుఁగుఱేఁడు, వేఁడివెలుఁగు, వేఁడివేలుపు-వేఁడివేల్పు, వేయిచేతులదిట్ట, వేవెలుఁగు-వేవెల్గు, సతహుమాదిణి, సయితుఁడు, సూనుఁడు, సెకవెలుఁగు. తద్వి.—౧. రాహుగ్రస్తుఁడైన సూర్యునకు.—ఔపగ్రస్తికుఁడు; ౨. పన్నిద్దఱు సూర్యులలో నొకఁడు.—అంశుఁడు; ౩:(సూ, గ్రహములదశాపరిమాణాదులు 1138 పుట), ౪: చూ, అగ్నులు; అం. 2: చూ, మూర్తులు; 3: చూ, గ్రహములు.

సూర్యేందుసంగమము. సం. వి. అ. పుం. (దీనియందు సూర్యచంద్రులకుసంగమముకలదు): అమ-అమా, అమావస-అమావసి-అమావాసి-అమావశ్య-అమావాస్య-అమా, ఇందుక్షయము, దర్శము, పంచదశి. (తె. వ) అమవస-అమాస. తద్వి.-౧. చంద్రుఁడుకానరాని యమవస.—కుహువు-కుహూవు; ౨. చంద్రుఁడుకానవచ్చెడి యమవస.—సినీవాలి.

(చూ, తిథులు): చూ, హరివాసరము; 2.తిథి: చూ, తిథులు: చూ, హరివాసరము; 3. పౌర్ణమి: చూ, పున్నమ.

**సూర్యోదయము.** సం. వి. అ. పుం. అరుణోదయము, ఉదయము, ఏ, స్త్రీ. ఘోషము. (తె) ఎఱుసంజె, తొలుసంజె (చూ, వేగుజాము.) [విష్ణుక్రాంత.

**సూర్విక.** సం. వి. ఆ. స్త్రీ. దింటెన *: చూ,

**సూల.** వై. వి= శూల. శూలము. కుట్టు. కుట్టు సూల, గర్భకువారమందుపోటు: చూ, హాను వు. 4 (రోగము 1.)

**సూఁచేకట్లు.** దే. వి. ఒకరకము కంకణము: చూ, భూషణము. 2-౧౨-(౨౭).

**సూవి.** వై. అవ్య=స్మ; చూ, సూ-సూ-1.

**సూసకతురాయి.** వా. వి. స్త్రీలు తలను ధరించెడు తిరుగుడుబిళ్ల: చూ, భూషణము. 2. ౧౧-(౨౦.)

**సూసకము.** దే. వి.—పై—

**సూసరి.** దే. వి: గారకాఁడు, తాపివాఁడు-తాపీవాఁడు, సూనరి. (సం) ఖండపరశువు, పలగండఁడు, లేపకుఁడు. తద్వ.—ఇటికలతో గోడ పెట్టువానికి.-(సం) కుడ్యకారుఁడు. (మట్టి గోడ పెట్టువాఁడు=కుడ్యకారుఁడు.)

## సృ

**సృక్వము.** సం. వి.న్. న.=పెదవి. రూ-సృక్వి. పెదవిమూల: చూ, వాతెఱ.

**సృక్వి.** సం. వి. ఇ. న.—పై.—

**సృక్విజములు.** అం: చూ, శుభావర్తములు (అంగంతుకములు) (చూ, 858 పొరట.)

**సృగము.** సం. వి. అ. పుం. 1. భిండివాలము, పాఁగు: చూ, బాణము. 1-౬౧; అం. 2: చూ, ముప్పదిరెండాయుధములు.

**సృగాళితము.** అం: చూ, నాటికలు (ఒకటే యంకము, గానము, సంభాషణగలది.)

**సృగాలము.** సం. వి. అ. పుం.=సృగాలము (మాంసమును తినునది.): రూ-శృగాలము (శృకాలము), అఘోరము, కీటఖాదకము, క్రోష్ట-క్రోష్టువు, గోమాయువు, ఘోరము, ఘోరరాసము, ఘోరరాశి, జంబుకము, జలధి, జలసూచి, నాకము--నాక్రము, నీలంగువు, ఫేరము, ఫేరువు, భీరువు, భూరిమాయము-భూరిమాయువు, మృగధూర్తకము, వంచకము, శయాలువు-శయాళువు, శివ, శాలామృగము, శాలావృకము - సాలావృకము, సూచకము. (తె-ప):—అలమెకము, ఊళమెకము, ఎండ్రిమెక్కు మెకము, ఎండ్రిమేకరి, కయ్యాలమెకము, నక్క, నరియఁడు, పిక్కుమెకము, బుద్ధిమెకము, పఱడు, సృగారి, సృగాలము. తద్వ.—౧: గృంఢీరము. (తె) పెద్దనక్క, వఱడు; ౨. గంధిలము. (తె) ముదినక్క, వఱడు; 3. కిఖి-కిఖీ-ఖిఖి, ఖింఖిరము. (తె) ఓడినక్క, కొంకనక్క, గుంటనక్క, పొట్టినక్క; ౪. ఆఁడునక్క.—క్రోష్ట్రి-క్రోష్ట్రి, ఖింఖిరి, వామి.

**సృగాలవిన్న.** సం. వి. ఆ. స్త్రీ. క్రోష్టువిన్న, ధావని, లాంగూలి, సింహపుచ్ఛి. (తె) నక్కతోఁకపొన్న *.

**సృజన.** సం. వి. ఆ. స్త్రీ. సృష్టి, సృజించుట: చూ, సర్గము. 7;

**సృజించు.** సం. స. క్రి. సృష్టిచేయు, లేనిది కలుగఁజేయు: ఆపాదించు, కల్పించు, నిర్మించు: నిర్ణయించు, నిశ్చయించు, నిష్కర్షించు, రచించు-రచియించు, విరచించు, విధించు. (తె. ప):-అమ్చకట్టు, ఏర్చు, ఏర్పఱచు, కడగట్టు, కలిగించు, గడించు, గుతించు,

చేయు, చన్ను, పాలుపుచ్చు, సమకట్టు. తద్వి.—౧: చూ, సంభవించే; ౨. విశేషముగా రచించే:—విరచించే.

సృజ్యము. సం. విశే. సృజింపఁబడినది: అసృష్టము.

సృణి. సం. వి. ఈ. స్త్రీ. ఏనుఁగు కుంభస్థలము నందుఁ బొడిచెడి ఆయుధము: అంకుశము, ఆతోద్యము, ఆయానము, కంధరము, కుంభచ్ఛేదము, పటకము, విలోచనము, వేణుకము—వైణుకము, సూనము. (తె) అంకుసము, సిడి. (చూ, హేతి. 4. ౬). తద్వి.—హాస్తికర్ణ వేధనాస్త్రము:— కర్ణవేధని, కర్ణార, నీలి. (చూ, బాణము. 1.౨౧).

సృణిక. సం. వి. ఆ. స్త్రీ. రూ-సృణీక. చొంగ: చూ, స్యందిని.

సృణీక. సం. వి. ఆ స్త్రీ.—పై —

సృతి. సం. వి. ఇ. స్త్రీ. 1. త్రోవ: చూ, మార్గము. 1. తద్వి.—౧. మార్గమునకు.—రోడ్డు, వీవధము, సంసరణము, స్వస్తికము; ౨. మహాపథమునకు.—రాజమార్గము; 3. చెడ్డత్రోవకు.—వ్యధ్వము; ౪. చతుష్పథమునకు —(సం) సంస్థానము; ౫. నక్షత్రమార్గమునకు.—సత్పథము; 2. పోక, గమనము: చూ, సంచారము.

సృదాకువు. సం. వి. ఉ. పుం. అగ్ని: చూ, వహ్ని. 1.

సృమరము. సం. వి. ఉ. పుం. పెద్ద చమరమృగము: చూ, సెబరము.

సృష్టము. సం. విశే. 1.=చిట్ట. సృజింపఁబడినది: ఆపాదితము, ఉత్పాదితము. (చూ, విరచితము); 2. విడువఁబడినది: చూ, హీనము 3; 3. నిశ్చయింపఁబడినది: చూ, స్థితము. 3; 4. అధికమైనది: చూ, హేరాళము.

సృష్టి. సం. వి. ఇ. స్త్రీ. 1. సృజన, సృజించుట: చూ, సర్గము. 7; 2: చూ, స్వభావము; అం. 3. సృష్టిస్థితిలయములలో నొకటి.

సృష్టికరణము. వా. సం. వి. అ. పుం. లౌకికుఁడైన బ్రాహ్మణుఁడు: చూ, శిష్టకరణము.

సృష్టిభేదములు. అం: అండజములు, స్వేదజములు, ఉద్భిజ్జములు, జరాయుజములు (4).

సృష్టిసర్గములు. అం: మహత్సర్గము, అహంకారసర్గము, భూతసర్గము, ఇంద్రియసర్గము, దేవసర్గము, తమస్సర్గము, వనస్పత్యాదిసర్గము, తిర్యక్సర్గము, మనుష్యసర్గము.

## సె

సెంటు, వా. వి. 1. ఒకరకము అత్తరు; 2. 1/10 కుంచెడు భూమి, 1/100 ఎకరము భూమి. (రూ-శెంటు) ("సెంటుమీటరు" మొ.)

సెంటెన్సు. వా. వి. శిక్షావిధి.

సెక. వై. వి.=శిఖా. రూ-సెగ-సెవ. 1. జ్వాల, మంట: చూ, వహ్ని. 1; 2. తాపము: చూ, సంతాపము; 3. ఉష్ణము: చూ, వేఁడిమి; వా. 4. సెకసంకటమను తెవులు. రూ-సెగ: చూ, రోగము. 1-౬.

సెకకంటి. ద్వ. వి. (సెక + కన్ను): చూ, శివుఁడు.

సెకను. వా. వి. 1: చూ, రెప్పపాటు; 2. 1/60 నిమిషము; 1/3600 గంట. [తిక్షణము.

సెకనుసెకను. వా. వి: (సం) అనుక్షణము, ప్ర-

సెకవెలుఁగు. ద్వ. వి. ఉష్ణరశ్మి. యా. 1, ఆ. 45: చూ, సూర్యుఁడు.

సెగ. వై. వి.=శిఖ: చూ, రూ-సెక. 1-2-3-4.

సెగతోఁడు. ద్వ. వి. శిఖావంతుఁడు, అగ్ని: చూ, వహ్ని. 1.

సెగ్గము. దే. వి. (రూ-సెగ్గింపు-సెగ్గు-సెగ్గెము). 1. రోఁత. హరి. ఉ. 7, ఆ. 198: చూ, సెగ్గింపు.

సెగ్గించే. దే. స. క్రి. రోయు. భాగ. 3, స్కం. 981: ఆడిపోసికొను, ఆడు, ఆడుకొను

ఆరడిసేయు, ఈసడించు, ఎంచు, ఎగ్గాడు, ఎగ్గులాడు, ఎన్ను, ఏస, ఏసగించు, ఒదరు, కరాళించు, గోసడుచు, చెడనాడు, తిట్టు, తెగడు, దిసంతడుచు, దిసంతుకొట్టు-దిసంతులు కొట్టు, దూఱు, పదరు, పలుకు-పల్కు, పోనాడు, ప్రిబ్బు, రోయు, అవ్వాడు. (సం. వ) అధిక్షేపించు, ఆక్షేపించు, కుత్సించు, గర్హించు, దూషించు, నిందించు, లంభించు. (చూ, హేళనము చేయు.)

సెగ్గింపు. దే. వి. దూఱు: అంకము, అగడారు-అగడు-అవడు, అసడి, ఆట, ఆడిక, ఆడికోలు, ఆరడి-ఆఱడి, ఆవము, ఈసడము, ఈసడింపు, (బ) ఎగ్గులు, ఏవ-ఏవగింపు-ఏవము, ఓకర, ఓకరింత-ఓకిలి-ఓకిలింత, కళంకు, కింకిరి, కింకిరిపాటు, కొడిమె, గోరపన, గోరము, గోను, డాబా, డొగరు, తిట్టు, తిట్టువాటు, తుట్ట, తెగడిక-తెగడు, దిసంతు, దూఱు-దూఱు, నేవ, పగచోటు, పదరు, పలుకు-పల్కు, ప్రిబ్బు, ప్రియి, మాట, రట్టు, రొచ్చు, రొయి-రొయ్యి, రోఁత, రోయి, అట్టడి-అట్టు, అవ్వ, లొచ్చు, లోఁత, లోయి, వట్టిమాట, వాజే, వాదు, వడి, సెగ్గము-సెగ్గు-సెగ్గెము. (సం. వ):-అఖిలము, అధిక్షేపము, అపనింద, అపవాదము-అవవాదము, అభియోగము, అభిశంసనము, అభిశస్తి, అర్తనము, అవగీతము, అవధ్వంసము, అవర్ణము, అవలేపము, అవాచ్యము, ఆక్షేపము, ఉపక్రోశము, ఋతీయ, ఏనము-ఏనస్సు, కలంకము-కళంకము, కుత్స, కుత్సనము, కౌలీనము, క్రీడ, క్షేపము, గర్హ, గర్హణము, ఘృణ, జన్యము, జుగుప్స, దూషణము, నింద, నిర్వాదము, పరివాదము-పరీవాదము, రంధ్రిము, లంభనము, విదర్పము, వివరము,

హ్రిణీయ. (అవ్య):—అ, ఊమ్, ఋ-ఋా, కిమ్, కు, వా. తద్వి.—౧. తిరస్కరింపఁబడినది: అవగణితము, అవమతము, అవమానితము, పరిభూతము, హేలనము- హేళనము. (వా. ఓ. గు. 2); ౨. ఊరక మోపిన నిందకు.— అపదూఱు-అపదూఱు, అపనింద, అపనెపము, కాని మాట, నిరాపనింద. (సం): అభిశంసనము, అభిశాపము, అపవాదము, మిథ్యాభిశంసనము; 3. ఆరోపితమైన నిందకు—(తె) అగావు; ర. చూ, వ్యాజము.

సెగ్గు దే వి.—పై.—

సెగ్గెము. దే. వి.—పై —అం, భా. వ్రి. 115.

సెజ్జ. వై. వి.=శయ్యా. 1. పడక. భో. 2, అ. 61: చూ, శయ్య. 1; 2. సంస్తరము, ప్రస్తరము. చిగుళ్లలోనగు వాని సెజ్జ. చూ, శయ్య. 1. ౨.

సెట్టి. దే. వి.=శ్రేష్ఠి. 1. కోమట్లు లోనగువారి పట్టపుఁబేరు: చూ, వైశ్యుఁడు; 2. వర్తకుఁడు: చూ, సార్థవాహుఁడు. (శేరు అనియు వాడుక).

సెట్టిగ. వై. వి: చూ, సెట్టిబలిజె.

సెట్టిబలిజె. వై. వి: ఈండ్రి, ఈడిగ, సెట్టిగ (చూ, సురాజీవి)

సెట్టు. వా. వి. 1. కొన్ని వస్తువుల (పుస్తకముల) మొత్తము; స. క్రి. 2 దాఁచు, "నీసెట్టెలో సెట్టు"; 3. ఉంచు, "నీదగ్గఱ సెట్టు."; 4. సెట్టు. "బల్లమీఁదసెట్టు" 5. (రహస్యముగా) ఉంచు "ఈమాట నీవు నన్నులో సెట్టు."

సెనగలు. వై. వి. [బ.=చణక. రూ-సనగలు. 1. (సం) అశ్వాశము, కంటి, చణకము, కృష్ణచంచుకము, హరిమంథకము-హరిమంథజము, తద్వి.—౧. గుండ్రిసెనగలకు:-కలాయము, లంక; ౨: కలాయము. (తె) బోడసెనగలు; 3. చిఱుసెనగలకు:—గభోలికము, గూఢపు

ష్పకము, మంగళ్యకము-మంగళ్యము, మసుద-మసూర. (తె) చిటిసెనగలు-చిఱుసెనగలు; అం. 2: చూ, ధాన్యము.

సెనగపొట్టు. వా. వి: చూ, శింబ.

సెపించు. వై. స. క్రి.=శాప. రూ-సెపియించు: చూ, శపించు

సెపియించు. వై. స. క్రి.=—పై.—

సెబాసు. వా. అవ్య. రూ-సబాసు. బళీ: చూ, రూ-సేబాసు.

సెబ్బర. దే. వి. రూ-సెబ్రి. 1. చెమురు: చూ, రౌరవము. 1; విణ. 2. చెడ్డది.

సెబ్రి. దే. వి.—పై.—

సెమ్మె. వై. వి.=శమ్యా: దివియకంబము-దివెకంబము-దివ్వియకంబము-దివ్వెకంబము- దీవియకంబము. (సం) కౌముదీద్రువు, దీపవృక్షము, దీపస్తంభము, శమ్య, శిఖాతరువు. (చూ, స్తంభము 1.) [చూ, వెలుతురు. 1.

సెర. దే. వి. 1. నేత్రమునందలిరేఖ; 2. కాంతి:

సెరగు. దే. వి. ఆపద. భార. ఆది.8, ఆ. 119: చూ, విపత్తు.

సెరభము. వై. వి.=శరభ: ఆడివపుమెకము, ఎనిమిదడుగులమెకము, ఏనుఁగులగొంగనూడు, కటికమెకము, చేవుగంటి-చౌగంటి, దచ్చికాళ్లమెకము, దచ్చియడుగుల మెకము, మీఁగండ్లమెకము, సింగపుఁగొంగ. (సం. ప): అష్టపాత్తు-అష్టాపదము, ఉత్పాదకము, ఉత్పాత్తు, ఊర్ధ్వపాదము, ఊర్ధ్వలోచనము, కుంజరారాతి, ఖడ్గము, ఖడ్గి, గండకము, గండము, గంధర్వము, గజారి, గవయము, డింగరము, నగౌకసము, వనోత్సాహము, వాధ్రీణసము-వార్ధ్రీణము, శంభము, శశము, సృమరము. తద్వి.—పట్రిపయను పెద్దకడుపునుగల మృగమునకు.—గంధర్వము.

సెరవంజి. వా. వి: చూ, సరవెంద.*.

సెల. వై. వి.=శిలా. 1. అంబుజన్మదేశము. అం, భా. ద్వి. 30; 2.=శిలా. శిలావది. కొండకాలువ. (పం) శిల: చూ, సెలయేఱు; 3. ఉపశాఖ. అం, భా. ద్వి. 46: చూ, శాఖ. 1; 4.=శల్య: చూ, బాణము. 1. (పంచ. వేం. 3, ఆ. 194); 5. బాణముములికి; 6.=శల. ఏదుపందిముల్లు; (చూ, సిలాగ్రము. 2.): 7.=శల్య. మునికోల మొదలగు వాని చివరయందుండు ఇనుపముల్లు: చూ, సిలాగ్రము; 8. వ్రణమునందు చీముపెడలెడు రంధ్రము. పా. 2, ఆ. 87; ఉ. హరి. 4, ఆ. 212. 9. నీరుపుట్టుతావు: సిల.

సెలకట్టియ. వై. వి గా-సెలకట్టె=శల్యకాష్ఠ. ఉ, హరి. 4, ఆ. 218: చూ, బాణము. 1; 2 బాణమువలె వేగముగాఁబాఱునట్టి శ్యేనము. స్వా. 4, ఆ. 57; జెలకట్టె (అనికొందఱు): చూ, శ్యేనము; అం. 5: చూ, ముప్పదిరెండాయుధములు.

సెలకట్టె వై. వి.=—పై —

సెలగ. దే. వి. 1. ఉపశాఖ: చూ, శాఖ. 1; వా. 2: (రూ-పలగ--సలగపాఱ) పాఱచిప్ప; 3: చూ, సలుగ. 1-2-3-4.

సెలగత్తి. ద్వ. వి. (సెలగు + కత్తి.) కల్లుగీఁచువాని కత్తి. అచ్చ. యు, కాం. 284: చూ, హేతి 4 (టిప్ప. 2.)

సెలగు. దే. స. క్రి: రూ-చెలగు-సెలవు, అఱపఱసేయు, ఉత్తరించు, కనుపుగొట్టు, కసిమసగు, కోరాడు, క్రొడాడు, గండ్రించు, చెక్కడచు, చెక్కాడు, చెక్కుచేయు, చోఁగఱగొను, చించు, చిందఱ వందఱచేయు, చిదుము, చీరు-చీఱు, చెండాడు, చెండుబెండాడు, చెలగు, చెల్లు, తఱుగు-తఱుపు, తీసివేయు, తుండించు, తునుమాడు-తున్మా

డు, తునుము-తున్ము, తెగఁగొట్టు, తెగవేయు, త్రెవు-త్రెవ్వు, త్రెవ్వటించు, దుమ్ము రేఁచు, నఱకు-నఱుకు, నుగ్గాడు, పరిమారుచు-పరిమార్చు, పాలాఁగు, ప్రియు, మురికొను, మొత్తు, రేయు, వందఱలాడు, విర్గు-విఱుగు, వేయు-వ్రేయు, వ్రక్కలించు. (సం) ఖండించు, ఛేదించు, దళించు. (చూ, వ్రక్కవాఱు.) తద్వి.—మిక్కిలిఖండించుటకు.—(సం) విదళించు. [శాఖ: చూ, శాఖ. 1.

సెలగొమ్ము. దే. వి. (సెలగ + కొమ్ము) ఉప

సెలగోల. ద్వ. వి. గొల్లవాఁడు పసులమేపెడు (దోలెడు) కోల. హరి. పూ. 5, ఆ, 255: చూ, సిల్లు

సెలపంది. ద్వ. వి. ఏదుపంది, ముండ్లపంది: చూ, సూకరము.

సెలపు. దే. వి: చూ, రూ-సెలవు. ఆం, భా. ద్వి. 192.

సెలపుండు. ద్వ. వి. నారికుఱుపు: చూ, వ్రణము.

సెలయు. దే. అ. క్రి. 1: చూ, విజృంభించు. పాండు. 1, ఆ. 201; స. క్రి. 2: ఏయు, కులుకు, చిదుము, చిమ్ము, చెలయు, తీయు, వయిచు-వైచు, విసరు, వేయు. (సం) ప్రయోగించు. (చూ, వైచు 1.)

సెలయూట ద్వ. వి. (సెల + ఊట): కొండయూట. (సం) ఉత్సము, ప్రస్రవణము. తద్వి.—ఊట, జెల, బుగ్గ, మొగ్గ.

సెలయేఱు. ద్వ. వి. పర్వతమునుండి పాఱెడు నది. పా. 2, ఆ. 87; స్వా. 4, ఆ. 37: చూ, నది (౯).

సెలవడు. వై. అ. క్రి. సెలవేయు: రూ-సెలవాఱు.

సెలవాఱు. ద్వ. అ. క్రి.—పై.—స్వా. 3, ఆ. 40.

సెలవి. వై. వి.=సృక్వి-స్రక్వి, ఓష్ఠాంత్య భాగము. పెదవిమూల. స్వా. 2, ఆ. 7: చూ, వాతెఱ.

సెలవిచ్చు. దే. స. క్రి. (సెలవు + ఇచ్చు) ఆజ్ఞాపించు. జై. 8, ఆ. 4: అంపు-అంపించు, అంపు, అనుచు (అన్చు), అనుపు, అనతిచ్చు-అనతియిచ్చు, కట్టుపాటుచేయు, నేమించు, పంచు, పంతగించు, పంపించు-పంపు, పంపువెట్టు, పనిగొను, పనిపంచు, పనుచు, పరమాయించు, పుచ్చు, పుత్తెంచు, పుప్పించు, పురమాయించు, పురికొలుపు, మందలించు, మొదలపెట్టు, వలయు, సాగవేయు. (సం) ఆజ్ఞాపించు, ఆదేశించు, కథించు, నియమించు, విధించు, శాసించు.

సెలవిల్లు. దే. వి. సెలనుబద్దలవిల్లు: రూ-సెలనువిల్లు.

సెలవు. దే. వి. 1. ఆజ్ఞ: అప్పణ-అప్పన, ఆఁక, ఆన, ఆనతి, ఉత్తరువు, కట్టడ, తోడు, దురా-దురాయి, పంపు, పని, పనుపు-పన్పు, పర్వానా, బరాతము, మొదల, రజా, హద్దు. (ఇం) ఆర్డరు, వారంటు. (హిం) హుకుం. (సం) అమ్, అనుజ్ఞ, అనుజ్ఞానము, అనుశాసనము, అపవాదము-అపవాదము, అభ్యనుజ్ఞ, ఆజ్ఞ, ఆజ్ఞప్తి, ఆజ్ఞాపనము, ఆదేశము, ఉమ, నిదేశము, నియమము, నియోగము, నియోజనము, నిర్దేశము, విధానము, విధాయకము, విప్రంభము, శాసనము, శాస్త్రము, శిష్టి, సంప్రేషము, సమయము, సమ్మతి, హవము, (అవ్య) అజ్, ఖలు, చ; 2. ఉపయోగము. భార. విరా. 1, ఆ. 239: చూ, పెరవు. 1; 3: చూ, ఆటవిడుపు. 2; స. క్రి. 4: చూ, రూ-సెలగు. హరి. 2, ఆ. 161. [4, ఆ. 522

సెలసు. దే. వి. ఒకరకముచెట్టు. పంచ. వేం.

సెలసువిల్లు. దే. వి: చూ, రూ-సెలవిల్లు.

సెలుకాలుది. వా. వి. ఒకరకముపుంజో. తద్వి.—కోడికి.—(సం) విష్కిరము, శిఖండి: చూ, పుంజో.

సెల్లా. వై. వి.=చేల. అంచుకమ్ములులేని తెల్లని బట్ట: చూ, వస్త్రము. [ఆది. 7, ఆ. 203.

సెల్లుఁడు. వై. వి.=శల్య. శల్యుఁడు. భార.

సెవ. వై. వి.=శిఖ: చూ, దూ-సెగ.

## సే

**సేకము.** సం. వి. అ. పుం. 1. చల్లుట: చూ, సంప్రోక్షణము. 1; 2. తడుపుట: చూ, స్నేహము; వై. వి.=శిఖ. (1) తాపము: చూ, సంతాపము; (2) ఉష్ణము. కంద. వేం. 1, అ. 688: చూ, వేఁడిమి.

**సేకరము.** వై. వి.=స్వీకార. సంగ్రహము: చూ, స్వీకారము. 2.

**సేకరించు.** దే. అ. క్రి. 1. అపాయమునుండి తేలు. స్కా. 4, అ. 115: తెప్పిఱిలు-తెప్పిఱిల్లు-తెప్పిఱిలు-తెప్పిర్లు-తేలు, సంబడించు-సంబళించు; వై. స. క్రి. 2.=సంగ్రహ. కూడఁబెట్టు. సంగ్రహించు: చూ, సంధించు 3.

**సేగి.** దే. వి. 1. అశుభము: చూ, హాని. 2; 2. దుఃఖము: చూ, శోకము; 3. ఆపద. రామా. 3, అ. 144: చూ, విపత్తు; 4. నష్టి. హరి. పూ. 5, అ. 238: తుట్టు, దండుగ-దండువ-దండుగు-దండువు, పాలి, పోకు, బొత్త, లుగసాను-లుగ్గాను, వడునుడి, వారడి. (సం) దండము, నష్టి. తద్వి.—1. కట్టింపు దండుగకు:-(సం) ద్విపాద్యము; 2. నాశము పొందినది:— అంతరితము, ఉపహతము, నష్టము, శుచి; 3. నాశము చేయఁబడినది.- ధ్వంసితము; ర. (వి) నాశమునకు:—చూ, సంస్థ. 3.

**సేచకము.** సం. వి. అ. పుం. 1. మబ్బు: చూ, మేఘము. 1; 2. చల్లునది. తద్వి.-1. చల్లఁదగినది:—ప్రకీర్యము; 2. చల్లఁబడినది:- అవకీర్ణము; 3. తడుపునది. తద్వి.—తడిసినది:—చూ, స్తిమితము.

**సేచనము.** సం. వి. అ. న. 1. చల్లుట: చూ, సంప్రోక్షణము. 1; 2. తడుపుట: చూ, స్నేహము; 3. ఓడలోఁజొచ్చిన నీళ్లు వెలికిఁ బాఱఁజిమ్మెడుబొక్కెనః చూ, పాత్రము. 6.

**సేతుకట్టు.** దే. వి. సాలెవానిసాధనము: చూ, సరి. 2 (మగ్గము.)

**సేతుబంధనము.** అం: చూ, అష్టవర్గము.

**సేతువు.** సం. వి. ఉ. పుం. 1. నీటికట్ట: ఆలి-ఆలి, బద్ధ్యము, దుర్గసంచరము, వరణము-వారధి, సంక్రమము. (తె) అడ్డకట్ట, అన-అనకట్ట-ఆనకట్ట, కట్ట, కట్టుఁగొమ్మ, పొర్లుకట్ట, సారువ. తద్వి.—1. మడికివేసిన గట్టు.—(తె) ఎక్కెము, కరగ, కురిమిడి, కురిమిడిగట్టు, గట్టు, గనిమ-గనిమె, నడవ, వరుజో; 2. కత్తువతో వేసినగట్టు.—కత్తువ-కత్తువ,కట్ట,గట్టు (ఇదికాలువ చెఱువులలో నగువానిగట్టు); 3. నీళ్లుపాఱుటకుఁ గట్టిన ఆనకట్ట:-ఘోటము; ర: చూ, లాకు; 4. వంతెనకు.—పిండిలము, వరణము, వారధి. (తె) అడ్డెడ, వంతెన; 2. ఉలిమిరి*: చూ, శ్వేతపుష్పము. [క్రమము.

**సేద.** వై. వి.=స్వేద. శ్రాంతి, బడలిక: చూ,

**సేదగొను.** ద్వ. అ. క్రి. బడలు. అచ్చ. అ. కాం. 40: చూ, వేసరు. 2.

**సేదదేరు.** వా. అ. క్రి. బడలికతీర్చుకొను: కుదురు, కోలుకొను-కోల్కొను, తిమ్మవడు, తేఱు, తేఱుకొను, నిమ్మళించు, రక్కొను-రెక్కొను.

**సేద్యకాఁడు.** ద్వ. వి. పైరుపెట్టువాఁడు: ఆరకాఁడు, కమతకాఁడు- కమతీఁడు-కమ్మతీఁడు, పంటకాఁపు, రయితు-రైతు. (సం) కర్షకుఁడు-కార్షకుఁడు- కార్షికుఁడు-కార్షుఁడు, కీనాశుఁడు, కుటుంబి, కృషకుఁడు-కృషికుఁడు, కృషాణుఁడు, కృషీబలుఁడు-కృషీవలుఁడు, క్రిష్ట, క్షేత్రాజీవుఁడు, వ్యవసాయి, సైరికుఁడు, హాలాయుధుఁడు, హాలి, హాలికుఁడు-హోలికుఁడు.

తద్వి.— విత్తెడువానికి.—వప్త. (తె) విత్తెడువాఁడు.

సేద్యము. వై. వి. పైరుపెట్టుట: కమతము-కమ్మతము, కరిసనము-కరిసెనము-కరిసెము-కర్షనము-కరిసె, కిసుక, తెగుబడి, దుక్కి, పంట, సాగు, సాగుబడి. (సం) అన్నృతము, కర్షణము, కృషి, కృష్టి, క్లేశము, ప్రమృతము, మహాధనము, వ్యవసాయము. తద్వి.—౧. తేలికదుక్కికి.– ఒరచాలుదుక్కి— ఒంటిచాలుదుక్కి; ౨. నీరాసరావంటకు.—పల్లపుఁబంట; 3. యజ్ఞార్థమైన దుక్కికి.—(సం) కర్షువు; ౪: రొంపిదుక్కి, కుదప; ౫: ఐలిదుక్కి; ౬: పంట, మహసూలు-మహసూలు; ౭. దున్ని సిద్ధము చేసిన పొలము: (తె) సేద్యము.

సేన. సం. వి. అ. స్త్రీ. 1: అనీకము, అనీకిని, ఉత్థానము, కటకము, చక్రము, చమువు-చమూవు, తంత్రము, దండము, దళము, ధట్టి, ధాటి, ధ్వజిని, పటలము, పతాకిని, పరివారము-పరీవారము, పృతన, బలము, వరూధిని, వాహిని, సాధనము, సైన్యము, స్కంధావారము. (తె) ఎట్టపోగు, కూటువ, చేపలము, చేరువ, తాణా, తత్తబడ, తుటము (తుట్టెము-తుట్టె-తుట్టెయ-తుట్టె, తుడుము), తోయము, దండము, దండు, దడము, దళా, దళము, దాఁటు, దాడి, దుమదారు, పటాలము, పరి, పాళియము-పాళెము, పొట్లము, ఫవుఁజో-ఫౌఁజో, బలువిడి-బల్విడి, మూఁక, మొన, రాణువ, లష్కరు, వాఁగు, వీడు, వెల్లువ, సంగడము, సవరణ-సవరణము, సిబ్బంది. తద్వి.—౧. సేనావిశేషములు—అక్షౌహిణి; అనీకిని; గణము; గుల్మము; చమువు; పత్తి; పృతన; వాహిని; సేనాముఖము. (చూ, సేనాలక్షణము) (వీని వివరములా యా పదములకడఁ జూడనగు); ౨. సేనాముఖమునకు.— ఇర, చమూముఖము, తలతంత్రము, నాసీరము, శిరము, సేనాగ్రము, సేనాముఖము. (తె) పడవలము, మునుము-మున్ము, మొన; 3. దండులోని అల్లరిజనమునకు.—(తె) పెండారివాఁడు; ౪. పితికిబలమునకు.—(తె) కూటువవాఁడు; ౫. యుద్ధసన్నద్ధసేనకు — ప్రచక్రము. (తె) కూరుమొన; ౬. చతురంగబలసేనకు.— (తె) పరి, పరిగమి (చూ, చతురంగములు, చతురంగము.); ౭. సేనవెనుక దండుకు.—కూలము, సన్నయము-సమున్నయము; ౮. ముందటనుండి రక్షించెడు సేనకు.–పార్ష్ణిత్రము; ౯. కలఁతపాఱిన సేనకు.—పింజలము; ౧౦. సేనాగ్రమునకు:—శిరము, సేనాగ్రము; ౧౧. సేన వెనుకటిదిక్కునకు:—ప్రతిసరము; ౧౨. సేన యొడ్డుటకు —చూ, వ్యూహము; వా. విశే. (1) బహుకాలపరిమాణము. "వాఁడువచ్చి సేనసేపైనది"; (2) ఎక్కువ, చాల. "వాఁడు సేనఅన్నము తిన్నాఁడు" "వాఁడు సేనమంచివాఁడు." (సేనా=చాలా.)

సేనము. దే. వి. రూ—చీనము-చీనాము. చిన్నయుంలి. బంగారునకు కడియుంలి (అనికొండఱు): చూ, సుత్తియ (వృత్తాదనము. 1.)

సేనాంగములు. అం: రథ, గజ, తురగ, పదాతి చతుష్టయము: చూ, అంగము. ౮ (చూ, నాలుగంకములు.)

సేనాగ్రము. సం. వి. అ. న. శిరము: చూ, సేన. 1-౧౦.

సేనాని. సం. వి. ఇ, ఈ. పుం. 1. కుమారస్వామి: చూ, స్కందుఁడు; 2. సేనాధిపతి, మహాసేనుఁడు: చూ, సైనికుఁడు.

సేనాముఖము. సం. వి. అ. న. 1. పడవలము: చూ, సేన.-1-౧-౨; మూఁడురథములు, మూఁడేనుఁగులు, తొమ్మిదిగుఱ్ఱములు, పదునేవురు కాల్బురునుగల సైన్యము: చూ, సేనాలక్షణము;

**సేనాలక్షణము.** అం. పత్తిమొదలక్షౌహిణిపర్యంతమైన సేనకుఁగలరథగజాశ్వపదాతి సంఖ్యావివరము.

"శ్లో. అక్షౌహిణ్యా మిత్యధికై । స్సప్తత్యా చాష్టభిశ్శతైః । సంయుక్తాని సహస్రాణి । రథానా మేకవింశతిః । ఏవమేవగజానాంతు । సంఖ్యాసంకీర్తితంబుధైః । పంచషష్టిసహస్రాణి । షట్శతానిదశైవతు । సంఖ్యాతా స్తురగాస్తజ్ఞై । ర్వినారథ్యై స్తురంగమైః । నృణాంశత సహస్రంతు । సహస్రాణినవైవతు । శతానిత్రీణిచాన్యాని । పంచాశత్తుపదాతయః ॥" ఇత్యక్షౌహిణీలక్షణముచ్యతే ॥

| | సేనపేరు | గజములు | రథములు | అశ్వములు | కాలిబంట్లు |
|---|---|---|---|---|---|
| 1 | పత్తి | ౧ | ౧ | ౩ | ౫ |
| 2 | సేనాముఖము | ౩ | ౩ | ౯ | ౧౫ |
| 3 | గుల్మము | ౯ | ౯ | ౨౭ | ౪౫ |
| 4 | గణము | ౨౭ | ౨౭ | ౮౧ | ౧౩౫ |
| 5 | వాహిని | ౮౧ | ౮౧ | ౨౪౩ | ౪౦౫ |
| 6 | పృతన | ౨౪౩ | ౨౪౩ | ౭౨౯ | ౧౨౧౫ |
| 7 | చమువు | ౭౨౯ | ౭౨౯ | ౨౧౮౭ | ౩౬౪౫ |
| 8 | అనీకిని | ౨౧౮౭ | ౨౧౮౭ | ౬౫౬౧ | ౧౦౯౩౫ |
| 9 | అక్షౌహిణి | ౨౧౮౭౦ | ౨౧౮౭౦ | ౬౫౬౧౦ | ౧౦౯౩౫౦ |

**సేపు.** వా. వి. కాలము: చూ, సమయము. 1. (అంత, ఇంత, ఎంత, కొంత, ఇంచుక, చాల, గంట మున్నగుపదములు సేపుతోఁజేరి కాలనిర్ణయమును సూచించుచున్నవి.)

**సేబాసు.** దే. అవ్య. ప్రశంసనార్థకము. "క. సేబాసు బళానినున్." కృష్ణా. 3, ఆ: రూ–సెబాసు-సబాసు- శాబాసు, అజ్జ, అజ్జిరె– అజ్జిరే– అజ్జొరె-అజ్జొరే, (మి) అఝో–అఝోరె–అఝోరే; అద్దిరి- అద్దిరయ్య, అద్దిర, అరె–అరే- అరె, అహాను-హసాను, ఎ-ఏ, ఓహో-ఓహోహో, ఓహోరె-ఓహోరే, ఔ, చేంగుబళి, చేఁగు-చేఁగురె-చేఁగురే, పురె-పురే, బలా-బలారా-బలారె-బలారే, బలే, బళా-బళారె-బళారే, బళి-బళిర-బళిరయ్య-బళిరా-బళిరె-బళిరే-బళీ-బళీరె-బళీరే-బాపు-బాపురె-బాపురే, మజే-మజో-మజ్జి-మజ్జిరె- మజ్జిరే-మజ్జో-మజ్జో రె-మజ్జోరే, (మి) మఝో; మమ్మ-మమ్మరె-మమ్మరే-

మమ్మా-సమ్మారె-మమ్మారే, మా, మాయా, మాయూరె-మాయూరే, మెర, మేల్-మేలు, రె-రే. (సం) తావత్, భల్లారె-భల్లారే, భళిరె-భళిరే. తద్వి:—చూ, ప్రశంసార్థకములు.

**సేమంతి.** సం. వి. ఈ. స్త్రీ. 1.=చేమంతి*: రూ—సేమంతిక, సేవంతి, శతపత్రిక. (తె) చేమంతి-సేమంతి; వై. వి. (1)=సేవంతి*: చూ, సేమంతి. 1; తద్వి.—౧. రక్తసేవంతిక. (తె) ఎఱ్ఱచేమంతి; ౨. కురంటకము. (తె) పచ్చచేమంతి. *.

**సేమంతిక.** సం. వి. అ. స్త్రీ.=చేమంతి.-పై.-

**సేమము.** వై. వి.=క్షేమమ్. 1. బాగు: చూ, శుభము. 1; 2. ఉన్నది చెడకుండుట.

**సేరి.** దే. వి. 1. హెచ్చువరిమితిగల సాగుబడి: రూ-సేరీ; 2. ఈనాముకాని పొలము (శ. ర.): రూ—సేరీ

**సేరీ.** వా. వి.—పై.—

**సేరు.** దే. వి. 80 తులముల యెత్తువడి: కుడుపము, సవల, మాన-మానిక-మానికె, ముంత. (సం) అంజలి, కుటపము, కుడపము-కుడవము, మానము. తద్వి.-కుడపపరిమాణము.—మానెడు. (వీసెకు సేర్లు 5. సేరుకు ఫలములు 8. ఫలమునకు తులములు 3; సేరు=80 డబ్బుల పడియెత్తు; కుంచెము=4 సేర్లు అనికొందఱు.)

**సేల.** వై. వి.=చేల: చూ, వస్త్రము. యు. 2, అ.98.

**సేలు.** దే. వి: చూ, రూ-సాలు. 1-2-3; అం. 4: చూ, సేలము. 4.

**సేవ.** సం. వి. అ. స్త్రీ. కొలువు: అన్వాసనము, ఆలోకము, ఉపచారము, ఉపస్థానము, ఉపాసన-ఉపాసనము, ఉపాస్తి, చాటూక్తి, పరిచర్య, పరిచారము, పరీష్టి, శుశ్రూష, శ్లాఘ, సేవనము. (తె) ఉడిగము-ఊడిగము-ఊడియము-ఊడెము, కొనియాట, కొట్నము, కొలువు-కొల్వు, చాకిరి, సినువరకము. తద్వి.—౧. కైంకర్యమునకు:-(సం) భక్తి, భజన-భజనము; ౨. మిక్కిలి సేవకు:—పింజలము-సముత్పింజలము; 3: శ్వవృత్తి. (తె) నవుకరి (నౌకరి-నవ్ఖరి-నౌఖరి.); ४: భిక్ష-భిక్షము; అం. 2: చూ, వృత్తులు (మనుజ వృత్తులు); వై. వి. (1) సినువరకము. ఆం, భా. ద్వి. 178: చూ, సేవ. 1; (2): చూ, సంబగము; (3)=సేవికా: చూ, సేవిక. ఆం, భా. ద్వి. 255.

**సేవంతి.** సం. వి. ఈ. స్త్రీ.=చేమంతి*: చూ, రూ-సేమంతి. (సేవంతిక అని కొందఱు.)

**సేవకము.** సం. వి. అ. పుం. వీణకరివ, పరిసేవకము: చూ, స్వరము 2. (చూ, వీణాదండము; వీణ. ౭౨.)

**సేవకుఁడు.** సం. వి. అ. పుం: అనుజీవకుఁడు, అనుజీవి, అర్థి, ఉపాసకుఁడు, కర్మకరుఁడు, కర్మి, కింకరుఁడు, కుర్వంతుఁడు, కుర్వాణుఁడు, ఖరుఁడు, గుప్తి, గోప్యకుఁడు, గోప్యుఁడు, చేడకుఁడు, చేడుఁడు, చేలుకుఁడు, జీవకుఁడు, దాసుఁడు, నియోజ్యుఁడు, నిర్వాణుఁడు, పరిచారకుఁడు, ప్రేష్యుఁడు, భటుఁడు, భృత్యుఁడు, వంటుఁడు, సేవి.(తె. ప):—అడియరి, అలెగాఁడు, ఊడిగీఁడు, కొలువుకాఁడు-కొలువుడుకాఁడు-కొల్వుడుకాఁడు, గుండఁడు, గులాము, జీతగాఁడు, డింగరీఁడు (డింగరుఁడు), నవుకరు, (నవ్ఖరు-నౌకరు-నౌఖరు), పనివాఁడు, పాఁత, బంటు, బంటౌతు, (బంటౌతు), బానసీకుఁడు-బానసీఁడు, బోడిక, లెంక-లేఁక, వరవు, వరవుఁడు. తద్వి.—౧. పాదసేవకునకు.—(తె) బానసీకుఁడు-బానసీఁడు; ౨. కుత్సితసేవకుఁడు:—కసేవకుఁడు; 3. కుదువయుంచిన బానసీకుఁడు:—ఆడత్తుఁడు. (తె) లంకమానిసి; ४. సుంకరికిందిబంటు: (తె) కోలుకాఁ

డు; ౫. పంచేనుకాఁడియుండు సేవకుఁడు (తె) పడిగాపు; ౬. పెంపుడుబంటు.—పరజాతుఁడు-పరాచితుఁడు, పరిస్కందుఁడు, పరైధికుఁడు; ౭. పూజచేయువానికి:—చూ, పూజారి. 1; ౮. విష్ణుపూజచేయువానికి:—చూ, పూజారి. 2; ౯. శివార్చకునకు:—చూ, పూజారి. 3; ౧౦. పోలీసు బంటోతునకు.—దండపాశికుఁడు. (తె) పోలీసు; ౧౧: చూ, విధేయుఁడు; ౧౨. చిల్లరపనులుచేయు బంటుకు:—(తె) మేటి; విణ. 2. కొలుచేవాఁడు.

సేవకురాలు. మి. వి. దాసి, తోటు: చూ, పరిచారిక. (చూ, స్త్రీ) (చూ, దాసి.)

సేవధి. సం. వి. ఇ. పుం. రూ-శేవధి: చూ, నిధి. 2.

సేవనము. సం. వి. అ. న: 1. కొలువు: చూ, సేవ. 1; 2. (సీవనము అనికొందఱు.) బట్ట కుట్టుట: చూ, స్యూతి.

సేవన్యావర్తి. అం: చూ, అశుభావర్తములు.

సేవి. సం. వి. న్. పుం. కొలువుడుకాఁడు: చూ, సేవకుఁడు.

సేవించు. సం. స. క్రి: ఉపచరించు, ఉపాసించు, పరిచరించు, భజించు, సంభజించు, సంభావించు. (తె) ఓలగించు, కొలుచు.

సేవిక. సం వి. ఆ. స్త్రీ.=సేవియ. నై. 6, ఆ. 20: చూ, భక్ష్యము.

సేవితము. సం. విణ. సేవింపఁబడినది (కొలువఁబడినది): జుష్టము, వనిత, నిషేవితము. తద్వి.—సేవించునది:- భజమానము.

సేవితుఁడు. సం. విణ. సేవింపఁబడినవాఁడు: ఉపచరితుఁడు, ఉపాసితుఁడు, వరివసితుఁడు-వరివస్యితుఁడు-వరివస్సితుఁడు, శ్రితుఁడు

సేవియ. వై. వి. రూ-సేవె=సేవికా. వై. 8, ఆ. 204: చూ, సేవిక.

సేవె. వై. వి.=:చూ, సేవియ, య. 3, ఆ. 83.

సేవ్యము. సం. వి. అ. న.=చవ్య. 1. వట్టివేరు*: అభయము, అమృణాళకము - అమృణాళము., అవదాహము, ఇష్టకాపథము, ఉశీరము-ఔశీరము, కంభువు, నలదము, మృణాలము, లఘులయము, లయము, లాజము, లామజ్జకము, సీతోసీరము. (తె) వటివేరు-వట్టివేరు, అవురుగంటివేరు. తద్వి.—౧. తెల్లవట్టివేరునకు:-జలాశయము, లామజ్జకము. (అని కొందఱు): (తె) తెల్లవట్టివేరు; ౨. నీరు వట్టివేరునకు: అమృణాళకము_అమృణాళము, అవదాహము, ఇష్టకాపథము, జలాశయము, లఘులయము, లయము, లామజ్జకము, శీఘ్రము, సేవ్యము (దీనిని తెల్ల వట్టివేరు అని కొందఱు.); 2. చవ్యకము*: చూ, కరికణావల్లి; విణ. 3. సేవింపఁదగినది: జిష్యము, భజిష్యము; దే. వి. (1) దున్ని సిద్ధముచేసిన పొలము: సేద్యము.

సేవ్యుఁడు. సం. విణ. ఉపాసింపఁదగినవాఁడు: ఉపాస్యుఁడు. తద్వి.—పరిచర్యచేయువాఁడు:- పరిచార్యుఁడు.

సేస. వై. వి. బ. 1. అక్షతలు. వసు. 6, ఆ. 28. చూ, సేసఁబ్రాలు; 2. అక్షతలను ధాన్యము: చూ, స్తంబకరి(ధాన్యము); వై. వి 3. కేశవీధి, పాపట. (సం) కేశపద్ధతి, సీమంతము.

సేసఁబ్రాలు. ద్వ. వి. తలఁబ్రాలు. (చూ, బియ్యము.) తద్వి—౧. పీనుఁగునోటవేసెడు బియ్యము:- వాతి బియ్యము; ౨. అనుగ్రహించియిచ్చిన అక్షతలులోనగునవి:—(సం) శేష; 3. ఎపటిపోఁతలుగాదంచిన బియ్యము:_సడింపులు; ౪. పొట్టువీడివీసనిబియ్యము: - మెతికలు-మెతుకులు; ౫: లక్క పాడి, లక్క బియ్యము; ౬: సగ్గు బియ్యము.

సేసకొప్పు. వ్య. వి. కొండెసిగ: చూ, సిక.

సేసలు. వై. వి. బ.=శేష: చూ, సేస. 1-2.
సేళము. దే. వి. శారంధి, సేరింకణము*: చూ, వన్నెకద్రువు.

# సై

సై. వై. ఉ వ. రూ-సయి.=సహా. సహార్థకము. "సైదోడు" మొ. (చూ, సైకము)
సైంధవము. సం. వి. అ. పుం, న. 1. ఇందుప్పు: చూ, లవణము. 1; పుం. 2. గుఱ్ఱము: చూ, హయము; విశే. 3. సింధువునఁ బుట్టినది; అం. 4: చూ, టక్కజ భాషలు.
సైంధవల్ద్దు. జా. అడ్డము. (పానకములోని పుడక వంటిది.)
సైంధవలవణము. సం. వి. అ. పుం. 1: చూ, సైంధవము. 1; అం. 2: చూ, క్షారములు.
సైంధవవరాటి. అం: చూ, వరాట్యుపాంగములు (అంగము. 9.)
సైంధవి. అం. 1: చూ, పంచమజభాషలు; 2: చూ, మాళవ కైశికజభాషలు; 3: చూ, భిన్న షడ్జకజభాషలు. [రాహువు. 1.
సైంహికేయుఁడు. అం: రాహుగ్రహము: చూ,
సైఁచు. వై. అ. క్రి, స. క్రి.=సహన. రూ-సయిచు. 1. ఓర్పుకొను: చూ, సహించు; 2. రుచించు; చూ, సంధించు. 2; స. క్రి. 3.=సహన. ఓర్పు: చూ, శాంతించు.
సైఁదము. దే. వి. గోదుమపిండి: రూ-సయిఁదము. [చూ, సహనము. 1.
సైఁపు. వై. వి. ఓర్పు. శాంతము, రూ-సయిఁపు:
సైఁపుడు. వై. వి. —సై.—(రూ-సయిఁపుడు.)
సైకతము. సం. వి. అ. న. 1. ఇసుకదిబ్బ: చూ, భూమి. 1; 2. ఇసుకనేల: చూ, భూమి. 1. [(తె) ఇసుకదారి.
సైకతశాకము. సం. వి. అ. న. ఒకానొకకూర:
సైకము. దే. వి. 1. రూ-సయికము. విజ. 2, ఆ. 48: చూ, స్వల్పము; విశే. 2. సూక్ష్మమైనది: (సం) అగురువు, కనిష్టము. (తె) చిన్నది; తద్వి:-౧. సన్నమైనది :- పలుచే; ౨. (విశే.) పలుచేసైనది:- పలచే. పలుచే, బద్ధ.
సైకిలు. వా. వి. రూ-సయికిలు, బయిసికిలు— బైసికిలు (చూ, బండి.)(టైయిసికిలు=మూఁడుచక్రములబండి)
సైగ. వై. వి.=సంజ్ఞ. 1: రూ-సయిగ, బాస, మంతనము. (సం) సంకేతము, సంజ్ఞ (కంటితోను చేతితోను, తలతోను, ఒకవిధమైన స్వరముతోను చూపెడి ఇంటువులు సైగలనఁబడును.) తద్వి.—౧. చేసన్న, సన్న. (సం) సన్య-సన్య; ౨. కనుసైగకు.—కన్నన్న, జోద; 2: చూ, రహస్యము. తద్వి. ౧.-రహస్యముసకు. (సం) వృత్తాంతము, సమయము; ఉహస్యార్థమందు :-(వి) అస్పష్టత, అవ్యక్తము, ఉపహ్వారము; (విశే) అస్పష్టము, అస్ఫుటము; (అవ్య) ఉపాంశు. (చూ, రహస్యము.)
సైడ్డు. వా. వి. రూ-సయిడ్డు: చూ. నూరెలు. 1.
సైతము. వై. అవ్య.=సహిత. రూ-సయితము. (డ్రై) ఒకట-ఒక్కట-ఒకొట - ఒక్కొట, కూడ, తో-తోడ - తోడుత - తోడుతో, తోడుతోడ- తోడ్తో- తోడ్తోడ, మొగము. (సం) ను, సహ-సహా, సహితము, సాంవ్రితము. [డునది: చూ, నది.
సైతవాహిని. సం. వి. ఈ. స్త్రీ. బాహుద యను
సైతాను. వా. వి. రూ-సయితాను. 1. పిశాచములకుఅధిపతి; 2. వెంటనంటి వదలని వాఁడు. [సహోదరుఁడు. 1.
సైదోడు. ద్వ. వి. రూ-సయిదోడు: చూ,
సైద్ధాంతికుఁడు. సం. విశే. సిద్ధాంతము తెలిసిన వాఁడు: చూ, సాంవత్సరుఁడు.
సైనికుఁడు. సం. వి. అ. న. 1: ఖడ్గికుఁడు.

దండనాయకుఁడు, దళపతి, ధ్వజి, వాహినీ పతి, సేనాధిపతి. (తె) గమికాఁడు, చేరువ కాఁడు, దణాయఁడు, దణి-దణియ-దణె, దళపతి-దళవాయి-దళ్వాయి, దొర, పడ వాలు - పడాలు, మొనకాఁడు, మోటు కాఁడు, సోల్జరు. తద్వి..౧. గొప్పసేనగల వాఁడు.- మహాసేనుఁడు; ౨. విష్ణు సేనాధి పతికి.-విష్వక్సేనుఁడు; 3. చిన్న సేనకు అధి పతికి - (తె) జెంగిలి, జెంగిలిగమికాఁడు; విశే. 2. సేనతోఁ జేరినవాఁడు.

సైను. వా. వి. రూ-సయిను: చూ, వస్త్రము.

సైన్సు.వా.విశే-రసాయనశాస్త్రసంబంధమైనది.

సైన్యము. సం.వి.అ. న రూ-సైనికము. 1. సేన తోఁగూడియుండుబలము (అనికొండదలు): చూ, సేన. 1; పుం. 2. కృష్ణుని తేరి గుఱ్ఱ ములలో నొకటి: చూ, హయము. అం. 3: చూ, రథ్యములు; విశే. 4. సేనతోఁగూడినది

సైమంతికము. సం. వి. అ. న. కుంకుమపువ్వు: చూ, వహ్నిశిఖము. 1.

సైరంధ్రి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, గట్టి వాలు; 2. అంతఃపురకావలికత్తె: చూ, స్త్రీ; 3. సంకరజాతిఆఁడుది: చూ, స్త్రీ.

సైరణ. వై. వి.=సహన. రూ-సయిరణ: చూ, సహనము. 1. [నిర్వ. 3, ఆ, 78.

సైరించే. వై. అ. క్రి: చూ, రూ-సయిరించే.

సైరికము. సం. వి. అ. పుం. 1. దుక్కిటె ద్దు: చూ, (చూ, హాలికము. వృషభము. 1-౩౯); విశే. 2. సీరసంబంధమైనది (సీరము=నాఁగలి). [చూ, సేద్యకాఁడు.

సైరికుఁడు. సం. వి. అ. పుం. హాలికుఁడు:

సైరిభము. సం. వి. అ. పుం. దున్నపోతు:కటా ర్ధము, లాలికము, పీరస్కంధము. తద్వి: ౧. గవలమునకు.-సైరిభము (అనికొండదలు), కానరము. (తె) కారుపోతు-కాఱుపోతు- కాఱోఁతు. కాఱెనుఁబోతు, కాఱుదున్న: (చూ,మహిషము.1-౨); ౨. అడవిదున్నకు.- వనమహిషము. (తె) అడవిదున్న: (చూ, మహిషము); 3.నాకము: చూ, స్వర్గము.

సైరేయకము. సం. వి. అ. పుం. తెల్లగోరంట*: చూ, సహా. 2; 2. ముల్లుగోరంట*: చూ, సహా. 2.

సైలరు. వా. వి. ఓడమీఁదపనిచేయువాఁడు.

## సొ

సొంటి. వై. వి.=శుంఠి. ఎండినఅల్లము, పక్వ ముచేసి యెండించిన అల్లము: (సం) ఊష ణము-ఊషణము, కటుభంగము-కటుభంగ ము-కటుభద్రము, కటూత్కటకము-కటూ త్కము, కఫారి, జనార్దనము, నాగరము, మహౌషధము-మహౌషధి, విశ్వభేషజము, విశ్వము, శుంఠి, శొంఠి. తద్వి.—చూ, శృంగబేరము.

సొంటిపిక్క. వా. వి. పిక్క తొడలోనగు చోట్లను వ్రేళ్లతో నొక్కి కదుముగట్టునటుల చేయుట: తొడపాశ(సె)ము.

సొంటు. వై. వి.=శుంఠ. తప్పు: అయిపు-విపు, అవగడము, అగడము, ఎగ్గు, ఒప్పమి, కల్ల, కీడు, గొడవ, జోలము, డొగరు,తప్పితము- తప్పిదము,తప్పు, తీఁపురము, దబ్బఱ, దుండ గము, దుండతకము, దుడుకు, దోసము,నెప ము-నెవము-నేవము, నెరసు, నేరమి-నేర ము, వంక, సొడ్డు. (సం):—అంకము, అక కర్ణము, అత్యయము, అనయము, అపరాధ ము, అవకటము, అగము, ఏనము-ఏనస్సు, కిల్బిషము, ఛిద్రము, జఘనము, దంభము, దోషము, మంతువు. తద్వి.—౧. పరిమాణ ముచేసి తప్పుచెప్పినసేరము.—(సం) అపరి

మాణము; 3. పెద్దలయెడలచేసినతప్పు:—(సం) అపచారము. [సొతంతరము

సొంతము. వై. విశే.=స్వతంత్రి: చూ, రూ-

సొంపిలు. దే. అ. క్రి. రూ-సొంపిల్లు. అందగించు, సొంపగు: చూ, రమ్యమగు.

సొంపిల్లు. దే. అ. క్రి.—పై.—

సొంపు. దే. వి. 1. ప్రసన్నత: చూ, సమీచీనము. 2; 2. కాంతి. ఆం, భా. ప్రి.80: చూ, వెలుతురు. 1; 3. ఆనందము: చూ, సంతోషము. రామా. 4, ఆ. 8: 4. సుఖము: చూ, సంతోషము. రామా. 5, ఆ. 182; 5: చూ, సౌందర్యము; 6: చూ, సమృద్ధి. మార్క. 8, ఆ. 207. [చూ, సొగటు.

సొక్కు. వై. వి.=సుఖ. ఇంచుక విపరీతస్మృతి:

సొగటము. ద్వ. వి. బ. పగడాలపాల: చూ, వ్యవహారము. 4-?-౬. [—పై—

సొగటాలు. ద్వ. వి. బ. (సొగపు + ఆటలు)

సొగటు. దే. వి. (అని. 3, ఆ. 122): సొక్కు—చొక్కు, వాడు. (సం) క్లమథము, క్లమము, మ్లాని. (ఇవి స్మృతియందును వర్తించును.) [ఆ. 149: చూ, విస్మృతి.

సొగపు. వై. వి.=సుఖ. పారవశ్యము వై. 3,

సొగయిక. వై. వి.=సుఖ.—పై.—

సొగయు. వై. అ. క్రి.=సుఖ. రూ-సొగియు. 1. చొక్కు. పరవశత్వమునొందు. భార. ఉద్యో. 4, ఆ. 329: చూ, విస్మృతినొందు; 2 మూర్ఛిల్లు. మార్క. 6, ఆ. 203: చూ, సొమ్మసిల్లు.

సొగసు. వై. వి. 1. యౌవనాదుల వలనఁగలుగు గర్వచేష్ట: ఆం, భా. ప్రి. 133: చూ, విలాసము. 2; 2: చూ, సౌందర్యము; 3: చూ, సొగపు.

సొగసుఁగాంచు. వా. అ. క్రి: ఇంపొలయు.

సొగసుకత్తె. వై. వి. 1. విటకత్తె: చూ, స్వైరిణి; విశే. 2. అందకత్తె, అందకత్తియ, రూపరి, రూపసి: చూ, స్త్రీ.



సొగసుకాఁడు. ద్వ. వి. 1. విటకాఁడు: చూ, విటుఁడు; విశే. 2. అందగాఁడు: చూ, సౌందర్యవంతుఁడు. [లక్ష్మీ, 1. ఆ.

సొగియించు. వై. అ. క్రి: చూ, సుఖించు.

సొగియు. వై. అ. క్రి.=సుఖ. 1. ఇంపగు: వసించు; 2 స్లానముగు, వాడు. ఆం, భా. కృ. 107: చూ, సుక్కు. 14.

సొచ్చెము. వై వి. పెచ్చు: చూ, హెచ్చు. 1; 2 =స్వచ్ఛ-చోక్ష. నిర్మలము, గరగర: చూ, సమీచీనము. 2; 3.=చోచ. మిగులు: చూ, శేషము. 1; విశే. 4. మిగిలినది: చూ, శేషము. 1. [స్నము: చూ, సాదము. (1).

సొజ్జె దే. వి. బియ్యము వేఁచివండిన యొ

సొజ్జెబూరె. ద్వ. వి: చూ, భక్ష్యము. కళా. 7, ఆ. 81. [హం. 2 (వింత).

సొజ్జెము. వై. వి.=చోద్య. సోద్దెము: చూ,

సొటసొట. దే.వి: నకనకలు, పలపలన-పల్పలన.

సొటసొటలాడు. వా. అ. క్రి: చూ, సొటసొటవోవు.

సొటసొటవోవు. దే. అ. క్రి ఎండు: రూ-సొటసొటలువోవు, అడుగంటు, అలు, ఇంకు, ఇగురు-ఇవురు, ఇసుకు-ఇము కు-ఈఁకు, ఈచు, ఉజ్జిగిలు (ఉజ్జగిల్లు), ఎండు, కాటువోవు, క్రొల్లవడు, చెండు, డిందు, డొంకు, డొందు, తడితీయు, దయ్యు, నవయు, నీరింకు, బక్కటిలు-బక్కటిల్లు, మడుకు, ముక్కు, వక్కు, వట్టు, వడియు. (సం) శోషించు-శోషిల్లు, వారించు. తద్వి:—౧. చిక్కు అనుటకు.—ఉడుగు, ఉఁవేవడు, ఊచఁపోవు, ఊసరిల్లు, ౭.కుడుకఊచు, క్రియ్యు, కృియ్యఁబాఱు, కృియ్యు, చిక్కు, డయ్యు, తీయు, త్రిక్కువడు, నకనకఁబడు, నకనకలాడు, నకనకలుగుడుచు-నకనకల్లుడు చు, నవయు, పీఁకువాఱు, బక్కటిలు-బక్కటిల్లు, వక్కు, వట్టు, వడియు, సన్నవాఱు,

సొటసొటఁబోవు- సొటసొటలుఁబోవు. (సం) కృశించు; ౨. కొంచెపడుఅనుటకు.—ఇఱియు, కొంచెపడు, మందగించు, వలియు, సన్నగిలు-సన్నగిల్లు,సన్నవాఱు.(సం) కృశించు,మందీభవించు.(ఎండు-చిక్కు-కొంచెపడు వీటి పర్యాయములు గూడదీనికిఁజెంద వచ్చునని కొందఱు). [3, ఆ. 62.

సొటసొటలువోవు. దే. అ. క్రి.—పై.—విజ.

సొట్ట. దే. వి: రూ-చొట్ట కుంటి-కుంటు.

సొట్టపడు. దే. అ. క్రి: కుంటుపడు.

సొడ్డు. దే. వి. 1. న్యూనత. సా. 2, ఆ. 108: అచ్చిక-అచ్చికము, అరవాయి, అఱ-అఱగొఱ, ఒచ్చెము, ఒఱ్ఱు, కడమ, కీడుపాటు-కీడ్పాటు, కీఱ, కుందకము, కుందు, కొంచియము-కొంచెము, కొడ-కొదవ, కొదుక, కొఱ, కొఱఁత, కొఱఁతపాటు, గఱగొఱ, గుటికొండి, చేవుక-చొక, డిందు, డిగు-డిగ్గు-డిగుడు-డిగ్గుడు-దిగుడు-దిగ్గుడు-దిగువాయి, తక్కు, తక్కువ, తక్కువపాటు, తగ్గు, తగ్గుపల, నిముకళా, నులును, పొచ్చెము, బెరికి, మట్టము, మట్టు, ములుచే-ముల్చె, మొఱక, లులి, లొచ్చె, లొజ్జె, లొనుకు, లొఁకుప(లొక్కు),లొటు, విన్నన, వెలితి-వెల్తి. (సం):—అపకర్షము, అపచయము,అపచితి, అపహారము, ఇతరము, క్షయము, క్షియ, లుక్కు, లులి, లోపము, హైన్యము. (విణ) నీచము, న్యూనము. (అవ్య) ఊన. తద్వి. ౧: తొఱ్ఱి,రిక్త, పీసర-పీసరము, పిలితి-పిల్తి, వా. 2. ముందుగతినువాఁడుపందెగానితో ననెడుమాట."నీమీఁదనేనుసొడ్డు వేసితిని";వై.వి. 3=శౌంఠ్య: శుంఠత్వము, మూఢత్వము: చూ, శౌంఠ్యము;4=శౌఁఠ్య తక్వ: చూ, సొంటు

సొతంతరము. వై. వి.=స్వతంత్ర. 1: చూ, స్వతంత్రము; 2 లత్క్యములేమి, నిర్లక్ష్యము

సొత్తు. వై. వి.=స్వత్వము. 1. హక్కు: చూ, స్వతంత్రము; 2.=సత్వమ్. సొమ్ము: చూ, హిరణ్యము. 3.

సొద. వై. వి.=చితా. పీనుఁగును గాల్చుటకుఁ జేర్చిన కట్టెలులోనగువాని ప్రోగు: చూ, శ్మశానము.

సొన. దే.వి. 1.గుడ్డులోనిజెన:రూ-జిన-జెన; 2. బెండలోనగువానిమీఁది నూఁగు. స్వా. 6, ఆ. 27: చూ, సితాగ్రము; 3. ఊటకాలువ: చూ, ప్రోదిని (నది. (౧౧).); విణ. 4.=స్రవణ. స్రవించునది.

సొనచిక్కుడు. దే. వి. ఉలవకాయలవలెకాసెడి ఒకానొకచిక్కుడు. (గూ, చిక్కుడుకుటుంబము)

సొనాయి. వా. వి: చూ, గూ-సొన్నాయి.

సొన్న. వై. వి.=స్వర్ణమ్. (రూ-సొన్నా-సొన్నము.హొన్ను.) 1. బంగారము: చూ,లోహము. 1; 2. అర్ధదీనారము,మాడ. విజ. 2, ఆ. 8: చూ, సువర్ణము. 2.

సొన్నము. వై. వి.=—పై.— (బంగారుకు-విజ. 2, ఆ. 88; మాడకు - జై. 8, ఆ 194.)

సొన్నా. వై వి.=—పై.—(వృత్తియందు మువర్ణలోపమును అంత్యవర్ణమునకు దీర్ఘంబును నగు. ("సొన్నాటంకము.")

సొన్నపట్టెరుమాలు. వా. వి. ఒక రకము రుమాలు: చూ, రుమాలు. [చూ, వీణ. ౫౧.

సొన్నాయి. వా. వి: రూ-సనాయి-సొనాయి:

సొన్నారి. వై. వి. (సొన్నము+అరి)=స్వర్ణకార. అగసాలెవాఁడు: చూ, స్వర్ణకారుఁడు (ద్వి. అని. శ. ర). (వైకృత దీపికలో వై. అని శ. ర.).

సొపాదాబ్రాహ్మణులు. అం: చూ, మహారాష్ట్రులు. (సామవేదులు, ద్రావిడ్యయణసూత్రీయులు, తాటిచెట్ల పైరును బెట్టెదరు. ఇతర బ్రాహ్మణులు వీరితో సహపంక్తి

భోజనాదులను చేయునుగాని నీళ్లుపోశ్రియు త్రాగుసురు.) [2: చూ, హృద్యము.

సాబగు. వై. వి. 1.=శుభగ: చూ, సౌందర్యము;

సాబగుఁడు. వై. వి. 1: చూ, విటుఁడు; 2.= శుభగ. భార. అర. 6, ఆ. 160: చూ, సౌందర్యవంతుఁడు.

సాబను. దే. వి: బడబమోలు.

సామక. వై. వి.=శ్రమ: చూ, సామ్మ.

సామ్మ. వై. వి.=శ్రమ-మూర్ఛ: (చూ, గోగ్రము. 1-౨౨) అరసాపు, ఒల్లము. కల-కళ, కళబుట్టుట, చొక్కు, బవిళి-బాళి, బ్రమరి, మెయిమఱువు-మేమరు (ఱు)పు, మమాశము, సామక, సారగు-సారుగు, సాలగు-సాలపు, సాలిమిడి. (సం): కశ్మలము, నిర్వేశము, ప్రతిఘము, ప్రళయము, మూర్ఛ, మోహనము, మోహము. తద్వి.—౧. కాకితీపు, కాకిసామ్మ; ౨. మిక్కిలి మూర్ఛనొందుటకు.—(సం) సమ్మూర్ఛనము. (చూ, విస్మృతి.) [అచ్చ. యు, కాం. 190.

సామ్మగొను. ద్వ. అ. క్రి: చూ, సామ్మసిల్లు.

సామ్మల్ఁబోవు. ద్వ. అ. క్రి.—వై.—అం, భా. ద్వి. 109. [6, ఆ. 153.

సామ్మవోవు. ద్వ. అ. క్రి.—వై.—హరి. పూ.

సామ్మలవోవు. ద్వ. అ. క్రి.—వై.—ఉ, హరి. 4, ఆ. 242.

సామ్మసిలు. వై. అ. క్రి: రూ—సామ్మసిల్లు, ఎడఁజెందు, ఒల్లఁబోవు, కళఁబుట్టు, కొఱవోవు, చొలయు, తాళితాఁకు, బాహిరపోవు, బిమ్మటివోవు, మైమఱచు, సాగయు, సామ్మగొను, సామ్మలవోవు-సామ్మవోవు, సారుగు, సాలయు, స్రుక్కు. (సం) మూర్ఛిల్లు.

సామ్మసిలినవాఁడు. ద్వ. వి: అంగవికలుఁడు, అపస్మారి, మూర్ఛాలుఁడు, మూర్ఛితుఁడు, మూర్తుఁడు.

సామ్ము. వై. వి. 1: చూ, భూషణము. 2. 2.= స్వమ్. ధనము: చూ, హిరణ్యము. 3; 3. గోధనము. అచ్చ. బాల, కాం. 88: చూ, హిరణ్యము. 3; 4. అధీనవస్తువు. హరి. ఉ. 6, ఆ. 125: చూ, స్వతంత్రము.

సామ్ముదాఁచుట. అం: చూ, వివాదములు.

సామ్మువినియోగించుట. అం: చూ, సత్తవ్యసనములు. [సాద. అం, భా. ద్వి. 225.

సార. దే. వి 1: చూ, రూ-సాఱ*; 2: చూ,

సారంగ. వై. వి.=సురంగా. (రూ-సారంగము): పానము, సారి, సారియ: చూ, రంధ్రము. 1.

సారంగము వై. వి.=—పై —

సారకాయ. వా. వి (పై పెంకు కండకాయ.): ఆనపకాయ (ఆనబకాయ), తిపిరి, వదరు: చూ, సాఱ. [చి గొప్పగా చెప్పుట.

సారకాయకోఁతలు. వా. వి. అబద్ధములు కల్పిం

సారగు. దే. వి. 1. మూర్ఛ: చూ, సామ్మ; అ. క్రి. 2. లీనమగు. లక్ష్మీ. 2, ఆ. 75.

సారదోఁకి. దే. వి. దురాచారుఁడు: చూ, వ్యాధుఁడు. 2.

సారపు. దే. విశే. బక్కటల్లినది. ఉ, రా. 5, ఆ. 100: ఊసరము, ఎముకలవట్టు, గిటగిటన, బకేడా, బక్క, బడుగు-బడుపు, పక్కి. (సం) కృశము, శాతము.

సారము. వై. వి =స్వర. 1. కంఠధ్వని: చూ, స్వరము. 2; 2. షడ్జాది: చూ, స్వరము. 2.

సారి. వై. వి =సురంగా: చూ, సారంగ (చూ, రంధ్రము. 1.)

సారిది. దే. వి. 1. వరుస: చూ, శ్రేణి. 1; 2. రీతి: చూ, విధము. 1; 3: చూ, అనుక్రమణిక.

సారియ. వై. వి.=సురంగా: చూ, సారంగ (చూ, రంధ్రము. 1.)

సారుగాకు. వా. వి. ఎండాకు, చొక్కాకు, చొరుగు-చొరువు-సొగుగు. (సం) శుష్కపత్రము. (చూ, పర్ణము. 1-౧.) తద్వి.— ఆకునకు.—(సం) బర్హము: చూ, పర్ణము. 1.

**సొరుగు.** వా. వి. 1.—పై.—; 2. పెట్టెలోని లిఱ్ఱు: రూ-సొఱుగు - చొఱుగు-సురుగు. (చూ, సందుకా); దే. వి. 3. మూర్ఛ: చూ, సొమ్మ; అ. క్రి. 4. పడలు. ఆం, భా. తృ. 107: చూ, సొగియు. 2; 5. మూర్ఛిల్లు. ఉ, రా. 6, ఆ. 275: చూ, సొమ్మసిల్లు.

**సొర.** దే. వి. 1: రూ-సొఱ-సొఱ్ఱ, అనప-(అనబ), అనుగ-అనుగము, అనుగు. (సం) అలాబువు. అలాబువు, అలుక, తుంబి-తుంబిక, పిండి, పుష్పఫల*. తద్వ.—గ: చేఁదియానగు, చేఁదిసొర, చేఁదుసొర, చేఁదు అనుగు, పదరు. (సం) అర్జుని, ఇక్ష్వాకువు, ఉప, కటుతిక్తిక, కటుతుంబి, కటుకాలాబువు, కుంజరాలుకము, కంభతుంబి, కూర్చకర్ణి, తిక్తాలాబువు, పిండఫల, 2 పెద్ద చేఁదు అనుగు:—క్షుత్రిఘనము, తిక్తబీజ. (ఇదినాగసొరపుకాయ అనికొందఱు); 3: పాలానుగు. (సం) దుగ్ధతుంబి; ర. కూర అనపకు.—(తె): చూ, సొరకాయ; 2. సొఱయను చేఁప: చూ, మత్స్యము. 1;

**సొఱచేఁప.** వా. వి: చూ, సొఱ. 2.

**సొఱుగు.** వా. వి. రూ-చొఱుగు: చూ, రూ-సొరుగు. 2.

**సొఱ్ఱ.** దే. వి: చూ, రూ-సొర. 1-2 (తుంబికి.—పంచ. వేం. 1, ఆ. 467.)

**సొలఁగు.** వా. వి. రూ-సొలపు. మూర్ఛ: చూ, సొమ్మ.

**సొలపు.** దే. వి. 1. పంక్తి. ఆం, భా. ద్వి. 33: చూ, శ్రేణి. 1; 2. మూర్ఛ: చూ, సొమ్మ, 3. పారవశ్యము: చూ, సొగపు; 4. వైముఖ్యము. విజ. 3, ఆ. 13: చూ, పదనము. 2-ఒ. [6, ఆ 225.

**సొలయిక.** దే. వి: చూ, సొలపు. 4. కళా.

**సొలయు.** దే. అ. క్రి: చూ, రూ-చొలయు (మూర్ఛపోవు.—పారి, ఉ. 1, ఆ. 135; పెనుదీయు.—"సొలయుట విపదే" (పాంజోపాఖ్యానము); వైముఖ్యమునొందు.—పూజనములయందు సొలయు. భాగ. అను. 4, ఆ; వైరస్యమునొందు.—లక్ష్మీ. 5, ఆ. 142.)

**సొళిమిడి.** దే. వి. మూర్ఛ: చూ, సొమ్మ.

**సొ(చొ)ల్లుకబుర్లు.** వా. వి. పనికిరాని మాటలు.

**సొవ.** దే. వి. రూ-సవ, జోడ: చూ, సూచన.

**సొసాయించు.** దే. స. క్రి 1: చూ, హెచ్చరించు; నా. 2. సరసాగ చేయు.

**సొసామణి** వా. వి. సవరణ. "వానికార్యము సొసామణి అయినది."

## సో

**సో.** సం. వి. ఓ. స్త్రీ. దుర్గ: చూ, పార్వతి.

**సోఁకు.** దే వి. 1. గాలి. ఆం, పదా. సుర. 35: చూ, వాయువు; 2. పిశాచము: చూ, సోఁకుఁడు. 1; 3. సోఁకుడు: చూ, స్పర్శము. 1; అ. క్రి 4 ఆవేశించు, (గ్రహము) ఆవేశించు: ఈఁగు, ఎలయు, ఒలయు, కూరుకొను-కూర్కొను, చొచ్చిలు-చొచ్చిల్లు-చొచ్చు, చొత్తెంచు, చొరఁబడు, చొఱఁబాఱు, తూకొను, తూఱఁబడు, తూఱు, దూరు, దూఱు, నడుచొచ్చు, పొలయు, లోగు-లోవు. (సం) ఆవేశించు, ప్రవేశించు, సంక్రమించు; 5. తగులు: చూ, లంకించు. 1.

**సోఁకుఁజోక్క.** ద్వ. వి. మూల: చూ, ఠెక్క.

**సోఁకుటొజ్జ.** ద్వ. వి. (సోఁకు + ఒజ్జ): చూ, శుక్రుఁడు 1.

**సోఁకుడు.** వా. వి: చూ, సోఁకు. 3.

**సోఁకుఁడు.** దే వి: (చూ, సోఁకుఁడు 2715 పొరట).

**సోఁకుడు ముడుఁగు.** దే. వి. ఒకానొక ఓషధి, అత్తపత్తి*. (సహస్రపత్రము 3 వ అర్థము కడప న్యాయములు దీనికివర్తించును.): చూ, సహస్రపత్రము. 3.

**సోఁకుడయ్యము.** ద్వ. వి. స్పర్శనము: చూ, వాయువు.

**సోఁకుమూఁకలగొంగ.** ద్వ.వి.విష్ణుఁడు: చూ, విష్ణువు. 1. ఆంధ్ర సం. దే. 7.

**సోఁకుమూఁకలదణి.** ద్వ. వి. నైర్ఋతి, ఆంధ్ర. సం. దే. 20: చూ, సోఁకులఱేఁడు.

**సోఁకులఱేఁడు.** దే. వి: కోనఱేఁడు, నల్లగోలునట్టి ఱెంకి, నల్ల దొర్రిపువాఁడు, పొలను దిండి (పొలదిండి), మూలయేలు నేర్పరి, మూలఱేఁడు, రక్కసి, రక్కసుఁడు, రాతిరి తిరుగుమేటి, రేదిర్రిమ్మరిఁడు, సోఁకుమూఁకలదణి. (సం.) అంశుమంతుఁడు, అశ్రపుఁడు—అస్రపుఁడు, అసిధరుఁడు, ఆశరుఁడు—అసురుఁడు, కర్బురుఁడు-కర్బూరుఁడు-కర్వూరుఁడు, కాలాభుఁడు, కీకసాత్ముఁడు, కోణపుఁడు-కౌణపుఁడు, జలరోహితుఁడు, నికషాత్మజుఁడు, నిర్ఋతి-నైర్ఋతి-నైర్ఋతుఁడు, నీలాంబరుఁడు, పలంకషుఁడు, పుణ్యజనుఁడు, యాతుధానుఁడు, రక్తపుఁడు, రక్షస్సు, రాక్షసుఁడు. రాత్రించరుఁడు-రాత్రిచరుఁడు: (చూ, రాక్షసుఁడు. 1.)

**సోఁకుఁడు.** దే. వి. (రసి. 4, ఆ 43) 1.దయ్యము: ఎత్తు, కాలియ, కొఱవిదాల్పు, గాము, గాలి, డగర-డగ్గర-డగిర, దయ్యము, దెయ్యము, దెత్తి, దెగడి, పిసాచము-పిసాసి, పీనుఁగుదిండి, బూఁచేము, బూచి, బూచివాఁడు, బూఁజేము, బూతము, మరులు, సోఁకు.(సం):-కపిశాపుత్రుఁడు, కాపిశేయుఁడు(యము), గ్రహము, ఛద్మదైవము, పిండకము, పిశాచము, బేతాళము, భూతము; తద్వి.-౧: కొఱవి దయ్యము. (సం) వ్యాకృతి; ౨.పిశాచభేదములు:-(సం)కూష్మాండము, ఖేటము, వరేతుఁడు, ప్రేతము; 3. అంతగపిశాచమునకు-(సం) గంధర్వము; ४. బాలురకుసోఁకు గ్రహమునకు.-(సం) ఖాటి, ౫.పిశాచపల్లభునకు..మరులుఱేఁడు;౬.ఆఁడుదయ్యమునకు.-పిసాసి, సత్తి. (సం)ఝా, ఢాకిని, పిశాచి, రక్తప, శక్తి, శాకిని,హసంతి; ౭. పిశాచాది:-సత్వము; 2. గ్రహావేశము. విజ. 3, ఆ. 35: (సం) ఆవేశనము-ఆవేశము; 3. అంటు: చూ, స్పర్శము. 1; 4.రక్కసుఁడు.అచ్చ.బాల, కాం 104: చూ, రాక్షసుఁడు. 1; తద్వి.-౧. రాక్షసస్త్రీలలో భేదములకు.-చూ, రాక్షసి; ౨: లంక, లంకిణి. అచ్చ, యు, కాం. 261.

**సోఁగు.** నై. వి.=సోఁకు. సరము. కాశీ. 1, ఆ. 138 చూ, భూషణము-౨-౭. (ద్ర.)

**సోఁపు.** దే. వి. నల్లజీలకఱ్ఱ ఆం, భా. ద్వి. 249: చూ, సుషవి. 2.

**సోఁపుఁబిండి.** ద్వ.వి చసుసి. చూ. సొదము (1).

**సోగ.** దే. వి. 1. ఉపశాఖ (ఆం భా.ద్వి. 37): చూ, శాఖ. 1; 2. దైర్ఘ్యము. భార. విరా. 2, ఆ. 83: ఎత్తు, కొపురు, కొప్పరము, కోల, కోలన, కోళ్లు, తెగ, నిక్క, నిక్కుడు, నిట్ట, నిడివి, నిడుద. నిడుపు, పొడగు-పొడవు-పొడుగు-పొడువు, సొగరు-సొపరు, వాసి, వీఁక, స్రీఁకు. (సం) ఆమ్, ఆనాహము, ఆయతి, ఆయామము, ఆరోహము, ఉచ్ఛ్రియము-ఉచ్ఛ్రాయము., ఉత్సర్గము, ఉత్సర్జనము, ఉత్సేధము, ఉదయము, ఉద్దంతురము, ఉన్నతి, ఉపచయము, విరళము. తద్వి.-౧. మిక్కిలి పొడుగుకు.-(సం) సముచ్ఛ్రియము-సముచ్ఛ్రాయము; ౨: ఉన్నతత్వము, ఔన్నత్యము; విశ. 3. పొడుగైనది.-ఉత్తాణి, ఎగుడు, ఎగువ, ఎత్తరము, ఎత్తగ(రు)వు, ఎత్తు, జేంపు, తనరుపు-తనర్పు, నిడివి, నిడుద, నిడుపు, పెద-పెద్ద, పొడగు-పొడుగు-పొడవు-పొడువు, మిట్ట, మిడి, మిఱ్ఱు, మూర. (సం) ఆయతము, ఆరోహము, ఉచ్ఛ్రితము, ఉత్తాలము, ఉత్తుంగము, ఉదగ్రము, ఉద్దండము, ఉద్ఘాతము, ఉద్ధూతము, ఉన్నతము, ఊర్ధ్వము, తుంగము, దీర్ఘము, ప్రభూ

తము, పాృంకువు, మూసరము, వ్యాయత
ము. తద్వి.-మిక్కిలి పొడవైనది. (సం)
సముచ్ఛ్రితము. [అని కొందఱు)

సోజేరు. వా. వి: చూ, సైనికుఁడు. (సోల్జరు

సోటిక. వా. వి. న్యాయము: చూ, సత్యము. 1.

సోడా. వా. వి. ఒకరకము ఉప్పు: చూ, సా
వర్చలము (లవణము-1.) [సోడావాటరు.

సోడానీరు వా. వి. ఒకరకము త్రాగెడినీరు.

సోడావాటరు. వా. వి. —పై.—[కాణము.

సోడాషాపు. వా. వి. సోడానీరు అమ్మెడు దు

సోడు. దే. వి: రూ—చోడు, ఉచ్చి, అవుదల-
ఔదల, నడినెత్తి, నడుగుంట, నుచ్చెవ,
మాడపట్టు. (సం) బ్రహ్మరంధ్రము: (చూ,
శిరము. 1.)

సోడుముట్టు. దే. స. క్రి. అంతట వ్యాపించు.
అం, భా. తృ. 133: చూ, వ్యాపించు.

సోఢ. సం. విశ. 1. ఓపువాఁడు: చూ, సమ
ర్థుఁడు; 2. ఓర్పరి: చూ, సహనుఁడు.

సోఢము. సం. విశ. 1. ఓర్వఁబడినది. (అపరా
ధములోనగునది): చూ, సహనము. 2.

సోణము. దే. వి. వాసామూలము.

సోత్ప్రాసము. సం. వి. అ. న. 1: ఎత్తిపొడు
పు, దెప్పు-దెప్పుడు; 2. పరిహాసముతోఁగూ
డినమాట: అపహ్నరితకము, సోల్లుంఠనము:
చూ, హాస్యము. 1.

సోద. దే. వి: కంకరి, కళాసగందపడి, బెందడి,
శేసోద, లెప్పము. (సం) లేపము. (చూ, స
మాలంభము. 1.)

సోదకులు. అం: చూ, జ్ఞాతులు.

సోదన. వై. వి.=శోధనా. 1. గాలింపు: చూ,
శోధనము; 2. శకునార్థము రామాయణము
మొదలైన గ్రంథములయందు దారమువేసి
శోధించుట. [చూ, సహోదరి.

సోదరి. సం. వి. ఈ. స్త్రీ. తోడఁబుట్టినది:

సోదరుఁడు. సం. వి. అ. పుం. 1. తోడఁబుట్టిన
వాఁడు: చూ, సహోదరుఁడు; అం. 2: చూ,
స్త్రీగతుకులు.

సోదర్యుఁడు. సం. వి. అ. పుం.—పై.—

సోదా. నా. వి. వెదుకుట (సెర్చి). శోధన.

సోదించు. వై. స. క్రి. శోధనచేయు: ఉండఁ
జూచు, ఒరయు, జల్లించు. (సం) పరీక్షిం
చు, పరిశీలించు, శోధించు. (చూ, విమర్శించు. 1.)

సోదికత్తియ. వై. వి: రూ—సోదకత్తియ-సో
దకత్తె, ఎఱికెత-ఎఱుకత, ఎఱుకసాని,
కొరవంజి, జోగిణి, పటిృది, వేలుపుసాని-
వేల్పులసాని(వేల్పుసాని). (సం) ఈక్షణి
క, దైవజ్ఞ, యోగిని, విప్రశ్నిక: (చూ, స్త్రీ.)

సోదియ. వై. వి.=చోద్యమ్. రాగల మేలు
కీడులనుగూర్చి చేయుప్రశ్న: రూ-సోద,
ఎఱుక, గద్దియ-గద్దె, తల, రంగము, సవా
లు. (సం). స్మృతి.

సోదె వై. వి.=—పై.—పరిభా. 5, అ. 120.

సోదకత్తె. వై. వి: చూ, రూ—సోదకత్తియ.

సోదము. వై. వి.=చోద్య. రూ-సోద్దము.
1. ఆశ్చర్యము, చిత్రము: చూ, వింత. 1;
విశ. 2 ఆశ్చర్యకరమైనది, చిత్రమైనది:
చూ, వింత. 1.

సోద్దము. వై. వి, విశ.=—పై.—

సోధ్రికము. సం. వి. అ. పుం: (తె) బిల్లు. *

సోన దే. వి. 1. వర్షము, వృష్టి: చూ, వాన.
1; తద్వి.—అల్పధారావర్షమునకు.—సూచి
నుకు: చూ, వాన. 1; 2. అల్పవర్షము:
చూ, వాన. 1.

సోనంగి. దే. వి. రూ—డోనంగి. శునకజాతి:
చూ, శునకము. 1. [తిర్య. 8.

సోనబల్లి. వా. వి: చూ, సాలెపురుగు. సాంబ.

సోన్మదుఁడు. సం. విశ. మత్తెక్కి మేనెఱుఁ
గనివాఁడు: రూ—సోన్మాదుఁడు.

సోన్మాదుఁడు. సం. విశ.—పై.—

సోపనము. వై. వి.=సోపానమ్: చూ, సోపానము,

**సోపప్లవుఁడు.** సం. వి. అ. పుం. రాహువుచేత పట్టుఁబడిన వాఁడు (చంద్రుఁడు లేక సూర్యుఁడు.)(చూ, గ్రహణము.)

**సోపానము.** సం. వి. అ. న.=సోపనము. రూ-సోపానము, ఆరోహణము, పట్టభంగము. (తె) చీడి, తంతియు-తంతె, తావ, తాపరము, తుతె, పడికట్లు, పావంచే, పావటి, మెటిక-మెటికె-మెట్టిక-మెట్టు, మేలుకట్టు, సరకట్టు, సోవనము. (ఇవి అన్నియు వీణ మెట్టునందును వర్తించును.)

**సోపు.** వై. వి.=సోఫ. పొడ, వాపు, రూ-సోబు, సోబియు-సోబె: చూ, శోఫ.

**సోపుదారికేక.** వా. వి. జాగ్రత్త కొఱకు వేయుకేక.

**సోపుదారివాఁడు.** వా. వి. జాగ్రత్త కొఱకు కావలియుండువాఁడు.

**సోబ.** వై. వి.=శోఫ: చూ, శోఫ.

**సోబతు.** వా. వి. తోడుగానుండుట: చూ, సహవాసము. 1. (స్తోమతు అనియు)

**సోబనము.** వై. వి.=శోభన. మంగళము: చూ, శుభము. 1.

**సోబాన.** వై. వి.=శోభన.ఒకానొక పెండ్లిపాట.

**సోబియ.** వై. వి.=శోభ. రూ-సోబె: చూ, శోఫ.

**సోబు.** వై. వి.=— పై.—

**సోబె.** వై. వి.=—పై.—

**సోబెవాఁడు.** వా. వి: చూ, సిధ్మలుఁడు.

**సోము.** వై. వి.=శ్రమ. 1: చూ, శ్రమము.1; 2.=స్తోమ. పరాక్రమము: చూ, శౌర్యము.

**సోమకర్కటి.** సం. వి. ఈ. స్త్రీ: (తె) కరపుచ్చె, కరబూజా-కర్బూజా. (చేలవనిచ్చెము ఒకానొకదోస.)

**సోమగర్భుఁడు.** సం. వి.అ.పుం: చూ, విష్ణువు.1.

**సోమజుఁడు.** సం. వి. అ. పుం. బుధుఁడు: చూ, రాహువు. 2.

**సోమధార.** సం. వి. అ. స్త్రీ. ఆకాశగంగ: చూ, త్రిదిని. 2.(నది).

[గ్రంథములు.

**సోమనాధీయము.** అం: చూ, భరతశాస్త్ర

**సోమపానము.** సం. వి. అ. న. పుల్లతీఁగెరసము పిండుట: అభిషవము, నిషేవణము, సవనము, సుత్య.

**సోమపీతి.** సం. వి. న్. పుం. (రూ-సోమపీథి-సోమపీవి.) యజ్ఞమునందు సోమపానము చేయువాఁడు: చూ, సోమయాజి.

**సోమపీథి.** సం. వి. న్. పుం.—పై.—

**సోమపీవి.** సం. వి. న్. పుం.—పై —

**సోమపుఁడు.** సం. వి. అ. పుం.—పై.—

**సోమము.** సం. వి. అ. పుం. 1. తిప్పతీఁగ*: చూ, సోమవల్లి; 2. జలము: చూ, సలిలము; 3. కర్పూరము: చూ, సిరము; 4. దినము యొక్క పదునొకండవభాగము: చూ, వాసరము (దినభాగములు); అం. 5: చూ, తానములు (రి-హీనతానములు); 6: చూ, తానములు (గహీనతానములు); వై. వి. (1)=స్తోమ: చూ, సోమ. 2.

**సోమయజ్ఞములు.** అం: (చూ, యజ్ఞము, చూ, మహాయజ్ఞములు) అగ్నిష్టోమము, అత్యగ్నిష్టోమము, అతిరాత్రము, అప్తోర్యామము, వాజపేయము (5).

**సోమయాజి.** సం. వి. న్. పుం. 1.=సోమాసి. యజ్ఞముచేసినవాఁడు: ధర్ముఁడు, యజ్వ, సోమపీతి-సోమపీథి-సోమపీవి. (తె) సోమాసి; 2: చూ, సురాజీవి; అం. 3: చూ, మూర్తులు.

**సోమరాజము.** సం. వి.అ.పుం: చూ, సోమరాజి*.

**సోమరాజి.** సం. వి. ఈ. స్త్రీ. కారుగచ్చ*: అంల్గుజము, కాంతిద, కాలమేషి, కుష్ఠనాశిని, కృష్ణ, కృష్ణఫల, కృష్ణఫలి, క్రిమిఘ్ని, చంద్రరేఖ, ఛేలువు, పూతిఫలి (పూతీఫలి), వాకూచి-వాకోచి- వాగుజి- వ్యాకోచి, శ్యామ, సువల్లి, రూ-సోమరజము-సోమ

రాజిక, సోమవల్లిక. (తె) కలుగచ్చ, కారుగచ్చ, కాకిలుగచ్చ-కోకిలుగచ్చ, బావంజి. తద్వి.— ౧. గచ్చకు:—కాలవతి, కళింగద్రుకక, యక్షాక్షి*, వసంతదూతి. (తె) గచ్చ-గెచ్చ-గ్రిచ్చ; ౨ గచ్చకాయకు.—(తె) లత్తిక.

సోమరాజిక. సం. వి. ఆ. స్త్రీ.—వై.*—

సోమరి. ద్వ. విణ. (సోము + అరి): అలుచే, చేండి, చేండిపోతు, డిమ్మరి-దిమ్మరి-దిమ్మరీడు, తొంటు, తొండోరు, దుంటుబలి, నచ్చెకాడు, నలితిండికాడు, బద్ధగుడు, బయ్యాడు, మత్తుడు, మటట, మదల, మస్తువాడు, మాలగబోతు-మాలుగబోతు, మెదుక, సుమాళి. (సం) అనుష్ణుడు, అలసము, అలసుడు, ఆలస్యుడు, కుంఠుడు. కుశుడు, ఖపురుడు. జామి, తుందపరిమృజుడు, ధవాయుడు, మందుడు, శీతకుడు, శౌండుడు, స్వైరుడు. తద్వి.—కల్లుత్రాగుటలోనగువానిచే మత్తిల్లినవాడు — ఉత్కటుడు, ఉన్మనుడు, ప్రమత్తుడు, మత్తుడు, మృదువు. (తె) తాగుబోతు-త్రాగుబోతు, పాయి, లొట్టిముచ్చ.

సోమరితనము. ద్వ. విణ: చూ, విలంబము. 1.

సోమలత. సం. వి. ఆ. స్త్రీ.=సోమిద*. అస్వళ, ఇందులేఖ, గుల్మవల్లి, గోధావని. (తె) పుల్లతీగ.

సోమవల్కము. సం. వి. అ. పుం.=సోము. 1: చూ, వెలిచేండ్రి*; 2. తేకు*: చూ, హంజిక. [చేండ్రి.*.

సోమవల్కలము. సం. వి. అ. పుం: చూ, వెలి

సోమవల్లరి. సం. వి. ఈ స్త్రీ. 1.=సోమిద. బ్రాహ్మి*: చూ, సోమెదకూర; 2. పొన్నగంటి*: చూ, శీతసారము.

సోమవల్లి. సం. వి. ఈ. స్త్రీ.=సోమిద. తివ్వతీగె*: అనంత, అమర, అమృత, అమృతలత, ఇందులేఖ, కందగుడూచి, కాంజిక, కాండజాత-కుండలి, కుల్య, క్షుద్రజీర, గుడచి-గుడుచి-గుడూచి, గులూచి-గుళూచి, చంద్రిక, ఛక్రలక్షణ, ఛిన్న, ఛిన్నరుహ, జీవంతి-జీవంతిక, తంత్రి-తంత్రిక, దేవనిర్మిత, నిర్జర, మధుక, మధుపర్ణి, వత్సాదని, వయస్థ, విశల్య, వృషాకపాయి. (తె) తివ్వతీగ-తిప్పతీగె, సోమిద.

సోమవల్లిక. సం. వి. ఆ. స్త్రీ: కారుగచ్చ: చూ, సోమరాజి.

సోమవారము. సం. వి. అ. పుం. ఇందువారము: చూ, వారములు. [చూ, విష్ణువు. 1.

సోమసింధువు. సం. వి. ఉ. పుం. వెన్నుడు:

సోమసూత్రము. సం వి. అ. న. 1. పానవట్టమునుండి నీళ్లుపోవుదారి; 2. సోమసూత్రమువంటి ముఖభాగముగలిగిన ఒకానొక లోహపాత్రము: చూ, హరివాణము (పాత్రము. 8.)

సోమాలమ్మ. వై. వి.=శ్యామలాంబ: చూ, మహాలక్ష్మి. 3. తద్వి:-శివశక్తి.

సోమాసి. వై. వి.=సోమయాజి: చూ, సోమయాజి.

సోమాసిపెట్టుజెట్టు. ద్వ. వి. ఇంద్రుడు: చూ, సహస్రాక్షుడు.

సోమాస్త్రము. అం: చూ, అస్త్రములు.

సోమించు. వై. అ. క్రి. 1: చూ, వ్యాపించు; 2: చూ, విజృంభించు; 3. పరాక్రమించు; 4=సమ. రూ-సామించు. ఉద్దించు. చూ, సరిపోలు. [కూర.

సోమింద. వై. వి. బ్రాహ్మి*: చూ, సోమెద

సోమిద. వై. వి. తివ్వతీగ*: చూ, సోమవల్లి.

సోమిదము. వై. వి. సోమయాజిభార్య: రూ-సోమిదమ్మ-సోమిసాని-సోమెసాని, ఒజ్జెసాని. (ఆంధ్ర. పదా. సర. 11)

సోమిదము. దే. వి. బ్రిమ్మి*: చూ, సోమెద.

సోమిదమ్మ. వై. వి: చూ, రూ-సోమిదము.

సోమిసాని. వై. వి. (సోమిద + సాని)-వై.-

సోము. వై. వి. 1.=సుఖమ్. సంతోషము: చూ,

హ్లాదనము; విణ. 2. ఆసక్తము: చూ, వాంఛ.

సోముడు. సం. వి. అ. పుం. 1. చంద్రుడు: చూ, హిమాంశువు; 2: చూ, శివుడు; 3: చూ, శ్రీరాముడు; 4: చూ, వాయువు; 5. పితృదేవత; 6: చూ, పావకము; అం 7: చూ, వసువులు; 8: చూ, రుద్రులు.

సోమెర. వై. వి. సోమెదకూర*: చొక్కాణ, బ్రిమ్మి, రూ_సోమిందర, సోమిదము, సోమిద (సం):_అన్లవ, అపరాజిత, అపనవర్ణి, కపోతబంక, కపోతవేగ, జయ, జయంతిక, బ్రాహ్మి, మత్స్యాక్షి, వయస్థ, వాశకము, వాతకి, శణపర్ణి, శీతల-శీతలము, సత్యవతి, సోమవల్లరి.

సోమెదకూర. వా. వి.—పై.—

సోమెసాని. వై. వి: చూ, రూ_సోమిసాని.

సోమేశ్వరుడు. అం: చూ, శాస్త్రప్రవర్తకులు.

సోమోద్భవ. సం. వి. అ. స్త్రీ. నర్మదానది: చూ, నది.

సోయగము. దే. వి. 1. అందము: చూ, సౌందర్యము; 2. కాంతి: చూ, వెలుతురు.1.

సోరంగి. దే. వి. ఒకానొక చేప: చూ, మత్స్యము 1. తద్వి.—గ. మొట్టచేపకు.—మొట్ట; 2. తంకుగాగమునకు.—(సం) వరుణపాశము; 3. ఆడుఎద్దుకు_(సం) శిలి; 4: (సం) సంకోచము.(చూ, మత్స్యము. 1.)

సోరణ. దే. వి: సోరణగండి- సోరణగండె_ సోర్ణగండి, రూ-సోరణము. చిన్నకిటికీ(అని కొందఱు): చూ, వాతాయనము. 1.

సోరణగండి. దే. వి.—పై.—ఉ, రా. 6, అ.

సోరణగండె. దే. వి.—పై.—

సోరణము. దే. వి.—పై—(ము. 1, అ. 87.)

సోరి. వా. వి. రూ-సౌరిది: చూ, శ్రేణి. 1.

సోరు. దే. వి. సురువు: చూ, లవణము. 1.

సోర్ణగండి. దే. వి: చూ, రూ_సోరణగండి. భార. ఉద్యో. 3, అ.

సోలి. దే. వి. చదరంగపుబల్లలయొక్క వస్తువు పట్టెడు ఒకానొక మానము, ఇరువది తూముల యొక్క వస్తువు పట్టెడు ఒకానొక మానము, ¼ శేయి: (సం) నికుంచకము.

సోలుపద్యము. అం. (సోలుపల్లవము, అలిపన్యకము): చూ, అసంయుక్త హస్తములు.

సోలపల్లవము. అం.—పై.—

సోలము. దే. వి. 1. ముగ్ధు. విగ్ర. 8, అ. 80: చూ, హోమిక; 2. చొక్కు. లక్ష్మీ. 2, అ; వికర్ణ. 1, అ: చూ, విస్మృతి.

సోలింత. దే. వి. వివశత్వమునొందివాలుట.

సోలు. దే. అ. క్రి. వివశత్వమునొంది వాలు: చెదరు, మ్రొగ్గు, సొరుగు, వ్రాలు, వ్రాలుడెందము, వాడివాలు. [స ఖం. 3.

సోల్లుంఠనము. సం. వి. అ. న: చూ, సోత్ప్రాసి

సోల్లుక. అం: చూ, అనద్ధవాద్యములు

సోళాందొప్పి. దే. వి.ఒకరకము జొన్నము: రూ_ సోళాదొప్పి-సోళాకొప్పి: చూ, వ్యవసాయము. 4.

సోళాదొప్పి. దే. వి.—పై.—(అనికొందఱు.)

సోళాకొప్పి. దే. వి.—పై.—

సోరు. దే. వి: చూ, శూన్యము.అం,భా.త్రి.15

## సౌ

సౌందర్యము. సం. వి.అ. న.1 =అందము. చక్కదనము. (చూ, హృద్యము): ఉజ్జ్వలము, కర్బురము, కలింగము, కాంతము, కోమలము, చారిమము, పల్లవము, రూపము, లక్ష్మి, వపువు, వర్చస్సు, వర్ణము, వర్ణి, వర్ష్మము, శృంగారము, సౌరభ్యము. (తె) అంగము, అంగు, ఆడిగింపు, అందము, అచ్చు, అనుము, అమరిక, అల్లదనము, అప్పసు-ఠాను-హాపును-హాను, అగపి, ఇంపు-ఇంపు-ఇమ్ము, ఉనుటు. ఎక్కు, ఒడికము, ఒప్పు,

ఒప్పిదము, ఒప్పు, ఒయారము-ఒయ్యారము-ఓయారము, ఒఱపు, కయిపు-కైపు, కలికి, కుదిరిక-కుదురు, కొమరు, కొపు, కోమలికము, గరగరిక, చెందు, చెక్కు, చెక్కుఁదనము, చెక్కన, చెన్ను, చెలువము-చెలువు, చొక్కము, జీవ్య, జాను-జానువు, జోక, ఠేవ, తీరు, తెఱఁగు, తోరము, తెవ్వన, దుస్తు, ననుపు, నయ-నయము, నలువు, నవరు, నెయ్యమి-నెయ్యము, నెఱ, బసందు, బసను, బాటి, బాటింపు, పూవు, బింకము, బెనరు, పొలుపు, పోఁడి-పోణి, పోఁడిమి-పోణిమి, బ్రిన్నఁదనము, బాగు, బెళఁగు, ముద్దు, మురువు-మురివ్వు, మేలు, రకము, రమణ-రవణ, రహి, రాణ, రువాణము, రూపు, వన్నియ-వన్నె, వలను, వాసి, వింగడము, సంచె, సవరన, సవురు-సౌరు, సరి, సింగారము, సిస్తు, సొంపు, సొగసు, సొబగు, సోయగము, హంగు, హవణ, హవణింపు. తద్వి.—౧. కామరూపము; ౨. (విణ) ప్రియమైనది:— (చూ, ముద్దు 5); 3. (విణ) అందమైనది—(చూ, హృద్యము); 2 సౌందర్యమునకు ఉపమానములు.—నలకూబరుఁడు, జయంతుఁడు, వసంతుఁడు, చంద్రుఁడు, నలుఁడు; అం. 3: చూ, శిరఃక్రియలు; 4: చూ, మదములు.

సౌందర్యవంతుఁడు. సం. విణ: అనుపముఁడు, ఆకారవంతుఁడు, కంకుఁడు, కమనుఁడు, కాంతుఁడు-కామనుఁడు, బృందారకుఁడు మనోజ్ఞుఁడు, రమణుఁడు, రూపవంతుఁడు లక్ష్మీవంతుఁడు, శృంగారి, సాధువు, సుందరుఁడు, సుభగుఁడు. (తె. వ) అందగాఁడు, అవుసుకాఁడు— ఔసుకాఁడు-హావుసుకాఁడు-హౌసుకాఁడు, ఇంపైనవాఁడు, ఎమ్మెకాఁడు, ఒయారికాఁడు-ఒయ్యారికాఁడు, ఒఱపరి, ఒసపరి, గుమ్మఁడు, గెలివికాఁడు, గొనబుకాఁడు, గోఁటుకాఁడు, చిగిలికాఁడు, చిన్నెలాఁడు, చూడఁగలవాఁడు, చోపరి, చెన్నుఁడు, చెలువుఁడు, చెందురుఁడు, జిగిలికాఁడు, నీటుకాఁడు, బ్రిన్ననివాఁడు, బాగరి, మాసైనవాఁడు, ముద్దులాఁడు, రూపరి, రూపసి, లాడువాఁడు, వగకాఁడు, వగలాఁడు, వన్నెకాఁడు, వన్నెలాఁడు, సూటికాఁడు, సొగసుకాఁడు, సొబగుఁడు. తద్వి.—౧. అభిరూపుఁడు, ప్రాప్తరూపుఁడు, సురూపుఁడు; ౨. సర్వాంగ సుందరునకు.—సింహసంహననుఁడు.

సౌందర్యవతి. సం. వి. ఈ. స్త్రీ: అంగన, కోమల, చక్షుష్య, రూపరి—రూపసి, విలాసిని. (తె). అంద(ఁగ)కత్తియ-అంద(ఁగ)కత్తె, ఎమ్మెలాఁడి, ఒయారి-ఒయ్యారి-ఓయారి, ఒయారికత్తె-ఒయ్యారికత్తె, ఒఱపులాఁడి, కలికి-కలిక్కి, కొమరాలు, చిన్నెలాఁడి, బయారి, బిటారి-మిటారి, రూపరి, రూపసి, వగకత్తె, వగలాఁడి, వన్నెకత్తియ-వన్నెకత్తె, వన్నెలాఁడి, సొగసుకత్తె. (చూ, స్త్రీ.)

సౌందర్యోత్పాదనము. అం: చూ, భేదత్రయము.

సౌకర్యము. సం. వి. అ. న. 1: (రూ-సుకరము) మిక్కిలిచులుకన, సునాయాసము: చూ, సులభము. తద్వి.—౧. సులువునకు.—సౌకర్యము: చూ, సులభము; 2 సుకరభావము.

సౌకుమార్యము. సం. వి. అ. న. 1. సుకుమారత్వము: చూ, సుకుమారము.2; అం. 2: చూ, గుణములు; 3: చూ, గుణములు; 4: చూ, కావ్యగుణములు.

సౌత్ర్యము. అం: చూ, గుణములు.

సౌఖశాయనికుఁడు. సం. వి. అ. పుం 1. రాజులను నిద్రమేలు కొలుపువాఁడు; విణ. 2. సుఖనిద్రయా యని ప్రశ్న చేయువాఁడు.

సౌఖ్యము. సం. వి. అ. న. 1. సుఖము, సహ్య.

ము: చూ, హ్లాదనము; 2. ఆనందము, సంతోషము: చూ, హ్లాదనము.

సౌగంధికము. సం. వి. అ. న. 1. చెంగలువ*: చూ, సహస్రపత్త్రము; 2. కామంచి: చూ, తృణము. 1; పుం. 3. పద్మరాగము, మాణిక్యము. (ఇది ఆంధ్రమునందుఁ బుట్టినది. అశోకపుచిగురుడాలుగలది. మధ్యమజాతిరత్నము.): చూ, రత్నములు; 4. గంధకము-గంధికము, గంధము. (తె) గందకము. [పుల వర్తకుఁడు.

సౌగంధికుఁడు. సం. వి. అ. పుం. సుగంధవస్తు

సౌగంధ్యము. సం. వి. అ. న: చూ, వాసన. 1. తద్వి—౧: (చూ, రాజార్హము. 1.); ౨. కంకుష్ఠమనెడు గ్రంథ్యము.—పరపర్ణి; 3. గోరోజనమునకు.—వరవర్ణిని, వైదేహి; ౪. బుద్ధికి.—వసువు; ౫ జవాదికి.—పాంకపము(రాజార్హము. 3_౧౪;౪3—(౧)); ౬: చూ, హింగుళము.

సౌచికము. సం వి అ. పుం. కార్పిక, తున్నవాయము. (తె) అతుకు-అదుకు.

సౌచికుఁడు. సం. వి అ. పుం. కుట్టుపని చేయువాఁడు: కూర్చకుఁడు-కూర్పకుఁడు, తున్నవాయుఁడు, వస్త్రభేదకుఁడు. (తె) కుట్రపువాఁడు, దరిజీ-దర్జి, దర్జివాఁడు, చిప్పచిప్పవాఁడు.

సౌజన్యము. సం. వి. అ. న సుజనత్వము (మంచితనము చేయుటకు.—చూ, సామము. 3.)

సౌత్రామణి. అం: చూ, తాపములు (నిహీనతానములు.)

సౌత్రామణేష్టి. అం: చూ, హవిర్యజ్ఞములు.

సౌదాగరు. వా. వి. 1. గుఱ్ఱముల బేరగాఁడు; 2. వర్తకుఁడు: చూ, సార్థవాహుఁడు.

సౌదామని. సం. వి. ఈ. స్త్రీ. రూ-సౌదామిని-సౌదామ్ని. 1. ఒకఅప్సరస్త్రీ: చూ, స్త్రీ; 2. మెఱుపు: చూ, విద్యుత్తు; 3. ఒకానొకమెఱుపు: చూ, విద్యుత్తు.

సౌదామిని. సం వి. ఈ. స్త్రీ: చూ, సౌదామని.

సౌదామ్ని. సం. వి. ఈ. స్త్రీ.—పై.—

సౌదాయికము. సం. వి. అ. న. తల్లిదండ్రులచేత నేనియు అన్నదమ్ములచేత నేనియు నియ్యఁబడు స్త్రీధనము: చూ, హిరణ్యము.

సౌదాసుఁడు. సం. వి. అ. పుం. కల్మాషపాదుఁడు: చూ, రాజు. 1.

సౌధము. సం. వి. అ. పుం, న. నగరు, రాజగృహము, మేడ: చూ, సదనము. 1.

సౌనసోపానన్యాయము. అం. చీడీలన్నియు నెక్కకుండ నొక్కసారి మేడ యెక్కుట కష్టమనురీతి. [కలి: చూ, రోఁకలి.

సౌనందము. సం. వి. అ. పుం. బలరాముని రోఁ

సౌనంది. సం వి. న్. పుం. బలరాముఁడు: చూ, హలాయుధుఁడు.

సౌనికుఁడు. సం. వి. అ. పుం. మృగపక్ష్యాదులను జంపి విక్రయించి జీవించెడువాఁడు.

సౌపానము. సం. వి. అ. న: చూ, రూ-సోపానము. (వాడుక)

సౌప్తికము. సం. వి. అ. న. 1. నిద్రించుటలో నగు సమయములందు శత్రువుల పైఁబడి చంపుట: అవస్కంధము. (తె) మూఁచ్చిలిపోటు: చూ, హింస. 1; అం. 2: చూ, పర్వములు.

సౌభాగినేయి. సం. వి. ఈ. స్త్రీ. భాగ్యవతి కూఁతురు: చూ, సూన. 1—౧౪.

సౌభాగినేయుఁడు. సం. వి. అ. పుం. భాగ్యవతికొడుకు: చూ, సూనుఁడు. 1—౫౭.

సౌభాగ్యకృత్తు. అం: చూ, తానములు (పర్వతానములు.)

సౌభాగ్యము. సం. వి. అ. న. 1. శుభగత్వము, పతాక: చూ, శుభము. 1—౭; 2: చూ, పెలిగారము; అం. 3: చూ, యోగములు.

సౌభాగ్యవతి. సం. వి. ఈ. స్త్రీ. భాగ్యశాలిని, శ్రీమతి, పేమాటి: చూ, స్త్రీ.

సౌభికుఁడు. సం. వి. అ. పుం. ఇంద్రజాలికుఁడు: చూ, వ్యాళగ్రాహి. [బట్టుఁడనము.

సౌభ్రాత్రము. సం. వి. అ. న. మంచితోడఁ

సౌమనస్యము. సం. వి. అ. న. 1. మనస్సో భావము; 2. శ్రాద్ధమునందు పిండదానానంతరము బ్రాహ్మణ హస్తమునందిచ్చెడు పుష్పదానమంత్రము; అం. 3: చూ, అస్త్రములు.

సౌమిత్రి. సం. వి. ఇ. పుం. లక్ష్మణుఁడు, రామానుజుఁడు. (తె) లక్ష్మనుఁడు-లక్ష్మనన్నఁడు-లక్ష్మయుఁడు, లచ్చనుఁడు-లచ్చుమఁడు, హనుమ్న చేయగలాఁడు.

సౌమ్య. సం. వి. ఆ. స్త్రీ. 1. ముయ్యాకు పొన్న*: చూ, సాలపర్ణి; అం. 2: చూ, సంవత్సరములు. [పత్రణము.

సౌమ్యకాండము. అం: చూ, తైత్తిరీయబ్రా

సౌమ్యత. సం. వి. ఆ. న. (తె) తిన్నన, మయివడి-మెయిఁబడి-మైవడి.

సౌమ్యము. సం. విణ. (తె) తిన్న, సవరణ-సవరణము.

సౌమ్యాంకము. అం. 1: చూ, పత్త్రాంశములు; అం. 2. కర్మములు; 3: చూ, ఉత్తానకరణబంధములు; 4: చూ, ఖండములు.

సౌమ్యుఁడు. సం. వి. అ. పుం. 1. బుధగ్రహము, రౌహిణేయుఁడు, బుధుఁడు: చూ, రహవు, 2; విణ. 2. తిన్ననివాఁడు; 3. ఒప్పినవాఁడు; 4. సోముఁడు దేవతగాఁగలవాఁడు.

సౌరభము. సం. వి. అ. న. 1. ఆమోదము: చూ, వాసన. 1; 2. కుంకుమపువ్వు: చూ, పచ్చిశిలము. 1; 3 బోళము: గంధరసము, గాంధారము, గోపము, గోలము-గోళము, గోసము, జాతీరసము-జాతీరసము, పిండము, ప్రాణము, బోలము, రసగంధము, రసము, రసాలము, శశము. (తె) బాలెంతబోలు-బాలెంతబోలు- బాలెంతబోళము, బోళము; పుం. 4. ఎద్దు: చూ, వృషభము. 1; అం. 5: చూ, తానములు (సర్వతానములు.)

సౌరభేయము. సం. వి. అ. పుం. బలీవర్దము, ఎద్దు: చూ, వృషభము. 1.

సౌరభేయి. సం. వి. ఈ. స్త్రీ. ఆవు: చూ, ధేనువు. తద్వి.—౧. ఆవునకు.—పయస్విని, పావని, మాత, ఏనువు (ధేనువు); ౨. కామధేనువునకు.—సుగవి, సురభి; 3. సులభముగాఁ బిదుకఁదగిన యావునకు.—సువ్రత; ౪. సాధువైన గోమహిష్యాదికము.—(తె) సాదు, ౫. ఆవునకుఁ బుట్టినదూడకు.—రౌహిణేయము. (తె) లేగ; ౬. ఏఁటేఁట నీనెడియావునకు.—సమాంసమీన; ౭. అకాలమునఁ బిదుకనిచ్చెడి యావునకు:—సంధిని; ౮. వంకరకొమ్ముల యావునకు.—వక్రశృంగి: ౯. ఆవుమూడలగుంపునకు.—వాత్సకము; ౧౦. ఆవులమందకు—గోష్ఠపదము, వ్రజము. (తె) మంద; ౧౧. చూలువడిన వెనుక ఆఁబోతుపై గొనుటచే యీచుకపోయిన యావునకు:—వేహత్తు; ౧౨. పాఁగచేయుగల ఆవునకు.—(తె) మైలావు (ధేనువు. ౨౮); ౧౩ తొలుచూలావునకు.—బలిక్ని, ప్రష్ఠౌహి—ద్విష్ఠౌహి. (తె) నిరుడిమావియావు, కడ్డ, మొదవు; ౧౪. సమృద్ధిగ పాలిచ్చే యావునకు.—నైచికి (తె) పాడియావు, పాలావు, మజ్జెరి; ౧౫. పెక్కుమాఁటులీనిన యావునకు.—పరేష్టుక, బహుసూతి; ౧౬. గోమహిష జాతికి.—పసులము, పాదబంధనము; ౧౭. పెద్దపొదుగుగలయావునకు:—పీనోధ్ని, పీవరస్తని; ౧౮. ఆవులమంద ముందున్నచోటుకు.—(తె) పెంట-పెంటె; ౧౯. (ఈనఁబోవు సమయమున) పొదుగుచేసిన యావునకు.—ప్రస్నుతి; ౨౦. పసుల దొడ్డికి—(తె) పెంటకట్టు: చూ, (సదనము 1); ౨౧. పాలువిడిచిన యావుదూడ-

లు.—(తె) కొయ్య. పెయ్య; ౧౨. చిన్న చిన్న మచ్చలుగల యావునకు.—(తె) పొడలావు; ౧౩. తెల్లమచ్చలుగల యావునకు.-(తె) బట్టా(ట్ల)వు; ౧౪. కపిలగోవునకు — బభ్రువు; ౧౫. తఱపిదూడకు. బష్కయము; ౧౬. ఆవు పొదుగునకు — ఊధము; ౧౭. తఱపియావునకు.—(తె) బాఁజ్జీ; ౧౮. దూడచేఁపి పాలిచ్చెడు ధేన్వాదికమునకు.—(తె) మలవ; ౧౯. ఆవుయొక్క శిరఃప్రదేశమునకు.- నైచికము.

సౌరభ్యము. సం. వి. అ. న. 1. చూ, వాసన. 1. తద్వి — చందనమునకు-శీతలము; 2. ఒప్పిదము: చూ, సౌందర్యము; 3. గుణగౌరవము: చూ, సన్మానము.

సౌరమానాబ్దము. అం. సూర్యుఁడొక రాశియందు సంచరించేకాలము సౌరమాసము. ఇట్టి ౧౨ మాసములుగలది సౌరమానము. ఈ సౌరమానము శేషాచలమునకు (పెదతిరుపతి) దక్షిణ భాగమందు వాడఁబడుచున్నది. ఇది ౩౬౫ దినముల ౬ గంటలు గలది): చూ, మానములు

సౌరము. అం. 1. ఒకానొక మతము: చూ, మతములు; 2: చూ, ఉపపురాణములు; 3: చూ, అస్త్రములు.

సౌరసేని. అం: చూ, వ్యాకరణములు.

సౌరాష్ట్రమహామంత్రము. అం. సూర్యోపాసన మంత్రము: చూ, మంత్రము.

సౌరాష్ట్రపంచమి. అం: చూ, టక్కజభాషలు.

సౌరాష్ట్రము. సం. వి. అ. న. 1. కంచు: చూ, హొన్ను (లోహము. 1. 3); పుం. 2. సౌరాష్ట్రదేశము: చూ, దేశములు; 3. సౌరాష్ట్రమనెడి రాగము: చూ, స్వరము: 2, అం. 4: చూ, ఘూర్జరాష్ట్రపాంగములు.

సౌరాష్ట్రి. సం. వి. ఈ. స్త్రీ. కరవీరకమను సస్యము: చూ, సస్యము. 1

సౌరాష్ట్రికము. సం. వి. అ. పుం. 1. విషభేదము: చూ, సంగరము 6; విణ. 2. సౌరాష్ట్ర దేశసంబంధమైనది.

సౌరి. సం. వి. ఇ. పుం. 1. రూ. సౌరుఁడు, శని: చూ, రాహువు.2; 2. యముఁడు: చూ, హరి.5.

సౌరికుఁడు. సం. వి. అ. పుం. కబ్బిలి, కల్లమ్ము వాఁడు: చూ, సురాజీవి.

సౌరు దే. వి. రూ. సవురు. 1: చూ, విధము. 1; 2: చూ, సౌందర్యము. నీలా. 3, ఆ; 3: చూ, హృద్యము.

సౌవర్చలము. సం. వి. అ. న. సౌవర్చలవణము: చూ, లవణము. 1-౪. తద్వి —౧. (తె) సోడా; ౨. ఉప్పునకు — వాఁజము; 3. వంటయుప్పునకు — కడంగము; ౪. ఇందుప్పునకు.— శీతశివము, శైలేయము, సితశివము.

సౌవర్చలవణము. సం. వి. అ. న.— పై.—

సౌవర్ణకరణి. సం. వి. ఈ. స్త్రీ. 1: చూ, వృక్షము; 2: చూ, కరణులు.

సౌవిదల్లుఁడు సం. వి. అ. పుం. అంతఃపుర కావలివాఁడు: రూ-సౌవిదల్లుఁడు, ఆండీరుఁడు, అంతఃపురపాలకుఁడు, అర్యుఁడు-ఆర్యుఁడు, ఇజ్యుఁడు, ఉదుంబరుఁడు, కంచుకి, కక్షావేక్షకుఁడు, కర్షధర్షుఁడు, క్లీబుఁడు- క్లీవుఁడు, గ్రహ్ణి, గోపతి, తుబరుఁడు-తూబరుఁడు, తృతీయప్రకృతి-తృతీయాప్రకృతి, ధర్షపరుఁడు, ధర్షుఁడు, నపుంసకుఁడు, షండుఁడు—పండుఁడు-శండుఁడు-సండుఁడు, మాహిష్యుఁడు, వర్షధరుఁడు, వర్షధర్షుఁడు, వర్షవరుఁడు, సౌవిదుఁడు, స్థపతి, స్థాపత్యుఁడు, పేడకుఁడు—పేడుఁడు. (తె :— అంగజోల-అంగజోలుఁడు, అన్నగరి—అన్నగరి-అన్నగున, ఆడంగి, ఊటి, ఊటవాఁడు, ఎగ్గడి-ఎగ్గడీఁడు—హెగ్గడి— హెగ్గడికాఁడు- హెగ్గడీవాఁడు—

హెగ్గడీఁడు, కొజ్జె-కొజ్జా, దూబ, షండ, సన్నగండు, పావాసి. తద్వి.—౧. నపుంసకత్వమునకు.—అక్షతము, క్లీబము, నపుంసకము, షండము. (తె) కొజ్జె-కొజ్జా, పేడి; ౨. ప్రాయమున గడ్డము మీసము రానివానికి. — తుబరుఁడు - తూబరుఁడు, మత్కుణుఁడు; 3. అంతఃపుర కావలికత్తెకు:—ఎగ్గడికత్తె-హెగ్గడికత్తె, హెగ్గడి, వక్కాణాలు. (చూ, స్త్రీ.)

సౌవిదుఁడు. సం. వి. అ. పుం.—పై.—

సౌవీరజభావలు. అం: స్వావీరి, వేగమధ్యము, సాధారణి, గాంధారి. (చూ, ఉపవిద్యలు 419 పుట.)

సౌవీరదేశస్త్రీ. సం. వి. ఈ. స్త్రీ. దేశస్త్రీల లో నొకతె: చూ, స్త్రీ.

సౌవీరభస్మము. అం: చూ, భస్మములు.

సౌవీరము. సం. వి. అ. న. 1. పులియఁబెట్టిన కడుగునీళ్లు: చూ, శుక్తము. 1; 2: అంజనము, అంజని, ఆఖుపాషాణము, ఇలిపాషాణము, ఏకవీరము, కపోతకము-కాపోతసారము, కాపోతము, కాపోతాంజనము, కృష్ణము, ఘటి, ఘటిని, దుగ్ధపాషాణము, నీలాంజనము, యామునము, యామునేయము, సౌవీరసారము, స్రోతోంజనము. (మి) ఉల్లిపాషాణము. (తె) కాటుకరాయి. తద్వి.—౧ గంధపాషాణమునకు.—గంధకము, గంధపాషాణము, గంధమాదనము, గంధమోదనము, గంధాశ్మము, గంధికము, (మి) గందమాదనము; ౨. కర్పూరమణి; 3. రేఁగుపండు: చూ, రేఁగు. 1. (చూ, ఫలములు.); పుం. 4. సౌవీరదేశము: చూ, దేశములు. ౫౬.

సౌవీరసారము. సం. వి. అ. న. కపోతాంజనము: చూ, సౌవీరము. 2.

సౌవీరి. అం. 1: చూ, రూ-సౌవీరి; 2: చూ, మధ్యమగ్రామగత మూర్ఛనలు.

సౌశీల్యము. సం. వి. అ. న. సుశీలత్వము.

సౌష్ఠవము. సం. వి. అ. న. 1. సుష్ఠుభావము; 2. నాట్యాంగవిశేషము: చూ, నాటకము. 1-౧.

సౌహార్దము. సం. వి. అ. న. సుహృద్భావము, మైత్రి: చూ, స్నేహము. 1.

సౌహార్ద్యము. సం. వి. అ. న.—పై.—

సౌహిత్యము. సం. వి. అ. న: అవనము, ఆశితంభవము, ఆతర్పణము, ఆప్యాయనము-ఆప్యాయము, ఆలింపన, ఆశితిభవ, ఉదంతిక, కశలము, తర్పణము, తృప్తి, పర్యాప్తము-పర్యాప్తి, ప్రీణనము. (తె) అదట, ఆపోశ, ఆపోవుట, చౌలు, తనివి-తనవు, తనుపు-తన్పు. (అవనము, తర్పణము, ప్రీణనము అనునవి (విణలు.) (చౌలు=పర్యాప్తి: చూ, హృల్లేఖము. 2;) (అనిశొందరు). తద్వి.—మిక్కిలి తృప్తికి.—సంతృప్తి.

సౌహృదము. సం. వి. అ. న. మైత్రి: చూ, స్నేహము. 1.

సౌహృదయము. సం. వి. అ. న:—పై.—

సౌహృద్యము. సం. వి. అ. న.—పై —

## స్క

స్కందపురాణము. అం: చూ, రూ.స్కాంద పురాణము.

స్కందము. అం. —పై.—

స్కందుఁడు. సం. వి. అ. పుం.=కందుఁడు-సందుఁడు: అగ్నిభువు, ఉమాసుతుఁడు, ఉమోద్భవుఁడు, ఔ, కార్త్తికేయుఁడు, కుక్కుటధ్వజుఁడు, కుమారకుఁడు-కుమారుఁడు, కృకవాకుధ్వజుఁడు, కృత్తికాసుతుఁడు, క్రౌంచదారణుఁడు, క్రౌంచారాతి, క్రౌంచారి, గంగాజుఁడు, గంగాసుతుఁడు, గాం

గాయని, గాంగుఁడు, గాంగేయుఁడు, గుహుఁడు, తారకజిత్తు, పార్వతీనందనుఁడు, బాహులేయుఁడు, మహాసేనుఁడు, విశాఖుఁడు, శక్తిజన్ముఁడు, శక్తిధరుఁడు, శిఖివాహనుఁడు, షడాననుఁడు, షడ్వక్త్రుఁడు, షణ్ముఖుఁడు, షాణ్మాతురుఁడు, సుబ్రహ్మణ్యుఁడు, సేనాని, స్వామి. (తె. వ):—అగ్గిచూలి, ఆఱుమోములవేలుపు, కందుఁడు, కొంచెమలఁగొట్టిన జోణఁడు, కొమరసామి—కొమరుసామి, కొమరుఁడు, గట్టయేలికమనుమఁడు, గుజ్జెసైదోడు, జేమిలిముత్తల, జొట్టుపిట్టతాలుపు, తీఁగపేరికల్కిమగఁడు, నెమ్మిరవుతు, పుంజోదాలుపు, బారకయిపోటరి, ముద్దయ్య, మూద్దుగల తల్లులబిడ్డఁడు, రిక్కరక్కసులమిత్తి, వెల్లిమోలి, విప్పగండ్లమొత్తము పడవాలు, వెనకయ్య వెనకయ్య, వేలుపుగమికాఁడు-వేల్పుగమికాఁడు, వేలుపులమూఁకపేరిఁటి వెంఁదిమగఁడు, వేల్పుటేటి సవతికొడుకు, సందుఁడు, సత్తితాలుపు, సామి, సుబ్బఁడు, సెగపాఁపఁడు:(చూ, వినాయకుఁడు. 1.)

స్కంధజము. సం. వి. అ. పుం. మఱ్ఱి*: కర్ణజము, కాంచనము, క్షీరద్రుమము, క్షీరగము, క్షీరి, జటి, ధ్రువము, నంది, న్యగ్రోధము, పాదరోహము, బహుపాత్తు-బహుపాదము, యక్షావాసము, రక్తఫలము, రోహి, వటము, వనస్పతి, విటపి. (తె). మఱ్ఱి-మఱ్ఱు. తద్వి.—౧. నల్లమఱ్ఱికి.—క్షీరకాష్ఠ, గుటిక, నదీవటము, వజ్రివృక్షము, వటకము, (వటి). (తె) నల్లమఱ్ఱి. *; ౨. ప్రియాగలోని మఱ్ఱికి.—శ్యామము; 3. (మఱ్ఱిపండు సన్నంతపుష్ప సమూహావరణావృత ఫలము: చూ, గుంజాకాయలు.)

స్కంధశట్టిక. సం. వి. అ. స్త్రీ.=గందపట్టె. తలుపునకమర్చెడు గందపట్టె: (తె) గందపట్టియ-గందపట్టె.

స్కంధఫలము. సం. వి. అ. పుం. కొబ్బరి*: కరకాంభము, కూర్చకేసరము, కూర్చకేశరము, కూర్చశేఖరము, కోశకారము, కోశఫలము, ఘటోదకము, జీరనద్రువు, తృణరాజము, నారికేళము-(నారికేళము-నారికేళి-నారికేళి- నాళికేరము-నాడికేరము-నాళికేరము-నారికేరము), బాల, మత్కుణము, మహాప్రాంశువు, లాంగలి, వరారోహి. (తె) కొబ్బరి-కొబ్బెర, టెంకాయ-తెంకాయ, టేమ్రాను-తేమ్రాను, తేఁజెట్టు, నారికడము-నారికెడము-నారికేడము. తద్వి.—౧. పొట్టికొబ్బరి చెట్టునకు.—అఖండుకము, ఖండుకము. (తె) గుజ్జనారికెడము, చెనఁగి-చెన్నంగి-చెన్నఁగి, పొట్టిటెంకాయ; ౨: అగ్నిశిఖము, స్వర్ణము. (తె) ఎఱ్ఱచెన్నంగి; 3. కొబ్బరిబొండమునకు.-చూ, బొండము: (తె) కొబ్బరిపండు, కొబ్బరికాయ, టెంకాయ-తెంకాయ, ముక్కంటిపండు. (సం) చోచ-చోచము, జలకరంకము, పయోధరము, వరకోణి; ౪. కొబ్బరిపుచ్చికి.- పుచ్చి-పుచ్చియ-పుచ్చె: (చూ, ఏకబీజఫలము; చూ, ఏకద్విబీజఫలవృక్షములు; చూ, గుంజాకాయలు. (కొబ్బరిపండు అవిదీర్ణ కఠినఫలము.)

స్కంధము. సం.వి.అ.పుం.=కందము. (రూ-స్కందము-స్కందస్సు): అంసము, భుజా, దోః, దోష, నితంబము, ప్రగ్రీవము, ప్రకోష్ఠము, బాహ-బాహు-బాహువు, భుజశిరస్సు, వాహము. (తె): అరక- అఱక-అఱకడ-అఱకడము, ఎఱక, కంగము, కొప్పరము, చేప్ప-జెబ్బ, బుజే-బుజేము, మూఁపు, రెట్ట. తద్వి.—౧. ఎద్దుమూఁపురమునకు.—అంసకూటము, కకుత్తు-కకుదము, వహము.

(తె) ఊఁపురము_ మూఁపురము, మూపు; 2. ఏనుఁగుమూఁపునకు._ఆసనము; 3. సాముచే మిక్కిలి గట్టిపడినభుజమునకు.—(తె)కండె_ కండెము; 4. భుజము తుదకు._ కలాచిక, పరికోష్ఠము; 5. వెనుకకు త్రిప్పిన భుజమునకు.— (తె) పెడకేలు; చూ, హస్తము. 1–3౧.); 2. చెట్టుబోదె:—కాండము, దండకము, దండము, పతి, ప్రకాండము. (తె) బోదియ_బోదె, మొంటు, మొద్దు, మాను-మ్రాను. (మ్రాని మోటునకును వర్తించును): (చూ, శాఖ. 1_౧.). (కంద లోనగు దుంపలును, చిక్కుడులోనగు తీఁగెలును స్కందములనఁబడును ); 3. పోరు: చూ, యుద్ధము; 4 : చూ, సమూహము; 5: చూ, శరీరము; అం. 6. (మూఁపు): చూ, లక్షణాంగములు. (పురుషునకు:_వృషభస్కంధ మైన మహాభోగియగు. గజస్కంధ మైనధన్యుఁడగు. కదలీస్కంధమైన రాజసమానుఁడగు ); 7. (మూఁపు): చూ, స్త్రీలక్షణాంగములు (స్త్రీకి.-కుడినుడియున్నఁ బుత్రవతియగు. రోమమున్ననమంగళమగు.); 8 : చూ, హస్తక్షేత్రములు; 9 : చూ, ఆదానము. 3.

స్కందములు. అం. 1 : చూ, ఔషధ స్కంధము; 2. స్కంధపంచకము : చూ, స్కంధము. 9.

స్కంధశాఖ. సం.వి. ఆ. స్త్రీ: మ్రాని మొదటి కొమ్మ. (తె). కవట, పెద్దకొమ్మ, పెనుఁగొమ్మ : చూ, శాఖ. 1.

స్కంధాటిక. సం. వి. ఆ. స్త్రీ: కావటి, వివధము. (తె) కావడి. తద్వి.—(తె) కావడిబద్ద. (అని కొందఱు).

స్కంధావర్తి. అం : చూ, అనుభావర్తములు.

స్కంధావారము.సం.వి.అ.పుం.1. దండు విడిసిన చోటు: ఆసారము, ఉద్దీథము, నివేశము, పాటకము, పరిసరణము, విసరణము, విసరము, విసర్పణము, వేలము, శిబిరము. (తె) పాళెము- పాళె-పాళెము, బిడారము_బిడారు, విడిదల, విడిది, విడివట్టు, విడుపట్టు, వీడు, వీడుపట్టు. (దండువిడియుచోటు= స్కంధావారము. దండునందొక్కొక్కఁడు విడిసినచోటు= శిబిరము ఇట్లు విభజన.). తద్వి._అంతట సేన వ్యాపించుటకు._ పరిసరణము_ పరిసరణి; 2. దండు : చూ, సేన. 1.

స్కంధావారనివేశవిధి. అం: చూ, పరికరణములు.

స్కంధుఁడు. సం. వి. అ. పుం. దశార్ణదేశపు రాజు: చూ, హంసుఁడు. 5.(చూ, రాజు. 1.) (చూ, ఆనావము. 1; స్కంధములు.)

స్కంధోపనీయము. అం: చూ, షోడశసంధులు.

స్కన్నము. సం. విణ. జారినది: చూ, స్ఖలితము. 1.

## స్కా

స్కాందపురాణము. అం. (రూ-స్కందపురాణము-స్కందము_ స్కాందము.) 1: చూ, పురాణములు. (కుమారస్వామికృతము. ౧,౦౦,౦౦౦ శ్లోకములుగలది ); 2: చూ, ఉపపురాణములు.

స్కాందము. అం: చూ, స్కాందపురాణము.

## స్కి

స్కీము. వా. వి. పద్ధతి. (స్కీమ్.)

## స్కూ

స్కూలు. వా. వి: పాఠశాల, శాలీచి, కాశేజి. (తె) బడి. తద్వి.—(ఇం)వీధిబడి.(వా.బడి.)

## స్కే

స్కేలు. వా. వి. 1. కొలత; 2. కొలతబద్ద: తద్వి.—బిట్టు.

## స్ఖ

స్ఖలనము. సం. వి. అ. న. 1. తొట్రు: చూ, సంభ్రమము; 2. జేరుకుడు. జాఱుపాటు: ఆవేగము, గళనము, ప్రసేకము, భ్రంశము, రింగణము_రింఖణము, (అవ్య) అజ్. (తె) ఉరియాట, కళవళపాటు, కొంకుపాటు, గదుగుడు, జేరుగుడు, జారు-జారుడు-జాఱుడు, జాఱుపాటు-జాఱుపు, జీరుకు-జీర్కు, జీఱుకుపాటు, తొందగ-తొందఱ, తొట్రిల్లుట, తొట్రు, తొట్రుపాటు. తద్వి.- ౧. మిక్కిలిజాఱుటకు.-విగళనము, విస్ఖలనము; ౨. జాఱినది.-చూ, స్రస్తము; 3. వెనుదీయుటకు.-ఛలము.

స్ఖలించే. సం. అ. క్రి. 1. జాఱు, జేఱగు_జేఱుగు: చూ, సడలు. ౪; 2. తొట్రుపడు: చూ, సంభ్రమించే.

స్ఖలితము. సం. విశే. 1. జాఱినది: చూ, స్రస్తము; 2. తొట్రుపడినది. (తొట్రుపాటు గలది.=ఉత్తాలము); అం. 3: చూ, శిక్షాకాలములు.

## స్ఖా

స్ఖాలిత్యము. సం. వి. అ. న. స్ఖలితభావము: కుంఠము, ప్రమాదము, భ్రమ. (తె) అదమఱుపు, ఏమఱిక, ఏమఱుపాటు, జాఱుపాటు, తెక్కలి, పరవా, పరాకు, పొర, పొరపాటు, మఱపు- మఱుపు, మోస_మోసము, విరాకు. తద్వి.—అనవధానత, ఉపేక్షిత.

## స్టా

స్టాంపు. వా. వి. 1. దస్తావేజు, పత్రము; 2. తపాలుబిళ్ల. (లేబిలు.)



## స్టీ

స్టీమరు. వా. వి. పొగయోడ: చూ, పోడము.

## స్టే

స్టేషను. వా. వి. ప్రయాణీకులు లోనగువారు నిలుచేతావు.

## స్తం

స్తంబకరి. సం. వి. ఇ. పుం: నీతము, భోగ్యము. (తె) కొలుచే: చూ, ధాన్యము. ధాన్యవిశేషములున్ను, మఱియు ఇందుకు సంబంధించిన విశేషాదులున్ను:—౧: ఉమాకటము. (తె) బుసి,బూగర; ౨. ఎగరబోతకు.—చూ, పవనము. ౪; 3: (తె) ఓదియ-ఓదె, పన; ౪: (తె) కారు, కారువడ్లు; ౫: కుసుమలు, భంగము, మాతులము, మాతులాని, మాతులి. (తె) జేనము; ౬: (తె) నివూకళా; ౭: (తె) నీరువరి; ౮: (తె) నూనెపు; ౯: పొట్టుపోయి బ్రద్దలైనవడ్లు.— (తె) పప్పు; ౧౦: (తె) పాలుబాన; ౧౧: (తె) పిప్పి; ౧౨: (తె) పిసికిళ్లు; ౧౩. మూందుపంటకు.—పునర్వసు. (తె) పునాస; ౧౪: పులాకము; ౧౫: పూకము, బహులీకృతము; ౧౬: (తె) పోటకందులు; ౧౭: (తె) బొడిగలు; ౧౮: మఘ. (తె) మొక్కలు, మొక్కజొన్న, జొన్న; ౧౯: (తె) ముడిపెసలు; ౨౦: (తె) మూగబోతు, మూపమూవ; ౨౧: (తె) మొలకొలికి; ౨౨: (తె) మొక్క; ౨౩: వార్తము; ౨౪: శూకధాన్యము; ౨౫: (తె) సేసలు; ౨౬: స్తంబము; సస్యవిశేషములు (పైరుల భేదములు):—

౧: (తె) అఱవడు, ఉద్ది, చోడి, తమిదె- తమిదె-తవిదె- తవ్విదె- తవ్విదె, రాగి; ౨: సర్జము. (తె) గంటి-గంటె, సజ్జ; ౩: (తె) అరికె, అరుక-అరుగ-అరులు-అర్లు; ౪: గవటిక, వరకము. (తె) పెద్దారుగ, కరగ; ౫: ఉలవ; ౬: కరవీరక, సౌరాష్ట్రి; ౭: కర్పూరిభోగి. (తె) కప్పురబోగి; ౮: కొటికల్లు; ౯: (తె) కాంబోది; ౧౦: (తె) కారామల్లు; ౧౧: (తె) కారు, కారువడ్లు ౧౨: కువట్లిధాన్యకము; ౧౩: కుసుము. (తె) మంకు; ౧౪: కుస్తుంబరి: ౧౫: కేసరి; ౧౬: (తె) కొండకంది; ౧౭: (తె) కొండజొన్న: ౧౮: కోద్రవము; ౧౯: (తె) గాలిగుంట; ౨౦: జోనకము - జోనళము - జొన్నాళము. (తె) జొన్న, మొక్కలు; ౨౧: తోక్మము; ౨౨: గంటె చోమ లోనగువాని పైరుకు.—తృణము; ౨౩: సస్యదండమునకు.—దండము. (తె) దంటు; ౨౪: యావనాళదండమునకు.—దండము.(తె) దంటు; ౨౫: జొన్నకఱ్ఱకు.—దండము. (తె) దంటు; ౨౬. (తె) దివసరి: ౨౭: (తె) దిగ్గోలు; ౨౮: నువు-నువ్వు-నూ-నూవు; ౨౯: (తె) పడువరి; ౩౦: (తె) ప్రాసగు; ౩౧: (తె) బలుగుత్తి; ౩౨: (తె) బుడము; ౩౩: (తె) బొబ్బర; ౩౪: (తె) మెట్టజిలుగు; ౩౫: (తె) మొలకొలికి; ౩౬: రాజాన్నము. (తె) రాజనములు; ౩౭: రస; ౩౮: (తె) వంకియ-వంకి; ౩౯: (తె) బునుకుజొన్న; ౪౦: వనజ; ౪౧: వర; ౪౨: (తె) వెలువడము-వెల్వడము; ౪౩: శారదము; ౪౪: శ్యామాకము. (తె) చామ; ౪౫: షష్టిక; ౪౬: (తె) సత్తెవవంగ; ౪౭: సుమనము. (తె) గోదుమ (చూ, సస్యము; చూ, స్తంబకరి; చూ, ధాన్యము అను చోటఁగల పదములన్నియు ధాన్యాదులకు సంబంధించినవై యుండును )

స్తంబఘనము. సం. వి. అ. పుం. (రూ-, స్తంబఘ్నము- స్తంబహననము.) వరిపైరు లోనగువాని కోయు పనిముట్టు: (చూ, లవిత్రము) (గుద్దలి అని కొందఱు)

స్తంబఘ్నము. సం. వి. అ. పుం.—పై.—

స్తంబము. సం. వి. అ. న. 1. వరిలోనగువాని గంట: చూ, స్తంబకరి(చూ, ధాన్యము)చూ, గొటకలు.); 2. బోదలేని చిన్న చెట్టు: చూ, వీరుధము. 1. [హ స్తి-

స్తంబేరమము. సం. వి. అ. పుం: ఏనుఁగు: చూ,

స్తంభనము. సం. వి. అ. న. 1: అవష్టంభము, స్తంభము. (అవ్య) ఆజ్. (తె) మ్రానుపాటు; 2. మంత్రశక్తిచేత అగ్నిలోనగువాని శక్తి నణఁగఁజేయుట): చూ, విద్యలు.(చూ, ఉపవిద్యలు). [కంబవల్లి.

స్తంభబలి. సం. వి. ఇ. పుం.=కంబవల్లి: (తె)

స్తంభము. సం. వి. అ. పుం. 1.=కంబము: అనుర, ఆలానము, కపోతము, క్ష్వోడము, ఘటము, గుంధము, గుత్సము, స్థూణ. (తె) కంబము, కుంద, కూచేము, గడ-గెడ, గుంజె, గూటము-గూటాము, తలగుంజె, నిట్ట, నిట్టరాడు-నిటారిడు, మొకరము-మొక్కరము, రాట, రాడు. తద్విశేషములు.— ౧. చోపాస్తంభమునకు —అల్పస్థూణ; ౨. ధ్వజస్తంభమునకు.—ఉచ్ఛ్రితము, గరుడస్తంభము. (తె) గరుడకంబము; ౩. పసులఁగట్టెడు గూటమునకు.—కీలకము, శివకము; ౪. కుక్కనుగట్టెడు కొయ్యకు.—(తె) కట్టుఁగంబము, కొణత-కొణతము; ౫. మంచము లోనగువాని కంబమునకు.—ఖట్వాంగము. (తె) కాలు, కోడు, మంచపుకోడు; ౬. చెఱకురాట్నపు కంబములు.—(తె) గుండ్రిలు; ౭. దీపపుస్తంభమునకు:—చూ, సెమ్మె; ౮. ఏనుఁగు లోనగువాని కంబము:—అక్షోభము, ఆలా

వము, బంధస్తంభము. (తె) కట్టుగంబము; ౯. నిడుపాటికోలకు.—(తె) గడ—గెడ; ౧౦. పసులఁగట్టుటకు కళ్లమునఁబాఁతినగుంజకు.— మేధి. (తె) కట్టుగొయ్యి, గుంజె; ౧౧. గృహపరిధాన స్తంభమునకు.— కవారము-కవోరము, గృహస్థూణము. (తె) తలగుంజె, నిట్టరాడు-నిటారిము; ౧౨. ఓడవడిమికంబమునకు.—కూపకము, కూపము, గుణవృక్షకము, చూతకము. (తె) ఓడకొయ్య, ఓడకంబము, ఓడకొడికంబము, గడ-గెడ; ౧౩: (తె)గుదిగుంజెలు; ౧౪: (తె)గుదియకఱ్ఱలు; ౧౫: (తె) తిరువడికోల; ౧౬: తోఁకగుంజె; ౧౭: తోరణస్తంభము, వాందీకము; ౧౮: కుకరి, దండవిష్కంభము. (తె) చేల్లరాడు, తరిగంబము; ౧౯: (తె) నిలువుగాళ్లు; ౨౦: పతాక; ౨౧: పాదిక; ౨౨: పిఠరము; ౨౩: (తె) సిడము; ౨౪:(తె)పోటి,పోటుఁగంబము, పోటుఁగోల; ౨౫: (తె) మొగరము-మొగ్గరము, మొగరాడు; ౨౬: యూపము. (తె)పాలకొయ్య,పాలగుంజె; ౨౭: చూ, మదనచేతులు; 2. మ్రానుపాటు: చూ, స్తంభనము. 1; అం. 3: చూ, సాత్త్విక భావములు.

స్తంభయిత. సం. విణ. స్తంభించేవాఁడు.

స్తంభించే. సం. స. క్రి: సంస్తంభించే. (తె) కల్లువడు, చెట్టువడు, ఫుల్లవడు, మ్రానుపడు-మ్రాన్పడు, మ్రానుదేఱు, మ్రానుపిలు-మ్రానుపిల్లు, మ్రానుసెందు, రాపడు; అం. ప్రే. 2. మ్రానుపడఁజేయు.

స్తంభితము. అం: చూ, ఊరూక్రియలు.

స్తంభిని. అం: చూ, తంత్రములు.

స్తనంధయ. సం. వి. అ. స్త్రీ. పాలుద్రావెడు ఆఁడుబిడ్డ, చేంటిపాప: చూ, శిశువు.

స్తనంధయుఁడు. సం. వి. అ. పుం. పాలుద్రావెడు మగబిడ్డ, మగబిడ్డ: చూ, శిశువు.

స్తనక్షీరము. సం. వి. అ. పుం. అంబాళము*: చూ, మామిడి. 2.

స్తనము. సం. వి. అ. పుం.=చేన్ను—చేను: ఉరోజము, కుంచము, కుచము-కూచము, పరిలంబము. (తె)ఎదపుట్టువు, గుబ్బ, చేను-చేన్ను, చోచి, బాయి, తద్ది.—౧. కుచయుగమునకు.—(తె) చేనుదోయి-చేన్నుదోయి. చేన్దోయి; ౨. స్త్రీ స్తనము.—కుంచము-కూచము, పయోధరము, వక్షోరుహము; బ. (తె)పాలిండ్లు; (ఉరోజము, కుంచము-కుచ్చము-కూచము, పరిలంబము. (తె) ఎదపుట్టువు, గుబ్బ, చేను-చేన్ను, చోచి యివియును స్త్రీ స్తనమందు వర్తించేను); ౩. (స్త్రీ పురుషాదుల) స్తనము.— స్తనము. (తె) చేను-చేన్ను; ౪. చేనుమొనకు.—ఉరభృత్తు, కుచాననము, క్రతువు, చుచుకము-చుచూకము-చూచుకము-చూచువు. వృంతము, స్తనాగ్రము. (తె) అంచేలు (ఏ. అంచే), కాము, చేనుగొవ, చేనుముక్కు, చేనుమొన, చేనుమోము, బొగడ, ముకుముకు; ౫. ఆవుచేన్నుకు.—చీరము; ౬. చేనుమొనచుట్టుగల నల్లని చోటుకు:— (తె) చేపుమఱి; ౭: మొఁగలియాడకు:— (తె) చేను-చేన్ను; ౮. తాటియాడకు.— (తె) చేను-చేన్ను; ౯. గొఱ్ఱెమెడచేన్నులకు.—మణి; ౧౦. మేఁక మెడక్రింది చేన్నులకు.—అజాగళస్తనము, కబళము; ౧౧: చూ, స్తనములు. (చూ, స్తన్యము).

స్తనములు: అం. 1. (పురుషుని స్తనలక్షణము): చూ, లక్షణాంగములు. (ఉన్నతములై కనుపుగలిగిన కూర్యుఁడు. నిర్మాంసములై కఱూపములైన దుఃఖి. మధ్యభాగ మెడమై యున్న దీర్ఘాయువు. స్వల్పమయిన వల్పాయువు. గుంతలుగనున్న రాజు. కొనలుకానరాకున్న నపుత్రికుఁడు.); 2. స్త్రీ స్తనలక్ష

నములు): చూ, స్త్రీలక్షణాంగములు. (బంగారు చెంబువలెవట్రువలైబిగువులై కాంతికలిగిన పతిధన్యుఁడగు. సమములైయున్న సుదృఢములైబలిసియున్నను భాగ్యవతియును రాజపత్నియునగును. జెక్కవకిట్టవలెనున్నను నునుపులై శిరోమరహితములైనను సుఖవతియగు. ఎడము చన్నుమీఁద నల్లనిమచ్చయున్న పుత్రవతి సుఖవతియగు, స్వల్పములై శీతలములై ఎడములై నిర్మాంసములైతిత్తులఁబోలినవై తేజోహీనములైన శుభహీనురాలగు. దీర్ఘములైన పతిశత్రురాలగు. విషములైన దరిద్రురాలగు. మధ్య నుడియున్నను పైన రోమమున్నను స్థూలములైనను వ్రేలాడుచున్నను విధవయు దరిద్రురాలునునగు.) (చూ, స్తనము.)

స్తనయిత్నువు. సం. వి. ఉ. పుం. 1. మబ్బు: (చూ, మేఘము.) వనమూతము, వారిదము, విషధరము. తద్వి.—తెల్లమబ్బునకు.—శ్వేతము; 2. ఉఱుము: చూ, స్తనితము.

స్తనవృంతము. సం. వి. అ. పుం. నల్లమామిడి*: చూ, మామిడి. [చూ, చూచుకము.

స్తనాగ్రము. సం. వి. అ. పుం. చన్నుఅంచు:

స్తనితము. సం. వి. అ. న. 1: గర్జ, గర్జనము, గర్జము, గర్జి, గర్జితము, ఘనస్వరము, ఘుర్ఘురము, ఘోషము, పరిఘోషము, పర్జన్యము, మేఘనాదము, రసితము, స్తనయిత్నువు, స్వనితము. (తె) ఉఱుము, జేలుకు: (చూ, స్వరము. 2). తద్వి.—భూమిలోని యుఱుమునకు.—గాతువు: (చూ, స్వరము. 2); అం. 3: చూ, రతిధ్వనులు.

స్తన్యము. సం. వి. అ. న: పయస్సు. (తె) చేను(ఁబా) పాలు, బాయి. తద్వి.—౧. పాలకు.—అవదోహము, ఊధస్యము-ఔధస్యము, క్షీరము, గోరసము, ఘృతము, దుగ్ధము, పయస్సు, పుంసవనము, పేయము, మధువు, సుధ. (తె):—పంకము, పాఁడి, పాయి, పాలు, పోసనము-పోసనాలు; ౨: (తె) గుమ్మపాలు; 3. ఇవురఁగాఁచిన పాలకు.—ఆమిక్ష, (తె) ఆనవాలు—ఆనాలు, చిరువాలు—చిఱువాలు; ౪. ఈనిన అయిదాఱు దినములలోని పాలకు—ఆమిక్ష. ఆశిరము, కిలాటము-కిలాటి, కూర్చిక, క్షీరవికృతి, పీయూషము-పేయూషము. (తె) ఆనవాలు—ఆనాలు, జున్ను, జున్నుగడ్డ, జున్ను'బాలు, ముఱ్ఱు-ముఱ్ఱు, ముఱ్ఱుఁబాలు; ౫. పాలపైనురుగుకు.-కార్కరకము-కార్కరికము. (తె) నురగ—నురుగు; ౬. పాలవిఱుగుడుకు—ఆమిక్ష, ఆశిరము, కిలాటము-కిలాటి. (తె) కూకు, పాలవిఱుగుడు; ౭. గొఱ్ఱెపాలకు.—అవిక్షీరము, అవిదూసము, అవిసోఢము. (తె) గొఱ్ఱెపాలు; ౮. పాలమీఁదిమీఁగడకు.—క్షీరరసము, క్షీరసారము, మండము-మండాము, సంతానిక. (తె) మస్తు, మింగడ- మీఁగడ- మీవడ; ౯. పాలయొక్కవికారము (నెయ్యి, పెరుఁగు, చల్ల) నకు.—పయస్య; ౧౦: (తె) పాలకుప్ప; 11. కుక్కపాలకు.—శూనారము; 12. మఱ్ఱిలోనగు చెట్లపాలకు.—(తె) పాలు; 13. మృగముల చేనుపాలకు.—(తె) పూరి; 14. గేదెపాలపై నురుగుకు.—ఖడ్గికము (చూ, స్తన్యము ౫.); 15. వెన్నకు.—చూ, వెన్న: చూ, హైయంగవీనము. 1-3; 16. పెరుఁగునకు.—ఆధ్మాతము, క్షీరజము, దధి. (తె) కలుపు, తియిరు-తైరు, పెరుఁగు-పెర్గు, పెరువు-పెర్వు; 17. మిశ్రదధికి.—(తె) కలపు-కలుపు; 18. పెరుఁగుగడ్డకు.—(తె) కుదప-కుదుప; 19. అడుగుపెరుఁగుకు.—ద్రప్సము. (తె) కుంపెరుఁగు; 20. నడిమి పెరుఁగుకు.-ఘనము; 21. మీఁదిపెరుఁగుకు.—ద్రప్సము, శరము, సరము; 22. మీఁగడపెరుఁగు-

కు.—ఆశ్లేషఘ్నము, మంగళ్యము, శీఘ్రఘనము. (తె) మీఁగడపెరుఁగు; 23. ఐదుదినములపెరుఁగుకు.—తరుణాధి; 24. పెరుఁగుమీఁది తెట్టెకు.—కాదంబరము, దధిమండము, మస్తువు. (తె) తెట్టి-తెట్టియ-తెట్టె-తెట్టువ-తోట్టి-తోట్టువ, మింగడ—మీఁగడ-మీఁడ; 25 పెరుఁగుచిదపకు.—(తె) కుదప-కుదువ; 26. మీఁగడతీసిన పెరుఁగుకు:—బుపము-బుపము; 27. కొన్ని సంబారువులు చేర్చిన పెరుఁగుకు.—మార్జిక; 28. నీళ్లుకలిసిన పెరుఁగుకు.—దగ్రప్సము; 29. మజ్జిగకును తద్విశేషములకును.— మజ్జిగకు.—మార్జిక, మోరట, రసాయనము. (తె) మోరి—మోరు (చూ, మజ్జిగ. 1980 పారట.); 30. మెంతిమజ్జిగకు.—(చూ, మజ్జిగ. ౬): రసిక. (తె) సిగర-సిగరి; 31. పొదుఁగునకు.—అద్యశ్వీనము, ఆసీనము, ఊధము. (తె) పొది, పొదుఁగు-పొదువు; 32. ఆవుపొదుఁగునకు.—బాణము, వామము.

స్తబకము. సం. వి. అ. పుం. వల్లరి, మంజరి. (తె) రాగుత్తి: చూ, సుమము. (చూ, పూగుత్తి.)

స్తబ్ధము. సం. విణ. 1. అణఁగినది: నిభీనము, నిశ్చింతము, విస్రబ్ధము. (తె) లొట-లొట్ట. తద్వి.—లో పలఁణఁగినది.—అంతర్యాభతము (తె) అడకము, ఇమిడిక, తీలు; 2. ముడ్గఁగినది. [సూకరము.

స్తబ్ధరోమము. సం. వి. న్. పుం. పంది: చూ,

స్తబ్ధుఁడు. సం. విణ. తెలివిలేనివాఁడు: అజుఁడు, అజ్ఞాని, అజ్ఞుఁడు—అజ్ఞుఁడు, అర్భకుఁడు, అవివేకి, ఇతరుఁడు, కింపాకుఁడు, కుంఠకుఁడు, జడుఁడు, డింభుఁడు, నిర్గ్రంథుఁడు, పామరుఁడు, బాలిశుఁడు, బుద్ధిహీనుఁడు, ఖేలుఁడు, మందుఁడు, ముగ్ధుఁడు, మూఢుఁడు, మూర్ఖు.మూర్ఖుడు, యథాజాతుఁడు, లింపాకుఁడు, పండ, వర్ణి, వివర్ణుఁడు, వైధేయుఁడు, హేడుఁడు. (తె):—అక్కుపక్కు, అబ్బకాఁడు, ఉక్కుఁడు, ఎడ్డియ—ఎడ్డ-ఎడ్డఁడు, ఎఱుకలేనివాఁడు, ఓగు, కంకరతల, కఱటి, కూళుఁడు, గోడచేర్పు, గోల, చెల్ల చెప్పడు, జడ్జో, జడ్జెమ్మ, తెలివిలేనివాఁడు, దుడ్డు, పాలముఁడు, పిసాళి, పెంకి-పెంకె, పెచ్చోరి, పెడకట్టె, పెడసరకట్టె, పెయ్యీ-పేయ, పెఱుచే, బేల, బొప్పఁడు, మంకు, మడియఁడు, మడ్డి, ముద్దుఁడు, ములుచే-ముల్చు, మొండి (మొండరి, మొండికట్టె), మొండు, మొక్కలి-మొక్కలీఁడు-మొక్కలుఁడు, మొద్దు—మొద్దఁడు, మొప్పియ—మొప్పె, మొరను, మొఱకు—మొఱకుఁడు, మొఱటు, మొఱ్ఱి, మోట, మోటు, మోఱకు—మోఱకుడు, మోగ్రిడు, వీటేఁడి-వేటేఁడి, వెంగలి—వెంగళి, వెంబర, వెకలి—వెక్కలి, వెడఁగు. తద్వి.—౧. వెడఁద, వెఱ్ఱి, వెఱ్ఱివాఁడు, వెఱ్ఱిబాగులు, వెఱ్ఱిమొగము, వేఁదుఱు; ౨. మూఢాగ్రేసరుఁడు.—(తె) వెంగలివిత్తు, వెంబరవిత్తు.

స్తమితము. సం. విణ. తడిసినది: చూ, రూ-స్తిమితము. 2. [గడిక: చూ, స్తోత్రము.

స్తవనము. సం. వి. అ. పుం. రూ-స్తవము. పొస్తవము. సం. వి. అ. పుం —పై.—

## స్తి

స్తిమితము. సం. విణ.=తిమితము. 1. కదలనిది: చూ, స్థావరము. 3; 2. తడిసినది: ఆర్ద్ర—ఆర్ద్రము, ఉత్తము, ఉన్నము, క్లిన్నము, తిమితము, వోదము, సమున్నతము, సిక్తము, రూ-స్తమితము. తద్వి.-౧. తడుపఁబడినది:-ఉక్షితము, ఉత్తప్తము; ౨. మిక్కిలి తడిఁ

గలది:-(తె) దుమదుమ; 3. తేమగలది.—(తె) తడి, తెమ్మ-తేమ; ౪. తడుపునది.—సేచకము; ౬. తడియుటకు.—చూ, స్తేమము.

## స్తు

స్తుతము. సం. విణ. స్తోత్రము చేయఁబడినది: చూ, స్తోత్రము.

స్తుతి. సం. వి. ఇ. (స్త్రీ). స్తవము: చూ, స్తోత్రము.

స్తుతించు. సం. స. క్రి. స్తోత్రము చేయు: అంకించు. అభినందించు, అభిష్టుతించు, నుతించు, ప్రణుతించు, ప్రశంసించు, భూషించు, వందించు, వర్ణించు, సముద్భాషించు. (తె):- అగ్గించు, ఎంచు, కయివారము సేయు-కైవారము సేయు, కొండాడు, కొనియాడు, గణుతించు, పిచ్చిలించు, పేరుకొను-పేర్కొను, పొగడు-పొవడు, వలయు. తద్వి.—౧. మిక్కిలి స్తుతించు.—పరిస్తుతించు, సన్నుతించు; ౨: చూ, వేఁడికొను; 3: శ్లాఘించు. (తె) మెచ్చు.

స్తుతిపాఠకుఁడు. సం. వి. అ. పుం. 1. బట్టువాఁడు: చూ, సూతుఁడు. 2. (వంద); అం. 2: చూ, సభాంగములు.

స్తుత్యము. సం. విణ. స్తోత్రము చేయఁదగినది: ఈడ్యము, కీర్తనీయము, పణితవ్యము, పణ్యము. తద్వి.—నవ్యము, శ్లాఘ్యము-శ్లాఘనీయము. (తె) మెచ్చు, మెచ్చులాఁడి.

స్తువజము. అం: చూ, శుభావర్తములు (చూ, అగంతుకములు 658 పొరట)

స్తూపము. సం. వి. అ. పుం. 1. మట్టిలోనగువానిదిబ్బ; 2.=తూపి. దేవాలయవిమానము.

## స్తే

స్తేనుఁడు. సం. వి. అ. పుం. దొంగ: చూ, హారకుఁడు.

స్తేమకు. మి. అ. క్రి: ఆర్ద్రింబగు. (తె) ఇఱముకొను, ఊరు, తడియు, తోఁగు, నాను. తద్వి.—(తె) చెమరుచు-చెమర్చు, చెమ్మగిల్లు, చెమ్మయొలుకు, తేమగిల్లు, నెమ్మకొను, పదనుకొను.

స్తేమము. సం. వి. అ పుం.=తెమ్మ-తేమ. తడియుట: ఆర్ద్రిత, క్లేదము, తేమనము—తేమనుందనము, రసము, సముందనము. (తె) ఈకువ, ఈమిరి, చెమ్మ, చొదుగు, తడి, తనుప్రతన్పు, తెమ్మ—తేమ, తోఁగు, నెమ్మ, పంకన, పదను. తద్వి —౧. కొంచెముతడిక.—(తె) ఒరపద(దు)ను, సొనపదును; ౨. తడుపుటకు —సేకము, సేచనము. (చూ, స్తిమితము. 2.)

స్తేయము. సం. వి. అ. న. రూ-స్తైన్యము. 1. దొంగతనము: చూ, హరణము. 1; అం. 2: చూ, వ్యఁవహారపదములు.

స్తేయి. సం. వి. న్. పుం. చూ, స్తేనుఁడు.

## స్తై

స్తైన్యము. సం. వి. అ న: చూ, రూ-స్తేయము. 1-2.

## స్తో

స్తోకకము. సం. వి. అ. పుం. చాతకము: చూ, స్తోకము. 2.

స్తోకము. సం. వి. అ. న. 1. నీటిబొట్టు: చూ, విశేషకము. 1; పుం. 2: రూ—స్తోకకము, అంబుజము, అభ్రిజము. కాలానుసారి, ఖల్లము, ఖల్లి, ఘనతాలము, చాతకము, దాత్యూహము, దివౌకసము—దివోకసము, ధారాటము, వర్షారంభప్రారణాప్రితము, శారంగము-సారంగము. (తె) వానకోయిల,

వావనెచ్చెలి. తద్వి:--చూ, సాఁకుడుపులుఁగు; 3. సన్నని నూలుపోఁగు: చూ, సూత్రము. 1; విణ. 4. అల్పము: చూ, స్వల్పము; 5. కొనియాడఁబడినది: చూ, స్తోత్రము.

స్తోత్రము. సం. వి. అ. న. పొగడ్త: అభిజనము, అభినుతి, అభిమానము, అర్థవాదము, అకల్పకము, ఆశీస్సు, ఈడ, కీర్తనము, కూర్చము, ఖ్యాతి, గుణవర్ణనము, గోకర్ణము, నవనము, నవము, నుతి, ప్రశంస, ప్రణయము, ప్రణిధి, ప్రార్థన-ప్రార్థనము, వందనము, వర్ణనము, వర్ణము, వికత్థనము, శంస, శంసనము, శ్లాఘన, స్తవనము-స్తవము, స్తుతి. స్తోమము. (అవ్య). అయి, అథ-అథో, అతి, అ, ఎ, ఏ. (తె) అగ్గలింపు, అగ్గింపు, అడుగుకోలు, అకలింపు, ఉగ్గడింపు, కయివారము-కైవారము, కొనియాట, కొసరు, గడన, గణుతి, పొగడిక, పొగడికోలు, పొగడిత-పొగడు-పొగడ్త-పొవుడు, బడాయి, మెచ్చు, మెప్పు. తద్వి.—౧. బట్టువాని స్తోత్రము వలె—ఆలోకనము, కయివారము-కైవారము; ౨. మిక్కిలి స్తుతికి.—ప్రణుతి, ప్రస్తుతి, శ్లాఘ-శ్లాఘన, సన్నుతి; 3. (విణ) స్తుతింపఁబడినది:—అభినుతము, అభిష్టుతము, అపగీర్ణము, ఈడితము—ఈళితము, కుశము, నుతము, పణాయితము - పనాయితము - పణితము - పనితము - ప్రణుతము - ప్రస్తుతము, వర్ణితము, శస్తము, సన్నుతము, సోక్తము; ౪. (అవ్య) ప్రార్థించుటను తెలుపును:—ఏ; ౫: (చూ, యాచన); ౬. ఆత్మస్తుతికి.-(తె) రజ్జవ-రజ్జో; ౭. మిక్కిలి స్తోత్రము చేయఁబడినది:—స్తుతము.

స్తోమము. సం. వి. అ. పుం. 1: చూ, సమూహము; 2: చూ, స్తోత్రము; 3. యజ్ఞము: చూ, హోమము 3 (యజ్ఞము); అం. 4: చూ, ముప్పదిరెండాయుధములు.

# స్త్యా

స్త్యానము-సం. వి. అ. పుం. ఆలస్యము: చూ, విలంబము. 1. తద్వి.—సోమరితనముకు-(తె) నుస్తి.

# స్త్రీ

స్త్రీ. సం. వి. ఈ. స్త్రీ.=ఇంతి. ఆఁడుది. (దీని యందు గర్భము కూర్పఁబడును.): అంగన, అబల, అలివేణి, ఇలా, కన్య, కర్త్రి, కల్య, కాంత, కామిని, కురంగనయన, గజయాన, చేటి-చేటిక, జాని, జోష-యోష, తనుమధ్య, తన్వి. తరళేక్షణ, తరుణి-తలుని, తలోదరి, తోయజాక్షి, దయిత, నారి, నితంబిని, పురంధ్రి, ప్రమద, బాల, బాలిక, బింబోష్ఠి, భామ, భామిని-భావిని, భీరువు, మహిళ, మానవతి, మానిని-యువతి, యువని, యోషిత-యోషిత్తు, రామ, వధుక, వధువు, వనిత, వశ, వామలోచన, విలాసిని, శర్వరి, శాతోదరి, సీమంతిని, సుందరి, సుతనువు, సుదతి, సైరంధ్రి. (తె): అతివ, అన్నువ-అన్నువ, అలరుఁబోఁడి, ఆఁటది-ఆఁడది-ఆఁడుది, ఆఁడుకూఁతురు, ఆఁడుపుట్టువు, ఆఁటు, ఇంచుఁబోఁడి, ఇంతి, ఇగురుఁబోఁడి, ఉగ్మలి, ఉవిద, ఎలనాఁగ, ఒప్పులాఁడి, కత్తియ-కత్తె, కన్నియ-కన్నె-కన్య, కలికి-కలికి, కలువకంటి, కొమ-కొమ్మ-కోమ, కోమలి, క్రాలుగంటి, గుమ్మ, గొంతి-గోతి, గోల, చాన, చామ, చిగురుఁబోఁడి (చిగురుఁబోణి), చిలుకలకొలికి, చెలి, చెలియ, చెలువ-చల్వ, చేడియ-చేడె, జోటి-జోటిక, తమ్మికంటి, తలిరుఁబోఁడి, తియ్యఁబోఁడి, తీఁగఁబోఁడి (తీఁగెఁబోఁడి), తెర

వు-తెఱవ, తొగకంటి. తొయ్యలి-తొయలి, ననఁబోఁడి, నవల-నవలా, నాతి-నాతుక, నెలఁత—నెలఁతుక, పడఁతి— పడఁతుక-పణఁతి-పణఁతుక, పయిదలి-పైదలి, పువుఁబోఁడి-పువ్వారుఁబోఁడి— పూఁబోఁడి - పూవుఁబోఁడి, పొలఁతి-పొలఁతుక-పొలితి-పొలుతుక- పొల్తి-పొల్తుక, పోఁడి, ప్రోయాలు, బిత్తరి, బోటి-బోటియు, బోణి-బోణీ, మగువ, మచ్చెకంటి, మడఁతి-మడఁతుక, మానిని, మించుఁబోఁడి- మించుఁబోణి, మిటారి, ముగుద, ముదిత-ముదియ-ముద్దియ, ముద్దుగుమ్మ, మెఱుఁగుఁబోఁడి, మెలఁత-మెలఁతుక-మెల్త-మెల్తుక, రేమ, లలఁతి, వాలుగంటి-వాలుగకంటి-వాల్గంటి, విరిఁబోఁడి, వెలఁది-వెలఁదుక, సకి-సకియ. తద్విశేషములు.—౧. పెండ్లికాని పడుచునకు.— అధినగ్నిక, అనాగతార్తవ, అనూఢ, అలకనంద, కన్య, కన్యక, నగ్నిక, పాకము, బాలిక, వధూటి, వరద, వృషలి. (తె) అమ్మాయి, అమ్మి, ఆఁడుపాప, కన్నియ-కన్నె-కన్య, కొండిక, చిన్నది, పడుచు, పిన్నపాప, పిల్ల, పోఁతి, బుల్లి. తద్వి.-(౧) ఎనిమిదేండ్లవఱకు పెండ్లిలేని పడుచు:— కుమారి, కూకువు; (౨) పెండ్లికాని పదేండ్ల పడుచు:—గౌరి. (తె) పడుచు, పోఁతి; ౨: అన్యస్త్రీ, పరస్త్రీ. (తె) ఒకత-ఒకతి-ఒకతుక-ఒకతె, ఒకరిత-ఒకరితి-ఒకరితె, ఒకర్త-ఒకర్తి-ఒకర్తు - ఒకర్తుక-ఒకర్తె, ఒకోత-ఒకోతి-ఒకోతుక-ఒకోతె, ఒకోరిత-ఒకోరితి-ఒకోరితె, ఒకోర్త-ఒకోర్తి-ఒకోర్తు - ఒకోర్తుక -ఒకోర్తె, ఒక్కత-ఒక్కతి, ఒక్కతుక-ఒక్కతె, ఒక్కరిత-ఒక్కరితి-ఒక్కరితె, ఒక్కర్త-ఒక్కర్తి-ఒక్కర్తు-ఒక్కర్తుక-ఒక్కర్తె, ఒక్కోత-ఒక్కోతి-ఒక్కోతుక-ఒక్కోతె- ఒక్కోరిత-ఒక్కోరితి-ఒక్కోరితె, ఒక్కోర్త-ఒక్కోర్తి-ఒక్కోర్తు-ఒక్కోర్తుక- ఒక్కోర్తె, ఓర్త-ఓర్తి-ఓర్తు-ఓర్తుక-ఓర్తె, వింతరాలు; ౩: (ముఖ్యముగు) దేశస్త్రీలకు.— అంగదేశస్త్రీ, అనూపదేశస్త్రీ, ఆంధ్రదేశస్త్రీ, అవంతిదేశస్త్రీ, ఉత్కలదేశస్త్రీ, కర్ణాటకదేశస్త్రీ, కామరూపదేశస్త్రీ, కాశ్మీరదేశస్త్రీ, కోసలోత్తరదేశస్త్రీ, గాంధారదేశస్త్రీ, గౌళదేశస్త్రీ, ఘూర్జరదేశస్త్రీ, ద్రవిడదేశస్త్రీ, పాటలీదేశస్త్రీ, పాండ్రదేశస్త్రీ, బాహ్లీకదేశస్త్రీ, మలయదేశస్త్రీ, మళయాళదేశస్త్రీ, మహారాష్ట్రదేశస్త్రీ, లాటదేశస్త్రీ, వంగదేశస్త్రీ, వనదేశస్త్రీ, సింధుదేశస్త్రీ, సౌవీరదేశస్త్రీ; ౪. విధవాస్త్రీ:—అనాథ, ఋషభి-వృషభి, గిరిక, గండ, జాలిక, వింతతువు, విధవ, విశ్వస్త, వైధవ. (తె) అవద, ఆలకి, తెంపి, ముండ, ముండమోపి, మునుకు-మునుఁగుమోపి; తద్వి-బాలవిధవకు:—చత్వరిక. (తె) కుంక (కుంకి); ౫. దిక్కులేనిది:—అనాథ, విధవ, (తె) అవద, ఆలకి; ౬ అందకత్తె.—చూ, సౌందర్యవతి; ౭. పూజ్యస్త్రీకి.— ఆర్య, ఆర్యాణి, కమల, పూజ్యస్త్రీ, భగవతి. (తె) అక-అక్క, అమ-అమ్మ, అవ-అవ్వ, అమ్మగారు-అమ్మగారు-అమ్మవారు, ఆయీ; ౮. అంతఃపురస్త్రీకి.— అంతఃపురకాంత, అవరోధనము, అవరోధము, అసూర్యంపశ్య, గుప్త, శుద్ధాంతము. (తె) రాణివాసము, దొరసాని. తద్వి.—అంతఃపుర కావలికత్తెకు.—సైరంధ్రి (చూ, సొవిదల్లుఁడు); ౯: అధికురాలు. (తె) అక్కచేరాలు; ౧౦: రాక్షసుని భార్యకు.—అసురి.

(చూ. సహధర్మిణి); 11: ఆజ్ఞానువర్తిని, ఆజ్ఞానుసారిణి; 12: గొడ్డురాలుకు.— అశిశ్వి, శ, వంధ్య, వృషలి. (తె) గొంజె, గొడ్డు, గొడ్డురాలు - గొడ్రాలు; తద్వి.—(తె) పుట్టుగొడ్డు; 13. ఊహ తెలివిది (ఆఁడుది):—అవ్యక్తురాలు; 14. ఈడేఱనిది (ఆఁడుది):—అవ్యక్తురాలు; 15. సోదకత్తెకు.—ఈక్షణిక, కిరాతి, దైవజ్ఞ, యోగిని, విప్రశ్నిక. (తె) ఎఱికెత-ఎఱుకత, ఎఱుకసాని, కొరవంజి, జోగిణి, జోగురాలు, పట్రిది, వేలుపుసాని-వేల్పులసాని, సోదకత్తియ-సోదకత్తె-సోదికత్తియ-సోదికత్తె; 16: ధనిక, ఉత్తమ, పతివ్రత, మత్తకాశిని, మానవతి, వరవర్ణిని, వరారోహ, సాధ్వి, సుచరిత్ర. (తె) ఈలువుటాలు, కొత్తడి-క్రొత్తడి-గొత్తడి, గరిత; 17: ఉపాధ్యాయ-ఉపాధ్యాయాని-ఉపాధ్యాయి-ఉపాధ్యాయిని. (తె) పంతులమ్మ; 18. మాచేకమ్మకు.—బుషభి, పోట. (తె) మాచేకమ్మ-మాసకమ్మ; తద్వి.—బొమ్మలుగల మాచేకమ్మకు.—(తె) కొమ్మ మాచేకమ్మ; 19: ఏకపత్ని, చిరంటి, పతిపత్ని-పతివత్ని, పునిస్త్రీ (పుణ్యస్త్రీ), రోచన, వరవర్ణిని, వరాంగన, వరారోహ, సభర్తృక. (తె) అయిదువ-ఐదువ, అయిదువరాలు-ఐదువరాలు, కొత్తడి-క్రొత్తడి-గొత్తడి, మగనాలు, మిక్కుణ, ముగతి, ముత్తయిదువ-ముత్తైద-ముత్తైదువ; 20. కణేర, హస్తిని; 21. ఏడుమొదలు ఎనిమిది వత్సరముల మొలక జవ్వనముగలది:— కన్యక; 22. కర్త్రి, క్రియావతి; 23: కళింగ, నితంబిని; 24: కా. (తె) ఎవత-ఎవతి-ఎవతుక-ఎవతె-ఎవరిత-ఎవరితి-ఎవరితె-ఎవర్త-ఎవర్తి-ఎవర్తుక-ఎవర్తె-ఎవ్వత-ఎవ్వతి-ఎవ్వతుక-



ఎవ్వతె-ఎవ్వరిత-ఎవ్వరితి-ఎవ్వరితె-ఎవ్వర్త-ఎవ్వర్తి-ఎవ్వర్తుక-ఎవ్వర్తె; 25: కారంధ. (తె) పోకలాఁడి; 26: కాహలి-కాహళి, గంధాఢ్య, చిరంటి, తరుణి-తలుని, ధనిక, యువతి, యౌవని, వయస్థ. (తె):— ఎలనాఁగ, కొమరాలు, గుబ్బలాఁడి, గుబ్బెత, చేమ, జవరాలు, జవ్వని, తల్లి, పడుచు. పడుచుది; 27: (చూ. స్త్రీ. 58) కుటహారిక, కుటి, దాసి, పరిచారిక. (తె) ఇంటిపాప, ఉంపుడుకత్తియ-ఉంపుడుకత్తె (చూ. పరిచారిక. 1); తద్వి.—కర్మకరి. (తె) ఊడిగపుకత్తె; 28: కరవీరి, కుటుంబిని, పుత్రవతి, పురంధ్రి; 29. భిక్షమెత్తుకొనుపతివ్రతకు.— కులట; 30. తల్లిదండ్రులచే నిచ్చి పెండ్లిచేయఁబడినయాఁడుది:— కులపాలిక, కులస్త్రీ, యామి; 31. వ్యభిచారములేమిచే తనకులము కాపాడుఆఁడుది:-కులపాలిక, కులస్త్రీ, కుల్య, జామి, యామి; 32. సామాన్యరాలునకు:— (తె) కొంచెకత్తె; 33. అల్పురాలునకు —(తె) కొంచెకత్తె; 34: కుంభకర్త్రి-కుంభకారి; 35 మంచికులమునఁబుట్టినది:— సుజాత; 36. కాముకికి.— ఇచ్ఛావతి, కలతూలిక, కాముకి, వృషస్యంతి. (తె) మాఁటినంగ; 37: (తె) కొల్లకత్తె, దొగ్గకత్తె; 38: కోటవి-నగ్నిక. (తె) ఉత్తేమల్లి; 39: క్రోధన, చండి-చండిక, భామిని, (మి) కోపకత్తె. (తె) పిసాళి; 40: (తె) కీలుబొమ్మ-కీల్బొమ్మ, జంత్రము; 41. వాఁడిముక్కుగలయాఁడుది:— ఖరణస-ఖరణసి-ఖురణస-ఖురణసి; 42. మంగళకరమైనది:- సుమంగళి; 43. అంగహీనయగుఆఁడుది:— తుద్రి; 44. నాట్యమాడుఆఁడుది:- తుద్రి; 45. హింసించెడు ఆఁడుది:— తుద్రి; 46. పరవేశ్మస్థాలంకరణకర్తృస్త్రీ:— గంధకారిక, సైరంధ్రి. (తె) గట్టివాయి-గట్టా

రాలు; తద్వి.—(౧) ధూర్తురాలు:—(తె) గట్టిద-గట్టిదా-గట్టిదాయి- గట్టువా- గట్టి వాలు-గట్టువాలు, గయాళి-గయ్యాళి, జెంత-జెంతె-జెంత, జోరాత, దండులంజె,దుడ్డె, బజారి-బాజారి, బూంగ;(౨) దుష్టురాలు:-(తె) గొంటి, ఛెడుగు, దోసకారి, పోలనురాలు, బర్లిలదురాలు, పొర్లిమిడి, పెంబర, పెక్కసి; (౩) సంకరజాతిస్త్రీ:-సైరంధ్రి; 47. చీరకట్టనికన్నియ:—గౌరి; 48. గాయని. (తె) గాణి-గాణీ, పాటకత్తె: 49. (తె)గడును, గరాను, గద్దతి,గద్దకత్తె, ఛెడుగు, టక్కరి, టాటోటు, టాటోటుకత్తె, దోసకారి, నంగ, నంగనాచి, నాలిబూతము, పిసాళి, బేరజేము, లండి-లండీ-లంగు, లండుబోతు. తద్వి:—(తె) పాడుముండ, (మి) పాడువిధవ; 50: గొడలి, జెలఖి, పలిక్కు. (తె) ముదియది, ముసలిది, ముద్ది: చూ, వృద్ధ; 51. (తె) చెఱపనచేట; 52: (తె) చివ్వలాఁడి, జగడగొండి, జగడాలమారి; 53: కర్మకరి, చేటి-చేటిక, చేడి-చేడిక, దాసి, పరిచారిక, భుజిష్య. (తె) ఊడిగపుకత్తె, గులాము, చేడియ-చేడె, తొత్తు, పాచిక, బానిస. (చూ, బానిస); (చూ, స్త్రీ. 27); 54. ప్రేమగల ఆఁడుది:—చండి, ప్రియ; 55. పేంపునట్టి ఆఁడుది:-చండి; 56. దేవవేశ్యలకు.—(దేవతాస్త్రీలుఅని కొందఱు);అప్సర-అప్సరస, అలంబుష;ఉర్వసి-ఊర్వశి-ఊర్వసి;చిత్ర; చిత్రరేఖ; తిలోత్తమ; మంజుఘోష; మేన, మేనక; రంభ, సుకేశి, సురాంగన, హరిణి, హాహా హూహూవులు. (తె): (బ).—అచ్చెరలు, తెలిగంటియన్నులు, తెలిగంటులు, వినుమిటారులు, వినులంజెలు, వేలుపులు-వేల్పులు, వేల్పుచెలులు. (చూ, వేలుపు.4.); తద్వి.—(౧) దేవతాస్త్రీ.-గంగ; (౨) దేవత. (తె) వేలుపు; (3): సౌదామని-సౌదామిని; (4) యోగిని. (తె) జోగి; (5) అలంబుష; (6) మోహిని; 57. పంచకురాలు.—(తె) జిజ్జిరకత్తియ- జిజ్జిరకత్తె, జాజిరకత్తె, టక్కరి-తక్కరి, తాటకత్తె, షెల్లి; 58. (తె) భర్తిమకలది:—డిమ్మరి-దిమ్మరి; 59. మత్తుకలది:—సిద్ధి. (తె) డిమ్మరి-దిమ్మరి, మదట; 60: జాతపత్యా-జాతాపత్య, సూతిక. (తె) పురుటాలు-పురుటియాలు, బాలింత-బాలెంత, బాలింతరాలు-బాలెంతరాలు, బిడ్డతల్లి; తద్వి.—బిడ్డలుగన్నఆఁడుది:—జాతిపత్యా-జాతాపత్యా, బహుసుత; 61. కొనియమ్మునది.—(తె) జెట్టికత్తియ; తద్వి.—కొనునది:—(తె) జెట్టికత్తియ; 62: (తె) జగజెంత-టక్కులాఁడి-తక్కులాఁడి-టెక్కులాఁడి, మాయలాఁడి; 63. భిక్షుకురాలు.—జోగురాలు;64:తత్స్త్రీ. (తె) ఆకె, ఆకె-ఆమె, ఆబిడ-ఆబిడె-ఆవిడ, ఆయక-ఆయక్క, ఆయమ-ఆయమ; 65. ఈపూజ్యస్త్రీ:—(తె) ఈకె, ఈపె-ఈమె, ఈబిడ-ఈబిడె, ఈయమ-ఈయమ్మ; 66. తప్పుగలది:—(తె) దోసి; తద్వి:—పాపిష్ఠురాలు:—(తె) దోసి. 67. మంచి మనస్సుగల ఆఁడుది:—త్రియి; 68. కుటుంబముగల ఆఁడుది:—త్రియి. 69. వేవిళ్లుగలది.-దోహదవతి-దోహళవతి,శ్రద్ధాళువు; 70: (తె) తెగులుగొంటు-తెవులుగొంటు- తెవ్లుగొంటు. 71: (తె) తిండికత్తియ - తిండికత్తె, తిండిపోతు; 72: (తె) తేరకత్తియ-తేరకత్తె, రిత్తకత్తె; 73. మృతసువాసినికి.—శాకిని. (తె) జక్కిణి-జక్కిని, శాగిని, పేరంటాలు-పేరంటలు-పేరింటాలు, ముత్తయిదువ-ముత్తైదువ-ముత్తైద-ముత్తో; 74. పతింవర, వర్యా, స్వయంవర; 75. శీలము,

ప్రాజ్ఞ, ప్రాజ్ఞి. (తె) చేదుక_చేదురాలు, జాణ, తెలివికత్తె, నెఱ్ఱి, నేరుపులాఁడి; 76. పేరఁటమునకు వచ్చిన ముత్తైదువ:— పేరంటాలు—పేరఁటలు— పేరంటాలు; 77. ప్రియురాలు:- దయిత, ప్రణయిని; 78: తాంబూలదాయిని. (తె) అడపము, అడపకత్తియ—(అడపకత్తె); 79. దిట్టతనముగలది:— (తె) తుటారి—తుటారికత్తియ—తుటారికత్తె, 80. పారుష్యముగలది:—(తె) తుటారి-తుటారికత్తియ-తుటారికత్తె. 81. (తె) నాగవసాని-నాగవ్వసాని, నాగసాని-నాగవసాని, నావసాని; 82. నిష్కళి-నిష్కళి విగతార్తవ. (తె) ముట్లుడిగినది; 83: (తె) పూఁటకూళ్లమ్మ, వంటలక్క; 84. జీతమునకు వండెడి ఆఁడుది:—(తె) వంటలక్క; 85: సువాసిని, సుమంగలి, స్వవాసిని. (తె) పేరఁటలు-పేరంటాలు-పేరఁటాలు, ముత్తైదువ. (చూ, స్త్రీ 73.76); 86. భేల, ముగ్ధ-ముదిత. (తె) గోల, బేల, మాగుద-ముద్ద, ముద్దరాలు, ముద్దియ. తద్వి.—ముద్దుగుమ్మ-ముద్దులగుమ్మ-ముద్దులాఁడి, 87: పుష్పలావిక. (తె) గట్టి వాల్ బోటులు; 88. స్నేహితురాలు:— ఆళి-ఆలి-ఆళి, దయిత, ప్రియకాంత, ప్రియురాలు, ప్రేయసి, వయస్య, సఖి, సహచరి, స్నేహితురాలు. (తె) అంటుకత్తియ-అంటుకత్తె, అనుఁగుకత్తె, చెలి, చెలికత్తియ-చెలికత్తె-చెలిమికత్తియ-చెలిమికత్తె, చెలిమరి, జోటికత్తియ-జోటికత్తె, నంటుకత్తె, ననుపుకత్తె, నెచ్చెలి, నెయ్యరి, నెయ్యురాలు, నేస్తురాలు, నేస్తకత్తియ-నేస్తకత్తె, పొత్తుకత్తె, బోటి. బోటికత్తియ-బోటికత్తె, సంగాతకత్తియ-సంగాతకత్తె, సకి-సకియ; (చూ, స్త్రీ 77.); 89. మాధురాలు:—(తె) పాలసురాలు, పెదసరకత్తె, మొద్దు, మొఱకత్తె, మోట, మొప్పె; 90: రాడు; 91. అఱువదేండ్ల యాఁడుది:— మందాకిని; 92. పిశాచస్త్రీ:— మోహిని; 93: మహేల (మహేళ); 94. ఆత్మస్తుతిపరురాలు:—(తె) గజ్జెలాఁడి; 95. స్వర్ణభూషణురాలు:— (తె) రజ్జెలాఁడి; 96. రసికురాలు:— రసిక; 97. సమర్తాడినది:— అవి, ఆత్రేయి, ఉదక్య, ఋతుమతి, త్రిరాత్రి, దుష్టరజ, పుష్పవతి, మధ్యమ, మలిని, రజస్వల, రాక, స్త్రీధర్మిణి. (తె) ముట్టు-ముట్టుత, చెఱగుమాసినది; 98. వీరకత్తెకు.—(చూ, వియ్యంకురాలు); 99. మగఁడు బిడ్డలుగలది:— వీర; 100: (తె) బూమెకత్తియ- బూమెకత్తె, బూమెలాఁడి; 101: (తె) బెట్టిదురాలు, బెడిదురాలు; 102: భీరువు. (తె) బెదరుపోతు, వెఱపరి; 103: నిరతము, లోల (తె) ముప్పదియేండ్లది; 104: సుఖిని. (తె) సుకిని; 105: సుదతి; 106: వర్తకి, బంధకి, లాసక-లాసిక, శైలూషి. (తె) ఆటకత్తియ-ఆటకత్తె, ఆటరి, ఆటవెలఁది, గొండిలి-గొండ్లి-గొంల్లి, పాతరకత్తె, పాతరలు, పాతర; 107. బ్రాహ్మణస్త్రీకి -(తె) పాఱుటక్క, పాఱుత, బాఁపత, బాఁపనక్క, బాఁపనది; తద్వి:-అమ్మగారు-అమ్మవారు; 108: (తె) పేదరాలు, బీద; 109: వృషలి, శూద్రి. (తె) కాఁపత-కాఁపది-కాఁపుది (వృషలి=కన్యక; గొడ్రాలు; చేమ్న్యుడుబిడ్డలు కలది); 110: ప్రౌఢ. (తె) ఊరిడు, గట్టివయసుది, గాలకురాలు, నడుఁబ్రాయపుది, ప్రౌఢ. తద్వి.—(౧) తరుణము. (తె) ఎల, కోడె, పడుచేది; (౨)(తె) పదునాల్గేండ్లయాఁడుది:_ అర్య; 111. ప్రదర్శనము చేయు ఆఁడుది:—(తె) రాయిడికత్తె; 112: హ్రీమంతురాలు. (తె) పుత్త్యె

డీక, సిగ్గరి, సిగ్గరికత్తియ—సిగ్గరికత్తె, సిబ్బితికత్తె; 113: అంజని; 114: అచండి; 115: అనింద; 116: అవినీతి; 117: అభీరు; 118: అశ్వ; 119: అసిక్నీ; 120: అలివేణి; 121: ఆచార్య; 122: ఆచార్యాణి-ఆచార్యాని; 123: ఆసురి; 124: ఆయిని; 125: ఆలకి; 126: ఉత్కా; 127: ఉత్తమ; 128: ఉస్నాని; 129: ఉపకారిక; 130: ఊః; 131: ఊర్మిళ; 132: ఋ; 133: ఋషభి; 134: కనకాంగి; 135: కదళీవంధ్య (చూ, వంధ్యలు); 136: కరభోరు; 137: కర్పూరగంధి. (తె) కప్పురగంధి; 138: కలావతి-కళావతి; 139: కాంత; 140: కాకవంధ్య (చూ, వంధ్యలు); 141: కాత్యాయని; 142: కామిని; 143: కాముక; 144: కామాలజఘ్న. 145: కిన్నరి; 146: కిమిల; 147: కిరాతి; 148: కురంగనయన; 149: కేశిని; 150: కోటరి (కోటలి); 151: కోపన; 152: గజయాన; 153: గార్గి; 154: గణకి; 155: గిరిక; 156: ఖండిత; 157: క్షత్రియా-క్షత్రియాణి; 158: చారుపత్రిక, మానోపవాసిని; 159: జాని; 160: జీ; 161: జీరనువు; 162: తనుమధ్య; 163: తన్వి; 164: తపస్విని; 165: తరళేక్షణ; 166: తిలపుష్పనాసిక; 167: తోయజాక్షి; 168: ధగిడీ; 169: ధన్య; 170: నాయిక; 171: నితంబిని; 172: పార్ష్ణి; 173: పావని; 174: పాళి; 175: ప్రమద; 176: బాలము; 177: బింబోష్ఠి; 178: భామిని; 179: భావిని; 180. మానవతి; 181. మాలతి; 182: మానిని; 183. రంభ; 184: లాలస; 185: వరూధిని; 186: వర్య; 187: వర్ప్రటి; 188: వలజ; 189: వరారోహ; 190 విదుషి; 191: వైదేహి; 192: శబరి (తె) చెంచెత; 193: శాతోదరి; 194: శిఖరిణి; 195: శామలోచన; 196: విశాలాక్షి; 197: వనిత; 198: కృశాంగి; 199: హంసయాన. (తె.) అంచెయాన; 200: (తె) అటుకత; 201: (తె) అలసురాలు; 202: (తె) కొండికత్తె; 203: (తె) చొగవకత్తియ (చొరవకత్తె); 204: (తె) జాణకత్తియ – జాదకత్తియ—జాదకత్తె; 205: యోగిని. (తె) జోగిణి: చూ, స్త్రీ, 90); 206: (తె) ఎల్లాఁపికత్తియ—ఎల్లాఁపికత్తె; 207: నెట్టికసీల; 208: తరగన; 209: (తె) తాలిమికత్తెయ—తాలిమికత్తె; 210: (తె) తిరుగుఁబోతు; 211: (తె) తగులాటకత్తె; 212: (తె) తఱుసలి; 213: తనుకులాఁడి; 214: (తె) తరువుకత్తె; 215: (తె) తొడుసు; 216: (తె) దబ్బఱకత్తియ—(దబ్బఱకత్తె); 217:(తె) దందవకత్తియ-దందనకత్తె; 218: (తె) పెట్లమారి; 219: (తె) పగతురాలు; 220: (తె) పింజారి—పెంజారి; 221: (తె) పీతమ్మ; 222: (తె) బంకెత; 223: (తె) బజేఁగడుసుది; 224. (తె) బేరకత్తె; 225: (తె) బొంకులాడి; 226: (తె) బోయత—బోయెత; 227: (తె) బిబ్బి; 228: (తె)బుత్తి; 229: (తె)బూబు; 230:(తె)మునిముచ్చు; 231: (తె) ముద్దులాఁడి; 232:(తె) రాబోఁడి; 233: (తె) రంపెలాఁడి; 234: (తె) విశాకు; 235: (తె) వేగిరకత్తియ—వేగిరకత్తె; 236: వామ; 237: మృగాక్షి; (తె) లేడికంటి; 238: (తె) కటారికత్తియ-కటారికత్తె; 239. సరస్వతి; 240. మఱికొన్ని స్త్రీ విశేషములు:—(తె) అలరుఁబోఁడి, ఇంచేఁబోఁడి, ఇగురుఁబోఁడి, ఒప్పులాఁడి, కలువకంటి, కీలుబొమ్మ—కీల్బొమ్మ, కులుకులాఁడి, కొమరె—కొమిరె, కోమలి, క్రాలుగంటి, గమ్మేలాఁడి, గుంట, చిగురుఁబోఁడి-చిగురుఁబోణి, చిన్నెలాఁడి, చిలుకుక, చిలుకలకొలికి, చెలువ—చెల్వ, చోఱు

బుడుత, చక్కనచేంటి, తమ్మికంటి, తలిరుఁబోఁడి, తియ్యఁబోఁడి–తీఁగఁబోఁడి– తీఁగఁబోఁడి, తెలిగంటి, తొగకంటి, ననఁబోఁడి, నాఁడెకత్తె–నాణెకత్తె, నీటుకత్తియ–నీటుకత్తె, పువుఁబోఁడి-పూఁబోఁడి-పూవుఁబోఁడి, పువ్వారుఁబోఁడి, పొన్నికొమ్మ, బంగారుబొమ్మ, బాగులాఁడి, బిత్తరి, మచ్చెకంటి, మించుఁబోఁడి–మించుఁబోణి, మిటారి, మిసిమింతురాలు, మెచ్చులాఁడి, మెఱుఁగుఁబోఁడి, (మి)లతకూన,(తె)వన్నెకత్తియ–వన్నెకత్తె–వన్నెలాఁడి, వాలుఁగఁటి–వాలువకంటి–వాల్గంటి, విరిఁబోఁడి, వెలఁది, వెలఁదుక, సింగారి; 241: శ్రీమతి, సుభగ, సౌభాగ్యవతి, (తె) సిమాటి; 242. (తె) వానెత; 243: సుందరి, సుభగ; 244: శ్యామ; 245: పుట్టినింటనుండెడి యాఁడుది:—సువాసిని, స్వవాసిని; 246: స్త్రీత్వము. (తె)ఆఁటు,ఆఁడతనము–ఆఁడుతనము; 247: సుతనువు;

248 స్త్రీజాతులు:—

| జాతి. | అనుకూల పురుషుఁడు. | ఇష్టమగు జాము. | ఇష్టమగు బంధములు. | కళాస్థానములు | ప్రియ తిథులు. | దేవతాస్త్రీ. మనుష్యస్త్రీ. |
|---|---|---|---|---|---|---|
| 1. పద్మిని | పాంచాలుఁడు | 4 వ జాము | పంకజాసనము | పిఱుఁదులు, నాభి, తొడలు | ఏదైన మంచి తిథి | శచీదేవి రుక్మిణీదేవి |
| 2. చిత్తిని | కూచిమారుఁడు | 1 వ జాము | నాగరాఖ్యము | నొసలు, ముంగురులు, కన్నులు | 2-4-6-8 10-12 తిథులు | మేనక ద్రౌపది |
| 3. శంఖిని | భద్రుఁడు | 3 వ జాము | వేణుధారణము | పెదవి, పిక్కలు, చెక్కులు | 30, 1, 11, 13, 14 తిథులు | తార సత్యభామ |
| 4. హస్తిని | దత్తుఁడు | 2 వ జాము | స్కంధపాద యుగళము | కుచములు చంకలు | 3-7-9-15 తిథులు | తిలోత్తమ రాధ |

అం. 2: చూ, సప్తవ్యసనములు; 3: చూ, వింశతివిగ్రహములు; 4: చూ, కామజంబులు; 5: చూ, భోగములు; 6: చూ, చేతనరత్నములు; 7: చూ, వృత్తము. 1 ("రెండు గురువులు ఒక్కపాదము. అటుల నాలుగు పాదములుగల రెండవ ఛందస్సునందుఁబుట్టినవృత్తము.")

స్త్రీకేసరము. వా. వి: చూ, అంషకోశము. 3

స్త్రీఘోషము. సం. వి. అ. పుం. వేకువ: చూ, సూర్యోదయము (వేగుజాము.)

స్త్రీజాతులు. అం. (పద్మిని, చిత్రిణి, శంఖిని, హస్తిని) : చూ, స్త్రీ 243. [స్త్రీ·

స్త్రీత్వము. సం. వి. ఆడుతనము, ఆటు: చూ,

స్త్రీధనములు. అం: అధ్యగ్నికృతము, అధ్యావాహనికము, ప్రీతిదత్తము, భ్రాతృసౌదాయకము, మాతృసౌదాయకము, పితృసౌదాయకము. (6).

స్త్రీధర్మిణి. సం. వి. ఈ. స్త్రీ 1. ముట్టుది: చూ, స్త్రీ; అం. 2. స్త్రీమదము: చూ, మదములు.

స్త్రీపర్వము. అం: చూ, పర్వములు.

స్త్రీపుంసయోగము. అం: చూ, వ్యవహారపదములు.

స్త్రీప్రజావంధ్య. అం: చూ, వంధ్యలు.

స్త్రీబాలరాజు. అం: చూ, తంత్రములు.

స్త్రీభాషి సం.వి.ఈ. స్త్రీ: చూ, ఆడంగి. 2.

స్త్రీభూషణము. సం. వి. అ. న. మొగలి*: చూ, సూచీపుష్పము (మొగలి.)

స్త్రీమదము. అం: చూ, మదములు (స్త్రీధర్మిణి 2.)

స్త్రీరక్షకులు. అం: తండ్రి, కొడుకు, సోదరుడు, పినతండ్రి, పెదతండ్రి, మేనమామ (6)

స్త్రీరాగములు. అం: (చూ, రాగాంగములు, చూ, స్వరము. 2, చూ, పురుషరాగములు): దేశాక్షి, ఘూర్జరి, దేశి, తోడి, దేవక్రియ, ఆందోళి, దేవగాంధారి, గౌళ, గుండక్రియ, ఆహిరి, లలిత, బిలహరి, కురంజి, ధన్యాసి, పూర్వగౌళ, వరాళి, నాట, భల్లాతకి, మలహరి, సారంగ, రామక్రియ, కన్నడ, మంగళకౌశిక, నారాయణి. (24)

స్త్రీలంగోరుట. అం: చూ, వ్యసనములు.

స్త్రీలక్షణము. అం: చూ, కళలు.

స్త్రీలక్షణాంగములు. అం. (స్త్రీలకు సుఖదుఃఖాద్యనుభవములం దెలియుటకు నాపాదమస్తక పర్యంతముగల లక్షణాంగములు. సం:. 1. పాదరేఖలు, 2. పాదతలములు, 3. పాదనఖములు, 4. పాదాంగుళములు, 5. ప్రపదము, 6. పార్ష్ణులు, 7. గుల్ఫములు, 8. గతి, 9. జంఘలు, 10. రోమము, 11. జానువులు, 12. ఊరువులు, 13. భగము, 14 కటి, 15. స్ఫిక్కులు, 16. జఘనము, 17. నాభి, 18. కుక్షి, 19. పార్శ్వములు, 20. మధ్యము, 21. వళులు, 22. రోమావళి, 23. వక్షము, 24. స్తనములు, 25. జత్రులు, 26. స్కంధములు, 27. భుజములు, 28. కక్షములు, 29. మణిబంధములు, 30. కరపృష్ఠములు, 31. కరతలములు, 32. కరాంగుళులు, 33. కరాంగుళనఖములు, 34. హస్తరేఖలు, 35. పృష్ఠము, 36. కంఠము, 37. ముఖము, 38. చిబుకము, 39. అధరము, 40. దంతములు, 41. స్వరము, 42. జిహ్వ, 43. తాలువులు, 44. ఉత్తరోష్ఠము, 45. హనువులు, 46. కపోలములు, 47. హసితము, 48. నాసికము, 49. నేత్రములు, 50. తారములు, 51. భ్రువులు, 52. కర్ణములు, 53. లలాటము, 54. శిరము, 55. శిరోరుహములు, 56. అంగము, 57. దేహవర్ణము, 58. దేహగంధము (58) (వీనిలక్షణాదులు లాయాపదములకడం జూడనగు.)

స్త్రీలింగము. అం: చూ, లింగములు. [స్త్రీ·

స్త్రీలు. అం.బ: ఆడంగులు, ఆడువారు. (చూ,

స్త్రీసంగమము. అం: చూ, ప్రకాశింపఁజేయఁగూడనివి. [ములు; 2: చూ, వివాహములు.

స్త్రీసంగ్రహణము. అం. 1: చూ, వ్యవహారపద

స్త్రీసల్లాపసమయము. అం. (భోగముఫలము): చూ, గ్రహసముచ్చయములు.

స్త్రీసాముద్రికము. అం: చూ, స్త్రీలక్షణాంగములు. [తము

స్త్రీస్థానకములు. అం. అశ్వక్రాంతము, అయు

# స్త్రై

స్త్రైణము. సం. వి. అ. న. 1. స్త్రీస్వభావము: చూ, స్వభావము; విణ. 2. స్త్రీసంబంధమైనది.

# స్థ

స్థండిలము. సం. వి. అ. న. 1. వ్రతముపూనినవా(డు పండుకొనుటకు దర్భాదులచేత సంస్కరింపఁబడిన భూమి: చూ, భూమి. 1; 2. అగ్నిహోత్రమునుంచుటకై సంస్కరించినచోటు: చూ, భూమి. 1; వా. 3. సొత్తు.

స్థండిలశాయి. సం. వి. న్. పుం: చూ, రూ- స్థండిలు(డు.

స్థగనము. సం. వి. అ. న. కప్పు: అంతరము, అంతర్ధ-అంతర్ధి, అంతర్ధానము, అపవారణము, అపిధానము, అవగుంఠనము, అవగ్రహణము-అవగ్రహము, అవరోధము, అవచ్ఛదము-అవచ్ఛాదము, అచ్ఛాదనము, ఆవరణము, గడము, ఛదనము, తిరోధానము, పిధానము, పరిచ్ఛదము. పరిచ్ఛాదనము, యవనిక, లోపము, వర్ణము, వస్త్రాచ్ఛాదనము, విరింగిణి, వ్యవధ, వ్యవధానము, వ్యవాయము, (అవ్య) అపి, అప్. (తె) అడ్డపాటు, అడ్డము, అడ్డి, అట్టా(క, ఇఱుము, ఎడరు, ఓలము, ఓలిమి, కనుమరువు, కప్పు-కప్పుదు, చేఱపు, చోటు, తెర-తెఱ, తెరపి-తెఱపి, పొదుగుడు-పొదువు, బందు, మఱుగు-మఱువు, మాటు, మాయి, మానుకు, మానుగు-మానుగుడు, మునుపు, మూ(త, మూయి, మూయుట తద్వి.— 1. తిరోభావము; 2: (చూ, స్థాపనము.)

స్థగనముచేయు. మి. స. క్రి, కప్పు: (సం) ఆచ్ఛాదించు, పరిచ్ఛాదించు. (తె) అంకెగొను, అప్పళించు, కదించు-కదియించు, కప్పు, కమ్మరించు, దబ్బువెట్టు, పొదుగు-పొదువు, పొరిము, మూయు. తద్వి.— (తె) పొ(తు, పూడుచు-పూడ్చు. (సం) నిక్షేపించు.

స్థగితము. సం.విణ. కప్పఁబడినది: అపావృతము, ఆచితము, ఆచ్ఛాదితము, చిత, ఛన్నము, ఛాదితము, పిహితము, పూర్తము, పరిచ్ఛన్నము, పరిచ్ఛాదితము, మీలితము, వర్ధితము.

స్థపతి. సం. వి. ఇ. పుం. 1. శిల్పివిశేషము; 2. బృహస్పతి సవనముచేత యజించినవా(డు; 3. అంతఃపురకావలివా(డు: చూ, సౌవిదల్లు(డు; విణ. 4: చూ, శ్రేష్ఠు(డు.

స్థపుట. సం. వి. ఆ. స్త్రీ. జోడి* : చూ, సుమనస్సు. 1. [న్నతమునైనది.

స్థపుటము. సం. విణ. మధ్యాహ్నతము పార్శ్వోన్న

స్థలపద్మిని. సం. వి. ఈ. స్త్రీ. మెట్టతామర*: చూ, సహస్రపత్రము.

స్థలము. సం. వి. అ. న.=తలము, రూ-స్థలి. మెట్టనేల: చూ, భూమి. 1; 2. చోటు: చూ, స్థానము. 1.

స్థలి. సం. వి. ఈ. స్త్రీ.—పై.—

స్థవిరు(డు. సం. విణ. ముసలివా(డు: జరంతు(డు, జరు(డు, జిన్ను(డు—జీను(డు, జీర్ణు(డు, జ్యాయు(డు, జ్యేష్ఠు(డు, దశమిస్థు(డు, దీర్ఘాయువు, దీర్ఘాయుష్మంతు(డు, ప్రవయు(డు, వర్షీయు(డు, వృద్ధు-వృద్ధు(డు, (తె): అరగడము, డొక్క—డొక్కు, పక్కు, పన్న, పెద—పెద్ద, పెద్దవా(డు, పెరు(గు—పెరువు-పెర్వు, ముతుక- ముదుక- ముదుక(డు, ముత్త, ముది, ముదిమివా(డు . ముది

వాఁడు, ముదిసినవాఁడు, ముదుసు, ముదుసరి-ముదుసలి_ముసలి, ముసలివాఁడు. తద్వి.___మిక్కిలివృద్ధుఁడు:___ఆయుష్మంతుఁడు, చిరజీవి, జైవాతృకుఁడు, దశమి, దీర్ఘాయువు, దీర్ఘాయుష్మంతుఁడు, పూర్ణాయుర్దాయవంతుఁడు, శతానీకుఁడు.

స్థవిష్ఠము. సం. విణ. మిక్కిలిస్థూలము, గరిష్ఠము, బలిష్ఠము, బలీయము: చూ, స్థూలము. 4.

స్థవీయము. సం. విణ. (న్. ఈ. న్) కంటె కింటె మిక్కిలిస్థూలము: చూ, స్థూలము. 4.

## స్థా

స్థాండిలుఁడు. సం. వి అ. పుం. 1. వ్రతము చేత భూమిమీఁదఁబరుండువాఁడు: రూ_స్థండిలశాయి. (చూ, వ్రతి. 2): అం. 2: చూ, గతిభేదములు. [క్రాంక*.

స్థాణుకర్ణిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, విష్ణు

స్థాణుప్రకీర్ణ. అం: చూ, అశ్వసంచారమార్గములు.

స్థాణువు. సం. వి. ఉ. పుం. 1. మేకు: చూ, శూలము. 4; 2: చూ, శివుఁడు; పుం. న. 3. కొమ్మలులేని చెట్టు, మోడు: చూ, వృక్షము; విణ. 4. స్థిరమైనది: చూ, శాశ్వతము; అం. 5: చూ, ఆసనములు.

స్థాణ్వాసనము. అం: చూ, స్థాణువు. 5.

స్థాత. సం. విణ. (ఋ. ఈ. ఋ): వర్తిష్ణువు, వర్తనుఁడు. (తె) ఉండువాఁడు.

స్థాతవ్యము. సం. విణ. ఉండఁదగినది: ఆలస్యము.

స్థానకములు. (అం: చూ, పుంస్థానకములు. ౬. చూ, స్త్రీ స్థానకము 3.)

స్థాననిఘంటువు. అం. లగ్నము_తను, ద్వితీయము-మారకము, తృ-విక్రము, చతు-మాతృ, పం-తనయః, ష-శత్రు, స-కళత్ర, అ-ఆయుః, నవ-భాగ్య, దశ-రాజ్య, ఏకా-లాభ, ద్వాదశము-వ్యయస్థానము. [ములు.

స్థానపాలకుఁడు. అం: చూ, హయపాలకభేద

స్థానబలము. అం: చూ, షడ్బలములు. (౧. ఉచ్చ, ౨. స్వక్షేత్ర, 3. మూలత్రికోణ, ౪. మిత్రక్షేత్ర, ౫. స్వనవాంశ, ౬. తన ద్రేక్కాణ, ౭. తన ద్వాదశాంశ, ౮. తన త్రింశాంశ, ౯. తన షోడశాంశలయందున్నట్టియు గ్రహములు స్థానబలముకలవారు.)

స్థానము. సం. వి. అ. న. 1 = ఠాణా-ఠానము. తావు. చోటు: అంకము, అధివాసము, అవదేశము, అవస్థానము, ఆ, ఆశయము: ఆశ్రయము, ఆసనము, ఆస్పదము, ఓకము-ఓకస్సు, కాష్ఠ, కీర్తి, కులాయము, క్ష్మ, క్షితి, క్షేత్రము, ఖలము, గాధము, తటము, తటి, ధామము, ధిష్ణ్యము, నిష్ఠ, నీడము, పదము, పాళి, ప్రతిష్ఠ, ప్రదేశము, భువి_భూమి, వసతి, వసనము, వసి, వాసము, సంస్థ, సత్త్ర, స్థలము, స్థలి, స్థానము, స్థితి. (తె.వ):—ఇక్క, ఇక్కువ, ఇమ్ము, ఇరవు-ఇరువు, ఉనికి, ఉనుకువ, ఎడ- ఎడము, కంగవ, కందువ, కట్టు, కడ, కలఁకు, కలను, కలిమి-కల్మి, గరిడి, చేక్కటి, చేక్క, చేపట్టు, చో, చోటు, జాగా, టెంకి-తెంకి, ఠాణా, ఠాణి-ఠాణియ_ఠాణె, టావు-తావు, తావు, తల, తలము, తానకము-తానము, తావలము, పట్టి, నిట్టి, నిలుకడ-నిల్కడ, నెట్టు, నెవ్వ, నెల, నెలకువ, (నెలఁకువ), నెలవు, నేల, పట్టు, పాలము, బస, పట్టు మనికి-మన్కి, మనికిపట్టు, మనుకువ, వలతి, సీమ. తద్విశేషములు.___౧: ఉత్థానము. (తె):—ఇఱుకటము-ఇఱుకాటము-ఇఱుకటము-ఇఱుకాటము, ఇఱుకు; ౨ మంచితావుకు.___ ఓక్యము, సంస్థితి; 3. నదిమొదలగువాని సమీపప్రదేశము.___కచ్ఛము; ౪. పనులగట్టుచోటు.___(తె)

కట్టుముట్టు; ౫. ఊనికితావు.—కట్టుముట్టు; ౬. నీటిక్రిందుగా యాటగలతావు.—జలబిల్వము. (తె) కసిరుము; ౭. ఏనుఁగును కట్టుచోటు.—గజబంధని; ౮. కెట్లుసాదన చేయుచోటు—అక్షవాటము; ౯. నాలుగు కాలువలు కలియుచోటు.—జలగుల్మము; ౧౦. గోవులు తిరుగుచోటు.—గోష్పదము; ౧౧. కష్టమును గలిగించుతావు.—కష్టస్థానము, వారకము; ౧౨. పోఁగూడనితావు.—డ, (కలిలము, కష్టము, గహనము, దుర్గము); ౧౩. మేఁకలనుగోయుతావు:—కటి; ౧౪. కాఁపురమునకు.—(చూ, విడిముట్టు); ౧౫. ఆలుబిడ్డలతోడి యునికికి.—(చూ, సంసారము. 1); ౧౬. పుట్టినచోటు:—(తె) పుట్టు; ౧౭. ఇంటి వెనుకటిచోటు:—ద్రోణి, వృష్ఠము. (తె) దొడ్డి, పెడలు, పెరడు–పెల్లు; ౧౮. తెలివికి మొదటి చోటు:—ప్రభవము; ౧౯. ఓడలు చేసెడు చోటు: (తె) జొది; ౨౦. కొండలోనగు వాని మీఁది ఉబ్బు అగుచోటు.—(తె) చోటు; ౨౧. దుర్గము స్థలము.—(చూ, మాన్యము. 2); ౨౨. నడిమిచోటు:—(తె) ముంగిలి; ౨౩. మూఁడుప్రదేశములు—(తె) మచ్చెట్లు; ౨౪: మూఁడు ఎల్లలు కలియుచోటు: (తె)ముయ్యెలగుట్ట; తద్వ:- మూఁడుదారులు కలియు చోటునకు:—ముయ్యెలగుట్ట (చూ, మార్గము. 1.); ౨౫. నుంకము తీయుచోటు:-(తె) మెట్టు; ౨౬. బోగమువాండ్రు ఆటతావు: (తె) మేజువాణి; ౨౭: వధస్థానము, ఆఘాతనము–ఆఘాతము, నూన. (తె) చేంపుడుగట్టు; ౨౮. ఏకాంతస్థలము:—వీకాశము; ౨౯. రాజుల ఏకాంతస్థలము.—శుద్ధాంతము; ౩౦. నీచస్థానము.—గభీరము; ౩౧. పుడమికి.—చూ, భూమి. 1; ౩౨. పరదేశమండలియునికికి—వనము; ౩౩. కారణములేనియునికి.—విలక్షణము. ౩౪: (తె) కందువ, బస, మెలఁగు, మెలఁగుచోటు, అంతరువు, అంతస్తు, ఓలము; ౩౫. యజ్ఞములయందు బ్రాహ్మణులు వేదబుక్కులు చెప్పెడుచోటు —సంస్థానము: (చూ, సదనము 1; చూ, భూమి. 1); 2. ఇల్లు (చూ, సదనము. 1); 3. క్షయ–స్థాన–వృద్ధులు మూఁడింటిలోనొకటి: (చూ, వర్గములు. 3); 4. విలుకాని యుద్ధమువ్వటి నిలువు (ఇది పంచవిధము.—ప్రత్యాలీఢము, ఆలీఢము, సమపదము, వైశాఖము, మండలము); 5. పోలిక: (చూ, సమానము. 2); 6. గ్రంథవిభాగము; అం. 7: (చూ, శుశ్రూషలు, 8: చూ, ఉదయత్రయము; 9: చూ, వింశతివిగ్రహములు; 10: చూ, వర్గములు (చూ, స్థానము 8)

స్థానాపతి. సం.వి.ఇ.పుం: మధ్యవర్తి.(తద్వ:—దూత, దూతుఁడు. (తె) రాయబారి, కాలరి).

స్థానాపత్యప్రయోగము. అం: చూ, తంత్రములు.

స్థాని. సం. విణ. (న్. ఈ. న్) స్థానముగలది.

స్థానికుఁడు. సం. వి. అ. పుం. 1 స్థానమునకధ్యక్షుఁడు; 2. గుడిపారుపత్తెకాఁడు: చూ, స్వామి. 3.

స్థానీయము. సం. వి. అ. న. పట్టణము, ప్రోలు: చూ, సీమ (1)-౧. (దేశములు)

స్థానోపసంవ్యానము. అం: చూ, పరిషేయములు.

స్థాపకుఁడు. సం. విణ. స్థాపించువాఁడు.

స్థాపత్యుఁడు. సం. వి. అ. పుం. హెగ్గడి: చూ, సౌవిదల్లుఁడు.

స్థాపనము సం. వి. అ. న. 1=తాపు. స్థాపించుట: ఆధానము, ఉట్టంకణము, ఉపాధానము. (తె) కట్టుట. (చూ, స్థగనము.) 2: చూ, సమాధి. 1; 3: పుంసవనము.

స్థపని. సం. వి. ఈ. స్త్రీ. విలువొద్దిక: చూ, విద్ధకర్ణి.

**స్థాపించు.** సం. స.క్రి. స్థాపనము చేయు: తాచు, తాపించు, నిలుపు. తద్వి.— చేకొనఁగా స్థాపనము చేయు.— ప్రస్థాపించు.

**స్థాపితము.** సం. విణ. 1. నిలుపఁబడినది: ఉట్టంకితము, ప్రోధము. తద్వి.—౧. ఋక్షము; ౨: ప్రస్థాపితము; 2. నిశ్చయింపఁబడినది: కేవలము, క్లృప్తము, నిశ్చితము, నిరూపము, నిర్ణీతము, రూఢము, వ్యవసితము, స్పష్టము, స్థితము. (తె) అచ్చము. [శక్తి. 1.

**స్థామము.** సం. వి. న్. న. శరీరబలము: చూ,

**స్థాయి.** సం. విణ. (న్. ఈ. న్) =తాయి. 1. ఉండునది, కదలనిది: చూ, స్థిరము; అం. 2: మధ్యము, మంద్రము, తారము. (3).

**స్థాయివర్ణము.** అం: చూ, వర్ణ చతుష్కము.

**స్థాయీభావము.** అం. రసస్థితస్వాదుత: చూ, భావములు (" ఈ సముద్రమునందెన్ని నదులు కలిసినను వానివలనఁ సముద్రమే కాన్పించినట్లు సంచారిభావములు మొదలగునవి మధ్యమధ్య నెన్నివచ్చినను వానివలనఁ చితానే కాన్పించునది.")

**స్థాయీభావములు.** అం: చూ, భావములు, (రసస్థాయీభావములు) [కారము. 3.

**స్థాయీవర్ణగతాలంకారములు.** అం: చూ, అలం

**స్థాయుకుఁడు.** సం. వి. అ. పుం. ఒక గ్రామమున కధికారి: చూ, స్వామి. 3.

**స్థాలము.** సం. వి. అ. న =తలియ. కంచము. భోజనపాత్రము: చూ, పాత్రము. 6.

**స్థాలి.** సం. వి.ఈ.స్త్రీ.1 =తెలిగ తలియ, వంటకుండ, లోవి: చూ, భాండము. 3; 2. కలిగొట్టు*. అంబువాసిని, అమోఘ, కర్బుర, కాచస్థాలి, కామదూతి, కామవృంత, కాల, కాలవృంత, కాలస్థాలి, కాష్ఠకుంభి, కుంజర, కుంభి, కుబేరాక్షి, క్షయతరుక్ష, క్షిరి, గజపాదపము, గద, పాటలి, పావని, ఫలేరుహ, సప్తల. (తె) కలిగొట్టు, పాదిరి-పాదిలి-పాదలి, పాల. తద్వి.—౧. తెల్లకలిగొట్టుకు;— కాష్ఠపాటల-కాష్ఠపాటలి, శుక్లపాటల, శ్వేత, సితపాటల. (తె) తెల్లకలిగొట్టు: ౨: నేలకలిగొట్టుకు.— కుంభి, భూపాటలి, (తె) నేలకలిగొట్టు; 3 కలిగొట్టుపువ్వునకు — పాటలము.

**స్థాలిక.** సం. వి. ఆ. స్త్రీ: చూ, స్థాలము.

**స్థాలీపాకము.** అం: చూ, పాకయజ్ఞములు.

**స్థాలీపులాకన్యాయము.** అం. ఉడుకు చున్నకుండలోని అన్నమునకు ఒక మెతుకును పట్టి చూచుట అను రీతి.

**స్థావరము.** సం. వి. అ. న. 1. వింటినారి: అకర్షము, గవ్య-గవ్యము, గుణము, జీవ, జ్యా, ప్రతికాయము, న్యధ్యము, భార్గవము, మౌర్వి, లోచనము, శింజిని, హస్నము. (తె) అరి, అల్లియ-అల్లె, ఎక్కు-ఎక్కుడు, గొనము—గొనయము, తెగ, నారి, మోపు, వల్లియ-వల్లె. తద్వి —౧.మౌర్వి మధ్యతంతుబంధము.—(తె) అరితోసి-అరిపోసి, కూర్పరి; ౨. వింటినారిని చెవిదాఁక తిగుచుట.— పూర్ణము; 3. తోలునారికి.—(తె) తరటు; ౪: చూ, (తె) కురువేరుదంటి నారి; ౫:(తె)చిగురుటల్లె, ౬: చూ,(తె) వెన్నెలనారి; పుం. 2. కొండ: చూ, పర్వతము; విణ. 3.= తావరము. కదలనిది: చూ, స్థిరము.

**స్థావిరము.** సం. వి. అ. న. వృద్ధత్వము; జర, జర్ఘరికము, జాని, జ్యాని, వార్ధకము, వార్ధక్యము. (తె) కారు, పెత్తనము—పెద్దతనము, పెద్దఱికము, ముది, ముదితనము, ముదిమి, ముదురు, ముదుసరితనము, ముప్పు, ముసలితనము. (చూ, స్థవిరుఁడు.)

**స్థాసకము.** సం. వి. అ. పుం. 1. చేతనిడినకుంకుమలోనగునది; 2. కుంకుమలోనగువాని

పూఁత: చూ, సమాలంభము; 3. నీరులో నగువానియందలిబుగ్గ: చూ, స్ఫోటకము. 1.

స్థాస్నువు. సం. విణ. (ఉ. బహుకాలము ఉండునది): చూ, స్థిరము.

## స్థి

స్థితకరణము అం.(లలనారత్నముకూర్చున్నప్పుడు పురుషునిపైకొనికూడుట): చూ, రతిబంధములు.

స్థితకరణబంధములు. అం: యుగపదము, వితర్థితము, మార్కటకము, ఘట్టితము, సమ్ముఖీకరణము. పరిస్ఫుటము, ఉద్గ్రీవము, జాఘనము. (8) (చూ, రతిబంధములు.)

స్థితము. సం. విణ. 1. ఉన్నది; 2. నిలుచున్నది; 3. నిశ్చయింపఁబడినది: చూ, స్థాపితము. 2; 4. ప్రతిజ్ఞచేయఁబడినది; అం.5. చూ, రతులు.

స్థితి. సం. వి. ఇ. (స్త్రీ). 1. ఉనికి: చూ, స్థానము. 1; 2. కూర్చుండుట: ఆసన-ఆసనము, ఆసిక, ఆసితము, ఆస్య, ఉపవేశము. (తె) కూరుచుండుట, ఉనికి, నిలుకడ; 3: ధారణ, మర్యాద, సంస్థ, స్థైర్యము. (తె) ఉనికి, నిలకడ_నిలుకడ-నిల్కడ, నిలువు-నిల్వు, పదిలము, పొలుపు-పొల్పు; 4. మేర. మర్యాద: చూ, సన్మానము; 5. బ్రతుకు: అనుధారణము, ఆజీవము, ఉచ్ఛ్వాసము; ఉజ్జీవనము, కాయకము. జీవనము, జీవము, జీవవృత్తి, జీవాతువు, జీవిక, నిర్వాహము, పిండము, ప్రవర్తనము, ప్రవృత్తి, వర్తనము, వార్త, వృత్తము, వృత్తి. (తె):— జెరుగుబడి, జెరుగుబాటు, బతుకు-బ్రదుకు, బ్రదిమి-బ్రమిది, బ్రదుకుఁదెరువు, మనికి_మన్కి, మనుగడ, మనువు, మన్ని, మెలఁకువ, సాగుపాటు, సాగుబడి. తద్వి.— ధాన్యాదికము ఏఱుకొని బ్రదుకుట.— ఉంఛము, ఋతము. (తె) ఏరిక బ్రదుకు; ౨. పరిగ ఏఱుకొను వృత్తి — (తె) పరిగబ్రదుకు; 3. ఆఁడుదాని బ్రదుకు:— వర్ణాటము; ౪. బ్రదుకుఁదెరువునకు.— పిండము (చూ, స్థితి. 5); ౫. జీవనోపాయమునకు— (చూ, వృత్తి. 2.) (తె) తెరవు_తెరువు; అం. 6. సృష్టిస్థితిలయములయందొకటి.

స్థిర. సం. వి ఆ (స్త్రీ) 1. నేల: చూ, భూమి 1; 2 ముయ్యాకుపొన్న*: చూ, సాలపర్ణి.

స్థిరచక్రుఁడు సం. వి అ పుం. పూజ్యుఁడైన విశేషము: చూ, బుద్ధుఁడు.

స్థిరచిత్తుఁడు. సం. వి. అ న. అనన్యవృత్తి, ఏకతానుఁడు, ఏకసర్గుఁడు, ఏకాగ్రుఁడు, ఏకాగ్ర్యుఁడు, ఏకాయనగతుఁడు, ఏకాయనుఁడు, ఐకాగ్ర్యుఁడు.

స్థిరచ్ఛాయము. సం. వి. అ. పుం. నమేరువు*: చూ, సురపున్నాగము.

స్థిరపడు. మి.అ.క్రి: (తె) ఇరవారు, ఇరవుకొను, ఇరవుపడు, కుదురు, కుదురుపడు_కుదర్పడు, జీతపడు, జితించు, డెక్కొను, తావుకొను, తిరపడు, నాటు-నాటుకొను, నెక్కొను, నెట్టుకొను, నెలకొను_నెలవుకొను, పట్టుకొను, పదిలపడు, పాదుకొను, పొందుకొను, పొలుచు_పొల్చు. తద్వి.— చూ, మట్టుపడు.

స్థిరపఱచు. మి. స. క్రి: (తె) పదిలించు.

స్థిరము. సం. వి. అ. పుం. 1. కొండ: చూ, పర్వతము; 2. చెట్టు: చూ, వృక్షము; 3: చూ, మోక్షము. 1; విణ. 4.=తిరము నిలుకడైనది (చూ, శాశ్వతము. 1—౧, ౨౨౩.): అచలము, అచ్యుతము, ఉత్థము, ఉద్ధురము, జమ్, ధ్రువము, నిష్ప్రపము, స్థాయి, స్థావరము, స్థిరము. (తె) ఇట్టలము, ఇరవు-ఇరువు, ఉక్కు, ఉతవి, కొదము, చేగ-చేవ, జిగము,

తిరము, దిట్ట, పాలుపు-పాల్పు, బటువు, పదాటు, సిసలు. (చూ, స్థైర్యము. 1). తద్వి:—౧: చూ, సిద్ధాంతము; ౨: వైయాత్యము; 3: చూ, స్థావరము. 8; ౪. బహుకాలముండునది:— స్థాస్నువు; 5. ఏర్పాటైనది: చూ, సంకేతము. 2.

స్థిరములు. అం. "వరుసపరశేతర హల్లులు" (చూ, ఊష్మములు)

స్థిరవారము. అం. శనివారము, మందవారము: చూ, వారములు.

స్థిరుఁడు. సం. వి. అ. పుం. 1. శనిగ్రహము: రాహువు. 2; 2. చపలత్వము లేనివాఁడు: అచపలుఁడు; 3: అచలుఁడు. (తె) కట్టుపకాను; 4: చూ, శాశ్వతుఁడు. తద్వి.— స్థేయుఁడు.

## స్థూ

స్థూణ. సం. వి. ఆ. స్త్రీ 1: చూ, స్తంభము. 1; 2. ఇనుపప్రతిమ: చూ, అయఃప్రతిమ.

స్థూణాకర్ణము. అం: చూ, దండవ్యూహములు.

స్థూణానిఖనన్యాయము. అం. స్తంభమొకచోటఁ బాఁతి దిట్టముగానున్నదో లేదోయని చూచుటకై యూఁపెనురీతి.

స్థూరి. సం. వి. న్. పుం. బరువుమోసెడు గుఱ్ఱము: చూ, హయము.

స్థూలకంటకము. సం. వి. అ. పుం. మూలంగొలిమిడి, తూలకంటకము*: చూ, మొంగబీర.

స్థూలక్ష్వేడము. సం. వి. అ. పుం. అమ్ము: చూ, బాణము. 1. [సూకరము.

స్థూలనాసము. సం. వి. అ. పుం. పంది: చూ,

స్థూలపుష్పము. సం. వి. అ. పుం: (తె) మాదవ*.

స్థూలపుష్పి. సం. వి. ఈ. స్త్రీ. వల్లరింటెన*: విష్ణుక్రాంత.

స్థూలఫలము. సం. వి. అ. పుం. పెద్దమ్రింగ*: చూ, శ్వసనము. 3. [ధాన్యము-

స్థూలమధ్య. సం. వి. ఆ. స్త్రీ. యవలు: చూ,

స్థూలమధ్యము. సం వి. అ: స్త్రీ.—వై.—

స్థూలము. సం. వి. అ. న. 1. గుడారము: చూ, సదనము. 1; తద్వి.—మహాపటగృహమునకు:- స్థూలము (అని కొందఱు); విణ. 2.=తోరము. బలిసినది: చూ, స్థూలము.4; 3. తెలివిలేనిది: మూఢ; 4. లావైనది, బలిసినది: ఉచ్ఛ్రితము, ఉత్ఫుల్లము, ఉదూఢము, కుంటకము, గరిష్ఠము, దృఢము, బలిష్ఠము, బలీయము, స్థవిష్ఠము, సపీయము. (తె) ఉటిది, ఒమ్మ, కడిఁది, కరకటి, గడితము, గమకము, గాత్రము, తొట్ట, తోరము, పొత్తర-పొత్తి, బంబ, బలితము, బలువిడి, బల్లిదము, బూర, బెరను, బొనుక, మందము, ముసుక_ముదుక- ముదుగు, మొద్దు, లంబు, లావు, వలము, వలుద_వల్ద, హొమ్మ. (వి):—గడితము; అం. 5. చూ, శరీరములు.

స్థూలలక్షుఁడు. సం. విణ. మిక్కిలి యీవికాఁడు: పత్రి: చూ, వదాన్యుఁడు.

స్థూలశాటకము. సం. వి. అ. న. 1. దుప్పటి: చూ, వస్త్రము; 2. ముదుగుకోఁక: చూ, వస్త్రము. తద్వి.—౧. సన్నపుఁబట్టకు.— పాతి; ౨: (తె) వెన్నముదుగు.

స్థూలహస్తము. అం:=తోరహత్తము.

స్థూలారుంధతీన్యాయము అం. అరుంధతీనక్షత్రము చిన్నదగావున దానిఁజూపుటకై పెద్ద నక్షత్రము నొకదానిఁ జూపించి దాని సమీపమున నున్నదని చూపునట్టిరీతి.

స్థూలావర్తి. అం: చూ, అశుభావర్తములు.

స్థూలించు. సం. అ. క్రి. రక్తముపెట్టు, బలియుఁ ఉబ్బు, ఒళ్లుపెట్టు, కండపట్టు, పొదలుకొను, బలియు, వలమగు.

స్థూలోచ్చయము. సం. వి. అ. పుం. 1. పెద్దతాయి: చూ, రత్నములు (౫౯.) తద్విశేషములు.- ౧. రత్నమునకు.—వసువు; ౨. (తె) రుబ్బుగుంట, రుబ్బురోలు; 3: (తె) రుబ్బుగుండు, రుబ్బుపొత్రము; ౪: ఉదూఖలము, ఉలూఖలము, కండని. (తె) రోలు-ఱోలు; ౫. కెంపునకు.—లోహితకము, శోణరత్నము; ౬. వజ్రమునకు.—లోహజిత్తు; ౭. చెకుముకిరాయికి:—శిఖిముఖి; ౮. తలమానికమునకు.- శిరోరత్నము; ౯. ముత్యమునకు.—శౌక్తికేయము; ౧౦. సూర్యకాంతము; ౧౧. పగడమునకు.—వల్లికము; ౧౨. పటికమునకు.— (తె) లెంట; ౧౩: (తె) వంటరాయి; ౧౪. కెంపుదోషమునకు.-లశునము; తద్వి. రత్నదోషమునకు.— విచ్ఛాయము. (తె) విచ్ఛాయ; ౧౫. శిలావిశేషమునకు.—శిఖరము; ౧౬. ఇటికకు.—సుధ; ౧౭: (తె) వాటురాటు. (చూ, రత్నములు.); 2. బొటిమ: అవగండము, కచ్ఛపి, యువగండము, వదనఖర్జువు, వరండకము, వరండము. (తె) బొటిమ-మొటిమ-మొటిమె. (చూ, మొటిమ. 1); 3. ఏనుఁగునడితరపునడ: చూ, వాస్తి; 4 అసాకల్యము.

## స్థే

స్థేకము. సం. వి. అ పుం: ఛేకము, దీపకము. (తె) జెలగంటె, దీమము-దీము, వేఁటపిట్ట.

స్థేమము. సం. వి. న్. న. శరీరబలము: చూ, శక్తి. 1.

స్థేయుఁడు. సం. వి. అ. పుం. 1: కులవిప్రుఁడు, గురువు, చక్రి, పురోధ, పురోధనుఁడు, పురోహితుఁడు-పౌరోహితుఁడు, బ్రహ్మ.(తె) ఒజ్జ. తద్వి.—ఆధర్వణుఁడు, యాజకుఁడు, యాజ్ఞికుఁడు. (తె) ఒజ్జ; 2. తీర్పరి: చూ, స్వామి. 3; విశే. 3. మిక్కిలిస్థిరుఁడు.

## స్థై

స్థైర్యము. సం. వి. అ. న. 1. స్థిరత్వము: అత్రం, ఊర్జితము, దార్ఢ్యము, దృఢము, ధృతి, ధైర్యము. (తె. వి):—ఇట్టలము, ఉక్కు, ఉదిరి, ఉదుట, ఉఱిది, ఒఱపు, కటికి, గట్టి, గడును, చిక్కన, చిట్టప. తరపు, తాలిమి-తాల్మి, తేఁకువ, దిటము-దిటవు, దిమాకు, దీమసము-దీవసము, నేటు, పట్టు, పదిలము, బరవసము-బరువసము, బిగి, బిగితము, బిగువు, బిట్టు, బిఱ్ఱు, బెట్టిదము, మున్నఱక, మెఱవడి, మొక్కలము-మొగ్గలము, రటము, సదాటు. (చూ. స్థిరము). తద్వి.—మిక్కిలి పదిలమునకు.—సాధిష్ఠము, పుం. 2. జోవతి: చూ, సుమనస్సు. 2-౨; విశే. 3. నిలుకడ: చూ, స్థితి. 3.

## స్థౌ

స్థౌణేయము. సం. వి. అ పుం. 1. గండివనము*: చూ, రాజార్హము. 1-౩౯; 2. మాచిపత్రి*: కాకపుష్పము, కుక్కురము, పుష్పము, బర్హపుష్పము-బర్హిపుష్పము, బర్హము. (తె) మాచి, మాచిపత్తిరి-మాచిపత్రి.

స్థౌరము. సం. వి. అ.న. గుఱ్ఱము వీఁపునమోసెడి బరువు: చూ, హాయము.

స్థౌరి. సం. వి. న్. పుం. రూ-స్థూరి. బరువు మోసెడి గుఱ్ఱము: చూ, హయము.

స్థౌల్యము. సం. వి. అ. న. 1. బలము: చూ, శక్తి. 1; 2. స్థూలభావము: చూ, శక్తి. 1.

తద్వి.— ౧. బలముగలది:—పూర్ణము; ౨.మిక్కిలిబలముగలది:—ప్రబలము, బలవంతము, బలిష్ఠము. బలీయము, (తె) బోగము, బలితము, బల్లిదము.(చూ, శక్తి. 1.)

స్థౌరి. సం. వి. ఈ. పుం: చూ, రూ-స్థౌరి.

## స్న

స్నవనము. సం. వి. అ. న. మునుక: చూ, స్నానము.

స్నపితము. సం. విణ. స్నానము చేసినది.

స్నవము. సం. వి. అ. పుం. రూ-స్రవము-స్రావము, కాఱుట: చూ, స్రవము.

స్నస. సం. వి.ఆ.స్త్రీ. సన్నపునరము: చూ, సిర.

## స్నా

స్నాతకము. సం. వి. అ. న.వివాహోత్పూర్వము బ్రహ్మచారి చేసికొను ఒకవ్రతము.

స్నాతకుఁడు. సం. వి. అ. పుం. 1. స్నానవ్రతశీలుఁడు: అప్లుతుఁడు (చూ, వ్రతి. 2);అం. 2: వ్రతభేదము: (చూ, వ్రతి. 2); 3: చూ, గతిభేదములు

స్నాతకులు. అం: వీరుతొమ్మండ్రు—౧.సంతానార్థియై పెండ్లిచేసికొనఁదలఁచి తదర్థమయి ధనమునభిలషించేవాఁడు;౨. తనకున్న ద్రవ్యమంతయు యజ్ఞమునందు బ్రాహ్మణులకొసంగి దరిద్రుఁడయి ధనమునుకోరువాఁడు; 3. యజ్ఞార్థమయి ధనము నపేక్షించువాఁడు; ౪. గురుదక్షిణార్థమయి ధనము కోరువాఁడు;౫-౬. పితృమాతృసంరక్షణార్థము ధనము నపేక్షించువాఁడు; ౭. బాటసారి; ౮. రోగి; ౯ వేదవ్రతనార్థము వలయు సౌకర్యమునభిలషించువాఁడు )

స్నాతుఁడు. సం. విణ. స్నానము చేసినవాఁడు: అప్లుతుఁడు. (తె) మునిఁగినవాఁడు, మునుఁగువాఁడు.

స్నానమాడు. మి. అ. క్రి: తీర్థమాడు. (సం) అవగాహించు, విగాహించు. (తె) ఆడు, ఓలలాడు-ఓలాడు, క్రుంకు, తేలు, తోఁగు, నీరాడు, నీరుపోసికొను, నీళ్లాడు, బోరుకాడు-బోర్కాడు, బుగ్రింగు, మునుఁగు-మున్గు, వేలు-వేగ్రిలు. (పే్రి. ఓలలాడు) తద్వి.—(తె) వసుపాడు.

స్నానము. సం. వి. అ. న. 1.=తానము. మునుక: అభిషవము, అభిషేకము, అవగాహనము, అవగాహము, అప్లవము(అప్లావము), ఉపస్పర్శనము-ఉపస్పర్శము, గాహనము. గాహము, నిమజ్జనము, విగాహనము, విగాహము, సవనము, సుక్త్య, స్నవనము. (తె) క్రుంకు, జలకము, తలమునక-తలమున్క, తానము, తీర్థమాట, నీరాట-నీరాటము, బుడక-బుడుక, మజ్జనము, మునక-మునుక. తద్విశేషములు. ౧: (మి) తిరుమజ్జనము; ౨:కంఠస్నానము; 3: అవగాధము, ప్రాతస్స్నానము. (తె) వేకువతానము; ౪: అపస్నానము, మృతస్నానము; ౫: (తె) ముట్టునీళ్లు; ౬: (తె) మాఱునీళ్లు; ౭: మంగళస్నానము; ౮: అంగసంస్కారము, అంగసంస్కృతి, అంగసంస్క్రియ, అభిషిక్తము, అభ్యంగనము, అభ్యంజనము, పరికర్మము, ప్లంతుణము. (తె) తలగడుగు, తలంటు-తలయంటు; ౯. మునిఁగినది:—గాహితము, విగాహితము, విగాధము, మగ్నము. (తె) బుగ్రింగుడు; 2. స్నానీయము, నలుఁగుపిండి: (చూ, సాదము 1-౪౭); అం. 3: చూ, ఉపచారములు. 4: చూ, భోగములు. (అష్టభోగములు.) [జ్ఞానదాయకములు.

స్నానసంధ్యాజపహోమములు. అం: చూ, నా

స్నానసమయము. అం. (ఫలమా, స్థైర్యము): చూ, గ్రహసమయనులు.

స్నానీయము. సం. వి. అ. న: చూ, స్నానము. 2.

స్నాయువు. సం. వి. ఉ. పుం, స్త్రీ: చూ, స్నస. (చూ, కండరములు.)

## స్ని

స్నిగ్ధపల్లవము. సం. వి. అ. పుం. నీరునేరేడు*; చూ, సురభిపత్రి 3.

స్నిగ్ధము. సం. విశే. 1. స్నేహముగలది; (తె) నిద్దము; 2.=నిద్దము. నునుపుగలది, సాపు: చిక్కణము, మసృణము. (తె) నయము, నిద్దము-నిద్దా, నునుపరి, నునువు, నున్న; 3. చిక్కనగలది: మసృణము (తె) చిక్కన, జిగట, జిగురు, జిడ్డు, జిగిలి, నయము, నిద్దము, నునుపు, నున్న, నున్ననిది, మిసిమి, మిహి. (చూ, స్నిగ్ధము. 2); అం. 4: చూ, దృష్టులు; 5: చూ, ఆగమములు.

స్నిగ్ధవృంత. సం. వి. అ. స్త్రీ. కమ్మరాకుతీఁగె*: చూ, నురలి.

స్నిగ్ధవృక్షము. సం. వి. అ. పుం. నల్లమామిడి*: చూ, మామిడి. ౨.

స్నిగ్ధుఁడు. సం. వి. అ. పుం: చూ, స్నేహితుఁడు.

## స్ను

స్నుక్కు. సం. వి. హ్. స్త్రీ. జెముడు*: చూ, స్నుహి.

స్నుతము. సం. విశే. కాఱినది, రీణము: చూ, స్రవము.

స్నువు. సం. వి. ఉ. పుం: కొండచెత్తము: [చూ, పర్వతము.

స్నుష. సం. వి. అ. స్త్రీ: వధువు, వధూటి. (తె) కోడలు, పెండ్లికూఁతురు. తద్వి.— మేనకోడలుకు.— స్వస్రీయ.

స్నుపాత్యము. సం. విశే: చూ, కోటరము. (1)

స్నుహా. సం. వి. ఆ: స్త్రీ: చూ, రూ. స్నుహి.*.

స్నుహి. సం. వి. ఈ. స్త్రీ: రూ-స్నుహా, కృష్ణసారకము, గండీరము, గుడ, మహావృక్షము, వజ్రతుండము, సమంతదుగ్ధ, సింహుండము, స్నుక్కు, సుధ. (తె) చెముడు-జెముడు, (జేముడు). తద్వి.—౧. యామళకంటకము, వజ్రము. (తె) కోలజెముడు; ౨: దళస్నుహి, పత్రస్నుక్కు, శ్వాసజిహ్వ, సువిరేచని. (తె) ఆకుజెముడు; 3: (తె) బొంతజెముడు; ౪: వజ్రకంటక, సింహుండము. (తె) బొమ్మజెముడు; ౫: అలంబుషము, త్రికంటకము, వజ్రిక. (తె) ములుజెముడు*.

## స్నే

స్నేహము. సం. వి. అ. పుం. 1.=నెమ్మి-నేయమి-నేస్తము: అజర్యము, అనురక్తి, అనురాగము, అభిహ్నవము, అభిగమనము, అభిగమము, అభిమానము, ఆనుకూల్యము, ఆనుగుణ్యము, ఆప్తి, ఆబంధము, ఆయత్తి, ఇష్టము, ఉపగ్రహము, ఉపధానము, ఉపలబ్ధి, ఏకకంఠత్వము, ఏకీభావము, ఐకకంఠ్యము, ఐకమత్యము, ఐక్యము, కామగుణము, గృధ్నుత, గ్రహణము, ఢ, పరిచయము, ప్రణయము, ప్రతియత్నము, ప్రియత, ప్రియము, ప్రీతి, ప్రేమ-ప్రేమము, మమకారము, మమత, మైత్రి, మైత్ర్యము, రక్తి, రతి, రసము, రాగము, విస్తరము, విస్రంభము, సంగతము, సఖ్యము, సహవాసము, సౌహార్దము-సౌహార్ద్యము, సౌహృదము-సౌహృదయము-సౌహృద్యము, స్నైగ్ధ్యము, హార్దము, హితము;

(విశే.) అనుకూలము, అనుగలము, ప్రతీకము, పరిసర్వము. (తె. ప):—అంటు, అనుఁగుఁదనము, అరితి, అర్మిలి, అల్లిబిల్లిక, ఆల్లిబిల్లి, ఆపము, ఆదట, ఆదటము, ఇచ్చేకము, ఇతము, ఇతవు-హితవు, ఇమిడిక, ఇమ్మ, ఇరవు-ఇరువు, ఎనయిక, ఎమ్మిక, ఎలమి, ఎలసము, ఒంటు, ఒండొరుమిక, ఒందిక-ఒద్దిక, ఒనరిక, ఒనరు, ఒమ్మిక, ఒరిమ-ఒరిమి-ఒరిమిక, ఒలిమె, కాయువు-కాయ్వు, కూరిమి-కూర్మి, కెలవు, గాదిలి, గారము-గారవము, గారవింపు, గారాబము-గారాము-గారాబు, చేనవు-చేనువు, చేట్టతికము, చెలికారము, చెలిమి-చెల్మి, తమకము, తరితీపు, తియ్యము-తీయము, నంటు, ననుపు, నయగారము, నెనరు, నెమ్మి-నెమ్మిక, నెయ్యమి-నెయ్యము-నేయము, నేస్తము, పల్లాయనము, పెరమ-పెరిమ-పేరిమి-పేరిమె-పేర్మి, పొంకము, పొంతము, పొందిక, పొందు, పొత్తు, పొనరు, పొసఁగుడు, పోరామి, ప్రావ, ప్రేముడి, బాఁతి-బ్రాఁతి, బాళి, మంచిమేలము, మక్కువ, మచ్చిక-మచ్చికె-మచ్చిగ, మళకము, మనుకువ, మయివడి-మెయివడి-మైవడి, మాలిమి, ముద్దు, మెచ్చు, మెప్పు, మేలు, రమణ-రవణ-రాణ, రహి, లలి, లియ్యము, లొల్లాపొత్తు, వంటు, వలఁతి, వలను, వల్ల, వీఱు, సంగడము-సంగడి, సంగాతము, సమేలము-సమేళము, సరబడి, సరాగము. (ఇందు వి. విశే. పదములు కలిసియున్నవి.). తద్వి.—౧. తీరని ప్రేమకు.—(తె) మరులు; ౨. హితమైనది:—సమర్థము, హితము. (తె) చెలిమి; ౩: చూ. వాత్సల్యము; 2. నూనెనెయ్యిలోనగునది: (తె) చేమురు, మెఱుఁగు. తద్విశేషములు.—౧. నూనెను.—తైలము. (తె) అంటునూనియ-అంటునూనె, నూనియ-నూనె, మంచినూనె; ౨ నెయ్యికిని నెయ్యికి సంబంధించినవానికిని:—చూ. హవిస్సు. 1; ౩: తిల్యము. (తె) నూనియ-నూనె, నువ్వులనూనె; ౪: (తె) చేలిదిమూట, చిట్టాముదము; ౫: కర్పూరతైలము, కర్పూరస్నేహము. (తె) కప్పురపునూనె; ౬: (తె) కఱ్ఱనూనె; ౭: (తె) చేఁపనూనె; ౮: కరపర్ణము, రక్తైరండము. (తె) పేరాముదము; ౯: తువరతైలము; ౧౦: (తె) కొర్రివ్వు; ౧౧: (తె) చేందనీఅత్తరు; ౧౨: అవబోధము, పరిబోధనము. (తె) అత్తరు-అత్తరువు, తావినూనె; ౧౩. సంపెంగనూనెకు.—(తె) పూనూనె; ౧౪. సంపెంగ మొదలగువానిఁజేర్చి చేసినతైలము.—(తె) కమ్మనూనియ-కమ్మనూనె, తఁచేమురు; ౧౫. వెన్నకాఁచినమడ్డికి.—కల్కము, కుశికము, ఖలము, గళికము, బంధురము. (తె) గసి, మడ్డి, పుచ్చు; ౧౬: (తె) గోఁకుడు, గోదారి; ౧౭: సర్జరసమునూనె.—కరాళము; ౧౮: (తె) మెఱుఁగుడునూనె-మెఱుఁగునూను, వార్నిషు; ౧౯: (తె) వంటచేమురు; ౨౦: ఈవంజి, కిరసనాయిలు-కెరసనాయిలు, మట్టినూనె (చూ. కెరసనాయిలునీళ్లు.); ౨౧: ఏరండతైలము. (తె) ఆముదము-ఆముదము-దివ్వెచేమురు; ౨౨: అస్థిస్నేహము, మజ్జ, సారము. (తె) ఊస, ఎమ్మూట, చెక్కియము-చెక్కుము, నెవడు, మూలగ; ౨౩. తైలములు:-శరపుంఖారి, లక్ష్మీనారాయణ, లాక్షారి, ధన్వంతరి, పంచార్య, పాశ్చాత్య, నింబ, విషముష్టి, కేతకి, స్నేహార్య, వాతాంతక, పూతిక, భూనాగ, భృంగామలక, కర్పూర, మట్టి, మైనము ఇత్యాది.

స్నేహాశము. సం. వి. అ. పుం. దీపము: కజ్జలధ్వజము, గృహమణి, జటాజ్వాలము, దశాకర్షి, దశేంధనము, దీపకము, దీపము, దీపిక,

-దోషాతిలకము, పర్వదీపము. (తె) జిగటాలు, జ్యోతి, తిర్లిక, తిర్వలిక, దివ్వెము, దివియ-దివె-దివ్వియ-దివ్వె-దివ్వ-దీవియ – దీవె, పంజో. తద్విశేషములు:—౧: ఆకాశదీపము; ౨: కరదీపిక, తమోనుత్తు. (తె) అగ్గిబోడి; ౩: ఇంగిలాయి, ఇలాయి-ఇలాయి; కరదివియ-కరదివ్వియ-కరదివ్వె; ౪: కాగడ-కాగడా; ౫: కాలుదివియ, నడదివియ; ౬: కోలదివియ-కోలదివ్వె; ౭: చేదివియ, చేవెలుగు; ౮: జగతీజ్యోతులు, మోబత్తులు; ౯. జోంజేము-జోంజోము; ౧౦: తూటకట్టు; ౧౧: దివటి-దివటీ-దీవటి-దివటీ-దివియ-దివె-దివ్వ-దివ్వటి-దివ్వటీ-దివ్వటి-దివ్వటీ-దివ్వటి-దీటి-దీవటి-దీవిటి; ౧౨: నిచ్చెన దివ్వెపంజో-నిచ్చెనపంజో; ౧౩: పంజాయి-పంజో-పముజో; ౧౪: పగలొత్తులు; ౧౫: పెనుపంజే; ౧౬: మషాలు; ౧౭: మహజ్యోతులు. మఱియు (లాంపు, లైటు, లాంతరు, విద్యుద్దీపములు మున్నగునవి కలవు.) (చూ, విద్యుత్తు)

**స్నేహార్ద్ర_తైలము.** ౨౦: చూ, తైలములు.

**స్నేహించే.** సం. అ. క్రి: పరిచయించే. (తె) నను పువడు, నెయ్యమాడు, పొత్తుసేయు, మచ్చికపడు, మరగు.

**స్నేహితుఁడు.** సం. వి. అ. పుం.=నెయ్యుఁడు, నేస్తు: ఆక్రందుఁడు, ఆప్తుఁడు, ఇష్టుఁడు, పక్షము, ప్రత్యయితుఁడు, ప్రియుఁడు, ప్రేయసుఁడు, బంధువు, మిత్రుఁడు, వయస్యుఁడు, సఖి, సఖుఁడు, సగంధుఁడు, సచివుఁడు, సవయస్కుఁడు, సహచరుఁడు-సహృదుఁడు, సహాయుఁడు, స్నిగ్ధుఁడు, (తె. వ):-అంటు-నంటు, అంటుకాఁడు-నంటుకాఁడు, అనుఁగు, ఉద్దికాఁడు-ఉద్దీఁడు, కలవాఁడు, చేనవరి, చెట్ట-చెట్టము, చెలి, చెలికాఁడు, చెలిమరి, చెలివుఁడు, నచ్చినవాఁడు, నమ్మకాఁడు-నమ్పుకాఁడు, నమ్మినవాఁడు, నమ్మువాఁడు, నెచ్చెలి, నెయ్యరి, నెయ్యుఁడు-నేయుఁడు, నేస్తకాఁడు, నేస్తి-నేస్తుం పల్లాయంబువాఁడు- పల్లాయమువాఁడు, పక్కము, పొందు, పొందుకాఁడు, పొత్తుకాఁడు, బోటిగాఁడు, మిత్త, సంగడికాఁడు-సంగడీఁడు-సంగాడి, సంగాతకాఁడు-సంగాతి, సకుఁడు. తద్వి.—౧. క్రొత్తస్నేహితుఁడు:—వయస్యుఁడు; ౨. అంతరంగిక స్నేహితుఁడు.— అంతరంగుఁడు, అప్తుఁడు; 3. హితముచెప్పువాఁడు:—క్షముఁడు, హితవుఁడు-హితుఁడు. (తె) ఇతవరి-హితవరి, ఇతవుఁడు; విగా. 2. చెలిమిగలవాఁడు.

**స్నేహితురాలు.** మి. వి. సఖి: చూ, స్త్రీ.

## స్నై

**స్నైగ్ధ్యము.** సం. వి. అ న. స్నిగ్ధభావము: చూ, స్నేహము. 1.

## స్ప

**స్పందము.** సం. వి. అ. పుం. ఇంచుక కంపము: చూ, సలనము.

**స్పరిశము.** సం వి. అ. పుం: చూ, స్పర్శము.

**స్పర్ధ.** సం. వి. ఆ. స్త్రీ. 1. పోటి: కక్ష, ఘృష్టి, ప్రతిస్పర్ధ, సంఘర్షము. (అవ్య) హోమ్. (తె) పంతము, పద్దు, పోటి, పోరితము, మచ్చరికము; 2. పోలిక: చూ, సమానము. 3. క్రమసమున్నతి; 4.=పంతము: అభినివేశము, కక్ష, కటము, క్రియాకారము, నియమము,

ప్రతిజ్ఞ, ప్రతివిశేషము, బాధము, భావ, సంగరము, సంధ, సంధ్య, సంవిత్తు, సమయము, స్వాతము. (తె) పంతము—పంతు, పట్టు, పట్టుదు, పట్టుదల, పద్దు, పూనిక—పూనికి—పూన్కి, ప్రతిన, బాస, బిరుదు, రవరవ, వంతు, వాసి. తద్వి:—బయినుక—బైసుక.

**స్పర్ధించే.** సం. అ. క్రి: ప్రతిస్పర్ధించే. (తె) పోటీచేయు.

**స్పర్ధాళువు.** సం. విణ. (ఉ). స్పర్ధగలవాఁడు.

**స్పర్శనము.** సం. వి. అ.న.1. తాఁకుడు: చూ, రూ-స్పర్శము; 2. ఈవి: చూ, రూ-స్పర్శము. 3; పుం. 3. గాలి: చూ, వాయువు.

**స్పర్శనాడులు.** అం: చూ, నాడులు.

**స్పర్శము.** సం. వి. అ. పుం. 1. రూ-స్పర్శనము-స్పరిశము, ఆలంభము, ఉపస్పర్శనము, ఉపస్పర్శము, ఛుపము, పృక్తి, పృష్టి, సంస్పర్శము, స్పృక్కు, స్పృష్టి. (తె) అంటు చెనకు, తాఁకు-తాఁకుడు, తొట్టు, ముట్టు, సోఁకు-సోఁకుడు; విణ. 2. తాఁకునది; వి. 3. ఈవి: అంహతి, అతిసర్జనము, అపవర్జనము, అపవర్గము, అవసర్జనము, ఇజ్య, ఇష్టి, ఉత్సర్గము, ఉత్సర్జనము, త్యుతి, త్యాగము, దత్తము, దానము, దాయము, ధార, న, నిర్యాతనము, నిర్వపణము-నిర్వాపణము, నిసర్గము, పుణ్యము, ప్రతిపాదనము, ప్రాదేశనము, వర్జనము, వితరణము, వితీర్ణి, విగళము – విరాళము, విలంభము, విశ్రాణనము, విసర్గము, విసర్జనము, విహాపితము, సాతి, స్పర్శనము (అవ్య) అప, అజ్. (తె) ఈగి—ఈవి, ఒసఁగు, చోగము, తెగువ, తేగము, దార, పుడికిరింత పుణికిరింత-పుడుకరింత, పుడిగ-పుడుకు— పుడుగ- పుణుకు, పున్నెము, పెట్టు-పెట్టుడు, విడుపు-విడ్పు. తద్వి.— ౧. ధనదానమునకు.— (తె) కొఱావి; ౨: పాఁతోషికము. (తె) పసదనము; ౩: ఒక్కనియీకి.— సంకల్పదానము; ౪. ఎడతెగనియీవికి.— ప్రదానము; సత్రము; ౫. ఋణదానమునకు— సాధనము; ౬. ఫలమునుగోరిచేయు దానమునకు.— కామ్యదానము, ప్రవారణము; 4. తపింపఁజేయువ్యాధి: చూ, రోగము. 1—౫; ౫. 5: చూ, కవర్గము; అం. 6: చూ, ఇంద్రియవిషయములు; 7: చూ, ప్రకృతులు.

**స్పర్శములు.** అం. (క-చ-ట-త-ప వర్గములని ఐదు భేదములు): చూ, కవర్గము.

**స్పర్శవేధి.** సం. వి. న్. పుం =పరసవేది-పరుసవేది: చూ, పరుసవేది.

**స్పశము.** సం. వి. అ. పుం. పోరు: చూ, యుద్ధము.

**స్పశుఁడు.** సం. వి. అ. పుం. 1. వేగులవాఁడు: చూ, సందేశహరుఁడు; 2. పులితోడనుపేనుఁగుతోడను పోట్లాడెడువాఁడు: స్పృశుఁడు.

**స్పష్టకాలింగనము.** అం: చూ, ఆలింగనములు.

**స్పష్టత.** సం. వి. అ. న: చూ, అచ్ఛత.

**స్పష్టము.** సం. విణ.=చెట్టము. వెల్లడియైనది: అక్షము, అవగతము, అవసితము, అవస్థితము, ఉపలబ్ధము, ఉల్బణము, కలితము, క్లృప్తి, గతము, గోచరము, జ్ఞాతము, పరిగణితము, పరివృత్తము, ప్రచురము, ప్రతిపన్నము, ప్రతీతము, ప్రత్యక్షము, ప్రవ్యక్తము, బాహ్యము, బుధితము, బుద్ధము, మనితము, మితము, విత్తము, విదితము, విన్నము, విశదము, వీక్షితము, వ్యక్తము. సాక్షాత్కారము, స్ఫుటము. (వి) కలన. (ఇవి పరస్పరసంబంధముగలపదములు). (తె) ఇమ్ము, చిట్ట, తెల్ల, తెల్లమి- తెల్లము, తేట, నత్తెచ్చెము, బాహాటము—బాహాటము, బాహిరము— బాహ్యము, వెలి, వెల్లడి, వెల్లాటకము, (వి) ఎఱుఁగుట. (చూ, సంభావ౦. 3). తద్విశేషములు.— ౧. మిక్కిలిస్పష్టము:- (తె) తేటతెల్ల; ౨. కనఁబడినది, చూడఁబడినది:—ఆలోకి

తము, గోచరము, దృష్టము, నిరీక్షితము, ప్రదర్శితము, ప్రేక్షితము, వీక్షితము; 3. చూడఁబడినది:- ఆదర్శితము, దర్శితము; ౪. బాగుగా చూపఁబడినది:— ప్రదర్శితము; ౫. చూడఁదగినది:— దర్శనీయము, దృశ్యము, ప్రేక్షణీయము, వీక్ష్యము; ౬. చక్షురాదీంద్రియ గోచరమైనది:— అధ్యక్షము, అభివ్యక్తము, ఉపాత్తము, ఉచితము, ఐంద్రియకము, వ్యక్తము, సూచితము; ౭. జాడగా తెలుపఁబడినది: సూచితము; ౮. తెలియఁదగినది:— జ్ఞాతవ్యము, జ్ఞేయము, వేద్యము.

స్పష్టీకరించు. సం. స. క్రి. తెలియఁజెప్పు: ప్రతిపాదించు.

# స్పృ

స్పృక్క. సం. వి. ఆ. స్త్రీ = చక్క—సిక్క రూ—స్పృక్క*: లఘువు, వధువు: చూ, రాజార్హము. 1-3౭. [స్పర్శము. 1.

స్పృక్కు. సం. వి. న్. స్త్రీ. తాఁకుడు: చూ,

స్పృశము. సం. విణ. స్పృశింపఁదగినది.

స్పృశి. సం. వి. ఈ. స్త్రీ. వాఁకుడు*: కంటకశ్రేణి, కంటకారి-కంటకారిక, కంటతనువు, కత్స్య, కచ్ఛుర, కురువు, కులి, క్రాంత, క్రోడచూర్ణ, క్షుద్ర, క్షుద్రకంటకి, గోజాకరికము—గోజాగరికము, దుస్పర్శ, నిదిగ్ధిక, ప్రచోదని, బహుపుత్రిక, బృహతి, రాష్ట్రిక, వంగము, వ్యాఘ్రిము, వార్షి. (తె) వాఁకుడు. వ్రాఁకుడు. తద్వి.—౧. తెల్లవాఁకుడుకు —కటువార్తాకి, కచక్ష్వేర, క్షుద్రదూతి, క్షుద్రఫల, క్షుద్రవార్తాకి, క్షుద్రహింగులిక, శ్వేతర్జ, శ్వేతమూతి, గర్దభి, దుగ్ఘర. (తె) తెల్లవాఁకుడు; ౨ నేలములక కు:— రాములుక: చూ, హింగులి. 3.

స్పృశించు. సం. స. క్రి: సంస్పృశించు. (తె) అంటు, అదుకు—అదుకు, అర్పరించు, చెనకు, చెనయు, తగులు—తవులు—తాలు, తలకడు, తాఁకు, తొట్టు, దసుకు-దసుక, ముట్టు. తద్వి.— ౧. కత్తిపుఁగదాఁకు.— (తె) ముట్టు; ౨. మగ్గముదాఁకు.-(తె) ముట్టు.

స్పృశుఁడు. సం. వి. అ. పుం. 1. వేగులవాఁడు. రూ-స్పర్శుఁడు-స్పశుఁడు: చూ, సందేశహారుఁడు; 2: చూ, స్పశుఁడు. 2.

స్పృష్టకాండుఁడు. సం. వి. అ. పుం: చూ, శస్త్రజీవుఁడు.

స్పృష్టకము. అం: చూ, అజాతస్మరాలింగనములు.

స్పృష్టము. సం. విణ. స్పృశింపఁబడినది: ఉపస్పృష్టము. [కుఁడు: చూ, స్పర్శము.

స్పృష్టి. సం. వి. ఇ. స్త్రీ. (రూ—స్పృష్టి) తాఁ

స్పృహ. సం. వి. ఆ. స్త్రీ. ఇచ్ఛ: చూ, వాంఛ.

స్పృహణీయము. సం. విణ. కోరఁదగినది: స్పృహ్యము.

స్పృహ్యము. సం. వి.అ.పుం. 1. మాదిఫలము*: చూ, సుపూరము; విణ. 2. కోరఁదగినది: స్పృహణీయము.

# స్ప్రి

స్ప్రిష్ట. సం వి. ఋ. పుం. రూ- స్పృష్ట. తపించఁజేయు రోగము, ఉపతప్తః చూ, రోగము. 1-౫.

# స్ఫ

స్ఫట. సం. వి.ఆ. స్త్రీ.=పటము—పడిగె. రూ—స్ఫటము, స్ఫోట, దర్వి, ఫణి. (తె) పటము, పడగ-పడిగ—పడిగె: చూ; పర్పము.

**స్ఫటము.** సం. వి. అ పుం —పై.—
**స్ఫటి** సం. వి. స్. పుం. పాము: చూ, సర్పము.
**స్ఫటికము.** సం. వి. అ. పుం = పటిక. రూ— స్ఫాటికము. పటికపుఱాయి: చూ, స్ఫాలోచ్ఛయము (రత్నములు. 12-(8).

## స్ఫా

**స్ఫాటికము.** సం. వి. అ. పుం. = పటికము (పూస), పలుగు (ఱాయి). మెఱయునది.
**స్ఫాతి.** సం. వి. ఇ. స్త్రీ. వృద్ధి: చూ, పెంపు. 2.
**స్ఫారము.** సం. వి. అ. పుం. 1. చలనము, వీచి, వేపనము: చూ, లోలము. 1. తద్వి.—౧. కదలించుటకు.— విధువనము – విధూవనము – విధునము – విధువనము – విధూన్యము – విధూతి – విధూయము – విధవ్యము – విధావ్యము. (చూ, లోలము. 1); ౨. చలించినది:—(చూ, చలితము) వేపితము; 3. మిక్కిలి చలించినది: ఘూర్ణము వ్యాలోలము; 2. బంగారు లోనగువాని చిల్క: చూ, శకలము. 4; విశే. 8. అధికమైనది: చూ, హేరళము.

## స్ఫి

**స్ఫిక్కు.** సం. వి. చ్. జ్. స్త్రీ. రూ. స్ఫిచము-స్ఫిజము. 1. పిఱుదులయున్నతి: చూ, శ్రోణి; అం. 2: చూ, స్త్రీలక్షణాంగములు.
**స్ఫిగావర్తి.** అం: చూ, అనుభావర్తములు.
**స్ఫితము.** సం. విశే. రూ-స్ఫిరము. స్ఫీతము, అధికమైనది: చూ, స్ఫారము. 3.
**స్ఫిరము.** సం. విశే.—పై.—

## స్ఫీ

**స్ఫీతము.** సం. విశే: చూ, రూ-స్ఫితము.

## స్ఫు

**స్ఫుటక.** అం: చూ, నఖక్షతములు. తద్విశేషములు —౧. కుచనఖక్షతములు:—(తె) నెమలియడుగు; ౨. కంఠనఖక్షతములు:—(తె) మొగలిరేకు; 3. నఖక్షతములు:—శారిక; 4. పృగండనఖక్షతములు: (తె) సందువంకలు; 5. నఖక్షతవిశేషమునకు.—వ్యాఘ్రనఖము [స్ఫోటము. 1.
**స్ఫుటనము.** సం. వి. అ. న. భేదించుట: చూ,
**స్ఫుటము.** సం. విశే. 1. స్పష్టమయినది: చూ, స్పష్టము; 2 వికసించినది: చూ, సంఫుల్లము.
**స్ఫుటి.** సం వి. ఈ. స్త్రీ. పగిలిన దోసకాయ: చూ, హరివాలుకము.
**స్ఫుటితము.** అం: చూ, చుంబనములు. ('స్ఫురితము' అని కొందఱు)
**స్ఫురణము.** సం. వి. అ న. 1. రూ—స్ఫురణము, స్ఫూర్తి. అదురుట; 2: ఉపస్థితి, స్ఫూర్తి. (తె) తోఁచుట, వస.
**స్ఫురించు.** సం. అ. క్రి. 1 అదురు, చలించు: చూ, సలించు; 2: అవపాటు, తోఁచు, పాలుపోవు.
**స్ఫురితము.** సం. విశే. 1. అదిరినది; 2. తోఁచినది; అం. 3 చూ, చుంబకక్రియలు; 4: చూ, గనుకములు; 5: చూ, చుంబనములు. 6: చూ, భ్రామమండలములు; 7: చూ, రతిబంధములు.
**స్ఫులింగము.** సం. వి. అ. పుం. అగ్నికణము: చూ, వహ్ని. 1.
**స్ఫులింగలక్ష్మి.** అం: చూ, తంత్రములు.

## స్ఫూ

**స్ఫూర్జకము.** సం. వి. అ. పుం. నల్లతుమ్మికచెట్టు: అంజనము, అతిముక్తకము, అతిముక్తము,

కాకతిందుకము, కాకపీలుకము, కాకస్ఫూర్జము, కాకాండము, కాకేందువు, కులకము, ప్లవము. (తె) కాకితుమ్మికి, చిట్టతుమికి, నల్లతుమికి, పిన్నతుమికి; తద్వి —౧. కోఁతి తుమికికి.—పారావతము; ౨. నీరు తుమికి.—కాకపక్షము, దీర్ఘపత్రికము. (తె) నీరుతుమికి; 3. పెద్దతుమ్మికి.— కాంజి కురుంబ — కురుంబిక, కాండిన్యము, క్షుపపత్రి, గాలవము, చిత్రాక్షుపము, తీక్ష్ణగంధము, మహాద్రోణము. (తె) ఏనుఁగు తుమ్మి, పెద్దతుమ్మి: (ఇది దేవతుమ్మి అని కొందఱు.); ౪. తుమ్మికి.— అధిచ్ఛత్త్రము, ఇందువు, కాలస్కంధము, కురంటక, కురండకము, కుంభయోని, కుటజము, కుతుంబకము, కుపీలువు, కేందువు, తిందుకము, తుంబి, ద్రోణము, రావణము, శితసారకము, ము (తె) తుమికి - తుమికి - తుమ్మి - తుమ్మిక - తుమ్మికి*.

స్ఫూర్జథువు. సం. వి. ఉ. పుం. వజ్రధ్వని: చూ, స్వరము. 2.

స్ఫూర్తి. సం. వి. ఇ. స్త్రీ. 1. అదిరుట: చూ, స్ఫురణము. 1; 2. తోఁచుట. చూ, స్ఫురణము. 2.

## స్ఫే

స్ఫేష్ఠము. సం. విణ. మిక్కిలిఅధికమైనది: చూ, పేరాళము.

## స్ఫో

స్ఫోటకము. సం. వి. అ. పుం.=పాటకము-పోటకము-పోదకము, బొబ్బరోగము, మసూచి-మసూచిక-మసూరిక-మసూరిక, మహామాత్రి-మారి. (తె) పాటకము - పోటకము-పోదకము. తద్వి. —౧. (తె) అట్లమ్మ, పొంగు, పొంగుతమ్మ; ౨: చూ, విషూచిక.

స్ఫోటము. సం. వి. అ. పుం. 1. భేదించుట: అవదారణము, ఖననము, దళనము, దారణము, పరిస్ఫోటనము, పాటనము, ప్రదరము, ప్రధనము, భిద, భేదనము, భేదము. వర్ధనము, విదరము, విదారణము, వ్రశ్చనము, స్ఫుటనము. (తె) చీల్చుట, పగ్లిలు-పగ్లెలు, విఱుగు-విర్గు, వెంపగ, వ్రక్కలింత, వ్రమ్ముట; తద్వి:—౧: (తె) గీఱుడు, పగులు, పేఁటు, బీఱ, బీఁట, బీఁటిక, వంగుడు, పదులుడి. ౨:-(చూ, హతి); 3:-(చూ, శకలము 4.); 2: అంబుస్ఫోటము, కబుద్బుదము, గండము, బుద్బుదము, స్థాసకము. (తె) నీరుకాయ, నీరుబుగడ, నీరుబుగ్గ, నీరుబుడ్డ, పుక్కి-బుగ్గ, బుడ్డ. తద్వి.—పర్వతాదులపై కుబుసు నీటిబుగ్గ.—(తె) పుక్కి.

స్ఫోటశోఫ. సం వి. ఆ. స్త్రీ. జీడి*: అగ్ని, అగ్నిముఖము, అగ్నిముఖి, అరుష్కరము, అరుష్కరము, అన్యోన్యహితము, క్రిమిఘ్నము, క్షయకరము, తపనము, దహనము, భల్లాతకి, రక్షోఘ్నము. (తె) జీడి. నల్లజీడి (అని కొందఱు). తద్వి.—౧. ఎలుకజీడికి — ఉపచిత్రి, ఉసిరి, ఋషిశ్రవ, కపికచ్ఛువు, కలభము, క్రిమికంటకము, చిత్రి, చుంచువు, చుంచురము, ద్రవంతి, న్యగ్రోధి, పత్రశ్రేణి, ప్రత్యక్శ్రేణి, మూషలి, మూషకపర్ణి-మూషకపర్ణి, రండ, రుండి, రుపా, వంతి, వృషా, శంబరి-సంబరి, శాంపవణి, సుతశ్రేణి. (తె) ఎలుకచెవి, ఎలుకచెవిపల్లిక, ఎలుకజీడి, ఎలుకజీడిపల్లిక, ఎలుకమొక్క; ౨: వృషాంకము. (తె) నల్లజీడి.

స్ఫోటించు. సం. స. క్రి. పగులు: ఆస్ఫోటించు, ఛేదించు, నిర్భేదించు, భేదిల్లు, (వి) ఖండితమగు. (తె):— అగలించు, అగలు-అగులు, అవియు, అవిసిపోవు, ఇండివాయు, ఇడియు, ఊడు, ఎడలు, కుంటుపడు, చిటులు-చిట్లు, చినుఁగు-చిరుఁగు, చీలు, తునియు, తునుఁగు, తూఁటకట్టు, తెగు-త్రెగు, త్రెవ్వు, పగులఁబారు, పగులు-పవులు-పాలు, పగుళ్లువారు, పటీలువారు, పాలువడు, పికులు-పిగులు, పిక్కటిలు-పిక్కటిల్లు, పీఱు పీలు, పెకలు, పెఱుగు, బీఁటగిలు-బీఁటగిల్లు, బీఁటలువారు, బీటలువోవు, విచ్చు, విరవాయు-విరియఁబారు, విరియు-విఱియు, విసరు, వీఁగు: (చూ, పెలగు); (చూ, వ్రక్కవారు); (చూ, వేఱుపడు.). తద్విశేషములు:—2. పెల్లగించు:— అభ్యుద్ధరించు, ఉత్పాటించు, ఉత్పాదించు, ఉద్ధరించు, పరిస్ఫోటించు, భేదించు, విదారించు. (వి.) ఉన్మూలితమగు, విదారితమగు. (తె):-అగలు, చిందఱసేయు-చిందఱలుసేయు, చిట్టుముట్టాడు; 2: (తె)— పీఁకు, పుచ్చు, పెకలు, పెఱుకు-పెఱ్కు, పెఱుకు, పెల్లగిలు-పెల్లగిల్లు, పెండగిల్లు, మెఱుకు, ముండిరించు, 3. పక్షులు గోళ్లతో కెల్లగించు:— ఉన్మూలించు. (తె) కెలకు, కెల్లగించు, కొక్కరించు, గీఱు, గుద్దలించు, తోఁడు, నుఱుము, 4. వస్త్రాదికమును భేదించు — (తె) ఉత్తరించు, కత్తిరించు-కత్రించు, చించు, చింపు, చిదుము, చీలుచు-చీల్చు, త్రుంచు, 5. నొవ్వనాటు:-స్ఫోటించు. (తె) ఊఁటు, చుమ్ము, దూటు, పొడుచు, మీటు, మెఱుము.

## స్మ

స్మ. సం. అవ్య.—చేమి-సుమ్మి-సుమ-సుమా, చేయుమి.

స్మయము. సం. వి. అ. పుం. 1. గర్వము: చూ, అహంకారము; 2. ఆశ్చర్యము: చూ, వింత. 1.

స్మరకూపము. సం. వి. అ. పుం, న. ఆఁడుగుఱి: చూ, భగము. 12.

స్మరచక్రము. అం: చూ, ఉత్తానకరణబంధము [లు.

స్మరణము. సం. వి. అ. న. 1. తలఁపు: చూ, స్మృతి. 1; 2. జ్ఞప్తి, తెలివి: చూ, హృల్లేఖము. 2; అం. 3: చూ, భక్తిలక్షణములు.

స్మరవ్యాకరణము. అం: చూ, వ్యాకరణములు.

స్మరహరుఁడు. సం. వి. అ. పుం: చూ, శివుఁడు.

స్మరాంకుశము. సం. వి. అ. పుం. పెంచిదిద్దిన గోరు. (చూ, నఖము. 1.)

స్మరాంగారము. సం. వి. అ, పుం, న. ఆఁడుగుఱి: చూ, భగము. 12. తద్వి—2. ఉపస్థలోని లింగనాడికి.—(తె) లింగనాడి; 3. మొగ్గవాఱిన యోనిపద్మకు-దళితకోశము.

స్మరించు. సం. స. క్రి. స్మరణముచేయు: (తె) తలఁచు-తల్చు.

స్మరుఁడు. సం. వి. అ. పుం=మరుఁడు: చూ, మన్మథుఁడు.

స్మర్త. సం. విశే. (ఋ. ఈ. ఋ.) స్మరించువాఁడు: తలఁచువాఁడు.

## స్మా

స్మారితుఁడు. సం. విశే. 1. తలఁపుసాక్షి: చూ, సాక్షి; అం. 2: చూ, కృతసాక్షులు; 3: చూ, సాక్షులు.

స్మార్తము. సం. వి. అ. న. 1. స్మృత్యుక్తకర్మము; విశే. 2. స్మృతిసంబంధమైనది.

## స్మి

**స్మితము.** సం. వి. అ. న, అం. 1. అధరమునందు మాత్రము ప్రకాశించెడు చిఱునవ్వు (ఇది యుత్తమము): చూ, హాస్యములు; సం. విణ. 2: చూ, సంఫుల్లము.

**స్మితి.** సం. వి. ఇ. స్త్రీ.—పై.—

## స్మృ

**స్మృతము.** సం. విణ. తలఁపఁబడినది: అభిప్రేతము, ఇతము.

**స్మృతి.** సం. వి. ఇ. స్త్రీ. తలఁపు: అభిప్రాయము, అంతర్గము, ఆకూతము-ఆకూతి, ఆధ్యానము, ఆశయము, ఆళి, ఇంగము, ఉద్దేశము, ఉద్బోధము, గమనము, కూతము, ఛందము, చింత, జ్ఞప్తి, తాత్పర్యము, ధ్యానము, భావము, మతము, మతి, విషయము, స్మరణము, గోచరము(అని కొందఱు). (అవ్య).— అని, అవ, అ, అమ్, ఏ, ఓ, కిల, తు (తె) ఎడాటము, గుఱి, తలఁపు, దేనము, వెంట. తద్వి.— 1. వ్యాపాదనము-వ్యాపాదము: 2: అహోపురుషిక-అహోపౌరుషిక-అహోపురుషిక-అహోపౌరుషిక; 2: చూ, ధర్మశాస్త్రము (చూ, స్మృతులు); 3. బద్ధి: చూ, వ్యాల్లేఖము. 2; 4. ఎఱుక: చూ, సోఁకు; అం. 5: చూ, అలంకారము. 3 (స్మృతిమత్తు అని కొందఱు) ("ఒక వస్తువును జూచి నపుడు ప్రియమైన పూర్వవస్తువట్టిదేయని జ్ఞాపకముఁ దెచ్చుట ఉదా.— పద్మమును జూడఁగానే కాంత మొగము పొడకట్టినట్టయినది"); 6: చూ, సంచారి భావములు. ("అల్లనాఁడు గోదావరీ పరిసరంబున మన మిరువురము నొకతేఁటికొదమతో జేరిచిన యాటలు నా హృదయంబున నాటుకొని యుండెనని రామునికెఱిఁగింపుము.")

**స్మృతికర్తలు.** అం: కశ్యపుఁడు-అత్రి-భరద్వాజుఁడు-విశ్వామిత్రుఁడు-గౌతముఁడు-జమదగ్ని-వశిష్ఠుఁడు అను ఏడుగురు ఋషులును, అంగిరసుఁడు-ఉశనసుఁడు-ప్రజాపతి-విష్ణువు-యముఁడు-బృహస్పతి-సంవర్తుఁడు-దేవలుఁడు-నారదుఁడు-ముద్గలుఁడు-పరాశరుఁడు-మనువు ననువండ్రెండుగురును ఋగ్వేదసూత్రప్రవక్తలు- యాజ్ఞవల్క్యుఁడు శుక్లయజుస్సుతో సంబంధము గలవాఁడు. హారీతుఁడు-శంఖుఁడు-లిఖితుఁడు-వ్యాసుఁడు-పులస్త్యుఁడు-శాతాతపుఁడు-దక్షుఁడు మొదలగువారు పురాణేతిహాసములకు సంబంధులు. ఆపస్తంబుఁడు-ఆశ్వలాయనుఁడు-బోధాయనుఁడు-గోబిలుఁడు-సత్యాయనుఁడు ననువారు సూత్రకర్తలలోనివారు. ఇంకను గొందఱుస్మృతికర్తలుకలరు. వీరందఱి పేరను స్మృతులున్నవి. (చూ, మూలస్మృతులు, స్మృతులు. (చూ, ఋత్విజుఁడు.)

**స్మృతులు.** అం: చూ, మూలస్మృతులు. (వీనినే వేఱొకవిధమున.—మను, అత్రి, విష్ణు, హారీత, యాజ్ఞవల్క్య, ఉశన, అంగీరస, యమ, ఆపస్తంబ, సంవర్త, కాత్యాయన, బృహస్పతి, పరాశర, వ్యాస, శంఖ లిఖిత, దక్ష, గౌతమ, శాతాతప స్మృతులు. (18.)

## స్మే

**స్మేరము.** సం. విణ. 1. కొంచెమునవ్వినది; 2. వికసించినది: చూ, సంఫుల్లము.

## స్య

**స్యందనము.** సం. వి. అ. న. 1. కాఱుట: చూ, ప్రవము; 2. నీరు: చూ, సలిలము; పుం.

3. తినాసము*: అతిముక్తకము, అతిముక్తము, కాముకము, కుబ్జకము, చిత్రకృత్తు, తినిశము, నేమి, రథద్రువు, వంజులము, శకటము, సర్వసాధకము. (తె) తినాసము, నెమ్మి; పుం, న. 4. శతాంగము యుద్ధరథము (అనికొందఱు): చూ, శకటము. 1.

స్యందనారోహుఁడు. సం. విణ. రథము నెక్కువాఁడు; రథము నెక్కి యుద్ధము చేయువాఁడు (అనికొందఱు): రథి, రథి, రథికుఁడు, రథిరుఁడు. (తె) తేరికాఁడు, తేరుకాఁడు.

స్యందము. సం.వి.అ.పుం.కాఱుట: చూ, స్రవము.

స్యంది. సం. విణ. (న్. ఈ. న్) స్రవించునది: చూ, స్రవము.

స్యందిని. సం. వి. ఈ. స్త్రీ: సృణిక-సృణీక. (తె) చొంగ, జొల్లు, లాలతన్వి:—౧ చూ, ఖేగామ్మబిందువు; ౨. పాముయొక్క జొల్లు:-పిచ్ఛ.

స్యదము. సం. వి. అ. పుం. వేగిరము:అంజస్సు, ఓకము, కాకోదము, కుంతలము, గమకారిత్వము, జవనము, జవము, జూ, తరము-తరస్సు, ప్రసరము, రంహస్సు, రభసము, వేగము, సహము. (విణ):-అఁము, అవిలంబనము, అవిలంబితము, ఆశువు, ఉచ్చండము, క్షిప్రము, చపలము, చాపలము, జవనము-జవము, తీవ్రము, తూర్ణము, త్వరితము, ద్రుతము, యవాని, రంహస్సు, లఘువు, వాజము, శీఘ్రము. సత్వరము, సహము (క్రి.విణ.):—అగము, అవిలంబనము—అవిలంబితము, ఆశువు, క్షిప్రము, చపలము-చాపలము, జవనము, జవము, తూర్ణము, త్వరితము, ద్రుతము, లఘువు, శీఘ్రము, సత్వరము (తె) చెచ్చెర- చెరచెర, తుటుతు, దడదడ, దఱుసు, పరిగె, వే, వేళము, వయిళము - వైళము - వైడము. (అవ్య) అంజస, అచిరాత్, అహ్నాయము, అంతవనము, ఝటితి-ఝడితి, ద్రాక్, మంక్షు, సపది, సాక్షుక్. (అవ్య)(తె):—జిరజర, బిట్టు, బిట్టుబిఱ్ఱు.(అవ్య.క్రి.విణ)(తె): తురితము, తురితు, నింకిత, పొసపొస. (వి)(తె):—అంకపొంకములు- అంకపొంకాలు-అంకాపొంకములు-అంకాపొంకాలు, అపచిపాటు, అప్పళము, ఉద్దవడి-ఉద్దవిడి, గొరగొర, చేఱుకు, జెరగురు-జెరవురు-జెరూరు-జెగ్గురు, జేఱజేఱ, తరమిడి, తరవు, తివుట, తివురు, తీవరము, తుటుతు-తుఱ్ఱు, తొర, దడదడ, దుసము, నెప్పరము, నెప్పళము, పఱపు, బిసబిస, రవరవ, రింగు, రివ్వు, వడి, వెస, వేఁడి, వేగ-వేగము, వేగిరము, వేగము, వేలము, సరగు. (తె)(అవ్య):—ఎకాయెకి; (ద్రి):—క్రించేర, క్రిక్కున, క్రిచ్చేఱ, క్రిన్న-క్రిన్నన, గుప్పున-గుబ్బ (బ్బు)న-గొబ్బున, గ్రక్కున-గ్రిక్కున, గ్రిద్దన, గ్రిమ్మన - గ్రిమ్మున, చేట్టన, చేయ్యున, చివ్వున, చెచ్చెర, చెరచెర, జిరిన, జిరిలున, జెఱ్ఱున, జిఱ్ఱున, జివ్వున, డిగ్గన, తటాన- తటాలున, తటుకున - తటుక్కున- తడుకున, తుకీన, తెప్పదెరలఁగ, తెప్పున, దబ్బున, దారున, దిగ్గన-దిగ్గున, దురదుర, దెబ్బున, బిరబిర-బిఱబిఱ, బిరాన-బిఱాన, బీఱీన-బీఱీలున, బోరన, రివ్వున-ఱివ్వున, వెస, వేగ; తద్వి.—౧ వాయువేగమునకు.—అపరాజయ, వాయుఘాటి. ౨ మిక్కిలివడికి —(విణ) క్షేపిష్ఠము, క్షేపీయము, రయము. (తె) ఉరవడి-ఉరువడి-ఉఱవడి, నెవ్వడి, హుటాహుటి; విణ. 3. వేగముగలది: తూర్ణము, త్వరితము, ద్రుతము. (తె) ఉగ్గడువు, తుఱతే, తొర, నులువు-నుల్వు, హుటాహుటి; ౪. మిక్కిలి శీఘ్రముగ.-(తె) సరసర. ౫. నిముసము లేనివడికి:- (తె) దడదడ;

౬. వేగముగాఁబోవుటకు:—జాతి; ౭: చూ, సంభ్రమము.

స్యన్నము. సం. విణ. కాఱినది, స్రుతము: చూ, స్రవము.

## స్యా

స్యాలకుఁడు. సం. వి. అ. పుం: చూ, రూ–శ్యాలకుఁడు.

స్యాలిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ–శ్యాలిక.

స్యాలుఁడు. సం. వి. అ. పుం: చూ, రూ–శ్యాలకుఁడు.

## స్యూ

స్యూతము. సం. వి. అ. పుం. 1. రూ–స్యూనము–స్యోతము. పల్లిక, దాఁగర: చూ, సజ్జె. 1, విణ. 2. కుట్టఁబడినది: ఉతము–ఊతము, ఘటితము.

స్యూతి. సం. వి. ఇ. స్త్రీ: రూ–సూతి, ఊతి, వానము. (తె) కుట్టు, కుట్టుడు, చిమ్మ్రు, పొడుచేట, పొడుపు. తద్వి.—౧. మడుపు కుట్టునకు.—(తె) చీనీకుట్టు; ౨: (తె) తిబ్బి, డిబ్బి (అనికొందఱు); 3. బట్టకుట్టుటకు.—సీవనము, సేవనము. (తె) సీవనము; 2: చూ, సంతతి. 1.

స్యూనము. సం. వి. అ. పుం: చూ, స్యూతము. 1.

## స్యో

స్యోతము. సం. వి. అ. పుం: చూ, స్యూతము. 1.

స్యోనము. సం. వి. అ. పుం—పై.—

స్యోనాకము. సం. వి. అ. పుం. రూ–శ్యోనాకము*: చూ, శోణకము.

## స్ర

స్రంసనము. సం. వి. అ. న. క్రింద బడుట.

స్రంసి. సం. వి. న్. న. పోఁక*: క్రముకము. (చూ, పోఁక.). ౧. తోఁటపోఁకకు.—లఘుకము. ౨. లతాపూగము.—రాజవము. (తె) నూదిగొంటు; 3. వినుపుతోడి మగల పోఁకకు.—రామపూగము; ౪. పోఁక చెక్కకు–పూగఖండము, వల్కము. (తె) చీరెు–వీరెు, వక్క; ౫: వరాగ్రము. (చూ, పోఁక *); పుం. 2. గొనుగు*: చూ, పాదుము. మజ్జాఫలము (వరగోఁగు); విణ. 3. క్రింద బడునది.

స్రగ్గు. దే. అ క్రి: చూ, రూ–సగ్గు.

స్రగ్ధర. అం: చూ, వృత్తము. 1. ("మ–ర–భ–న–య–య–యగణములు. 8–15 యతులు. 21 ఛందము.") [గలవాఁడు.

స్రగ్వి. సం. విణ. (న్. ఈ. న్) పూదండ

స్రగ్విణి. అం: చూ, వృత్తము. 1. ("నాలుగు రగణములు. 7 యతి. 12 ఛందము")

స్రజము. సం. వి. జ్. స్త్రీ. పూలదండ. హారము: చూ, హావణిక. 2. (చూ, భూషణము. 2–32).

స్రవ. సం. వి. ఆ. స్త్రీ. చేఁగ* రూ–స్రువ, కటంభర, కర్కరి, కలమము, కిశోరము, కుచండిక, గోకర్ణి, గోదవల్లి, గారశాకము, ఘనరసము, ధనశ్రేణి, పాటల, బహువల్కము. మధురస, మధుశ్రేణి, మధూలిక, మూర్వ, మోరట, వసంతదూతి, సుధ. (తె) చేఁగ, చేగ, దేవి. తద్వి.—చారకము, చారము, వనగుప్తము, వనప్రియము. (తె) చేఱ, జీడిమామిడి, పొంకమామిడి.

స్రవంతి. సం వి. ఈ. స్త్రీ. 1. తరంగిణి, ఏఱు: చూ, నది; 2: అసంక్రియ, రుదంతి*.

**స్రవణము.** సం. వి. అ. న.=సౌన. కాఱుట: చూ, స్రవము.

**స్రవద్గర్భ.** సం. వి. ఆ. స్త్రీ. 1. అవతోఁక: చూ, ధేనువు; అం. 2: చూ, వంధ్యలు.

**స్రవము.** సం. వి. అ. పుం. కాఱుట: రూ-స్రావము-స్రవణము, ప్రఘారము-ప్రాఘారము, విద్రవము, శ్చ్యోతము, స్నవము, స్యందనము, స్యందము, స్రుతి. (తె) కాఱుట. తద్వి.—౧. కాఱినది.—రీణము, స్నుతము, స్యన్నము, స్రుతము; ౨. స్రవించునది.—స్యంది; 3. కాఱునది: స్రావకము; ౪. మిక్కిలి కాఱుటకు.—అభిష్యందము.

**స్రవించు.** సం. అ. క్రి. రూ-స్రవియించు. (తె) ఉట్టు, ఉరలు, ఊడు, ఒలుకు, ఓడిగిల్లు, కరఁగు, కరఁగుపడు, కయివ్రాలు-కైవ్రాలు, కాఱు, గీలు, చినుకు, జేల్లించు, జాఱు, జొబ్బిలు-జొబ్బిల్లు, తొంగలించు, తొట్టు, తొరఁగు-తొరుఁగు, దిగువాఱు, వడియు, వారు. తద్వి.—౧. స్రవియించు, ద్రవించు. (తె):—ఊరు, నీరూరు; ౨. పాలుద్రవించు, స్రవియించు, ద్రవించు. (తె) చేఁపు.

**స్రవియించు.** సం. అ. క్రి.—పై.—

**స్రష్ట.** సం. వి. ఋ. పుం. నలువ: చూ, బ్రహ్మ. 1.

**స్రస్తము.** సం. విశే. జాఱినది: గళితము, చ్యుతము, ధ్వస్తము, భ్రష్టము, స్కన్నము, స్ఖలితము. తద్వి.—విగళితము.

## స్రా

**స్రాక్కు.** సం. అవ్య.=సరగ. శీఘ్రము: చూ, సత్వరము.

**స్రావకము.** సం. విశే. కాఱునది: చూ, స్రవము.

**స్రావణము.** దే. వి. అగసాలెవాని కాఱుమట్టు: రూ-సవాణము: చూ, సుత్తియ.

**స్రావము.** సం. వి. అ. పుం. 1. కాఱుట: చూ, రూ-స్రవము; 2.—రోవ. నూకలగంజి: చూ, సాదము. (1)-౨3.

**స్రావి.** దే. వి: చూ, రూ-సరవి. 2.

## స్రు

**స్రుక్కఁబడు.** ద్వ. అ. క్రి. దుఃఖించు: చూ, శోకించు. (వ్యాఘ్రమునబడు).

**స్రుక్కు.** సం. వి. చ. స్త్రీ. 1. మిల్లివంటి యజ్ఞోపకరణము, జుహువు: చూ, పాత్రము. 6; దే. వి. (1) దుఃఖము: చూ, శోకము; (2) ఏడుపు: చూ, శోకము; (3) చికమక, చిక్కు, మాసిక, వఱఁకు, వేళాకోళము; అ. క్రి. (4) ఉపశమించు - ఉపశమిల్లు, క్షయించు, క్షీణించు, విశ్రమించు, శమించు, (తె):—అక్కళించు, అడఁగారు-అణఁగారు, అడఁగు-అణఁగు, అత్తమిల్లు, అఁగు, ఆఱు, ఇందు, ఇముడు, ఇఱికికొను, ఊఱడిల్లు, ఊఱడు, ఓరుచు-ఓర్చు, కుందు, కుదియు, కుంగఁబడు-కుంగిలు-క్రుంగు, గోడపడు, చేల్లారు, డయ్యు (దయ్యు), డిందు, డిందుపడు, డొంకు, తగ్గు, తమాయించు, తాఱు, తీలగు, తీలుపడు, తూలు, తేఱు, పాలిపోవు, ముట్టుపడు, మడుఁగు-మడ్గు, మఱుఁగు-మఱువు, ములుగు, మునుగు, మున్గు, ముప్పటిలు-ముప్పటిల్లు, మ్రొగ్గు, లోఁగు-లోవు, వారు, సగ్గించు, సగ్గు-స్రగ్గు, సమయు. తద్వి.—౧: చూ, వంగు; ౨: (తె) ఇఱుకు; (5) దుఃఖించు: చూ, శోకించు; (6): (మి) అధైర్యపడు, భయపడు, (సం) ఉద్వేగిల్లు, శంకించు, భీతిల్లు. (తె) అంజు, అడలు, అదరు- అదలు, అరవాయిగొను, ఉలుకు-ఉల్కు, ఉలుకు-ఉల్కు, ఉలుకు,

ఎసవడు, ఓడు, కొంకు, కోచేవాఱు, గుబ్బుమను, గ్రక్కతిల్లు, జంకు, జడియు, తలకు, దద్దఱిల్లు-దద్దఱు-దద్దిర్లు, దంచోడించు-దంచోళించు, పిచ్చిలించు, పిఱుపడు, పుల్లగిలు-పుల్లగిల్లు, పొక్కు, బీకుకొను, బెంబేలుపడు, బెగడు, బెగడుపడు, బెగ్గడిలు-బెగ్గడిల్లు-బెగ్గడు, బెగ్గలించు-బెగ్గిలు-బెగ్గిల్లు, బెదరు, బెదరుపడు, వెఱచేఱచు, వెఱచు, వెలివిరియు-వెల్లివిరియు. తద్వ్య.—మిక్కిలి భయపడు.—నివ్వెఱపడు; (7): చూ, వెనుదీయు. 1. నిర్వ. 5, ఆ. 122: ముకుళించు, ముకుళీభవించు, (8): సంపుటించు. (తె) కొరగించు, ముడుఁగు, ముడుఁచు, ముడుఁగఁబాఱు, ముడుచు (9)తగ్గు, తగ్గించు. (భో. 1, ఆ 101.):ఉపశమించు-ఉపశమిల్లు, లోపించు, హరించు. (మి) అనర్థకమగు. (తె) అడఁగు, అణఁగు, అఱు, అఱుగు-అఱుగుపడు, ఊరఁబోవు, ఎత్తువోవు, ఓరుచు, ఓర్చు, కడఁబడు, కడమపడు, కీడుపడు-కీడ్పడు, కుంటుపడు, కుందు, కుదియు, కుఱుచపడు, కొంచెపడు, డిగు-డిగ్గు, డిగ్గుపడు, డుఁకు, తక్కువపడు, తగ్గు, తఱుఁగు-తఱువు, తీయు, పొనుగుపడు, పొనుపడు-పొన్పడు, పొలుపడు-పొల్లపడు-పొల్లువడు, పొల్లవోవు, ప్రిదులు, మందటిలు-(మందటిల్లు), మాను, ముడుఁగు; వట్రిపడు, వ్రాలు, సగ్గు-స్రగ్గు; (10): మాడుతపడు; (11) (మి):—అనుతాపపడు, పశ్చాత్తాపపడు. (తె):—అలమటపడు, అలమటించు, అలమరించు-అలమరు, తలపోయు, తలరు, నొచ్చుకొను, బెగ్గిలు-బెగ్గిల్లు, వగచు. (సం) చింతించు-చింతిల్లు: చూ, శోకించు; (12). మూర్ఛిల్లు: చూ; సొమ్మసిల్లు; (13): చూ, సంకోంచించు; (14): మ్లానమగు. (తె) వడలు, వాడఁబాఱు, వాడు, సురుఁగు, సొగియు, సొగుగు; (15) చుట్టుకొను: చూ, వేష్టించు.

స్రుక్కులు. దే. వి.బ. కడుపుమీఁది ముడతలు: చూ, వళి. 1.

స్రుచావృక్షము. సం.వి.అ.పుం. ములువెలఁగ*: రూ—స్రువావృక్షము: చూ, వెలఁగ. 3.

స్రుతము. సం. విణ. రూ—స్నుతము. కాఱినది: చూ, స్రవము,

స్రుతి. సం. వి. ఇ. (స్త్రీ). కాఱుట: చూ, స్రవము.

స్రువ. సం. వి. ఇ. (స్త్రీ). 1. అందుగు*: చూ, సల్లకి; 2. చేఁగ*: చూ, రూ—స్రివ.

స్రువము. సం. వి. అ. పుం. స్రుగ్భేదము, జుహువు: చూ, పాత్రము. 6.

స్రువావృక్షము. సం. వి. అ. పుం: చూ, స్రుచావృక్షము*. (ఇది ములువెలఁగ, పుల్లవెలఁగ అను రెంటికిని జెందును.)

## స్రో

స్రోతఘ్ని. సం. వి. ఈ. (స్త్రీ): చూ, సజ్జీకారము.

స్రోతస్విని. సం. వి. ఈ. (స్త్రీ). నిమ్నగ, ఏఱు: చూ, నది.

స్రోతస్సు. సం. వి. స్. న. 1. జలప్రవాహము: చూ, వెల్లువ; 2: చూ, స్రోతస్విని; 3. నీరువచ్చెడితూము: చూ, వాహసము. 2; 4. ఇంద్రియము; 5. తొండముచివర: చూ, హస్తి.

స్రోతోంజనము. సం. వి అ. న. నీలాంజనము: చూ, సౌవీరము.

స్రోతోనిమ్నన్యాయము అం. నీరుపల్లమెఱుఁగును. నిజము దేవుఁడెఱుఁగును అనురీతి.

స్రోతోవహము. అం: చూ, యతిప్రాణములు.

## స్లే

స్లేంటింగు. వా. వి. ఏటవాలు.
స్లేటు. వా. వి. రాతిపలక.

## స్వ

స్వకము. సం. విణ: స్వకీయము, స్వము: చూ, స్వతంత్రము.

స్వకీయము సం. విణ.—పై.—

స్వక్షేత్రము. అం: చూ, గ్రహముల దశావరి మాణములు. [చూ, హీమాంశువు.

స్వచమనుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు:

స్వచ్ఛందము. సం. విణ: చూ, స్వతంత్రము.

స్వచ్ఛందుఁడు సం. విణ: అపావృతుఁడు, అప్రాకృతుఁడు, ఉద్దాముఁడు, ధీరుఁడు, నిరవగ్రహుఁడు, భుజిష్యుఁడు, స్వతంత్రుఁడు, స్వైరి—స్వైరుఁడు. (తె) అడ్డపాటులేనివాఁడు, అడ్డములేనివాఁడు, ఇచ్ఛానుండువాఁడు

స్వచ్ఛము. సం. వి. అ. పుం. 1. తెలుపు: చూ, వర్ణము. 6; విణ. 2. తెల్లనిది: చూ, వర్ణము. 6; 3=చొక్కము-సాచ్ఛ్యము. స్వచ్ఛమైనది: చూ, హృద్యము. 2: (చూ, సమీచీనము. 2)

స్వజనుఁడు. సం వి. అ. పుం. జ్ఞాతి, సగోత్రుఁడు: చూ, సగంధుఁడు. 2

స్వతంత్రత. సం. వి. అ. న. ఛత్రభంగము: చూ, స్వతంత్రము.

స్వతంత్రము. సం. విణ. 1.=సొంతము: అప్రావృతము, ఆత్మీయము, నైజము, వ్యక్తానము, స్వకము, స్వకీయము, స్వచ్ఛందము, స్వము, స్వత్వము, స్వరుచు, స్వాతంత్ర్యము, స్వాత్మ్యము. (అవ్య) అంతరము. (తె) అనాయత్తము, సొంతము. తద్వి.—స్వతంత్రభావమునకు.—ఛత్రభంగము, స్వతంత్రత. (తె) ఇస్తువు, విచ్చలవిడి, సయాతిము, సొత్తు, సొమ్ము, సొంతంతరము;. అం. 2: చూ, ద్వైధీభావద్వయము. [తానుగాఏర్పడు.:

స్వతంత్రించే. సం. అ. క్రి ఒకరియనుమతిలేక

స్వతంత్రుఁడు. సం. విణ: చూ, స్వచ్ఛందుఁడు.

స్వత్వము. సం. వి. అ. న.—సొత్తు. 1: చూ, స్వతంత్రము; 2. సొమ్ము: చూ, హిరణ్యము. 8.

స్వదీపచుంబనన్యాయము. అం. తనదీపమును ముద్దుఁబెట్టుకొనఁగా మీసములు తెగఁగాలినవి అనెడురీతి.

స్వదూరపాపిని. సం. వి. ఈ. స్త్రీ. బుద్ధుని భార్య, అనంత( చూ, భార్య. 1-౪౧.)

స్వధర్మ. సం. వి. ఆ. స్త్రీ. రూ—సుధర్మ: చూ, సభ. 2-౯.

స్వధర్మపరత. అం: చూ, సుజ్ఞానదాయకములు.

స్వధర్మము. సం. వి. అ. పుం: చూ, స్వభావము.

స్వధితి. సం. వి. ఇ. పుం. గండ్రగొడ్డలి, పరశువు: చూ, ముద్గరము. 1—3.

స్వనము. సం. వి. అ. పుం. రూ—స్వానము. మ్రోఁత: చూ, స్వగము. 2

స్వనితము. సం. వి. అ. న. 1. ఉఱుము: చూ, స్తనితము; విణ. 2. మ్రోసినది: రణితము.

స్వపతముమువారు. అం: (వీరుఏడుగురు:—చూ, అహిభయము.)

స్వపనము. సం. వి. అ. పుం: చూ, రూ—స్వప్నము.

స్వప్నకుఁడు. సం. విణ. నిద్రించినవాఁడు: చూ, శయితుఁడు.

స్వప్నక్. సం. విణ. (జ్)—పై.—

స్వప్నభాషణము. సం. వి. అ. న. నిద్రయందలిపలువరింత: చూ, శబ్దము. 3-౫౯.

స్వప్నము. సం వి. అ. పుం. (రూ—స్వపనము—స్వాపనము-స్వాపము) 1. కల: అదర్శనము, దర్శనము. (తె) కల, కలవరము, కలవరింత—

కలవరింపు—కలువరింత-కలువరింపు, కలవలము. తద్వి.—౧ దుస్స్వప్నమునకు.—కు; ౨. కన్నకలకు.—(తె) నిక్కులు; 3 కునికిపాటునకు.—అవస్కందము, కాసీన్యము, ఖమీలనము, తంద్రి-తింద్రి-తంద్రిక, ప్రమీల. (తె) కునికిపాటు, తందర, తూఁగు, మఱచ్చిలిపాటు; ౪. త్ర్యవస్థలలోనొకటి.-చూ, అవస్థలు: ౫: చూ, సుషుప్తి; ౬. ఒకరకము నిద్రకు.—కుంచితము; ౭. నిద్రయందలి వధకు:-సుప్తి; ౮. స్వప్నభావనమునకు.—పలవరము: చూ, శబ్దము. 2, 2. నిదుర: (స్వపనము- స్వాపనము- స్వాపము.) సంవేశము, సుప్తి, నిద్రి. (తె) కురుక (కురుకు)-కూరుకు-కూర్కు, కూరుకుపాటు-కూర్కుపాటు, గురుక, తందర, తూఁగు, నిదుర-నిద్దుర. తద్విశేషములకు.- చూ, స్వప్నము. 1; 3. చూపు: చూ, వీక్షణము; అం. 4: చూ, అవస్థలు.

స్వభాను. అం: చూ, సంవత్సరములు.

స్వభావక్రియ. అం: చూ, క్రియాంగములు (అంగము. 9.)

స్వభావము. సం. వి. అ. పుం.=సబాము: అంతము, ఆనూకము, అభ్యసనము, అభ్యాసము, ఆయనము, ఆమ్నాయము, ఉచ్చట, ఉపచారము, ఉపపత్తి, కాయము, గుణము, జీవము, తత్వము, ధర్మము, నిజము, నిసర్గము, నైజము, పరిశ్రమము, ప్రకృతి, భావము, రూపము, వర్ణము, శీలము, శ్రమము, సంసిద్ధి, సత్వము, సర్గము, సహజము, సాధనము, సిద్ధి, సృష్టి, స్వధర్మము, స్వరూపము. (అన్య) అజ్. (తె):— అభ్యాసము, అలపడుట, అలవాటు, గొనబు, నిజము, పాడి, మామూలు, వాడుక, వాడుదల, సబాము, సాజము, సాదన. తద్వి.—౧. శరాభ్యాసమునకు.—సాధనము. (తె) సాదన; ౨. రూపునకు: చూ, స్వరూపము; 3. స్త్రీ స్వభావమునకు —స్త్రైణము; ౪. స్వభావముచేతఁగలిగినది:—స్వాభావికము. (తె) నైజము.

స్వభావసాత్వము. అం: చూ, ప్రేమపంచకము

స్వభావోక్తి. అం: చూ, అలంకారము 3. ("జాత్యుచితవేషభాషల వర్ణించుట. ఉదా.—తెల్లు చెవులు నిక్కించి కేళ్లుదాఁటుచే జంచకత్తులఁజూచెదు.")

స్వభువు. సం. వి. ఉ. పుం. 1. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1; 2. ముక్కంటి: చూ, శివుఁడు; 3 నలువ: చూ, బ్రహ్మ. 1.

స్వము. సం. వి. అ. పుం, న. 1 =సొమ్ము. ధనము: చూ, హిరణ్యము. 3; 2: తాను; విణ. 3. తనది, స్వకీయము, స్వీయు: చూ, స్వతంత్రము.

స్వయమ్. అం: చూ, దూతీచతుష్టయము.

స్వయంకృషి. అం: చూ, అష్టకష్టములు.

స్వయంగ్రాహము. అం: చూ, దానపంచకము.

స్వయంత్తుఁడు. సం. వి. అ. పుం: చూ, పుత్రులు. 1—౧౨.

స్వయంపాకము. సం. వి. అ. న. 1. ఒకపూఁట బత్తెము; 2. వ్రతాదులయందు బ్రాహ్మణులకొసంగు వంటపదార్థము; 3. నియమస్థులగు బ్రాహ్మణులకొసంగు వంటపదార్థము.

స్వయంభువు. సం. వి. ఉ. పుం. (రూ-స్వభువు-స్వర్భువు.) 1: చూ, బ్రహ్మ. 1; 2: చూ, విష్ణువు; 3: చూ, శివుఁడు; 4: చూ, మన్మథుఁడు; 5. ఒకానొక బుద్ధశిష్యుఁడు: చూ, బుద్ధుఁడు.

స్వయంవర. సం. వి అ. స్త్రీ. పతింవర, వర్యా: చూ, స్త్రీ.

స్వయంవరము. సం. వి. అం. పుం. తనంతట మగని వరించుట.

స్వరజతులు. అం. (సర్వజితులు): చూ, స్వరము. 2.

స్వరసేతాగ్రింగవికారము. అం: చూ, భక్తులు.
స్వరవర్తనము. అం. సామవేదము: చూ, సామము.
స్వరము. సం. వి. అ. పుం.=సారము. (ఉచ్చరింపఁబడునది). 1. అకారాది హకారాంతము దనుక యేఁబదిరెండక్షరములును స్వరములగు సంబంధులు అనఁబడును; 2. స్వరము వెలువడఁగానె ధ్వని (శబ్దము) పుట్టును. ధ్వని=స్వరము (అని కొందఱు). (రెంటికిని అవినాభావసంబంధము.): అభిలావము, ఆరభటము-ఆర్భటము-(ఆర్భాటము), ఆరభటి-ఆర్భటి, ఆరవము-ఆరావము, కాహళము, కుణిందము, కుహరితము, క్ష్విష్టము, క్ష్వేడము, గరుత్తు, ఘు, ఘోష, జ, ఝు, ట, ఠ, ఢ, ణ, ధ్వని, ధ్వానము, న, నదము-నాదము, నినదము-నినాదము, నిర్ఘోషము, నిర్హ్రాదము-నిహ్రాదము, నిస్వనము-నిస్వానము, పదము, పరిఘోషము, పాటకము, మృదంగము, రణనము, రణము, రణితము, రవము, రసితము, రాసము, వాద్యము, విరావము, విశ్వకద్రువు, శబ్దము, సంరావము, స్వనము-స్వానము. (తె. వ):—అలికిడి-అలుకుడు-అల్కుడు, (అలుకుడు), ఆర్భాటము, ఉరవలి, ఉలి, ఉలివు-ఉలివుకు-ఉలుకుడు, ఓలు, క్రిందు, గందరగోళము-గండ్రగోళము, గలిబిలి, గోలగోల, చప్పుడు (చప్పు), చిమ్మటబుఱ్ఱు, నాదు, ప్రియి, మెడిదము, మొరపము, మొరయిక, మ్రోఁగుడు, మ్రోఁత, రంతు, రవడి-రవలి-రవళి-రవాళి-అవళి, రొద, రొదాళము, రంకె-అంకియ-అంకె, వాఁగుడు, సద్దు, సడి, సలి, వాజ్జము-వాయిదము-వాద్దము, వాపు, వాయింపు. తద్విశేషములు.— ౧. వేదస్వరములు:—ఉదాత్త-అనుదాత్త-స్వరితములు; ౨. గాయకదోషములులేని పాటగాండ్ర ఆఱువిధములున్న.—(౧) ఘనము, (౨) రాగాలాపము, (౩) మధ్యమకాలము, (౪) పంచాక్షరియుత్తు, (౫) పల్లవి, (౬) పద కీర్తన; వర్ణములు, స్వరజతులు, రాగమాలికలు; 3. షడ్జాది.—స-రి-గ-మ-ప-ధ-ని (గ్రామము): చూ, సప్తస్వరములు; (౧) షడ్జము=షట్. నాశిక, కంఠ, వక్ష, తాలు, జిహ్వా, దంతములను నీయాఱుస్థానములందు జము=పుట్టినది; (స) (తె) నెమలిసారము; (౨) ఋషభము=ఋషించినది. ఎద్దుస్వరముతో సామ్యముఁబొందునది. (రి); (౩) గాంధారము=గాంధారదేశములో రంజకమై పుట్టినది. (గ); (౪) మధ్యమము. క్రౌంచసారము. క్రిందిమూఁడు శ్రుతులకు మీఁదిమూఁడు శ్రుతులకు నడిమిది. (మ); (౫) పంచమము=నాభి సముద్గతుఁడై హృత్కంఠమూర్ధ్నములందుఁ జరిగెడు వాయువు పంచమస్వరస్థానప్రాప్తిచేత పంచముఁడనిపించుకొనెను; దానియందుఁ బుట్టిన స్వరము పంచమము (ప); (౬) ధైవతము=ధీమంతుల సంబంధి గనుక ధైవతము. (తె) గుఱ్ఱపుసారము(ధ); (౭) నిషాదము=మనస్సు దీనియందు నిషాదించును. (కూర్చుండును). (ని); (మిగిలిన నీస్వరలక్షణములెల్ల మిగత విశేషాంశముల యందుఁ జూడందగు); ౪: చూ, వీణ; ౫. వీణాదివాదనమునకు.—కోణము, క్వణనము-క్వణము-క్వాణము-నిక్వణము-నిక్వాణము; ౬. వీణతంత్రులవలనఁ బుట్టెడి స్వరక్రియాభేదము:—ఉష్ణి, కుబ్జిక, కూర్మిక; ౭. సరిగమాది వర్ణసందర్భము:—అలంకారము; ౮. షడ్జస్వరములనుబలుకు రెండవది: (రెండవసారణి) అనుసారణి; ౯. సంగీతములోనిమూర్ఛాభేదము:—కాకలీయుత-కాకల్యంతరయుక్త; ౧౦. ధ్రువాది భేదబద్ధ సంగీతమునకు.-గీతము; ౧౧. స్వరజాతులకు-షడ్జకైశిక, షడ్జోదీచ్యవ, షడ్జమధ్యమ, గాంధారోదీచ్యవ, రక్తగాంధారి, కైశికి, మధ్యమోదీచ్యవ, కార్మా

రవి, గాంధారపంచమి, ఆంధ్రి, నందయంతి; ౧౨. సప్తస్వరముల కాలపరిమాణము:— అమ్ (చూ, షడ్జము); ౧౩.- సంగీతశ్రుతి జాతివిశేషము:— ఆయత; ౧౪. సంగీతగమకభేదమునకు.— ఉత్ఫుల్లము; ౧౫. సామగానమునకు.— ఉద్గీథము; ౧౬. సంగీతవాద్యముల ధ్వనులకు.— తిక, ధిమి, కిట, ఝణము; ౧౭. సంగీతమునకు.— కీర్తన, గమ్, గ, గంధర్వము—గాంధర్వము, గాధ, గానము, గీతము, గీతి, గేయము, చారము, రాగము, వర్ణాటము, సంగీతము. (తె) పాట; తద్వి.— అల్లోనేరెడు - అల్లోనేరేడు—అల్లోనేరెడు - అల్లోనేరేడు; ౧౮. నోటితో పాడెడు సంగీతమునకు.— అనిబద్ధవంతము; ౧౯. సంగీత సప్తస్వరసమూహమునకు.— కపాయము. (తె) పాటరవళి; ౨౦. రాగాదియుక్తముగ స్వరస్థానములయందు మెట్లుకుదుర్చుట.- మేళము; ౨౧. నృత్తగీతవాద్యముల విలంబద్రుతమధ్యమానములు.— ఓఘము, ఘనము, తత్వము; ౨౨. నృత్తగీతవాద్యములయందు చౌకపుకాలము:— లయప్రాణము, విలంబితము; ౨౩. క్షణమాత్రస్థాయికి:— క్షణికము; ౨౪. ఎడమచేతి తంతిమీటుకు.— తలము; ౨౫. వీణాదిస్వరమునకు.— ప్రక్వణము—ప్రక్వాణము. (తె) పలుకు-పల్కు; ౨౬. వెనుకటిచరణములయందలి యుద్ధము ననుసరించి సంగీతము మొదటచెప్పెడు వాద్యము.- పల్లవము; ౨౭. స్వరస్థాయి: (తె) తాయము—తాయి; ౨౮. వీణాదిచతుర్విధవాద్యధ్వని.— వాదనము. (తె) వాదు; ౨౯. నృత్తగీతవాద్యములు సమముగానుండుటకు.— లయ; ౩౦. తానశబ్దపూర్వకముగు రాగాలాపమునకు:— తానము. (తె) తందనము. (చూ, తానములు); ౩౧. వాద్యచతుష్టయము.— తతము, ఆనద్ధము, సుషిరము, ఘనము (ఆతోద్యము=ఘనము); ౩౨. అయిదు స్వరములతోఁగూడినరాగము:- ఔడవము—ఔదవము; ౩౩. గంధర్వగానమునకు.— ఋజ్రిగానము, గాంధర్వము; ౩౪. అనుదాత్తస్వరవిశేషమునకు.— నిహతము, ప్రచయము (చూ స్వరము ౨-౧); ౩౫. గాననాట్యయోగ్యశబ్దసంతతికి.—(తె) జతి; ౩౬ స్వరవిన్యాసభేదము.— గమకము; ౩౭. వీణ కంఠము వీనియందలి ధ్వనివిశేషము.— అనేకపస్వరము. (తె) ఏనుఁగుసొరము; ౩౮: చూ, స్త్రీరాగములు; ౩౯: పురుషరాగములు:— భైరవి, మాళవి, బంగాళ, హిందోళ, రాగమంజరి, శ్రీరాగము, గౌరి, భూపాళ. (8); ౪౦. స్వరస్థానము తప్పఁజెప్పినస్వరము:- అపస్వరము; ౪౧. పల్లవివెంబడి చరణమునకు.— అనుపల్లవము, అనుపల్లవి; ౪౨. తాళమానలఘు చతుష్టయకాలము — నిశ్శబ్దము; ౪౩. పదునాలుగు అక్షరములుగలతాళవిశేషము.- ధ్రువము; ౪౪. కొన్నిరకములతాళములు:- (చూ, రాగములు; చూ, తానములు; చూ, తాళము. 2) ఆనందభైరవి, ఆరభటి, ఆరభి, ఋషభము, కకుభము, ఘురటి, కల్యాణి, కాంభోజి, దర్బారు, ధవళము, నాట, పంచాలి-పాంచాలి. (తె) పంచే-పంజేళము, మలహరి, మోహాన, వషట్కర్త, వసంతము, శంకరాభరణము, శ్రీరాగము (శ్రీ), సౌరాష్ట్రిము, హిందోళము; (తె). జావడి-జావళి; ఇత్యాది. తద్విశేషములు.— హిందుస్థానీరాగ తాళవివరములు:—(ఇవి శీర్షికాపదములుగ చేర్పలేదు) పురుషరాగములు ౬. వీట్లలో నొక్కొక్కదానికి ఆఱుగురు భార్యలచొప్పన ౩౬. స్త్రీరాగములు పుట్టినవి. ఇందువలన "ఛేరాగ్ ఛత్తీస్

రాగ్ని" అనిచెప్పెదరు. కడమరాగములు వీటిబిడ్డలు: పురుషరాగముల పేర్లు. ౧ మేఘ్, ౨ సిరి, ౩ దీపక్, ౪ హిండోల్, ౫ మాల్ కౌన్, ౬ భైరో, తక్కిన ౩౬ రాగ్నులు వీటి భార్యలు. తక్కినవన్నియు బిడ్డలు.

— *సప్తస్వరముల పేరులు* —

| శరజ్ | రిగబ్ | గధార్ | మద్దం | పంచం | ధైవత్ | నిఖార్ |
|---|---|---|---|---|---|---|
| స | రి | గ | మ | ప | ధ | ని |
| రి | గ | మ | ప | ధ | ని | ధ |
| గ | మ | ప | ధ | ని | ధ | ప |
| మ | ప | ధ | ని | ధ | ప | మ |
| ప | ధ | ని | ధ | ప | మ | గ |
| ధ | ని | ధ | ప | మ | గ | రి |
| ని | ద | ప | మ | గ | రి | స |

ఈ స్వరములకు ఎక్కువ తక్కువలనుబట్టి వికృతమేర్పడును. ఇత్యాది — రాగకాలములు, రాగములు. — ఉదయము మొదటి జామున పాడవలసిన రాగములు:—

బిలావల్, అలియాబిలావల్. అలయ్యా, గౌడబిడావల్, సుద్ బిలావల్, నట్ బిలావల్, సువాబిలావల్, సుగరైబిలావల్, సువా, సుగరై, కోకబ్ బిలావల్, నట్ నారాయన్, సురట్ బిలావల్, బిరారా.

రెండవజామున:—

బరారాతోడి, తోడి, హుసాతోడి, దేస్ తోడి, సింధుతోడి, సావరి, అసావరి, బరహన్స్, బరహన్స్ సారంగ్.

మూడవజామున:—

సారంగ్, సురట్ సారంగ్, జల్ సారంగ్, బన్ సీసారంగ్, మద్ మావద్, గౌడ్ సారంగ్, బిందాబ్రిబన్ సారంగ్, నట్ సారంగ్.

నాలుగవజామున:—

నట్, చరకీనట్, మళలానట్, ఛయ్యానట్, మేఘనట్, భీంపలాస్, ధనాసరీ, పూర్బి, పూర్యా, పూర్వీ, మారో, గౌడ్, గౌరి, గౌరా.

అయిదవజామున:—

సిరి, జయత్ సిరి, మాల్వి, మాల్ సిరి, గౌడ్ సిరి, సిరిపంత్, భాకా, మోహనకల్యాన్, కల్యాన్, శ్యామ్కల్యాన్, అమీర్ కల్యాన్, అమీర్ నట్. యమన్ కల్యాన్, యమన్, యమినా. దీపక్, దీపక్ కల్యాన్, కామోద్, జామోద్, కామోద్, కల్యాన్, జామోద్ కల్యాన్; కోకబ్ కల్యాన్, భూపాలీ, భూపాలీ కల్యాన్, భూప్ కల్యాన్, జంఝూటి, మేఘ జంఝూటి.

ఆఱవజామున:—

శంకర్, కాంగడా, బహారానంద్, కాఫీ, మాలశ్రీకాఫీ, బేహాగ్, శంకర బేహాగ్, దూద్ బచన్ బేహాగ్, జజావంతి, ఖంమాజ్, శుద్ ఖంమాజ్, నాయకీ. నాయకా, పీలో, చట్ మంజరి, కానడా, జోగికానడా, బూందీకానడా, జిద్దీకానడా, మియ్యాకానడా, బాకేసిరికానడా, బాగేశ్వర్, దర్బార్, రాష్టా, షహానా, అఢానా, కేధార్.

ఏడవజామున:—పరజ్, సోహని, లలిత్, బసంత్, మాఢో, బంగాలీ, మంగల్, హిండోల్, మాల్ కౌన్, కంధార్, గంధార్.

ఎనిమిదవజామున:—

దేవగాంధార్, దేవగిరి, కోజరి, రాంకల్లి,

ఈమన్ కల్లీ, పూర్ కల్లీ, భైరో, పీతింభైరో, బేహాస్, భూపాల్, బొహార్, వేహావ్, దేవగిరి. తిరుగ నుదయాదిగా నీరాగములను పైఁజెప్పిన ప్రకారము పాడవలయును. ఇత్యాది వివరములకు సంగీతశాస్త్రమే ఆధారము; ౪౫. వ్యంగ్యప్రధానముగుశబ్దము:— ధ్వని; ౪౬. ధ్వనులభేదములు:—(౧): విష్ణుకీర్తనము, శకీర్తనము; (౨) వివాహప్రయుక్తమంగళవాద్య ధ్వని.— ప్రియవాదిక; (౩) జయజయమను ధ్వనికి —డ, ఢ, జయభేరి. (తె) జేజే; (౪) హేల. (తె) ఏల, ఏలపాట; జంపాలు, జోలపాట, జోల, జోవ; సువ్వాలాల-సువ్వాల; (౫) రథము పోవు నప్పటి మ్రోఁత:—(తె) తిమ్మిమ్మి; (౬) ఊరి; (౭) ఝుంఝు; (౮): (తె) నపీరు; (౯): హుంకారము, హుంకృతి; (౧౦) గోపకుల ధ్వనికి:-(తె) ఈల; (౧౧) తస్కరసంకేతధ్వనికి.—(తె) ఈల, ఊల-ఊళ; (౧౨): కంఠధ్వని, కంఠము, కఠము, కుహరము, రవము, రావము, శారీరము. (తె) అఱపు-అఱుపు-అఱుపు, ఎలుఁగు-ఎల్గు-ఎలువు, కూఁత, గొంతు-గొంతుక, రవము, సారము; (౧౩) ఆర్తకంఠధ్వని, ఉత్క్రోశము, ఉద్ఘోషము, క్రందనము. (తె వ.) అఱపు-అఱుపు-అరుపు-అఱుపు-అర్పు, ఏడుపు-ఏడ్పు-ఏలుపు, కుయి-కుయ్యి-కూయి, కూఁక, కూఁత, మొఱ-మొఱ్ఱ-మొఱపు, మొఱుఁగు-మొఱువు, వంత, వాపోక; (౧౪): ప్రణాదము. (తె) అరుపు-అఱుపు - అర్పు - అఱ్ఱాపు, బొబ్బ, బొబ్బరింత, బొబ్బాటము, బొబ్బట్టు; (౧౫) అవ్యక్త మధురధ్వనికి.—ఆరజము, కందళము, కలకంఠము, కల-కళ, కలము, కలధౌతము, కలధ్వని, కాకలి, కాహళము, గుంజ, గుండకము, రాసము; (౧౬): విపరీతధ్వని:— (తె) అలగోడు-జాలగోడు, పెడబొబ్బ, మొత్తుకోళ్లు; (౧౭) పెద్దకూఁతకు.—ఉన్నాదము. (తె) అరపు-అఱపు-అఱుపు-అఱుపు, కేక, ఱంకె; (౧౮): అవ్యక్తనిస్వనము, మర్మరము. (తె) మొఱమొఱ; (౧౯): సల్లాపము. (తె) గుసగుస; (౨౦) మరణసమయపుకేక.—(తె) కడకేక; (౨౧): గద్గదస్వరము, గద్గదిక (గాద్గద్యము). (తె) ఈరెలుఁగు, క్రేఁపు, కుటుచే, గగ్గు, గువ్వకుత్తిక, డగ్గుత్తిక, తీఁగయెలుఁగు-(తీఁగెయెలుఁగు); (౨౨): ఆలప్తి-ఆలాప్తి, ఆలాత్రి, ఆలాపనము-ఆలాపము. (తె) ఆలతి-ఆలత్తి, ఆశరి, ఓడము; (౨౩): గుంపునపుట్టిన పెద్దమ్రోఁతకు.—ఆరజము, కలకలము-కళకళము, కోలాహలము, సంరావము. (తె) అఁబలము-అలబలము, ఎలగోలు, కొలకొల, గోలకు-గోలగోల-గొల్లు, రచ్చ, రొద, రొదాళము, ఱంతు, ఱంపు, హాళావళి; (౨౪) వినికిరాని కేక.—(తె) గాలికేక; (౨౫) పొలిమేరకేక:—(తె) పొలికేక; (౨౬) అనురాగపుకేక:—ప్రణాదము; (౨౭) ధ్వనియుక్తరోదనము:—క్రందనము, క్రందితము, క్రుష్టము; (౨౮): తలలోనుండి రాఁబడిన మ్రోఁతకు:—తారము; (౨౯) యుద్ధమందలి భటులమ్రోఁత:—ఆడంబరము, క్రందనము. (తె) పెడబొబ్బ; (౩౦) సైన్యము చెదరినప్పటి శబ్దము:—ఆకులము, ఖంజము; (౩౧) యుద్ధారంభ వాద్యధ్వని:—అర్ధతూరము, పటహము; (౩౨) గోపకులగీతము:—గీతి; (౩౩): అశరీరవాక్కు, అశరీరవాణి, అశరీరి, ఆకాశవాణి; (౩౪) గునగునధ్వని.—గుంజనము, గుంజితము; (౩౫) ఇంపైకంఠ చేష్టుడు:—(తె) చీమచిటుకు; (౩౬) గద్గదకంఠసాధుధ్వని:—(తె) గోటు; (౩౭) నిద్రయందలి ధ్వని:—(తె) గుఱక-గుఱుక-

గుజ్జు - గుజ్జు; (౩౮) ఓర్వలేనితనమున ఆడిపోసుకొనుటకు.—అఘోషణము. (తె) ఉప్పత, గుపారు, గోరవ, రంతు, రట్టడి, రట్టు, రద్ది, రద్దు, రవ-రవ్వ, సడి; (౩౯); (తె) కగ్గొందు, గజిబిజి, గలిబిలి, గసిబిసి, దొందడి, దొమ్మి, రాటము, రాటు, ఉప్పె, సందడి; (౪౦): (తె) కొండపలుకు; (౪౧) వింటినారి మ్రోఁతకు.—అస్యాకరణము, కింజ, గుణధ్వని, టంకారము, ధనుష్టంకారము, విష్ఫారము-విస్ఫారము, శింజ; (౪౨) (తె) లాలి, లాలిపాట; (౪౩); వెక్కుల గాఁచేయుడు:—(తె) రింగు-టింగు, ఉవ్వు; (౪౪) నడిమివ్రేలిని పెద్ద వ్రేలితోఁ గూర్చి ధ్వనింపఁజేయుట:—(తె) చిటిక-చిటికె, చిటికరింత, నెటిక-నెట్టిక, వ్రేల్నుడి; (45) క్ష్వేడి, త్సటము, తృటి. (తె) చిటిక-చిటికె, చిటికరింత, నెటిక-నెట్టిక, వ్రేల్నుడి; (46) కళావిహీనముగు చప్పుడు:—(తె) డిబ్బు; (47) బాజాలధ్వనికి —(తె) బాజాలు; (48): (తె) సంతగోల; (49) పీడాధ్వనికి.—కుంథనము. (తె) మూలుగు-మూలుగు-మూల్గు; (50) అచేతనవస్తువులొకదానితో నొకటి తాఁకుటచే కలుగుధ్వని:—(తె) చప్పుడు-చప్పు; (51) వానచప్పుడు:—ఘుర్ఘరము. (తె) ఓలు; (52) గర్భము మ్రోఁత:—ఘుర్ఘరము; (53) వాద్యముల చప్పుడు:—ఝంకృతము, తూర్యము; (54) జలవిహృత సముద్ధ్వని:—(తె) ఓల; (55): కిలకిల, హర్ష స్వనము; (56) తనధ్వనికి.—ఆత్మఘోషము; (57): వీరహుంకారము. (తె) ఊబుమ; (58): గాలివిసరుట వలన గలిగినధ్వనికి.-ఝూత్కృతము; (59): పశుపక్ష్యాదుల రెక్కఁ జప్పుడు:— ఛ, (తె): రివ్వు-తివ్వు; (60) నిప్పులమంటల మ్రోఁతకు.—ఛటితము. (తె) చటచట; (61) (విణ) మ్రోగినది:—రణితము; (62) కీళ్లు విఱుగుటచేఁ గలుగు ధ్వనికి.—(తె) మెటికె; (63) ఆకులు లోనగువాని మ్రోఁతకు:—మర్మరము. (తె) మొఱమొఱ; (64) చెడుగుడు ఆటకూఁతకు:—(తె) బిల్లి (అల్లిబిల్లి చెంగలనాత్); (65) అలంకరణములధ్వనికి.—ఆఘ్రాతము, జీన, భూషణధ్వని, శింజితము; (తె) నగలచప్పుడు; (66) అందెలచప్పుడుకు.—ఝంకృతము, శింజ; (67) గొలుసులధ్వనికి:—ఖణత్కృతము; (68) ఆయుధధ్వనికి —ఖణత్కృతము; (69): (తె) గొనబుపాట, సంచుపాట; (70) భూగర్జనము:—గాతువు; (71) శబ్దమాత్రమునకు.—కాహళము; (72) పామురోత్తికి.—కాహళము; (73) చెడ్డపినధ్వనికి:—కాకస్వరము; (74) బిడ్డలు నిద్ర లేచినప్పటి మూలుగు:—(తె) కిదుకు; (75) బిడ్డలమూలుగు:—(తె) కిదుకు; (76) ఘంటచప్పుడుకు.—గ; (77) ఘంట అను రాగమునకు—ఘంట; (78) మద్దెల లోనగువాని మ్రోఁతకు—ఆతంకము, ఆనకము, గుండిలము, గుండలము. (తె) అరవు-అఱవు-అలుపు-ఆలుపు; (79) మురజధ్వనికి:—మార్జన; (80) కొమ్మువాద్యమునకు:—(తె) సింగినాదము; (81) చర్మాచ్ఛాదితమర్దలాది వాద్యమునకు.-అవనద్ధము; (చూ, వీణె ౫౦); (82) సుషిరవాద్యమునకు.—ఆహికము, సుషిరము. (తె) తార; (83) మృదంగరవము:—(తె) దిందిం-దిమిదిమి-దిముకు; (84) డిండిమధ్వనికి.—డిండి; (85) పిల్లనఁగ్రోవిలోనగువాని ధ్వనికి.— జమ్, జంజవి, త; (86) తప్పెటధ్వనికి.—టింటి; (87) ఢక్కాధ్వనికి.—టట్టరి; (88) లంపావాద్యమునకు.—టట్టరి; (89) మృగపక్ష్యాదులధ్వనికి.—రుతము, రుతి, వాశితము-వాసితము; (90) కంచుమ్రోఁ

తకు.—(తె) కంగు; (91) మృదంగాదివాద్యముకు.—వాద్యము. (తె) వాజ్యము—వాద్దము, వాపు, వాయింపు, వాయిదము (చూ, స్వరము. 2-౭౮); (92) డంబనాదమునకు.—పణవము, ప్రాంగణము; (93) అతిదారుణధ్వనికి.—క్రందు, గోల, రంపి, రంపు—అంపు-అంతు-అంతె, రద్ది; (94) మాఱుమోఁతకు.—ప్రతిధ్వానము, ప్రతిశ్రుతి. (తె) మఱుమోఁత—మాఱుమోఁత; (95): (తె) పెళపెళ: (96) ప్లుతస్వరమునకు —ప్లవము, ప్లుతము; (97) ధ్వన్యనుకరణములకు: చూ, హూహూ; (98): మంద్రము; (99) అవ్యక్తవాక్యము:—కాహళము; (100): చూ, తానములు, (101) డిండిమధ్వని:—గురుమర్దలము; (102) తుపాకి పిరంగిలోనగువాని ధ్వనికి.—(తె) ఆగాదు; (103) కుండమీఁది వాద్యముకు.-కమఠము; కరతాళధ్వనులకు:-(104): కరతాళము, కరతాళి, కర్ది, కలంకప, కులక్కము, తాలమర్దలము; (105) శంఖధ్వనికి.-కాంబవకము, ఖమ్, ఢ, శంప-సంప; (106) ఝుఙ్ఝగమను ధ్వనికి.—ఝ; (107) చూ, గన్యతాళములు; (108) పెద్దఝిల్లీరవముకు:-కఝిల్లీరవము; (109) కటంబధ్వనికి —కటంబము; (110): (తె) గొబ్బిళ్లు; (111) దుఃఖభయాదులచేతగలుగు ధ్వని వికారముకు.—కాకువు; (112) స్వరములలోని భేదములు—కల్లత్వము, ఘర్ఘరి; (113); పక్షిధ్వనికి.—కూజితము. (తె) పలుకు-పల్కు; (114): గంభీరము; (115): సింహగర్జనము, సింహనాదము, క్ష్వేడ, క్ష్వేడితము, క్ష్వేళ, క్ష్వేళితము, గర్జ, చుక్కారము. (తె) బొబ్బ, సింగరవలి-సింగావలి; (116) ఏనుఁగు ధ్వనికి.—కరిగర్జితము, గర్జ, గర్జము-గర్జితము, ఘీంకారము—ఘీంకృతము-ఘీంకృతి, బృంహితము. (తె) కీఁక-గీఁక; (117) ఏనుఁగు పెద్దకూఁతకు.— కాఫీట్కారము; (118) వ్యాఘ్రధ్వనికి.—గర్జ. (తె) కోటరింపు, బొబ్బరింత; (119) నక్కకూఁతకు.-(తె) ఊళ-ఊళ; (120) కుక్కకూఁతకు.-బుక్కనము, భషణము. (తె) బొంయి_బొయ్యి, మొఱఁగు-మొఱఁగు-మొఱుఁగుడు-మొఱువు; (121): (తె) మేఁకసారము; (122) పందికూఁతకు:—ఘుర్ఘురము. (తె) గుటగుట, గురగుర; (123): వీణ, కంఠము వీని యందుఁబుట్టిన ధ్వనికి —అనేకపస్వరము. (తె) ఆఁబోతుసారము, ఏనుఁగుసారము; (124): ఆవులు లోనగువాని ధ్వనికి.—అంభ, చిత్కృతము. (తె) అంబా-అంబే-ఉంబ; (125) కోతిధ్వనికి.—(తె) ఉఱ్ఱు; (126): ఉత్పలము, కాకధ్వని. (తె) కాకికూఁత, కావు; (128) నెమలికూఁతకు —కకూజితము, కేక. (తె) కిఁప, కీక, కేకిప, కేప; (128) హంసధ్వనికి.—క్రేంకృతము; (129) కొంగధ్వనికి.— క్రేంకృతము; (130) కోకిలధ్వనికి.—కుహరితము - కూహరితము, కుహువు - కుహూవు, కోకిలము, మణితము_మాణితము; (131) గుడ్లగూబధ్వనికి.—(తె) గూండ్రు; (132) తుమ్మెదధ్వని:—ఊర్మిక, గుంజనము, గుంజితము, ఝుంకారము-ఝుంకృతి; (133) ఈలపురుగు ధ్వనికి:—ఝిల్లి - ఝిల్లిక. (తె) ఈల, చిమ్మటబుఱ్ఱు, జిఱ్ఱు; (134) రతికాలమునందలి గళరవము:—కుహరితము, కూజితము, మణితము_మాణితము, రతికూజితము. (అవ్య) అనో. (తె) కూకీపలుకు, గిలుకుపలుకు, పావురపుఁబల్కు - పావురాఁబల్కు, మెలిఁగుక్కు, రవపలుకు, లోఁగుక్కు, వెలిగుక్కు. శబ్ద —౧ పూ(ఫూ)త్కృతి: శ్వసితము. (చూ, రతిధ్వనులు); (135) పరుకంఠరవమునకు.— అరపు-అఱపు-అఱుపు—

అణువు, ఠంకె-ఠంకియ-ఠంకె; (136) గుఱ్ఱపుకూఁతకు.— హేష. (తె) సకిలింత-సకిలింత-సకిలిఁపు; (137) గాడిదకూఁతకు.— ఇ. (తె) ఓండ్రు; (138) సప్తస్వరముల యొక్క ఆరోహణావరోహణములు :- మూర్ఛన; (139) సంగీతమునందలి గీత:-వర్ణము; (140) పంచమస్వరధ్వని:-వసంతదూతము; (141) నాదములు.—(౧) ప్రాణనాదము; (౨): (చూ, అట. 3;):అటతాళము; (142) వీణకరపకు.— సేవకము (చూ, వీణాదండము); (143) వజ్రిఘట్టనవలని ధ్వనికి.— వజ్రనిర్ఘోషము (వజ్రనిష్పేషము); (144) వజ్రిధ్వనికి:- స్ఫూర్జథువు;(145) కీఁచుకీఁచుమను ధ్వనికి.—సకిన; (146) చెలిబాధకు:— సీత్కారము; (౧౪౭) ఆఱుస్వరముల రాగమునకు.— షాడవము; 3. ముక్కుగాలి: చూ, వాయువు;అం.4:చూ,లక్షణాంగములు.(పురుషునకు.—"హంసస్వరమైన ధన్యుఁడగు. మేఘస్వరమైన రాజగు. భృంగస్వరమైన భోగియగు. క్రౌంచస్వరమైన భాగ్యవంతుఁడగు దుందుభిస్వరమైన సౌఖ్యమగు. ఖరస్వరమైన నిర్ధనుండగు. కాకస్వరమైన పాపకర్ముండగు."); 5: చూ, స్త్రీలక్షణాంగములు. (స్త్రీకి.—"తీక్ష్ణము, అతిగంభీరము, అతిమధురములయినను, కోవెల-హంస.వీణాస్వరములఁబోలినను అష్టపుత్రులఁగనును. మృదువైనపుత్రవతియగు. కొంగ-చక్రవాకమా-కోకిలధ్వనులఁ బోలినను రమ్యమైనను ధనధాన్యవృద్ధియగు. గాడిదధ్వనిఁబోలిన బిడ్డలు లేనిదై విధవయగు."); 6: చూ, అష్టాదశపదార్థములు.

స్వరమేళకళానిధి. అం: చూ, భరతశాస్త్ర [గ్రంథములు.

స్వరయతులు. అం: చూ, యతులు.

స్వరరాగసుధారసము. అం: చూ, భరతశాస్త్రగ్రంథములు.

స్వరవల్లి. అం: చూ, భిన్నషడ్జకజభాషలు.

స్వరశాస్త్రము. అం. కుడియెడమ ముక్కురంధ్రములవెడలు వాయువు సూర్య చంద్ర స్వరములను పేరుఁజెంది సకలశుభాశుభములను లోకవ్యవహారములను జీవితకాలమును దెలియఁజేయునది, ప్రత్యక్ష ప్రమాణము: చూ, శాస్త్రములు.

స్వరాటు. సం వి. జ్. పుం. రూ—స్వరాట్టు. 1. బ్రహ్మము: చూ, హంసుఁడు; 2. ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు.

స్వరాట్టు. సం. వి. జ్. పుం.—పై.—

స్వరితము. అం: చూ, వేదస్వరములు.

స్వరువు. సం. వి. ఉ. పుం. 1. వజ్రాయుధము: చూ, బాణము. 1; 2. యూపస్తంభము యొక్క తునక; 3 అమ్ము: చూ, బాణము. 1; 4. జన్నము: చూ, యజ్ఞము; విణ. 5: చూ, స్వతంత్రము.

స్వరూపము. సం. వి. అ. న: (చూ, స్వభావము.) తద్వి.—రూపునకు.—ఆకారము, ఆకృతి, తత్వము, తలము, బలము, రూపకము, రూపము, స్వభావము, (అవ్య) అనో. (తె) అడ, ఉరువు-ఉఱవు, నిలువు,పాడ, పాడవు, పోలిక-పోల్కి, పోడగు-పొడుగు-పొడువు-రూవు.

స్వర్గము. సం. వి. అ. పుం. (లెస్సగా సుఖము ననుభవింపఁబడునది). 1: అక్షయలోకము, అభ్రము, అపరోధము, అపరోహము, ఇంద్రలోకము, ఇడ, ఊర్ధ్వలోకము, బ్యూ,ౠకారము, కులకము, ఖంబు, ఖమ్, ఖోలకము, గులూచి, గోవు, గైతి, జీవంతిక, త్రిదశాలయము, త్రిదివము, త్రివిష్టపము, దివము, దేవలోకము, నభము, నాకము,పరమపదము, మోక్షము, వాసుకము, వైకుంఠము, శమ్, సురలోకము, సైరిభము, స్వర్లోకము. (తె. వ) జేజేపట్టు-జేజేలపట్టు - జేజేలపాలెము,

దివము, దివి, త్రివిష్టపోత్రిలు,-విష్ణుపోత్రిలు-కన్నోవ్రిలు, వినువలను-విన్వలను, పల్లజెక్కపామిటెంక, పల్లకొల్లలవీడు, వేగంటికచ్చేరి, వేల్పుటెంక; ౨. ముక్తి, శ్వశ్రేయసము: చూ, మోక్షము. 1; అం. 3: చూ, లోకములు.

స్వర్గలోకమునుబొందు జాతకుఁడు. పా. ౧. లగ్నాధిపతి గురునితోఁ గలిసినను, గురుక్షేత్రమందున్నను (పాపగ్రహసంబంధము లేకుండ నుండవలెను). ౨ వ్యయాధిపతివ్యయమందుండి శుభులతో సంబంధముండినను, 3 ఉచ్చగ్రహముతోఁ గలిసినను, ౪ వ్యయమందు శుభులున్నను, ౫ శుభగ్రహములచే వ్యయస్థానము చూడఁబడినను స్వర్గలోకమును బొందుదురు.

స్వర్గస్థుఁడు. సం. వి. అ. పుం. స్వర్గమును బొందినవాఁడు తద్వి:— చూ, పరేతుఁడు.

స్వర్గారోహణపర్వము. అం: చూ, పర్వములు.

స్వర్ణకారుఁడు. సం. వి. అ. పుం.=సొన్నారి. (బంగారుఁ జేయువాఁడు) అగసాలె: కనకకారుఁడు, కలాదుఁడు, కలాపుఁడు, కాటిలుఁడు, గాంజికుఁడు, నాడింధముఁడు, పంచాణుఁడు, పశ్యతోహరుఁడు, మోపకుఁడు, రుక్మకారకుఁడు, లోహకారుఁడు హేమకారుఁడు. (తె. వ) అగసాలె, ఓజే, కంసాలి-కమసాలి-కమసాలె, కమ్మటీఁడు, కొమ్ముకాఁడు, పటకారుఁడు, పారసి, పొన్నారి, సొన్నారి. తద్వి.—౧. దేవశిల్పికి.—మయుఁడు, విశ్వకర్మ-విశ్వకర్ముఁడు; ౨. శిల్పికుల ప్రధానుఁడు:-కారుకుఁడు, కులకుఁడు, కులికుఁడు, కులుఁడు, కులశ్రేష్ఠి-కులశ్రేష్ఠుఁడు, కృత్నువు, శిల్పి, శిల్పకారి-శిల్పకారుఁడు, శ్రేష్ఠి; 3. వడ్లవానికి.—కారుకుఁడు, కారువు, కాష్ఠతక్షకుఁడు (కాష్ఠతక్షుఁడు), కూటతక్షుఁడు, గ్రామతక్షుఁడు, తక్షకుఁడు-తక్షుఁడు, త్వష్ట-(త్వష్ట్రి), రథకారుఁడు, వర్ధకి, శిల్పి, సూత్రుఁడు, సూత్రధారుఁడు. (తె. వ) వడ్రంగి-వడ్ల-వడ్లంగి, వడ్లబత్తుఁడు, వడ్లవాఁడు; ౪. కంచరికి.—కాంస్యకారుఁడు, కామంధమి, కారంధమి. (తె) కంచెరవాఁడు, కంచెరి; ౫ రాగిపనివాఁడు:—తామ్రకుట్టకుఁడు, శౌల్బికుఁడు; ౬. ఇనుము చేయువాఁడు:-వ్యోమకారుఁడు; ౭. కమ్మరి:—వ్యోమకారుఁడు; ౮. (తె) ముద్దకమ్మరి; ౯. సమానమైన శిల్పులవరుసకు:-శ్రేణి; ౧౦: (తె) తట్రి—తట్టు్రి; ౧౧: చూ, శిల్పులు.

స్వర్ణకేతకి. సం. వి. ఈ. స్త్రీ: కామఖడ్గదళ. (తె) బంగరుమొగలి* (చూ, మొగలి.)

స్వర్ణక్షీరి. సం. వి. ఈ. స్త్రీ. 1: కంకుష్ఠ, కషిణి, పటుపర్ణి, పయస్య, హిమావతి-హైమవతి. (తె) రెడ్డివారినానఁబ్రాలు; 2: అవ్యాజపత్రిక, క్షేమము, క్షేమిని, గజకర్ణము, గజహాసకము, చండ, చోదనహారి, దుష్పత్రము, ధనహారి, బృహచ్ఛదము (తె) బలురక్కసి-బలురక్కస*. తద్వి:-చూ, రక్కస.

స్వర్ణక్షీరిణి. సం. వి. ఈ. స్త్రీ: కంకుష్ఠము, కంకుష్ఠారేచని, కాకకృష్ణ, కృష్ణగంధ, క్షీరిణి*.

స్వర్ణగృహము. సం. వి. అ. న. బంగారపుటిల్లు: చూ, సదనము. 1.

స్వర్ణది. సం. వి. ఈ. స్త్రీ. ఆకాశగంగ: చూ, నది: చూ, హ్రాదిని. తద్వి.—౧. పరిఖకు—అఖాతము, అఘాటము, ఖాతకము, ఖాతిభువు, ఖేయము, ఘాతిక, గడము, దేవఖాతకము, ప్రతికూపము, పరిఖ. (తె) అగడిత-అగడ్త, కందకము, దవంత్రి; ౨. ఏఱునకు.—నేత్రము, పయస్విని, పావని, భగవతి, భూమిజ; 3. చిన్నకాలువకు.—(తె) పరి, బోదియ-బోద; ౪. నదిలోనుంచి చీలిపోయిన పాయకు:-(తె) పాయ; ౫. క్షీరనదికి.—(తె) పాలేఱు; ౬. పినాకినియనునదికి.—

పినాకిని. (తె) పెన్న: ౭. ఏటివంపునకు.—చక్రిణి, పుటభేదము; ౮. నర్మదానదికి:-పూర్వగంగ; ౯. ఆకాశగంగకు.—(తె) పాడుగుమడుగు; ౧౦. కాలువకు.—సారణి; ౧౧ పశ్చిమసముద్రమునందుండు వరుణోద్యాననదికి. —బుసి; ౧౨. పాతాళమునందగియేఱుకు.—భోగవతి; ౧౩. నదీప్రాంతమునకు:-చూ, మడి. 1; ౧౪. మాలికయనునదికి.—మాలిక; ౧౫. నరుల పేళ్లు.—రహస్య, రాక. ఇత్యాది. (చూ, నది.)

స్వర్ణదీధితి. సం. వి. ఇ పుం. అగ్ని: చూ, వహ్ని. 1

స్వర్ణధేనువు. అం: చూ, దానము. 2

స్వర్ణపక్షుఁడు. సం. వి. అ. పుం. గరుడుఁడు: చూ, హరివాహనుఁడు. [చూ, శర్కరాంకము

స్వర్ణపారేవతము: సం. వి అ న పెద్దయీఁత*:

స్వర్ణపుష్పి. సం వి. ఈ. స్త్రీ: ఉత్క్రాంత, పితవీర్య: (తె) జిలుగు-(జిల్గు)-జీలుగు, బెండు, బొందుబెండు. *. [చూ, విష్ణువు. 1.

స్వర్ణబిందువు. సం. వి. ఉ. పుం. వెన్నుఁడు:

స్వర్ణము. సం. వి. అ. న. 1.=సొన్నము-సొన్న. బంగారు: చూ, లోహము. 1; పుం. 2. ఎఱ్ఱటెంకాయచెట్టు: చూ, స్కంధఫలము; అం. 3: చూ, దానము. 2.

స్వర్ణరంజకము. అం: చూ, అసంయుతహస్తములు.

స్వర్ణవల్లి. సం. వి. ఈ. స్త్రీ: కనకప్రభ, కాకాండి, కాకాండోల, కుంగని, మహాజ్యోతిష్మతి. (తె) పెద్దమానేరు; తద్వి.—మానేరుకు:-అగ్నిభాస, అనలప్రభ, ఆరోహము, కంగుణి, కంగునీపత్రి, కటభి, కాకపల్లరి, కాకాయువు, కింశుక, క్షుద్రశ్యామ, జ్యోతిర్లత, జ్యోతిష్మతి, జ్యోతిష్కాస. జ్యోతిష్మా, పణ్య, పారావతాంఘ్రి, లత. (తె) ఉప్పరింత-ఉప్పిరింత, ఎక్కుడుఁదీఁగ, మానెరు-మానేరు, మెఱపుఁదీఁగ.

స్వర్ణస్తేయము. అం: చూ, మహాపాతకములు.

స్వర్భానువు. సం. వి. ఉ. పుం. రాహుగ్రహము: చూ, రాహువు. 1. తద్వి.—కేతువునకు.—విశచము: చూ, రాహువు. 1.

స్వర్లోకము. సం. వి. అ. పుం: చూ, స్వర్గము.

స్వర్వైద్యులు. అం: అశ్వినీదేవతలు (అశ్వులు)

స్వల్పదురాలభ. సం. వి. ఆ. స్త్రీ. పిన్నరేగటిదూలి*: కచ్ఛు, కరభప్రియ, కరభాదని, కషాయ, కునాశకము, క్షుద్రదురాలభ, క్షుద్రదుస్పర్శ, గంధారి, చోదని, యవాసము, యాసము, యాసలత.*. తద్వి.—రేగడిమాలకు.—చూ, సముద్రాంత *.

స్వల్పము. సం. వి అ కొంచెము: అంశువు, అణిమ, అణీయము, అణువు, అత్యల్పము, అనుబంధము, అల్పము, అల్పిష్ఠము, అల్పీయము, ఇయాంసము, కణము, కణిక-కణికము, కణిష్ఠము, కణీకము, కణీయము-కణీయము-కణీయస్సు, కాకము, కీలము, కృశము, క్షుద్రము, క్షుల్లకము, ఖర్వము, ఖలము, ఖుల్లకము, గంధము, ఛాయ, టుంటకము, తనువు, త్రుటి, దరము, నఞ్ (నజ్), మాత్ర, రేణువు, లవము, లేశము, వీచి, సంగ్రహము, సూక్ష్మము, సూపపదము, స్తోకము. (అవ్య) అ, అవ, ఆఙ్, ఉత్, ఈషత్, కిమ్, కించిత్తు, కు. (తె) అన్నువ, అలక-అలకన. అల్కన, అలఁతి, అలుపము, అసదు, ఈసు, ఉలి, ఎల, ఒకింత-ఒక్కింత, కన్నియ-కన్నె, కసిడి, కాకి, కింగిరి, కిముడు, కీసర, కుఱుకుఱు, కొంచియము- కొంచెము, కొద్ది, గిటగిటన, గుడిగుడి, గుల్ల, గొఱకము, గోరు, చికిచికి, చిటి-చిట్టి, చిడిపి, చిదుగు, చిదుర, చిన-చిన్న, చిని-చిన్ని, చిరు, చిఱి-చిఱు-చిఱుత, చిలిపి-చిలుప, చెణుకు, చెనఁటి-చెన్నఁటి, జినుఁగు, జిలిబిలి, జిలుఁగు జిల్గు, తక్కువ, తని, తిబిరి, తుక్కు, తోడెము, తోరెము, దడి

ముము-దడిపము-దళిపము, నజ్జు, నలుజో, నలి, నీరు, నులి, నుసి, పిన-పిన్న, పిల్ల, పిసరు, పున్న, పులు-పుల్లు, పొటిపాటి, బుచ్చి, బుడిబుడిపి, బొమ్మ, మొటి, రవ, లిగాడు, లే, లేత, వాడ, సన్నదనము, సన్నవ, సన్నము, సయికము-సైకము, సలికము, హాలాక. తద్వి.—౧. బహుస్వల్పమునకు— కనిష్ఠము, క్షోదిష్ఠము, క్షోదీయము, లేశము. (తె) (అవ్య) ఇంచించుక, ఇంచుక, ఇం చుకంత, ఇనుమంత, ఒకింత, కొంత, కీస, కొండిక-కొండొక, చిటిపొటి, చిన-చిన్న, చిని-చిన్ని, గోరంత, బుల్లి, రవంత-రవ్వంత, రోంత, వెడవెడ, నంత, ౨. కొంచెముకొంచె మునకు — (అవ్య) అల్పశము (తె) చిఱుద చిలువ, కొద్దికొద్ది, పొటిపొటి, ముటిముటి.

స్వవశమగు. మి. అ. క్రి: (తె) సముతువడు: చూ, లోబడు. [చూ, స్వాధీనము.

స్వవశము. సం. వి అ. న. తనవశము, వశము:

స్వవాసిని. సం. వి. ఈ. స్త్రీ. రూ. సువాసిని. 1. పేరంటాలు: చూ, స్త్రీ; 2. పుట్టినింట నుండెడి యాఁడుది: చూ, స్త్రీ.

స్వవిరము. అం: చూ, సంచారి వర్ణగతాలంకారములు. [చూ, సహోదరి.

స్వస. సం. వి. ఋ. స్త్రీ. తోడఁబుట్టినది:

స్వసమ్ముఖతలము. అం: చూ, హస్తపరిచారములు.

స్వస్తి. సం. ఇ. (అవ్య): చూ, శుభము.

స్వస్తికచ్ఛము. అం: చూ, సంయుతహస్తములు.

స్వస్తికము. సం. వి. అ. పుం. 1. తూర్పువాకిలి గల రాజగృహము: చూ, సదనము. 1; 2. చేసుకము: చూ, సృతి. 1 (మార్గము.1); 3. భుజబంధవిశేషము; 4. మంగళవస్తువు; 5. ముగ్ధస్త్రీ హస్త విన్యాసవిశేషము; 6. పాముయొక్క పడగమీఁదివంపయిన మొ వలుగల యర్ధచంద్రాకారపు నల్లని రేఖ; అం. 7. చూ, అసంయుతహస్తములు; 8 చూ, బహుపరిచారములు; 9: చూ, ఏకవింశతిస్థానకములు; 10: చూ, సంయుతహస్తములు.

స్వస్తికరేచితము. అం: చూ, కరణములు.

స్వస్తికాసనము. అం: చూ, ఆసనములు. (ఆసన విశేషము=చటువు.) తద్వి.—బ్రహ్మాసనము.

స్వస్తిముఖము. సం. వి. అ. పుం. జోదు; చూ, లేఖ. 3.

స్వస్తిముఖుఁడు. సం. వి. అ పుం. 1. బ్రాహ్మ ణుఁడు: అగ్నిముఖుఁడు, అగ్రజన్ముఁడు, అగ్రజుఁడు, అధర్యుఁడు, ఏకశుఁడు, కుత పుఁడు, ఘోషయిత్నువు, చతుష్పథుఁడు, ద్విజన్ముఁడు, ద్విజాతి, ద్విజుఁడు, ధరామరుఁడు, బాడబుఁడు, బ్రహ్మ, బ్రాహ్మణుఁడు, భూదేవుఁడు, భూసురుఁడు, వచత్నువు, విప్రుఁడు, శమీగర్భుఁడు, షట్కర్ముఁడు. (తె. వ):—ఇరుఁబుట్టువు, తొలుజాతివాఁడు, దుగపుట్టుక, నేలవేలుపు, పాఱుఁడు, వాఱువాఁడు, పుడమివేలుపు, బాఁపఁడు, బాఁపనయ్య: బాఁపనవాఁడు, బాఁపనుఁడు, బొమ్మఁడు, మిన్కుఁలచేదువరి. తద్విశేషములు—౧. వేదాధ్యయన సంపన్నుఁడు:— వైదికుఁడు, గృత్స్నుఁడు, శ్రోత్రియుఁడు, షట్కర్ముఁడు; ౨. భుజింపుమెండఁగా ముందు లేచిపోయిన బ్రాహ్మణుఁడు :—బ్రహ్మఘ్నుఁడు; 3. జాతిమాత్రోపజీవియైన బ్రాహ్మణుఁడు:—బ్రాహ్మణబ్రువుఁడు; ౪. విద్యాంసుఁడును సత్కర్మపరుఁడునైన వంశకర్తవలనఁబుట్టినవిప్రుఁడు:—బ్రాహ్మణాయనుఁడు; ౫: వ్రాత్యుఁడు; ౬. విష్ణుభక్తుఁడు:—వైష్ణవుఁడు:— (తె) తిరుమడి; ౭. అధర్వణవేదము తెలిసిన బ్రాహ్మణుఁడు:— అధర్వణాఁడు; ౮. అనూ

చానుఁడు; ౯. రజస్వల కన్యను పెండ్లియాడిన బ్రాహ్మణుఁడు:— అపాంక్తేయుఁడు; ౧౦. కపట బ్రాహ్మణుఁడు:—కంకుఁడు,కరటుఁడు; ౧౧. విప్రనామానుబంధము:— భట్టు, శర్మ. (తె) బొట్టి-బొట్టు; ౧౨. పూజ్యుఁడగు బ్రాహ్మణుఁడు:— (తె) ఱయ్యగారు-అయ్యగారు-అయవారు-అయ్యవారు; ౧౩.యజ్ఞార్థములైననియమములనడపు బ్రాహ్మణుఁడు:—(తె) జన్నిగట్టు; ౧౪:(చూ, బ్రాహ్మణులు 1932—1933 పొరటలు); 2. బట్టువాఁడు: చూ, సూతుఁడు (వంది).

స్వస్త్రీసంగమము. అం: చూ, శకునరహితములు.

స్వస్థమగు. మి. అ. క్రి: (తె) తేఱు, తేఱుకొను, రక్కను.

స్వస్థము. సం. విశే. నెమ్మదిగా నుండునది: (తె) తిన్న, తిమ్మ, నిమ్మళము, వాసి. తద్వి.—స్వస్థతకు — ప్రిపాదము, స్వాచ్ఛము, స్వాస్థ్యము. (తె) తిన్నన_తిమ్మన.

స్వస్థావస్థ. అం: చూ, అవస్థలు (స్వక్షేత్రమందున్న గ్రహము స్వస్థావస్థ యందుండును. ఖ్యాతి, సుఖము, సంతానము, ధనము గలుగును) [చూ, స్నుష.

స్వస్రీయ. సం. వి. ఆ. స్త్రీ. మేనగోడలు;

స్వస్రీయుఁడు. సం. వి. అ.పుం, భాగినేయుఁడు. (తె) మేనల్లుఁడు-మేనయల్లుఁడు,(చూ, మేన. (1).); తద్వి.—౧. చెల్లెలికొడుకు:— కానిష్ఠినేయుఁడు; ౨. తోఁబుట్టువు కొడుకు.— భాగినేయుఁడు.

స్వస్వామిసంబంధము. అం: చూ, సంబంధములు.

## స్వా

స్వాంతము. సం. వి. అ. న. 1. మనస్సు: చూ, హృదయము. 2; 2. బుజ్జగించుట: చూ, రూ-సాంత్వము. 3; 3. గుహ: చూ, రంధ్రము. 1.

స్వాగతము. సం. వి. అ. న. 1. కుశల ప్రశ్నము: కౌశలి; 2: సుఖముకోడి రాక; అం. 3: చూ, వృత్తము. 1. ("ర_న_భ_గగ. 7 యతి. 11 వ ఛందము. ఉదా.—స్వాగతం బెరఁగు-శౌరికి నంతే." [చూ, శాఘోట.

స్వాఘాటము. సం. వి. అ. పుం. బరివెంక*:

స్వాచ్ఛము. సం. వి. అ.న. స్వస్థత: చూ, స్వస్థము.

స్వాతంత్ర్యము. సం.వి.అ.న: చూ, స్వతంత్రము.

స్వాతి. సం. వి. ఇ. స్త్రీ. 1. సంజ్ఞాదేవి: చూ, భార్య 1-౯౪. తద్వి.— యముని భార్యకు.—వరుణ సుత; అం. 2. కరువలిచిక్క- స్వాతి: చూ, రిక్క.

స్వాత్త్వికము. అం: చూ, అభినయములు.

స్వాదనము. సం. వి. అ. న: ద, పానము, పీతి, సరకము. (తె) ఆనిక, త్రాగుడు, త్రావుడు. తద్వి.—కల్లుత్రాగుటకు:—అనుతర్షణము—అనుతర్షము, సరకము. (అవ్య) కచ్చిత్. (తె) కల్లుత్రాగుట (చూ, సరకము.3).

స్వాదము. సం. వి. అ. పుం. 1: చూ, రుచి.1; 2. రుచిచూచుట. [చూ, లీఢము.

స్వాదితము. సం. విశే. పానముచేయఁబడినది:

స్వాదుకంటకము. సం. వి. అ. పుం. 1.పల్లేరు*: కంటకిఫలము, కంటఫలము, క్షురకము, క్షురము, పలంకష, వనశృంగాటము, శ్వదంష్ట్ర (తె) పల్లెరు-పల్లేరు. తద్వి:— పెద్దపల్లేరుకు.-అశ్వదంష్ట్ర, ఇక్షుగంధ, క్షురాంగము, గోకంటకము, గోక్షురకము, గోఖురము, గోఖురి, త్రికంటకము, మహాపలంకష. (తె) ఏనుఁగుఁబల్లేరు, పెద్దపల్లేరు.*; 1. ముల్లువెలఁగ*: చూ, వెలఁగ 1-3.

స్వాదుధన్వుఁడు. సం. వి. న్. పుం. తియ్యవిల్లుకాఁడు: వ, విషయి, శూర్పకారాతి, శృంగారయోని: చూ, మన్మథుఁడు.

స్వాదుపుష్పము. సం. వి. అ. పుం. ఆకుదొండ*: చూ, రక్తఫల.

స్వాదుఫల. సం. వి. ఆ. స్త్రీ: ద్రాక్ష, కృష్ణగోస్తని, ప్రియాల, మధురస, మృద్వీక-మృద్వీక, స్వాదురస, స్వాద్వీ. (తె): —ద్రాక-ద్రాక్ష*. తద్వి: —చూ, లికుచము. 2; 2. ఆరుదొండ*: చూ, రక్తఫల; 3. రేఁగు*: చూ, రేఁగు. 1. తద్వి.—కావరేఁగునకు.- చూ, వికంకతము.

స్వాదుమజ్జాఫలము. సం. వి. అ. పుం. గోఁగు*: చూ, వరగోఁగు తద్వి.—౧. కొండగోఁగునకు.—రాజాహ్వయము. (చూ, వరగోఁగు); ౨. గోనుగునకు.—స్రంసి.

స్వాదురస. సం. వి. ఆ. స్త్రీ: కబలి, కాయస్థ, కాక, కాకోలి, కృష్ణ, గాడదేశిక, ఘృతమండ, మాంసి, వయస్థ, వాయసోలి, వీరవృక్షము. (తె) కారుకొత్తి, కారుకొల్లి (కారుగొలిమిడి), తప్పెట, మాఁడె, మాడి. (అడవియులవ అనికొందఱు) *; 2. ద్రాక్ష*. చూ, స్వాదుఫల.

స్వాదువు. సం. వి. ఉ. న. 1. బెల్లము: చూ, శర్కర. 1; 2. స్వాదువనుగంధ ద్రవ్యము, గంధధూమజము: చూ, రాజార్హము. 2—ఠం; విణ. 3. ఇంపయినది: చూ, హృద్యము; 4. గరగరికైనది; 5. తియ్యనిది: చూ, సురసము. 2.

స్వాదూదము. సం. వి. అ. పుం. మంచినీళ్ల సముద్రము; చూ, సముద్రములు. 8

స్వాద్వి. సం. వి. ఈ. స్త్రీ. ద్రాక్ష*: చూ, స్వాదుఫల. 1.

స్వాధిష్ఠానము. అం. (సాధిష్ఠానము) వెన్నెముకయందలి షట్చక్రములలో నొకటి: చూ, చక్రములు (షట్చక్రములు.) [స్వాధీనము.

స్వాధీనత. సం. వి. ఆ. న. వశము: చూ,

స్వాధీనపతిక. అం. స్వాధీనుఁడైన పెనిమిటి గల నాయిక: చూ, నాయికలు.

స్వాధీనపుకనఖా. వా. వి: చూ, ఖండగుత్త.

స్వాధీనము. సం. వి. అ. పుం: అధీనము, ఆయత్తము-ఆయత్తి, గృహ్యకము, గృహ్యము, ఛందము, ప్రత్యయము, వశము, స్వవశము, స్వాధీనత. (వి. విణ) వశ. (తె) అంకియ-అంకె, అగ్గము, ఇల్లడ, ఒళవు, కైవసము, చేవల్ఁతి, జోక, దక్కోలు, పాలు, మస్తరు, లొక్కు, లోఁకువ, లోను, వల్ఁతి, వసము, వెరవు-వెరపు. తద్వి.—ఒకరికిలోఁబడినది (స్వతంత్రముకానిది): —అవగ్రహము, అస్వతంత్రము, గృహ్యకము, గృహ్యము, పరవశము, పరాధీనము.

స్వాధీనముచేయు. మి. స. క్రి. చూ, వశపఱచు.

స్వాధీనుఁడు. సం. విణ. తనకులోఁకువైనవాఁడు: వశి.

స్వాధ్యాయము. సం. వి. అ. పుం. 1. వేదాధ్యయనము: అధీతి, అధ్యయనము, ఉపక్రమము, జపము; 2. ఆమ్నాయము: చూ, వేదము; 3. జపము: అక్షరము, జపము (జాపము), తపము-తపస్సు, మంత్రావృత్తి. (తె) కాఁక-క్రాఁక, తబము; అం. 4: వాచికము, ఉపాంశువు, మానసికము (3).

స్వాధ్యాయి. సం. వి. న్. పుం. 1. వేదాధ్యయనముచేయువాఁడు: అధ్యాపకుఁడు, ఉపాధ్యాయుఁడు, గణి, గురువు, తద్వి:—ఛాందసుఁడు, వైదికుఁడు, శ్రోత్రియుఁడు; (చూ, స్వస్తిముఖుఁడు. 1.); 2. పట్టణమునందలి వర్తకుఁడు: చూ, సార్థవాహుఁడు.

స్వానము. సం వి. అ. పుం. రూ—స్వనము, ధ్వని, మ్రోఁత: చూ, స్వరము. 2.

స్వాపతేయము. సం. వి. అ. న. ధనము: చూ, హిరణ్యము. 3. [స్వప్నము 1-2.

స్వాపనము. సం. వి. అ. పుం: చూ, రూ-

స్వాపము. సం. వి. అ. పుం. 1. నిద్ర: చూ, స్వప్నము 2. తద్వి,—కలక: చూ, స్వ

స్వప్నము. 1; 2. శయనము: చూ, శయ్య. 1; 3: అజ్ఞత, అజ్ఞత్వము, అజ్ఞానము, అవిద్య, అవివేకము, అవస్మృతి, జడము, జలము, సర్గము. (తె) ఎడ్డెతనము, ఎఱుంగమి, కాఱు, తెలివిలేనితనము, నేరమి, పిస, పిసి, మఱుకువ, మఱపు, వెడఁగు, వెఱ్ఱి; 4. తిమ్మిరి: ఉన్మాథము, తిమిరము-తిమ్మిరము, సుప్తి. (తె) తిమిరి-తిమ్మిరి-తిమురు, బోను.

స్వాభావికము. సం. విశే. స్వభావముచేతఁ గలిగినది, నైజము: చూ, స్వభావము.

స్వాభావికి. అం: చూ, నాసికాక్రియలు.

స్వామి. సం. వి. న్. పుం. 1.=సామి. ఒడయఁడు (చూ, రాజు. 1-2-3): అధిపతి-అధిపుఁడు, అధిభువు, అధీశుఁడు, అధీశ్వరుఁడు, అర్యుఁడు, ఇనుఁడు, ఈశితుఁడు, ఈశుఁడు, ఈశ్వరుఁడు, ఉదాస్థితుఁడు, కలిమాలకుఁడు, కాంతుఁడు, నాథుఁడు, నాయకుఁడు, నేత, నేతృఁడు, పతి, పరిపాలకుఁడు, పరివృఢుఁడు-పరీవృఢుఁడు, లక్ష్మీపతి, వరుఁడు, వల్లభుఁడు, ప్రభువు, విభుఁడు. (తె. వ):—ఎకిమీఁడు, ఏలిక, ఏలినవాఁడు, ఒడయఁడు-ఒడయఁడు, గమికాఁడు, జియ్య, ఠాకుర, తీరుపరి-తీర్పరి, దణి-దణియ-దణె, దేవర, దొర, నాయకుఁడు-నాయఁడు, పలువు, మగఁడు, మనెదారి, మన్నియ - మన్నె - మన్నియఁడు. మన్నీఁడు-మన్నెఁడు, మన్నెతేఁగు, మన్నెకాఁడు, మన్నెవాఁడు, మానిసితేఁడు, మేటి, రా-రాజు, రాయఁడు-రేఁడు, రావు, సర్కారు, సామి, సాయిబు-సాహెబు-సాహేబు. తద్వి.—౧. పన్నిద్దఱు బంటుల కధిపతికి.—నాయకుఁడు; ౨. గొప్ప ప్రభువునకు.—అధీశుఁడు, అధీశ్వరుఁడు, మహేశ్వరుఁడు; 3. గృహస్థునకు.—వాస్తవ్యుఁడు: చూ, యజమానుఁడు.

1, 2. కుమారస్వామి: చూ, స్కందుఁడు; విశే. 3. న్యాయాధికారి: అక్షదర్శకుఁడు, అతిమాత్రికుఁడు, అధికారి, అధికుఁడు, అధికృతుఁడు, అధ్యక్షుఁడు, అభిజాతుఁడు, ఉద్భటుఁడు, నైయాయికుఁడు, న్యాయాధిపతి, న్యాయాధికారి, యజమానుఁడు, వ్యవహర్త, సభికుఁడు, స్థేయుఁడు. (తె. వ) తగవరి (తగువరి), తీరుపరి-తీర్పరి, పెదనెల. తద్వి:—౧. అధికుఁడుఅనుటకు:—(తె) మిండఁడు-మిండగాఁడు-మిండగీఁడు, మిక్కిలివాఁడు; ౨. మహంతు క్రింది యధికారి:—స్థానికుఁడు. (తె) పారుపత్తెకాఁడు, పారుపత్తెదారు, మణిపకాఁడు, మనియకాఁడు; ౩. నియమించెడి యధికారికి:—కోలుకాఁడు; 3. ఒక గ్రామమున కధికారి:— స్థాయుకుఁడు; అం. 4: చూ, రాజ్యాంగములు (చూ, అంగము. 9.)

స్వామిని. సం. వి. ఈ. స్త్రీ=సాని. పట్టపుదేవి. రాజుభార్య (అని కొందఱు): దేవి, ప్రభ్వీణి, మహిషి, రాజ్ఞి. (తె) ఏలికసాని, ఒడయురాలు, దేవరి-దేవేరి, దొరసాని, పట్టపుదేవి, రాణి, సాని. [ములు.

స్వామిపాల వివాదము అం: చూ, వ్యవహారపద

స్వామిభృత్యన్యాయము. అం: చూ, వివాదములు. [స్వతంత్రము.

స్వామ్యము. సం. వి. అ. న. సొంతము: చూ,

స్వామ్యములు. అం: దాన, వినమయ, జల, తరు, పాషాణ, నిధి, నిక్షేపములు (7).

స్వాయంభువమనువు. అం: చూ, మనువులు.

స్వాయంభువము. అం: చూ, ఆగమములు(చూ, ఉపవిద్యలు)

స్వారాజ్యము. సం. వి. అ. న. స్వర్గలోకపు దొరతనము. తద్వి.—ఆధిపత్యము, ప్రభుత్వము, పార్థివము, మహత్తు, మహోద

యము, రాజ్యము, వశము, వాల్లభ్యము, శృంగము. (తె) అడపడి, దొరతనము, నాయంకరము.

స్వారాట్టు. సం. వి. జ్. పుం. స్వర్గలోకాధిపతి, ఇంద్రుఁడు; చూ, సహస్రాక్షుఁడు.

స్వారి. దే.వి.రూ-సికారు:చూ,సంచారము. ౧.

స్వారోచిషమనువు. అం; చూ, మనువులు.

స్వార్థము. పా. ఏధాతువునకేది నిశ్చితమైన యర్థమో యదిస్వార్థము. వర్తమాన, భూత, భవిష్య, త్ద్ధర్మములని స్వార్థమున నాలుగు కాలములు కలవు.)

స్వాశ్రితావనసమోనహిధర్మః. లో. ఆశ్రితుల రక్షించుటకంటె సమమగు ధర్మము లేదుగదా? "ఉదా.—తత్వజ్ఞులెప్పుడును హింసకుంగడుదవ్వగఁజరియించుచుందురు. "స్వాశ్రితావన సమోనహిధర్మః" యనివేదము. (నీతిచంద్రిక-విగ్రహము)

స్వాస్థ్యము. సం. వి. అ. న. ప్రసాదము, స్వస్థత: చూ, స్వస్థము.

స్వాహా. సం. వి. ఆ. స్త్రీ. 1. ఆగ్నాయి, అగ్నిభార్య; చూ, భార్య. 1-౮౧; 2 బుద్ధుని భార్య: చూ, భార్య.1-౮౦;అం. 3: చూ, దిక్పాల భార్యలు.

## స్వి

స్వితము. సం. వి. అ.న. పులుసు: చూ, శితము. 1-౫.

స్విన్నము. సం. విశే. స్వేదముతోఁగూడినది.

స్విష్టకృత్తు. అం: చూ,రిహీనతానములు (చూ, తానములు)

స్విస్తికము. అం: చూ, ప్రచారములు.

## స్వీ

స్వీకరించు. సం. స. క్రి. 1. అంగీకరించు: చూ, సమ్మతించు; 2. పుచ్చుకొను:అనుగ్రహించు, గ్రహించు,గ్రహియించు, పరిగ్రహించు, సంగ్రహించు. (తె) అందు, అందుకొను,అవ్వళించు, అలము, ఇఱుకుకొను, ఎత్తు, కమ్మచు, కయికొను-కైకొను, కొను, కోలు, చేకొను, చేపట్టు, తొడుకు, పట్టు, పుచ్చు, పుచ్చుకొను, పుడుకు-పుఱుకు, సందుకొను. తద్వి.—రాఁబట్టు, సమకట్టు, సేకరించు; 3 అవధరించు, ధరించు, వహించు. (తె) అలవరించు-అల్వరించు, అఁగు, అదుకొను, ఆను, ఆనుకొను, ఉంచికొను_ఉంచుకొను, చౌతు, తలకొను, తాలుచు-తాల్చు, నుసలు, పరిషవించు, పాటించు, పూను-ఊను, పెట్టు, పెట్టుకొను, మోచు, సంశరించు, సమకొల్పు, సవరించు, హవణించు తద్వి:-శిరసావహించు. [చువాఁడు: వహి.

స్వీకర్త. సం విశే. (బు. ఈ. బు) స్వీకరిం

స్వీకారము. సం.వి అ. పుం. 1. అంగీకారము: చూ, సమ్మతి. 1; విశే. 2 =సేకరము: అభినివేశము, అభ్యుపగమము, అభ్యుపపత్తి, ఆగ్రహము, ఆదానము, గ్రహణము, గ్రహము-గ్రాహము, పరిగ్రహణము, పరిగ్రహము,పురస్కారము, ప్రతిగ్రహము, సంగ్రహము. (అవ్య) ఆజ్. (తె) ఎత్తు, కయికోలు-కైకోలు, చేయి,పట్టు_పట్టుట-పట్టుడు, పట్టుదల, పుచ్చుకోలు-పుచ్చుకోలు, సేకరము. తద్వి.—౧. (తె): చూ, లాగు. 1; ౨. ముక్తపరువకు:— చూ, సంగ్రహము. 2.

స్వీకృతము. సం. విశే. 1. అంగీకరింపఁబడినది: (చూ, సమ్మతి.1 ): అంగీకృతము,అభిపన్నము, అభిమతము, అనుమతము, ఉపగతము,

ఉపశ్రితము, ఉరరీకృతము - ఉరీకృతము - ఊరీకృతము, ప్రతిజ్ఞాతము, మతము, విదితము, సంగీర్ణము, సంశ్రితము, సమాహితము, సమ్మతము. (తె) ఒడఁబాటు; 2: గృహీతము, పరిగృహీతము. తద్వి.—౧. పుచ్చుకొనఁదగినది:— గ్రాహ్యము, పరిగ్రాహ్యము; ౨. సంగ్రహింపఁబడినది:— ఆచితము.

**స్వీకృతుఁడు.** సం. విణ. పుచ్చుకొన్నవాఁడు: ప్రతిగృహీతుఁడు. తద్వి.— పుచ్చుకొనువాఁడు (గ్రహించేవాఁడు):— గ్రహీత, గాయకుఁడు, గ్రహయాలువు, గ్రహీతుఁడు, గ్రాహకుఁడు, గృహయాలువు, గృహీత.

**స్వీయ.** అం. 1. పతియందుమాత్రము అనురాగముగల నాయిక: వాణిని (చూ, నాయికలు).[(1).“వివిధశృంగారరమణీయలైనరమణీమణులు:—౧స్వీయ, ౨పరకీయ, 3 సామాన్యలను ముత్తెఱంగులు. ౧ స్వీయ వివాహమాడినది. ఇదే ముగ్ధ, మధ్య, ప్రగల్భయను భేదములుగలది. (౧) ముగ్ధాభేదంబులు:— అజ్ఞాతయౌవన ౧, జ్ఞాతయౌవన ౧, నవోఢ ౧, విస్రబ్ధనవోఢ ౧=౪. ఇది పండ్రెండేండ్ల వయసుగలిగి యౌవనోదయమందుమున్నది; (౨) మధ్యాభేదంబులు:— మధ్యధీర ౧, మధ్యాధీర ౧, మధ్యధీరాధీర ౧, మధ్యధీరాజ్యేష్ఠకనిష్ఠ౧, మధ్యాధీరాజ్యేష్ఠకనిష్ఠ ౧, మధ్యధీరాధీరా జ్యేష్ఠకనిష్ఠ ౧=౬. ఇది పదుమూఁడేండ్లు మొదలు పదునెనిమిదేండ్లదనుక వయసుగల్గి యౌవనోదయమైనది. ఇదిపతి యన్యసతీసక్తుఁడైనను గోపింపక తన పాతివ్రత్యభావము తప్పక యుండును, (3) ప్రగల్భాభేదంబులు:— ప్రగల్భధీర ౧, ప్రగల్భాధీర ౧, ప్రగల్భధీరాధీర ౧, ప్రగల్భధీరాజ్యేష్ఠకనిష్ఠ ౧, ప్రగల్భాధీరాజ్యేష్ఠకనిష్ఠ ౧, ప్రగల్భాధీరాధీరా జ్యేష్ఠకనిష్ఠ ౧, సురతప్రియ ౧, సురతానందమోహిత౧=౮, ఇది పదునెనిమిదేండ్లు మించిన వయసుగలిగి సంపూర్ణయౌవనముచే వెలయునది. దీనికి రతికళాజ్ఞానము మెండు. వీని విభాగక్రమము.— అజ్ఞాతయౌవన— తనకు యౌవనప్రాదుర్భావమైనదని తెలియకుండునది; జ్ఞాతయౌవన=తనకు యౌవన ప్రాదుర్భావమైనదని తెలియునది; నవోఢ=లజ్జాభయపరాధీనరతిగలది. విస్రబ్ధనవోఢ—కొంత రతిపరిచయముగలది; మధ్యధీర=అన్యస్త్రీ సంభోగమువలన పతియందు వ్యంగ్యముగా కోపప్రకాశము చేయునది; మధ్యాధీర=అన్యస్త్రీ సంభోగమువలన పతియందవ్యంగ్యముగా పరుషవాక్యములు పలుకునది; మధ్యధీరాధీర=అన్యస్త్రీ సంభోగమువలన పతియందు వ్యంగ్యవచనంబు చేయుచు వెంటనే అవ్యంగ్యమైన కోపచేష్టగలది; జ్యేష్ఠకనిష్ఠ=ఇద్దఱి భార్యలయందు పడఁతికిఁగల యధిక న్యూనస్నేహమువలన నేర్పడునది. అట్టి సమయములో తన యందుఁగల న్యూనస్నేహంబు నెఱిఁగి పతియందు కోపప్రకాశము చేయుటలో పైనఁ జూపిన ధీరాధీరాదిలక్షణంబులుగల యది; ప్రగల్భధీర.= అన్యస్త్రీ సంభోగముచేసి వచ్చిన పతియందు రత్యుదాసీనభావముగలది; ప్రగల్భాధీర= అన్య స్త్రీ సంభోగముచేసి వచ్చిన పతియందు తర్జనతాడనాదులు చేయునది; ప్రగల్భధీరాధీర=అన్యస్త్రీ సంభోగము చేసి వచ్చిన పతియందు రత్యుదాసీనభావము గలిగి తర్జనాదులు చేయునది. జ్యేష్ఠకనిష్ఠాదిభేదంబులు ప్రగల్భకుంగలవు. తనయందుండు న్యూనస్నేహము నెఱిఁగి పతియందు కోపప్రకాశము చేయుటలో ప్రగల్భకుఁ జెప్పియుండు ధీరాధీరాదిలక్షణంబులు గలయది.”; (2): చూ, పరకీయ. (“ఇందనేక

భేదంబులుండినను ప్రాచీనోక్తంబులై ప్రసిద్ధములైన కొన్ని భేదంబులు గలవు. అవే వన:-౧. గుప్త:-జారసురతమును గోపనము చేయునది. ఇది త్రివిధము:—(౧) వృత్తసురతగోపన=జరిగినజారసురతమును గోపనము చేయునది. (౨) వర్తిష్యమాణ సురతగోపన=జరుగఁబోవు జారసురతమును గోపనము చేయునది. (౩) వృత్తవర్తిష్యమాణ సురతగోపన=జరిగిన జారసురతమును జరుగఁబోవు జారసురతమును గోపనము చేయునది. ౨. విదగ్ధ=తనమనోభిప్రాయము నితరులకుఁ దెలియకుండఁగ జారునికి మాత్రముఁ దెలుపునది. ఇది ద్వివిధము:—(౧) వాగ్విదగ్ధ=వాక్చాతుర్యముచేఁ దెలుపునది; (౨) క్రియావిదగ్ధ=క్రియలచేతఁ దెలుపునది. ౩ లక్షిత=కొంత బయలుపడిన జారసురత వ్యాపారము గలది; ౪. కులట=బహుపురుషానురాగము గలది; ౫. అనుశాయన=సంకేతస్థానా సందర్భమును చింతించేనది. ఇందులో ౩ భేదములు.—(౧) వర్తమాన సంకేత స్థలాసందర్భమును చింతించేనది. (౨) భావిస్థాన సంకేతస్థలాసందర్భమును చింతించేనది. (౩) పతిప్రాప్తమైన సంకేతస్థలమును అసందర్భము చేత పొందఁజాలక చింతించేనది: ౬. ముదిత=తనకు సమయము దొరికెనని జారునికిఁ దెలుపుటకు సంతోషించేనది; ౭. సాహసిక=పతి సమీపములోనుండఁగా పతిని వంచించి జారునితో రతి సల్పునది; ౮. ప్రతిభాచతుర=తన అంకుతనము కొంత బయలుపడినను సమయోచితముగా తెలియరాకుండఁగ 'కలగని మేలుకొంటిని' అని బొంకువలె బొంకునది; ౯. అపలాపచతుర=తన జారత్వమును అపలపించి రోదనము చేసి తవయఁదు పతికి కనికరము పుట్టించునది."; (౩): చూ, సామాన్య. 1. (సామాన్య=ద్రవ్యనిమిత్తంబుగ సకల పురుషులయందనురాగము గలది. ఇది ౧. జాతిసామాన్య, ౨. ఆగంతుక సామాన్య. ౩.గూఢసామాన్య అని త్రివిధము. ౧. జాతిసామాన్య=అవివాహితురాలుగాక తన జాతిరీత్యా పైఁజెప్పిన లక్షణంబులుగలయది: ౨ ఆగంతుక సామాన్య=వివాహితయై వెనుక పతిని విడిచి స్వేచ్ఛలవిడిగా పైనఁజెప్పిన ప్రకారము వర్తించునది; ౩ గూఢసామాన్య=వివాహితురాలై గాని కాకగాని పతి గతించిన వెనుక గాని యింటివారి అనుమతిమీఁద పైఁజెప్పిన లక్షణ ప్రకారము గూఢముగా సంచరించి ద్రవ్యమును సంపాదించి పోషకులకుఁ దెచ్చి యిచ్చునది. ఈగూఢ సామాన్యను ప్రాచీనులంగీకరింపలేదుగాని మనుధర్మశాస్త్రములో ఈస్త్రీయొక్క రతిని పురుషునికి వ్యభిచారదోషజనకముగాఁ జెప్పలేదు. గాన నిది సామాన్యలో నంతర్భావముగాఁ జెప్పఁబడెను. (చూ, నాయికలు 1585 పుటట. మఱియు నాయికలలో ౯. తమోభిసారిక=చీఁకటిలో ప్రియునిఁగూర్చి పోవునది. ఇట్లనేక భేదంబులూహ్యంబులు. మఱియు నాధునికు లేర్పఱచిన నాయికలు. ౧. ప్రవత్స్యత్పతిక, ౨ ప్రవసత్పతిక, ౩.సమాగమిష్యత్పతిక, ౪. సమాగచ్ఛత్పతిక అని నల్వురు గలరు. (౧) ప్రవత్స్యత్పతిక=ప్రియుఁడూరికిఁ బోవుచున్నాఁడని భావివిరహమును గూర్చి దుఃఖించేనది; (౨) ప్రవసత్పతిక=దేశాంతరముఁ బోయెడు ప్రియునిం జూచి భావివిరహమును గుఱించి దుఃఖించేనది; (౩) సమాగమిష్యత్పతిక=ప్రియుఁడు దేశాంతరమునుండి రాఁబోవునని సంతోషించేనది; (౪) సమాగచ్ఛత్పతిక=ప్రియుఁడు దేశాంతరమునుండి వచ్చుచుండఁగా చూచి సంతోషించేనది. ఈనాయికల ప్రసిద్ధలక్షణములతో ఈఅవాంతర భేదములు చేయుండునని

చూపఁబోని వాటివాటియొక్క, అవాంతర భేదముల నిరూఢిచేసి నామనిర్దేశము చేసికొనవలయును.”]; 2: చూ, మానవతి 3 [(౧) “మానవతి = ప్రియునియందన్యస్త్రీ ప్రియుక్తముగాఁ గోపించుటకును దానికిఁ బ్రియుఁడు చేయు మనశ్శాంతియునుబట్టి చేయునది. ఇది లఘుమాన, మధ్యమాన, గురుమాన అని త్రివిధము. (౨) తృప్త, అతృప్త, తృప్తాతృప్త అని ముగ్గురు నాయికలు గలరు; (3) మఱియు గర్వితలలో అయిదు భేదంబులు:- సౌందర్యగర్విత, ప్రేమగర్విత, విద్యాగర్విత, యౌవనగర్విత, కులగర్విత; (౪) అన్యాసంభోగదుఃఖిత; (౫) ఉత్తమ, మధ్యమ, అధమ; (౬) పద్మిని, చిత్తిని, శంఖిని, హస్తిని. (చూ, స్త్రీ); ఇత్యాది. గ్రంథవిస్తరభీతిచే నీవిషయమింతటితో ముగింపఁబడియె ”)

స్వీయము. సం. విణ. తనది: చూ, స్వతంత్రము.

## స్వే

స్వేచ్ఛ. సం. వి. ఆ. స్త్రీ. ఇచ్ఛవచ్చినట్లు: ఇష్టము, కామము, టకము, నికామము, పర్యాప్తము, ప్రకామము, యథేచ్ఛత, యథేచ్ఛము, యథేష్టము, యదృచ్ఛ, స్వైరిత. (తె) అలవోక, ఇంపు-ఇంబు, ఒనరు, విచ్చలవిడి. (విణ): యథేప్సితము.

స్వేచ్ఛావృత్తి సం. వి. ఇ. స్త్రీ: చూ, యథాకామి.

స్వేచ్ఛామృత్యువు. సం. వి. ఉ. పుం. భీష్ముఁడు: చూ, శాంతనవుఁడు.

స్వేదజము. సం. విణ. చెమటవలనఁ బుట్టినది. (పుఱుగు లోనగునది.)

స్వేదజములు. అం: చూ, సృష్టిభేదములు.

స్వేదని. సం. వి. ఈ. స్త్రీ. పెనము: చూ, పాత్రము. 6—3౭.

స్వేదము. సం. వి. అ. పుం. 1. చెమట: ఘర్మము, తనురసము, నిదాఘము, పీనము, ప్రస్రవణము, విపాకము, శ్రమము. (తె) చెమట-చెమ్మట, చెమర-చెమరు. తద్విశేషములు.— కొందే, ముఱికిచెమట; 2. చెమటపోయుట; అం. 3: చూ, సాత్త్వి(త్త్వి)కభావములు.

## స్వై

స్వైరి. సం. విణ. (న్. ఈ. న్): చూ, స్వతంత్రుఁడు.

స్వైరిణి. సం. వి. ఈ. స్త్రీ. ఱంకులాఁడి: అర్జుని-అర్జని, అసతి, ఇత్వరి-ఈత్వరి, ఋషభి-వృషభి, కర్షణి-కషణి, కలతూలిక, కులట, చర్షణి, ఛిన్న, జార, జారిణి, డింబిక, త్రివ, దిక్చారిణి, ధర్షణి, ధృష్టలంజ, నిశాచరి, పాంశుల-పాంసుల, పుంశ్చలి, బంధకి, ముక్త, లంజ-లంజిక, వండ, వాంఛిని, విటి, ఖండ. (తె. వ.) అంటిగది, అంటుకత్తియ (అంటుకత్తె), ఆపగలది, గుడిసెవాటు, చెడిప — చెడిపె, చెడ్డతొయ్యాలి, జెఱభి, తిరుగుఁబోతు, వనుపుకత్తె, నసగూటి, బజారి-బాజారి, బసవి-బసివి, మిండకోర-మిండలకోర-మిండలకోరి, మిండకి, ముండ, రంకుటాలు-ఱంకుటాలు-రంకులాఁడి-ఱంకులాఁడి, ఱంకుఁబోతు, రంకెత-ఱంకెత, ఱాఁగ, ఱండ, లంక, లంజి-లంజియ-లంజె, లంబిడి-లంబ్డి-లమ్మిడి-లమ్డి, వాడవదిన, విటకత్తె, విటుకులాఁడి, వెలిచేపుల్గన్న తొయ్యాలి, వలిచొరవరి, విల్లాటకత్తియ-విల్లాటకత్తె, వేడుకకత్తియ-వేడుకకత్తె, సొగసుకత్తె. తద్వి.— శివదాసియై వ్యభిచరించు స్త్రీ:— బసవి-బసివి.

స్వైరిత. సం. వి. ఆ. స్త్రీ. యథేచ్ఛత: చూ, స్వేచ్ఛ.

**స్వైరుఁడు.** సం. విణ. 1. స్వైరి: చూ, స్వతంత్రుఁడు; 2: చూ, సోమరి.

# హ

**హ.** ఒకయక్షరము. సం. అవ్య. 1. పాదపూరణమందువచ్చెడి నిపాతము. "రామం 'హ' ప్రాహలక్ష్మణః." 'తు-హి-చ-స్మ-హ-వై.' ఈఆఱును పాదపూరణమందు వర్తించును; 2. పూజ: (చూ, సపర్య); 3. పరిహాసము: చూ, వికారము. 1; 4. నింద: చూ, వెగ్గింపు; అం. 5: చూ, కంఠ్యములు; 6: చూ, తాలవ్యములు; 7: చూ, ఊష్మములు.

**హంకరించు.** వై. అ. క్రి.=అహంకార: ఎగసిపడు, గరివించు, గరువపడు, తరితీపుసేయు, తిమురు, తెగటు, తుళ్లియాడు, తుళ్లు, నిక్కు, నిఱ్ఱనీలుఁగు, పొంగు, మురియు, మెకమెకపడు, రేఁగు, విక్కు, విఱియఁబడు, విఱుగఁబడు, వేఁచు. (సం.ప.) అహంకరించు, అహమించు, ఆటోపించు, ఉత్సేకించు, గర్వించు, దర్పించు. తద్వి.—నుమాళించు: చూ, మబ్బుకొను.

**హంకారము.** వై. వి. అహంకార.గర్వము: అదటు, ఆసము, ఆఖు, ఉదుటు, ఎగపు, ఎగసిపాటు, ఏతు, ఏపు, ఒయారము-ఒయ్యారము, కండకావరము, క్రొవ్వు, గబ్బు, గరువము, గురుపతనము, గెబ్బు, గోరింపు, డంబు, డబడబ, తరితీపు, తిమురు, తెగటు, తెగనీలుఁగుట, తుళ్కు, తుళ్లింత, తుళ్లు, దిమాకు (ధిమాకు), దుడుకు, నిక్కు, నీటు, నెగపు, పించెము, పిలుకు, పీఁచెము, పురి, పొంగు, పొగరు, పొనరు, పోతరము, ప్రల్లఁదనము, ప్రిల్లదము, బడాయి, బింకము-బింకెము, బిగి, బిగువు, బిఱ్ఱు-బిఱ్ఱు, బీరము, బెట్టిదము, బెట్టు, బెట్టుసరి-బెట్టుసరి, మదము, మల్లరము, మిట్టిపాటు, మిడి, మిడిమేలము, మిడిసిపాటు, మురి, మురిపము-మురిపెము, మురువు, మూఱకము, మెకమెకపాటు, రాలిపాటు, విరగఁబాటు, విఱుగఁబాటు, వీఁక, వీఁకు. (సం.ప.) అంతుకము, అభిమానము, అవలేపము, అవశ్యాయము, అవష్టంభము, అహంకారము, అహంకృతి, అహంక్రియ, అహంత, అహంభావము, ఆటోపము, ఆరంభము, ఉచ్ఛ్రట, ఉత్సవము, ఉత్సేకము, ఉద్ధతి, ఉద్ధృతి, ఉద్వృత్తి, ఊష్మము, కూర్చము, క్ష్వేళము, ఖురువు, గండము, గంధము, గర్వము, గుహ్యము, చిత్తోన్నతి, ఘటకము, దండము, దర్పము, ధ్వజము, నాసీరము, మదము, మానము, విస్మయము, స్మయము. తద్వి.—1. గర్వభేదము:—(సం) జాలిక: 2. విద్యాగర్వము:—(సం) ఔద్ధత్యము; 3. అధికగర్వము:—ఉక్కురోసము, తెగనీలుఁగుట, ర.నడమేటయందలినిక్కు:—టీకు, టీవి.

**హంక్షము.** అం: చూ, చక్రములు.

**హంగామా.** వా. వి. 1. కొంతకాలము ఉండు; 2. ఒకవిధమగు అధికారము; 3. నిగహా.

**హంగామీ.** వా. వి. పెత్తనదారీ.

**హంగు.** వా. వి. 1. అలంకరించిన అలంకారము, ముస్తాబు; 2. రీతి: చూ, విధము. 1.

**హంజిక.** సం. వి. ఆ. స్త్రీ. (హఞ్జికా=రోగమును బోఁగొట్టునది): రూ-భంజిక, అంగారవల్లి-అంగారవల్లిక-అఙ్గారవల్లి, కంజక, కతి, కాలింది-కాళింది, కాసజిత్తు, కృష్ణబర్బరకము, ఖరశాకము, గంధపత్త్రము, గరఘ్నము, గర్దభశాఖ-గర్దభశాఖము-గర్దభశాఖి, పద్మ, బర్బరము (బర్బరకము), బాలేయశాకము, బ్రాహ్మణయష్టిక (బ్రహ్మయష్టి), (బ్రాహ్మ

ణి), బ్రాహ్మి, భార్గి, వందకము, వర్ధనము, శాకము. (తె) ఎరువంటి, గంటుబారంగి, చిఱుతేకు, వంజియ-వంజె, బారంగి*. (తద్వి.—౧: చూ, శాకోటము. ౧-౨-3. ౮.); ౨. తేకుకు.—క్రకచపత్త్రము, సోమవల్కము. (తె) టేకు-తేకు, తోటి*.

హంజే. వై. వి. రూ-అంజే-హజ్జే, పాఠము: రూ-చూ, హజ్జే.

హండ. సం. వి. అ. (స్త్రీ). రూ-హండా-హండీ.=అండా-అండి-అండీ, వెడల్పునోరుగల పెద్ద లోహ (మట్టి) పాత్రము: చూ, పాత్రము. ౬-౧.

హండా. సం. వి. ఆ. (స్త్రీ).—పై.—

హండి(డీ). సం. వి. ఈ. (స్త్రీ)—పై.—

హండే. సం. అవ్య. (సంబోధనార్థకమైన అవ్యయము) నీచురాలిని పిలుచుటయందు వర్తించును.

హంత. సం. విణ. (బు. ఈ. బు): చూ, హింసకుఁడు.

హంవీరుఁడు. సం. వి. అ. పుం. 1. క్షత్రియుఁడు: చూ, రాజు. ౧. తద్వి.—శరీరము దాఁచనిబంటునకు—సూత్థానుఁడు; విణ. 2 శూరుఁడు: ఊర్జరుఁడు, కలి, గండీరుఁడు, గండుఁడు, చండుఁడు, ౧౧, దమనుఁడు, యోధ, యోధవరుఁడు, యోఘుఁడు, యోద్ధ, విక్రాంతుఁడు, వియాతుఁడు, వీరుఁడు, శూరుఁడు. (తె. ప) ఉక్కడీఁడు, ఉక్కరి, ఉక్కుతునియ, ఎక్కటి, కట్టు పకాసి, గండఁడు, గడుసరి, చేవమానిసి, చేఱుకరి, చేఱుకట్టీఁడు, జెట్టి, తెంపరి, దునీఁడు-దునీదారు-దునెదారి-దునేదారి, దుముదారి, దొర, నెఱసరి, పాలసుఁడు, పోటరి, పోటుకాఁడు, పోటుబంటు, పోటుమగఁడు, పోటుమానిసి, బంటు, మగఁడు, మగవాఁడు, మనసరి, మాసటి-మాసటీఁడు-మాస్టీఁడు, మిడిమాసి, మొక్కలి-మొక్కలీఁడు-మొక్కలుఁడు, మొనకాఁడు, మొనసరి, వజీరు-వజీరు-వజ్జీరుఁడు-వజ్జీరుఁడు-వజీరుఁడు, వటారి-వతారి, వడికాఁడు, వడిగలవాఁడు, వడివాఁడు, వాఁడిగలాఁడు, వాఁడిమగఁడు, వాలుమగఁడు, సరదారు, సరిమిడిమానిసి, సిపాయి, హంవీరుఁడు. తద్వి.—౧. నీటిలో శూరుఁడు:—కశూరుఁడు; ౨. భూరులకెల్ల శూరుఁడు:—(తె) గండరగండఁడు. 3: మహారథుఁడు, మానిసి: చూ, భటుఁడు. 1; ౮: చూ, సమరథుఁడు; ౫: చూ, సాహసికుఁడు; ౬. రథికచతుష్టయము:—అతిరథ, మహారథ, సమరథ, అర్ధరథులు (4); ౬: చూ, దిట్టఁడు; ౭. యుద్ధమునకు భయపడని వాఁడు: అరిందముఁడు-హరిందముఁడు. (తె) దుడ్డు; వై. విణ. (1)=హంవీర. శూర్కుఁడు. ఆం. వదా నర. ౩౨: చూ హంవీరుఁడు. 2.

హంస. సం. వి. అ. పుం. 1.=అంచే. (చలించునది): అజవాహనము, కలకంఠము, కవీశ్వరుఁడు, క్షీరాశము, చక్రపక్షము, చక్రాంగము, జాలపాదము, జ్యేష్ఠము, ధవళపిత్సన్మ, యమి, శ్వేతగరుత్తు, శ్వేతచత్రము. (తె. వ):—అంచే, తూఁడుదిండి, తెలిపిట్ట, తెల్లనిపిట్ట, తొలకరిగల్లుగువ్వ, తొలకరి సూడు, నఱవతేజి, నల్వజేక్కి, పాలునీరునతెలిచేయుపక్కి, వదికొలంకుపులుఁగు, మదికొలనుపెక్కిసుపిట్ట, వానజోలిపుల్గు. తద్వి—౧. ఆఁడుహంసకు.—గండోలి-గంధోలి, చక్రాంగి; వరట-వారట, హంసి-హంసిక; ౨. ఎఱ్ఱనిముక్కు కాళ్లుగలహంసకు:—కలహంస-కలహంసము, రాజహంస, హంస-హంసము. (తె) రాయంచే (చూ, రాజహంస 1-2-3 అర్థములు దీనికి వర్తించు.); 3. మధురముగాఁ బలికెడిహంసకు.—అధూసరచ్ఛదము, కలహంస-కలహంసము, కాదంబము, రాజహంస, హంస-హం

సము; ౪. మూసిన ముక్కుకాళ్లుగల హంసకు.—మల్లికము, మల్లికాక్షము; ౫. నల్లని ముక్కుగల హంసను.— ధార్తరాష్ట్రము. (ఇందలి ౨-3 అర్థములలోని హంస—హంసము అను శబ్దములు హంసయొక్క విశేషములనిగ్రహించేది.); 2. యోగివిశేషము: చూ, యోగి; 3. పరమాత్మ: చూ, హంసుఁడు; 4 తెల్లగుఱ్ఱము: చూ, హయము; 5. మంత్రవిశేషము: చూ, మంత్రము. 1; 6. శరీరవాయువిశేషము: చూ, వాయువు; 7: మత్సరము, మాత్సర్యము, అంకము, అక్షాంతి, అమర్షము, అపహనము, అసహిష్ణుత, అసహ్యత, ఈర్ష్య-ఈర్ష్య, రాగము, శంబలము. (విణ) సుహానము. (తె) ఈరస-ఈరసము-ఈసు, ఊఁద, ఊసివాసము, ఎరుసు, ఓర్వమి, కడుపుబ్బు, కడుపుమంట, కముఫ్రాఁడ, కనుకుట్టుఁదనము, కరకరి, కరకొమ్మ, కాంతాళము, చేలపకారము, చేలము, మచ్చరము, మచ్చరికము, సూడు; 8. (ఉత్తరపదమైనచో) శ్రేష్ఠము. "రాజహంస"; అం. 9: చూ, కూజితములు.

హంసకము. సం. వి. అ. పుం, న. (హంసవలెఁ బలుకునది) కాలియందె (లేక) కాలికడియము: చూ, భూషణము. 2. (హంసక పాదకటకశబ్దములు కాలిసొమ్ము పేళ్లనికొందఱు). (పాదకటకము=కాళ్లకడియము.)

హంసతూలికాతల్పము. సం. వి. అ. న. అంచెగరులపాన్పు: చూ, శయ్య. 1.

హంసనాదము. అం: చూ, జన్యతాళములు.

హంసపక్షము. అం: చూ, అసంయుతహస్తములు.

హంసపదన్యాయము. అం: చూ, ఒకానొక న్యాయము.

హంసపదము. సం. వి. అ. పుం.=అంచెపదము: రూ-హంసపాదము, అధ్యాహారము, ఊహము, తర్కుము. (తె) అంచెపదము, (వా) హంసపాదు.

హంసపాదము. సం. వి. అ. పుం.—పై.—

హంసపాది. సం. వి. ఈ. స్త్రీ.=అంసపాది*. (మిశ్రమనికొందఱు): కాకాండము, కాంక్షితపిప్రియము, కీటపాది-కీటపాదిక, కీటమాత, కీటమారి, కీటమాలిక, గోధాపది, గిరిమృమందరి, ఘృతమండలిక, ఘృతమంథ, చర్మాగము, త్రిపత్రిక, త్రిపాది, ధృతరాష్ట్రపది, రక్తపాది. (తె) అంసపాది, చెర్వుటట్టె*.

హంసపాదు. వా. వి: చూ. హంసపదము.

హంసబకన్యాయము. అం. కొంగలలో హంసయున్నచో దానిపేరు ప్రతిష్ఠలు గాన్పింపఁ వనురీతి.

హంసమాల. అం: చూ, వృత్తము 1. ("స-ర-గురువులతోఁ గూడినదై ఏడవఛందస్సునఁ బుట్టిన వృత్తము")

హంసము. సం. వి. అ. పుం: చూ, హంస. 1-2, 3.

హంసమోచ. సం వి. ఆ స్త్రీ. పిన్నబూరుగు*: చూ, శాల్మలి. [చూ, స్త్రీ.

హంసయాన. సం. వి. ఆ. స్త్రీ =అంచెనడ:

హంసరథుఁడు. సం. వి. అ. పుం =అంచెరవుతు: చూ, బ్రహ్మ. 1.

హంసరాహుత్తుఁడు. సం. వి. అ. పుం.—పై—

హంసరుతము. అం: చూ, వృత్తము. 1. ("మ-న-గగములతోఁ గూడినదై 8వ ఛందస్సునందుఁ బుట్టిన వృత్తము.")

హంసవాహనుఁడు. సం. వి. అ. పుం: చూ, హంసరథుఁడు.

హంసాయి. వా. వి. 1. ఇరుగుపొరుగు వాఁడు; 2. పెత్తనముగలిగియుండుట; 3. సరిహద్దుదారు.

హంసాస్యము. సం. వి. అ. పుం: చూ, అసంయుతహస్తములు.

హంసి. సం. వి. ఈ. స్త్రీ. ఆఁడుహంస: చూ, హంస. 1.

హంసిక. సం. వి. ఆ. స్త్రీ.—పై.—

**హంసుఁడు.** సం. వి. అ. పుం. 1.రవి: చూ, సూర్యుఁడు; 2. జీవుఁడు: అంతరము, అంతర్యామి, అకరణము, అక్షము, అక్షరము, అజము, అవ్యక్తము, ఆత్మ, ఇంద్రుఁడు, ఈశ్వరుఁడు, క, కాయస్థ-కాయస్థుఁడు, కేవలుఁడు, క్షేత్రజ్ఞుఁడు, జీవకుఁడు, జీవము, జీవాత్మ, జీవి-జీవుఁడు, జ్ఞ, తత్త్వము, తురీయము, దేహి, నిరామయము, నిరాకారుఁడు, పరబ్రహ్మము, పరమము, పరమాత్మ-పరమాత్ముఁడు, పరుఁడు, పురుషుఁడు, ప్రధానము, ప్రాణి, బ్రహ్మము, భావము, భూతము, మ, మద్గలుఁడు, రవి, వసువు, వి, విశ్వతోముఖము, సూక్ష్మము, స్వరాటు-స్వరాట్టు, హంస. (అవ్య) ఓమ్. (తె) ఆతుము, పెఁడుకు. తద్వి.— ౧. తత్త్వజ్ఞుఁడు; ౨: జితేంద్రియుఁడు, వినీతుఁడు; 3: ఆత్మవీరుఁడు, చేతనము, ప్రాణి; 3. విష్ణుఁడు: చూ, విష్ణువు. 1; 4. ముక్కంటి: చూ, శివుఁడు; 5. లోభగుణములేనిరాజు: చూ, రాజు. 1; తద్వి.— ౧. రాజునకు.—విషయి, శమ్, నుతుఁడు; ౨. ఒకరాజునకు.—వేణువు; 3. సార్వభౌమునకు.—సర్వేశ్వరుఁడు; ౪. దశార్ణదేశపురాజునకు.—స్కంధుఁడు; 6. మత్సరములేనివాఁడు; 7. ఉత్తమసన్యాసి: చూ, సన్యాసి; 8. (ఉత్తరపదమైనచో) శ్రేష్ఠుఁడు: చూ, సజ్జనుఁడు; 9. మత్సరుఁడు (అనికొందఱు.)

**హక్కసు.** వా.వి. రూ—అక్కసు. 1. పగ: చూ, వైరము. 1; 2. కోపము: చూ, రోషము. "నీమీఁదనాకు హక్కసుతీరలేదు."

**హక్కు.** వా.వి. సొంతము. "స్వరాజ్యము నా జన్మహక్కు."

**హక్కుదారు.** వా. వి. ఆస్తికర్త.

**హజరతు.** వా. వి. గౌరవార్థమగుపదము.

**హజారము.** దే.వి: రూ—అజారము—హజాఱము—హాజారము—హాజాఱము—హాజారు, హజారు, ఎకరా, తలచావడి, తలదువారము, తలవాకిలి, తలసాల, నడవ, మొగలివాకిలి, మొగసల—మొగసాల—మోసల—మోసాల. (సం) అళిందము—ఆళిందము, ప్రఘణము—ప్రఘాణము, ముఖశాల: చూ, సదనము. 1.

**హజాఱము.** దే. వి.—పై.—

**హజారు.** దే. వి. 1.రూ-హుజూరు. ఆస్థానము. రా. వి. 5, ఆ 36: చూ, సభ. 2; వా. 2: చూ, హజారము.

**హజ్జ.** దే. వి. రూ—హంజె. కాలు చాఁచిపెట్టిన యడుగు: అంగ, అంజె-అంజె, అజ్జె, అడుగు-అడుగు-అడ్గు, కాలు, మెట్టిక, మెట్టు. (సం) అ, అమ్. అంఘ్రి, క్రమము, చరణము, పదము, పాదము, పది, పూర్వపక్షము, మూలము. తద్వి.—౧. బోదకాలు, పుట్టకాలు. (సం) అలసము, పాదవల్మీకము, శ్రీపదము; ౨: ముడుకు, ముడును, మోఁకాలు. (సం) జానువు; 3. కుడిపాదమునకు:—నిలుచుఁగాలు; ౪: చూ, సీలమండ; ౫: వాటుఁగాలు; ౬: పట్టికాలు; ౭: మరగాలు; ౮: పెడగాలు; ౯. (సం) ప్రజంఘాగ్రము; ౧౦: చూ, మడమ; ౧౧: చూ, పిక్క; ౧౨: చూ, తొడ; ౧౩: మీఁగాలు. (సం) పాదాగ్రము, ప్రపదము; ౧౪: ప్రపదము. (తె) ముంగాలు; ౧౫: పంగ; ౧౬: అడుగిడుటకు.—క్రమణము, క్రమము, క్రాంతి.

**హట్టము.** సం. వి. అ. పుం. అంగడివీధి: చూ, [మార్గము.1.

**హట్టవిలాసిని.** సం. వి. ఈ. స్త్రీ. (హట్టమనెడు పట్టణపువీధి యందొప్పునది) నఖమనెడు గంధద్రవ్యము: చూ, రాజార్హము. 1-౨3.

**హట్టాధ్యక్షుఁడు.** సం. వి. అ. పుం. అంగడిపారుపత్తెకాఁడు: వికర్మికుఁడు.

**హఠము.** సం. వి. అ. పుం. 1. పట్టుదల: చూ, ప్రతిజ్ఞ. 1;2. (దీనియందుదొప్పము చేయు

చురు) బలాత్కారము: కార, ఖచ్చము, నిర్బంధము, బలాత్కారము. (అవ్య) అపి; (తె.వ) అట్టాఁక, కడ్డాయము, కటకటి, కిక్కస, గడ్డు, గ్రిటు, చెఱ, జోరావరి, నికటము, నిక్కచ్చి, బంది-బందె, బలవంతము, బలిమి—బల్మి, బలువిడి—బల్విడి, బోము, వాలాయము-వాలెము. తద్వి.—౧. కదలమెదలఁగూడని కట్టునకు.—కట్టు, బారి, ముట్టడము—ముట్టణము-ముట్టడి; ౨. మిక్కిలి నిర్బంధించుటకు:—అ, ఇబ్బంది; 3. ధనాదికములకై నిర్బంధము: (తె) తరువు; అం. 8. యోగచతుష్టయము నందొకటి: చూ, యోగములు. [సాధించువాఁడు.

హఠవాది. సం. విణ. (న్, ఈ. న్) పట్టుపట్టి

హఠాత్తు. వా. అవ్య. రూ-అఠాత్తు: చూ, దబ్బాటు. (తెలుఁగుఅనిబాలచంద్రోదయము వ్రాసిన శబ్దరత్నాకర కారుఁడు.)

హడపము. దే. వి. 1. వక్కలాకులసంచి. (పంచతంత్రము. ౧-౫౭౯): రూ-అడపము, ఆకుసంబెళ, కరతిత్తి, తాంబాళము, తిత్తి, పరదము, పాందాను, పట్రము, సంబళిక—సంబెళ. (సం): కరంకము, కల్మాని, తాంబూలదాని, వీటికాపేటిక, సంపుటము. (చూ, పాత్రము. 6-౨౧); 2. మంగలిపొది: రూ-అడపము, కైపాల, పొది. (సం) ఖురకుటి. తద్వి. —కత్తులతిత్తికి:—తిత్తి. [సాధ్వసము.

హడలు. వా. ౧. రూ-అడలు, భయము: చూ,

హణికి. దే. వి. అవధానము. ఆంధ్ర, పదా. చర. 12: చూ, హెచ్చరిక.

హణిగలు. దే. వి. బ. నతివిశేషము. ౧. నతిభేదములు:—(తెనుఁగున వాడఁబడునవి):— కేకిసలు, కైలాటము, కైవారపుచేతులు, కొల్పుడుచేయి, గిడిగిళ్లు, గొండీలు, గొణిగలు, గొబ్బిళ్లు, గోవిందములు, చిన్నపువు-చిన్నపువ్వు—చిన్నపూకేక, చేవివ్వ, జోడాలు—జోదిళ్లు—జోబిళ్లు, డింగిళ్లు, దీపకోల, నతిజోబిళ్లు, నివాళికరములు, నీరెడల్లులు, పరపుకరము, పింపిళులు—పింపిళ్లు—పింపిసలు, పొరలుదండము, మన్నెలు, వన్నెల, వన్నెలచిన్నపువ్వులు, సరిటెంకణము, సాగింత, సాగుబళా; ౨. వేదాధ్యయనకాలమందలి మ్రొక్కు:-(సం) బ్రహ్మాంజలి; 3. గోత్రనామములు చెప్పి పాదములంటఁ మ్రొక్కుట:—అభివాదనము, పాదగ్రహణము, ప్రణిపత్తి-ప్రణిపాతము. (తె): ఏటికోళ్లు; ౪. దేవతానమస్కారము:-(సం) నియమము; ౫. నమస్కారమునకు:—ఎఱఁగుడు-ఎఱఁగుడు, ఏటికోళ్లు, ఒరిగ, కయిదోఁపులు—కైదోఁపులు, కేకిసలు, కేలుమొగుట-కేల్మొగుట, కేలుమొగుడుపు-కేల్మొగుడ్పు, కేలుమొగ్గ-కేల్మొగ్గ, కేలుమోడుపు—కేలుమోడ్పు, కేల్మోడుపు - కేల్మోడ్పు, కయిమోడుపు (కయిమోడ్పు)- కైమోడుపు (కైమోడ్పు), కోపు, గిడిగిళ్లు, గొబ్బిళ్లు, చోఁగిలింత, చిన్నపువు-చిన్నపువ్వు, చిన్నపూకేక, చిన్నిబూచె, చెంగనలు-చెంగనాలు, చేమోడుపు-చేమోడ్పు, చేవివ్వ, జే, జేజే, జోహారు-జోహారువు-జోహరు—జోహారువు, జోత - జోతము-జోతాము, టెంకణము-డెంకణము, తొంగలిపాట్లు, దండము, దీపవకోల, పసుగాటు, పిడికిలింత, మొక్కు-మ్రొక్కు-మ్రొక్కడు, మొగుపు—మొగుప్పు, మోడుపు—మోడ్పు, వన్నెల, వన్నెలకోలు, సలాము. (సం) అంజలి, అత్యయము, అభినం(వం)దనము, నతి, నమస్కారము, నమస్కృతి, నమస్సు, ప్రణతి, ప్రణామము, వందనము, వినతి, శరణము, శరణు.

హఠస్వరవరాటి. అం: చూ, వరాట్యుపాంగములు (చూ, అంగము. 9.)

**హతి.** సం. వి. ఇ. స్త్రీ. దెబ్బ: అభిఘాతము, అభ్యాగమము, ఆఘాతము, ఉద్ఘాతము, ఘాతము, తాడనము, పరిఘము, పరిస్ఫోటనము, ప్రహారము-ప్రహారము, విఘాతము, వ్యాఘాతము, సంఘాతము. (తె.వ) అడుపు, అటు, కొట్టు, గాత, తాఁపు, దెబ్బ, వటుకు-వటుకుడు-వటుకు-వటుకుడు, నిడ్డ, పెట్టు, మొత్తు, మోదు, లత్త, లాటు, వాటు, వేటు-వేటు, వేఁత-వ్రేఁత. తద్వి —౧. గాయమునకు.— అవదానము-అవదానము, కుట్టనము, క్షతి, ఖండనము, గాయము, ఛేదనము, ఛేదము, దితి, నికృంతనము, వర్ధనము, విచ్ఛిత్తి, విచ్ఛేదనము. (తె) తెగుడు, తెగుబడి, వటుకుడు-వటుకు-వటుకుడు, వ్రక్కలింత, వ్రచ్చట; ౨: ప్రతిఘము. (తె) మాఱుదెబ్బ; 3: వర్ధనము, విదరము. (తె) వక్కలింత, వ్రచ్చులు: చూ, స్ఫోటము. 1.

**హతుఁడు.** సం. విశ. 1: ఆహతుఁడు. (తె) కొట్టఁబడినవాఁడు; 2. మనస్సు చెడినవాఁడు: ప్రతిబద్ధుఁడు, ప్రతిహతుఁడు, మనోహతుఁడు.

**హత్తము.** వై. వి.—హస్తః: చూ, హస్తము.

**హత్తి.** వై. వి.=హస్తీ. రూ-అత్తి. ఏనుఁగు: చూ, హస్తి.

**హత్తు.** గే. వి. 1. రూ—అత్తు. మైనపుగుడ్డ: చూ, వస్త్రము; అ. క్రి. 2. రూ-అత్తు: చూ, సరిపడు. 1. [చూ, హింస. 1.

**హత్య.** సం. వి. అ. స్త్రీ. చంపుట, హననము: చూ, హింస. 1.

**హదను.** దే. వి. రూ—అదను. కాలము: చూ, సమయము. 2. [1; 2. ఆజ్ఞ: చూ, సెలవు.

**హద్దు.** దే. వి. 1. మేర, ఎల్ల: చూ, సీమ.

**హననము.** సం. వి. అ. న: చూ, హత్య.

**హనుక్రియ.** అం: చూ, క్రియాంగములు: (చూ, అంగము. 8).

**హనుమ.** వై. వి.=హనుమాన్. రూ-హనుమంతుఁడు-అనుమఁడు: చూ, వానరము.

**హనుమంతసేవ.** సం. వి. అ. స్త్రీ. ధరించేవస్త్రవిశేషము.

**హనుమంతుఁడు.** సం. వి. త్. పుం =అనుమఁడు-హనుమ-హనుమఁడు.1: చూ, హనుమ. తద్వి.—పెద్దసల్లకోఁతికి:—(తె) సింగిలీకము; అం. 2: చూ, శాస్త్రప్రవర్తకులు.

**హనుమంతునెదుట కుప్పిగంతులు వైచినట్లు.** లో. "హనుమంతునెదుట నా కుప్పిగంతులన్నట్లు నాయెదుట నా బింకంబులును బొంకంబులును". (ధర్మజరాజసూయము.)

**హనుమఁడు.** వై. వి.=హనుమాన్. రూ—అనుమఁడు: చూ, హనుమంతుఁడు.

**హనుమానుఁడు.** సం. వి. త్. పుం.—వై. —

**హనువు.** సం. వి. ఉ. స్త్రీ. 1. (రోగమునుపోఁగొట్టునది.) నఖము నెడు గంధద్రవ్యము: చూ, రాజార్హము. 1—౧3; 2. మరణము: చూ, సావు; 3. ఆయుధము: చూ, బాణము. 1; 4: వ్యాధి, వేల, రుగ్మత, రుజ-రుక్కు (చూ, రోగము. 1). తద్వి.—౧. యోనిపుట్ట లింగపుట్ట మొదలగువ్యాధికి.— వల్మీకము; ౨.కడుపులోనిబల్లకు.—విద్రధి; 3. పాసనమునకు.—విరేచనము; ౪. నేత్రరోగమునకు.—శుక్తి (చూ, హర్షణము.8); ౫. డొక్కనొప్పికి:— శూల_ శూలము. (తె) సూల; ౬. క్షయకు.—విశోషము, శోషము, శ్వాసము; ౭. ఉబ్బసముతోఁగూడిన దగ్గుకు:—శ్వాసకాసము; ౮. ఉబ్బసమును పుట్టించెడి దగ్గుకు:—శ్వాసకాసము; పుం. స్త్రీ.5.(భక్ష్యమునునములునది.) చెక్కిలిమీఁది భాగము, చెలిదౌడలు,కటుమరలు: చూ, బుగ్గ (చూ, పార్శ్వము. 2.); అం. 6: చూ, అధమక్షేత్రములు;7(బ). (బుగ్గలు

రోమమున్న నవ్రిశ స్తము: చూ, స్త్రీలక్షణాంగములు. [హనుమంతుఁడు.

హనూమంతుఁడు. సం. వి. త్. పుం: చూ, రూ-

హనూషుఁడు. సం. వి. ష్. పుం: యమదూత, తుపాటుఁడు. (త్రి. శే. 14. పొరట): చూ, యముఁడు. [స్థానగము. 1.

హన్నము. సం. విణ. మార్వి, గోనము: చూ,

హన్నుఁడు. సం. విణ. విసిష్ఠించినవాఁడు, విడువఁబడినవాఁడు, విడియాకుల నందినవాఁడు.

హన్యావర్తి. అం: చూ, అశుభావర్తములు.

హపుష. సం. వి. అ. స్త్రీ. బోడతరము*: కచ్ఛఘ్ని, కఫఘ్ని, కూలహలము, క్రోడచూడ, పలంకష, ముండి, ముండిని, శ్రావణి. (తె) బోడతరము. తద్వి.— పెద్దబోడతరమునకు.— కదంబపుష్పి, దేవగడ్డలి, భిన్నగ్రంథిక, మహాముండిని, మహాశ్రావణిక. (తె) పెద్దబోడతరము.

హపుష్ప. సం వి. అ. స్త్రీ. చూ, రూ-హపుష.*.

హమాంబాపతు. వా. వి. అన్ని బాపతులు: రూ-అమాంబాపతు.

హమేషా. వా. క్రి. విణ: చూ, రూ-అమేషా. 1-2

హయ. సం. వి. అ. స్త్రీ. అశ్వని: చూ, రిక్క.

హయగతులు. అం: (చూ, హయము. ౬ ౪.) (౧) ఔపవాహ్యకగతులు= యుద్ధసమయగతులు; (౨) సన్నాహ్యగతులు= శాంతసమయమందలి స్వారికి సంబంధములగుగతులు.

హయగ్రీవుఁడు. సం. వి. అ. పుం. 1. విష్ణ్వవతారవిశేషము: చూ, అవతారములు; 2. దైత్యవిశేషము.

హయజీవనమారకము. సం. వి. అ. పుం. అదియాధిక, అరక్తమాల. ఉడుపుష్పము, ఓఢ్రపుష్పము, ఓఢ్రము, ఓడ్రపుష్పము, జప, జవ, జపాపుష్పము, నాదేయి, పిండము, శాలపుష్పిక, రుద్రపుష్పము, శేప. (తె) దాసనము. తద్వి:-పిండపుష్పము. *.

హయనము. సం. వి. అ. పుం, న. ఏఁడాది: చూ, రూ-హాయనము. 1.

హయపాలకభేదములు. అం: (౧) సూత్రగ్రాహకుఁడు-నడరుపనిచేయువాఁడు; (౨) బంధకుఁడు= గుఱ్ఱంబులం గట్టువాఁడు; (3) యావశికుఁడు= తృణమును గొని తెచ్చువాఁడు; (౪) విధాపాచకుఁడు= గుగ్గిళ్లు లోనగునవి వండువాఁడు; (౫) స్థానపాలకుఁడు= అశ్వశాలారక్షకుఁడు; (౬) కేశకారుఁడు= రోమములను కత్తిరించి నునుపుచేయువాఁడు; (౭) జాంగలికుఁడు= ఆహారాదులం బరీక్షించువాఁడు. [ము*: చూ, మినుము.

హయపుచ్ఛి. సం. వి. ఈ. స్త్రీ. శాలుమిను-

హయప్రచారము. అం: చూ, వృత్తము. 1 (చూ, రగడ) ("నవవిధరగడలలో నొకటి. ఒక్కొక్క పాదమునందు నాలుగు సూర్యగణములు గలిగి మూఁడవగణాద్యక్షరము యతిగాఁ గలవృత్తము.")

హయమారకము. సం. వి. అ. పుం. (కళవంటి కొమ్మలచేత గుఱ్ఱములను పీడించేనది.) గన్నేరు*: కరవీరము, కృకరము, చండాతము, పిచులము, ప్రతిహాసము, శతప్రాసము. (తె) గన్నెర-గన్నెరు-గన్నేరు. తద్వి.— ౧. అంబుజము, అబ్జము, ఇజ్జలము-హిజ్జలము, క్రూరము, గణేశకుసుమము, నిచులము. (తె) ఎఱ్ఱగన్నేరు; ౨: ప్రచండము, శ్వేతకరవీరము. (తె) తెల్లగన్నేరు; 3: నాగగన్నేరు; ౪: చండాతము. (తె) పచ్చగన్నేరు, పాడగన్నేరు; ౫ సన్నపాకులఎఱ్ఱగన్నేరుకు.— కుష్ఠఘ్నము, చండకము, లఘుడము.*.

హయము. సం. వి. అ పుం. (శీఘ్రముగాఁ బోవునది.) గుఱ్ఱము: అ, అర్వంతము, అర్వము, అశ్వము, ఇరావతము, ఏకశఫము, కంఖాణము, కాండము, కింకిరము, కింధి, కిల్క్రి, కిల్వి, కీకటము, కుథరము-కుపరము, కేశరి-

కేసరి, ఖురవు, ఖేంఖాణము, గంధర్వము-గాంధర్వము, ఘోటకము, ఘోట్టాణము, చామరి, జవహరాణము-జావహారాణము, టాకము, తుక్ఖారము, తురంగమము-తురంగము-తురగము, ధారాటము, పాకలము, పార్థివము, పీతి-ప్రీతి, ప్రకీర్ణకము, ప్రయాగము, బర్హిర్ముంగభువు, మరుదశ్వము, ముద్గభుక్కు, యయువు, రాజస్కంధము, లలామము, వాజి, వాతాయనము, వహము-వాహము, విమానము, శాలిహోత్రము, శ్రీపుత్రము, సప్తి, సింహవిక్రాంతము, సైంధవము, హరి, హరిక్రాంతము, హేష్టి. (తె.వ):—కిలాతము, కుదిర-కుదిరము, గుంము, గుఱము-గుఱ్ఱము, గోడా, జేకి, తట్టు-తట్టువ-తట్టువము-తట్టువా, తత్తడి, తురికి, తేజి-తేజీ, నడగండు, పటాణి (పఠాణి), బాబా, మావు, వారువము—వారువము-వార్వము-వాపురము, హయమా. హయమాయి. తద్విశేషములు:—౧. ఆఁడుగుఱ్ఱమునకు:—అశ్వ, కరభి, ఘోటి-ఘోటిక, తురగి, ధేనుక, ప్రసువు, బడబ. (తె) అశ్వతి, ఆఁడుగుఱ్ఱము, గోడిగ; ౨. సూర్యరథాశ్వమునకు.—ఇరావతము, కృష్ణహాయనము, మూర్మ్మరము, వాతాటము, సప్తి, హరితము; 3. విష్ణురథాశ్వమునకు.— బలాహకము—వలాహకము; ౪: అశ్వమేధీయము, క్రతుపశువు, యయువు, యాయావరము, వీరభద్రము; ౫. ఉత్తమాశ్వమునకు.—అజానేయము, జాత్యము, వాతాశ్వము. (తె) ఏరాది, సాంబ్రాణి-సామ్రాణి; ౬: ఇంద్రాయుధము. (తె) కాటుకకంటిగుఱ్ఱము; ౭. పంచకళ్యాణిగుఱ్ఱమునకు:-పంచభద్రము, పంచాంగము, పంచాంగపుష్పితము; ౮: ఆరట్టజము-ఆరట్టకము, పారసీకము-పారసికము-పారసీకము; ౯. రాజోపత్తమునకు.-

ఉస్సైంధవము; ౧౦. ఇంద్రునిగుఱ్ఱమునకు.—ఉచ్చైశ్శ్రవము, కర్కము, బిలము, వృషణము, శ్వేతహయము. (తె) చేవలతేజి, జోలుపుట్టువు (జోల్పుట్టువు), తెల్లతేజి, నిక్కువీనులజేకి (నిక్కువీన్వాపురము), నీరుపుట్టువు, వెలిమావు, వేల్పుదొరతేజి, వేల్పుమావు; ౧౧. శ్రీకృష్ణునిరథాశ్వము—పుష్పకము; ౧౨. పూజ్యాశ్వము (ఉన్నతరాజి): (తె) తేజి-తేజీ, పడవలము, పడివాగె; ౧౩: బాహ్లికము-బాహ్లీకము; 14: వనాయుజము—వానాయుజము; 15: కలపము, తిలకము, నీలాశ్వము. (తె) నల్లగుఱ్ఱము, నీలఁడు; 16: కలీవము. (తె) పచ్చగుఱ్ఱము; 17: ఎఱ్ఱగుఱ్ఱమునకు.—కియాహము, కులమంగళము, గేహపర్ణము, రక్తాశ్వము; 18: నీటిగుఱ్ఱమునకు.—కస్సైంధవము, జలారము; 19: కర్తలాణము. (తె) కత్తలాన-కత్తలాని, కత్తళఁడు; 20. (తె): అరబ్బి-హరబ్బి, కచ్చి, తురికి, పఠాణి (పటాణి); 21: చోపము, సింధువారము; 23: అశ్వము. (తె) జేన్నఁడు, తులువగుఱ్ఱము; 23: (తె) కయిరఁడు_కైరఁడు; 24. రథాశ్వమునకు:-రథ్యము. తద్వి.—మా, రథ్యములు.—(సైన్యము, సుగ్రీవము, మేఘపుష్పము, వలాహకము (4).); 25. మోసెడిగుఱ్ఱము:—వినీతము; తద్వి.—(౧). వృత్తక్షము, స్థూరి-స్థోరి-స్థౌరి; (౨): స్థోరము; 26. పుట్టపు గుఱ్ఱము.-(తె) టాంగణా; 27. గుఱ్ఱపుకట్టు (పచ్చితాశ్వము) నకు:—దండము. (తె) జోండము-జోవళము, తట్టు-తట్టువ—తట్టువము—తట్టువా, టాటు; 28. శిక్షింపఁబడిన దుష్టాశ్వమునకు:—శూకలము; ౨౯: అంబరీషము, కిశోరము, కుమారము. (తె) గుఱ్ఱపుపిల్ల; 30: పడిగాపోవుగుఱ్ఱము:—జవనము; 31: విశ్రాంతిపొందుగుఱ్ఱము:—విశ్రాంతి; 31 పార్శ్వము గుఱ్ఱము —

ఉపావృత్తము, లుఠితము; 33. రశ్మియను గుఱ్ఱము:—రశ్మి; 34: కాంభోజము; 35: (తె) జిరాగుఱ్ఱము; 36: పచ్చెలగుఱ్ఱమున కు:—(తె) పూచి; పూవు; 37. నత్తువలేని గుఱ్ఱము:—కీతము; 38: (తె) బొల్లడు; 39. మూఢకహయమునకు:—(తె) మోటు; 40: హంస; 41: వల్లికాత్మము; 42: శ్రీపత్మకి; 43: శోణము; 44: హారితము-హారిత్తు; 45: హంహాలము; 46: హేషము; 47: (దీనికి ఉత్పత్తి సముద్రము.—దీనిరోమమ్ము మడి శ్రీవత్సము; మెడనుడి రోచమానము; నిలువుమడి పురుషకము; దీనియగ్రభాగము ఫలకము; ఖురము పూటము; గతి: క్రాంతి; కవచము కంబళము, జయనము ప్రఖరము; మునికాల ప్రోతోదము; శస్త్రము రశ్మి; పాల్గ కలుతనము); 48. ఆడుగుఱ్ఱపుచూలుకు: (తె) చేని; 49: గుఱ్ఱపుఅలంకారము:—అశ్వాభరణము, ఆదానము, గండము, భాండము. (తె) గుఱ్ఱపుతొడవు. (చూ, భూషణము. 2.); 50: గుఱ్ఱపుమెడగంటకు.—గ్రీవాఘంట, ఘర్ఘుర; (చూ, మీరె); 51: అశ్వవాల. (తె) గుఱ్ఱపుతోక, లవటి; 52: గుఱ్ఱపునుడికి:—ఆవర్తము. (తె) గుఱ్ఱపునుడి; తద్వి - అశ్వశృంగావర్తమునకు:—కతనము; 53. గుఱ్ఱపునడుముకు.—అల్పసనము, కశ్యము; 54. గుఱ్ఱముయొక్క పశ్చాత్ప్రదేశము:- కుంచకము; 55. గుఱ్ఱపుజీనుకువేయు అలంకారము:—(తె) అంకిసీడు; 56. గుఱ్ఱపు పల్లమునకు.—పల్యయణము- పల్యయనము- పల్యాణము-పర్యాణము. (తె) జీని, పల్లన-పల్లనము, పల్లము-పల్లాయనము; 57. గుఱ్ఱము పల్లముమీంది మెత్తకు:—(తె) జోనము, జీనము, జీను, మెత్త. తద్వి:—గుఱ్ఱము పల్లమునకు క్రిందవేసెడు మెత్తకు:—(తె) చీనము (అనికొందఱు); 58. గుఱ్ఱముమీం

ది గంతకొంటక దిగంగట్టెడు వారుకు.—కక్ష్య. (తె) టంగు-తంగు, టంగువారు-తంగువారు, కట్టము, పట్టకట్టెడ: (చూ, వరత్ర)); 59. గుఱ్ఱపుమెడమీందివచ్చోటు:- నిగాళము; 60. గుఱ్ఱములదురునకు — అశ్వకంక్తి, అశ్వతరము. (తె) పాగ-పాగా-బాగ; 61 గుఱ్ఱముగుంపునకు.—ఆశ్వము, ఆశ్వీయము. (తె) గుఱ్ఱపుమూక; 62. గోడిగంగుపుకు:— బాడబము; 63 గుఱ్ఱమును తోముటకు:—(తె) మరీషు; 64. గుఱ్ఱపునడకలు—(చూ, ధారలు):—(1) ఆస్కందితము. (తె) కరము, రవ, రవగాలు, రవాలు, మెనగాలు; (2): ధౌరితకము-ధోరితకము. (తె) జోడన, దవుడు-దౌడు; (3): రేచితము, శ్రేంఖ. (తె) జోలెము-జోలియ-జోలియము-జాళె-జాళెము, నటవాలు-నట్టువాలు-నట్వాలు, పేర-పేరము, బవిరి, వేడెము; (4): వల్గితము-వల్గితరము, లంఘనము. (తె) గంతు, చేవృకము-చౌకము-చౌకళము-చేవృకళింత-చౌకళింత-చౌకళింపు, తటు, దాటు, దుముకు, పల్లటి-పల్లటీ; (5). ప్లుతము. (తె) దువాళము-దువాళి, నిబ్బరము, పుటము. మఱియు:—(6): అంతరఖురి; (7): ఖండఖురి; (8): ఖురి; (9): ధార; (10): రింఖ; (11) నీచగతికి.—(తె) ఉలుక్కు, లుక; (12) మురలి. (తె) మరుపడడ; (13) సర్వమువశపోయెడి అశ్వగతికి:- భంజలి-భంజలిక. (తె) అడ్డవేడెము; (14): ఖంజ; (15): చక్రము; 65. గుఱ్ఱపు రౌతుకు: చూ, సాది. 1; 66. గాడిదకు:— చూ, రాసభము. తద్వి —(1) ఆడుగాడిదకు.—వామి; (2) కంకరగాడిదకు.— సంకటగార్దభము; 67, కవచమునకు: చూ, వారవాణము (చూ, వస్త్రము.)]

హయశాస్త్రము. సం. వి. అ. న. అశ్వములకు గలుగు నావర్తములు, వానిస్థానములు, వర్ణములు, వానిఫలములు, స్థానములు, శిక్షాకాలములు, సంచారమార్గములు మొదలగు లక్షణలక్ష్యములఁ దెలియఁజేయు హయలీలావతి, భోజరాజీయము, రేవంతోత్తరము, అశ్వశాస్త్రము, హాలాస్యమాహాత్మ్యము నందొక ప్రకరణము మొదలగు గ్రంథంబులెల్ల నిప్పటి కాలమున నచ్ఛిద్రములగుటవలన నాలక్షణలక్ష్యముల నెఱుఁగుట దుస్తరంబగుచుండెను. అయినను గొన్ని విషయములు వివరింపఁబడియె: (చూ, ధ్రువస్థానములు ౧౦, (1547) పొరట); అవర్తరూపములు; అగంతుకములు; అశుభావర్తములు; శుభావర్తములు; వర్ణములు; అనువర్ణములు; చిత్రవర్ణములు, ముఖగజ్జావులు; శిక్షాకాలములు; గుణములు; అశ్వసంచారమార్గములు; గతివిశేషములు; ధారలు; ధారలలో భేదములు. చూడుము. ఇత్యాది.): చూ, శాస్త్రములు.

హయశిరము. అం: చూ, అస్త్రములు.

హయాము. వా. వి. 1. అధికారము, 2. కాలము.

హయారోహణశిరమోక్షణలక్షణము. అం: చూ, ప్రమేయములు.

హయారోహుఁడు. సం. విణ: చూ, సాది. 1.

హరకత్తు. వా. వి. ఆటంకము, అడ్డు.

హరణము. సం. వి. అ. న. 1. దొంగతనము: అపహరణము, అపహారము, అపహృతి, అభిగ్రహణము, అభిగ్రహము, అభిహారము, ఆహారము, చుర-చౌరి-చౌరిక, చౌర్యము, తస్కరము, ప్రతిరోధము, మోష, స్తేయము, స్తైన్యము, హింస, హృతి. (అవ్య) ఉరు. (తె) ఆటమటింపు, ఒలి, ఒలుపు, గిలుగాడుట, గిలుబాడుట, గిలుబు-గిలువు, గిలుబుకోలు, చేవాఁడి, చోరీ, తెక్కలి, తెరువాటు, దాఁపరము, దారము, దావరము, దావా, దొంగతనము, దొంగపని, దొంగతికము, దోఁగురు, దోపడము (దోపిడము), దోఁపిడి-దోఁపు (దోఁపుడు), నాఁచికోలు, పచ్చియము-పచ్చెము, బందిపట్టు, బందిపోటు, మోస-మోసము, ముచ్చిమి, ముచ్చిలి, లంకింపు, వల్లడి. తద్వి.—దొంగిలింపఁబడినది:—చోరితము; 2.=అరణము. (స్త్రీచేత స్వాతంత్ర్యమున హరింపఁబడునది.) బిడ్డకిచ్చుకానుక: ఉపదానము, జామిషము, దాయము, యౌతకము-యౌతకము, సుదాయము. (తె) అరణము: (చూ, సూడిద.); 3: భాగహారము, వ్యవచ్ఛేదము; 4: చూ, జామిషము; 5. హరించుట: చూ, హరణము. 1; అం. 6: చూ, యోగములు.

హరతంత్రము. అం: చూ, తంత్రములు.

హరనర్తనము. అం: చూ, వృత్తము. 1. ("ర-స-జ-జ-భ-ర. 9-14 యతి. 18 వ ఛందస్సు.")

హరబ్బి. దే. వి. 1. హరబ్బీదేశము: చూ, దేశములు; 2. హరబ్బీగుఱ్ఱము: చూ, హయము. (రూ-అరబ్బి.)

హరయేనమః. అం. (హరిః=భక్తానాం పాపం హరతీతి) భక్తులయొక్క పాపములను హరించు వస్తువుకొఱకు నమస్కారము: చూ, ఓమ్.

హరషము. సం. వి. అ. పుం.=హరస: చూ, రూ-హర్షము.

హరసము. వై. వి.=హర్ష.—పై.—

హరి. సం. వి. ఇ. పుం. 1. వెన్నుఁడు: చూ, విష్ణువు. 1; 2. ఇంద్రుఁడు: చూ, సహస్రాక్షుఁడు; 3. (చీఁకటిని బోఁగొట్టువాఁడు) రవి: చూ, సూర్యుఁడు; 4. చంద్రుఁడు: చూ, హిమాంశువు; 5. యముఁడు: అంతకుఁడు, అతిబలుఁడు, అమతి, అరత్నుఁడు, ఔదుంబరుఁడు, క, కంకుఁడు, కర్మకరుఁడు, కాలకంతుఁడు, కాలకుంతుఁడు, కాలకుద్ధుఁడు,

హామిక. వై. వి. రూ-ఆమిక-ఆము, అడిబీరము, కావరము, క్రొవ్వు, గజ్జె, దిమ్మ, మంపు, మత్తా-మత్తు-మస్తు, మయికము-మైకము. (సం) ఉత్కటము, క్షీబ. తద్వి.—౧. ఏనుఁగుచెక్కిలి మదము.—కటారము; ౨. ఏనుఁగులోఁడము చివరమదము కరశీకరము; 3. ఏనుఁగుహృదయమదము.—చిక్కణము; ౪. ఏనుఁగుమదమునకు.-గండకుసుమము; ౫. ఏనుఁగుమదములకు.—(చూ, మదములు.)

హామీ. వా. వి. పూచీ, బాధ్యత, జామీను.

హామీదారు. వా. వి: చూ, లగ్నకుఁడు. 1.

హాయనము. సం. వి. అ. పుం, న. (వరుసగా ఋతువులను విడచునది.) రూ-హాయనము: చూ, సంవత్సరము; 2. కిరణము (సూర్యచంద్రాదుల కిరణములయందు వర్తించును.): అంశము, అంశువు, అభీషువు-అభీశువు-అభీషువు-అభీషఫు-అభీషువు, అర్చి-అర్చిస్సు, ఇయాంసము, ఈహా, ఉస్రము, ఋషి, ఓజస్సు, ఔస్రము, కరము, కిరణము, గభస్తి, గోవు, గ్రీవము, ఘృణి, ఘృష్టి, ఛవి, త్విట్టు, దీధితి, ద్యుతి, ధృష్టి, పదము-పాదము, పృశ్ని, భంబు, మయూఖము, మరీచి, రశ్మి, వసువు, శిఖ, హారి. (తె. వ):—కలుకు-కల్కు, చేయి, తలుకు-తల్కు-తళ్కు, తాల్పు, నిగ్గు, మించు, మిసు

కు, మెఱుఁగు, వెలుఁగు. తద్వి.—౧. సూర్యకిరణమునకు.—ఇంద్రాయుధము, ఉఖ, కకిరణము, కఘృణి, గభస్తి, ట, భా, భానువు, భామము, రుక్కు, రుచి, రోచిస్సు, శోభిస్సు, హేతి; ౨. చంద్రకిరణమునకు.—ఇ; ౩: (తె) పాగకట్టు; ౪: (తె) నీరుకాళ్లు; పుం. 3. హాయనమను ధాన్యము: చూ, ధాన్యము.

హాయి. దే. వి. 1. సుఖము, సౌఖ్యము: చూ, హ్లాదనము; 2. అపరిమితసుఖము: చూ, హ్లాదనము.

హారకుఁడు. సం. వి. అ. పుం. 1. దొంగ. (అన్నిరకములగు దొంగలకును వర్తించును): అపహర్త-ఆహర్త-అపహారుఁడు-అవహారుఁడు, ఐకాగారికుఁడు, కలముఁడు, కుంభిల్లుఁడు-కుంభీరుఁడు-కుంభిలుఁడు, కుటంభకుఁడు, ఖర్పరుఁడు, చ, చోరుఁడు, చారుఁడు, ఝు, త, తస్కరుఁడు, దస్యుఁడు, దివాభీతుఁడు, పరాస్కంది, పాటచ్చరుఁడు, ప్రతిరోధి, మలిమ్లుచుఁడు, మోషకుఁడు, లుంటాకుఁడు, శంకిత వర్ణకుఁడు, స్తేనుఁడు, స్తేయి, హారి. (తె.వ):—ఎతుబరికాఁడు-ఎత్తుబరికాఁడు, కొల్లకాఁడు, చోఱకారుఁడు, చేవ్రాఁడికాఁడు, జోజేరకాఁడు, డొంగ-దొంగ, తపలి, తెక్కలికాఁడు, దాఁపరీఁడు, దొద్దకాఁడు, దోఁపరి, దోఁపిడికాఁడు, దోఁపుకాఁడు (దోఁపుడుకాఁడు), ద్రోఁచేవాఁడు-ద్రోయువాఁడు, నాఁచే, పచ్చిదొంగ, పచ్చెకాఁడు, బరి, ముచ్చెరి, ముచ్చి-మ్రుచ్చి, రేద్రిమ్మరి-రేద్రిమ్మరీఁడు, లోవాడికాఁడు, వల్లడికాఁడు, వాఁడికాఁడు. తద్విశేషములు:—౧. మాటలదొంగకు:-(తె) ముడియవిడుపు-ముడియవిడుపు, ముల్లియవిప్పు (ముల్లియవిప్పువాఁడు); ౨. కన్నగానికి:-ఆఖనికుఁడు, కపికుఁడు (కపీకుఁడు), ఖనకుఁడు, ఖానిలుఁడు, కుంభిలుఁడు, సురంగాహి. (తె) కన్నగాఁడు, కన్నడీఁడు, గండిదొంగ, గజముచ్చు, గడిదొంగ (ఒకపతేఁగినదొంగ), పచ్చిదొంగ, బందకాఁడు-బందకాఁడు, బొక్కలాఁడు; ౩. దారిదొంగకు:—చిల్లాభుఁడు, పరిపంథి. (తె) ఎడతోవకాఁరి, ఏనాది, తెరువాటుకాఁడు, తెరువాటీఁడు, దారిదొంగ, పాలదరి-పోవరి; ౪. వమ్మించి దొంగిలించేదొంగ:—(తె) దొరఁకుసన్నాపి, దొరకోలుసన్నాపి; ౫. పెద్దదొంగకు:—(తె) గజముచ్చు, గరిడిముచ్చు, జెట్టిదొంగ, మ్రుచ్చుగోర; ౬. అడవిదొంగకు.—(తె) ఎల్లాఁపి: ౭: (తె) కత్తెరదొంగ; ౮. శ్లోకార్థచోరునకు:— కుంభిల్లుఁడు; ౯. కావ్యచోరునకు:— చంద్రిరేణువు; ౧౦. చేంపిదోఁచేకొనుదొంగకు.—కుజంభిరుఁడు-కుజంభల్లుఁడు-కుజంభిలుఁడు, వధచారుఁడు; ౧౧: (తె) తడకదోపరి-తడికద్రోపరి-తడికెదోపరి; ౧౨. పరిహరించేవాఁడు:—పరిహారి, హారి; ౧౩. (తె) ఎల్లాఁపికత్తియ; ౧౪: (తె) కొల్లకత్తె, దొద్దకత్తె; ౧౫. ఎదురుగా దొంగిలించేవాఁడు:—పశ్యతోహరుఁడు. (తె) మునిముచ్చు; ౧౬. ఎదురుగా దొంగిలించేనది (స్త్రీ):-పశ్యతోహరురాలు:— (తె) మునిముచ్చు; ౧౭: (విణ)—ప్రహారకుఁడు, ప్రహారి; ౧౮: పగటిదొంగకు.—కుసుమాలుఁడు, చోరుఁడు; ౧౯: (విణ) లుంటాకుఁడు; ౨౦: ఎఱుఁగఁదగినదొంగకు:-గోత్రుఁడు; 2. జూదరి:—అక్షదేవి, అక్షధూర్తుఁడు, అజగలుఁడు, అసభికుఁడు, అక్షకుఁడు, కితవుఁడు, కృష్ణభోజికుఁడు, కృష్ణకోహలుఁడు, దురూదరుఁడు - దురోదరుఁడు, ద్యూతకారుఁడు, ధూర్త-ధూర్తుఁడు, శరండుఁడు. (తె.వ).—జూదికాఁడు-జూదకాఁడు, జూదరి-జూదరి,

సెత్తరి, వండెకాఁడు - వండెపుకాఁడు తద్వి.—జోదమునకు— చూ, వ్యవహార ము. 4; విణ. 3. దోఁచుకొనువాఁడు: చూ, హారకుఁడు. 1-౧౩, ౧౫.

హారతి. వై. వి.=ఆరాత్రికమ్: ఆరతి-అర్తి, నివాళి-నివాళిక-నివ్వాళి-నివ్వాళిక, మం గళహారతి-మంగళారతి. (సం) ఆరాత్రిక ము, నీరాజనము, మంగళార్తి తద్వి.— యుద్ధసన్నద్ధుఁడైన వ్రిభునకిచ్చేహారతికి- లోహాభిసారము-లోహాభీసారము.

హారతికర్పూరము వై. వి. హారతికొఱకుప యోగించెడి తెల్లని సుగంధద్రవ్యము చూ, సిరము. (2)

హారము. సం.వి అ పుం. 1. (దీనిచేత మనస్సు హరింపఁబడును) ముత్యాలదండ రూ-హారి. ముక్తావళి. నూటయెనిమిదపేటల ముత్యాల పేరు చూ, హవణిక. 2 (చూ, భూషణ ము 2.). తద్వి.—విజయచ్ఛందము: చూ, హావణిక. 2 (చూ, భూషణము. 2); 2=అ లము: చూ, యుద్ధము. యుద్ధమునకు.—స మాహ్వయము. తద్వి.-౧ కల్లజగడమునకు.- (తె) లేనిమాట; ౨. పోట్లాటకు —వలజ ము, వాదము; 3. అట్లాటజగడమునకు — విస్రంభము; ౪. పులులజగడమునకు.— వీరంధరము; ౫. గొప్పయుద్ధమునకు -వైరా రోహము; విణ.3.హారసంబంధమైనది: చూ, (వి) ఛేదము. 8.

హారి. సం. వి ఇ.(స్త్రీ).1.పథికజనసమూహము: చూ, సమూహము; విణ. 2. మనోజ్ఞమైనది: చూ, హృద్యము; వి. ఈ. వి. 3. దొంగ. పరిహారి (అనికొందఱు): చూ,హారకుఁడు. 1-౧౨; 4. హరించేవాఁడు, నశించేవాఁడు; 5. హారగలవాఁడు: హారి.

హారిద్రము. సం. వి. అ. పుం. 1 కడిమి*: చూ, హాలిప్రియము; 2. పసుపురంగు: చూ, వర్ణము. 6; విణ. 3. పసుపురంగుగలది: చూ, వర్ణము. 6.

హారీతము. సం. వి అ. పుం. 1 పచ్చపిట్ట: చూ, హారీతము 3; 2. కపటము: చూ, వ్యాజము. ౧ [ముని: చూ, సన్యాసి.

హారీతుఁడు సం. వి. అ పుం. హారీతుఁడను

హారువు దే వి. జోదమునందలివరిభావ: చూ, భావము

హార్దము సం. వి. అ న. 1 (హృదయమందుఁ బుట్టినది.) చెలిమి: చూ, స్నేహము. 1; 2 ప్రేమ-ప్రేముము కనికరము చూ,దయ.1. తద్వి —దాక్షిణ్యము, విరాళి, శూకము, సాంత్వము. (తె) మొగమాట-మొగమాట ము - మొగమోట-మొగమోటము - మోమో ట-మోమోటము - మొగవిచ్చే.

హార్యము. సం వి అ పుం. 1. గాండ్ర*: చూ, విభీతకము, విణ 2. హరింపఁదగినది.

హాల. సం వి. ఆ. (స్త్రీ). సారాయి. చూ, సుర.2.

హాలము సం. వి అ. పుం. నాఁగెలు: చూ, రూ-హాలము

హాలహాలము. సం వి. అ. పుం, న. రూ-హాలా హాలము. నలికండ్లపాము: చూ, సర్పము; 2 బల్లి: చూ, రూ-హాలాహాలము. 2; 3. ఒ కానొకవిషము: చూ, సంగరము. 6

హాలాహాలము. సం. వి. అ. పుం. 1. విషము. (రూ హాలాహాలము-హాలాహాలము-హాలహాల ము-హాలాహలము-హాలహలము-హాలహలము): చూ, సంగరము. 6. తద్విశేషములు -౧. ఒ కానొక విషము; ౨. ఇందుకు సంబంధించిన వానికి:— చూ, సంగరము. 6; 2. బల్లి: రూ- హాలహాలము, అంజనము, అండజము, కుడ్య మత్స్య, కుడ్యమత్స్యి, కోకము, గృహగోళ, గృహగోధిక, గృహగోలిక, గృహాలిక, గృ హోలిక, చికురము, జ్యేష్ఠ-దైవజ్ఞ, పల్లి,

ముసలి, హాలహాలము-హాలహాలము-హాలాహాలము. (తె) బల్లి. తద్వి.—౧. శకునములు చెప్పెడుబల్లికి.—(తె) గవుడు—గౌర గవులి—గౌలి; ౨. కాటుకబల్లికి.—అంజనాధిక, అంజనిక. (తె) కాటుకబల్లి; 3 తెల్లబల్లికి:—కుందుగ్రీవి, కుందుగ్రీవ (తె) తెల్ల బల్లి; పుం, న. 3. హాలాహలమను విషము: చూ, రూ-హాలాహలము. 1.

**హాలికము.** సం వి. అ. పుం. దుక్కిటెద్దు, సైరికము: చూ, వృషభము 1.

**హాలికుఁడు** సం వి అ. పుం రూ—హాలికుఁడు చూ, సేద్యకాఁడు.

**హాలుఁడు** సం. వి అ పుం. బలరాముఁడు చూ, హలాయుధుఁడు

**హాలుసాలు.** వా. వి. ఈసంవత్సరము: చూ, సంవత్సరము.

**హాలుసాలుమక్తా.** వా. వి. ఈసంవత్సరపుపంట.

**హాలెము.** దే వి అత్యంతము' చూ, మిటిమిటి.

**హావడి** దే వి రూ-హావళి ఆవడి చూ, విరత్తు.

**హావము.** సం వి అ పుం 1. భ్రూనేత్రాది వికారములచేత కొంచెము తెలియఁదగినమనోవికారము కిలకించితము—కిలికించితము. తద్వి.—గాంభీర్యము, అం 2: చూ, శృంగారచేష్టలు.

**హావళి.** దే వి చూ, రూ-హావడి.

**హాస.** దే వి, విణ క్రొత్త (ఆం, భా తృ. 23) 'కన్నియ-కన్నె-కన్య, క్రొత్త, మిహి (సం) అక్లిష్టము, అభినవము, అయాతయామము, ఆధునికము, నవము, నవీనము, నవ్యము, నూతనము—నూత్నము, ప్రత్యగ్రము, ముగ్ధ, శారదము.

**హాసము.** సం. వి. అ. పుం. 1: చూ, రూ-హాస్యము; 2 (జనులను నవ్వించేనది) హాస్యరసము. చూ, రసములు; 3. చూ, రసస్థాయీభావములు.

**హాసించు.** సం అ. క్రి. నవ్వు' చూ, పక్కిరించు. 3.

**హాసీలు.** వా. వి. పన్ను: చూ, సిస్తు.

**హాసువు.** సం వి. అ. న. దంతము: చూ, పల్లు. 1. తద్వి.—౧. పల్లునకు.—రదకము; ౨. ముందటిపల్లునకు — రాజదంతము; 3. ఏనుఁగుకొమ్మునకు.—చూ, హస్తి (౪౫-౫౭); ౪. మేఁకకొమ్మునకు —విషాణి, ౫. పందికోఱకు.—దంష్ట్రి, విషాణము. (తె) కోఱ, పందికోఱ; ౬ ఎద్దుగోనగువాని కొమ్మునకు:—(తె) కొమ్ము (చూ, పల్లు 1)

**హాస్తికము.** సం వి. అ. న ఏనుఁగులగుంపు: చూ, హస్తి

**హాస్యకరుఁడు.** సం వి౩' చూ, వికటకవి.

**హాస్యకరులు.** అం: చూ, సప్తాంగములు (చూ, అంగము. ౩)

**హాస్యగాఁడు.** మి. వి. శారదగాఁడు. (సం) కేళికీలుఁడు, కేళిశీలుఁడు, పరిహాసకుఁడు, వాసంతికుఁడు (తె) పరియాచేసుఁడు.

**హాస్యము.** సం. వి అ న 1. నవ్వు: రూ-హాసము, డ, స్మితి. (తె) అలరింత, ఇసిరింత, కేరింత, దిసంత, నగవు-నగు-నవు-నవ్వు-నౌ. తద్విశేషములు —౧ చూ, హాస్యములు; ౨ చిఱునవ్వునకు — ఉపహసితము, దరహాసము, మందస్మితము, మందహాసము, స్మితము. (తె) అల్లతినగవు, ఎలనవ్వు, చిఱునగవు-చిర్నగవు-చిర్నవ్వు-చిఱునవ్వు, ముసినగవు-ముసిముసినగవు-ముసిముసినవ్వు, లేనగవు; 3: అపహసితము-అపహాసము-అపహాస్యము; ౪. అనృతరసమువలనఁ బుట్టినవ్వు:—ఘుర్ఘురము; ౫. తలయాడించుచునవ్వెడు నవ్వు —ప్రికాళము; ౬. శిరఃకంపముతోఁ గూడిన నవ్వు:—ప్రహసితము; ౭: అట్టహాసము, ప్రహాసనము. (తె) పెదనవ్వు — పెద్దనవ్వు; ౮. లోలోనవవ్వు.—అంతర్హాసము,

ఉద్వర్తనము. (తె) లోనవ్వు; ౯. ఎత్తిపొడుచేమేనవ్వుటకు:—అప్పురితకము, సోత్ప్రాసము, సోల్లుంఠనము. (తె) ఎత్తిపొడుపు, దెప్పు; ౧౦: (తె) ఎకతాళి. (చూ, హాళి. 5.)

హాస్యములు. ఆం: స్మితము, హసితము, విహసితము, ప్రహసితము, అపహసితము, అతిహసితము. (6) (చూ, హాస్యము.)

హాసీలు. వా. వి. నవ్వు: చూ, సిస్తు. 1.

హాహా. సం. అవ్య: చూ, రూ-హా. 1-2.

హాహూఁడు. సం. వి. అ. పుం. ఒకానొక దేవగాయకుఁడు. (గానము చేయునప్పుడు హాయను శబ్దమును పలికెడువాఁడు): హుహువు-హూహూవు: చూ, సీకారి. (గానమే ధర్మముగాఁగలవారు గంధర్వులనియును గలదు.)

హాళి. దే. వి. 1. సంతోషము: చూ, హ్లాదనము; 2. కాంక్ష: శ్రద్ధ, శ్లాఘ, సమాసంజనము: చూ, వాంఛ; 3. ఉత్సాహము: చూ, యత్నము; 4. ఒయారము: చూ, విలాసము. 2; 5. ఎగతాళి: ఆట, ఎకతాళి-ఎగతాళి, ఎకిరింత-ఎక్కిరింత, కేరడము, కేళిణి-గేళిణి, కోడిగము-కోడిగెము, కోఱడము-గోరడము, గెగ్గలు-గేలి, తచ్చేన-త్రిచ్చేన, త్రిస్తరి, నగుఁబాటు-నవ్వుఁబాటు, నవ్వు, నవ్వుటాల(లు)— నవ్వులాట, పరాచికము-పరియాచికము- పరేచికము, పిసాళము, మందెమేలము, మేలము, వేలాకోలము- వేళంకోళము-వేళాకోళము, (వి. విణ) ఎకసకియము-ఎకసకెము-ఎకసక్కియము-ఎకసక్కెము-ఎకసెకియము-ఎకసెకెము-ఎకసెక్కియము-ఎకసెక్కెము-ఎక్కసకియము-ఎక్కసకెము-ఎక్కసక్కియము-ఎక్కసక్కెము-ఎక్కసెకియము-ఎక్కసెకెము-ఎక్కసెక్కియము-ఎక్కసెక్కెము. (సం. వ.) కేళిముఖము, క్రీడ, క్రీడము, ద్రవము, నర్మము, పరిహసనము, పరిహాసము-పరీహాసము, ప్రహసనము, బర్కారము, రాసము. (చూ, విలాసము.). తద్వి:- ౧. స్త్రీపురుషుల పరిహాసమునకు:- కౌతుకము, సహోటనము. (తె) సయాట-సయాటము, సయ్యట-సయ్యాట-సయ్యాటము; ౨. వేరలాటమునకు.—చూ, విలాసము. 1; 3. లీలకు.—(తె) సయాట_సయాటము-సయ్యట-సయ్యాట-సయ్యాటము; ౪. కందుకాదిక్రీడకు.—(తె) మందెమేలము, సయాట-సయాటము-సయ్యట-సయ్యాట - సయ్యాటము: చూ, విలాసము. 1-౪; వా. వి. 6. నిజాము దేశపు నాణెమునకుఁ బేరు: (చూ, బీజీ, కల్దారు. అనుబంధములో చూడుము.)



## హి

హి. సం. అవ్య. పాదపూరణమందు వచ్చెడి అవ్యయము. "అహంహియాస్యే నగరమ్" (తు-హి-చ-స్మ-హ-వై ఈయాఱును పాదపూరణమందు వర్తించును.)

హింగుది. సం. వి. ఈ. స్త్రీ: రూ_ఇంగుదము-ఇంగుది, క్రోష్టఫలము, తాపసతరువు. (తె) గార, తవసి*.

హింగునిర్యాసము. సం. వి. అ. పుం. 1. ఇంగువరసము; 2. వేఁప*: చూ, వేము.

హింగుపత్రి. సం. వి. ఈ. స్త్రీ: మరుపత్రి*.

హింగువు. సం. వి. ఉ. న.=ఇంగువ. 1. ఉగ్రగంధము, జంతుకము_జతుకము, దారవము, పింగ, బాహ్లికము_బాహ్లీకము, రామఠము, సహస్రవేధి, సూపధూపనము, సూపాంగము. (తె):—ఇంగువ; 2. ఇంగువ*: ఉగ్రగంధము, కేశరము-కేసరము, గౌరి, పిణ్యాకము, పృథువు-పృథ్వీ. (తె) ఇంగువ.* (ఇందలి పదములన్నియు 1-వ యర్థమునకుఁ జెందునని కొందఱు.)

**హింగుళము.** సం. వి. అ. పుం.=ఇంగిలీకము. రాగద్రవ్యవిశేషము: అగురువు, కపిశీర్షకము, కురువిందము, చూర్ణపారదము, జాతిలింగము, దరదము-దారదము, రంజకము, రంజనము, రసగర్భము. (తె. వ):—ఇంగలము-ఇంగిలికము-ఇంగిలీకము, కొండకావిరాయి. (చూ, సౌగంధ్యము. ౬.)

**హింగుళి.** సం. వి. ఈ. స్త్రీ: కంటకవృంతాకి, దుష్ప్రధర్షణి, బృహతి, బంటాకి, వార్తాకి, సింహి. (తె. వ) ములక-ములుక, మోళంగి.*.తద్విశేషములు:—౧: శ్వేతబృహతి. (తె) తెల్లములక; ౨: మహావార్తాకి. (తె) పెద్దములక; ౩. నేలములకకు.—(తె) నేలములక-నేలములగ-నేలమూలక, పిన్నములక, రాములక. (చూ, వాఁకుడు; చూ, సింహి. ౨.)*; ౪. కవ్రిములకకు:—(చూ, వార్తాకము. 1-౫). [నీరుగన్నేరు.*

**హింజలము.** సం. వి. అ. పుం. ఇలసము. (తె)

**హిండనము.** సం. వి. అ. న. 1. వ్యాపించుట, వ్యాప్తి: చూ, వ్యాపనము; 2: అఘూర్ణనము, ఘూర్ణనము, యంత్రము. (తె) జంతిరము-జంత్రము, తిరుగుడు-తిఱుగుడు, తిరుగుడుచీల, తిరుగుడునొక్కు-తిఱుగుడునొక్కు, మర-మఱ. తద్విశేషములు:— భ్రమణమునకు:-చూ, సంచారము. 1; 3. భ్రమణము: చూ, హిండనము. 2; 4. సురతము: చూ, సంయోగము. 1.

**హిండి.** సం. వి. ఈ. స్త్రీ. గౌరి: చూ, పార్వతి. 1.

**హిండితము.** సం. విశే. వ్యాపించినది: అగ్రగుణము, ఆకులము, చితము, వ్యస్తము, వ్యాప్తము. (తె) పొలవము. (తె) విశే. ఆకులత, అకులపాటు. (చూ, సంవృతము). తద్వి.— ౧. వ్యాపనముగలది:—(తె) పిసాళి; ౨. ఒకటితోనొకటి కలిసినది:—ఆకీర్ణము, సంకీర్ణము, సంకులము.

**హింతాలము.** సం. వి. అ. పుం.=ఈఁదాడు-గిఱుకతాడు*: కోశము, గర్భస్రావము, తృణరాజము, ప్రలంబము, లతాంకూరము. (తె) ఈఁదాడి(ఈదాఁడు)-ఈఁదు, గిరకతాడి-గిరకతాడు-గిఱుకతాడు. తద్విశేషములు:—౧: పిండి; ౨: అల్పాష్ఠి; ౩: కోలకర్కటిక; ౪: ఖర్జూరి, ఖర్జువు, గిరిపీలువు, పరూషి, మధుఖర్జూరిక, మృదుఫలము. (తె): చిట్టీఁత-చిట్టీఁదు; ౫: (తె) ఇండు, ఈఁత, ఈఁది, ఈఁదు; ౬. వృద్ధఖర్జూరమునకు.-అశ్వత్థత్వ; ౭. పేరీఁదుకు.—ఖరస్కంధ, ఖర్జూరము, గాతువు, చీర్ణపర్ణము, పరూషము, పాండువు, శోషణము, వికచము. (తె. వ) ఉబ్బలి, కజూరము-కజ్జూరము-కజ్జూరము (గజ్జూరము), పేరీఁదు; ౮. హింతాళఫలమునకు:—కిరిటి. (పైనఁజూపినపర్యాయపదములు శీర్షికలయినచోటుల "చూ, మధుఖర్జూరిక" అనిఁజూపఁబడెనుగానిపొరపాటున "మధుఖర్జూరిక" 1992 పొరటలో శీర్షికాపదముగఁజూపలేదు. గాన "మధుఖర్జూరిక" అనుపదము అనుబంధములోఁజూపఁబడినది. అక్కడ చూపవలసినవిషయమిచేట పొందుపఱుపఁ బడినది.)

**హిందూమతము.** అం: చూ, మతము. 7.

**హిందూమహాసముద్రము.** అం: చూ, సముద్రములు.

**హిందోళజభాషలు.** అం: వేసరి, భూతమంజరి, వృషమధ్యము, మధ్యవిత్తి, భిన్నవరాళి, గౌడి, మాళవవేసరి, చేవాటము, పింజలి. (9)

**హిందోళము.** సం. వి. అ. పుం. 1. ఒకానొక రాగము. (దీనిని శిశిరవసంతఋతువుల సంధిని పాడుదురు): చూ, స్వరము. 2; అం. 2: చూ, పురుషరాగములు.

**హింస.** సం. వి. ఆ. స్త్రీ. 1. చంపుట: అభిసర్జనము, అపాసనము, అభిమరము, అభిమా-

-వము, అయోధనము, అరంభము, అలంభము, ఉజ్జాసనము, ఉద్వాసనము, ఉన్మంథనము-ఉన్మంథము-ఉన్మాథము, ఉపసంహారము, కారణము, కారము, క్రథనము, క్షణనము, క్షుజ, ఘాతము, దండము, నికారణము, నిబర్హణము, నిరసనము-నిరాసనము, నిర్యాతనము, నిర్వాపణము, నిర్వాసనము, నిర్గ్రంథనము, నికారణము, నిషూదనము, నిస్తర్హణము, నిహననము, నిహింసనము, పరాసనము, పరిఘము, పరివర్జనము, పింజము, ప్రతిఘాతనము, ప్రమథనము, ప్రమాపణము, ప్రవాసనము, బంధనము, మారణము, వధము, వపువు, వర్జనము, విదారణము, విశరఘాతము, విశసనము, విస్రంభము, వ్యాపాదనము, శమనము, శరణము, శసనము, శేషము, సంజ్ఞపనము, సంజ్ఞప్తి, సంహరణము, సంహారము, సంహృతి, సమాఘాతము, సమాపనము, సాధనము, సూదనము, హననము, హత్య, హాని, హింసనము. (అవ్య.) ఆక్. (తె. వ) కొల, చెంపుడు, చేక్కాట, చోఁగరలాట, చిదుముట, జేమువు, తునుముట, తుంచుట, నుగ్గాట, పగదెంచుట, పరిమార్పు, పించెపుడపు-పీఁచెపుడపు, పొరిగొనుట, బారి, బిల్కుమార్పు, వెంపర, సదమదము, సదసద తద్వి శేషములు:— నిద్రించునపుడు శత్రువులపైఁబడి చెంపుట:—అవస్కంధము, సౌప్తికము. (తె) మ్రుచ్చిలిపోటు; 2. దొంగతనము: చూ, హరణము. 1; 3. బాధించుట: చూ, శోకము; 4. పాపము: చూ, వృజినము. 1; అం. 5: చూ, అజ్ఞానదాయకములు. (హింసము అనికొందఱు.).

హింసకుఁడు. సం. విణ. హింసించువాఁడు: ఉన్మాథుఁడు, కషి, కష్టకారకుఁడు, కుథాకువు, కుహాకువు, క్రూరుఁడు, క్షుద్రుఁడు, ఘాతుకుఁడు, నృశంసుఁడు, పాపుఁడు, పీడాకరుఁడు, బాధకుఁడు, మారకుఁడు, హింసకుఁడు. (తె. వ) కనుకుట్టు, నచ్చేకాఁడు, మాకుక్కకొయ్య, వల్లడికాఁడు, వేసరి. తద్వి.—౧. చెంపువానికి.—(తె) మూవకాఁడు, మారి; ౨.నలుకువానికి.—కుట్టకుఁడు,(మి)ఛేదించువాఁడు. (తె) నలుకువాఁడు; 3: చూ, వ్యాధుఁడు. 2.

హింసనము. సం. వి. అ. న. 1. చెంపుట: చూ, హింస. 1; 2. బాధించుట: చూ, శోకము.

హింసాకర్మము. సం. వి. న్. న. హింసయేఫలముగాఁగలిగిన యథర్వణవేద విహితమైన హోమాదికర్మము: కార్మణము, మూలకర్మము. (తె) చిల్లింగి.

హింసించు.సం.స.క్రి.1.చెంపు: చూ, సంహరించు. 2: కారించు, పీడించు, బాధించు, విషమించు, వేధించు. (తె) ఉడికించు-ఉడికిలించు, ఏఁచు, కక్కసపెట్టు, కక్కసించు, కతిలపెట్టు, గాసిఁబెట్టు, చెకపికలాడు, తల్లడపెట్టు, నొంచు, నొగులుచు-నొగుల్చు, నొప్పించు, పసగరగొను, పిరువీఁకుసేయు-పిరువీఁకులుసేయు, పీఁకిపిండెట్టు, పొ్రము, వెంపరలాడు, సతాయించు. తద్వి.—౧. (ని) బాధపఱుచు, సంకటపఱచు; ౨: (మి) ఆతుసరపెట్టు. (తె) తొందరచేయు,నచ్చుపెట్టు; 3: (తె) బారిమసరు, వెంపరలాడు.

హింసితము. సం. విణ. బాధింపఁబడినది:—అక్షతము, అర్దితము, కీర్ణము, కృతము, ప్రతిపన్నము, బాధితము, విద్ధము, వేధితము. తద్వి.—౧. బాధించునది:—బాధకము. (తె) గొడ్డగము. (చూ, క్రూరము 9, కర్కశము); ౨. బాధింపఁదగినది:—బాధ్యము.

హింస్ర. సం. వి. అ. స్త్రీ. 1. నల్లయుప్పిశాక చూ, లవణి; విణ. 2. చెంపునది: ఘస్మరము,

శరారువు, శార్వరము, సమాపకము, సూదనము. తద్వి.— ౧. చంపుటకు.— చూ, హింస. 1; ౨. చంపఁబడినది:—చూ, సూదితము.

• హింస్రువు. సం. విశ. స్వభావముచేతనే చంపువాఁడు: ఘాతకుఁడు, శరారువు.

హిక్క. సం. వి. అ. స్త్రీ. 1.=ఎక్కిలి (వైఖర్యమునఁబుట్టునది. దప్పి లోనగువానిచే గలుగు తెవులు.): అనుబంధ, క్షవధువు, విదాహము. (తె) ఎక్కిలి-వెక్కిలి-వెక్కిలి-వెక్కిలి-వెక్కిలి- వెక్కిలి - వెక్క-వెక్కు; 2 పైఁడికంటియనుపక్షి: చూ, పకిసంఘుఁబులుఁగు

• హిజోరు. దే. వి: చూ, రూ. ఇజోరు.

హిజిరి. వా. వి. మహామ్మదీయశకము.

హిజ్జలము. సం. వి. అ. పుం. రూ-ఇజ్జలము ఎఱ్ఱగన్నేరు*: చూ, హయమారకము.

హిడింబజిత్తు. సం వి. త్. పుం.భీమసేనుఁడు: చూ, వృకోదరుఁడు.

హిడింబారమణుఁడు. సం. వి. అ. పుం. అంజనేయుఁడు: చూ, వానరము.

హితకారి. సం. వి. ఇ. పుం.=ఇతకరి: క్షముఁడు, హితుఁడు. (తె) ఇతకరి-ఇతవరి, ఇతవుఁడు, హితవుఁడు: చూ, స్నేహితుఁడు

హితము. సం. విశ. 1. వెనుకటికి మేలుచేయునది: ఆశీస్సు. (తె) మంచిపని: విశ. 2. ధరింపఁబడినది: గృహీతము, ధృతము.తద్వి.- ధరింపఁదగినది:— ధర్తవ్యము, ధార్య; 3.పోయినది: అతీతము, అపగతము, అభ్యతీతము, గతము, యాతము, వీతము. తద్వి:—వ్రిగతము, విగతము; 4.=ఇతము. హితవైనది, సమర్థము: చూ, స్నేహము. 1; అ. న. 5. చెలిమి: చూ, స్నేహము. 1.

హితవగు. మి. అ. క్రి: చూ, సాయించు.

హితవచనము. సం. వి. మంచిమాట, కల్యము, ఆరోగ్యము: చూ, శబ్దము. 2.

హితవరి. వై. విశ. (హితవు + అరి)=హితకారి: చూ, హితకారి.

హితవు. వై. విశ.=హిత. రూ-ఇతవు-ఇతము. పథ్యము, హితవుకలది: చూ, స్నేహము.1.

హితవుఁడు. వై. విశ.=హిత: చూ, హితకారి.

హితుఁడు. సం. విశ =హితవుఁడు.—వై—

హితావళి. సం. వి. ఈ. స్త్రీ. మిష్టమనుమందు: చూ, మందు. 1. [సుమంగళి.

హిమ. సం. వి. ఆ. స్త్రీ పాలకూర*: చూ,

హిమకరుఁడు. సం. వి. అ. పుం. చంద్రుఁడు: చూ, హిమాంశువు. [రిక్క.

హిమదీధితి. అం. మృగశీర్షానక్షత్రము: చూ,

హిమద్యుతి. సం. వి. ఇ. పుం: చూ,హిమకరుఁడు.

హిమగుప్తము. సం. వి. అ. పుం. పెద్దవేము*: చూ, వేము. [చూ, హిమము.1.1-౧.

హిమని. సం. వి. ఈ. స్త్రీ రూ—హిమాని:

హిమము. సం. వి. అ. న. 1.=ఇగము-ఇవము. మంచు: అవశ్యాయము, ఇంద్రాగ్ని, ధూమము, ఋూ, ఖజలము, ఘనశాజలము,తుషము, తుషారము, తుహినము,నిహారము_నీహారము, ప్రాలేయము, మహిక-మిహిక,రజనీజలము, పరంధకము, హిమని-హిమాని, హిమిక. (తె.ప): ఇగము-ఇవము, ఈము, పొగమంచు, మంచు. తద్వి.—౧. మంచుసమూహమునకు.—కుహేళిక, ధూమిక, హిమని-హిమాని, హిమసంహతి. (తె) మూడమంచు; ౨. పిడుగునకు:—భిత్తిక: చూ, పిడుగు; 3: చూ, చలిపిడుగు; 2. చందనము: చూ, వాసన. 1: విశ. 3. చల్లనిది: అనుష్ణము, జడము, తుషారము, శిశిరము, శీతము, శీతలము, సిరము, సుషిమము.

హిమకరుఁడు. సం. వి. అ. పుం. చలివెలుఁగు: చూ, హిమాంశువు.

హిమగ్రస్తుఁడు. సం. విణ. మంచుచేతఁ గొట్టఁబడినవాఁడు: జడుఁడు. [కరుఁడు.

హిమధాముఁడు. సం. వి. న్. పుం: చూ, హిమ

హిమవంతము. సం. వి. త్. పుం. 1. మంచుకొండ. (మంచుగలిగినది. ఇది కింపురుషవర్గమునకు దక్షిణమందు మేరయైయుండునది.): చూ, పర్వతము; అం. 2: చూ, కులపర్వతములు; 3: చూ, వర్షపర్వతములు.

హిమవత్పర్వతము.—పై— [చూ, సిరము.

హిమవాలుక. సం. వి. అ. స్త్రీ. కర్పూరము:

హిమసంహతి. సం. వి. ఈ. స్త్రీ. హిమాని. చూ, హిమము. 1. [సలిలము.

హిమాంబువు. సం. వి. ఉ. న. పన్నీరు: చూ,

హిమాంశువు. సం. వి. ఉ. పుం. చంద్రుఁడు (చల్లని కిరణములు గలవాఁడు): అంశుమంతుఁడు, అత్రిజాతుఁడు, అత్రినేత్రభువు, అబ్జారి, అబ్జుఁడు, అబ్ధిజుఁడు, అబ్ధినవనీతుఁడు, అమతి, అమృతసర్గముఁడు, అమృతాంశువు, అకలంకువు(ఁడు), ఆత్రేయుఁడు, ఇందుఁడు, ఇభుఁడు, ఈరుఁడు, ఉడుపుఁడు, ఉద్గీధుఁడు, ఊ, ఏకత్రింశుఁడు, ఏణతిలకుఁడు, ఓషధీశుఁడు, ఔపగ్రస్తికుఁడు, కంఠీరవుఁడు, కలాదుఁడు, కలానిధి, కలావతి, కలాపుఁడు, కలాపూర్ణుఁడు, కలాభృత్తు, కళానిధి, కుముదబాంధవుఁడు, కుముదినీపతి, కుముదేశుఁడు, కువలయప్రియుఁడు, కైరవి, కైశికుఁడు, కౌముదీపతి, క్లేదుఁడు—క్లేదువు, క్షపాకరుఁడు, క్షపాపతి, క్షీరాబ్ధిజుఁడు, క్షీరాబ్ధితనయుఁడు, క్షీరోదనందనుఁడు, ఖగుఁడు, ఖచమసుఁడు, గోపతి, గోవు, గౌరుడు, గ్రహరాజు, ఘూమాఁడు, చ, చందిలుఁడు, చందిరుఁడు, చంద్రమసుఁడు, చంద్రుఁడు, చిత్రాటీరుఁడు, చిత్రేశుఁడు, ఛాయాభృత్తు, ఛాయామృగధరుఁడు, జయంతుఁడు, జర్ణుఁడు, జలజుఁడు, జీమూతుఁడు, జైవాతృకుఁడు, జ్యోతి, తపనుఁడు, తమోనుత్తు—తమోపహత్తు, తమోఘ్నుఁడు, తమోపహుఁడు, తారాపీడుఁడు, తిథిప్రణి, తుంగీపతి (తుంగీశుఁడు), తుహినకరుఁడు, త్రినేత్రచూడామణి, ధ, దక్షజాపతి, దశాశ్వుఁడు, దర్శవిపత్తు, దాక్షాయణీపతి, దాక్షాయణీరమణుఁడు, దోషాకరుఁడు, దోషాచరుఁడు, ద్విజపతి, ద్విజరాజు, నక్షత్రేశుఁడు, నారాయణుఁడు, నిశాకరుఁడు, నిశాపతి—నిశిపతి, నిశామణి, పక్షచరుఁడు, పక్షజన్ముఁడు, పక్షజుఁడు, పర్వధి, ప్రహరేమి, మ, మృగపిప్లుఁడు, మృగాంకుఁడు, యజ్వపతి, రజనీకరుఁడు, రాజరాజు, రాజు, రాత్రిమణి, రోహిణీశుఁడు, వరాళి, వలక్షగుఁడు, వికసుఁడు, విధువు, విబుధుఁడు, విరోచనుఁడు, శశధరుఁడు, శశి, శశాంకుఁడు, శీతకరుఁడు, శుభాంశుఁడు—శుభాంశువు—శుభ్రమాంసుఁడు—శుభ్రాంశుఁడు—శుభ్రాంశువు, శ్వేతవాహనుఁడు, సముద్రనవనీతుఁడు, సింధునందనుఁడు, సిప్రుఁడు, సుధాంగుఁడు, సుధాంశువు, సుధాకరుఁడు, సోముఁడు, స్వచమసుఁడు, హరి, హిమకరుఁడు, హిమద్యుతి. (తె. వ):—ఎవఁగందు, కందుగలదుండగీఁడు, కడలిమీఁగడముద్ద, కడలివెన్న, కజివేల్పుడాకన్ను, కలకంటుతలమానికము, కలకంటుతలయేలు, కలువరాయఁడు, కలువవిందు, కవపుల్గుదాయ, చందమామ—చందురమామ, చందు, చందురుఁడు, చలివెలుఁగు—చలివెల్గు, చలువజోతి, చలువఱేఁడు—చలువలఱేఁడు, చాటుబోటులబావ, చీఁకటిమిత్తి, చీఁకటిపెరువిత్తు, చుక్కలగమికాఁడు, చుక్కలదొర,

చేకల్వలఱేఁడు, చెంగలువసెచ్చెలి, జక్కవగొంగ, జక్కవకవవిర్వు, జెడదారికన్నావ, జాబిలి-జాబిల్లి, జింకతాలుపరి-జింకతాలుపు, తపసికన్నావ, తమ్మిపగతుఁడు, తమ్ములపగవాఁడు, తలమగరాతురాయి, తొగచెలికాఁడు, తొగఱేఁడు, తొగవిందు, నిసివెలుఁగు, నీరుపుట్టువు, నెత్తమ్మిదిమ్మలనిదురమందు, నెల, పంటపైరుల దొర, పదార్వెల్లదొర, పయిరులయేకిమీఁడు-పైరులయేకిమీఁడు, పాలకడలివెన్న, పాల్కడలిపట్టి, పుట్టుకచేల్వజోతి, పెనుకాఁకరాజోదు, పొద్దుజంట, పొద్దుజోడు, పొద్దుజోడుకోడె, బిత్తరిజింకదాల్పు, బూతులపామి, మందురా, మరుమామ, మామమామ భావ, ముక్కంటితలపువ్వు, మున్నీటిపట్టి, మునుచీఁకటులవిచ్చుమొగ్గ, రాజా, రిక్కలవంటు, రేజవరాలిమగఁడు, రేజోతి, రేదొర, రేపాలఁతిమగఁడు, రేయివెల్గు-రేవెలుఁగు-రేవెల్గు, రేఱేఁడు, లచ్చియన్న, లచ్చితోనెకమకన్ను, లేటిమైగలమేటి, వలివెలుఁగు-వలివెల్గు, వెన్నముద్ద, వెన్నునెడమకన్ను, వెన్నెలగుత్తి, వెన్నెలరాయఁడు, వెలివెల్గు, వేలుపులబోనము, సిరియన్న. తద్విశేషములు:—౧. బాలచంద్రునకు:—(తె) నెలకూన, నెలవంక; ౨:చూ, పున్నమ. [వంతము.

హిమాచలము. సం. వి. అ. పుం: చూ, హిమ

హిమాని. సం. వి.ఈ.స్త్రీ: చూ, రూ—హిమని.

హిమాలయము. సం. వి. అ. పుం. శీతనగము: చూ, హిమవంతము. (చూ, పర్వతము). తద్విశేషములు:— ౧. కొండకు:—భూధరము, మరువు, వృత్రము; ౨. వెండికొండకు:—వజ్రాలయము, వీర, శ్వేతము(చూ, పర్వతము౯.); ౩. వరుణపర్వతమునకు.—వరుణము; ౪: వింధ్య. (తె) వింజేము (చూ, పర్వతము. ౨౯.); ౫. ద్రోణపర్వతమునకు.(తె) మందుమల(చూ, పర్వతము౧౯); ౬. క్రౌంచపర్వతమునకు.—మాల్యవంతము (చూ, పర్వతము౧౪); ౭. మేరు పర్వతమునకు.— రత్నసానువు, సురాలయము(చూ, పర్వతము ౨౨); ౮. శ్రీఘట్టము, శ్రీశైలము.(తె) సిరిగట్టు; ౯. సహ్యము; ౧౦. కుమారస్వామికొండకు:—(తె) సామిమల; ౧౧. పర్వతశిఖరమునకు.—(తె) పేటు, కోరు(చూ, శిఖరము 1); ౧౨. పర్వతమునందు పుట్టినది:— (విశే) పార్వతీయము; ౧౩. పర్వతసంబంధమైనది:— (విశే) పార్వణము; ౧౪. కొండనడుమునకు.— మేఖల(చూ, పర్వతము౧౭); ౧౫. కొండకొత్తమునకు.—వప్రము, సానువు(చూ, పర్వతము ౧౩.); ౧౬: రోహణము.

హిమావతి. సం. వి. ఈ. స్త్రీ. రెడ్డివారినానబ్రాలు*: చూ, స్వర్ణక్షీరి.

హిమాహ్వయము. సం. వి. అ. న. కర్పూరము: చూ, సిరము. [హిమము. 1.

హిమిక. సం. వి. అ. స్త్రీ. మంచు: చూ,

హిరణ్మయము. అం: చూ, వర్షములు.

హిరణ్యగర్భము. అం: చూ. మహాదానములు.

హిరణ్యగర్భుఁడు. సం. వి. అ. పుం. (గర్భమందు హిరణ్యముగలవాఁడు) నలువ: చూ, బ్రహ్మ. 1.

హిరణ్యము. సం. వి. అ. న. 1. బంగారు: చూ, లోహము. 1; 2. మాడ: సువర్ణము, నిష్కము. (తె) మాడ, అరవరా, సొన్న—సొన్నము—సొన్నా. తద్వి.— నూటయెనిమిదిమాడలకు.—నిష్కము(చూ, సువర్ణములు); 3. ధనము: అర్థము, ఆదాయము, ఋక్థము—రిక్థము, ఋూ, కటప్రవము. గుహిలము, గోత్రము, గ్రంథము, జ్యోతి, ద్యుమ్నము, ద్రవిణము, ద్రవ్యము, ధనము, సీతము, పణము, భోగము-భోగ్యము, మాత్ర, రొొక్క

ము, రుక్మము, రై, రోకము, వసువు, వస్నము, వామము, విత్తము, విధానము, విభవము, సాధనము, సారము, సువర్ణము, స్వత్వము, స్వము, స్వాపతేయము. (తె):— ఆస్తి, ఒడమి-ఒడమె, కాసు, చౌకట్టు, డబ్బు, ధనము, దస్సు, నగదు, నెలగ, పయికము-పైకము, పయిఁడి-పైఁడి, పసిఁడి, పింగు, ముడువు, మొల్లము, రూక, రొక్కము, రో, లవక, లిబ్బి, విడిముడి, సొత్తు, సొమ్ము. తద్విశేషములు:— ౧. ఆర్జితవిత్తమునకు:— (తె) పడవు; ౨. దాఁచుకొన్నసొమ్మునకు:— కుండము.(తె) చిలువాసము, దాఁపురము. (చూ, లిబ్బి, వంటసాల, విత్తము.); ౩. దొంగసొత్తునకు:— లుప్తము-లోప్తము-లోప్త్రము; ౪. కొనుటకిచ్చినసొమ్మునకు:— (తె) కొనుమొదలు; ౫. మంచి నడవడికకు పూఁటగాఁగట్టిన ధనమునకు:-(తె) టీవు; ౬. రైతులులోనగువారివలన కోఁగుచేసిన సొమ్మునకు:. (తె) దస్తు; ౭. వసూలుచేసినసొమ్మునకు: (తె) బస్తు; ౮. మృత్పాషాణాదివస్తువునకు:- అర్థము; ౯. పంచుకొనఁదగిన తండ్రిసొత్తునకు:- దాయము; ౧౦. చేతివెలకు:-(తె) నగదు, రొక్కము; ౧౧. వెచ్చపు సొమ్ము వందుకూడఁబెట్టినధనమునకు:-(తె) సిద్దాయము; ౧౨. మెట్టమొదట సరకు అమ్మగా వచ్చినసొమ్మునకు:- (తె) బోణి; ౧౩. గోధనమునకు: (తె) సొమ్ము; ౧౪. స్త్రీధనమునకు:— సౌదాయికము; 4. గవ్వ: చూ, సంకు. 1; 5: చూ, రేతస్సు. 1; అం. 6: చూ, దానములు.

హిరణ్యరేతసుఁడు, సం. వి. స. పుం. 1. అగ్ని (హిరణ్యమేరేతస్సు గాఁగలవాఁడు): చూ, వహ్ని. 1; 2: చూ, సూర్యుఁడు.

హిరణ్యరేతుఁడు. సం. వి. స. పుం.— పై —

హిరణ్యవాహము. సం. వి. అ. పుం. శోణనదము, శోణము: చూ, సముద్రము.

హిరలి. సం. వి. ఈ. స్త్రీ. నల్లయుప్పు*: చూ, లవణి. 2.

హిరుక్. సం. అవ్య. పాయుటయందువర్తించును.

హిలమోచిక. సం. వి. ఆ. స్త్రీ: చూ, రూ- హిలమోచిక *. (హిలమోచి అనియు.)

హిహంకము. సం. వి. అ. పుం. దేహముముడుఁచుకొనినపిల్లి: చూ, మార్జాలము.

హిహీ. దే. అవ్య. ఇసీ-ఇహీహీ: చూ, హాహా.

## హీ

హీ సం. అవ్య. ఆహో. ఆశ్చర్యార్థకము: చూ, వింత. 1.

హీనతానములు. అం: చూ, తానములు.

హీనమగు. మి. అ. క్రి: చూ, ఉలివడు.

హీనము. సం. విశే. 1. తక్కువైనది: అంత్యము, అణకము, అధమము, అధరము, అపకృష్టము, అర్వము, అవద్యము, అవమము, ఊనము, కంకరము, కచ్చరము, కనీసము, కాండము, కుత్సితము, కుపూయము, క్షామము, క్షితము, క్షీణము, ఖర్వము, ఖలము, ఖేటము, గర్హ్యము, చేల-చేలము, నికృష్టము, నైచ్యము, వ్యతుము, న్యూనము, పరిక్షీణము, యాప్యము, (అవ్య) అను. (తె. వ):—(వి) అడుగు—అడ్గు, అసదు, ఆలి, ఈరు, కడ, కనీసము, కొలుకు, కీడు, చిలిపి, తున్న, దాల్బ, నాలి, పిచ్చె, బీడు, లాలూచి. (విశే) కొలుదు, కుక్క, కుచ్చితము, కుటిల, కూశతనము, కైలాటము, గొంటు, చెనఁటి-చెన్నఁటి, టకటొంకు, నాతి, పలుచే, పిదప, పొచ్చెము, పాటిపాటి, మందము, మట్టము, మసలిక, ముత, మెదుక, మెదుపు, లొచ్చె, లొజ్జె, హెచ్లితి; 2. దూఁదగినది: జఘన్యము, దూష్యము, నింద్యము, మ్లానము, రేఫము, వక్తవ్యము, వాచ్యము. (తె)

అగడు, పాచ్చెము, రట్టడి-అట్టడి-రట్టు.అట్టు.తద్వి:-మోఱ(నిందింప)ఁబడినది:-అధిక్షిప్తము, అవగీతము, అవధ్వస్తము, గర్హితము, నికృతము, పురస్కృతము; 3. విడువఁబడినది: అపనీతము, అవధ్వస్తము, ఉజ్ఝితము, ఉత్సర్జితము, ఉత్సృష్టము, కిశోరరము, కీర్ణము, త్యక్తము, త్యజితవంతము-త్యాజితవంతము, ధుతము-ధూతము, నిర్ధూతము, నిర్వ్యాధము, నిస్తుషితము, పరిమ్యుతము, పరిత్యక్తము, పరివర్జితము, పరిహృతము, ముక్త-ముక్తము, మీఢము, యాతయామము, రహితము, విరహితము, విధుతము-విధూతము, సముజ్ఝితము. (తె) తొలఁగింపు, మినహాయింపు. తద్వి-౧. విడువఁబడనిది:-అవిముక్తము; ౨. అనుభవించి విడువఁబడినది:-యాతయామము; 3 విడువఁదగినది:-త్యాజ్యము, దేయము, పరిత్యాజ్యము, పరిహార్యము-పారిహార్యము, వర్జనీయము, వర్జ్యము, విసర్జనీయము, హేయము; ౪: చూ, వాంతము.2.

హీనుఁడు.సం.విశ తక్కువపడినవాఁడు: అనముఁడు, అధరుఁడు, అపశదుఁడు-అపసదుఁడు, అర్వానుఁడు, అల్పుఁడు, అపటువు, ఇరుఁడు, ఇత్వరుఁడు, కటుంటుకుఁడు, కటుఁడు, కనిష్ఠుఁడు, కనీయుఁడు, కీచకుఁడు, కూరదృక్కు, క్షుద్రుఁడు, క్షుల్లకుఁడు, క్షోధిష్ఠుఁడు, ఖలుఁడు, ఖుల్లకుఁడు-ఖుల్లుకుఁడు, ఖేటుఁడు, గర్హ్యుఁడు, గోనసుఁడు, చపలుఁడు, చేలుఁడు, జంబుకుఁడు, జఘన్యుఁడు, జఘన్యజుఁడు, జాల్ముఁడు, నిహీనుఁడు, నీచ-నీచుఁడు, న్యక్షుఁడు, పాపుఁడు, పామరుఁడు, పిశునుఁడు, పుల్కశుఁడు-పుల్కసుఁడు, పృథగ్జనుఁడు, ప్రాకృతుఁడు, మందుఁడు, యాప్యుఁడు, వివర్ణుఁడు, శక్లుఁడు, శ్లథుఁడు. (తె. ప) అనద, కడ, కించే-క్రించే-క్రించేఁడు, కొంచెకాఁడు, కొద్దివాఁడు, గొఱకు, చిల్లరకాఁడు, తక్కువవాఁడు, దూబ, ద్రొబ, నీచే, పాదలి, పెయ్య-పేయ, ప్రొద్యాకుఁడు, లుల్లిగాఁడు, వెలితిమానిసి, సన్నగాఁడు-సన్నపుగాఁడు, హాసదు. తద్వి.-పౌరుషకు.-గోండుఁడు.

హీనోపమము. అం: చూ, అర్థదోషములు.

హీర. సం. వి. ఆ. స్త్రీ. 1. చీమ: లత, లూతః చూ, పిపీలిక; 2. లచ్చి: విచర్చిక, శమ. (తె) సీ: చూ, లక్ష్మి. 1.

హీరకుఁడు. సం. వి. అ. పుం. ముక్కంటి: చూ, శివుఁడు.

హీరము.సం.వి.అ.పుం.వజ్రము: చూ, రత్నములు.

హీరింగు. వా. వి. వాయిదా. (హియరింగు.)

హీలమోచి. సం. వి. ఈ. స్త్రీ: చూ, చెవ్వేలి. తద్విశేషములు:-పుల్లబచ్చేలికి:-భేదము, వనస్థ, వరుణనూరణ-వరుణనూరణము, వల్లి. (తె) వెత్తిబచ్చేలి *.

హీలమోచిక. సం. వి. ఆ. స్త్రీ: రూ-హీలమోచిక. (తె):-చిలుకూర-చిలుకకూర-చిల్కకూర. *. (దీనినే ముల్లంగి అని కొందఱు: చూ, హస్తికంద.)

## హు

హుం. సం. అవ్య. 1. ఊహాయందువర్తించేను: వితర్కము, వివేకము: చూ, రూాచన; 2. ప్రశ్నార్థకము: చూ, సవాలు; 3. రోషమందువర్తించేను: చూ, రోషము; 4. వెదరించేటయందు వర్తించేను: చూ, వెఱపు.

హుంకరించే. సం. అ. క్రి. హుమ్మనిధ్వనించే: చూ, కల్దించే.

హుంకారము. సం. వి. అ. పుం. 1. హుమ్మను ధ్వని: చూ, స్వరము. 2; 2=ఊంకర, ఊం కొట్టుట. (సం) హుంకృతి.

హుంకారించు. సం. అ.క్రి. హుంకారముచేయు.

హుంకృతి. సం. వి. ఇ. స్త్రీ. 1-2: చూ, హుంకారము. 1-2; అం. 3: చూ; రతిధ్వనులు.

హుండి. వా. వి. రూ-హుండీ. 1. వెంటనే సొమ్ము చెల్లించుము అనెడి పత్రిక: చెక్కు; 2. దేవళములలో ముడుపులువేయు డిబ్బి.

హుండీ. వా. వి.—పై.—

హుకుము. వా. వి. 1. ఆజ్ఞ; 2. అధికారి యాజ్ఞాపత్రము. "హుకుంతాబే."

హుజూరు. వా. వి. సముఖము, సమూఖము.

హుటాహుటి. దే. వి. 1. గమన వేగము; చూ, స్యదము; 2. వడి: చూ, స్యదము; విశే. 3. వేగవంతము; చూ, స్యదము.

హుడుక. సం. వి. ఆ. స్త్రీ. 1.=ఉడుక. డుబుడక్క: చూ, వీణె; వై.వి.(1)=హుడుక్కా: చూ, హుడుక. 1.

హుడుకము. సం. వి. అ. పుం.—పై.—

హుడుకు. వై. వి.=హుడుక్కము.—పై.—

హుడుక్క. సం. వి. ఆ. స్త్రీ. 1—పై.—; అం. 2: చూ, ఆనద్ధవాద్యములు.

హుడుక్కము. సం. వి. అ. పుం.—పై.—

హుడువు. సం. వి. ఉ. పుం. మగగొఱ్ఱె: చూ, మేషము. 1. తద్వి.—కొండ గొఱ్ఱెకు.—రోహిషము (చూ, మేషము 1)

హుతభుక్కు. సం. వి. జ్. పుం. 1. అగ్నిహోత్రుఁడు: చూ, వహ్ని. 1; స్త్రీ. 2.కృత్తిక: చూ, రిక్క.

హుతభుక్ప్రియ. సం. వి. ఆ. స్త్రీ. అగ్నిభార్య, స్వాహ, ఆగ్నాయి: చూ, భార్య.

హుతము. సం. విశే. హోమముచేయఁబడ్డది: చూ, ఇష్టము. 7. తద్వి.—హుతశేషమునకు:—పురోడాశము.

హుతవహుఁడు. సం. వి. అ. పుం: చూ, హుతభుక్కు.

హుతాశి. సం. వి. ఈ. స్త్రీ: చూ, హుతభుక్కు.

హుతాశనుఁడు. సం. వి. అ. పుం.—పై.— తద్వి.—జ్వాలకు.—శిఖ.

హుతాశుఁడు. సం. వి. అ. పుం.—పై—

హుమా. దే. వి. రూ-హుమాయి. గుడ్లగూబ చూ, హాయకము. [178.

హుమాయి. దే. వి.—పై.—ఉ, రా. 2, అ.

హురుమంజి. దే. వి.—మౌక్తికము: చూ, రత్నములు. తద్వి.—గుః— చూ, పూస. 1-2-3-4; 2. రంధ్రముగల వస్తువు:— (తె) పూస (చూ, పూస. 5); 3. తాళపు బూసకు:—(సం) సగరము.

హురుమత్తు. దే. విశే. గొప్ప, పెద్ద. రూ-హుర్మత్తు-హుర్మత్తు: చూ, సుర. (3)

హురుముంజి. దే. వి. రూ- హుర్ముంజి- హురుముంజీ. ఒకదేశము: చూ, దేశములు.

హురుముంజీ. దే. వి. —పై—

హుర్ముంజి. దే. వి.—పై.—

హుర్మత్తు. దే. వి: చూ, రూ- హురుమత్తు.

హుర్మత్తు. వా. వి.—పై.—

హుషారు. వా. వి. 1: బందోబస్తు, జాగ్రత్త; 2. కనువిప్పు: చూ, మేలుకోలు; 3. హెచ్చరిక (హుషారుఅనియు.)

హుహువు. సం. వి. ఉ. పుం. రూ-హూహువు. ఒక గంధర్వుఁడు: చూ, పిశాచి.

హుళక్కి. దే. వి. రూ—హుళికి-హుళిక్కి—హుళ్లి. 1. అబద్ధము: చూ, వితథము; 2. అసత్యము: చూ, వితథము; 3. రూ-ఉళక్కి. అభావము: చూ, శూన్యము. 1.

హుళికి. దే. వి.—పై.—

హుళిక్కి. దే. వి.—పై.

## హూ

హూ. దే. వి. అపులించుట యందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూ.

**హూణము.** సం, వి, అ. పుం. చూ, దేశములు.

**హూతము.** సం. విణ. పిలువఁబడినది, ఆహూతము: చూ, సంబోధనము. 1-౨.

**హూతి.** సం. వి. ఇ. స్త్రీ. రూ-సంహూతి. పిలుపు: చూ, సంబోధనము.

**హూరేణావు.** సం. వి. ఉ. పుం: చూ, రాజార్హము.

**హూహువు.** సం. వి. ఊ. పుం. హూహూయనిపాడెడి ఒకదేవగాయకుఁడు: చూ, సీకారి.

**హూహూ.** దే. వి. చేతియందగు ధ్వన్యనుకరణము. భాగ. 4, స్కం. 618. తద్వి.— అమ్మత్యా, అనురునురు-అన్నురు, అవురు, ఇన్నా, ఇహిహీ, ఉచే క్కు,ఉచ్చిచ్చిరె-ఉచ్చిచ్చిరే, ఉడుకుట, ఉట్లు, ఉల్లల, ఉనురునురు-ఉనురు-ఉన్ను - ఉన్నురు_ఉనూరు_ఉన్నురున్నురు, ఓంబాయి, కకకకలు, కచిక్కు, కటకట, కటపెట, కటుక్కు, కటిల్లు, కతుక్కు, కనకన, కరకర-కఱకఱ, కలుక్కు, కలకల, కలుక్కు, కళపెళ, కవకవ, కవ్వోమూ, కాండ్రి-కాండు్రి, కావు, కికకిక-కికాకిక, కిచేకిచే, కిటకిట, కిఱకిఱ, కిట్లు, కిలకిల, కిసకిస, కిసాలున, కీఁచు, కుతకుత, కులకుల, కే, కై, కొకొక్కొరొకో-కొక్కొరొకో, కో, కోవు, కోహో, క్రింగు, క్రేయో, క్రేవు, ఖంగుఖంగు, గడగడ-గణగణ-గనగన, గణిల్లు, గబాలు, గబీగుబీ, గబీలు, గమగమ, గమ్మత్తు, గఱగఱ, గట్లు, గలగల-గళగళ, గల్లు-గల్లుగల్లు, గింగురు, గిజిగిజి, గిటగిట, గిరగిర, గిలుక్కు-గిట్లు, గిలగిల, గిలుకు, గుటగుట, గుటుకు—గుటుకుగుటుకు-గుటుగుటుకు_గుటుక్కు, గుడగుడ, గుడిగుడి, గుడుక్కు, గుడుగుడు, గునగున, గుప్పు, గుబగుబ, గుబాలు—గుబీలు-గుబేలు, గుబ్బు, గుమగుమ, గుమ్మత్తు, గుఱక-గుఱుక-గుఱు-గుట్లు, గుఱగుఱ, గుఱుగుట్లు, గులగుల, గొటగొట, గొణగొణ, గొఱగొఱ, గొలగొల, గొండ్రి, గోలుగోలు-గోల్గోలు, చెంగు, చెకచెక, చెటాలు-చెటిల్లు, చెరచెర, చెలో చెలో-చెలో-చెలోచెలో, చిటచిట, చిటపొట, చిటాలు, చిటుకుపొటుకు, చిమచిమ, చిలచిల, చిల్లు, చివచివ, చివుకుచివుక్కు, చేంయి, చేమ్మ్మ, చేఱచేఱ, చేఱుకు-చేఱుక్కు, చేట్లు, చెల్లు, చొటచొట, చొడచొడ, చొఱచొఱ, జగ్గు, జెఱజెఱ, జెలజెల, జెల్లు, జెవజెవ, జేవుజేవు్వ-జొజేవు్వ, జిఱ-జిట్లు—జిఱజిఱ, జిట్లు, జిల్లు, జివ్వు, జివ్వురు, జోంజోం, జోఱుకు, జోట్లు, జోవు్వ, జొటజొట, జోఱు జోఱు, టంటం (టముకు-టముక్కు), టివు, ఠంగు, ఠంగుఠంగు, డబ్బడబ్బు, డులడుల, డూడూ, తకతక, తటతట, తటాలు, తపతప, తళతళ, తళుక్కు, తిమిడి, తుకతుక, తుటుక్కు, తుపుక్కు, తుప్పు, తుట్లు, తున్ను-తున్నిన్ను, తూ, తెకతెక, తొటతొట, తొట్టు, దగదగ, దబదబ, దబాదిబ, దబ్బు, దిగదిగ, దిగ్గు, దిబదిబ, దిరదిర, దిద్దిర, దన్ను, దు, దుడిదుడి, దుమా, దుముక్కు, దూ, దూబూచి, దొడదొడ, దొప్పదొప్పు. (సం) ధగద్ధగ, ధుత్కారము, ధూధూ, ధే, ధై ధై. (తె) నడునడు, నఱుక్కు, నిగనిగ, నెగ్గురు, నెటుకురు, నెళినెళి, పకపక-పకాపక, పకీలు, పటపట, పటుకు-పటుక్కు, పటేలు, పఱపఱ, పట్లు, పలపల_పల్పల-పళపళ-పలపలన-పల్పలన, పిలపిల, పుటపుట, పుటుక్కు, పుతపుత, పురపుర, పులుకుపులుకు - పులుక్కుపులుక్కు, పునుకు-పునుక్కు, పెటపెట, పెటిల్లు, పెళపెళ, పెళ్లు, పొటపొట, పొటుకు-పొటుక్కు, పొలపొల, బంబం, బగబగ, బగీలు, బ

బడబడ, బఱబఱ, బళుకున — బళుక్కున, బళ్లు, బళ్లున, బాకురుబాకురు, బావురు, బిఱబిఱ్ఱు, బిస్సు, బుగబుగ, బుగులుబుగులు, బుటుకు-బుటుక్కు, బుడబుడ, బురబుర, బుఱ్ఱు, బుసబుస, బుస్సు, బోడ బోడ, బోసబోస, బొళుకుబొళుకు, బొళుక్కు, బోరు, బ్రిల్లు, మటమట, మలమల, మిట మిట, మినమిన, మిలమిల, మిసమిస, మిర మిర, మూసమూస, రవరవ, రిక్కు, రెవరెవ, రివ్వు, రివ్వు-రివ్వు, ఱువ్వు, లగాలగా, లటుక్కు, లబోలబో, లివలివ, లుకలుక, లుసుక్కు, లొటలొట, లొడలొడ, వజే వజే, వటవట, వడవడ, వలవల, వికవిక-వికా విక, విజ్జే, విరవిర, విలవిల, విసవిస, వెకవెకలు, సరసర, సఱ్ఱు, సలసల, సుఱసుఱ, సువ్వాల, సువ్వి, హుఁ, హుష్షు, హో, హోరు. మఱి కొన్ని ధ్వన్యనుకరణములు:—౧: (సం) ఆఘీట్కారాకర్ణనము, ఆఘ్రాత్కారాచరణము, కా; ౨: కొక్కొరొకో-కొక్కొరొకో; (ఆ. కీ.): అవసోపాలువడు, ఉఱుగొట్టు; ౩: పూర్వకవులచేఁ బ్రయోగింపఁబడిన ధ్వనిలోపగు అనుకరణములు:— (౧) నవ్వుట, (౨) అల్లుట, (౩) ఆడుట=జోగుట, (౪) రొప్పుట, (౫) సుళ్ళుట, (౬) మాడుట, (౭) వేగుట, (౮) మండుట, (౯) మ్రోఁత, (౧౦) ఏడ్పు, (౧౧) చొచ్చుట, (౧౨) పొక్కుట, (౧౩) పొద్దుఁ బొడుచుట, (౧౪) ఒలుకుట=కాఱుట, (౧౫) చినుకులుపడుట, (౧౬) ఉడుకుట, (౧౭) కూయుట, (౧౮) తెల్లవాఱుట, (౧౯) కొఱుకుట, (౨౦) పడుట, (౨౧) త్రిమ్ముట, (౨౨) చూచుట, (౨౩) గులగుల, (౨౪) చొట్టుకొనుట. (౨౫) ఝళంఝళలు, (౨౬) కాంతులు, (౨౭) కప్పలు, (౨౮) పందులు, (౨౯) ఏనుఁగులు, (౩౦) సింహము, (౩౧) పెద్దపులి, (౩౨) గుఱ్ఱము, (౩౩) ఎద్దులు, (౩౪) గాడిద, (౩౫) కోళ్ళు, (౩౬) పాములు, (౩౭) పిల్లులు, (౩౮) కొంగలు, (౩౯) ఆఁబోతులు, (౪౦) మేఁకలు, (౪౧) ఎలుకలు, (౪౨) కొట్టుకొనుట, (౪౩) మద్దెలమ్రోఁత, (౪౪) మొఱయుట, (౪౫) నొక్కుట, (౪౬) ఘల్లుమనుట, (౪౭) జల్లుమనుట, (౪౮) తుమ్మెదలు, (౪౯) ఈఁగలు, (౫౦) ధ్వానములు, (౫౧) దంతములచేఁ బ్రళ్లు ఇత్యాది; ౪. మఱిన్ని కొన్ని శబ్దములనుకరణములవలెనుండి యొకానొక యర్థ విశేషము నిచ్చుచున్నవి. ఉదా.— మనసు కళవళపడెను, చెకపికలాడెను, చిత్తము వకావకలయ్యెను, సొంపు సొటసొటపోయెను, బుడిబుడి చేఁదుపు కొనునకనకలాడెను, వెలవెల వెలఁబాఱెను, పలపల కన్నీరుగారించెను, తీవలు విలవిలఁబడెను, కస్తూరి ఘుమఘుమలు, బంగరు నిగనిగలు, మెఱుపుల తళతళలు, పసిఁడి గాజుల మిసమిసలు, గర్వపు మిటామిటలు, శుకపికములు పిలపిల నేతెంచు, పావట బొట్టు మొకమున తకపికలు సేసె, గుసగుసలాడుట, తపతప, హుటాహుటి, ముసిముసినవ్వులు, మిడిమిడి యెండ, యదాయదలై పఱతెంచె, మాటలు తొకతొకలై వెడలెను, గంటాలు కిలకిలలు, కత్తి ఝళిపించుట, "కట పెట తొటతొట గాలిదుపొట పొట చినుకులు ధరిత్రి పొడనట్లు పడన్ । సొట సొట న్రాఁకట సోలుచుఁ దటతటపడు చాతకముల దైన్యము వాసెన్", బుడిబుడిచేను దెంచుట, రవరవలు వాడుట=కోపము, బిసి బిసి మాటలు, తెలతెలవాఱె, వెలవెలఁబాఱె, అంగంబులు చేకచేకలు మొకమొకపాటు, మదిచివుక్కు మనెను, బొజ్జపుటపుటలాడెను ఇత్యాది; ౫: చూ. ఉపస్కారపదములు. (౩-౪ విశేషాంశములు

అకారాదిక్రమమున శీర్షికలుఁ జేర్పలేదు.); ౬: చూ, స్వరము. 2.

హూష్ణు. (హూన్సు. హోష్ణు.) వా. వి. శాకిలోనగువానిని రొగురఁగొట్టుటయందగు ధ్వన్యనుకరణము: చూ, హూహూం.

# హృ

హృతము. సం. విణ. హరింపఁబడినది: అపహృతము, ఆత్తము, ఉపాత్తము, ముషితము-మూషితము. తద్వి.— తేఁబడినది;— అహృతము. [(అహృతి అనియు.)

హృతి. సం. వి. ఇ. స్త్రీ: చూ, హరణము. 1.

హృదయంగమము. సం. విణ. మనసుకింపైనది (మాట), సంగతము: చూ, శబ్దము. 2.

హృదయగతశల్యము. జా. బాధచేయునది. "ఒప్పిదంబున వీనికోడిన శరధులు హృదయశల్యవ్యధ నెటియకున్నె." (కవికర్ణరసాయనము.)

హృదయము. సం. వి. అ. న.—ఎద-ఎడఁద. మనస్సు. రూ-హృది. (మనస్సులోనుండునది. విషయాదులచేత హరింపఁబడునది.): అంతరంగము, అంతఃకరణము, అనంగము, ఆత్మ, ఆశయము, ఆస్వనితము, ఇచ్ఛ, క, కర్మి, కామనము, గుహ, గూఢపదము, చిత్తము, చేతస్సు, చైత్యము, తనము, తురగము, మనసు—మనస్సు, మానసము, సత్యము, స్వాంతము, హృది. (తె.వ) ఆద, ఇచ్చె, ఉల్లము—ఉల్లల, ఎడ-ఎడఁద-ఎడ్డ-ఎడ్ద-ఎద, కందనకాయ, గుండియ—గుండె—గుండెకాయ, డెందము—దెందము, తలఁపు, మది, మనసు. తద్విశేషములు:—౧. కఠిన హృదయమునకు.—(తె) బండగుండె; ౨. పిశాచము పట్టిన మనస్సునకు:— ఛిత్తవారము; 3. దేవతాహృదయమునకు:—శిరకము; ౪. మనసులోనుండునది:-అంతరంగము; 5. గుండెకాయ: చూ, హృదయము. 1; (ఎవనిగుండె వానిగుప్పెడంతయుండును. ఇందు నాలుగుగదులుండును:—౧. ఎడమకర్ణిక, ౨. కుడికర్ణిక, 3. ఎడమజఠరిక, ౪. కుడిజఠరిక. ఊపిరితిత్తులయందు శుభ్రపరుపఁబడిన రక్తము గుండెయందు చేరును. దానినుండి ధమని (అరోర్టా) యను శుద్ధరక్తవాహినిగుండ శరీరమంతటను వ్యాపించును. (చూ, ధమని. 6. ఇది శారీరశాస్త్ర విషయము.); 3. జ్యోతిః: చూ, వక్షము; అం. 4: చూ, చక్రములు.

హృదయశంకువు. జా. బాధచేయునది: హృదయశూలము.

హృదయశూలము. జా.—పై.—"నేను మీకు హృదయశూలమును" (ధర్మజరాజసూయము.)

హృదయావర్తి. అం: చూ, అనుభావర్తములు.

హృదయాళువు. సం. విణ. (ఉ): సుహృదుఁడు.

హృది. సం. వి. ద్. న: చూ, హృదయము. 1-2-3.

హృద్భేదతంత్రము. అం: చూ, తంత్రములు.

హృద్య. సం. వి. ఆ. స్త్రీ. బుద్ధియనెడుఓషధి: చూ, రాజార్హము.

హృద్యము. సం. వి. అ. పుం. 1. వశీకరణ వేదమంత్రము: చూ, మంత్రము. 1; విణ. 2. మనసు కింపైనది, మనోజ్ఞము: అంకతి, అంతము, అనఘము, అనుపమ, అభిరామము, అభిరూపము, అభీష్టము, అమృతము, ఉజ్జ్వలము, ఉదాత్తము, కమనము, కమనీయము, కమ్రము, కాంతము, కామనము, కూబరము-కూవరము, చంగము, చారువు, చోక్షతరము, చోక్షము-చొక్షము, జాత్యము, ౙ, తలిమము, ధవళము, నిర్భరము, వందమము, పుణ్యము, పేశలము, వ్రిక్షిప్తము, బంధురము, మంజువు, మధురము, మనోజ్ఞము, మనోరమము, మనోహరము, ముగ్ధ, రమణీయము, రమ్య

ము, రామము, రుచిరము, రుచ్యము, రూప్యము, లఘువు, వలితము, వల్గువు, వామము, విమల, శమ్, శాలి, శృంగారము, శోభనము, శ్రీమంతము, సాధువు, సుందరము, సురభి, సుషమ, స్వాదువు, హారి. (అవ్య) ఆరాత్, శమ్. (తె. వ):—అనుఁగు, అలరు, ఆరజము, ఇంపితము, ఇమ్ము, ఒడికము, ఒనరు, ఒప్పిదము, ఒలవు, కలికి-కల్కి, కొమరు, గమకము, గరగరిక, గొనబు-గొనము, గోవ, చిని-చిన్ని, చిన్నారి-చిన్నారి, చిన్నరిపొన్నరి-చిన్నారిపొన్నారి, చెంచే, చేందు, చొక-చొకా, చొక్క-చొక్కా, చొకాటము-చొక్కటము-చొక్కాటము, చొకారము-చొక్కారము, చొక్కతరము, చొక్కము, జోక, తిన్న-తిన్నన, తీరు-తీఱు, తోరము, నయము, నలువు, నిబ్బరము, నున్న, నునుపు, పొంపు, పొన్నరి-పొన్నారి, పోలు, ప్రోన్న, బాగు, బెడఁగు, బెళఁగు, మాను, ముద్దు, మురువు-మురువు, రకము, రమణ, లెస్స, వింగడము, విన్నాణము, సవర-సవరన, సవురు-సౌరు, సని, సింగారము, హరువు, హావణింపు. తద్విశేషములు:-౧. మిక్కిలి మనోజ్ఞమైనది:—బృందిష్టము. (తె) అల్లారుముద్దు; ౨. చక్కనిది: (తె) చక్క, జవర, తిన్న. (వి) ఆర్జవము, ప్రగుణము. (తె) చక్కన, చక్కటి, చాయ, జవరవ, తిన్నన; 3. మనోజ్ఞతకు.—మంజిమ-మంజిమము, మనోజ్ఞత. (తె) గొనబు, తిన్నన, ప్రసన్న, బంగారుకుఁడ, మాను, ముద్దు, హరువు. (సం) (అవ్య.) న; ౪. సరియైనది:—అజిహ్మము-అజిహ్మము, ఋజువు, ప్రగుణము; ౫. మేలైనది:—చూ, సుకృతము. 8; ౬: చోక్షతరము. (తె) చొక్కపురము: చూ, సమీచీనము. 2 (చూ, విశ్వస్యము. 8.); 8. మనస్సునకు ప్రీతివనది (వస్తువు): చూ, హృద్యము. 2; 4. మనస్సునందుఁ బుట్టినది (కోరిక): చూ, వాంఛ; 5. వశీకరణ వేదమంత్రము: చూ, మంత్రము. 1; తద్వి.—౧: వ్యాహృతి; ౨: గాయత్రి, సంజ్ఞ.

హృద్యశారీరశాలిత్వము. అం: చూ, సుగుణములు.

హృల్లేఖము. సం. వి. అ. పుం. 1. ఎడఁబాటు: అయోగము-అయోగము, ఆయుల్లకము, విచ్ఛిత్తి, విచ్ఛేదనము, విధురము, విప్రయోగము, విప్రలంభము, వియోగము, విరహము, విరోధము, విశ్లేషము. (అవ్య): అవ. (తె): ఎడఁబాటు, ఎడయిక, విరాళి; 2. బుద్ధి: అంకము, అనుభవము, అవలధి, అభిజ్ఞానము, అభిమానము, అవగతి, అకలనము, ఆత్మ, ఆత్మజ్ఞానము, అయోగము, ఇంగము, ఇతము, ఇతిహాసము, ఉపజ్ఞ, ఉపలంభము, ఉపలధ, ఉపలబ్ధి, ఋ, క, కలాపము, కావ్య, కానువు, ఖంబు, గతి, గృధువు, గృహీతి, గ్రహణము, చర్వరి, చార్వి, చితి-చిత్-చిత్తు, చేతన, చైతన్యము, జ్ఞప్తి, జ్ఞానము, ధ, ణ, దర్శనము, దృక్కు, దృష్టి, ద్రవ్యము, ద్రవ్యాంగము, ధిషణ, ధీ, న, నిర్వేదము, నివేదనము, నిష్క్రమము, పండ, పరికరము, ప్రజ్ఞ, ప్రజ్ఞానము, ప్రతిపత్తి-ప్రతిపత్తు, ప్రతిభ, ప్రత్యయము, ప్రధానము, ప్రాజ్ఞ, ప్రేక్ష, బుద్ధి, బోధము, భగము, మంతువు, మతి, మనము-మనస్సు, మనీష, మాయ, మేధ, రహి, వికసనము-వికాసము, విజ్ఞానము, విద్య, విద్రవము, వివేకము, వేదన, శరము, శేముషి, సంఖ్య, సంగతి, సంజ్ఞ, సంవిత్తు, సంవిత్తి-సంవిత్తు, సమయము, సూక్ష్మము, స్మరణము, స్మృతి, హేవాకము. (అవ్య) అధ్యాత్మము—అధ్యాత్మికము, ఇతి. (తె. వ.):— అరువు, ఎఱుక-ఎఱుకువ, కఱద, గరగరిక, గురికొచ్చె, తెలుకువ-తెలుకువ, తెలివి-తెలివిడి, నేఁరుపు, నేట

కాంతి, వర్గ, బుద్ధి, మది, రహి. తద్వి.—౧. సామాన్యజ్ఞానమునకు:—బుద్ధి (తె) బుద్ధి; ౨. నిష్ఫలమైన తరువాత నుండెడి తెలివికి: ఖేదము; ౩. బుద్ధికుశలతకు:—(తె) చొరవ; శాస్త్రజ్ఞానమునకు:— వ్యుత్పత్తి. (అన్య) ఆజ్; ౫. శ్రవణేంద్రియములోఁగాను కొను బుద్ధికి:— అశ్రియము, ౬. ఇచ్చ్రేని బుద్ధికి:—క్షేపము, వికల్పము; ౭. చాలు ననెడి బుద్ధికి:—పర్యాప్తి. (తె) చాలు; ౮. దేహాత్మాది భేదజ్ఞానమునకు:(తె) తెలివి; ౯. మిక్కిలి తెలివికి:— పరిబోధము; ౧౦. యదార్థజ్ఞానమునకు:—ప్రమ, ప్రమితి; ౧౧. స్వాధీనముకానిబుద్ధికి:— (తె) చిమ్మటి; ౧౨. జ్ఞానవిశేషమునకు:—కేవలము; ౧౩. తెలివిగలది:—అర్థ్యము; ౧౪. సప్తవిధబుద్ధులకు:—చూ, సప్తవిధబుద్ధులు; ౩.అపూర్వార్థమును తేర్చిప్రకటించుట: అధ్యాహారము, ఊహము, తర్కము,యోచన. (తె) ఉజ్జి.

హృషితుఁడు. సం. వి. అ. పుం: చూ, హృష్టుఁడు,

హృషీకము. సం. వి. అ న.(దీనిచేత సంతోషింతురు.): అక్షిగతము, గోచరము, ఇంద్రియము, విషయి: చూ, ఇంద్రియార్థము, చూ, విషయము. 3) తద్వి.—నేత్రాదిపంచేంద్రియములు:—ఇందు జ్ఞానేంద్రియములు 5, కర్మేంద్రియములు 5=10. జ్ఞానేంద్రియములు:—త్వక్కు, చక్షువు, శ్రోత్రము, జిహ్వ, ఘ్రాణము; కర్మేంద్రియములు.—వాక్కు, పాణి, పాదము, పాయువు, ఉపస్థలు, మనస్సుతోఁగూడ ఏకాదశేంద్రియములు.మఱిన్ని ఆకర్షణము, ఇంద్రియము, కరణము, ఖమ్-ఖంబు, గుణము మొ.)

హృషీకేశాయనమః. అం. (హృషీకేశః=హృషీకాణాం=ఇంద్రియాణాం, ఈశః=నియామకః) ఇంద్రియములను నియమించే పరమాత్మకొఱకు నమస్కారము: చూ, ఓమ్.

హృషీకేశుఁడు. సం. వి. అ. పుం.చూ, విష్ణువు.1.

హృష్యమాణుఁడు. సం. విణ. సంతోషించుమనస్సుగలవాఁడు: చూ, హృష్టుఁడు.

హృష్టము. అం: చూ, దృష్టులు.

హృష్టి. సం. వి. ఇ. స్త్రీ: చూ హ్లాదనము.

హృష్టుఁడు. సం. విణ. సంతోషించినవాఁడు. రూ-హృషితుఁడు, ఆనందుఁడు, ఉత్కుఁడు, ఉల్లాఘుఁడు, ఊర్జస్వలుఁడు, ఊర్జస్వి, తుష్టుఁడు, తృప్తుఁడు, నందనుఁడు, ప్రమనుఁడు, ప్రముదితుఁడు, ప్రహ్లన్నుఁడు, ప్రీతుఁడు, ముదితుఁడు, వికుర్వాణుఁడు, హర్షమాణుఁడు, హృష్యమాణుఁడు. (తె) గెలివికాఁడు. తద్వి.—౧. సంతోషముగలవాఁడు:— హ్లారి; ౨ సంతోషించువాఁడు:—హ్లారణుఁడు; 3. సంతోషింపఁజేయువాఁడు: హర్షకుఁడు.

హృష్యక. అం: చూ, మధ్యమగ్రామ గత మూర్ఛనలు.

హృష్టాంశము. అం: చూ, షష్ఠ్యంశములు.

## హె

హెగ్గడి. వై. వి.=హేడక. 1. అంతఃపురకావలికత్తె: చూ, సొవిదల్లుఁడు; 2.=అంతఃపురకావలివాఁడు: చూ, సొవిదల్లుఁడు.

హెగ్గడికత్తె. వై. వి. అంతఃపుర కావలికత్తె. కళా. 2, అ 69. రూ-ఎగ్గడికత్తె-హెగ్గడి: చూ, సొవిదల్లుఁడు. [చూ, సొవిదల్లుఁడు.

హెగ్గడికాఁడు. ద్వ. వి.అంతఃపుర కావలివాఁడు:

హెగ్గడివాఁడు. ద్వ. వి.—వై.—

హెగ్గడీఁడు. ద్వ. వి.=హేడక. (హెగ్గడి+ఈఁడు)—వై.—

హెచ్చరించు. దే. స. క్రి. 1: రూ-ఎచ్చరించు-ఎచ్చరించు-ఎచ్చరికించు-హెచ్చరికించు, వలుకరించు-పల్కరించు, పుందలించు, మూదలించు, సాపాయించు; అ. క్రి. 2. వృద్ధిఁ బొందు. ఆం, భా. త్ర. 88: చూ, వర్ధిల్లు.

హెచ్చరిక. దే. వి. 1: రూ-ఎచ్చరిక-ఎచ్చరరము-ఎచ్చరింత-ఎచ్చరింపు-హెచ్చరింపు, ఎదవదిలము, ఏద, ఏవ, వదిలము, పొణమి, బరాబరి-బరాబరిక, హణిక-హవణిక. (సం. వ):—అవధానము, ఆవేక్ష, నివశము-నిపాతము, పాఠము, ప్రతిజాగరము, భద్రము. తద్వి.—పలుకరింత-పల్కరింత, పలుకరింపు; 2. రూ-ఎచ్చరిక, అమోకి: చూ, సూచన. 1; 3. ఉత్సాహము: చూ, సన్నాహము. 2; వా. 4: ప్రేరేపణ-ప్రేరేపణము, ఎక్కట, డీకు-దీకు. (సం) ప్రేరణము.

హెచ్చరికపడు. దే అ. క్రి: రూ-ఎచ్చరికపడు. (సం) అవధరించు.

హెచ్చరికరించు. దే. స. క్రి. రూ-ఎచ్చరించు. చూ, రూ-హెచ్చరించు.

హెచ్చవేఁత. దే. వి: గుణకారము, ఆహతము, గుణము, గుణితము, క్షుణ్ణము, రితము, నిదిగ్ధము, నిహతము, పాలితము, పిండితము, పూరణము, పూరితము, వర్ధితము, వృద్ధి. తద్వి:—ఘనము. (చూ, గణితశాస్త్రము.)

హెచ్చవేఁతగుఱుతు. వా. వి. ఇఁటు. గుణకారపు గుఱుతు ×.

హెచ్చించు. దే. స. క్రి. ఎక్కుడించు.

హెచ్చిరిలు. దే. అ. క్రి. హెచ్చిరిల్లు-హెచ్చిలు-హెచ్చిల్లు-ఎచ్చిరిలు: చూ, వర్ధిల్లు.

హెచ్చిరిల్లు. దే. అ. క్రి.—పై.—

హెచ్చిలు. దే. అ. క్రి.—పై.—

హెచ్చిల్లు. దే. అ. క్రి.—పై.—

హెచ్చు. దే. వి. రూ-ఎచ్చు. 1. అధికము, ఉఁకపొఁకములు: చూ, హేరాళము. తద్విశేషములకు.—చూ, హేరాళము; 2. ఆధిక్యము, అగ్గలము: చూ, హేరాళము. తద్విశేషములకు:—చూ, హేరాళము; విణ. 3. అధికమైనది: చూ, హేరాళము; అ. క్రి. 4: (మి) అధికమగు. (తె) ఎచ్చు, కడచు, దళకొను-దళముకొను, దళగించు, దొట్టువాఱు, బలపడు, బలియు, మున్మరించు. (సం) ప్రకోపించు

హెచ్చుగలవాఁడు. దే. విణ. అతిశయవంతుఁడు: (సం) అతిమాత్రుఁడు.

హెచ్చుతగ్గులు. వా. విణ. రూ-ఎచ్చుతగ్గులు: చూ, విషమము. 2.

హెచ్చురాయసతనము. వా. వి. పెంకితనము.

హెచ్చైనవాఁడు. వా. విణ. మేలుచేయి: చూ, సమర్థుఁడు.

హెడ్. హెడ్డు వా. విణ. 1. అధికారి; 2. యజమాని. "హెడ్ మేస్టరు, పోలీసు హెడ్డు" మొ.( రూ-హేడ్డు.)

## హే

హే. సం. అవ్య: చూ, సంబోధనార్థకములు.

హేజీబు. దే. వి. మంతిరి: చూ, మంత్రి. 1.

హేడకుఁడు. సం. విణ.=హెగ్గడీఁడు: చూ, సావిదల్లుఁడు.

హేడుఁడు. సం. వి. అ. పుం. 1.—పై.—; విణ. 2. ఎడ్డె: చూ, మూర్ఖుఁడు.

హేడ్డు. వా. విణ. రూ-హెడ్-హెడ్డు.

హేతి. సం. వి. ఇ. స్త్రీ. 1. అగ్నిశిఖ, నిప్పుమంట: చూ, వహ్ని. 1; 2. మంట: చూ, వహ్ని. 1; 3. సూర్యకిరణము: చూ, హాయనము. 2; 4. ఆయుధము: చూ, బాణము.1. తద్విశేషములు:— (౧) బాణమునకు సంబంధించినవి: ౧. క్రూరబాణమునకు.—(తె) లకోరి-లకోరీ; ౨. వత్సదంతము; 3. ఇం

ద్రిధనుస్సునకు.-వాల్మీకము; ౪. విష్ణుచక్రమునకు.—లోకపావనము, సుదర్శనము; ౫. వాఁడిగలబాణమునకు.— (తె) వాలికతూఁపు; ౬. ఏనుఁగునుబొడిచెడి బరిగోలకు.—తేజనకము, వైణుకము. (చూ, సృణి); ౭. అలుఁగులేనియీఁటెకు.—(తె)బరికట్టె,బరిగమ్మి; ౮. బాణమునకు.—భల్లము, శల్యకాష్ఠము, శిలీముఖము, శిఖండి; ౯. వజ్రాయుధమునకు.-(తె) మగమానికపురాలు, మగటాతివాలు; ౧౦. యుద్ధసాధనమునకు.—(తె)తునుము; ౧౧. శివునిశూలమునకు:—మహితము, లోహితము; ౧౨. విల్లునకు:-శార్ఙ్గము; ౧౩. విష్ణువుయొక్క విల్లునకు.-శార్ఙ్గము; ౧౪. ఈఁటెవంటి ఆయుధమునకు.—(తె)సబడి-సబిడి-సబిడీ-సబరి-సబళము-సబళి; ౧౫. చిల్లకోలకు.—శర్వల, శక్తి, విశిఖము. (తె) సత్తి; ౧౬. తోత్రమునకు:(తె) పాటి; ౧౭. అంకుశమునకు.—సూనము. (తె) సిడి (చూ, సృణి.); ౧౮. (తె) పెడఁగవాతియమ్ము; ౧౯:శృంగిణి; (౨)రిష్టికి సంబంధించినవి:- ౧. కల్లుగీఁచేవానికత్తికి:- (తె) పెలగత్తి; ౨. తుపాకి కొనను చెక్కియుండెడి బాఁకువంటి కత్తికి: (తె)సన్ని-సన్నీ; ౩. కత్తికి:-వాలము; ౪. కొంకికత్తికి.—వక్రము; ౫. శివునికత్తికి:—వజ్రహాసము; ౬. పెద్దకత్తికి:—కరాళము, కరాళి-వలాసి; (చూ, రిష్టి 2; చూ, బాణము. 1.)

**హేతువు.** సం. వి. ఉ. పుం. 1. కారణము: అ, అప్, అపదేశము, అర్థము, ఉపపత్తి, ఉపాదానము, కారణము, కార్యము, గుంభము, త, తంత్రము, తర్కము, తలము, నిబంధనము, నిమిత్తము, ప్రత్యయము, ప్రయోజనము, బీజము, యోని, సంధానము. (అవ్య) అను, ఇతి, కిమ్, కిల, ఖలు, చ, తత్, తు, యత. (తె. వ):-అక్కలు, కతము, కొఱ, జోలి, నెపము-నెవము, నేరము, కట్టు, రిజేను, పయినము-పైనము, సబబు; హేత్వర్థకమునకు.—అటుగాన, కనక-కనుక, కాఁగ, కాన, కాఁబట్టి, కావున; అని; ఎందువలన. తద్విశేషములు:—౧. ముఖ్యకారణమునకు.—ఉపాదానము; ౨. పుట్టుటకుకారణము:—ప్రభవము; అం. 2. హేత్వాలంకారము. కార్యకారణములకు హేతువుఁజెప్పుట. ఉదా.—"చంద్రుఁడిదేమదవతీమానవిచ్ఛేదసార్థముదయించెమింటి": చూ, అలంకారము 8; అలంకారములు నూఱును అలంకారము 8 వ యర్థమందుఁజూపఁబడెను. వానివివరము లాయాపదముల శీర్షికలందుఁ జూడనగు. ఇంకను లెక్కకుమించినన్ని యలంకారములుగలవు. గ్రంథవిస్తరభీతిచే కొన్ని మాత్రమేఁజూపఁబడెను:—(చూ, శబ్దాలంకారములు.) (చూ, అలంకారము 8.): అంగాంగిభావసంకరము, అక్రమాతిశయోక్తి, అత్యంతాతిశయోక్తి, అధేయపర్యాయము-ఆధేయపర్యాయము, అధికతాద్రూప్యరూపకము, అధికాభేదరూపకము, అనుక్తవిషయస్వరూపోత్ప్రేక్ష, అనుభయతాద్రూప్యరూపకము, అనుభయోక్తిరూపకము, అనుపలబ్ధి, అన్యత్వశ్యాయోక్తము, అన్యత్వశ్యాయోక్తి అన్యద్వేషము, అన్యాతుల్యయోగిత, అన్యావినోక్తి, అన్యాసంగతి, అపరాతుల్యయోగిత, అపరాసంగతి, అపరివిషము, అపహ్నుతి, అప్రస్తుతతుల్యయోగిత, అప్రకృతానేకవిషయశ్లేషము, అప్రస్తుత ప్రసంగము, అయోగసంబంధాతిశయోక్తి, అర్థాంతరము, అర్థాపత్తి, అల్పాఖ్యగుణోత్కర్షసారము, అసదర్థనిదర్శనము, అవి, అసిద్ధవిషయహేతూత్ప్రేక్ష, అసిద్ధవిషయఫలోత్ప్రేక్ష, అక్షేపణ, ఆచారప్రమాణశబ్దము, అత్యుక్తి